

హదీస్-ఎ-నబవి ఎన్సైక్లోపీడియా నుండి ఎంచుకున్న హదీసుల సేకరణ

تلغو | తెలుగు

المُنتقى من موسوعة الأحاديث النبوية

ⓒ جمعية خدمة المحتوى الإسلامي باللغات ، ١٤٤٧هـ

جمعية خدمة المحتوى الإسلامي باللغات
المنتقى من موسوعة الأحاديث النبوية - تلغو. / جمعية خدمة المحتوى الإسلامي باللغات ؛ جمعية خدمة المحتوى الإسلامي باللغات - ط١. - الرياض ، ١٤٤٧هـ

٨٤٦ ص ؛ ..سم

رقم الإيداع: ١٤٤٧/٣٣٧٤
ردمك: ٩٧٨-٦٠٣-٨٥٧٠-٠٨-١

Partners in Implementation

Content Association

Rowad Translation

Rabwah Association

IslamHouse

This publication may be printed and disseminated by any means provided that the source is mentioned and no change is made to the text.

Tel: +966 50 244 7000
info@islamiccontent.org
Riyadh 13245- 2836
www.islamhouse.com

المنتقى
من
موسوعة الأحاديث النبوية

اللغة التلغو

إعداد القسم العلمي

جمعية الدعوة وتوعية الجاليات بالربوة

جمعية خدمة المحتوى الإسلامي باللغات

అనంత కరుణామయుడు అపార కరుణా ప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

తొలి పలుకులు

సర్వస్తోత్రాలన్నీ సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే చెందుతాయి. మరియు అల్లాహ్ మన ప్రవక్త ముహమ్మద్ పై, ఆయన కుటుంబము పై, ఆయన సహచరులపై, ప్రళయదినం వరకు దాతృత్వంతో ఆయనను అనుసరించేవారిపై శుభాలను, శాంతిని కురిపించుగాక. దీని తరువాత:

అల్లాహ్ గ్రంధం తర్వాత ముస్లింలు ఎక్కువగా శ్రద్ధ వహించాల్సిన విషయం ఏమిటంటే; అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్, దాని పై ధ్యాసపెట్టడం మరియు యోచన చేయడం, నేర్చుకోవడం మరియు ఆచరించడం. ఆయన అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలియ చేశారు: "ఓ ప్రజలారా, నేను మీ మధ్య రెండు విషయాలను వదిలివెళ్తున్నాను. మీరు వాటిని గట్టిగా పట్టుకుంటే, మీరు ఎప్పటికీ మార్గం తప్పరు. అవి అల్లాహ్ యొక్క గ్రంథం మరియు ఆయన ప్రవక్త యొక్క సున్నత్." దీనిని ఇమామ్ మాలిక్ రహిమహుల్లాహ్ ఉల్లేఖించారు. మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: {దైవప్రవక్త మీకు ఇచ్చినదాన్ని (సంతోషంగా) పుచ్చుకోండి, ఆయన ఏ విషయం నుండైనా మిమ్మల్ని వారిస్తే దాన్ని వదిలి పెట్టండి} [అల్ హష్ర్

:7] అందువలన, ఇస్లామిక్ కంటెంట్ సర్వీస్ అసోసియేషన్ ఇన్ లాంగ్వేజెస్ మరియు రబ్వాలోని కమ్యూనిటీ అవేర్‌నెస్ అసోసియేషన్ ప్రవక్త హదీసుల కోసం ఒక ఎన్‌సైక్లోపీడియాను సిద్ధం చేయడానికి మరియు దానిని అనేక భాషల్లోకి అనువదించడానికి ఆసక్తిగా ఉన్నాయి.

అప్పుడు, అల్లాహ్ దయతో, ఈ ఎన్సైక్లోపీడియా నుండి ఒక ముస్లింకు అవసరమైన మతపరమైన మరియు ప్రాపంచిక పరమైన విషయాల గురించి హదీసులను సేకరించారు, ఇందులో పొందుపరచబడిన హదీసులు క్లుప్తంగా వివరించబడ్డాయి, ఆ హదీసుల అర్థం మరియు సూచనలు స్పష్టం చేయబడ్డాయి, కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు వివరించబడ్డాయి మరియు అవి ఈ పేరుతో ముందుకు తీసుకురాబడ్డాయి:"హదీస్-ఎ-నబవి ఎన్సైక్లోపీడియా నుండి ఎంచుకున్న హదీసుల సేకరణ"ఈ పని ప్రపంచంలోని అన్ని సజీవ భాషలలోకి అనువదించ బడుతుంది, తద్వారా దీని కంటెంట్ నుండి ప్రయోజనాన్ని వ్యాప్తి చేయవచ్చు మరియు అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్‌ను వారి వివిధ భాషలలో మానవాళికి తెలియజేయవచ్చు.

మేము అల్లాహ్ తో దుఆ చేస్తున్నాము అల్లాహ్ మా ఈ కార్యాన్ని స్వీకరించుగాక, ఈ పనిలో శుభాలు ప్రసాదించుగాక, కేవలం ఇది అల్లాహ్ ప్రసన్నత కొరకు మాత్రమే, మరియు దీనిని సిద్ధం చేయడానికి, అనువదించడానికి మరియు ప్రచురించడానికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రతిఫలం ప్రసాదించుగాక. అల్లాహ్ మన ప్రవక్త అయిన ముహమ్మద్ పై శుభాలను, శాంతిని కురిపించుగాక.

(1) – عن عمر بن الخطاب رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّمَا الْأَعْمَالُ بِالنِّيَّةِ، وَإِنَّمَا لِامْرِئٍ مَا نَوَى، فَمَنْ كَانَتْ هِجْرَتُهُ إِلَى اللهِ وَرَسُولِهِ، فَهِجْرَتُهُ إِلَى اللهِ وَرَسُولِهِ، وَمَنْ كَانَتْ هِجْرَتُهُ لِدُنْيَا يُصِيبُهَا أَوِ امْرَأَةٍ يَتَزَوَّجُهَا، فَهِجْرَتُهُ إِلَى مَا هَاجَرَ إِلَيْهِ». وفي لفظ للبخاري: «إِنَّمَا الْأَعْمَالُ بِالنِّيَّاتِ، وَإِنَّمَا لِكُلِّ امْرِئٍ مَا نَوَى». [صحيح] - [متفق عليه]

(1) – ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నిశ్చయంగా ఆచరణల యొక్క ప్రతిఫలం (వాటి వెనుక ఉండే) సంకల్పాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ దానినే పొందుతారు, దేని కొరకైతే వారు సంకల్పించినారో. కనుక ఎవరి 'హిజ్రత్' కేవలం అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని కొరకు చేయబడుతుందో, ఆ హిజ్రత్ కేవలం అల్లాహ్ కొరకు మరియు ఆయన సందేశహరుని కొరకు చేసినదిగా భావించబడుతుంది. ఎవరి హిజ్రత్ ఈ ప్రపంచపు సౌఖ్యాలను, సదుపాయాలను పొందడానికి లేదా ఏ స్త్రీనైనా వివాహం చేసుకోవడానికి చేయబడుతుందో, అతని హిజ్రత్ దాని కొరకు చేసిన హిజ్రత్ గానే భావించబడుతుంది, దేని కొరకైతే అతడు సంకల్పించినాడో." (హిజ్రత్ - తన స్వస్థలాన్ని లేక స్వదేశాన్ని వదిలి పూర్తిగా వేరే కొత్త ప్రదేశానికి వలస వెళ్ళిపోవుట).

బుఖారీ గ్రంథములో ఈ పదాలున్నాయి: ""నిశ్చయంగా ఆచరణల యొక్క ప్రతిఫలం వాటి సంకల్పాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతి

ఒక్కరూ దానినే పొందుతారు, దేని కొరకైతే వారు సంకల్పించినారో".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు – ఆచరణలు అన్నీ వాటి వెనుక ఉండే సంకల్పాలపై ఆధారపడి ఉంటాయి. ఈ నియమం సాధారణంగా ఆచరణలు అన్నింటికీ వర్తిస్తుంది – అవి ఆరాధనలకు సంబంధించిన ఆచరణలు గానీ లేక సాధారణ వ్యవహారాలకు సంబంధించిన ఆచరణలు గానీ. కనుక ఎవరైనా తాను చేసే పని ద్వారా ఏదైనా ప్రయోజనం లేదా లాభం పొందాలని సంకల్పించి ఉంటే, అతనికి ఆ ప్రయోజనం తప్ప పుణ్యఫలం ఏమీ లభించదు. అలాగే ఎవరైనా తాను చేసే పని కేవలం సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క సామీప్యం పొందే, ఆయన కరుణ పొందే సంకల్పము తో చేసి ఉంటే, అతనికి దాని ప్రతిఫలం మరియు పుణ్యఫలం లభిస్తాయి, అది తినడం లేక తాగడం లాంటి సాధారణ ఆచరణ అయినా సరే.

ఆచరణలలో 'సంకల్పము' యొక్క ప్రాధాన్యత మరియు దాని ప్రభావాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉదాహరణ ద్వారా విశదీకరిస్తున్నారు. ఇద్దరు వ్యక్తుల 'హిజ్రత్' (తన స్వస్థలాన్ని వదిలి శాస్వతంగా వేరే కొత్త ప్రదేశానికి వలస వెళ్ళుట) బాహ్యంగా చూడడానికి ఒకేలా కనిపించినా – ఎవరైతే కేవలం తన ప్రభువైన అల్లాహ్ యొక్క

సంతుష్టి కొరకు, ఆయన సామీప్యం మరియు కరుణ పొందుటకు వలస వెళ్ళిపోవాలని సంకల్పిస్తాడో, అది షరియత్'కు అనుగుణంగా చేయబడిన 'హిజ్రత్' (వలస) గా స్వీకరించబడుతుంది. అతని సంకల్పములోని స్వచ్ఛత కారణంగా అతడికి పుణ్యఫలం లభిస్తుంది. అలాగే, ఎవరైతే తాను చేసే హిజ్రత్ (వలస వెళ్ళిపోవుట) ద్వారా ఏదైనా ప్రాపంచిక ప్రయోజనం పొందుట సంకల్పించి ఉంటే, అంటే ఉదాహరణకు ధనం సంపాదించుట కొరకు, పేరు ప్రఖ్యాతులు సంపాదించుట కొరకు, లేదా వ్యాపారం కొరకు, లేదా ఆ ప్రదేశపు స్త్రీని వివాహమాడుట కొరకు సంకల్పించి ఉంటే, అతడికి అతడు ఆశించిన ప్రయోజనం తప్ప మరేమీ లబించదు. హిజ్రత్ పుణ్యఫలంలో అతడికి ఏమాత్రమూ భాగం ఉండదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నిశ్చయంగా అల్లాహ్, మన ఆచరణలలో కేవలం ఆయన కొరకు (ఆయన కరుణ, కృప ఆశించి) చేసే ఆచరణలను మాత్రమే స్వీకరిస్తాడు. కనుక వాటిలో స్వచ్ఛత, నిజాయితీ కలిగి ఉండాలనే ప్రోద్బలం, ఉద్బోధ కనిపిస్తుంది ఇందులో.
2. మహోన్నతుడూ, సర్వశక్తిమంతుడు అయిన అల్లాహ్ యొక్క సామీప్యాన్ని పొందే ఆచరణలను (ఉదాహరణకు, సత్కార్యాలు, మంచి పనులు), ఏదైనా నిర్బంధం కారణంగానో లేదా అలవాటుగానో ఆచరించినట్లయితే, వాటికి గానూ అతడికి

పుణ్యఫలం ఏమీ లభించదు, అందులో అల్లాహ్ యొక్క సామీప్యము, ఆయన కరుణ, కృప పొందే సంకల్పము లేనంతవరకు.

(4560)

(2) – عَنْ عَائِشَةَ رضي الله عنها قَالَتْ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: «مَنْ أَحْدَثَ فِي أَمْرِنَا هَذَا مَا لَيْسَ فِيهِ فَهُوَ رَدٌّ» متفق عليه.

ولمسلم: «مَنْ عَمِلَ عَمَلًا لَيْسَ عَلَيْهِ أَمْرُنَا فَهُوَ رَدٌّ». [صحيح] - [متفق عليه]

(2) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైనా మా ఈ విషయములో (ఇస్లాంలో), దానికి చెందని ఏదైనా విషయాన్ని ప్రవేశ పెట్టినట్లయితే అది తిరస్కరించబడుతుంది." ముత్తఫఖున్ అలైహి.

మరియు సహీహ్ ముస్లింలో ఇలా ఉంది: "ఎవరైనా మన ఈ విషయానికి (ఇస్లాం కు, షరియత్'కు) అనుగుణంగా లేని పనిని చేసినట్లయితే అది తిరస్కరించబడుతుంది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుతున్నారు: ఎవరైనా ఈ ధర్మములో (ఇస్లాంలో) ఏదైనా కొత్త

విషయాన్ని సృష్టించినట్లయితే, లేదా ఖుర్'ఆన్ మరియు సున్నత్'లలో ప్రామాణికము లేని ఏదైనా ఆచరణను ఆచరించినా, అది ఈ ధర్మము యొక్క యజమాని (అల్లాహ్) చే తిరస్కరించబడుతుంది, మరియు ఆయన వద్ద (అల్లాహ్ వద్ద) అది ఆమోదయోగ్యము కాదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇస్లాంలో ఏ ఆరాధనైనా (ఇబాదత్ ఐనా) ఖుర్'ఆన్ మరియు సున్నత్'లో పేర్కొనబడిన విధానం పైనే ఆధారపడి ఉంటుంది. కనుక మనం సర్వోన్నతుడైన అల్లాహ్ ను ఆయన ఆదేశించిన విధంగానే ఆరాధిస్తాము. అంతే గానీ, ఖుర్'ఆన్ మరియు సున్నత్ లలో పేర్కొనబడని విధంగా లేదా కొత్తగా సృష్టించబడిన కల్పిత ఆరాధనల ద్వారా ఆయనను ఆరాధించము.
2. ధర్మము (ఇస్లాం) "అభిప్రాయాలపై మరియు 'ఈ విధంగా ఆరాధించడం మంచిది' అని లేదా 'ఈ పద్ధతిలో ఆరాధించడం కూడా సరైనదే' అని భావించడం" మొదలైన వాటిపై ఆధారపడి ఉండదు. ధర్మము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిన విధానంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది.
3. ఇస్లాం ధర్మం పరిపూర్ణమైన ధర్మమని ఈ హదీథు నిరూపిస్తున్నది (పరిపూర్ణమైన దానిలోనికి మరింకే కొత్త విషయం లేక విధానం యొక్క అవసరం ఉండదు).

4. “బిద్’అత్” అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి కాలములో గానీ లేక ఆయన సహాబాల కాలములో గానీ ఇస్లాం లో లేని విషయమూ, ఆ తరువాత అందులోనికి కొత్తగా ప్రవేశపెట్టబడిన ప్రతి విషయమూ “బిద్’అత్” అనబడుతుంది; అది విశ్వాసానికి సంబంధించిన కొత్త విషయం గానీ, లేక ధర్మానికి సంబంధించి కొత్త పలుకులు, మాటలు, పదాలు గానీ, లేక కొత్త ఆచరణలు గానీ.
5. ఈ హదీసు ఇస్లాం యొక్క మూలస్థంభాల వంటి నియమాలలో ఒకటి – అది ఇస్లాం లో ఆచరణలకు సంబంధించి ఒక త్రాసు (మీజాన్) వంటిది. ఏ ఆచరణైనా అది కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత, మరియు ఆయన సామీప్యము పొందుట కొరకు మాత్రమే సంకల్పించబడినదై ఉండాలి. అలా కాకపోయినట్లయితే ఆచరించిన వానికి దాని పుణ్యఫలములో ఏమీ లభించదు. అదే విధంగా ఏ ఆచరణైనా అది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిన విధానానికి అనుగుణంగా ఉండాలి. అలా కాకపోయినట్లయితే అది ఆచరించిన వాని పైనే త్రిప్పి కొట్టబడుతుంది అంటే తిరస్కరించబడుతుంది.
6. ఇక్కడ అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే – కొత్త విషయాలు నిషేధము అంటే, అది ధర్మానికి చెందిన కొత్త

విషయాలు అని. అంతే కాని ఈ ప్రపంచానికి సంబంధించిన కొత్త విషయాలు నిషేధము అని కాదు అర్థము.

(4792)

(3) – عن عمر بن الخطاب رضي الله عنه قال: بَيْنَمَا نَحْنُ عِنْدَ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ذَاتَ يَوْمٍ إِذْ طَلَعَ عَلَيْنَا رَجُلٌ شَدِيدُ بَيَاضِ الثِّيَابِ، شَدِيدُ سَوَادِ الشَّعَرِ، لَا يُرَى عَلَيْهِ أَثَرُ السَّفَرِ، وَلَا يَعْرِفُهُ مِنَّا أَحَدٌ، حَتَّى جَلَسَ إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَأَسْنَدَ رُكْبَتَيْهِ إِلَى رُكْبَتَيْهِ، وَوَضَعَ كَفَّيْهِ عَلَى فَخِذَيْهِ، وَقَالَ: يَا مُحَمَّدُ، أَخْبِرْنِي عَنِ الْإِسْلَامِ، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «الْإِسْلَامُ أَنْ تَشْهَدَ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَنَّ مُحَمَّدًا رَسُولُ اللهِ، وَتُقِيمَ الصَّلَاةَ، وَتُؤْتِيَ الزَّكَاةَ، وَتَصُومَ رَمَضَانَ، وَتَحُجَّ الْبَيْتَ إِنِ اسْتَطَعْتَ إِلَيْهِ سَبِيلًا» قَالَ: صَدَقْتَ، قَالَ: فَعَجِبْنَا لَهُ، يَسْأَلُهُ وَيُصَدِّقُهُ، قَالَ: فَأَخْبِرْنِي عَنِ الْإِيمَانِ، قَالَ: «أَنْ تُؤْمِنَ بِاللهِ، وَمَلَائِكَتِهِ، وَكُتُبِهِ، وَرُسُلِهِ، وَالْيَوْمِ الْآخِرِ، وَتُؤْمِنَ بِالْقَدَرِ خَيْرِهِ وَشَرِّهِ» قَالَ: صَدَقْتَ، قَالَ: فَأَخْبِرْنِي عَنِ الْإِحْسَانِ، قَالَ: «أَنْ تَعْبُدَ اللهَ كَأَنَّكَ تَرَاهُ، فَإِنْ لَمْ تَكُنْ تَرَاهُ فَإِنَّهُ يَرَاكَ» قَالَ: فَأَخْبِرْنِي عَنِ السَّاعَةِ، قَالَ: «مَا الْمَسْؤُولُ عَنْهَا بِأَعْلَمَ مِنَ السَّائِلِ» قَالَ: فَأَخْبِرْنِي عَنْ أَمَارَتِهَا، قَالَ: «أَنْ تَلِدَ الْأَمَةُ رَبَّتَهَا، وَأَنْ تَرَى الْحُفَاةَ الْعُرَاةَ الْعَالَةَ رِعَاءَ الشَّاءِ يَتَطَاوَلُونَ فِي الْبُنْيَانِ» قَالَ: ثُمَّ انْطَلَقَ، فَلَبِثْتُ مَلِيًّا ثُمَّ قَالَ لِي: «يَا عُمَرُ، أَتَدْرِي مَنِ السَّائِلُ؟» قُلْتُ: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ، قَالَ: «فَإِنَّهُ جِبْرِيلُ، أَتَاكُمْ يُعَلِّمُكُمْ دِينَكُمْ». [صحيح] - [رواه مسلم]

(3) – ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: “ఒకరోజు మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తో కూర్చుని ఉండగా,

స్వచ్ఛమైన తెల్లటి వస్త్రాలు ధరించి, నిగనిగలాడే నల్లని తల వెంట్రుకలు కలిగిన ఒక వ్యక్తి మా ముందుకు వచ్చినాడు. దూరం నుండి ప్రయాణించి వస్తున్న జాడలేవీ అతనిపై లేవు, మాలో ఎవరూ కూడా అతడిని ఎరుగరు. అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు అభిముఖంగా, తన మోకాళ్లను ఆయన మోకాళ్లకు ఆనించి, తన అరచేతులను ఆయన తొడలపై ఉంచి కూర్చున్నాడు. తరువాత అతడు "ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ! నాకు ఇస్లాం అంటే ఏమిటో చెప్పు?" అన్నాడు. దానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) "ఇస్లాం అంటే, నీవు అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు ఎవరూ లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన సందేశహరుడు అని సాక్ష్యమిచ్చుట, సలాహ్'ను (నమాజును) స్థాపించుట, జకాతు చెల్లించుట, రమదాన్ మాసములో ఉపవాసాలు ఉండుట మరియు తగిన స్తోమత ఉంటే (కాబా) గృహానికి తీర్థయాత్ర చేయుట" అని సమాధాన మిచ్చినారు. అది విని అతడు "నీవు సత్యము పలికినావు" అన్నాడు. మాకు ఆశ్చర్యం అనిపించింది – అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రశ్న అడుగుతున్నాడు, మరియు ఆయన సత్యమే పలికినారని ధృవీకరిస్తున్నాడు కూడా. తరువాత అతడు "విశ్వాసము అంటే ఏమిటో చెప్పు నాకు" అన్నాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "విశ్వాసము అంటే – నీవు అల్లాహ్'ను విశ్వసించుట, ఆయన

దూతలను (దైవదూతలను) విశ్వసించుట, ఆయన గ్రంథాలను విశ్వసించుట, ఆయన సందేశహరులను విశ్వసించుట, అంతిమ దినమును విశ్వసించుట మరియు విధివ్రాతను, అందులోని మంచిని చెడును విశ్వసించుట" అని సమాధానమిచ్చినారు. దానికి అతడు "నీవు సత్యము పలికినావు" అన్నాడు. తరువాత అతడు "ఇహ్'సాన్ అంటే ఏమిటో చెప్పు నాకు" అన్నాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఇహ్'సాన్ అంటే – నీవు అల్లాహ్'ను (నీ ఎదురుగా) చూస్తున్నట్లుగా ఆయనను అరాధించుట, నీవు ఆయనను చూడలేక పోయినప్పటికీ ఆయన నిన్ను చూస్తున్నాడు (అని గమనించు)" అని సమాధాన మిచ్చినారు. తరువాత అతడు "ప్రళయ ఘడియను గురించి చెప్పు నాకు" అన్నాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "దానిని గురించి, ప్రశ్నించ బడుతున్న వాడు, ప్రశ్నిస్తున్న వాని కంటే ఎక్కువగా ఎరుగడు" అని సమాధాన మిచ్చినారు. అతడు "దాని సంకేతాలైనా తెలియజేయి నాకు" అన్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "బానిస యువతి తన యజమానురాలికి జన్మనిస్తుంది, వొంటిపై బట్టలు, కాళ్ళకు చెప్పులు కూడా లేని నిరుపేద పశువుల కాపర్లు ఆకాశ హర్మ్యాలను నిర్మించడం'లో ఒకరితో నొకరు పోటీ పడుటను చూస్తావు నీవు" అన్నారు. తరువాత ఆ మనిషి వెళ్ళిపోయినాడు. నేను కొద్దిసేపు అలాగే ఉండిపోయాను. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో

“ఓ ఉమర్! ఆ ప్రశ్నించిన వ్యక్తి ఎవరో తెలుసా నీకు?” అన్నారు. నేను “అల్లాహ్’కు మరియు ఆయన సందేశహరుని కి మాత్రమే బాగా తెలుసు” అన్నాను. దానికి ఆయన “అతడు జిబ్రీల్ అలైహిస్సలాం, మీకు మీ ధర్మాన్ని బోధించడానికి వచ్చినాడు” అన్నారు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఇలా తెలియ జేస్తున్నారు – జిబ్రయీల్ అలైహిస్సలాం సహబాల వద్దకు ఎవరో తెలియని ఒక మనిషి రూపంలో వచ్చారు. స్వచ్ఛమైన అతి తెల్లని వస్త్రాలు ధరించి ఉన్నారని, ఆయన తల వెంట్రుకలు నిగనిగలాడుతూ అతి నల్లగా ఉన్నాయని, సుదూర ప్రయాణికుడు అనడానికి అతనిలో అలసట, వొంటిపై దుమ్ము, చెదిరిన వెంట్రుకలు, బట్టలపై ధూళి వంటి చాయలేవీ లేవు అని అతడి రూపురేఖలను గురించి వివరించినారు. తామందరూ అక్కడ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో కూర్చుని ఉన్నామని, తమలో ఎవరూ అతడిని ఎరుగరు అని అన్నారు. అతడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఎప్పటి నుంచో ఎరిగిన వానిలా, ఆయన ముందు కూర్చుని ఇస్లాం ను గురించి ప్రశ్నించినాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ‘షహాదతైన్’, సలాహ్ ను స్థాపించుట, జకాతు చెల్లించుట, రమజాన్ నెల ఉపవాసములు మరియు స్థోమత

కలిగి ఉంటే హజ్ చేయుట మొదలైన వాటితో కూడిన ఇస్లాం మూల స్తంభములను గురించి చెప్పినారు.

ఆ ప్రశ్నించిన వ్యక్తి "నీవు సత్యము చెప్పినావు" అన్నాడు. సహబాలందరూ ఆశ్చర్య పోయినారు – పైకి ఏమీ ఎరుగని వాడిలా ప్రశ్నిస్తాడు, తరువాత దానిని ధృవీకరిస్తాడు – అని.

తరువాత అతడు ఈమాన్ గురించి ప్రశ్నించినాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈమాన్ యొక్క ఆరు మూల స్తంభములను గురించి వివరించినారు. అందులో అల్లాహ్ యొక్క ఉనికిని విశ్వసించుట, ఆయన గుణగణములను విశ్వసించుట, ఆయన కార్యములలో ఆయన ఏకైకుడని (ఆయనకు సాటి, సహాయకులు ఎవరూ లేరని) విశ్వసించుట, ఉదాహరణకు సృష్టి; ఆరాధనలు అన్నింటికీ ఆయన మాత్రమే ఏకైక అర్హుడని విశ్వసించుట. మరియు దైవదూతలను అల్లాహ్ కాంతితో సృష్టించినాడని, వారు అల్లాహ్ యొక్క గౌరవనీయులైన దాసులని, ఎప్పుడూ అల్లాహ్ పట్ల అవిధేయులు కారు అని, అల్లాహ్ యొక్క ఆజ్ఞలకు అనుగుణంగా ఆచరిస్తారని విశ్వసించుట, అల్లాహ్ తరపు నుండి ఆయన సందేశహరులపై అవతరింప జేయబడిన గ్రంథములను విశ్వసించుట, ఉదాహరణకు ఖుర్'ఆన్, తౌరాత్ మరియు ఇంజీలు మొదలైనవి, మరియు ఆయన సందేశహరులను విశ్వసించుట, ఎవరైతే అల్లాహ్ తరపున ఆయన ధర్మాన్ని వ్యాపింప

జేసినారో; వారిలో నూహ్, మూసా మరియు ఈసా అలైహిముస్సలాం మొదలైన మిగతా సందేశహరులు, ప్రవక్తలు ఉన్నారని, వారిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క చిట్టచివరి సందేశహరుడు అని విశ్వసించుట మరియు అంతిమ దినము నందు విశ్వసించుట – ఇందులో మరణానంతరం సమాధి నుండి మొదలుకుని 'అల్ బర్జఖ్' యొక్క జీవితం వరకు (మరణానికీ తీర్పు దినమునకు మధ్య ఉండే సంధి కాలపు జీవితం), మరియు మనిషి మరణానంతరం తిరిగి లేప బడతాడు అని, అతడి ఆచరణల లెక్క తీసుకో బడుతుంది అని, చివరికి అతడి అంతిమ నివాస స్థానము స్వర్గము గానీ లేక నరకము గానీ అవుతుంది అని విశ్వసించుట, తన అనంతమైన జ్ఞానము, వివేకముల ఆధారంగా అల్లాహ్ (ప్రళయ దినము వరకు) జరుగబోయే ప్రతి విషయాన్ని గురించి ముందుగానే రాసి ఉంచినాడని, జరిగే ప్రతి విషయమూ, అది ఎందుకొరకు సృష్టించబడినదో ఆ లక్ష్యము కొరకు జరుగుతుందని మరియు ఆయన ముందుగానే రాసి ఉంచిన దాని ప్రకారమే జరుగుతుందని విశ్వసించుట. తరువాత ఆవ్యక్తి 'అల్ ఇహ్'సాన్' ని గురించి తెలుపమని అడిగాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసారు – అల్ ఇహ్'సాన్ అంటే అల్లాహ్ ను మన ఎదురుగా చూస్తూ ఉన్నట్లుగా ఆయనను ఆరాధించుట. ఆరాధనలో ఆ స్థాయిని చేరుకోలేక పోయినట్లయితే, అల్లాహ్ తనను

చూస్తున్నాడని గ్రహించుట. వీటిలో మొదటిది (అల్లాహ్ ను మన ఎదురుగా చూస్తున్నట్లుగా ఆయనను ఆరాధించుట) అత్యుత్తమ స్థాయి, రెండవ స్థాయి అల్లాహ్ మనల్ని చూస్తున్నాడనే , స్పృహ కలిగి ఉండుట.

తరువాత అతడు 'ప్రళయ ఘడియ ఎపుడు?' అని ప్రశ్నించాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ప్రళయ ఘడియకు చెందిన జ్ఞానమును అల్లాహ్ తన జ్ఞానములో భద్రపరిచి ఉంచాడు. కనుక సృష్టితాలలో ఎవరూ దానిని గురించి ఎరుగరు, చివరికి ప్రశ్నించ బడుతున్నవాడు మరియు ప్రశ్నించే వాడు కూడా" అని వివరించారు.

తరువాత అతడు 'కనీసం ప్రళయ ఘడియ సంకేతాలైనా చెప్పమని' అడిగాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం - ఉంపుడు గత్తెలు విపరీతంగా పెరిగి పోవడం, ఆ కారణంగా వారి సంతానం పెరిగి పోవడం, లేదా తల్లుల పట్ల సంతానం యొక్క అవిధేయత విపరీతంగా పెరిగిపోవడం, వారు తమ సేవకులు, బానిసలు అన్నట్లుగా వ్యవహరించడం, అలాగే యుగాంతము సమీపిస్తున్న కాలములో పశువుల కాపరులకు, నిరుపేదలకు సైతము ఈ ప్రపంచ సుఖాలను సాధించుట తేలికై పోతుంది, వారు పెద్దపెద్ద భవనాలను నిర్మించడంలో ఆర్భాటము, అట్టహాసము ప్రదర్శిస్తుంటారు – అని వీటిని 'ప్రళయ ఘడియ' సమీపిస్తున్నది అనడానికి కొన్ని సంకేతాలుగా వివరించినారు.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నలు అడిగిన ఆ వ్యక్తి జిబ్రయీల్ అలైహిస్సలాం అని, సహబాలకు ఈ 'దీన్ అల్ హనీఫా' (స్వచ్ఛమైన ధర్మము) ను గురించి తెలియజేయడానికి వచ్చినారు అని తెలియ జేసినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి యొక్క సభ్యత, మర్యాద, వైఖరి తెలుస్తున్నాయి. ఆయన వారిలోని ఒకరివలె సహబాలతో కూర్చొంటారు, వారు ఆయనతో కూర్చొంటారు.
2. ప్రశ్నించే వాడిని చేరువకు తీసుకోవడం, అతనితో స్నేహపూర్వకంగా వ్యవహరించడాన్ని షరియత్ ప్రోత్సహిస్తుంది. దానితో అతడు భయము గానీ, సంకోచము గానీ లేకుండా ప్రశ్నించ గలుగుతాడు.
3. ఇందులో తనకు బోధించే గురువు పట్ల గౌరవం కలిగి ఉండాలని, సభ్యత కలిగి ఉండాలనే ఉద్బోధ కనిపిస్తుంది – జిబ్రయీల్ అలైహిస్సలాం విషయాలను గురించి తెలుసుకుంటున్న క్రమంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో వ్యవహించిన తీరు దీనికి ఉదాహరణ.
4. ఇస్లాం యొక్క మూల స్తంభాలు అయిదు అని, విశ్వాసము యొక్క మూల స్తంభములు ఆరు అని తెలుస్తున్నది.

5. ఇస్లాం మరియు ఈమాన్ (విశ్వాసము) – ఇస్లాం బాహ్యంగా కనిపించే విషయాల ద్వారా విశదమవుతుంది, ఈమాన్ (విశ్వాసము) అంతరంగానికి సంబంధించిన విషయాల ద్వారా విశదమవుతుంది.
6. 'దీన్'లో (ధర్మములో) విషయాలు వివిధ స్థాయిలలో ఉంటాయని తెలుస్తున్నది – అన్నింటికంటే మొదటి స్థాయి 'అల్ ఇస్లాం'; రెండవది 'అల్ ఈమాన్' (విశ్వాసము), మూడవది 'అల్ ఇహ్'సాన్'. మరి ఈ మూడవదే అన్నింటికన్నా ఉత్తమ స్థాయి అని తెలుస్తున్నది.
7. ప్రశ్నకారుని మూలము విషయ జ్ఞానము లేకపోవడం మరియు అజ్ఞానము ప్రశ్నలకు కారణం అవుతుంది. అందుకనే సహాబాలు విస్మయానికి లోనయ్యారు – ప్రశ్నకారుడు ప్రశ్నలడగడం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానాలు విని వాటిని ధృవీకరించడం చూసి.
8. విషయాలు ప్రాధాన్య క్రమంలో ప్రారంభం కావడం చూస్తాము. ముందుగా 'షహాదతైన్' (అల్లాహ్ ఒక్కడే అని, మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన సందేశహరుడు అని సాక్ష్యము పలుకుట) తో మొదలు కావడం, అందులో ఇస్లాం యొక్క మూలస్థంభాల వివరణ కలిసి ఉండడం, మరియు 'అల్ ఈమాన్'

తో మొదలై అందులో అల్లాహ్ పై విశ్వాసముతో పాటు విశ్వాసపు మూలస్థంభాల వివరణ కలిగి ఉండడం చూస్తాము.

9. తనకు తెలిసిన విషయమే అయినప్పటికీ, జ్ఞానవంతులను ప్రశ్నించడం, ప్రశ్నించే వాని అజ్ఞానానికి నిదర్శనం కాదు. మిగతా వారికి కూడా ఆ విషయానికి సంబంధించిన జ్ఞానము సమకూరేలా చేయడం.
10. అల్లాహ్ తన అపారమైన జ్ఞానములో భద్రపరిచి ఉంచిన విషయాలలో, ప్రళయ దినము యొక్క జ్ఞానము ఒకటి.

(4563)

(4) – عَنْ عَبْدِ اللهِ بنِ عُمَر رضي الله عنهما قال: قال رسولُ الله صلى الله عليه وسلم: «بُنِيَ الْإِسْلَامُ عَلَى خَمْسٍ: شَهَادَةِ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ، وَإِقَامِ الصَّلَاةِ، وَإِيتَاءِ الزَّكَاةِ، وَحَجِّ الْبَيْتِ، وَصَوْمِ رَمَضَانَ». [صحيح] - [متفق عليه]

(4) – అబూ అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఇస్లాం (మూలస్తంభముల వంటి) ఐదు విషయాలపై నిర్మితమై ఉన్నది. అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు (అష్'హదు అన్'లా ఇలాహ ఇల్లల్లాహు, వ అన్న

ముహమ్మదన్ అబ్దుహు, వ రసూలుహు) అని సాక్ష్యం పలుకుట; సలాహ్'ను (నమాజును) స్థాపించుట; జకాతు (సంపదల నుండి విధిగా చెల్లించవలసిన దానము) చెల్లించుట, కాబా గృహము యొక్క హజ్ చేయుట; మరియు రమదాన్ మాసము ఉపవాసములు పాటించుట,"

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాంను ఒక పటిష్టమైన నిర్మాణంతో పోల్చారు, దాని ఐదు స్తంభాలు ఆ నిర్మాణానికి బలాన్ని, ఆధారాన్ని చేకూరుస్తాయి. ఇస్లాం యొక్క మిగతా విషయాలు ఆ నిర్మాణాన్ని పరిపూర్ణం చేస్తాయి. ఈ మూలస్తంభాలలో మొదటిది: "షహాదతైన్" (రెండు సాక్ష్యపు వాక్యాలు ఉచ్చరించుట). "అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజఆరాధ్యుడు ఎవరూ లేరు" అని సాక్ష్యము పలుకుట, మరియు "ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన యొక్క సందేశహరుడు" అని సాక్ష్యం పలుకుట. ఈ రెండూ కలిసి ఒకే మూలస్తంభము; ఇవి ఒకదాని నుండి మరొకటి విడదీయరానివి. దాసుడు ఈ సాక్ష్యపు వాక్యాలు ఉచ్చరిస్తాడు, తద్వారా అతడు అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని, మరియు కేవలం ఆయన మాత్రమే ఆరాధనలకు నిజమైన అర్హుడని, ఆయన తప్ప మరింకెవ్వరూ అర్హులు కారని గుర్తిస్తున్నాడు మరియు అంగీకరిస్తున్నాడు అన్నమాట.

అదేవిధంగా అతడు, తాను ఉచ్చరించిన సాక్ష్యపు వాక్యాలకు అనుగుణంగా ఆచరిస్తాడు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సందేశాన్ని విశ్వసిస్తాడు మరియు ఆయనను అనుసరిస్తాడు. మూలస్తంభాలలో రెండవది: సలాహ్'ను స్థాపించుట. అంటే దినము మరియు రాత్రిలో విధిగా ఆచరించవలసిన ఐదు పూటల నమాజులను, వాటి నిర్ధారిత వేళల్లో, వాటికి సంబంధించిన నియమాలు, విధులు మరియు విధానాలను అనుసరిస్తూ ఆచరించుట; ఈ ఐదు: ఫజ్ర్, జుహ్ర్, అస్ర్, మగ్రిబ్ మరియు ఇషా నమాజులు. మూడవ మూలస్థంభము: జకాతును విధిగా చెల్లించుట. ఇది ఒక ఆర్థికపరమైన ఆరాధన. షరియత్ లో నిర్ధారించబడిన ఒక స్థాయికి చేరిన సంపదపై జకాతు చెల్లించుట విధి. మరియు అట్టి జకాతు దానికి తగిన అర్హులకు ఇవ్వబడుతుంది. నాలుగ మూలస్థంభము: "హజ్జ్". అల్లాహ్ యొక్క ఆరాధనలో భాగంగా మక్కా నగరంలోని కాబా గృహాన్ని దర్శించి అక్కడ దానికి సంబంధించిన విధి,విధానాలను ఆచరించడాన్ని "హజ్జ్" అంటారు. ఐదవ మూల స్థంభము: రమదాన్ నెల ఉపవాసములు పాటించుట: ఉపవాసము అంటే – అల్లాహ్'ను ఆరాధించే సంకల్పముతో, ఉషోదయం నుండి మొదలుకుని సూర్యాస్తమయం వరకు తినుట, త్రాగుట మరియు ఉపవాసాన్ని భంగపరిచే ప్రతి విషయాన్నుండి దూరంగా ఉండుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. రెండు సాక్ష్యాలు – అవి ఒకదాని నుండి మరొకటి విడదీయలేనివి. కనుక ఆ రెంటిలో ఏ ఒక్కటి లేకపోయినా రెండవది పర్యాప్తము కాదు. కనుక అవి రెండూ కలిసి ఒకే మూలస్థంభముగా పరిగణించబడ్డాయి.
2. ఈ రెండు సాక్ష్యాలు ఇస్లాం ధర్మము యొక్క పునాది వంటివి. అవి లేకుండా ఇస్లాంలో ఏ మాట కానీ లేదా ఆచరణ కానీ ఆమోదయోగ్యం కాదు

(65000)

(5) – عَنْ مُعَاذٍ رَضِيَ اللَّهُ عَنْهُ، قَالَ: كُنْتُ رِدْفَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَى حِمَارٍ يُقَالُ لَهُ عُفَيْرٌ، فَقَالَ: «يَا مُعَاذُ، هَلْ تَدْرِي حَقَّ اللَّهِ عَلَى عِبَادِهِ، وَمَا حَقُّ العِبَادِ عَلَى اللَّهِ؟»، قُلْتُ: اللَّهُ وَرَسُولُهُ أَعْلَمُ، قَالَ: «فَإِنَّ حَقَّ اللَّهِ عَلَى العِبَادِ أَنْ يَعْبُدُوهُ وَلَا يُشْرِكُوا بِهِ شَيْئًا، وَحَقَّ العِبَادِ عَلَى اللَّهِ أَنْ لَا يُعَذِّبَ مَنْ لَا يُشْرِكُ بِهِ شَيْئًا»، فَقُلْتُ: يَا رَسُولَ اللَّهِ أَفَلاَ أُبَشِّرُ بِهِ النَّاسَ؟ قَالَ: «لَا تُبَشِّرْهُمْ، فَيَتَّكِلُوا». [صحيح] – [متفق عليه]

(5) – ము'ఆద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక ఒక గాడిద పై కూర్చుని ఉన్నాను. ఆ గాడిద పేరు 'ఉఫెయిర్'. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అడిగారు "ఓ ము'ఆద్! నీకు తెలుసా దాసులపై అల్లాహ్ యొక్క హక్కు

ఏమిటో, అలాగే అల్లాహ్ పై దాసుల యొక్క హక్కు ఏమిటో?" దానికి నేను "అల్లాహ్'కు మరియు ఆయన సందేశహరునికి మాత్రమే బాగా తెలుసు" అన్నాను. అపుడు ఆయన "నిశ్చయంగా దాసులపై అల్లాహ్ యొక్క హక్కు ఏమిటంటే, దాసులు ఆయనను మాత్రమే ఆరాధించాలి మరియు ఎవరినీ ఆయనకు సాటి కల్పించరాదు. అలాగే అల్లాహ్ పై దాసుల యొక్క హక్కు ఏమిటంటే, ఎవరైతే అల్లాహ్ కు ఎవరినీ సాటి కల్పించరో, అల్లాహ్ అలాంటి వారిని శిక్షించరాదు." అన్నారు. నేను "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఈ శుభ వార్తను ప్రజలకు వినిపించవచ్చా?" అని అడిగాను. ఆయన "వారికీ శుభవార్తను వినిపించకు. అలా చేస్తే, వారు కేవలం దీని పైనే ఆధారపడి పోతారు" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాసులపై అల్లాహ్ యొక్కహక్కు మరియు అల్లాహ్ పై దాసుల యొక్క హక్కును గురించి వివరిస్తున్నారు. దాసులపై అల్లాహ్ యొక్క హక్కు ఏమిటంటే వారు కేవలం ఆయనను మాత్రమే ఆరాధించాలి, ఎవరినీ, దేనీనీ ఆయనకు సాటి కల్పించరాదు. మరియు అల్లాహ్ పై దాసుల యొక్క హక్కు ఏమిటంటే ఎవరైతే 'అల్లాహ్ మాత్రమే ఏకైక నిజ ఆరాధ్యుడు' అని విశ్వసిస్తారో మరియు ఆయనకు ఎవరినీ సాటి కల్పించరో, అటువంటి

వారిని అల్లాహ్ శిక్షించడు. అపుడు ము'ఆద్ రజియల్లాహు అన్హు "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఈ శుభవార్తను ప్రజలకు వినిపించవద్దా. వారు (అల్లాహ్ యొక్క) ఈ అనుగ్రహం పట్ల ఆనంద పడతారు, సంతోషపడతారు" అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ప్రజలు కేవలం దీనిపైనే ఎక్కడ ఆధార పడతారోనని భయపడి, ఆయనను వారించారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇది దాసులపై విధిగా చేయబడిన అల్లాహ్ యొక్క హక్కుకు సంబంధించి ఒక తిరుగు లేని ప్రకటన. అది ఏమిటంటే, దాసులు కేవలం ఆయనను మాత్రమే ఆరాధించాలి మరియు ఎవరినీ లేక దేనినీ ఆయనకు సాటి కల్పించరాదు.
2. ఇందులో అల్లాహ్ పై దాసుల యొక్క హక్కుకు సంబంధించిన వివరణ ఉన్నది. అటువంటి వారిపై ఒక అనుగ్రహంలా, ఒక వరంలా, దాసుల యొక్క హక్కును అల్లాహ్ తనపై విధిగా చేసుకున్నాడు – అటువంటి వారిని అల్లాహ్ స్వర్గములో ప్రవేశింప జేస్తాడు మరియు వారిని శిక్షించడు.
3. ఇందులో కేవలం మహోన్నతుడైన అల్లాహ్ ను మాత్రమే ఆరాధిస్తూ, ఆయనకు ఎవరినీ లేక దేనినీ సాటి కల్పించని ఏకదైవారాధకులకు వారి అంతిమ గమ్యస్థానము స్వర్గమనే శుభ

వార్త ఉన్నది.

4. తనకు తెలిసిన జ్ఞానాన్ని (ఇతరులకు చేరవేయకుండా) దాచుకున్న పాపములో ఎక్కడ పడిపోతానో అనే భయంతో, ము'ఆద్ రజియల్లాహు అన్హు ఈ హదీసును తన మరణానికి ముందు ఉల్లేఖించారు.
5. ఇందులో, వారు సరిగా అర్థం చేసుకోలేరేమో అనే సందేహం ఉంటే, కొన్ని హదీసులను కొద్ది మందికి తెలియ జేయక పోవడమే మంచిది అనే హెచ్చరిక ఉన్నది. ఎందుకంటే అందులో కేవలం ఈ ఆచరణ మాత్రమే చేయలనే పరిమితి లేదు. అలాగే సత్కార్యములకు షరియత్'లో ఒక హద్దు అనేది లేదు.
6. కేవలం మహోన్నతుడైన అల్లాహ్ ను మాత్రమే ఆరాధిస్తూ, ఎవరినీ లేక దేనినీ ఆయనకు సాటి కల్పించని ఏకదైవారాధకులు ఒకవేళ అవిధేయతకు, పాపపు పనులకు పాల్పడితే, వారి భవిత అల్లాహ్ యొక్క తీర్పుకు లోబడి ఉంటుంది. ఆయన తలుచుకుంటే వారిని శిక్షిస్తాడు, ఆయన తలుచుకుంటే వారిని క్షమిస్తాడు. చివరికి వారిని స్వర్గములోనికి ప్రవేశింపజేస్తాడు.

(65007)

(6) – عن أنس بن مالك رضي الله عنه: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَمُعَاذٌ رَدِيفُهُ عَلَى الرَّحْلِ قَالَ: «يَا مُعَاذُ بْنَ جَبَلٍ»، قَالَ: لَبَّيْكَ يَا رَسُولَ اللهِ وَسَعْدَيْكَ، قَالَ: «يَا مُعَاذُ»،

قَالَ: لَبَّيْكَ يَا رَسُولَ اللهِ وَسَعْدَيْكَ، ثَلَاثًا، قَالَ: «مَا مِنْ أَحَدٍ يَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَأَنَّ مُحَمَّدًا رَسُولُ اللهِ صِدْقًا مِنْ قَلْبِهِ إِلَّا حَرَّمَهُ اللهُ عَلَى النَّارِ»، قَالَ: يَا رَسُولَ اللهِ، أَفَلَا أُخْبِرُ بِهِ النَّاسَ فَيَسْتَبْشِرُوا؟ قَالَ: «إِذًا يَتَّكِلُوا». وَأَخْبَرَ بِهَا مُعَاذٌ عِنْدَ مَوْتِهِ تَأَثُّمًا. [صحيح] - [متفق عليه]

(6) – అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : (ఒక ప్రయాణములో) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక వాహనముపై కూర్చుని ఉండగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "ఓ ముఆధ్ ఇబ్న్ జబల్". దానికి ఆయన "మీ సేవలో హాజరుగా ఉన్నాను ఓ రసూలుల్లాహ్" అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి "ఓ ముఆధ్!" అన్నారు. ఆయన తిరిగి "మీ సేవలో హాజరుగా ఉన్నాను ఓ రసూలుల్లాహ్" అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి మూడవసారి కూడా అదే విధంగా జరిగింది. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే "సత్యపూర్వకముగా తన సంపూర్ణ హృదయముతో 'లా ఇలాహ ఇల్లల్లాహ్, వ అన్న ముహమ్మద ర్రసూలుల్లాహ్' (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు) సాక్ష్యమిస్తాడో, అల్లాహ్ నరకాగ్నిని అతనిపై నిషేధిస్తాడు." అది విని ముఆధ్ "ఓ రసూలుల్లాహ్! ఈ వార్తను నేను మిగతా వారందరికీ వినిపించనా, వారు సంతోషిస్తారు" అన్నారు.

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “వద్దు, అలా చేస్తే వారు ఈ ఒక్క దానిపైనే ఆధారపడతారు (అంటే మిగతా సత్కార్యాలు చేయడం పట్ల ఆసక్తి చూపకుండా)” అన్నారు. ముఆధ్ రజియల్లాహు అన్హు తన మరణశయ్యపై ఉండి ఈ హదీసును ఉల్లేఖించినారు – జ్ఞానాన్ని ఇతరులకు చేరవేయకుండా దాచుకున్న పాపమునకు తాను లోను కారాదనే భయంతో. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ముఆధ్ బిన్ జబల్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఒంటె పై వారి వెనుక కూర్చుని ఉన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “ఓ ముఆధ్!” అని పిలిచారు. (ఆయన జవాబిచ్చినప్పటికీ) అలా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు మరల మరల ముఆధ్ రజియల్లాహు అన్హు ను పిలిచారు. ఆయన చెప్పబోయే విషయం ఎంత ముఖ్యమైనదో తెలియజేయడానికి.

మూడు సార్లూ కూడా ముఆధ్ రజియల్లాహు అన్హు “మీ సేవలో హాజరుగా ఉన్నాను ఓ రసూలుల్లాహ్” అని సమాధానమిచ్చారు. అంటే దాని అర్థం “మీరు మరలమరల పిలిచినా నేను మరల మరల ఇదే సమాధానం ఇస్తాను, (ఎందుకంటే, ఓ రసూలుల్లాహ్) మీ సేవలో హాజరుగా ఉన్నాను అని సమాధనం ఇవ్వడమే నాకు సంతోషం”.

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసారు

“ఎవరైతే “లా ఇలాహ ఇల్లల్లాహ్” అంటే “అల్లాహ్ తప్ప, ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు” అని మరియు మ”ుహమ్మదుర్రసూలుల్లాహ్”, అంటే “ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు” అని సత్యపూర్వకంగా మరియు పూర్తి హృదయంతో, అందులో ఏ మాత్రమూ అసత్యము లేకుండా సాక్ష్యమిస్తాడో, ఒకవేళ అతడు అదే అవస్థలో (తాను పలికిన సాక్ష్యాన్ని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్న స్థితిలో) చనిపోయినట్లయితే, అతనిపై (అటువంటి వానిపై) అల్లాహ్ నరకాగ్నిని నిషేధించినాడు.

అదివిని ముఆధ్ రజియల్లాహు అన్హు తాను ఈ శుభవారను అందరికీ వినిపిస్తానని, అది విని అందరూ మిక్కిలిగా సంతోషపడతారని, అనుమతించమని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ని అడుగుతారు.

దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా చేయవద్దని వారించినారు – ప్రజలు ఈ ఒక్క విషయం పైనే ఆధారపడి మిగతా ఆచరణలను తక్కువ చేస్తారనే భయంతో.

ముఆధ్ రజియల్లాహు అన్హు ఈ విషయాన్ని తాను చనిపోవడానికి ముందు వరకూ ఎవరికీ తెలియజేయలేదు. జ్ఞానమును ఇతరులకు చేరవేయకుండా దాచిపెట్టిన వాడి పాపానికి లోనవుతానేమో అనే భయంతో చనిపోవడానికి ముందు ఆయన ఈ విషయాన్ని అందరికీ తెలియజేసారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఆధ్ రజియల్లాహు అన్హు ను తన వాహనం పై తనకు సమానంగా తన వెనుక కూర్చోబెట్టుకోవడములో వారి నమ్రత, అణకువ, ఏమాత్రమూ గర్వము లేని తనం తెలుస్తున్నాయి.
2. అలాగే, ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఆధ్ రజియల్లాహు అన్హు ను మూడు సార్లు పిలిచి ఆయన పూర్తి ధ్యానాన్ని తాను చెప్ప బోయే విషయంపై లగ్నమయ్యేలా చేయడములో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బోధనా విధానం యొక్క ఘనత తెలుస్తున్నది.
3. “లా ఇలాహ ఇల్లల్లాహ్ - ముహమ్మదుర్రసూలుల్లాహ్” అని సాక్ష్యము పలుకుటకు సంబంధించి ముఖ్యమైన షరతు ఏమిటంటే – అతడు తాను పలుకుతున్న మాటలపై సత్య పూర్వకంగా, తన హృదయంలో ఎలాంటి సందేహము లేక అసత్యమూ లేకుండా పూర్తి విశ్వాసంతో పలకాలి.
4. “తౌహీదు” ను విశ్వసించే వారు (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడెవరూ లేరు అని మనస్ఫూర్తిగా విశ్వసించే వారు) తమ పాపాల కారణంగా ఒకవేళ నరకాగ్నిలోనికి ప్రవేశింప జేయబడినా, వారు అందులో శాశ్వతంగా ఉండరు. అక్కడ వారు

పరిశుద్ధ పరచబడిన తరువాత బయటకు తీయబడతారు.

5. ఈ రెండు సాక్ష్యపు వచనాల ఘనత మరియు ప్రతిఫలము కేవలం ఆ వచనాలను హృదయపూర్వకంగా విశ్వసిస్తూ పలికే వారి కొరకు మాత్రమే.
6. ఇందులో – ఆశించిన పరిణామాల కంటే అవాంఛనీయ పరిణామాలు ఉద్భవించే సూచనలు ఉన్నట్లయితే, కొన్ని సందర్భాలలో, ఒక హదీసును ప్రచారం చేయకుండా వదిలి వేయవచ్చును – అని తెలుస్తున్నది.

(10098)

(7) – عن طارق بن أشيم الأشجعي رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ صلى الله عليه وسلم يقول: «مَنْ قَالَ: لَا إِلَهَ إِلَّا اللهُ، وَكَفَرَ بِمَا يُعْبَدُ مِنْ دُونِ اللهِ حَرُمَ مَالُهُ وَدَمُهُ، وَحِسَابُهُ عَلَى اللهِ». [صحيح] - [رواه مسلم]

(7) – తారిఖ్ ఇబ్న్ అషీం అల్ అష్జఈ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించగా నేను విన్నాను: "ఎవరైతే "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు) అని ఉచ్చరిస్తాడో, మరియు అల్లాహ్ తప్ప ఆరాధించబడే ప్రతిదానినీ నిరసిస్తాడో (అవిశ్వసిస్తాడో), అతని సంపద, మరియు అతని రక్తము (మిగతా విశ్వాసుల కొరకు) హరాం (నిషేధము) అవుతాయి. అతని లెక్క, పత్రము అల్లాహ్ వద్ద

ఉంటుంది (అల్లాహ్ చూసుకుంటాడు అని అర్థము). [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా తెలియజేస్తున్నారు – ఎవరైతే "లా ఇలాహ ఇల్లల్లాహ్" అని నాలుకతో ఉచ్చరిస్తూ, సాక్ష్యము పలుకుతాడో, అంటే - అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని సాక్ష్యము పలుకుతాడో, మరియు అల్లాహ్ తప్ప ఆరాధించబడే ప్రతిదానినీ నిరసిస్తాడో (తిరస్కరిస్తాడో), మరియు ఇస్లాం తప్ప మిగతా ఏ ధర్మముతోనూ నాకు సంబంధం లేదు అని నిరాకరిస్తాడో – అపుడు అతని సంపద, మరియు అతని రక్తము మిగతా విశ్వాసుల కొరకు నిషేధమై పోతుంది (హరాం అయిపోతుంది). అది మనది కాదు, మనకు కేవలం అతని బాహ్య ఆచరణలతో మాత్రమే సంబంధం ఉంటుంది. అతని సంపద తీసుకొనబడదు, మరియు అతని రక్తము చిందించబడదు – ఇస్లామీయ చట్ట ప్రకారము అతని సంపదను తీసివేసుకునే, లేక అతని రక్తాన్ని చిందించ వలసి వచ్చే నేరము అతడు చేస్తే తప్ప.

తీర్పు దినమున అతని లెక్కా పత్రము అల్లాహ్ తీసుకుంటాడు. అతడు నిజాయితీ పరుడైతే (సద్వర్తనుడైతే) అల్లాహ్ అతనికి ప్రతిఫలాన్నిస్తాడు, ఒకవేళ అతడు కపటుడైతే అల్లాహ్ అతడిని శిక్షిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇస్లాం స్వీకరించి దానిలోనికి ప్రవేశించడానికి ప్రధాన షరతు (Condition) ఏమిటంటే "లా ఇలాహ ఇల్లల్లాహ్" అని (మనస్ఫూర్తిగా నమ్ముతూ, నాలుకతో ఉచ్చరిస్తూ) సాక్ష్యము పలుకుట, మరియు అల్లాహ్ ను తప్ప ఆరాధించబడే ప్రతి దానినీ నిరసించుట.
2. "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప నిజ అరాధ్యుడెవరూ లేరు) యొక్క అర్థములోనే, ఆయనను తప్ప ఆరాధించబదే ప్రతి దానినీ నిరసించడం (అవిశ్వసించడం) ఉన్నది, అంటే ఉదాహరణకు: శిల్పాలు, బొమ్మలు, సమాధులను పూజించడం వగైరా.
3. ఎవరైతే "తౌహీదు" ను (అంటే కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించుటను) మరియు దానికి సంబంధించిన నియమాలను, చట్టాలను బాహ్యంగా అంటిపెట్టుకుని ఉంటాడో, ఆ విధంగా ఉండడం అతని కొరకు విధి అయిపోతుంది – దానికి వ్యతిరేకంగా అతని నుండి మరింకే ఆచరణ ప్రస్ఫుటం కానంత వరకు.
4. ఇస్లామీయ చట్టము ప్రకారము తప్ప, ఒక ముస్లిం యొక్క సంపద మరియు అతని రక్తము మిగతా విశ్వాసుల కొరకు హరాం (నిషేధము).
5. ఈ ప్రపంచములో తీర్పు (నిర్ణయం) బాహ్యంగా ప్రస్ఫుటమయ్యే

విషయాల ఆధారంగానే ఉంటుంది. తీర్పుదినమున సంకల్పాలను అనుసరించి మరియు అతని లక్ష్యాలను అనుసరించి ఉంటుంది.

(6765)

(8) – عَنْ جَابِرٍ رضي الله عنه قَالَ: أَتَى النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلٌ فَقَالَ: يَا رَسُولَ اللهِ، مَا الْمُوجِبَتَانِ؟ فَقَالَ: «مَنْ مَاتَ لَا يُشْرِكُ بِاللهِ شَيْئًا دَخَلَ الْجَنَّةَ، وَمَنْ مَاتَ يُشْرِكُ بِاللهِ شَيْئًا دَخَلَ النَّارَ» [صحيح] - [رواه مسلم]

(8) – జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా ప్రశ్నించినాడు "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఆ రెండు అనివార్యమైన విషయాలు ఏమిటి?" ఆయన ఇలా పలికినారు "అల్లాహ్ కు ఎవరినీ లేక దేనినీ సాటి కల్పించని స్థితిలో ఎవరైతే మరణిస్తారో వారు స్వర్గములోనికి ప్రవేశిస్తారు. మరియు ఎవరైతే ఆయనకు సాటి కల్పిస్తున్న స్థితిలో మరణిస్తారో వారు నరకం లోనికి ప్రవేశిస్తారు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి రెండు లక్షణాలను గురించి అడుగుతాడు – ఒకవేళ అవి గానీ ప్రజలలో ఉంటే, అవి వారిని అనివార్యంగా స్వర్గములోనికి లేదా నరకము లోనికి

ప్రవేశింపజేస్తాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు: అనివార్యంగా ఒక వ్యక్తిని స్వర్గములోనికి ప్రవేశింపజేసే ఆ లక్షణం ఏమిటంటే; ఏకైకుడైన అల్లాహ్ కు ఎవరినీ లేక దేనిని సాటి కల్పించకుండా, కేవలం ఆయనను మాత్రమే ఆరాధించే లక్షణం. ఆ లక్షణం కలిగిన వ్యక్తి అదే స్థితిలో మరణించినట్లయితే, అతడు స్వర్గములోనికి అనివార్యంగా ప్రవేశించబడతాడు. అలాగే అనివార్యంగా ఒక వ్యక్తిని నరకములోనికి ప్రవేశింపజేసే ఆ లక్షణం ఏమిటంటే; ఒక వ్యక్తి అల్లాహ్ తో పాటు మరొకరిని కూడా ఆరాధిస్తూ, ఆయన ఏకత్వములో, ఆయన ప్రభుతలో, ఆయన దైవత్వములో, ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన ఆయన గుణగణాలలో, లక్షణాలలో ఇతరులను భాగస్వాములుగా చేసే లక్షణం. ఎవరైతే అలా చేస్తూ (షిర్క్ చేస్తున్న స్థితిలో) చనిపోతాడో, అతడు అనివార్యంగా నరకం లోనికి ప్రవేశపెట్టబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో అల్లాహ్ ఏకత్వము యొక్క ఘనత ఉన్నది. ఒక విశ్వాసి, కేవలం ఆయనను మాత్రమే ఆరాధిస్తున్న స్థితిలో, ఎవరినీ ఆయనకు సాటి కల్పించకుండా చనిపోయినట్లయితే, అతడు స్వర్గములోనికి ప్రవేశిస్తాడు.
2. అలాగే ఇందులో అనేక దేవుళ్లను (బహుదైవాలను)

ఆరాధించడంలోని ప్రమాదకరమైన భవిత కూడా ఉన్నది. ఎవరైతే అల్లాహ్ తో పాటు మరెవరినైనా ఆరాధిస్తారో (అంటే వేరే వారిని ఆయనకు సాటిగా నిలబెడతారో) వారు నరకాగ్ని లోనికి ప్రవేశిస్తారు.

3. కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించే ఏకదైవారాధకులు ఏపైనా అవిధేయకరమైన పనులకు పాల్పడితే అంటే పాపపు పనులకు పాల్పడితే. వారి భవిత అల్లాహ్ యొక్క ఇచ్ఛపై ఆధారపడి ఉంటుంది. అల్లాహ్ తలుచుకుంటే వారిని క్షమిస్తాడు లేక ఆయన తలుచుకుంటే వారిని శిక్షిస్తాడు. కానీ, చివరికి వారి గమ్యస్థానము స్వర్గమే అవుతుంది.

(65008)

(9) – عَنْ عَبْدِ اللهِ بنِ مَسْعُودٍ رضي الله عنه قال: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم كَلِمَةً وَقُلْتُ أُخْرَى، قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: «مَنْ مَاتَ وَهُوَ يَدْعُو مِنْ دُونِ اللهِ نِدًّا دَخَلَ النَّارَ» وَقُلْتُ أَنَا: مَنْ مَاتَ وَهُوَ لَا يَدْعُو لِلَّهِ نِدًّا دَخَلَ الْجَنَّةَ. [صحيح] – [متفق عليه]

(9) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మాట అన్నారు; దానిపై నేను రెండో మాట అన్నాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "ఎవరైతే అల్లాహ్ ను గాక ఇంకెవరినైనా అల్లాహ్ కు సాటి కల్పిస్తూ వేడుకుంటాడో, మరియు ఆ విధానం పైనే మరణిస్తాడో అతడు నరకాగ్ని

లోనికి ప్రవేశిస్తాడు." మరియు నేను ఇలా అన్నాను "ఎవరైతే అల్లాహ్ ను గాక మరింకెవరినీ వేడుకొనడో అతడు స్వర్గములోనికి ప్రవేశిస్తాడు."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఇలా తెలుపుతున్నారు: ఎవరైతే అల్లాహ్ కు చెందవలసిన దానిని వేరే ఇంకెవరికైనా అంకితం చేస్తారో, ఉదాహరణకు అల్లాహ్ కు కాకుండా వేరే వారికి దుఆ చేయడం, లేక ఆయనను గాక సహాయం కొరకు (ఆయన స్థానములో) వేరే ఇంకెవరినైనా అర్థిస్తాడో – మరియు అదే విధానం పై మరణిస్తాడు అతడు నరకవాసులలోని వాడు అవుతాడు. అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు దానికి కొనసాగింపుగా ఇలా అన్నారు: "ఎవరైతే ఎవరినీ లేక దేనిని అల్లాహ్ కు సాటి కల్పించకుండా, ఆ స్థితిలోనే మరణిస్తాడో అతని గమ్యస్థానము స్వర్గము."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. దుఆ చేయుట అనునది ఒక ఆరాధన, అది కేవలం సర్వోన్నతుడైన అల్లాహ్ కు మాత్రమే చేయదగిన ఆరాధన.
2. ఇది 'తౌహీద్' (అల్లాహ్ ఒక్కడే అని విశ్వసించుట) యొక్క ఘనత. ఎవరైతే తౌహీద్ పైనే మరణిస్తాడో అతడు స్వర్గములోనికి

ప్రవేశిస్తాడు; అతడు పాల్పడిన కొన్ని పాపకార్యాల కొరకు శిక్షించబడినా సరే.

3. అలాగే 'షిర్క్' (బహుదైవారాధన) ఎంత ప్రమాదకరమైనదో తెలుస్తున్నది. ఎవరైతే 'షిర్క్' పైనే మరణిస్తాడు అతడు నరకాగ్నిలోనికి ప్రవేశిస్తాడు.

(3419)

(10) – عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِمُعَاذِ بْنِ جَبَلٍ، حِينَ بَعَثَهُ إِلَى الْيَمَنِ: «إِنَّكَ سَتَأْتِي قَوْمًا أَهْلَ كِتَابٍ، فَإِذَا جِئْتَهُمْ فَادْعُهُمْ إِلَى أَنْ يَشْهَدُوا أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَنَّ مُحَمَّدًا رَسُولُ اللهِ، فَإِنْ هُمْ أَطَاعُوا لَكَ بِذَلِكَ، فَأَخْبِرْهُمْ أَنَّ اللهَ قَدْ فَرَضَ عَلَيْهِمْ خَمْسَ صَلَوَاتٍ فِي كُلِّ يَوْمٍ وَلَيْلَةٍ، فَإِنْ هُمْ أَطَاعُوا لَكَ بِذَلِكَ، فَأَخْبِرْهُمْ أَنَّ اللهَ قَدْ فَرَضَ عَلَيْهِمْ صَدَقَةً تُؤْخَذُ مِنْ أَغْنِيَائِهِمْ فَتُرَدُّ عَلَى فُقَرَائِهِمْ، فَإِنْ هُمْ أَطَاعُوا لَكَ بِذَلِكَ، فَإِيَّاكَ وَكَرَائِمَ أَمْوَالِهِمْ، وَاتَّقِ دَعْوَةَ الْمَظْلُومِ، فَإِنَّهُ لَيْسَ بَيْنَهُ وَبَيْنَ اللهِ حِجَابٌ». [صحيح] - [متفق عليه]

(10) – అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : ముఆద్ ఇబ్నె జబల్ రజియల్లాహు అన్హు ను యమన్ కు పంపునపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనతో ఇలా అన్నారు: "నిశ్చయంగా నీవు ఇప్పుడు గ్రంథావహులైన జాతి (ప్రజల) వద్దకు వెళుతున్నావు. వారి వద్దకు చేరినపుడు "అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన

సందేశహరుడు" అని సాక్ష్యం పలుకమని వారిని ఆహ్వానించు. మరి వారు ఆ విషయంలో నిన్ను అనుసరిస్తే, వారికి తెలియజేయి 'నిశ్చయంగా వారిపై ప్రతి రోజు ఐదు పూటల నమాజు ఆచరించుటను అల్లాహ్ విధిగా చేసినాడు' అని. వారు ఆ విషయంలో నిన్ను అనుసరిస్తే, వారికి తెలియజేయి 'నిశ్చయంగా అల్లాహ్ వారిపై 'సదాఖా చెల్లించుటను (జకాత్ చెల్లించుటను) విధిగా చేసినాడు' అని, 'అది వారిలోని ధనవంతుల నుండి తీసుకోబడుతుంది మరియు వారిలోని పేదవారికి ఇవ్వబడుతుంది' అని. వారు అందులో కూడా నిన్ను అనుసరించినట్లయితే (ఓ ముఆద్!) వారి సంపదలలోని విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త (జకాతులో భాగంగా వాటిని తీసుకునే ప్రయత్నం చేయకు). అన్యాయానికి, దౌర్జన్యానికి గురైన వాని దువా పట్ల భయపడు. ఎందుకంటే, నిశ్చయంగా వాని ఆక్రందనకూ, అల్లాహ్ కు మధ్య ఎటువంటి అడ్డూ ఉండదు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ముఆద్ బిన్ జబల్ రజియల్లాహు అన్హు ను, ఇస్లాం ధర్మం వైపునకు ఆహ్వానించే ఒక దాయీగా, మరియు అక్కడి ప్రజలకు ఇస్లాం విధి విధానాలను నేర్పించే ఒక గురువుగా, యమన్ దేశానికి పంపునపుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనకు వివరించినారు – నీవు క్రైస్తవులతో ముఖాముఖీ కాబోతున్నావని, వారి

కొరకు (అన్ని విధాలా) తయారుగా ఉండాలని, ఇంకా వారికి ధర్మబోధలో భాగంగా అతిముఖ్య విషయాలు బోధించి ఆ తరువాత ముఖ్య విషయాలను బోధించమని వివరించినారు. ధర్మం పరంగా, వారి విశ్వాసాన్ని తీర్చి దిద్దాడానికి, సంస్కరించడానికి అతడు ముందుగా వారిని "అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు అని సాక్ష్యం పలుకుట వైపునకు ఆహ్వానిస్తాడు. ఎందుకంటే అలా సాక్ష్యం పలుకుట ద్వారానే వారు ఇస్లాం లోనికి ప్రవేశిస్తారు. ఒకవేళ వారు దానికి సమ్మతించి అనుసరించినట్లయితే, అపుడు వారిని సలాహ్ (నమాజు) స్థాపించమని ఆదేశిస్తాడు. ఎందుకంటే ఒక ముస్లిం కొరకు తౌహీద్ (నిజ ఆరాధ్యుడు కేవలం ఏకైకుడైన అల్లాహ్ మాత్రమే అని విశ్వసించుట) తరువాత అతి ముఖ్యమైనది సలాహ్ యే. ఒకవేళ వారు దానిని స్థాపించినట్లయితే, వారిలోని ధనవంతులను, తమ సంపదలలో నుంచి పేదవారికి జకాత్ చెల్లించమని ఆదేశిస్తాడు. అలాగే జకాతు పేరున సంపదలలో నుండి ఉత్తమమైన వాటిని ఏరి తీసుకో రాదనే హెచ్చరిక కూడా ఉంది. ఎందుకంటే, విధి నిర్వహణ సమతుల్యతతో కూడి ఉంటుంది. ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్యాయానికి పాల్పడ వద్దని హితబోధ చేసినారు. అన్యాయానికి పాల్పడినట్లయితే, అలా

అన్యాయానికి గురైన వాడు అల్లాహ్ వద్ద మొరపెట్టుకుంటాడు మరియు అతడి మొర స్వీకరించబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు' అని సాక్ష్యం పలకడం, 'ఆరాధనలకు అర్హుడు కేవలం అల్లాహ్ మాత్రమే' అని అల్లాహ్ ను ప్రత్యేకపరుస్తుంది. మరియు అందులోనే ఆయనను తప్ప ఇంకెవరినైనా ఆరాధించడాన్ని త్యజించాలనే సూచన కూడా ఉంది.
2. "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు" అని సాక్ష్యం పలకడం అంటే, ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడని విశ్వసించడం; ఆయనపై అవతరింపజేయబడిన దానిని (ఖుర్'ఆన్ ను) విశ్వసించడం మరియు ఆమోదించడం; మరియు ఆయన మానవాళి కొరకు పంపబడిన ఆఖరి ప్రవక్త అని విశ్వసించడం – ఇవన్నీ ఆ సాక్ష్యం పరిధిలోనికే వస్తాయి.
3. జ్ఞానం కలిగిన వారితో ఏదైనా విషయాన్ని గురించి మాట్లాడడం మరియు అజ్ఞానులతో మాట్లాడడం (ఆ విషయాన్ని గురించి ఏమీ తెలియని వారితో మాట్లాడడం) రెండూ సమానం కావు. అందుకనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఆద్ రజియల్లాహు అన్హు ను "నిశ్చయంగా, నీవు ఇప్పుడు గ్రంథావహులైన జాతి (ప్రజల)

వద్దకు వెళుతున్నావు" అని హెచ్చరించినారు.

4. సందేహాలు రేకెత్తించే వారి సందేహాలను పటాపంచలు చేయడానికి, ఒక ముస్లిం కొరకు తన ధర్మానికి సంబంధించిన జ్ఞానము కలిగి ఉండడం అత్యంత ముఖ్యమైన విషయం మరియు అత్యంత అవసరం అని తెలుస్తున్నది.
5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఆద్ రజియల్లాహు అన్హు ను యమన్ ప్రజలకు ఇస్లాం ను గురించి బోధించుటకు ప్రత్యేకించి పంపించడం అనేది "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆగమనం తరువాత, క్రైస్తవుల మరియు యూదుల ధర్మాలు నిరర్థకమైనవని, నిష్ప్రయోజనకరమైనవని, వారు ఇస్లాం ను స్వీకరించనంత వరకు మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను అల్లాహ్ యొక్క చివరి ప్రవక్త అని విశ్వసించనంత వరకు పునరుత్థాన దినమున వారు (నరకాగ్ని నుండి) రక్షించబడిన వారితో పాటు ఉండరు" అని తెలియజేస్తున్నది.

(3390)

(11) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّهُ قَالَ: قِيلَ: يَا رَسُولَ اللهِ، مَنْ أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِكَ يَوْمَ الْقِيَامَةِ؟ قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «لَقَدْ ظَنَنْتُ يَا أَبَا هُرَيْرَةَ أَنْ لَا يَسْأَلَنِي عَنْ هَذَا الْحَدِيثِ أَحَدٌ أَوَّلُ مِنْكَ؛ لِمَا رَأَيْتُ مِنْ حِرْصِكَ عَلَى الْحَدِيثِ، أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ، مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ خَالِصًا مِنْ قَلْبِهِ أَوْ نَفْسِهِ»». [صحيح]

- [رواه البخاري]

(11) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను వారిని ఇలా అడిగాను "ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! తీర్పు దినమునాడు (అల్లాహ్ వద్ద) మీ మధ్యవర్తిత్వం లభించే (మీ సిఫారసు పొందే) ఆ అదృష్టవంతుడెవరు?". దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "ఓ అబూ హురైరాహ్! నేను అనుకుంటూనే ఉన్నాను నీ కంటే ముందు ఎవరూ ఈ ప్రశ్న అడుగరు అని నాకు తెలుసు, నీలో హదీసులు నేర్చుకునే ఆశ, ఆసక్తి ఎక్కువ అనీను. తీర్పు దినమునాడు నా మధ్యవర్తిత్వాన్ని పొందే (నా సిఫారసు పొందే) ఆ అదృష్టవంతుడు ఎవరంటే – "లా ఇలాహ ఇల్లల్లాహ్" (నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, కేవలం అల్లాహ్ తప్ప) అని ఎవరైతే నిష్కల్మషంగా, హృదయపూర్వకంగా పలుకుతాడో అతడు". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు – తీర్పు దినము నాడు తన మధ్యవర్తిత్వాన్ని పొందే వారు ఎవరంటే, ఎవరైతే 'నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, కేవలం అల్లాహ్ తప్ప' అని చిత్తశుద్ధితో హృదయపూర్వకంగా పలుకుతాడో'. అంటే, 'కేవలం

అల్లాహ్ తప్ప, నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు' అని పలుకబడే సాక్ష్యం స్వచ్ఛమైనదై ఉండాలి, షిర్క్ (అల్లాహ్ కు ఇతరులను సాటి కల్పించడం) మరియు కపటత్వముల నుండి విముక్తి అయినదై ఉండాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో 'కేవలం అల్లాహ్ మాత్రమే ఏకైక నిజ ఆరాధ్యుడు' అని మనస్ఫూర్తిగా విశ్వసించే ఏకదైవారాధకులకు తీర్పు దినమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిఫారసు ప్రాప్తమవుతుంది అనే నిదర్శనం ఉన్నది.
2. ఇక్కడ "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిఫారసు" అంటే, "కేవలం అల్లాహ్ మాత్రమే నిజ ఆరాధ్యుడు" అనే తమ విశ్వాసంలో స్వచ్ఛత కలిగి ఉన్న ఏకదైవారాధకులు, ఒకవేళ నరకాగ్ని శిక్షకు పాత్రులై ఉంటే, అటువంటి వారు నరకంలో ప్రవేశించకుండా ఉండుటకు; అలాగే అటువంటి వారు ఒకవేళ నరకంలో శిక్ష అనుభవిస్తూ ఉండినట్లయితే, వారిని ఆ శిక్షనుండి బయటకు తీయుటకు గానూ, అల్లాహ్ వద్ద ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసే వేడుకోలు అన్నమాట.
3. అల్లాహ్ పట్ల "తౌహీద్" (కేవలం అల్లాహ్ ఒక్కడే నిజ ఆరాధ్యుడు అనే కల్మషం లేని విశ్వాసం) యొక్క ఆ పలుకుల ఘనత మరియు మనస్ఫూర్తిగా అంటే షిర్క్ మరియు కపటత్వము అనేవి

లేకుండా స్వచ్ఛంగా పలుకబడినపుడు వాటి ప్రభావమూ ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

4. "తౌహీద్" యొక్క ఆ పలుకుల ద్వారా ప్రాప్తమయ్యే శుభాలు, ఆ పలుకుల అర్థాన్ని ఆకళింపు చేసుకుని, వాటిపై ఆచరిస్తేనే ప్రాప్తమవుతాయి.
5. ఈ హదీసు ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబీగా అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు యొక్క ఘనత మరియు జ్ఞాన సముపార్జనలో ఆయన ఉత్సాహం

(3414)

(12) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «الْإِيمَانُ بِضْعٌ وَسَبْعُونَ -أَوْ بِضْعٌ وَسِتُّونَ- شُعْبَةً، فَأَفْضَلُهَا قَوْلُ لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَدْنَاهَا إِمَاطَةُ الْأَذَى عَنِ الطَّرِيقِ، وَالْحَيَاءُ شُعْبَةٌ مِنَ الْإِيمَانِ». [صحيح] - [متفق عليه]

(12) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "విశ్వాసము డెబ్భై శాఖలు కలిగి ఉంటుంది లేదా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా 60 శాఖలు కలిగి ఉంటుంది (అన్నారు). వాటిలో అత్యుత్తమమైనది "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు); మరియు అన్నింటికన్నా చివరిది (తక్కువ స్థాయి శాఖ) ప్రజలు నడిచే దారి నుండి ప్రమాదకరమైన దానిని

తొలగించుట. అలాగే అణకువ, నమ్రత, బిడియము – విశ్వాసపు శాఖలలో ఒకటి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – విశ్వాసము అనేక శాఖలుగా, అనేక శ్రేణులుగా ఉంటుందని, అది విశ్వాసములు, ఆచరణలు మరియు వాక్కులతో కూడి ఉంటుందని తెలియజేస్తున్నారు.

విశ్వాసములలో ఉత్తమ స్థాయి మరియు ఉత్తమ శ్రేణి విశ్వాసము: "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప ఆరాధనలకు నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు) అని పలుకుట, దాని అర్థాన్ని, భావాన్ని గ్రహించుట, దానికి అనుగుణంగా ఆచరించుట – అంటే కేవలం అల్లాహ్ మాత్రమే ఏకైక నిజ ఆరాధ్యుడు అని, ఆయన మాత్రమే ఆరాధనలకు అర్హుడు అని, ఆయన తప్ప మరింకెవ్వరూ లేరు అని మనసా, వాచా, కర్మణా తెలుసుకొనుట, గ్రహించుట.

మరియు విశ్వాసపు శాఖల ఆచరణలో అత్యంత అల్పమైన (తక్కువ స్థాయి కలిగిన) ఆచరణ ఏమిటంటే, ప్రజలు నడిచే దారిలో వారికి హాని కలిగించే దానిని దారి నుంచి తొలగించుట.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసారు: అణకువ, నమ్రత, బిడియము – విశ్వాసపు లక్షణాలలో ఒకటి అని. అణకువ, నమ్రత, బిడియము – విశ్వాసులలో ఉత్తమమైన ఆచరణలు

ఆచరించే, మరియు చెడు ఆచరణలను వదిలి వేసే వైఖరిని, దృక్పథాన్ని ప్రోత్సహిస్తాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో విశ్వాసము అనేది అనేక స్థాయిలు కలిగి ఉంటుందని, ఆ స్థాయిలు ఒకదాని కంటే మరొకటి ఉత్తమమైనవిగా ఉంటాయని తెలుస్తున్నది.
2. విశ్వాసము అంటే మాటలు, చేతలు మరియు నమ్మకము.
3. అల్లాహ్ సమక్షములో అణకువ, నమ్రత, బిడియము కలిగి ఉండుట అనేది – మననుంచి ఆయన నిషేధించిన వాటిని చూడకుండా ఉండుట అనే లక్షణాన్ని, మరియు ఆయన ఆదేశించిన వాటిని వదలకుండా ఉండుట అనే లక్షణాన్ని కోరుతుంది.
4. ఈ హదీసులో విశ్వాసమును ఒక సంఖ్యలో సూచించుట – విశ్వాసపు శాఖలు ఆ సంఖ్య వరకే పరిమితం అని అర్థము కాదు. విశ్వాసమును సంఖ్యలో సూచించుట ముఖ్యముగా విశ్వాసము అనేది అనేక విధాలుగా (శాఖలుగా) ఉంటుంది అని తెలియ జేయుట కొరకే. అరబ్బులు ఏదైనా విషయానికి సంబంధించి ఉదాహరణగా ఒక సంఖ్యను పేర్కొంటే, దానికి మించి ఇంక దేనినైనా నిరాకరిస్తారు అని అర్థము కాదు.

(6468)

(13) – عَنْ عَبْدِ اللهِ بنِ مَسْعُودٍ رضي الله عنه قال: سَأَلْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: أَيُّ الذَّنْبِ أَعْظَمُ عِنْدَ اللهِ؟ قَالَ: «أَنْ تَجْعَلَ لِلَّهِ نِدًّا وَهُوَ خَلَقَكَ» قُلْتُ: إِنَّ ذَلِكَ لَعَظِيمٌ، قُلْتُ: ثُمَّ أَيُّ؟ قَالَ: «وَأَنْ تَقْتُلَ وَلَدَكَ؛ تَخَافُ أَنْ يَطْعَمَ مَعَكَ» قُلْتُ: ثُمَّ أَيُّ؟ قَالَ: «أَنْ تُزَانِيَ حَلِيلَةَ جَارِكَ». [صحيح] - [متفق عليه]

(13) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాను: "(ఓ ప్రవక్తా!) అల్లాహ్ వద్ద అన్నింటికన్నా ఘోరమైన పాపము ఏది?"; దానికి ఆయన "అల్లాహ్'యే నిన్ను సృష్టించినప్పటికీ (నీ సృష్టికర్త అయినప్పటికీ), అల్లాహ్ కు సాటిగా నీవు మరొకరిని తీసుకు రావడం," అన్నారు. దానిని నేను "నిశ్చయంగా అది ఘోరమైనదే" అన్నాను. తరువాత అడిగాను "(దాని) తరువాత ఏది?"; దానికి ఆయన "(నీవు తినే దానిలో) నీతో పాటు తింటాడు అనే భయంతో నీ బిడ్డను నీవు చంపడం" అన్నారు; నేను మళ్ళి అడిగాను: "దాని తరువాత ఏది?" అని. దానికి ఆయన "నీ పొరుగు వాని భార్యతో నీవు వ్యభిచరించడం" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఘోరమైన పాపములను గురించి ప్రశ్నించడం జరిగింది, దానికి ఆయన ఇలా

అన్నారు: వాటిలో అన్నింటికన్నా ఘోరమైనది “అష్'షిర్క్ అల్ అక్బర్” (పెద్ద షిర్క్); అంటే అల్లాహ్ యొక్క “ఉలూహియత్'లో” (కేవలం ఆయన మాత్రమే అన్ని ఆరాధనలకు ఏకైక నిజ ఆరాధ్యుడు అనే విషయములో); అల్లాహ్ యొక్క “రుబూబియత్”లో (కేవలం అల్లాహ్ మాత్రమే ఈ విశ్వం మొత్తానికీ ప్రభువు అనే విషయములో); మరియు అల్లాహ్ యొక్క “శుభ నామములలో”, మరియు ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన గుణగణాలలో - ఆయనకు సమానమైన వాడిగా, లేక ఆయనను పోలిన వానిగా, ఆయనకు సాటిగా మరొకరిని తీసుకు రావడం – ఇది అన్నింటికన్నా ఘోరమైన పాపము. ఈ పాపాన్ని అల్లాహ్ ఏ మాత్రమూ క్షమించడు – దీనికి పాల్పడినవాడు పశ్చాత్తాపము చెందితే తప్ప. ఒకవేళ అతడు ప్రశ్చాత్తపము చెందకుండా, దానిపైనే చనిపోతే అటువంటి వాడు శాశ్వతముగా నరకములో పడి ఉంటాడు. తరువాత – తనతో పాటు తింటాడు అనే భయంతో ఒక వ్యక్తి తన బిడ్డను తానే చంపడం. ఎవరినైనా ధర్మవిరుద్ధంగా చంపడం హరాం (నిషేధము). కానీ దాని తీవ్రత ఇంకా అధికమవుతుంది ఒకవేళ హతుడు, హంతకుడి బంధువు అయినట్లయితే; దాని తీవ్రత మరింత అధికమవుతుంది అల్లాహ్ ప్రాసాదించిన ఉపాధిలో అతడు కూడా భాగస్వామి అవుతాడు అనే ఉద్దేశ్యముతో హత్య చేసినట్లయితే. తరువాత – తన పొరుగువాని

భార్యను మాయమాటలు చెప్పి, చివరికి మోసపూరితంగా లోబడిపోయేలా చేసుకుని ఆమెతో వ్యభిచరించడం. (ఇస్లాం లో) వ్యభిచారం హరాం (నిషేధము). ఆ పాపము యొక్క తీవ్రత మరింతగా ఎక్కువ అవుతుంది, అది తన పొరుగువాని భార్యతో అయినట్లయితే – ఎందుకంటే షరియత్ పొరుగువాని పట్ల దయతో, అతనితో మంచినడవడితో, ఒక మంచి పొరుగువానిగా ఉండమని ఆదేశిస్తున్నది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఏ విధంగానైతే సత్కార్యాలు భిన్నమైన స్థాయిలు కలిగి ఉంటాయో, పాపకార్యాలు కూడా తీవ్రతలో హెచ్చుతగ్గులు కలిగి ఉంటాయి.
2. ఘోరమైన పాపములు: అల్లాహ్ కు సాటి కల్పించుట, నీతో పాటు (నీ ఉపాధి నుండి) తింటాడు అనే ఉద్దేశ్యముతో నీ సంతానాన్ని నీవే చంపుట; మరియు పొరుగువాని భార్యతో వ్యభిచరించుట.
3. నిశ్చయంగా, జీవనోపాధి అంతా అల్లాహ్ చేతిలోనే ఉంది. సర్వలోకాలకు జీవనోపాధిని ప్రసాదించేవాడు పరమ పవిత్రుడైన ఆయనే (అల్లాహ్'యే).
4. (ఇస్లాం లో) పొరుగు వాని హక్కులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. అతనికి ఏ విధంగానైనా హాని, నష్టం కలిగించడం, ఇతరులకు హాని, నష్టం కలిగించిన దాని కంటే చాలా తీవ్రమైనది.

5. సృష్టికర్తయైన అల్లాహ్ మాత్రమే ఆరాధనలకు ఏకైక అర్హుడు; ఆయనకు సాటి, సమానులు ఎవరూ లేరు.

(5359)

(14) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «قَالَ اللهُ تَبَارَكَ وَتَعَالَى: أَنَا أَغْنَى الشُّرَكَاءِ عَنِ الشِّرْكِ، مَنْ عَمِلَ عَمَلًا أَشْرَكَ فِيهِ مَعِي غَيْرِي تَرَكْتُهُ وَشِرْكَهُ». [صحيح] - [رواه مسلم]

(14) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "పరమ శుభదాయకుడు, పరమోన్నతుడు అయిన అల్లాహ్ ఇలా తెలిపినాడు 'సాటి కల్పించబడే వారందరికన్నా నేను అత్యంత స్వయం సమృద్ధుడను. సహాయకునిగా, సహ్యోగిగా ఎవరినీ కలిగి ఉండవలసిన అవసరం లేని వాడను. కనుక ఎవరైనా ఏదైనా ఆచరణ ఆచరించి, అందులో ఇతరులతో నాకు సాటి కల్పించినట్లయితే , అతడిని,అతడు సాటి కల్పించిన వాటిని నేను వదిలి వేస్తాను'. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపినారు – "అష్-షిర్క్' కు (బహుదైవారాధనకు) సంబంధించి అల్లాహ్ ఇలా అంటున్నాడు; "తన సహాయకునిగా, సహ్యోగిగా ఎవరినైనా కలిగి ఉండవలసిన అవసరం ఏమాత్రమూ లేని వాడు ఆయన; ఎందుకంటే ఏ

విషయానికి సంబంధించైనా ఆయన అత్యంత స్వయం సమృద్ధుడు. అందుకని ఎవరైనా విధేయతకు సంబంధించి ఏదైనా ఆచరణ అల్లాహ్ కొరకు ఆచరించి అందులో ఇతరులను కూడా అల్లాహ్ కు సాటి కల్పించినట్లయితే, అల్లాహ్ దానిని వదిలి వేస్తాడు, స్వీకరించడు, మరియు ఆ ఆచరణను అంటే అతడిని, సాటి కల్పించిన వానికే వదిలివేస్తాడు. కనుక విధేయతకు చెందిన ఏ ఆచరణ అయినా, అది కేవలం సర్వోన్నతుడైన అల్లాహ్ కొరకు మాత్రమే అయి ఉండాలి. ఎందుకంటే పరమ పవిత్రుడైన ఆయన కేవలం తన కొరకు మాత్రమే ప్రత్యేకించబడిన ఆచరణను తప్ప మరి దేనినీ స్వీకరించడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో బహుదైవారాధన, అది ఏ రూపంలో ఉన్నా సరే, దానికి వ్యతిరేకంగా ఒక హెచ్చరిక ఉన్నది. ఆచరణలు అల్లాహ్ వద్ద స్వీకరించబడడానికి అది ఒక పెద్ద ఆటంకంగా మారుతుందని అర్థమవుతున్నది.
2. అల్లాహ్ అత్యంత ఘనమైన వాడు మరియు అత్యంత స్వయం సమృద్ధుడు అనే చైతన్యం ఎల్లవేళలా కలిగి ఉండ వలెను. అది విధేయతకు సంబంధించిన ఆచరణలు కేవలం ఆయన కొరకే అయి ఉండాలనే ఆలోచనకు బలాన్ని, స్థిరత్వాన్ని చేకూరుస్తుంది.

(3342)

(15) – عن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «كُلُّ أُمَّتِي يَدْخُلُونَ الْجَنَّةَ إِلَّا مَنْ أَبَى»، قَالُوا: يَا رَسُولَ اللهِ، وَمَنْ يَأْبَى؟ قَالَ: «مَنْ أَطَاعَنِي دَخَلَ الْجَنَّةَ، وَمَنْ عَصَانِي فَقَدْ أَبَى». [صحيح] - [رواه البخاري]

(15) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నా ఉమ్మత్ (ముస్లిం సమాజం) లోని ప్రతి ఒక్కరూ స్వర్గంలోనికి ప్రవేశిస్తారు, ఎవరైతే నిరాకరిస్తారో వారు తప్ప". (అది విని) వారితో ఇలా అనడం జరిగింది "ఓ రసూలుల్లాహ్, ఎవరు నిరాకరిస్తారు?" దానికి వారు "ఎవరైతే నాకు విధేయత చూపుతారో (నన్ను అనుసరిస్తాడో) అతడు స్వర్గం లోనికి ప్రవేశిస్తాడు. మరియు ఎవరైతే నాకు అవిధేయత చూపుతాడో (నన్ను అనుసరించడో) నిశ్చయంగా అతడు నిరాకరించిన వాడు". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్ యొక్క ప్రతి వ్యక్తి స్వర్గములోనికి ప్రవేశిస్తాడని, కేవలం ఎవరైతే దూరంగా ఉండిపోతాడో అతడు తప్ప అని తెలియజేసారు.

అక్కడ ఉన్న సహాబాలు రజియల్లాహు అన్హుమ్ "ఎవరు దూరంగా ఉండిపోతారు ఓ రసూలుల్లాహ్?" అని ప్రశ్నించారు.

దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చినారు: ఎవరైతే అల్లాహ్ యొక్క సందేశహరునికి విధేయత చూపుతాడో, అతడి ఆదేశ పాలన చేస్తాడో మరియు అతడిని అనుసరిస్తాడో, అతడు స్వర్గం లోనికి ప్రవేశిస్తాడు. మరియు ఎవరైతే ఆయనకు అవిధేయత చూపుతాడో, షరియత్ ను అనుసరించడో, అతడి అవిధేయత, దుష్కర్మల కారణంగా స్వర్గం లోనికి ప్రవేశించడానికి నిరాకరించబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా – రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కు విధేయత చూపడం, అల్లాహ్ కు విధేయత చూపడమని, ఆయనకు అవిధేయత చూపడం, అల్లాహ్ కు అవిధేయత చూపడంతో సమానమని తెలుస్తున్నది.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు విధేయత చూపడం స్వర్గానికి దారి తీస్తుంది, ఆయనకు అవిధేయత చూపడం నరకానికి దారి తీస్తుంది.
3. ఇందులో ఉమ్మత్ లోని విధేయులైన విశ్వాసులందరూ స్వర్గంలోనికి ప్రవేశిస్తారనే శుభవార్త ఉన్నది, కేవలం ఎవరైతే అల్లాహ్ కు, ఆయన సందేశహరునికి అవిధేయులుగా ఉండే వారు తప్ప.

4. ఇందులో తన ఉమ్మత్ పట్ల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సంవేదన, అనుకంప మరియు ఉమ్మత్'ను సాఫల్యవంతమైన జీవితం వైపునకు మార్గదర్శకత్వం చేయుట పట్ల వారి ఆసక్తి, ఆతృత కనిపిస్తున్నాయి.

(4947)

(16) – عَن عُمَرَ بنِ الخَطَّابِ رَضِيَ اللَّهُ عَنْهُ قال: سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «لَا تُطْرُونِي كَمَا أَطْرَتِ النَّصَارَى ابْنَ مَرْيَمَ؛ فَإِنَّمَا أَنَا عَبْدُهُ، فَقُولُوا: عَبْدُ اللهِ وَرَسُولُهُ». [صحيح] - [رواه البخاري]

(16) – ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిస్తుండగా నేను విన్నాను: "మరియం కుమారుడైన ఈసా అలైహిస్సలాం ను క్రైస్తవులు (హద్దుమీరి) కీర్తించిన విధంగా, నా ప్రశంసలో అతిశయం చేయకండి. నిశ్చయంగా నేను ఆయన (అల్లాహ్) దాసుడను. కనుక నన్ను 'అల్లాహ్ యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు' అని మాత్రమే అనండి. [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో: క్రైస్తవులు ఈసా ఇబ్నె మరియం అలైహిస్సలాం

విషయంలో ఏ విధంగానైతే మితిమీరినారో, ఆ విధంగా – షరియత్ విధించిన పరిమితులు అతిక్రమించి, అల్లాహ్ కు మాత్రమే ప్రత్యేకమైన ఆయన గుణగణాలతో, ఆయన కార్యాలతో, ఆయన అగోచర జ్ఞానంతో సమానంగా లేదా ఆయనను వేడుకునే విషయంలో సమానంగా – (హద్దులు దాటి) తనను కీర్తించడాన్ని, తన గుణగణాలను అతి చేసి ప్రశంసించడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధిస్తున్నారు. ఇంకా తాను అల్లాహ్ యొక్క దాసులలో ఒక దాసుడను అని స్పష్టం చేస్తున్నారు. అందుకని తనను 'అల్లాహ్ యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు' అని మాత్రమే అనమని మనల్ని ఆదేశిస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, షరియత్ విధించిన హద్దులు అతిక్రమించి (ఎవరినైనా, దేనినైనా) కీర్తించడం, ప్రశంసించడం బహుదైవారాధనకు దారి తీస్తుందనే హెచ్చరిక ఉన్నది.
2. ఇందులో దేని గురించి అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరిస్తున్నారో, వాస్తవానికి అది ఈ సమాజం (ఉమ్మత్) లో జరుగనే జరిగింది. ఒక వర్గం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను కీర్తించడం'లో హద్దులు మీరింది, మరొక వర్గం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకులను (అహ్ల్'అల్ బైత్)

కీర్తించడంలో హద్దులు మీరింది, ఇంకొక వర్గం సత్పురుషులను కీర్తించడంలో హద్దులు మీరింది. అలా వారంతా షిర్క్'కు పాల్పడుతున్నారు.

3. ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనను గురించి 'అల్లాహ్ యొక్క దాసుడను' అని అభివర్ణించుకున్నారు. ఆ విధంగా తన జీవితం ఆసాంతం అల్లాహ్ యొక్క మార్గదర్శకత్వంలో గడిచినదని; అందుకని తన ప్రభువుకు మాత్రమే ప్రత్యేకమైన ఏ విషయమైనా తాను వినియోగించ జాలనని (అలా చేయడం తనకు తగదు అని) స్పష్టం చేస్తున్నారు.
4. అలాగే తాను 'అల్లాహ్ యొక్క సందేశహరునిగా' అభివర్ణించుకున్నారు – దీని ద్వారా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "తాను అల్లాహ్ తరపు నుండి పంపబడిన సందేశహరుడు అని, తనను విశ్వసించుట మరియు తనను అనుసరించుట విధి" అని తెలియజేస్తున్నారు.

(3406)

(17) – عن أنس رضي الله عنه قال: قال النبي صلى الله عليه وسلم: «لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى أَكُونَ أَحَبَّ إِلَيْهِ مِنْ وَالِدِهِ وَوَلَدِهِ وَالنَّاسِ أَجْمَعِينَ». [صحيح] - [متفق عليه]

(17) – అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీ సంతానము కంటే, మీ తల్లిదండ్రుల కంటే మరియు ప్రజలందరి కంటే నేను మీకు అత్యంత ప్రియమైన వాడిని కానంతవరకు మీరు పరిపూర్ణ (Perfect) విశ్వాసాన్ని పొందజాలరు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో – ఒక ముస్లిం – తన తల్లిపై తనకు గల ప్రేమ కంటే, తన తండ్రిపై తనకు గల ప్రేమ కంటే, తన కుమారులపై, తన కుమార్తెలపై తనకు గల ప్రేమ కంటే మరియు ఈ ప్రపంచములోని మనుషులందరిపై తనకు గల ప్రేమకంటే – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై తనకు గల ప్రేమకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడో, అతడు తన 'ఈమాన్' (విశ్వాసములో) పరిపూర్ణత కలిగిన వాడు కాడు. పైన పెర్కొన్న అందరిపై ప్రేమ కంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై తనకు గల ప్రేమకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడమంటే, ప్రతి విషయములో ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరించడం, ప్రతివిషయములోనూ ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కు అండగా నిలవడం, మరియు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఏ కొద్ది అవిధేయత ఉన్నా దానిని విడనాడడం మొదలైనవన్నీ వస్తాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రేమ కలిగి ఉండుట, మరియు ఆ ప్రేమ - ఈ సృష్టిలోని మొత్తం సృష్టితాలలో దేని పట్లయినా ప్రేమ కలిగి ఉంటే, దాని కంటే కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చుట ప్రతి ముస్లిం యొక్క విధి.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల పరిపూర్ణమైన ప్రేమకు నిదర్శనం: ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ను అనుసరించడం, దానిని బలపరచడం, దానికి అండగా నిలవడం. దాని కొరకు తన ధనాన్ని మరియు ప్రాణాన్ని సైతం త్యాగం చేయడం.
3. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ – ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను శిరసావహించుట, ఆయన వాక్కులని విశ్వసించుట, ఆయన నిషేధించిన వాటికి, ఖండించిన వాటికి దూరంగా ఉండుట, ఆయనను అనుసరించుట, ధర్మములో 'బిద్'అత్' ను విడనాడుట – మొదలైన వాటిని అపేక్షిస్తుంది (బిద్'అత్: ధర్మములో లేని కొత్త విషయాలను ధర్మము పేరిట అనుసరించుట) .
4. (విశ్వాసులపై) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క హక్కు, మిగతా ప్రజల యొక్క హక్కు కంటే మిక్కిలి ఘనమైనది

మరియు మిక్కిలి ఖచ్చితమైనది. ఎందుకంటే, అది మార్గ భ్రష్టత్వము నుండి సన్మార్గము వైపునకు రావడానికి, నరకము నుండి రక్షించబడి స్వర్గమును సాధించడానికి ఏకైక కారణం, ఏకైక మార్గాంతరం.

(5953)

(18) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: «دَعُونِي مَا تَرَكْتُكُمْ، إِنَّمَا هَلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ بِسُؤَالِهِمْ وَاخْتِلَافِهِمْ عَلَى أَنْبِيَائِهِمْ، فَإِذَا نَهَيْتُكُمْ عَنْ شَيْءٍ فَاجْتَنِبُوهُ، وَإِذَا أَمَرْتُكُمْ بِأَمْرٍ فَأْتُوا مِنْهُ مَا اسْتَطَعْتُمْ». [صحيح] - [متفق عليه]

(18) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నేను మీతో ప్రస్తావించని దాని గురించి అనవసరంగా నన్ను అడగవద్దు. నిశ్చయంగా, మీకు పూర్వం ఉన్న వారిని నాశనం చేసింది చాలా ప్రశ్నలు అడగడమే మరియు తమ ప్రవక్తలతో విభేదించడమే. కాబట్టి, నేను మిమ్మల్ని దేనినుంచైనా నిషేధించినట్లయితే, దాని నుండి దూరంగా ఉండండి; మరియు నేను మీకు ఏదైనా చేయమని ఆజ్ఞాపిస్తే, మీ శక్తి మేరకు చేయగలిగినంత చేయండి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షరియత్ యొక్క నియమాలను మూడు విభాగాలు చేసి ప్రస్తావిస్తున్నారు: అవి 1) ప్రస్తావించబడని విషయాలు; 2) నిషేధాలు; మరియు 3) ఆదేశాలు.

మొదటి భాగనికి సంబంధించి: ఇవి ఏ విషయాలపైనైతే షరియత్ మౌనంగా ఉన్నదో ఆ విషయాలు; వాటి గురించి ఒక ప్రత్యేకమైన ఆదేశం అంటూ లేని విషయాలు; అటువంటి విషయాల పట్ల ప్రాథమిక సూత్రం ఏమిటంటే వాటి గురించి ఏమీ విధి చేయబడ లేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు సంబంధించి ఆయన కాలములో, "ఇది విధి చేయబడుతుందేమో", లేక "ఇది నిషేధించ బడుతుందేమో" అనే భయంతో ఏదైనా విషయానికి సంబంధించి అనేక ప్రశ్నలు అడగ వలసిన అవసరం లేదు (ఎందుకంటే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వారి మధ్యనే ఉన్నారు కనుక). ఆ విషయాలను ఆ విధంగానే వదలివేసి, నిశ్చయంగా అల్లాహ్ తన దాసుల పట్ల కరుణ చూపినాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణం తర్వాత, ప్రశ్న ఫత్వా రూపంలో లేదా మతపరమైన విషయాలలో ఏమి అవసరమో బోధించుటకు సంబంధించినది అయితే, అది అనుమతించబడుతుంది, వాస్తవానికి అది ఆదేశంగా పరిగణించబడుతుంది. ఏదైనా విషయానికి సంబంధించి మొండిపట్టుగా, లేదా కపటత్వముతో కూడిన వాదనలకు ఒడిగట్టడం

వంటి వాటికి దూరంగా ఉండమని ఈ హదీథులో ఉపదేశించబడుతున్నది. ఎందుకంటే అది ఇస్రాయీలు సంతతివారికి ఏమి జరిగినదో దానికి (పరాభవానికి, కష్టానికి) దారి తీస్తుంది. వారిని ఒక ఆవు బలి ఇవ్వమని ఆదేశించడం జరిగింది. వారు ఏదైనా ఒక ఆవు తీసుకువచ్చి బలి ఇస్తే ఆ ఆదేశంపై అమలు చేసిన వారయ్యేవారు. కానీ వారు ఆ ఆవు వివరాలకు సంబంధించి అనవసరమైన వాదనలో దిగి కఠినావస్థలో పడిపోయారు. అందుకని ఆ ఆదేశాన్ని పాటించడం వారికి కఠినతరం చేయబడింది.

రెండవది: "నిషేధాలు": నిషేధించిన వాటిని వదిలి వేసిన వానికి పుణ్యఫలం లభిస్తుంది; ఆ పనులకు పాల్పడిన వానిని శిక్షించడం జరుగుతుంది. కనుక నిషేధాలన్నింటికీ దూరంగా ఉండాలి.

మూడవది: "ఆదేశాలు": ఆదేశించబడిన విషయాలను ఆచరించిన వాడు పుణ్యఫలం పొందుతాడు, ఆదేశించబడిన విషయాలను ఆచరించకుండా వదలివేసిన వాడు శిక్షించబడతాడు. కనుక ఆదేశించబడిన విషయాలను ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు ఆచరించాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక వ్యక్తి ఎప్పుడూ అతి ముఖ్యమైన విషయాలలో, మరియు అత్యంత అవసరమైన విషయాలలో మాత్రమే నిమగ్నమై

ఉండాలి. ఆ సమయానికి అవసరం లేని విషయాలను వదిలి వేయాలి. అలాగే అప్పటికి ఇంకా జరగని, ఉనికిలోనికి రాని విషయాలను గురించి అతిగా ప్రశ్నించడం మానుకోవాలి.

2. అతిగా ప్రశ్నించడం విషయాలను సంక్లిష్టపరుస్తుంది, మరియు అనవసర సందేహాలకు, అనుమానాలకు తద్వారా అభిప్రాయభేదాలకు దారి తీస్తుంది. అలా చేయడం నిషేధము.
3. ఇందులో నిషేధాలన్నింటినీ వదిలివేయమనే ఆదేశం ఉన్నది. ఎందుకంటే వాటిని వదిలివేయడం కష్టం కాదు కనుక. వాటన్నింటి పట్ల నిషేధము సాధారణమైన విషయం.
4. ఇందులో ఆదేశించబడిన వాటిని శక్తి మేరకు చేయగలిగినంత చేయమనే ఆదేశం ఉన్నది. ఎందుకంటే ఆదేశించబడిన విషయం కష్టాన్ని కలిగించవచ్చు లేదా ఒకరు చేయలేకపోవచ్చు; అందుచేత ఒకరి సామర్థ్యానికి తగ్గట్టుగా, శక్తి మేరకు ఎంతగా చేయగలిగితే అంత చేయమని ఆజ్ఞ.
5. ఏదైనా విషయాన్ని గురించి అతిగా ప్రశ్నించడం పట్ల నిషేధము: ధర్మ పండితులు ప్రశ్నలను రెండు వర్గాలుగా విభజించారు: వాటిలో ఒకటి మతపరమైన విషయాలలో అవసరమైన వాటిని బోధించే ఉద్దేశ్యంతో అడగబడే ప్రశ్నలు. ఇది అనుమతించబడినది; మరియు జ్ఞానవృద్ధి కొరకు అటువంటి

ప్రశ్నలు అడగాలని ఆదేశించబడినది. రెండవది: ఏదైనా విషయానికి సంబంధించి మొండిపట్టుగా, లేదా కపటత్వముతో కూడిన వాదనకు ఒడిగట్టడం – ఇది నిషేధించబడింది.

6. గతించిన జాతులలో జరిగిన విధంగా, అతిగా ప్రశ్నించడం అనేది తమ ప్రవక్త పట్ల ఆ సమాజం అవిధేయతకు పాల్పడేలా చేస్తుంది అనే హెచ్చరిక ఉన్నది.
7. ఏ విషయంలోనైనా అతిగా ప్రశ్నలు అడగాల్సిన అవసరం లేదు, మరియు ప్రవక్తలతో విభేదించడం వినాశనానికి కారణం అవుతుంది; ప్రత్యేకించి, ధర్మములో ఒక ముగింపుకు చేరుకోలేని విషయాలలో: ఉదాహరణకు అగోచర జ్ఞానానికి సంబంధించిన విషయాలు, పునరుత్థాన దినమునాటి పరిస్థితులకు సంబంధించిన విషయాలు.
8. కఠినమైన విషయాల గురించి అతిగా ప్రశ్నించడం నిషేధము: ఇమాం అల్ బొజాఈ ఇలా అన్నారు: ఒకవేళ అల్లాహ్ తన దాసుణ్ణి జ్ఞానం నుండి దూరం చేయాలనుకుంటే, ఆయన అతడి నాలుకపై భ్రమను, కుతర్క్కాన్ని ఉంచుతాడు. నేను అటువంటి వారిని ప్రజలలో అతి తక్కువ జ్ఞానవంతులుగా కనుగొన్నాను. ఇబ్న్ వాహబ్ ఇలా అన్నారు: "మాలిక్ ఇలా చెప్పడం విన్నాను: జ్ఞానం గురించి వివాదాలు మనిషి హృదయం నుండి జ్ఞానం

యొక్క కాంతిని తీసివేస్తాయి."

(4295)

(19) – عن عبد الله بن عمرو رضي الله عنهما أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قال: «بَلِّغُوا عَنِّي وَلَوْ آيَةً، وَحَدِّثُوا عَنْ بَنِي إِسْرَائِيلَ وَلَا حَرَجَ، وَمَنْ كَذَبَ عَلَيَّ مُتَعَمِّدًا فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ». [صحيح] - [رواه البخاري]

(19) – అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ అల్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నా నుండి ఇతరులకు చేరవేయండి, అది ఒక్క వాక్యమైనా సరే. ఇస్రాయీలు సంతతి వారి నుండి కూడా ఉల్లేఖించండి, అందులో అభ్యంతరము ఏమీ లేదు. (అయితే తెలుసుకోండి) ఎవరైతే ఉద్దేశ్యపూర్వకంగా నాకు అబద్దాలను అంటగడతాడో, అతడు తన స్థానాన్ని నరకాగ్నిలో స్థిర పరుచుకున్నట్లే". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

దివ్య ఖుర్'ఆన్ నుంచైనా లేదా సున్నతుల నుంచి అయినా సరే (నేర్చుకున్న) జ్ఞానాన్ని ఇతరులకు చేర వేయమని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశిస్తున్నారు, అది కొద్దిపాటి జ్ఞానమైనా సరే, అంటే దివ్య ఖుర్'ఆన్ నుండి ఒక వాక్యమైనా లేక ఒక హదీసు అయినా సరే.

అయితే నియమము ఏమిటంటే అతడు ఏమి చేరవేస్తున్నాడో లేదా దేని వైపునకు ఇతరులను ఆహ్వానిస్తున్నాడో, దాని గురించి అతడు స్వయంగా పూర్తి జ్ఞానమూ, అవగాహనా కలిగి ఉండాలి. తరువాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్రాయీలు సంతతి వారినుంచి కూడా ఉల్లేఖించవచ్చని, అందులో అభ్యంతరము ఏమీ లేదని వివరించినారు. అంటే దాని అర్థము, వారికి ఏమి జరిగినది అనే విషయాలను గురించి. అయితే అవి (ఆ ఉల్లేఖనలు) మన షరియత్'కు వ్యతిరేకమైనవి కాకూడదు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనపై అబద్దాలాడుట గురించి హెచ్చరించినారు మరియు ఎవరైతే తనపై ఉద్దేశ్యపూర్వకంగా అసత్యాలను ప్రచారం చేస్తాడో, అతడు తన నివాస స్థానాన్ని నరకాగ్నిలో స్థిరపరుచుకున్నట్లే అని తెలిపినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో అల్లాహ్ యొక్క షరియత్ ను ఇతరులకు చేరవేయుటను గురించి ప్రోత్సాహం ఉన్నది. అయితే మనిషిపై, అతడు ఏమి కంఠస్థం చేసి ఉన్నాడో, దానిని ఇతరుల ముందుకు తీసుకు రావలసి ఉంటుంది, అది కొద్దిగైనా సరే.
2. ఇందులో, అల్లాహ్ ను సరియైన విధానం'లో ఆరాధించుటకు గాను మరియు ఆయన షరియత్ ను ఖచ్చితంగా (ఎటువంటి తప్పులూ లేకుండా) ఇతరులకు చేరవేయుటకు గాను షరియత్

యొక్క జ్ఞానము సంపాదించుట యొక్క ఆవశ్యకత తెలియుచున్నది.

3. ఈ విషయానికి సంబంధించిన అతి తీవ్రమైన హెచ్చరిక పరిధిలోనికి రాకుండా ఉండుటకు గాను, ఏదైనా హదీథును ఇతరులకు చేరవేసే ముందు లేదా ప్రచురించుటకు ముందు, దాని ప్రామాణికతను అన్ని విధాలా సరి చూసుకొనుట ప్రతివారిపై తప్పనిసరి విధి అని తెలియుచున్నది.
4. అసత్యం'లో పడకుండా ఉండుటకు, మన సంభాషణలలో నిజాయితీ, హదీసుల విషయం'లో, ప్రత్యేకించి సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ యొక్క షరియత్ విషయంలో జాగ్రత్త వహించాలని ఇందులో హితబోధ ఉన్నది.

(3686)

(20) – عن المقدام بن معدِيْكَرِب رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «أَلَا هَلْ عَسَى رَجُلٌ يَبْلُغُهُ الْحَدِيثُ عَنِّي وَهُوَ مُتَّكِئٌ عَلَى أَرِيكَتِهِ فَيَقُولُ: بَيْنَنَا وَبَيْنَكُمْ كِتَابُ اللهِ، فَمَا وَجَدْنَا فِيهِ حَلَالًا اسْتَحْلَلْنَاهُ، وَمَا وَجَدْنَا فِيهِ حَرَامًا حَرَّمْنَاهُ، وَإِنَّ مَا حَرَّمَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَمَا حَرَّمَ اللهُ». [صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه]

(20) – మిఖ్'దాం బిన్ మ'అదీ కరిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు : "జాగ్రత్త!

రాబోయే కాలంలో ఒక వ్యక్తికి నా హదీసు చేరుతుంది. అతడు తన పడక మీద జారగిలబడి కూర్చుని ఇలా అంటాడు "మీకూ మాకూ మధ్యన అల్లాహ్ గ్రంథం ఉన్నది. అందులో హలాల్ గా ప్రకటించ బడినదంతా మేము హలాల్ గా భావిస్తాము మరియు అందులో హరాంగా ప్రకటించ బడినదంతా మేము హరాం గా భావిస్తాము". (ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు) "జాగ్రత్త! అల్లాహ్ యొక్క సందేశహరుడు దేనినైతే హరాంగా ప్రకటించినాడో, అది అల్లాహ్ హరాంగా ప్రకటించిన దానితో సమానం". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: సమీప భవిష్యత్తులో ఇలాంటి ఒక కాలం రాబోతున్నది. అందులో – కొంత మంది ప్రజలు కూర్చుని ఉంటారు, ఒకడు తన పడక మీద జారగిలబడి కూర్చుని ఉంటాడు. అతనికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఒక హదీసు తెలియజేయబడుతుంది. దానికి అతడు ఇలా అంటాడు "మీకూ మాకూ మధ్య తీర్పు చెప్పేది ఏదైనా ఉంది అంటే అది 'అల్ ఖుర్'ఆన్ అల్ కరీం'. అది చాలు మాకు. అందులో మాకు ఆచరించవలసిన విషయాలుగా (హలాల్ విషయాలుగా) కనిపించిన అంతటిపై మేము ఆచరిస్తాము, మరియు అందులో నిషేధించబడిన విషయాలుగా (హరాం విషయాలుగా)

కనిపించిన దానినుండి దూరంగా ఉంటాము. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించినారు – తన సున్నత్'లో తాను నిషేధించిన ఏ విషయమైనా లేదా తాను నిరోధించిన ఏ విషయమైనా, అది అల్లాహ్ తన గ్రంథములో నిషేధిస్తూ ఆదేశించిన దానితో సమానం. ఎందుకంటే ప్రతిదీ తాను తన ప్రభువు నుండే అంద జేస్తున్నాడు గనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఖుర్'ఆన్ ను ఏ విధంగానైతే గౌరవిస్తామో మరియు స్వీకరిస్తామో, అదే విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్'లను కూడా గౌరవించాలి, స్వీకరించాలి అనే ఉద్బోధ ఉన్నది.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు విధేయత చూపడం, అల్లాహ్'కు విధేయత చూపడమవుతుంది, అలాగే ఆయను అవిధేయత చూపడం అల్లాహ్'కు అవిధేయత చూపడమవుతుంది.
3. ఈ హదీసు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నత్ యొక్క ప్రామాణికతకు సంబంధించి ఒక నిదర్శనం. మరియు ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నత్'లను, వారి హదీసులను తోసిపుచ్చుతారో మరియు నిరాకరిస్తారో వారికి

ఇందులో ఒక హెచ్చరిక ఉన్నది.

4. ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నత్ ను నిరాకరిస్తారో వారు 'మురిజున్' (సందేశాన్ని తిరస్కరించినవారు) గా పరిగణించబడతారు. మరియు 'మేము ఖుర్'ఆన్ ను అనుసరిస్తున్నాము' అని వారు చేసే దావా ఒట్టి అబద్ధం.
5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రవక్తత్వానికి ఈ హదీసు ఒక నిదర్శనం. ఇందులో ఆయన భవిశ్యత్తులో జరుగబోయే దానిని గురించి చెప్పారు. ఆయన చెప్పిన విధంగానే ఈనాడు జరుగుతున్నది కూడా.

(65005)

(21) – عن عائشة أم المؤمنين وعبد الله بن عباس رضي الله عنهما قالا: لَمَّا نَزَلَ بِرَسُولِ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ طَفِقَ يَطْرَحُ خَمِيصَةً لَهُ عَلَى وَجْهِهِ، فَإِذَا اغْتَمَّ بِهَا كَشَفَهَا عَنْ وَجْهِهِ، فَقَالَ وَهُوَ كَذَلِكَ: «لَعْنَةُ اللَّهِ عَلَى اليَهُودِ وَالنَّصَارَى، اتَّخَذُوا قُبُورَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ» يُحَذِّرُ مَا صَنَعُوا. [صحيح] - [متفق عليه]

(21) – ఆయిషా మరియు అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమ్ ఉల్లేఖనం : అది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఆయన అంతిమ ఘడియలు అవతరిస్తున్న సమయం. అపుడు ఆయన (తాను కప్పుకుని ఉన్న) దుప్పటిని తన ముఖము పైకి లాక్కుని, అసౌకర్యముగా అనిపించిన వెంటనే ముఖముపై నుండి

తీసివేయసాగినారు. ఆయన ఆ స్థితిలో ఉండి (కూడా) ఇలా అన్నారు "క్రైస్తవులు మరియు యూదులపై అల్లాహ్ యొక్క శాపము ఉండుగాక, వారు తమ ప్రవక్తల సమాధులను మస్జిదుగా (ఆరాధనా గృహాలుగా) చేసుకున్నారు". ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వారు చేసిన పని గురించి హెచ్చరించారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో - ఆయిషా మరియు అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమ్ మనకు ఇలా తెలియజేస్తున్నారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మృత్యు ఘడియలు సమీపించినపుడు, వారు (తాను కప్పుకుని ఉన్న) వస్త్రము యొక్క భాగాన్ని తన ముఖము పైకి లాక్కుంటూ, మృత్యువేదన కారణంగా (అలా కప్పుకుని ఉండడం) కష్టమనిపించినపుడు, ఆ వస్త్రాన్ని తన ముఖము పైనుంచి తీసివేసేవారు. అంతటి కఠిన ఘడియలలో ఉన్నపుడు, వారు ఇలా అన్నారు: "అల్లాహ్ యొక్క శాపము యూదులు మరియు క్రైస్తవులపై ఉండుగాక, వారిని తన కరుణ నుంచి దూరం చేయుగాక, ఎందుకంటే వారు తమ ప్రవక్తల సమాధులపై మస్జిదులు (ఆరాధనా గృహాలు) నిర్మించుకున్నారు". ఈ విషయము ఇంత గంభీరమైనది కాకపోయి ఉంటే వారు ఆ స్థితిలో (ఉండి కూడా) అలా అని పలికే వారు కాదు. ఆ విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లం తన ఉమ్మత్ ను అలా చేయడము నుండి నిషేధించినారు. ఇది (అంటే సమాధులపై ఆరాధనా గృహాలను నిర్మించుట) యూదులు మరియు క్రైస్తవుల ఆచరణ, మరియు ఇది అల్లాహ్ తో షిర్క్ చేయుటకు (ఇతరులను అల్లాహ్ కు సమానులుగా నిలబెట్టుటకు) ఒక మార్గము అవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – ప్రవక్తల సమాధులను మరియు ధర్మగురువుల (ఔలియాల) సమాధులను అల్లాహ్ ను ఆరాధించే మస్జిదులుగా చేసుకొనుటను నిరోధించడం స్పష్టమవుతున్నది. ఎందుకంటే అది అల్లాహ్ తో షిర్క్ చేయుటకు (ఇతరులను అల్లాహ్ కు సమానులుగా నిలబెట్టుటకు) దారి తీస్తుంది.
2. ఇందులో – అల్లాహ్ యొక్క తౌహీద్ (అల్లాహ్ యొక్క ఏకత్వము) పట్ల ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క తీవ్రమైన శ్రద్ధ మరియు తాపత్రయం, మరియు సమాధుల ప్రట్ల (ప్రజలలో) పూజ్య భావం పెరుగుతుందేమో అనే ఆయన భయం కనిపిస్తున్నాయి. ఎందుకంటే అది బహుదైవారాధనకు (షిర్క్ నకు) దారి తీస్తుంది.
3. ఇందులో – సమాధులపై కట్టడాలు నిర్మించి వాటిని మస్జిదులుగా (ఆరాధనా గృహాలుగా) చేసుకున్నందుకు యూదులు మరియు

క్రైస్తవులను, ఇంకా వారిలాగానే సమాధులపై కట్టడాలు నిర్మించి ఆరాధనా గృహాలుగా చేసుకునే ఇతరులను శపించుట అనుమతించబడిన విషయమే అని తెలియుచున్నది.

4. సమాధులపై కట్టడాలు నిర్మించడం అనేది యూదులు మరియు క్రైస్తవుల విధానాలలో ఒకటి. మరియు ఈ హదీథులో వారిని అనుకరించడం పట్ల నిషేధం ఉన్నది.
5. సమాధులను మస్జిదులుగా చేసుకోవడం అంటే, సమాధులవద్ద నమాజు ఆచరించుట లేదా వాటి వైపునకు తిరిగి నమాజు ఆచరించుట – (నిజానికి) అక్కడ మస్జిదు నిర్మించబడి లేకపోయినా.

(3330)

(22) – عن أبي هريرة رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم: «اللَّهُمَّ لَا تَجْعَلْ قَبْرِي وَثَنًا، لَعَنَ اللهُ قَوْمًا اتَّخَذُوا قُبُورَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ». [صحيح] - [رواه أحمد]

(22) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఓ అల్లాహ్! నా సమాధిని (పూజించబడే) ఒక విగ్రహం మాదిరి కానివ్వకు. అల్లాహ్ వారిని శపించుగాక – ఎవరైతే తమ ప్రవక్తల సమాధులను సజ్దా (సాష్టాంగం) చేసే స్థలాలుగా చేసుకున్నారో!" [దృఢమైనది] - [దాన్ని అహ్మద్ ఉల్లేఖించారు]

వివరణ:

తన సమాధిని, ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించే మరియు దానికి సజ్దాలు చేసే (సాష్టాంగాలు చేసే) ఒక విగ్రహం మాదిరిగా చేయకు అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రభువు అయిన అల్లాహ్ ను వేడుకున్నారు. ఇంకా ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'ఎవరైతే ప్రవక్తల సమాధులను సజ్దాలు చేసే (సాష్టాంగాలు చేసే) స్థలంగా చేసుకున్నారో, అల్లాహ్ వారిని తన కారుణ్యం నుండి తొలగించి వేస్తాడని తెలియ జేసినారు. ఎందుకంటే వాటిని ప్రార్థనా స్థలాలుగా చేసుకోవడం అనేది కాలక్రమంలో వాటిపై తమ విశ్వాసాన్ని పెంచు కోవడానికి మరియు వాటిని పూజించడానికి ఒక మార్గంగా మారగలదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్తలు మరియు సత్పురుషుల సమాధుల విషయంలో షరియత్ అనుమతించిన హద్దులను అతిక్రమించడం అనేది అల్లాహ్ ను వదిలి లేదా అల్లాహ్ తో పాటు వాటిని పూజించే వైపుకు తీసుకు వెళ్తుంది. కనుక ప్రతి ఒక్కరూ బహుదైవారాధనకు దారితీసే అలాంటి ప్రతి ఒక్క మార్గము పట్ల, ప్రతి ఒక్క మూలము పట్ల మరియు ప్రతి ఒక్క కారణం పట్ల జాగ్రత్తగా ఉండాలి.

2. సమాధులలో ఖననం చేయబడి ఉన్నవారు అల్లాహ్ కు ఎంత దగ్గరి వారైనా (ఔలియాలైనా), ఆ సమాధులకు గౌరవ ప్రతిష్ఠలు ఆపాదిస్తూ, వాటిని అలంకరించడానికి, వాటిని పూజించడానికి ఆ సమాధుల దగ్గరకు వెళ్ళరాదు.
3. సమాధులపై మస్జిదులు నిర్మించడం నిషేధించబడినది.
4. సమాధులపై మస్జిద్ నిర్మించబడి లేకున్నా, జనాజా నమాజు చదవబడని మృతుని కొరకు ఆచరించే జనాజా నమాజు తప్ప, సమాధుల వద్ద (స్మశానంలో) మరి ఏ ఇతర నమాజు అయినా ఆచరించుట నిషేధించ బడినది.

(3336)

(23) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «لَا تَجْعَلُوا بُيُوتَكُمْ قُبُورًا، وَلَا تَجْعَلُوا قَبْرِي عِيدًا، وَصَلُّوا عَلَيَّ؛ فَإِنَّ صَلَاتَكُمْ تَبْلُغُنِي حَيْثُ كُنْتُمْ». [حسن] - [رواه أبو داود]

(23) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "మీ ఇళ్ళను సమాధుల మాదిరి కానివ్వకండి. మరియు నా సమాధిని ఉత్సవ ప్రదేశంగా చేయకండి మరియు నాపై అల్లాహ్ అశీస్సుల కొరకు ప్రార్థించండి (నాపై దరూద్ పఠించండి), మీరెక్కడ ఉన్నా అది నన్ను చేరుతుంది".

[ప్రామాణికమైనది] - [దాన్ని అబూ దావుద్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇళ్ళలో సలాహ్ (నమాజు) ఆచరించకుండా, వాటిని స్మశానాల మాదిరి అనిపించేలా చేయడాన్ని నిషేధించినారు. ఎందుకంటే స్మశానాలలో నమాజులు చదువబడవు. తన సమాధిని మాటిమాటికి దర్శించడాన్ని, ఒక అలవాటుగా అక్కడ మాటిమాటికీ సమావేశం కావడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు. ఎందుకంటే అలా చేయడం షిర్క్'నకు దారి తీసే కారణాలలో ఒకటి కాగలదు. ఈ భూప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్నా, తనపై (అల్లాహ్ యొక్క) శాంతి కొరకు ప్రార్థించమని (దరూద్ పఠించమని) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశిస్తున్నారు. ఆ దరూద్'లు ఎంత దూరం నుండైనా, దగ్గరి నుండైనా ఒకేలా తనకు చేరుతాయని తెలియ జేస్తున్నారు. కనుక వారి సమాధిని మాటిమాటికి దర్శించడానికి తొందర పడవలసిన అవసరం లేదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇళ్ళు స్మశానాలుగా మారకుండా నిషేధించడం సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఆరాధనలో ఒక భాగం.
2. ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధిని దర్శించడానికి (మాటిమాటికి) ప్రయాణించడంపై నిషేధం

కనిపిస్తున్నది. దానికి బదులు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పఠించమని ఆదేశించబడుతున్నది, మరియు ఆ దరూద్ వారిని చేరుతుందని తెలియ జేయ బడుతున్నది. తద్వారా అతడి ప్రయాణం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిదు కొరకు మరియు అందులో సలాహ్ ఆచరించుట కొరకు మాత్రమే కావవలెను.

3. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధిని, అలాగే మరింకే సమాధినైనా, ఒక ప్రత్యేక సమయంలోనో లేక ఒక ప్రత్యేక పద్ధతినో అనుసరించి మాటిమాటికీ దర్శించడం అనేది అక్కడ ఉత్సవ వాతావరణాన్ని సృష్టిస్తుంది.
4. మీరు ఎక్కడ ఉన్నా, ఏ సమయం లోనైనా, షరియత్'ను అనుసరించి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పఠించడంలోనే అల్లాహ్ వద్ద ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఘనత ఉన్నది.
5. ఏ విధంగా నైతే సమాధుల వద్ద నమాజు ఆచరించుట సహాబాల కొరకు నిషేధించబడినదో, అదే విధంగా, ఏ నమాజు చదవబడని స్మశానాల మాదిరిగా ఇళ్ళు మారడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు.

(3350)

(24) – عَنْ عَائِشَةَ أُمِّ المؤمنين رضي الله عنها: أَنَّ أُمَّ سَلَمَةَ ذَكَرَتْ لِرَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَنِيسَةً رَأَتْهَا بِأَرْضِ الْحَبَشَةِ، يُقَالُ لَهَا مَارِيَةُ، فَذَكَرَتْ لَهُ مَا رَأَتْ فِيهَا مِنَ الصُّوَرِ، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أُولَئِكَ قَوْمٌ إِذَا مَاتَ فِيهِمُ الْعَبْدُ الصَّالِحُ، أَوِ الرَّجُلُ الصَّالِحُ، بَنَوْا عَلَى قَبْرِهِ مَسْجِدًا، وَصَوَّرُوا فِيهِ تِلْكَ الصُّوَرَ، أُولَئِكَ شِرَارُ الْخَلْقِ عِنْدَ اللهِ». [صحيح] - [متفق عليه]

(24) – ఉమ్ముల్ ము'మినీన్ (విశ్వాసుల మాత) ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన: "ఉమ్మె సలమహ్ రజియల్లాహు అన్హా తాను హబషహ్(అబిసీనియా) లో మారియా అని పిలువబడే ఒక చర్చీను చూసిన విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ప్రస్తావించినారు. అందులో తాను చూసిన ప్రతిమలను (విగ్రహాలను) గురించి ప్రస్తావించినారు. అపుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "అది ఎటువంటి జాతి అంటే – తమలో ధర్మపరాయణుడైన ఒక దాసుడు చనిపోయినా, లేక ఒక ధర్మపరాయణుడైన వ్యక్తి చనిపోయినా వారు అతని సమాధిపై ఒక ఆరాధనా గృహాన్ని (దేవాలయాన్ని) నిర్మించి అందులో వారి విగ్రహాలను ప్రతిష్టించి పూజించడం మొదలుపెడతారు. అల్లాహ్ వద్ద వారు సృష్టి మొత్తములో అత్యంత నీచులు, దుష్టులు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఉమ్ముల్ ము'మినీన్ ఉమ్మె సలమహ్ రజియల్లాహు అన్హా – తాను అబిసీనియాలో ఉన్నపుడు మారియా అని పిలువబడే ఒక చర్చిని చూసిన విషయాన్ని, అందులో విగ్రహాలు, చిత్రపటాలు, వివిధ రకాల అలంకరణలు చూసిన విషయాన్ని, వాటిని చూసి తాను అబ్బురపడిన విషయాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ప్రస్తావించినారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విగ్రహాలు, చిత్రపటాలు అక్కడ చర్చిలో పెట్టి ఉండడం వెనుక ఉన్న కారణాలను వివరించారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "వారిలో ఒక నీతిమంతుడు మరణిస్తే, వారు అతని సమాధిపై ఒక

ఆరాధనాలయాన్ని (మస్జిదును) నిర్మించి, అందులో ప్రార్థనలు చేస్తారు. వారు అతని విగ్రహాన్ని, చిత్రపటాన్ని అందులో ఉంచుతారు. తరువాత ఆయన ఇలా విశదపరిచినారు: అలా చేసేవాడు అల్లాహ్ దృష్టిలో సృష్టిలోకెల్లా అత్యంత నీచుడు. ఎందుకంటే అతని ఆ ఆచరణ సర్వోన్నతుడైన అల్లాహ్ తో షిర్క్ చేయడానికి దారి తీస్తుంది (అంటే అల్లాహ్ కు సాటిగా, సమానులుగా వేరే వారిని నిలబెట్టుట).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సమాధులపై మస్జిదులను (ఆరాధనాలయాలను) నిర్మించుట,

లేక అలా నిర్మించబడిన మస్జిదులలో ప్రార్థనలు చేయుట (నమాజు ఆచరించుట), లేదా చనిపోయిన వారిని మస్జిదులలో ఖననం చేయుట – ఇవన్నీ హరామ్ (నిషేధము). షిర్క్'నకు దారితీసే ప్రతి కారణానికి ఆదిలోనే అడ్డుకట్టవేయుట.

2. సమాధులపై మస్జిదులను (ఆరాధనా గృహాలను) నిర్మించుట, వాటిలో విగ్రహాలను, చిత్రపటాలను ఉంచుట యూదులు మరియు క్రైస్తవుల ఆచరణ. మరియు ఎవరైతే అలా చేస్తారో వారు యూదులను, క్రైస్తవులను అనుకరించినట్లే.
3. ప్రాణుల చిత్రపటాలను చిత్రించుట నిషేధము.
4. సమాధిపై మస్జిదును నిర్మించే వాడు, లేక అందులో విగ్రహాన్ని ప్రతిష్టించేవాడు సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క సృష్టి మొత్తములో అత్యంత నీచుడు.
5. షిర్క్'నకు దారితీసే ప్రతి కారణాన్ని ఆదిలోనే తుంచివేయడం ద్వారా, అడ్డుకట్ట వేయడం ద్వారా షరియత్ "తౌహీదు" ను సంపూర్ణంగా పరిరక్షిస్తుంది.
6. ధర్మపరాయణులైన వారిని కీర్తించడంలో "అతి" చేయడాన్ని నిరోధిస్తుంది. ఎందుకంటే అది "షిర్క్" లో పడటానికి ఒక ఉచ్చు లాంటిది.

(10887)

(25) – عن جندب رضي الله عنه قال: سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَبْلَ أَنْ يَمُوتَ بِخَمْسٍ وَهُوَ يَقُولُ «إِنِّي أَبْرَأُ إِلَى اللهِ أَنْ يَكُونَ لِي مِنْكُمْ خَلِيلٌ فَإِنَّ اللهَ تَعَالَى قَدِ اتَّخَذَنِي خَلِيلًا كَمَا اتَّخَذَ إِبْرَاهِيمَ خَلِيلًا، وَلَوْ كُنْتُ مُتَّخِذًا مِنْ أُمَّتِي خَلِيلًا لَاتَّخَذْتُ أَبَا بَكْرٍ خَلِيلًا! أَلَا وَإِنَّ مَنْ كَانَ قَبْلَكُمْ كَانُوا يَتَّخِذُونَ قُبُورَ أَنْبِيَائِهِمْ وَصَالِحِيهِمْ مَسَاجِدَ، أَلَا فَلَا تَتَّخِذُوا الْقُبُورَ مَسَاجِدَ! إِنِّي أَنْهَاكُمْ عَنْ ذَلِكَ». [صحيح] – [رواه مسلم]

(25) – జుందుబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ఆయన ఇలా అన్నారు: "తాను చనిపోవడానికి ఐదు రాత్రులకు ముందు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు "నేను మీలో నుండి ఎవరినైనా నా ఆప్తమిత్రునిగా చేసుకున్నాను అనే విషయం నుండి నన్ను నేను అల్లాహ్ ముందు విముక్తుణ్ణి చేసుకుంటున్నాను. ఎందుకంటే ఏ విధంగానైతే అల్లాహ్ ఇబ్రాహీం అలైహిస్సలాం ను తన ఆప్తమిత్రునిగా (ఖలీల్ గా) తీసుకున్నాడో, నన్ను కూడా అల్లాహ్ తన ఆప్తమిత్రునిగా తీసుకున్నాడు. ఒకవేళ నా సహచర సమాజం (ఉమ్మత్) నుండి నేను ఎవరినైనా నా ఆప్తమిత్రునిగా చేసుకోవాలని అనుకుంటే, నేను అబూబక్ర్ రజియల్లాహు అన్హును నా ఆప్త మిత్రునిగా చేసుకుని ఉండే వాడిని. తస్మాత్, జాగ్రత్త! మీకు పూర్వం గడిచిన తరాల వారు తమ ప్రవక్తల సమాధులను, మరియు సత్పురుషుల సమాధులను మస్జిదులుగా (సజ్దా చేసే స్థలాలుగా) చేసుకునేవారు.

ఖబడ్దార్! మీరు సమాధులను మస్జిదులుగా చేసుకోకండి. నేను మిమ్ములను అలా చేయడం నుండి నిషేధిస్తున్నాను". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సర్వోన్నతుడైన అల్లాహ్ వద్ద తన స్థానము ఎంత ఉన్నతమైనదో తెలియ జేస్తున్నారు. (తన పట్ల అల్లాహ్ యొక్క) ప్రేమాభిమానములు అత్యున్నత స్థానమును చేరుకున్న విషయాన్ని తెలియ జేస్తున్నారు, ఏ విధంగానైతే ఇబ్రాహీం అలైహిస్సలాం ఆ స్థానాన్ని పొందినారో. అందుకని తనకు ఒక ఆప్తమిత్రునిగా అల్లాహ్ తప్ప మరొకరు ఉండడం అనే విషయాన్ని నిరాకరించినారు. ఎందుకంటే ఆయన హృదయం సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ప్రేమతో, ఆయన ఘనతతో, ఆయన ఉనికితో ఎంత సంపూర్ణంగా నిండి పోయి ఉన్నది అంటే, ఇక అల్లాహ్ తప్ప మరొకరికి ఏమాత్రమూ స్థానము లేనంతగా. మరియు ఒకవేళ ఈ సృష్టిలో తనకు ఎవరైనా ఆప్త మిత్రుడు ఉండి ఉండేటట్లయితే, అది అబూ బక్ర్ అస్సిద్దీఖ్ రజియల్లాహు అన్హు అయి ఉండే వారని తెలియజేస్తున్నారు. ఇంకా, యూదులు మరియు క్రైస్తవులు తమ ప్రవక్తల మరియు సత్పురుషుల పట్ల ఉండవలసిన ప్రేమాభిమానాల విషయంలో అనుమతించిబడిన హద్దులు దాటి, వారి సమాధులను

ఏవిధంగానైతే పూజా స్థలాలుగా చేసుకున్నారో; అల్లాహ్ ను వదిలి ఆ సమాధులను, పూజించబడే దైవాలుగా మార్చివేసారో, అలా చేయడం నుండి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్రంగా హెచ్చరించినారు. ఇంకా వారు (యూదులు, క్రైస్తవులు) తమ ప్రవక్తల, సత్పురుషుల సమాధులపై (పెద్ద పెద్ద ఆకారాలలో) ఆరాధనాలయాలు (పూజా గృహాలు), దేవాలయాలు నిర్మించినారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్'ను వారి మాదిరిగా చేయడం నుండి నిషేధించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథు ద్వారా అబూ బక్ర్ అస్సిద్దీఖ్ రజియల్లాహు అన్హు యొక్క ఘనత; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులలో ఆయన అత్యుత్తముడని మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరణం తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారిగా ప్రజలలో అత్యంత యోగ్యుడైన వ్యక్తి ఆయనేనని నిర్ద్వంద్వంగా స్పష్టమవుతున్నది.
2. సమాధులపై మస్జిదులు నిర్మించుట గతించిన తరాల వారి భ్రష్ఠకార్యాలలో ఒకటి అనే విషయం తెలుస్తున్నది.
3. సమాధులను ఆరాధనా గృహాలుగా చేసుకొనుట, వాటి వద్ద సలాహ్ (నమాజు) ఆచరించుట లేదా వాటి వైపు ముఖము చేసి

సలాహ్ ఆచరించుట లేదా వాటిపై మస్జిదులను నిర్మించుట లేదా వాటిపై గుంబదులను నిర్మించుట ఇవన్నీ నిషేధించబడినవి. ఈ కారణాలలో ఏ ఒక్క దాని వలన నైననూ షిర్క్ లో (బహుదైవారాధనలో) పడిపోకుండా జాగ్రత్త వహించాలి.

4. ఇందులో సత్పురుషుల పట్ల గౌరవం విషయంలో హద్దుమీరిపోవడం అనేది 'షిర్క్'నకు (బహుదైవారాధనకు) దారి తీస్తుందనే హెచ్చరిక ఉన్నది.
5. (తీవ్రమైన అనారోగ్యములో ఉండి కూడా) తన మరణానికి ఐదు దినముల ముందు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీని గురించి ఇంతగా నొక్కి చెప్పడమనేది ఈ విషయం మన కొరకు ఎంత గంభీరమైన విషయమో తెలియ జేస్తున్నది.

(3347)

(26) – عن أبي الهيَّاج الأسدي قال: قَالَ لِي عَلِيُّ بْنُ أَبِي طَالِبٍ: أَلَا أَبْعَثُكَ عَلَى مَا بَعَثَنِي عَلَيْهِ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ؟ أَنْ لَا تَدَعَ تِمْثَالًا إِلَّا طَمَسْتَهُ، وَلَا قَبْرًا مُشْرِفًا إِلَّا سَوَّيْتَهُ. [صحيح] - [رواه مسلم]

(26) – అబూ హయ్యాజ్ అల్ అసదీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నాతో అలీ ఇబ్న్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు ఇలా అన్నారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఏ ఆదేశాలతో ఇక్కడికి పంపినారో, అవే ఆదేశాలతో నిన్ను కూడా పంపనా! ఏ

చిత్రపటాన్నైనా, ప్రతిమ, బొమ్మ, శిల్పము మొదలైన వాటిని చెరిపి వేయకుండా, తొలగించకుండా వదలకు, అలాగే ఎత్తుగా నిర్మించిన లేదా ఏదైనా కట్టడం నిర్మించి ఉన్న ఏ సమాధిని కూడా నేలమట్టం చేయకుండా వదలకు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

(మక్కా విజయం తరువాత) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులను - సజీవులదైనా లేదా నిర్జీవులదైనా (దేవతల) ఏ చిత్రపటాన్ని, శిల్పము, బొమ్మ, ప్రతిమను చూసినా దానిని తొలగించకుండా లేదా చెరిపివేయకుండా వదల రాదు అనే నిర్దేశాలతో నలువైపులకు పంపేవారు.

అలాగే తన సహచరులను – ఎత్తుగా కట్టబడి ఉన్న ఏ సమాధినైనా లేదా ఏదైనా కట్టడము నిర్మించబడి ఉన్న ఏ సమాధినైనా సరే, దానిని ధ్వంసం చేయాలని లేదా నేలమట్టం చేయాలని, ఏ సమాధియైనా భూమికి ఒక మూరెడు ఎత్తు మాత్రమే ఉండాలనే నిర్దేశాలతో పంపే వారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా సజీవుల చిత్రాలను, శిల్పాలను, మూర్తులను, ప్రతిమలను గీయడం, తయారు చేయడం, నిర్మించడం మొదలైనవి అన్నీ నిషేధము అని తెలుస్తున్నది. ఎందుకంటే అవి

షిర్క్ నకు (బహుదైవారాధనకు) దారితీస్తాయి.

2. ఎవరైతే అధికారములో ఉన్నారో లేదా అధికారము కలిగి ఉన్నారో వారు, ఏదైనా కీడు కలిగించే దానిని లేదా ఏదైనా హాని కలిగించే దానిని తమ చేతులతో తొలగించవచ్చును – అది న్యాయసమ్మతమే అనే విషయము తెలుస్తున్నది.
3. 'జాహిలియ్యహ్' కాలము' (ఇస్లాంకు పూర్వ కాలము) నాటి బహుదైవారాధనకు చెందిన లేదా బహుదైవారాధనకు దారి తీసే ప్రతి చిహ్నాన్ని, సంకేతాన్ని – ఉదాహరణకు, చిత్రపటాలు, శిల్పాలు, మూర్తులు, ప్రతిమలు, అలాగే ఎత్తుగా నిర్మించబడిన సమాధులు లేదా సమాధులపై నిర్మించబడి ఉన్న కట్టడాలు మొదలైన వాటిని తొలగించుటలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చురుకుగా ఉండేవారు.

(5934)

(27) – عَنْ عَبْدِ اللهِ بْنِ مَسعودٍ رضي الله عنه عن رَسولِ اللهِ صلى الله عليه وسلم قال: «الطِّيَرَةُ شِرْكٌ، الطِّيَرَةُ شِرْكٌ، الطِّيَرَةُ شِرْكٌ، -ثلاثًا-»، وَمَا مِنَّا إِلَّا، وَلَكِنَّ اللهَ عَزَّ وَجَلَّ يُذْهِبُهُ بِالتَّوَكُّلِ. [صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(27) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "శకునములను విశ్వసించుట 'షిర్క్' (బహుదైవారాధన);

శకునములను విశ్వసించుట 'షిర్క్'; శకునములను విశ్వసించుట 'షిర్క్' అని మూడు సార్లు అన్నారు. మరియు మనలో ప్రతి ఒక్కరూ దానిని ఎంతో కొంత అనుభవించిన వారమే; అయితే సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ తనపై ఉంచిన భరోసా ద్వారా దానిని తొలగిస్తాడు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శకునములను విశ్వసించుట గురించి హెచ్చరించినారు – అది ఏదైనా విషయం విన్నపుడు గానీ, లేక దేనినైనా చూచినపుడు గానీ ఏదో చెడు జరగబోతుందని, దానిని దుశ్శకునంగా, కీడు జరుగబోతుందనడానికి సూచనగా, చిహ్నముగా విశ్వసించడం – అది ఏదైనా పక్షిని చూసినపుడు గానీ, లేక ఏదైనా జంతువును చూసినపుడు గానీ, లేక అంగవైకల్యము కలిగిన (ఏదైనా లోపము కలిగిన) వ్యక్తులు ఎవరైనా ఎదురైనపుడు గానీ దానిని దుశ్శకునంగా విశ్వసించడం. హదీసులో కేవలం పక్షి శకునం గురించి మాత్రమే పేర్కొనబడింది, ఎందుకంటే 'జాహిలియ్యహ్ కాలములో' (ఇస్లాంకు ముందున్న అజ్ఞాన కాలములో) పక్షి శకునం బాగా ప్రసిద్ధి చెందినది. ఆ రోజులలో ఏదైనా పని తలపెట్టడానికి ముందు; అంటే ఉదాహరణకు: ఏదైనా దూర ప్రయాణంపై బయలుదేరడానికి ముందు, లేక ఏదైనా వ్యాపారం మొదలుపెట్టడానికి

ముందు లేక అటువంటి ఏ విషయంపై అయినా – ముందుగా ఒక పక్షిని గాలిలోనికి ఎగురవేసేవారు. ఒకవేళ ఆ పక్షి కుడి వైపునకు ఎగిరి వెళితే అతడు దానిని మంచి శకునంగా విశ్వసించేవాడు, తాను మొదలు పెట్టాలనుకున్న కార్యాన్ని మొదలుపెట్టేవాడు. ఒకవేళ ఆ పక్షి ఎడమ వైపునకు ఎగిరి వెళితే అతడు దానిని దుశ్శకునంగా భావించే వాడు. తాను మొదలుపెట్టాలనుకున్న కార్యాన్ని మొదలుపెట్టకుండా వదిలివేసేవాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని 'షిర్క్' (బహుదైవారాధన) అన్నారు. నిశ్చయంగా ఆ విధంగా విశ్వసించడం షిర్క్ (బహుదైవారాధన) అవుతుంది. ఎందుకంటే అల్లాహ్ తప్ప మరింకెవరూ లేక మరింకేదీ శుభాన్ని కలుగజేయలేరు, మరియు అల్లాహ్ తప్ప మరింకెవరూ లేక మరింకేదీ కీడును, చెడును దూరం చేయలేరు – ఆయన (అల్లాహ్) తనకెవరూ సాటి లేని, భాగస్వాములు లేని, తనకెవరూ సమానులు లేని అద్వితీయుడు, ఏకైకుడు.

ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఇంకా ఇలా అన్నారు "ఒక ముస్లిం హృదయంలో (కొన్ని సందర్భాలలో) ఏదైనా విషయానికి సంబంధించి దుశ్శకునం లాంటి భావన ఉత్పన్నం అవుతుంది. అయితే అల్లాహ్ పై సంపూర్ణంగా భరోసా ఉంచడం ద్వారా దానిని అతడు దానిని (అ భావనను) దూరం చేయాలి; దానితో పాటు ఆచరణలో కూడా దానిని అమలుచేయాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. శకునాలను విశ్వసించడం 'షిర్క్' (బహుదైవారాధన) అవుతుంది; ఎందుకంటే అది మన హృదయాన్ని అల్లాహ్ తో పాటు మరొకరికి లేక మరొక దానికి అనుసంధానం చేస్తుంది.
2. తరుచూ మనకు ఎదురయ్యే ముఖ్య విషయాలను (ముఖ్య విషయాల జ్ఞానాన్ని – ఉదా: తౌహీద్, షిర్క్ మొ.) హృదయాలలో భద్రపరుచుకోవాలి. దాని ప్రాముఖ్యత ఈ హదీథులో మనకు కనిపిస్తుంది.
3. దుశ్శకునము అనే భావన అల్లాహ్ పై సంపూర్ణ భరోసా ఉంచడం (తవక్కుల్) ద్వారా తొలగించబడుతుంది.
4. అలాగే ఇందులో ఏకైకుడైన అల్లాహ్ పైనే సంపూర్ణంగా భరోసా ఉంచాలని, పరమ పవిత్రుడైన అల్లాహ్'కు మాత్రమే మన హృదయాలు అనుసంధానమై ఉండాలని ఆదేశం ఉన్నది

(3383)

(28) – عن عمران بن حصين رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «لَيْسَ مِنَّا مَنْ تَطَيَّرَ أَوْ تُطُيِّرَ لَهُ، أَوْ تَكَهَّنَ أَوْ تُكُهِّنَ لَهُ، أَوْ سَحَرَ أَوْ سُحِرَ لَهُ، وَمَنْ عَقَدَ عُقْدَةً، وَمَنْ أَتَى كَاهِنًا فَصَدَّقَهُ بِمَا يَقُولُ فَقَدْ كَفَرَ بِمَا أُنْزِلَ عَلَى مُحَمَّدٍ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ». [حسن] – [رواه البزار]

(28) – ఇమ్రాన్ ఇబ్న్ హుసేన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే శకునాల కొరకు చూస్తాడో లేదా తన కొరకు ఏవైనా శకునాల భావార్థాన్ని (వ్యాఖ్యానాన్ని, తాత్పర్యాన్ని) తెలుసు కోవాలనుకుంటాడో; లేదా ఎవరైతే జోస్యము చెబుతాడో లేదా తన కొరకు జోస్యము చెప్పించుకుంటాడో; లేదా ఎవరైతే చేతబడి చేస్తాడో, లేక చేతబడి చేయిస్తాడో; అలాంటి వాడు మాలోని వాడు కాడు (అతడు ముస్లిం కాడు అని అర్థము). మరియు ఎవరైతే జోస్యుని దగ్గరకు వెళతాడో మరియు అతడు చెప్పిన దానిని విశ్వసిస్తాడో – అలాంటి వాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని విశ్వసించ లేదు."
[ప్రామాణికమైనది] - [దాన్ని అల్ బజ్జార్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో తన ఉమ్మత్'లో కొన్ని పనులు చేసే వాడిని "అతడు మాలోని వాడు కాడు" అని హెచ్చరించినారు.

మొదటిది: "ఎవరైతే (పక్షిని) ఎగురవేసినాడో లేదా తన కొరకు (పక్షిని) ఎగురవేయమని నియమించినాడో". ఈ ఆచారానికి మూలము – ఆ కాలములో ఎవరైనా ఏదైనా పని చేయాలని తలపెడితే, ఉదాహరణకు ఏదైనా వ్యాపారం ప్రారంభించాలని, లేక ఏదైనా దూర ప్రయాణము చేయాలని నిర్ణయించుకుంటే, లేదా ఇంకేదైనా పని

చేయాలని నిర్ణయించుకుంటే – ముందుగా అతడు ఒక పక్షిని ఎగురవేసేవాడు (లేదా తన కొరకు పక్షిని ఎగురవేయమని ఎవరినైనా కోరేవాడు). ఆ పక్షి ఒకవేళ కుడివైపునకు ఎగిరిపోతే, శుభం జరుగుతుందని భావించి ఆ పని మొదలుపెట్టేవాడు. ఒకవేళ ఆ పక్షి ఎడమ వైపునకు ఎగిరిపోతే, అశుభం జరుగుతుందని భావించి ఆ పని చేయడం నుండి వెనుకడుగు వేసేవాడు. ఈ విధంగా తాను ఏదైనా పని చేయడానికి ముందు తాను స్వయంగా శకునం చూడడం లేదా ఎవరి చేతనైనా చేయించడం ఈ రెండూ నిషేధించబడినవే. ఎవరి ద్వారానైనా విని లేదా ఏదైనా చూసి అపశకునమని విశ్వసించడం (లేదా మంచి శకునమని విశ్వసించడం), అలాగే జంతువులను చూసి లేదా ఏదైనా అంగవైకల్యం గల వారిని చూసి ఆ విధంగా విశ్వసించడం లేదా ఫలానా అంకెలు లేదా ఫలానా రోజులు అపశకునమైనవి విశ్వసించడం, ఈ విధంగా మరింక దేనినైనా మంచి శకునానికి, అపశకునానికి, శుభానికి, అశుభానికి కారణాలుగా, ప్రతీకలుగా చూడడం, విశ్వసించడం – ఇవన్నీ కూడా ఇందులోనికే వస్తాయి.

రెండవది: “ఎవరైనా జోస్యము చెప్పడం లేదా తన కొరకు జోస్యం చెప్పించుకోవడం”: నక్షత్రాలను లేదా అలాంటి ఇతరములను ఆధారం చేసుకుని ఎవరైనా తనకు అగోచర విషయాల జ్ఞానము ఉందని దావా చేసినట్లయితే లేదా అలా దావా చేసే వాని వద్దకు అంటే జోతిష్కుని

వద్దకు వెళ్ళినా లేదా అతడు చెప్పిన దానిని విశ్వసించినా – అలాంటి వాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని (ఖుర్'ఆన్ ను) విశ్వసించలేదు.

మూడవది: "చేతబడి": అంటే చేతబడి చేసినా లేదా చేతబడి చేయమని ఎవరినైనా నియమించినా. సాధారణంగా ఇది ఎవరికైనా లాభం గానీ లేక నష్టం గానీ కలిగించడానికి – నిషేధిత మంత్రాలను ఉచ్చరిస్తూ దారాలపై ముడులు వేసి వాటిపై ఊదుతూ చేయబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. కేవలం అల్లాహ్ నందు విశ్వాసముంచి, ఆయన అభీష్ఠము మరియు పూర్వ నిర్ధిష్ఠాన్ని విశ్వసించడం ప్రతి ముస్లిం యొక్క విధి. అలాగే శకునాలను విశ్వసించడం, చేతబడి, సోదీ, జోస్యము మొదలైనవి చేయడం లేదా చేయించడం, వాటిని విశ్వసించడం హరాం (నిషేధము) అని తెలుస్తున్నది.
2. అగోచర విషయాల జ్ఞానము తనకు ఉందని దావా చేయడం 'షిర్క్' (బహుదైవారాధన) అవుతుంది, అది 'తౌహీద్' కు పూర్తిగా వ్యతిరేకం. (తౌహీద్ అంటే అల్లాహ్ ఒక్కడే సకల ఆరాధనలకు అర్హుడు అని విశ్వసించడం, సకల విషయాలపై ఆయనే ఆధిపత్యము గలవాడు అని విశ్వసించడం) .
3. జోతిష్కులను విశ్వసించడం, వారి వద్దకు వెళ్ళడం

నిషేధించబడినవి. అలాగే హస్తసాముద్రికం (చేతిలోని రేఖలు చూసి భవిష్యత్తు చెప్పడం), వారఫలాలు, రాశిచక్రము చూచుట, వాటిని విశ్వసించుట – అది కేవలం వినోదం కొరకు లేదా కేవలం 'అతడు ఏమి చెపుతాడో విందాం' లేక అందులో ఏమి రాసి ఉందో చూద్దాం' అనే ఉద్దేశ్యంతో చేసినా – అది హరాం (నిషేధం).

(5981)

(29) – عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا عَدْوَى، وَلَا طِيَرَةَ، وَيُعْجِبُنِي الْفَأْلُ» قَالَ قِيلَ: وَمَا الْفَأْلُ؟ قَالَ: «الْكَلِمَةُ الطَّيِّبَةُ». [صحيح] - [متفق عليه]

(29) – అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "(అల్లాహ్ అనుమతి లేకుండా వ్యాపించే) ఏ "అద్వా" (అంటువ్యాధి) లేదు, అలాగే ఏ "తియరహ్" (అపశకునము) లేదు; అయితే "అల్ ఫా'ల్" ను (మంచి శకునాన్ని) నేను ఇష్టపడతాను". ఆయన వద్ద ఉన్న వారు ప్రశ్నించారు "అల్ ఫా'ల్" అంటే ఏమిటి?" అని. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఒక మంచి మాట" అన్నారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఇస్లాంకు పూర్వ అజ్ఞాన యుగంలో ప్రజలు, అల్లాహ్ ఆదేశం తో నిమిత్తం లేకుండా అంటువ్యాధి దానంతట అదే ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని విశ్వసించేవారు; అల్లాహ్ ఆదేశం లేకుండా ఇతరులకు వ్యాపిస్తుందని భావించడం తగదు అని అది అసత్యము అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు. మరియు 'అత్'తియరహ్' (దుశ్శకునం), అంటే ఏదైనా ధ్వని వినడం, లేదా ఏదైనా ఎదురుకావడం లేదా దేనినైనా చూడడం వలన అయిష్టమైనది ఏదైనా జరుగవచ్చునని విశ్వసించడం – ఉదాహరణకు ఏవైనా పక్షులు, లేదా జంతువులు, లేదా ఏదైనా అంగవైకల్యం కలిగిన వారు ఎదురుకావడం మొ.; అలాగే ప్రత్యేకమైన అంకెలను దుశ్శకునంగా విశ్వసించడం, ప్రత్యేక దినములను దుశ్శకునపు దినాలుగా విశ్వసించడం లేదా ఇటువంటి ఇంకా ఏదైనా. ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకంగా 'తియరహ్' ను (పక్షిని) ప్రస్తావించినారు. ఎందుకంటే ఇది ఇస్లాం పూర్వ అజ్ఞాన యుగంలో ప్రజల మధ్య బాగా ప్రసిద్ధి చెందిన ఒక ఆచారంగా ఉండింది. దానికి మూలం ఏమిటంటే ఆ కలం లో ప్రజలు ఏదైనా పని తలపెట్టాలని సంకల్పించినపుడు, అంటే ఉదాహరణకు ఏదైనా దూరప్రయాణానికి సంకల్పించినా లేదా ఏదైనా వ్యాపారం ప్రారంభించడానికి సంకల్పించినా లేక ఇంకేదైనా పనికి సంకల్పించినా

ముందుగా ఒక పక్షిని గాలిలోనికి ఎగురవేసేవారు. ఆ పక్షి కుడివైపునకు మళ్ళితే అది మంచి శకునంగా సంకల్పించిన పనిని మొదలుపెట్టేవారు, ఎడమ వైపునకు మళ్ళితే చెడు శకునంగా భావించి తలపెట్టిన పనిని మొదలుపెట్టకుండా వాయిదా వేసుకునేవారు లేదా దానిని విడిచి పెట్టేసే వారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తాను 'అల్ ఫా'ల్' (మంచి శకునాన్ని) ఇష్టపడతానని చెప్పారు, ఇది ఒక వ్యక్తికి ఒక మంచి మాట, ఒక మంచి వార్త విన్నపుడు అతనికి కలిగే ఆనందము, సంతోషము, హర్షము మొదలైనవి. అది ఒక దాసునికి తన ప్రభువుపై మంచి అపేక్ష కలిగి ఉండేలా చేస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. కేవలం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పైనే ఆధారపడాలని మరియు అల్లాహ్ తప్ప మరెవరూ మంచిని తీసుకురాలేరని మరియు అల్లాహ్ తప్ప ఎవరూ హానిని నివారించలేరని విశ్వసించాలని తెలియుచున్నది.
2. ఇస్లాం లో 'తియరహ్' నిషేధించబడింది. తియరహ్ అంటే చెడు సంకేతాలను విశ్వసించడం మరియు దాని ఆధారంగా పనులు చేయకుండా ఉండిపోవడం.
3. 'అల్ ఫా'ల్' (మంచి శకునం) నిషేధించబడిన 'తియరహ్' లో భాగం కాదు. అది సర్వోన్నతుడైన అల్లాహ్' పై మంచి అపేక్ష కలిగి

ఉండేలా చేస్తుంది

4. అల్లాహ్ యొక్క పూర్వనిర్దిష్టానికి (ఆయన ఆదేశానికి, అల్ ఖద్ర్ కు) అనుగుణంగానే ప్రతిదీ జరుగుతుంది, ఆయన సర్వశక్తిమంతుడు మరియు ఏ భాగస్వామి లేని ఏకైకుడు.

(3422)

(30) – عَنْ زَيْدِ بْنِ خَالِدٍ الجُهَنِيِّ رضي الله عنه أَنَّهُ قَالَ: صَلَّى لَنَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ صَلَاةَ الصُّبْحِ بِالْحُدَيْبِيَةِ عَلَى إِثْرِ سَمَاءٍ كَانَتْ مِنَ اللَّيْلَةِ، فَلَمَّا انْصَرَفَ أَقْبَلَ عَلَى النَّاسِ، فَقَالَ: «هَلْ تَدْرُونَ مَاذَا قَالَ رَبُّكُمْ؟» قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ، قَالَ: «أَصْبَحَ مِنْ عِبَادِي مُؤْمِنٌ بِي وَكَافِرٌ، فَأَمَّا مَنْ قَالَ: مُطِرْنَا بِفَضْلِ اللهِ وَرَحْمَتِهِ، فَذَلِكَ مُؤْمِنٌ بِي وَكَافِرٌ بِالْكَوْكَبِ، وَأَمَّا مَنْ قَالَ: بِنَوْءِ كَذَا وَكَذَا، فَذَلِكَ كَافِرٌ بِي وَمُؤْمِنٌ بِالْكَوْكَبِ». [صحيح] - [متفق عليه]

(30) – జైద్ ఇబ్నె ఖాలిద్ అల్ జుహనీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒకసారి హుదైబియాలో (ఉన్నప్పుడు) రాత్రి వర్షం పడిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఫజ్ర్ నమాజు చదివించినారు. నమాజు ముగిసిన తరువాత ఆయన ప్రజల వైపునకు తిరిగి ఇలా అన్నారు "మీ ప్రభువు ఏమని అన్నాడో తెలుసా?" దానికి వారు "అల్లాహ్'కు మరియు ఆయన సందేశహరునికే తెలుసును" అని జవాబిచ్చారు. దానికి ఆయన "అల్లాహ్ ఇలా అన్నాడు "నా దాసులలో కొంతమంది నన్ను విశ్వసిస్తూ (విశ్వాసులుగా) ఈనాటి ఉదయంలోనికి

ప్రవేశించినారు, మరియు మరికొందరు అవిశ్వాసులుగా ప్రవేశించినారు. ఎవరైతే 'అల్లాహ్ అనుగ్రహం మరియు కరుణ వలన మనపై వర్షం కురిసింది' అని అన్నారో, వారు నన్ను విశ్వసించినారు మరియు నక్షత్రాలను విశ్వసించలేదు. మరియు ఎవరైతే 'ఫలాన ఫలాన నక్షత్రాలు ఉదయించడం వలన మనపై వర్షం కురిసింది' అన్నారో, వారు నన్ను విశ్వసించలేదు, మరియు నక్షత్రాలను విశ్వసించినారు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నగరానికి సమీపంలో నున్న హుదైబియా అనే ప్రాంతంలో ఫజ్ర్ నమాజు ఆచరించినారు. అక్కడ క్రితం రాత్రి వర్షం కురిసింది. ఆయన ఫజ్ర్ సలాహ్ ముగించిన తరువాత ప్రజల వైపునకు తిరిగి కూర్చుని వారిని ఇలా ప్రశ్నించారు "సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడూ అయిన మీ ప్రభువు ఏమని అన్నాడో మీకు తెలుసా?" దానికి వారు "అల్లాహ్'కు మరియు ఆయన సందేశహరునికే బాగా తెలుసు" అన్నారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "వర్షం కురిసినపుడు ప్రజలు రెండు వర్గాలలో విడిపోయినారు అని అల్లాహ్ స్పష్టపరిచినాడు. ఒక వర్గం అల్లాహ్ నందు విశ్వసించి, విశ్వాసులుగా ఉంటే, మరొక వర్గం అల్లాహ్ ను విశ్వసించక అవిశ్వాసులు అయినారు". "ఎవరైతే 'అల్లాహ్ అనుగ్రహం

మరియు కరుణ వలన మనపై వర్షం కురిసింది' అని వర్షం కురియడాన్ని అల్లాహ్'కు ఆపాదించినాడో, అతడు సృష్టికర్త మరియు సృష్టి యొక్క అన్ని విషయాల విధాత అయిన అల్లాహ్ నందు విశ్వసించినాడు. అతడు నక్షత్రాలను నమ్మలేదు, వాటిని విశ్వసించలేదు". "మరియు ఎవరైతే "ఫలాన, ఫలాన నక్షత్రాల కారణంగా వర్షం కురిసింది" అన్నాడో, అతడు అల్లాహ్ ను విశ్వసించకుండా నక్షత్రాలను, గ్రహాలను విశ్వసించినాడు. వర్షం కురియడాన్ని నక్షత్రాలకు ఆపాదించడం అనేది చిన్న స్థాయి అవిశ్వాసము. అల్లాహ్ కారణాన్ని షరియత్ గానూ లేక పూర్వనిర్దిష్టంగానూ (విధివ్రాతగానూ) చేయలేదు". "మరియు ఎవరైతే వర్షం కురియడాన్ని, అలాగే భూమిపై జరిగే సంఘటనలకు, విషయాలకు సంబంధించి (సృష్టికర్త ప్రమేయం ఏమీ లేదని) అవి గ్రహాల చలనం కారణంగానో, అవి ఉదయించడం వల్లనో లేక రాలిపోవడం వల్లనో జరుగుతాయని విశ్వసిస్తాడో, వాటిని నక్షత్రాలకు లేక గ్రహాలకు ఆపాదిస్తాడో అతడు వాస్తవానికి ఘోరమైన పాపము చేసినవాడు. అతడు అవిశ్వాసి, అతడు ఘోరమైన అవిశ్వాసమునకు పాల్పడినవాడు".

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వర్షం కురిసిన తరువాత వాంఛనీయమైన విషయం ఏమిటంటే – 'అల్లాహ్ అనుగ్రహం వలన, కరుణ వలననే మనపై వర్షం కురిసింది' అనడం.

2. ఎవరైతే వర్షం కురవడం ఇంకా అటువంటి ఇతర అనుగ్రహాలు కలగడాన్ని, అవి సృష్టించబడడాన్ని మరియు ఉనికిలోనికి రావడాన్ని పూర్తిగా గ్రహాలకు ఆపాదిస్తాడో అతడు 'కాఫిర్' (అవిశ్వాసి). అతడు ఘోరమైన అవిశ్వాసానికి పాల్పడినవాడు అవుతాడు. మరియు గ్రహాలను ఒక కారణంగా చూస్తాడో అతడు తక్కువ స్థాయి అవిశ్వాసానికి పాల్పడినవాడు అవుతాడు, ఎందుకంటే అలా భావించడం షరియత్'కు అనుగుణమైనదీ కాదు లేక అది జ్ఞానవంతమైన విషయమూ కాదు.
3. (వర్షం కురియుట మొదలైన ఇతర) అనుగ్రహాలు అనేవి అవిశ్వాసానికి దారి తీస్తాయి - ఒకవేళ వాటిని అల్లాహ్ అనుగ్రహాలుగా విశ్వసించక పోయినట్లయితే;
4. అలాగే విశ్వాసానికి, కృతజ్ఞతకు, విధేయతకు దారితీస్తాయి - ఒకవేళ వాటిని అల్లాహ్ అనుగ్రహాలుగా విశ్వసించినట్లయితే.
5. "ఫలానా తుఫాను కారణంగా వర్షం కురిసింది" లాంటి మాటలు అనడం కూడా నిషేధం; అవి నిజానికి ఆ సమయాన్ని సూచించే పదాలే అయినప్పటికీ. ఇది "షిర్క్" యొక్క మార్గాలను (అల్లాహ్ అన్ని విషయాల విధాత కావడంలో వేరే కారణాలను కూడా ఆయనకు సమానంగా నిలబెట్టడాన్ని) మొదట్లోనే నిరోధిస్తుంది, మూసివేస్తుంది.

6. హృదయం అన్ని వేళలా సర్వోన్నతుడైన అల్లాహ్'తో అనుసంధానం అయి ఉండేలా చూసుకోవడం ప్రతి విశ్వాసి యొక్క విధి. అది అతనిపై అనుగ్రహాలు కురిపిస్తుంది, మరియు ఆపదలను, విపత్తులను దూరం చేస్తుంది.

(65010)

(31) – عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ الْجُهَنِيِّ رضي الله عنه: أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَقْبَلَ إِلَيْهِ رَهْطٌ، فَبَايَعَ تِسْعَةً وَأَمْسَكَ عَنْ وَاحِدٍ، فَقَالُوا: يَا رَسُولَ اللهِ، بَايَعْتَ تِسْعَةً وَتَرَكْتَ هَذَا؟ قَالَ: «إِنَّ عَلَيْهِ تَمِيمَةً»، فَأَدْخَلَ يَدَهُ فَقَطَعَهَا، فَبَايَعَهُ، وَقَالَ: «مَنْ عَلَّقَ تَمِيمَةً فَقَدْ أَشْرَكَ». [حسن] - [رواه أحمد]

(31) – ఉఖబహ్ ఇబ్నె ఆమిర్ అల్ జుహనీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "కొంతమంది ప్రజల సమూహం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చింది. వారిలో ఒక్కరితో తప్ప, తొమ్మిది మందితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతిపై 'విధేయతా ప్రమాణం' (బైఅత్) చేయించుకున్నారు. అపుడు వారు ఇలా అన్నారు: "ఓరసూలుల్లాహ్! తొమ్మిది మందితో ప్రమాణం చేయించుకున్నారు, అతడిని వదలివేసారు?" అని. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అతనిఒంటిపై తాయత్తు ఉన్నది" అన్నారు. అతడు తన చేతిని చొక్కా లోనికి పోనిచ్చి, దానిని త్రెంచివేసాడు. తరువాత అతనితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతా ప్రమాణం (బైఅత్)

చేయించుకున్నారు. తరువాత ఇలా అన్నారు: "ఎవరైతే తాయత్తును వేలాడదీసుకుంటారో, నిశ్చయంగా అతడు 'షిర్క్'నకు (బహుదైవారాధనకు) పాల్పడినట్లే." [ప్రామాణికమైనది] - [దాన్ని ఆహ్మద్ ఉల్లేఖించారు]

వివరణ:

కొద్ది మంది ప్రజల సమూహం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చింది, వారు మొత్తం పది మంది ఉన్నారు. ఆయన వారిలో తొమ్మిది మంది నుండి ఇస్లాం పట్ల విధేయత చూపాలని, ఆయనను అనుసరించాలని విధేయతా ప్రమాణం తీసుకున్నారు. కాని పదవ వ్యక్తి నుండి ప్రమాణం తీసుకోలేదు. దీని వెనుక ఉన్న కారణం గురించి అడిగినప్పుడు, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: అతడు దిష్టి తగలకుండా ఉండడానికో, లేదా ఏదైనా చెడు లేదా కీడును దూరం చేయడానికో, పూసలు లేక అటువంటి దానితో చేయబడిన తాయత్తును వేలాడదీసుకునో లేక కట్టుకునో ఉన్నాడు. కాబట్టి, ఆ వ్యక్తి తాయెత్తు ఉన్న ప్రదేశంలోనికి తన చేతిని పోనిచ్చి, దానిని కత్తిరించి, దానిని వదిలించుకున్నాడు, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని విధేయతా ప్రతిజ్ఞను అంగీకరించి, తాయెత్తులకు వ్యతిరేకంగా హెచ్చరిస్తూ దానికి సంబంధించిన ఆదేశాన్ని స్పష్టం చేస్తూ ఇలా అన్నారు: "ఎవరైతే తాయత్తును వేలాడదీసుకుంటాడో, నిశ్చయంగా

అతడు 'షిర్క్'నకు (బహుదైవారాధనకు) పాల్పడినట్లే."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఎవరైతే అల్లాహ్ పై కాకుండా ఇతరులపై ఆధారపడతాడో, అల్లాహ్ అతనికి అతను ఉద్దేశించిన దానికి విరుద్ధంగా ఇస్తాడు.
2. చెడును లేదా కీడును దూరం చేయడానికి 'తాయత్తు' ఒక సాధనం అని విశ్వసించినట్లయితే అది 'షిర్క్ అస్సఘీర్' (చిన్నపాటి బహుదైవారాధన) అవుతుంది; అలాకాక తాయత్తు స్వయంగా చెడును లేదా కీడును దూరం చేస్తుంది అని విశ్వసించినట్లైయి అది 'షిర్క్ అక్బర్' (పెద్ద బహుదైవారాధన) అవుతుంది.

(6762)

(32) – عن عبد الله بن مسعود رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ صلى الله عليه وسلم يقول: «إِنَّ الرُّقَى والتَّمائِمَ والتِّوَلَةَ شِرْكٌ». [صحيح] – [رواه أبو داود وابن ماجه وأحمد]

(32) – అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "నిశ్చయంగా చేతబడి (మంత్రతంత్రాలు), తాయెత్తులు, వశీకరణ మొదలైనవన్నీ బహుదైవారాధనలే". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని విషయాలను గురించి తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఈ పనులకు పాల్పడితే వారు 'షిర్క్'నకు పాల్పడినట్లే. అవి:

మొదటిది: అల్-రుఖయ్య: ఇస్లాంకు పూర్వం అజ్ఞానకాలంలో జబ్బున పడిన వారిని నయం చేయుటకు బహుదైవారాధనకు చెందిన పదాలతో (మంత్రాల లాగా) కొన్ని మాటలు పలుకబడేవి (ఇస్లాం లో ఈ విధంగా బహుదైవారధనకు చెందిన పదాలతో నయం చేయటానికి ప్రయత్నం చేసినట్లయితే అది బహుదైవారాధనగా ("షిర్క్" గా) పరిగణించబడుతుంది).

రెండవది: అల్ తమాఇమ్ (తాయెత్తులు). అవి పూసలతో చేసినవి కావచ్చు లేక ఇంక దేనితో నైనా చేసినవి కావచ్చు: కీడును దూరం చేయడానికి తాయెత్తులను చిన్న పిల్లలకు, జంతువులకు, వాహనాలకు మొదలైన వాటికి కడుతూ ఉంటారు.

మూడవది: అల్-తివాలహ్ (వశీకరణం): ఈ ప్రక్రియను ఒకరి భార్యను మరొకరు వశపరుచు కోవడానికి వాడుతారు.

ఇవి బహుదైవారాధనగా (షిర్క్ గా) పరిగణించబడతాయి. ఎందుకంటే, షరియత్ లో లేని, షరియత్ ఆదేశించని ఒక విషయాన్ని మూలకంగా/సాధనంగా తీసుకుని దానిపై ఆచరించడం జరుగుతున్న

ది. దానికి షరియత్ లో ఆధారాలు ఉండవు, అలాగే అది జ్ఞానేంద్రియాల ద్వారా అనుభవం లోనికి వచ్చిన విషయం కూడా అయిఉండదు. షరియత్ ఆమోదించిన విధానాలలో ఖుర్'ఆన్ పఠనం, అనుభవం ద్వారా నిరూపణ అయి ఉన్న మందులను ఉపయోగించడం ఉన్నాయి. ఇవి ఆమోద యోగ్యమైనవి, విశ్వాసయోగ్యమైనవి. ప్రయోజనం కలగడం, కలుగకపోవడం, లేదా కీడు కలగడం అనేవి అల్లాహ్ చేతిలోని విషయం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఏకదైవారాధన (అల్లాహ్ యొక్క ఏకత్వము) యొక్క ఘనత, ప్రాధాన్యత మరియు తౌహీద్ నందు విశ్వాసము నుండి మరలకుండా ఉండుట యొక్క ప్రాధాన్యత ఉన్నాయి.
2. అలాగే, బహుదైవారాధనకు ('షిర్క్'నకు) సంబంధించిన మంత్ర-తంత్రాలను ఉపయోగించుట, తావీజులు, మరియు వశీకరణలు మొదలైనవి నిషేధించబడినాయి.
3. ఈ మూడు విషయాలలో విశ్వాసముంచడం తక్కువ స్థాయి షిర్క్ అనబడుతుంది: ఎందుకంటే, వీటికి పాల్పడే వాడు షరియత్ లో లేని విషయాన్ని ఒక సాధనంగా చేసుకున్నాడు, దాని ద్వారా ఆశించిన ఫలితాన్ని సాధించాలని. ఒకవేళ అతడు అల్లాహ్ పై గాక ఆ సాధనంలోనే విశ్వాసముంచి నట్లయితే, ఆ సాధనమే

అతనికి ప్రయోజనాన్ని లేక కీడును, చెడును కలుగజేస్తుందని విశ్వసించినట్లయితే, అది 'పెద్ద స్థాయి షిర్క్' అవుతుంది.

4. ఇందులో - నిషేధించబడిన బహుదైవారాధన విధానాలను సాధనాలుగా చేసుకోవడానికి సంబంధించి తీవ్రమైన హెచ్చరిక ఉన్నది.
5. షరియత్ ఆమోదించిన విధానం తప్ప మంత్ర తంత్రాలను ఉచ్చరించడం బహుదైవారాధన రూపాలలో ఒకటి, మరియు అది నిషేధించబడినది.
6. విశ్వాసి హృదయం యొక్క సంబంధం ఎల్లప్పుడు కేవలం ఏకైకుడైన అల్లాహ్ తో మాత్రమే ఉండాలి. తనకు ఎవరూ మరియు ఏదీ సాటి లేని ఆ అల్లాహ్ నుండి మాత్రమే ప్రయోజనం కలగడమైనా, కలుగక పోవడమైనా లేదా ఏదైనా నష్టము, కీడు, హాని, కలుగడమైనా జరుగుతాయని విశ్వసించాలి. అల్లాహ్ తప్ప ఎవరూ ప్రయోజనం చేకూర్చలేరు, అల్లాహ్ తప్ప ఎవరూ కీడు నుండి రక్షించలేరు.
7. ఆమోదించబడిన 'అల్ రుఖయ్య' విధానం మూడు షరతులకు లోబడి ఉంటుంది. 1- రుఖయ్య చేయు వ్యక్తి, అది కేవలం ఒక మాధ్యమం మాత్రమే అని, అల్లాహ్ యొక్క అనుమతి లేనిదే అది స్వయంగా ఏమీ ప్రయోజనం కలిగించలేదనే సంపూర్ణ విశ్వాసం

కలిగి ఉండాలి. 2-అల్'రుఖయ్య అనేది ఖుర్'ఆన్ ఆధారితంగా ఉండాలి, అల్లాహ్ యొక్క పేర్లు, మరియు గుణగణాలతో కూడి ఉండాలి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి దువాలు మరియు షరియత్'కు అనుగుణంగా ఉండే దువాలతో కూడినదై ఉండాలి. 3- అది వినే వారికి అర్థమయ్యే భాషలో ఉండాలి, అందులో క్షుద్రవిద్య, చేతబడి మొదలైనవి లేనిదై ఉండాలి.

(5273)

(33) – عن بعض أزواج النَّبيِّ صلى الله عليه وسلم عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «مَنْ أَتَى عَرَّافًا فَسَأَلَهُ عَنْ شَيْءٍ لَمْ تُقْبَلْ لَهُ صَلَاةٌ أَرْبَعِينَ لَيْلَةً». [صحيح] - [رواه مسلم]

(33) – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భార్యలలో కొందరు, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి ఇలా ఉల్లేఖిస్తున్నారు: (సహీహ్ ముస్లింలోని ఇదే హదీసులో హఫ్సహ్ బింత్ ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖించినట్లుగా పేర్కొనబడింది): "ఏదైనా విషయం గురించి ప్రశ్నించడానికి ఎవరైతే జ్యోతిష్కుని వద్దకు వెళతారో మరియు అతడు చెప్పిన దానిని విశ్వసిస్తారో – నలబై దినముల పాటు అతని నమాజులు స్వీకరించబడవు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – భవిష్యత్తు గురించి చెప్పే వాని దగ్గరకు వెళ్ళరాదని హెచ్చరిస్తున్నారు. 'జ్యోస్యుడు', 'కాలజ్ఞాని', 'దైవజ్ఞుడు', 'జ్యోతిష్కుడు' మొదలైన పేర్లన్నీ అటువంటి వారిని సూచించడానికే వాడబడతాయి. ఈ రోజులలో వీళ్ళు 'బాబాలు' గా కూడా చెలామణి అవుతున్నారు. వీళ్ళు తాము ముందుగానే ఏర్పాటు చేసుకున్న కొన్ని విధానాల ద్వారా తమకు అగోచర విషయాల (భవిష్యత్తు) జ్ఞానము ఉన్నదని చెప్పుకుంటూ, తమకు తోచిన, ఊహించిన విషయాలను చెబుతూ ఉంటారు. అగోచర విషయాల జ్ఞానాన్ని గురించి అటువంటి వాడిని ప్రశించడం – ఎంత ఘోరమైన పాపము అంటే, అతడు నలబై దినముల పాటు ఆచరించిన నమాజుల పుణ్యఫలము నుండి అల్లాహ్ అతడిని దూరం చేస్తాడు. అది అతడి శిక్ష.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సోది చెప్పుట, జ్యోస్యము చెప్పుట, జ్యోతిష్కము మొదలైనవి హరాం (నిషేధము), అలాగే అటువంటి వారిని అగోచర విషయాలను గురించి (ఉదా: భవిష్యత్తును గురించి) ప్రశ్నించుట కూడా నిషేధమే.
2. ఒక వ్యక్తి అవిధేయతకు పాల్పడుట అనేది, అతడు విధేయునిగా

ఆచరించిన ఆచరణల ప్రతిఫలము నుంచి అతడిని దూరం చేస్తుంది.

3. జాతకాలు చూడడం, రాశిఫలాలు చూడడం, హస్తసాముద్రికం, కప్పులో పోసిన కాఫీ పొగలను చూస్తూ భవిష్యత్తు చెప్పడం, అటువంటి వారి దగ్గరకు వెళ్ళడం – అది కేవలం సరదాకే అయినా లేదా ఏమి చెపుతారో చూద్దాం అనే ఆసక్తితో అయినా – ఈ హదీథు పరిధి లోనికే వస్తాయి. ఎందుకంటే ఇవన్నీ అగోచర జ్ఞానాన్ని కలిగి ఉండుటను గురించి దావా చేయడం, భవిష్యత్తు గురించి చెప్పడంచెప్పడం మొదలైన వాటిలోని భాగాలే.
4. జ్యోతిష్కుని దగ్గరకు వెళ్ళినందుకే అల్లాహ్ తరఫున ఇంత ఘోరమైన శిక్ష ఉంటే, మరి అటువంటి జ్యోతిష్కులు, బాబాలు, మొదలైన వారి శిక్షను గురించి ఊహించను కూడా ఊహించలేము.
5. అయితే ఆ నలభై దినాల నమాజులు సరియైనవి గానే భావించ బడతాయి, అయితే ఆ నమాజులకు పుణ్యఫలం ఏమీ లభించదు.

(5986)

(34) – عن ابْنِ عُمَرَ رضي الله عنهما أنه سَمِعَ رَجُلًا يَقُولُ: لَا وَالْكَعْبَةِ، فَقَالَ ابْنُ عُمَرَ: لَا يُحْلَفُ بِغَيْرِ اللَّهِ، فَإِنِّي سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «مَنْ حَلَفَ بِغَيْرِ اللهِ فَقَدْ كَفَرَ أَوْ أَشْرَكَ». [صحيح] - [رواه أبو داود والترمذي وأحمد]

(34) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఒక వ్యక్తి ఇలా అనగా విన్నారు: "కాదు; ఈ కాబా సాక్షిగా" అని. అపుడు ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా అతనితో ఇలా అన్నారు: "అల్లాహ్ పేరున గాక మరింకెవరి పేరునా ప్రమాణం చేయకు. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అంటూ ఉండగా నేను విన్నాను: "ఎవరైతే అల్లాహ్ పేరున గాక మరింకెవరి పేరుతో ప్రమాణం చేస్తారో, నిశ్చయంగా వారు అవిశ్వానికి పాల్పడినట్లే లేదా అల్లాహ్ కు సాటి కల్పించినట్లే". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు – ఎవరైతే అల్లాహ్ పై కాకుండాఇతరులపై లేదా వారి పేర్లపై లేదా వారి గుణగణాలపై ప్రమాణం చేస్తారో, నిశ్చయంగా వారు అల్లాహ్ పట్ల అవిశ్వాసానికి పాల్పడినట్లే లేక ఆయనకు సాటి కల్పించినట్లే. ఎందుకంటే ప్రమాణం చేయడం అనేది, మనం ఎవరిపై ప్రమాణం చేస్తున్నామో, నిశ్చయంగా అందులో వారి ఘనతను, వారి ఔన్నత్యాన్ని అనివార్యం చేస్తుంది. నిజానికి ఘనత, ఔన్నత్యమూ ఏకైకుడైన అల్లాహ్ కొరకు మాత్రమే. కనుక పరమ పవిత్రుడైన అల్లాహ్ పై, ఆయన శుభనామములపై లేక ఆయన గుణగణాలపై తప్ప (మరింక ఎవరిపైనా, దేనిపైనా) ప్రమాణము చేయరాదు. (ఇతరుల పేరున)

ప్రమాణం చేయడం అనేది "తక్కువ స్థాయి షిర్క్" (అష్షిర్క్ అల్ అస్గర్) అనబడుతుంది. అయితే, (కొంతమంది ఉలమాల అభిప్రాయం ప్రకారం) ప్రమాణం చేయునపుడు, ఎవరి పేరున అయితే ప్రమాణం చేస్తున్నారో అతడిని, సర్వోన్నతుడైన అల్లాహ్ ను ఏవిధంగానైతే అత్యంత ఉత్తమమైన పేర్లతో, ప్రశంసనీయ పదాలతో పొగుడుతామో, అతడిని కూడా అల్లాహ్ ను స్తుంతించిన స్థాయిలో లేదా అంతకంటే ఎక్కువగా స్తుతించినట్లయితే అది "పెద్ద షిర్క్" (అష్షిర్క్ అల్ అక్బర్) అనబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రమాణం చేయడం ద్వారా వ్యక్తమయ్యే ఘనత, ఔన్నత్యము – అది కేవలం పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ యొక్క హక్కు. కనుక అల్లాహ్ పై, ఆయన శుభనామములపై లేక ఆయన గుణగణాలపై తప్ప మరింకెవరిపైనా ప్రమాణం చేయరాదు.
2. మంచి చేయమని ఆదేశించుటలో, చెడును నిరోధించుటలో సహాబాలు ఎక్కువ శ్రద్ధ వహించేవారు. ప్రత్యేకించి ఆ చెడు అల్లాహ్ కు సాటి కల్పించే విషయానికి (షిర్క్ కు) మరియు అల్లాహ్ పట్ల అవిశ్వాసానికి (కుఫ్ర్ కు) సంబంధించినది అయితే దానిని నిరోధించుటలో ఇంకా ఎక్కువ శ్రద్ధ వహించేవారు.

(3359)

(35) – عَنْ بُرَيْدَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَنْ حَلَفَ بِالْأَمَانَةِ فَلَيْسَ مِنَّا». [صحيح] - [رواه أبو داود وأحمد]

(35) – బురైదహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే "అమానహ్" (నమ్మకం, విశ్వాసం మొదలైన విషయాల) పై ప్రమాణం చేస్తారో, అతడు మాలోని వాడు కాడు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో నమ్మకము లేదా విశ్వాసము పై (అమానహ్ పై) ప్రమాణం చేయరాదు అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించినారు, అలా చేయడాన్ని నిషేధించినారు; మరియు అలా చేసేవాడు మాలో ఒకడు కాడని కూడా హెచ్చరించారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ పై కాకుండా ఇతరులపై ప్రమాణం చేయడం నిషేధం, దీనిలో: నమ్మకం లేదా విశ్వాసముపై ప్రమాణం చేయడం కూడా ఒకటి, అది "అష్'షిర్క్ అల్ అస్గర్" (తక్కువస్థాయి బహుదైవారాధన) అవుతుంది.
2. "అల్-అమానహ్" అంటే అందులో విధేయత, ఆరాధన, ఎవరైనా మన వద్ద నమ్మకంగా ఉంచిన వారి సంపద, ధనము, భద్రత

మొదలైనవి అన్నీ ఉన్నాయి.

3. ప్రమాణం చేయుట అనేది కేవలం అల్లాహ్ పేరుతో లేదా ఆయన పేర్లు లేదా గుణగణాలతో ప్రమాణం చేయాలి. అలాగాక ఇంకెవరి పేరుతోనైనా ప్రమాణం చేస్తే ఆ ప్రమాణం చెల్లదు.
4. ఇక్కడ అవాంఛనీయత అనేది అల్లాహ్ మరియు ఆయన గుణ విశేషణాలతో మాత్రమే ప్రమాణం చేయాలనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంపై ఆధారపడి ఉండవచ్చు, అయితే "అమానత్" అనేది అల్లాహ్ యొక్క పేర్లలో ఒకటి గానీ, లేక ఆయన గుణవిషేషణాలలో ఒకటిగానీ కాదు. అది ఆయన ఆజ్ఞలలో ఒకటి మరియు ఆయన తప్పనిసరి చేసిన వాటిలో ఒకటి.

(8964)

(36) – عَنْ أَبِي مُوسَى الأَشْعَرِيِّ رضي الله عنه قَالَ: أَتَيْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي رَهْطٍ مِنَ الأَشْعَرِيِّينَ أَسْتَحْمِلُهُ، فَقَالَ: «وَاللَّهِ لَا أَحْمِلُكُمْ، مَا عِنْدِي مَا أَحْمِلُكُمْ» ثُمَّ لَبِثْنَا مَا شَاءَ اللَّهُ فَأُتِيَ بِإِبِلٍ، فَأَمَرَ لَنَا بِثَلَاثَةِ ذَوْدٍ، فَلَمَّا انْطَلَقْنَا قَالَ بَعْضُنَا لِبَعْضٍ: لَا يُبَارِكُ اللَّهُ لَنَا، أَتَيْنَا رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ نَسْتَحْمِلُهُ فَحَلَفَ أَنْ لَا يَحْمِلَنَا فَحَمَلَنَا، فَقَالَ أَبُو مُوسَى: فَأَتَيْنَا النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَذَكَرْنَا ذَلِكَ لَهُ، فَقَالَ: «مَا أَنَا حَمَلْتُكُمْ، بَلِ اللَّهُ حَمَلَكُمْ، إِنِّي وَاللَّهِ -إِنْ شَاءَ اللَّهُ- لَا أَحْلِفُ عَلَى يَمِينٍ، فَأَرَى غَيْرَهَا خَيْرًا مِنْهَا، إِلَّا كَفَّرْتُ عَنْ يَمِينِي، وَأَتَيْتُ الَّذِي هُوَ خَيْرٌ». [صحيح] - [متفق عليه]

(36) – అబూ మూసా అల్ అష్'అరీ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : నేను, కొంతమంది అష్'అరీ తెగ వారితో కలిసి, "మాకు సవారీ వాహనాలు (ఉదా: ఒంటెలు, గుర్రాలు మొ.) కావాలి" అని కోరుతూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళినాము. ఆయన "అల్లాహ్ సాక్షిగా! మీరు సవారీ అయి వెళ్ళడానికి నేను ఏమీ ఇవ్వను, మిమ్ములను సవారీ చేయడానికి నావద్ద ఏమీ లేదు" అన్నారు. అల్లాహ్ కోరినంత కాలము మేము ఎదురు చూసాము. అపుడు వారి వద్దకు మూడు ఒంటెలు తీసుకురాబడినాయి. ఆ మూడు ఒంటెలను తీసుకు వెళ్ళమని ఆయన మమ్మల్ని ఆదేశించినారు. మేము వాటిని తీసుకుని వెళ్ళినాము. అపుడు మాలో కొందరు "అల్లాహ్ మనలను అనుగ్రహించడు, మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, మనకు సవారీ సమకూర్చమని కోరినాము. కానీ ఆయన అల్లాహ్ పై ప్రమాణం చేసి మరీ మనకు సవారీ ఇవ్వను అని అన్నారు; కానీ తరువాత ఇచ్చినారు" అన్నారు. అబూ మూసా (రదియల్లాహు అన్హు) ఇంకా ఇలా అన్నారు: "మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తిరిగి వచ్చి (మా మధ్య) జరిగిన విషయాన్ని వారికి తెలియజేసినాము. దానికి ఆయన ఇలా అన్నారు: "మీకు సవారీలను నేను సమకూర్చలేదు; కానీ అల్లాహ్ సమకూర్చినాడు. అల్లాహ్ సాక్షిగా – అల్లాహ్ దయతలిచినట్లయితే (ఇన్ షా అల్లాహ్) – ఎప్పుడు ప్రమాణం

చేసినా, ప్రమాణం చేసిన దాని కంటే మరో విషయం శుభప్రదంగా కనిపిస్తే, నేను ప్రమాణం చేసిన దాని కొరకు పరిహారం చెల్లించి, ఆ శుభప్రదమైన విషయాన్నే ఎన్నుకుంటాను." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో అబూ మూసా అల్ అష్'అరీ రదియల్లాహు అన్హు తాను తన తెగకు చెందిన మరి కొంతమందితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినానని ఉల్లేఖిస్తున్నారు. వారి ఉద్దేశ్యం జిహాద్'లో పాల్గొనడానికి స్వారీ వాహనాలుగా తమకు ఒంటెలను సమకూర్చమని వారిని కోరడం. అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వారీ వాహనాలను సమకూర్చను అని అల్లాహ్ పై ప్రమాణం చేసి చెప్పి, వారికి ఇవ్వడానికి తన వద్ద ఏమీ లేదు అని అన్నారు. అపుడు వారు కొద్దికాలం వేచి ఉన్నారు, అప్పుడు మూడు ఒంటెలు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చాయి; ఆయన వాటిని వారి వద్దకు పంపారు. వారిలో కొందరు ఒకరితో ఒకరు ఇలా అన్నారు: "ఈ ఒంటెల ద్వారా అల్లాహ్ మనలను అనుగ్రహించడు, ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మమ్మల్ని అల్లాహ్ పై ప్రమాణం చేసి మనకు వాహనాలను సమకూర్చను అని అన్నారు". దానితో వారందరూ ఆయన వద్దకు వచ్చి తమ మధ్య జరిగిన సంభాషణను ఆయన వద్ద ప్రస్తావించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీకు

వాహనాలను సమకూర్చినది సర్వోన్నతుడైన అల్లాహ్ మాత్రమే. ఎందుకంటే సహాయాన్ని మరియు ఉపాధిని కల్పించే (మరియు కల్పించే వాడు) ఆయనే, నా చేతుల ద్వారా ఇది జరగడానికి నేను ఒక కారణాన్ని మాత్రమే. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను - అల్లాహ్ దయతలిచినట్లయితే (ఇన్ షా అల్లాహ్) – నేను ఏదైనా విషయం కొరకు, చేయడానికి గానీ లేక వదిలివేయడానికి గానీ ప్రమాణం చేస్తే, తరువాత నేను ప్రమాణం చేసిన దాని కంటే వేరొక విషయాన్ని మంచిదిగా, శుభప్రదమైనదిగా నేను చూసినట్లయితే, నేను ఆ శుభప్రదమైన విషయాన్నే ఎంచుకుంటాను, నేను ముందు ప్రమాణం చేసిన విషయాన్ని వదిలివేసి, అందుకు గానూ పరిహారం చెల్లిస్తాను."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఎదుటి వ్యక్తి అడగకపోయినా, విషయపు ప్రాధాన్యతను నొక్కి చెప్పడానికి, ప్రమాణం చేసి మరీ చెప్పవచ్చు అనడానికి ఇందులో ఆధారం ఉన్నది.
2. ప్రమాణం చేసిన తర్వాత "ఇన్ షా అల్లాహ్" ("అల్లాహ్ కోరుకుంటే") అని చెప్పడం ద్వారా మినహాయింపు ఇవ్వడం అనుమతించబడిన విషయమే. ఆ మినహాయింపు, చేసిన ప్రమాణానికి చెందినది అయి ఉండి, దానికి అనుసంధానించబడి

ఉంటే, తన ప్రమాణాన్ని ఉల్లంఘించిన వ్యక్తి ప్రాయశ్చిత్తం చేయవలసిన అవసరం లేదు (పరిహారం చెల్లించవలసిన అవసరం లేదు).

3. అలాగే ఈ హదీసులో, ప్రమాణం చేసిన వ్యక్తి, ఒకవేళ అతడు తాను ప్రమాణం చేసిన దాని కంటే మెరుగైన దానిని చూసినట్లయితే, ఆ మెరుగైన విషయం కొరకు, చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించవచ్చు అనే ప్రోత్సాహం ఉన్నది. అయితే ఆ వ్యకి, ప్రమాణాన్ని ఉల్లంఘించినందుకు పరిహారం చెల్లించాలి.

(2961)

(37) – عَنْ حُذَيْفَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا تَقُولُوا: مَا شَاءَ اللهُ وَشَاءَ فُلَانٌ، وَلَكِنْ قُولُوا: مَا شَاءَ اللهُ ثُمَّ شَاءَ فُلَانٌ». [صحيح بمجموع طرقه] – [رواه أبو داود والنسائي في الكبرى وأحمد]

(37) – హుదైఫహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ ‘అల్లాహ్ కోరిన విధంగా మరియు ఫలాన ఆయన కోరిన విధంగా’ అని అనకండి; దానికి బదులు ‘అల్లాహ్ కోరిన విధంగా తరువాత ఫలాన ఆయన కోరిన విధంగా’ అని అనండి.”

వివరణ:

ఒక ముస్లిం తన సంభాషణలో 'అల్లాహ్ కోరిన విధంగా మరియు ఫలాన ఆయన కోరిన విధంగా' అని అనరాదని నిషేధించినారు. లేక 'అల్లాహ్ మరియు ఫలాన ఆయన కోరిన విధంగా' అనడం (కూడా నిషేధమే). ఎందుకంటే అల్లాహ్ యొక్క చిత్తము మరియు ఆయన సంకల్పము – ఇవి రెండూ శుద్ధమైనవి మరియు పరిపూర్ణత కలిగినవి. వాటిలో ఆయనతో ఎవరూ భాగస్వాములు కాలేరు. ఆ రకమైన వాక్యములో, వ్యాకరణ నియమాల ప్రకారం "వావ్ 'و' " అనే అరబీ అక్షరం 'సముచ్చయము' గా పని చేస్తుంది. దానితో 'అల్లాహ్ తో పాటు మరొకరు కూడా ఆయన సమానులు' అనే అర్థం వస్తుంది. అలా కాక 'అల్లాహ్ కోరిన విధంగా ఆ తరువాత ఫలాన వారు కోరిన విధంగా' అనవచ్చు అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు. ఆ విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'మరియు' అనే పదానికి బదులు 'ఆ తరువాత' అనే పదంతో దాసుని ఇష్టాన్ని అల్లాహ్ యొక్క ఇష్టానికి క్రింద, దానికి అనుయాయిగా చేస్తున్నారు. ఎందుకంటే వాక్యములో "ఆ తరువాత" అనే పదం వాక్యములో ఉన్న పదాలను తేలికగా వ్యాఖ్యానించడానికి దోహదపడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సంభాషణలలో ఈ విధంగా పలకడం, మాట్లాడ్డం నిషేధించబడింది: "అల్లాహ్ కోరిన విధంగా మరియు మీరు కోరిన విధంగా" (జరుగుతుంది) అనడం, లేదా అల్లాహ్ పేరుతో పాటుగా "మరియు" ("و") అనే పదంతో మరొకరి పేరు వచ్చే విధంగా ఉండేటటువంటి వాక్యాలు నిషేధము. అది "మాటలలో" మరియు "సంభాషణలలో" జరిగే బహుదైవారాధనగా (షిర్కుగా) భావించబడుతుంది.
2. "అల్లాహ్ కోరిన విధంగా ఆ తరువాత మీరు కోరిన విధంగా (జరుగుతుంది, లేదా జరగాలి)" అనడం లేదా ఈ వాక్యాన్ని పోలిన విధంగా ఉన్న మాటలను పలకడం – ఎందులోనైతే అన్నింటి కన్నా ప్రప్రథమంగా అల్లాహ్ కు మాత్రమే ప్రాధాన్యత ఉండే లాంటి పదాలు ఉండి, తరువాత మిగతా వారి ప్రస్తావన ఉన్న మాటలు, వాక్యాలు రావడం - అనుమతించబడినదే. ఎందుకంటే అటువంటి వాక్యాలలో షిర్క్ యొక్క ప్రమాదం ఉండదు.
3. ఇందులో అల్లాహ్ యొక్క చిత్తము, మరియు దాసుని యొక్క చిత్తములను గురించిన రుజువు ఉన్నది; మరియు అల్లాహ్ యొక్క చిత్తము సర్వోపరి అని, దాసుని యొక్క చిత్తము దానికి

అనుయాయి అని తెలియుచున్నది.

4. మాటలలోనైనా సరే అల్లాహ్ యొక్క చిత్తములో ఇతరులకు ప్రమేయం కల్పించడం నిషేధించబడినది.
5. మాట్లాడే వ్యక్తి దాసుని యొక చిత్తము, సమగ్రత మరియు సంపూర్ణతల విషయములో అల్లాహ్ యొక్క చిత్తము వంటిదే మరియు దానికి సమానమైనదే అని విశ్వసిస్తున్నట్లయితే, లేక దాసుని యొక్క చిత్తము పూర్తిగా స్వతంత్రమైనది (దానికీ అల్లాహ్ యొక్క చిత్తమునకు ఎటువంటి సంబంధమూ లేదు) అని విశ్వసిస్తున్నట్లయితే అది "షిర్క్ అల్ అక్బర్" (పెద్ద షిర్క్) అనబడుతుంది. అలాకాక తన చిత్తము అల్లాహ్ యొక్క చిత్తము కంటే స్థాయిలో తక్కువ స్థానము కలిగినది అని విశ్వసిస్తున్నట్లయితే – అది 'షిర్క్ అల్ అస్గర్" (చిన్న షిర్క్) అనబడుతుంది.

(3352)

(38) – عَنْ مَحْمُودِ بْنِ لَبِيدٍ رضي الله عنه أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّ أَخْوَفَ مَا أَخَافُ عَلَيْكُمُ الشِّرْكُ الْأَصْغَرُ» قَالُوا: وَمَا الشِّرْكُ الْأَصْغَرُ يَا رَسُولَ اللهِ؟ قَالَ: «الرِّيَاءُ، يَقُولُ اللهُ عَزَّ وَجَلَّ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ إِذَا جُزِيَ النَّاسُ بِأَعْمَالِهِمْ: اذْهَبُوا إِلَى الَّذِينَ كُنْتُمْ تُرَاؤُونَ فِي الدُّنْيَا، فَانْظُرُوا هَلْ تَجِدُونَ عِنْدَهُمْ جَزَاءً؟». [حسن] – [رواه أحمد]

(38) – మహ్'మూద్ ఇబ్న్ లబీద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: మహ్'మూద్ ఇబ్న్ లబీద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా మీ విషములో నేను భయపడే విషయం ఏమిటంటే – మీరు చిన్న షిర్క్ కు పాల్పడతారేమోనని." అక్కడ ఉన్న వారు ఇలా ప్రశ్నించారు "చిన్న షిర్క్ అంటే ఏమిటి ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం?" దానికి ఆయన "ప్రదర్శనా తత్వము (ఏ మంచి పనినైనా లోకులు మెచ్చుకోవాలనే సంకల్పముతో చేయడం) మరియు కాపట్యము" అన్నారు. తీర్పు దినమునాడు ప్రజలకు వారి వారి ప్రతిఫలం ఇవ్వబడుతున్నపుడు, సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ వారితో ఇలా అంటాడు: "ప్రపంచ జీవితంలో (మీరు అల్లాహ్ ను వదిలి) ఎవరినైతే ఆరాధిస్తూ వచ్చినారో వారి వద్దకు వెళ్ళండి, వెళ్ళి వారి వద్ద చూడండి (మీ కొరకు) ఏమైనా ప్రతిఫలం ఉన్నదేమో." [ప్రామాణికమైనది] - [దాన్ని అహ్మద్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుతున్నారు: తన ఉమ్మత్ (అనుయాయుల జాతి) పట్ల తాను ఎక్కువగా భయపడే విషయం చిన్న షిర్క్, అంటే ప్రదర్శనా తత్వము

(ఏ మంచి పనినైనా లోకులు మెచ్చుకోవాలనే సంకల్పముతో చేయడం) మరియు కాపట్యము గురించి అని. తరువాత ఆయన అటువంటి కపటుల యొక్క శిక్ష ఏమిటో చెప్పారు. తీర్పు దినము నాడు వారికి చెప్పబడుతుంది – ప్రాపంచిక జీవితంలో (ఏ మంచి పనినైనా) మీరు ఎవరి కొరకైతే ఆచరించేవారో వారి వద్దకు వెళ్ళండి. వెళ్ళి చూడండి, మీరు ఆచరించిన దానికి వారేమైనా ప్రతిఫలం ఇవ్వగలరేమో అని.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథు ద్వారా – ఏ ఆరాధనైనా లేక ఏ సత్కార్యమైనా అది కేవలం సర్వోన్నతుడైన అల్లాహ్ కొరకు మాత్రమే ఆచరించుట, అందులో ప్రదర్శనా తత్వము మరియు కపటత్వము లేకుండా వాటి పట్ల జాగ్రత్తగా ఉండుట విధి అని తెలుస్తున్నది.
2. అలాగే ఇందులో సహాబాల పట్ల మరియు ఉమ్మత్ పట్ల వారికి సరియైన మార్గదర్శకత్వం చేయుట పట్ల ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తపన, ఆసక్తి తెలుస్తున్నాయి.
3. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలు గొప్ప గొప్ప ఉలమాలకు గురువులు. వారి పట్ల ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధమైన భయాన్ని వెల్లడించారు అంటే, మరి వారి తరువాతి తరాలను గురించి మరింతగా భయపడవలసిన అవసరం ఉన్నది.

(39) – عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّهُ سَمِعَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «لَا يَرْمِي رَجُلٌ رَجُلًا بِالفُسُوقِ، وَلَا يَرْمِيهِ بِالكُفْرِ، إِلَّا ارْتَدَّتْ عَلَيْهِ، إِنْ لَمْ يَكُنْ صَاحِبُهُ كَذَلِكَ». [صحيح] - [متفق عليه]

(39) – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా తాను విన్నాను అని అబూదర్ గఫ్ఫారీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖిస్తున్నారు: "ఎవరైనా మరొక వ్యక్తిపై "ఫుసూఖ్" (దుష్టత్వము) నింద మోపితే (అంటే ఆ వ్యక్తి "ఫాసిఖ్" (దుష్టుడు) అని నింద మోపితే), లేక అతనిపై "కుఫ్ర్" (సత్యతిరస్కారపు) నింద మోపితే (అంటే అతడు 'కాఫిర్' (సత్యతిరస్కారి) అని నింద మోపితే) – ఒకవేళ నింద మోపబడిన ఆ సహచరుడు వాస్తవానికి అటువంటి వాడు కాకపోతే – అది ఆ నింద మోపిన వాని వైపునకే తిరిగి వస్తుంది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా హెచ్చరిస్తున్నారు: ఎవరైనా మరొకరిని "నీవు "ఫాసిఖ్" (పాపివి, దుష్టుడవు) అని లేక "నీవు "కాఫిర్" (సత్యతిరస్కారివి, అవిశ్వాసి) అని అన్నట్లయితే; ఒకవేళ ఆ నిందమోపబడిన వ్యక్తి వాస్తవానికి అటువంటి వాడు కాకపోతే', తాను ఆపాదించిన ఆ గుణాలకు స్వయంగా తానే

అర్హుడు అవుతాడు; మరియు అతని మాటలు అతని వైపునకే తిరిగి వస్తాయి. ఒకవేళ ఆ విధంగా ఆపాదించబడిన వ్యక్తి నిజంగానే అలాంటి వాడే అయినట్లయితే, ఆపాదించిన వాని వైపునకు ఏమీ తిరిగి రాదు, ఎందుకంటే అతడు సత్యమే పలికినాడు గనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ధర్మబద్ధమైన కారణం ఏదీ లేకుండా ఎవరినైనా "ఫిస్క్"నకు పాల్పడినాడని (దుష్టత్వానికి పాల్పడినాడని), లేక "కుఫ్ర్"నకు పాల్పడినాడని (సత్యతిరస్కారానికి, అవిశ్వాసానికి పాల్పడినాడని) ఆరోపించడం హరాం అంటే నిషిద్ధం.
2. ప్రజలపై ఒక నిర్ధారణకు వచ్చి దానిని వెల్లడి చేయడానికి ముందు, దానిని ధృవీకరించుకోవడం విధి (వాజిబ్).
3. ఇబ్న్ దఖీక్ అల్-ఈద్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఒక ముస్లింను, అతడు "కుఫ్ర్"కు పాల్పడనప్పటికీ అతడిని "కాఫిర్" (సత్యతిరస్కారి, అవిశ్వాసి) అని ఆరోపించే వారి కొరకు ఇది ఒక తీవ్రమైన హెచ్చరిక. ఇది ఒక అసహ్యకరమైన లేదా ఇబ్బందికరమైన పరిస్థితిని సృష్టిస్తుంది.
4. ఇమాం ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: "అయితే ఎవరనైనా మరొకరిని "నీవు ఫాసిఖ్'వి" (నీవు దుష్టుడవు, దుర్మార్గుడవు) అని గానీ లేదా "నీవు కాఫిర్'వి"

(నీవు సత్యతిరస్కారివి, అవిశ్వాసివి) అని గానీ అన్న మాత్రాన అతడు దుష్టునిగానో, లేక అవిశ్వాసిగానో మారిపోడు – అంటే, వాస్తవానికి అతడు దుష్టుడు కాడు అని గానీ, అతడు అవిశ్వాసి కాడు అని గానీ కాదు ఇక్కడ దాని అర్థం. ఈ పరిస్థితిని వివరంగా పరిశీలించి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఎవరినైనా "నీవు దుష్టుడవు", లేదా "నీవు సత్యతిరస్కారివి, అవిశ్వాసివి" అనడంలో అతని ఉద్దేశ్యం – అతని ఆచరణ సరికాదు అని, అతడు సరియైన స్థితిలో లేడు అని అతనికి బోధించడం, అతని అర్థమయ్యేలా చేయడం, అతనికి నచ్చజెప్పడం అయినట్లయితే, ఆవిధంగా అనడానికి అనుమతి ఉన్నది. అలాకాక, అతడిని అవమానించాలని, అతని చర్యలను, ఆచరణలను బహిర్గతం చేసి అతడి పరువును బజారున పడవేయాలని అతని ఉద్దేశ్యం అయితే అది హరాం, దానికి అనుమతి లేదు. ఎందుకంటే, తన ముస్లిం సోదరుని తప్పులను బహిర్గతం చేయకుండా దాచి ఉంచి, అతనికి స్నేహపూర్వకంగా బోధించి, అతనికి సరియైన సలహా ఇవ్వమని షరియత్'లో ఆదేశించబడినది గనుక. అతడు విషయాన్ని సున్నితంగా పరిష్కరించి, నెరవేర్చగలినపుడు, తీక్షణమైన విధానానికి, కఠినంగా ప్రవర్తించే విధానానికి పాల్పడడం అనుమతించబడదు.

ఎందుకంటే అటువంటి చర్యలు అతడిని మరింత మొండివానిగా, మరింత మూర్ఖంగా అటువంటి ఆచరణలకు, చర్యలకు పాల్పడేలా చేయవచ్చు; ఎందుకంటే చాలామంది ఎదుటివాడు తమపై ఆజ్ఞాపించడాన్ని ఇష్టపడరు, అసహ్యించుకుంటారు, మరీ ముఖ్యంగా ఆజ్ఞ ఇచ్చే వ్యక్తి ఆజ్ఞాపించబడే వ్యక్తి కంటే తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు.

(8883)

(40) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «اثْنَتَانِ فِي النَّاسِ هُمَا بِهِمْ كُفْرٌ: الطَّعْنُ فِي النَّسَبِ، وَالنِّيَاحَةُ عَلَى الْمَيِّتِ». [صحيح] - [رواه مسلم]

(40) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ప్రజలలో రెండు విషయాలు 'కుఫ్ర్' (అవిశ్వాసము) యొక్క చిహ్నాలుగా ఉన్నాయి - వంశావళిని కించపరచడం, ఎవరైనా చనిపోయినపుడు ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టడం." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం: అవిశ్వాసపు

ఆచరణలు అనదగిన ఒక ఆచరణను గురించి, మరియు అజ్ఞాన కాలపు సంప్రదాయాలలో ఒక దానిని గురించి (రెండు విషయాల గురించి) ఇలా తెలియజేస్తున్నారు: అవి:

మొదటిది: ప్రజల వంశావళిని కించపరుస్తున్నట్లుగా మాట్లాడడం; అవమానించడం, వారిని కించపరచడం మరియు వారి పట్ల గర్వంగా ప్రవర్తించడం.

రెండవది: ఏదైనా విపత్తు సంభవించినపుడు స్వరాన్ని పెంచి "ఖద్ర్" (విధివ్రాత) పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడం, తీవ్రమైన అసంతృప్తితో బట్టలు చింపుకోవడం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో వినయంతో ఉండాలనే, ప్రజల పట్ల అహంకారం చూపరాదనే హితబోధ ఉన్నది.
2. ఏదైనా విపత్తు ఎదురైనప్పుడు అసంతృప్తి చెందకుండా సహనం వహించడం విధి (వాజిబ్).
3. ఈ పనులు "అల్ కుఫ్ర్ అస్'సఘీర్" (చిన్న కుఫ్ర్ – చిన్న అవిశ్వాసం) అనబడతాయి. కుఫ్ర్ యొక్క లక్షణాలలో ఒకదానిని కలిగి ఉన్నవాడు "కాఫిర్" (అవిశ్వాసి) అయిపోడు. "అల్ కుఫ్ర్ అల్ అక్బర్" (పెద్ద కుఫ్ర్ విషయాలు) విషయాలలో దేనికైనా పాల్పడనంత వరకు అతడు కాఫిర్ (అవిశ్వాసి) అయిపోడు.

4. ముస్లింల మధ్య విభజనకు దారితీసే అన్ని విషయాలను ఇస్లాం నిషేధిస్తుంది, ఉదాహరణకు: వంశపారంపర్యంపై దాడి మరియు ఇతర విషయాలు వంటివి.

(6361)

(41) – عن أَبِي مَرْثَدٍ الغَنَوِيّ رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «لَا تَجْلِسُوا عَلَى الْقُبُورِ، وَلَا تُصَلُّوا إِلَيْهَا». [صحيح] - [رواه مسلم]

(41) – అబూ మర్తద్ అల్ ఘనవియ్యి రజియల్లాహు అన్హు ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "సమాధులపై కూర్చోకండి మరియు సమాధులకు అభిముఖముగా (సమాధి తన ఎదురుగా ఉండేలా) నమాజు ఆచరించకండి." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధులపై కూర్చోవడాన్ని నిషేధించినారు.

అదేవిధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధుల ఎదురుగా నమాజు చేయడాన్ని, ఖిబ్లా వైపునకు సమాధి ఉండేలా నమాజు ఆచరించడాన్ని నిషేధించినారు. ఎందుకంటే అది 'షిర్క్' (బహుదైవారాధనకు) దారితీసే కారణాలలో ఒకటి కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. కేవలం 'జనాజా నమాజు' (మృతుని ఖననం చేయుటకు ముందు ఆచరించబడే నమాజు) తప్ప, స్మశానంలో, మరియు సమాధుల మధ్య, లేదా సమాధుల వైపు నమాజు ఆచరించుట నిషేధము.
2. సమాధుల వైపునకు తిరిగి నమాజు ఆచరించుట నిషేధమనేది బహుదైవారాధన యొక్క మూలాన్ని మూసివేయడమే.
3. సమాధులకు సంబంధించి ఇస్లాం రెండు విపరీత ఆచరణలను నిషేధిస్తున్నది – సమాధులకు అవసరమైన దాని కంటే ఎక్కువ ప్రాధాన్యత నివ్వడం, అలాగే సమాధుల పట్ల నిర్లక్ష్యంగా, అమర్యాదగా, అవమానకరంగా ప్రవర్తించడం. ఈ రెండూ నిషేధమే.
4. (మరొక హదీసులో) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన దానిని అనుసరించి ఒక ముస్లిం చనిపోయిన తరువాత కూడా అతని గౌరవం, మాన్యత, పవిత్రత అలాగే నిలిచి ఉంటాయి. (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "చనిపోయిన వాని ఎముకలు విరచడం, బ్రతికి ఉన్న వాని ఎముకలు విరచడముతో సమానము).

(10647)

(42) – عَنْ أَبِي طَلْحَةَ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا تَدْخُلُ المَلاَئِكَةُ بَيْتًا فِيهِ كَلْبٌ وَلاَ صُورَةٌ». [صحيح] - [متفق عليه]

(42) – అబూ తల్హా (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "కుక్క మరియు చిత్రపటం ఉన్న ఇంటిలోనికి దైవదూతలు ప్రవేశించరు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు – ఏ ఇంటిలోనైతే కుక్కగానీ లేక చలనం కలిగిన జీవరాసుల చిత్రపటాలు గానీ ఉన్నట్లైతే ఆ ఇంటిలోనికి అల్లాహ్ యొక్క కారుణ్యదూతలు ప్రవేశించరు. చిత్రపటం అంటే ఆత్మ కలిగిన ప్రాణియొక్క చిత్రపటం అని అర్థం. అటువంటి చిత్రపటం నిషేధము (హరాం), అది అల్లాహ్ యొక్క సృష్టి నిర్మాణ లక్షణాన్ని అనుకరించడం అవుతుంది. ఆ విధమైన చిత్రపటాలు బహుదైవారాధనకు దారి తీసే కారణాలలో ఒకటి. కొన్ని చిత్రపటాలైతే అల్లాహ్ కు బదులుగా, లేక అల్లాహ్'తో పాటుగా ఆయనకు సాటిగా పూజించబడుతున్నాయి కూడా. కుక్క ఉన్న ఇంటిలోనికి అల్లాహ్ యొక్క కారుణ్యదూతలు ప్రవేశించకపోవడానికి కారణం: ఎందుకంటే కుక్క అశుద్ధమైన పదార్థాలను తింటుంది; వాటిలో కొన్ని కుక్కలు షైతాన్ పేర్లను కూడా కలిగినవి ఉన్నాయి; మరి దైవదూతలు షైతానుకు వ్యతిరేకం కదా. అంతేగాక, కుక్కలనుండి వచ్చే అప్రియకరమైన దుర్వాసన.

దైవదూతలు దుర్వాసనను ఇష్టపడరు, అసహ్యించుకుంటారు. మరియు కుక్కలను ఇంటిలో ఉంచుకోవడం హరాం (నిషేధము). కనుక ఎవరైతే తన ఇంటిలో కుక్కలను ఉంచుకుంటాడో, అతని ఇంటిలోనికి అల్లాహ్ యొక్క కారుణ్యదూతలు ప్రవేశించకుండా, అతని కొరకు దుఆ చేయకుండా, దైవదూతల కారణంగా అతనిపై అల్లాహ్ యొక్క ఆశీర్వాదాలు మరియు అతని ఇంటిలో అల్లాహ్ యొక్క శుభాలు - వీటన్నింటి నుండి దూరం చేసి శిక్షించబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వేటకొరకు, పశువుల రక్షణ కొరకు, మరియు పంటపొలాల రక్షణ కొరకు తప్ప కుక్కలను ఉంచుకొనుట హరాం (నిషేధము).
2. చిత్రపటాలను ఉంచుకొనుట దైవదూతలను ఇంటిలోనికి ప్రవేశించకుండా దూరంగా ఉంచే చెడు విషయాలలో ఒకటి. చిత్రపటాలు ఇంటిలో ఉండడం అల్లాహ్ యొక్క కరుణనుండి దూరం చేస్తుంది. ఇదే నియమం కుక్కలను ఇంటిలో ఉంచుకుంటే కూడా వర్తిస్తుంది.
3. కుక్క మరియు చిత్రపటం ఉన్న ఇళ్ళలోనికి ప్రవేశించని దైవదూతలు ఎవరంటే వారు అల్లాహ్ యొక్క కారుణ్య దూతలు. కానీ రక్షకుడు మరియు మృత్యుదూత వంటి బాధ్యతలు ఉన్న ఇతర దైవదూతల విషయానికొస్తే, వారు ప్రతి ఇంట్లోకి ప్రవేశిస్తారు.

4. ఈ హదీథు ద్వారా గోడలపై ఆత్మ కలిగిన సజీవుల చిత్రపటాలను వేళ్ళాడ దీయుట హరాం (నిషేధము) అని తెలియుచున్నది.
5. అల్ ఖత్తాబీ ఇలా అన్నారు: కుక్క గానీ, లేక నిషేధించబడిన వాటి చిత్రపటాలు గానీ, అంటే ఉదాహరణకు కుక్క చిత్రపటం, ఉన్న ఇంటిలోనికి దైవదూతలు ప్రవేశించరు. అయితే నిషేధము లేనివి ఏమిటంటే వేటకుక్కలు; పంటపొలాల కుక్కలు; మరియు పశువుల కాపలా కుక్కలు. అలాగే నిషేధించబడని చిత్రపటాలు అంటే ఉదాహరణకు కార్పెట్లపై, తలదిండ్ల గిలాబులపై ముద్రించే లేక చేతిపని ద్వారా గీచే లేక కుట్టబడిన డిజైన్లు, నక్షాలు, ప్రకృతి చిత్రాలు మొదలైనవి. ఇటువంటి నిషేధము కానివి ఇంటిలో ఉండుట దైవదూతల ప్రవేశానికి ఆటంకము కావు.

(8950)

(43) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا تَصْحَبُ الْمَلَائِكَةُ رُفْقَةً فِيهَا كَلْبٌ وَلَا جَرَسٌ». [صحيح] - [رواه مسلم]

(43) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "తమ వెంట కుక్కను తీసుకు వెళుతున్న ప్రయాణీకుల సమూహాన్ని, మరియు (తమ జంతువుల మెడలో) గంట కలిగిన ఉన్న ప్రయాణీకుల సమూహాన్ని దైవదూతలు అనుసరించరు." [దృఢమైనది] - [దాన్ని

ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ప్రయాణంలో ఉన్న వారిని, ఒకవేళ వారి వెంట కుక్క గానీ ఉన్నట్లయితే, లేక వారి వెంట ఉన్న జంతువుల మెడలో, ఆ జంతువులు కదిలినపుడల్లా మ్రోగేలా గంట కట్టి ఉంటే, ఆ ప్రయాణీకులను దైవదూతలు అనుసరించరు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వేటకు లేదా జంతువుల కాపలాకు తప్ప కుక్కను స్వంతానికి కలిగి ఉండడం నిషేధము.
2. వెంట అనుసరించని దైవదూతలు ఎవరంటే వారు 'కారుణ్యపు దైవదూతలు', రక్షక దైవదూతలు. అల్లాహ్ యొక్క దాసులను వారు వస్తూ పోతూ ఉన్న సమయాలలో ఎప్పుడూ వదిలి వెళ్ళరు.
3. గంటను మోగించటం నిషేధించడం జరిగింది, ఎందుకంటే అది షైతాను వాద్యాలలో ఒకటి, మరియు యూదులు గంట వాడడాన్ని పోలినట్లుగా ఉంటుంది.
4. దైవదూతలను దూరంగా ఉంచే ప్రతి విషయం నుండి దూరంగా ఉండే విషయం లో ప్రతి ముస్లిం జాగ్రత్తగా ఉండాలి

(44) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «يَأْتِي الشَّيْطَانُ أَحَدَكُمْ فَيَقُولُ: مَنْ خَلَقَ كَذَا؟ مَنْ خَلَقَ كَذَا؟ حَتَّى يَقُولَ: مَنْ خَلَقَ رَبَّكَ؟ فَإِذَا بَلَغَهُ فَلْيَسْتَعِذْ بِاللهِ وَلْيَنْتَهِ». [صحيح] – [متفق عليه]

(44) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు : "మీలో ఎవరి దగ్గరికైనా షైతాను వచ్చి "ఫలానా, ఫలానా దానినెవరు సృష్టించినాడు, ఫలానా, ఫలానా దానినెవరు సృష్టించినాడు" అని ప్రశ్నిస్తాడు. చివరికి "మరి నీ ప్రభువును (అల్లాహ్'ను) ఎవరు సృష్టించినాడు" అంటాడు. మీలో ఎవరైనా ఈ పరిస్థితిని ఎదుర్కొంటే, అల్లాహ్ యొక్క రక్షణ అర్థించాలి మరియు దాని నుండి దూరం కావాలి".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, విశ్వాసి హృదయం లో షైతాను రేకెత్తించే పలురకాల ప్రశ్నలకు ప్రభావ వంతమైన చిత్సను గురించి చెబుతున్నారు. షైతాను "ఫలానా, ఫలానా వాటిని ఎవరు సృష్టించినారు? దీనినెవరు సృష్టించినారు? దానినెవరు సృష్టించినారు? ఆకాశాన్ని ఎవరు సృష్టించినారు? భూమినెవరు సృష్టించినారు?" అని ప్రశ్నిస్తాడు. ఇటువంటి ప్రశ్నలు ఎదురైనపుడు

విశ్వాసి, తనకు తన ధర్మం నేర్పిన ప్రకారం "అల్లాహ్ సృష్టించినాడు" అని సమాధానం ఇస్తాడు. కాని షైతాను అక్కడితో ఆగడు – పలురకాల ప్రశ్నలు సంధిస్తూ, చివరికి 'నీ ప్రభువును ఎవరు సృష్టించినారు?" అని ప్రశ్నిస్తాడు. అటువంటి స్థితిలో విశ్వాసి దానిని మూడు విషయాల ద్వారా దూరం చేస్తాడు:

అల్లాహ్ నందు సంపూర్ణ విశ్వాసము పునఃప్రకటించడం ద్వారా,

షైతాను నుండి అల్లాహ్ యొక్క రక్షణ కోరడం ద్వారా,

మరియు అటువంటి చెడు ఆలోచనలలో పడి కొట్టుకు పోకుండా తనను తాను ఆపుకోవడం ద్వారా.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా షైతాను కలిగించే చెడు ఆలోచనల నుండి, అతడి ప్రమాదం నుండి దూరంగా ఉండాలని, వాటిని గురించి ఆలోచించ వద్దని, అల్లాహ్ వైపునకు తనను తాను మరల్చుకోవాలని తెలుస్తున్నది.
2. మనిషి హృదయంలో కలిగే ఏ ఆలోచనైనా, అది షరియత్ కు వ్యతిరేకంగా ఉంటే అది షైతాను నుండి వచ్చినదై ఉంటుంది.
3. అల్లాహ్ యొక్క ఉనికిని గురించి ప్రశ్నించడం, దానిని గురించి ఆలోచన చేయడం నిషేధము, అలాగే ఆయన సృష్టితాలను గురించి ఆయన ఆయతులను గురించి కూడా.

(45) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِنَّ اللَّهَ قَالَ: مَنْ عَادَى لِي وَلِيًّا فَقَدْ آذَنْتُهُ بِالحَرْبِ، وَمَا تَقَرَّبَ إِلَيَّ عَبْدِي بِشَيْءٍ أَحَبَّ إِلَيَّ مِمَّا افْتَرَضْتُ عَلَيْهِ، وَمَا يَزَالُ عَبْدِي يَتَقَرَّبُ إِلَيَّ بِالنَّوَافِلِ حَتَّى أُحِبَّهُ، فَإِذَا أَحْبَبْتُهُ: كُنْتُ سَمْعَهُ الَّذِي يَسْمَعُ بِهِ، وَبَصَرَهُ الَّذِي يُبْصِرُ بِهِ، وَيَدَهُ الَّتِي يَبْطِشُ بِهَا، وَرِجْلَهُ الَّتِي يَمْشِي بِهَا، وَإِنْ سَأَلَنِي لَأُعْطِيَنَّهُ، وَلَئِنِ اسْتَعَاذَنِي لَأُعِيذَنَّهُ، وَمَا تَرَدَّدْتُ عَنْ شَيْءٍ أَنَا فَاعِلُهُ تَرَدُّدِي عَنْ نَفْسِ المُؤْمِنِ، يَكْرَهُ المَوْتَ وَأَنَا أَكْرَهُ مَسَاءَتَهُ». [صحيح] - [رواه البخاري]

(45) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “నిశ్చయంగా అల్లాహ్ ఇలా పలికినాడు: ‘ఎవరైతే నా వలీ పట్ల (వలీ – ధర్మనిష్ఠాపరుడైన అల్లాహ్ యొక్క దాసుడు) శత్రుత్వం వహిస్తాడో నేను అతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నేను ఏదైతే అతనిపై ‘ఫర్జ్’ చేసినానో అది నాకు అత్యంత ఇష్టమైనది; నా దాసుడు దాని ద్వారా తప్ప నాకు చేరువ కాలేడు. ఇంకా అతడు ‘నఫీల్’ ఆచరణలు ఆచరిస్తూ నాకు ఇంకా చేరువ అవుతూనే ఉంటాడు, ఎంతగా అంటే, నేను అతడిని ప్రేమించేంత వరకు. నేను అతడిని ప్రేమించినట్లయితే నేను అతడి వినికిడి శక్తినవుతాను, దేని ద్వారానైతే అతడు వింటాడో, నేను అతడి దృష్టినవుతాను, దేనిద్వారానైతే అతడు చూడగలుగుతాడో, నేను అతడి చేతినవుతాను, దేని ద్వారానైతే అతడు (శత్రువులను) ప్రతాడించుతాడో, నేను అతడి కాలునవుతాను, దేని ద్వారానైతే అతడు

నడుస్తాడో. అతడు దేని కొరకైనా అర్థించినట్లయితే, నేను అతనికి తప్పనిసరిగా ప్రసాదిస్తాను; అతడు నా నుండి రక్షణ కోరితే, నేను అతనికి రక్షణ ప్రసాదిస్తాను. ఒక విశ్వాసి ప్రాణాలను తీసే విషయంలో సంకోచించినంతగా, నేను ఏ విషయములోనూ సంకోచించను. ఎందుకంటే అతడు మృత్యువును ఇష్టపడడు, మరియు అతనికి కష్టం కలిగించడాన్ని నేను ఇష్టపడను." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ 'హదీసుల్ ఖుద్సీ' లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ ఇలా అన్నాడని తెలియజేస్తున్నారు: ఎవరైతే నా ఔలియాలలో ఏ వలీనైనా (వలీ: దైవభీతిపరుడు, ధర్మనిష్ఠాపరుడు అయిన అల్లాహ్ యొక్క దాసుడు; 'వలీ' ఏక వచనం, 'ఔలియా' బహువచనం –) బాధపెడతారో, అవమానించారో మరియు ద్వేషిస్తారో, నేను అతని పట్ల శత్రుత్వాన్ని ప్రకటిస్తున్నాను.

వలీ: అంటే, దైవభీతి కలిగిన, ధర్మనిష్ఠాపరుడైన, అల్లాహ్'కు ఇష్టుడైన ఒక విశ్వాసి: 'విలాయహ్' అనే పదానికి అనేక అర్థాలున్నాయి. ఇక్కడ 'విలాయహ్' అంటే అటువంటి దాసుని స్థితి, స్థానము. అల్లాహ్ పై అతని విశ్వాసము, దైవభక్తి మరియు అతని ధర్మనిష్ఠల యొక్క

స్థాయిపై అతనిపట్ల అల్లాహ్ యొక్క 'విలాయహ్' ఆధారపడి ఉంటుంది. ఒక విశ్వాసి, తన ప్రభువు తనపై విధిగావించిన విషయాలను ఆచరించడం ద్వారా తప్ప మరింకే విషయం ద్వారా కూడా తన ప్రభువుకు చేరువ కాలేడు, ఉదాహరణకు: ఆయనకు విధేయత చూపే (ఆయన ఆదేశించిన) ఆచరణలను ఆచరించడం, మరియు ఆయన హరాం చేసిన (నిషేధించిన) విషయాలను వదలి వేయడం మొదలైనవి. అయితే విధిగా ఆచరించవలసిన విషయాలతో పాటు, స్వచ్ఛందంగా ఆచరించే అదనపు ఆరాధనల ద్వారా అతడు తన ప్రభువుకు మరింత చేరువ అవుతూ ఉంటాడు, తద్వారా అతడు అల్లాహ్ యొక్క ప్రేమను పొందుతాడు. మరి అల్లాహ్ అతడిని ప్రేమించినట్లయితే, అల్లాహ్ అతనికి ఈ క్రింద పేర్కొనబడిన నాలుగు (శరీర) భాగాలను సరైన మార్గనిర్దేశం ఇవ్వడం ద్వారా అతనికి సహాయపడతాడు.

అల్లాహ్ అతని వినికిడిలో అతనికి సరిగ్గా మార్గనిర్దేశం చేస్తాడు, అందువలన, అతను అల్లాహ్‌కు నచ్చినది తప్ప మరేమీ వినడు.

అల్లాహ్ అతని కళ్ళకు సరిగ్గా మార్గనిర్దేశం చేస్తాడు, అందువలన, అతను అల్లాహ్ ఇష్టపడే వాటిని మరియు ఆయనకు నచ్చిన వాటిని తప్ప మరేమీ చూడడు.

అల్లాహ్ అతని చేతులను సరిగ్గా మార్గనిర్దేశం చేస్తాడు,అందువలన అతను అల్లాహ్‌కు ఇష్టమైనది తప్ప తన చేతితో ఏమీ చేయడు.

అల్లాహ్ అతని పాదాలను సరిగా మార్గనిర్దేశం చేస్తాడు. అందువలన అతడు అల్లాహ్ ఇష్టానికి అనుగుణంగా నడుచుకుంటూ, మంచి పనులు మాత్రమే చేస్తూ ఉంటాడు.

వీటన్నింటితో పాటు, అతను అల్లాహ్'ను ఏదైనా అడిగితే, ఆయన అతని అభ్యర్థనను అతనికి ప్రసాదిస్తాడు మరియు అతని ప్రార్థనకు సమాధానం లభిస్తుంది; మరియు అతను అల్లాహ్‌ను ఆశ్రయించి, రక్షణ కోరుతూ ఆయనను ఆశ్రయిస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి అతను భయపడే వాటి నుండి ఆశ్రయం మరియు రక్షణను ప్రసాదిస్తాడు.

ఇంకా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అన్నాడు: అతనిపై నా యొక్క దయ, కరుణ కారణంగా – ఒక విశ్వాసి ప్రాణాలను తీసే విషయంలో సంకోచించినంతగా, నేను ఏ విషయములోనూ సంకోచించను. ఎందుకంటే అందులో ఉన్న కష్టం మరియు బాధ కారణంగా అతడు మృత్యువును ఇష్టపడడు, మరియు విశ్వాసిని బాధపెట్టే వాటిని అల్లాహ్ ఇష్టపడడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రభువు నుండి ఉల్లేఖించినది, అటువంటి హదీథును 'హదీథ్ అల్ ఖుద్సీ' అని, లేక 'దైవికమైన హదీథు' అని పిలుస్తారు. హదీథ్ అల్ ఖుద్సీ లోని పదాలు మరియు దాని అర్థం అల్లాహ్ నుండి. అయితే హదీసుల్

ఖుద్సీ ఖుర్'ఆన్ యొక్క ప్రత్యేకతలను, ప్రత్యేక లక్షణాలను కలిగి ఉండదు – ఉదాహరణకు: ఖుర్'ఆన్ పఠించబడినట్లు హదీసుల్ ఖుద్సీని ఒక ఆరాధనగా పఠించడం, హదీసుల్ ఖుద్సీ పఠించుటకు 'వుజు' తప్పనిసరిగా చేయడం, హదీసుల్ ఖుద్సీని ఒక సవాలుగా అవిశ్వాసులకు ప్రదర్శించడం, మరియు దానిని ఒక అద్భుతంగా ప్రదర్శించడం లాంటివి ఉండవు.

2. ఈ హదీసులో అల్లాహ్ యొక్క 'వలీ'లకు హాని కలిగించడం నిషేధించబడినది. వారిని ప్రేమించడం, గౌరవించడం మరియు వారి ఘనతను, యోగ్యతను గుర్తించడం ప్రోత్సహించబడింది.
3. అల్లాహ్ యొక్క శత్రువుల పట్ల శత్రుత్వం చూపమని ఆజ్ఞాపించబడింది మరియు వారిని మిత్రులుగా తీసుకోవడం నిషేధించబడింది.
4. ఎవరైతే అల్లాహ్ యొక్క షరీయత్'ను అనుసరించకుండా, తాను అల్లాహ్ యొక్క వలీని అని దావా చేస్తాడో, అలాంటి వాడు తన దావాలో అబద్ధాలకోరు.
5. ధార్మిక పరమైన విధులను నిర్వర్తించడం మరియు నిషేధాలకు దూరంగా ఉండటం ద్వారా అల్లాహ్ యొక్క 'వలాయత్' ను (అంటే అల్లాహ్ యొక్క వలీగా ఉండే భాగ్యాన్ని) పొందవచ్చును.
6. అల్లాహ్ యొక్క ప్రేమను పొందటానికి మరియు దాసుని

దుఆలకు సమాధానం పొందడానికి దారి తీసే మార్గాలలో ఒకటి అల్లాహ్ విధిగావించిన విషయాలను ఆచరిస్తూ, ఆయన నిషేధించిన వాటిని వదిలివేసి – తరువాత స్వచ్ఛందంగా అదనపు ఆరాధనలు ఆచరించడం.

7. ఈ హదీసు అల్లాహ్ యొక్క వలీల గౌరవం మరియు ఉన్నత హోదాను సూచిస్తుంది.

(6337)

(46) – عَنِ العِرْبَاضِ بْنِ سَارِيَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَامَ فِينَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ ذَاتَ يَوْمٍ، فَوَعَظَنَا مَوْعِظَةً بَلِيغَةً وَجِلَتْ مِنْهَا القُلُوبُ، وَذَرَفَتْ مِنْهَا العُيُونُ، فَقِيلَ: يَا رَسُولَ اللَّهِ، وَعَظْتَنَا مَوْعِظَةَ مُوَدِّعٍ فَاعْهَدْ إِلَيْنَا بِعَهْدٍ. فَقَالَ: «عَلَيْكُمْ بِتَقْوَى اللَّهِ، وَالسَّمْعِ وَالطَّاعَةِ، وَإِنْ عَبْدًا حَبَشِيًّا، وَسَتَرَوْنَ مِنْ بَعْدِي اخْتِلَافًا شَدِيدًا، فَعَلَيْكُمْ بِسُنَّتِي وَسُنَّةِ الْخُلَفَاءِ الرَّاشِدِينَ الْمَهْدِيِّينَ، عَضُّوا عَلَيْهَا بِالنَّوَاجِذِ، وَإِيَّاكُمْ وَالْأُمُورَ الْمُحْدَثَاتِ، فَإِنَّ كُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ». [صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(46) – అల్ ఇర్బాజ్ ఇబ్న్ సారియహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒక రోజు మా మధ్యన (కూర్చుని) ఉన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడినారు. నిలబడి హితబోధ చేసినారు. ఆ హితబోధ మా హృదయాలను భయంతో కంపించేలా చేసింది, మా కళ్ళనుండి కన్నీళ్ళు వచ్చేలా చేసింది. మాలో ఒకరు ఇలా అన్నారు: "మీరు చేసిన హితబోధ, శాశ్వతంగా విడిచి వెళ్ళబోతున్న వారు చేసిన హితబోధలా

ఉన్నది. మా కొరకు ఏదైనా ప్రమాణాన్ని ఉపదేశించండి". దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "అల్లాహ్ కు భయపడండి, మరియు ఒకవేళ మీపై ఒక హబషీయుడిని (బానిసను) అధికారిగా నియమించినా సరే ఆయనను అనుసరించండి. నా తరువాత మీలో జీవించి ఉన్న వారు తీవ్రమైన విబేధాలు చూస్తారు. కనుక నా సున్నత్'ను మరియు సన్మార్గగాములైన ఖలీఫాల (ఖులాఫా అర్రాషిదీన్ అల్ మహిదియ్యీన్ ల) సున్నత్'ను అంటిపెట్టుకుని ఉండండి; మీ దవడ పళ్ళతో గట్టిగా కరిచి పట్టుకుని ఉండండి. (ధర్మములో) కొత్తగా ప్రవేశపెట్టబడే విషయాల పట్ల జాగ్రత్తగా ఉండండి; ఎందుకంటే (ధర్మములో) కొత్తగా ప్రవేశపెట్టబడే ప్రతి విషయమూ మార్గభ్రష్టత్వమే."

[దృఢమైనది]

వివరణ:

ఈ హదీథు ద్వారా తెలుస్తున్న విషయము: తన సహాబాలకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక దినము హితబోధ చేసినారు. ఆ హితబోధ అక్కడ ఉన్న వారి హృదయాలను కంపింపజేసింది, వారి కళ్ళలో కన్నీళ్ళు వచ్చేలా చేసింది. ఆ హితబోధలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించిన విషయాల గాంభీర్యం, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసంగించిన తీరు చూసి వారు ఇలా అన్నారు: "ఓ రసూలుల్లాహ్ ఇది (మీరు చేసిన హితబోధ) శాశ్వతంగా

వీడిపోతున్న వారు చేసిన హితబోధలా ఉన్నది". కనుక తమ కొరకు ఏదైనా ప్రమాణాన్ని, ఆయన తరువాత దానికి కట్టుబడి ఉండేలా ఆదేశించమని కోరినారు. దానికి ఆయన ఇలా అన్నారు: "మీకోరకు ఇది నా హితబోధ (వసియ్యహ్); అల్లాహ్ వీధి చేసిన విషయాలను ఆచరిస్తూ, ఆయన నిషేధించిన విషయాలకు దూరంగా ఉంటూ, అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి." మాట వినుట మరియు అనుసరించుట: అంటే అమీరుల (పాలకుల) మాట వినుట మరియు వారిని అనుసరించుట అని అర్థము. బానిస అయినా సరే పాలకునిగా నియమించబడినా, లేక వారి విషయాల నియంత్రణ కొరకు నియమించబడినా అతని మాట వినాలి, అతడిని అనుసరించాలి. అంటే మరో మాటలో సృష్టి మొత్తములో అందరి కంటే అధమ స్థాయికి చెందిన వాడు అయినా సరే పాలకునిగా నియమించబడితే దానిని వ్యతిరేకించకండి, అతడిని అనుసరించండి. వ్యతిరేకత వివాదాలను, కలహాలను రేకిత్తిస్తుంది, రెచ్చగొడుతుంది. ఎందుకంటే (నా తరువాత) మీలో జీవించి ఉన్న వారు తీవ్రమైన విబేధాలు చూస్తారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తీవ్రమైన విబేధాలనుండి ఎలా బయటపడాలో వివరించారు – అది తన సున్నత్ ను మరియు తన తరువాత (షరియత్ మార్గదర్శనములో) సన్మార్గ గాములైన ఖలీఫాల సున్నత్ ను; అంటే అబూ బకర్ అస్సిద్దీఖ్, ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్,

ఉస్మాన్ ఇబ్న్ అఫ్ఫాన్ మరియు అలీ ఇబ్న్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హుమ్ అజ్మయీన్ ల సున్నత్ ను అంటి పెట్టుకుని ఉండాలని, దవడ పళ్ళతో గట్టిగా కరిచి పట్టుకోవాలని అన్నారు. దీని అర్థం సున్నత్‌కు కట్టుబడి ఉండటం మరియు దానిని అనుసరించడం. ఈ పదాలు ఆ విషయం యొక్క ప్రాముఖ్యత మరియు దాని తీవ్రతను సూచిస్తున్నాయి. అలాగే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మములో కొత్తగా ప్రవేశపెట్టబడే విషయాల పట్ల జాగ్రత్తగా ఉండండి అని; ఎందుకంటే (ధర్మములో) కొత్తగా ప్రవేశపెట్టబడే ప్రతి విషయమూ మార్గభ్రష్టత్వమే అని హెచ్చరించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో సున్నత్ ను అంటిపెట్టుకుని ఉండడం మరియు సున్నత్ ను అనుసరించడం యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది.
2. ధార్మిక ప్రసంగాలు వినడం పట్ల శ్రద్ధ వహించాలి. వాటి వలన హృదయాలు మృదువుగా మారతాయి.
3. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత (షరియత్ మార్గదర్శనములో) సన్మార్గ గాములైన ఖలీఫాలను; అంటే అబూ బకర్ అస్సిద్దీఖ్, ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్, ఉథ్మాన్ ఇబ్న్ అఫ్ఫాన్ మరియు అలీ ఇబ్న్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హుమ్ అజ్మయీన్ ల సున్నత్ ను అనుసరించాలనే ఆదేశం ఉన్నది.

4. ధర్మములో కొత్తగా ప్రవేశపెట్టబడే విషయాల పట్ల నిషేధం కనిపిస్తున్నది; ఎందుకంటే (ధర్మములో) కొత్తగా ప్రవేశపెట్టబడే ప్రతి విషయమూ మార్గభ్రష్ఠత్వమే అనే హెచ్చరిక ఉన్నది.
5. విశ్వాసులపై అధికారిగా, లేక పాలకునిగా ఎవరు నియమించబడినా అవిధేయత చూపకుండా, వారి మాట వినాలి, వారిని అనుసరించాలి.
6. అన్ని సమయాలలోనూ, అన్ని విషయాలలోనూ అల్లాహ్ పట్ల తఖ్వా (భయభక్తులు) కలిగి ఉండడం యొక్క ప్రాధాన్యత కనిపిస్తున్నది.
7. ఉమ్మత్ లో వివేధాలు, భిన్నాభిప్రాయాలు ఉంటాయి. అవి ప్రస్ఫుటమైనప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నత్ వైపునకు మరియు ఖులాఫా అర్రాషిదీన్'ల యొక్క సున్నత్ వైపునకు మరలడం విధి.

(65057)

(47) – عن أبي هريرة رضي الله عنه عن النبي صلى الله عليه وسلم أنه قال: «مَنْ خَرَجَ مِنَ الطَّاعَةِ، وَفَارَقَ الْجَمَاعَةَ فَمَاتَ، مَاتَ مِيتَةً جَاهِلِيَّةً، وَمَنْ قَاتَلَ تَحْتَ رَايَةٍ عِمِّيَّةٍ، يَغْضَبُ لِعَصَبَةٍ، أَوْ يَدْعُو إِلَى عَصَبَةٍ، أَوْ يَنْصُرُ عَصَبَةً، فَقُتِلَ، فَقِتْلَةٌ جَاهِلِيَّةٌ، وَمَنْ خَرَجَ عَلَى أُمَّتِي، يَضْرِبُ بَرَّهَا وَفَاجِرَهَا، وَلَا يَتَحَاشَى مِنْ مُؤْمِنِهَا، وَلَا يَفِي لِذِي عَهْدٍ عَهْدَهُ، فَلَيْسَ مِنِّي وَلَسْتُ مِنْهُ». [صحيح] - [رواه مسلم]

(47) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే విధేయత నుండి తొలగిపోయి, జమాఅత్ నుండి వేరై వెళ్ళిపోయినట్లయితే, తరువాత అతడు అదే స్థితిలో చనిపోతే, అతని చావు 'జాహిలియ్యహ్' కాలము (ఇస్లాంకు పూర్వపు అజ్ఞాన కాలము) నాటి చావుతో సమానము. ఎవరైతే అంధవిశ్వాసపు పతాకం క్రింద, మార్గదర్శనం లేని కారణం కొరకు, తన జాతి లేక తెగ అనే ఉన్మాదముతో, లేదా తన జాతి గర్వానికి / అహంకారానికి సమర్ధనగా, లేదా తన జాతి జనుల అహంకారానికి సమర్ధనగా, లేదా తన స్వీయప్రయోజనాల కొరకు కోపగ్రస్థుడై జగడానికి / యుద్ధానికి దిగేవాడు, లేదా యుద్ధానికి దిగమని పిలిచేవాడు – ఆ జగడములో లేదా యుద్ధములో చనిపోతే, అతని చావు 'జాహిలియ్యహ్' కాలము నాటి చావుతో సమానము; ఎవరైతే నా ఉమ్మత్'తో చేసిన ఆజ్ఞానువర్తన ఒడంబడికను తిరస్కరించి, వారిలోని విశ్వాసులైనవారి మాటను కూడా వినకుండా, వారిలో మంచివారు (ధర్మవర్తనులు), చెడ్డవారు అనే తేడా లేకుండా చంపుతాడో, వారిలో ఎవరితోనైనా చేసుకుని ఉన్న ఒడంబడికను నెరవేర్చడో, ఉల్లంఘిస్తాడో – అటువంటివాడు నాకు చెందిన వాడు కాడు, నేను వాడికి చెందిన వాడిని కాను." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ఎవరైతే తమ పాలకుని విధేయత నుండి తొలగిపోతాడో, మరియు నాయకునికి (ఇమామునకు) విధేయతా ప్రమాణము చేయుటకు ఏకాభిప్రాయముతో అంగీకరించిన ఇస్లామీయ జమాఅత్ (సమూహము నుండి) వేరైపోతాడో, మరియు అదే అవిధేయతా స్థితిలో మరియు జమాఅత్ నుండి వేరైపోయిన స్థితిలో చనిపోతాడో, అతడి చావు ఇస్లాంకు పూర్వపు అజ్ఞాన కాలములో చనిపోయిన వాని చావుతో సమానము. వారు (జాహిలియ్యహ్ కాలము వారు) తమ నాయకునికి అవిధేయత చూపుతూ, తమ జమాఅత్'తో కలిసి ఉండకుండా వేర్వేరు సమూహాలుగా, గ్రూపులుగా విడిపోయి ఒకరితోనొకరు యుద్ధాలు చేసేవారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఎవరైతే సత్యాన్ని, అసత్యాన్ని స్పష్టంగా వేరుచేసి చూడలేని ఒక పతాకం క్రింద యుద్ధానికి దిగుతాడో, కేవలం తన జాతి కోసం, లేక తన తెగ కోసం క్రోధాపూరితుడు అవుతాడో, ధర్మమును నిలబెట్టుట కోసమో, సత్యమును నిలబెట్టుట కోసమో కాకుండా, కారణరహిత ఛాందసత్వముతో జ్ఞానము, అంతర్దృష్టి, విచక్షణ లేకుండా కొట్లాటకు, జగడానికి, యుద్ధానికి దిగుతాడో – మరియు అతడు అలాంటి స్థితిలో

చనిపోతాడో అటువంటివాడు జాహిలియ్యహ్ (అజ్ఞాన కాలపు) చావు చచ్చినవానితో సమానము.

మరియు ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉమ్మత్ నుండి తిరుగుబాటుదారుడై బయటకు వెళ్ళిపోయి, ఉమ్మత్ పై దాడి చేసి, అందులోని సజ్జనులను, దుర్జనులను హింసకు గురిచేస్తాడో, తాను ఏమి చేస్తున్నాడో దాని గురించి ఏమాత్రమూ చింత లేకుండా, ఉమ్మత్ యొక్క విశ్వాసులను చంపుతున్నందుకు విధించబోయే శిక్షను గురించిన భయము కూడా లేకుండా వ్యవహరిస్తాడో, పాలకులతో లేక అవిశ్వాసులతో చేసుకున్న ఏ ఒడంబడికనూ నెరవేర్చడో, పైగా వారితో చేసుకున్న ఒడంబడికలను (ఒప్పందాలను) ఉల్లంఘిస్తాడో – అది ఘోరమైన పాపాలలో ఒకటి అవుతుంది. అటువంటి ఘోరమైన పాపానికి పాల్పడిన వానికి ఇందులో అత్యంత కఠినమైన హెచ్చరిక ఉన్నది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. తమ పరిపాలకులు సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ కు అవిధేయులు కానంత వరకు, ఆ పరిపాలకులకు విధేయులై ఉండుట విధి.
2. నాయకుని విధేయత నుండి ఎవరైతే బయటకు వెళ్ళిపోతాడో, మరియు ముస్లిం సమాజము నుండి వేరుపడిపోతాడో అటువంటి

వానికి ఇందులో అత్యంత కఠినమైన హెచ్చరిక ఉన్నది. ఆ స్థితిలో ఒకవేళ అతడు చనిపోతే, జాహిలియ్యహ్ (అజ్ఞాన కాలపు) విధానములో చనిపోయిన వానితో సమానము అవుతాడు.

3. హదీసులో కారణరహిత జాతి లేక తెగ ఉన్మాదముతో యుద్ధానికి దిగుట నిషేధించబడినది.
4. ఇందులో ఒడంబడికలను (ఒప్పందాలను) నెరవేర్చుట విధి అనే విషయము తెలుస్తున్నది.
5. జమాఅత్'కి విధేయత చూపడం, దానికి కట్టుబడి ఉండడంలో భద్రత, భరోసా, మంచి పరిస్థితులు మొదలైన అనేక శుభాలున్నాయి.
6. 'జాహిలియ్యహ్ కాలపు' (ఇస్లాంకు పూర్వపు అజ్ఞాన కాలపు) విధానాలను అనుకరించడం నిషేధించబడినది.
7. ఇందులో ముస్లిం సమాజముతో నిలిచి ఉండాలనే ఆదేశము ఉన్నది.

(58218)

(48) – عن مَعقِلِ بن يَسار المُزَنِيّ رضي الله عنه قال: إني سمعتُ رسولَ اللهِ صلى الله عليه وسلم يقول: «مَا مِنْ عَبْدٍ يَسْتَرْعِيهِ اللهُ رَعِيَّةً، يَمُوتُ يَوْمَ يَمُوتُ وَهُوَ غَاشٌّ لِرَعِيَّتِهِ، إِلَّا حَرَّمَ اللهُ عَلَيْهِ الْجَنَّةَ». [صحيح] - [متفق عليه]

(48) – మాఖిల్ ఇబ్న్ యసార్ అల్ ముజనియ్యి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను – "అల్లాహ్ అధికార పదవిలో నియమించిన ఎవరైనా సరే, తాను చనిపోయే దినమున, తన అధికారము క్రింద ఉన్న వారిని మోసం చేస్తున్న స్థితిలో చనిపోతే, అటువంటి వానికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించినాడు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ఎవరికైతే ప్రజలపై అధికారం చేయు ఏదైనా పదవినిస్తాడో మరియు దానికి బాధ్యులను చేస్తాడో, అటువంటి వారందరి గురించి వివరిస్తున్నారు. ఆ అధికారి ఒక రాజ్యానికి రాజు కావచ్చు, అలాగే ఒక పురుషుడు తన ఇంటికి మరియు ఒక స్త్రీ తన ఇంటికి బాధ్యులు కావచ్చు. తమ అధికార పరిధి క్రింద ఉన్న వారి హక్కులను వారికి ఇచ్చుటలో, వాటిని పరిరక్షించుటలో, వారు ఏమైనా కొరతకు పాల్పడినా లేక మోసానికి పాల్పడినా లేక వారికి సరియైన మార్గదర్శకత్వం చేయక పోయినా, ఆ ప్రజల ధార్మిక మరియు ప్రాపంచిక హక్కుల విషయంలో విఫలమైన వారిగా పరిగణించబడతారు. అటువంటి వారు నిశ్చయంగా అత్యంత కఠిన శిక్షకు పాత్రులవుతారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హెచ్చరిక గొప్ప నాయకుడు మరియు ఆయన అధికారులు, సామంతులకు మాత్రమే ప్రత్యేకం కాదు. ఇది సాధారణంగా వారికి ఎవరినైతే అప్పగించినాడో వారందరికీ వర్తిస్తుంది.
2. ముస్లిముల విషయాలపై అధికారం కలిగిన ప్రతి ఒక్కరి పై విధిగా ఉన్న విషయం ఏమిటంటే, వారు తమ అధికారం క్రింద ఉన్న వారికి సరియైన మార్గదర్శకం చేయాలి, వారికి అప్పగించబడిన బాధ్యతను నిజాయితీగా నిర్వహించడానికి సంపూర్ణంగా కృషి చేయాలి మరియు మోసం, దగా మొదలైన వాటి నుండి జాగ్రత్తగా ఉండాలి.
3. ఈ హదీసు ద్వారా - సార్వత్రికంగా ప్రజలందరిపై ఇవ్వబడిన అధికారం కానివ్వండి లేక ప్రత్యేకంగా కొందరిపై ఇవ్వబడిన అధికారం కానివ్వండి; ఆ అధికారం చిన్నది కానివ్వండి లేక పెద్దది కానివ్వండి – దానిని నిజాయితీగా నిర్వహించడం ఎంత ఘనమైన విషయమూ తెలుస్తున్నది.

(5335)

(49) – عَنْ أُمِّ سَلَمَةَ أُمِّ المُؤمنين رضي الله عنها: أَنَّ رَسُولَ اللهِ صلى الله عليه وسلم قَالَ: «سَتَكُونُ أُمَرَاءُ فَتَعْرِفُونَ وَتُنْكِرُونَ، فَمَنْ عَرَفَ بَرِئَ، وَمَنْ أَنْكَرَ سَلِمَ، وَلَكِنْ مَنْ رَضِيَ وَتَابَعَ» قَالُوا: أَفَلَا نُقَاتِلُهُمْ؟ قَالَ: «لَا، مَا صَلَّوْا». [صحيح] - [رواه مسلم]

(49) – ఉమ్ముల్ ము'మినీన్ ఉమ్మె సలమహ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: సమీప భవిశ్యత్తులో మీపై అమీరులు (పాలకులు) వస్తారు. మీరు వారిని (వారి మంచి పనుల కారణంగా) ఇష్టపడనూ వచ్చు, లేదా (వారి దురాచరణల కారణంగా) వారిని ఇష్టపడకపోనూ వచ్చు. ఎవరైతే పాలకుని దురాచరణలను, దుర్మార్గాలను (అవి పునరావృతం కాకుండా ఉండాలని) అతని దృష్టికి తీసుకు వెళతాడో, (తీర్పు దినమున) అతడు తనను తాను రక్షించుకున్నవాడు అవుతాడు. మరియు ఎవరైతే (పాలకుని దృష్టికి తీసుకు వెళ్ళేటంత శక్తి, ధైర్యము లేక) అతని దుర్మార్గాలను మనసులో అసహ్యించుకుంటాడో (తీర్పు దినమున) అతడు శాంతిని పొందుతాడు. అయితే ఎవరైతే పాలకుని దుర్మార్గాలను ఆమోదిస్తాడో, మరియు వాటిని తాను కూడా ఆచరిస్తాడో – తీర్పు దినము నాడు నాశనమై పోతాడు." ఇది విని అక్కడ ఉన్న వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అడిగారు "ఓ ప్రవక్తా! అటువంటి పాలకునికి వ్యతిరేకంగా మేము పోరాడకూడదా?" దానికి ఆయన "అతడు నమాజులను స్థాపిస్తూ ఉన్నంత వరకు అతనికి వ్యతిరేకంగా పోరాడ రాదు" అన్నారు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా

తెలుపున్నారు: మనపై పాలకులు నియమించబడతారు. వారి కొన్ని ఆచరణలు షరియత్ కు అనుగుణంగా ఉన్నాయి కనుక మనము ఆమోదిస్తాము, అలాగే కొన్ని ఆచరణలు షరియత్ కు వ్యతిరేకంగా ఉంటే వాటిని మనము వ్యతిరేకిస్తాము. ఎవరైతే పాలకుని షరియత్ వ్యతిరేక ఆచరణలను, వ్యతిరేకించే శక్తి, ధైర్యము లేక వాటిని తన మనసులో అసహ్యించు కుంటాడో అతడు తనను తాను పాపములో పడుట నుండి మరియు కపటత్వమునుండి కాపాడుకున్న వాడు అవుతాడు. ఎవరైతే షరియత్ వ్యతిరేక ఆచరణలను బహిరంగంగా ఖండిస్తాడో, వాటిని తన నాలుక ద్వారా (ప్రసంగాల ద్వారా) లేక తన చేతి ద్వారా ఆపడానికి ప్రయత్నిస్తాడో, అతడు తనను తాను పాపములో పడుట నుండి మరియు ఆ ఆచరణలలో పాల్గొనుట నుండి రక్షించుకున్న వాడు అవుతాడు. కానీ ఎవరైతే షరియత్ వ్యతిరేక కార్యాలను ఆమోదిస్తాడో, వాటి పట్ల ఇష్టంగా ఉంటాడో అతడు (పాలకుడు) నాశనం అయినట్లుగానే ఇతడూ నాశనం అవుతాడు.

అపుడు అక్కడ ఉన్న వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అడిగారు – ఈ లక్షణాలున్న పాలకునికి వ్యతిరేకంగా మేము పోరాటం చేయకూడదా? దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా చేయడం నుండి వారించి, ఇలా అన్నారు: ఎందుకంటే వారు మీలో సలాహ్ ను (నమాజులను) స్థాపిస్తారు కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇది ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి దైవదౌత్యం యొక్క నిదర్శనాలలో ఒకటి. ఆయన భవిష్యత్తులో జరుగబోయే దానిని గురించి (అగోచర విషయాన్ని గురించి) చెప్పారు. ఇప్పుడు అది వాస్తవమై ఆయన ప్రవచించినట్లుగానే జరుగుతున్నది.
2. చెడును, కీడును అనుమతించడానికి, అందులో పాల్గొనడానికి (షరియత్ లో) అనుమతి లేదు. చెడు మరియు కీడులను ఖండించాలి.
3. పాలకులు షరియాకు విరుద్ధంగా ఏదైనా చేస్తే, ఆ విషయంలో వారికి విధేయత చూపడం అనుమతించబడలేదు.
4. ముస్లిం పాలకునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయరాదు. ఎందుకంటే దాని కారణంగా అశాంతి, అవినీతి, లంచగొండితనం, అరాచకత్వం ప్రబలిపోతాయి, రక్తపాతం, ప్రజలకు రక్షణ లేకపోవడం సాధారణమైపోతాయి. దానికంటే పాలకుని చెడును సహించడం తేలికైనది.
5. సలాహ్ (నమాజు స్థాపించుట) అత్యంత గొప్ప విషయం. అదే అవిశ్వాసానికి మరియు విశ్వాసానికి మధ్య తేడా.

(3481)

(50) – عَنِ ابْنِ مَسْعُودٍ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «سَتَكُونُ أَثَرَةٌ وَأُمُورٌ تُنْكِرُونَهَا» قَالُوا: يَا رَسُولَ اللَّهِ فَمَا تَأْمُرُنَا؟ قَالَ: «تُؤَدُّونَ الحَقَّ الَّذِي عَلَيْكُمْ، وَتَسْأَلُونَ اللَّهَ الَّذِي لَكُمْ». [صحيح] - [متفق عليه]

(50) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నా తరువాత అత్యంత స్వార్థపరత్వము, మరియు మీరు ఇష్టపడని ఎన్నో విషయాలను చూస్తారు." అపుడు అక్కడ ఉన్నవారు "మరి (అటువంటి పరిస్థుతులలో) మా కొరకు మీ ఆదేశము ఏమిటి ఓ ప్రవక్తా ?" అని అడిగారు. దానికి ఆయన "మీ విధులను నిర్వర్తించండి, మీ హక్కుల కొరకు అల్లాహ్ ను ప్రార్థించండి" అన్నారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ముస్లిములపై పాలకులుగా వచ్చే వారిని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు – వారిలో కొందరు ముస్లిముల ధనాన్ని, మిగతా వ్యవహారాలను తమ గుత్తాధిపత్యములో ఉంచుకుంటారు, తమ ఇష్టం వచ్చినట్లు (విలాసాలకు) ఖర్చు చేస్తారు, ఆ ధనముపై, సంపదపై ముస్లిములకు ఉన్న హక్కును నిరాకరిస్తారు. మరియు వారిలో కొందరు ధర్మములో అభ్యంతరకరమైన పనులకు పాల్పడే వారు కూడా ఉంటారు. సహాబాలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా ప్రశ్నించారు "అటువంటి పరిస్థితులలో మమ్మల్ని ఏమి

చేయమంటారు, మా కొరకు మీ ఆదేశాము ఏమిటి ఓ ప్రవక్తా?" అని. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు "వారు (ఆ పాలకులు) ధనముపై, సంపదపై గుత్తాధిపత్యము కలిగి ఉండుట, పాలకుల మాట వినుట, వారికి విధేయత చూపుట మొదలైన మీ విధులను మీరు నిర్వర్తించకుండా అడ్డుకొన రాదు. మీరు సహనం వహించాలి. వారి మాట వినాలి, వారితో విభేధించవద్దు. వారికి విధేయత చూపండి. మరియు మీ హక్కుల కొరకు అల్లాహ్'ను ప్రార్థించండి – తద్వారా వారి లోపాలను సరి చేయమని, వారిలోని దుష్టత్వాన్ని, దుర్మార్గాన్ని, అధర్మాన్ని, అన్యాయాన్ని దూరం చేయమని,

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిం సమాజానికి (ఉమ్మత్'కు) చేసిన భవిష్యవాణి; వారు చెప్పినట్లుగానే ఈనాడు జరుగుతున్నది. ఇది వారి ప్రవక్తత్వానికి నిదర్శనము.
2. ఒక వ్యక్తికి కలుగబోయే నష్టాన్ని గురించిన జ్ఞానము (సమాచారము) మనకు ఉంటే దానిని అతనికి తెలియజేయాలనే అనుమతి ఇందులో ఉన్నది. తద్వారా అతడు దాని కొరకు ముందుగానే సన్నద్ధమై ఉంటాడు.
3. ఖుర్'ఆన్ మరియు సున్నత్'లను అంటిపెట్టుకుని ఉండుట – అటువంటి విభేదాల నుండి మరియు అటువంటి పరీక్షల నుండి

బయట పడుటకు ఒక మార్గము.

4. ఇందులో – పాలకులు అన్యాయానికి పాల్పడే వారైనా, ఒక సహేతుకమైన పద్ధతిలో వారి మాట వినాలని, వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయరాదనే హితబోధ ఉన్నది.
5. ఎదురయ్యే అనేక రకాల పరీక్ష సమయాలలో సున్నత్'ను అంటిపెట్టుకుని ఉండి జ్ఞానవంతంగా మెలగాలి.
6. వ్యక్తి తన విధులను తప్పనిసరిగా నెరవేర్చాలి, అతనిపై ఏ విధమైన అన్యాయం వచ్చి పడినప్పటికీ.
7. ఈ హదీసులో (షరియత్ యొక్క) ఒక నియమం తెలుస్తున్నది: వ్యక్తి రెండు హానికరమైన వాటినుండి ఎన్నుకోవలసి వస్తే, తక్కువ హానికరమైన దానిని, మరియు రెండు నష్టపూరితమైన వాటి నుండి ఎన్నుకోవలసి వస్తే తక్కువ నష్టం కలిగించేదానిని ఎన్నుకోవాలి.

(3156)

(51) – عَنْ عَبْدِ اللَّهِ بنِ عُمرَ رَضِيَ اللَّهُ عَنْهُما أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «كُلُّكُمْ رَاعٍ فَمَسْئُولٌ عَنْ رَعِيَّتِهِ، فَالأَمِيرُ الَّذِي عَلَى النَّاسِ رَاعٍ وَهُوَ مَسْئُولٌ عَنْهُمْ، وَالرَّجُلُ رَاعٍ عَلَى أَهْلِ بَيْتِهِ وَهُوَ مَسْئُولٌ عَنْهُمْ، وَالمَرْأَةُ رَاعِيَةٌ عَلَى بَيْتِ بَعْلِهَا وَوَلَدِهِ وَهِيَ مَسْئُولَةٌ عَنْهُمْ، وَالعَبْدُ رَاعٍ عَلَى مَالِ سَيِّدِهِ وَهُوَ مَسْئُولٌ عَنْهُ، أَلاَ فَكُلُّكُمْ رَاعٍ وَكُلُّكُمْ مَسْئُولٌ عَنْ رَعِيَّتِهِ». [صحيح] - [متفق عليه]

(51) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ప్రతి ఒక్కరు సంరక్షకుడు మరియు ప్రతి ఒక్కరూ తన వ్యక్తుల పట్ల బాధ్యత వహిస్తారు; ప్రజలపై పాలకునిగా ఉన్న వ్యక్తి సంరక్షకుడు, అతడు వారికి బాధ్యత వహిస్తాడు; మనిషి తన ఇంటిలో ఉన్న వారందరిపై సంరక్షకుడు మరియు అతడు వారికి బాధ్యత వహిస్తాడు; స్త్రీ తన భర్త ఇంటికి మరియు అతని పిల్లలకు సంరక్షకురాలు మరియు వారికి బాధ్యత వహిస్తుంది; దాసుడు తన యజమాని ఆస్తికి సంరక్షకుడు మరియు దానికి బాధ్యత వహిస్తాడు. మీలో ప్రతి ఒక్కరు సంరక్షకులు, మరియు మీలో ప్రతి ఒక్కరూ తన వ్యక్తుల పట్ల బాధ్యులు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా తెలియజేస్తున్నారు: సమాజంలో ప్రతి ముస్లింకు అతను శ్రద్ధ వహించాల్సిన మరియు విధిగా భరించాల్సిన బాధ్యత ఉంది. నాయకుడు లేదా పాలకుడు అల్లాహ్ తన బాధ్యతలో ఉంచిన వారిపై సంరక్షకుడు; వారి (ధార్మిక) చట్టాలను పరిరక్షించడం, వారికి ఎవరు అన్యాయం చేసినా వారి నుండి రక్షించడం, వారి శత్రువులతో పోరాడడం మరియు వారి హక్కులను వృధా చేయకపోవడం వంటి బాధ్యతలను కలిగి

ఉంటాడు. ప్రతి వ్యక్తీ అతని కుటుంబంలోని వ్యక్తులందరి పట్లా బాధ్యత కలిగి ఉంటాడు; వారిని పోషించడం, వారి పట్ల దయతో వ్యవహరించడం, వారికి బోధించడం మరియు వారికి క్రమశిక్షణ ఇవ్వడం వంటి బాధ్యతలను కలిగి ఉంటాడు. ప్రతి స్త్రీ తన భర్త ఇంటిలో – అతని ఇంటిని చక్కగా నిర్వహించుకోవటం, ఉత్తమ రీతిలో అతని పిల్లల పెంపకం నిర్వహించడం వంటివి భార్యకు బాధ్యతగా ఉంటాయి. ఈ విషయంలో ఆమె జవాబుదారీగా ఉంటుంది. సేవకుడు (దాసుడు, బానిస), మరియు ఉద్యోగి తమ యజమానుల సంపదకు బాధ్యత వహిస్తారు, వారి ఆధీనంలో ఉన్న వాటిని భద్రపరచడం మరియు వారికి సేవ చేయడం మొదలైనవి వారి బాధ్యతగా ఉంటాయి. వారు దానికి జవాబుదారీగా ఉంటారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ తన ఆధీనంలో ఉంచబడిన వాటిపై సంరక్షకులుగా ఉంటారు మరియు ప్రతి ఒక్కరూ తన సంరక్షణలో ఉన్న వ్యక్తులకు బాధ్యత వహిస్తారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ముస్లిం సమాజంలో బాధ్యతలు సర్వసాధారణం. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి అనుగుణంగా తమ బాధ్యతలు నెరవేర్చాలి.
2. ఇందులో స్త్రీ బాధ్యత చాలా ఔన్నత్యం గలది ఎందుకంటే ఆమె తన భర్త ఇంటికి సంబంధించిన హక్కును, తన పిల్లల పట్ల తన కర్తవ్యాలను ఉత్తమంగా నెరవేర్చాల్సిన బాధ్యత ఆమె పై ఉన్నది.

(52) – عن عائشة رضي الله عنها قالتْ: سمعتُ مِن رسولِ اللهِ صلى الله عليه وسلم يقول في بيتي هذا: «اللَّهُمَّ مَنْ وَلِيَ مِنْ أَمْرِ أُمَّتِي شَيْئًا فَشَقَّ عَلَيْهِمْ فَاشْقُقْ عَلَيْهِ، وَمَنْ وَلِيَ مِنْ أَمْرِ أُمَّتِي شَيْئًا فَرَفَقَ بِهِمْ فَارْفُقْ بِهِ». [صحيح] - [رواه مسلم]

(52) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : “ఇంటిలో ఉన్నపుడు, ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “ఓ అల్లాహ్! నా ఉమ్మత్ కు (సమాజానికి) సంబంధించిన ఏ విషయములోనైనా ఎవరికైనా అధికారాన్ని ఇచ్చినట్లయితే, అతడు దాని ద్వారా ప్రజలను కష్టాలకు, కఠిన పరిస్థితులకు గురిచేస్తే, నీవు కూడా అతడిని కఠిన్యానికి గురి చేయి. మరియు నా ఉమ్మత్ కు సంబంధించిన ఏ విషయములోనైనా ఎవరికైనా అధికారాన్ని ఇచ్చినట్లయితే, అతడు (ప్రజలను కష్టాలపాలు చేయకుండా) ప్రజలతో దయతో, కరుణతో స్నేహపూర్వకంగా ఉన్నట్లయితే, నీవు కూడా అతనిపై కృపతో, దయతో, అనుగ్రహముతో ఉండు”. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన దుఆ అందరికీ వర్తిస్తుంది. ఎవరైతే ముస్లిముల యొక్క వ్యవహారాలలో దేనినైనా నిర్వహించడానికి అధికారము పొందుతారో, అటువంటి

వారందరికీ వర్తిస్తుంది. ఆ వ్యవహారము చిన్నదైనా లేక పెద్దదైనా, అది ప్రజలందరికీ సంబంధించిన వ్యవహారమైనా లేక ప్రజలలో కొద్ది మందికి (ఒక సమూహానికి, ఒక తెగకు మొ.) సంబంధించిన వ్యవహారమైనా – అందులో అతడు ప్రజలను కష్టాలకు గురిచేసినట్లయితే లేక వారిని కఠిన పరిస్థితుల పాల్జేసినట్లయితే, వారి పట్ల కనికరం, దయ లేకుండా వ్యవహరించినట్లయితే, (అధికార స్థానం'లో ఉండి) అతడు ప్రజలతో ఏవిధంగానైతే వ్యవహరించాడో అల్లాహ్ అతడికి అదే విధంగా ప్రతిఫలాన్నిస్తాడు.

అలాగే ఇందులో, ఎవరైతే అధికారాన్ని పొందిన తరువాత, తద్వారా ప్రజలకు తగిన విధంగా సేవ చేస్తాడో, వారి వ్యవహారాలను న్యాయబద్ధంగా పరిష్కరిస్తాడో, చక్కదిద్దుతాడో అల్లాహ్ కూడా అతడి వ్యవహారాలను కూడా అదే విధంగా పరిష్కరిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఎవరైతే ముస్లింల యొక్క వ్యవహారాలలో దేనికైనా అధికారిగా నియమించబడితే, అతడు వారి పట్ల న్యాయపూరితంగా వ్యవహరించాలి, వారి పట్ల, కరుణ, దయ కలిగి ఉండాలి.
2. అధికారం పొందిన తరువాత వారు దాని ద్వారా ఎలా వ్యవహరిస్తారో, అల్లాహ్ వద్ద వారి ప్రతిఫలం కూడా అదే విధంగా ఉంటుంది.

3. అధికారం పొందిన తరువాత, ప్రజలతో న్యాయపూరితంగా, కనికరం, దయ, కరుణ కలిగి ఉండుటకు కొలమానం ఏమిటంటే, అది ఖుర్'ఆన్ మరియు సున్నత్ లకు విరుద్ధంగా, భిన్నంగా ఉండరాదు.

(5330)

(53) – عن تميم الداري رضي الله عنه أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قال: «الدِّينُ النَّصِيحَةُ» قُلْنَا: لِمَنْ؟ قَالَ: «لِلَّهِ وَلِكِتَابِهِ وَلِرَسُولِهِ وَلِأَئِمَّةِ الْمُسْلِمِينَ وَعَامَّتِهِمْ». [صحيح - [رواه مسلم]

(53) – తమీమ్ అద్'దారీ రజియల్లాహు అన్హు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారని ఉల్లేఖిస్తున్నారు: "ధర్మము ఒక నిష్కల్మషమైన బోధన, ఉపదేశం". మేము ఇలా అడిగాము: "ఎవరి కొరకు?" దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహ్ కొరకు, ఆయన గ్రంథం (ఖుర్'ఆన్) కొరకు, ఆయన సందేశహరుని కొరకు, ముస్లిముల విద్వాంసుల కొరకు మరియు సాధారణ ముస్లిములందరి కొరకు" అన్నారు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేసారు – ధర్మము నిష్కల్మషత్వము మరియు నిజాయితీలపై ఆధారపడి ఉంటుంది;

అల్లాహ్ ఆదేశించిన విధంగా, సంపూర్ణంగా అచరించబడుటకు గాను, అందులో ఎటువంటి తగ్గింపు, నిర్లక్ష్యము, మోసము, వంచనలకు పాల్పడకుండా ఉండాలి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను వారు ఇలా అడిగారు "ఈ ఉపదేశం ఎవరి కొరకు ఇవ్వబడింది?" అని. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు:

మొదటిది: ఈ ఉపదేశం పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ కొరకు ఇవ్వబడింది. ఆయన కొరకు ఆచరించే ఆచరణలలో నిజాయితీ, నిష్కల్మషత్వము ఉండాలి; ఎవరినీ, దేనినీ ఆయనకు సాటి కల్పించకుండా ఉండాలి, ఆయన ప్రభుతను (రుబూబియ్యత్ – కేవలం ఆయనే సర్వసృష్టికి ప్రభువు అనే విషయాన్ని) విశ్వసించాలి, కేవలం ఆయన మాత్రమే ఏకైక ఆరాధ్యుడు అనే విషయాన్ని (ఉలూహియ్యత్) విశ్వసించాలి, మరియు ఆయన యొక్క శుభ నామములను, ఆయన యొక్క గుణగణాలలో కేవలం ఆయన మాత్రమే ఏకైకుడు (అస్మా వస్సిఫాత్) అనే విషయాన్ని విశ్వసించాలి, ఆయన ఆదేశాలను శిరసావహించాలి మరియు ఆయనను విశ్వసించుట వైపునకు ప్రజలను ఆహ్వానించాలి.

రెండవది: ఆయన గ్రంథము కొరకు, అదే అల్ ఖుర్'ఆనుల్ కరీం. అది అల్లాహ్ యొక్క వాక్కు అని విశ్వసించాలి, ఖుర్'ఆన్ ఆయన

అవతరింపజేసిన చిట్టచివరి దైవ గ్రంథము అని విశ్వసించాలి, తన కంటే ముందు ఉన్న షరియత్'లను అన్నింటినీ రద్దు చేయు గ్రంథమని విశ్వసించాలి, దాని ఔన్నత్యాన్ని గుర్తించాలి, గౌరవించాలి, మనం దానిని పారాయణం చేయవలసిన విధంగా పారాయణం చేయాలి. ఇంకా, ఖుర్'ఆన్ యొక్క ఆదేశాల ప్రకారం మనం ఆచరించాలి, అందులోని మన అవగాహనకు అందని, అస్పష్ట వాక్యాలను (విషయాలను) కూడా విశ్వసించాలి, దాని వ్యతిరేకులు చేసే కలుషిత వివరణలను అడ్డుకోవాలి, ఆ గ్రంథాన్ని వ్యాప్తి చేయుటను, అందునుండి ఉత్పన్నమయ్యే శాస్త్రాలను వ్యాపింపజేయుటను, మరియు ఖుర్'ఆన్ యొక్క సందేశం వైపునను ప్రజలను ఆహ్వానించుటను (బాధ్యతగా) స్వీకరించాలి.

మూడవది: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నిష్కల్మషముగా, నిజాయితీగా ఉండుట, అంటే, ప్రవక్తల పరంపరలో ఆయన చిట్టచివరి ప్రవక్త అని మనం విశ్వసించాలి. ఆయన తీసుకు వచ్చిన సందేశాన్ని విశ్వసించాలి, ఆయన ఆదేశాలను శిరసావహించాలి, ఆయన నిషేధించిన వాటినుండి దూరంగా ఉండాలి, కేవలం ఆయన తీసుకు వచ్చిన సందేశం ఆధారంగానే అల్లాహ్ ను ఆరాధించాలి, ఆయన ఔన్నత్యాన్ని, ఆయన హక్కులను గౌరవించాలి, ఆయన పిలుపును విస్తరింపజేయాలి, ఆయన షరియత్'ను వ్యాపింపజేయాలి, ఆయన వ్యతిరేకులు ఆయనపై వ్యాపింపజేసే

అపనిందలను ఖండించాలి, అడ్డుకోవాలి.

నాలుగవది: ముస్లిముల యొక్క ఇమాముల పట్ల నిజాయితీ (ఇమాం అంటే జ్ఞానవంతుడు అని, నాయకుడు అని అర్థాలున్నాయి): అంటే, సత్యముపై వారికి అన్ని విధాలా సహకరించాలి, సహాయము చేయాలి – వారు సత్యాన్ని అనుసరించేందుకు, దాని పరిరక్షణ కొరకు. అల్లాహ్'ను, ఆయన ఆదేశాలను అనుసరించే విషయాలలో వారి మాటలు వినాలి మరియు వారితో గొడవ పడరాదు.

ఐదవది: ముస్లిముల పట్ల నిష్కల్మషంగా, నిజాయితీగా ఉండాలి: అంటే మనం వారికి మంచి చేసే విషయంలో మరియు వారిని మంచి వైపునకు ఆహ్వానించే విషయంలో. అలాగే వారికి చెడు, కీడు, నష్టము తలపెట్టే విషయాలకు దూరంగా ఉండాలి. వారికి ఇష్టమైన దానిని మనం కూడా ఇష్టపడాలి, ధర్మనిష్ట, ధార్మికత, మరియు భక్తి, విశ్వాసము, మొదలైన విషయాలలో వారికి సహకరించాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో సదుపదేశం, బోధన, సలహా ఇస్తూ ఉండాలనే ఆదేశం అందరి కొరకు ఉన్నది.
2. సదుపదేశానికి ధర్మములో ఉత్తమ స్థానము ఉన్నది.
3. ధర్మము – విశ్వాసాలు, ఉపదేశాలు, ఆదేశాలు మరియు ఆచరణలతో కూడినదై ఉంటుంది.

4. ఇందులో, ఎవరికైతే సందేశం ఇవ్వబడుతున్నదో, మోసానికి పాల్పడ రాదనే సందేశము, స్వీయ ఆత్మ పరిశీలన, పరిశుద్ధత కొరకు సందేశము మరియు అందరికీ మంచి చేయాలనే సంకల్పము ఉండాలి అనే సందేశము ఉన్నాయి.
5. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి అమోఘమైన బోధన విధానం మనకు కనిపిస్తుంది. ఏదైనా విషయాన్ని ముందుగా వారు సంక్షిప్తంగా పేర్కొంటారు. తరువాత దానిలోని ప్రతి అంశాన్ని వివరంగా విశదీకరిస్తారు.
6. విషయాలను వాటి ప్రాధాన్యక్రమంలో ఉంచుట (ముఖ్య విషయాలెప్పుడూ, ముఖ్యమైనవిగానే ఉంటాయి): ఇందులో మనకు ముందుగా ఈ ఉపదేశం పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ కొరకు ఇవ్వబడింది అని పేర్కొన్నారు. తరువాత అల్లాహ్ గ్రంథానికి, తరువాత ఆయన సందేశహరునికి, తరువాత ముస్లిముల ఇమాముల కొరకు చివరగా సాధారణ ముస్లిములందరి కొరకు అని పేర్కొన్నారు.

(4309)

(54) – عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: تَلَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ هَذِهِ الْآيَةَ: {هُوَ الَّذِي أَنْزَلَ عَلَيْكَ الْكِتَابَ مِنْهُ آيَاتٌ مُحْكَمَاتٌ هُنَّ أُمُّ الْكِتَابِ وَأُخَرُ مُتَشَابِهَاتٌ فَأَمَّا الَّذِينَ فِي قُلُوبِهِمْ زَيْغٌ فَيَتَّبِعُونَ مَا تَشَابَهَ مِنْهُ ابْتِغَاءَ الْفِتْنَةِ وَابْتِغَاءَ

تَأْوِيلِهِ، وَمَا يَعْلَمُ تَأْوِيلَهُ إِلَّا اللَّهُ، وَالرَّاسِخُونَ فِي الْعِلْمِ يَقُولُونَ آمَنَّا بِهِ كُلٌّ مِنْ عِنْدِ رَبِّنَا وَمَا يَذَّكَّرُ إِلَّا أُولُو الْأَلْبَابِ} [آل عمران: 7]. قَالَتْ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «فَإِذَا رَأَيْتِ الَّذِينَ يَتَّبِعُونَ مَا تَشَابَهَ مِنْهُ فَأُولَئِكَ الَّذِينَ سَمَّى اللهُ، فَاحْذَرُوهُمْ». [صحيح] - [متفق عليه]

(54) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు {ఆయన (అల్లాహ్)యే నీపై (ఓ ము'హ మ్మద్!) ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్ను) అవతరింప జేశాడు, ఇందులో కొన్ని స్పష్టమైన అర్థమిచ్చే ఆయతులు (ము'హ్కమాత్) ఉన్నాయి. అవి ఈ గ్రంథానికి మూలాలు. మరికొన్ని అస్పష్టమైనవి (ముతషాబిహాత్) ఉన్నాయి కావున తమ హృదయాలలో వక్రత ఉన్నవారు సంక్షోభాన్ని రేకెత్తించటానికి మరియు గూఢార్థాలను ఆపేక్షించి ఎల్లప్పుడూ అస్పష్టమైన వాటి వెంటపడతారు. వాటి అసలు అర్థం అల్లాహ్కు తప్ప మరెవ్వరికీ తెలియదు. కానీ పరిపక్వ జ్ఞానం గలవారు: "మేము దీనిని విశ్వసించాము, ప్రతి ఒక్కటీ మా ప్రభువు వద్ద నుండి వచ్చినదే!" అని అంటారు. జ్ఞానవంతులు తప్ప ఇతరులు వీటిని గ్రహించలేరు.} (సూరహ్ అల్ ఇమ్రాన్ 3:7). ఆయిషా రజియల్లాహు అన్హా ఇంకా ఇలా అన్నారు: "(ఆ ఆయతును పఠించిన) తరువాత ఆయన ఇలా అన్నారు: " కనుక అస్పష్టమైన (ముతషాబిహాత్) ఆయతులను అనుసరించే వారిని గనుక నీవు

చూసినట్లయితే, అటువంటి వారికి అల్లాహ్ ఒక పేరునిచ్చినాడు (హృదయాలలో వక్రత ఉన్నవారు అని). వారి పట్ల జాగ్రత్తగా ఉండు".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు:{ఆయన (అల్లాహ్)యే నీపై (ఓ ము'హ మ్మద్!) ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్ను) అవతరింప జేశాడు, ఇందులో కొన్ని స్పష్టమైన అర్థమిచ్చే ఆయతులు (ము'హ్కమాత్) ఉన్నాయి. అవి ఈ గ్రంథానికి మూలాలు. మరికొన్ని అస్పష్టమైనవి (ముతషాబిహాత్) ఉన్నాయి కావున తమ హృదయాలలో వక్రత ఉన్నవారు, సంక్షోభాన్ని రేకెత్తించటానికి మరియు గూఢార్థాలను అపేక్షించి ఎల్లప్పుడూ అస్పష్టమైన వాటి వెంటపడతారు. వాటి అసలు అర్థం అల్లాహ్కు తప్ప మరెవ్వరికీ తెలియదు. కానీ పరిపక్వ జ్ఞానం గలవారు:"మేము దీనిని విశ్వసించాము, ప్రతి ఒక్కటీ మా ప్రభువు వద్ద నుండి వచ్చినదే!" అని అంటారు. జ్ఞాన వంతులు తప్ప ఇతరులు వీటిని గ్రహించలేరు.} (సూరహ్ అల్ ఇమ్రాన్ 3:7). ఇందులో అల్లాహ్ సుబ్'హానహూ వ త'ఆలా తానే తన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పై దివ్య ఖుర్'ఆన్ను అవతరింపజేసినాను అని అంటున్నాడు; అందులో విస్పష్టమైన ఆయతులు ఉన్నాయని, వాటిలోని ఆదేశాలు, మరియు నిబంధనలలో

ఎటువంటి అస్పష్టత లేనివి అని అంటున్నాడు. అవి దివ్య గ్రంథానికి పునాది వంటివి, మరియు నిర్దేశకాల (reference) వంటివి (దిశా నిర్దేశము చేయునటువంటివి). ఆయతుల మధ్య అనంగీకార సందర్భాలలో ఇవి (సరియైన అర్థం వైపునకు) దిశా నిర్దేశము చేస్తాయి. అదే విధంగా దివ్య ఖుర్'ఆన్ లోని కొన్ని ఆయతులు ఒకటి కంటే ఎక్కువ అర్థాలనిచ్చే సంభావ్యత కలిగినవి ఉన్నాయి. కనుక అవి కొంతమంది ప్రజలను (వెంటనే అర్థం కాక) అస్పష్టతకు గురి చేయవచ్చు, లేక ఈ ఆయతుల మధ్య మరియు ఇతర ఆయతుల మధ్య సమన్వయం లేదు అనిపించవచ్చు. అటువంటి ఆయతుల పట్ల ప్రజలు ఏవిధంగా వ్యవహరిస్తారో అల్లాహ్ తెలియజేస్తున్నాడు. అటువంటి ఆయతుల సరియైన అర్థాన్ని తెలుసుకునే క్రమంలో కొందరు, పునాదుల వంటి ఆయతులను (సంప్రదించకుండా) వదిలి వేస్తారు. తమ అవగాహనకు దగ్గరగా ఉన్న అర్థాన్ని తీసుకుంటారు. ఆ విధంగా ప్రజలలో సందేహాలను రేకెత్తిస్తారు, వారిని అపమార్గం పట్టిస్తారు. అలాగే ఎవరైతే తమ జ్ఞానములో స్థిరంగా ఉంటారో, వారు ఈ (ఒకటి కంటే ఎక్కువ అర్థాలను ఇచ్చే) ఆయతులను గురించి ఎరుగుదురు. వారు పునాదుల వంటి ఆయతుల దిశా నిర్దేశములో వాటి అర్థాన్ని గ్రహిస్తారు, మరియు వాటిలో అస్పష్టతగానీ, సమన్వయలోపం గానే ఏమీ లేదని, అవి సర్వ శక్తిమంతుడూ, సర్వోత్కృష్టుడూ అయిన అల్లాహ్

తరఫునుండి అని విశ్వసిస్తారు. అయితే స్వాస్థ్యమేధస్సు గలవారు మాత్రమే దాని నుండి గ్రహిస్తారు మరియు నేర్చుకుంటారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసుల మాత (ఉమ్ముల్ మోమినీన్) ఆయిషా రజియల్లాహు అన్హా తో ఒకవేళ తను ఆ విధంగా దివ్య ఖుర్'ఆన్ లోని అస్పష్టమైన ఆయతుల వెంట పడేవారిని గనుక చూసినట్లైతే, వారిని గురించి అల్లాహ్ ఒక పేరునిచ్చినాడు (హృదయాలలో వక్రత ఉన్నవారు) అని, వారితో జాగ్రత్తగా ఉండమని అన్నారు, వారు చెప్పేది విన వద్దు అని అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. దివ్య ఖుర్'ఆన్ లో విస్పష్టమైన (అల్-ముహ్'కమ్) ఆయతులు: వీటి ప్రాముఖ్యతలో గాని, లేక వీటి అర్థములో గానీ ఎటువంటి సందేహము, లేక అస్పష్టత ఎంత మాత్రమూ లేనటువంటి ఆయతులు.
2. దివ్య ఖుర్'ఆన్ లో అస్పష్టమైన (అల్-ముతషాబిహ్) ఆయతులు: ఇవి ఒకటి కంటే ఎక్కువ అర్థాలను కలిగి ఉండే ఆయతులు. వీటిని అనుసరించడానికి, వీటిని గురించి నేర్చుకోవడానికి సరియైన అవగాహన, ఆలోచన, పరిజ్ఞానము అవసరం.
3. ఇందులో – ఎవరి హృదయాలలోనైతే వక్రత ఉన్నదో వారితో,

మరియు మోసపూరిత వ్యక్తులతో కలవడం, వారి సాంగత్యములో కూర్చొనుట చేయరాదని, అలాగే (ధర్మానుసరణలో) ప్రజలకు కష్టాలను కలుగజేసే వారితోనూ, వారిలో సందేహాలు, అనుమాలు రేకెత్తించే వారితోనూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక ఉన్నది.

4. ఆయతు చివరన సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా అన్నాడు {జ్ఞానవంతులు తప్ప ఇతరులు వీటిని గ్రహించలేరు} అని. దీని ద్వారా అల్లాహ్ హృదయాలలో వక్రత ఉన్నవారిని బహిర్గతం చేసాడు, మరియు ధర్మానుసరణలో స్థిరపాదులై ఉన్నవారిని ప్రశంసించినాడు. అంటే, సరియైన అవగాహన, ఆలోచన, పరిజ్ఞానముల సహాయంతో కాకుండా తమ మనసుకు నచ్చిన విధంగా భాష్యం చెప్పే వారు జ్ఞానవంతుల పరిధిలోని వారు కారు.
5. హృదయాలలో వక్రత జనించడానికి కారణాలలో, సరియైన అవగాహన, ఆలోచన, పరిజ్ఞానము లేకుండా అస్పష్ట విషయాల వెంట పడుట ఒకటి.
6. దివ్య ఖుర్'ఆన్ లో అస్పష్టమైన ఆయతులను అర్థం చేసుకోవడానికి, వాటిని మూల స్తంభాలవంటి విస్పష్టమైన ఆయతుల వైపునకు మరలించుట (వాటి దిశా నిర్దేశములో ఆ ఆయతులను అర్థం చేసుకొనుట) ప్రతివారిపై విధి.
7. దివ్య ఖుర్'ఆన్ లో కొన్ని విస్పష్టమైన ఆయతులు, మరికొన్ని

స్పష్టత లేని ఆయతులు ఉండుట అనేది స్థిరపరిజ్ఞానము గల విశ్వాసులను మరియు అపమార్గము పాలైన వారిని గుర్తించడానికి ప్రజల కొరకు ఒక పరీక్ష వంటిది.

8. దివ్య ఖుర్'ఆన్ లో అస్పష్టమైన ఆయతుల ఉనికి: ఇది సాధారణ ప్రజలపై జ్ఞానవంతుల ఔన్నత్యాన్ని చాటి చెపుతుంది. అలాగే మానవుని బుద్ధి ఎంత లోపభూయిష్టమైనదో తెలియజేస్తుంది. కనుక (మానవుడు) తన అశక్తతను గ్రహించి అన్నివేళలా తన సృష్టికర్త విధేయతలో ఉండాలనే సూచన ఉన్నది.
9. ఇందులో - జ్ఞానములో స్థిరపాదులై ఉండుట యొక్క ఘనత మరియు దాని యొక్క అవసరం తెలుస్తున్నది.
10. ఆయతులో {వాటి అసలు అర్థం అల్లాహ్‌కు మరియు పరిపక్వ జ్ఞానం గలవారికి తప్ప మరెవ్వరికీ తెలియదు} అనే భాగముపై దివ్య ఖుర్'ఆన్ విశ్లేషకుల పక్షమునకు సంబంధించి రెండు విషయాలు ఉన్నాయి: ఎవరైతే 'అల్లాహ్'కు తప్ప' అనే పదం వద్ద ఆగుతారో, దాని అర్థం ఏమిటంటే; కొన్ని విషయాలు ఎటువంటివి అంటే వాటి వాస్తవిక జ్ఞానమును అర్థం చేసుకోవడానికి మనవద్ద మరింకే సాధనం కూడా లేనటువంటివి (అంటే వాటి సంపూర్ణ జ్ఞానము కేవలం అల్లాహ్ వద్దనే ఉంటుంది). ఉదాహరణకు ఆత్మ మరియు దానికి సంబంధించిన ఆజ్ఞలు, ఆదేశాలు, ఇంకా ప్రళయ

ఘడియ ను గురించిన జ్ఞానము. ఎవరైతే ధార్మిక జ్ఞానములో స్థిరపాదులై ఉంటారో వారు దీనిని విశ్వసిస్తారు, ఈ విషయాల జ్ఞానమును అల్లాహ్'కు మాత్రమే వదిలి వేస్తారు. ఆవిధంగా అల్లాహ్ కు విధేయత ప్రకటించి విధేయులై ఉంటారు. అలాగే ఎవరైతే 'అల్లాహ్'కు తప్ప' అనే పదం వద్ద ఆగకుండా ముందుకు సాగుతారో, దాని అర్థము: ఆయతుల అర్థము, భావము మరియు వివరణ – వీటి యొక్క జ్ఞానము అల్లాహ్ వద్ద ఉంటుంది మరియు ఆయన ఎవరినైతే ఎంచుకుంటాడో, అటువంటి జ్ఞానవంతులకు, ఉలమాలకు, విద్వాంసులకు కూడా ఉంటుంది. వారు స్పష్టత లేని ఆయతులను మూల స్తంభాల వంటి విస్పష్టమైన ఆయతుల వైపునకు మరలించి వాటి దిశా నిర్దేశములో ఆ ఆయతులను అర్థం చేసుకుంటారు.

(65062)

(55) – عن أبي سعيد الخُدْرِيِّ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ صلى الله عليه وسلم يقول: «مَنْ رَأَى مِنْكُمْ مُنْكَرًا فَلْيُغَيِّرْهُ بِيَدِهِ، فَإِنْ لَمْ يَسْتَطِعْ فَبِلِسَانِهِ، فَإِنْ لَمْ يَسْتَطِعْ فَبِقَلْبِهِ، وَذَلِكَ أَضْعَفُ الْإِيمَانِ». [صحيح] - [رواه مسلم]

(55) – అబూ సయీద్ ఖుద్రి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : " ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుతుండగా నేను విన్నాను: "మీలో ఎవరైనా చెడును చూసినట్లయితే, దానిని అతడు చేతితో ఆపాలి,

ఒకవేళ అలా చేయగలిగే సమర్థత లేనట్లయితే, దానిని అతడు నోటితో ఆపాలి, ఒకవేళ అలా ఆపగలిగే సమర్థత కూడా లేనట్లైయితే దానిని అతడు తన మనసుతో ఆపని చేయాలి; అది విశ్వాసము యొక్క అత్యంత బలహీన స్థాయి. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ నిషేధించిన ప్రతి చెడును, ప్రతి ఒక్కరూ తన సమర్థతను బట్టి ఆపాలి అని ఆదేశిస్తున్నారు. ఒకవేళ అతడు ఏదైనా చెడును చూసినట్లయితే, అతడు దానిని చేతితో ఆపగలిగే సామర్థ్యం కలిగి ఉంటే (అంటే దానిని చేతితో అడ్డుకోగలిగే సామర్థ్యం కలిగి ఉంటే) అతడు తప్పనిసరిగా అలా చేయాలి. ఒకవేళ అతడు చేతితో ఆ చెడును ఆపలేకపోతే, అతడు ఆ పనిని తన నాలుకతో ఆపాలి. (నాలుకతో ఆపడం అంటే) ఆ చెడును చేస్తున్న వానికి అతడు చేస్తున్నది చెడు అని, తద్వారా అతడు కలుగజేస్తున్న కీడును గురించి అతడికి వివరించాలి, అతడికి మంచి వైపునకు మార్గ దర్శనం చేయాలి. ఒకవేళ అతనిలో అంత సమర్థత కూడా లేనట్లయితే, అపుడు కనీసం అతడు తన మనసులోనైనా ఆ జరుగుతున్న చెడును అసహ్యించుకుని, దానిని అడ్డుకోగలిగే సమర్థత గనక తనకు ఉండి ఉంటే దానిని తప్పనిసరిగా అడ్డుకుంటాను అని సంకల్పం చేసుకోవాలి. చెడును అడ్డుకుని, దానిని మార్చగలిగే సామర్థ్యపు స్థాయిలలో, మనసు యొక్క

స్థాయి అత్యంత బలహీనమైన స్థాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చెడును అడ్డుకుని దానిని మార్చే సామర్థ్యపు స్థాయిలకు సంబంధించి ఈ హదీసు ఒక ప్రకటన వంటిది.
2. ఇందులో చెడును అడ్డుకుని దానిని మార్చే సమర్థత, సామర్థ్యములకు సంబంధించి ఒక క్రమానుగతం కనిపిస్తుంది.
3. చెడును అడ్డుకొనుట అనేది ధర్మములో ఒక ఉత్తమమైన అధ్యాయము వంటిది. అది ఒక ముస్లిం నుండి ఎన్నటికీ దూరం కాదు. కనుక తన శక్తి, సామర్థ్యము, సమర్థతలను అనుసరించి తన ఎదుట జరిగే చెడును అడ్డుకొనుట ప్రతి ముస్లిం యొక్క విధి.
4. మంచి చేయమని ఆదేశించుట, చెడును నిరోధించు విశ్వాసపు ముఖ్య లక్షణాలు. మరియు విశ్వాసములో హెచ్చుతగ్గులు ఉంటాయి.
5. చెడును నిరోధించడానికి అవసరమైన ముఖ్య విషయం ఏమిటంటే: అది చెడు అనే జ్ఞానము కలిగి ఉండుట.
6. చెడును అడ్డుకుని దానిని మార్చే విషయానికి సంబంధించి ఒక ముఖ్య నియమం: అదేమిటంటే, ఒక చెడు దాని కంటే ఎక్కువ చెడుకు దారి తీయరాదు.
7. చెడును అడ్డుకొనుట, దానిని ఆపుట అనేది ఒక విధానం ప్రకారం,

కొన్ని నియమాలను అనుసరించి జరగాలి. ప్రతి ముస్లిం వాటిని నేర్చుకోవాలి.

8. ఒక విషయాన్ని చెడుగా నిర్ధారించి, దానిని నిరాకరించడానికి రాజకీయ విధానం, లోతైన అవగాహన మరియు జ్ఞానము అవసరం.
9. మనస్సులోనైనా చెడును నిరాకరించక పోవడం – అది విశ్వాసపు బలహీనతను సూచిస్తుంది.

(65001)

(56) – عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ رَضِيَ اللَّهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَثَلُ القَائِمِ عَلَى حُدُودِ اللَّهِ وَالوَاقِعِ فِيهَا، كَمَثَلِ قَوْمٍ اسْتَهَمُوا عَلَى سَفِينَةٍ، فَأَصَابَ بَعْضُهُمْ أَعْلاَهَا وَبَعْضُهُمْ أَسْفَلَهَا، فَكَانَ الَّذِينَ فِي أَسْفَلِهَا إِذَا اسْتَقَوْا مِنَ المَاءِ مَرُّوا عَلَى مَنْ فَوْقَهُمْ، فَقَالُوا: لَوْ أَنَّا خَرَقْنَا فِي نَصِيبِنَا خَرْقًا وَلَمْ نُؤْذِ مَنْ فَوْقَنَا، فَإِنْ يَتْرُكُوهُمْ وَمَا أَرَادُوا هَلَكُوا جَمِيعًا، وَإِنْ أَخَذُوا عَلَى أَيْدِيهِمْ نَجَوْا، وَنَجَوْا جَمِيعًا». [صحيح] - [رواه البخاري]

(56) – అన్'ను'మాన్ బిన్ బషీర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: అల్లాహ్ నిర్దేశించిన హద్దులలో నిలిచి ఉండేవారి, మరియు వాటి లోపలే ఉండిపోయేవారి ఉపమానం ఓడపై (ఎక్కే ముందు పై అంతస్థులో ఎవరు ఉండాలి అని) లాటరీ వేయువాని వంటిది. అలా కొందరు ఓడ పై అంతస్థులో ఉంటారు, కొందరు ఓడ క్రింది అంతస్థులో ఉంటారు. త్రాగు నీటి కొరకు క్రింది

అంతస్థులోని వారు పై అంతస్థుకు వెళ్ళినపుడు అక్కడ ఉన్నవారిని దాటుకుంటూ వెళ్ళవలసి వచ్చేది. దానితో వారు (క్రింది అంతస్తు వారు) ఇలా అన్నారు "ఓడలో మనం ఉంటున్న భాగములోనే ఒక రంధ్రము చేస్తే (త్రాగు నీటి కొరకు) మన పై ఉంటున్నవారికి ఇబ్బంది కలిగించము కదా". ఒకవేళ వారిని (క్రింది అంతస్తు వారిని) వారు కోరిన విధంగా చేయడానికి వదిలేస్తే, అందరూ మునిగిపోతారు. ఒకవేళ దానిని (విషయాన్ని ఆపితే) తమ చేతులలోనికి తీసుకుంటే వారితో పాటు అందరూ రక్షింపబడతారు. [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – అల్లాహ్ విధించిన హద్దులలో నిలిచి ఉండే వారిని గురించి, అల్లాహ్ యొక్క ఆదేశాలపై స్థిరంగా ఉండే వారిని గురించి, మంచిని చేయమని ఆదేశించే వారి గురించి మరియు చెడును నిషేధించే వారి గురించి ఒక (అద్భుతమైన) ఉపమానం ద్వారా వివరిస్తున్నారు. అల్లాహ్ విధించిన హద్దులలో స్థిరంగా నిలిచి ఉండేవారి; మరియు సత్కార్యాలు చేయుటను వదిలి వేసి, దుష్కార్యాలకు, దుర్మార్గానికి పాల్పడేవారి – మరియు వారి కారణంగా సమాజపు ముక్తి మరియు రక్షణలపై పడే ప్రభావముల యొక్క ఉపమానము ఎటువంటిదంటే – ఓడ లోనికి ఎక్కే ముందు

ఎవరు ఓడ పై అంతస్థులో కూర్చోవాలి, మరియు ఎవరు ఓడ క్రింది అంతస్థులో కూర్చోవాలి అని లాటరీ వేసుకున్న ప్రజలవంటిది. వారిలో కొందరు ఓడ పై భాగాన కూర్చోవడాన్ని గెలుచుకున్నారు, మరి కొందరు ఓడ క్రింది భాగములో కూర్చోవడాన్ని గెలుచుకున్నారు. క్రింది భాగాన కూర్చొన్న వారు త్రాగు నీటి కొరకు పై భాగానికి వెళ్ళినపుడు, అక్కడ ఉన్న వారిని దాటుకుంటూ వెళ్ళవలసి వచ్చేది. అందుకని క్రింది భాగములో కూర్చొన్నవారు ఇలా అనుకున్నారు: "ఒకవేళ మనం ఉంటున్న క్రింది భాగములోనే ఒక రంధ్రము చేసుకుంటే, మన పైన ఉన్న వారికి కష్టం కలిగించకుండా అందులో నుంచే మనం నీటిని తీసుకోవచ్చు; ". ఒకవేళ పైన ఉన్నవారు, క్రింద ఉన్న వారిని అలా చేయడానికి వదిలివేస్తే, వారందరితో పాటు ఓడ పూర్తిగా మునిగి పోతుంది. ఒకవేళ వారు (పైన ఉన్నవారు) లేచి నిలబడి వారిని అలా చేయకుండా వారించి, వారిని అడ్డుకుంటే, అక్కడున్న రెండు సమూహాలు కూడా రక్షించబడతాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో మంచి చేయమని ఆదేశించడం మరియు చెడును నిషేధించడం యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది.
2. ఉదాహరణలు మరియు ఉపమానాల ద్వారా విషయాన్ని బోధించే పద్ధతి, విషయం యొక్క అర్థాన్ని, భావాన్ని సాకారంగా

మనసుకు అర్థం అయ్యేలా చేస్తుంది.

3. నిరోధం , హద్దులు లేకుండా బాహాటంగా చేయబడే చెడు అతి ప్రమాదకరం, అది అందరికీ హాని కలుగజేస్తుంది.
4. దుష్కార్యాలకు, దుర్మార్గానికి పాల్పడే వారిని అలాగే వదిలి వేయడం సమాజపు వినాశానికి దారితీస్తుంది. వారు భూమిపై అరాచకత్వాన్ని సృష్టిస్తారు.
5. చెడు నడత మరియు మంచి సంకల్పము – ఇవి మంచి పని చేయడానికి ఎన్నడూ సరిపోవు.
6. ముస్లిం సమాజంలో బాధ్యత అనేది పంచుకోబడుతుంది – ఎవరో ఒక్కరిపై మోపబడదు.
7. ప్రైవేటుగా జరిగే పాపాలు నిరోధించబడకపోతే, అవి ప్రజలకు హింసగా అవుతాయి.
8. పాపపు పనులకు, దుష్ట కార్యాలకు ఒడిగట్టేవారు కపటులు చేసే మాదిరిగా తమ చెడును సమాజానికి చేస్తున్న మంచిగా చూపిస్తారు.

(3341)

(57) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَنْ دَعَا إِلَى هُدًى كَانَ لَهُ مِنَ الْأَجْرِ مِثْلُ أُجُورِ مَنْ تَبِعَهُ، لَا يَنْقُصُ ذَلِكَ مِنْ أُجُورِهِمْ شَيْئًا، وَمَنْ دَعَا إِلَى ضَلَالَةٍ كَانَ عَلَيْهِ مِنَ الْإِثْمِ مِثْلُ آثَامِ مَنْ تَبِعَهُ، لَا يَنْقُصُ ذَلِكَ مِنْ آثَامِهِمْ شَيْئًا». [صحيح] - [رواه مسلم]

(57) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే సన్మార్గం వైపునకు ఆహ్వానిస్తాడో, అతనికి – ఆ మార్గాన్ని అనుసరించిన వారి పుణ్యమును పోలినంత పుణ్యము లభిస్తుంది; (ఆ మార్గమును అనుసరించిన) వారి పుణ్యములలో ఏ మాత్రమూ తక్కువ చేయబడదు. మరియు ఎవరైతే మార్గభ్రష్టత్వము వైపునకు ఆహ్వానిస్తాడో, అతనికి - దానిని అనుసరించిన వారి పాపములను పోలినంత పాపము లభిస్తుంది; (ఆ మార్గమును అనుసరించిన) వారి పాపములలో ఏ మాత్రమూ తక్కువ చేయబడదు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పష్ట పరిచినారు – ఎవరైతే ప్రజలకు సత్యమార్గము వైపునకు మరియు శుభము గల మార్గము వైపునకు, తన మాటల ద్వారా కానీ లేక తన ఆచరణల ద్వారా కానీ, మార్గదర్శకము చేసినా, లేక వారికి ఆ మార్గము వైపునకు దారి చూపినా, లేక ప్రోత్సహించినా, ప్రేరేపించినా – ఆ మార్గమును అనుసరించిన వారికి లభించిన పుణ్యాన్ని పోలినంత పుణ్యము అతనికి కూడా లభిస్తుంది – అయితే ఆ మార్గమును అనుసరించిన వారి పుణ్యములో కొద్దిగా కూడా తగ్గించబడదు. ఎవరైతే ప్రజలకు అసత్య మార్గము వైపునకు మరియు మార్గభ్రష్టత్వము వైపునకు, చెడు

మరియు పాపము కలిగిన మార్గము వైపునకు లేదా షరియత్ అనుమతి లేని దాని వైపునకు (హరామ్ వైపునకు) తన మాటల ద్వారా కానీ లేక తన ఆచరణల ద్వారా కానీ, ప్రజలకు మార్గదర్శకము చేసినా, లేక వారికి ఆ మార్గము వైపునకు దారి చూపినా, లేక ప్రోత్సహించినా, ప్రేరేపించినా – ఆ భారము అతనిపై ఉంటుంది అలాగే ఆ మార్గమును అనుసరించిన వారికి లభించిన పాపాన్ని పోలినంత పాపము అతనికి లభిస్తుంది – అయితే ఆ మార్గమును అనుసరించిన వారి పాపములలో కొద్దిగా కూడా తగ్గించబడదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో సన్మార్గము వైపునకు ఆహ్వానించుట అనే ఆచరణ, అది చిన్నదైనా, లేక పెద్దదైనా, దాని యొక్క ఘనత తెలుస్తున్నది, మరియు ఆహ్వానించు వాని కొరకు – ఆ మార్గమును అనుసరించి ఆచరించిన వాని పుణ్యాన్ని పోలిన పుణ్యము ఉంది. అది (తన దాసులపై) అల్లాహ్ యొక్క అనంతమైన కృప, అనుగ్రహం మరియు పరిపూర్ణమైన కరుణ.
2. అలాగే ఇందులో మార్గభ్రష్టత్వము వైపునకు ఆహ్వానించుట ఎంత ప్రమాదకరమైన విషయమో తెలుస్తున్నది; అది చిన్నదైనా లేక పెద్దదైనా. ఆహ్వానించు వానిపై – ఆ మార్గమును అనుసరించి ఆచరించిన వాని భారమంతా ఉంటుంది.

3. ప్రతిఫలం ఎప్పుడూ ఆచరణను పోలి ఉంటుంది. ఎవరైతే మంచి వైపునకు, శుభం వైపునకు ఆహ్వానిస్తాడో – దానిని ఆచరించిన వాని ప్రతిఫలానికి సమానమైన ప్రతిఫలం అతనికి కూడా లభిస్తుంది; అలాగే ఎవరైతే చెడు వైపునకు, కీడు వైపునకు ఆహ్వానిస్తాడో – దానిని ఆచరించిన వాని పాపభారం వంటిదే అతనిపై కూడా పడుతుంది, దానికి (ఆ కీడు, లేక చెడుకు) సమానమైన ప్రతిఫలం దాని వైపునకు ఆహ్వానించిన వానికి లభిస్తుంది.
4. బహిరంగంగా గానీ చాటుగా గానీ పాపపు పనులకు పాల్పడడం నుంచి దూరంగా ఉండాలి. ఒక ముస్లిం ప్రజలు తనను గమనిస్తున్నారని, వారు తనను అనుకరించే ప్రమాదం ఉన్నదన్న విషయం గుర్తుంచుకోవాలి. తాను పాపపు పనులకు పాల్పడడం చూసి ఎవరైనా ఆ పనులకు పాల్పడితే, ఆ భారమంతా ఇతనిపై ఉంటుంది – వారిని ఆ పాపపు పనులకు పాల్పడేలా నేరుగా ప్రోత్సహించకపోయినా సరే.

(3373)

(58) – عن أبي مسعود الأنصاري رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: إِنِّي أُبْدِعَ بِي فَاحْمِلْنِي، فَقَالَ: «مَا عِنْدِي»، فَقَالَ رَجُلٌ: يَا رَسُولَ اللهِ، أَنَا أَدُلُّهُ عَلَى مَنْ يَحْمِلُهُ، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَنْ دَلَّ عَلَى خَيْرٍ فَلَهُ مِثْلُ أَجْرِ فَاعِلِهِ». [صحيح] - [رواه مسلم]

(58) – అబీ మస్'ఊద్ అల్ అన్సారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి "నేను సవారీ చేసి వచ్చిన జంతువు చనిపోయింది. కనుక నాకొక సవారీ జంతువును సమకూర్చండి" అన్నాడు. దానికి ఆయన "నా వద్ద (జంతువు) లేదు" అన్నారు. ఒక వ్యక్తి (లేచి) "ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరికైతే ఇతనికి సవారీ జంతువును ఇవ్వగలగే స్తోమత ఉన్నదో, ఇతణ్ణి అతని వద్దకు మార్గదర్శకం చేస్తాను" అన్నాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం "ఎవరైతే ఒక మంచి వైపునకు మార్గదర్శకం చేస్తారో, అతనికి ఆ మంచి పనిని ఆచరించిన వానితో సమానంగా ప్రతిఫలం లభిస్తుంది" అన్నారు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసు ద్వారా మనకు తెలుస్తున్న విషయాలు: ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి "నేను సవారీ అయి వచ్చిన జంతువు చనిపోయింది. కనుక నాకొక సవారీ జంతువును సమకూర్చండి" అని అర్థించాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అతడిని క్షమించమని అన్నారు, ఎందుకంటే ఆయన వద్ద అతడికి సవారీగా ఇవ్వడానికి ఏమీ లేదు కనుక. అక్కడే హాజరై ఉన్నవారిలో ఒకతను "ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వ సల్లం, నేను ఇతనికి సవారీ

జంతువును ఎవరు ఇవ్వగలరో ఆయనను చూపిస్తాను" అన్నాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం "మంచిపని చేసే వానితో పాటు (సవారీ జంతువును ఇచ్చే వానితో పాటు) ఇతడు కూడా పుణ్యఫలం లో భాగస్వామి అవుతాడు, ఎందుకంటే, అగత్యపరుణ్ణి అతని అవసరం తీర్చే వాని వైపునకు మార్గదర్శనం చేసినాడు కనుక" అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో మంచి వైపునకు మార్గదర్శకం చేయాలి అనే ఉద్బోధ ఉన్నది.
2. మంచి చేయుటను ప్రోత్సహించుట ముస్లిం ఉమ్మత్ సమైక్యత, సంఘీభావము పెంపొందించు కారణాలలో ఒకటి.
3. దీని ద్వారా అల్లాహ్ యొక్క అపారమైన కరుణ, కృపా తెలుస్తున్నాయి.
4. ఈ హదీసులో ఉన్నది సాధారణ నియమం. ఇందులో అన్నీ మంచి పనులు ఇమిడి ఉన్నాయి.
5. ఒకవేళ అగత్యపరుని అవసరాన్ని తీర్చలేని స్థితిలో ఉంటే, అగత్య పరుణ్ణి అతడి అవసరం తీరే మార్గం వైపునకు మార్గదర్శకం చేయాలి.

(5354)

(59) – عَنْ سَهْلُ بْنُ سَعْدٍ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَوْمَ خَيْبَرَ: «لَأُعْطِيَنَّ هَذِهِ الرَّايَةَ غَدًا رَجُلًا يَفْتَحُ اللَّهُ عَلَى يَدَيْهِ، يُحِبُّ اللَّهَ وَرَسُولَهُ وَيُحِبُّهُ اللَّهُ وَرَسُولُهُ»، قَالَ: فَبَاتَ النَّاسُ يَدُوكُونَ لَيْلَتَهُمْ أَيُّهُمْ يُعْطَاهَا، فَلَمَّا أَصْبَحَ النَّاسُ غَدَوْا عَلَى رَسُولِ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كُلُّهُمْ يَرْجُو أَنْ يُعْطَاهَا، فَقَالَ: «أَيْنَ عَلِيُّ بْنُ أَبِي طَالِبٍ؟» فَقِيلَ: هُوَ يَا رَسُولَ اللَّهِ يَشْتَكِي عَيْنَيْهِ، قَالَ: «فَأَرْسِلُوا إِلَيْهِ»، فَأُتِيَ بِهِ فَبَصَقَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي عَيْنَيْهِ وَدَعَا لَهُ، فَبَرَأَ حَتَّى كَأَنْ لَمْ يَكُنْ بِهِ وَجَعٌ، فَأَعْطَاهُ الرَّايَةَ، فَقَالَ عَلِيٌّ: يَا رَسُولَ اللَّهِ، أُقَاتِلُهُمْ حَتَّى يَكُونُوا مِثْلَنَا؟ فَقَالَ: «انْفُذْ عَلَى رِسْلِكَ حَتَّى تَنْزِلَ بِسَاحَتِهِمْ، ثُمَّ ادْعُهُمْ إِلَى الإِسْلاَمِ، وَأَخْبِرْهُمْ بِمَا يَجِبُ عَلَيْهِمْ مِنْ حَقِّ اللَّهِ فِيهِ، فَوَاللَّهِ لَأَنْ يَهْدِيَ اللَّهُ بِكَ رَجُلًا وَاحِدًا، خَيْرٌ لَكَ مِنْ أَنْ يَكُونَ لَكَ حُمْرُ النَّعَمِ». [صحيح] – [متفق عليه]

(59) – సహ్ల్ బిన్ స'అద్ అస్సఅదీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఖైబర్ దినమున రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నేను రేపు ఈ జెండాను, ఎవరి చేతుల మీదుగా అల్లాహ్ విజయాన్ని ప్రసాదిస్తాడో, అతనికి ఇస్తాను. అతడు అల్లాహ్'ను మరియు ఆయన సందేశహరుడిని ప్రేమిస్తాడు; అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు అతడిని ప్రేమిస్తారు." ఆయన (సహ్ల్ బిన్ సఅద్) ఇంకా ఇలా అన్నారు: "తమలో ఎవరికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ జెండాను ఇవ్వబోతున్నారో" అని ప్రజలందరూ ఆ రాత్రంతా ఉత్సుకతతో అలాగే గడిపారు. ఉదయం అవుతూనే ప్రజలందరూ ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లం వద్దకు వెళ్ళారు, ప్రతి ఒక్కరూ ఆ జెండాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతికే ఇస్తారు అనే ఆశతో. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అలీ ఇబ్న్ అబీ తాలిబ్ ఎక్కడ?" అని అడిగారు. దానికి వారు "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! ఆయన కంటిలో ఏదో సమస్యతో బాధపడుతున్నాడు" అన్నారు. దానికి ఆయన "అయితే అతడిని తీసుకుని రావడానికి ఎవరినైనా పంపండి" అన్నారు. అప్పుడు ఆయనను తీసుకువచ్చారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన కళ్ళలో ఉమ్మివేసి ఆయన కోసం ప్రార్థించారు. దానితో ఆయన అంతకు ముందు అసలు ఎప్పుడూ నొప్పి లేదు అన్నట్లుగా కోలుకున్నాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనకు జెండాను ఇచ్చారు. అలీ రజియల్లాహు అన్హు ఇలా అన్నారు: "ఓ రసూలల్లాహ్! వారు మనలాగా (విశ్వాసులుగా) మారేంతవరకు పోరాడాలా?" దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "మీరు వారి ప్రాంగణానికి చేరుకునే వరకు స్థిరంగా వెళ్ళండి, ఆపై వారిని ఇస్లాంలోకి ఆహ్వానించండి మరియు అల్లాహ్ యొక్క హక్కులకు సంబంధించి వారిపై ఏ ఏ విషయాలు విధి చేయబడినాయో వారికి తెలియజేయండి. ఎందుకంటే అల్లాహ్ సాక్షిగా, మీ ద్వారా ఒక వ్యక్తిని కూడా అల్లాహ్ సన్మార్గానికి (ఇస్లాం వైపునకు) నడిపిస్తే, అది మీ కొరకు ఎర్రని ఒంటెల కన్నా మేలు" అన్నారు." **[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]**

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలకు (భవిష్యవాణిగా ముందుగానే) తెలియజేసినారు – మరునాటి ఉదయం తాను ఏ వ్యక్తి చేతికైతే, సైన్యము తన చిహ్నంగా చేసుకునే జెండాను ఇవ్వబోతున్నాడో, అతని చేతిపై ముస్లిములు ఖైబర్ యూదులపై విజయాన్ని పొందబోతున్నారు అని. ఆ వ్యక్తి యొక్క లక్షణాలలో ఉన్న విషయం ఏమిటంటే - అతడు అల్లాహ్'ను మరియు ఆయన సందేశహరుడిని ప్రేమిస్తాడు; అలాగే అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు అతన్ని ప్రేమిస్తారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన మాటలు విని సహాబాలు – ఎవరి చేతికి ఆ జెండా ఇవ్వబడుతుంది అనే విషయం పై మాట్లాడుకుంటూ, వాదులాడుకుంటూ – ఆ గొప్ప గౌరవం తమకే దక్కాలని కోరుకుంటూ – ఆ రాత్రి గడిపారు. ఉదయం అవుతూనే వారందరూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు, (ప్రతి ఒక్కరూ) ఆ గొప్ప గౌరవం తనకే దక్కాలని కోరుకుంటూ.

వారిని చూసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలీ బిన్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు ను గురించి అడిగారు.

వారు: "ఆయన అనారోగ్యంగా ఉన్నారు, కంటి సమస్యతో బాధపడుతున్నారు" అని చెప్పారు.

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలీ రజియల్లాహు అన్హు కోసం కొందరిని పంపారు; వారు ఆయనను తీసుకువచ్చారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన పవిత్ర లాలాజలాన్ని అలీ కళ్ళలో వేసి, ఆయన కోసం దుఆ చేసినారు. దానితో అలీ రజియల్లాహు అన్హు కు అసలేమీ నొప్పి లేనట్లుగా అయి, ఆ అనారోగ్యం నయమైంది. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనకు జెండాను ఇచ్చారు; శత్రువుల కోటను చేరుకునే వరకు స్థిరంగా కొనసాగమని ఆదేశించారు, అలాగే ఇస్లాంలోకి ప్రవేశించే అవకాశాన్ని వారికి ఇవ్వమని ఆదేశించారు. ఒకవేళ వారు ఆయనకు సానుకూలంగా సమాధానం ఇస్తే, ఇస్లాంలో వారు ఏ ఏ విధులు నిర్వర్తించాలో చెప్పమని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనకు సూచించారు.

అప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ వైపునకు ఆహ్వానించడం యొక్క ఘనతను, గొప్పతనాన్ని అలీ రజియల్లాహు అన్హు కు వివరించారు. ఒక వ్యక్తిని ఇస్లాం వైపునకు మార్గదర్శకం చేయడానికి, మరియు అతడు ఇస్లాం స్వీకరించేందుకు, ఆ ఆహ్వానించిన వ్యక్తి కారణమైతే, అది అరబ్బుల యొక్క అత్యంత విలువైన సంపద అయిన ఎర్ర ఒంటెలను కలిగి ఉండటం మరియు వాటిని స్వంతం చేసుకోవడం లేదా దానం చేయడం కంటే కూడా అతనికి మంచిది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో అలీ రజియల్లాహు అన్హు యొక్క ఘనత, మరియు ఆయనను గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఆయనను అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు ప్రేమిస్తున్నారని, మరియు ఆయన అల్లాహ్'ను మరియు ఆయన సందేశహరుడిని ప్రేమిస్తాడని – చేసిన ప్రకటన, అలీ రజియల్లాహు అన్హు యొక్క ప్రాముఖ్యాన్ని తెలియ జేస్తున్నాయి
2. ఇందులో సత్కార్యాల పట్ల సహాబాల ఆసక్తి, మరియు దాని కోసం వారి మధ్య ఆరోగ్యకరమైన పోటీని చూడవచ్చు.
3. అలాగే ఇందులో యుద్ధభూమికి సంబంధించి ప్రవర్తనా నియమాలు, అనవసరంగా ఉద్వేగానికి లోను కాకుండా ఉండడం, మరియు అనవసరమైన శబ్దాలు చేయుట నుండి దూరంగా ఉండడం మొదలైనవి షరియత్'లోని విషయాలే.
4. యూదులపై విజయం సాధించబోతున్నామని ముందుగానే భవిష్యవాణి చేయడం, అల్లాహ్ అనుజ్ఞతో అలీ రజియల్లాహు అన్హు కంటి బాధను ఆయన చేతుల మీదుగా పోయేలా చేయడం – ఇవి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రవక్తత్వానికి నిదర్శనాలు.
5. జిహాద్ యొక్క గొప్ప ఉద్దేశ్యము ప్రజలను ఇస్లాం లోనికి తీసుకు రావడమే.

6. ఇస్లాం వైపునకు ఆహ్వానించడం అనేది క్రమానుగతంగా జరుగుతుంది. మొదట అవిశ్వాసిని “షహాదతైన్” (రెండు సాక్ష్యపు వాక్యాలు) పఠించి ఇస్లాం లోనికి ప్రవేశించమని కోరడం జరుగుతుంది, ఆ తరువాత అతడు ఇస్లాం యొక్క విధులు నిర్వహించాలని ఆదేశించడం జరుగుతుంది.
7. ఇస్లాం వైపునకు ఆహ్వానించడం యొక్క ఘనత, మరియు అది ఆహ్వానించేవానికి, ఆహ్వానించబడిన వానికి తీసుకుని వచ్చే మంచి ఏమిటంటే – ఆహ్వానించబడినవాడు సత్యధర్మం వైపునకు మార్గదర్శనం పొందుతాడు, మరియు ఆహ్వానించువాడు అందుకుగానూ అతి గొప్ప బహుమానం (స్వర్గం) ప్రసాదించబడతాడు.

(3409)

(60) – عن ابنِ عُمَرَ رضي الله عنهما قال: قال رسولُ الله صلَّى الله عليه وسلم: «مَن تَشَبَّهَ بِقَوْمٍ فَهُوَ مِنْهُمْ». [حسن] - [رواه أبو داود وأحمد]

(60) – అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ ఇలా పలికినారు "ఎవరైనా ఏదైనా జాతి వారిని అనుకరించినట్లయితే వారు అందులోని వారే అయిపోతారు". [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ ఏదైనా ఒక జాతివారిని అనుకరించే వారి గురించి వివరిస్తున్నారు. ఉదాహరణకు అవిశ్వాసుల సమూహాన్ని లేదా క్రైస్తవుల సమూహాన్ని (జాతిని) అనుకరించేవారు లేదా ధార్మికులైన ప్రజల సమూహాన్ని అనుకరించేవారు - ఇలా ఏదైనా ఒక జాతిని, సమూహాన్ని వారి లక్షణాలలో, వారి స్వభావం లో, వారి గుణాణాలలో లేక వారి విశ్వాసాలలో, వారి ఆరాధనా పద్ధతులలో లేక వారి ఆచార వ్యవహారాలలో వారిని అనుకరించినట్లయితే - అలా అనుకరించిన వారు, అనుకరించబడిన జాతి లేక సమూహములోని వారు అవుతారు. ఎందుకంటే వారిని బాహ్యంగా అనుకరించడం, అంతరంగంలో కూడా వారిని అనుకరించడానికి దారితీస్తుంది. ఎవరినైనా ఏదైనా విషయం లో అనుకరించడం అనేది ఆ విషయం పట్ల మనలోని ప్రశంసాత్మక వైఖరి, హర్షాతిరేకము మొదలైన వాటి కారణంగా మొదలవుతుంది. అది ఆ విషయాలను ప్రేమించేందుకు, వాటి పట్ల భక్తి శ్రద్ధలకు, వాటిపై ఆధారపడుటకు దారి తీయవచ్చు. ఇంకా అది మన అంతరంగంలో కూడా వారిని అనుకరించడానికి, ఆరాధించడానికి దారి తీయవచ్చు. అల్లాహ్ క్షమించుగాక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో అవిశ్వాసుల సమాజాన్ని, నీతిబాహ్యుల సమాజాన్ని అనుకరించడం పట్ల ఒక హెచ్చరిక ఉన్నది.
2. అలాగే ధర్మవర్తనులైన వారిని అనుకరించమని, ధర్మం విషయంలో వారి ఉదాహరణలను అనుసరించమని ఉద్బోధ ఉన్నది.
3. బాహ్యానుకరణ ఆ జాతి లేక సమూహం పట్ల ప్రేమను వారసత్వంగా వెంట తీసుకు వస్తుంది.
4. ఇందులోని హెచ్చరిక మరియు పాపము - ఒక వ్యక్తి ఏ స్థాయిలో (ఎంత లోతుగా) ఆ సమూహాన్ని లేక ఆ జాతిని అనుకరించినాడు లేక అనుకరిస్తున్నాడు అనే దానిని బట్టి అతడు పొందుతాడు.
5. వారికి మాత్రమే ప్రత్యేకమైన అవిశ్వాసుల ధర్మాన్ని, వారి ధార్మిక ఆచార వ్యవహారాలను అనుకరించడం నిషేధించబడింది. అయితే వారికి మాత్రమే ప్రత్యేకం కాని ఇతర విషయాలను అనుకరించడం, అనుసరించడం ఈ నిషేధం క్రిందకు రావు. ఉదాహరణకు చేతిపనుల వంటి వాటిని అనుకరించడం, నేర్చుకోవడం, వారి సాంకేతిక విషయాలను అనుకరించడం, నేర్చుకోవడం మొదలైనవి.

(5353)

(61) – عن أبي هريرة رضي الله عنه أَنَّ النبيَّ صَلَّى اللهُ عَلَيْهِ وسَلَّم قَالَ: «الرَّجُلُ عَلَى دِينِ خَلِيلِهِ، فَلْيَنْظُر أَحَدُكُم مَنْ يُخَالِل». [حسن] - [رواه أبو داود والترمذي وأحمد]

(61) – అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మనిషి తన సన్నిహిత మిత్రుని ధర్మాన్ని (అంటే మార్గాలు, విధానాలు మరియు మర్యాదలు) అనుసరిస్తాడు. కాబట్టి, మీలో ప్రతి ఒక్కరూ తన సన్నిహిత మిత్రునిగా ఎవరిని తీసుకోవాలో అనే విషయంలో జాగ్రత్త వహించాలి." [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ఒక వ్యక్తి తన ప్రవర్తన మరియు అలవాట్లలో తన సన్నిహిత స్నేహితుడిని మరియు సన్నిహిత సహచరుడిని పోలి ఉంటాడు. స్నేహం, నైతికతను, ప్రవర్తనను మరియు చర్యలను ప్రభావితం చేస్తుంది. అందుకని మంచి స్నేహితుడిని ఎంచుకోమని సలహా ఇస్తున్నారు; ఎందుకంటే మంచి మిత్రుడు తన స్నేహితుడిని విశ్వాసం వైపునకు, సన్మార్గం వైపునకు మంచి మరియు శుభం వైపునకు నడిపిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో మంచి వ్యక్తులను స్నేహితులుగా కలిగి ఉండాలనే ఆదేశము, మరియు చెడు వ్యక్తుల సాంగత్యము పట్ల నిషేధము ఉన్నాయి.
2. ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్నేహితుడిని గురించి ప్రత్యేకంగా పేర్కొన్నారు; మీ సోదరుని గురించో, లేక బంధువుని గురించో పేర్కొనలేదు. ఎందుకంటే, మీరు సహచరుడిని, స్నేహితుడిని ఎంచుకో గలరు, కానీ మీ సోదరుడు లేదా బంధువు విషయములో మీకు ఎంపిక చేసుకునే అవకాశం లేదు.
3. సన్నిహిత మిత్రుని ఎంచుకోవడం అనేది, జాగ్రత్తగా అన్ని విధాలా ఆలోచించిన మీదట తీసుకునే నిర్ణయం పైనే జరగాలి.
4. ఒక వ్యక్తి విశ్వాసులతో సహవాసం చేయడం ద్వారా తన ధర్మాన్ని బలపరుచుకుంటాడు, మరియు అనైతిక వ్యక్తులతో, దుష్టులు, దుర్మార్గులతో సహవాసం చేయడం ద్వారా దానిని బలహీన పరుచుకుంటాడు.

(3122)

(62) – عن تَميم الداري رضي الله عنه، قال: سمعتُ رسولَ الله صلى الله عليه وسلم يقول: «لَيَبْلُغَنَّ هَذَا الأَمْرُ مَا بَلَغَ اللَّيْلُ وَالنَّهَارُ، وَلَا يَتْرُكُ اللهُ بَيْتَ مَدَرٍ وَلَا وَبَرٍ إِلَّا أَدْخَلَهُ اللهُ هَذَا الدِّينَ، بِعِزِّ عَزِيزٍ أَوْ بِذُلِّ ذَلِيلٍ، عِزًّا يُعِزُّ اللهُ بِهِ الإِسْلَامَ، وَذُلًّا يُذِلُّ

اللهُ بِهِ الكُفْرَ» وَكَانَ تَمِيمٌ الدَّارِيُّ يَقُولُ: قَدْ عَرَفْتُ ذَلِكَ فِي أَهْلِ بَيْتِي، لَقَدْ أَصَابَ مَنْ أَسْلَمَ مِنْهُمُ الْخَيْرُ وَالشَّرَفُ وَالْعِزُّ، وَلَقَدْ أَصَابَ مَنْ كَانَ مِنْهُمْ كَافِرًا الذُّلُّ وَالصَّغَارُ وَالْجِزْيَةُ.

[صحيح] - [رواه أحمد]

(62) – తమీమ్ అద్దారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతుండగా నేను విన్నాను: "రాత్రింబవళ్ళు ఎక్కడెక్కడి వరకు చేరుకుంటాయో అక్కడి వరకు నిశ్చయంగా ఈ విషయం (ఇస్లాం) చేరుకుంటుంది. అది పల్లె గానీ లేదా పట్టణం గానీ లేదా ఎడారి గానీ, అల్లాహ్ ఏ ఒక్క ఇంటినీ విడిచి పెట్టకుండా ఈ ధర్మాన్ని (ఇస్లాంను) ప్రవేశింపజేస్తాడు; తద్వారా గౌరవనీయులకు గౌరవాన్ని ప్రసాదిస్తూ, అవమానకరమైన వారిని అవమానం పాలు చేస్తూ; ఇక్కడ గౌరవం అంటే ఇస్లాం ద్వారా కలుగజేయబడే గౌరవం; మరియు అవమానం అంటే అవిశ్వాసం ద్వారా కలుగజేయబడే అవమానం." తమీమ్ అద్దారీ రజియల్లాహు అన్హు ఇలా అంటూ ఉండేవారు: "వాస్తవంలో నా కుటుంబ సభ్యులలోనే ఇలా జరగడం నాకు తెలుసు. వారిలో ఇస్లాం స్వీకరించిన వారికి వాస్తవంగా శుభాలు, గౌరవం మరియు కీర్తి లభించాయి; మరియు వారిలో ఎవరైతే సత్యతిరస్కారులై, అవిశ్వాసులుగా ఉండిపోయారో, వాస్తవములో వారు అధోగతి పాలై, అవమానం పాలై, 'జిజియా' చెల్లించే స్థితిలో ఉండిపోయారు." [దృఢమైనది] - [దాన్ని ఆహ్మద్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా తెలియజేస్తున్నారు: భూమి యొక్క అన్ని ప్రాంతాలకు ఈ ధర్మం వ్యాపిస్తుంది, రాత్రింబవళ్ళు ఎక్కడెక్కడికి చేరుకుంటాయో, ఈ ధర్మం అక్కడి వరకు చేరుకుంటుంది అని. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ ధర్మాన్ని ప్రవేశపెట్టకుండా ఏ ఇంటినీ వదిలి పెట్టడు, పట్టణాలలో, గ్రామాలలో, ఎడారిలో లేదా అరణ్యంలో ఎక్కడైనా సరే. ఎవరైతే ఈ ధర్మాన్ని అంగీకరించి, స్వీకరిస్తారో, దానిని విశ్వసిస్తారో వారు (అల్లాహ్) ఇస్లాంకు ప్రసాదించే గౌరవంతో గౌరవించబడతారు, మరియు ఎవరైతే దానిని తిరస్కరిస్తారో, మరియు ఆ ధర్మాన్ని విశ్వసించరో, అలాంటి వారు అవమానానికి, పరాభవానికి గురిచేయబడతారు.

ఈ హదీసు ఉల్లేఖించిన సహాబీ తమీమ్ అద్దారీ రజియల్లాహు అన్హు ఇంకా ఇలా తెలియజేసారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ ప్రకటన నిజమవడాన్ని తాను చూశానని, ముఖ్యంగా తన కుటుంబ సభ్యులలో - ఎవరైతే ఇస్లాం స్వీకరించినాడో, అతడు మంచితనం, గౌరవం మరియు కీర్తిని పొందాడు, మరియు ఎవరైతే అవిశ్వాసిగానే మిగిలి పోయాడో, అతడు ముస్లింలకు జీజియాగా డబ్బు చెల్లించవలసి రావడంతో పాటు, అవమానానికి మరియు పరాభవానికి గురయ్యాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో ముస్లిములందరికీ ఒక శుభవార్త ఉన్నది, అదేమిటంటే వారి ధర్మం భూమిపై ప్రతి ఒక్క భాగానికి వ్యాపిస్తుంది.
2. ఇస్లాం కు మరియు ముస్లిములకు గౌరవం, మరియు అవిశ్వాసులకు అవమానాలు, పరాభవం ఉంటాయి.
3. ఈ హదీసు ప్రవక్తత్వానికి సంబంధించిన సంకేతాలలో ఒక సంకేతాన్ని కలిగి ఉంది, ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలియజేసినట్లుగానే ఈ విషయం సంభవించింది.

(11220)

(63) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنْ رَسُولِ اللهِ صلى الله عليه وسلم أَنَّهُ قال: «وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَا يَسْمَعُ بِي أَحَدٌ مِنْ هَذِهِ الْأُمَّةِ يَهُودِيٌّ وَلَا نَصْرَانِيٌّ، ثُمَّ يَمُوتُ وَلَمْ يُؤْمِنْ بِالَّذِي أُرْسِلْتُ بِهِ إِلَّا كَانَ مِنْ أَصْحَابِ النَّارِ». [صحيح] - [رواه مسلم]

(63) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "ఎవరి చేతిలోనైతే ఈ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలు ఉన్నాయో, ఆయన సాక్షిగా, ఈ జాతిలో (ఈ మానవ జాతిలో) అది యూదుల జాతి గాని, మరియు క్రైస్తవుల జాతి గానీ ఎవరైతే నా గురించి విని కూడా నేను ఏ సందేశముతో అయితే పంపబడినానో దానిని విశ్వసించకుండానే

చనిపోతాడో, అతడు తప్పకుండా నరకవాసులలో ఒకడు అవుతాడు."
[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ పై ప్రమాణం చేసి ఇలా అంటున్నారు – ఈ జాతిలో (ఈ మానవ జాతిలో) అది యూదులు కానీ, క్రైస్తవులు కానీ లేక వేరే ఇంకెవరైనా కానీ వారికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సందేశము చేరిన తరువాత దానిని విని కూడా, ఆ సందేశాన్ని విశ్వసించకుండా (ఇస్లాం ను స్వీకరించకుండా) చనిపోతే, నిశ్చయంగా అటువంటి వాడు నరకవాసులలో ఒకడు అవుతాడు. నరకం లో అతడు శాశ్వతంగా పడిఉంటాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ప్రపంచ ప్రజలందరికీ సాధారణంగా వర్తించే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం ఉన్నది. ఆ సందేశాన్ని అనుసంరించడం తప్పనిసరి అని, ఆ సందేశముతో వచ్చిన షరియత్ అంతకు ముందు వచ్చిన అన్ని షరియత్ లను రద్దు చేస్తున్నదని తెలియుచున్నది.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించకుండా, అతడు మిగతా అందరూ ప్రవక్తలను (వారందరిపై అల్లాహ్ యొక్క కరుణ

వర్షించుగాక) విశ్వసించినప్పటికీ, ఆ విశ్వాసము అతనికి ఏ విధంగానూ ప్రయోజనం కలిగించదు.

3. ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను గురించి నిజంగానే ఏమీ వినలేదో, మరియు వారికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సందేశం చేరలేదో వారు క్షమించబడతారు. తీర్పు దినము నాడు వారి వ్యవహారము అల్లాహ్ యొక్క ఆధీనములో ఉంటుంది.
4. ఒక వ్యక్తి (నరకములో పడకుండా), అతడు మృత్యువుకు సమీపములో ఉన్నా, తీవ్రమైన వ్యాధిగ్రస్తుడై ఉన్నా, అతడి ప్రాణము ఇంకా అతడి గొంతులోనికి చేరే ముందు క్షణము వరకూ – అతడు ఇస్లామును స్వీకరించి, ఆ విధంగా ఇస్లాం ద్వారా ప్రయోజనం పొంది తనను తాను రక్షించుకోగలడు.
5. అవిశ్వాసుల ధర్మాలను - అది యూదుల ధర్మమైనా, లేక క్రైస్తవుల ధర్మమైనా, లేక ఇతరుల ఏ ధర్మమైనా – సత్యధర్మాలేనని అంగీకరించడం కూడా అవిశ్వాసానికి (కుఫ్ర్ కు) పాల్పడినట్లే.
6. ఈ హాదీసులో యూదులు మరియు క్రైస్తవులు పేర్కొనబడినప్పటికీ, ఇది ప్రతి ఒక్కరికీ వర్తించే హెచ్చరిక. ఎందుకంటే యూదుల వద్ద మరియు క్రైస్తవుల వద్ద అవతరించ బడిన దివ్యగ్రంథాలున్నాయి. అయినప్పటికీ వారు

హెచ్చరించబడుతున్నారు అంటే, మరి అవతరించిన ఏ దివ్య గ్రంథమూ లేని వారికీ ఈ హెచ్చరిక ఇంకా ఎక్కువగా వర్తిస్తుంది. అందుకని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించడం, మరియు ఇస్లాం లోనికి ప్రవేశించడం ప్రతి ఒక్కరిపై విధి గావించబడింది.

(3272)

(64) – عَنْ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ غَدَاةَ الْعَقَبَةِ وَهُوَ عَلَى نَاقَتِهِ: «الْقُطْ لِي حَصًى» فَلَقَطْتُ لَهُ سَبْعَ حَصَيَاتٍ، هُنَّ حَصَى الْخَذْفِ، فَجَعَلَ يَنْفُضُهُنَّ فِي كَفِّهِ وَيَقُولُ: «أَمْثَالَ هَؤُلَاءِ فَارْمُوا» ثُمَّ قَالَ: «أَيُّهَا النَّاسُ، إِيَّاكُمْ وَالْغُلُوَّ فِي الدِّينِ، فَإِنَّما أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ الْغُلُوُّ فِي الدِّينِ». [صحيح] - [رواه ابن ماجه والنسائي وأحمد]

(64) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "అఖబా' దినము ఉదయమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ఒంటెపై కూర్చుని (నాతో) "కొన్ని గులకరాళ్ళు ఏరి ఇవ్వు" అన్నారు. నేను ఆయనకు ఏడు గులకరాళ్ళు ఏరి ఇచ్చాను. అవి విసరడానికి అనువుగా ఉన్న గులకరాళ్ళు. వాటిని తన చేతిలో అటూ ఇటూ కదుపుతూ ఆయన ఇలా అన్నారు: "వీటిని పోలిన వాటిని (గులకరాళ్ళను) మీరు (అఖబా పై) విసరండి." ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఓ ప్రజలారా! ధర్మములో హద్దులు మీరకండి. నిశ్చయంగా

ధర్మములో హద్దులు మీరినందుకే మీ పూర్వికులు నాశనం అయినారు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో - అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా హజ్జతుల్ విదాలో 'యౌమున్నహర్' దినమున (ఖుర్బానీ ఇచ్చే దినమున), జమరాతుల్ అఖబ పై గులకరాళ్ళు విసురు ఉదయము తాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఉన్నానని తెలియజేస్తున్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జమారాత్ పై విసరడానికి తన కొరకు గులకరాళ్ళు ఏరి ఇవ్వమని ఆయనను ఆదేశించినారు. అపుడు ఆయన ఏడు గులకరాళ్ళు ఏరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు ఇచ్చినారు. వాటిలో ఒకటి పెద్ద శనగ గింజంత, లేక బాదం గింజంత ఉన్నది. దానిని తన అరచేతిలో అటూఇటూ కదుపుతూ ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఈ పరిమాణములో ఉన్న దానిని (గులకరాయిని) విసరండి." తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం - ధర్మానికి సంబంధించిన విషయాలలో అతివాద ప్రవృత్తిని లేక కాఠిన్యాన్ని కలిగి ఉండరాదని, ధర్మములో విధించబడిన హద్దులు మీర కూడదని హెచ్చరించినారు, ఎందుకంటే పూర్వము గతించిన జాతులు, ధర్మము విషయములో హద్దులు మీరడం, అతిగా వ్యవహరించడం, మరియు కాఠిన్యాన్ని

అవలంబించడం కారణంగా నాశనం చేయబడినాయని తెలియజేసినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ధర్మము విషయములో అతి చేయరాదని, తత్ఫలితంగా వచ్చే దాని పరిణామాలను గురించి తెలియజేయడం జరిగింది, అలాగే ధర్మము విషయములో అతి చేయడం అనేది వినాశనానికి దారి తీసే కారణాలలో ఒకటి అని తెలియజేయబడినది.
2. గతించిన జాతుల వలన జరిగిన తప్పులు తిరిగి జరగకుండా ఉండుటకు గానూ, ఆ జాతుల (చరిత్ర)ను పరిగణన లోనికి తీసుకోవాలి.
3. అలాగే ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ ను అనుసరించాలనే హితబోధ ఉన్నది.

(3395)

(65) – عن عبد الله بن مسعود قال: قال رسول الله صلى الله عليه وسلم: «هَلَكَ الْمُتَنَطِّعُون» قالها ثلاثًا. [صحيح] - [رواه مسلم]

(65) – అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "(ధర్మం విషయంలో) 'హద్దుమీరేవారు నాశనమయ్యారు". అలా మూడు సార్లు అన్నారు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో – (ధర్మం విషయంలో గానీ లేదా ప్రాపంచిక విషయంలో గానీ) ఇస్లాం విషయంలో హద్దులను ఉల్లంఘించి వ్యవహరించే వారు భంగపాటుకు, వైఫల్యానికి, ఆశాభంగానికీ గురి అవుతారని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపుతున్నారు. అలాంటి వారు ధర్మం విషయంలో గానీ, తమ ప్రాపంచిక విషయాలలో గానీ, తమ సంభాషణల్లో గానీ లేదా తమ ఆచరణలలో గానీ సరియైన మార్గదర్శకత్వం లేక పోవటం వలననో, తగినంత జ్ఞానము లేక పోవటం వలననో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధించిన షరియత్ హద్దులను ఉల్లంఘిస్తారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఏ విషయం లో నైనా అతి చేయడం మరియు కపటత్వంతో ప్రవర్తించడం నిషేధించబడినవి. మరియు ప్రతి విషయంలోనూ అలాంటి వాటికి దూరంగా ఉండమని, ప్రత్యేకించి ధర్మంలోని ఆరాధనా విషయాలలో మరియు సత్పురుషులు, పుణ్యపురుషులను పొగిడే విషయంలో, కీర్తించే విషయంలో వాటికి దూరంగా ఉండమనే ఉద్బోధన ఇక్కడ కనిపిస్తున్నది.
2. అల్లాహ్ యొక్క ఆరాధనలలో, అలాగే మరి ఇతర ప్రాపంచిక

విషయాలలోనూ పరిపూర్ణత సాధించాలని కోరుకోవడం ప్రశంసనీయమైనదే. అయితే అది షరియత్ కు అనుగుణంగా, షిరయత్ కు లోబడి ఉండాలి.

3. ముఖ్యమైన విషయాలు బాగా నిర్ధారణ కావడం కొరకు, ఒకటికి రెండు సార్లు నొక్కి చెప్పడం వాంఛనీయమైన విషయమే. ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే వాక్యాన్ని మూడు సార్లు నొక్కి చెప్పారు.
4. దీనిలో ఇస్లాం యొక్క ఔన్నత్యము మరియు సరళత్వము ప్రస్ఫుటమవుతున్నాయి.

(3420)

(66) – عَنْ عَدِيِّ بْنِ حَاتِمٍ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «الْيَهُودُ مَغْضُوبٌ عَلَيْهِمْ، وَالنَّصَارَى ضُلَّالٌ». [صحيح] - [رواه الترمذي]

(66) – అదీ ఇబ్న్ హాతిం రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "యూదులు అల్లాహ్ ఆగ్రహానికి గురియైన వారు; మరియు క్రైస్తవులు మార్గభ్రష్టులైన వారు" [దృఢమైనది] - [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – యూదుల పట్ల

అల్లాహ్ ఆగ్రహించినాడని తెలియజేస్తున్నారు; ఎందుకంటే వారు సత్యాన్ని ఎరిగి కూడా దానిపై ఆచరించలేదు. మరియు క్రైస్తవులు మార్గభ్రష్టులైన ప్రజలు, ఎందుకంటే తాము ఆచరించే విషయాల పట్ల సరియైన జ్ఞానము లేకుండానే వాటిని వారు ఆచరిస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. జ్ఞానము మరియు ఆచరణ – ఈ రెంటి కలయిక అనేది అల్లాహ్ ఆగ్రహానికి గ్రియైన వారి మార్గమునుండి, మరియు మార్గభ్రష్టులైన వారి మార్గము నుండి ముక్తిని పొందే సాధనము.
2. ఇందులో యూదులు మరియు క్రైస్తవుల మార్గమును గురించిన హెచ్చరిక, మరియు ఋజుమార్గానికే, అంటే ఇస్లాం ధర్మానికే విధిగా కట్టుబడి ఉండడం తప్పనిసరి అనే హితబోధ ఉన్నది.
3. నిజానికి యూదులు మరియు క్రైస్తవులు ఇద్దరూ మార్గభ్రష్టులే, అల్లాహ్ ఆగ్రహానికి పాత్రులే; అయితే ఈ హదీథులో ప్రత్యేకించి యూదులు అల్లాహ్ యొక్క ఆగ్రహానికి, మరియు క్రైస్తవులు మార్గభ్రష్టత్వానికి గురైనట్లు వర్ణించబడినారు.

(65061)

(67) – عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رضي الله عنهما قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «كَتَبَ اللهُ مَقَادِيرَ الْخَلَائِقِ قَبْلَ أَنْ يَخْلُقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِخَمْسِينَ أَلْفَ سَنَةٍ، قَالَ: وَعَرْشُهُ عَلَى الْمَاءِ». [صحيح] - [رواه مسلم]

(67) – అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ అల్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించడానికి యాభై వేల సంవత్సరాలకు పూర్వమే అల్లాహ్ సృష్టితాలన్నింటి భవితవ్యాన్ని రాసి ఉంచినాడు". ఆయన ఇంకా ఇలా అన్నారు "ఆయన సింహాసనం నీటిపై ఉన్నది". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: సృష్టితాల భవితవ్యానికి సంబంధించి ఏమి జరుగనున్నది అనేది అల్లాహ్ చాలా విపులంగా రాసాడు; ఉదాహరణకు వాటి జీవిత కాలాన్ని గురించి, వాటి మరణాన్ని గురించి, వాటి ఉపాధి గురించి – ఇలా అనేక విషయాలను గురించి, ఈ ఆకాశాలు, మరియు భూమిని ఆయన సృష్టించడానికి యాభై వేల సంవత్సరాలకు పూర్వమే చాలా వివరంగా రాసి, 'లౌహ్ అల్ మహ్'ఫూజ్' లో (భద్రపరుచబడిన ఫలకములో) భద్ర పరిచాడు. ప్రతి విషయమూ ఆయన ఆదేశించిన విధంగానే జరుగుతుంది. ప్రతి విషయము, ప్రతి వస్తువు మొదలైన ప్రతి దాని యొక్క ఉనికి, భవితవ్యము అల్లాహ్ ఇచ్ఛానుసారమే ఉంటుంది. దానునిపై వచ్చి పడేది ఏదీ అతనిని చేరకుండా ఉండదు, అతనిది కానిది ఏదీ అతనిని ఎన్నటికీ చేరదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో పూర్వనిర్ధిష్టాన్ని, మరియు భవితవ్యాన్ని ముందుగానే లిఖించబడి ఉండడాన్ని విశ్వసించుట తప్పనిసరి విధి అనే విషయం తెలుస్తున్నది.
2. విధివ్రాత అంటే: అది, విషయాలు సృష్టించబడక పూర్వమే వాటి గురించి అల్లాహ్ యొక్క జ్ఞానము; ఆయన ఇచ్ఛ, మరియు వాటిని ఆయన సృష్టించుట మొదలైనవి అన్నీ.
3. ఈ భూమీ మరియు ఆకాశాలు సృష్టించబడక పూర్వమే ప్రతి విషయాన్ని గురించి చాలా వివరంగా వ్రాయబడి ఉంది అని (విధివ్రాతను) విశ్వసించడం, మనిషిలో ఒక రకమైన సంతృప్తిని, అల్లాహ్ పట్ల విధేయతను పెంపొందిస్తుంది.
4. భూమ్యాకాశాల సృష్టికి ముందే అనంత కరుణామయుడైన అల్లాహ్ యొక్క సింహాసనం నీటి పైన ఉన్నది.

(65038)

(68) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ مَسْعُودٍ رَضِيَ اللَّهُ عَنْهُ: حَدَّثَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ الصَّادِقُ المَصْدُوقُ: «أَنَّ خَلْقَ أَحَدِكُمْ يُجْمَعُ فِي بَطْنِ أُمِّهِ أَرْبَعِينَ يَوْمًا وَأَرْبَعِينَ لَيْلَةً، ثُمَّ يَكُونُ عَلَقَةً مِثْلَهُ، ثُمَّ يَكُونُ مُضْغَةً مِثْلَهُ، ثُمَّ يُبْعَثُ إِلَيْهِ المَلَكُ، فَيُؤْذَنُ بِأَرْبَعِ كَلِمَاتٍ، فَيَكْتُبُ: رِزْقَهُ وَأَجَلَهُ وَعَمَلَهُ وَشَقِيٌّ أَمْ سَعِيدٌ، ثُمَّ يَنْفُخُ فِيهِ الرُّوحَ، فَإِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الجَنَّةِ حَتَّى لَا يَكُونُ بَيْنَهَا وَبَيْنَهُ إِلَّا ذِرَاعٌ، فَيَسْبِقُ عَلَيْهِ

الكِتَابُ، فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ فَيَدْخُلُ النَّارَ، وَإِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ حَتَّى مَا يَكُونُ بَيْنَهَا وَبَيْنَهُ إِلَّا ذِرَاعٌ، فَيَسْبِقُ عَلَيْهِ الكِتَابُ، فَيَعْمَلُ عَمَلَ أَهْلِ الجَنَّةِ فَيَدْخُلُهَا». [صحيح] - [متفق عليه]

(68) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "సత్యసంధుడూ, అత్యంత విశ్వసనీయుడూ అయిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో ఇలా అన్నారు "మీలో ప్రతి ఒక్కరి సృష్టి అతడి తల్లి గర్భములో నలభై దినములు, నలభై రాత్రులు (అతడి శరీరానికి కావలసిన వాటిని) సమీకరించడం ద్వారా జరుగుతుంది. తరువాత అంతే కాలము కొరకు (40 దినముల కొరకు) అతడు ఒక రక్తపు ముద్దలా అవుతాడు. తరువాత అతడు అంతే కాలం కొరకు ఒక మాంసపు ముద్దలా అవుతాడు. అపుడు (అల్లాహ్ తరపున) ఒక దైవదూత అతని వద్దకు పంపబడతాడు. అతడు నాలుగు విషయాలు రాయుట కొరకు ఆజ్ఞాపించ బడతాడు; అతడి జీవనోపాధి, అతని జీవనకాలము (అతడు ఎంత కాలం జీవిస్తాడు, ఎప్పుడు మరణిస్తాడు), అతడి ఆచరణలు మరియు అతడు చెడ్డవాడా లేక ధన్యజీవియా అనే విషయాలు. అపుడు అతని లోనికి ఆత్మ ఊదబడుతుంది. మీలో ఎవరైనా స్వర్గవాసుల లక్షణమైన సత్కార్యాలు అంత వరకు చేస్తూ ఉంటాడు, ఎంతవరకూ అంటే అతనికీ స్వర్గానికీ మధ్య కేవలం ఒక మూరెడు దూరం మాత్రమే మిగిలి ఉంటుంది. అపుడు అతడి కొరకు

రాయబడినది అతడిని అధిగమిస్తుంది. అపుడు అతడు నరకవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు, మరియు నరకాగ్ని లోనికి ప్రవేశిస్తాడు. అలాగే మీలో ఎవరైనా నరకవాసుల లక్షణమైన పాపకార్యాలు అంత వరకు చేస్తూ ఉంటాడు, ఎంతవరకూ అంటే అతనికీ నరకానికీ మధ్య కేవలం ఒక మూరెడు దూరం మాత్రమే మిగిలి ఉంటుంది. అపుడు అతడి కొరకు రాయబడినది అతడిని అధిగమిస్తుంది. అపుడు అతడు స్వర్గవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు, మరియు దాని లోనికి ప్రవేశిస్తాడు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హుమా ఇలా అంటున్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఒక విషయం తెలియ జేసారు. ఆయన సత్యసంధుడూ, అత్యంత విశ్వసనీయుడూ, అలా అని అల్లాహ్ కూడా ధృవపరిచినాడు. ఆయన ఇలా అన్నారు: మీలో ప్రతి ఒక్కరి సృష్టి (దానికి కావలసిన విషయాల) సమీకరణ ద్వారా జరుగుతుంది. మనిషి తన భార్యతో సంభోగించినపుడు ఆమె గర్భములో చిందిన అతడి వీర్యము నుండి ఒక 'నుత్ఫహ్' (వీర్యములో ఫలవంతమైన చిన్న భాగము) నలభై దినములలో సమీకరించబడుతుంది. తరువాత అది ఒక జలగ మాదిరి గోచరించే,

మరియు స్తబ్దముగా ఉన్న మందమైన రక్తపు ముద్దగా మారుతుంది. ఇది రెండవ నలభై దినముల కాలములో జరుగుతుంది. తరువాత అది మందముగా, దొడ్డుగా ఉండే, మరియు నమల బడిన ఒక మాంసపు ముద్దగా అవుతుంది. ఇది మూడవ నలభై దినముల కాలములో జరుగుతుంది. తరువాత, చివరి నలభై దినములలో చివరి భాగము ముగిసిన తరువాత అతని లోనికి ఆత్మను ఊదడానికి అల్లాహ్ ఒక దైవదూతను పంపుతాడు. ప్రభువైన అల్లాహ్ అతనికి సంబంధించి నాలుగు ఆజ్ఞలు రాయమని ఆ దైవదూతను ఆదేశిస్తాడు: అతని జీవనోపాధిని గురించి – అతడి జీవిత కాలములో అల్లాహ్ అనుగ్రహాల నుండి ఏ అనుగ్రహాలను ఎంత మొత్తములో పొందుతాడు అనే వాటి గురించి; అతడి జీవితకాలమును గురించి – ఈ ప్రపంచములో అతడు ఎంతకాలము నివసిస్తాడు అనే విషయము. అతడి ఆచరణలను గురించి – అతడు ఎలాంటి వాడు? అవినీతిపరుడా, చెడ్డవాడా; లేక ధన్య జీవా (పుణ్యాత్ముడా) అనే విషయం. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒట్టు పెట్టుకుని మరీ ఇలా అన్నారు – నిశ్చయంగా ఒక మనిషి స్వర్గవాసుల ఆచరణలను చేస్తూ ఉంటాడు. అతడు చేసేవన్నీ మంచిపనులు, సత్కార్యాలు అయి ఉంటాయి. ప్రజలకు అలాగే కనపడుతాడు. ఆ విధంగా అతడు ఎంత వరకూ అలా ఉంటాడూ అంటే, భూమి నుండి అతనికీ స్వర్గానికీ మధ్య కేవలం ఒక మూర అంత దూరం

మాత్రమే మిగిలి ఉంటుంది. అపుడు (విధివ్రాత) గ్రంథములో అతని కొరకు రాయబడిన 'ఖద్ర్' అతడిని అధిగమిస్తుంది. అతడు నరకవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు. అదే అతని ముగింపు అవుతుంది, మరియు అతడు నరకం లోనికి ప్రవేశిస్తాడు. ఎందుకంటే, అతని సదాచరణలు స్వీకరించబడడానికి నియమం ఏమిటంటే అతడు వాటిపై స్థిరంగా ఉండాలి, వాటి నుండి ఇతర ఆచరణలకు మరల రాదు. మరో వైపు, జనులలో నుండి ఒకడు నరకవాసుల ఆచరణలను చేస్తూ ఉంటాడు. ఎంతవరకూ అంటే, ఇక అతడు నరకం లోనికి ప్రవేశిస్తాడు, భూమిపైనుండి అతనికీ నరకానికీ మధ్య కేవలం ఒక మూర దూరం మాత్రమే మిగిలి ఉంటుది. అపుడు (విధివ్రాత) గ్రంథములో అతని కొరకు రాయబడిన 'ఖద్ర్' అతడిని అధిగమిస్తుంది. అతడు స్వర్గవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు, మరియు అతడు స్వర్గము లోనికి ప్రవేశిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అంతిమ సాఫల్యానికి సంబంధించి, విషయాలు లేదా ఆచరణల యొక్క గమ్య స్థానము విధి లిఖితములో ముందుగానే ఉన్నదాని వైపునకు ఉంటుంది.
2. ఇందులో ఆచరణల బాహ్య రూపం చూసి మోసపోవద్దని హెచ్చరిక ఉన్నది; నిశ్చయంగా ఆచరణల నాణ్యత వాటి అంతిమ

సాఫల్యంపై ఆధారపడి ఉంటుంది.

(65037)

(69) – عن ابن مسعود رضي الله عنه قال: قال النبي صلى الله عليه وسلم: «الْجَنَّةُ أَقْرَبُ إِلَى أَحَدِكُمْ مِنْ شِرَاكِ نَعْلِهِ، وَالنَّارُ مِثْلُ ذَلِكَ». [صحيح] - [رواه البخاري]

(69) – అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "మీలో (ప్రతి) ఒకరికి స్వర్గము అతని కాలి చెప్పు యొక్క తోలుపట్ట కంటే దగ్గరగా ఉన్నది, అలాగే నరకము కూడా దాని మాదిరిగానే (అతనికి దగ్గరగా) ఉన్నది".

[దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గము మరియు నరకము మనిషికి ఎంత దగ్గరగా ఉన్నాయో తెలియ జేస్తున్నారు. అవి మనిషి కాలి పై (కట్టబడి) ఉండే తోలుపట్ట అంత దగ్గరగా ఉంటాయి. అతడు మహోన్నతుడైన అల్లాహ్ విధేయతలో ఆయనకు ప్రీతికరమైన పనులలో ఏదో ఒకటి చేస్తాడు, తద్వారా అతడు స్వర్గం లోనికి ప్రవేశిస్తాడు; లేదా ఏదైనా పాపపు పనికి పాల్పడతాడు, అది అతడు నరకం లోనికి ప్రవేశించడానికి కారణం అవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, అది ఎంత చిన్నదైనా సరే మంచి చేయమని ప్రోత్సాహము, అలాగే ఎంత చిన్నదైనా సరే చెడును విడనాడాలని, దూరంగా ఉండాలని హెచ్చరిక ఉన్నది.
2. ఒక ముస్లింనకు తన జీవితం లో (స్వర్గం పట్ల) ఆశ మరియు (నరకం పట్ల) భయం – ఈ రెంటినీ కలుపుకుని ముందుకు సాగడం మినహా వేరే మార్గం లేదు. అలాగే తన స్థితి (అది మంచిది కానీ, చెడు కానీ) తనను మోసంలో పడవేయకుండా, తాను సంపూర్ణమైన ముస్లింగా మారేటంత వరకు ఎల్లప్పుడూ తనను సత్యంపై నిలకడగా, స్థిరంగా ఉంచమని పరమ పవిత్రుడైన అల్లాహ్ ను వేడుకుంటూ ఉండాలి.

(3581)

(70) – عن أبي هريرة رضي الله عنه أَنَّ رسولَ اللهِ صلى الله عليه وسلم قال:

«حُجِبَتِ النَّارُ بِالشَّهَوَاتِ، وَحُجِبَتِ الْجَنَّةُ بِالْمَكَارِهِ». [صحيح] - [رواه البخاري]

(70) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: “నరకము కోరికలు, వ్యామోహముల నడుమ ఉన్నది మరియు స్వర్గము కష్టము, ప్రయాసల నడుమ ఉన్నది”. [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నరకాన్ని చుట్టి ఉన్న విషయాల గురించి వివరిస్తున్నారు. అవి, మనసు వాంఛించే మరియు కావాలని కోరుకునే, నిషేధించబడిన విషయాలు మరియు తాను విధిగా ఆచరించ వలసిన విషయాలను నిర్లక్ష్యం చేసి, వాటిని వదిలివేయడం వంటివి అని వివరిస్తున్నారు. ఎవరైతే తన చపల చిత్తాన్ని మరియు దాని వాంఛలను అనుసరిస్తాడో, అతడు నరకానికి పాత్రుడు అవుతాడు. మరియు స్వర్గము, మనసు (సాధారణంగా) ఇష్టపడని విషయాలతో – అంటే, ఉదాహరణకు, (షరియత్'లో) ఆదేశించబడిన విషయాల పట్ల సహనం కలిగి ఉండి, వాటిని నిరంతరం పట్టుదలతో ఆచరించుట, (షరియత్) నిషేధించిన విషయాలను త్యజించుట మరియు అలా త్యజించడం పట్ల సహనం వహించుట మొదలైన విషయాలతో ఆవరించబడి ఉన్నది. ఒకవేళ ఎవరైతే వీటిని ఎదుర్కోవడానికి మరియు వీటి పట్ల నిరంతరం కృషి చేయడానికి సిద్ధపడతాడో, అతడు స్వర్గములో ప్రవేశించడానికి పాత్రుడు అవుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మనిషిలో వాంఛలు ఎక్కువై పోవడానికి, పెరిగిపోతూ ఉండడానికి ఉన్న కారణాలలో ఒకటి, మనసు వాటి పట్ల ఆకర్షిత మయ్యేటంత

వరకు చెడును, నిషేధిత విషయాలను (అసహ్యకరమైన విషయాలను సైతం) షైతాను అత్యంత సుందరమైనవిగా, మంచివిగా చేసి అతడి ముందు ప్రస్తుత పరచడం.

2. ఇందులో, నిషిద్ధ వాంఛల నుండి, నిషేధిత విషయాలనుండి దూరంగా ఉండాలనే ఆదేశం ఉన్నది. ఎందుకంటే అవి నరకానికి దారి తీస్తాయి. అలాగే చెడు విషయాల పట్ల (వాటికి మనసు లొంగి పోకుండా) సహనం వహించమనే ఆదేశం ఉన్నది. ఎందుకంటే అది స్వర్గానికి దారితీస్తుంది.
3. ఇందులో - చెడుకు వ్యతిరేకంగా తన స్వయంతో పోరాడుట, అల్లాహ్ యొక్క ఆరాధనలో నిరంతరం నిలకడగా ఉండుట, అలాగే చెడు విషయాలకు (నిషిద్ధ విషయాలకు) దూరంగా ఉండుటపై మరియు కఠిన పరిస్థితులను ఎదుర్కొనుటపై సహనం వహించుట – మొదలైన విషయాల ఘనత ఉన్నది.

(3702)

(71) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَمَّا خَلَقَ اللَّهُ الْجَنَّةَ وَالنَّارَ أَرْسَلَ جِبْرِيلَ عَلَيْهِ السَّلَامُ إِلَى الْجَنَّةِ، فَقَالَ: انْظُرْ إِلَيْهَا وَإِلَى مَا أَعْدَدْتُ لِأَهْلِهَا فِيهَا. فَنَظَرَ إِلَيْهَا فَرَجَعَ، فَقَالَ: وَعِزَّتِكَ لَا يَسْمَعُ بِهَا أَحَدٌ إِلَّا دَخَلَهَا. فَأَمَرَ بِهَا فَحُفَّتْ بِالْمَكَارِهِ، فَقَالَ: اذْهَبْ إِلَيْهَا فَانْظُرْ إِلَيْهَا وَإِلَى مَا أَعْدَدْتُ لِأَهْلِهَا فِيهَا. فَنَظَرَ إِلَيْهَا، فَإِذَا هِيَ قَدْ حُفَّتْ بِالْمَكَارِهِ، فَقَالَ: وَعِزَّتِكَ لَقَدْ خَشِيتُ أَنْ لَا يَدْخُلَهَا أَحَدٌ.

قَالَ: اذْهَبْ فَانْظُرْ إِلَى النَّارِ وَإِلَى مَا أَعْدَدْتُ لِأَهْلِهَا فِيهَا. فَنَظَرَ إِلَيْهَا فَإِذَا هِيَ يَرْكَبُ بَعْضُهَا بَعْضًا، فَرَجَعَ فَقَالَ: وَعِزَّتِكَ لَا يَدْخُلُهَا أَحَدٌ. فَأَمَرَ بِهَا فَحُفَّتْ بِالشَّهَوَاتِ، فَقَالَ: ارْجِعْ فَانْظُرْ إِلَيْهَا. فَنَظَرَ إِلَيْهَا فَإِذَا هِيَ قَدْ حُفَّتْ بِالشَّهَوَاتِ، فَرَجَعَ وَقَالَ: وَعِزَّتِكَ لَقَدْ خَشِيتُ أَنْ لَا يَنْجُوَ مِنْهَا أَحَدٌ إِلَّا دَخَلَهَا». [حسن] - [رواه أبو داود والترمذي والنسائي]

(71) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "అల్లాహ్ స్వర్గమును మరియు నరకమును సృష్టించినపుడు, జిబ్రయీల్ అలైహిస్సలాం ను స్వర్గము వైపునకు పంపుతూ ఇలా అన్నాడు "దానిని చూడు, మరియు దాని నివాసుల కొరకు నేను ఏమేమి తయారు చేసి ఉంచానో కూడా చూడు". ఆయన స్వర్గానికి వెళ్ళి దానిని చూసాడు, మరియు అల్లాహ్ అందులో ఏమేమి తయారు చేసి ఉంచినాడో చూస్తాడు. (తిరిగి వచ్చి) జిబ్రయీల్ అలైహిస్సలాం ఇలా అంటాడు "నీ ఘనత సాక్షిగా, దాని గురించి విన్న వారు ఎవరైనా దాని లోనికి ప్రవేశించాలని తప్ప మరేమీ కోరుకోరు." అల్లాహ్ తన ఆదేశముతో స్వర్గాన్ని (స్వర్గంలో చేరే మార్గాన్ని) కఠిన పరిస్థితులు, కష్టాలు, కడగండ్లు, శ్రమ, ప్రయాస మొదలైనవి చుట్టుకుని ఉండేలా చేసాడు. అపుడు (జిబ్రయీల్ అలైహిస్సలాంతో) అల్లాహ్ ఇలా అన్నాడు "తిరిగి వెళ్ళు, దానిని చూడు, మరియు దాని నివాసుల కొరకు నేను ఏమేమి తయారు చేసి ఉంచానో కూడా చూడు." కనుక ఆయన (జిబ్రయీల్) స్వర్గానికి తిరిగి వెళ్ళాడు.

స్వర్గము కఠిన పరిస్థితులు, కష్టాలు, కడగండ్లతో చుట్టుకుని ఉండడం చూసాడు. అతడు అల్లాహ్ వద్దకు వచ్చి ఇలా అన్నాడు "నీ ఘనత సాక్షిగా, ఎవరూ అందులోనికి ప్రవేశించలేరు." అపుడు అల్లాహ్ ఆయనతో "నరకానికి వెళ్ళు, దానిని చూడు, మరియు దాని నివాసుల కొరకు నేను ఏమేమి తయారు చేసి ఉంచానో కూడా చూడు" అన్నాడు. ఆయన దానిని వెళ్ళి చూసాడు. (అది ఎన్నో భాగాలుగా ఉంది) దాని ఒక భాగము మరొక భాగముపై పేర్చబడి ఉన్నది. ఆయన తిరిగి వచ్చి "నీ ఘనత సాక్షిగా, ఎవరూ దానిలోనికి ప్రవేశించరు" అన్నాడు. అపుడు అల్లాహ్ తన ఆదేశముతో నరకాన్ని వాంఛలు, కోరికలు మొదలైనవి చుట్టుకుని ఉండేలా చేసాడు. తరువాత జిబ్రయీల్ అలైహిస్సలాంతో అల్లాహ్ ఇలా అన్నాడు "తిరిగి వెళ్ళు, దానిని చూడు, మరియు దాని నివాసుల కొరకు నేను ఏమేమి తయారు చేసి ఉంచానో కూడా చూడు." ఆయన వెళ్ళి దానిని చూసాడు. అది వాంఛలు, కోరికలతో ఆవరించబడి ఉన్నది. ఆయన తిరిగి వచ్చి "నీ ఘనత సాక్షిగా! అందులోనికి వెళ్ళి పడిపోవడం తప్ప, దాని నుండి ఎవరూ తప్పించుకోలేరు అని భయంగా ఉన్నది" అన్నాడు. [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ క్రింది విషయాలు తెలియజేస్తున్నారు: అల్లాహ్ స్వర్గాన్ని మరియు నరకాన్ని

సృష్టించినపుడు ఆయన జిబ్రయీల్ అలైహిస్సలాం తో ఇలా అన్నారు "వెళ్ళు, వెళ్ళి స్వర్గాన్ని చూడు". ఆయన వెళ్ళి స్వర్గాన్ని చూసి వచ్చాడు. (తిరిగి వచ్చి) జిబ్రయీల్ అలైహిస్సలాం ఇలా అన్నాడు "ఓ ప్రభూ! నీ ఘనత సాక్షిగా, దానిని గురించి, దానిలో ఉన్న సుఖాలూ, సంతుష్టి, గౌరవం, సంపదలూ మొదలైన వాటి గురించి విన్న వారెవరైనా అందులోనికి ప్రవేశించాలని తప్ప మరేమీ కోరుకోరు. మరియు దాని కొరకు శ్రమిస్తారు". అపుడు అల్లాహ్ స్వర్గాన్ని ఆయన ఆదేశాలను ఆచరించడంలోని కష్టాలతో; ఆయన నిషేధించిన విషయాలనుండి దూరంగా ఉండలేని కష్టాలు, ఆకర్షణలు, మరియు కడగండ్లు చుట్టుకుని ఉండేలా చేసాడు. ఎవరైతే దానిలోనికి ప్రవేశించాలని కోరుకుంటారో వారు ఖచ్చితంగా వాటన్నింటినీ దాటవలసి ఉంటుంది. అపుడు అల్లాహ్ జిబ్రయీల్ అలైహిస్సలాం తో "ఓ జిబ్రయీల్! వెళ్ళు, ఇపుడు కఠిన పరిస్థితులు, కష్టాలు, కడగండ్లతో చుట్టుకుని ఉన్నస్వర్గాన్ని చూసిరా" అన్నాడు. ఆయన వెళ్ళి, దానిని చూసి తిరిగి వచ్చి ఇలా అన్నాడు "ఓ ప్రభూ! నీ ఘనత సాక్షిగా చెబుతున్నాను, నాకు భయంగా ఉంది, స్వర్గాన్ని చేరుకునే మార్గంలో, దానిని చుట్టుకుని ఉన్న కష్టాలు, బాధలు, కడగండ్లు మొదలైన వాటి కారణంగా ఎవరూ దానిలోనికి ప్రవేశించలేరేమో". అదేవిధంగా, అల్లాహ్ నరకాన్ని సృష్టించినపుడు "ఓ జిబ్రయీల్! వెళ్ళు, వెళ్ళి దానిని చూడు" అన్నాడు. ఆయన వెళ్ళి

దానిని చూసాడు. తిరిగి వచ్చి జిబ్రయీల్ అలైహిస్సలాం ఇలా అన్నాడు "ఓ ప్రభూ! నీ ఘనత సాక్షిగా చెబుతున్నాను, అందులో ఉన్న భయంకర శిక్షలు, హింస, దుఃఖము, దురవస్థ, పరాభవము, అవమానము మొదలైన వాటిని గురించి విన్న వారెవరైనా అందులోనికి ప్రవేశించడాన్ని ఏ మాత్రమూ ఇష్టపడరు, మరియు దానిలోనికి తీసుకుని వెళ్ళే ప్రతి కారణం నుండి దూరంగా ఉంటారు." అపుడు మహోన్నతుడూ, మహోత్కృష్టుడు అయిన అల్లాహ్ నరకాగ్నిని వాంఛలు, కోరికలు, సౌందర్యాలతో ఆవరింపజేసాడు. అపుడు ఇలా అన్నాడు "ఓ జిబ్రయీల్! వెళ్ళు, నరకాగ్నిని ఒకసారి చూడు". అపుడు జిబ్రీల్ వెళ్ళి నరకాగ్నిని చూసాడు. తిరిగి వచ్చి ఇలా అన్నాడు "ఓ ప్రభూ! నీ ఘనత సాక్షిగా చెబుతున్నాను. దానిని చూసి నేను భయపడ్డాను – దానిని చుట్టుకుని ఉన్న ఆకర్షణలు, వాంఛలు, కోరికల కారణంగా దానిలో పడిపోవడం నుండి ఎవరూ తప్పించుకోలేరు".

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. స్వర్గము మరియు నరకము అనేవి ఈ క్షణం కూడా ఉనికిలో ఉన్నాయని విశ్వసించాలి.
2. అగోచర విషయాలను గురించి విశ్వసించుట, అలాగే అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని నుండి తెలుపబడిన ప్రతి విషయాన్ని విశ్వసించుట విధి.

3. ఈ ప్రాపంచిక జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కఠిన పరిస్థితుల పట్ల సహనం వహించుట యొక్క ఘనత తెలుస్తున్నది. ఎందుకంటే సహనం వహించుట స్వర్గానికి దారి తీసే మార్గాలలో ఒకటి.
4. నిషేధించబడిన విషయాలనుండి దూరంగా ఉండుట యొక్క ప్రాముఖ్యత తెలుస్తున్నది. ఎందుకంటే అలా దూరంగా ఉండకపోవడం నరకాగ్నికి దారితీస్తుంది.
5. స్వర్గాన్ని కష్టాలు, బాధలు, కడగండ్లతో నింపడం, నరకాగ్నిని వాంఛలు, కోరికలు, ఆకర్షణలతో నింపడం అనేవి ఈ ప్రాపంచిక జీవితంలో ఎవరినైనా పరీక్షించడానికి, పరీక్షలు పెట్టడానికి అవసరమైన ఆవశ్యక విషయాలు.
6. స్వర్గానికి చేరుకునే మార్గము ఈ ప్రపంచిక జీవితములో నుండే ఉంది – అది కఠినమైనది, శ్రమతో కూడుకుని ఉన్నది. దానికి ఎంతో సహనం, విశ్వాసము అవసరం. నరకానికి దారి తీసే మార్గము కోరికలు, వాంఛలు, ఆకర్షణలు మొదలైన వాటితో నిండి ఉన్నది.

(65034)

(72) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «نَارُكُمْ جُزْءٌ مِنْ سَبْعِينَ جُزْءًا مِنْ نَارِ جَهَنَّمَ»، قِيلَ: يَا رَسُولَ اللَّهِ، إِنْ كَانَتْ لَكَافِيَةً. قَالَ: «فُضِّلَتْ عَلَيْهِنَّ بِتِسْعَةٍ وَسِتِّينَ جُزْءًا كُلُّهُنَّ مِثْلُ حَرِّهَا». [صحيح] - [متفق عليه]

(72) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "మీ ఈ (ప్రపంచపు) అగ్ని, నరకాగ్ని యొక్క డెబ్భై భాగాలలో ఒకటి." అది విని మాలో ఒకరు "ఓ రసూలుల్లాహ్! (అవిశ్వాసులను శిక్షించడానికి) ఈ అగ్ని సరిపోతుంది కదా!" అని అడిగారు. దానికి ఆయన "ఈ అగ్ని కంటే నరకాగ్ని ఇంకా అరవై తొమ్మిది భాగాలు ఎక్కువ ఉంటుంది. దాని ప్రతి భాగమూ ఈ అగ్ని అంత వేడిని కలిగి ఉంటుంది" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో, ఈ ప్రపంచపు అగ్ని, నరకాగ్ని యొక్క డెబ్భై భాగాలలో ఒక భాగము అని తెలియ జేస్తున్నారు. నరకాగ్ని యొక్క వేడి, ఈ ప్రపంచపు అగ్ని వేడి కంటే అరవైతొమ్మిది రెట్లు ఎక్కువగా ఉంటుంది. దాని ప్రతి భాగమూ ఈ ప్రపంచపు అగ్ని అంత వేడిని కలిగి ఉంటుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నారు "ఓ రసూలుల్లాహ్! నరకంలోనికి ప్రవేశించే వారిని శిక్షించడానికి ఈ అగ్ని (అంత వేడి) సరిపోతుంది కదా!" దానికి ఆయన "ఈ ప్రపంచపు అగ్ని కంటే, నరకాగ్ని అరవై తొమ్మిది రెట్లు ఘనమైనది. దాని ఒక్కొక్క భాగము యొక్క వేడి ఈ ప్రపంచపు అగ్ని అంత ఉంటుంది" అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో నరకాగ్నికి దారి తీసే ఆచరణల నుండి దూరంగా ఉండాలని ప్రజల కొరకు ఒక హెచ్చరిక ఉన్నది.
2. అలాగే ఇందులో (ఈ ప్రపంచపు అగ్ని కంటే) నరకాగ్ని ఎంత తీక్షణమైనదో, దాని వేడి ఈ ప్రపంచపు అగ్ని కంటే ఎంత తీవ్రమైనదో తెలుస్తున్నది.

(65036)

(73) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «يَقْبِضُ اللَّهُ الأَرْضَ، وَيَطْوِي السَّمَوَاتِ بِيَمِينِهِ، ثُمَّ يَقُولُ: أَنَا المَلِكُ، أَيْنَ مُلُوكُ الأَرْضِ». [صحيح] – [متفق عليه]

(73) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచిస్తుండగా నేను విన్నాను: "అల్లాహ్ భూమిని ఒడిసి పట్టుకుంటాడు; ఆకాశాలను చుట్టచుట్టి (దానిని కూడా) తన కుడి చేతిలో పెట్టుకుంటాడు. అప్పుడు ఆయన ఇలా అంటాడు "నేనే రారాజును, భూమిపై (రాజరికం చేసిన) రాజులు ఏరీ, ఎక్కడున్నారు?" [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా

తెలియజేస్తున్నారు: ప్రళయదినము నాడు సర్వోన్నతుడైన అల్లాహ్ భూమినంతటినీ ఒడిసి పట్టుకుని ఒక చోటికి చేర్చి, ఆకాశాన్నంతటినీ చుట్టచుట్టి, వాటిని ఒకదానిపై ఒకటిగా పేర్చి తన కుడి చేతిలో పట్టుకుని వెళ్ళి వాటిని ధ్వంసం చేస్తాడు – అప్పుడు ఇలా అంటాడు: నేనే రారాజును ఏరీ ఆ భూమిపై రాజులు, ఎక్కడున్నారు?

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క సామ్రాజ్యము స్థిరంగా నిలిచి ఉండేదని (శాశ్వతమైనదనీ), మరియు మిగతా వారి రాజ్యాలు బుద్బుదప్రాయమైనవని, క్షణికమైనవనీ ప్రస్తావించబడినది.
2. ఈ హదీథు – అల్లాహ్ యొక్క మహాత్మ్యం, ఆయన శక్తి యొక్క గొప్పతనం, ఆయన అధికారం, మరియు ఆయన రాజ్యం యొక్క పరిపూర్ణత గురించి మనకు బోధిస్తుంది

(65028)

(74) – عَنْ عَائِشَةَ أُمِّ المُؤمنينَ رضي الله عنها قَالَتْ: دَخَلَ عَلَيَّ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، وَقَدْ سَتَرْتُ سَهْوَةً لِي بِقِرَامٍ فِيهِ تَمَاثِيلُ، فَلَمَّا رَآهُ هَتَكَهُ وَتَلَوَّنَ وَجْهُهُ وَقَالَ: «يَا عَائِشَةُ، أَشَدُّ النَّاسِ عَذَابًا عِنْدَ اللهِ يَوْمَ الْقِيَامَةِ الَّذِينَ يُضَاهُونَ بِخَلْقِ اللهِ» قَالَتْ عَائِشَةُ: «فَقَطَعْنَاهُ فَجَعَلْنَا مِنْهُ وِسَادَةً أَوْ وِسَادَتَيْنِ». [صحيح] - [متفق عليه]

(74) – ఉమ్ముల్ ము'మినీన్ (విశ్వాసుల మాతృమూర్తి) ఆయిషా రజియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించినారు: రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చారు. ఇంటిలో ఒక బీరువా లాంటిది ఉన్నది, దానిపై నేను సన్నని వస్త్రపు తెర లాంటి దానిని వేళాడదీసి ఉంచినాను. దానిపై జీవుల చిత్రాలు చిత్రించి ఉన్నాయి. ఆయన దానిని చూస్తూనే చించి వేసారు. ఆయన ముఖము రంగు మారింది. ఆయన "ఓ ఆయిషా! పునరుత్థాన దినాన అల్లాహ్ వద్ద అతి కఠినమైన శిక్ష, సృష్టి కర్తగా (ఆయన చేసే పనిని) ఆయనను అనుకరించే వారికి ఉంటుంది" అన్నారు." ఆయిషా రజియల్లాహు అన్హా ఇంకా ఇలా అన్నారు "మేము దానిని ముక్కలుగా చించివేసి దానితో ఒకటో, రెండో తలదిండ్లు తయారు చేసుకున్నాము." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఇంటిలో ఆయిషా రజియల్లాహు అన్హా ఉన్న చోటుకి వెళ్ళారు. అక్కడ ఒక సామానులు పెట్టుకునే బీరువాలాంటిది ఉన్నది, దానిపై ఆమె సన్నని వస్త్రపు తెర లాంటి దానిని వేళాడదీసి ఉంచినారు. దానిపై జీవుల చిత్రాలు చిత్రించి ఉన్నాయి. అల్లాహ్ కోసం కోపంతో ఆయన ముఖపు రంగు మారిపోయింది, మరియు ఆయన దానిని (ఆ తెరను) తీసివేసారు. ఆయన ఇలా అన్నారు: "ప్రళయ దినాన అత్యంత కఠినమైన శిక్షను

అనుభవించే వ్యక్తులు ఎవరంటే తాము చిత్రించిన చిత్రాలతో అల్లాహ్ యొక్క సృష్టిని అనుకరించటానికి ప్రయత్నించేవారు." ఆయిషా రజియల్లాహు అన్హా ఇలా అన్నారు: "మేము దానితో ఒకటో లేక రెండో తలదిండ్లు తయారు చేసుకున్నాము."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చెడును చూసిన వెంటనే దానికి ఖండించాలి, నిరాకరించాలి, అలా చేయడంలో అలసత్వం వహించరాదు; లేకపోయినట్లయితే అది గొప్ప నష్టాన్ని కలుగజేయగలదు.
2. పునరుత్థాన దినాన, చేసిన పాప కార్యము యొక్క తీవ్రతను బట్టి శిక్ష ఉంటుంది.
3. జీవరాసుల చిత్రాలను చిత్రించడం "కబాయిర్"లలో (పెద్ద పాపములలో) ఒకటి.
4. బొమ్మలు, చిత్రాలు, విగ్రహాలు తయారు చేయడాన్ని నిషేధించడం వెనుక ఉన్న ఒక హేతుబద్ధత ఏమిటంటే, అల్లాహ్ యొక్క సృష్టిని అనుకరించడం, వాటిని తయారుచేసే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చేసినా, చేయకపోయినా.
5. వస్తువులలో షరియత్ నిషేధించిన వాటి ఉనికి ఏమైనా ఉన్నట్లయితే, వాటిని తొలగించిన తరువాత ఆ వస్తువులను ఉపయోగం లోనికి తీసుకుని రావచ్చును. ఆ విధంగా ఆ

వస్తువులపై చేసిన ఖర్చును, తద్వారా సంపదను రక్షించడం పట్ల షరియత్ శ్రద్ధ వహిస్తుంది.

6. ఏ రూపంలోనైనా జీవుల చిత్రాలను తయారు చేయడం నిషేధించబడింది; ఆ చిత్రాలు వాటిని లేక వారిని విమర్శించడానికి, అగౌరవ పరచడానికి రూపొందించినవి అయినా సరే.

(5931)

(75) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «وَالَّذِي نَفْسِي بِيَدِهِ، لَيُوشِكَنَّ أَنْ يَنْزِلَ فِيكُمْ ابْنُ مَرْيَمَ حَكَمًا مُقْسِطًا، فَيَكْسِرَ الصَّلِيبَ، وَيَقْتُلَ الخِنْزِيرَ، وَيَضَعَ الجِزْيَةَ، وَيَفِيضَ المَالُ حَتَّى لَا يَقْبَلَهُ أَحَدٌ». [صحيح - [متفق عليه]

(75) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఎవరి చేతిలోనైతే నా ప్రాణమున్నదో, ఆయన సాక్షిగా – త్వరలో మరియం కుమారుడు (ఈసా అలైహిస్సలాం) ఒక ధర్మబద్ధుడైన న్యాయమూర్తిగా మీ మధ్యకు (భువి నుండి) దిగివస్తాడు. అతడు శిలువను విరిచేస్తాడు; పందిని చంపుతాడు; మరియు జిజియాను ఎత్తివేస్తాడు; అప్పుడు సంపద ఎంత పుష్కలంగా ఉంటుందంటే, ఎవరూ దానిని స్వీకరించరు.” [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యత్తులో త్వరిత గతిన ఈసా అలైహిస్సలాం భువి నుండి దిగి రావడాన్ని గురించి (అల్లాహ్ పై) ఒట్టు వేసి మరీ ఇలా చెబుతున్నారు – ఆయన (ఈసా అలైహిస్సలాం) ప్రజల మధ్య ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం షరియత్ ప్రకారం న్యాయం చేస్తారు. ఆయన (ఈసా అలైహిస్సలాం) క్రైస్తవులు భక్తిభావనతో గౌరవించే శిలువను విరిచివేస్తారు. మరియు ఈసా (అలైహిస్సలాం) పందిని చంపుతారు. ఆయన అలైహిస్సలాం జిజియాను ఎత్తివేస్తారు, మరియు ప్రజలందరినీ ఇస్లాంలోనికి ప్రవేశించేలా చేస్తారు. మరియు సంపద ప్రవాహం లాగా ఉంటుంది, ఎవరూ దానిని స్వీకరించరు; అలా ఎందుకంటే దాని పుష్కలత కారణంగా. ప్రతి వ్యక్తీ తన చేతులలో ఉన్న దానితో పూర్తి సంతృప్తితో నిండి ఉంటాడు. శుభాలు, ఆశీర్వాదాలు, మేళ్ళు నిరంతరం అవతారిస్తూనే ఉంటాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథు ద్వారా (ఈ యుగపు) చివరి దినాలలో ఈసా అలైహిస్సలాం ఆకాశం నుండి దిగి వస్తారని రుజువు అవుతున్నది. ఆయన దిగిరావడం అనేది ప్రళయ ఘడియను

సూచించే చిహ్నాలలో ఒకటి.

2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షరియత్ (ప్రళయ ఘడియ వరకు) స్థిరంగా ఉంటుంది. అది దేని చేతనూ రద్దు చేయబడదు.
3. ఇందులో – ప్రపంచపు చివరి దినాలలో సంపదలో శుభాలు, ఆశీర్వాదాలు అవతారిస్తూ ఉంటాయని, ప్రజలు సంపద పట్ల ఆసక్తిని కలిగి ఉండరని (దాని నుండి దూరంగా ఉంటారని) తెలుస్తున్నది.
4. ఇందులో – ఈసా అలైహిస్సలాం ఇస్లాం షరియత్ ప్రకారంగానే పరిపాలిస్తారనే విషయం ద్వారా, మనకు ప్రపంచపు చివరి దినాల వరకూ ఇస్లాం అమరంగా, స్థిరంగా ఉంటుందననే శుభవార్త కనిపిస్తున్నది.

(65025)

(76) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِعَمِّهِ: «قُلْ: لَا إِلَهَ إِلَّا اللهُ، أَشْهَدُ لَكَ بِهَا يَوْمَ الْقِيَامَةِ»، قَالَ: لَوْلَا أَنْ تُعَيِّرَنِي قُرَيْشٌ، يَقُولُونَ: إِنَّمَا حَمَلَهُ عَلَى ذَلِكَ الْجَزَعُ لَأَقْرَرْتُ بِهَا عَيْنَكَ. فَأَنْزَلَ اللهُ: {إِنَّكَ لَا تَهْدِي مَنْ أَحْبَبْتَ وَلَكِنَّ اللهَ يَهْدِي مَنْ يَشَاءُ } [القصص: 56]. [صحيح] - [رواه مسلم]

(76) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చిన్నాన్న తో ఇలా అన్నారు " (ఓ చిన్నాన్నా!) 'అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు' అనండి

(చాలు). తీర్పు దినమున దాని ద్వారా నేను మీ కొరకు సాక్ష్యము పలుకుతాను". దానికి ఆయన ఇలా అన్నాడు "(ఎదురుగా నిలబడిన) మృత్యువు భయం నేను అలా చేసేలా ప్రేరేపించింది అని ఖురైషీయులు నన్ను నిందిస్తారనే (అవమానిస్తారనే) భయం గానీ లేక పోతే, నిశ్చయంగా దానితో (ఆ పదాలతో) నీ కళ్ళకు ఆనందం, సంతోషం కలిగించేవాడిని". అపుడు అల్లాహ్ ఈ ఆయతును అవతరింప జేసినాడు { (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా నీవు, నీకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వం చేయలేవు, కాని అల్లాహ్ తాను కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు. మరియు ఆయనకు మార్గదర్శకత్వం పొందేవారెవరో బాగా తెలుసు} (సూరహ్ అల్ ఖసస్ 28:56)

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసు ద్వారా మనకు తెలుస్తున్న విషయాలు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చిన్నాన్న అయిన అబూ తాలిబ్ మరణయాతనలో (మంచంపై చివరిఘడియలో) ఉన్న స్థితిలో 'అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు' అని పలకమని, తీర్పు దినమున అతని కొరకు సిఫారసు చేస్తానని, మరియు ఆయన ఇస్లాం స్వీకరణకు తాను సాక్షిగా ఉంటానని కోరినారు. కానీ ఆయన షహాదహ్ పఠించడానికి నిరాకరించినాడు. ఖురైషీయులు తనను అవమానిస్తారనే

భయంతో మరియు తనను గురించి “మృత్యువు భయంతో మరియు బలహీనత కారణంగా అతడు ముస్లింగా మారినాడు” అని అంటారనే భయంతో. ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఆయన ఇలా అన్నారు “ఈ భయం కారణంగా కాకపోతే నేను షహాదహ్ పలికి నీ హృదయానికి సంతోషం కలించే వాడినే. నీవు సంతృప్తి చెందే వరకూ (షహాదహ్ పలుకుతూ) నీ కోరిక తీర్చేవాడినే”. అప్పుడు సర్వోన్నతుడైన అల్లాహ్ ఆ ఆయతును అవతరింపజేసినాడు. అందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనకు ఇష్టమైన వారికి ఇస్లాం ప్రసాదించే హక్కు లేదని. కేవలం అల్లాహ్ మాత్రమే తాను కోరిన వారికి ప్రసాదిస్తాడని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు బోధనల ద్వారా, వివరించడం ద్వారా వారికి ‘అల్ సిరాత్ అల్ ముస్తఖీమ్’ (ఋజుమార్గం) వైపునకు మార్గదర్శకం చేస్తాడని తెలియజేసినాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రజలు ఏమంటారో అనే భయంతో ఎన్నడూ సత్యాన్ని త్యజించరాదు.
2. అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఋజుమార్గం వైపునకు ప్రజలకు మార్గదర్శకం చేయగలిగే సాక్ష్యాలు, బోధనలు, వివరణలు కలిగి ఉన్నారు, అంతే కానీ వారికి సాఫల్యం ప్రసాదించలేరని తెలుస్తున్నది.

3. ఇందులో వ్యాధిగ్రస్తులై ఉన్న అవిశ్వాసులను పలుకరించడానికి, వారిని ఇస్లాం వైపునకు ఆహ్వానించడానికి వారిని కలువ వచ్చునని, వారి వద్దకు వెళ్ళవచ్చునని తెలుస్తున్నది.
4. అన్ని పరిస్థితులలోనూ ప్రజలను అల్లాహ్ వైపునకు ఆహ్వానించడానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడూ చురుకుగా, ఎక్కువ ఆసక్తిగా ఉండేవారని తెలుస్తున్నది.

(65069)

(77) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرٍو رضي الله عنهما قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «حَوْضِي مَسِيرَةُ شَهْرٍ، مَاؤُهُ أَبْيَضُ مِنَ اللَّبَنِ، وَرِيحُهُ أَطْيَبُ مِنَ المِسْكِ، وَكِيزَانُهُ كَنُجُومِ السَّمَاءِ، مَنْ شَرِبَ مِنْهَا فَلاَ يَظْمَأُ أَبَدًا». [صحيح] - [متفق عليه]

(77) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “నా నీటి తొట్టి (ఎంత పెద్దది అంటే) దాని రెండు అంచుల మధ్య దూరం ఒక నెల ప్రయాణమంత ఉంటుంది. దాని నీరు పాల కన్నా తెల్లనైనవి; దాని సువాసన కస్తూరీ గంధము కన్న మధురమైనది; దాని నుండి నీటిని త్రాగడానికి వాడే కప్పులు ఆకాశములో నక్షత్రాల వంటివి; దాని నుండి నీటిని త్రాగిన వారెవరూ మరింకెన్నడూ దాహానికి లోను కారు”.

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పు దినమున తనకు ఒక తొట్టి ప్రసాదించబడుతుందని, దాని పొడవు, వెడల్పుల రెండు అంచుల మధ్య దూరము ఒక నెల ప్రయాణమంత ఉంటుందని తెలియ జేస్తున్నారు. మరియు దాని నీరు పాలకన్నా తెల్లగా ఉంటాయి. దాని సువాసన యొక్క మాధుర్యం కస్తూరీ గంధపు సువాసన కన్నా మధురంగా ఉంటుంది. దాని నుండి నీటిని త్రాగడానికి వాడే కప్పులు ఆకాశములో నక్షత్రాల మాదిరి అసంఖ్యాకంగా ఉంటాయి. ఆ కప్పులతో అందులోని నీటిని త్రాగిన వారెవరూ ఇంకెన్నడూ దాహానికి లోను కారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. తీర్పు దినమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక నీటి తొట్టి (చెలమ) ఉంటుంది, దానిలో అపారంగా నీళ్ళు ఉంటాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మత్ లోని మోమినులందరూ ఆ నీటి తొట్టి వద్దకు వస్తారు.
2. ఈ హదీసులో ఆ నీటి తొట్టి నుండి నీరు త్రాగే వారికి కలిగే శుభాన్ని గురించి తెలుపబడింది; వారికి ఇంకెన్నడూ దాహం వెయ్యదు.

(65030)

(78) – عَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «يُؤْتَى بِالْمَوْتِ كَهَيْئَةِ كَبْشٍ أَمْلَحَ، فَيُنَادِي مُنَادٍ: يَا أَهْلَ الجَنَّةِ، فَيَشْرَئِبُّونَ وَيَنْظُرُونَ، فَيَقُولُ: هَلْ تَعْرِفُونَ هَذَا؟ فَيَقُولُونَ: نَعَمْ، هَذَا المَوْتُ، وَكُلُّهُمْ قَدْ رَآهُ، ثُمَّ يُنَادِي: يَا أَهْلَ النَّارِ، فَيَشْرَئِبُّونَ وَيَنْظُرُونَ، فَيَقُولُ: وهَلْ تَعْرِفُونَ هَذَا؟ فَيَقُولُونَ: نَعَمْ، هَذَا المَوْتُ، وَكُلُّهُمْ قَدْ رَآهُ، فَيُذْبَحُ ثُمَّ يَقُولُ: يَا أَهْلَ الجَنَّةِ خُلُودٌ فَلاَ مَوْتَ، وَيَا أَهْلَ النَّارِ خُلُودٌ فَلاَ مَوْتَ، ثُمَّ قَرَأَ: {وَأَنْذِرْهُمْ يَوْمَ الحَسْرَةِ إِذْ قُضِيَ الأَمْرُ وَهُمْ فِي غَفْلَةٍ} [مريم: 39]، وَهَؤُلاَءِ فِي غَفْلَةٍ أَهْلُ الدُّنْيَا {وَهُمْ لَا يُؤْمِنُونَ} [مريم: 39]». [صحيح] - [متفق عليه]

(78) – అబూ సయీద్ అల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "(తీర్పు దినమున) మృత్యువు నల్లని తల, తెల్లని శరీరం కలిగిన ఒక గొర్రెపోతు రూపంలో తీసుకు రాబడుతుంది. అపుడు పిలుపునిచ్చు వాడొకడు ఎలుగెత్తి "ఓ స్వర్గవాసులారా!" అని పిలుపునిస్తాడు. అపుడు వారు తమ మెడలను సారించి అతని వైపునకు జాగ్రత్తగా చూస్తారు. అతడు "ఇదేమిటో మీకు తెలుసా?" అని వారిని అడుగుతాడు. దానికి వారు "తెలుసు, అది మృత్యువు" అంటారు, ఎందుకంటే, నిశ్చయంగా దానిని వారు ముందే చూసి ఉన్నారు కనుక. అపుడు తిరిగి పిలుపు ఇవ్వబడుతుంది "ఓ నరకవాసులారా!". దానితో వారు తమ మెడలను సారించి అతని వైపునకు జాగ్రత్తగా చూస్తారు. అతడు "ఇదేమిటో మీకు తెలుసా?" అని వారిని అడుగుతాడు. దానికి వారు "తెలుసు, అది

మృత్యువు" అంటారు, ఎందుకంటే, నిశ్చయంగా దానిని వారు ముందే చూసి ఉన్నారు కనుక. అపుడు దానిని (గొర్రెపోతు రూపములో ఉన్న మృత్యువును) జిబహ్ చేయుట జరుగుతుంది. అపుడు ఆ పిలిచేవాడు ఇలా అంటాడు "ఓ స్వర్గవాసులారా! మీకు ఇది (స్వర్గము) శాశ్వతము, మరియు (మీకు) మృత్యువు లేదు; ఓ నరకవాసులారా! మీకు ఇది (నరకము) శాశ్వతము, మరియు మీకు మృత్యువు లేదు." తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు " {وَأَنْذِرْهُمْ يَوْمَ الحَسْرَةِ إِذْ قُضِيَ الأَمْرُ وَهُمْ فِي غَفْلَةٍ} (సూరహ్ మర్యం:39) (మరియు వారిని (రాబోయే) ఆ పశ్చాత్తాప పడవలసిన దినాన్ని గురించి హెచ్చరించు. అప్పుడు పరిణామం నిర్ణయించబడి ఉంటుంది. (ఇప్పుడైతే) వారు ఏమరుపాటులో పడి ఉన్నారు....") అని ఇంతవరకు పఠించి "(అవును) ఈ ప్రాపంచిక జీవితములో పడి కొట్టుకు పోతున్నవారు ఏమరపాటులో పడి ఉన్నారు" అన్నారు. తరువాత ఆ ఆయతు చివరి భాగము (وَهُمْ لاَ يُؤْمِنُونَ) (కావున వారు విశ్వసించడం లేదు) (సూరహ్ మర్యం:39) పఠించి పూర్తి చేసినారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – తీర్పు దినము నాడు మృత్యువు ఒక గొర్రెపోతు రూపములో ముందుకు తీసుకు

రాబడుతుంది అని, అది నలుపు, తెలుపు రంగులలో ఉంటుంది – అని తెలియ జేస్తున్నారు. అపుడు "ఓ స్వర్గవాసులారా!" అను ఎలుగెత్తి పిలువ బడుతుంది. వారు తమ తలలు పైకెత్తి, మెడలను సారించి అటువైపునకు చూస్తారు. (ఆ పిలిచిన వాడు మృత్యువును చూపిస్తూ) "ఇదేమిటో మీకు తెలుసా?" అని ప్రశ్నిస్తాడు. దానికి వారు "అవును, తెలుసు, అది మృత్యువు" అంటారు, ఎందుకంటే వారు అందరూ దానిని (అంతకు ముందు) చూసినవారే, దానిని ఎరిగినవారే. అపుడు ఆ పిలిచేవాడు "ఓ నరకవాసులారా!" అని పిలుస్తాడు. వారు తమ తలలు పైకెత్తి, మెడలను సారించి అటువైపునకు చూస్తారు. అతడు "ఇదేమిటో మీకు తెలుసా?" అని ప్రశ్నిస్తాడు. దానికి వారు "అవును, తెలుసు, అది మృత్యువు" అంటారు, ఎందుకంటే వారు అందరూ దానిని (అంతకు ముందు) చూసినవారే, దానిని ఎరిగినవారే. అపుడు దానిని (మృత్యువును) జిబహ్ చేయడం జరుగుతుంది. ఆ పిలిచేవాడు ఎలుగెత్తి ఇలా అంటాడు "ఓ స్వర్గవాసులారా! ఇది (ఈ స్వర్గ నివాసము) మీకు శాశ్వతం, శాశ్వతం, మీకింక చావు లేదు; "ఓ నరకవాసులారా! ఇది (ఈ నరక నివాసము) మీకు శాశ్వతం, శాశ్వతం, మీకింక చావు లేదు". ఇది స్వర్గ నివాసుల శుభాలలో (అల్లాహ్ తరఫు నుండి) అపారమైన వృద్ధి, అలాగే నరకవాసుల శిక్షలో అపారమైన కాఠిన్యాన్ని గురించి తెలుపు తున్నది. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లం ఖుర్ఆన్ నుండి ఆయతును పఠించినారు. "మరియు వారిని (రాబోయే) ఆ పశ్చాత్తాప పడవలసిన దినాన్ని గురించి హెచ్చరించు. అప్పుడు పరిణామం నిర్ణయించబడి ఉంటుంది. (ఇప్పుడైతే) వారు ఏమరుపాటులో పడి ఉన్నారు, కావున వారు విశ్వసించడం లేదు". ఈ హదీసు ద్వారా – తీర్పు దినము నాడు (ప్రజలు వారి వారి కర్మలను అనుసరించి) స్వర్గవాసులు, నరకవాసులుగా విభజించబడతారు. ప్రతి ఒక్కరూ తమకు ప్రాప్తమైన దాని లోనికి శాశ్వతంగా ప్రవేశిస్తారు. (ఆ దినము) పాపకార్యములు చేసిన వాడు (తాను ఆ కార్యములకు పాల్పడకుండ ఉంటే ఎంత బాగుండును) అని పశ్చాత్తాప పడతాడు, సిగ్గు పడతాడు, కానీ అది ఏమీ అతనికి మంచిని కలుగ జేయదు, అతని శిక్షను ఏమీ తగ్గించదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మనిషి యొక్క భవిత అతని మరణానంతర జీవితములో స్వర్గము గానీ లేక నరకము గానీ అతని శాశ్వత నివాసం అవుతుంది.
2. తీర్పు దినము నాటి భయానక పరిణామం పట్ల ఇందులో ఒక హెచ్చరిక ఉన్నది. తీర్పు దినము "ఇలా చేయక పోతే బాగుండును" అనే హృదయ విదారకమైన పశ్చాత్తాపము, సిగ్గు పడేలా చేసే దినమై ఉంటుంది.

3. ఇందులో, స్వర్గవాసుల కొరకు శాశ్వత సుఖాలు, సంతోషాలు, సౌఖ్యాలు ఉంటాయని, నరకవాసుల కొరకు శాశ్వత శిక్షలు, బాధలు, ఉంటాయనే ఉద్బోధ ఉన్నది.

(65035)

(79) – عن عمر بن الخطاب رضي الله عنه قال: إنه سمعَ نبيَّ اللهِ صلى الله عليه وسلم يقول: «لَو أَنَّكُمْ تَتَوَكَّلُونَ عَلَى اللهِ حَقَّ تَوَكُّلِهِ، لَرَزَقَكُمْ كَمَا يَرْزُقُ الطَّيْرَ، تَغْدُو خِمَاصًا وَتَرُوحُ بِطَانًا». [صحيح] - [رواه الترمذي وابن ماجه وأحمد]

(79) – ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం - ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా ఆయన విన్నారు: "మీరు అల్లాహ్ పై 'తవక్కల్' (భరోసా) ఉంచవలసిన విధంగా 'తవక్కల్' కలిగి ఉంటే, ఆయన పక్షులకు ప్రసాదించిన విధంగా మీకూ రిజ్'ఖ్ ను (ఉపాధిని) ప్రసాదిస్తాడు. అవి ఉదయం తమ గూళ్ళ నుండి ఆకలితో బయలు దేరుతాయి, సాయంత్రం నిండిన పొట్టలతో సంతృప్తిగా తిరిగి వస్తాయి." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధిస్తున్నారు – ప్రాపంచిక వ్యవహారాలలో గానీ లేక ధర్మానికి సంబంధించిన వ్యవహారాలలో గాని - ప్రయోజనం పొందేందుకు, కీడును

లేక హాని కలుగజేసే వాటిని దూరం చేసేందుకు - మనం అన్ని వేళలా అల్లాహ్ పై 'తవక్కల్'ను (దృఢమైన సంపూర్ణ నమ్మకాన్ని, భరోసాను) కలిగి ఉండాలి. ఎందుకంటే, ఎవరూ కూడా దేనినీ ప్రసాదించలేరు, దేనినీ ఆపి ఉంచలేరు, హాని కలిగించలేరు లేదా ప్రయోజనం కలిగించలేరు, కేవలం పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ తప్ప. ఇంకా ఇలా తెలియజేస్తున్నారు – ప్రయోజనం పొందడానికి లేదా కీడును, హానిని దూరం చేయడానికి వినియోగించే వనరులను, సాధనాలను, విధానాలను అల్లాహ్ నందు పూర్తి 'తవక్కల్'తో (సంపూర్ణ విశ్వాసముతో, నమ్మకముతో, భరోసాతో) వినియోగించాలి. మనం ఎపుడైతే అలా చేస్తామో, పక్షులకు ప్రసాదించిన మాదిరిగా అల్లాహ్ మనకూ రిజ్'ఖ్ ను (ఉపాధిని) ప్రసాదిస్తాడు; ఎలాగైతే అవి ఉదయం తమ గూళ్ళ నుండి ఆకలితో బయలుదేరి, సాయంత్రం నిండిన పొట్టలతో సంతృప్తిగా తిరిగి వస్తాయో ఆ విధంగా. పక్షుల యొక్క ఈ చర్య ఉపాధిని పొందడానికి తగిన సాధనాలను వినియోగించాలి అనడానికి ఒక ఉదాహరణ, అంతే గానీ కేవలం భరోసాతో సోమరిపోతుగా ఉండిపోవడం తగదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో, ఉపాధి పొందే సాధనాలలో, 'తవక్కల్' కలిగి ఉండడం అనేది (అల్లాహ్ పై సంపూర్ణమైన నమ్మకం, భరోసా,

విశ్వాసం కలిగి ఉండడం అనేది) అన్నింటికన్నా ఉత్తమమైన మాధ్యమం అని తెలుస్తున్నది. ఇందులో ఆ మాధ్యమం యొక్క ఘనత స్పష్టం అవుతున్నది.

2. ఇంకా ఈ హదీసులో, అల్లాహ్ పై 'తవక్కల్' కలిగి ఉండడం అనేది, ఉపాధిని పొందడానికి, సాధించడానికి అవసరమైన మాధ్యమాలను, సాధనాలను వినియోగించడాన్ని వ్యతిరేకించదు అని తెలుస్తున్నది; నిజానికి స్వచ్ఛమైన 'తవక్కల్' అనేది 'ఉపాధిని' (రిజ్'ఖ్ ను) పొందడానికి ఉదయం ఇంటి నుండి బయలుదేరడాన్ని ఎప్పుడూ వ్యతిరేకించదు కదా.
3. షరియత్, హృదయం యొక్క ఆచరణల పట్ల శ్రద్ధ వహిస్తుంది. ఎందుకంటే 'తవక్కల్' అనేది (అల్లాహ్ పై పూర్తి నమ్మకం, భరోసా, విశ్వాసం కలిగి ఉండి, ఆయనపై ఆధార పడడం అనేది) హృదయానికి సంబంధించినది.
4. ఎవరైనా, కేవలం ప్రాపంచిక మాధ్యమాలు, సాధనాలు, వనరులు మరియు విధానాలనే నమ్ముకోవడం, వాటినే అంటిపెట్టుకుని ఉండడం అనేది ధార్మికంగా అతనిలోని లోపం; అలాగే, ప్రాపంచిక సాధనాలను పూర్తిగానే వదిలివేయడం అనేది అతడి తార్కికతలోని లోపం.

(4721)

(80) – عَن أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «يُسَلِّمُ الرَّاكِبُ عَلَى المَاشِي، وَالمَاشِي عَلَى القَاعِدِ، وَالقَلِيلُ عَلَى الكَثِيرِ».

وَلِلبُخَارِي: «يُسَلِّمُ الصَّغِيرُ عَلَى الكَبِيرِ، وَالمَارُّ عَلَى القَاعِدِ، وَالقَلِيلُ عَلَى الكَثِيرِ».

[صحيح] - [متفق عليه]

(80) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "వాహనం పై సవారీ అయి ఉన్న వాడు, పాదచారునికి సలాం చేయాలి; పాదచారుడు కూర్చుని ఉన్నవానికి సలాం చేయాలి; కొద్దిమంది ఉన్న సమూహం, ఎక్కువమంది ఉన్న సమూహానికి సలాం చేయాలి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలలో 'సలాం' ను విస్తరించే విధానానికి సంబంధించిన విధానాలను బోధిస్తున్నారు – అది "అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వ బరకాతుహు" (అల్లాహ్ యొక్క శాంతి, కరుణ మరియు శుభాలు మీపై కురియుగాక). చిన్న వాళ్ళు (వయసులో) పెద్దవారికి సలాం చేయాలి; సవారీ అయి ఉన్న వ్యక్తి, కాలినడకన వెళుతున్న వానికి సలాం చేయాలి; కాలినడకన వెళుతున్న వ్యక్తి కూర్చుని ఉన్న వ్యక్తికి సలాం చేయాలి; కొద్దిమంది ఉన్న సమూహం, ఎక్కువమంది ఉన్న సమూహానికి సలాం చేయాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'సలాం' చేయడమనేది హదీథులో సూచించబడిన విధానములో చేయుట మంచిది. అయితే, ఉదాహరణకు కూర్చుని ఉన్న వ్యక్తి, సవారి అయి ఉన్న వ్యక్తికి సలాం చేసినా, లేక పైన పేర్కొన్న మిగతా సందర్భాలలో అలా జరిగినా అది సమ్మతమే; అయితే అలా చేయడం, హదీసులో పేర్కొనబడిన అత్యంత విలువైన మరియు ఉత్తమమైన విధానానికి వ్యతిరేకమని గమనించాలి.
2. హదీసులో పేర్కొన్న పద్ధతి ప్రకారం సలాంను వ్యాప్తి చేయడం (సమాజములో) ప్రేమ మరియు సామరస్యం నెలకొనడానికి కారణాలలో ఒకటి.
3. హదీసులో పేర్కొనబడిన వారిలో ఇద్దరూ సమాన స్థితికి చెందిన వారే అయితే (ఉదాహరణకు: కాలినడకన వెళుతున్న వ్యక్తి మరొక కాలినడకన వెళుతున్న వ్యక్తి సలాం చేయడం; లేదా సవారీ పై వెళుతున్న వ్యక్తి మరొక సవారీ పై వెళుతున్న వ్యక్తి సలాం చేయడం మొ.) వారిలో ముందుగా సలాం చేసే వ్యక్తి ఉత్తముడు.
4. ప్రజలకు అవసరమైన ప్రతి విషయాన్ని విశదీకరించడంలోనే షరియత్ యొక్క సంపూర్ణత ఉన్నది.
5. ఇందులో 'సలాం' చేయుటకు సంబంధించిన మర్యాద; అలాగే ఎవరి హక్కును వారికి చెందేలా చేయడం యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది.

(81) – عن أبي ذر رضي الله عنه: عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِيمَا رَوَى عَنِ اللهِ تَبَارَكَ وَتَعَالَى أَنَّهُ قَالَ: «يَا عِبَادِي إِنِّي حَرَّمْتُ الظُّلْمَ عَلَى نَفْسِي، وَجَعَلْتُهُ بَيْنَكُمْ مُحَرَّمًا، فَلَا تَظَالَمُوا، يَا عِبَادِي كُلُّكُمْ ضَالٌّ إِلَّا مَنْ هَدَيْتُهُ، فَاسْتَهْدُونِي أَهْدِكُمْ، يَا عِبَادِي كُلُّكُمْ جَائِعٌ إِلَّا مَنْ أَطْعَمْتُهُ، فَاسْتَطْعِمُونِي أُطْعِمْكُمْ، يَا عِبَادِي كُلُّكُمْ عَارٍ إِلَّا مَنْ كَسَوْتُهُ، فَاسْتَكْسُونِي أَكْسُكُمْ، يَا عِبَادِي إِنَّكُمْ تُخْطِئُونَ بِاللَّيْلِ وَالنَّهَارِ وَأَنَا أَغْفِرُ الذُّنُوبَ جَمِيعًا فَاسْتَغْفِرُونِي أَغْفِرْ لَكُمْ، يَا عِبَادِي إِنَّكُمْ لَنْ تَبْلُغُوا ضَرِّي فَتَضُرُّونِي، وَلَنْ تَبْلُغُوا نَفْعِي فَتَنْفَعُونِي، يَا عِبَادِي لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوا عَلَى أَتْقَى قَلْبِ رَجُلٍ وَاحِدٍ مِنْكُمْ مَا زَادَ ذَلِكَ فِي مُلْكِي شَيْئًا، يَا عِبَادِي لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوا عَلَى أَفْجَرِ قَلْبِ رَجُلٍ وَاحِدٍ مَا نَقَصَ ذَلِكَ مِنْ مُلْكِي شَيْئًا، يَا عِبَادِي لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ قَامُوا فِي صَعِيدٍ وَاحِدٍ فَسَأَلُونِي فَأَعْطَيْتُ كُلَّ إِنْسَانٍ مَسْأَلَتَهُ مَا نَقَصَ ذَلِكَ مِمَّا عِنْدِي إِلَّا كَمَا يَنْقُصُ الْمِخْيَطُ إِذَا أُدْخِلَ الْبَحْرَ، يَا عِبَادِي إِنَّمَا هِيَ أَعْمَالُكُمْ أُحْصِيهَا لَكُمْ ثُمَّ أُوَفِّيكُمْ إِيَّاهَا، فَمَنْ وَجَدَ خَيْرًا فَلْيَحْمَدِ اللهَ، وَمَنْ وَجَدَ غَيْرَ ذَلِكَ فَلَا يَلُومَنَّ إِلَّا نَفْسَهُ». [صحيح] - [رواه مسلم]

(81) – అబూజర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు, “అల్లాహ్ ప్రకటన: “ఓ నా దాసులారా! నేను ‘జుల్మ్’ను (దౌర్జన్యం, హింస, పీడన, అన్యాయము మొ.) నాపై నేను నిషేధించుకున్నాను మరియు ‘జుల్మ్’ను మీ మధ్యన కూడా నిషేధించాను. కనుక మీరు ఒకరిపైనొకరు ‘జుల్మ్’నకు పాల్పడకండి, ఓ నా దాసులారా! ఎవరికైతే నేను మార్గదర్శకత్వం చేసినానో, వారు తప్ప

మిగిలిన వారందరూ మార్గభ్రష్టులైన వారే. కనుక నా నుంచి మార్గదర్శకత్వం కోరుకొండి, నేను మీకు మార్గనిర్దేశం చేస్తాను. ఓ నా దాసులారా! ఎవరికైతే నేను తినిపించినానో, వారు తప్ప మిగిలిన వారందరూ ఆకలితో అలమటించే వారే. కనుక నా నుండి పోషణ కోరుకొండి, నేను మీకు పోషణనిస్తాను. ఓ నా దాసులారా! ఎవరికైతే నేను వస్త్రాలను తొడిగించానో, వారు తప్ప మిగిలిన వారందరూ వివస్త్రులే, కనుక నా నుండి వస్త్రాలను కోరండి, నేను మీకు వస్త్రాలనిస్తాను. ఓ నా దాసులారా! నిశ్చయంగా మీరు రాత్రుల యందు, పగటియందు పాపకార్యాలకు పాల్పడతారు మరియు నేను మీ పాపాలనన్నింటినీ క్షమిస్తాను. కనుక పాపక్షమాపణ కొరకు నన్ను అర్థించండి, నేను మీ పాపాలను క్షమిస్తాను. ఓ నా దాసులారా! ఒకవేళ మీరు నాకు ఏదైనా హాని కలిగించ దలుచుకుంటే, మీరు నాకు ఏమీ హాని కలిగించలేరు. అలాగే ఒకవేళ మీరు నాకు ఏదైనా మంచిని కలుగజేయ దలుచుకుంటే, మీరు నాకు ఏమీ మంచిని కలుగజేయలేరు. ఓ నా దాసులారా! మీలో మొట్టమొదటి వాని నుండి చిట్టచివరి వాని వరకు, మొత్తం మానవులు, జిన్నులందరూ - మీలో ఎవరిలోనైనా ఉన్న అత్యంత దైవభీతి గల హృదయం మాదిరి – అత్యంత దైవ భీతి గలవారిగా, అత్యంత పవిత్రులుగా మారిపోయినా, అది నా ఘనతకు, నా ప్రభుతకు ఏమీ జోడించదు, ఏమీ ఉన్నతం చేయదు. ఓ నా దాసులారా!

మీలో మొట్టమొదటి వాని నుండి చిట్టచివరి వాని వరకు, మొత్తం మానవులు, జిన్నులందరూ - మీలో ఎవరిలోనైనా ఉన్న అత్యంత హీనమైన, నీచమైన, పాపిష్ఠి హృదయం మాదిరి – అత్యంత పాపిష్ఠులుగా, నీచులుగా, మారిపోయినా, అది నా ఘనతకు, నా ప్రభుతకు ఏమీ నష్టము, హాని కలిగించదు, ఏమీ తక్కువ చేయదు. ఓ నా దాసులారా! మీలో మొట్టమొదటి వాని నుండి చిట్టచివరి వాని వరకు, మొత్తం మానవులు, జిన్నులు – ఒకవేళ అందరూ కలిసి ఒక మైదానంలో నిలబడి, నన్ను అర్థిస్తే, నేను అందరికీ వారు కోరుకున్నదంతా ప్రసాదించినా, అది నా ఖజానా నుంచి, సముద్రంలో ముంచిన సూది మొన సముద్రం నుండి ఎంత నీటిని తగ్గిస్తుందో, అంత కూడా తగ్గించదు. ఓ నా దాసులారా! నిశ్చయంగా, అవి మీ కర్మలు మాత్రమే, వాటి కొరకు మీరు జవాబుదారులుగా నిలబెట్ట బడతారు. అపుడు నేను మీకు దాని పూర్తి ప్రతిఫలం ప్రసాదిస్తాను. కనుక ఎవరైనా మంచిని, శుభాన్ని సాధించినట్లయితే అందుకు అల్లాహ్ ను ప్రస్తుతించాలి మరియు ఎవరైనా చెడుకు పాల్పడితే అందుకు మరెవ్వరినో కాకుండా తనను తాను నిందించుకోవాలి. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – అల్లాహ్

'జుల్మ్'ను (దౌర్జన్యం, హింస, పీడన, అన్యాయము మొ.) తనపై నిషేధించుకున్నాడు, అలాగే 'జుల్మ్' ను తన సృష్టిరాశులలో కూడా నిషేధించినాడు. కనుక ఏ ఒక్కరూ కూడా మరొకరిపై దౌర్జన్యం, హింస, పీడన, అన్యాయము మొదలైన వాటికి పాల్పడరాదు – అని తెలియజేస్తున్నారు. ఇంకా, కేవలం ఎవరికైతే అల్లాహ్ మార్గదర్శనం గావించినాడో, వారు తప్ప సృష్టి మొత్తం కూడా సత్యమార్గం నుండి మార్గభ్రష్టులైన వారేనని, మరియు ఎవరైతే అల్లాహ్ ను సత్యమార్గం వైపునకు మార్గదర్శక భాగ్యం కలుగ జేయమని అర్థిస్తారో, అల్లాహ్ వారికి సత్యమారం వైపునకు మార్గదర్శక భాగ్యం కలుగజేస్తాడు అని తెలియ జేసినారు. అల్లాహ్ సమక్షంలో అందరూ పేదవారే, వారి ఏ ఒక్క అవసరం కొరకైనా అల్లాహ్ పై ఆధారపడి ఉన్న స్థితిలో ఉన్న వారే. ఎవరైతే తమ అవసరాల కొరకు అల్లాహ్ ను అర్థించినారో, అల్లాహ్ వారి అవసరాలను తీర్చినాడు మరియు అల్లాహ్ వారి అవసరాలు తీర్చేందుకు వారి కొరకు సరిపోతాడు. మానవులు రాత్రులయందు, పగటియందు కూడా పాపపు పనులకు పాల్పడతారు. మరియు ఎపుడైతే దాసుడు పాపక్షమాపణ కొరకు సర్వోన్నతుడైన అల్లాహ్ ను వేడుకుంటాడో, అల్లాహ్ అతడి పాపాలను కప్పివేస్తాడు, చూసీ చూడనట్లు వదిలివేస్తాడు మరియు క్షమిస్తాడు. మానవులు అల్లాహ్'కు ఏమీ ప్రయోజనం కలిగించలేరు. అలాగే ఎలాంచి హాని గానీ, నష్టము

గానీ కలిగించలేరు. ఒక మానవుని అత్యంత దైవభీతి కలిగిన హృదయానికి మాదిరిగా, మానవులందరూ అత్యంత దైవభీతి గలవారిగా అయిపోయినా వారి దైవభీతి ఆయన ప్రభుతలో ఏమాత్రమూ వృద్ధి చేయజాలదు. ఒక మానవుని అత్యంత దుష్టత్వము కలిగిన హృదయానికి మాదిరిగా, మానవులందరూ అత్యంత దుష్టులుగా అయిపోయినా వారి దుష్టత్వము ఆయన ప్రభుతలో ఏమాత్రమూ లోపము కలుగ చేయజాలదు మరియు నష్టపరుచజాలదు. ఎందుకంటే, వారంతా అల్లాహ్ సమక్షములో ఆశ్రితులు, నిరుపేదలు. వారు ఎక్కడ ఉన్నా, ఏ సమయంలోనైనా, ఏ స్థితిలో ఉన్నా ప్రతి చిన్న అవసరం కోసం ఆయనపై ఆధారపడవలసి ఉన్న స్థితిలో ఉన్నవారు. కేవలం ఆయన మాత్రమే సంపన్నుడు, అన్నిరకాల సంపదలకూ ప్రభువు. సర్వ స్తోత్రములూ ఆయనకే చెందుతాయి. మానవులూ మరియు జిన్నులూ, వారిలోని మొదటి వాని నుండి చిట్టచివరి వాని వరకు అందరూ ఒక మైదానం లో నిలబడి , తమ కోరికలు తీర్చమని అల్లాహ్ ను వేడుకున్నట్లయితే మరియు అల్లాహ్ వారందరూ కోరుకున్న ప్రతిదీ ప్రసాదించినట్లయితే, అది అల్లాహ్ వద్ద నున్న దానిని (సంపదను) ఏ మాత్రమూ తగ్గించదు, ఏవిధంగానైతే ఒక సూది మొనను సముద్రంలో ముంచి పైకి తీస్తే, అది సముద్రము నుండి ఏమీ తగ్గించలేదో ఆ విధంగా. ఇది అల్లాహ్ సుసంపన్నత యొక్క సంపూర్ణత్వము. సర్వ స్తోత్రములూ

ఆయనకే చెందుతాయి అని తెలుపుతున్నది.

పరమ పవిత్రుడైన అల్లాహ్ తన దాసుల ఆచరణలను సురక్షితంగా ఉంచుతాడు మరియు వారి నుండి ఆ ఆచరణల లెక్క తీసుకుంటాడు. తీర్పు దినము నాడు వారికి వారి ఆచరణల ప్రతిఫలం అందజేస్తాడు. ఎవరైతే తన మంచి ఆచరణలకు గాను మంచి ప్రతిఫలాన్ని పొందుతాడో, అల్లాహ్ యొక్క విధేయతలో ఆ సత్కార్యాలను ఆచరించే భాగ్యాన్ని కలుగ జేసినందుకు అతడు అల్లాహ్ ను స్తుతించాలి. మరియు ఎవరైతే తన చెడు ఆచరణలకు మంచి ప్రతిఫలం గాక మరింకేదైనా పొందితే, అందుకు ఎవరినో కాకుండా అతడు తనను తానే నిందించుకోవాలి, ఎందుకంటే అందుకు కారణం అతడే కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన ప్రభువైన అల్లాహ్ నుండి నేరుగా ఉల్లేఖించిన హదీథు. ఇందులోని వాక్యాలు, అల్లాహ్ నేరుగా సంభాషిస్తున్నట్లుగా ఉంటాయి. ఇటువంటి హదీథులను 'హదీసుల్ ఖుద్సీ' అంటారు. ఇందులోని వచనము మరియు దాని అర్థము అల్లాహ్ తరపు నుండి వచ్చినవై ఉంటాయి. అయితే 'హదీసుల్ ఖుద్సీకి, ఖుర్'ఆన్ కు ఉండేటువంటి అనుపమానమైన లక్షణాలు ఉండవు. ఖుర్'ఆన్ యొక్క అనుపమాన లక్షణాలు అంటే, ఉదాహరణకు, ఖుర్'ఆన్

యొక్క శైలి అనుపమానమైనది, అనుకరించ నలవి కానిది, ఖుర్'ఆన్ తన లోని సూరాలను (అధ్యాయాలను) పోలిన ఒక సూరా నైనా తయారు చేసి తీసుకు రమ్మని అవిశ్వాసులను సవాల్ చేస్తుంది - ఇటువంటి అనుపమానమైన లక్షణాలు ఖుర్'ఆన్ ను మరింకే విధమైన గద్యము / వచనము నుండి వేరు చేస్తాయి, ప్రత్యేకిస్తాయి. కనుక ఖుర్'ఆన్ ను భక్తి శ్రద్ధాలతో పఠించాలి. ఖుర్'ఆన్ పఠించుటకు పరిశుద్ధత పాటించాలి (ఉదూ చేసుకుని ఉండుట) అనే నియమాలు 'హదీథ్ అల్ ఖుద్సీ' కి వర్తించవు.

2. దాసులకు లభించే జ్ఞానము మరియు సన్మార్గము వైపునకు మార్గదర్శకము అనేవి కేవలం అల్లాహ్ తరపు నుండే లభిస్తాయి.
3. అతనికి కలిగే మంచి ఏదైనా అది అల్లాహ్ యొక్క దయ, అనుగ్రము కారణంగానే కలుగుతాయి. మరియు అతనికి కలిగే ఏ విధమైన ఇబ్బంది, ముప్పు, కష్టము, నష్టము మొదలైనవి అతని స్వయంకృతాల కారణంగా, అతని కోరికల కారణంగానే కలుగుతాయ.
4. ఎవరైతే మంచిని చేస్తారో, అది అతనికి అల్లాహ్ కల్పించిన భాగ్యము కారణంగానే చేస్తాడు. దానికి తగిన ప్రతిఫలం అల్లాహ్ తరపు నుండి లభిస్తుంది, అది అల్లాహ్ యొక్క ఘనత. ఎవరైతే

(ఇతరులకు) కీడు తలపెడతాడో, హాని కలుగజేస్తాడో, దుష్కర్మలకు పాల్పడతాడో దానికి అతడు మరింకెవరినో కాకుండా తనను తానే నిందించుకోవాలి.

(4810)

(82) – عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رضي الله عنهما أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «اتَّقُوا الظُّلْمَ، فَإِنَّ الظُّلْمَ ظُلُمَاتٌ يَوْمَ الْقِيَامَةِ، وَاتَّقُوا الشُّحَّ، فَإِنَّ الشُّحَّ أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ، حَمَلَهُمْ عَلَى أَنْ سَفَكُوا دِمَاءَهُمْ وَاسْتَحَلُّوا مَحَارِمَهُمْ». [صحيح] - [رواه مسلم]

(82) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "దౌర్జన్యము, అణచివేతలకు పాల్పడుట పట్ల జాగ్రత్తగా ఉండండి; ఎందుకంటే నిశ్చయంగా దౌర్జన్యము, అణచివేతలు ప్రళయదినమునాడు పొరలు కలిగిన అంధకారమై నిలుస్తుంది; పిసినారితనం పట్ల జాగ్రత్తగా ఉండండి, నిశ్చయంగా పిసినారితనం మీకు పూర్వం గతించిన వారిని నాశనం చేసింది; అది వారిని రక్తం చిందించేలా ప్రేరేపించింది; నిషేధించబడిన వాటిని (హరాం విషయాలను); అనుమతించుకునేలా చేసింది (హలాల్ చేసుకునేలా చేసింది)".

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "జుల్మ్"నకు (దౌర్జన్యము, అణచివేతలకు) పాల్పడుటను గురించి హెచ్చరిస్తున్నారు. అది ప్రజల పట్ల దౌర్జన్యము గానీ, తన స్వయం పట్ల దౌర్జన్యము గానీ, లేక అల్లాహ్ యొక్క హక్కుల పట్ల దౌర్జన్యము గానీ – వీటన్నిటి పట్ల ఈ హదీథులో హెచ్చరిస్తున్నారు. "జుల్మ్" అంటే ఎవరి హక్కును వారికి చెల్లించకపోవడం. ఈ హదీథులో ప్రళయ దినమున "జుల్మ్" పొరలు కలిగిన అంధకారమై వస్తుంది అని వర్ణించడం జరిగింది – అంటే ఆ దినమునాడు "జుల్మ్" నకు పాల్పడిన వానిపై విరుచుకుపడే దుర్భరమైన శిక్షలు, భయానకమైన విషయాలు అన్నమాట. అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిసినారితనం గురించి కూడా హెచ్చరించినారు. ఇక్కడ పిసినారితనం అంటే విపరీతమైన లోభము మరియు విపరీతమైన దురాశ అని అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు పిసినారితనం వల్ల ఒకరికి హక్కుగా చెల్లించవలసిన ఆర్థికపరమైన విషయాలలో తక్కువ చేయడం; విపరీతమైన దురాశ కారణంగా ప్రాపంచిక లాభాల పట్ల తీవ్రంగా చింతించడం. ఈ విధమైన "జుల్మ్" మన పూర్వతరాలలో కొన్నిటిని నాశనం చేసింది; అది వారిని ఒకరినొకరు చంపుకునేలా చేసింది, హరాంను హలాల్ గా చేసుకునేలా చేసింది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పిసినారితనం వహించకుండా ఖర్చు చేయడం, తోటి ముస్లిం సహోదరులను కష్ట సమయాలలో (సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయపడుతూ) ఓదార్చడం వారి మధ్య పరస్పరం ప్రేమ, అభిమానాలకు మరియు వారి మధ్య సహోదరత్వపు వారధికి దారి తీస్తుంది.
2. పిసినారితనం, దురాశ – ఇవి పాప కార్యాలకు పాల్పడడానికి, అనైతిక కార్యాలకు మరియు తప్పుడు పనులు చేయుటకు దారి తీస్తుంది.
3. గతించిన తరాలనుంచి మనం గుణపాఠాలను నేర్చుకోవాలి.

(5787)

(83) – عن أبي موسى رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّ اللهَ لَيُمْلِي لِلظَّالِمِ، حَتَّى إِذَا أَخَذَهُ لَمْ يُفْلِتْهُ» قَالَ: ثُمَّ قَرَأَ: «{وَكَذَلِكَ أَخْذُ رَبِّكَ إِذَا أَخَذَ الْقُرَى وَهِيَ ظَالِمَةٌ إِنَّ أَخْذَهُ أَلِيمٌ شَدِيدٌ}[هود: 102]» [صحيح] - [متفق عليه]

(83) – అబూ మూసా అల్ అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా అల్లాహ్ దుష్టునికి, దౌర్జన్యపరునికి (వెంటనే శిక్షించక) కొంత గడువునిస్తాడు. అయితే, ఆయన అతడిని పట్టుకున్నపుడు, ఇక

అతడిని విడిచిపెట్టడు.” అపుడు ఆయన (ప్రవక్త (స) ఈ ఆయతును పఠించినారు: “మరియు ఈ విధంగా నీ ప్రభువు దుర్మార్గులైన నగర (వాసులను) – పట్టుకొని (శిక్షించ) దలచితే – ఇలాగే పట్టుకొని (శిక్షిస్తాడు). నిశ్చయంగా, ఆయన పట్టు చాలా బాధాకరమైనది, ఎంతో తీవ్రమైనది.” (హూద్: 11:102) [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రజల హక్కులు కాజేయుట, పాపకార్యాలకు పాల్పడుట, అల్లాహ్ కు సాటి కల్పించే పనులకు (షిర్క్ నకు) పాల్పడుట మొదలైన వాటిలో పడి ఉండుటను గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో హెచ్చరించారు. నిశ్చయంగా అల్లాహ్ అటువంటి దుర్మార్గునికి ఇంకా గడువునిస్తాడు, అతని శిక్షను (త్వరగా విధించకుండా) ఆలస్యం చేస్తాడు, అతని వయస్సులో మరియు అతని సంపదలో వృద్ధినిస్తాడు, అతడిని శిక్షించుటలో త్వరపడడు. (అప్పటికీ) ఒకవేళ అతడు పశ్చాత్తాప పడకపోతే, అప్పటి వరకూ అతడు పాల్పడిన అనేక అన్యాయాలకు, దౌర్జన్యాలకు ప్రతిగా అల్లాహ్ అతడిని పట్టుకుంటాడు, మరింక వదిలిపెట్టడు.

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్’ఆన్ లోని ఈ ఆయతును పఠించినారు: “మరియు ఈ విధంగా నీ ప్రభువు దుర్మార్గులైన నగర (వాసులను) – పట్టుకొని (శిక్షించ) దలచితే –

ఇలాగే పట్టుకొని (శిక్షిస్తాడు). నిశ్చయంగా, ఆయన పట్టు చాలా బాధాకరమైనది, ఎంతో తీవ్రమైనది". (హూద్: 11:102)

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అన్నింటికంటే ముందుగా తెలివిగల వాడు చేయవలసిన పని తాను చేసిన పాపకార్యాలకు, దౌర్జన్యాలకు, అన్యాయాలకు గాను పశ్చాత్తాప పడుట. అంతే గానీ అల్లాహ్ తన ప్రణాళికలో భాగంగా అతడిని వెంటనే శిక్షించకుండా ఉండుట, అతడి వయస్సులో, అతడి సంపదలో వృద్ధి కలిగించుట మొదలైన వాటి వల్ల అతడు ఏమరుపాటుకు గురికారాదు, మోసపోరాదు.
2. అల్లాహ్ దుర్మార్గులకు, దౌర్జన్యకారులకు మరింత గడువునిస్తాడు – వారిని వెంటనే శిక్షించడు - వారు పశ్చాత్తప పడుటకు గాను; అలాగే పశ్చాత్తాప పడకుండా వారు మరింతగా పాపపు కార్యాలలో మునిగిపోతే వారిని రెండింతలు శిక్షించుటకుగానూ.
3. సమాజాలపై, జాతులపై అల్లాహ్ యొక్క శిక్ష వచ్చి పడుటకు ముఖ్య కారణాలలో, ఆ జాతులు దుర్మార్గానికి, దౌర్జన్యానికి, అన్యాయాలకు పాల్పడుట కూడా ఒకటి.
4. ఒకవేళ ఏదైనా నగరాన్ని అల్లాహ్ నాశనం చేయదలుచుకుంటే, అందులో అన్యాయానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచిన ధర్మపరాయణులు కూడా ఉంటారు. అల్లాహ్ యొక్క శిక్ష

అందరిపై వచ్చి పడినప్పటికీ, ఆ శిక్ష వారికి (పరలోకంలో) హాని కలిగించదు. పునరుత్థాన దినమున వారు అన్యాయానికి, అధర్మానికి, దౌర్జన్యానికీ వ్యతిరేకంగా నిలిచి ప్రాణాలను విడిచినందుకు గాను వారు లేపి నిలబెట్టబడతారు.

(5811)

(84) – عن ابن عباس رضي الله عنهما عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِيمَا يَرْوِي عَنْ رَبِّهِ عَزَّ وَجَلَّ قَالَ: قَالَ: «إِنَّ اللهَ كَتَبَ الْحَسَنَاتِ وَالسَّيِّئَاتِ، ثُمَّ بَيَّنَ ذَلِكَ، فَمَنْ هَمَّ بِحَسَنَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللهُ لَهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً، فَإِنْ هُوَ هَمَّ بِهَا فَعَمِلَهَا كَتَبَهَا اللهُ لَهُ عِنْدَهُ عَشْرَ حَسَنَاتٍ إِلَى سَبْعِمِائَةِ ضِعْفٍ، إِلَى أَضْعَافٍ كَثِيرَةٍ، وَمَنْ هَمَّ بِسَيِّئَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللهُ لَهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً، فَإِنْ هُوَ هَمَّ بِهَا فَعَمِلَهَا كَتَبَهَا اللهُ لَهُ سَيِّئَةً وَاحِدَةً». [صحيح] - [متفق عليه]

(84) – అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఇలా ఉల్లేఖించారు: మహోన్నతుడూ, సర్వ శక్తిమంతుడు అయిన అల్లాహ్ నుండి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి పంపబడిన దాని నుండి వారు ఇలా ఉల్లేఖించినారు: "నిశ్చయంగా అల్లాహ్ మంచి పనులను గురించి, మరియు చెడు పనులను గురించి నమోదు చేసినాడు. తరువాత దానిని గురించి ఇలా విశదీకరించినాడు – ఎవరైతే ఏదైనా మంచి పని చేయాలని సంకల్పించుకుంటాడో, మరి ఏదైనా కారణం వలన దానిని చేయలేక పోతాడో, అల్లాహ్ తన వద్ద, అతడి కొరకు ఆ

మంచి పని సంపూర్ణంగా చేసినట్లు వ్రాస్తాడు మరియు ఎవరైతే మంచి పని చేయాలని నిర్ణయించుకుని, ఆ పనిని చేస్తాడో, అల్లాహ్ తనవద్ద అతడి కొరకు పది నుండి మొదలుకుని ఏడు వందల రెట్లు ఎక్కువగా మంచి పనులు చేసినట్లు, ఇంకా దానికంటే కూడా ఎక్కువగా చేసినట్లు వ్రాస్తాడు. మరియు ఎవరైతే ఏదైనా చెడు పని చేయాలని సంకల్పించుకుంటాడో మరియు దానిని చేయకుండా ఉండి పోతాడో, అల్లాహ్ తన వద్ద అతడి కొరకు ఒక మంచి పని సంపూర్ణంగా చేసినట్లు వ్రాస్తాడు. మరియు ఎవరైతే చెడు పని చేయాలని సంకల్పించుకుని ఆ పని చేస్తాడో, అల్లాహ్ తనవద్ద అతడి కొరకు ఒక చెడు పని చేసినట్లుగా వ్రాస్తాడు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో – మంచి చెడుల ప్రతిఫలాన్ని అల్లాహ్ ముందుగానే నిర్ణయించినాడని, వాటిని ఏవిధంగా గ్రంథస్థం చేయాలనే విషయాన్ని, (ప్రతి వ్యక్తితో పాటు ఎల్లప్పుడూ ఉండే) ఇద్దరు దైవ దూతలకు విశదీకరించినాడని – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు.

కనుక ఎవరైతే, ఏదైనా మంచి పని చేయాలని ఆలోచన చేసి, సంకల్పము చేసి మరియు దానిని చేయుట కొరకు కృతనిశ్చయుడు అయినట్లయితే, ఒకవేళ అతడు దానిని చేయలేకపోయినా అతడి కొరకు

ఒక మంచి పని చేసినట్లు వ్రాయబడుతుంది. ఒకవేళ అతడు దానిని చేసినట్లయితే, పది రెట్ల నుండి ఏడు వందల రెట్ల వరకు, ఇంకా ఎక్కువ రెట్లు మంచి పనులు చేసినట్లుగా వ్రాయబడుతుంది. అయితే, పుణ్యఫలం ఎక్కువరెట్లు

వ్రాయబడుట మరియు దానికి మించిన ప్రయోజనము అనేది అతడి హృదయంలో ఉన్న సంకల్పము యొక్క స్వచ్ఛతపై ఆధారపడి ఉంటుంది.

మరియు ఎవరైతే, ఏదైనా చెడు పని చేయాలని ఆలోచన చేసి, సంకల్పము చేసి మరియు దానిని చేయుట కొరకు కృతనిశ్చయుడు అయినట్లయితే, మరియు అతడు దానిని కేవలం అల్లాహ్ కొరకు చేయకుండా ఆగిపోయినట్లయితే, అతడి కొరకు ఒక మంచి పని చేసినట్లు వ్రాయబడుతుంది. మరియు దానిని చేయుట కొరకు కృతనిశ్చయుడై ఉండి, అతడు దాని కొరకు అవసరమైన వనరులు సమకూర్చుకొనకుండా ఉండిపోయినట్లయితే, అతడి కొరకు ఏమీ వ్రాయబడదు. ఒకవేళ అతడు అన్నీ సమకూర్చుకుని కూడా ఆ పని చేయలేక ఆగిపోయినట్లయితే, (ఆ విధంగా ఆగిపోవడానికి సంబంధించి) అతని మనసులో ఉన్న సంకల్పము ననుసరించి అతని కొరకు ప్రతిఫలం వ్రాయబడుతుంది. ఒకవేళ అతడు ఆ చెడు పని చేసినట్లయితే, అతడి కొరకు ఒక చెడుపని చేసినట్లుగా వ్రాయబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, ఈ ఉమ్మత్ పై (ముస్లిం జాతిపై) అల్లాహ్ యొక్క గొప్ప అనుగ్రహం తెలుస్తున్నది. ఆయన వద్ద మంచి పనుల ప్రతిఫలం ఎన్నో రెట్లు పెంచి రాయబడుతుంది, చెడు పనులు ఎన్నో రెట్లు పెంచి రాయబడవు (ఉన్నది ఉన్నట్లు గానే రాయబడుతుంది).
2. అలాగే ఇందులో, ఆచరణలలో (వాటి వెనుక ఉండే) సంకల్పము యొక్క ప్రాధాన్యత మరియు దాని ప్రభావము స్పష్టంగా తెలుస్తున్నాయి.
3. మహోన్నతుడు, సర్వ శక్తిమంతుడు అయిన అల్లాహ్ యొక్క కరుణ, దయ, దాతృత్వము, కనికరము ఎంత గొప్పవి అంటే కేవలం మంచి పని చేయాలనే స్వచ్ఛమైన సంకల్పము చేసినంత మాత్రమునే, ఆ పని చేయలేక పోయినను, ఆయన తన దాసుని కొరకు అతడు ఆ మంచి పనిని చేసినట్లుగా వ్రాస్తాడు.

(4322)

(85) – عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللَّهُ عَنْهُ، قَالَ: قَالَ رَجُلٌ: يَا رَسُولَ اللهِ، أَنُؤَاخَذُ بِمَا عَمِلْنَا فِي الْجَاهِلِيَّةِ؟ قَالَ: «مَنْ أَحْسَنَ فِي الْإِسْلَامِ لَمْ يُؤَاخَذْ بِمَا عَمِلَ فِي الْجَاهِلِيَّةِ، وَمَنْ أَسَاءَ فِي الْإِسْلَامِ أُخِذَ بِالْأَوَّلِ وَالْآخِرِ». [صحيح] - [متفق عليه]

(85) – ఇబ్నె మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒక వ్యక్తి ఇలా అడిగాడు "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మేము

అజ్ఞాన కాలములో (ఇస్లాం స్వీకరించుటకు పూర్వపు జీవితంలో) చేసిన పనులకు (తీర్పు దినము నాడు) జవాబుదారులుగా పట్టుకోబడతామా? " దానికి ఆయన "ఎవరైతే ఇస్లాంలో సత్కార్యాలు చేస్తారో వారు జాహిలియ్యహ్ కాలములో చేసిన వాటిలో దేనికీ జవాబుదారులుగా పట్టుకోబడరు. మరియు ఎవరైతే ఇస్లాంలో చెడుకు (పాపపు పనులకు) పాల్పడుతారో వారు తమ పూర్వపు మరియు ప్రస్తుత జీవితపు పాపపు పనులకు జవాబు దారులుగా పట్టుకోబడతారు" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాంలో ప్రవేశించుట యొక్క ఘనతను గురించి తెలియజేస్తున్నారు. ఎవరైతే ఇస్లాం స్వీకరించి, ఒక మంచి ముస్లింగా మారుతాడో, మరియు తన ధర్మాన్ని నిష్కల్మశంగా, చిత్తశుద్ధితో నిజాయితీగా అనుసరిస్తాడో, అతడు జాహిలియ్యహ్ కాలములో చేసిన పాపపు పనులకు జవాబుదారుడుగా నిలబెట్టబడడు. మరియు ఎవరైతే ఇస్లాంకు నష్టం కలిగించడానికి కపటుడిగా ఇస్లాంలో ప్రవేశిస్తాడో లేదా ఇస్లాంలో ప్రవేశించిన తరువాత ధర్మభ్రష్టునిగా మారుతాడో (ఇస్లాం ధర్మానికి వ్యతిరేకిగా మారుతాడో) అటువంటి వాడు అవిశ్వాసిగా చేసిన పనులకు మరియు ఇస్లాంలో ప్రవేశించి చేసిన చెడు పనులకు గాను

విచారించబడతాడు మరియు శిక్షించబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో అజ్ఞాన కాలములో తమ వల్ల జరిగిన పొరపాట్ల పట్ల సహబాల యొక్క ఆందోళన మరియు భయం కనిపిస్తున్నది.
2. ఇస్లాంలో ప్రవేశించిన తరువాత దానిపై పటిష్ఠంగా నిలబడి ఉండాలనే హితబోధ ఉన్నది.
3. ఇస్లాం లో ప్రవేశించుట పూర్వపు చెడుపనులను పరిహరిస్తుందనే విషయం తెలుస్తున్నది.
4. కపట విశ్వాసి మరియు ధర్మభ్రష్ఠుడు – వీరిద్దరూ జాహిలియ్యహ్ కాలములో చేసిన పాపాలకు మరియు ఇస్లాంలో చేసిన పాపాలకు జవాబుదారులుగా నిలబెట్ట బడతారు.

(65002)

(86) – عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: أَنَّ نَاسًا مِنْ أَهْلِ الشِّرْكِ، كَانُوا قَدْ قَتَلُوا وَأَكْثَرُوا، وَزَنَوْا وَأَكْثَرُوا، فَأَتَوْا مُحَمَّدًا صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالُوا: إِنَّ الَّذِي تَقُولُ وَتَدْعُو إِلَيْهِ لَحَسَنٌ، لَوْ تُخْبِرُنَا أَنَّ لِمَا عَمِلْنَا كَفَّارَةً، فَنَزَلَ {وَالَّذِينَ لَا يَدْعُونَ مَعَ اللهِ إِلَهًا آخَرَ وَلَا يَقْتُلُونَ النَّفْسَ الَّتِي حَرَّمَ اللهُ إِلَّا بِالْحَقِّ وَلَا يَزْنُونَ}[الفرقان: 68]، وَنَزَلَت: {قُلْ يَا عِبَادِيَ الَّذِينَ أَسْرَفُوا عَلَى أَنْفُسِهِمْ لَا تَقْنَطُوا مِنْ رَحْمَةِ اللهِ} [الزمر: 53]. [صحيح] - [متفق عليه]

(86) – అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ఆనాటి బహుదైవారాధకులలో ఎన్నో హత్యలు, మరెన్నో మానభంగాలకు పాల్పడిన, ఒక సమూహం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి ఇలా పలికినారు: "నిశ్చయంగా నీవు ఏమి చెబుతున్నావో అదీ, మరియు దేని వైపునకు ఆహ్వానిస్తున్నావో ఆ విషయమూ ఉత్తమమైనవి. మరి నిశ్చయంగా మేము చేసిన దానికి పరిహారము ఏమైనా ఉన్నదని నీవు మాకు తెలుప గలవా?" అపుడు (ఈ ఆయతు) అవతరించినది: "మరియు ఎవరైతే, అల్లాహ్‌తోపాటు ఇతర దైవాలను ఆరాధించరో, మరియు అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణిని కూడా న్యాయానికి తప్ప చంపరో, మరియు వ్యభిచారానికి పాల్పడరో. మరియు ఈ విధంగా చేసేవాడు దాని ఫలితాన్ని తప్పక పొందుతాడు. (సూరహ్ అల్ ఫుర్ఖాన్ 25:68). మరియు ఈ ఆయతు అవతరించినది: "ఇలా ప్రకటించు: "స్వయంగా మీకు (మీ ఆత్మలకు) మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు. నిశ్చయంగా ఆయన, కేవలం ఆయనే క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత." (సూరహ్ అజ్-జుమర్ 39:53) [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

కొంతమంది బహుదైవారాధకులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

వారి వద్దకు వచ్చారు. వారు (అప్పటికే) అనేక హత్యలకు, మరెన్నో మానభంగాలకు పాల్పడి ఉన్నారు. వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నారు: "ఇస్లాంకు సంబంధించి మరియు దాని బోధనలకు సంబంధించి నీవు చెబుతున్నదీ, ఆహ్వానిస్తున్నదీ నిశ్చయంగా మంచి విషయం. అయితే బహుదైవారాధనలో మరియు ఘోరమైన పాపములలో (కబాఇర్ లలో) పడి ఉన్న మా పరిస్థితి ఏమిటి? దానికేమైనా పరిహారం ఉన్నదా?"

అపుడు పైరెండు ఆయతులు అవతరించబడినాయి. వాటి ద్వారా అల్లాహ్ ఆ జనుల పశ్చాత్తాపాన్ని స్వీకరించాడు, వారు అత్యంత ఘోరమైన పాపములలో మునిగి ఉన్నప్పటికీ. ఒకవేళ అలా జరిగి ఉండకపోయినట్లయితే (ఆ రెండు ఆయతులు అవరించకపోయి ఉన్నట్లయితే) వారు తమ అవిశ్వాసములో మరియు ధర్మవిరుద్ధ కార్యములలో, ఘోరమైన పాపములకు పాల్పడుటలో ఇంకా ముందుకు సాగిపోయేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఇస్లాం యొక్క ఘనత మరియు గొప్పతనం తెలుస్తున్నాయి. ఇస్లాంలో రాకకు పూర్వం జరిగిన పాపములను తుడిచివేస్తుంది.
2. అలాగే ఇందులో తన దాసుల పట్ల అల్లాహ్ యొక్క అపారమైన

కరుణ, ఆయన క్షమాభిక్ష, మరియు మన్నింపులను గురించి తెలుస్తున్నది.

3. అలాగే ఇందులో బహుదైవారాధన హరాం (నిషేధము), (షరియత్ అనుమతించే) కారణము ఏదీ లేకుండా ఎవరినైనా చంపడం హరాం, వ్యభిచారము, అక్రమ లైంగిక సంబంధాలు హరాం అనే విషయాలు, మరియు ఈ పాపములకు పాల్పడే వారికి తీవ్రమైన హెచ్చరిక ఉన్నాయి.
4. నిష్కల్మషమైన హృదయముతో చేసినటువంటి, నిజాయితీతో కూడినటువంటి పశ్చాత్తాపము, మరియు ఎక్కువగా సత్కార్యాలు చేయుట అనేది, సర్వోన్నతుడైన అల్లాహ్ పట్ల అవిశ్వాసానికి పాల్పడి ఉన్నప్పటికీ, మరియు అనేక ఘోరమైన పాపములలో (కబాఇర్ లలో) మునిగి ఉన్నప్పటికీ – వాటన్నింటినీ తుడిచివేస్తుంది.
5. పరమ పవిత్రుడైన అల్లాహ్ యొక్క కరుణ పట్ల నిరాశ చెందుట హరాం అంటే నిషేధము.

(65071)

(87) – عَنْ حَكِيمِ بْنِ حِزَامٍ رَضِيَ اللَّهُ عَنْهُ، قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللَّهِ، أَرَأَيْتَ أَشْيَاءَ كُنْتُ أَتَحَنَّثُ بِهَا فِي الجَاهِلِيَّةِ مِنْ صَدَقَةٍ أَوْ عَتَاقَةٍ، وَصِلَةِ رَحِمٍ، فَهَلْ فِيهَا مِنْ أَجْرٍ؟ فَقَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَسْلَمْتَ عَلَى مَا سَلَفَ مِنْ خَيْرٍ». [صحيح] - [متفق عليه]

(87) – హాకిం ఇబ్న్ హిజాం రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాను: "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నేను అజ్ఞానపు కాలములో (ఇస్లాం స్వీకరించక ముందు కాలములో) పేదవారికి దానము చేయుట, బానిసలకు విముక్తి కలిగించుట, బంధువులను ఆదరించుట, వారితో బంధుత్వాలను కొనసాగించుట మొదలైన మంచిపనులు చేస్తూ ఉండేవాడిని. మరి నాకు ఆ మంచిపనుల ప్రతిఫలం లభిస్తుందా?" దానికి ఆయన "నీవు నీ పూర్వపు మంచిపనులతో సహా ఇస్లాంను స్వీకరించినావు" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: ఒకవేళ ఎవరైనా అవిశ్వాసి ఇస్లాం స్వీకరించి విశ్వాసిగా మారితే, అతడు అవిశ్వాసిగా గడిపిన తన పూర్వపు జీవితములో చేసిన మంచిపనులకు కూడా అంటే దానము చేయుట, బానిసలకు విముక్తి కల్పించుట, బంధుత్వాలను గౌరవించుట, ఆదరించుట, కొనసాగించుట మొదలైన వాటికి కూడా ప్రతిఫలం పొందుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక అవిశ్వాసి, అవిశ్వాసములోనే చనిపోతే, అతడు ఈ ప్రాపంచిక

జీవితములో చేసిన మంచిపనులకు పరలోకములో ప్రతిఫలము ఏమీ లభించదు.

(65016)

(88) – عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِنَّ اللهَ لَا يَظْلِمُ مُؤْمِنًا حَسَنَةً، يُعْطَى بِهَا فِي الدُّنْيَا وَيُجْزَى بِهَا فِي الْآخِرَةِ، وَأَمَّا الْكَافِرُ فَيُطْعَمُ بِحَسَنَاتِ مَا عَمِلَ بِهَا لِلَّهِ فِي الدُّنْيَا، حَتَّى إِذَا أَفْضَى إِلَى الْآخِرَةِ، لَمْ تَكُنْ لَهُ حَسَنَةٌ يُجْزَى بِهَا». [صحيح] - [رواه مسلم]

(88) – అనస్ ఇబ్న్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఒక మంచి పనికి (సత్కార్యమునకు) సంబంధించి విశ్వాసికి అల్లాహ్ ఎప్పుడూ అన్యాయం చేయడు. ఆ మంచి పని కొరకు ఆయన అతడికి (విశ్వాసికి) ఈ ప్రపంచములో ప్రసాదిస్తాడు, మరియు పరలోకములోనూ దాని ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. మరియు అవిశ్వాసి విషయంలో, అతడు అల్లాహ్ కొరకు మాత్రమే చేసిన మంచి పనులకు, అల్లాహ్ అతనికి ఈ ప్రాపంచిక జీవితములోనే ప్రసాదిస్తాడు. అతడు పరలోకము చేరుకున్నపుడు అతనికి ప్రతిఫలం ప్రసాదించడానికి ఒక్క సత్కార్యమూ ఉండదు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసుల పట్ల అల్లాహ్ యొక్క అపారమైన దయ, కరుణ, అనుగ్రహం, మరియు అవిశ్వాసుల పట్ల ఆయన యొక్క న్యాయము ను గురించి తెలియ జేస్తున్నారు. విశ్వాసికి సంబంధించి – అతడు చేసే మంచిపనుల ప్రతిఫలం ఎన్నడూ తరిగిపోదు. పైగా అల్లాహ్ పట్ల అతని విశ్వాసానికీ, విధేయతకు గానూ అతడు చేసిన మంచి పనికి ఈ లోకములో అతని కొరకు పుణ్యం వ్రాయబడుతుంది, పరలోకములో అతని కొరకు వేచి ఉండే ప్రతిఫలము కాక. అలాకాక ఆయన (అల్లాహ్) అతనికి ప్రసాదించే పూర్తి ప్రతిఫలాన్ని తన వద్ద పదిలపరిచి ఉంచ వచ్చు (పరలోకమున ప్రసాదించుటకు గాను). అవిశ్వాసికి సంబంధించి అతడు ఆచరించే మంచిపనులకు గానూ, ఈ ప్రాపంచిక జీవితపు మంచి విషయాలతో అతనికి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు, అతడు తన పరలోక ప్రయాణాన్ని మొదలుపెట్టక ముందు వరకు. పరలోకములో ప్రసాదించుటకు అతని కొరకు ఏమీ మిగిలి ఉండదు. ఎందుకంటే, ఈ రెండు లోకములలోను (భూలోక జీవితము, పరలోక జీవితము) సత్కార్యములు ఒక విశ్వాసికి మాత్రమే ప్రతిఫలాన్ని ప్రాప్తము చేయగలవు (అల్లాహ్ నందు అతని విశ్వాసము కారణముగా).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా తెలుస్తున్న విషయము - ఎవరైతే అవిశ్వాసిగా చనిపోతాడో, అతని ఆచరణలు అతనికి పరలోకంలో ఏమాత్రమూ ప్రయోజనం కలిగించవు.

(65015)

(89) – عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رضي الله عنه قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «قَالَ اللَّهُ تَبَارَكَ وَتَعَالَى: يَا ابْنَ آدَمَ إِنَّكَ مَا دَعَوْتَنِي وَرَجَوْتَنِي غَفَرْتُ لَكَ عَلَى مَا كَانَ فِيكَ وَلاَ أُبَالِي، يَا ابْنَ آدَمَ لَوْ بَلَغَتْ ذُنُوبُكَ عَنَانَ السَّمَاءِ ثُمَّ اسْتَغْفَرْتَنِي غَفَرْتُ لَكَ، وَلاَ أُبَالِي، يَا ابْنَ آدَمَ إِنَّكَ لَوْ أَتَيْتَنِي بِقُرَابِ الأَرْضِ خَطَايَا ثُمَّ لَقِيتَنِي لاَ تُشْرِكُ بِي شَيْئًا لأَتَيْتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً». [حسن] – [رواه الترمذي]

(89) – అనస్ ఇబ్న్ మాలిక్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "పరమ పవిత్రుడు, సర్వోన్నతుడూ అయిన అల్లాహ్ ప్రకటన: "ఓ ఆదం కుమారుడా! నీవు నన్ను వేడుకుని, నన్ను అర్థించినంత కాలం, నా నుండి నీవు ఆశించినంత కాలం, నీలో ఏదైతే ఉన్నదో దానిని నేను క్షమిస్తాను మరియు దానిని నేను పట్టించుకోను. ఓ ఆదం కుమారుడా! నీ పాపాలు ఆకాశపు మేఘాలను చేరేటంత ఎక్కువగా ఉన్నా, అపుడు నీవు నన్ను క్షమించమని వేడుకుంటే, నేను

నిన్ను క్షమిస్తాను మరియు దానిని నేను పట్టించుకోను. ఓ ఆదం కుమారుడా! నీవు భూమి అంత పెద్ద పెద్ద పాపాలతో నావద్దకు వచ్చినా, నాకు సమానంగా ఎవరినీ భాగస్వామిగా చేయకుండా నన్ను కలుసుకుంటే నేను అంతకంటే గొప్ప క్షమాపణతో నీ వద్దకు వస్తాను."

[ప్రామాణికమైనది] - [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

వివరణ:

సకల శుభాల యజమాని, సర్వోన్నతుడు అయిన అల్లాహ్, హదీథ్ అల్ ఖుద్సీ లో ఇలా ప్రకటించాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు: 'ఓ ఆదం కుమారుడా! నీవు నన్ను వేడుకుంటూ, నా దయ మరియు కరుణను ఆశిస్తూ, నిరాశ చెందకుండా ఉన్నంత కాలం, నేను నీ పాపాలను కప్పివేస్తాను, వాటిని తుడిచి వేస్తాను, మరియు దానిని పట్టించుకోను, ఈ పాపాలు మరియు అవిధేయత పెద్ద పాపాలలో (కబాఇర్ లలో) ఒకటి అయినప్పటికీ, "ఓ ఆదమ్ కుమారుడా! నీ పాపాలు ఆకాశాలకు భూమికి మధ్య ఉన్న అంతరాన్ని నింపేటంత ఎక్కువగా ఉన్నప్పటికీ; దాని చివరలను మరియు దాని వివిధ భాగాలను కప్పివేసేటంత ఎక్కువగా ఉన్నప్పటికీ; నీవు క్షమించమని నన్ను వేడుకుంటే, నేను వాటినన్నింటినీ చెరిపివేస్తాను మరియు నీ కొరకు వాటన్నింటినీ క్షమిస్తాను, అవి సంఖ్యలో ఎంత ఎక్కువగా ఉన్నా పట్టించుకోను."

ఓ ఆదము కుమారుడా! నీవు మరణానంతరం భూమి మొత్తం నిండి పోయేవన్ని పాపాలు మరియు అతిక్రమణలతో నా దగ్గరకు వచ్చినా; నీవు నాతో "షిర్క్" నకు పాల్పడకుండా (దేనినీ నాకు సమానంగా, నాకు సాటిగా, భాగస్వామిగా నిలబెట్టకుండా) "మువహ్హిద్"గా (ఏకదైవారాధనవాదిగా) మరణించినట్లయితే, నేను మొత్తం భూమిని నింపివేసేటంత క్షమాపణతో ఈ పాపాలు మరియు అతిక్రమణలను కలుసుకుంటాను; ఎందుకంటే నేను క్షమాపణలో అత్యంత విస్తృతమైన వాడిని మరియు "షిర్క్"ను తప్ప (బహుదైవారాధన తప్ప) అన్ని పాపాలను క్షమిస్తాను.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క కరుణ, క్షమాగుణం మరియు ఆయన ఘనత మహా విస్తృతమైనవి.
2. ఇందులో 'తౌహీద్' (కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించుట – ఏకదైవారాధన) యొక్క ఘనత, మరియు ఎవరైతే 'తౌహీదు'ను అంటిపెట్టుకుని ఉంటారో అటువంటి 'మువహ్హిద్'ల (కేవలం అల్లాహ్'ను మాత్రమే ఆరాధించే వారి) పాపాలను అల్లాహ్ క్షమిస్తాడని తెలియుచున్నది.
3. బహుదైవారాధన ఎంత ప్రమాదకరమైనదో తెలియుచున్నది. అల్లాహ్ అటువంటి బహుదైవారాధకులను క్షమించడు.

4. ఇమాం ఇబ్న్ రజబ్ ఇలా అన్నారు: ఈ హదీథులో పాప క్షమాపణ పొందటానికి మూడు మార్గాలు ఉన్నాయి: మొదటిది: పాప క్షమాపణ కొరకు ఆపేక్షతో దుఆ చేయుట, రెండవది: క్షమాపణ కొరకు వేడుకొనుట మరియు పశ్చాత్తాప పడుట; మూడవది: 'తౌహీద్' పైనే మరణించడం.
5. ఈ హదీథు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రభువు నుండి ఉల్లేఖించిన హదీథులలో ఒకటి, దీనిని 'అల్ హదీథ్ అల్ ఖుద్సీ' లేదా 'దైవప్రేరితమైన హదీథ్' అంటారు. 'హదీథ్ అల్ ఖుద్సీ' యొక్క పదాలు మరియు అర్థము అల్లాహ్ తరఫు నుండి అయి ఉంటాయి. ఇది దైవప్రేరితం అయినప్పటికీ, ఖుర్'ఆన్'ను వేరే ఏ ఇతర గద్యము, వచనము, గ్రంథము నుండి వేరు చేసే ప్రత్యేకతలను హదీథ్ అల్ ఖుద్సీ కలిగి ఉండదు. ఉదాహరణకు ఖుర్'ఆన్ పఠనము అనేది ఒక ఆరాధన (ఇబాదత్); ఖుర్'ఆన్ ను చేతులలోనికి తీసుకుని పఠించుట కొరకు విధిగా ఉదూ చేసి ఉండాలి. ఖుర్'ఆన్ ప్రపంచం మొత్తానికి ఒక సవాలు; ఖుర్'ఆన్ యొక్క ప్రత్యేకతలలో దాని అద్భుతత్వం కూడా ఒకటి. ఇంకా ఇటువంటి అనేక ప్రత్యేకతలను ఖుర్'ఆన్ కలిగి ఉంది.
6. పాపాలు మూడు రకాలు:
7. మొదటిది: "షిర్క్" - అంటే, అల్లాహ్'కు సమానులుగా, సాటిగా,

ఆయనకు భాగస్వాములుగా ఎవరినైనా నిలబెట్టడం, వారిని ఆరాధించడం. అల్లాహ్ దీనిని క్షమించడు. దివ్య ఖుర్'ఆన్ లో అల్లాహ్ ఇలా అంటున్నాడు: "ఇన్నహు, మన్' యుప్రిక్ బిల్లాహి ఫఖద్ హర్రమల్లాహు అలైహిల్ జన్నహ్" (వాస్తవానికి ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసేవారికి, ముమ్మాటికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడు) (సూరహ్ అల్ మాఇదహ్ 5:72).

8. రెండవది: దాసుడు తనకు తన ప్రభువుకు మధ్య పాపాలకు, అతిక్రమణలకు పాల్పడి తనపై తానే దౌర్జన్యం చేసుకుంటాడు. అల్లాహ్ తాను తలచిన వారి కొరకు ఈ పాపాలను, అతిక్రమణలను క్షమిస్తాడు మరియు వాటిని పట్టించుకోడు, ఉపేక్షిస్తాడు.
9. మూడవది: అల్లాహ్ ఏ ఒక్క దానినీ విడిచి పెట్టని పాపాలు. అవి దాసులు ఒకరిపై నొకరు దౌర్జన్యానికి, అన్యాయానికి పాల్పడడం. దీని కొరకు షరియత్ విధించే 'ఖిసాస్' (ప్రతీకారం, ప్రతిచర్య, శిక్ష) అనివార్యము.

(5456)

(90) – عن أبي هريرة رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فِيمَا يَحْكِي عَنْ رَبِّهِ عَزَّ وَجَلَّ، قَالَ: «أَذْنَبَ عَبْدٌ ذَنْبًا، فَقَالَ: اللَّهُمَّ اغْفِرْ لِي ذَنْبِي، فَقَالَ تَبَارَكَ وَتَعَالَى:

أَذْنَبَ عَبْدِي ذَنْبًا، فَعَلِمَ أَنَّ لَهُ رَبًّا يَغْفِرُ الذَّنْبَ، وَيَأْخُذُ بِالذَّنْبِ، ثُمَّ عَادَ فَأَذْنَبَ، فَقَالَ: أَيْ رَبِّ اغْفِرْ لِي ذَنْبِي، فَقَالَ تَبَارَكَ وَتَعَالَى: عَبْدِي أَذْنَبَ ذَنْبًا، فَعَلِمَ أَنَّ لَهُ رَبًّا يَغْفِرُ الذَّنْبَ، وَيَأْخُذُ بِالذَّنْبِ، ثُمَّ عَادَ فَأَذْنَبَ، فَقَالَ: أَيْ رَبِّ اغْفِرْ لِي ذَنْبِي، فَقَالَ تَبَارَكَ وَتَعَالَى: أَذْنَبَ عَبْدِي ذَنْبًا، فَعَلِمَ أَنَّ لَهُ رَبًّا يَغْفِرُ الذَّنْبَ، وَيَأْخُذُ بِالذَّنْبِ، اعْمَلْ مَا شِئْتَ فَقَدْ غَفَرْتُ لَكَ». [صحيح] - [متفق عليه]

(90) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "సర్వ శక్తిమంతుడు, మహోన్నతుడు అయిన తన ప్రభువు ఇలా ప్రవచించినాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పలికారు: "నా దాసుడు ఒకడు పాపపు పని చేసినాడు. తరువాత ఇలా వేడుకున్నాడు "ఓ అల్లాహ్, నా ఈ పాపాన్ని క్షమించు." అపుడు పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ ఇలా పలికాడు "నా దాసుడు పాపపు పని చేసాడు, తరువాత తనకొక ప్రభువు ఉన్నాడని జ్ఞాపకం చేసుకున్నాడు, ఆయన తన పాపాలను క్షమిస్తాడని మరియు పాపపు పనులకు పాల్పడితే శిక్షిస్తాడని గ్రహించాడు. తరువాత అతడు మళ్ళీ పాపపు పని చేసాడు. అతడు మళ్ళీ ఇలా వేడుకున్నాడు "ఓ నా ప్రభూ! నా ఈ పాపాన్ని క్షమించు". అపుడు పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ ఇలా పలికాడు "నా దాసుడు పాపపు పని చేసాడు, తరువాత తనకొక ప్రభువు ఉన్నాడని జ్ఞాపకం చేసుకున్నాడు, ఆయన తన పాపాలను క్షమిస్తాడని, మరియు పాపపు పనులకు పాల్పడితే

శిక్షిస్తాడని గ్రహించాడు. నేను నా దాసుణ్ణి క్షమించాను. అతడు ఏమి చేయ దలుచుకుంటే అది చేయనివ్వండి". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రభువు నుండి ఇలా ఉల్లేఖించినారు – ఒకవేళ అల్లాహ్ యొక్క దాసుడు ఏదైనా పాపపు పనికి ఒడిగట్టి, ఆ తరువాత అల్లాహ్ ను 'ఓ అల్లాహ్ నా ఈ పాపాన్ని క్షమించు' అని వేడుకున్నట్లయితే, దానికి అల్లాహ్ ఇలా పలుకుతాడు 'నా దాసుడు పాపపు పనికి ఒడిగట్టినాడు, అతడికి తెలుసు అతనికి ఒక ప్రభువు ఉన్నాడని, ఆయన పాపాల్ను క్షమిస్తాడని, వాటిని కప్పివేస్తాడని, వాటిని చూసీ చూడనట్టు వదిలి వేస్తాడని – లేక పాపపు పనులకు పాల్పడినందుకు శిక్షిస్తాడని. కాబట్టి నేను అతడిని క్షమించాను. తరువాత, అల్లాహ్ యొక్క దాసుడు తిరిగి ఏదైనా పాపపు పనికి ఒడిగట్టి, తరువాత తిరిగి అల్లాహ్ ను 'ఓ అల్లాహ్ నా ఈ పాపాన్ని క్షమించు' అని వేడుకున్నట్లయితే, అల్లాహ్ ఇలా పలుకుతాడు 'నా దాసుడు పాపపు పనికి ఒడిగట్టినాడు, అతడికి తెలుసు అతనికి ఒక ప్రభువు ఉన్నాడని, ఆయన పాపాల్ను క్షమిస్తాడని, వాటిని కప్పివేస్తాడని, వాటిని చూసీ చూడనట్టు వదిలి వేస్తాడని – లేక పాపపు పనులకు పాల్పడినందుకు శిక్షిస్తాడని. కాబట్టి

నేను నా దాసుణ్ణి క్షమించాను. తరువాత, అల్లాహ్ యొక్క దాసుడు తిరిగి ఏదైనా పాపపు పనికి ఒడిగట్టి, తరువాత తిరిగి అల్లాహ్ ను 'ఓ అల్లాహ్ నా ఈ పాపాన్ని క్షమించు' అని వేడుకున్నట్లయితే, అల్లాహ్ ఇలా పలుకుతాడు 'నా దాసుడు పాపపు పనికి ఒడిగట్టినాడు, అతడికి తెలుసు అతనికి ఒక ప్రభువు ఉన్నాడని, ఆయన పాపాలను క్షమిస్తాడని, వాటిని కప్పివేస్తాడని, వాటిని చూసీ చూడనట్లు వదిలి వేస్తాడని – లేక పాపపు పనులకు పాల్పడినందుకు శిక్షిస్తాడని. కాబట్టి నేను నా దాసుణ్ణి క్షమించాను. కనుక, అతడు పాపపు పనికి ఒడిగట్టిన ప్రతిసారీ దానిని విడిచిపెట్టి, దానికి పాల్పడినందుకు హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడి, తిరిగి ఆ పనికి ఒడిగట్టనని తీర్మానించు కున్నట్లయితే, అతడు ఏమి చేయ దలుచుకుంటే అది చేయనివ్వండి. కాని అతడి ఆత్మ అతడిని లోబరుచుకుంటుంది, దానితో తిరిగి అతడు పాపపు పనిలో పడిపోతాడు. అటువంటి పాపపు పనికి ఒడిగట్టిన ప్రతిసారీ అతడు హృదయపూర్వకంగా పశ్చాత్తాప పడినంత కాలము నేను అతడిని క్షమిస్తాను. ఎందుకంటే, పశ్చాత్తాపము పూర్వము జరిగిన దానిని తుడిచివేస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో తన దాసుల పట్ల అల్లహ్ యొక్క అపారమైన కరుణ కనిపిస్తుంది. మనిషి ఏదైనా పాపాని ఒడిగట్టి నట్లయితే లేదా

ఏదైనా చేయకూడని పని చేసినట్లయితే, అందుకొరకు అతడు హృదయపూర్వకంగా పశ్చాత్తాప పడాలి. ఒకవేళ అతడు అలా పశ్చాత్తాప పడి అల్లాహ్ వైపునకు మరలి నట్లయితే, అల్లాహ్ అతని వైపునకు క్షమాభిక్షతో స్పందిస్తాడు.

2. సరోన్నతుడైన అల్లాహ్ నందు విశ్వసించే ప్రతి విశ్వాసి తన ప్రభువు యొక్క క్షమాభిక్షనందు ఆశతో ఉంటాడు, ఆయన విధించే శిక్ష పట్ల భయపడతాడు. కనుక పశ్చాత్తాప పడుటలో త్వరపడతాడు. పాపపు పనికి ఒడిగట్టి ఆయన యొక్క అవిధేయతలో అలాగే ఉండిపోవడానికి ఇష్టపడడు.
3. నిజమైన పశ్చాత్తాపమునకు నియమనిబంధనలు: 1) చేసిన పాపపు పనిని వదిలి వేయాలి. 2) ఆ పని చేసినందుకు సిగ్గుపడాలి, దుఃఖించాలి, విచారపడాలి మరియు 3) పాపపు పనికి తిరిగి ఒడిగట్టనని గట్టిగా సంకల్పించుకోవాలి. ఒకవేళ అతడి పశ్చాత్తాపము తోటివారికి తన వలన జరిగిన అన్యాయము, హింస, పీడన మొదలైన వాటికి సంబంధించినది అయితే, నాలుగవ నియమము వచ్చి చేరుతుంది, అది: హక్కుదారుడైన ఆ వ్యక్తి నుండి వేరుపడి, దూరంగా ఉండాలి (అతడి జోలికి వెళ్ళకుండా ఉండాలి) మరియు అతడి హక్కును అతడికి ఇచ్చివేయాలి.

4. ఇందులో – అల్లాహ్ ను గురించి తెలిసి ఉండడం, ఆయనను గురించి జ్ఞానము కలిగి ఉండడం యొక్క ప్రాముఖ్యత తెలుస్తున్నది. అల్లాహ్ ను గురించిన జ్ఞానము, ధర్మానికి సంబంధించిన విషయాలతో దాసుడిని అవగతం చేస్తుంది. దానితో అతడు తన వల్ల తప్పు జరిగిన ప్రతిసారీ వెంటనే పశ్చాత్తాప పడతాడు. మార్గాంతరం లేని వానిలా నిరాశ, నిస్పృహలకు లోను కాడు. అలాగే కోరికలకు బానిసైపోయి, పాపపు జీవితానికి తనను అంకితం చేసుకోడు.

(4817)

(91) – عن عَلِيٍّ قَالَ: إِنِّي كُنْتُ رَجُلًا إِذَا سَمِعْتُ مِنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ حَدِيثًا نَفَعَنِي اللهُ مِنْهُ بِمَا شَاءَ أَنْ يَنْفَعَنِي بِهِ، وَإِذَا حَدَّثَنِي رَجُلٌ مِنْ أَصْحَابِهِ اسْتَحْلَفْتُهُ، فَإِذَا حَلَفَ لِي صَدَّقْتُهُ، وَإِنَّهُ حَدَّثَنِي أَبُو بَكْرٍ، وَصَدَقَ أَبُو بَكْرٍ، قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «مَا مِنْ رَجُلٍ يُذْنِبُ ذَنْبًا، ثُمَّ يَقُومُ فَيَتَطَهَّرُ، ثُمَّ يُصَلِّي، ثُمَّ يَسْتَغْفِرُ اللهَ، إِلَّا غَفَرَ اللهُ لَهُ»، ثُمَّ قَرَأَ هَذِهِ الْآيَةَ: {وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنْفُسَهُمْ ذَكَرُوا اللهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ} [آل عمران: 135]. [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي في الكبرى وابن ماجه وأحمد]

(91) – అలీ ఇబ్న్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “నేను ఎటువంటి వ్యక్తినంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఏదైనా హదీథు వింటే దాని ద్వారా అల్లాహ్ నాకు ఎంత మేలు చేకూర్చ దలిస్తే

అంత మేలు చేకూర్చేవాడు (అంత మంచిగా నేను ఆ హదీసును ఆచరించేవాడిని). ఒకవేళ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలలో నుండి ఎవరైనా నాకు హదీథు వినిపిస్తే అతణ్ణి ప్రమాణం చేసి చెప్పమని అడిగే వాడిని. అతడు ప్రమాణం చేస్తే నేను (అతడు చెప్పినది సత్యమని) అతడిని విశ్వసించే వాడిని. అబూబక్ర్ రజియల్లాహు అన్హు ఒకసారి ఒక హదీసును ఉల్లేఖించినారు. ఆయన సత్యము పలికినారు. ఆయన ఇలా అన్నారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "ఎవరైనా పాపపు పనికి పాల్పడితే, అతడు లేచి నిలబడి, తనను తాను పరిశుద్ధ పరుచుకుని, నమాజును ఆచరించి, అల్లాహ్ యొక్క క్షమాభిక్షను అర్థించినట్లయితే, అల్లాహ్ అతడిని తప్పక క్షమిస్తాడు", తరువాత ఆయన (అబూబక్ర్ రజియల్లాహు అన్హు ఈ ఆయతును పఠించినారు:

{وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنْفُسَهُمْ ذَكَرُوا اللهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ} [آل عمران: 135]

{మరియు ఎవరైతే, అశ్లీలపనులు చేసినా, లేదా తమకు తాము అన్యాయం చేసుకున్నా, అల్లాహ్‌ను స్మరించి తమ పాపాలకు క్షమాపణ వేడుకుంటారో! మరియు అల్లాహ్ తప్ప, పాపాలను క్షమించగలవారు ఇతరులు ఎవరున్నారు? మరియు వారు తాము చేసిన (తప్పులను) బుద్ధిపూర్వకంగా మూర్ఖపుపట్టుతో మళ్ళీ చేయరు!} [సూరహ్ ఆలి ఇమ్రాన్: 3:135] [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: (అల్లాహ్ యొక్క) దాసులలో ఎవరైనా ఏదైనా పాపపు పనికి పాల్పడితే, అతడు లేక ఆమె తనను తాను పరిశుద్ధపరుచుకుని (వుదూ అవసరమైతే వుదూ, లేక ఘుసుల్ అవసరమైతే గుసుల్ ఆచరించి), నిలబడి తను పాల్పడిన పాపానికి పశ్చాత్తాప పడే సంకల్పముతో, రెండు రకాతుల నమాజు ఆచరించి, అల్లాహ్ ను క్షమాభిక్ష కోరితే అల్లాహ్ తప్పకుండా క్షమిస్తాడు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క వాక్కులను పఠించినారు:

{وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنْفُسَهُمْ ذَكَرُوا اللَّهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ وَمَنْ يَغْفِرُ الذُّنُوبَ إِلَّا اللَّهُ وَلَمْ يُصِرُّوا عَلَى مَا فَعَلُوا وَهُمْ يَعْلَمُونَ}.

{మరియు ఎవరైతే, అశ్లీలపనులు చేసినా, లేదా తమకు తాము అన్యాయం చేసుకున్నా, అల్లాహ్‌ను స్మరించి తమ పాపాలకు క్షమాపణ వేడుకుంటారో! మరియు అల్లాహ్ తప్ప, పాపాలను క్షమించగలవారు ఇతరులు ఎవరున్నారు? మరియు వారు తాము చేసిన (తప్పులను) బుద్ధిపూర్వకంగా మూర్ఖపుపట్టుతో మళ్ళీ చేయరు!} [సూరహ్ ఆలె ఇమ్రాన్: 3:135]

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో - (మన వల్ల) ఏదైనా పాపపు పని జరిగిపోతే, వెంటనే నమాజు ఆచరించి అల్లాహ్ యొక్క క్షమాభిక్ష కోరాలనే ప్రోత్సాహము ఉన్నది.
2. అలాగే ఇందులో సర్వోన్నతుడూ, సర్వ శక్తిమంతుడూ అయిన అల్లాహ్ యొక్క అపారమూ, అనంతమూ అయిన క్షమాగుణము, ఆయన తన దాసుల పశ్చాత్తాపాన్ని స్వీకరించుట మరియు వారిని క్షమించుట గురించి తెలియుచున్నది.

(65063)

(92) – عَنْ أَبِي مُوسَى رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّ اللهَ عَزَّ وَجَلَّ يَبْسُطُ يَدَهُ بِاللَّيْلِ لِيَتُوبَ مُسِيءُ النَّهَارِ، وَيَبْسُطُ يَدَهُ بِالنَّهَارِ لِيَتُوبَ مُسِيءُ اللَّيْلِ، حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا». [صحيح] - [رواه مسلم]

(92) – అబూ మూసా ఇబ్న్ ఖైస్ అల్ అష్'అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: : "నిశ్చయంగా సర్వశక్తిమంతుడు, సర్వోత్కృష్టుడు అయిన అల్లాహ్ (ప్రతి) రాత్రి తన చేతిని ముందుకు చాచుతాడు, పగటిపూట పాపానికి ఒడిగట్టినవాడు పశ్చాత్తాప పడుటకు గాను; మరియు (ప్రతి) పగలు తన చేతిని ముందుకు చాచుతాడు, రాత్రి పూట పాపము చేసినవాడు పశ్చాత్తాప పడుటకు గాను; ఇలా సూర్యుడు పడమటి నుండి

ఉదయించే వరకు జరుగుతుంది." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో అల్లాహ్ తన దాసులనుండి పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు. ఒకవేళ దాసుడు పగటి పూట పాపానికి పాల్పడి, రాత్రి పూట అతడు పశ్చాత్తాపం చెందితే, అతడి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడు. ఒకవేళ అతడు రాత్రి పూట పాపానికి పాల్పడి, ఉదయం అతడు పశ్చాత్తాపం చెందితే, అతడి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడు. పరమ పవిత్రుడైన అల్లాహ్ తన చేతిని ముందుకు చాచుతాడు దాసుల పశ్చాత్తాపం కొరకు, వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించుటలో ఆయన ఆహ్లాదం పొందుతాడు, అమితంగా సంతోషిస్తాడు. ఈ పశ్చాత్తాపపు ద్వారము, ప్రళయాన్ని సూచిస్తూ, సూర్యుడు పడమటి నుండి ఉదయించేంత వరకూ తెరుచుకునే ఉంటుంది. సూర్యుడు పడమటి నుండి ఉదయించినపుడు ఆ పశ్చాత్తాపపు ద్వారం మూసుకుపోతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పశ్చాత్తాప స్వీకరణ దాని ద్వారము తెరుచుకుని ఉన్నంత వరకూ జరుగుతూనే ఉంటుంది; మరియు చావు గురక అతని కంఠాన్ని

చేరేంతవరకు, అంటే అతని ఆత్మ అతని కంఠాన్ని చేరేంత వరకు జరుగుతుంది. ఆ ద్వారము, సూర్యుడు పడమటి నుండి ఉదయించినపుడు మూసుకుపోతుంది.

2. పాపం కారణంగా నిరాశ పడకండి మరియు నిస్పృహ చెందకండి, అల్లాహ్ యొక్క క్షమాపణ మరియు కరుణ చాలా విస్తృతమైనది మరియు పశ్చాత్తాపం యొక్క తలుపు తెరుచుకునే ఉంది.
3. పశ్చాత్తాపము యొక్క నిబంధనలు: మొదటిది: ఆ పాపాన్ని వదిలి వేయుట; రెండవది: ఆ పాపపు పనికి పాల్పడినందుకు మనస్ఫూర్తిగా సిగ్గుపడుట, విచారించుట; మూడవది: మరలా ఎన్నటికీ ఆ పనికి పాల్పడనని స్థిరంగా నిర్ణయించుకొనుట. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హక్కులకు సంబంధించిన వాటికి పశ్చాత్తాపపడే విధానం. ఒకవేళ జరిగిన తప్పు లేక పాపము అల్లాహ్ యొక్క దాసుల హక్కుకు సంబంధించినది అయితే, అందుకు గానూ పశ్చాత్తాపం చెల్లుబాటు కావాలంటే, అల్లాహ్ వద్ద స్వీకరించబడాలంటే ఆ హక్కును దాని యజమానికి చేర్చాలి, లేదా ఆ హక్కు నెరవేర్చబడాలి. లేదా ఆ యజమాని దానిని క్షమించాలి.

(4318)

(93) – عن أبي هريرة رضي الله عنه: أن رسول الله صلى الله عليه وسلم قال: «يَنْزِلُ رَبُّنَا تَبَارَكَ وَتَعَالَى كُلَّ لَيْلَةٍ إِلَى السَّمَاءِ الدُّنْيَا حِينَ يَبْقَى ثُلُثُ اللَّيْلِ الْآخِرُ، يَقُولُ: «مَنْ يَدْعُونِي فَأَسْتَجِيبَ لَهُ؟ مَنْ يَسْأَلُنِي فَأُعْطِيَهُ؟ مَنْ يَسْتَغْفِرُنِي فَأَغْفِرَ لَهُ؟». [صحيح] - [متفق عليه]

(93) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మన ప్రభువు పరమ పవిత్రుడు, సర్వోన్నతుడైన అల్లాహ్ ప్రతి రాత్రి మూడవ భాగమున అన్నింటి కంటే క్రింది ఆకాశానికి దిగి వచ్చి ఇలా అంటాడు: “ఎవరైనా ఉన్నారా నాకు మొరపెట్టుకునేవాడు (నాకు దుఆ చేసేవాడు) నేను అతని దుఆ కు స్పందిస్తాను; ఎవరైనా ఉన్నారా నన్ను ఏదైనా కోరుకునేవాడు, నేను అతనికి ప్రసాదిస్తాను; ఎవరైనా ఉన్నారా నా క్షమాభిక్ష కొరకు ప్రార్థించే వాడు, నేను అతడిని క్షమిస్తాను”.

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: సర్వోన్నతుడు, సకల శక్తి సంపన్నుడు, పరమపవిత్రుడైన అల్లాహ్ ప్రతి రాత్రి చివరి మూడవ భాగము మిగిలి ఉన్న సమయాన అన్నింటి కంటే క్రింది ఆకాశానికి దిగి వస్తాడు. ఆయన

తన దాసులను కోరుతాడు ఆ ప్రత్యేక సమయాన తనకు దుఆ చేయమని, తాను వారి దుఆలకు స్పందిస్తాను అని, అలాగే (ఆ ప్రత్యేక సమయాన) ఆలస్యం చేయకుండా తనను అడుగమని, తాను వారు కోరిన దానిని ప్రసాదిస్తాను అని, ఇంకా తన పాపాలను క్షమించమని (ఆ ప్రత్యేక సమయాన) తనకు మొరపెట్టుకోమని, తాను విశ్వాసులైన తన దాసులను క్షమిస్తానని.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో రాత్రి చివరి మూడవ భాగము యొక్క ఘనత, ఆ భాగములో (ఆ ప్రత్యేక సమయములో) ఆచరించు నమాజులు, అందులో చేయు దుఆలు, క్షమాభిక్షకై చేసుకునే వేడుకోళ్ళ ఘనత మరియు ప్రత్యేకత తెలుస్తున్నది.
2. ఈ హదీసును విన్న వ్యక్తి ఆ ప్రత్యేక సమయాల ఘనతను గమనించి, ఆ సమయాలలో తన దుఆల స్వీకరణ కొరకు, వీలైనంత ఎక్కువగా ఆ సమయాల లాభం పొందే ప్రయత్నం చేయాలి.

(10412)

(94) – عن النُّعمان بن بَشير رضي الله عنه قال: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ -وَأَهْوَى النُّعْمَانُ بِإِصْبَعَيْهِ إِلَى أُذُنَيْهِ-: «إِنَّ الْحَلَالَ بَيِّنٌ وَإِنَّ الْحَرَامَ بَيِّنٌ، وَبَيْنَهُمَا مُشْتَبِهَاتٌ لَا يَعْلَمُهُنَّ كَثِيرٌ مِنَ النَّاسِ، فَمَنِ اتَّقَى الشُّبُهَاتِ اسْتَبْرَأَ لِدِينِهِ

وَعِرْضِهِ، وَمَنْ وَقَعَ فِي الشُّبُهَاتِ وَقَعَ فِي الْحَرَامِ، كَالرَّاعِي يَرْعَى حَوْلَ الْحِمَى يُوشِكُ أَنْ يَرْتَعَ فِيهِ، أَلَا وَإِنَّ لِكُلِّ مَلِكٍ حِمًى، أَلَا وَإِنَّ حِمَى اللهِ مَحَارِمُهُ، أَلَا وَإِنَّ فِي الْجَسَدِ مُضْغَةً، إِذَا صَلَحَتْ صَلَحَ الْجَسَدُ كُلُّهُ، وَإِذَا فَسَدَتْ فَسَدَ الْجَسَدُ كُلُّهُ، أَلَا وَهِيَ الْقَلْبُ». [صحيح] - [متفق عليه]

(94) – ను'మాన్ ఇబ్న్ బషీర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం – "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రస్తావిస్తుండగా నేను విన్నాను"; తాను చెవులారా విన్నట్లుగా, ను'మాన్ ఇబ్న్ బషీర్ తన చేతుల (చూపుడు) వేళ్ళను తన చెవులకు దగ్గరగా తీసుకుని వెళ్ళి చూపించినారు: "నిశ్చయంగా 'హలాల్' ఏమిటో (ఏమి అనుమతించ బడినదో) స్పష్టం చేయబడినది మరియు నిశ్చయంగా 'హరామ్' ఏమిటో (ఏమి నిషేధించబడినదో) స్పష్టం చేయబడినది. మరియు ఆ రెంటికి మధ్య ఉన్నవి సందిగ్ధ విషయాలు. వాటి గురించి ప్రజలలో చాలా మందికి (సరియైన) జ్ఞానము లేదు. ఎవరైతే సందిగ్ధ విషయాల నుండి దూరంగా ఉన్నాడో అతడు, తన ధర్మాన్ని గురించి బాధ్యతను మరియు తన గౌరవాన్ని స్పష్ట పరుచుకున్నాడు. మరియు ఎవరైతే సందిగ్ధ విషయాలలో పడిపోయాడో అతడు – ప్రవేశం నిషేధించబడిన పొలం గట్టున పశువులను మేపుతున్న పశువుల కాపరి యొక్క పశువులు, ఏదో క్షణంలో పొలం లోనికి వెళ్ళి పోయినట్లుగా – అతడు 'హరామ్' లో పడిపోతాడు. గుర్తుంచుకోండి, ప్రతి రాజుగారికి ఒక రక్షిత పొలం (భూమి)

ఉంటుంది. గుర్తుంచుకోండి, అల్లాహ్ యొక్క రక్షిత పొలం (భూమి) ఏమిటంటే, ఆయన నిషేధించిన విషయాలు. మరియు గుర్తుంచుకోండి, శరీరంలో ఒక మాంసం ముద్ద ఉన్నది. అది ఆరోగ్యవంతంగా ఉంటే, మిగతా శరీరం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుంది. ఒకవేళ అది కలుషితమై పోతే (చెడిపోతే) శరీరం మొత్తం కలుషితమై పోతుంది. అదే అతడి 'గుండె'. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షరియత్'లో విషయాలకు సంబంధించి ఒక సాధారణ నియమాన్ని గురించి విశదీకరించారు. షరియత్ లో విషయాలు మూడు వర్గాలుగా విభజించ బడినాయి. అవి 'హలాల్' విషయాలుగా (అనుమతించబడిన విషయాలుగా) స్పష్టపరచ బడినవి, 'హరామ్' విషయాలుగా (నిషేధించబడిన విషయాలుగా) స్పష్టపరచ బడినవి మరియు 'హలాల్' వర్గానికి చెందినవా లేదా 'హరామ్' వర్గానికి చెందినవా అనే స్పష్టత లేని 'సందిగ్ధ విషయాలు'. ఆ విషయాలకు సంబంధించి షరియత్ యొక్క ఆదేశం ఏమిటో ప్రజలలో చాలా మందికి తెలియదు.

మరి ఎవరైతే అటువంటి సందిగ్ధ విషయాలను (వాటి జోలికి పోకుండా) వదిలివేస్తాడో, అతడు 'హరామ్' లో పడిపోకుండా తన ధర్మాన్ని స్థిరంగా, సురక్షితంగా ఉంచుకున్న వాడవుతాడు. అలాగే

(తనకు జ్ఞానము లేని) సందిగ్ధ విషయాల జోలికి వెళ్ళినందుకు, ప్రజలు అతడిపై వేసే భాండాలనుండి తన గౌరవాన్ని కాపాడుకున్న వాడవుతాడు. మరియు ఎవరైతే అటువంటి సందిగ్ధ విషయాలనుండి దూరంగా ఉండడో, అతడు తనను తాను 'హరామ్' లో పడిపోవడానికి లేదా ప్రజల అపవాదులకు, అగౌరవానికి గురిచేసుకున్న వాడవుతాడు. సందిగ్ధ విషయాలకు దూరంగా ఉండకుండా, (తగినంత జ్ఞానము లేకపోయినా) వాటి జోలికి వెళ్ళే వాడిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక పశువుల కాపరితో పోల్చినారు. ఆ పశువుల కాపరి తన పశువులను, ఒక ఆసామి యొక్క స్వంత పొలానికి అతి దగ్గరగా మేపుతూ ఉంటాడు; ఏ క్షణమైనా తన పశువులు గట్టుదాటి ఆ పొలములోనికి దూరిపోయే ప్రమాదం ఉన్నప్పటికీ. అదే విధంగా, ఒక విషయం 'హలాల్' వర్గానికి చెందినదా, లేక 'హరామ్' వర్గానికి చెందినదా అనే స్పష్టత లేనపుడు, ఆ విషయానికి సంబంధించి షరియత్ యొక్క ఆదేశం ఏమిటి అనే జ్ఞానం లేనపుడు దాని జోలికి వెళ్ళే వ్యక్తి, హరాం లో పడిపోయేటంత ప్రమాధకరమైన స్థితికి అతి దగ్గరగా వెళుతున్నాడన్నమాట. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా వివరిస్తున్నారు. దేహంలో ఒక మాంసపు ముద్ద (హృదయం) ఉంటుందని, ఒకవేళ అది సరిగా (ఆరోగ్యవంతంగా) ఉంటే అది మొత్తం శరీరపు ఆరోగ్యతకు బాధ్యత వహిస్తుందని; ఒకవేళ అది కల్మష

పడిపోతే, కలుషితమైపోతే మొత్తం శరీరం అదేవిధంగా మారడానికి కారణం అవుతుందని వివరిస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, షరియత్ యొక్క ఆదేశం ఏమిటి అనే జ్ఞానం లేనపుడు, అటువంటి స్పష్టత లేని సందిగ్ధ విషయాలను వదిలి వేయాలనే ఉపదేశం ఉన్నది.

(4314)

(95) – عَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «لَا تَسُبُّوا أَصْحَابِي، فَلَوْ أَنَّ أَحَدَكُمْ أَنْفَقَ مِثْلَ أُحُدٍ ذَهَبًا مَا بَلَغَ مُدَّ أَحَدِهِمْ، وَلَا نَصِيفَهُ». [صحيح] – [متفق عليه]

(95) – అబూ సఈద్ అల్ ఖుద్రీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నా సహాబాలను అవమానించకండి (వారి పట్ల అవమానకరంగా మాట్లాడకండి), మీలో ఎవరైనా ఉహుద్ కొండంత బంగారాన్ని ఖర్చు చేసినా, అది వారిలో (సహాబాలలో) ఒకరు ఖర్చు చేసిన 'ముద్' లేక కనీసం 'ముద్'లో సగం అంత దానికి కూడా సమానం కాదు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలను

అవమానించడాన్ని - ముఖ్యంగా ముహాజిర్ మరియు అన్సార్ సహాబాలలో 'సాబిఖూనల్ అవ్వలీన్' సహాబాలను అవమానించడాన్ని- వారి పట్ల అవమానకరంగా మాట్లాడడాన్ని నిషేధించినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇలా తెలియజేసినారు: ప్రజలలో ఎవరైనా ఉహుద్ పర్వతానికి సమానమైన మొత్తంలో బంగారాన్ని ఖర్చు చేసినా, అతని ప్రతిఫలం తన సహాబాలలో ఒకరు ఖర్చు చేసిన ఒక "ముద్" లేదా కనీసం దానిలో సగం ఖర్చు చేసిన దాని ప్రతిఫలానికి కూడా చేరదు. ఇలా ఎందుకంటే, ఇస్లాం పట్ల సహాబాల యొక్క చిత్తశుద్ధి, వారి సంకల్పాలలో నిజాయితీ, మక్కా విజయాని ముందు ఇస్లాం కు అత్యంత అవసరమైన సమయాలలో ఇస్లాం కొరకు వారు చేసిన ఖర్చు, వారి త్యాగాలు, ఇస్లాం కొరకు వారు చేసిన యుద్ధాలు. ఇవన్నీ 'సాబిఖూనల్ అవ్వలీన్' సహాబాలను, తరువాత తరువాత ఇస్లాం లోకి ప్రవేశించిన వారి కంటే ఉన్నత స్థానాలలో నిలబెడతాయి. ఒక "ముద్" అంటే ఓ మోస్తరుగా ఎదిన వ్యక్తి యొక్క దోసిట నిండుగా పట్టేటంత మొత్తము. సాబిఖూనల్ అవ్వలీన్: ఇస్లాం తొలి దినాలలో ఇస్లాం పట్ల తీవ్ర వ్యతిరేకత, ఇస్లాం స్వీకరించి ముస్లిములుగా మారుతున్న వారి పట్ల పీడన, దౌర్జన్యం, వారిని అమానవీయ శిక్షలకు గురిచేయబడుతున్న అటువంటి అత్యంత క్లిష్ట సమయం లోనూ ముందడుగు వేసి ఇస్లాం స్వీకరించి, ఇస్లాంకు దన్నుగా నిలిచిన సహాబాలు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సహాబాలను అవమానించడం, వారిపట్ల అవమానకరంగా మాట్లాడడం నిషేధము, అది ఘోరమైన పాపాలలో ('కబాఇర్' లలో) ఒకటి.

(11000)

(96) – عن ابن عباس رضي الله عنهما قال: كُنْتُ خَلْفَ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمًا، فَقَالَ: «يَا غُلَامُ، إِنِّي أُعَلِّمُكَ كَلِمَاتٍ، احْفَظِ اللهَ يَحْفَظْكَ، احْفَظِ اللهَ تَجِدْهُ تُجَاهَكَ، إِذَا سَأَلْتَ فَاسْأَلِ اللهَ، وَإِذَا اسْتَعَنْتَ فَاسْتَعِنْ بِاللهِ، وَاعْلَمْ أَنَّ الْأُمَّةَ لَوِ اجْتَمَعَتْ عَلَى أَنْ يَنْفَعُوكَ بِشَيْءٍ، لَمْ يَنْفَعُوكَ إِلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللهُ لَكَ، وَلَوِ اجْتَمَعُوا عَلَى أَنْ يَضُرُّوكَ بِشَيْءٍ، لَمْ يَضُرُّوكَ إِلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللهُ عَلَيْكَ، رُفِعَتِ الْأَقْلَامُ وَجَفَّتِ الصُّحُفُ». [صحيح] – [رواه الترمذي]

(96) – "అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ఒకరోజు సవారీపై నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ వెనుక కూర్చుని ఉన్నాను. అపుడు వారు నాతో ఇలా పలికారు "ఓ పిల్లవాడా! నేను నీకు కొన్ని పదాలు నేర్పుతాను (వాటిని బాగా గుర్తుంచుకో) - అల్లాహ్ పట్ల జాగరూకుడవై, భయభక్తులు కలిగి ఉండు, అల్లాహ్ నిన్ను రక్షిస్తాడు, అల్లాహ్ పట్ల జాగరూకుడవై, భయభక్తులు కలిగి ఉండు, అల్లాహ్ ను నీవు నీ ఎదురుగా కనుగొంటావు, ఒకవేళ

ఏమైనా కోరుకోవాలంటే, కేవలం అల్లాహ్ నే కోరుకో, ఒకవేళ ఏమైనా సహాయం అర్థించవలసి వస్తే, కేవలం అల్లాహ్ నే సహాయం కొరకు వేడుకో. గుర్తుంచుకో, ఒకవేళ ఈ ఉమ్మత్ (ముస్లిం జాతి మొత్తం), నీకు ఏమైనా ప్రయోజనం కలుగ జేయాలని ఒకచోట గుమిగూడినా, వారందరూ కలిసి నీకు ఏమీ ప్రయోజనం కలుగజేయలేరు, అల్లాహ్ నీకోరకు ముందుగానే నిర్దేశించి ఉంచిన దానిని తప్ప. అలాగే, ఒకవేళ ఈ ఉమ్మత్ (సమాజం మొత్తం), నీకు ఏమైనా హాని (నష్టము) కలుగ జేయాలని ఒకచోట గుమిగూడినా, వారందరూ కలిసి నీకు ఏమాత్రమూ హాని (నష్టము) కలుగజేయలేరు, అల్లాహ్ నీకు వ్యతిరేకంగా ముందుగానే నిర్దేశించి ఉంచిన దానిని తప్ప. కలములన్నీ లేపి వేయబడినాయి, కాగితములన్నీ ఇంకిపోయాయి (ఎండిపోయినాయి). (అంటే, అల్లాహ్ ముందుగానే ప్రతి విషయాన్ని పూర్వ నిర్దేశము గావించి ఉంచినాడని, ఇక దానికి జోడించడానికి లేదా అందునుండి ఏమైనా తీసివేయడానికి ఏమాత్రమూ వీలు లేదు అని అర్థము). [దృఢమైనది] - [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు ఇలా తెలియ జేస్తున్నారు: 'తన బాల్యంలో, ఒక సవారీ పై తాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ వెనుక కూర్చుని ఉండగా ఆయన సల్లల్లాహు అలైహి

వసల్లం, తనతో ఇలా అన్నారు "నేను నీకు కొన్ని విషయాలు బోధిస్తాను, వాటి ద్వారా అల్లాహ్ నీకు ప్రయోజనాన్ని కలుగజేస్తాడు."

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇలా పలికినారు, "ఆయన ఆదేశించిన విషయాలను ఆచరించుటలో మరియు ఆయన నిషేధించిన విషయాలనుండి దూరంగా ఉండుటలో అల్లాహ్ పట్ల జాగరూకుడవై, భయభక్తులు కలిగి ఉండు - తద్వారా నీవు ఆయన పట్ల అవిధేయునిగా కాకుండా, విధేయుడైన దానునిగా ఉంటావు. నీవు గానీ అలా చేస్తే, అల్లాహ్ నిన్ను ఈ ప్రపంచపు ఉపద్రవాలనుండి, పరలోకపు ఉపద్రవాలనుండి కాపాడుతాడు. (ధర్మము, న్యాయము కొరకు) నీవు చేసే కార్యాలలో నీవు ఎక్కడికి వెళ్ళినా ఆయన నీకు సహాయపడతాడు."

ఒకవేళ నీవు ఏమైనా కావాలని వేడుకో దలుచుకుంటే, అల్లాహ్ ను తప్ప మరెవ్వరినీ వేడుకోకు. ఎందుకంటే, కేవలం ఆయన ఒక్కడు మాత్రమే కోరికలు కోరుకునే వారి అభ్యర్థనలకు స్పందిస్తాడు.

మరియు నీవు ఏమైనా సహాయం కావాలని కోరుకో దలుచుకుంటే, అల్లాహ్ ను తప్ప మరి ఇంకెవ్వరినీ సహాయం కొరకు వేడుకోకు.

వాస్తవాన్ని బాగా గ్రహించు - ఈ భూమిపై నివసించే వారందరూ కలిసి ఒక చోట సమావేశమై నీకు ఏమైనా ప్రయోజనం కలిగించ దలుచుకుంటే, నీకు ఏమీ ప్రయోజనం కలిగించలేరు, అల్లాహ్ నీ కొరకు

పూర్వనిర్దేశము గావించిన ప్రయోజనం తప్ప. అలాగే ఈ భూమిపై నివసించే వారందరూ కలిసి ఒక చోట సమావేశమై నీకు ఏమైనా హాని కలిగించ దలుచుకుంటే, నీకు ఏమీ హాని కలిగించ లేరు, అల్లాహ్ నీ కొరకు పూర్వనిర్దేశము గావించినది తప్ప.

అల్లాహ్, తనకున్న అపార జ్ఞానము, వివేకములను అనుసరించి, ఈ విషయాలు 'ఇలాగే జరుగుతాయి' ('ఇలాగే జరగాలి' అని కాదు) అని ముందుగానే పూర్వనిర్దేశము చేసి ఉంచినాడు. అల్లాహ్ పూర్వనిర్దేశము చేసిన దానిలో మార్పు ఏమీ ఉండదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో - చిన్నపిల్లలకు 'తౌహీద్'ను గురించి (అల్లాహ్ యొక్క ఏకత్వమును గురించి) మరియు 'ఆదాబ్'ను గురించి (ఆచార వ్యవహారాలు, సంస్కారము మర్యాదలను గురించి) నేర్పించడము యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది.
2. ఆచరణల యొక్క ప్రతిఫలం, ఆ ఆచరణలను అనుసరించి ఉంటుంది (అది హరామ్ ఆచరణా లేక హలాల్ ఆచరణా అనే దానిపై)
3. నిజానికి ఇందులో ఉన్న ఆదేశం ఏమిటంటే - అల్లాహ్ పై సంపూర్ణ విశ్వాసము, నమ్మకము కలిగి ఉండడం. కేవలం ఆయన పైనే 'తవక్కుల్' (భరోసా) కలిగి ఉండడం, అన్ని వ్యవహారాలను

అత్యుత్తమంగా చక్కదిద్దేవాడు కేవలం ఆయన మాత్రమే అని విశ్వసించడం.

4. విధివ్రాతను విశ్వసించడం, అన్ని విషయాలు ముందుగానే నిర్దేశించబడి ఉన్నాయని విశ్వసించడం మరియు పూర్వ నిర్దిష్టమై ఉన్న విషయాలను పూర్తి సంతృప్తితో స్వీకరించడం.
5. ఎవరైతే అల్లాహ్ ఆదేశాలను వదిలి వేస్తాడో, అల్లాహ్ అతడిని కూడా, రక్షించకుండా వదలి వేస్తాడు.

(4811)

(97) – عَنْ سُفْيان بنِ عَبْدِ اللهِ الثَّقَفِيّ رضي الله عنه قال: قُلْتُ: يَا رَسُولَ اللهِ، قُلْ لِي فِي الْإِسْلَامِ قَوْلًا لَا أَسْأَلُ عَنْهُ أَحَدًا غَيْرَكَ، قَالَ: «قُلْ: آمَنْتُ بِاللهِ، ثُمَّ اسْتَقِمْ». [صحيح - [رواه مسلم وأحمد]

(97) – సుఫ్యాన్ ఇబ్న్ అబ్దుల్లాహ్ అస్సఖఫీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నాను: "ఓ రసూలుల్లాహ్, నేను మిమ్మల్ని తప్ప మరింకెవరినీ ప్రశ్నించ వలసిన అవసరం లేని విధంగా – నాకు ఇస్లాం ను గురించి బోధించండి." దానికి ఆయన ఇలా అన్నారు: "నేను అల్లాహ్ ను విశ్వసించాను" అని (మనస్ఫూర్తిగా) పలుకు; మరియు దానిపై స్థిరంగా ఉండు." [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సహాబాలలో ఒకరైన సుఫ్యాన్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు. "ఇస్లాం యొక్క అర్థం పూర్తిగా, సమగ్రంగా పొందుపరిచి ఉండేలా; తద్వారా తాను దానికి విశ్వాసపాత్రునిగా ఉండేలా, మరియు దాని గురించి ఇంకెవరినీ ప్రశ్నించే అవసరం లేని విధంగా, ఒక వాక్యాన్ని తనకు బోధించమని" ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అడిగాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో (మనస్ఫూర్తిగా) ఇలా పలుకు అన్నారు: "నేను అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని స్థిరపరుస్తున్నాను, ఆయనను విశ్వసిస్తున్నాను, ఆయనే నా ప్రభువు, మరియు ఆయనే ఏకైక ఆరాధ్యుడు, ఆయనే నా సృష్టికర్త, మరియు ఆయనే నేను సత్యపూర్వకంగా ఆరాధించేవాడు, ఆయనకు సాటి, సమానులు ఎవరూ లేరు". "తరువాత అల్లాహ్ అనుమతించిన మరియు ఆదేశించిన వాటిని ఆచరిస్తూ, ఆయన నిషేధించిన వాటికి దూరంగా ఉంటూ ఆయనకు విధేయునిగా ఉండు, ఆ విధేయతపై స్థిరంగా ఉండు."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ధర్మము (ఇస్లాం) యొక్క మూలము అల్లాహ్ ను విశ్వసించుట, ఆయన యొక్క "రుబూబియత్"ను (కేవలం ఆయన మాత్రమే

ప్రభువు అని) విశ్వసించుట, ఆయన యొక్క "ఉలూహియత్"ను (కేవలం ఆయన మాత్రమే అన్ని రకాల ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు అని) విశ్వసించుట మరియు ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన ఆయన దివ్య నామములను మరియు ఆయన గుణ, విశేషాలను విశ్వసించుట – వీటిపై ఆధారపడి ఉంది.

2. విశ్వసించిన తరువాత దానిపై స్థిరంగా ఉండుట, ఆయనను మాత్రమే ఆరాధించుటలో స్థిరంగా కొనసాగుట – ఇవి అత్యంత ముఖ్యమైనవి.
3. అచంచలమైన విశ్వాసము - ఆచరణలు ఆమోదయోగ్యం కావడానికి ఒక షరతు.
4. అల్లాహ్ పై విశ్వాసము అనేది విశ్వాసం యొక్క మూల సిద్ధాంతాలలో వివరించిన వాటిని, మూల సూత్రాల పరంగా విశ్వసించడం; ఆ విశ్వాసం మన హృదయంలో అచంచలంగా ఉండాలి, మరియు దానికి కట్టుబడి ఉండడం, దాని పట్ల విధేయత అనేవి మన ఆచరణలలో – అవి బాహ్య ఆచరణలు కానీ, లేక అంతరంగ ఆచరణలు కానీ – వాటిలో ప్రస్ఫుటం కావాలి.
5. విశ్వాసము పై స్థిరత్వము అంటే – విధిగా ఆచరించవలసిన వాటిని తప్పనిసరిగా ఆచరించడం, నిషేధించిన వాటిని వదిలివేయడం ద్వారా - (ఇస్లాం చూపిన) మార్గానికి కట్టుబడి ఉండడం

(98) – عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَثَلُ الْمُؤْمِنِينَ فِي تَوَادِّهِمْ وَتَرَاحُمِهِمْ وَتَعَاطُفِهِمْ مَثَلُ الْجَسَدِ، إِذَا اشْتَكَى مِنْهُ عُضْوٌ تَدَاعَى لَهُ سَائِرُ الْجَسَدِ بِالسَّهَرِ وَالْحُمَّى». [صحيح] - [متفق عليه]

(98) – ను'మాన్ ఇబ్న్ బషీర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "విశ్వాసులు పరస్పరం ఒకరిపట్ల ఒకరు కరుణ కలిగి ఉండే విషయములోనూ, పరస్పరం మక్కువ, అభిమానం కలిగి ఉండే విషములోనూ, పరస్పర సానుభూతి చూపుకునే విషయములోనూ – వారంతా ఒకే శరీరం లాంటి వారు. శరీరంలో ఏదైనా అంగానికి బాధ కలిగితే మిగతా శరీరం మొత్తం నిద్రలేమితో, జ్వరంతో బాధపడుతుంది."
[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో విశ్వాసులలో ఒకరిపట్ల మరొకరి తీరు, వారి వైఖరి, దృక్పథం ఎలా ఉండాలి అనే దాని గురించి విశదీకరిస్తున్నారు. వారు పరస్పరం ఎదుటి వారికి మేలు జరగడాన్ని ఇష్టపడాలి, పరస్పరం సహాయం చేయడానికి, చేయూత నివ్వడానికి ఎప్పుడూ ముందుండాలి. వారిలో ఒకరికి ఏదైనా కష్టం, ఆపద, కీడు, బాధ కలిగితే ఎదుటి వారు ఆ బాధకు ప్రతిస్పందించాలి. మరో మాటలో వారు ఒకే శరీరం లాగా

వ్యవహరించాలి - ఎలాగైతే శరీరంలో ఒక అంగము జబ్బు పడితే మొత్తం శరీరం నిద్రలేమితో, జ్వరంతో ప్రతిస్పందిస్తుందో అలాగ.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ముస్లింల హక్కులు గౌరవించబడాలి; మరియు వారి మధ్య సహకారం, పరస్పర కరుణను, ప్రేమాభిమానాలను ప్రోత్సహించాలి.
2. విశ్వాసుల మధ్య అన్ని వేళలా పరస్పరం ప్రేమ, సహాయం, చేయూత, సానుభూతి ఉండాలి.

(4969)

(99) – عن عثمان بن عفان رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوءَ خَرَجَتْ خَطَايَاهُ مِنْ جَسَدِهِ حَتَّى تَخْرُجَ مِنْ تَحْتِ أَظْفَارِهِ». [صحيح] - [رواه مسلم]

(99) – ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే ఉత్తమ రీతిలో ఉదూ చేస్తాడో అతని పాపాలు అతని శరీరం నుండి బయటకు వెళ్ళిపోతాయి, చివరికి అతని గోళ్ళ క్రింద నుండి కూడా బయటకు వెళ్ళిపోతాయి." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఎవరైతే సున్నత్ విధానాన్ని అనుసరించి, ఉదూ చేయునపుడు ఆచరించవలసిన అన్ని విషయాలను ఆచరిస్తూ, పరిపూర్ణంగా ఉదూ చేస్తాడో, అటువంటి ఉదూ అతని వల్ల జరిగిన చెడు పనులు,మరియు పాపములకు పరిహారంగా మారుతుంది – చివరికి అతని కాలి మరియు చేతుల వేళ్ళ క్రిందనుంచి అవి అతడి నుంచి దూరమవుతాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఉదూ సున్నత్ విధానం ప్రకారం ఏ విధంగా చేయాలి, ఉదూ ఆచరణలో ఏఏ విషయాలున్నాయి మొదలైన వాటిని నేర్చుకోవాలనే ప్రోత్సాహం ఉన్నది.
2. అలాగే ఇందులో ఉదూ యొక్క ఘనత గురించి తెలుస్తున్నది – ఉదూ చెడుపనులకు, పాపకార్యాలకు పరిహారంగా మారుతుంది అని తెలుస్తున్నది. అయితే 'కబాయిర్ పాపములు' అతడి నుంచి దూరం కావు. వాటి కొరకు అతడు మనస్ఫూర్తిగా పశ్చాత్తాప పడాలి, అల్లాహ్ ను క్షమాభిక్ష కొరకు వేడుకోవాలి.
3. ఉదూ చేయు వాని నుండి అతని పాపములు దూరం కావడం

కొరకు నియమం ఏమిటంటే,ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన విధంగా, అతడు ఆ ఉదూ ను ప్రారంభము నుండి చివరి వరకు ఎటువంటి భంగము, తొందర లేకుండా ఆచరించడం.

4. ఈ హదీసులో తెలుపబడిన "పాపములు తొలగిపోవుట" అనే విషయము, ఉదూ చేయు వాడు 'కబాయిర్' లనుండి (పెద్ద పాపముల నుండి) దూరంగా ఉండుట అనే దానితో ముడిపడి ఉన్నది. దివ్య ఖుర్'ఆన్'లో అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు:
5. "ఒకవేళ మీకు నిషేధించబడినటువంటి మహా పాపాలకు మీరు దూరంగా ఉంటే, మేము మీ చిన్నచిన్న దోషాలను మన్నించి, మిమ్మల్ని గౌరవ స్థానాల్లోకి ప్రవేశింపజేస్తాము. (సూరహ్ అన్'నిసా 4:31)

(6263)

(100) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: سَأَلَ رَجُلٌ رَسُولَ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ، فَقَالَ: يَا رَسُولَ اللهِ، إِنَّا نَرْكَبُ البَحْرَ، وَنَحْمِلُ مَعَنَا القَلِيلَ مِنَ الْمَاءِ، فَإِنْ تَوَضَّأْنَا بِهِ عَطِشْنَا، أَفَنَتَوَضَّأُ مِنَ الْبَحْرِ؟ فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «هُوَ الطَّهُورُ مَاؤُهُ، الحِلُّ مَيْتَتُهُ». [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي وابن ماجه وأحمد]

(100) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక వ్యక్తి ఇలా అడిగాడు: "ఓ రసూలల్లాహ్! మేము సముద్రంపై ప్రయాణిస్తూ ఉంటాము. మేము

మా వెంట పరిమితంగా మంచి నీళ్ళు తీసుకు వెళుతాము. మేము ఆ నీటితో ఉదూ గానీ, గుసుల్ గానీ చేసినట్లయితే (నీళ్ళు అయిపోయి) మేము దాహంతో బాధపడ వలసి వస్తుంది. మరి మేము సముద్రపు నీటితో ఉదూ, గుసుల్ చేయవచ్చునా?" దానికి రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "సముద్రపు నీరు పరిశుద్ధమైనది, మరియు చనిపోయిన సముద్రపు జంతువులు తినుటకు అనుమతించబడినవి." [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక వ్యక్తి ఇలా అడిగాడు: మేము సముద్రంపై నావలలో, పడవలలో వ్యాపారం నిమిత్తం, చేపలు పట్టే నిమిత్తం ప్రయాణిస్తూ ఉంటాము. మేము మా వెంట త్రాగడానికి కొద్దిపాటి మంచి నీళ్ళు తీసుకువెళతాము. మేము ఈ మంచి నీళ్ళను ఉదూ చేయడానికి, లేదా గుసుల్ చేయడానికి ఉపయోగించినట్లయితే మా వద్ద త్రాగడానికి మంచినీళ్ళ కొరత ఏర్పడుతుంది; ఇంక మాకు ఏమీ లభించదు. సముద్రపు నీటితో ఉదూ, గుసుల్ చేయుటకు మాకు అనుమతి ఉన్నదా?"

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సముద్రపు నీటిని గురించి ఇలా అన్నారు: "దాని నీరు పరిశుద్ధమైనది మరియు పరిశుద్ధ పరుచునటువంటిది. దానితో ఉదూ మరియు గుసుల్ చేయుట

అనుమతించబడినది; మరియు సముద్రం నుండి బయటకు తీసుకురాబడే (సముద్రంలో లభించే) దేనినైనా, ఉదాహరణకు చేపలు, వేల్ చేప వంటి జంతువులు మొదలైనవి, వాటిని పట్టుకొనడానికి ముందే అవి చనిపోయి సముద్రపు నీటిపై తేలియాడుతూ ఉన్నప్పటికీ, వాటిని తినుటకు అనుమతి ఉన్నది (హలాల్).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చనిపోయిన సముద్రపు జంతువుల మాంసము తినుట హలాల్ (అనుమతించబడినది). అయితే సముద్రపు జంతువులు అంటే అవి అందులో తప్ప బయట జీవించలేనివి అని అర్థము.
2. ప్రశ్నించిన వ్యక్తికి అతడు అడిగిన దాని కంటే ఎక్కువగా అతనికి వివరించడం ప్రశ్నించే వానికి కలిగే ప్రయోజనాన్ని పరిపూర్ణం చేస్తుంది.
3. స్వచ్ఛమైనది ఏదైనా పడిన కారణంగా నీటి యొక్క రంగు, రుచి, వాసన ఈ మూడింటిలో ఏది మారిపోయినా – ఆ నీరు తన నిజ స్థితిలోనే మిగిలి ఉన్నట్లయితే అది శుద్ధమైన నీటిగానే పరిగణించబడుతుంది. దాని ఉప్పదనం, చల్లదనం లేక దాని వేడిలో పెరుగుదల వచ్చినా సరే.
4. సముద్రపు నీరు 'హద థ్ అల్ అస్గర్' (చిన్న మాలిన్యము) మరియు 'హదథ్ అల్ అక్బర్' వల్ల వ్యక్తి లోనయ్యే అశుద్ధ స్థితిని

దూరం చేస్తుంది. అలాగే శుద్ధంగా ఉన్న మనిషి శరీరానికి గానీ, లేక శుద్ధంగా ఉన్న వస్త్రాలకు గానీ అంటిన మాలిన్యాలను కూడా తొలగిస్తుంది.

(8355)

(101) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عُمَرَ رضي الله عنهما قَالَ: سُئِلَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ الْمَاءِ وَمَا يَنُوبُهُ مِنَ الدَّوَابِّ وَالسِّبَاعِ، فَقَالَ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِذَا كَانَ الْمَاءُ قُلَّتَيْنِ لَمْ يَحْمِلِ الْخَبَثَ». [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي وابن ماجه وأحمد]

(101) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పశువులు మరియు వేటాడే జంతువులు తరుచూ త్రాగుతూ ఉండే నీటిని గురించి (వాటిని ఉపయోగించ వచ్చునా) అని ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఆ నీరు ఒకవేళ "ఖుల్లతైన్"లకు (రెండు పెద్ద కుండల నిండుగా ఉన్న నీటికి) సమానంగా ఉంటే అది మాలిన్యాన్ని గ్రహించదు." [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను జంతువులు మరియు క్రూర జంతువులు తరుచూ త్రాగుతూ ఉండే నీటి వనరులలోని నీటి పరిశుద్ధత

గురించి ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఒకవేళ ఆ నీరు "ఖుల్లతైన్"లకు (రెండు పెద్ద కుండల నిండుగా ఉన్న నీటికి), అంటే దాదాపు 210 లీటర్లకు సమానంగా ఉంటే అది పెద్ద మొత్తంలో ఉన్న నీరుగా భావించబడుతుంది; అది మాలిన్యాన్ని గ్రహించదు, అశుద్ధత కారణంగా ఆ నీటి మూడు లక్షణాలైన రంగు, రుచి, వాసనలలో ఏ ఒక్క లక్షణమైనా మారనంత వరకు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నీరు దాని రంగు, రుచి మరియు వాసన అనే మూడు లక్షణాలలో, అపరిశుద్ధత కారణంగా ఏదైనా ఒక లక్షణంలో మార్పు వచ్చినట్లయితే ఆ నీరు అపరిశుద్ధమైనదిగా భావించ బడుతుంది. ఈ హదీథు సాధారణంగా చాలా సందర్భాలకు వర్తిస్తుంది, ఏదో ఒక నిర్దుష్టమైన సందర్భానికి కాదు.
2. ఒకవేళ పరిశుద్ధ వస్తువులు, అపరిశుద్ధ పదార్థాల కారణంగా నీరు మార్పునకు లోనైనట్లయితె, అది పూర్తిగానే అపరిశుద్ధమై పోతుంది; ఆ అపరిశుద్ధ పదార్థము, లేక ఆ అపరిశుద్ధ వస్తువు కొద్ది మొత్తములో ఉన్నా లేక ఎక్కువ మొత్తములో ఉన్నా సరే. ఈ విషయంపై ఉలమాలందరి ఏకాభిప్రాయం ఉన్నది.

(8357)

(102) – عَنْ أَبِي أَيُّوبَ الأَنْصَارِيِّ رضي الله عنه أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِذَا أَتَيْتُمُ الغَائِطَ فَلَا تَسْتَقْبِلُوا القِبْلَةَ، وَلَا تَسْتَدْبِرُوهَا وَلَكِنْ شَرِّقُوا أَوْ غَرِّبُوا» قَالَ أَبُو أَيُّوبَ: فَقَدِمْنَا الشَّأْمَ فَوَجَدْنَا مَرَاحِيضَ بُنِيَتْ قِبَلَ القِبْلَةِ فَنَنْحَرِفُ، وَنَسْتَغْفِرُ اللَّهَ تَعَالَى. [صحيح] - [متفق عليه]

(102) – అబూ అయూబ్ అల్ అన్సారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీరు కాలకృత్యములు తీర్చుకొనుటకు ఏదైనా ప్రదేశానికి (మరుగుదొడ్డికి) వెళ్ళినట్లయితే మీరు ఖిబ్లాహ్ వైపునకు మీ ముఖాన్ని గానీ లేక వీపును గానీ చేయకండి; తూర్పు వైపునకు గానీ లేదా పడమర వైపునకు గానీ చేయండి". అబూ అయ్యూబ్ అన్సారీ రజియల్లాహు అన్హు ఇంకా ఇలా అన్నారు: "మేము షామ్ (సిరియా) దేశానికి వెళ్ళినపుడు అక్కడ మరుగుదొడ్లు ఖిబ్లహ్ వైపునకు ముఖం చేసి నిర్మించబడి ఉన్నాయి. మేము వాటిపై మా దిశను మార్చుకుని కూర్చుని కాలకృత్యాలు తీర్చుకునేవారము, తరువాత అల్లాహ్'ను క్షమాపణ కోరుకునేవారము." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

మలవిసర్జన ద్వారా గానీ లేక మూత్రవిసర్జన ద్వారా గానీ ఎవరు కాల కృత్యాలు తీర్చుకోవాలి అనుకున్నా, ఖిబ్లహ్ వైపునకు – అంటే కాబా గృహం ఉన్న వైపునకు – ముఖం చేయరాదని, లేక ఖిబ్లహ్ తన

వెనుక ఉండేలా దాని వైపునకు వీపు కూడా చేయరాదని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు. అలా కాక మదీనా వారికి లాగా ఖిబ్లహ్ ఉన్నట్లయితే వారు తూర్పు వైపునకు గానీ లేక పడమర వైపునకు గానీ తిరిగి కాలకృత్యాలు తీర్చుకోవాలి. (మదీనా వాసులకు ఖిబ్లహ్ దక్షిణం వైపునకు ఉంటుంది). అబూ అయ్యూబ్ అల్ అన్సారీ రజియల్లాహు అన్హు ఇంకా ఇలా తెలియజేసినారు – తాము అష్'షాం దేశానికి వెళ్ళినపుడు అక్కడ మరుగుదొడ్లు కాబా గృహం వైపునకు ముఖం చేసి నిర్మించబడి ఉన్నాయి. వాళ్ళు తమ దిశను మార్చుకుని వాటిపై కూర్చుని కాలకృత్యాలు తీర్చుకునేవారు. అయినప్పటికీ వారు అల్లాహ్'ను క్షమాభిక్ష కోరుకునేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పవిత్ర కాబా ఘనతను కీర్తించడం మరియు గౌరవించడం దీని వెనుక ఉన్న వివేకం.
2. కాలకృత్యాలు తీర్చుకున్న ప్రదేశాన్ని విడిచిపెట్టిన తర్వాత అల్లాహ్ యొక్క క్షమాపణ కోరడం ఇందులో చూడవచ్చు.
3. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి ఉత్తమ బోధన విధానం కనిపిస్తుంది, ఎందుకంటే ఆయన నిషేధించబడిన వాటిని ప్రస్తావించి, అనుమతించబడిన వాటి వైపునకు మార్గనిర్దేశం చేశారు.

(3078)

(103) – عَنْ أَبِي قَتَادَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «لَا يُمْسِكَنَّ أَحَدُكُمْ ذَكَرَهُ بِيَمِينِهِ وَهُوَ يَبُولُ، وَلَا يَتَمَسَّحْ مِنَ الْخَلَاءِ بِيَمِينِهِ، وَلَا يَتَنَفَّسْ فِي الْإِنَاءِ». [صحيح] - [متفق عليه]

(103) – అబూ ఖతాదహ్ అల్ అన్సారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరు కూడా మూత్రవిసర్జన చేయునపుడు పురుషాంగాన్ని కుడి చేతితో పట్టుకోకండి, మలవిసర్జన తరువాత శుభ్ర పరుచుకోవడానికి కుడి చేతిని ఉపయోగించకండి, అలాగే (ఆహారపు లేదా నీటి) పాత్ర లోనికి ఊదకండి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని తీరుతెన్నులను, విధివిధానాలను వివరిస్తున్నారు. మూత్రవిసర్జన చేయునపుడు పురుషాంగాన్ని కుడిచేతితో పట్టుకొనరాదు అని నిషేధించినారు, కాలకృత్యములు తీర్చుకున్న తరువాత యోనిని గానీ లేక గుదమును గానీ కుడి చేతితో శుభ్రపరుచు కొనరాదు అని నిషేధించినారు; ఎందుకంటే కుడి చేయి మంచి పనులు చేయుట కొరకు తయారు చేయబడినది. అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఏ వ్యక్తి అయినా తాను ఏ పాత్ర నుంచి అయితే నీళ్ళు త్రాగుచున్నాడో, ఆ పాత్రలోనికి నోటితో ఉదరాదు అని నిషేధించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఆచరణల విధివిధానాల పట్ల మరియు పరిశుభ్రత పట్ల ఇస్లాం ప్రాధాన్యత వివరించబడింది.
2. మలినముల నుండి (మలిన పదార్థాల నుండి) దూరంగా ఉండాలి, ఒకవేళ వాటిని తప్పనిసరిగా ముట్టుకోవలసిన పరిస్థితి వస్తే ఎడమ చేతిని ఉపయోగించాలి.
3. ఇందులో కుడి భాగము (కుడి చేయి, కుడి కాలు, కుడి వైపు మొ.) యొక్క ప్రాధాన్యత, గౌరవము; ఎడమ భాగము పై దాని ఘనత వివరించబడింది.
4. అలాగే ఇందులో ఇస్లామీయ షరియత్ యొక్క పరిపూర్ణత మరియు దాని బోధనల సమగ్రత తెలియుచున్నది.

(3079)

(104) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِذَا اسْتَيْقَظَ أَحَدُكُمْ مِنْ مَنَامِهِ فَلْيَسْتَنْثِرْ ثَلَاثَ مَرَّاتٍ، فَإِنَّ الشَّيْطَانَ يَبِيتُ عَلَى خَيَاشِيمِهِ».

[صحيح] - [متفق عليه]

(104) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా ఒకవేళ నిద్ర నుంచి లేచినట్లయితే అతడు నీటితో ముక్కును మూడు సార్లు శుభ్రపరుచుకోవాలి, ఎందుకంటే షైతాను అతని ముక్కుపుటాలపై రాత్రి

గడుపుతాడు కనుక." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా హితబోధ చేస్తున్నారు: ఎవరైతే నిద్రలేస్తారో వారు ముక్కును నీటితో మూడుసార్లు శుభ్రపరుచుకోవాలి. ముక్కును నీటితో శుభ్రపరుచుకోవడం అంటే, ముక్కులోనికి నీరు ఎక్కించి తరువాత ఆ నీటిని చీది వేయడం. ఎందుకంటే షైతాను అతని ముక్కు పుటాల మీద రాత్రి గడుపుతాడు కనుక; అంటే పూర్తి ముక్కుపై.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో తన ముక్కు నుండి షైతాను యొక్క జాడలను తొలగించడానికి నిద్ర నుండి మేల్కొనే ప్రతి ఒక్కరూ ముక్కును నీటితో చీది శుభ్రం చేసుకోవాలని సూచించబడినది. ఒకవేళ అతడు నిద్ర నుంచి లేచినపుడు ఉదూ చేసుకోబోతున్నట్లయితే, అందులో ముక్కును నీటితో చీది శుభ్రపరుచుకోవడం ముఖ్యంగా ప్రస్తావించబడినది.
2. ముక్కును నీటితో చీది శుభ్రపరుచుకొనుటలో రెండు విషయాలున్నాయి, 'అల్-ఇస్తిన్'షాఖ్' (ముక్కులోనికి నీటిని ఎక్కించుట); మరియు 'అల్ ఇస్తిన్'ధార్' (ముక్కులోనికి

ఎక్కించిన నీటిని చీది బయటకు తీయుట). 'అల్-ఇస్తిన్'ఖాఖ్' ముక్కు లోపలి భాగాన్ని శుభ్రపరుస్తుంది; 'అల్ ఇస్తిన్'ధార్' ముక్కులోని ధూళిని, మలినాలను నీటితో బయటకు తీసుకువస్తుంది.

3. ఈ విధంగా ముక్కును మూడు సార్లు నీటితో చీది శుభ్రపరుచుకోవడం అనేది రాత్రి నిద్రకు ప్రత్యేకించబడినది. హదీథులోని "...రాత్రి గడుపుతాడు" అనే పదాలు దీనిని సూచిస్తున్నాయి. "రాత్రి గడుపుట" అనేది కేవలం రాత్రి నిద్రలో మాత్రమే సాధ్యమవుతుంది, మరియు రాత్రిపూట నిద్ర మరింత గాఢంగా పట్టి, ఎక్కువసేపు నిద్రపోయే అవకాశం ఉన్నది.
4. షైతాను ఒక వ్యక్తిని అతనికి తెలియకుండానే తన ఆధీనంలోకి తీసుకోగలడు అనడానికి ఈ హదీథు సాక్ష్యం.

(8377)

(105) – عَنْ أَنَسٍ رضي الله عنه قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَغْسِلُ، أَوْ كَانَ يَغْتَسِلُ، بِالصَّاعِ إِلَى خَمْسَةِ أَمْدَادٍ، وَيَتَوَضَّأُ بِالْمُدِّ. [صحيح] - [متفق عليه]

(105) – అనస్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్నానం చేసినా, లేక 'గుస్ల్' చేసినా ఒక 'సా' నుండి ఐదు 'ముద్' ల నీళ్ళతో చేసేవారు. ఉదూ కేవలం ఒక 'ముద్' నీళ్ళతో చేసేవారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథు ద్వారా మనకు తెలుస్తున్న విషయం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'జనాబత్ గుస్ల్ స్నానము' ఒక 'సా' నుండి ఐదు 'ముద్' ల నీళ్ళతో పూర్తి చేసేవారు, అలాగే ఉదూను కేవలం ఒక 'ముద్' నీళ్ళతో పూర్తి చేసేవారు. ఒక 'సా' నాలుగు 'ముద్' లకు సమానం. ఒక 'ముద్' అంటే ఓ మోస్తరు ఎదిగిన వ్యక్తి యొక్క ఒక దోసిలి నిండా పట్టేటంత పరిమాణానికి సమానము.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. గుస్ల్ మరియు ఉదూలకు నీటిని పొదుపుగా వాడుట మరియు నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ దుబారా చేయకుండా జాగ్రత్తపడుట ఇవి షరియత్ బోధనలు.
2. గుస్ల్ చేయుటకు మరియు ఉదూ చేయుటకు అవసరమైనంత వరకే (వీలైనంత తక్కువ) నీటిని ఉపయోగించాలి – ఇది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మార్గదర్శకత్వం.
3. ఇందులో అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే గుస్ల్ గానీ లేక ఉదూ గానీ పరిపూర్ణంగా ఆచరించుట, అయితే ఈ లక్ష్యాన్ని సాధించుటలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్'ను, ఆ ఆచరణకు సంబంధించిన విధివిధానాలను, దుబారాకు పోకుండా

అలా అని మరీ పిసినారితనానికి పాల్పడకుండా, సమయాన్నీ, సందర్భాన్నీ, నీటి యొక్క పరిమాణాన్ని, అందుబాటులో ఉన్న నీటియొక్క మొత్తాన్ని, ఇంకా ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి.

4. 'జనాబహ్' అనే పదం వీర్య స్ఖలనం చేసి ఉన్న; లేదా లైంగిక సంభోగములో పాల్గొని ఉన్న వారి స్థితిని సూచిస్తుంది. ఎవరైతే ఆ స్థితిలో ఉన్నారో వారు ఆ స్థితి నుండి తమను తాము పరిశుద్ధ పరుచుకోనంత వరకు సలాహ్ (నమాజు) మరియు ఇతర ఆరాధనల నుండి దూరంగా ఉంటారు (ఇజ్'తినాబ్) కాబట్టి ఆ స్థితికి 'జనాబహ్' అని, ఆ స్థితిలో ఉన్న వ్యక్తికి 'జునుబి' అని పేరు ఇవ్వడం జరిగింది.
5. 'సా': అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో బరువును, ద్రవాలను కొలవడానికి ఉపయోగించే ప్రసిద్ధ కొలమానము. ఒక 'సా' 480 మిధ్'ఖాల్'ల మంచి గోధుమలకు, మరియు లీటర్లలో చూసినట్లైతే 3 లీటర్లకు సమానం.
6. 'ముద్': ఇది ఒక అధికారిక కొలమానంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఉపయేగించబడేది. ఒక 'ముద్' అంటే ఓ మోస్తరుగా ఎదిన వ్యక్తి యొక్క దోసిట నిండుగా పట్టేటంత మొత్తము. ఇది ఒక 'సా' యొక్క నాలుగవ భాగము. ఈ నాటి

కొలమానములో చూసినట్లైతే, ధర్మ పండితుల ఏకాభిప్రాయము ప్రకారము, 750 మి.లీ.

(8387)

(106) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: «لَا يَقْبَلُ اللهُ صَلَاةَ أَحَدِكُمْ إِذَا أَحْدَثَ حَتَّى يَتَوَضَّأَ». [صحيح] - [متفق عليه]

(106) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా చిన్న హదస్ స్థితిలో (తప్పనిసరిగా వుదూ చేయవలసిన అశుద్ధ స్థితిలో) ఉన్నట్లయితే, వారు వుదూ చేయనంత వరకు అల్లాహ్ వారి సలాహ్ ను (నమాజును) స్వీకరించడు."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరిశుద్ధత అనేది సలాహ్ ఆచరించుట కొరకు ఒక షరతు అని తెలుపుతున్నారు. కనుక ఎవరైతే సలాహ్ ఆచరించాలని సంకల్పిస్తాడో, అతడు అంతకు ముందు వుదూను భంగ పరిచే పనులలో దేనికైనా పాల్పడి ఉంటే, అతడు సలాహ్ ఆచరించడానికి వుదూ చేయుట అతని కొరకు విధి అవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. హదస్ అల్ అక్బర్ స్థితిలో (పెద్ద హదస్: గుసుల్ తప్పనిసరిగా చేయవలసి ఉన్న స్థితి) ఉన్న వ్యక్తి, గుసుల్ ఆచరించి, అలాగే హదస్ అల్ అస్గర్ స్థితిలో (చిన్న హదస్: వుదూ తప్పనిసరిగా చేయవలసిన స్థితి) ఉన్న వ్యక్తి వుదూ చేసి తనను తాను పరిశుద్ధ పరచుకోనంత వరకు అతని సలాహ్ అంగీకరించబడదు.
2. వుజు అంటే – నోటిలోనికి నీళ్ళు తీసుకుని, బాగా పుక్కిలించి ఉమ్మి వేయాలి, తరువాత ముక్కులోనికి నీళ్ళు ఎక్కించి శుభ్రంగా చీదేయాలి, ముఖాన్ని మూడు సార్లు కడగాలి, తరువాత రెండు చేతులను మోచేతుల సమేతంగా మూడు సార్లు కడగాలి, తరువాత తడి చేతులతో తలను ఒకసారి తడమాలి, తరువాత అతడు కాళ్ళను చీలమండల సమేతంగా మూడు సార్లు కడగాలి.

(3534)

(107) – عَنْ جَابِرٍ رضي الله عنه قال: أَخْبَرَنِي عُمَرُ بْنُ الْخَطَّابِ: أَنَّ رَجُلًا تَوَضَّأَ فَتَرَكَ مَوْضِعَ ظُفُرٍ عَلَى قَدَمِهِ فَأَبْصَرَهُ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: «ارْجِعْ فَأَحْسِنْ وُضُوءَكَ» فَرَجَعَ، ثُمَّ صَلَّى. [صحيح بشواهده] – [رواه مسلم]

(107) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు నాకు ఈ విషయం తెలియజేసినారు: “ఒక వ్యక్తి ఉదూ చేసి, ఒక గోరు పరిమాణంలో ఉన్న

ఒక చిన్న భాగాన్ని తన పాదంలో కడగకుండా వదిలివేసాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని చూసి ఇలా అన్నారు: "వెళ్ళు, వెళ్ళి నీ ఉదూను సక్రమంగా ఆచరించు". అతడు మళ్ళీ ఉదూ చేసి సలాహ్ ఆచరించినాడు." [సాక్షులచే దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఇలా అన్నారు – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడే వుజూ ముగించి వచ్చిన ఒక వ్యక్తి ని చూసారు. అతడు తన పాదం పై ఒక గోరు అంత పరిమాణం గల భాగాన్ని కడగకుండా వదిలేసాడు. ఆ భాగానికి వుజూ నీరు చేరలేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అతని నిర్లక్ష్యం కారణంగా (నీరు చేరకుండా) ఉండిపోయిన భాగం వైపునకు చూపుతూ అతనితో ఇలా అన్నారు: "వెళ్ళు, వెళ్ళి నీ ఉదూను ఉత్తమంగా ఆచరించి పూర్తి చేయి, ప్రతి భాగానికి దానికి చేరవలసిన నీరు చేరేలా చేయి." కనుక అతడు తిరిగి వెళ్ళి, (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్టుగా) వుజూ పూర్తి చేసి, అప్పుడు నమాజు ఆచరించాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. జ్ఞానం లేని వారికి, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి మంచి పనుల వైపునకు సరైన మార్గదర్శకం చేయడానికి చొరవ తీసుకోవడం

తప్పనిసరి; ముఖ్యంగా అతని అజ్ఞానము, నిర్లక్ష్యము కారణంగా కలిగే చెడు అతని 'ఇబాదత్'ను (ఆరాధనను) లోపభూయిష్టం గావించునది అయితే, అది మరింత తప్పనిసరి అవుతుంది.

2. వుజూలో నిర్దిష్ట శరీర భాగాలను నీటితో పూర్తిగా కడగడం వాజిబ్ (తప్పనిసరి), మరియు ఎవరైనా ఏదైనా భాగాన్ని వదిలివేస్తే – అది చిన్నది అయినా కూడా - అతని వుజూ సరికాదు, చెల్లదు. వుజూ ముగించిన తరువాత ఎక్కువ సమయం గడిచినట్లయితే, అతను వుజూను పునరావృతం చేయాలి.
3. వుజూ సక్రమంగా ఆచరించాలి అనడం షరియత్ లోని భాగమే. వుజూను షరియత్ ప్రకారం సరియైన పద్ధతిలో, సంపూర్ణంగా నిర్వహించాలి.
4. పాదాలు కడుగుట వుజూలో భాగమే. పాదాలపై తుడిచినట్లుగా చేతిని పారాడించడం సరిపోదు. పాదాలను నీటితో శుభ్రంగా కడగాలి.
5. వుజూలో కడగవలసిన శరీర భాగాలను (షరియత్ లో) వివరించిన క్రమములోనే కడగాలి. ఒక భాగం ఎండి పోకముందే కడుగ వలసిన తరువాతి భాగాన్ని కడగాలి.
6. అజ్ఞానం మరియు మతిమరుపు విధి చేయబడిన దానిని తొలిగించదు, బదులుగా విధి చేయబడిన ఆచరణ పాపాన్ని

తొలగిస్తుంది. ఈ హదీసులో ఆ వ్యక్తి తెలియనితనం వల్ల వుజూ సక్రమంగా నిర్వహించ లేదు; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షరియత్ విధిగా చేసిన ఆచరణను అతనికి వదిలి వేయలేదు, అదే వుజూ. మళ్ళీ వుజూ చేసి రమ్మని ఆదేశించినారు.

(8386)

(108) – عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عنهما قَالَ: رَجَعْنَا مَعَ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مِنْ مَكَّةَ إِلَى الْمَدِينَةِ حَتَّى إِذَا كُنَّا بِمَاءٍ بِالطَّرِيقِ تَعَجَّلَ قَوْمٌ عِنْدَ الْعَصْرِ، فَتَوَضَّؤُوا وَهُمْ عِجَالٌ، فَانْتَهَيْنَا إِلَيْهِمْ وَأَعْقَابُهُمْ تَلُوحُ لَمْ يَمَسَّهَا الْمَاءُ فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «وَيْلٌ لِلْأَعْقَابِ مِنَ النَّارِ أَسْبِغُوا الْوُضُوءَ». [صحيح] - [متفق عليه]

(108) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మక్కా నుండి మదీనాకు తిరిగి వచ్చాము. దారిలో నీరు ఉన్న ఒక ప్రదేశానికి చేరుకున్నపుడు, అస్ర్ సమయాన కొంతమంది త్వరత్వరగా వెళ్ళి హడావిడిగా వుదూ చేసుకున్నారు. మేము వారి దగ్గరికి వెళ్ళినాము, వారి మడమలు మాకు కనిపిస్తూనే ఉన్నాయి, వాటికి (వుదూ) నీరు చేరని కారణంగా అవి పొడిగా ఉన్నాయి. అపుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నరకాగ్ని కారణంగా ఈ మడమలకు నాశనం (కాచుకుని) ఉన్నది; వెళ్ళి పూర్తిగా (ఏ లోపమూ లేకుండా) వుదూ చేయండి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలతో మక్కా నుండి మదీనాకు ప్రయాణించినారు. దారిలో వారు నీళ్ళున్న ప్రదేశాన్ని కనుగొన్నారు. దానితో సహాబాలలో కొంతమంది గబగబా వెళ్ళి అస్ర్ నమాజు కొరకు ఉదూ చేసుకున్నారు. అయితే వారి పాదాల వెనుక భాగము (మడమలు) నీరు చేరని కారణంగా పొడిగా కనిపించింది. దానితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "వుదూ చేసేటప్పుడు పాదాల వెనుక భాగాన్ని సరిగా కడుక్కోకుండా నిర్లక్ష్యం చేసిన వారికి అగ్నిలో శిక్ష మరియు వినాశనం ఉన్నాయి". తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షుణ్ణంగా ఉదూ పూర్తి చేయమని వారిని ఆదేశించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వుదూ చేయునపుడు పాదాలను కడుగుకొనుట విధి. ఎందుకంటే (కొందరు భావిస్తున్నట్లుగా) వుదూలో పాదాలను కడుగవలసిన అవసరం లేదు, తడి చేతులతో పాదాలను తాకితే సరిపోతుంది అనడమే నిజమైతే, పాదాలను సరిగా కడుగక నిర్లక్ష్యం చేసిన వానిని నరకాగ్ని శిక్షతో హెచ్చరించవలసిన అవసరం ఉండేది కాదు.
2. నీటితో కడగ వలసిన అన్ని భాగాలను కడగడం తప్పనిసరి,

మరియు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా లేదా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా శుద్ధి చేయవలసిన శరీర భాగాలలో దేనిలోనైనా కొంత భాగాన్ని వదిలివేస్తే, అతని నమాజు సరికాదు.

3. ఈ హదీసులో విషయ పరిజ్ఞానం లేని వారికి బోధించడం మరియు వారికి మార్గదర్శకం చేయడం యొక్క ప్రాధాన్యత తెలియుచున్నది.
4. ధర్మపండితుడు (ఆలిమ్), ఎవరైనా వ్యక్తిని విధిగా చేయవలసిన ఆరాధనలను మరియు సున్నత్ ఆరాధనలను విస్మరించినట్లు చూస్తే, తగిన రీతిలో అతడిని సరిదిద్దాలి.
5. ముహమ్మద్ ఇస్'హాఖ్ అల్ దహ్లావీ ఇలా అన్నారు: 'అల్ ఇస్బాఘ్' (ఉదూ చేయుటలో విధుల పరిపూర్ణత సాధించుట) మూడు రకాలుగా ఉంటుంది: ఆ భాగాన్ని ఒక సారి కడుగుట విధి; మూడుసార్లు కడుగుట సున్నత్; అభిలషణీయం ఏమిటంటే – ఎక్కువలో ఎక్కువ మూడు పర్యాయాలకు లోబడి క్షుణ్ణంగా శుభ్రపరుచుకొనుట.

(66392)

(109) – عن عَمْرُو بْنُ عَامِرٍ عَنْ أَنَس بن مالك قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَتَوَضَّأُ عِنْدَ كُلِّ صَلَاةٍ، قُلْتُ: كَيْفَ كُنْتُمْ تَصْنَعُونَ؟ قَالَ: يُجْزِئُ أَحَدَنَا الْوُضُوءُ مَا لَمْ يُحْدِثْ. [صحيح] - [رواه البخاري]

(109) – అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఇలా పలికినారని అమ్ర్ ఇబ్న్ ఆమిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖిస్తున్నారు: "ప్రతి సలాహ్' కొరకు (నమాజు కొరకు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజు చేసేవారు." నేను అడిగాను "మరి నీవు ఎలా చేస్తూ ఉండేవాడివి?" అని. దానికి ఆయన "మాలో ప్రతి ఒక్కరికీ, భగ్నం కానంత వరకూ, ఒకసారి చేసిన ఉదూనే సరిపోయేది" అన్నారు. [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

వుజు భగ్నం కాక పోయినా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్'కు తాజాగా ఉదూ చేసుకునేవారు. ఇలా ఎందుకంటే ఉదూ యొక్క ఘనతను మరియు ప్రతిఫలాన్ని పొందుటకు గాను.

అయితే, ఒక వుజుతో, అది భగ్నం కానంతవరకు, విధిగా ఆచరించవలసిన నమాజులలో ఒకటి కంటే ఎక్కువ నమాజులను ఆచరించుటకు అనుమతి ఉన్నది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రతి సలాహ్'కు తాజాగా వుజు చేయడమే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆచరణగా ఉండేది – ఆ విషయములో

కూడా సంపూర్ణత సాధించాలనేది వారి కోరిక.

2. ప్రతి సలాహ్ కొరకు తాజాగా వుజు చేయడం అభిలషణీయము.
3. అయితే ఒకసారి చేసిన వుజుతో (అది భగ్నం కానంత వరకు) ఒకటి కంటే ఎక్కువ సలాహ్ లు ఆచరించుటకు అనుమతి ఉన్నది.

(65080)

(110) – عَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قَالَ: تَوَضَّأَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَرَّةً مَرَّةً. [صحيح] - [رواه البخاري]

(110) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజు చేయునపుడు శరీరభాగాలను ఒక్కొక్కసారే కడిగినారు." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

వుజు చేయవలసి వచ్చినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్నిసార్లు, (వుజులో కడగవలసిన) ఒక్కొక్క శరీర భాగాన్ని ఒక్కసారే కడిగేవారు; అంటే తన ముఖాన్ని – నోటిని పుక్కిలించడం, ముక్కును చీది శుభ్రపరుచు కోవడంతో సహా – చేతులను కాళ్ళనూ ఒక్కసారే కడిగేవారు. ఇది, అంటే కనీసం ఒక్కసారి కడుగుట అనునది విధి (వాజిబ్).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. (వుజూలో) శరీర భాగాలను ఒక్కసారి కడుగుట వాజిబ్ (విధి), ఒకటి కంటే ఎక్కువసార్లు (ఎక్కువలో ఎక్కువ మూడు సార్లు) కడుగుట ముస్తహబ్ (అభిలషణీయము).
2. (సలాహ్ కొరకే గాక) అప్పుడప్పుడు వుజూ చేసుకొన వచ్చును. దానికి షరియత్ లో అనుమతి ఉంది.
3. (తడి చేతులతో) తలను ఒకసారి తడుముట (తల యొక్క మసహ్ చేయుట) షరియత్ లోని విషయమే.

(65081)

(111) – عَنْ عَبْدِ اللهِ بْنِ زَيْدٍ رضي الله عنه: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ تَوَضَّأَ مَرَّتَيْنِ مَرَّتَيْنِ. [صحيح] - [رواه البخاري]

(111) – అబ్దుల్లాహ్ ఇబ్న్ జైద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజూ చేయునపుడు తన శరీరభాగాలను రెండు-రెండు సార్లు కడిగినారు." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

కొన్ని సార్లు ఉదూ చేయునపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజూలో కడగవలసిన శరీర భాగాలను రెండేసి మార్లు కడిగేవారు –

అంటే ముఖాన్ని, నోటిని పుక్కిలించడం, ముక్కును చీది శుభ్రపర్చడంతో సహా – రెండు సార్లు కడిగినారు, అలాగే చేతులను, కాళ్ళను రెండుసార్లు కడిగి శుభ్రపరుచుకున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. (వుజూలో) శరీర భాగాలను కనీసం ఒక్కసారి కడుగుట వాజిబ్ (విధి), అంతకంటే ఎక్కువ సార్లు కడుగుట ముస్తహబ్ (అభిలషణీయము).
2. కొన్నిసార్లు (వుజూలో) రెండు రెండు సార్లు శరీర భాగాలు కడుగుటకు అనుమతి ఉంది.
3. అయితే తడి చేతులతో తలను తడుముట (తల యొక్క మసహ్ చేయుట) ఒక్కసారే చేయబడుతుంది.

(65082)

(112) – عَنْ حُمْرَانَ مَوْلَى عُثْمَانَ بْنِ عَفَّانَ رضي الله عنه: أَنَّهُ رَأَى عُثْمَانَ بْنَ عَفَّانَ دَعَا بِوَضُوءٍ، فَأَفْرَغَ عَلَى يَدَيْهِ مِنْ إِنَائِهِ، فَغَسَلَهُمَا ثَلَاثَ مَرَّاتٍ، ثُمَّ أَدْخَلَ يَمِينَهُ فِي الْوَضُوءِ، ثُمَّ تَمَضْمَضَ وَاسْتَنْشَقَ وَاسْتَنْثَرَ، ثُمَّ غَسَلَ وَجْهَهُ ثَلَاثًا، وَيَدَيْهِ إِلَى الْمِرْفَقَيْنِ ثَلَاثًا، ثُمَّ مَسَحَ بِرَأْسِهِ، ثُمَّ غَسَلَ كُلَّ رِجْلٍ ثَلَاثًا، ثُمَّ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَتَوَضَّأُ نَحْوَ وُضُوئِي هَذَا، وَقَالَ: «مَنْ تَوَضَّأَ نَحْوَ وُضُوئِي هَذَا ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ لَا يُحَدِّثُ فِيهِمَا نَفْسَهُ غَفَرَ اللهُ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ». [صحيح] - [متفق عليه]

(112) – హుమ్రాన్ మౌలా (ఈయన ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు యొక్క బానిసలలో ఒకరు. ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఈయనకు స్వేచ్ఛ ప్రసాదించి, బానిసత్వము నుండి విముక్తి చేసినారు) ఉల్లేఖన: అతను ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు వుజూ చేయుట కొరకు నీళ్ళు తెప్పించగా చూసినారు. అపుడు ఆయన (ఉస్మాన్ రజియల్లాహు అన్హు) (ఆ నీటి పాత్ర నుండి) తన రెండు చేతులపై నీళ్ళను వొంపుకుని మూడు సార్లు బాగా కడిగినారు. తరువాత నీటిలో తన కుడి చేతిని వేసి, గుప్పెడు నీళ్ళతో తన నోటినీ మరియు ముక్కునూ శుభ్రపర్చుకున్నారు. తరువాత ఆయన తన ముఖాన్ని మూడు సార్లు కడుగుకున్నారు, తన చేతులను మోచేతుల వరకు మూడు సార్లు కడిగినారు. తరువాత (తడి అరచేతులతో) తన తలను తుడిచినారు. తరువాత తన పాదాలను (చీలమండలాల వరకు) మూడు సార్లు కడిగినారు. తరువాత ఆయన ఇలా అన్నారు: "ఇపుడు నేను ఏవిధంగా ఉదూ చేసినానో, అదే విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజూ చేయగా నేను చూసినాను. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారని తెలిపినారు "ఎవరైతే నేను చేసిన విధంగా వుజూ చేసి, తరువాత నిలబడి, రెండు రకాతుల నమాజును ఖుషూతో అంటే ఆ రకాతులలో తన మనసు, తన ఆలోచనలు ఎటూ పోకుండా, నమాజుపైనే నిలిపి ఆచరిస్తాడో, అతడి పూర్వపు పాపాలు

క్షమించి వేయబడతాయి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఉస్మాన్ రజియల్లాహు అన్హు ఆచరణాత్మకంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క వుజూ విధానాన్ని బోధించినారు. బాగా స్పష్టంగా ఉండేందుకు గాను, ఆయన ఒక పాత్రలో నీళ్ళు తెమ్మని అడిగారు. అందులో నుంచి తన చేతులపై నీళ్ళు ఒలుపుకుని మూడు సార్లు తన చేతులను కడిగినారు. తరువాత తన కుడి చేతిని నీళ్ళు ఉన్న పాత్రలో పెట్టి, అందునుండి నీళ్ళు తీసుకుని తన నోటిలో పోసుకుని బాగా పుక్కిలించి ఉమ్మివేసినారు, తరువాత తన ముక్కులోనికి నీరు పోనిచ్చి, చీదుతూ బయటకు తీసినారు, తరువాత ఆయన తన ముఖాన్ని మూడు సార్లు కడిగినారు, తరువాత ఆయన తన చేతులను మోచేతుల సమేతంగా మూడు సార్లు కడిగినారు, తరువాత తన అరచేతులను తడి చేసుకుని, తడిచేతులను ఒకసారి తన తలపై నుంచి పోనిచ్చినారు, తరువాత తన పాదాలను చీలమండలాల సమేతంగా మూడుసార్లు కడిగినారు.

తరువాత ఆయన రజియల్లాహు అన్హు అక్కడి వారితో తాను చేసి చూపిన విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజూ చేయగా తాను చూసినాను అని తెలిపినారు; మరియు వారికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి శుభవార్తను కూడా వినిపించినారు - ఎవరైతే ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన విధంగా వుజూ చేసి, ఖుషూతో రెండు రకాతుల నమాజును అంటే తన హృదయాన్ని సర్వ శక్తిమంతుడూ, సర్వోన్నతుడూ అయిన తన ప్రభువు సమక్షమున నిలిపి ఉంచి ఆచరిస్తాడో, అల్లాహ్ అతనికి - పరిపూర్ణంగా ఉదూ చేసి, కేవలం అల్లాహ్ కొరకే రెండు రకాతుల నమాజు ఆచరించినందుకు గాను అతని పూర్వ పాపాలు క్షమించడం ద్వారా అతనికి ప్రతిఫలం ప్రసాదిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నిద్ర నుండి లేవకపోయినా ఉదూ చేయడానికి ముందు నీళ్ళు ఉన్న పాత్రలో చేయి పెట్టడానికి ముందు చేతులను బాగా కడుగుకొనుట అభిలషణీయము. అదే నిద్ర నుంచి లేచి నట్లయితే ముందుగా చేతులు కడుక్కోవడం తప్పనిసరి అవుతుంది.
2. ఉపాధ్యాయుడు విద్యతో పాటుగా, విద్యార్థులలో తాను బోధించే విషయం పట్ల అవగాహన, మరియు జ్ఞానము ఏకీకృతము అవుట కొరకు దగ్గరి మార్గమును ఎంచుకోవాలి.
3. నమాజు ఆచరించే వ్యక్తి తన ప్రాపంచిక జీవితానికి సంబంధించిన విషయాల ఆలోచనలను పూర్తిగా దూరంగా ఉంచాలి. నమాజు యొక్క సంపూర్ణత మరియు పరిపూర్ణత, నమాజులో తన హృదయాన్ని కేంద్రీకరించడములో ఉన్నది. అలా కేంద్రీకరించ

లేకపోతే ఆలోచనల నుండి తప్పించుకోవడం అసాధ్యమవుతుంది. కనుక నమాజు ఆచరించే వ్యక్తి (తన మనసును కట్టడిలో ఉంచుకొనుటకు) తనపై తాను జిహాదు చేయాలి; ఊహలలో పడి కొట్టుకుని పోరాదు.

4. ఇందులో వుజు చేయునపుడు కుడి వైపు నుండి ప్రారంభించుట యొక్క ప్రాముఖ్యత తెలుస్తున్నది.
5. ఇందులో (నోటిలోని మరియు ముక్కులోని) మాలిన్యము దూరం చేసుకునే షరయీ క్రమము వివరించబడినది. ముందుగా నోటిని శుభ్రపరుచుకోవడం, తరువాత ముక్కులోనికి నీటిని తీసుకుని (ఇస్తిన్'షాఖ్), తరువాత ముక్కును చీది శుభ్రపరుచుకోవడం (ఇస్తిన్'సార్).
6. ముఖము, చేతులు మరియు పాదములను మూడేసి సార్లు కడుగుట అభిలషణీయము, అయితే కనీసం ఒకసారి కడుగుట విధి (తప్పనిసరి).
7. ఈ హదీసులో అల్లాహ్ మన పూర్వపు పాపాలు క్షమించడం అనేది రెండు ఆచరణల కలయికపై ఆధారపడి ఉన్నది: హదీథులో వివరించబడిన విధంగా (పరిపూర్ణంగా) ఉదూ చేయడం, మరియు వెంటనే రెండు రకాతుల నమాజు ఆచరించడం.
8. వుజులో భాగమైన ప్రతి శరీర భాగానికి హద్దులున్నాయి:

ముఖము యొక్క హద్దులు: ముఖము అంటే పొడవులో తలపై వెంట్రుకలు మొదలయ్యే భాగము నుండి (ఫాల భాగము లేదా నుదుటి నుండి) మొదలుకుని గడ్డము క్రింది వరకు, వెడల్పులో ఒక చెవి నుండి మొదలుకుని మరో చెవి వరకు; చేతి హద్దులు: చేతి వేళ్ళ చివరల నుండి మొదలుకుని, మోచేతి వరకు – అంటే ముంజేతికి మరియు జబ్బ (లేక బాహువు) కు మధ్యలో ఉండే కీలు వరకు; తల యొక్క హద్దులు: నుదురు పైభాగమున వెంట్రుకలు మొలిచే ప్రదేశమునుండి మొదలుకుని తల యొక్క రెండు పార్శ్వములు మరియు మెడ పైభాగము వరకు, తడి వేళ్ళతో చెవులను తుడవడంతో సహా, పాదము హద్దులు: పాదము మొత్తము, అంటే పాదానికి మరియు కాలి పిక్కకు మధ్యన ఉండే కీలు (చీలమండలం) వరకు.

(3313)

(113) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِذَا تَوَضَّأَ أَحَدُكُمْ فَلْيَجْعَلْ فِي أَنْفِهِ ثُمَّ لِيَنْثُرْ، وَمَنِ اسْتَجْمَرَ فَلْيُوتِرْ، وَإِذَا اسْتَيْقَظَ أَحَدُكُمْ مِنْ نَوْمِهِ فَلْيَغْسِلْ يَدَهُ قَبْلَ أَنْ يُدْخِلَهَا فِي وَضُوئِهِ، فَإِنَّ أَحَدَكُمْ لَا يَدْرِي أَيْنَ بَاتَتْ يَدُهُ».

ولفظ مسلم: «إِذَا اسْتَيْقَظَ أَحَدُكُمْ مِنْ نَوْمِهِ فَلَا يَغْمِسْ يَدَهُ فِي الْإِنَاءِ حَتَّى يَغْسِلَهَا ثَلَاثًا، فَإِنَّهُ لَا يَدْرِي أَيْنَ بَاتَتْ يَدُهُ». [صحيح] - [متفق عليه]

(113) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా, ఎప్పుడైనా వుజు చేసినపుడు అతడు ముక్కులోనికి నీరు ఎక్కించి, శుభ్రంగా చీదివేయాలి; కాలకృత్యాలు తీర్చుకొనునపుడు ఎవరైనా తన జననేంద్రియాలను చిన్నచిన్న రాళ్లతో శుభ్రపరుచుకునేట్లయితే అతడు బేసి సంఖ్యలో వాటిని ఉపయోగించాలి; మీలో ఎవరైనా తన నిద్ర నుండి లేచినపుడు, వుదూ చేయుట కొరకు నీటి పాత్రలో చేతులు పెట్టడానికి ముందు, తన చేతులను కడుగుకోవాలి, ఎందుకంటే మీలో ఎవరికీ తెలియదు తన చేతులు రాత్రి ఎక్కడ గడిపాయో";

సహీహ్ ముస్లింలో ఈ పదాలున్నాయి: "మీలో ఎవరైనా తమ నిద్ర నుండి లేచినపుడు, చేతులను మూడు సార్లు కడుక్కోనంత వరకు, (వుజు కొరకు) నీటి పాత్రలో చేతులను పెట్టకండి, ఎందుకంటే అతడికి తెలియదు తన చేయి రాత్రి ఎక్కడ గడిపిందో". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరిశుద్ధత పొందు విషయానికి సంబంధించి కొన్ని నియమాలను వివరించారు. మొదటిది: ఎవరైనా వుజు చేసినపుడు అతడు తన శ్వాస ద్వారా ముక్కులోనికి నీటిని తీసుకోవాలి, మరియు శ్వాస ద్వారా ఆ నీటిని చీదివేయాలి.

రెండవది: శరీరమునుండి హానికరమైన పదార్థాలు బయటకు వచ్చినపుడు, నీళ్ళు గాక మరింక దేనితోనైనా, అంటే ఉదాహరణకు – చిన్నచిన్న రాళ్లు మొదలైన వాటితో – శుభ్రపరుచుకోవాలనుకుంటే వాటిని బేసి సంఖ్యలో ఉపయోగించాలి. కనిష్టంగా మూడింటిని ఉపయోగించాలి, గరిష్టంగా ఆ హానికర్మైన పదార్థాలు పూర్తిగా తొలగిపోయేంత వరకు, ఆ ప్రదేశము పూర్తిగా శుభ్రపడేంత వరకు అవసరమైనన్ని ఉపయోగించవచ్చు. మూడవది: ఎవరైతే రాత్రి నిద్ర నుండి మేల్కొంటారో, వారు ముందు రెండు చేతులను మూడు సార్లు కడుక్కోనంత వరకు వుదూ చేయడానికి నీటి పాత్రలో చేయి పెట్టరాదు. ఎందుకంటే, అతడు ఎరుగడు రాత్రి అతని చేయి ఎక్కడెక్కడ గడిపిందో. కనుక అతని చేతులు అశుద్ధత నుండి సురక్షితంగా లేవు అన్నమాట. అటువంటి స్థితిలో చేసిన వుదూను పైతాను పనికి రానిదిగా చేస్తాడు; అలాగే మానవ జీవితానికి హానికరమైన పదార్థాలు నీటిలో కలిసేలా చేసి, ఆ నీటిని కలుషితం చేస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వుజూ చేయునపుడు ముక్కులోనికి నీటిని (ఉచ్ఛ్వాస ద్వారా) పీల్చుట విధి: అంటే ఉచ్ఛ్వాస ద్వారా ముక్కులోనికి నీటిని ఎక్కించుట; అదే విధంగా ముక్కులోనికి ఎక్కించిన నీటిని నిశ్వాస ద్వారా చీది వేయుట కూడా విధియే.

2. మూత్ర విసర్జన తరువాత బేసి సంఖ్యలో (చిన్నచిన్న) రాళ్ళను ఉపయోగించి శుభ్రపరుచుకొనుట అభిలషణీయమైన చర్య.
3. రాత్రి నిద్ర తరువాత చేతులను మూడు సార్లు కడుక్కొనుట షరియత్ లో ఉన్న విషయం.

(3033)

(114) – عَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قَالَ: مَرَّ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِقَبْرَيْنِ، فَقَالَ: «إِنَّهُمَا لَيُعَذَّبَانِ، وَمَا يُعَذَّبَانِ فِي كَبِيرٍ، أَمَّا أَحَدُهُمَا فَكَانَ لَا يَسْتَتِرُ مِنَ البَوْلِ، وَأَمَّا الآخَرُ فَكَانَ يَمْشِي بِالنَّمِيمَةِ» ثُمَّ أَخَذَ جَرِيدَةً رَطْبَةً، فَشَقَّهَا نِصْفَيْنِ، فَغَرَزَ فِي كُلِّ قَبْرٍ وَاحِدَةً، قَالُوا: يَا رَسُولَ اللَّهِ، لِمَ فَعَلْتَ هَذَا؟ قَالَ: «لَعَلَّهُ يُخَفَّفُ عَنْهُمَا مَا لَمْ يَيْبَسَا».

[صحيح] - [متفق عليه]

(114) – ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సమాధుల ప్రక్క నుండి వెళ్ళడం జరిగింది. ఆయన (అక్కడ ఆగి) ఇలా అన్నారు: "వీటిలో ఉన్నవారు శిక్షించబడుచున్నారు; కానీ పెద్ద పాపము చేసినందుకు కాదు. వారిలో ఒకడు మూత్రము (తనపై చిందుట) నుండి తనను తాను రక్షించుకునేవాడు కాడు, రెండవ వాడు జనుల పట్ల అపవాదులు ప్రచారం చేస్తూ ఉండేవాడు." తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెట్టు నుండి ఒక తాజా రెమ్మను తీసుకుని, దానిని రెండు భాగాలుగా చీల్చి, ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్క సమాధిపై ఉంచినారు. ఆయనతో

ఉన్నవారు ఇలా అడిగారు: "ఓ రసూలుల్లాహ్! అలా ఎందుకు చేసినారు?" దానికి ఆయన "ఆ రెమ్మలు పచ్చగా (ఎండిపోకుండా) ఉన్నంత వరకు బహుశా వారి శిక్ష తగ్గించబడవచ్చు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సమాధుల ప్రక్కనుండి వెళ్ళడం జరిగింది. అపుడు వారు ఇలా అన్నారు: "ఈ సమాధులలో ఉన్నవారు నిశ్చయంగా శిక్షించబడు చున్నారు. మీ దృష్టిలోని ఘోరమైన పాపములలో ఏదో ఒకటి చేసినందుకు వారు శిక్షించబడుటలేదు; కానీ అది అల్లాహ్ దృష్టిలో ఘోరమైనది. వారిలో ఒకడు మూత్ర విసర్జన చేయునపుడు మూత్రపు చుక్కలు చింది తన శరీరముపై, బట్టలపై పడకుండా జాగ్రత్త పడేవాడు కాదు. రెండవ వాడు వ్యక్తుల మధ్య విభేదాలు మరియు చీలికలను కలిగించే, ఉద్దేశ్యంతో ప్రజల మధ్య ఇతరుల మాటలను ప్రసారం చేస్తూ ఉండేవాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వ్యక్తుల మధ్య విభేదాలు మరియు చీలికలను కలిగించే, ఉద్దేశ్యంతో ప్రజల మధ్య ఇతరుల మాటలను ప్రసారం చేయడం, మరియు మూత్రపు చుక్కలు చింది మీద పడకుండా జాగ్రత్త వహించకపోవడం అనేవి సమాధిలో శిక్షకు గురి చేసే కారణాలలో

ఒకటి.

2. అల్లాహ్ యొక్క ప్రవక్త అనే నిదర్శనాలలో భాగంగా, అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు కొన్ని అగోచర విషయాలను (కంటికి కనిపించని విషయాలను) బహిర్గతం చేసేవారు – ఉదాహరణకు సమాధిలో విధించబడే శిక్ష.
3. చెట్టు యొక్క రెమ్మను విరిచి, రెండు భాగాలుగా చేసి వాటిని రెండు సమాధులపై ఉంచడం అనేది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మాత్రమే ప్రత్యేకం. ఎందుకంటే ఆ సమాధులలో ఉన్న వారి పరిస్థితిని గురించిన సమాచారాన్ని అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు తెలియజేసినాడు. కనుక మరింకెవ్వరికీ ప్రత్యేకం కాదు, ఎందుకంటే సమాధులలో ఉన్నవారి పరిస్థితి ఏమిటో ఎవ్వరూ ఎరుగరు.

(3010)

(115) – عَنْ أَنَسٍ رضي الله عنه قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ الخَلاَءَ قَالَ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الخُبُثِ وَالخَبَائِثِ». [صحيح] - [متفق عليه]

(115) – అనస్ ఇబ్న్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : కాలకృత్యములు తీర్చుకొనుటకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరుగుదొడ్డిలోనికి ప్రవేశించడానికి ముందు ఈ విధంగా పలికేవారు: “అల్లాహుమ్మ, ఇన్నీ అఊజుబిక మినల్ ఖుబుసి, వల్ ఖబాఇసి” (ఓ

అల్లాహ్ దుష్టత్వానికి పాల్పడే ఆడ మరియు మగ శక్తులనుండి (ఆడ మరియు మగ పైతానుల నుండి) నీ రక్షణ కోరుతున్నాను).

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

మూత్ర విసర్జన కొరకు గానీ, లేక మల విసర్జన కొరకు గానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదైన నియమిత ప్రదేశములో (మరుగుదొడ్డి, లేక బహిర్భూమిలో) ప్రవేశించడానికి సంకల్పించినట్లయితే ముందుగా (అల్లాహ్ వద్ద) ఆడ మరియు మగ పైతానుల నుండి అల్లాహ్ యొక్క సంరక్షణ కోరేవారు. అపకారము మరియు హాని కలుగజేసే "అల్-ఖుబుసి" మరియు "అల్-ఖబాఇసి" లను కూడా దుర్మార్గమైనవిగానూ మరియు మలినమైనవిగానూ వ్యాఖ్యానించడం జరిగింది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ దుఆ మరుగుదొడ్డి అంటే బాత్రూమ్ లోనికి ప్రవేశించడానికి ముందు ఉచ్చరించ వలెనని ఉపదేశించడం జరిగింది.
2. సృష్టిలోని ప్రతి ప్రాణి, ప్రతి జీవి కూడా తానున్న ఏ పరిస్థితిలోనైనా తనకు కలిగే హాని లేక కీడు నుండి రక్షణ కొరకు తన ప్రభువు పై ఆధారపడవలసిదే.

(3150)

(116) – عَنْ عَائِشَةَ أُمِّ المؤْمنينَ رَضِيَ اللهُ عنها: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ إِذَا خَرَجَ مِنَ الغَائِطِ قَالَ: «غُفْرَانَكَ». [صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(116) – ఆయిషా, విశ్వాసుల మాతృమూర్తి, (రదియల్లాహు అన్హా) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యస్థలము (బహిర్భూమి, మరుగుదొడ్డి) నుండి బయటకు వచ్చినపుడు ఇలా అనేవారు "గుఫ్రానక" (ఓ అల్లాహ్! నాకు నీ క్షమాపణ ప్రసాదించు)." [దృఢమైనది]

వివరణ:

మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "గుఫ్రానక" (ఓ అల్లాహ్ నేను నీ క్షమాపణ కోరుతున్నాను) అని పలికేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చిన తరువాత "గుఫ్రానక" అని పలుకుట అభిలషణీయము.
2. అన్ని సందర్భాలలోనూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రభువుతో క్షమాపణ కోరుకునేవారు.
3. తనను తాను ఉపశమన పరుచుకున్న తర్వాత క్షమాపణ

అడగడానికి గల కారణం గురించి ఇలా చెప్పబడింది:

4. హానికరమైనవి బయటకు రావడాన్ని సులభతరం చేయడంతో సహా అనేక ఆశీర్వాదాల కోసం నీకు (అల్లాహ్‌కు) కృతజ్ఞతలు చెప్పుకోవడంలో జరిగే లోపం నుండి నేను నీ క్షమాపణ కోరుతున్నాను, మరియు నేను ఉపశమనం పొందే సమయంలో నిన్ను స్మరించుకోకుండా పరధ్యానంలో ఉన్నందుకుగానూ నిన్ను క్షమించమని వేడుకుంటున్నాను.

(10046)

(117) – عن عائشة رضي الله عنها قالتْ: قال رسول الله صلى الله عليه وسلم: «السِّوَاكُ مَطْهَرَةٌ لِلْفَمِ، مَرْضَاةٌ لِلرَّبِّ». [صحيح] - [رواه النسائي وأحمد]

(117) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "సివాక్ (పంటిపుల్ల) నోటిని శుభ్రపరుస్తుంది మరియు ప్రభువు (అయిన అల్లాహ్) ను ప్రసన్నుడిని చేస్తుంది". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'అరాక్ చెట్టు' యొక్క పుల్లను లేదా అటువంటి చెట్ల పుల్లను ఉపయోగించి పళ్ళను శుభ్రపరుచుకోవడం నోటిని మాలిన్యము నుండి మరియు దుర్గంధము

నుండి శుభ్రపరుస్తుంది' అని తెలియజేస్తున్నారు. మరియు ఈ విధంగా నోటిని శుభ్రంగా ఉంచుకోవడం తన దాసుని పట్ల అల్లాహ్ ప్రసన్నుడు కావడానికి ఒక కారణం అవుతుంది. ఎందుకంటే, ఇందులో అల్లాహ్ పట్ల దాసుని విధేయత మరియు ఆయన ఆజ్ఞను శిరసావహించడమూ ఉన్నాయి, అలాగే సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ ఇష్టపడే పరిశుభ్రత కూడా ఉన్నది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, (సివాక్ ఉపయోగించి) పళ్ళు దోముకుని నోటిని శుభ్రంగా ఉంచుకోవడం యొక్క ఘనత మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్'ను (సమాజాన్ని) ఎక్కువగా ప్రోత్సహించడం స్పష్టమవు తున్నాయి.
2. పంటి పుల్లలలో అత్యంత ఉత్తమమైనది అరాక్ చెట్టు యొక్క పుల్ల. అయితే, (అది లభ్యం కానట్లయితే) దాని స్థానములో టూత్'బ్రష్ మరియు పేస్ట్ కూడా ఉపయోగించ వచ్చును.

(3588)

(118) – عَنْ حُذَيْفَةَ رضي الله عنه قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا قَامَ مِنَ اللَّيْلِ يَشُوصُ فَاهُ بِالسِّوَاكِ. [صحيح] – [متفق عليه]

(118) – హుదైఫా (రదియల్లాహు అన్హు) కథనం : "రాత్రిపూట ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్ర నుండి లేచినట్లయితే, వారు 'సివాక్' తో (పండోము పుల్లతో) పళ్ళను శుభ్రపరుచుకునేవారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరుచుగా మిస్వాక్'ని ఉపయోగించేవారు, వారు దానిని గురించి ఆదేశించినారు కూడా, కొన్ని సందర్భాలలో తనకొరకు మిస్వాక్ ను తయారుగా ఉంచేలా జాగ్రత్త కూడా తీసుకునేవారు. అటువంటి సందర్భాలలో రాత్రి నిద్రనుండి లేచినపుడు ఒకటి; అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మిస్వాక్ తో తన పళ్ళను శుభ్రంగా రుద్ది శుభ్రపరుచుకునేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. రాత్రి నిద్రించిన తర్వాత, నిద్ర నుండి లేచినట్లయితే మిస్వాక్‌ని ఉపయోగించడం షరియత్ లోని భాగమే అని ఈ హదీథు ద్వారా నిర్ధారణ అవుతున్నది. ఎందుకంటే నిద్ర నోటి వాసనలో అనివార్యంగా మార్పును తీసుకు వస్తుంది. మరియు మిస్వాక్ నోటిని శుభ్రపరిచే ఒక మంచి సాధనం.
2. పై అర్థములో, నోటి వాసనలో అయిష్టకరమైన, అప్రీతికరమైన

మార్పును గమనించిన ప్రతిసారీ మిస్వాక్ చేయుట కూడా షరియత్ లోని భాగమే.

3. ప్రత్యేక సందర్భాలలో పరిశుభ్రతను పాటించడం మాత్రమే కాకుండా, సాధారణ పరిశుభ్రతకు షరియత్ యొక్క చట్టబద్ధత ఈ హదీసు ద్వారా మనకు తెలుస్తున్నది. ఇది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నత్ లో ఉన్న విషయం మరియు ఇది ఒక ఉత్కృష్టమైన వ్యవహరణ.
4. మిస్వాక్'తో నోటిని పూర్తిగా శుభ్రపరుచుకోవడం: అంటే పళ్ళూ, చిగుళ్లు మరియు నాలుక ఇవన్ని శుభ్రపరుచుకోవడం ఇందులో భాగాలు.
5. 'సివాక్' అంటే 'అరక్' వృక్షమునుండి కతిరించిన ఒక చిన్న ముక్క; లేదా ఏ వృక్షము నుండి అయినా కత్తిరించబడిన అటువంటి ముక్క కూడా సివాక్ అనబడుతుంది. అది నోటిని, పళ్ళను శుభ్రపరుచు కోవడానికి ఉపయోగించ బడుతుంది, తద్వారా నోటిని తాజాగా ఉంచుతుంది, మరియు చెడు వాసనలు తొలగిస్తుంది.

(3063)

(119) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَوْلَا أَنْ أَشُقَّ عَلَى الْمُؤْمِنِينَ -أَوْ: عَلَى أُمَّتِي- لَأَمَرْتُهُمْ بِالسِّوَاكِ عِنْدَ كُلِّ صَلَاةٍ». [صحيح] - [متفق عليه]

(119) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నేను ముస్లిములపై ఎక్కువ భారం వేస్తున్నానేమో అనే సందేహం లేకపోయినట్లయితే (జుబైర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన ఇదే హదీసులో "....నా ఉమ్మత్'పై ఎక్కువ భారం వేస్తున్నానేమో" అనే పదాలు ఉన్నాయి) నిశ్చయంగా ప్రతి నమాజు సమయాన 'సివాక్' (పలుదోము పుల్ల) వాడమని ఆదేశించి ఉండేవాడిని." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో – తన ఉమ్మత్' యొక్క విశ్వాసులపై భారంగా మారుతుందేమో అనే భయంగానీ లేకపోయినట్లయితే ప్రతి నమాజు కొరకు 'సివాక్' వాడడం విధిగావించి ఉండే వాడిని – అని తెలియజేస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో తన సమాజం పట్ల (తన ఉమ్మత్ పట్ల) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క దయ, కరుణ మరియు వారి పట్ల ఇబ్బందుల గురించి ఆయన భయపడటం కనిపిస్తుంది.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు సంబంధించి ప్రాథమిక సూత్రం ఏమిటంటే అది వాజిబ్ కాదు 'ఐచ్ఛికము'

(స్వచ్ఛంద ఆచరణ) అనే ఋజువు లభించేంత వరకు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆదేశం "వాజిబ్" (తప్పనిసరిగా, విధిగా ఆచరించవలసినది) గానే భావించబడుతుంది.

3. ఇందులో ప్రతి నమాజుకు ముందు 'సివాక్' ఉపయోగించడం మంచిది అనే వాంఛనీయత మరియు దాని ఘనత తెలియుచున్నది.
4. ఇబ్న్ దఖిక్ అల్-ఈద్ ఇలా అన్నారు: నమాజు కొరకు లేచినపుడు సివాక్ ఉపయోగించాలి అనే సిఫారసు వెనుక ఉన్న తర్కము ఏమిటంటే, ఇది అల్లాహ్'కు ఒకరిని దగ్గరగా తీసుకు వచ్చే స్థితి. ఆ ఆరాధనను ఉన్నతం చేయడానికి, ఆ స్థితి పరిపూర్ణతను, స్వచ్ఛతను, పరిశుభ్రతను కోరుతుంది.
5. ఈ హదీథులో సాధారణంగా అన్ని పరిస్థితులకు వర్తించేలా ఉన్న ఆదేశములో ఉపవాసము ఉన్న వ్యక్తి మధ్యాహ్నము మరియు సాయంత్రాలలో సివాక్ ను ఉపయోగించడం కూడా ఉన్నది, ఉదాహరణకు: జుహ్ర్ మరియు అస్ర్ నమాజు సమయాలలో.

(3364)

(120) – عن أبي هريرة قال: قال رسول الله صلى الله عليه وسلم: «حَقٌّ عَلَى كُلِّ مُسْلِمٍ أَنْ يَغْتَسِلَ فِي كُلِّ سَبْعَةِ أَيَّامٍ يَوْمًا، يَغْسِلُ فِيهِ رَأْسَهُ وَجَسَدَهُ». [صحيح] - [متفق عليه]

(120) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం , "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ప్రతి ఏడు దినములలో (కనీసం) ఒక దినమున (వారానికొకసారి) తల మరియు శరీరమును (శుభ్రముగా) కడుగుతూ (తల) స్నానము చేయుట ప్రతి ముస్లిము పై విధి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపు తున్నారు: ప్రతి ఏడు దినములలో కనీసం ఒక దినమున, యుక్త వయస్సుకు చేరి, మతిస్థిమితం కలిగిన, ప్రతి ముస్లిం తప్పనిసరిగా (విధిగా) తలస్నానము చేయాలి. ఆ దినమున అతడు శరీరముతో పాటు తలను కూడా శుభ్రముగా కడగాలి. ఆ స్నానము పరిశుద్ధతను పొందే సంకల్పముతో చేయాలి. ఈ (ఏడు) దినములలో మొదటి దినము – వేరే ఉల్లేఖనాలలో వచ్చిన విధంగా – శుక్రవారము. (హదీసులో 'విధిగా' ఆచరించాలి అనే అర్థములో పదములు ఉన్నాయి. అయినా) గురువారము నాడు స్నానం చేసి ఉన్నప్పటికీ శుక్రవారపు నమాజు కంటే ముందు తలస్నానము చేయుట 'ముస్తహబ్ ముఅక్కిదహ్' (నొక్కి చెప్పబడిన అభిలషణీయమైన ఆచరణ; కాని తప్పనిసరి విధి కాదు). ఇమాం బుఖారీ సేకరించిన ఒక హదీథు ద్వారా మనకు ఈ విషయం అర్థమవుతున్నది. అందులో ఆయిషా

(రదియల్లాహు అన్హా) ఇలా అన్నారు: "ప్రజలు తమ జీవనోపాధి కొరకు (వివిధ రకాల) పనులు చేయడానికి వెళ్ళేవారు. జుమా నమాజు కొరకు (పనులనుండి నేరుగా) అదే స్థితిలో మస్జిదుకు వెళ్ళేవారు. అపుడు వారితో "స్నానం చేసి వస్తే మంచిది' అని చెప్పబడినది." ఇదే విషయానికి సంబంధించి మరొక ఉల్లేఖనలో 'ప్రవక్త సహచరులు శ్రామికులు, వారి (శరీరం) నుండి చెమట వాసన వస్తూ ఉండేది. అందుకని వారికి "స్నానం చేసి వస్తే మంచిది' అని చెప్పబడింది" అని ఉన్నది. అది వారి స్థితిని ఉన్నత పర్చడానికి సముచితమైనది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో మనకు పరిశుభ్రత మరియు స్వచ్ఛత పట్ల ఇస్లాం యొక్క శ్రద్ధ మరియు ఆసక్తి తెలుస్తున్నాయి.
2. శుక్రవారము నాడు నమాజు కొరకు తల స్నానము చేయుట 'నొక్కి చెప్పబడిన ముస్తహబ్ ఆచరణ'
3. హదీసులో శరీరము కడుగుట పేర్కొనబడినప్పటికీ, తల కడుగుట ప్రత్యేకంగా పేర్కొనబడినది, కారణం శరీరముతో పాటు తలను కడుగుట పట్ల కూడా శ్రద్ధ వహించమని.
4. ఒకవేళ ఎవరి నుండైనా అప్రీతికరమైన వాసన వస్తూ ఉండి, ఇతరులకు అసౌకర్యం కలిగేలా ఉంటే అలాంటి వ్యక్తి 'గుసుల్' (స్నానం) చేయడం తప్పనిసరి అవుతుంది (వాజిబ్ అవుతుంది).

5. గుసుల్ చేయుట యొక్క ఘనత పొందుట కొరకు నిర్దేశించబడిన దినము శుక్రవారము.

(65084)

(121) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «الْفِطْرَةُ خَمْسٌ: الْخِتَانُ، وَالِاسْتِحْدَادُ، وَقَصُّ الشَّارِبِ، وَتَقْلِيمُ الْأَظْفَارِ، وَنَتْفُ الْآبَاطِ».

[صحيح] - [متفق عليه]

(121) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతూ ఉండగా నేను విన్నాను: "మనిషి సహజత్వ ప్రక్రియలలో ఐదు విషయాలు ఇమిడి ఉన్నాయి: అవి సుంతీ, నాభి క్రింది భాగములోని వెంట్రుకలను తొలగించుట, మీసములను కత్తిరించుట (కురచగా చేయుట), (చేతి వేళ్ళ మరియు కాలి వేళ్ళ) గోళ్ళు కత్తిరించుట మరియు చంకలలోని వెంట్రుకలు తొలగించుట." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం ధర్మములోని ఐదు స్వాభావిక ఆచరణల గురించి తెలియ జేసినారు. ఇవి గతించిన ప్రవక్తల సున్నత్'లోని భాగముగా కూడా ఉండేవి.

వాటిలో మొదటిది: 'అల్ ఖితాన్' (సుంతీ) – అంటే పురుషులలో

శిశ్నాగ్రమును కప్పుతూ వదులుగా ఉండే చర్మాన్ని కత్తిరించుట, అలాగే స్త్రీలలో సంభోగపు ప్రదేశానికి (యోనికి) పై భాగాన ఉండే యోని శీర్షాన్ని కత్తిరించుట.

రెండవది: 'అల్'ఇస్తిహ్'దాద్' – అంటే జననాంగాలపై మరియు జననాంగాల పరిసరాలలో మొలిచే వెంట్రుకలను తొలగించుట.

మూడవది: మీసాలను కత్తిరించుట (కురుచవిగా చేయుట).

నాలుగవది: గోళ్ళు కత్తిరించుట.

ఐదవది: చంకలలోని వెంట్రుకలు తొలగించుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో అల్లాహ్ ఇష్టపడే ప్రవక్తల సున్నతుల యొక్క ప్రస్తావన ఉన్నది. వాటి పరిపూర్ణత కొరకు, తద్వారా స్వీయ సౌందర్యము (పరిశుద్ధత) కొరకు వాటిని ఆచరించమని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు.
2. ఈ హదీసులో - ఈ విషయాలను ఆచరణలో పెట్టాలని, వాటిని నిర్లక్ష్యం చేయరాదనే సూచన ఉన్నది.
3. ఈ ఆచరణలలో ప్రాపంచిక ప్రయోజనాలు మరియు ధార్మిక ప్రతిఫలాలు ఉన్నాయి. ఉదాహరణకు రూపము సౌందర్యవంతమగుట, శారీరక పరిశుభ్రత, పరిశుద్ధతల గురించి అప్రమత్తంగా మరియు సావధానంగా ఉండుట, (ఈ విషయాలలో)

అవిశ్వాసులను వ్యతిరేకించుట, మరియు అల్లాహ్ యొక్క ఆదేశపాలన చేయుట.

4. ఈ హదీసులో పేర్కొన్న ఐదు గాక వేరే హదీసులలో సహజసిద్ధ (స్వాభావిక) ఆచారాలు / ఆచరణలుగా అదనంగా మరికొన్ని ఆచారాలను / ఆచరణలను పేర్కొనుట జరిగినది – అవి గడ్డము పెంచుట, పలుదోము పుల్ల (మిస్వాక్') ఉపయోగించుట మొదలైనవి.

(3144)

(122) – عَنْ عَلِيٍّ رضي الله عنه قَالَ: كُنْتُ رَجُلًا مَذَّاءً وَكُنْتُ أَسْتَحْيِي أَنْ أَسْأَلَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِمَكَانِ ابْنَتِهِ فَأَمَرْتُ الْمِقْدَادَ بْنَ الْأَسْوَدِ فَسَأَلَهُ فَقَالَ: «يَغْسِلُ ذَكَرَهُ وَيَتَوَضَّأُ».

وَلِلْبُخَارِيِّ: فَقَالَ: «تَوَضَّأْ وَاغْسِلْ ذَكَرَكَ». [صحيح] - [متفق عليه]

(122) – అలీ ఇబ్న్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నాకు తరుచూ 'స్ఖలన పూర్వ ద్రవం' (వీర్య స్ఖలనానికి పూర్వము పురుషాంగం నుండి విడుదలయ్యే ఒక రకమైన ద్రవం) విడుదలవుతూ ఉంటుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె నా భార్య కావడంతో, ఈ విషయాన్ని గురించి వారిని ప్రశ్నించడానికి నాకు సిగ్గు అనిపించేది. కనుక నేను మిద్దాం ఇబ్న్ అల్ అస్వద్'ను దానిని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రశ్నించమని అడిగాను. అపుడు ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "అతడు తన పురుషాంగాన్ని కడుక్కొని (తరువాత) వుదూ చేయాలి".

సహీహ్ బుఖారీలో ఇలా ఉంది "అతడు వుదూకు ముందు తన పురుషాంగాన్ని కడుక్కుని వుదూ చేయాలి". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

అలీ బిన్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు కు తరుచూ చిక్కగా, తెల్లగా, జిగటగా ఉండే మదీ అనే ద్రవం ఆయన పురుషాంగం నుండి విడుదలవుతూ ఉండేది. ఆ ద్రవం సాధారణంగా లైంగిక పరమైన ఆలోచనల వలన గానీ లేక సంభోగానికి ముందుగానీ విడుదలవుతుంది. తరుచూ ఆ విధంగా విడుదలవుతున్న ఆ ద్రవం విషయం లో ఏమి చేయాలో ఆయనకు అర్థమయ్యేది కాదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె ఫాతిమా ఆయన భార్య కావడంతో, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను దానిని గురించి ప్రశ్నించడానికి సిగ్గుగా ఉండేది. కనుక ఆయన మిఖ్దాద్ బిన్ అల్ అస్వద్ రజియల్లాహు అన్హు ను, ఆ విషయాన్ని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రశ్నించమని కోరారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా జవాబిచ్చారు: "అతడు పురుషాంగాన్ని కడుగుకుని వుజూ చేయాలి."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో అలీ బిన్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు యొక్క ఘనత తెలుస్తున్నది – ఆ విషయం పట్ల ఆయన సిగ్గు పడటం, వేరొకరి ద్వారానైనా ప్రశ్నించడం నుండి ఆయనను దూరంగా ఉంచలేదు.
2. ఈ హదీసు ద్వారా మన తరఫున ప్రశ్నించడానికి ఎవరినైనా మనం నియమించుకొన వచ్చును అనడానికి అనుమతి లభిస్తున్నది.
3. తాను సిగ్గు పడుతున్న తనకు సంబంధించిన ఏదైనా విషయాన్ని గురించి, ప్రజల బహుళ ప్రయోజనం కొరకు బహిరంగపరుచుట అనుమతించబడిన విషయమే.
4. మదీ ('స్ఖలన పూర్వ ద్రవం') అనేది అశుద్ధమైనదని, దానిని బట్టల నుండి మరియు శరీరానికి అంటుకుని ఉంటే శరీరం నుండి నీటితో కడిగి దూరం చేయాలి అని తెలుస్తున్నది.
5. మదీ ('స్ఖలన పూర్వ ద్రవం') విడుదల కావడం అనేది వుదూను భంగ పరిచే విషయాలలో ఒకటి.
6. మరొక హదీసులో పేర్కొనట్టు, శుభ్రపరుచునపుడు పురుషాంగాన్ని మరియు వృషణాలను కూడా కడగాలి.

(3348)

(123) – عَنْ عَائِشَةَ أُمِّ المؤمنين رضي الله عنها قَالَتْ: كَانَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا اغْتَسَلَ مِنَ الجَنَابَةِ، غَسَلَ يَدَيْهِ، وَتَوَضَّأَ وُضُوءَهُ لِلصَّلاَةِ، ثُمَّ اغْتَسَلَ، ثُمَّ يُخَلِّلُ بِيَدِهِ شَعَرَهُ، حَتَّى إِذَا ظَنَّ أَنَّهُ قَدْ أَرْوَى بَشَرَتَهُ، أَفَاضَ عَلَيْهِ المَاءَ ثَلاَثَ مَرَّاتٍ، ثُمَّ غَسَلَ سَائِرَ جَسَدِهِ، وَقَالَتْ: كُنْتُ أَغْتَسِلُ أَنَا وَرَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مِنْ إِنَاءٍ وَاحِدٍ، نَغْرِفُ مِنْهُ جَمِيعًا. [صحيح] - [رواه البخاري]

(123) – విశ్వాసుల మాత (ఉమ్ముల్ ము'మినీన్) ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 'జనాబత్' స్థితి నుండి గుసుల్ (స్నానం) చేయునపుడు ముందుగా తన రెండు చేతులను కడుక్కునేవారు, తరువాత సలాహ్ కొరకు (నమాజు కొరకు) చేయు విధంగా వుదూ చేసేవారు, తరువాత సంపూర్ణంగా స్నానం చేసేవారు. వారు తన చేతి వేళ్ళను తల వెంట్రుకల లోనికి జొప్పించి (వెంట్రుకల క్రింది) చర్మమంతా తడిసినది అని సంతృప్తి చెందే దాకా తడి చేసేవారు, తల పైనుండి మూడు సార్లు నీళ్ళు పోసుకునే వారు, తరువాత శరీరంపై నీళ్ళు పోసుకుని స్నానం చేసేవారు." ఆయిషా రజియల్లాహు అన్హా ఇంకా ఇలా అన్నారు: "నేను మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరమూ ఒకే నీటి తొట్టి నుండి, ఒకరి తరువాత ఒకరము నీళ్ళు తీసుకుంటూ స్నానం చేసేవారము." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

జనాబత్ స్థితి నుండి గుసుల్ (స్నానం) చేయాలని సంకల్పించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా రెండు చేతులను కడుక్కోవడంతో ప్రారంభించేవారు. తరువాత నమాజు కొరకు చేసిన విధంగా వుదూ చేసేవారు, తరువాత తన శరీరముపై నీళ్ళు పోసుకునే వారు, తరువాత తడి చేతుల వేళ్ళను తన తల వెంట్రుకలలోనికి జొప్పించి తల వెంట్రుకల మొదళ్ళ వరకు నీళ్ళు చేరాయని, తల చర్మమంతా బాగా తడిసిందని తృప్తి చెందే వరకు వేళ్ళతో మర్దన చేసేవారు. తరువాత వారు తల పైనుండి మూడు సార్లు నీళ్ళు పోసుకునే వారు, తరువాత మిగతా శరీరమంతా నీళ్ళు పారించి స్నానం చేసేవారు. ఆయిషా రజియల్లాహు అన్హా ఇంకా ఇలా అన్నారు: 'నేను మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే నీటి తొట్టి నుండి ఒకరి తరువాత ఒకరము నీళ్ళు తీసుకుంటూ స్నానం చేసేవారము."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'గుసుల్' రెండు రకాలు: పాక్షిక గుసుల్ మరియు సంపూర్ణ గుసుల్. పాక్షిక గుసుల్ లో వ్యక్తి పరిశుద్ధత పొందే సంకల్పము చేస్తాడు, తన నోటిని పుక్కిలించి, ముక్కును నీటితో చీది వేసి, తరువాత తన శరీరంపై నీటిని పారించి, శుభ్రంగా స్నానం చేస్తాడు.

సంపూర్ణ గుసుల్ ఆచరించే వ్యక్తి ఈ హదీథులో పేర్కొన్న విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధంగా గుసుల్ చేసినారో ఆ విధంగా గుసుల్ ఆచరిస్తాడు.

2. వీర్యాన్ని ఏ విధంగానైనా బయటకు తీసిన వ్యక్తికి, మరియు సంభోగములో పాల్గొన్న వ్యక్తికి వీర్యము బయటకు వచ్చినా రాకపోయినా, వీరందరికీ జనాబత్ స్థితి వర్తిస్తుంది.
3. భార్యాభర్తలు ఒకరి మర్మాంగాలను మరొకరు చూడవచ్చు మరియు శుభ్రపరుచు కొనవచ్చు, మరియు ఒకే నీటి తొట్టి నుండి నీళ్ళు తీసుకుంటూ ఇద్దరూ ఒకేసారి స్నానం చేయవచ్చు అనడానికి ఇందులో అనుమతి కనిపిస్తున్నది.

(3316)

(124) – عَنْ عَمَّارِ بنِ ياسِرٍ رضي الله عنه قال: بَعَثَنِي رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي حَاجَةٍ، فَأَجْنَبْتُ فَلَمْ أَجِدِ الْمَاءَ، فَتَمَرَّغْتُ فِي الصَّعِيدِ كَمَا تَمَرَّغُ الدَّابَّةُ ثُمَّ أَتَيْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَذَكَرْتُ ذَلِكَ لَهُ فَقَالَ: «إِنَّمَا كَانَ يَكْفِيكَ أَنْ تَقُولَ بِيَدَيْكَ هَكَذَا» ثُمَّ ضَرَبَ بِيَدَيْهِ الْأَرْضَ ضَرْبَةً وَاحِدَةً، ثُمَّ مَسَحَ الشِّمَالَ عَلَى الْيَمِينِ، وَظَاهِرَ كَفَّيْهِ وَوَجْهَهُ. [صحيح] - [متفق عليه]

(124) – అమ్మార్ బిన్ యాసిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో పని మీద నన్ను మరొక ప్రదేశానికి పంపినారు. అక్కడ నేను "జనాబత్" స్థితికి (గుసుల్

తప్పనిసరిగా ఆచరించవలసిన స్థితికి) లోనయ్యాను. అక్కడ నీళ్ళు దొరకలేదు. దానితో నేను మట్టిలో జంతువు పొర్లిన విధంగా పొర్లాను. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినపుడు నేను ఆయనకు జరిగిన విషయాన్ని చెప్పాను. అపుడు ఆయన ఇలా అన్నారు: "నీవు నీ రెండు చేతులతో ఇలా చేస్తే సరిపోయేది" అని ఆయన తన రెండు చేతులను భూమిపై ఒకసారి చరిచినారు, తరువాత తన ఎడమ చేతితో కుడి చేతి వెనుక భాగాన్ని, అలాగే కుడి చేతితో ఎడమ చేతి వెనుక భాగాన్ని, తరువాత ముఖాన్ని మసాహ్ చేసినారు.

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమ్మార్ బిన్ యాసిర్ రజియల్లాహు అన్హు ను తనకు సంబంధించిన కొన్ని పనుల నిమిత్తం ఒక ప్రయాణంపై పంపినారు. అక్కడ ఆయన సంభోగములో పాల్గొనుట కారణంగానో, లేక వాంఛా పూర్వకంగా వీర్యమును బయటకు వచ్చేలా చేయుట కారణంగానో – జనాబత్ స్థితికి లోనయ్యారు. అయితే అక్కడ ఆయనకు గుసుల్ చేయడానికి నీళ్ళు లభించలేదు. జనాబత్ స్థితిలో (పెద్ద హదస్ స్థితిలో), నీళ్ళు లభించనపుడు 'తయమ్ముమ్' చేయుటను గురించిన ఆదేశము ఆయనకు తెలియదు. ఆయనకు కేవలం చిన్న హదస్ స్థితికి (వుజూ తప్పనిసరిగా చేయవలసిన స్థితి)

సంబంధించిన ఆదేశం మాత్రమే తెలుసు. కనుక ఆయన, తన జ్ఞాన పరిధిలో, తనకు బాగా తెలిసి ఉన్న విషయాల ఆధారంగా బాగా ఆలోచించి – హదస్ అల్ అస్ఘర్ స్థితిలో ఉన్నపుడు (నమాజు సమయానికి) ఉదూ చేయడానికి (నీళ్ళు లభించకపోతే), నేల పైభాగాన ఉన్న మట్టితో లేక ధూళితో కొన్ని శరీర భాగాలపై మసహ్ చేయబడుతుంది; అదే విధంగా 'జనాబత్' స్థితి నుండి పరిశుద్ధత పొందుట కొరకు పూర్తి మట్టి లేక ధూళి శరీరం మొత్తం లేపనం అయ్యేలా చేయాలి – ఇలా ఆయన నీటికి బదులుగా మట్టి లేదా ధూళిని ఉపయోగించడాన్ని పోల్చి చూసి, ఆయన తన శరీరం మొత్తం పై మట్టి లేపనం అయ్యేలా నేలపై పొర్లి, తరువాత నమాజు ఆచరించినాడు. తరువాత ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినపుడు, తాను ఆచరించిన విధానం సరియైనదేనా అని తెలుసుకోవడానికి ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు జరిగిన విషయాన్ని వివరించాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – రెండు హదస్ స్థితుల నుండి, అంటే మలమూత్ర విసర్జన తరువాత, లేక అపాన వాయువు విడుదల అయినట్లయితే శరీరం లోనయ్యే 'చిన్న హదస్' స్థితి (హదసుల్ అస్ఘర్ స్థితి); అలాగే వీర్యము విడుదల అయిన కారణంగా శరీరం లోనయ్యే పెద్ద హదస్ స్థితి (హదసుల్ అక్బర్'); ఈ రెండు హదస్ స్థితుల నుండి మట్టిని వినియోగించి ఏవిధంగా పరిశుద్ధత

పొందాలో – ఆయనకు వివరించారు. ముందుగా తన రెండు అర చేతులను నేల పైభాగాన ఉన్న మట్టి లేక ధూళిపై ఒకసారి చరిచినారు, తరువాత ఎడమ చేతితో కుడి అరచేయి అవతలి భాగాన్ని, కుడి చేతితో ఎడమ అరచేయి అవతలి భాగాన్ని, తరువాత ముఖాన్ని మసహ్ చేసినారు (తడిమినారు).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'తయమ్మం' చేయుటకు ముందు నీటి కొరకు ప్రయత్నించాలి (అక్కడున్న వారిని అడగాలి).
2. జనాబత్ స్థితిలో ఉన్న వ్యక్తి, నీళ్ళు లభ్యం కాని స్థితిలో, తయమ్మం ఆచరించి పరిశుద్ధత పొందుట షరియత్ లో ఉన్న విషయమే.
3. 'హదసుల్ అక్బర్' కొరకు ఆచరించబడే తయమ్మం, 'హదసుల్ అస్గర్' కొరకు ఆచరించబడే తయమ్మం రెండూ ఒకటే (వాటి మధ్య తేడా లేదు).

(3461)

(125) – عَنْ المُغِيرَةِ رضي الله عنه قَالَ: كُنْتُ مَعَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي سَفَرٍ، فَأَهْوَيْتُ لِأَنْزِعَ خُفَّيْهِ، فَقَالَ: «دَعْهُمَا، فَإِنِّي أَدْخَلْتُهُمَا طَاهِرَتَيْنِ» فَمَسَحَ عَلَيْهِمَا.

[صحيح] - [متفق عليه]

(125) – అల్ ముగీరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒక ప్రయాణములో నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నాను. (వారు వుదూ చేస్తూ కాళ్ళు కడగడం దగ్గరికి వచ్చేసరికి) నేను, వారు కాళ్ళకు తొడుగుకుని ఉన్న, పలుచని తోలుతో చేసిన మేజోళ్ళను (ఖుఫ్ఫైన్ లను) తొలిగించడానికి ముందుకు వంగాను. అపుడు ఆయన ఇలా అన్నారు "వాటిని అలాగే ఉండనివ్వు (ఓ ముఘీరహ్), నేను వాటిని (పూర్తిగా) వుదూ చేసుకున్న తరువాత కాళ్ళకు తొడిగినాను". అలా అని వారు తోలుతో చేసిన ఆ మేజోళ్ళపై తడి చేతులతో తడిమినారు (మసహ్ చేసినారు). [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రయాణంలో ఉన్నారు. అపుడు వారు వుజు చేసినారు. వుజులో కాళ్ళు కడగడం దగ్గరికి వచ్చేసరికి, వారు పాదాలకు తొడుగుకుని ఉన్న "ఖుఫ్ఫైన్" లను (పలుచని తోలుతో చేసిన మేజోళ్ళను) తొలగించి, వారి పాదాలాను కడగడానికి, ముగీరహ్ రజియల్లాహు అన్హు వంగి తన చేతులను ముందుకు చాచినారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "వాటిని అలాగే ఉండనివ్వు, వాటిని తొలిగించకు. ఎందుకంటే నేను వాటిని పూర్తిగా వుదూ ఆచరించి కాళ్ళకు తొడిగినాను". అలా అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖుఫ్ఫైన్'లపై తడి చేతులతో తడిమినారు (మసహ్ చేసినారు).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఖుఫ్'లపై (మేజోళ్ళపై) మసహ్ చేయడం అనేది వుదూలో మాత్రమే అనుమతించబడినది. అదే గుసుల్ చేయవలసిన స్థితిలో ఉన్న వ్యక్తి (సాక్సులపై మసహ్ చేయకుండా) కాళ్ళను పూర్తిగా కడుగుతాడు.
2. "ఖుఫ్సైన్" లపై మసహ్ చేయడం అంటే తడి చేతిని ఒకసారి వాటి పైభాగములో తడుముట, ఖుఫ్'ల క్రింది భాగములో కాదు.
3. "ఖుఫ్"లపై మసహ్ చేయుటకు కండిషన్ ఏమిటంటే, వుజూ పూర్తిగా చేసుకున్న తరువాతే, అంటే కాళ్ళను కూడా నీటితో పూర్తిగా కడుగిన తరువాతే, వాటిని కాళ్ళకు తొడిగి ఉండాలి, ఆ ఖుఫ్'లు పరిశుద్ధమైనవి అయి ఉండాలి, అవి వుదూలో కాళ్ళు ఎంత భాగం విధిగా కడుగుట అవసరమో, అంత బాగం తప్పనిసరిగా కప్పుతు ఉండాలి, అలాగే ఖుఫ్'లపై మసహ్ అనేది 'హదస్ అల్ అస్గర్' స్థితిలో (నమాజు చదువుటకు తప్పనిసరిగా వుదూ చేయవలసిన స్థితిలో) ఉన్నవారు మాత్రమే చేయగలరు, అంతేకానీ 'హదస్ అల్ అక్బర్' స్థితిలో గానీ, లేక గుసుల్ విధిగా ఆచరించవలసిన స్థితిలో గానీ ఉన్నవారి కొరకు కాదు. అదే విధంగా 'ఖుఫ్'లపై మసహ్ అనేది షరియత్ అమోదించిన కాలపరిమితిలో మాత్రమే చేయగలరు. అంటే స్థానికులు

ఒకదినము మరియు ఒక రాత్రి వరకు, మరియు ప్రయాణీకులు మూడు దినములు, మరియు మూడు రాత్రుల వరకు మసహ్ చేయగలరు

4. వుజూలో కాళ్ళు ఎంతవరకు కడుగుట అవసరమో అంత భాగాన్ని కప్పి ఉంచే ఏదైనా 'ఖుఫ్' నిర్వచనం క్రిందకే వస్తుంది – ఉదాహరణకు సాక్సులు మొదలైనవి. కనుక వాటిపై కూడా మసహ్ చేయుటకు అనుమతి ఉన్నది.
5. ఈ హదీసు ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నత వ్యక్తిత్వము మరియు ఉత్తమ బోధన విధానము తెలుస్తున్నాయి – వారు ముగీరా రజియల్లాహు అన్హు ను తన కాళ్ళనుండి 'ఖుఫ్'లను తొలగించుట నుండి వారించి, వాటిని తాను సంపూర్ణంగా వుదూ చేసుకుని ఉన్న స్థితిలోనే కాళ్ళకు తొడిగినానని వివరిస్తూ, ఆయన హృదయం సంతృప్తి చెందేలా - 'ఖుఫ్'లు/మౌజాలు/మేజోళ్ళు/సాక్సులపై మసహ్ చేయుటకు నియమాలను అర్థమయ్యేలా వివరించారు.

(3014)

(126) – عَنْ عَائِشَةَ أُمِّ المؤمنين رضي الله عنها أَنَّ فَاطِمَةَ بِنْتَ أَبِي حُبَيْشٍ سَأَلَتِ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَتْ: إِنِّي أُسْتَحَاضُ فَلاَ أَطْهُرُ، أَفَأَدَعُ الصَّلاَةَ؟ فَقَالَ: «لَا، إِنَّ ذَلِكِ عِرْقٌ، وَلَكِنْ دَعِي الصَّلاَةَ قَدْرَ الأَيَّامِ الَّتِي كُنْتِ تَحِيضِينَ فِيهَا، ثُمَّ اغْتَسِلِي وَصَلِّي».

[صحيح] - [متفق عليه]

(126) – ఉమ్ముల్ ము'మినీన్ ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "ఫాతిమా బింత్ అబీ హుబైష్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించారు: "(ఓ ప్రవక్తా!) బహిష్టు కారణంగా (బహిష్టు దినములు గడిచిపోయిన తరువాత కూడా) నాకు నిరంతరం రక్తస్రావం జరుగుతూనే ఉంటుంది. ఆ కారణంగా నేను పరిశుద్ధత పొందలేకపోతున్నాను. నేను సలాహ్ కు (నమాజుకు) దూరంగా ఉండాలా?" దానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు "లేదు (నీవు సలాహ్ కు దూరంగా ఉండవలసిన అవసరం లేదు); అది ఒక రక్తనాళము. సాధారణంగా బహిష్టు ఎన్ని దినముల కొరకు ఉంటుందో అన్ని దినములు సలాహ్ కు దూరంగా ఉండు. ఆ తరువాత గుసుల్ చేసి నమాజులను ఆచరించు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఫాతిమా బింత్ హుబైష్ రజియల్లాహు అన్హా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించారు: "బహిష్టు కారణంగా, బహిష్టు దినములు పూర్తి అయిన తరువాత కూడా నాకు రక్తస్రావము జరుగుతూనే ఉంటుంది – మరొక బహిష్టు వచ్చేంత వరకు. నేను నమాజు దూరంగా ఉండడానికి బహిష్టుకు సంబంధించిన నియమాలే నా

ఈ స్థితికి కూడా వర్తిస్తాయా? దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెతో ఇలా అన్నారు: "అది 'ఇస్తిహాజహ్ రక్తస్రావము' (పసుపు వర్ణపు స్రావముతో కూడిన రక్తము). అది అనారోగ్యకరమైనది; గర్భాశయములో రక్తనాళముల ఒరిపిడి కారణంగా జనించే తేమ కారణంగా స్రవించునటువంటిది. అది బహిష్టు రక్తము కాదు." ప్రతి నెల వచ్చే విధంగా సమయానికి బహిష్టు వచ్చినపుడు – అంటే ఇస్తిహాదహ్ రక్తస్రావము మొదలు కావడం కంటే ముందు వరకు - ఆ బహిష్టు స్థితిలో ఉన్నన్ని రోజులు నమాజుకు, ఉపవాసములకు మరియు సాధారణంగా బహిష్టు స్త్రీ దూరంగా ఉండవలసిన అన్ని పనులకు దూరంగా ఉండాలి. బహిష్టు యొక్క సాధారణ కాల పరిమితి పూర్తి అయినపుడు, బహిష్టు స్థితి నుండి పరిశుద్ధత పొందాలి. ముందుగా రక్తస్రావము జరిగిన ప్రదేశాన్ని పుష్కలంగా నీటితో కడగాలి, తరువాత శరీరం మొత్తాన్ని సంపూర్ణంగా కడగాలి (గుసుల్ చేయాలి), తరువాత నమాజు ఆచరించాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. బహిష్టు యొక్క సాధారణ కాలపరిమితి ముగిసిన వెంటనే స్త్రీ గుసుల్ ఆచరించి పరిశుద్ధత పొందుట విధి.
2. ఇస్తిహాజా రక్తస్రావము జరుగుతున్న స్త్రీ కూడా నమాజు ఆచరించుట విధి.

3. బహిష్టు (ఋతుస్రావము): కొన్ని నిర్ణీత దినముల కొరకు, గర్భాశయము సహజసిద్ధంగా యోని మార్గము ద్వార విడుదల చేసే రక్తము. ఆ స్థితిని 'బహిష్టు' లేదా 'ఋతుస్రావము' అంటారు.
4. అల్-ఇస్తిహాదహ్: ఇది బహిష్టు దినముల తరువాత మిగతా దినములలో గర్భాశయము అడుగు భాగమునుండి స్రవించే రక్తము.
5. బహిష్టు రక్తమునకు మరియు ఇస్తిహాజహ్ రక్తమునకు మధ్య భేదము: బహిష్టు రక్తము ఎక్కువగా నలుపు రంగులో ఉండి, ఎక్కువ గాఢత కలిగి ఉంటుంది మరియు దుర్వాసన కలిగి ఉంటుంది. ఇస్తిహాజహ్ రక్తము పలుచగా ఉంటుంది మరియు దుర్వాసన ఉండదు.

(3029)

(127) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِذَا وَجَدَ أَحَدُكُمْ فِي بَطْنِهِ شَيْئًا، فَأَشْكَلَ عَلَيْهِ أَخَرَجَ مِنْهُ شَيْءٌ أَمْ لَا، فَلَا يَخْرُجَنَّ مِنَ الْمَسْجِدِ حَتَّى يَسْمَعَ صَوْتًا، أَوْ يَجِدَ رِيحًا». [صحيح] - [رواه مسلم]

(127) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా కడుపులో అసౌకర్యంగా ఉన్న కారణంగా వాయువు విడుదల అయ్యిందేమోననే సందేహానికి గురైతే, అతడు మస్జిదును వదిలి

వెళ్ళరాదు – (గాలి విడుదలైన) శబ్దం వింటే లేదా ఆ దుర్వాసన గమనిస్తే తప్ప." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: సలాహ్ ఆచరిస్తున్న వ్యక్తి కడుపులో అసౌకర్యంగా ఉండి, ఒకవేళ కడుపు నుండి గాలి లాంటిది ఏదైనా బయటకు వెలువడిందేమో అనే సందేహానికి గురైతే – అతడు తిరిగి ఉదూ చేయుటకుగాను చేస్తున్న సలాహ్' ఆపరాదు – ఉదూను భగ్నం చేసే పని జరిగిందని అతనికి నిర్ధారణ అయితే తప్ప; అది గాలి విడుదలైన శబ్దం వినడం గానీ లేక ఆ దుర్వాసనను గమనించడం గానీ. ఎందుకంటే ఒక నిర్దిష్ట విషయము సందేహాస్పదమైన విషయము ద్వారా రద్దు చేయబడదు. ఇందులో అతడు ఉదూ చేసి ఉన్నాడు అనేది నిర్దిష్టమైన విషయం, ఉదూను భగ్నం చేసే వాయువు (హదస్) వెలువడింది అనేది సందేహాస్పదమైన విషయం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ఇస్లాం యొక్క పునాది విషయాలలో ఒకటి మరియు ఇస్లామీయ న్యాయశాస్త్రము యొక్క మూల సూత్రాలలో ఒకటి, అది: "సందేహము ద్వారా నిర్ధిష్టత రద్దు చేయబడదు". ఇందులో

న్యాయ సూత్రము ఏమిటంటే "ఏ విషమైనా తాను ఉన్న స్థితిలోనే ఉంటుంది, దానికి భిన్నంగా నిరూపణ కానంతవరకు."

2. సందేహము పరిశుద్ధతను ప్రభావితం చేయలేదు. సలాహ్ ఆచరిస్తున్న వ్యక్తి పరిశుద్ధ స్థితిలోనే (ఉదూ చేసిన స్థితిలోనే) ఉంటాడు – దానికి భిన్నమైనది నిర్ధారణగా నిరూపించబడనంత వరకు.

(65083)

(128) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: إِنَّ رَسُولَ اللهِ صلى الله عليه وسلم قَالَ: «إِذَا شَرِبَ الْكَلْبُ فِي إِنَاءِ أَحَدِكُمْ فَلْيَغْسِلْهُ سَبْعًا».

ولمسلم: «أُولَاهُنَّ بِالتُّرَابِ». [صحيح] - [متفق عليه]

(128) – అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నిశ్చయంగా రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం)ఇలా పలికినారు: "ఒకవేళ మీలో ఎవరి పాత్ర నుండి అయినా కుక్క త్రాగితే, ఆ పాత్రను ఏడుసార్లు కడగండి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఒకవేళ ఏదైనా పాత్రలో కుక్క నాలుక పెడితే (ఆ పాత్రను నాకినా, లేక ఆ పాత్ర నుండి తిన్నా) ఆ పాత్రను ఏడు సార్లు కడగాలి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినారు. అందులో మొదటిసారి

మట్టితో తోమాలని తరువాత ఆరుసార్లు నీటితో కడగాలని ఆదేశించినారు. తద్వారా ఆ పాత్ర దాని అశుద్ధత నుండి మరియు దాని హాని నుండి పూర్తిగా పరిశుభ్రమవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. కుక్క యొక్క లాలాజలం అత్యంత అపరిశుభ్రమైనది.
2. కుక్క ఏదైనా పాత్రలో మూతిని పెట్టి నాకితే అది ఆ పాత్రను, మరియు అందులో ఉన్న నీటిని (పదార్థాలను) అశుద్ధ మైనదిగా మారుస్తుంది.
3. మట్టితో శుద్ధి చేయడం మరియు దానిని ఏడుసార్లు పునరావృతం చేయడం అనేది కుక్క ఏదైనా పాత్రను నాకినందు వలన కలిగే అశుద్ధతను దూరం చేయడానికి మాత్రమే ప్రత్యేకమైనది; కుక్క మూత్రము పోసినా, లేక మల విసర్జన చేసినా లేక ఇంకే విధంగానైనా అపరిశుభ్రతను, అశుద్ధతను కలిగించినా దానిని శుభ్రం చేయడానికి ఇలా (ఏడు సార్లు) చేయవలసిన అవసరం లేదు.
4. కుక్క మూతి పెట్టిన పాత్రను మట్టితో ఎలా కడగాలి: ముందుగా ఆ పాత్రలో నీళ్ళు పోసి, ఆ నీటికి మట్టిని జతచేయాలి. ఆ రెండింటి మిశ్రమంతో, ఆ పాత్రను శుభ్రంగా తోమి కడగాలి.
5. ఈ హదీసు ద్వారా స్పష్టమవుతున్న విషయం ఏమిటంటే – ఈ

నియమం అన్ని కుక్కలకు వర్తిస్తుంది. 'వేటకు, కాపలాకు, మరియు పశువుల పర్యవేక్షణకు కుక్కలను పెంచుకోవచ్చును' అని షరియత్ ప్రధాత అయిన అల్లాహ్ అనుమతించిన కుక్కలకు కూడా ఇది వర్తిస్తుంది.

6. సబ్బుగానీ, లేక పాత్రలను కడగడానికి ఉపయోగించే ద్రవము గానీ, లేక పాత్రలను తోమడానికి ఉపయోగించే కొబ్బరి పీచు మొదలైనవి మట్టికి ప్రత్యామ్నాయము కావు. కనుక మొదటిసారి మట్టితో తోమి కడగడం తప్పనిసరి. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులో మట్టిని ప్రత్యేకించి ప్రస్తావించినారు కనుక.

(3143)

(129) – عن عمر بن الخطاب رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِذَا قَالَ الْمُؤَذِّنُ: اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ، فَقَالَ أَحَدُكُمُ: اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ، ثُمَّ قَالَ: أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ، قَالَ: أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ، ثُمَّ قَالَ: أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُولُ اللهِ، قَالَ: أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُولُ اللهِ، ثُمَّ قَالَ: حَيَّ عَلَى الصَّلَاةِ، قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، ثُمَّ قَالَ: حَيَّ عَلَى الْفَلَاحِ، قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، ثُمَّ قَالَ: اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ، قَالَ: اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ، ثُمَّ قَالَ: لَا إِلَهَ إِلَّا اللهُ، قَالَ: لَا إِلَهَ إِلَّا اللهُ مِنْ قَلْبِهِ دَخَلَ الْجَنَّةَ».

[صحيح] - [رواه مسلم]

(129) – ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ముఅజ్జిన్ (మస్జిద్ లో అజాన్ పలుకు వ్యక్తి) "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్" అని పలికినపుడు మీలో ఎవరైతే "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్" అని పలుకుతాడో, తరువాత అతడు "అష్'హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్" అని పలికినపుడు, "అష్'హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్" అని పలుకుతాడో, తరువాత అతడు "అష్'హదు అన్న ముహమ్మదుర్'రసూలుల్లాహ్" అని పలికినపుడు, "అష్'హదు అన్న ముహమ్మదుర్'రసూలుల్లాహ్" అని పలుకుతాడో, తరువాత అతడు "హయ్య అలస్సలాహ్" అని పలికినపుడు, "లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్" అని పలుకుతాడో, తరువాత అతడు "హయ్య అలల్'ఫలాహ్" అని పలికినపుడు, "లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్" అని పలుకుతాడో, తరువాత అతడు "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్" అని పలికినపుడు, "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్" అని పలుకుతాడో, తరువాత (చివరికి) అతడు (ముఅజ్జిన్) "లా ఇలాహ ఇల్లల్లాహ్" అని పలికినపుడు, (మీలో ఎవరైతే) "లా ఇలాహ ఇల్లల్లాహ్" అని హృదయపూర్వకంగా పలుకుతాడో అతడు స్వర్గములో ప్రవేశిస్తాడు."

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

"అజాన్" అంటే అది ప్రజలకు నమాజు సమయము ప్రారంభమైనది అని తెలియ జేయు ప్రకటన. అజాన్ లోని పదాలు, అవి విశ్వాసము (ఈమాన్) మరియు "అఖీదా" ను తెలిపే సమగ్రమైన అర్థాన్ని కలిగి ఉన్న పదాలు (అఖీదహ్: ధర్మము యొక్క మూల విశ్వాసాల సమాహారము).

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అజాన్ వింటున్నపుడు (వింటున్న వ్యక్తిపై) షరియత్ ప్రకారము ఏమి నిర్దేశించబడినదో వివరిస్తున్నారు – అది ఏమిటంటే అజాన్ వింటున్న వ్యక్తి ముఅజ్జిన్ ఏమి పలుకుతున్నాడో దానిని పునరావృతం చేయడం (తిరిగి పలకడం). ఉదాహరణకు ముఅజ్జిన్ "అల్లాహు అక్బర్" అని పలికితే వింటున్న వ్యక్తి కూడా "అల్లాహు అక్బర్" అని పలకాలి, ఆ విధంగా అదాన్ చివరి వరకూ అన్నమాట; కేవలం ముఅజ్జిన్ "హయ్య అలస్సలాహ్"; "హయ్య అలల్ ఫలాహ్" అని పలికినపుడు తప్ప. అపుడు వింటున్న వ్యక్తి "లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్" అని పలుకుతాడు.

మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించినారు – ఎవరైతే ముఅజ్జిన్ తో అతడు పలుకుతున్న పదాలను హృదయపూర్వకంగా పున:ఉచ్చరిస్తాడో అతడు స్వర్గములోనికి

ప్రవేశిస్తాడు అని.

అజాన్ పదాల యొక్క అర్థము: అల్లాహు అక్బర్: అంటే అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, ఆయన మహిమ కీర్తిమంతమగుగాక, ఆయన అత్యంత ఘనమైన వాడు, ఆయన ప్రతి దానికన్నా కూడా గొప్పవాడు అని అర్థము.

అష్'హదు అన్-లా ఇలాహ ఇల్లల్లాహ్: అంటే "అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు" అని నేను సాక్ష్యమిస్తున్నాను" అని అర్థము.

అష్'హదు అన్న ముహమ్మదన్ రసూలుల్లాహ్: అంటే "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశ హరుడు అనే విషయము, మరియు ఆయన అల్లాహ్ చేత పంపబడినాడు అనే విషయము సత్యము అని నేను హృదయపూర్వకముగా అంగీకరిస్తున్నాను మరియు ఆయనకు విధేయత చూపుట విధి అని నా నాలుకతో పలుకుతున్నాను, మరియు సాక్ష్యమిస్తున్నాను" అని అర్థము.

హయ్య అలస్సలాహ్: అంటే "సలాహ్ (నమాజు) వైపునకు రండి" అని అర్థము; దానిని విన్న వ్యక్తి:

"లాహౌల వలా ఖువ్వత" అని పలుకుతాడు: అంటే దాని అర్థము: "అల్లాహ్ యొక్క అనుగ్రహం ఉంటే తప్ప, ఒక వ్యక్తి అల్లాహ్ ఆరాధనా

మార్గములో ఎదురయ్యే ఆటంకాలను తప్పించుకోలేడు, అతడు అశక్తుడు (అతనికా శక్తి లేదు), ఏ కార్యమునైననూ చేయగల సామర్థ్యము అతనికి లేదు" అని అర్థము.

హయ్య అలల్ ఫలాహ్: అంటే "సాఫల్యము వైపునకు, విజయము వైపునకు రండి" అని అర్థము; అంటే స్వర్గములోనికి ప్రవేశించుటలో, మరియు నరకాగ్ని నుండి రక్షణ పొందుటలో విజయుడు కావడం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. "లాహౌల ఇల్లాబిల్లాహ్" అని రెండు చోట్ల ఉచ్చరించుట తప్ప, అదాన్ లోని మిగిలిన పదాలను ముఅజ్జిన్ పలికినట్లుగానే తిరిగి ఉచ్చరించుట యొక్క ఘనత తెలుస్తున్నది.

(65086)

(130) – عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رضي الله عنها أَنَّهُ سَمِعَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «إِذَا سَمِعْتُمُ الْمُؤَذِّنَ فَقُولُوا مِثْلَ مَا يَقُولُ، ثُمَّ صَلُّوا عَلَيَّ، فَإِنَّهُ مَنْ صَلَّى عَلَيَّ صَلَاةً صَلَّى اللهُ عَلَيْهِ بِهَا عَشْرًا، ثُمَّ سَلُوا اللهَ لِيَ الْوَسِيلَةَ، فَإِنَّهَا مَنْزِلَةٌ فِي الْجَنَّةِ، لَا تَنْبَغِي إِلَّا لِعَبْدٍ مِنْ عِبَادِ اللهِ، وَأَرْجُو أَنْ أَكُونَ أَنَا هُوَ، فَمَنْ سَأَلَ لِيَ الْوَسِيلَةَ حَلَّتْ لَهُ الشَّفَاعَةُ». [صحيح] - [رواه مسلم]

(130) – అబ్దుల్లాహ్ బిన్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించగా నేను విన్నాను:

"ముఅజ్జిన్ అజాన్ పలుకుతున్నపుడు మీరు విన్నట్లయితే, అతను పలుకునట్లుగానే మీరూ పలకండి, తరువాత నాపై శాంతి మరియు శుభాలకొరకు ప్రార్థించండి (దరూద్ పఠించండి) ఎవరైతే నాపై ఒకసారి దరూద్ పఠిస్తాడో, అల్లాహ్ దానికి పది రెట్లు ఎక్కువగా అతనిపై శాంతి, శుభాలు కురిపిస్తాడు. తరువాత నాకు 'అల్-వసీలహ్' ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకొనండి. అది (అల్-వసీలహ్) స్వర్గములో ఒక సమున్నతమైన స్థానము. అది కేవలం ఒకరికి మాత్రమే ప్రసాదించబడుతుంది. ఆ ఒక్కరు నేనే కావాలని నా ఆశ. ఎవరైతే నా కొరకు వసీల ప్రసాదించమని ప్రార్థిస్తాడో, (తీర్పు దినము నాడు) అతని కొరకు (అల్లాహ్ వద్ద) సిఫారసు చేయడం నాపై విధి అవుతుంది."

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా సూచించినారు: ఎవరైతే సలాహ్ (నమాజు) కొరకు ముఅజ్జిన్ పలికే అజాన్ పలుకులు వింటే, ఆ అజాన్ పదాలను ముఅజ్జిన్ (పలికిన వెంటనే అతని) వెనుకే తిరిగి వల్లించాలి, "హయ్య అలస్సలాహ్ – హయ్య అలల్ ఫలాహ్" అనే రెండు వాక్యాలు తప్ప. అజాన్ వింటున్న వ్యక్తి ఈ రెండు వాక్యాలు విన్నప్పుడు, "లా హౌల, వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్" అని పలకాలి. అజాన్ పూర్తి అయిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై

'సలవాత్' (దరూద్) పఠించాలి. ఎందుకంటే ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై ఒకసారి 'సలవాత్' పఠిస్తారో, దాని కారణంగా అల్లాహ్ వారికి పదింతలుగా 'సలవాత్' ను ప్రసాదిస్తాడు. అల్లాహ్ 'సలవాత్' ను ప్రసాదించడం అంటే దాని అర్థము అల్లాహ్ అటువంటి దాసుణ్ణి గురించి తన దైవదూతల మధ్య ప్రస్తావించడం, పొగడడం.

తరువాత తనకు 'వసీలహ్' ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకొనమని ఆదేశించినారు. అది ఒక సమున్నతమైన స్థానము. (స్వర్గములోని స్థానములన్నింటిలోనూ) అది అత్యున్నతమైన స్థానము. ఆ స్థానము పొందుటకు ఎవ్వరూ అర్హులు కారు, మరియు ఎవరికీ సాధ్యము కాదు – సర్వోన్నతుడైన అల్లాహ్ దాసులందరిలోను కేవలం ఒక్కరికి తప్ప. (దానిని గురించి) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఆ ఒక్కరూ నేను కావాలని నా ఆశ" అని. నిజానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా అనడం వారి వినయాన్ని, అణకువను, నమ్రతను తెలుపుతుంది. ఆ స్థానము పొందడానికి కేవలం ఒక్కరు మాత్రమే అర్హులైనట్లయితే, అది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాక ఇంకెవరు కాగలరు. ఎందుకంటే సృష్టి మొత్తంలో కేవలం ఆయన మాత్రమే అత్యుత్తముడు.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపినారు – ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు 'వసీలహ్' ప్రసాదించమని

అల్లాహ్ ను వేడుకొంటారో, వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సిఫారసు పొందుతారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో ముఅజ్జిన్ పలికిన విధంగా అవే పదాలను తిరిగి పలకాలి అనే హితబోధ ఉన్నది.
2. అలాగే ఈ హదీసులో ముఅజ్జిన్ యొక్క అజాన్ పూర్తి అయిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై 'సలవాత్' (దరూద్) పఠించుట యొక్క ఘనత తెలుస్తున్నది.
3. అదే విధంగా ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్ పఠించిన తరువాత, వారికి 'వసీలహ్' ప్రసాదించమని అల్లాహ్'ను వేడుకోవాలనే హితబోధ ఉన్నది.
4. 'వసీలహ్' అంటే దాని అర్థము (స్వర్గములో) అదొక సమున్నతమైన, అత్యున్నతమైన స్థానము అని వివరణ, మరియు అది కేవలం ఒక్కరికి మాత్రమే ప్రసాదించబడుతుంది అనే వ్యాఖ్యానాలు ఉన్నాయి.
5. (స్వర్గములో) అత్యున్నతమైన స్థానము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు నిర్ధారణ అయి ఉన్నది అనే విషయము, వారి ఘనతను తెలియజేస్తున్నది.
6. ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు 'వసీలహ్'

ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకుంటారో వారికి సిఫారసు తప్పనిసరిగా ప్రసాదించబడుతుంది.

7. స్వర్గములో ఆ అత్యున్నత స్థానము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కే ఇవ్వబడుతుంది అనే విషయం నిర్ధారణగా తెలిసినప్పటికీ, తనకు ఆ స్థానము ప్రసాదించమని అల్లాహ్'ను వేడుకొనండి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్ ను కోరడంలో వారి వినయము, అణకువ, నమ్రత తెలుస్తున్నాయి.
8. అల్లాహ్ యొక్క కరుణ, ఆయన యొక్క ఘనత అపారమైనవి – ఒక మంచి పనికి బదులుగా దాని ప్రసాదించబడే ప్రతిఫలాన్ని పదింతలుగా పెచ్చించి మరీ ప్రసాదిస్తాడు ఆయన.

(65087)

(131) – عَنْ سَعْدِ بْنِ أَبِي وَقَّاصٍ رضي الله عنه عَنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ: «مَنْ قَالَ حِينَ يَسْمَعُ الْمُؤَذِّنَ أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ، رَضِيتُ بِاللهِ رَبًّا وَبِمُحَمَّدٍ رَسُولًا، وَبِالْإِسْلَامِ دِينًا، غُفِرَ لَهُ ذَنْبُهُ». [صحيح] - [رواه مسلم]

(131) – సా'ద్ బిన్ అబీ వక్కాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ముఅజ్జిన్ ఇచ్చిన అజాన్ విన్నపుడు, ఎవరైతే "అష్'హదు అల్లా ఇలాహ

ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, వ అన్న ముహమ్మదన్ అబ్దుహు, వ రసూలుహు; రదీతు బిల్లాహి రబ్బన్, వ బి ముహమ్మదిన్ రసూలన్, వ బిల్ ఇస్లామి దీనన్" (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని, ఆయనకు సాటిగానీ, భాగస్వామి గానీ ఎవరూ లేరు అని, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన దాసుడు మరియు ఆయన సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను; నేను అల్లాహ్ ను నా ప్రభువుగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన సందేశహరునిగా మరియు ఇస్లాంను ధర్మంగా అంగీకరిస్తున్నాను, మరియు అందుకు సంతోషిస్తున్నాను) అని పలుకుతాడో అతని పాపాలు క్షమించి వేయబడతాయి."

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ముఅజ్జిన్ ఇచ్చిన అజాన్ విన్నపుడు, ఎవరైతే ఇలా పలుకుతాడో: "అష్'హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు" (నేను సాక్ష్యమిస్తున్నాను అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని, ఆయనకు సాటిగానీ, భాగస్వామి గానీ ఎవరూ లేరు అని): అంటే దాని అర్థము: అర్థం: "అల్లాహ్ తప్ప సకల ఆరాధనలకు అర్హుడైన నిజఆరాధ్యుడు ఎవరూ లేడని, మరియు ఆయన

తప్ప అరాధించబడే ప్రతిదీ అబద్ధమని నేను ధృవీకరిస్తున్నాను, అంగీకరిస్తున్నాను మరియు (ప్రపంచానికి) తెలియజేస్తున్నాను" అని. "వ అన్న ముహమ్మదన్ అబ్దుహు, వ రసూలుహు" (మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన దాసుడు మరియు ఆయన సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను): అంటే దాని అర్థము ఆయన అల్లాహ్ యొక్క దాసుడు, కనుక ఆయన ఆరాధించబడడు (ఆయనను ఆరాధించరాదు); మరియు ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు, ఆయన అసత్యం పలుకడు. "రజీతు బిల్లాహి రబ్బన్": (నేను అల్లాను నా ప్రభువుగా అంగీకరిస్తున్నాను, అల్లాహ్ నా ప్రభువుగా సంతోషిస్తున్నాను): అంటే దాని అర్థము: నేను ఆయన ప్రభుతను, ఆయన దైవత్వాన్ని, ఆయన నామములు మరియు గుణలక్షణాలతో సంతృప్తి చెందాను మరియు సంతోషిస్తున్నాను. "వ బి ముహమ్మదిన్ రసూలన్": (నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ యొక్క సందేశహరునిగా సంతోషిస్తున్నాను, అంగీకరిస్తున్నాను): అంటే దాని అర్థము: అల్లాహ్ ద్వారా ఆయనకు పంపబడిన ప్రతిదానితో మరియు ఆయన మాకు అందించిన ప్రతిదానితో నేను సంతృప్తి చెందాను మరియు సంతోషిస్తున్నాను. "వ బిల్ ఇస్లాం...": (మరియు ఇస్లాంను ...) అంటే దాని అర్థము: ఇస్లాం యొక్క అన్ని నిబంధనల ప్రకారం,

ఆదేశాలు మరియు నిషేధాలతో సహా "దీనన్...": (ధర్మంగా...) అంటే దాని అర్థము: "ఇస్లాం ను నా ధర్మంగా విశ్వసిస్తున్నాను, మరియు విధేయుడను అవుతున్నాను". "అతని పాపాలు క్షమించివేయబడతాయి" – అంటే దాని అర్థము అతని వల్ల జరిగిన చిన్న పాపాలు (సగాయిర్ పాపలు) క్షమించి వేయబడతాయి అని.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అజాన్ విన్నపుడు ఈ విధంగా దుఆ చేయడం అనేది చిన్న పాపలకు పరిహారం అవుతుంది.

(6272)

(132) – عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللَّهِ رضي الله عنهما أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَنْ قَالَ حِينَ يَسْمَعُ النِّدَاءَ: اللَّهُمَّ رَبَّ هَذِهِ الدَّعْوَةِ التَّامَّةِ، وَالصَّلاَةِ القَائِمَةِ، آتِ مُحَمَّدًا الوَسِيلَةَ وَالفَضِيلَةَ، وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ، حَلَّتْ لَهُ شَفَاعَتِي يَوْمَ القِيَامَةِ». [صحيح] - [رواه البخاري]

(132) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే అజాన్ (నమాజు కొరకు ఇవ్వబడే పిలుపు) విన్న తరువాత ఈ పలుకులు "అల్లాహుమ్మ, రబ్బహాదిహిద్ద'వతిత్తామ్మహ్, వస్సలాతిల్ ఖాఇమహ్, ఆతి ముహమ్మదన్ అల్'వసీలత, వల్ ఫజీలత,

వబ్'అథ్'హు మఖామన్ మహ్'మూదన్ అల్లదీ వ అద్'తహు" (ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ పిలుపునకు మరియు స్థాపించబడబోయే ఈ నిత్య నమాజు పిలుపునకు ఓ ప్రభువా! దయచేసి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు (తీర్పు దినమున) స్వర్గంలో ఆయనకు తప్ప మరెవరికీ లభించని అత్యున్నత స్థానమును మరియు ఆధిక్యతను ప్రసాదించు, మరియు (తీర్పు దినమున) నీవు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు వాగ్దానం చేసిన స్వర్గంలో శ్రేష్ఠమైన మరియు మరియు అత్యున్నతమైన స్థానానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంను పంపు) అని పలుకుతాడో తీర్పు దినమున అతనికి నా మధ్యవర్తిత్వం ఖచ్చితంగా లభిస్తుంది." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ఎవరైతే ముఅజ్జిన్ అదాన్ పలుకుట పూర్తి అయిన తరువాత ఈ క్రింద తెలుపబడిన విధంగా పలుకుతాడో:

(అల్లాహుమ్మ, రబ్బహాదిహిద్ద'వతి) - ఓ అల్లాహ్! ఈ పిలుపునకు ప్రభువా! అంటే ఇవి అల్లాహ్‌ను ఆరాధించడానికి మరియు నమాజు చేయడానికి ప్రజలను పిలవడానికి ఉపయోగించే అదాన్ పదాలు. వాటి ద్వారానే నమాజు కొరకు పిలుపు ఇవ్వబడుతుంది. (అత్'త్తామ్మతి) –

అత్యంత పరిపూర్ణమైన (పిలుపు); అత్యంత పరిపూర్ణమైనది అంటే, తౌహీద్ (ఏకదైవత్వం) యొక్క పిలుపు మరియు దైవిక సందేశం; (వస్సలాతిల్ ఖాఇమహ్) మరియు స్థాపించబడబోయే ఈ నమాజు, అంటే, ఆ ఆరాధన నిరంతరం ఆచరించబడునటువంటిది, మరియు ప్రస్తుతం ప్రారంభించబడబోతున్నటువంటిది; (ఆతి) ఓ అల్లాహ్! ప్రసాదించు; (ముహమ్మదన్ అల్ వసీలత) అంటే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్వర్గంలో ఆయనకు తప్ప మరెవరికీ లభించని అత్యున్నత స్థానాన్ని ప్రసాదించు; (అల్ ఫజీలత) అంటే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు ఔన్నత్యాన్ని ప్రసాదించు, అంటే తీర్పు దినమున సృష్టిరాశులలో వాటన్నింటి స్థాయిల కంటే అత్యంత ఉన్నతమైన స్థాయిని ప్రసాదించు; (వబ్'అథ్'హు) ఆయనకు ప్రసాదించు, (మఖామన్ మహ్'మూదన్) శ్రేష్ఠమైన, ప్రతిష్ఠాత్మకమైన, అత్యున్నతమైన స్థానము, అక్కడ నిలబడిన వాడు ప్రశంసించబడతాడు, అంటే అది పునరుత్థాన దినమున సిఫారసు చేసే అన్నింటి కంటే గొప్ప అవకాశం, (అల్లదీ వఅద్'తహు) నీవు దేనినైతే ఆయనకు ప్రసాదించుటకు వాగ్దానం చేసినావో; దివ్య ఖుర్'ఆన్'లో, ఓ అల్లాహ్ నీవు పలికిన మాటల ప్రకారం { عَسَىٰ أَن يَبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُودًا } (...నీ ప్రభువు నిన్ను (పునరుత్థాన దినమున) ప్రశంసనీయమైన స్థానము (మఖామమ్ మ'హ్మూద్) నొసంగవచ్చు!) – ఆ

ప్రశంసనీయమైన స్థానమును ఆయనకు ప్రసాదించు.”

ఈ దుఆను ఎవరైతే పఠిస్తారో వారు పునరుత్థాన దినమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క సిఫార్సుకు అర్హులు అవుతారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ముఅజ్జిన్ అదాన్ పలుకుతున్నపుడు వింటున్నవారు అదాన్ పదాలను పునరుచ్చరించడం పూర్తి అయిన తరువాత ఈ దుఆ పలుకులు పలుకుట షరియత్’లో ఉన్న విషయమే. అయితే అదాన్ వినని వ్యక్తికి ఈ దుఆను ఉచ్చరించవలసిన అవసరం లేదు.
2. ఈ హదీథు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క ఘనతను తెలియజేస్తున్నది – ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు స్వర్గంలో అత్యున్నత స్థానం, ఉన్నత స్థాయి, ప్రశంసనీయ స్థానం మరియు ప్రజల మధ్య తీర్పు చెప్పడంలో గొప్ప మధ్యవర్తిత్వం లభించడం ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఘనతను సూచిస్తున్నాయి.
3. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు తీర్పుదినము నాడు తన ఉమ్మత్ కొరకు సిఫార్సు చేయు ఘనత లభిస్తుంది అనీ "తీర్పు దినాన అతడికి నా సిఫార్సు ఇవ్వబడుతుంది" అనీ ఈ హదీథులో ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం మాట ద్వారా

రుజువు అవుతున్నది.

4. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిఫారసు – వారి ఉమ్మత్'లో పెద్ద పాపాలు చేసిన వారి కొరకు చేయబడుతుంది, వారు నరకములోనికి ప్రవేశించకుండా ఉండుటకు; లేదా అప్పటికే నరకంలోనికి ప్రవేశించిన వారిని అందులో నుండి బయటకు తీయుటకు; లేదా తన ఉమ్మత్'లో తీర్పుదినమున అల్లాహ్ చేత ప్రశ్నించబడకుండానే స్వర్గములోనికి ప్రవేశించే వారి కొరకు; లేక అప్పటికే స్వర్గములోని ప్రవేశించిన వారికి మరింత ఉన్నత స్థానములు ప్రసాదించబడుటకు అయి ఉంటుంది.
5. అత్-తైబీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: అదాన్ యొక్క ప్రారంభం నుండి ముఅజ్జిన్ "ముహమ్మదర్రసూలుల్లాహ్" (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు)" అని పలకడం వరకు ఇది పరిపూర్ణ పిలుపు (అద్'వతిత్తామ్మహ్); మరియు "హయ్య అలాహ్.." అనే పదలతో కూడిన వాక్యాలు (హయ్య అలస్సలాహ్ (సలాహ్ వైపునకు రండి); హయ్య అలల్'ఫలాహ్ (సాఫల్యం వైపునకు రండి) అనే వాక్యాలు), దివ్య ఖుర్'ఆన్ లో అల్లాహ్ "యుఖీమూనస్సలాత" (సలాహ్'ను స్థాపించండి) అని పలికిన మాటల వెలుగులో అప్పుడు స్థాపించబడబోతున్న నమాజును సూచిస్తున్నాయి;

అయితే ఇక్కడ "సలాహ్" అంటే "దుఆ" అని కూడా అర్థము ఉన్నది, మరియు "అల్-ఖాఇమహ్" నిరంతరతను సూచిస్తున్నది. దీని ఆధారంగా, "వస్సలాతిల్ ఖాఇమహ్" (స్థాపించబడబోతున్న సలాహ్) అని ముఅజ్జిన్ పలకడం ఇవ్వబడుతున్న పరిపూర్ణ పిలుపు యొక్క స్పష్టీకరణగా చూడవచ్చును. కనుక ఆ సమయంలో పిలవబడే సాధారణ సలాహ్ అనే అర్థం ఇక్కడ మరింత స్పష్టంగా కనిపిస్తున్నది.

6. అల్-ముహల్లబ్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఈహదీథు నమాజు సమయాల్లో ఈ దుఆను పలకడాన్ని ప్రోత్సహిస్తుంది ఎందుకంటే అది దుఆలకు సమాధానం లభించే సమయం.

(10635)

(133) – عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «الدُّعَاءُ لَا يُرَدُّ بَيْنَ الأَذَانِ وَالإِقَامَةِ». [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي]

(133) – అనస్ ఇబ్న్ మాలిక్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "అదాన్ (నమాజు కొరకు ఇవ్వబడే పిలుపు) మరియు అఖామత్ (నమాజు ప్రారంభం కాబోతున్నదని తెలియజేసే పిలుపు) ఈ రెండింటికి మధ్య చేసే దుఆ రద్దు చేయబడదు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అదాన్'కు మరియు ఇఖామహ్'కు మధ్య చేయు దుఆ యొక్క ఘనతను వివరించారు మరియు ఇది తిరస్కరించబడదని; సమాధానం పొందే అవకాశం ఉందని, కాబట్టి ఈ సమయంలో అల్లాహ్' సన్నిధిలో దుఆ చేయండి అని పేర్కొన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. దుఆ చేయు సమయాలలో ఈ సమయం (అదాన్ మరియు అఖామత్'ల మధ్య సమయం) యొక్క ఘనత, ప్రాముఖ్యత తెలుస్తున్నది.
2. దుఆ చేయు వ్యక్తి, దుఆ యొక్క నియమాలకు, దుఆ చేయు విధానానికి కట్టుబడి ఉండి, దుఆలు స్వీకరించబడే సమయాల మరియు ప్రదేశముల ఘనతను ఎరిగి, అల్లాహ్ పట్ల అవిధేయతకు దూరంగా ఉంటూ, సందేహాలలో, అనుమానాలలో పడకుండా జాగ్రత్త వహిస్తూ, అల్లాహ్ పట్ల ఎల్లప్పుడూ స్వచ్ఛమైన మరియు పవిత్రమైన ఆలోచన కలిగి ఉంటే – అపుడు ఇన్-షా-అల్లాహ్ (అల్లాహ్ తలిస్తే) అతని దుఆకు వెంటనే సమాధానం లభించే అవకాశం ఎక్కువగా ఉన్నది.

3. దుఆలకు సమాధానం లభించడం గురించి అల్-మునావి (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: "దుఆలకు సమాధానం లభించడం అంటే: దుఆ చేయు వ్యక్తి, దుఆ యొక్క అన్ని మూలస్థంభాలను, షరతులను, దుఆ చేయు విధివిధానాలను నెరవేర్చాలి. వాటిలో దేనినైనా నెరవేర్చడంలో విఫలమైతే, దానికి అతడు మాత్రమే నిందార్హుడు తప్ప మరెవ్వరూ కాదు.
4. దుఆకు (అల్లాహ్ తరఫు నుండి) సమాధానం లభించుట: అతని దుఆకు వెంటనే సమాధానం లభించవచ్చు; లేదా అతనికి కలగబోయే చెడు నుండి సమానమైన చెడు అతని నుండి దూరం చేయబడుతుంది, లేదా అతని దుఆ అతని (పరలోక జీవితము) కొరకు పరలోకములో జమచేసి ఉంచబడుతుంది.

(5479)

(134) – عن أبي هريرة رضي الله عنه قال: أَتَى النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلٌ أَعْمَى، فَقَالَ: يَا رَسُولَ اللهِ، إِنَّهُ لَيْسَ لِي قَائِدٌ يَقُودُنِي إِلَى الْمَسْجِدِ، فَسَأَلَ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ يُرَخِّصَ لَهُ فَيُصَلِّيَ فِي بَيْتِهِ، فَرَخَّصَ لَهُ، فَلَمَّا وَلَّى دَعَاهُ، فَقَالَ: «هَلْ تَسْمَعُ النِّدَاءَ بِالصَّلَاةِ؟» فَقَالَ: نَعَمْ، قَالَ: «فَأَجِبْ». [صحيح] - [رواه مسلم]

(134) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "అంధుడైన ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నన్ను మస్జిదుకు తీసుకుని

వచ్చేవారు ఎవరూ లేరు" అని, తన ఇంటిలోనే నమాజు ఆచరించుటకు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అనుమతి కోరాడు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించినారు. ఆ వ్యక్తి వెనుదిరిగి వెళ్ళిపోతూ ఉండగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తిని వెనుకకు పిలిచి "నీకు అదాన్ వినబడుతుందా?" అని ప్రశ్నించారు. దానికి అతడు "అవును" అని జవాబిచ్చాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అయితే దానికి (అనుగుణంగా) స్పందించు" అన్నారు (మస్జిదుకు వచ్చి నమాజు ఆచరించు)". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

అంధుడైన ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి "ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! నాకు సహాయం చేయడానికి గానీ, ప్రతిరోజూ ఐదు పూటల నమాజు కొరకు నా చేయి పట్టుకుని మస్జిదునకు తీసుకు వచ్చే వారెవ్వరూ లేరు" అని జమాఅత్ ను వదలడానికి (తన ఇంటిలోనే నమాజు ఆచరించడానికి) ఆయన అనుమతి కోరాడు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించినారు. అతడు వెనుతిరగగా ఆయన అతనితో "సలాహ్ కొరకు ఇవ్వబడే అదాన్ ను నీవు వినగలవా?" అని ప్రశ్నించారు. అతడు "అవును, వినగలను" అని జవాబిచ్చినాడు. అపుడు ఆయన

సల్లల్లాహు అలైహి వసల్లం “అయితే దానికి (అనుగుణంగా) స్పందించు (అంటే మస్జిదుకు వచ్చి జమాఅతుతో నమాజు ఆచరించు)” అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో నమాజును జమాఅత్ తో ఆచరించుట వాజిబ్ (విధి) అనే విషయం తెలుస్తున్నది. ఎందుకంటే వికల్పము (ఆప్షన్) కేవలం విధిగా ఆచరించవలసిన విషయాలకే ఇవ్వబడుతుంది. (విధిగా ఆచరించవలసిన అవసరం లేని విషయాలకు వికల్పాలు అవసరం లేదు కదా)
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానం “దానికి (అనుగుణంగా) స్పందించు” అనేది ఎవరైతే అదాన్ వింటారో వారందరికీ జమాఅత్’తో నమాజు ఆచరించుట వాజిబ్ (విధి) అని తెలియజేస్తున్నది. ఎందుకంటే దానికి సంబంధించి అసలు ఆదేశము “విధి” అనే.

(11287)

(135) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّهُ سَمِعَ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «أَرَأَيْتُمْ لَوْ أَنَّ نَهَرًا بِبَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ فِيهِ كُلَّ يَوْمٍ خَمْسًا، مَا تَقُولُ ذَلِكَ يُبْقِي مِنْ دَرَنِهِ؟» قَالُوا: لَا يُبْقِي مِنْ دَرَنِهِ شَيْئًا، قَالَ: «فَذَلِكَ مِثْلُ الصَّلَوَاتِ الخَمْسِ، يَمْحُو اللَّهُ بِهِ الخَطَايَا». [صحيح] - [متفق عليه]

(135) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా తాను విన్నానని ఉల్లేఖించారు: "ఒకవేళ మీలో ఎవరి ఇంటి ముంగిట అయినా ఒక నది పారుతూ ఉండి, అందులో అతడు రోజుకు ఐదు సార్లు స్నానం చేయడం ఎవరైనా చూసారా? అలా చేసిన తరువాత, అతడి ఒంటిపై ఏమైనా మలినం మిగిలి ఉంటుందా, ఏమంటారు మీరు?" దానికి వారు ఇలా అన్నారు: "ఎలాంటి మలినమూ కూడా మిగిలి ఉండదు". అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మరి ఐదు సలాహ్'ల (నమాజుల) ఉదాహరణ కూడా ఇటువంటిదే. వాటి ద్వారా అల్లాహ్ పాపాలను తుడిచివేస్తాడు."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

రాత్రింబవళ్ళ కాలములో ఐదు పూటలా విధిగా ఆచరించవలసిన సలాహ్'లను (నమాజులను) ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం), చిన్న పాపాలు మరియు తప్పులు తుడిచి వేస్తాయని మరియు వాటికి పరిహారంగా ఉపకరిస్తాయని పలుకుతూ, ఇంటి ముంగిట పారుతున్న నదిలో రోజుకు ఐదు సార్లు స్నానం చేయడంతో పోల్చినారు – ఏ విధంగానైతే ఇంటి వాకిట పారుతున్న నదిలో రోజుకు ఐదు సార్లు స్నానం చేసే వాని శరీరంపై నుండి అశుద్ధత, మలినాలు దూరమైపోతాయో అదే విధంగా ఐదు నమాజులు కూడా అతడి నుండి

అతని చిన్న పాపాలను, తప్పులను దూరం చేస్తాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. (ఐదు సలాహ్'ల యొక్క) ఈ ఘనత కేవలం చిన్న పాపాల (అల్-సఘాయిర్) పరిహారానికి మాత్రమే వర్తిస్తుంది. పెద్ద పాపాలకు (అల్-కబాయిర్ లకు) అతడు తౌబహ్ చేయాలి (పశ్చాతాప పడాలి).
2. ఈ హదీసు ద్వారా – ఐదు సలాహ్'లను (నమాజులను) వాటి నియమాలను, వాటి మూలస్తంభముల వంటి విషయాలను, వాటి విధులను మరియు వాటి సున్నతులను పాటిస్తూ ఆచరించుట యొక్క ఘనత తెలుస్తున్నది.

(4968)

(136) – عَنْ عَبْدِ اللَّهِ بنِ مَسْعُودٍ رضي الله عنه قَالَ: سَأَلْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: أَيُّ العَمَلِ أَحَبُّ إِلَى اللَّهِ؟ قَالَ: «الصَّلاَةُ عَلَى وَقْتِهَا»، قَالَ: ثُمَّ أَيٌّ؟ قَالَ: «ثُمَّ بِرُّ الوَالِدَيْنِ» قَالَ: ثُمَّ أَيٌّ؟ قَالَ: «الجِهَادُ فِي سَبِيلِ اللَّهِ» قَالَ: حَدَّثَنِي بِهِنَّ، وَلَوِ اسْتَزَدْتُهُ لَزَادَنِي.

[صحيح] – [متفق عليه]

(136) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాను: "అల్లాహ్ వద్ద అన్నింటి కన్నా ఉత్తమమమైన ఆచరణ ఏది?" అని. ఆయన ఇలా

అన్నారు: “(ప్రతి) నమాజును దాని నిర్ధారిత సమయంలో ఆచరించుట”; నేను “దాని తరువాత ఏది?” అని ప్రశ్నించాను. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం “తల్లిదండ్రుల పట్ల విధేయత కలిగి ఉండుట” అన్నారు; నేను “దాని తరువాత ఏది?” అని ప్రశ్నించాను. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం “అల్లాహ్ మార్గములో జిహాదు చేయుట (పోరాడుట, శ్రమించుట) అని జవాబిచ్చారు". ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఇంకా ఇలా అన్నారు: "ఇవి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు తెలిపిన విషయాలు. ఒకవేళ నేను ఇంకా ప్రశ్నించి ఉంటే ఇంకా చెప్పి ఉండేవారు.” [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రశ్నించడం జరిగింది “అల్లాహ్ వద్ద అన్నింటికన్నా ఉత్తమమైన ఆచరణ ఏది?” అని. ఆయన “విధిగా ఆచరించవలసిన ప్రతి ఫర్ద్ నమాజును, షరియత్ ప్రదాత (అయిన అల్లాహ్) దాని కొరకు నిర్ధారించిన సమయములోనే ఆచరించుట” అన్నారు. దాని తరువాత తల్లిదండ్రుల పట్ల కరుణ కలిగి ఉండడం, వారి పట్ల విధేయత కలిగి ఉండడం, వారి హక్కులను నెరవేర్చడం, వారికి అవిధేయత చూపడం నుండి దూరంగా ఉండడం (అన్నారు); దాని తరువాత - తన సంపదతో, తన ప్రాణముతో అల్లాహ్ యొక్క వాక్కును ఉన్నతం చేయుట కొరకు, ఇస్లాం ధర్మాన్ని మరియు

దాని ప్రజలను రక్షించడానికి, మరియు ఇస్లాం ధర్మపు ఆచారాలను రక్షించడానికి - అల్లాహ్ కొరకు జిహాదు చేయుట – అన్నారు.

ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఇలా అన్నారు: "ఇవి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు తెలిపిన విషయాలు. ఒకవేళ నేను "దాని తరువాత ఏది?" అని ప్రశ్నించి ఉంటే, ఆయన ఇంకా ఎక్కువ (విషయాలు) చెప్పి ఉండేవారు."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఆచరణల యొక్క ఘనత అల్లాహ్ వాటిని ఇష్టపడే క్రమాన్ని బట్టి ఉంటుంది.
2. ఇందులో – ఘనత కలిగిన విషయాలలో ఎక్కువ ఘనత కలిగిన వాటిని ఆచరించుటపై ప్రతి ముస్లిం ఎక్కువ ఆసక్తి చూపాలి అనే హితబోధ ఉన్నది.
3. ఉత్తమ ఆచరణలను గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధానాలు – వ్యక్తికీ-వ్యక్తికి మధ్య ఉండే శక్తి సామర్థ్యాల తేడాపై, వాటిని గురించి ప్రశ్నించిన వారి స్థితిగతులపై, మరియు వారి కొరకు ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది అనే దానిపై ఆధారపడి ఉంటుంది అని అర్థం చేసుకోవాలి.

(3365)

(137) – عَنْ عُثْمَانَ رضي الله عنه قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «مَا مِنَ امْرِئٍ مُسْلِمٍ تَحْضُرُهُ صَلَاةٌ مَكْتُوبَةٌ فَيُحْسِنُ وُضُوءَهَا وَخُشُوعَهَا وَرُكُوعَهَا، إِلَّا كَانَتْ كَفَّارَةً لِمَا قَبْلَهَا مِنَ الذُّنُوبِ، مَا لَمْ يُؤْتِ كَبِيرَةً، وَذَلِكَ الدَّهْرَ كُلَّهُ». [صحيح] – [رواه مسلم]

(137) – ఉస్మాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "ఏ ముస్లిం వ్యక్తి అయినా, సలాహ్ (నమాజు) సమయం ఆసన్నమైనపుడు పరిపూర్ణంగా ఉదూ ఆచరించి, అణకువ, వినయం కలిగి, సలాహ్'లో రుకూ (మొదలైన వాటిని) పరిపూర్ణంగా ఆచరిస్తాడో, అది అతని వల్ల అంతకు ముందు వరకు జరిగిన 'సగాయిర్' పాపాలకు (చిన్న పాపాలకు) పరిహారంగా మారుతుంది; అతడు 'కబాయిర్' పాపాలకు (పెద్ద పాపాలకు) పాల్పడనంత వరకు; మరియు ఇది అన్ని కాలాలకు వర్తిస్తుంది." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు. ఏ ముస్లిమ్ అయినా కూడా ఫర్జ్ నమాజు చేసే సమయం ప్రవేశించినపుడు, ఉత్తమంగా ఉదూ ఆచరించి దానిని పరిపూర్ణం చేస్తాడు; తరువాత తన హృదయాన్నీ, తన దేహాన్నీ అల్లాహ్ వైపునము

మరల్చి, అణకువ, వినయం కలిగి తనను తాను పూర్తిగా సమర్పించుకున్న రీతిలో అల్లాహ్ యొక్క ఘనతను, ఆయన ఔన్నత్యాన్ని కొనియాడుతూ, రుకూ మరియు సజ్దాలను పరిపూర్ణంగా ఆచరిస్తూ సలాహ్ ను (నమాజును) ఆచరిస్తాడు, అది అంతకు ముందు వరకు అతని వల్ల జరిగిన చిన్న పాపాలకు పరిహారంగా పరిణమిస్తుంది; అతడు పెద్ద పాపాలకు పాల్పడనంత వరకు. ఈ ఘనత కాలానుగతంగా ప్రతి సలాహ్ కు వర్తిస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పాపాలకు పరిహారంగా పరిణమించే నమాజు (సలాహ్) ఏదంటే – దాసుడు ఉత్తమంగా వుదూ ఆచరించి, వినయము, అనకువలతో, గర్వము లేకుండా, కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత కొరకు మాత్రమే ఆచరించబడే నమాజు.
2. ఆరాధనలో నిలకడ కలిగి ఉండటం యొక్క ఘనతను, పుణ్యమును ఇందులో చూడవచ్చు, మరియు అది చిన్న పాపాలు క్షమించబడటానికి కారణం అవుతుంది.
3. వుజూ ను ఉత్తమంగా ఆచరించడం, మరియు సలాహ్'ను వినయము, అణకువ కలిగి ఆచరించడం యొక్క ఘనత తెలుస్తున్నది.
4. మన ద్వారా జరిగే చిన్న పాపాలు తుడిచివేయబడడానికి పెద్ద

పాపాలకు దూరంగా ఉండడం యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది.

5. పెద్ద పాపాలు ప్రాయశ్చిత్తముతో తప్ప పరిహరించబడవు.

(6254)

(138) – عن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ اللهِ صلى الله عليه وسلم كان يقول: «الصَّلَوَاتُ الْخَمْسُ، وَالْجُمُعَةُ إِلَى الْجُمُعَةِ، وَرَمَضَانُ إِلَى رَمَضَانَ، مُكَفِّرَاتٌ مَا بَيْنَهُنَّ إِذَا اجْتَنَبَ الْكَبَائِرَ». [صحيح] - [رواه مسلم]

(138) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం: "పెద్ద పాపములకు దూరంగా ఉన్నట్లయితే; (ప్రతిదినము విధిగా ఆచరించే) ఐదుపూటల నమాజులు, ఒక శుక్రవారపు నమాజు నుండి మరో శుక్రవారపు నమాజు వరకు, అలాగే ఒక రమదాన్ మాసము నుండి మరో రమదాన్ మాసము వరకు – వీటి మధ్య జరిగే చిన్నచిన్న పాపాలకు అవి పరిహారంగా మారతాయి". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు – ప్రతి రోజు విధిగా ఆచరించే ఐదుపూటల నమాజులు, ప్రతి శుక్రవారము ఆచరించే 'శుక్రవారపు జుమఅహ్ నమాజు', మరియు ప్రతి సంవత్సరం రమదాన్ నెల ఉపవాసాలు విధిగా ఆచరించుట – వాటి

మధ్య (దాసుని వల్ల) జరిగే చిన్న పాపములకు అవి పరిహారంగా మారతాయి; అయితే పెద్ద పాపములకు దూరంగా ఉండాలి. పెద్ద పాపములు (అల్ కబాయిర్) అంటే - వ్యభిచారానికి, వివాహేతర లైంగిక సంబంధాలకు పాల్పడుట, మద్యపానము చేయుట వంటివి పరిహరించబడవు. అవి క్షమింపబడుట కొరకు పశ్చాత్తాపము తప్పనిసరి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పాపములు రెండు రకములు, అవి చిన్న పాపములు (అస్'సగాఇర్) మరియుపెద్ద పాపములు (అల్ కబాఇర్) అని తెలుస్తున్నది.
2. చిన్న పాపములు పరిహరించ బడుట అనేది, పెద్ద పాపములనుండి దూరంగా ఉండుటపై ఆధారపడి ఉన్నది.
3. పెద్ద పాపములు (అల్ కబాఇర్) ఎటువంటివి అంటే వాటికి ఈ ప్రపంచంలో శిక్ష ఉన్నది లేదా తీర్పు దినము నాడు వాటి కొరకు తీవ్రమైన శిక్షను గురించి లేదా అల్లాహ్ యొక్క తీవ్రమైన క్రోధమును గురించి హెచ్చరిక ఉన్నది లేదా వాటికి పాల్పడే వాని కొరకు తీవ్రమైన శాపమును గురించి హెచ్చరిక ఉన్నది, ఉదాహరణకు మద్యపానము, వ్యభిచారము మొదలైనవి.

(3591)

(139) – عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيهِ عَنْ جَدِّهِ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «مُرُوا أَوْلَادَكُمْ بِالصَّلَاةِ وَهُمْ أَبْنَاءُ سَبْعِ سِنِينَ، وَاضْرِبُوهُمْ عَلَيْهَا وَهُمْ أَبْنَاءُ عَشْرٍ، وَفَرِّقُوا بَيْنَهُمْ فِي الْمَضَاجِعِ». [حسن] – [رواه أبو داود]

(139) – అమ్ర్ ఇబ్న్ షుఐబ్ రజియల్లాహు అన్హు తన తండ్రి నుండి, ఆయన తన తండ్రి (అమ్ర్ ఇబ్న్ షుఐబ్ తాత) నుండి ఉల్లేఖిస్తున్నారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీ సంతానం ఏడు సంవత్సరాల వయసులో ఉన్నపుడు సలాహ్ (నమాజు) ఆచరించమని ఆదేశించండి; పది సంవత్సరాల వయసులో (సలాహ్ ఆచరించకపోతే) వారిని దండించండి; అలాగే వారి పడకలు (ఆడపిల్లల పడకలు, మగపిల్లల పడకలు) వేరు చేయండి." [ప్రామాణికమైనది] - [దాన్ని అబూ దావుద్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా విశదీకరిస్తున్నారు: "తన సంతానం – ఆడపిల్లలు మరియు మగ పిల్లలు – ఏడు సంవత్సరాల వయసులో ఉన్నపుడు, సలాహ్ ఆచరించమని ఆదేశించడం, మరియు వారు సలాహ్ ఆచరించడానికి కావలసిన జ్ఞానాన్ని వారికి పొందుపరచడం (ప్రతి) తండ్రి యొక్క విధి. మరియు వారు (సంతానం) పది సంవత్సరాల వయసుకు చేరుకుంటే ఈ విషయం

మరింత గంభీరమవుతుంది. అపుడు వారు సలాహ్ ఆచరించుటలో అలసత్వం, సోమరితనం వహిస్తే వారిని దండించాలి; అలాగే ఆడపిల్లల మరియు మగపిల్లల పడకలు వేరు చేయాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా – పిల్లలు యుక్త వయస్సుకు చేరకోకముందే వారికి ధర్మానికి సంబంధించిన విషయాలను బోధించాలని, అందులో సలాహ్ అత్యంత ముఖ్యమైన విషయమని తెలుస్తున్నది.
2. దండించడం వారిలో క్రమశిక్షణ తీసుకురావడం కొరకు మాత్రమే గానీ హింసించుట కొరకు కాదు అని గమనించాలి. కనుక దండన అనేది పిల్లల స్థితిని బట్టి వారికి తగినదిగా ఉండాలి.
3. (ధర్మం యొక్క) గౌరవాన్ని, ఘనతను కాపాడటం మరియు వాటిని భంగపరిచడానికి దారితీసే ప్రతి మార్గాన్ని నిరోధించడంలో షరియత్ అన్ని వేళలా శ్రద్ధ చూపుతుంది.

(5272)

(140) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عنه سَمِعْتُ رَسُولَ اللهِ صلى الله عليه وسلم يَقُولُ: «قَالَ اللهُ تَعَالَى: قَسَمْتُ الصَّلَاةَ بَيْنِي وَبَيْنَ عَبْدِي نِصْفَيْنِ، وَلِعَبْدِي مَا سَأَلَ، فَإِذَا قَالَ الْعَبْدُ: {الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ}، قَالَ اللهُ تَعَالَى: حَمِدَنِي عَبْدِي، وَإِذَا قَالَ: {الرَّحْمَنِ الرَّحِيمِ}، قَالَ اللهُ تَعَالَى: أَثْنَى عَلَيَّ عَبْدِي، وَإِذَا قَالَ: {مَالِكِ يَوْمِ الدِّينِ}، قَالَ: مَجَّدَنِي

عَبْدِي، -وَقَالَ مَرَّةً: فَوَّضَ إِلَيَّ عَبْدِي-، فَإِذَا قَالَ: {إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ}، قَالَ: هَذَا بَيْنِي وَبَيْنَ عَبْدِي وَلِعَبْدِي مَا سَأَلَ، فَإِذَا قَالَ: {اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ، صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ}، قَالَ: هَذَا لِعَبْدِي وَلِعَبْدِي مَا سَأَلَ».

[صحيح] - [رواه مسلم]

(140) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతుండగా విన్నానని అన్నారు :- "సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా ప్రకటించాడు: "నేను సలాహ్ ను (నమాజును) నాకూ మరియు నా దాసునికి మధ్య రెండు సమభాగాలుగా చేసినాను. మరియు నా దాసుని కొరకు అతడు అర్థించినది (తప్పక) ప్రసాదించబడుతుంది." (తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇలా అన్నారు:) "(నమాజులో) దాసుడు "అల్-హందులిల్లాహి రబ్బిల్ ఆ'లమీన్" అని పలికినపుడు సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా అంటాడు "నా దాసుడు నన్ను కీర్తించినాడు"; అతడు "అర్రహ్మానిర్రహీం" అని పలికినపుడు, సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా అంటాడు "నా దాసుడు నన్ను పొగిడినాడు"; అతడు "మాలికి యౌమిద్దీన్" అని పలికినపుడు, సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా అంటాడు: "నా దాసుడు నన్ను మహిమ పరిచినాడు"; ఆయన ఇంకా ఇలా అంటాడు: "నా దాసుడు తన వ్యవహారాలన్నింటినీ నాకు అప్పగించినాడు"; దాసుడు "ఇయ్యాక

న'బుదు, వ ఇయ్యాక నస్తఈన్" అని పలికినపుడు, ఆయన "ఇది నాకు, నా దాసునికి మధ్య నున్న విషయం, నా దాసుడు తాను అర్థించిన దానిని పొందుతాడు" అంటాడు, దాసుడు "ఇహ్'దినస్సిరాతల్ ముస్తఖీం, సిరాతల్లజీన అన్అమ్'త అలైహిం, ఘైరిల్ మఘ్'దూబి అలైహిం, వలద్దాల్లీన్" అని పలికినపుడు, అల్లాహ్ ఇలా అంటాడు "ఇది నా దాసుని కొరకు; నాదాసునికి అతడు అర్థించినది ప్రసాదించబడుతుంది."

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసుల్ ఖుద్సీలో అల్లాహ్ ఇలా ప్రకటించాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించినారు: 'నేను సూరతుల్ ఫాతిహాను నాకు మరియు నా దాసునికి మధ్య రెండు సమభాగాలుగా చేసినాను, అందులో ఒక సగభాగము నా కొరకు, మరియు మరొక సగభాగము అతని కొరకు."

మొదటి సగభాగము: అల్లాహ్ యొక్క ఘనతను కీర్తించుట, ఆయనను మహిమపరుచుట. అందుకొరకు నేను అతనికి ప్రతిఫలములలో శుభప్రదమైన ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాను.

రెండవ సగభాగము: దుఆ అంటే మొరపెట్టుకొనుట. నేను అతని మొరను ఆలకిస్తాను మరియు అతడు అర్థించిన దానిని ప్రసాదిస్తాను.

సలాహ్ ఆచరిస్తున్న వ్యక్తి "అల్'హందులిల్లాహి రబ్బిల్ ఆ'లమీన్"

అని పలికినపుడు అల్లాహ్ "నా దాసుడు నన్ను కీర్తించినాడు" అని అంటాడు; "; అతడు "అర్రహ్మానిర్రహీం" అని పలికినపుడు, అల్లాహ్ ఇలా అంటాడు "నా దాసుడు నన్ను పొగిడినాడు, మరియు సృష్టి మొత్తంపై ఉన్న నా అనుగ్రహాన్ని, కరుణను అతడు గుర్తించినాడు" అని అంటాడు; అతడు "మాలికి యౌమిద్దీన్" అని పలికినపుడు, అల్లాహ్ "నా దాసుడు నన్ను కొనియాడినాడు, మరియు అది ఒక గొప్ప గౌరవం" అంటాడు.

దాసుడు "ఇయ్యాక న'బుదు, వ ఇయ్యాక నస్తఈన్" అని పలికినపుడు, అల్లాహ్ "ఇది నాకు, నా దాసునికి మధ్యనున్న విషయం" అంటాడు.

ఈ ఆయతులో మొదటి సగభాగము (ఇయ్యాక న'బుదు – 'మేము కేవలం నిన్నే (నిన్ను మాత్రమే) ఆరాధిస్తాము') అల్లాహ్ కు చెందినది. ఇందులో 'అల్లాహ్ మాత్రమే సకల ఆరాధనలకు నిజమైన అర్హుడు' అనే దాసుని ఒప్పుకోలు, మరియు దానికి జవాబుగా అతడు అల్లాహ్ ను ఆరాధించుట ఉన్నాయి – దానితో (సూరతుల్ ఫాతిహాలో) అల్లాహ్ కు చెందిన మొదటి సగభాము ముగుస్తుంది.

ఈ ఆయతులో రెండవ సగభాగము – అది దాసునికి చెందినది: (ఇయ్యాక నస్తఈన్) ఇందులో అల్లాహ్ నుండి సహాయం కొరకు అర్థింపు ఉన్నది. మరియు అది అతనికి ప్రమాణం చేయబడింది.

దాసుడు "ఇహ్'దినస్సిరాతల్ ముస్తఖీం*, సిరాతల్లజీన అన్'అమ్'త

అలైహిం, ఘైరిల్ మఘ్'దూబి అలైహిం, వలద్దాల్లీన్" అని పలికినపుడు, అల్లాహ్ ఇలా అంటాడు: "ఇది నా దాసుని దుఆ మరియు అతడు నాకు పెట్టుకునే మొర. అతడు అర్థించినది అతనికి ప్రసాదించబడుతుంది, మరియు నిశ్చయంగా అతడు అర్థించిన దానిని నేను ప్రసాదించాను."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సూరతుల్ ఫాతిహా యొక్క అత్యంత గొప్ప ఘనత ఏమిటంటే అల్లాహ్ దానిని 'సలాహ్' అని సంబోధించినాడు.
2. ఇందులో తన దాసుల పట్ల అల్లాహ్ యొక్క కరుణ కటాక్షము ఉన్నాయి: ఇందులో అతడు అల్లాహ్ యొక్క ఘనతను కీర్తిస్తున్నాడు, ఆయనను స్తుతిస్తున్నాడు, ఆయనను పొగుడుతున్నాడు – అల్లాహ్ అతడు అర్థించిన దానిని అతనికి ప్రసాదిస్తాను అని ప్రమాణం చేస్తున్నాడు.
3. అత్యంత ఘనమైన ఈ సూరహ్ లో అల్లాహ్ యొక్క స్తుతి, ఆయనను కీర్తించుట, పునరుత్థాన దినము యొక్క ప్రస్తావన, అల్లాహ్ కు మొరపెట్టుకొనుట, ఆయనకు దుఆ చేయుట, ఆయనను ఆరాధించుటలో నిష్కల్మషత్వము కలిగి ఉండాలనే హితబోధ, 'సన్మార్గము వైపునకు మార్గదర్శకము' కొరకు అర్థింపు, అసత్యము మరియు అసత్య మార్గముల పట్ల హెచ్చరిక – ఇవన్నీ ఉన్నాయి.

4. ఈ హదీసు ద్వారా సలాహ్ ఆచరించు వ్యక్తికి కలిగే ప్రయోజనం: సూరతుల్ ఫాతిహా పఠనం సలాహ్ లో భయభక్తులను, మరియు ఏకాగ్రతను పెంపొందిస్తుంది.

(65099)

(141) – عن بريدة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّ الْعَهْدَ الَّذِي بَيْنَنَا وَبَيْنَهُمُ الصَّلَاةُ، فَمَنْ تَرَكَهَا فَقَدْ كَفَرَ». [صحيح] - [رواه الترمذي والنسائي وابن ماجه وأحمد]

(141) – బురైదహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "మనకు (విశ్వాసులకు) మరియు వారికి (అవిశ్వాసులకు) మధ్య ఉన్న ప్రమాణము (భేదము) సలాహ్ (నమాజు). ఎవరైతే సలాహ్ వదలివేసాడో అతడు అవిశ్వాసానికి పాల్పడినట్లే." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో – ముస్లిములకు మరియు ముస్లిమేతరులకు అంటే అవిశ్వాసులకు మరియు కపటవిశ్వాసులకు మధ్య ఉన్న ప్రమాణము సలాహ్ (నమాజు) అని, ఎవరైతే సలాహ్ ను వదిలి వేసినాడో అతడు అవిశ్వాసానికి పాల్పడినవాడు అవుతాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేసినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సలాహ్ యొక్క ప్రాముఖ్యత అత్యంత ఉన్నతమైనది మరియు అది విశ్వాసులకు మరియు అవిశ్వాసులకు మధ్య ఉన్న భేదము తెలుపుతున్నది.
2. ఇస్లాం యొక్క ఆదేశాలు మనిషి యొక్క బాహ్య రూపము, ఆచరణల ద్వారా నిరూపితమవుతాయి, అతడి అంతరంగము ద్వారా కాదు.

(65094)

(142) – عن جابرٍ رضي الله عنه قال: سمعتُ النَّبيَّ صلى الله عليه وسلم يقول: «إِنَّ بَيْنَ الرَّجُلِ وَبَيْنَ الشِّرْكِ وَالْكُفْرِ تَرْكَ الصَّلَاةِ». [صحيح] - [رواه مسلم]

(142) – జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించగా నేను విన్నాను: "(ముస్లిం) మనిషికి మరియు బహుదైవారాధన, అవిశ్వాసములకు మధ్య వ్యత్యాసము ఏమిటంటే – సలాహ్'ను (నమాజును) వదిలివేయుట." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధిగా ఆచరించవలసిన నమజులను వదిలివేయుట గురించి తీవ్రంగా

హెచ్చరిస్తున్నారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఒక (ముస్లిం) వ్యక్తికి మరియు అతడు బహుదైవారాధనలో, అవిశ్వాసములో పడిపోవడానికి మధ్య ఉన్న భేదం ఏమిటంటే అతడు నమాజును వదిలివేయడం. ఇస్లాం మూలస్థంభాలలో 'సలాహ్' (నమాజు) రెండవ మూలస్థంభము. ఇస్లాంలో నమాజు యొక్క ప్రాముఖ్యత, ఘనత మరియు ఔన్నత్యము చాలా గొప్పవి. ముస్లిములందరి ఏకాభిప్రాయము ప్రకారము – ఎవరైతే నమాజు ఆచరించుట విధి అనే విషయాన్ని విశ్వసించడో మరియు నమాజు ఆచరించుటను వదిలివేస్తాడో అతడు అవిశ్వాసానికి పాల్పడిన వాడిగా పరిగణించబడతాడు. అలాగే ఎవరైనా సోమరితనం కారణంగా, లేక నిర్లక్ష్యము కారణంగా నమాజు ఆచరించుటను పూర్తిగా వదిలివేసినట్లయితే – అలాంటి వాడు కూడా అవిశ్వాసిగా పరిగణించబడతాడు. ఈ విషయముపై సహాబాల ఏకాభిప్రాయము నమోదు చేయబడి ఉన్నది. ఒకవేళ ఎవరైనా కొన్నిసార్లు ఆచరిస్తూ, కొన్నిసార్లు నిర్లక్ష్యం చేస్తూ ఉన్నట్లయితే అతడు తీవ్రమైన హెచ్చరిక పరిధిలో ఉన్నాడని అర్థము.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో నమాజు యొక్క ప్రాముఖ్యత, మరియు నమాజులను వదలకుండా ఆచరించుట యొక్క ప్రాముఖ్యత తెలుస్తున్నాయి;

కారణము – అది విశ్వాసానికి మరియు అవిశ్వాసానికి మధ్య భేదమును తెలుపునటువంటిది కనుక.

2. అలాగే ఇందులో నమాజులను వదిలివేయుట, మరియు వాటిని నిర్లక్ష్యము చేయుట గురించి అతి తీవ్రమైన హెచ్చరిక ఉన్నది.

(65093)

(143) – عَنْ سَالِمِ بْنِ أَبِي الْجَعْدِ قَالَ: قَالَ رَجُلٌ: لَيْتَنِي صَلَّيْتُ فَاسْتَرَحْتُ، فَكَأَنَّهُمْ عَابُوا ذَلِكَ عَلَيْهِ، فَقَالَ: سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «يَا بِلَالُ، أَقِمِ الصَّلَاةَ، أَرِحْنَا بِهَا». [صحيح] - [رواه أبو داود]

(143) – సాలిం బిన్ అబీ అల్ జ'అద్ ఉల్లేఖనం : "(మస్జిదులో) ఒక వ్యక్తి ఇలా అన్నాడు "బహుశా నేను నమాజు చదివితే విశ్రాంతి పొందేవాడిని". అక్కడున్న వారు అతడు ఇలా అనడాన్ని వ్యతిరేకించారు. దానికి అతడు ఇలా అన్నాడు "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనగా నేను విన్నాను: "ఓ బిలాల్! 'అఖామత్' పలుకు (నమాజు ప్రారంభించుటకు ముందు 'నమాజు ప్రారంభమవుతున్నది' అని తెలియజేస్తూ పలుకబడే పదాలు), తద్వారా మా అందరికీ సాంత్వన కలుగజేయి." [దృఢమైనది] - [దాన్ని అబూ దావుద్ ఉల్లేఖించారు]

వివరణ:

సహబాలలో నుండి ఒకరు "నేను నమాజు ఆచరిస్తే బాగుండు, నాకు మనశ్శాంతి కలుగుతుంది" అన్నారు. (అతడు 'నమాజు అయిపోతే బాగుండు, విశ్రాంతి కలుగుతుంది' అంటున్నాడేమో అనుకుని) అక్కడ ఉన్నవారు అతడు అలా అనడాన్ని వ్యతిరేకించారు. దానికి అతడు "ఓ బిలాల్! నమాజు ప్రారంభించుట కొరకు అఖామత్ పలుకు. అందరమూ అందులో మనశ్శాంతి పొందవచ్చు" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పలుకగా నేను విన్నాను" అని వారికి తెలియజేసాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా ఎందుకన్నారంటే నమాజులో దాసుడు తన ప్రభువుతో ఏకాంత సంభాషణ చేస్తూ ఉంటాడు. అది అతడి ఆత్మకు, హృదయానికీ సాంత్వన కలుగజేస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. హృదయానికి సాంత్వన నమాజు ద్వారానే కలుగుతుంది. ఎందుకంటే అందులో సర్వోన్నతుడైన అల్లాహ్ తో ఏకాంతంగా సంభాషించే అవకాశం కలుగుతుంది.
2. ఈ హదీసులో ఇబాదత్ (ఆరాధన, నమాజు, సలాహ్) ను నిర్లక్ష్యం చేసే వారి కొరకు తిరస్కరణ ఉన్నది.

3. అలాగే ఎవరైతే తమపై విధిగావించబడిన ఆచరణలను నిర్వహించి, తమ బాధ్యతలను పూర్తి చేస్తారో వారు సాంత్వన పొందుతారు అంటే ఒకరకమైన నిశ్చింత, నిబ్బరము, ప్రశాంతత పొందుతారు.

(65095)

(144) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، إِذَا كَبَّرَ فِي الصَّلَاةِ، سَكَتَ هُنَيَّةً قَبْلَ أَنْ يَقْرَأَ، فَقُلْتُ: يَا رَسُولَ اللهِ بِأَبِي أَنْتَ وَأُمِّي أَرَأَيْتَ سُكُوتَكَ بَيْنَ التَّكْبِيرِ وَالْقِرَاءَةِ، مَا تَقُولُ؟ قَالَ «أَقُولُ: اللَّهُمَّ بَاعِدْ بَيْنِي وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ، اللَّهُمَّ نَقِّنِي مِنْ خَطَايَايَ كَمَا يُنَقَّى الثَّوْبُ الْأَبْيَضُ مِنَ الدَّنَسِ، اللَّهُمَّ اغْسِلْنِي مِنْ خَطَايَايَ بِالثَّلْجِ وَالْمَاءِ وَالْبَرَدِ». [صحيح] - [متفق عليه]

(144) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు’లో ప్రారంభములో “అల్లాహు అక్బర్” అని పలికినపుడు ఖుర్’ఆన్ పఠనం ప్రారంభించుటకు ముందు కొద్ది సేపు మౌనంగా ఉంటారు. నేను వారితో ఇలా అన్నాను: “ఓ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగం అగుగాక, ‘తక్బీర్’కు మరియు ‘ఖుర్ఆన్ పఠనానికి’ మధ్య మీరు ఏమి పలుకుతున్నారు?” దానికి వారు “నేను ‘అల్లాహుమ్మ బాఇద్ బైనీ వబైన ఖతాయాయ కమా బాఅద్’త బైనల్ మష్రిఖి వల్ మఘ్రిబి, అల్లాహుమ్మ నక్కినీ మిన్ ఖతాయాయ కమా యునక్కస్సౌబుల్ అబ్యజు

మినద్దనసి, అల్లాహుమ్మఘ్'సిల్నీ మిన్ ఖతాయాయ బిస్సల్జీ వల్ మాఇ వల్ బరది' అని పలుకుతాను" అన్నారు (ఓ అల్లాహ్! నన్ను నా పాపాల నుండి దూరంగా ఉంచు, ఏవిధంగానైతే నీవు తూర్పును పడమర నుండి దూరంగా ఉంచినావో; ఓ అల్లాహ్! ఏవిధంగానైతే తెల్లని వస్త్రము మురికి మాలిన్యాలనుండి పరిశుభ్రం చేయబడుతుందో, ఆ విధంగా నన్ను నా పాపాలనుండి పరిశుద్ధుడిని చేయి; ఓ అల్లాహ్! నా పాపాలను నానుంచి నీళ్ళు, మంచు మరియు వడగళ్ళతో కడిగివేయి).

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు కొరకు తక్బీర్ పలికిన తరువాత, సూరతుల్ ఫాతిహా పఠించుటకు ముందు కొద్ది సేపు మౌనంగా ఉండి, ఆ మధ్యలో కొన్ని దుఆలు చదివి నమాజు ప్రారంభించేవారు. వాటిలో ఆయన ఈ విధంగా పలికిన దుఆ కూడా ఒకటి. 'అల్లాహుమ్మ బాఇద్ బైనీ వబైన ఖతాయాయ కమా బాఅద్'త బైనల్ మష్రిఖి వల్ మఘ్రిబి, అల్లాహుమ్మ నక్ఖినీ మిన్ ఖతాయాయ కమా యునక్ఖస్సౌబుల్ అబ్యజు మినద్దనసి, అల్లాహుమ్మఘ్'సిల్నీ మిన్ ఖతాయాయ బిల్'మాఇ వస్సల్జీ వల్ బరద్' ఈ దుఆలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ శక్తిమంతుడూ, సర్వోన్నతుడూ అయిన అల్లాహ్'ను వేడుకుంటున్నారు – తనను తన పాపాల నుండి,

వాటిలో మళ్ళీ ఎపుడు పడకుండా దూరం చేయమని, మరింకెప్పుడూ వాటితో తన కలయిక సాధ్యం కానంత దూరంగా; ఏ విధంగానైతే తూర్పు పడమరల మధ్య శాశ్వతంగా కలయిక ఉండదో ఆ విధంగా దూరం చేయమని; ఒకవేళ తాను అందులో పడిపోతే ఏవిధంగానైతే తెల్లని వస్త్రము మురికి మాలిన్యాలనుండి పరిశుభ్రం చేయబడుతుందో, ఆవిధంగా తనను పాపాలనుండి పరిశుద్ధుడిని చేయమని; అలాగే ఆ పాపాల వేడి నుండి శీతలీకరణ మరియు శుద్ధీకరణ కారకాలైన నీరు, మంచు మరియు వడగళ్ళతో తనను కడిగివేయమని.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పైకి చదవబడే నమాజు (ఫజ్ర్, మఘ్రిబ్ మరియు ఇషా) అయినప్పటికీ ప్రారంభపు దుఆ మౌనంగానే చదువబడుతుంది.
2. ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రతి స్థితిని గురించి – అంటే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం చలనంలో ఉన్నా, ఏమీ చేయకుండా ఊరికే ఉన్నా, మౌనంగా ఉన్నా వారి ప్రతి పరిస్థితిని గురించి – తెలుసుకోవాలనే సహాబాల యొక్క శ్రద్ధ, కుతూహలం మనకు కనిపిస్తున్నాయి.
3. హదీసు గ్రంథాలలో నమాజు కు సంబంధించి మరికొన్ని ప్రారంభపు దుఆలు నమోదు చేయబడి ఉన్నాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నిరూపితమై ఉన్న అటువంటి

దుఆలలో ఒక దుఆ ఒకసారి మరొక దుఆ మరొక సారి పఠించుట ఉత్తమం.

(3104)

(145) – عَن ابْنِ عُمَرَ رضي الله عنهما: أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَرْفَعُ يَدَيْهِ حَذْوَ مَنْكِبَيْهِ إِذَا افْتَتَحَ الصَّلَاةَ، وَإِذَا كَبَّرَ لِلرُّكُوعِ، وَإِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوعِ، رَفَعَهُمَا كَذَلِكَ أَيْضًا، وَقَالَ: «سَمِعَ اللَّهُ لِمَنْ حَمِدَهُ، رَبَّنَا وَلَكَ الحَمْدُ»، وَكَانَ لَا يَفْعَلُ ذَلِكَ فِي السُّجُودِ. [صحيح] - [متفق عليه]

(145) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "నమాజు ప్రారంభించునపుడు రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన రెండు చేతులను భుజాలవరకు పైకి ఎత్తేవారు; రుకూ కొరకు 'అల్లాహు అక్బర్' అని పలుకునపుడు మరియు రుకూ నుండి తల పైకి ఎత్తునపుడు అదే విధంగా పైకి ఎత్తేవారు. అపుడు "సమి'అల్లాహు లిమన్ హమిదహ్ రబ్బనా వలకల్ హంద్" అని పలికారు. అయితే సజ్దహ్'లో అలా చేసేవారు కాదు (చేతులను పైకి ఎత్తేవారు కాదు)."
[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజులో మూడు చోట్ల తన రెండు చేతులను, భుజాల వరకు లేదా భుజాలకు ముందు వాటికి

సమాంతరంగా, పైకి ఎత్తేవారు. భుజము అంటే భుజపు టెముక మరియు దండ ఎముక రెండు కలిసే స్థలము.

మొదటి చోటు: నమాజు ప్రారంభించుటకు ముందు "అల్లాహు అక్బర్" (తక్బీరతుల్ ఇహ్రాం) అని పలుకునపుడు.

రెండవది: రుకూ కొరకు "అల్లాహు అక్బర్" అని పలుకునపుడు.

మూడవది: రుకూ స్థితి నుండి తలపైకి ఎత్తుతూ "సమి'అల్లాహు లిమన్ హమిదహ్, రబ్బనా వలకల్ హంద్" అని పలికినపుడు.

అయితే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దహ్ చేయుటకు ముందు కానీ, లేక సజ్దహ్ స్థితి నుండి తల పైకి ఎత్తునపుడు కానీ తన చేతులను పైకి ఎత్తలేదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నమాజు రెండు చేతులను పై ఎత్తుట వెనుక ఉన్న వివేకవంతమైన, జ్ఞానవంతమైన విషయాలలో ఒకటి ఏమిటంటే – అది సలాహ్ యొక్క అలంకారము మరియు సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క మహిమను, పవిత్రతను, కొనియాడుట.
2. పైన తెలిపిన మూడు చోట్లలో మాత్రమే కాకుండా, మూడు రకాతుల లేక నాలుగు రకాతుల నమాజు లో నాలుగవ చోట కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన రెండు చేతులను పై ఎత్తినట్లు, సునన్ అబూ దావూద్ మరియు ఇతర హదీసు

గ్రంథాలలో నమోదు చేయబడిన అబూ హమీద్ అస్'సాయిదీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ద్వారా నిరూపితమై ఉన్నది – ఆ నాలుగవ చోటు ఏదంటే మొదటి తషహ్హుద్ (అత్తహయాతు లిల్లాహి) పఠించిన తరువాత మూడవ రకాతు కొరకు పైకి లేచునపుడు.

3. అలాగే సహీహ్ అల్ బుఖారీ మరియు సహీహ్ ముస్లిం హదీసు గ్రంథాలలో నమోదు చేయబడిన మాలిక్ బిన్ హువైరిస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన రెండు చేతులను చెవుల వరకు, వాటిని తాకకుండా, పైకి ఎత్తే వారని నిరూపితమై ఉన్నది – ఆయన ఇలా ఉల్లేఖించినారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహు అక్బర్" అని పలుకునపుడు తన రెండు చేతులను చెవుల వరకు (చెవులకు సమాంతరంగా) పైకి ఎత్తేవారు."

4. నమాజు లో 'తస్మీ'ను ("సమి'అల్లాహు లిమన్ హమిదహ్" ను) మరియు 'తహ్మీద్'ను (రబ్బనా వలకల్ హంద్'ను) రెండింటినీ కలిపి ఉచ్చరించుట నమాజు ను నిర్వహిస్తున్న ఇమాంకు మరియు ఒంటరిగా నమాజు ఆచరిస్తున్న వానికి మాత్రమే ప్రత్యేకమైనది. ఇమాం వెనుక నమాజు ఆచరిస్తున్న వ్యక్తి ఇమాం 'సమి'అల్లాహు లిమన్ హమిదహ్' అని పలికినపుడు అతడు

కేవలం 'రబ్బనా వలకల్ హంద్' అని మాత్రమే పలుకుతాడు.

5. "రబ్బనా వలకల్ హంద్" అని పలుకుట: రుకూ తరువాత (రబ్బనా వలకల్ హంద్ అని పలికే విషయం లో) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నాలుగు రకాల పదబంధాలు నిరూపితమై ఉన్నాయి. "రబ్బనా వలకల్ హంద్" అను పదబంధము వాటిలో ఒకటి. ఉత్తమం ఏమిటంటే ఒకసారి ఒక పదబంధాన్ని, మరొకసారి మరొక పదబంధాన్ని ఇలా ఒక్కోసారి ఒక్కో పదబంధాన్ని ఉచ్చరించుట. (1. రబ్బనా వలకల్ హంద్; 2. రబ్బనా లకల్ హంద్; 3. అల్లాహుమ్మ రబ్బనా వలకల్ హంద్; 4) అల్లాహుమ్మ రబ్బనా లకల్ హంద్)

(3095)

(146) – عَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ رضي الله عنه أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا صَلَاةَ لِمَنْ لَمْ يَقْرَأْ بِفَاتِحَةِ الكِتَابِ». [صحيح] - [متفق عليه]

(146) – ఉబాదహ్ ఇబ్న్ సామిత్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఫాతిహతిల్ కితాబ్" (అంటే సూరహ్ అల్ ఫాతిహా) పఠించని వాని సలాహ్ (నమాజు) కాదు" (అనగా చెల్లదు, స్వీకారయోగ్యము కాదు).

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పష్టం చేస్తున్నారు: సూరతుల్ ఫాతిహా పఠించబడని సలాహ్ (నమాజు) సరియైనది కాదు; ఎందుకంటే ప్రతి రకాతులో సూరతుల్ ఫాతిహా పఠించుట సలాహ్ యొక్క అర్కాన్'లలో ఒక రుక్న్ (మూలస్థంభాలలో ఒక మూలస్థంభము).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సూరతుల్ ఫాతిహా పఠించగలిగి ఉండీ, దానిని పఠించకుండా ఇంకా ఏ సూరహ్ పఠించినా అది సరిపోదు, ఆమోదయోగ్యం కాదు.
2. ఏ రకాతులో నైనా, ఉద్దేశ్యపూర్వకంగా లేక అజ్ఞానం కొద్దీ, లేక మరిచిపోయి అయినా సూరతుల్ ఫాతిహా పఠించనట్లయితే ఆ రకాతు సంపూర్ణము కాదు (లోపభూయిష్టమైనది). ఎందుకంటే అది ఒక రుక్న్ (మూలస్థంభము); మూలస్థంభాలు ఎన్నడూ పాటించకుండా వదిలివేయబడవు.
3. అయితే ఇమాం రుకూ స్థితిలో ఉండగా సలాహ్'లో చేరిన వ్యక్తికి సూరతుల్ ఫాతిహా పఠించే నియమం వర్తించదు.

(5378)

(147) – عن أَبِي هُرَيْرَةَ رضي الله عنه: أنه كَانَ يُكَبِّرُ فِي كُلِّ صَلَاةٍ مِنَ الْمَكْتُوبَةِ وَغَيْرِهَا، فِي رَمَضَانَ وَغَيْرِهِ، فَيُكَبِّرُ حِينَ يَقُومُ، ثُمَّ يُكَبِّرُ حِينَ يَرْكَعُ، ثُمَّ يَقُولُ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ، ثُمَّ يَقُولُ: رَبَّنَا وَلَكَ الْحَمْدُ، قَبْلَ أَنْ يَسْجُدَ، ثُمَّ يَقُولُ: اللهُ أَكْبَرُ حِينَ يَهْوِي سَاجِدًا، ثُمَّ يُكَبِّرُ حِينَ يَرْفَعُ رَأْسَهُ مِنَ السُّجُودِ، ثُمَّ يُكَبِّرُ حِينَ يَسْجُدُ، ثُمَّ يُكَبِّرُ حِينَ يَرْفَعُ رَأْسَهُ مِنَ السُّجُودِ، ثُمَّ يُكَبِّرُ حِينَ يَقُومُ مِنَ الْجُلُوسِ فِي الِاثْنَتَيْنِ، وَيَفْعَلُ ذَلِكَ فِي كُلِّ رَكْعَةٍ، حَتَّى يَفْرُغَ مِنَ الصَّلَاةِ، ثُمَّ يَقُولُ حِينَ يَنْصَرِفُ: وَالَّذِي نَفْسِي بِيَدِهِ، إِنِّي لَأَقْرَبُكُمْ شَبَهًا بِصَلَاةِ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، إِنْ كَانَتْ هَذِهِ لَصَلَاتَهُ حَتَّى فَارَقَ الدُّنْيَا. [صحيح] - [متفق عليه]

(147) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ప్రతి ఫర్జ్ నమాజులోనూ, ప్రతి సున్నత్ మరియు నఫీల్ నమాజులోనూ, రమజాన్ నెలలో అయినా, లేక ఇతర నెలలలో అయినా "అల్లాహు అక్బర్" అని పలికేవారు. ఆయన (నమాజు కొరకు) లేచి నిలబడినపుడు "అల్లాహు అక్బర్" అని పలికేవారు, రుకూ చేయునపుడు "అలాహు అక్బర్" అని పలికేవారు. రుకూ నుండి లేచునపుడు "సమియల్లాహు లిమన్ హమిదహ్" అని, సజ్దాహ్ లోనికి వెళ్ళుటకు ముందు "రబ్బనా లకల్ హంద్" అని పలికేవారు. తరువాత సజ్దాహ్ చేయుట కొరకు వంగునపుడు "అల్లాహు అక్బర్" అని పలికి సజ్దాహ్ చేసేవారు. తరువాత సజ్దాహ్ నుండి తల పైకి లేపునపుడు తక్బీర్ (అల్లాహు అక్బర్) పలికేవారు. తిరిగి సజ్దాహ్ చేయునపుడు తక్బీర్ పలికి

సజ్దాహ్ చేసేవారు. తరువాత సజ్దాహ్ నుండి తలపైకి లేపునపుడు తక్బీర్ (అల్లాహు అక్బర్) పలికేవారు; తరువాత కూర్చుని ఉన్న స్థితి నుండి పైకి లేచునపుడు తక్బీర్ (అల్లాహు అక్బర్) అని రెండు సందర్భాలలోనూ పలికేవారు. సలాహ్ (నమాజు) ముగించే వరకూ ప్రతి రకాతులోనూ ఆయన ఈ విధంగా ఆచరించేవారు. అపుడు (నమాజు ముగించిన తరువాత) వెళ్ళునపుడు ఆయన ఇలా అనేవారు "ఎవరి చేతిలోనైతే నా ప్రాణమున్నదో ఆయన సాక్షిగా – రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజుకు మీ అందరిలో నిశ్చయంగా నేను అత్యంత దగ్గరిగా ఉన్నాను. ఈ ప్రపంచం నుండి వెడలిపోయేటంత వరకు ఆయన నమాజు ఈ విధంగానే ఉండినది". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఇందులో అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజులో కొద్ది భాగాన్ని వివరిస్తూ, ఇలా అంటున్నారు: నమాజు కొరకు లేచి (నిలబడి) నపుడు "తక్బీరతుల్ ఇహ్రాం" (నమాజు ప్రారంభించుటకు మొదటి సారి "అల్లాహు అక్బర్" అని) పలుకుతారు, తరువాత రుకూ కొరకు వంగునపుడు, సజ్దా చేయునపుడు, సజ్దాహ్ నుండి తల పైకి ఎత్తునపుడు, రెండవ సారి సజ్దాహ్ చేయునపుడు, మరియు దాని నుండి తల పైకి లేపునపుడు, మరియు మూడు రకాతుల లేక నాలుగు రకాతుల నమాజులో, రెండవ రకాతులో మొదటి

తషహ్హుద్ తరువాత పైకి లేచునపుడు "అల్లాహు అక్బర్" అని పలుకుతారు; ఇలా ఆయన సలాహ్ (నమాజు) ముగించే వరకూ ఇలాగే ఆచరిస్తారు. రుకూ నుండి తన నడుమును పైకి లేపునపుడు "సమియల్లాహు లిమన్ హమిదహ్" అని, రుకూ నుండి పూర్తిగా పైకి లేచి నిలబడినపుడు "రబ్బనా లకల్ హంద్" అని పలుకుతారు.

నమాజు ముగించిన తరువాత అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా అనేవారు "ఎవరి చేతిలోనైతే నా ప్రాణమున్నదో, ఆయన సాక్షిగా – ఒకవేళ ఇది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచం నుండి వెడలి పోయేటంత వరకు, వారి నమాజు విధానం అయితే, సారూప్యతలో మీ అందరిలో ఆయన నమాజు విధానానికి నేను అతి చేరువగా ఉన్నాను".

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నమాజులో దాసుడు అతడు వంగే ప్రతిసారీ, మరియు పైకి లేచే ప్రతిసారీ "అల్లాహు అక్బర్" అని పలుకుతాడు, కేవలం రుకూలో వంగి ఉన్న స్థితి నుండి పైకి లేచునపుడు తప్ప – అప్పుడు అతడు "సమియల్లాహు లిమన్ హమిదహ్" అని పలుకుతాడు.
2. (ప్రతి విషయములోనూ) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరించుటలోనూ, వారి సున్నతును (ఆచరణ విధానాన్ని) పరిరక్షించుటలోనూ సహాబాలు ఎప్పుడూ ఆసక్తి కలిగి ఉండేవారు.

(65098)

(148) – عن ابنِ عَبَّاسٍ رضي الله عنهما عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «أُمِرْتُ أَنْ أَسْجُدَ عَلَى سَبْعَةِ أَعْظُمٍ: عَلَى الْجَبْهَةِ وَأَشَارَ بِيَدِهِ عَلَى أَنْفِهِ، وَالْيَدَيْنِ، وَالرُّكْبَتَيْنِ، وَأَطْرَافِ الْقَدَمَيْنِ، وَلَا نَكْفِتَ الثِّيَابَ وَالشَّعَرَ». [صحيح] - [متفق عليه]

(148) – అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఏడు ఎముకలపై (ఏడు ఎముకలు భూమికి ఆనేలా) సజ్దాహ్ చేయమని నేను ఆదేశించబడ్డాను. "నుదురు (అలా అని ఆయన చేతితో తన ముక్కు వైపునకు సంజ్ఞ చేసినారు), రెండు అరచేతులు, రెండు మోకాళ్ళు, మరియు రెండు కాళ్ళ చివరలు (అంటే రెండు కాలివేళ్ళు); మరియు బట్టలను గానీ జుట్టును గానీ పైకి దోపుకోరాదని కూడా ఆదేశించబడినది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సలాహ్ ఆచరించునపుడు ఏడు శరీర భాగాలపై సజ్దాహ్ చేయమని అల్లాహ్ ఆదేశించినాడని వివరించారు.

మొదటిది: నుదురు: ఇది ముఖములో భాగము; ఇది ముక్కు మరియు కనుల పైభాగము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతితో ముక్కును సూచించినారు; నుదురు మరియు ముక్కు రెండూ

కలిపి ఏడు శరీర భాగాలలో ఒకటి అని సూచిస్తూ. దానిద్వారా సజ్దాహ్ చేయు వ్యక్తి ముక్కును కూడా నేలను ఆనించాలని ప్రత్యేకంగా సూచించినారు అన్నమాట.

రెండవ మరియు మూడవ శరీర భాగములు – రెండు చేతులు.

నాలుగవ మరియు ఐదవ శరీరభాగములు: రెండు మోకాళ్ళు.

ఆరవ మరియు ఏడవ శరీర భాగములు: రెండు కాళ్ళ వేళ్ళు.

ఇంకా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం – సజ్దాహ్ చేయునపుడు ధరించిన దుస్తులను గానీ, లేక తల వెంట్రుకలను గానీ పైకి దోపుకోరాదని ఆదేశించినారు. వాటిని నేలపై పరుచునేలా వదిలివేసి సజ్దాహ్ చేయాలని సూచించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఏడు శరీర భాగాలపై సజ్దాహ్ చేయుట విధి (వాజిబ్).
2. సజ్దాహ్ చేయునపుడు బట్టలను మరియు తల వెంట్రుకలను సరి చేసుకొనుట, లేక పైకి దోపుకొనుట, మొదలైనవి మక్రూహ్ చర్యలు (అయిష్టమైన చర్యలు).
3. సలాహ్ ఆచరిస్తున్న వ్యక్తి సజ్దాహ్ చేయునపుడు ప్రశాంతంగా ఏడు శరీర భాగాలు నేలకు ఆనించి సజ్దాహ్ చేయాలి. సజ్దాహ్ స్థితిలో పలుకవలసిన దుఆలు, స్తుతి వాక్యాలు పలుకుట పూర్తిగా అయిపోయేంత వరకు ఏడు శరీర భాగాలు నేలకు ఆని ఉండేలా

చేయుట తప్పనిసరి.

4. సజ్దాహ్ చేయునపుడు తల వెంట్రుకలను పైకి దోపుకోరాదని, అలాగే వదిలివేయాలనే ఆదేశము కేవలం పురుషులకొరకు మాత్రమే, స్త్రీలకు కాదు. ఎందుకంటే సలాహ్ ఆచరించునపుడు స్త్రీలు తల నుండి మొదలుకుని పాదాల వరకు తమను తాము పూర్తిగా కప్పుకుని ఉండాలని ఆదేశించబడింది.

(10925)

(149) – عَن أَبِي أُمَامَةَ قَالَ: حَدَّثَنِي عَمْرُو بْنُ عَبَسَةَ رضي الله عنه أَنَّهُ سَمِعَ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «أَقْرَبُ مَا يَكُونُ الرَّبُّ مِنَ العَبْدِ فِي جَوْفِ اللَّيْلِ الآخِرِ، فَإِنْ اسْتَطَعْتَ أَنْ تَكُونَ مِمَّنْ يَذْكُرُ اللَّهَ فِي تِلْكَ السَّاعَةِ فَكُنْ». [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي]

(149) – అబూ ఉమామహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “నాకు ఈ విషయాన్ని అమ్ర్ ఇబ్న్ అబసహ్ రదియల్లాహు అన్హు తెలియజేసారు; ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనగా విన్నారు: “ప్రభువు (అల్లాహ్) తన దాసునికి అతి చేరువలో ఉండే సమయం ఏది అంటే అది రాత్రిలోని చివరి భాగము. ఆ ఘడియలో (రాత్రి చివరి భాగములో) అల్లాహ్ ను స్మరించే వారిలో ఒకరు కాగలిగే సామర్థ్యము మీలో ఉంటే అలా చేయండి.” [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: " సర్వశక్తిమంతుడు అయిన అల్లాహ్ రాత్రి చివరి మూడవ భాగంలో, తన దాసునికి అత్యంత చేరువగా ఉంటాడు; కనుక ఓ విశ్వాసి! మీరు నిద్ర నుండి లేవడంలో విజయం సాధిస్తే, ఈ సమయంలో అల్లాహ్‌ను ఆరాధించే, ప్రార్థించే, ధ్యానించే మరియు అల్లాహ్ ఎదుట పశ్చాత్తాపపడే వారిలో మీరు కూడా చేరగలిగితే, అలా తప్పక చేయండి, ఎందుకంటే ఇది శ్రద్ధతో ఒడిసి పట్టుకోవలసిన అద్భుత అవకాశం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో రాత్రి చివరి భాగములో అల్లాహ్'ను ఆరాధించమనే హితబోధ ఉన్నది.
2. ఇందులో ఘనత కలిగిన కొన్ని ప్రత్యేక సమయాలు ఉన్నాయని, ఆ సమయాలలో సలాహ్ (నమాజు) ఆచరించుట, అల్లాహ్'ను స్మరించుట, ఆయనను వేడుకొనుట చేయవలెనని తెలుస్తున్నది.
3. 'మీర్క్' అనే ఆయన ఇలా అన్నారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటలలో వ్యత్యాసం ఉన్నది: దానిని అర్థం చేసుకోవాలి. ఈ హదీథులో "ప్రభువైన అల్లాహ్ తన దాసునికి అతి చేరువలో ఉంటాడు..." అనే మాటలకు; మరొక హదీథులో "సజ్దాహ్ స్థితిలో

దాసుడు తన ప్రభువుకు అతి చేరువలో ఉంటాడు" అని అనే మాటలకు అర్థం ఏమిటంటే – రాత్రి చివరి మూడవ భాగములో అల్లాహ్ తన దాసునికి అతి చేరువలో ఉంటాడు అని, దాసుడు తన ప్రభువుకు అతి చేరువలో ఉండే స్థితి ఏమిటంటే అతడు సలాహ్ (నమాజు)లో సజ్దాహ్ చేస్తున్న స్థితి.

(3236)

(150) – عن جَرِيْرِ بنِ عبدِ الله رضي الله عنه قال: كُنَّا عِنْدَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَنَظَرَ إِلَى الْقَمَرِ لَيْلَةً -يَعْنِي الْبَدْرَ- فَقَالَ: «إِنَّكُمْ سَتَرَوْنَ رَبَّكُمْ كَمَا تَرَوْنَ هَذَا الْقَمَرَ، لَا تُضَامُونَ فِي رُؤْيَتِهِ، فَإِنِ اسْتَطَعْتُمْ أَنْ لَا تُغْلَبُوا عَلَى صَلَاةٍ قَبْلَ طُلُوعِ الشَّمْسِ وَقَبْلَ غُرُوبِهَا فَافْعَلُوا» ثُمَّ قَرَأَ: «{وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوعِ الشَّمْسِ وَقَبْلَ الْغُرُوبِ}»

[صحيح] - [متفق عليه]

(150) – జరీర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్నాము. రాత్రి ఆయన చంద్రుని వైపు చూసినారు – అంటే పూర్ణ చంద్రుడిని – చూసి ఇలా అన్నారు: "నిశ్చయంగా మీరు ఏ విధంగానైతే ఈ పూర్ణ చంద్రుడిని చూస్తున్నారో, ఆ విధంగా మీరు మీ ప్రభువును చూస్తారు; ఆయనను (కనులారా) చూడడంలో మీరు ఎటువంటి ఇబ్బందినీ ఎదుర్కొనరు. కనుక సూర్యుడు ఉదయించడానికి ముందు నమాజును (ఫజ్ర్ నమాజును) మరియు అతడు అస్తమించడానికి ముందు నమాజును

(అస్ర్ నమాజును) ఆచరించకుండా ఉండేలా చేసే దేనినైనా, మిమ్మల్ని లొంగదీసుకోకుండా చేయగలిగే సామర్థ్యం మీకు ఉంటే అలా చేయండి (అంటే ఆ నమాజులను వదలకుండా ఆచరించండి)". తరువాత వారు ఈ ఆయతును పఠించినారు "....వసబ్బిహ్ బిహంది రబ్బిక ఖబ్ల తులూఇష్షంసి వ ఖబ్లల్ గురూబి" ("....మరియు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు. ఆయన స్తోత్రాలు చెయ్యి, ప్రతిరోజు సూర్యోదయానికి ముందు మరియు సూర్యాస్తమయానికి ముందు కూడా") (సూరహ్ ఖాఫ్ 50:39) [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

సహాబాలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఉన్నపుడు ఒక రాత్రి ఆయన చంద్రుని వైపు చూసి, అంటే పదునాలుగవ రాత్రి నాటి పూర్ణచంద్రుడిని; చూసి ఇలా అన్నారు: నిశ్చయంగా విశ్వాసులు తమ కళ్ళతో స్వయంగా కనులారా తమ ప్రభువును చూస్తారు; ఎటువంటి సందేహము లేకుండా. సర్వోన్నతుడైన తమ ప్రభువును చూడడానికి వారు గుంపులుగా గుమిగూడరు; వారికి ఎటువంటి అలసటా కలుగదు; మరియు ఎటువంటి కష్టమూ ఎదుర్కొనరు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇలా అన్నారు: ఫజ్ర్ నమాజును మరియు అస్ర్ నమాజును ఆచరించకుండా చేసే ప్రతి దాన్ని కత్తిరించ గల సామర్థ్యం మీకుంటే అలా చేయండి, ఆ నమాజులను సంపూర్ణముగా వాటి నిర్ధారిత

సమయాలలో, జమాఅత్'తో ఆచరించండి. ఎందుకంటే అది, సర్వశక్తిమంతుడూ, సర్వోన్నతుడూ అయిన అల్లాహ్ యొక్క ముఖమును చూడడానికి అవకాశం కల్పించే కారణాలలో నిశ్చయంగా ఒకటి. తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు: "....వసబ్బిహ్ బిహంది రబ్బిక ఖబ్ల తులూఇష్షంసి వ ఖబ్లల్ గురూబి" ("....మరియు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు. ఆయన స్తోత్రాలు చెయ్యి, ప్రతిరోజు సూర్యోదయానికి ముందు మరియు సూర్యాస్తమయానికి ముందు కూడా") (సూరహ్ ఖాఫ్ 50:39)

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో విశ్వాసులకు గొప్ప శుభవార్త ఉన్నది – వారు స్వర్గములో సర్వోన్నతుడైన అల్లాహ్ ను తమ కనులారా చూస్తారు.
2. ధర్మాన్ని ఉపదేశించే మరియు బోధించే విధానాలు: శ్రోతలు, ప్రేక్షకులు చెప్పబోతున్న విషయంపై దృష్టి సారించేలా విషయానికి ప్రత్యేక ప్రాముఖ్యత నిచ్చి చెప్పడం, వారిలో చెప్పిన విషయం పట్ల ఆసక్తిని, తాము కూడా సాధించాలనే పట్టుదలను కలుగజేయడం, మరియు విషయాన్ని ఉదాహరణలతో వివరించడం.

(5657)

(151) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه: أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَرَأَ فِي رَكْعَتَيِ الْفَجْرِ: {قُلْ يَا أَيُّهَا الْكَافِرُونَ}، وَ{قُلْ هُوَ اللهُ أَحَدٌ}. [صحيح] - [رواه مسلم]

(151) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ఫజ్ర్ యొక్క రెండు రకాతుల (సున్నతు) నమాజులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, (మొదటి రకాతులో) "ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్" సూరహ్'ను, (రెండవ రకాతులో) "ఖుల్ హువల్లాహు అహద్" సూరహ్'ను పఠించేవారు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఫజ్ర్ యొక్క రెండు రకాతుల రవాతిబ్ (స్వచ్ఛంద – సున్నత్) నమాజులో, మొదటి రకాతులో సూరహ్ అల్ ఫాతిహా పఠించిన తరువాత "ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్" సూరహ్'ను (సూరహ్ అల్-కాఫిరూన్), మరియు రెండవ రకాతులో సూరహ్ అల్ ఫాతిహా పఠించిన తరువాత "ఖుల్ హువల్లాహు అహద్" సూరహ్' (సూరహ్ అల్-ఇఖ్లాస్) పఠించుటను ఎక్కువగా ఇష్టపడేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఫజ్ర్ యొక్క రెండు రకాతుల సున్నత్ నమాజులో, సూరహ్ అల్ ఫాతిహాహ్ పఠించిన తరువాత ఈ రెండు సూరహ్'లను పఠించుట

అభిలషణీయము.

2. ఈ రెండు సూరాలలో ప్రతి సూరహ్ "సూరహ్ అల్-ఇఖ్లాస్" (ఇఖ్లాస్ = నిష్కాపట్యము, నిజాయితీ) అనే పిలువబడుతుంది. ఎందుకంటే సూరత్ అల్-కాఫిరూన్ బహుదైవారాధకులు అల్లాహ్'ను కాకుండా వారు పూజించే ప్రతిదాని నుండి ఎటువంటి సంబంధమూ లేనట్లు, విడిపోతున్నట్లు, బంధాలుత్రెంచుకుంటున్నట్లు ప్రకటిస్తుంది; అంతే కాకుండా వారి యొక్క పిర్క్ (బహుదైవారాధన) వారి కర్మలను వ్యర్థం చేస్తుంది, కనుక వారు అల్లాహ్ యొక్క దాసులు కూడా కాదు అని, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడు అనే వాస్తవాన్ని సూచిస్తుంది. అంతేకాకుండా, సూరత్ అల్-ఇఖ్లాస్ అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని ప్రకటిస్తుంది, ఆయన పట్ల నిజాయితీని నొక్కి చెబుతుంది మరియు ఆయన గుణవిశేషణాలను, లక్షణాలను స్పష్టం చేస్తుంది.

(11256)

(152) – عن أَبِي مُوسَى الأَشْعَرِيِّ رضي الله عنه: أَنَّ رَسُولَ اللهِ صلى الله عليه وسلم قَالَ: «مَنْ صَلَّى الْبَرْدَيْنِ دَخَلَ الْجَنَّةَ» [صحيح] - [متفق عليه]

(152) – అబూ మూసా అల్ అష్'అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "రసూల్లల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే

'బర్దైన్' నమాజులను' ఆచరిస్తారో వారు స్వర్గములోనికి ప్రవేశిస్తారు."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'బర్దైన్' నమాజులను ఆచరించుటకు ఆశపడాలని, ఆసక్తి కలిగి ఉండాలని హితబోధ చేస్తున్నారు. 'బర్దైన్' నమాజులు అంటే 'ఫజ్ర్' మరియు 'అస్ర్' నమాజులు. ఎవరైతే ఆ నమాజులను వాటి హక్కును చెల్లిస్తూ, వాటి నిర్ధారిత సమయాలలో, మస్జిదులో జమా'అత్ తో పాటు ఆచరించడం మొదలైన విషయాలను పాటిస్తూ ఆచరిస్తాడో, అతనికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తను ఇస్తున్నారు – ఆ నమాజులు అతడు స్వర్గములో ప్రవేశించడానికి ఒక కారణము కాగలవు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఫజ్ర్ మరియు అస్ర్ నమాజులను సంరక్షించుట (వాటిని క్రమం తప్పకుండా ఆచరించుట) యొక్క ఘనత తెలియుచున్నది. ఎందుకంటే ఫజ్ర్ నమాజు సమయములో సుఖనిద్ర యొక్క సౌఖ్యం ఉన్నది; మరియు అస్ర్ నమాజు సమయము అది అతడు తన పనులలో, వ్యాపారము మొదలైన వాటిలో నిమగ్నుడై ఉండే సమయం. కనుక ఎవరైతే ఈ రెండు

నమాజులను సంరక్షించుకుంటాడో, అతడు మిగతా నమాజులను కూడా తేలికగా సంరక్షించుకుంటాడు.

2. ఫజ్ర్ మరియు అస్ర్ నమాజులను 'బర్దైన్ నమాజులు' అని పిలవడం జరిగింది. అంటే 'చల్లని నమాజులు' అని అర్థము. ఎందుకంటే ఫజ్ర్ నమాజు రాత్రి యొక్క చల్లదనాన్ని కలిగి ఉంటుంది, అలాగే అస్ర్ నమాజు పగటి సమయం యొక్క చల్లదనాన్ని కలిగి ఉంటుంది, అయితే అస్ర్ నమాజు సమయములో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, అది దానికి ముందు ఉన్న స్థితితో పోలిస్తే చల్లగా ఉంటుంది. లేదా వాటికి 'బర్దైన్' అనే పేరు, ఆ రెంటినీ ప్రత్యేకించడానికి పెట్టి ఉండవచ్చు, ఎలాగైతే "అల్'ఖమరైన్" (రెండు చంద్రులు) అనే పేరు సూర్యునికీ మరియు చంద్రునికీ కలిపి ఇవ్వబడినదో.

(4198)

(153) – عن جُندب بن عبد الله القَسْرِي رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ صَلَّى صَلَاةَ الصُّبْحِ فَهُوَ فِي ذِمَّةِ اللهِ، فَلَا يَطْلُبَنَّكُمُ اللهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ، فَإِنَّهُ مَنْ يَطْلُبْهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ يُدْرِكْهُ، ثُمَّ يَكُبَّهُ عَلَى وَجْهِهِ فِي نَارِ جَهَنَّمَ».

[صحيح] - [رواه مسلم]

(153) – జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ అల్ ఖస్రియ్యి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

"ఎవరైతే ఫజ్ర్ సలాహ్'ను (ఫజ్ర్ నమాజును) ఆచరిస్తారో, వారు అల్లాహ్ రక్షణలో ఉన్నారు. కనుక మీలో ఎవరూ కూడా అల్లాహ్ రక్షణలో ఉన్న వానికి ఏ విధంగానూ హాని తలపెట్టరాదు. ఎవరైతే హాని తలపెడతాడో, అతడిని అల్లాహ్ యొక్క ఆగ్రహం చుట్టుకుంటుంది. అతడు ముఖం మీద పడవేసి నరకాగ్ని లోనికి విసిరి వేయబడతాడు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఎవరైతే ఫజ్ర్ సలాహ్ ఆచరిస్తారో వారు అల్లాహ్ యొక్క సంరక్షణలో, ఆయన పహరాలో మరియు ఆయన సహాయములో ఉంటారు - అని తెలియజేస్తున్నారు.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసారు – ఫజ్ర్ సలాహ్ ను వదిలి వేయడం ద్వారా లేదా భక్తులపై దాడి చేయడం లేదా వారిపై దౌర్జన్యం చేయడం ద్వారా, అల్లాహ్ యొక్క ఈ వాగ్దానాన్ని భంగ పరచడం లేదా వ్యతిరేకించడం మొదలైనవి చేయరాదని హెచ్చరించినారు. ఎందుకంటే ఎవరైతే అలా చేస్తాడో, అతడు అల్లాహ్ యొక్క వాగ్దానాన్ని భంగ పరిచాడన్నమాట. అటువంటి వాడిని 'నా హక్కును నీవు ఎందుకు నిర్లక్ష్యం చేసావు' అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు. అల్లాహ్ ఆ విధంగా ఎవరినైతే అడుగుతాడో, అల్లాహ్ అతడిని ముఖంపై

పడవేసి నరకాగ్నిలోనికి విసరివేస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఫజ్ర్ సలాహ్ యొక్క ప్రాముఖ్యత, మరియు దాని ఘనత తెలుస్తున్నాయి.
2. ఇందులో – ఫజ్ర్ సలాహ్ ఆచరించిన వారికి హాని కలిగించరాదనే తీవ్రమైన హెచ్చరిక ఉన్నది.
3. సత్యవంతులైన అల్లాహ్ యొక్క దాసులకు హాని కలిగించే వారి పట్ల అల్లాహ్ యొక్క ప్రతీకారం ఉంటుందని తెలుస్తున్నది.

(5435)

(154) – عن بريدة بن الحصيب رضي الله عنه أَنَّه قال: بَكِّرُوا بِصَلَاةِ الْعَصْرِ، فَإِنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَنْ تَرَكَ صَلَاةَ الْعَصْرِ فَقَدْ حَبِطَ عَمَلُهُ». [صحيح - [رواه البخاري]

(154) – బురైదహ్ ఇబ్న్ అల్ హసీబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "సలాతుల్ అస్ర్'ను (అస్ర్ నమాజును) ఆచరించుటలో త్వరపడండి. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే సలాతుల్ అస్ర్ ను వదిలివేసినాడో (ఆచరించలేదో) అతని ఆచరణలు అన్నీ వృధా చేయబడతాయి." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – అస్ర్ నమాజును, ఉద్దేశ్యపూర్వకంగా, దాని నిర్ధారిత సమయాన్ని మించి ఆలస్యం చేయుటను గురించి హెచ్చరిస్తున్నారు. ఎవరైతే అలా చేస్తాడు, అతడు తన ఆచారణలను వ్యర్థం చేసుకున్న వాడు అవుతాడు, నిర్మూలించుకున్న వాడవుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో అస్ర్ నమాజును దాని ప్రారంభ సమయములోనే ఆచరించాలనే ప్రోత్సాహం ఉన్నది. అలా ఆచరించడానికి స్వయంగా తగిన ముందస్తు జాగ్రత్తలు చేసుకోవాలి.
2. ఇందులో - ఎవరైతే అస్ర్ నమాజును దాని నిర్ధారిత సమయములో ఆచరించకుండా నిర్లక్ష్యం చేస్తాడో, అలాంటి వాని కొరకు తీవ్రమైన హెచ్చరిక ఉన్నది. అస్ర్ నమాజును దాని నిర్ధారిత సమయం దాటి ఆలస్యంగా ఆచరించడం, మిగతా ఏ నమాజునైనా వదిలివేయడం కన్నా కూడా తీవ్రమైనది. ఎందుకంటే ఇది (విధిగా ఆచరించవలసిన - ఫర్జ్) నమాజులన్నింటిలోనూ మధ్యన ఉన్న నమాజు. దీనిని గురించి అల్లాహ్ దివ్య ఖుర్'ఆన్ లో ఈవిధంగా ఆదేశించినాడు:

3. “మీరు మీ నమా'జ్‌లను కాపాడుకోండి మరియు (ముఖ్యంగా) మధ్య నమా'జ్‌ను మరియు అల్లాహ్ సన్నిధానంలో వినయ-విధేయతలతో నిలబడండి.” (సూరహ్ అల్ బఖరహ్ : 2:238)

(6261)

(155) – عن أنس بن مالك رضي الله عنه عن النَّبيِّ صلى الله عليه وسلم قال: «مَنْ نَسِيَ صَلَاةً فَلْيُصَلِّ إِذَا ذَكَرَهَا، لَا كَفَّارَةَ لَهَا إِلَّا ذَلِكَ: {وَأَقِمِ الصَّلَاةَ لِذِكْرِي} [طه: 14]». [صحيح] - [متفق عليه]

(155) – అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఎవరైనా సలాహ్ ఆచరించవలసి ఉందన్న విషయాన్ని మరిచిపోయినట్లయితే, అతడు తనకు గుర్తుకు వచ్చిన వెంటనే ఆ సలాహ్ ను ఆచరించాలి. ఇది తప్ప దీనికి పరిహారము లేదు. [طه :14] {وَأَقِمِ الصَّلَاةَ لِذِكْرِي} (మరియు నన్ను స్మరించుట కొరకు నమా'జ్‌ను స్థాపించు.) [సూరహ్ తాహా 20:14):” [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ఎవరైనా విధిగా ఆచరించవలసిన నమాజులలో ఏదైనా నమాజును దాని సమయం దాటిపోయేంత వరకు ఆచరించుట

మరిచిపోతే, అతడు గుర్తుకు వచ్చిన వెంటనే ఆ నమాజును (ఖజా నమాజుగా) ఆచరించుటకు ఉపక్రమించాలి. ఆ విధంగా పూర్తి చేయకుండా మిగిలి పోయిన నమాజును గుర్తుకు వచ్చిన వెంటనే ఆచరించుట తప్ప, ఒక ముస్లిము ఆ నమాజును సమయం మించిపోయేంత వరకు మరిచిపోవటం (అలక్ష్యము) వలన జరిగిన పాపము అతని నుండి తొలగిపోవుట, లేదా కప్పివేయబడుట జరుగదు. అల్లాహ్ దివ్య ఖుర్'ఆన్ లో ఇలా ఆదేశించినాడు: {... وَأَقِمِ ٱلصَّلَوٰةَ لِذِكۡرِيٰ} (మరియు నన్ను స్మరించుట కొరకు నమా'జ్‌ను స్థాపించు.) [సూరహ్ తాహా 20:14): అంటే, విధిగా ఆచరించవలసిన నమాజులలో దేనినైనా ఆచరించుట మరిచిపోతే, గుర్తుకు వచ్చిన వెంటనే అల్లాహ్ ను స్మరించుటకొరకు ఆ నమాజు స్థాపించుట కూడా విధి అని అర్థము.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో సలాహ్ (నమాజు) యొక్క ప్రాధాన్యత గురించి తెలుస్తున్నది. అలాగే నమాజు ఆచరించుట పట్ల అలసత్వం ప్రదర్శించి, సమయం గడిచిపోయిన పిదప దానిని ఆచరించి ఎలాగోలా పూర్తిచేసుకొనుట ఎంతమాత్రమూ తగదు అనే విషయాలు తెలుస్తున్నాయి.
2. ఏ సముచిత కారణమూ లేకుండా విధిగా ఆచరించవలసిన ఏ నమాజునైనా ఉద్దేశ్యపూర్వకంగా దాని నిర్ధారిత సమయం

గడిచిపోయేంత వరకు ఆలస్యం చేయుటకు (షరియత్'లో) అనుమతి లేదు.

3. విధిగా ఆచరించవలసిన నమాజును మరిచిపోయిన వారెవరైనా గుర్తుకు వచ్చిన వెంటనే ఆ నమాజును పూర్తి చేయాలి, అలాగే గాఢనిద్ర వలన పూర్తి చేయలేక పోయిన నమాజును అతడు నిద్ర నుంచి లేచిన వెంటనే పూర్తి చేయాలి.
4. (దినములో) ఆచరించకుండా ఉండిపోయిన నమాజులను వెంటనే ఆచరించుట విధి.

(65088)

(156) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّ أَثْقَلَ صَلَاةٍ عَلَى الْمُنَافِقِينَ صَلَاةُ الْعِشَاءِ وَصَلَاةُ الْفَجْرِ، وَلَوْ يَعْلَمُونَ مَا فِيهِمَا لَأَتَوْهُمَا وَلَوْ حَبْوًا، وَلَقَدْ هَمَمْتُ أَنْ آمُرَ بِالصَّلَاةِ فَتُقَامَ، ثُمَّ آمُرَ رَجُلًا فَيُصَلِّيَ بِالنَّاسِ، ثُمَّ أَنْطَلِقَ مَعِي بِرِجَالٍ مَعَهُمْ حُزَمٌ مِنْ حَطَبٍ إِلَى قَوْمٍ لَا يَشْهَدُونَ الصَّلَاةَ، فَأُحَرِّقَ عَلَيْهِمْ بُيُوتَهُمْ بِالنَّارِ». [صحيح] – [متفق عليه]

(156) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నిశ్చయంగా కపటులపై అత్యంత భారమైన నమాజులు ఇషా మరియు ఫజ్ర్ నమాజులు. వాటిలో ఏమి (శుభము దాగి) ఉన్నదో ఒకవేళ వారికి తెలిస్తే, వారు (తమ కాళ్ళపై నడవలేక) ప్రాకుతూ రావలసి వస్తే, అలా ప్రాకుతూ అయినా

వస్తారు. నిశ్చయంగా కొన్నిసార్లు నేనిలా అనుకున్నాను – సలాహ్ కొరకు ఆదేశించి (అదాన్ ఇవ్వమని ఆదేశించి), సలాహ్ ప్రారంభించమని చెప్పి (ఇఖామత్ పలుకమని ఆదేశించి), ఒక వ్యక్తిని ప్రజలకు నమాజు చదివించమని ఆదేశించి, తరువాత ఒక వ్యక్తిని కట్టెల మోపుతో నావెంట తీసుకుని బయలుదేరి, నమాజు కొరకు రాని వారి వైపునకు వెళ్ళి, వారిని వారి ఇళ్ళతో సహా తగులబెట్టాలని భావించినాను." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కపట విశ్వాసుల గురించి మరియు నమాజులు ఆచరించుటకు హాజరు కావడంలో – ప్రత్యేకించి ఇషా మరియు ఫజ్ర్ నమాజులు ఆచరించుటకు హాజరు కావడంలో - వారి సోమరితనాన్ని గురించి తెలియజేస్తున్నారు. మరియు వాటిలో ఎంతటి ప్రతిఫలం ఉన్నదో మరియు వాటిని ముస్లిములు జమా'అత్ తో ఆచరించుటకు హాజరు కావడంలో ఎంతటి పుణ్యం ఉన్నదో ఒకవేళ వారికి తెలిస్తే, పిల్లవాడు తన చేతులు మరియు మోకాళ్ళపై పాకిన విధంగా పాకుతూ అయినా వస్తారు అని తెలియజేస్తున్నారు.

మరియు నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "నమాజు కొరకు (అదాన్ ఇవ్వమని) ఆదేశించి, నమాజు ప్రారంభించుటకు (అఖామత్ ఇవ్వమని) ఆదేశించి, ఒక వ్యక్తిని తన స్థానములో ప్రజలకు

ఇమామత్ చేయమని (నమాజు చదివించమని) ఆదేశించి, తరువాత కట్టెల మోపులతో ఒకవ్యక్తిని తన వెంట తీసుకుని, జమాఅత్'తో నమాజు ఆచరించుటకు రాకుండా (తమ ఇళ్లలోనే) ఉండి పోయిన వారి ఇళ్ళకు వెళ్ళి, వారిని వారి ఇళ్ళతో సహా తగులబెట్టాలని" నిశ్చయించుకున్నారు. ఎందుకంటే ఆ విషయములో (నమాజు కొరకు రాకుండా ఉండిపోవడంలో) వారు పాల్పడిన పాపము యొక్క తీవ్రత కారణంగా వారు అలా భావించినారు. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా చేయలేదు, ఎందుకంటే ఇళ్ళలో స్త్రీలు, అమాయకులైన పిల్లలు మరియు ఇతరులు ఉంటారు కనుక, మరియు వారి భార్యాబిడ్డలపై దోషము ఏమీ లేదు కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – జమాఅత్'తో (సామూహిక) నమాజు ఆచరించుటను వదిలివేయడం ఎంత భయంకరమైన విషయమో తెలియుచున్నది.
2. కపట విశ్వాసులు తమ కపటత్వము మరియు పేరుప్రతిష్ఠలు తప్ప తమ ఆరాధనల గురించి ఎపుడూ సంకల్పించరు. కనుక వారు నమాజు కొరకు రారు - ప్రజలు వారిని చూస్తున్నపుడు తప్ప.
3. ఫజ్ర్ మరియు ఇషా నమాజులు జమాఅత్'తో ఆచరించుట యొక్క ప్రతిఫలము చాలా గొప్పది, వాటి కొరకు ప్రాకుతూ రావలసి

వచ్చినా అలా వచ్చి ఆచరించ దగిన ప్రాముఖ్యత కలిగిన నమాజులు అవి.

4. ఇషా మరియు ఫజ్ర్ నమాజులను సంరక్షించుట (వదలకుండా ఆచరించుట) కపటత్వము నుండి మనలను కాపాడుతుంది. మరియు వాటిని వదిలివేయడం కపట విశ్వాసుల లక్షణాలలో ఒకటిగా పరిగణించబడింది.

(3366)

(157) – عَنِ ابْنِ أَبِي أَوْفَى رضي الله عنه قَالَ: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا رَفَعَ ظَهْرَهُ مِنَ الرُّكُوعِ قَالَ: «سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ، اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ، مِلْءَ السَّمَاوَاتِ وَمِلْءَ الْأَرْضِ وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ». [صحيح] - [رواه مسلم]

(157) – ఇబ్న్ అబీ ఔఫా రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రుకూ నుండి తన నడుమును పైకి లేపునపుడు ఇలా పలికినారు "సమి'అల్లాహు లిమన్ హమిదహ్, అల్లాహుమ్మ, రబ్బనా లకల్ హందు, మిల్'అస్సమావాతి, వ మిల్ అల్ అర్ధి, వ మిల్ అమా షి'త మిన్ షైఇన్ బ'ద్" (తనను స్తుతించిన వారి స్తోత్రములను అల్లాహ్ విన్నాడు. ఓ అల్లాహ్! మా ప్రభువా! సకల స్తోత్రములూ నీ కొరకే, ఆకాశాన్ని నింపినంత, భూమిని నింపినంత మరియు ఆ తర్వాత నీవు కోరుకున్నంత స్తోత్రం నీకొరకే)."

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

పలికేవారు "సమి'అల్లాహు లిమన్ హమిదహ్"; (అల్లాహ్ తనను స్తుతించిన వాని స్తోత్రములను విన్నాడు); అంటే ఎవరైతే సర్వోన్నతుడైన అల్లాహ్ ను స్తుతిస్తాడో, అతని ప్రార్థనలకు అల్లాహ్ స్పందిస్తాడు, అతని స్తోత్రములను స్వీకరిస్తాడు మరియు అతనికి ప్రసాదిస్తాడు అని అర్థం. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలతో అల్లాహ్'ను స్తుతించేవారు "అల్లాహుమ్మ, రబ్బనా లకల్ హంద్, మిల్ అస్సమావాతి, వ మిల్ అల్ అర్ది, వ మిల్ అమా షి'త మిన్ షఇన్ బ'దు" (ఓ అల్లాహ్! మా ప్రభువా! సకల స్తోత్రములూ నీకొరకే, ఆకాశాన్ని నింపినంత, భూమిని నింపినంత మరియు ఆ తర్వాత నీవు కోరుకున్నంత స్తోత్రం నీకొరకే). స్తోత్రము – దానితో ఆకాశాలు నిండిపోయేటంత, భూమి అంతా నిండి పోయేటంత, ఆ రెంటి మధ్యనున్న దంతా ఆ స్తోత్రముతో నిండిపోయేటంత – ఆ తరువాత అల్లాహ్ ఆ మొత్తాన్ని తాను దేనితో నింపాలని తలిస్తే దానితో నింపుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో, నమాజులో ఉన్న వ్యక్తి రుకూ స్థితి నుండి పైకి లేచుట కొరకు తన తల పైకి ఎత్తినపుడు పలుకవలసిన

అభిలషణీయమైన పదాలను గురించి తెలుపబడినది.

2. ఇందులో రుకూ స్థితి నుంచి పైకి లేచునపుడు, మరియు పూర్తిగా లేచిన తరువాత ప్రశాంతత, స్థిరత్వం, నిశ్చలత్వం తొందరపాటు లేని తనం, ఉండాలని ఈ షరియత్ ఆదేశములో కనిపిస్తున్నది. ఎందుకంటే ప్రశాంతత, తొందరపాటు లేని తనం లేకపోతే దాసుడు ఈ అజ్'కార్'లను (స్తోత్రపు వాక్యాలను) పూర్తిగా పలుకలేడు.
3. అల్లాహ్ ను స్తుతించుట, ఆయనకు చెందిన స్తోత్రములను పఠించుట, పలుకుట ఫర్జ్, సున్నత్, నఫీల్ అనే భేదము లేకుండా అన్ని సలాహ్ (నమాజు) లలోనూ చేయవచ్చును.

(65101)

(158) – عن حُذَيْفَةَ رضي الله عنه: أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَقُولُ بَيْنَ السَّجْدَتَيْنِ: «رَبِّ اغْفِرْ لِي، رَبِّ اغْفِرْ لِي». [صحيح] - [رواه أبو داود والنسائي وابن ماجه وأحمد]

(158) – హుజైఫహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "(నమాజులో) రెండు సజ్దాల నడుమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు "రబ్బిగ్'ఫిర్లీ, రబ్బిగ్'ఫిర్లీ" (ఓ నా ప్రభూ! నన్ను మన్నించు, ఓ నా ప్రభూ! నన్ను క్షమించు) [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసు ద్వారా, నమాజులో రెండు సజ్దాల నడుమ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) "రబ్బిగ్'ఫిర్లీ, రబ్బిగ్'ఫిర్లీ" అని పలికేవారని తెలుస్తున్నది.

"రబ్బిగ్'ఫిర్లీ" (ఓ నా ప్రభూ! నన్ను క్షమించు) అంటే దాని అర్థము, దాసుడు తన ప్రభువును తన పాపాలను తుడిచి వేయమని, తన తప్పులను కప్పి ఉంచమని అర్థిస్తున్నాడు అని.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రతి ఫర్జ్ నమాజు, ప్రతి సున్నత్ నమాజు మరియు నఫీల్ నమాజులో రెండు సజ్దాల నడుమ ఈ దుఆ పఠించుట షరియత్ ప్రకారం సమ్మతించబడిన విషయం.
2. నమాజులో రెండు సజ్దాల నడుమ ఈ దుఆను పలుమార్లు పలుకుట మంచిది (అభిలకషణీయమైన విషయం), అయితే కనీసం ఒక్కసారి పలుకుట విధి.

(65104)

(159) – عن ابن عباس رضي الله عنهما: كان النبي صلى الله عليه وسلم يقول بين السَّجْدَتَيْنِ: «اللَّهُمَّ اغْفِرْ لِي، وَارْحَمْنِي، وَعَافِنِي، وَاهْدِنِي، وَارْزُقْنِي». [حسن بشواهده – [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(159) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా) ఉల్లేఖనం : "(నమాజులో) రెండు సజ్దాల నడుమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహుమ్మఘ్'ఫిర్లీ, వర్హమ్'నీ, వఆఫినీ, వహ్'దినీ, వర్జుఖ్'నీ" (ఓ అల్లాహ్ నాకు క్షమాభిక్ష ప్రసాదించు, నాపై కరుణ చూపు, నాకు ఆరోగ్యాన్ని, క్షేమాన్ని, శ్రేయస్సును ప్రసాదించు, నాకు మార్గదర్శకాన్ని ప్రసాదించు మరియు నాకు ఉపాధిని ప్రసాదించు) అని పలికేవారు."

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఐదు దుఆ లను నమాజులో రెండు సజ్దాల నడుమ పలికేవారు – ఈ దుఆలలో ఉన్న విషయాలు ప్రతి ముస్లింకి అత్యంత అవసరమైనవి. ఈ దుఆలలో ఈ ప్రపంచ జీవితానికి సంబంధించి మరియు పరలోక జీవితానికి సంబంధించిన మంచి విషయాల ప్రస్తావన ఉన్నది. ఉదాహరణకు పాపముల నుండి క్షమాభిక్ష కొరకు వేడుకొనుట, వాటిని కప్పివేయుట కొరకు మరియు వాటినుండి మరలిపోవుట కొరకు వేడుకొనుట, అల్లాహ్ యొక్క కరుణ కొరకు వేడుకొనుట, శ్రేయస్సు కొరకు వేడుకొనుట – అంటే అనుమానాలు, సందేహాలనుండి స్వేచ్ఛ కొరకు, కోరికలు, వాంఛలనుండి స్వేచ్ఛ కొరకు, అనారోగ్యము పాలు కావడం నుండి స్వేచ్ఛ కొరకు మరియు వ్యాధులనుండి స్వేచ్ఛ కొరకు వేడుకొనుట,

అలాగే ఉపాధి కొరకు వేడుకొనుట – అంటే ఈమాన్ కలిగి ఉండుట ద్వారా, జ్ఞానము ద్వారా, సత్కార్యములు ఆచరించుట ద్వారా మరియు స్వచ్ఛమైన సంపాదన ద్వారా ఉపాధి ప్రసాదించమని వేడుకొనుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. రెండు సజ్దాల నడుమ మూర్చుని ఈ దుఆలు పలుకుట షరియత్ లోని విషయమే అనే విషయం అర్థమవుతున్నది.
2. ఈ దుఆల యొక్క ఘనత – వాటిలో ఈ ప్రాపంచిక జీవితపు మరియు పరలోక జీవితపు మంచి విషయాలన్నీ కలిగి ఉండడమే.

(10930)

(160) – عَنْ حِطَّانَ بْنِ عَبْدِ اللهِ الرَّقَاشِيِّ قَالَ: صَلَّيْتُ مَعَ أَبِي مُوسَى الْأَشْعَرِيِّ صَلَاةً، فَلَمَّا كَانَ عِنْدَ الْقَعْدَةِ قَالَ رَجُلٌ مِنَ الْقَوْمِ: أُقِرَّتِ الصَّلَاةُ بِالْبِرِّ وَالزَّكَاةِ، قَالَ: فَلَمَّا قَضَى أَبُو مُوسَى الصَّلَاةَ وَسَلَّمَ انْصَرَفَ فَقَالَ: أَيُّكُمُ الْقَائِلُ كَلِمَةَ كَذَا وَكَذَا؟ قَالَ: فَأَرَمَّ الْقَوْمُ، ثُمَّ قَالَ: أَيُّكُمُ الْقَائِلُ كَلِمَةَ كَذَا وَكَذَا؟ فَأَرَمَّ الْقَوْمُ، فَقَالَ: لَعَلَّكَ يَا حِطَّانُ قُلْتَهَا؟ قَالَ: مَا قُلْتُهَا، وَلَقَدْ رَهِبْتُ أَنْ تَبْكَعَنِي بِهَا، فَقَالَ رَجُلٌ مِنَ الْقَوْمِ: أَنَا قُلْتُهَا، وَلَمْ أُرِدْ بِهَا إِلَّا الْخَيْرَ، فَقَالَ أَبُو مُوسَى: أَمَا تَعْلَمُونَ كَيْفَ تَقُولُونَ فِي صَلَاتِكُمْ؟ إِنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ خَطَبَنَا فَبَيَّنَ لَنَا سُنَّتَنَا وَعَلَّمَنَا صَلَاتَنَا، فَقَالَ: «إِذَا صَلَّيْتُمْ فَأَقِيمُوا صُفُوفَكُمْ، ثُمَّ لِيَؤُمَّكُمْ أَحَدُكُمْ فَإِذَا كَبَّرَ فَكَبِّرُوا، وَإِذْ قَالَ: {غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ

وَلا الضَّالِّينَ} [الفاتحة: 7]، فَقُولُوا: آمِينَ، يُجِبْكُمُ اللهُ، فَإِذَا كَبَّرَ وَرَكَعَ فَكَبِّرُوا وَارْكَعُوا، فَإِنَّ الْإِمَامَ يَرْكَعُ قَبْلَكُمْ، وَيَرْفَعُ قَبْلَكُمْ»، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «فَتِلْكَ بِتِلْكَ، وَإِذَا قَالَ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ، فَقُولُوا: اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ، يَسْمَعِ اللهُ لَكُمْ، فَإِنَّ اللهَ تَبَارَكَ وَتَعَالَى قَالَ عَلَى لِسَانِ نَبِيِّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ، وَإِذَا كَبَّرَ وَسَجَدَ فَكَبِّرُوا وَاسْجُدُوا، فَإِنَّ الْإِمَامَ يَسْجُدُ قَبْلَكُمْ وَيَرْفَعُ قَبْلَكُمْ»، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «فَتِلْكَ بِتِلْكَ، وَإِذَا كَانَ عِنْدَ الْقَعْدَةِ فَلْيَكُنْ مِنْ أَوَّلِ قَوْلِ أَحَدِكُمُ: التَّحِيَّاتُ الطَّيِّبَاتُ الصَّلَوَاتُ لِلَّهِ، السَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، السَّلَامُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِينَ، أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ». [صحيح] - [رواه مسلم]

(160) – హిత్తాన్ ఇబ్న్ అబ్దుల్లాహ్ అర్'రఖాషీ ఉల్లేఖన: "నేను అబీ మూసా అల్ అష్'అరీ (రదియల్లాహు అన్హు) తో నమాజు ఆచరించాను. ఆయన తషహ్హుద్ లో ఉండగా, అక్కడున్న (నమాజు చదువుతున్న) వారిలో ఒకరు "ఉఖిర్రతిస్సలాతు బిల్'బిర్రి వజ్జకాతి" ("నమాజు, ధర్మబద్ధత మరియు జకాతులతో పాటు స్థాపించబడినది") అన్నారు. అబీ మూసా అష్'అరీ రజియల్లాహు అన్హు సలాముతో నమాజును ముగించి ప్రజల వైపునకు తిరిగి "మీలో ఎవరు అలా అన్నది?" అని ప్రశ్నించారు. ప్రజలపై మౌనం ఆవరించుకున్నది. ఆయన మళ్ళీ ప్రశ్నించారు "మీలో ఎవరు అలా అన్నది?" అని. తిరిగి ప్రజలపై మౌనం ఆవరించుకున్నది. అపుడు ఆయన "ఓ హిత్తాన్! బహుశా నీవే అలా

అని ఉంటావు" అన్నారు. దానికి హిత్తాన్ "లేదు, నేను అనలేదు. మీరు కోపగిస్తారేమో అని నేను మౌనంగా ఉన్నాను" అన్నాడు. అపుడు ప్రజలలో నుండి ఒకరు "అలా అన్నది నేనే, అయితే నేను మంచి ఉద్దేశ్యముతోనే అలా అన్నాను" అన్నాడు. అపుడు అబీ మూసా ఇలా అన్నారు: "నమాజులో ఏమి పలకాలో తెలియదా నీకు? నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మమ్మల్ని ఉద్దేశించి ప్రసంగించారు, మరియు మాకు సున్నతును వివరించారు. మరియు నమాజులను ఆచరించమని బోధించారు. వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీరు నమాజు ఆచరించునపుడు మీ వరుసలను సవ్యంగా ఉండేలా చూసుకోవాలి. మీలో ఒకరు నాయకత్వం వహించి (ఇమామత్ వహించి) మిగతా వారికి నమాజు చదివించాలి. అతడు "అల్లాహు అక్బర్" అని తక్బీర్ పలికితేనే మీరు కూడా 'తక్బీర్' పలుకండి. ఎపుడైతే అతడు "గైరిల్ మగ్దూబి అలైహిం వలద్దాల్లీన్" (సూరహ్ అల్ ఫాతిహా: 7వ ఆయతు) అని పఠిస్తాడో, మీరు 'ఆమీన్' అనండి, అల్లాహ్ మీ ప్రార్థనకు స్పందిస్తాడు. ఇమాం తక్బీర్ పలికితేనే, మీరు కూడా తక్బీర్ పలుకండి, ఎందుకంటే అతడు మీ కంటే ముందుగా రుకూ చేస్తాడు, మరియు రుకూ నుండి మీ కంటే ముందుగా పైకి లేస్తాడు." తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఇది దానికి సమానం అవుతుంది (మీరు అలా చేయడం ఇమాం చేసిన దానికి సమానం అవుతుంది).

ఇమాం “సమి’అల్లాహు లిమన్ హమిదహ్” (అల్లాహ్ తనను కీర్తించిన వానిని వింటాడు (తనను కీర్తించిన వాని దుఆను వింటాడు) అని పలికితే, మీరు “అల్లాహుమ్మా, రబ్బనా లకల్ హంద్” (ఓ అల్లాహ్, మా ప్రభూ, పొగడ్తలు, కీర్తనలు అన్నీ నీ కొరకే) అని పలకండి – అల్లాహ్ మిమ్మల్ని (మీ దుఆలను) వింటాడు. ఎందుకంటే అల్లాహ్ తన సందేశహరుని నాలుక ద్వారా పలికించాడు – అల్లాహ్ తనను కీర్తించిన వానిని (అతని దుఆలను) వింటాడు అని. అతడు (ఇమాం) తక్బీర్ పలికి ‘సజ్దాహ్’ చేస్తే మీరు కూడా తక్బీర్ పలికి సజ్దహ్ చేయండి. అతడు మీకంటే ముందే సజ్దహ్ చేస్తాడు మరియు మీ కంటే ముందే సజ్దహ్ నుండి పైకి లేస్తాడు.” తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు “(మీరు) అలా చేయడం, దానికి (అతడు చేసిన దానికి) సమానం అవుతుంది. అతడు ‘తషహ్హుద్’ కొరకు కూర్చొంటే, మీ అందరిలో ప్రతి ఒక్కరి నోట ముందుగా రావాల్సిన మాటలు ఇవే అయి ఉండాలి: “అత్తహియ్యాతు, అత్తయ్యిబాతు, అస్సలవాతు లిల్లాహి, అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు, వ రహ్మతుల్లాహి, వ బరకాతుహు, అస్సలాము అలైనా, వ అలా ఇబాదిల్లాహి అస్సాలిహీన్, అష్’హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్’హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.” [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

సహాబీ అబూ మూసా అల్ అష్'అరీ రజియల్లాహు అన్హు ఒకసారి నమాజు ఆచరించారు. నమాజులో తషహ్హుద్ చదువుట కొరకు కూర్చుని ఉండగా, ఆయన వెనుక నమాజు చదువుతున్న వారిలో ఒకరు "ఉఖిర్రతిస్సలాతు బిల్'బిర్రి వజ్జకాతి" ("నమాజు, ధర్మబద్ధత మరియు జకాతులతో పాటు స్థాపించబడినది") అన్నారు. అబూ మూసా రజియల్లాహు అన్హు నమాజు ముగించి తన వెనుక నమాజు చదువుతున్న వారివైపునకు తిరిగి "మీలో ఎవరు "ఉఖిర్రతిస్సలాతు బిల్'బిర్రి వజ్జకాతి" అని అన్నది?" అని అడిగారు. ప్రజలు మౌనంగా ఉండిపోయారు. ఆయన మళ్ళీ ఆ ప్రశ్నను అడిగారు. అపుడు కూడా ఎవరూ జవాబివ్వలేదు. అపుడు హత్తాన్ ను చూసి "బహుషా నీవు అలా అని ఉంటావు" అన్నారు. ఎందుకంటే అతడు తనకు బాగా దగ్గరివాడు, ధైర్యవంతుడు, తనకు అతడికి మధ్య ఉన్న బాంధవ్యము అలాంటిది. ఒకవేళ అతడు అలా అనకున్నా అతడు చెడుగా ఏమీ అనుకోడు అని ఆయనకు తెలుసు. కానీ దాని కారణంగా అసలు ఆ మాట ఎవరు అన్నారో వారు బయటకు వచ్చే అవకాశం ఉన్నది. హత్తాన్ 'తాను కాదు' అని తేల్చి చెప్పి "మీరు కోపగించుకుంటారేమో అనే భయంతో అలా ఉండిపోయాను" అన్నాడు. అపుడు అక్కడున్న ప్రజలలోనుండి ఒకరు "నేను అలా అన్నది. అయితే నేను మంచి ఉద్దేశ్యముతోనే అలా

అన్నాను" అన్నాడు. అప్పుడు అబూ మూసా ఒక గురువులా అతనికి బోధించారు: "తషహ్హుద్ లో ఏమి పలకాలు తెలియదా నీకు?" అన్నారు. ఆయన అలా అనడం – అతడు పలికినది సరికాదని తన అసమ్మతిని తెలియజేయడం. తరువాత అబూ మూసా (అక్కడున్న వారందరికీ) తెలియజేసారు – ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారందరినీ ఉద్దేశ్యించి ప్రసంగించినారని, వారికి సున్నతును బోధించినారని, తమ నమాజులను ఎలా ఆచరించాలో తెలియజేసినారని. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీరు నమాజు ఆచరించుటకు ముందు మీ వరుసలను సరిచేసుకోండి. మీలో ఒకరు మిగతావారికి (ఇమాంగా) నమాజు చదివించాలి. ఇమాం నమాజు ప్రారంభించుటకు "అల్లాహు అక్బర్" అని తక్బీర్ పలికితే, మీరు కూడా తక్బీర్ పలుకండి. అతడు సూరా ఫాతిహా పఠిస్తూ, చివరి ఆయతు "గైరిల్ మగ్దూబి అలైహిం వలద్దాల్లీన్" పఠించినపుడు, మీరు "ఆమీన్" అని పలకండి. మీరు అలా చేస్తే అల్లాహ్ మీ దుఆలకు స్పందిస్తాడు. అతడు తక్బీర్ పలికి రుకూ చేసినపుడు, మీరు కూడా తక్బీర్ పలికి రుకూ చేయండి. ఇమాం మీకంటే ముందు రుకూ చేస్తాడు, మరియు మీ కంటే ముందు రుకూ నుండి పైకి లేస్తాడు. కనుక అతని కంటే ముందు ఆచరించకండి. అతడు మీ కంటే ముందు రుకూ లోనికి వెళతారు కనుక, అతడు రుకూ నుండి లేచిన తరువాత మీరు ఒకింత ఆలస్యంగా రుకూ నుండి లేస్తే మీరు రుకూలో

ఉన్న సమయం, అతడు రుకూలో ఉన్న సమయంతో సమానమవుతుంది. ఇమాం "సమియల్లాహు లిమన్ హమిదహ్" (అల్లాహ్ తనను కీర్తించిన వానిని (అతని దుఆను) విన్నాడు) అని పలికితే, మీరు "రబ్బనా, లకల్ హంద్" (ఓ మా ప్రభూ! స్తుతులు, కీర్తనలు, పొగడ్తలు అన్నీ నీ కొరకే) అని పలకండి. భక్తుడు అలా పలికితే పరమ పవిత్రుడైన అల్లాహ్ ఆ భక్తుని దుఆలు, అతని మాటలు వెంటాడు; ఎందుకంటే సర్వోన్నతుడైన అల్లాహ్ స్వయంగా తన సందేశహరుని నాలుక పై నుండి ఆ మాటలు పలికించాడు – "సమియల్లాహు లిమన్ హమిదహ్" (అల్లాహ్ తనను కీర్తించిన వానిని (అతని దుఆలను) విన్నాడు) అని. ఇమాం "అల్లాహు అక్బర్" అని తక్బీర్ పలికి 'సజ్దాహ్' చేస్తే, ఆయన నాయకత్వంలో, ఆయన వెనుక ఎవరైతే నమాజు ఆచరిస్తున్నారో వారు కూడా "అల్లాహు అక్బర్" అని పలికి సజ్దాహ్ చేయాలి. ఇమాం వారి కంటే ముందు సజ్దాహ్ చేస్తాడు, మరియు వారి కంటే ముందు సజ్దాహ్ నుండి పైకి లేస్తాడు. వారు అతని తరువాత ఆచరిస్తారు కనుక, వారు సజ్దాహ్ లో గడిపిన కాలము అతడు సజ్దాహ్ లో గడిపిన కాలముతో సమానం అవుతుంది. తరువాత తషహ్హుద్ పలుకుట కొరకు కూర్చున్నపుడు, నమాజు ఆచరిస్తున్న వ్యక్తి మొదటి మాట ఇది అయి ఉండాలి: "అత్'తహియ్యాతు అత్తయ్యిబాతు, అస్సలవాతు లిల్లాహి" (పొగడ్తలు, కీర్తనలు, స్తుతులు సర్వమూ అల్లాహ్

కొరకే) – అంటే, రాజ్యము ఆయన కొరకే, రక్షణ ఆయనదే మరియు ఘనత ఆయనదే, అదే విధంగా విధిగా ఆచరించవలసిన 5 పూటల నమాజు కూడా ఆయన కొరకే. తరువాత "అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు, వ రహ్మతుల్లాహి, వ బరకాతుహు, అస్సలాము అలైనా, వ అలా ఇబాదిల్లాహి అస్సాలిహీన్" (ఓ ప్రవక్తా! మీపై శాంతి మరియు అల్లాహ్ యొక్క కరుణ ఉండుగాక, అలాగే మాపై మరియు అల్లాహ్ యొక్క ధర్మబద్ధులైన దాసులపై కూడా) అని పలికి దాసుడు అల్లాహ్ ను ప్రతి లోపము నుండి, ప్రతి కష్టము నుండి, ప్రతి వెలితి నుండి మరియు ప్రతి అవినీతి, లంచగొండితనము నుండి రక్షణ కోరుతాడు. ఆ విధంగా అభివాదములను మనం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ప్రత్యేకిస్తాము, అలాగే ధర్మబద్ధులైన అల్లాహ్ యొక్క దాసుల కొరకు కూడా ప్రత్యేకిస్తాము. ఎందుకంటే వారు అల్లాహ్ ఆదేశాలను శిరసావధించారు, అల్లాహ్ యొక్క హక్కులను, అల్లాహ్ దాసుల యొక్క హక్కులను నెరవేర్చారు. రతువాత "అష్'హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు" (నేను సాక్ష్యమిస్తున్నాను అల్లాహ్ తప్ప ఆరాధనల కొరకు వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు మరియు దాసుడు అని) సాక్ష్యము పలుకుతాము."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో తషహ్హుద్' పలుకబడే విధానాలలో ఒక విధానం వివరించబడింది.
2. ఆరాధనలకు సంబంధించిన ఆచరణలు గానీ, పలకవలసిన పదాలు కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి తప్పనిసరిగా నిరూపించబడిన బోధనల నుండి అయి ఉండాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతు ద్వారా నిరూపింపబడని ఒక్క పదాన్నైనా, ఒక్క ఆచరణ అయినా వాటిలో కొత్తగా చేర్చడానికి ఎవరికీ అనుమతి లేదు.
3. అలాగే ఇమాముతో సమానముగా (పోటీ పడుతున్నట్లుగా) ఆచరించడానికీ, లేదా అతని కంటే బాగా ఆలస్యంగా ఆచరించడానికీ అనుమతి లేదు. ఇమాము వెనుక నమాజు ఆచరిస్తున్న వ్యక్తికి ఇమాము ఏ విధంగా ఆచరిస్తున్నాడో ఆ విధంగా అనుకరించడానికి మాత్రమే అనుమతి ఉంది.
4. ఇందులో సందేశహరునిగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మత్ కు ధర్మానికి సంబంధించిన నియమాలను, బోధనలను అందజేసిన ప్రస్తావన ఉన్నది.
5. తన వెనుక నమాజు ఆచరించే వారికి ఇమాం ఒక ఉత్తమమైన నమూనా (మోడల్) వంటి వాడు. సలాహ్'కు (నమాజుకు)

సంబంధించిన ఆచరణలలో అతని మించిపోయి అతని కంటే ముందు ఆచరించుట లేక అతనితో పోల్చుకొనుట, లేక అతని కంటే బాగా ఆలస్యంగా ఆచరించుట చేయరాదు. అలాకాక ఇమాం అతడు చేయలనుకున్న ఆచరణలోనికి ప్రవేశించినాడు అని ముఖ్తదీకి ఖచ్చితంగా అర్థమైపోతే వెంటనే అతడు ఇమామ్'ను ఆ అచరణలో అనుసరించాలి. అందులో ఇమామును అనుసరించడం అతనికి సున్నత్ అవుతుంది.

6. సలాహ్'లో (నమాజులో) నమాజు ఆచరించే ముఖ్తదీలను వరుసలలో నిలబడేలా చేయుట షరియత్'లోని భాగమే.

(65097)

(161) – عَنِ ابْنَ مَسْعُودٍ رضي الله عنه قَالَ: عَلَّمَنِي رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، وَكَفِّي بَيْنَ كَفَّيْهِ، التَّشَهُّدَ، كَمَا يُعَلِّمُنِي السُّورَةَ مِنَ القُرْآنِ: «التَّحِيَّاتُ لِلَّهِ، وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ، السَّلاَمُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللَّهِ وَبَرَكَاتُهُ، السَّلاَمُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللَّهِ الصَّالِحِينَ، أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللَّهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ».

وفي لفظ لهما: «إِنَّ اللهَ هُوَ السَّلاَمُ، فَإِذَا قَعَدَ أَحَدُكُمْ فِي الصَّلاَةِ فَلْيَقُلْ: التَّحِيَّاتُ لِلَّهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ السَّلاَمُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، السَّلاَمُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِينَ، فَإِذَا قَالَهَا أَصَابَتْ كُلَّ عَبْدٍ لِلَّهِ صَالِحٍ فِي السَّمَاءِ وَالْأَرْضِ، أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ، ثُمَّ يَتَخَيَّرُ مِنَ الْمَسْأَلَةِ مَا شَاءَ». [صحيح] - [متفق عليه]

(161) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నా చేతిని తన రెండు చేతుల మధ్యకు తీసుకుని, ఖుర్'ఆన్ లోని సూరాను బోధించినట్లుగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు 'తషహ్హుద్' ను నేర్పించినారు; "అత్తహియ్యాతు లిల్లాహి, వస్సలవాతు, వత్తయ్యిబాతు, అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు, అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్, అష్'హదు అన్'లాఇలాహ ఇల్లల్లాహు, వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు, వ రసూలుహు". (కొన్ని హదీసులలో) కొన్ని పదాలున్నాయి వాటిలో "నిశ్చయంగా అల్లాహ్ – ఆయనే శాంతి ప్రదాత. కనుక నమాజులో 'ఖాయిదా' స్థితిలో మీరు ఇలా పలకండి "అత్తహియాతు లిల్లాహి, వస్సలవాతు, వత్తయ్యిబాతు, అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు, అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్". ఒకవేళ మీరు అలా పలికినట్లయితే అది భూమ్యాకాశాలలో ఉన్న నీతిమంతులైన అల్లాహ్ దాసులందరికీ అది చేరుతుంది; (తరువాత ఈ పలుకులతో పూర్తి చేయండి) "అష్'హదు అన్'లా ఇలాహ ఇల్లల్లాహు, వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు"; తరువాత దాసుడు తాను కోరిన ఏ దుఆనైనా ఎంచుకోవచ్చును." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ (రజియల్లాహు అన్హు) కు "తషహ్హుద్" పఠించడాన్ని నేర్పించినారు. అది నమాజులో పఠించబడుతుంది. ఇబ్న్ మస్'ఊద్ యొక్క ధ్యాస అంతా తన వైపు ఉండేలా, ఆయన చేతిని తన రెండు చేతుల మధ్య తీసుకుని, ఖుర్'ఆన్ లోని సూరాను బోధించినట్లుగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు కు తషహ్హుద్ పఠించడాన్ని నేర్పించినారు. తషహ్హుద్'ను బోధించడం పట్ల ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి శ్రద్ధ – వారు తషహ్హుద్ లోని ప్రతి పదమూ మరియు దాని అర్థాన్ని అదే విధంగా ఉద్దేశ్యించినారని ఏ విధంగానైతే వారు బోధించినారో – అనే విషయం అర్థమవుతున్నది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "అత్తహియ్యాతు లిల్లాహి"

"అన్ని రకాల శుభ వచనాలు, శుభాకాంక్షలు, మరియు శుభాభివందనాలు అన్నీ కేవలం అల్లాహ్ కొరకే." "అత్తహియ్యాతు" అంటే పూజ్య భావాన్ని, గౌరవాన్ని, ఆరాధనను సూచించే అన్ని రకాల వచనాలు, పదాలు మరియు ఆచరణలు అని అర్థం. అవన్నీ కూడా కేవలం సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ కు మాత్రమే అర్హమైనవి. "అస్సలవాతు" అంటే ఒక ముస్లిం ప్రతి దినము

ఆచరించే నమాజులు అని అర్థము "సలాహ్" లేక "నమాజు" పేరిట సుపరిచితమైన ఆచరణ ఇది. ఇందులో విధిగా ఆచరించవలసిన నమాజులు (ఫర్జ్ నమాజులు), మరియు స్వచ్ఛందంగా ఆచరించవలసిన నమాజులు (నఫీలు నమాజులు) ఉన్నాయి. "అత్తయ్యిబాతు" – అంటే మంచి విషయాలన్నీ. అంటే – అన్ని మంచి మాటలు, మంచి పనులు, పరిపూర్ణతను సూచించే అన్ని మంచి గుణగణాలు. ఇవన్నీ కూడా కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే అర్హమైనవి. "అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు, వ రహ్మాతుల్లాహి వ బరకాతుహు"

అంటే "ఓ ప్రవక్తా! నీపై అల్లాహ్ యొక్క శాంతి, శుభాలు, మరియు ఆయన కరుణ ఉండుగాక" అని అర్థము. అది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు అల్లాహ్'ను ప్రార్థించుట, ఆయనకు దుఆ చేయుట – ప్రతి దుఃఖము నుండి మరియు ప్రతి ఆపద మరియు హాని నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క క్షేమం కొరకు, అదే విధంగా అన్ని రకాల శుభాలలో ఆయనకు వృద్ధి కలగాలని, ప్రతి శుభము ఆయనకు సమృద్ధిగా లభించాలని దుఆ చేయుట. "అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్"

"మాపై మరియు నీతిమంతులైన అల్లాహ్ దాసులందరిపై శాంతి మరియు శుభాలు కురియుగాక" ఇది భూమ్యాకాశాలలో ఉన్న

ధర్మపరాయణుడూ, నీతిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రతి దాసుని కొరకు చేయు దుఆ. "అష్'హదు అన్'లా ఇలాహ ఇల్లల్లాహ్"

అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని నేను సాక్ష్యమిస్తున్నాను." ఆ సాక్ష్యపు వాక్యాన్ని పలకడం అంటే – అది ఒక రకమైన ఒప్పుకోలు, స్వీకృతి – అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని హృదయపూర్వకంగా ఒప్పుకుంటున్నాను మరియు దానిని స్వీకరిస్తున్నాను" అని. "వ అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు"

"మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను" అలాగే నేను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క దాసుడు అనే విషయాన్ని మరియు ఆయన తెచ్చిన సందేశము అంతిమ సందేశము అనే విషయాన్ని నేను అంగీకరిస్తున్నాను మరియు స్వీకరిస్తున్నాను.

నమాజులో ఈ విధంగా తషహ్హుద్ పలికిన తరువాత – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "నమాజు ఆచరిస్తున్న వాడు అతనికి నచ్చిన, లేక అతనికి ఇష్టమైన ఏ దుఆనైనా చేసుకోవచ్చు" అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నమాజులో తషహ్హుద్ యొక్క స్థానము – నమాజులో చివరి

సజ్దాహ్ ఆచరించిన తరువాత, మరియు మూడు రకాతుల, నాలుగు రకాతుల నమాజులలో రెండవ రకాతు తరువాత.

2. తషహ్హుద్ లో శుభకరమైన పదాలు (అత్తహియ్యాత్) పలుకుట విధి. (తషహ్హుద్'కు సంబంధించిన) సహీహ్ హదీథులలో ఉల్లేఖించబడిన 'తహియ్యాత్' పదాలలో వేటినైనా ఉచ్చరించవచ్చును అనడానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఆధారాలు ఉన్నాయి.
3. పాపపు పని లేక తప్పుడు పనికి చెందిన దుఆ చేయుట నిషేధము (హరాం). అలా కాక నమాజు ఆచరిస్తున్న వ్యక్తి, నమాజులో తనకు ఇష్టమైన ఏ దుఆనైనా చేయవచ్చును.
4. (పైకి వినబడేలా కాకుండా) దుఆ మనసులో చేయుట అభిలషణీయము.

(3096)

(162) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَدْعُو وَيَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ القَبْرِ، وَمِنْ عَذَابِ النَّارِ، وَمِنْ فِتْنَةِ المَحْيَا وَالمَمَاتِ، وَمِنْ فِتْنَةِ المَسِيحِ الدَّجَّالِ».

وفِي لَفْظٍ لِمُسْلِمٍ: «إِذَا فَرَغَ أَحَدُكُمْ مِنَ التَّشَهُّدِ الْآخِرِ، فَلْيَتَعَوَّذْ بِاللهِ مِنْ أَرْبَعٍ: مِنْ عَذَابِ جَهَنَّمَ، وَمِنْ عَذَابِ الْقَبْرِ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَمِنْ شَرِّ الْمَسِيحِ الدَّجَّالِ».

[صحيح] - [متفق عليه]

(162) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా దుఆ చేసేవారు, ఆయన ఇలా పలికేవారు: "అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ అజాబిల్ ఖబ్రి, వ మిన్ అజాబిన్నారి, వ మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి, వ మిన్ ఫిత్నతిల్ మసీహిద్దజ్జాలి"(ఓ అల్లాహ్! నేను నీ రక్షణ కోరుతున్నాను – సమాధి శిక్ష నుండి, నరకాగ్ని నుండి, జీవన్మరణాల పరీక్ష నుండి, మరియు మసీహిద్దజ్జాల్ పరీక్ష నుండి).

సహీహ్ ముస్లింలో ఉన్న హదీథులో ఇలా ఉన్నది: "మీరు నమాజులో చివరి రకాతులో తషహ్హుద్ పఠించడం పూర్తి అయిన తరువాత నాలుగు విషయాల నుండి అల్లాహ్ యొక్క రక్షణ కోరండి: నరక శిక్ష నుండి (మిన్ అజాబి జహన్నం), సమాధి శిక్ష నుండి (మిన్ అజాబిల్ ఖబ్ర్), జీవన్మరణ పరీక్షల నుండి (వ మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి), మరియు 'మసీహిద్దజ్జాల్' యొక్క కీడు నుండి (వ మిన్ షర్రిల్ మసీహిద్దజ్జాల్). [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

నమాజులో చివరి (రకాతులో) తషహ్హుద్ పూర్తి అయిన తరువాత, సలాముతో నమాజు ముగించుటకు ముందు నాలుగు విషయాల నుండి అల్లాహ్ యొక్క రక్షణ కోరుతూ దుఆ చేసేవారు; మరియు మనలను కూడా ఆ నాలుగు విషయాల నుండి అల్లాహ్ యొక్క రక్షణ కోరమని

ఆదేశించినారు.

మొదటిది: సమాధి శిక్ష నుండి (మిన్ అజాబిల్ ఖబ్ర్)

రెండవది: నరకాగ్ని శిక్ష నుండి (మిన్ అజాబిన్నార్). అది పునరుత్థానన దినమున జరుగుతుంది.

మూడవది: ఈ జీవితపు సంక్షోభాలు, పరీక్షలనుండి – అంటే నిషేధిత వాంఛల నుండి, నిషేధిత విషయాల ఆకర్షణల నుండి రక్షణ, అలాగే తప్పుదారి పట్టించే సందేహాలనుండి రక్షణ; మరియు మరణము యొక్క పరీక్షల నుండి – అంటే, మరణ ఘడియ ఆసన్నమైనపుడు కలిగే మరణ వేదన నుండి రక్షణ, అలాగే ఇస్లాం నుండి మరియు సున్నత్ నుండి దూరంగా తీసుకుని వెళ్ళే విషయాలనుండి రక్షణ, మరియు సమాధిలో దైవదూతల ప్రశ్నల నుండి రక్షణ.

నాలుగవది: 'అల్ మసీహిద్దజ్జాల్' యొక్క ఉపద్రవం నుండి రక్షణ. మసీహిద్దజ్జాల్ ఉపద్రవం ఈ ప్రపంచపు అంతిమ ఘడియలలో సంభవిస్తుంది. ఈ ఉపద్రవం ద్వారా అల్లాహ్ తన దాసులను పరీక్షిస్తాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అల్ మసీహిద్దజ్జాల్' యొక్క ఉపద్రవాన్ని మిగతా వాటితో కలిపి కాకుండా ప్రత్యేకంగా పెర్కొన్నారు – కారణం ఈ ఉపద్రవం తీసుకువచ్చే మార్గభ్రష్టత్వం, అరాచకం చాలా పెద్దది కావడమే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో పేర్కొనబడిన విధంగా అల్లాహ్ యొక్క రక్షణ కోరడం అనేది దుఆలలో అతి ముఖ్యమైనది, ఎందుకంటే ఈ దుఆలో ఈ ఇహలోకపు మరియు పరలోకపు ఉపద్రవాలు, శిక్షలు మరియు పరీక్షలనుండి అల్లాహ్ యొక్క రక్షణ కోరడం జరుగుతున్నది.
2. ఇందులో సమాధి శిక్ష ఉన్నది అనడానికి రుజువు ఉన్నది, మరియు అది (సమాధి శిక్ష) సత్యము.
3. అలాగే ఇందులో వ్యామోహాల ప్రమాదము గురించి, మరియు వాటి నుండి తప్పించుకోవడానికి అల్లాహ్ యొక్క రక్షణ కోరుట యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుస్తున్నది.
4. ఇందులో ఈ ప్రపంచపు అంతిమ దినములలో 'దజ్జాల్' రావడం సత్యము అనడానికి, మరియు అతడి రాక వల్ల ఉద్భవించే ఉపద్రవం, మార్గభ్రష్టత్వం చాలా పెద్ది అనడానికి రుజువు ఉన్నది
5. నమాజులో చివరి తషహ్హుద్ తరువాత ఈ దుఆ పఠించడం అభిలషణీయము.
6. అలాగే ఏదైనా సత్కార్యము (మంచి పని) చేసిన వెంటనే ఈ దుఆ పఠించుట కూడా అభిలషణీయము.

(3103)

(163) – عَنْ مَعْدَانَ بْنِ أَبِي طَلْحَةَ الْيَعْمَرِيُّ قَالَ: لَقِيتُ ثَوْبَانَ مَوْلَى رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَقُلْتُ: أَخْبِرْنِي بِعَمَلٍ أَعْمَلُهُ يُدْخِلُنِي اللهُ بِهِ الْجَنَّةَ؟ أَوْ قَالَ قُلْتُ: بِأَحَبِّ الْأَعْمَالِ إِلَى اللهِ، فَسَكَتَ. ثُمَّ سَأَلْتُهُ فَسَكَتَ. ثُمَّ سَأَلْتُهُ الثَّالِثَةَ فَقَالَ: سَأَلْتُ عَنْ ذَلِكَ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَقَالَ: «عَلَيْكَ بِكَثْرَةِ السُّجُودِ لِلَّهِ، فَإِنَّكَ لَا تَسْجُدُ لِلَّهِ سَجْدَةً، إِلَّا رَفَعَكَ اللهُ بِهَا دَرَجَةً، وَحَطَّ عَنْكَ بِهَا خَطِيئَةً» قَالَ مَعْدَانُ: ثُمَّ لَقِيتُ أَبَا الدَّرْدَاءِ فَسَأَلْتُهُ فَقَالَ لِي: مِثْلَ مَا قَالَ لِي: ثَوْبَانُ. [صحيح] – [رواه مسلم]

(163) – మఅదాన్ ఇబ్నె అబీ తల్హహ్ అల్ యఅమరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేత బానిసత్వము నుండి విముక్తి పొందిన సౌబాన్ రజియల్లాహు అన్హు కలిసి ఇలా అడిగాను: “నాకు ఒక ఆచరణను గురించి తెలియ జేయండి, దేనిని నేను ఆచరించినట్లయితే దాని ద్వారా అల్లాహ్ నన్ను స్వర్గములోనికి ప్రవేశింపజేస్తాడో” లేక బహుశా నేను ఇలా అన్నాను: “”అల్లాహ్ అమితంగా ఇష్టపడే ఆచరణలు ఏమిటి?” ఆయన మౌనంగా ఉండిపోయాడు. నేను మళ్ళీ ప్రశ్నించాను, ఆయన మళ్ళీ మౌనంగా ఉండిపోయాడు, నేను మూడోసారి మళ్ళీ ప్రశ్నించాను. దానికి ఆయన ఇలా అన్నాడు: “నేను ఇదే విధంగా రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రశ్నించాను. దానికి ఆయన: “అల్లాహ్ కొరకు అధికంగా సజ్దాలు చేయి; ఎందుకంటే అల్లాహ్ కొరకు చేయబడిన ప్రతి సజ్దా అతని స్థానాన్ని ఉన్నతం చేస్తుంది మరియు అతని నుండి ఒక పాపాన్ని

తొలగిస్తుంది తప్ప అది వ్యర్థం కాదు". మఅదాన్ రజియల్లాహు అన్హు ఇంకా ఇలా అన్నారు: "తరువాత నేను అబూ దర్దా రజియల్లాహు అన్హు ను కలిసాను. ఆయనను కూడా ప్రశ్నించాను. ఆయన కూడా సౌబాన్ రజియల్లాహు అన్హు పలికిన మాదిరిగానే పలికారు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను స్వర్గములోనికి ప్రవేశించడానికి కారణమయ్యే ఆచరణలు ఏవి లేక అల్లాహ్'కు ఇష్టమైన ఆచరణలు ఏవి? అని ప్రశ్నించడం జరిగింది.

ప్రశ్నించిన వ్యక్తికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చినారు: "(ఎక్కువ సలాహ్'లు (నమాజులు) ఆచరించడం ద్వారా) ఎక్కువ సజ్దాలు చేయడానికి కట్టుబడి ఉండు. ఎందుకంటే అల్లాహ్ కొరకు చేయబడిన ప్రతి సజ్దహ్ నీ స్థానాన్ని ఉన్నతం చేస్తుంది మరియు నీ నుండి ఒక పాపాన్ని తొలగిస్తుంది తప్ప అది వ్యర్థం కాదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ముస్లింలు విధిగా ఆచరించవలసిన (ఫర్జ్) నమాజులను, మరియు స్వచ్ఛంద నమాజులను (సున్నత్

మరియు నఫీల్) నిర్వహించడంలో ఆసక్తి చూపాలని కోరడం జరిగింది, ఎందుకంటే వాటి ద్వారానే ఎక్కువ సజ్దహ్'లు చేయడం జరుగుతుంది.

2. అలాగే ఇందులో సహాబాల యొక్క ధర్మావగాహనకు సంబంధించి ప్రస్తావన ఉన్నది – అల్లాహ్ యొక్క కృప మరియు కరుణ తరువాత – స్వర్గం లోనికి ప్రవేశం కేవలం ఆచరణల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.
3. అల్లాహ్'కు సజ్దాహ్ చేయడం అనేది (ఇహపరలోకాలలో) మన స్థాయి ఉన్నతం కావడానికి మరియు పాప క్షమాపణకు ఒక గొప్ప మార్గము.

(3732)

(164) – عن عَائِشَةَ رضيَ الله عنها قالتْ: إِنِّي سمعْتُ رسولَ الله صلى الله عليه وسلم يقول: «لَا صَلَاةَ بِحَضْرَةِ الطَّعَامِ، وَلَا هُوَ يُدَافِعُهُ الْأَخْبَثَانِ». [صحيح] - [رواه مسلم]

(164) – ఆయిషా రజియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించినారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "భోజనము వడ్డించి, తయారుగా ఉన్న సమయాన సలాహ్ (నమాజు) ఆచరించరాదు, లేదా కాలకృత్యములు తీర్చుకోవలసిన తీవ్రమైన అవసరం ఉన్నపుడు కూడా సలాహ్ (నమాజు) ఆచరించరాదు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

భోజనము వడ్డించి ఉన్నపుడు సలాహ్ ఆచరించడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు, ఎందుకంటే సలాహ్ ఆచరిస్తున్న వానిలో ఆ ఆహారాన్ని భుజించాలనే అపేక్ష ఉంటుంది, అతని మనసు ఆ వడ్డించబడి ఉన్న ఆహారానికే అంటుకుని ఉంటుంది.

అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు అశుద్ధ విషయాలను, విడుదల చేయవలసిన తీవ్ర అవసరం ఉన్నప్పటికీ, వాటిని ఆపి ఉంచుకుని సలాహ్ ఆచరించుటను నిషేధించినారు. అవి ఒకటి మూత్ర విసర్జన, రెండు మలవిసర్జన. ఎందుకంటే అతడి ధ్యానము వాటిని ఆపి ఉంచుకొనుటకు చేసే ప్రయత్నం పైనే ఉంటుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో నమాజు ఆచరించే వ్యక్తి, నమాజులో ప్రవేశించక ముందే – నమాజు నుండి అతని ధ్యానాన్ని మరలించే ప్రతి విషయాన్ని దూరంగా ఉంచాలని అర్థమవుతున్నది.

(3088)

(165) – عن عُثْمَانَ بْنَ أَبِي الْعَاصِ رضي الله عنه: أنه أَتَى النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: يَا رَسُولَ اللهِ، إِنَّ الشَّيْطَانَ قَدْ حَالَ بَيْنِي وَبَيْنَ صَلَاتِي وَقِرَاءَتِي يَلْبِسُهَا عَلَيَّ، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «ذَاكَ شَيْطَانٌ يُقَالُ لَهُ خِنْزَبٌ، فَإِذَا أَحْسَسْتَهُ فَتَعَوَّذْ بِاللهِ مِنْهُ، وَاتْفُلْ عَلَى يَسَارِكَ ثَلَاثًا»، قَالَ: فَفَعَلْتُ ذَلِكَ فَأَذْهَبَهُ اللهُ عَنِّي. [صحيح] - [رواه مسلم]

(165) – ఉస్మాన్ ఇబ్న్ అబీ అల్ ఆస్ రజియల్లాహు అన్హు తాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి ఇలా అన్నారని ఉల్లేఖిస్తున్నారు: "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నిశ్చయంగా షైతాన్ నాకూ, నా సలాహ్'కు (నమాజుకు), మరియు (నమాజులో) నా ఖుర్'ఆన్ పఠనానికి మధ్య వస్తున్నాడు, నా ఏకాగ్రతను భంగపరుస్తున్నాడు." దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "వాడి 'ఖింజబ్' అని పిలువబడే షైతాను. నీవు వాడి ప్రభావాన్ని గ్రహించినట్లయితే, వెంటనే (అ'ఊజు బిల్లాహ్ అని) అల్లాహ్ యొక్క శరణు కోరుకో, మరియు నీ ఎడమ వైపునకు మూడు సార్లు (ప్రతీకాత్మకంగా) ఉమ్మివేయి." నేను అలాగే చేసాను. అల్లాహ్ వాడిని నా నుండి దూరం చేసినాడు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఉస్మాన్ బిన్ అబీ అల్ ఆస్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి "ఓ ప్రవక్తా! నాకు నా సలాహ్'కు (నమాజుకు) మధ్య షైతాన్ వచ్చి నన్ను నమాజులో మనసు సంపూర్ణంగా లగ్నం చేయకుండా చేస్తున్నాడు, నా ఖుర్'ఆన్ పఠనంలో నన్ను గందరగోళానికి గురి చేస్తున్నాడు; అందులో (నేను సరిగానే

పఠిస్తున్నానా అనే) సందేహాన్ని కలుగజేస్తున్నాడు" అన్నారు. అతనితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "వాడు "ఖిన్'జబ్" అని పిలువబడే షైతాను. ఒకవేళ నీవు వాడి ప్రభావాన్ని గ్రహించినట్లయితే, అల్లాహ్ (యొక్క స్మరణ) నే గట్టిగా పట్టుకుని ఉండు, మరియు ఆయన శరణు వేడుకో. మరియు నీ ఎడమ చేయి వైపునకు మూడు సార్లు కొద్దికొద్దిగా ఉమ్మి వేయి." ఉథ్మాన్ ఇలా అన్నారు "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన విధంగానే నేను చేసాను. అల్లాహ్ వాడిని (షైతానును) నా నుండి దూరం చేసినాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా – సలాహ్'లో (నమాజులో) వినయము మరియు హృదయాన్ని లగ్నం చేసి ఆచరించుట యొక్క ప్రాధాన్యత తెలుస్తునది. అలాగే షైతాను నమాజులో పలురకాలుగా ధ్యానాన్ని మళ్ళించడానికి, సందేహాలు రేకెత్తించడానికి మరియు గందరగోళానికి గురి చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటాడని తెలుస్తున్నది.
2. నమాజులో ఉండగా షైతాను మనసులో పలురకాల ఆలోచనలు రేకెత్తించడానికి ప్రయత్నిస్తే వెంటనే అల్లాహ్ యొక్క శరణు వేడుకోవాలి, అలాగే (ప్రతీకాత్మకంగా) ఎడమచేతి వైపునకు మూడు సార్లు ఉమ్మి వేయాలి.

3. తమకు ఎదురైన ఏ పరిస్థితికైనా, ఏ సమస్య లేక సందేహానికైనా సహాబాలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరి వారి ముందు ఉంచేవారు. వారు దానికి పరిష్కారాన్ని చూపేవారు.
4. అంతిమ దినపు ఆలోచనతోనే సహబాల హృదయాలు ఎప్పుడూ సజీవంగా ఉండేవి.

(65105)

(166) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَسْوَأُ النَّاسِ سَرَقَةً الَّذِي يَسْرِقُ صَلَاتَهُ» قَالَ: وَكَيْفَ يَسْرِقُ صَلَاتَهُ؟ قال: «لَا يُتِمُّ رُكُوعَهَا، وَلَا سُجُودَهَا». [صحيح] - [رواه ابن حبان]

(166) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ప్రజలలో అతి చెడ్డగా దొంగతనం చేసేవాడు ఎవరంటే, ఎవరైతే తన సలాహ్ ను దొంగిలిస్తాడో. అక్కడున్న వారు ప్రశ్నించారు "సలాహ్ ను ఎలా దొంగిలిస్తాడు?" దానికి ఆయన ఇలా అన్నారు "అతడు తన రుకూను సంపూర్ణంగా ఆచరించడు, మరియు తన సజ్దాహ్'లను ను సంపూర్ణంగా ఆచరించడు (త్వరత్వరగా చేస్తాడు)". [దృఢమైనది] - [దాన్ని ఇబ్నె హిబ్బాన్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు

– దొంగతనం చేసేవారిలో అత్యంత హీనమైన వాడు ఎవరంటే, ఎవరైతే తన నమాజులో (సల్లాహ్ ను) దొంగతనం చేస్తాడో. ఎందుకంటే ఇతరుల ధనాన్ని దొంగిలిస్తే, దాని ద్వారా అతడు ఈ ప్రపంచములో ఏ కొద్దిగానైనా ఉపయోగం పొందగల అవకాశం ఉన్నది. ఇటువంటి దొంగ మాదిరి కాకుండా, ఇలాంటి దొంగ, తన పుణ్యఫలములో తానే దొంగతనం చేస్తున్నాడు, సలాహ్ యొక్క ప్రతిఫలములో తానే దొంగతనం చేస్తున్నాడు. అక్కడున్న వారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ను ఇలా ప్రశ్నించారు – ఎవరైనా తన సలాహ్ లో ఎలా దొంగతనం చేయగలడు? అని దానికి వారు ఇలా అన్నారు "అతడు తన రుకూను పూర్తిగా ఆచరించడు, అలాగే తన సజ్దాహ్ లను పూర్తిగా ఆచరించడు", ఆ విధంగా అతడు రుకూ నూ, సజ్దాహ్ లను (నిదానంగా, ప్రశాంతంగా కాకుండా) తొందర తొందరగా పూర్తిచేస్తాడు, వాటిని సంపూర్ణంగా ఆచరించడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో సలాహ్'ను కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ఆచరించుట యొక్క ప్రాధాన్యత, అదే విధంగా సలాహ్ యొక్క అర్కాన్ లను (మూల స్తంభాలవంటి విషయాలను) తొందర తొందరగా కాకుండా, ప్రశాంతంగా, వాటిని సంపూర్ణంగా ఆచరించుట యొక్క ప్రాధాన్యత తెలియుచున్నది.

2. తన రుకూలను మరియి సజ్దాహ్ లను ప్రశాంతంగా, సంపూర్ణంగా ఆచరించని వానిని 'దొంగ' అని అభివర్ణించడంలో అటువంటి వారి కొరకు ఒక హెచ్చరిక ఉన్నది. అలాగే అవి పవిత్ర మైన ఆచరణలు అనే హెచ్చరిక ఉన్నది.
3. నమాజులలో రుకూలను మరియు సజ్దాహ్ లను సంపూర్ణంగా (పర్'ఫెక్ట్ గా) ఆచరించుట విధి. వాటిని ఆచరించుటలో మధ్యస్థంగా ఉండాలి (మరీ తొందర తొందరగా కాకుండా, లేక మరీ ఆలస్యంగా కాకుండా – మధ్యస్థంగా).

(65100)

(167) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «أَمَا يَخْشَى أَحَدُكُمْ - أَوْ: لَا يَخْشَى أَحَدُكُمْ - إِذَا رَفَعَ رَأْسَهُ قَبْلَ الإِمَامِ، أَنْ يَجْعَلَ اللَّهُ رَأْسَهُ رَأْسَ حِمَارٍ، أَوْ يَجْعَلَ اللَّهُ صُورَتَهُ صُورَةَ حِمَارٍ». [صحيح] - [متفق عليه]

(167) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరికీ భయం లేదా – ఒకవేళ అతడు (నమాజులో) ఇమాం కంటే ముందు తల పైకి ఎత్తితే అల్లాహ్ అతడి తలను గాడిద తలగా చేస్తాడని లేక అతడి ఆకృతిని గాడిద మాదిరిగా చేస్తాడని?" [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తీవ్రమైన హెచ్చరికను గురించి ఈ విధంగా విశదీకరిస్తున్నారు: ఎవరైతే (నమాజులో) తన ఇమాము కంటే ముందు తల పైకి ఎత్తుతాడో అల్లాహ్ అతడి తలను గాడిద తలగా మారుస్తాడు, లేక అతడి రూపాన్ని గాడిదకు మాదిరిగా మారుస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇమామును అనుసరించే వానికి సంబంధించి నాలుగు పరిస్థితులను చూడవచ్చు, వాటిలో మూడు నిషేధము. అవి ఇమాముతో పోటీ పడుతున్నట్లుగా ఆచరించడం, ఇమాముతో పాటుగా ఆచరించడం, లేదా ఆచరించడంలో బాగా ఆలస్యం చేయడం. ఇవి మూడు కూడా నిషేధమే. ఇమాము వెనుక నమాజు ఆచరించే వానికి అనుమతించబడిన విషయం ఏమిటంటే – ఇమామును అనుసరించడం.
2. కనుక నమాజులో ఇమాము వెనుక ఉన్న నమాజు ఆచరిస్తున్న వ్యక్తి ఇమామును అనుసరించుట అతనిపై విధి (ఇమాము ఆచరించిన 'పిదప', ఆలస్యం చేయకుండా వెంటనే ఆచరించుట).
3. ఇందులో – ఇమాము కంటే ముందు తల పైకి ఎత్తే వాని తలను

లేదా ఆకారాన్ని గాడిద తల మాదిరిగా లేక గాడిద ఆకారం మాదిరిగా మార్చడం అనే తీవ్రమైన హెచ్చరిక ఏదైతే ఉన్నదో – అలా జరగడం అన్నివిధాలా సాధ్యమే; అతడు అలా రూపాంతరం చెందిన వాడు అవుతాడు.

(3086)

(168) – عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِذَا شَكَّ أَحَدُكُمْ فِي صَلَاتِهِ، فَلَمْ يَدْرِ كَمْ صَلَّى ثَلَاثًا أَمْ أَرْبَعًا، فَلْيَطْرَحِ الشَّكَّ، وَلْيَبْنِ عَلَى مَا اسْتَيْقَنَ، ثُمَّ يَسْجُدُ سَجْدَتَيْنِ قَبْلَ أَنْ يُسَلِّمَ، فَإِنْ كَانَ صَلَّى خَمْسًا شَفَعْنَ لَهُ صَلَاتَهُ، وَإِنْ كَانَ صَلَّى إِتْمَامًا لِأَرْبَعٍ كَانَتَا تَرْغِيمًا لِلشَّيْطَانِ». [صحيح] - [رواه مسلم]

(168) – అబూ సఈద్ అల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా తన నమాజు లో (తన నమాజులో ఉండగా) సందేహములో పడిపోతే, తను ఎన్ని (రకాతులు) ఆచరించినాడు? మూడా, నాలుగా అతనికి తెలియకపోతే – అతడు తన సందేహాన్ని (ప్రక్కకు) విసిరేసి, ఖచ్చితంగా ఎన్ని రకాతులు పూర్తి అయినాయని విశ్వసిస్తున్నాడో, దానిపై తన నమాజు ను ఆధారం చేసుకుని పూర్తి చేయాలి; తరువాత సలాం చెప్పే ముందు (సలాంతో నమాజు పూర్తి చేసే ముందు) రెండు సజ్దాలు చేయాలి. ఒకవేళ అతడు 5 రకాతులు చదివి ఉంటే, ఈ రెండు సజ్దాలు అతడి నమాజు ను (సరి సంఖ్యగా) పరిపూర్ణం చేస్తాయి. ఒకవేళ

అతడు నాలుగు (రకాతులు) చదివి ఉంటే, ఈ రెండు సజ్దాలు షైతానుకు పరాభవంగా మారుతాయి." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయాన్ని ఈ విధంగా స్పష్టపరుస్తున్నారు. నమాజు ఆచరిస్తున్న వ్యక్తి ఒకవేళ తన నమాజు లో అయోమయంలో పడిపోతే, తాను ఎన్ని రకాతులు చదివినాడో జ్ఞాపకంలేకపోతే, అంటే మూడు రకాతులు చదివినాడా లేక నాలుగు రకాతులు చదివినాడా నిర్ణయించుకోలేక పోతున్నట్లయితే, సందేహాన్ని కలిగిస్తున్న ఆ అదనపు రకాతు విషయాన్ని వదిలివేయాలి. ఇక్కడ మూడా లేక నాలుగా అనే సందేహంలో, మూడు రకాతులు అనేది ఖచ్చితమైన విషయం. కనుక అతడు నాలుగవ రకాతు చదివి చివరన నమాజును సలాం తో ముగించడానికి ముందు రెండు సజ్దాలు (సుజూద్ అస్'సహ్వ్) చేయాలి.

ఒకవేళ అతడు వాస్తవములో నాలుగు రకాతులు చదివి ఉంటే, అదనంగా చదివిన ఒక రకాతుతో మొత్తం ఐదు రకాతులు అవుతాయి. నమాజు చివరన, సలాంతో నమాజును ముగించడానికి ముందు చేసిన రెండు అదనపు సజ్దాలు ఒక రకాతుగా పరిగణించబడతాయి. ఆ విధంగా నమాజులో రకాతుల సంఖ్య బేసి, కాకుండా సరి సంఖ్య అవుతుంది. ఒకవేళ అతడు వాస్తవములో నాలుగు రకాతులే చదివి

ఉంటే అతడు నమాజును ఆచరించవలసిన విధంగానే, ఎక్కువ తక్కువ లేకుండా ఆచరించాడన్నమాట.

ఆ స్థితిలో, సలాంతో నమాజును ముగించడానికి ముందు చేసిన రెండు అదనపు సజ్దాలు (సుజూద్ అస్'సహ్వ్) షైతానుకు పరాభవంగా మారుతాయి, ఆ రెండు సజ్దాలు అతడిని పరాభవంతో, అతడి లక్ష్యం నుండి అతడిని దూరంగా తరిమివేస్తాయి. ఎందుకంటే అతడు అల్లాహ్ యొక్క దాసుడిని నమాజు'లో అయోమయానికి గురిచేసి, అతని నమాజు భంగపడేలా చేయాలని యోచించినాడు. కానీ అల్లాహ్ ఆదేశాలకు విధేయుడై ఆదమ్ కుమారుడు రెండు సజ్దాలు చేస్తూ, షైతానుకు (అతని ప్రభావానికి) అవిధేయత చూపినప్పుడు అతని నమాజు పరిపూర్ణమయ్యింది. అదే షైతాను – ఆదమ్ (అలైహిస్సలాం) కు సజ్దా చేయమని అల్లాహ్ ఆదేశించినపుడు అల్లాహ్ ఆదేశాన్ని తిరస్కరించి అవిధేయుడైనాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక వ్యక్తి తన నమాజు గురించి సందేహంలో ఉంటే, మరియు రెండు విషయాలలో ఏది వాస్తవమైనదో ఖచ్చితంగా తెలియకపోతే, అతను తన సందేహాన్ని విస్మరించి, ఖచ్చితమైనదిగా భావించిన దానిపై అమలుచేయాలి; నిశ్చయంగా ఇది తక్కువ సంఖ్యయే అవుతుంది. ఆ విధంగా

అతడు తన నమాజును పూర్తి చేసి, సలాం చెప్పే ముందు రెండు సజ్దాలు (సజ్దహ్ అస్'సహ్వ్) చేయాలి, అపుడు సలాంతో నమాజును ముగించాలి.

2. ఈ రెండు సజ్దాలు నమాజు యొక్క పరిపూర్ణతకు, మరియు షైతాన్'ను పరాభవంతో అతడి లక్ష్యం నుండి అతడిని దూరంగా తరిమివేయడానికి ఒక మార్గం.
3. ఈ హదీసులో ప్రస్తావించబడిన సందేహం లేక అనుమానం ఏదైతే ఉందో అది వాస్తవానికి 'ఖచ్చితత్వం లేని' ఒక అయోమయ స్థితి. కనుక అటువంటి స్థితిలో పడిపోతే, ఖచ్చితత్వానికి దగ్గరగా ఉన్న దానిపై అమలు చేయాలి.
4. అలాగే ఈ హదీసులో సందేహాలను, అనుమానాలను షరియత్ (లో అల్లాహ్ యొక్క) ఆదేశాలను పాటించడం ద్వారా దూరం చేసుకోవాలి అనే హితబోధ ఉన్నది.

(11231)

(169) – عَنْ وَابِصَةَ رضي الله عنه: أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رَأَى رَجُلًا صَلَّى وَحْدَهُ خَلْفَ الصَّفِّ، فَأَمَرَهُ أَنْ يُعِيدَ صَلَاتَهُ. [حسن] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(169) – వాబిసహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజులో పంక్తి వెనుక ఒంటరిగా

నిలబడి నమాజు ఆచరించడాన్ని చూసినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని ఆ నమాజు మరలా చేయమని ఆదేశించినారు."

[ప్రామాణికమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజులో ఒక వ్యక్తి పంక్తి వెనుక నిలబడి ఒంటరిగా నమాజు చేయడం చూసి, అతడిని ఆ నమాజును మరలా చేయమని ఆదేశించినారు; ఎందుకంటే ఆ విధంగా (పంక్తి విడిచి ఏకాకిగా) ఆచరించబడిన అతడి నమాజు చెల్లదు కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో జమాఅత్'తో నమాజు చేయడం కొరకు, ముందుగానే మస్జిదుకు వెళ్ళి మొదటి వరుసలలో చోటు సంపాదించడానికి ప్రయత్నించాలని, అలా కాకుండా పంక్తుల వెనుక ఒంటరిగా నిలబడి నమాజు ఆచరించి, తన నమాజును చెల్లకుండా చేసుకోరాదని ప్రోత్సహించబడుతున్నది.
2. ఇమాం ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఎవరైతే పంక్తుల వెనుక ఒంటరిగా నమాజు ఆచరించుటను మొదలుపెట్టి, జమాఅత్ రుకూ స్థితి నుండి లేవక ముందే వెళ్ళి పంక్తిలో కలిసిన వ్యక్తి ఆ రకాతును, నమాజును

తిరిగి ఆచరించవలసిన అవసరం లేదు. ఈ విషయం అబూ బక్రహ్ (రదియల్లాహు అన్హు) హదీథు ద్వారా తెలుస్తున్నది. అలాకాక పంక్తుల వెనుక ఒంటరిగా నమాజు ఆచరించినట్లయితే అతడు దానిని తిరిగి ఆచరించాలి. వాబిసహ్ (రదియల్లాహు అన్హు) యొక్క పై హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం యొక్క సాధారణత్వం ద్వారా మనకు ఈ విషయం తెలుస్తున్నది.

(11303)

(170) – عَنْ عَبْدِ اللَّهِ بنِ مسعُودٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: ذُكِرَ عِنْدَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلٌ نَامَ لَيْلَهُ حَتَّى أَصْبَحَ، قَالَ: «ذَاكَ رَجُلٌ بَالَ الشَّيْطَانُ فِي أُذُنَيْهِ، أَوْ قَالَ: فِي أُذُنِهِ». [صحيح] - [متفق عليه]

(170) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు రాత్రంతా నిద్రపోయి పగటి దాకా లేవని ఒక వ్యక్తిని గురించి ప్రస్తావించడం జరిగింది. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అతని రెండు చెవులలో షైతాను మూత్రము పోసినాడు అనో లేక అతని చెవిలో షైతాను మూత్రము పోసినాడు అనో అన్నారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు రాత్రి నిద్రపోయి, ఫజ్ర్ నమాజు కొరకు లేవకుండా, సూర్యుడు ఉదయించి పట్టపగలు అయ్యే దాకా నిద్రలేవని ఒక వ్యక్తిని గురించి ప్రస్తావించడం జరిగింది. ఆయన (స) ఇలా అన్నారు: అతడు ఎటువంటి వాడంటే అతని చెవిలో షైతాను మూత్రము పోసినవాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. షైతాను కారణంగా "ఖియాముల్లయిల్"ను (రాత్రి నమాజును) వదిలి వేయడం పట్ల ఇందులో అయిష్టత ఉన్నది. అది గర్హనీయమని తెలియుచున్నది.
2. విశ్వాసికి మరియు అల్లాహ్ పట్ల అతని విధేయతకు మధ్య షైతాను సాధ్యమైన అన్ని మార్గాలలో కాచుకుని ఉంటాడు. వాని పట్ల జాగ్రత్తగా ఉండాలి.
3. ఇమాం ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఇందులో "నమాజు కొరకు లేవకుండా" అనే అతని మాటలు, నమాజు యొక్క రకాన్ని సూచిస్తున్నాయి – అది ఒక ఒడంబడిక కావచ్చు; అంటే "ఖియాముల్లయిల్" (రాత్రి నమాజు), లేదా అతడు విధిగా ఆచరించవలసిన నమాజు కావచ్చు.

4. అత్'తయ్యిబ్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: నిద్ర యొక్క తీవ్రతను సూచించడానికి కళ్ళను ప్రస్తావించడం మరింత సముచితం అయినప్పటికీ, ఆయన (స) ప్రత్యేకంగా చెవులను ప్రస్తావించారు; ఎందుకంటే ఏదైనా విషయావగాహనలో శ్రద్ధను కనబరిచే మూలాలు చెవులు గనుక. అలాగే మూత్రమును కూడా ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది, ఎందుకంటే అది ప్రవేశించనలవి ఉన్న ఖాళీ ప్రదేశాలన్నింటిలోను తేలికగా, త్వరగా ప్రవేశిస్తుంది, మరియు సిరలలోనికి అతి త్వరగా చొచ్చుకునిపోయి, శరీరపు అంగాలన్నింటినీ సోమరిగా మార్చివేస్తుంది.

(3714)

(171) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الْجُمُعَةِ، فِيهِ خُلِقَ آدَمُ، وَفِيهِ أُدْخِلَ الْجَنَّةَ، وَفِيهِ أُخْرِجَ مِنْهَا، وَلَا تَقُومُ السَّاعَةُ إِلَّا فِي يَوْمِ الْجُمُعَةِ». [صحيح] - [رواه مسلم]

(171) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "సూర్యుడు ఉదయించే దినములలో ఉత్తమమైన దినము 'శుక్రవారము'. శుక్రవారమునాడే ఆదం అలైహిస్సలాం సృష్టించబడినారు; శుక్రవారమునాడే ఆయన స్వర్గములో ప్రవేశింపజేయబడినారు, శుక్రవారమునాడే ఆయన దాని

నుండి బయటకు తీయబడినారు; మరియు శుక్రవారమునాడు తప్ప ప్రళయ ఘడియ స్థాపించబడదు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

సూర్యుడు ఉదయించే దినములలో అత్యంత ఉత్తమమైన దినము శుక్రవారము అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తున్నారు. శుక్రవారము యొక్క ప్రత్యేకతలలో ఇవి కొన్ని: శుక్రవారము నాడు అల్లాహ్ ఆదం అలైహిస్సలాం ను సృష్టించినాడు; శుక్రవారం నాడే ఆయనను స్వర్గములో ప్రవేశింపజేసి నాడు; శుక్రవారము నాడే ఆయనను స్వర్గము నుండి బయటకు తీసి భూమి పైకి పంపినాడు; మరియు శుక్రవారమునాడు తప్ప ప్రళయ ఘడియ స్థాపించబడదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా మిగతా అన్ని దినములపై శుక్రవారము యొక్క ఘనత తెలియుచున్నది.
2. ఈ హదీసులో శుక్రవారము నాడు ఎక్కువగా సత్కార్యాలు ఆచరించుటకు, సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క కరుణను పొందుటకు సిద్ధము కావలెనని; తద్వారా అల్లాహ్ యొక్క ఆగ్రము నుండి రక్షణ పొందవలెననే ప్రోత్సాహము ఉన్నది.

3. ఈ హదీసులో పేర్కొనబడిన శుక్రవారము యొక్క ప్రత్యేకతలను గురించి కొంతమంది ఉలెమా ఇలా అన్నారు: 'ఆ ప్రత్యేకతలు ఉల్లేఖించబడినది శుక్రవారము యొక్క ఘనతను గురించి కాదు. ఎందుకంటే ఆదం అలైహిస్సలాం స్వర్గము నుండి బయటకు తీయబడం, ప్రళయ ఘడియ స్థాపించబడడం శుభప్రదమైన విషయాలు కావు కదా. మరికొంత మంది ఉలెమాలు ఇలా అన్నారు: వాస్తవానికి, అవన్నీ శుభాలే, ఘనమైన విషయాలే. ఆదం అలైహిస్సలాం ఉనికి భూమిపై అల్లాహ్ యొక్క సందేశహరుల, ప్రవక్తల మరియు సత్పురుషుల ఆవిర్భావానికి కారణమయ్యింది. అలాగే అటువంటి సత్పురుషుల ప్రతిఫలాన్ని వేగవంతం చేయుటకు, మరియు వారి కొరకు అల్లాహ్ సిద్ధం చేసి ఉంచిన గౌరవాలను వారికి ప్రసాదించుటను వేగవంతం చేయుటకు – ప్రళయఘడియ ఆవిర్భావం ఒక కారణం.

4. ఈ హదీథులో పేర్కొనబడిన ప్రత్యేకతలు మరియు ఘనతలే కాక శుక్రవారానికి సంబంధించి మరికొన్ని విశేషాలు కూడా ఉన్నాయి, అవి: శుక్రవారము నాడే ఆదం అలైహిస్సలాం క్షమించబడినారు; శుక్రవారమునాడే ఆయన మరణించినారు; అలాగే శుక్రవారము నాడు ఒక ప్రత్యేకమైన ఘడియ ఉన్నది – ఆ ఘడియలో ఏ ముస్లిం విశ్వాసి అయినా నమాజు ఆచరించి అల్లాహ్'ను ఏదైనా

కోరితే, అల్లాహ్ అతనికి దానిని ప్రసాదించకుండా ఉండడు.

5. సంవత్సరములో అన్నింటి కంటే ఉత్తమమైన దినము "అరఫా దినము"; అలాగే హజ్'లో 'ఖుర్బానీ' చేయు దినము కూడా ఉత్తమమైనదిగా భావిస్తారు; వారములో ఉత్తమమైన దినము శుక్రవారము; మరియు రాత్రులలోఉత్తమమైన రాత్రి – లైలతుల్ ఖద్ర్ రాత్రి.

(3711)

(172) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَنِ اغْتَسَلَ يَوْمَ الجُمُعَةِ غُسْلَ الجَنَابَةِ ثُمَّ رَاحَ، فَكَأَنَّمَا قَرَّبَ بَدَنَةً، وَمَنْ رَاحَ فِي السَّاعَةِ الثَّانِيَةِ، فَكَأَنَّمَا قَرَّبَ بَقَرَةً، وَمَنْ رَاحَ فِي السَّاعَةِ الثَّالِثَةِ، فَكَأَنَّمَا قَرَّبَ كَبْشًا أَقْرَنَ، وَمَنْ رَاحَ فِي السَّاعَةِ الرَّابِعَةِ، فَكَأَنَّمَا قَرَّبَ دَجَاجَةً، وَمَنْ رَاحَ فِي السَّاعَةِ الخَامِسَةِ، فَكَأَنَّمَا قَرَّبَ بَيْضَةً، فَإِذَا خَرَجَ الإِمَامُ حَضَرَتِ المَلاَئِكَةُ يَسْتَمِعُونَ الذِّكْرَ». [صحيح] - [متفق عليه]

(172) – అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "శుక్రవారము నాడు ఎవరైతే, 'జనాబత్ గుస్ల్' ఆచరించిన విధంగా తలస్నానం చేసి (నమాజు కొరకు), మొదటి ఘడియలో మస్జిదులోనికి ప్రవేశిస్తాడో అతడు (అల్లాహ్ ప్రసన్నత కొరకు) ఒక ఒంటెను 'ఖుర్బానీ' చేసిన వానితో సమానం; ఎవరైతే రెండవ ఘడియలో మస్జిదులోనికి ప్రవేశిస్తాడో అతడు ఒక ఆవును 'ఖుర్బానీ' చేసిన వానితో సమానం;

ఎవరైతే మూడవ ఘడియలో మస్జిదులోనికి ప్రవేశిస్తాడో అతడు కొమ్ములు కలిగిన ఒక పొట్టేలును 'ఖుర్బానీ' చేసిన వానితో సమానం; ఎవరైతే నాలుగవ ఘడియలో మస్జిదులోనికి ప్రవేశిస్తాడో అతడు ఒక కోడిని 'ఖుర్బానీ' చేసిన వానితో సమానం; మరియు ఎవరైతే ఐదవ ఘడియలో మస్జిదులోనికి ప్రవేశిస్తాడో అతడు ఒక గుడ్డును 'ఖుర్బానీ' చేసిన వానితో సమానం. ఎపుడైతే ఇమాం మస్జిదులోనికి ప్రవేశిస్తాడో, (మస్జిదు ద్వారముల వద్ద) హాజరుగా ఉన్న దైవదూతలు ఆయన ప్రసంగము వినడానికి వెళ్ళిపోతారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుక్రవారము నాడు 'శుక్రవారపు నమాజు' కొరకు తొందరగా వెళ్ళుట ఎంత ఘనత కలిగిన విషయమో తెలియజేస్తున్నారు. 'శుక్రవారపు నమాజు' కొరకు మస్జిదునకు త్వరగా వెళ్ళుట అనేది సూర్యుడు పూర్తిగా ఉదయించిన వెంటనే ప్రారంభమై, ఇమాం మస్జిదులోనికి ప్రవేశించేంత వరకు ఉంటుంది. ఈ సమయం మొత్తం ఐదు ఘడియలుగా ఉంటుంది. సూర్యుడు ఉదయించిన దగ్గరి నుండి ఇమాం మస్జిదులోనికి ప్రవేశించి ప్రసంగము ఇవ్వడానికి 'మెంబరు' (ప్రసంగ స్థలము) పై ఆశీనుడు అయ్యే వరకు మధ్యలో ఉన్న సమయం ఐదు భాగాలుగా

విభజింపబడుతుంది.

మొదటిది: ఎవరైతే 'జనాబత్ గుస్ల్' మాదిరిగా సంపూర్ణంగా 'గుస్ల్' చేసి (తలస్నానం చేసి), శుక్రవారపు నమాజు కొరకు ప్రత్యేకించబడిన మస్జిదునకు మొదటి ఘడియలో వెళతాడో, అతడు ఒక ఒంటెను (అల్లాహ్ ప్రసన్నత కొరకు) దానం చేసిన వానితో సమానం.

రెండవది: ఎవరైతే రెండవ ఘడియలో వెళతాడో, అతడు ఒక ఆవును దానం చేసిన వానితో సమానం.

మూడవది: ఎవరైతే మూడవ ఘడియలో వెళతాడో, అతడు కొమ్ములు కలిగిన ఒక మగ పొట్టేలును దానం చేసిన వానితో సమానం.

నాలుగవది: ఎవరైతే నాలుగవ ఘడియలో వెళతాడో, అతడు ఒక కోడిని దానం చేసిన వానితో సమానం.

ఐదవది: ఎవరైతే ఐదవ ఘడియలో వెళతాడో, అతడు ఒక గుడ్డును దానం చేసిన వానితో సమానం.

ఎపుడైతే ఇమాం 'ఖుత్బాహ్' (శుక్రవారపు ప్రసంగం) ఇవ్వడానికి మస్జిదులోనికి ప్రవేశిస్తాడో, మస్జిదు ద్వారముల వద్ద కూర్చుని ఉన్న దైవదూతలు – ఒక్కొక్కరుగా మస్జిదులోనికి ప్రవేశిస్తున్న వారి పేర్లను రాయడం ఆపి – అల్లాహ్ యొక్క స్మరణను, మరియు ప్రసంగాన్ని వినడానికి మస్జిదులోనికి వెళ్ళిపోతారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో శుక్రవారము నాడు, నమాజు కొరకు వెళ్ళడానికి ముందు సంపూర్ణంగా గుస్ల్ ఆచరించడం ప్రోత్సహించబడింది.
2. శుక్రవారము నాడు మస్జిదునకు త్వరగా వెళ్ళుట యొక్క ఘనత మొదటి ఘడియ నుండే ప్రారంభమవుతుంది.
3. మంచి పనులు చేయుటకు ముందడుగు వేయాలని ఈ హదీథులో ప్రోత్సాహం, హితబోధ ఉన్నది.
4. ఈ హదీథు ద్వారా – దైవదూతలు శుక్రవారపు నమాజునకు హాజరవుతాని, ఇమాం యొక్క ఖుత్బా వింటారని తెలియుచున్నది.
5. దైవదూతలు మస్జిదు యొక్క ద్వారముల వద్ద ఉంటారు – శుక్రవారపు నమాజు కొరకు ఎవరెవరు ముందుగా వచ్చినారో నమోదు చేస్తూ ఉంటారు.
6. ఇమాం ఇబ్న్ రజబ్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: “ఈ హదీథులో “ఎవరైతే శుక్రవారము నాడు గుస్ల్ ఆచరించి మస్జిదుకు బయలుదేరతారో....” అనే మాటలు, శుక్రవారము నాటి ప్రత్యేక గుస్ల్ సమయం సూర్యుడు ఉదయించినప్పటి నుండి మొదలై, అతడు మస్జిదునకు బయలుదేరే ముందు వరకు ఉంటుంది అనే విషయాన్ని సూచిస్తున్నాయి.

(5393)

(173) – عن ثَوْبَانَ رضي الله عنه قال: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا انْصَرَفَ مِنْ صَلَاتِهِ اسْتَغْفَرَ ثَلَاثًا، وَقَالَ: «اللَّهُمَّ أَنْتَ السَّلَامُ، وَمِنْكَ السَّلَامُ، تَبَارَكْتَ ذَا الْجَلَالِ وَالْإِكْرَامِ»، قَالَ الْوَلِيدُ: فَقُلْتُ لِلْأَوْزَاعِيِّ: كَيْفَ الْاسْتِغْفَارُ؟ قَالَ: تَقُولُ: أَسْتَغْفِرُ اللهَ، أَسْتَغْفِرُ اللهَ. [صحيح] - [رواه مسلم]

(173) – సౌబాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నమాజు ముగించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు క్షమాభిక్ష కోరుకునేవారు. తరువాత ఇలా పలికేవారు "అల్లాహుమ్మ అంతస్సలామ్, వ మిన్కస్సలామ్, తబారక్త జల్'జలాలి వల్ ఇక్రామ్" (ఓ అల్లాహ్! నీవు సంపూర్ణ శాంతివి, శాంతి, ప్రశాంతత అన్నీ నీ నుంచే; శుభాలన్నీ నీ కొరకే, ప్రతి శుభమూ నీ నుంచే; మహోన్నత, పరమ పవిత్రత, ఠీవి, వైభవము, తేజస్సు గలవాడా; మరియు కీర్తి, గౌరవం, ఘనత గలవాడా). అల్-వలీద్ ఇలా అన్నారు: "నేను అల్-ఔజాయీ ని 'అల్ ఇస్తిగ్'ఫార్' అంటే ఎలా అడగాలి?" అని ప్రశ్నించాను. దానికి ఆయన "అస్తగ్'ఫిరుల్లాహ్, అస్తగ్ఫిరుల్లాహ్" అని పలుకు" అన్నారు." (అస్తగ్ఫిరుల్లాహ్: నేను అల్లాహ్ నుండి క్షమాభిక్ష కోరుతున్నాను) [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

నమాజు ముగించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

మూడు సార్లు “అస్తగ్’ఫిరుల్లాహ్, అస్తగ్’ఫిరుల్లాహ్, అస్తగ్’ఫిరుల్లాహ్” అని పలికేవారు.

తరువాత ఆయన ఈ పదాలతో తన ప్రభువును కీర్తించేవారు: “అల్లాహుమ్మ అంతస్సలామ్, వ మిన్కస్సలామ్, తబారక్త జల్’జలాలి వల్ ఇక్రామ్”. ఎందుకంటే అల్లాహ్ – ఆయనే శాంతి, ఆయన తన గుణగణాలలో పరిపూర్ణుడు. ఎటువంటి లోపము కానీ, దోషము కానీ లేని వాడు; మిగతా ఏ విషయం నుండీ కాకుండా, ఈ ప్రపంచపు కీడు మరియు హాని నుండి, మరియు పరలోకపు కీడు మరియు హాని నుండి మీరు పరమ పవిత్రుడు అయిన ఆయన రక్షణ కోరుతారు. పరమపవిత్రుడు అయిన ఆయన (అల్లాహ్) ఈ రెండు లోకాలలో నిశ్చయంగా ఎన్నో రెట్లు శుభాలను ఉంచాడు. ఆయనే సర్వోన్నతుడు, మరియు ఆయనే దయ, కరుణ, కృప గలవాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రతి నమాజు పూర్తి అయిన తరువాత అల్లాహ్ యొక్క క్షమాభిక్ష కోరడం అభిలషణీయం, దీనిని క్రమం తప్పకుండా చేయడం అలవర్చుకోవాలి.
2. మన లోపాలను, కొరతలను పూర్తి చేయుట కొరకు, అలాగే మన విధేయతలో ఒకవేళ ఏమైనా కొరత ఉన్నట్లయితే దాని కొరకు - ఆ విధంగా ప్రతి నమాజు తరువాత అల్లాహ్ యొక్క క్షమాభిక్ష

కోరడం అభిలషణీయం.

(10947)

(174) – عَنْ أَبِي الزُّبَيْرِ قَالَ: كَانَ ابْنُ الزُّبَيْرِ يَقُولُ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ حِينَ يُسَلِّمُ: «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، لَا إِلَهَ إِلَّا اللهُ، وَلَا نَعْبُدُ إِلَّا إِيَّاهُ، لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّنَاءُ الْحَسَنُ، لَا إِلَهَ إِلَّا اللهُ مُخْلِصِينَ لَهُ الدِّينَ وَلَوْ كَرِهَ الْكَافِرُونَ» وَقَالَ: «كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُهَلِّلُ بِهِنَّ دُبُرَ كُلِّ صَلَاةٍ». [صحيح] - [رواه مسلم]

(174) – అబూ జుబైర్ రజియల్లాహు అన్హు సలాహ్ (నమాజు) ముగించిన ప్రతిసారీ ఈ విధంగా అల్లాహ్ ను స్తుతించేవారు: “లా ఇలాహ ఇల్లల్లాహు వహ్’దహు లా షరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హమ్’దు, వహువ అలా కుల్లి పైఇన్ ఖదీర్, లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహు, వలా న’బుదు ఇల్లా ఇయ్యాహు, లహున్నే’మతు, వ లహుల్ ఫధ్’లు, వ లహుథ్థనాఉల్ హసను, లా ఇలాహ ఇల్లల్లాహు, ముఖ్లిసీన, లహుద్దీన, వలౌ కరిహల్ కాఫిరూన్” (అల్లాహ్ తప్ప వేరెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు, ఆయనకు ఎవ్వరూ సాటి (సమానులు) లేరు, విశ్వసామ్రాజ్యము ఆయనదే, మరియు సకల ప్రశంసలూ ఆయనకే; ఆయన ప్రతి విషయముపై అధికారము కలవాడు. అల్లాహ్ (అనుమతి) తో తప్ప ఏ శక్తీ, సామర్థ్యము, ఆధిపత్యము సాధ్యము కాదు, అల్లాహ్ తప్ప

నిజఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు మేము కేవలం ఆయనను తప్ప వేరెవ్వరినీ ఆరాధించము, సకల సంపద, దాతృత్వము, వదాన్యత ఆయనదే, దయ, కరుణ, కటాక్షము ఆయనవే; అన్నిరకాల శ్రేష్ఠమైన, విశిష్టమైన స్తోత్రములు, ప్రశంసలూ ఆయనకే చెందుతాయి, మరియు అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. అవిశ్వాసులు ఎంత ద్వేషించినా, ఏవగించుకున్నా మా భక్తిని, అంకితభావాన్ని, సకల ఆరాధనా రీతులను కేవలం ఆయనకు మాత్రమే ప్రత్యేకించినాము). అబ్దుల్లాహ్ ఇబ్న్ అజ్జుబైర్ ఇలా అన్నారు: " సలాహ్ (నమాజు) ముగించిన ప్రతిసారీ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ పదాలతో అల్లాహ్ యొక్క ఘనతను కొనియాడేవారు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రతి ఫర్జ్ సలాహ్ ను (ప్రతి ఫర్జ్ నమాజును) సలాంతో ముగించిన తరువాత ప్రతిసారీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఘనమైన ఈ స్తోత్రాన్ని పఠించే వారు; దాని అర్థం ఏమిటంటే:

"లా ఇలాహ ఇల్లల్లాహ్" అంటే "అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజఆరాధ్యుడు ఎవరూ లేరు".

"వహ్'దహు, లా షరీకలహు" అంటే "ఆయన ఏకైకుడు", "ఆయనకు ఎవ్వరూ సాటి లేరు" అని అర్థం; అంటే ఆయన

'ఉలూహియత్'లో (ఉలూహియత్: 'సకల ఆరాధనలకు ఏకైక నిజ ఆరాధ్యుడు, అంటే ఆయన 'ఇలాహ్' కావడంలో); ఆయన 'రుబూబియత్'లో (రుబూబియత్: విశ్వ సామ్రాజ్యానికి 'ప్రభువు' (రబ్) కావడంలో, అంటే ఆయన ప్రభుతలో), మరియు ఆయన 'అస్మా వస్సిఫాత్'లో (అస్మా వస్సిఫాత్: ఆయన నామములు (పేర్లు) మరియు గుణగణములలో) తనకు సాటి, సమానులూ ఎవ్వరూ లేనివాడని అర్థము.

"లహుల్ ముల్క్" అంటే: బ్రహ్మాండమైన విస్తృతి కలిగి, సార్వజనికమైన, విశాలమైన, భూమీ మరియు ఆకాశాలు కలిగిన ఈ సంపూర్ణ బృహద్విశ్వము, అంటే ఈ భూమీ, ఆకాశాలు మరియు వాటి మధ్య నున్న ప్రతిదీ ఆయనకు చెందినదే, ప్రతిదానిపై అధికారము ఆయనదే.

"వ లహుల్ హందు" అంటే: ఆయన ఘనతకు తగిన ప్రతి విషయము నూ అల్లాహ్ ఎలాంటి లోపమూ లేని పరిపూర్ణత గలవాడు. కనుక మంచి పరిస్థితులలో గానీ, లేక చెడు పరిస్థితులలో గానీ - ప్రేమ, గౌరవం మరియు పూజ్య భావనతో చేసే పరిపూర్ణమైన ప్రతి ప్రశంస, స్తుతి ఆయనకు చెందినదే.

"వ హువ అలా కుల్లి షైఇన్ ఖదీర్" అంటే: "ఆయన ప్రతి విషయముపై అధికారము కలవాడు" అని అర్థము. అంటే, ఏ

విషయానికి సంబంధించి అయినా ఆయన శక్తి అపారమైనది, పరిపూర్ణమైనది, పరిమితులు లేనిది. ఆయన సామర్థ్యము పరిధిలో లేని ఏ విషయమూ లేదు. ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదు.

"లా హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్" అంటే: "అల్లాహ్ (అనుమతి) తో తప్ప ఏ శక్తీ, సామర్థ్యము, ఆధిపత్యము సాధ్యము కాదు" (అంటే, శక్తీ, సామర్థ్యము,ఆధిపత్యము అన్నీ అల్లాహ్'తోనే సాధ్యము) అని అర్థము. ఒక స్థితి నుండి మరొక స్థితికి లేదా ఒక పరిస్థితి నుండి మరొక పరిస్థితికి మారాలన్నా, మరియు అల్లాహ్ కు అవిధేయుడిగా ఉన్న స్థితి నుండి విధేయుడి స్థితికి చేరుకోవాలన్నా, ఆ శక్తీ సామర్థ్యము కేవలం అల్లాహ్'తోనే సాధ్యము (అంటే ఆయన వాటిని ప్రసాదిస్తేనే సాధ్యము). ఆయనే సహాయం చేసేవాడు మరియు ఆయన పైనే మన నమ్మకం, భరోసా.

"లా ఇలాహ ఇల్లల్లాహు, వలా న'బుదు ఇల్లా ఇయ్యాహు" అంటే: "అల్లాహ్ తప్ప నిజఆరాధ్యుడు ఎవరూ లేరు మరియు మేము కేవలం ఆయనను తప్ప వేరెవ్వరినీ ఆరాధించము" అని అర్థము. ఈ అర్థములో బరువు (దృష్టి) మొత్తము అల్లాహ్ యొక్క తౌహీద్ పై, మరియు తద్వారా అనేక దేవుళ్ల ఆరాధన (బహుదైవారాధన) యొక్క ఖండన అను విషయములపై కేంద్రీకృతమై ఉన్నది. అందుకనే ఆయన తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు.

“లహున్నే'మతు, వలహుల్ ఫధ్'లు” అంటే: “సకల సంపదలు, సకల శుభాలు, దాతృత్వము, వదాన్యత ఆయనదే, దయ, కరుణ, కటాక్షము ఆయనవే” అని అర్థము. అనగా, సంపదల మరియు శుభాల సృష్ఠికర్త ఆయనే, వాటి స్వామి, ప్రభువు, యజమాని ఆయనే. వాటిని తన దాసులలో తాను కోరిన వారికి, తాను తలచిన వారికి ప్రసాదించి వారిని అనుగ్రహిస్తాడు.

“వ లహుస్సనాఉల్ హసను” అంటే: “అన్నిరకాల శ్రేష్ఠమైన, విశిష్టమైన స్తోత్రములు, ప్రశంసలూ ఆయనకే చెందుతాయి” అని అర్థము. అంటే స్వయంగా ఆయన అస్తిత్వానికి సంబంధించి, ఆయన గుణగణములకు సంబంధించి, ఆయన శుభాలకు సంబంధించి, ఆయన ఘనతకు సంబంధించి - ఏ స్థితిలోనైనా, ఏ సందర్భములోనైనా చేసే అన్నిరకాల శ్రేష్ఠమైన, విశిష్టమైన స్తోత్రములు, ప్రశంసలూ ఆయనకే చెందుతాయి.

“లా ఇలాహ ఇల్లల్లాహు, ముఖ్లిసీన, లహుద్దీన” అంటే: "అల్లాహ్ తప్ప నిజఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. మా భక్తిని, అంకితభావాన్ని, సకల ఆరాధనా రీతులను కేవలం ఆయనకు మాత్రమే ప్రత్యేకించినాము” అని అర్థము. అనగా, కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించేవారు (మువహ్హిదీన్ - ఏకదైవారాధకులు) తమ భక్తిని, అంకితభావాన్ని, సకల ఆరాధనా రీతులను ఎటువంటి ప్రదర్శనా భావము లేకుండా,

ఎలాంటి కపటత్వము లేకుండా ఆయనకు మాత్రమే ప్రత్యేకిస్తారు.

"వలౌ కరిహల్ కాఫిరూన్" అంటే: "అవిశ్వాసులు ఎంత ద్వేషించినా, ఏవగించుకున్నా" అని అర్థము. అనగా, అనేక దేవుళ్లను కాకుండా కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించుటలో దృఢత్వాన్ని, స్థిరచిత్తాన్ని కలిగి ఉండుట - అలా చేయడం అవిశ్వాసులకు ఎంత అయిష్టమైనదైనా సరే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. విధిగా ఆచరించవలసిన ప్రతి (ఫర్జ్) నమాజు ముగిసిన వెంటనే ఈ విధంగా, ఈ పదాలతో అల్లాహ్ స్తుతించుట అభిలషణీయం.
2. అవిశ్వాసులకు ఎంత భరించలేనిదిగా అనిపించినా, వారికి ఎంత అయిష్టమైనది అయినా ఒక విశ్వాసి (ముస్లిం) తన ధర్మాన్ని అనుసరించడాన్ని, తన ధర్మపు అన్ని ఆచారవ్యవహారాలు ఆచరించడాన్ని గర్వంగా భావిస్తాడు.
3. హదీసులో ఈ పదము వచ్చినట్లయితే: "దుబురిస్సలాహ్" – దీని అర్థము "సలాహ్ చివరన" అని అర్థము. (దుబురి – ఈ పదానికి చివరి భాగము, అంచు, చివర, ఆఖరు అనే అర్థాలున్నాయి). ఒకవేళ హదీసులో ఈ పదము (దుబురిస్సలాహ్) ఉల్లేఖించబడి, ఆ హదీసులో జిక్ర్ (స్తుతి, స్తోత్రము) యొక్క ప్రస్తావన ఉన్నట్లయితే అది నమాజులో సలాం తరువాత ఆ జిక్ర్ చేయాలని

అర్థము. ఒకవేళ ఆ హదీసులో దుఆ యొక్క ప్రస్తావన ఉన్నట్లయితే అది సలాం కంటే ముందు చేయాలని అర్థము.

(6203)

(175) – عَنْ وَرَّادٍ كَاتِبِ الْمُغِيرَةِ بْنِ شُعْبَةَ قَالَ: أَمْلَى عَلَيَّ الْمُغِيرَةُ بْنُ شُعْبَةَ فِي كِتَابٍ إِلَى مُعَاوِيَةَ: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَقُولُ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ مَكْتُوبَةٍ: «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، اللَّهُمَّ لَا مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلَا يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ». [صحيح] - [متفق عليه]

(175) – అల్-ముగీరహ్ ఇబ్న్ షు'బహ్ రజియల్లాహు అన్హు యొక్క లేఖకుడు వర్రాద్ ఉల్లేఖనం : "ముగీరహ్ ఇబ్న్ షు'బహ్ రజియల్లాహు అన్హు ఇలా నాకు చెబుతూ నా చేత ము'ఆవియహ్ రజియల్లాహు అన్హు కు ఇలా ఒక లేఖ వ్రాయించినారు "ప్రతి ఫర్జ్ సలాహ్ (నమాజు) తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు "లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హందు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్; అల్లాహుమ్మ లా మాని'అ, లిమా అ'అతైత, వలా ము'తియ లిమా మన'త, వలా యన్'ఫఉ జల్'జద్ది మిన్కల్ జద్దు" (అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, ఆయన ఏకైకుడు, ఆయనకు సాటి ఎవరూ లేరు, విశ్వ సామ్రాజ్యము ఆయనకు చెందినదే, సకల స్తోత్రములూ ఆయనకు చెందినవే, ఆయన సర్వసమస్తము పై

ఆధిపత్యము, అధికారము కలవాడు. ఓ అల్లాహ్! నీవు ప్రసాదించదలిచిన దానిని ఎవరూ ఆపలేరు, నీవు ఆపివేసిన దానిని ఎవరూ ప్రసాదించలేరు. ఐశ్వర్యవంతునికి అతనిసంపద, నీకు వ్యతిరేకంగా దేనికీ పనికిరాదు.)" [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసు ద్వారా – ప్రతిఫర్జ్ నమాజు తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా పలికే వారని తెలుస్తున్నది: ""లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హందు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్; అల్లాహుమ్మ లా మాని'అ, లిమా అ'అతైత, వలా ము'తియ లిమా మన'త, వలా యన్'ఫఉ జల్'జద్ది మిన్కల్ జద్దు"

అంటే దాని అర్థము – అల్లాహ్ యొక్క ఏకత్వమును తెలిపే పదాలైన "లా ఇలాహ, ఇల్లల్లాహ్" ను నేను ధృవపరుస్తున్నాను, నిజమైన ఆరాధనను నేను కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేక పరుస్తాను, (అల్లాహ్ గాక) వేరే ఇంకెవరికీ ప్రత్యేకించడానికి నిరాకరిస్తాను, అల్లాహ్ తప్ప ఆరాధనలకు నిజఆరాధ్యుడు ఎవరూ లేరు అని నేను ధృవపరుస్తున్నాను ఈ విశ్వ సామ్రాజ్యము యొక్క సంపూర్ణ సార్వభౌమాధికారం కేవలం ఆయనదే, ఆకాశాలు మరియు భూమి యందు నివసించే జనుల స్తోత్రములన్నిటికీ కేవలం ఆయన మాత్రమే

హక్కు గలవాడు, ఎందుకంటే ఆయన ప్రతి విషయముపై ఆధిపత్యము, అధికారము గలవాడు. అల్లాహ్ (ఎవరికైనా) ఏమైనా ప్రసాదించదలచినా, లేక ఆపివేయ దలచినా ఎవరూ దానిని రద్దు చేయలేరు, (ఎవరికైనా) సంపదలు ఏవీ ఉపయోగపడజాలవు, అతని సత్కార్యములు తప్ప.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నమాజు ముగిసిన తరువాత ఈ జిక్ర్ స్మరణ వాక్యాలు పలకడం అభిలషణీయమైన ఆచరణ. ఎందుకంటే ఇందులో తౌహీద్ గురించి పదాలు మరియు అల్లాహ్ ను స్తుతించే పదాలు ఉన్నాయి.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రకారం నడుచుకోవడానికి మరియు దానిని వ్యాప్తి చెందించడానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలి

(65102)

(176) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَنْ سَبَّحَ اللهَ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ ثَلَاثًا وَثَلَاثِينَ، وَحَمِدَ اللهَ ثَلَاثًا وَثَلَاثِينَ، وَكَبَّرَ اللهَ ثَلَاثًا وَثَلَاثِينَ، فَتِلْكَ تِسْعَةٌ وَتِسْعُونَ، وَقَالَ: تَمَامَ الْمِائَةِ: لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ غُفِرَتْ خَطَايَاهُ وَإِنْ كَانَتْ مِثْلَ زَبَدِ الْبَحْرِ».

[صحيح] - [رواه مسلم]

(176) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి, ఆయన ఇలా పలికినారు: "ఎవరైతే (ప్రతిరోజు విధిగా ఆచరించ వలసిన) ప్రతి నమాజు తరువాత ముప్పై మూడు సార్లు "సుబ్'హానల్లాహ్" అని, ముప్పై మూడు సార్లు "అల్'హందులిల్లాహ్" అని, ముప్పై మూడు సార్లు "అల్లాహు అక్బర్" అని ఉచ్చరిస్తాడో, అవి మొత్తం తొంభైతొమ్మిది అవుతాయి"; ఆయన ఇంకా ఇలా అన్నారు: "వాటిని "లాఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లాషరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హమ్దు, వహువ అలాకుల్లి షైఇన్ ఖదీర్" అని ఉచ్చరించి మొత్తం వందగా పూర్తి చేస్తాడో, అతని పాపాలన్నీ క్షమించివేయబడతాయి, అవి సముద్రపు నురగ అంత అధికంగా ఉన్నా సరే." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: 'విధిగా ఆచరించవలసిన ప్రతి నమాజు తరువాత ఎవరైతే ఈ క్రింది విధంగా ఉచ్చారిస్తారో:

"సుబ్'హానల్లాహ్" అని ముప్పైమూడు సార్లు, అంటే దాని అర్థం "అల్లాహ్ లోపాలకు అతీతమైన వాడు" అని;

అలాగే "అల్'హమ్దులిల్లాహ్" అని ముప్పైమూడు సార్లు, అంటే దాని అర్థం "అన్ని రకాల స్తుతులు, ప్రశంసలు అన్నీ కేవలం అల్లాహ్ కొరకు

మాత్రమే" అని; అంటే ఆయనపై ప్రేమతో, ఆయనను మహిమ పరచడం, దానితో పాటు ఆయన యొక్క పరిపూర్ణ గుణ,లక్షణాలతో ఆయనను స్తుతించడం.

అలాగే "అల్లాహు అక్బర్" అని ముప్పైమూడు సార్లు, అంటే దాని అర్థం అల్లాహ్ అన్నిటి కంటే మరియు అందరి కంటే గొప్పవాడు మరియు ఘనమైన వాడు, దివ్యమైనవాడు అని అర్థం – అలా ఉచ్చరించి;

వాటిని ఈ పదాలతో వాటి సంఖ్య మొత్తం వంద పూర్తి అయ్యేలా చేయాలి: "లాఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లాషరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హందు, వహువ అలాకుల్లి ష్షైఇన్ ఖదీర్" (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, ఆయన అద్వితీయుడు (ఏకైకుడు); తనకు సమానం గానీ, సాటి గానీ, భాగస్వాములు గానీ ఎవరూ లేని వాడు, విశ్వ సామ్రాజ్యం ఆయనదే, ప్రశంసలు, పొగడ్తలు అన్నీ ఆయనకే చెందుతాయి, ఆయన ప్రతి విషయంపై అధికారం గలవాడు) – అంటే దాని అర్థము: ఏకైకుడూ, తన ప్రభుతలో సాటి గానీ, భాగస్వామి గానీ ఎవరూ లేని వాడు అయిన అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు ఆయనే లోపాలకు అతీతుడు, పరమ పవిత్రుడు, మరియు విశ్వసామ్రాజ్యంపై సంపూర్ణ ఆధిపత్యం గలవాడు. మరియు ఆయనే అందరికంటే ఎక్కువగా ప్రశంసలు, ప్రేమ మరియు గౌరవాలకు అర్హుడు. ఆయన

సర్వశక్తిమంతుడు, సమర్థుడు మరియు ఏ విషయామూ ఆయనను అశక్తుని, నిస్సహాయుని చేయలేదు; ఆయన శక్తిని అధిగమించగలిగినది ఏదీ లేదు.

ఎవరైతే అలా పలికి వంద పూర్తి చేస్తారో, అతడి పాపాలన్నీ తుడిచివేయబడతాయి, అతడు క్షమించబడతాడు; అతడి పాపాలు సముద్రం ఉప్పొంగినప్పుడు మరియు ఉధృతంగా ఉన్నప్పుడు పైకి లేచే తెల్లని నురుగ లాగా ఎంత అధికంగా ఉన్నప్పటికీ.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ పదాలను, విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్ తరువాత (ప్రతి ఫర్జ్ సలాహ్ తరువాత), పఠించాలని సిఫారసు చేయబడుతున్నది.
2. మన పాపములు క్షమించబడుటకు ఈ పదాలు పఠించడం కూడా ఒక కారణం కాగలదు.
3. ఇందులో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఘనత, ఆయన యొక్క గొప్ప దయ, కరుణ మరియు క్షమాశీలత తెలుస్తున్నాయి.
4. విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్ తరువాత చేయు ఈ స్మరణ పాప క్షమాపణ కొరకు ఒక కారణం: అంటే దాని అర్థము, ఈ స్మరణ చిన్నచిన్న పాపములకు పరిహారంగా మారుతుంది; పెద్ద

పాపముల కొరకు పశ్చాత్తాపపడాలి, పశ్చాత్తాపము మాత్రమే పెద్ద పాపములకు పరిహారంగా మారుతుంది.

(10948)

(177) – عَنْ أَبِي أُمَامَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَنْ قَرَأَ آيَةَ الْكُرْسِيِّ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ مَكْتُوبَةٍ لَمْ يَمْنَعْهُ مِنْ دُخُولِ الْجَنَّةِ إِلَّا أَنْ يَمُوتَ».

[صحيح] - [رواه النسائي في الكبرى]

(177) – అబూ ఉమామహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్ తరువాత ఎవరైతే "ఆయతుల్ కుర్సీ" పఠిస్తాడో, మరణం తప్ప, అతడిని స్వర్గములో ప్రవేశించడం నుండి ఏమీ నిషేధించదు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసినారు: ఎవరైతే, విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్ తరువాత (ప్రతి ఫర్జ్ నమాజు తరువాత), ఆయతుల్ కుర్సీ పఠిస్తాడో, అతడు స్వర్గములో ప్రవేశించడం నుండి చావు తప్ప మరింకేమీ అడ్డుకోలేదు. ఆ ఆయతు సూరహ్ అల్ బఖరహ్ లో ఉంది. అందులో అల్లాహ్ ఇలా అంటున్నాడు: {"అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్

హయ్యుల్ ఖయ్యూం, లా త'ఖుజుహు, సినతు వలా నౌం, లహు మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ద్, మన్'జల్లజీ యష్'ఫఉ, ఇందహు, ఇల్లా బిఇజ్'నిహి, యా'లము మాబైన ఐదీహిమ్, వమా ఖల్ఫహుమ్, వలా యుహీతూన బి ష్తైఇమ్ మిన్ ఇల్మిహి, ఇల్లా బిమా షాఅ, వసిఅ కుర్సియ్యుహు స్సమావాతి వల్ అర్ద్, వలా యఊదుహు హిఫ్జుహుమా, వహువల్ అలియ్యుల్ అజీమ్"}

[అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన సజీవుడు, విశ్వ వ్యవస్థకు ఆధారభూతుడు, ఆయనకు కునుకు రాదు మరియు నిదుర రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే. ఆయన సమ్ముఖంలో – ఆయన అనుజ్ఞ లేకుండా – సిఫారసు చేయగల వాడెవడు? వారి ముందు ఉన్నదీ మరియు వారి వెనుక నున్నదీ అన్నీ ఆయనకు బాగా తెలుసు. మరియు ఆయన కోరితే తప్ప, ఆయన జ్ఞానవిశేషాలలో ఏ విషయమునూ వారు గ్రహించజాలరు. ఆయన కుర్సీ ఆకాశాలనూ మరియు భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఏ మాత్రం అలసట కలిగించదు. మరియు ఆయన మహోన్నతుడు, సర్వోత్తముడు.] (సూరహ్ అల్ బఖరహ్ 2:255) (సూరహ్ అల్ బఖరహ్ 2:255)

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో అతి ఉత్కృష్టమైన ఆయతు యొక్క ఘనత

తెలియుచున్నది; ఈ ఆయతులో అల్లాహ్ యొక్క అందమైన పేర్లు మరియు ఆయన మహోన్నతమైన గుణగణాలు ఉన్నాయి.

2. విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్ తరువాత (ప్రతి ఫర్జ్ నమాజు తరువాత) ఈ మహోన్నతమైన ఆయతు పఠించాలని సిఫారసు చేయబడుతున్నది.
3. స్వర్గములో ప్రవేశించడానికి సత్కార్యాలు చేయుట ఒక కారణం అవుతుంది.

(10950)

(178) – عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ: حَفِظْتُ مِنَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَشْرَ رَكَعَاتٍ: رَكْعَتَيْنِ قَبْلَ الظُّهْرِ، وَرَكْعَتَيْنِ بَعْدَهَا، وَرَكْعَتَيْنِ بَعْدَ المَغْرِبِ فِي بَيْتِهِ، وَرَكْعَتَيْنِ بَعْدَ العِشَاءِ فِي بَيْتِهِ، وَرَكْعَتَيْنِ قَبْلَ صَلاَةِ الصُّبْحِ، وَكَانَتْ سَاعَةً لاَ يُدْخَلُ عَلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِيهَا، حَدَّثَتْنِي حَفْصَةُ أَنَّهُ كَانَ إِذَا أَذَّنَ المُؤَذِّنُ وَطَلَعَ الفَجْرُ صَلَّى رَكْعَتَيْنِ، وَفِي لَفْظٍ: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يُصَلِّي بَعْدَ الْجُمُعَةِ رَكْعَتَيْنِ. [صحيح] - [متفق عليه بجميع رواياته]

(178) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది రకాతులు నాకు గుర్తున్నాయి. జుహ్ర్ నమాజుకు ముందు రెండు రకాతులు, (జుహ్ర్ నమాజు) తరువాత రెండు రకాతులు, మగ్రిబ్ నమాజు తరువాత వారు తన ఇంటిలో రెండు రకాతులు ఆచరించుట, మరియు ఇషా నమాజు తరువాత వారు తన

ఇంటిలో రెండు రకాతులు ఆచరించుట, మరియు ఫజ్ర్ నమాజుకు ముందు రెండు రకాతులు ఆచరించుట నాకు గుర్తున్నాయి, మరియు ఆ సమయములో ఎవరూ ఆయన ఉన్న ఇంటిలో ప్రవేశించేవారు కారు.
[దృఢమైనది] - [ముత్తఫఖున్ అలైహి బిజమీయి రివాయాతిహి]

వివరణ:

ఈ హదీసులో అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా : 'స్వచ్ఛందంగా ఆచరించే నమాజులలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి తాను పది రకాతుల నమాజులను గుర్తుంచుకున్నానని, వాటిని సునన్ అర్'రవాతిబ్ అంటారని' వివరిస్తున్నారు. అవి: జుహ్ర్ సలాహ్ (నమాజు)కు ముందు రెండు రకాతులు, జుహ్ర్ నమాజు తరువాత రెండు రకాతులు, మగ్రిబ్ నమాజు తరువాత తన ఇంటిలో రెండు రకాతులు, ఇషా నమాజు తరువాత తన ఇంటిలో రెండు రకాతులు, మరియు ఫజ్ర్ నమాజుకు ముందు రెండు రకాతులు. ఆవిధంగా అవి మొత్తం పది రకాతులు. అలాగే జుమా దినము నాడు (శుక్రవారము నాడు) జుమా నమాజు తరువాత రెండు రకాతులు ఆయన (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో స్వచ్ఛందంగా ఆచరించే నమాజుల పట్ల శ్రద్ధ

వహించాలని హితబోధ ఉన్నది.

2. అలాగే సున్నతు నమాజులను ఇంటిలో కూడా ఆచరించవచ్చును అనుటకు ఇందులో అనుమతి లభిస్తున్నది.

(3062)

(179) – عَنْ عَائِشَةَ أُمِّ الْمُؤْمِنِينَ رَضِيَ اللَّهُ عَنْهَا: أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ لَا يَدَعُ أَرْبَعاً قَبْلَ الظُّهْرِ وَرَكْعَتَيْنِ قَبْلَ الْغَدَاةِ. [صحيح] - [رواه البخاري]

(179) – విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా (రదియల్లాహు అన్హా) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహ్ర్ సలాహ్ కు ముందు నాలుగు (రకాతులు), మరియు ఫజ్ర్ సలాహ్'కు ముందు రెండు రకాతులు నమాజు ఆచరించడాన్ని ఎన్నడూ విడిచి పెట్టలేదు." **[దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]**

వివరణ:

ఈ హదీథులో ఆయిషా (రదియల్లాహు అన్హా) : తన ఇంటిలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛందంగా ఆచరించవలసిన నమాజులను ఎన్నడూ విడిచి పెట్టలేదని, ఆయన నిరంతరం వాటిని ఆచరించేవారని తెలియ జేస్తున్నారు; జుహ్ర్ సలాహ్ కు ముందు రెండు-రెండు రకాతులుగా నాలుగు రకాతుల సున్నత్ సలాహ్, మరియు ఫజ్ర్ సలాహ్ కు ముందు రెండు రకాతుల సున్నత్ సలాహ్ నిరంతరం ఆచరించేవారని తెలియజేస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. జుహ్ర్ సలాహ్ కు ముందు నాలుగు రకాతులు సున్నత్ సలాహ్, మరియు ఫజ్ర్ సలాహ్ కు ముందు రెండు రకాతుల సున్నత్ సలాహ్ నిరంతరం ఆచరించడం అభిలషణీయము.
2. స్వచ్ఛంద నమాజులను (సున్నత్ మరియు నఫీల్ నమాజులను) ఇంటిలో ఆచరించుట ఉత్తమం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆవిధంగా ఇంటిలోనే ఆచరించేవారు కనుకనే ఆయిషా (రదియల్లాహు అన్హా) దానిని గురించి ఉల్లేఖించినారు.

(11249)

(180) – عَنْ عَبْدِ اللهِ بْنِ مُغَفَّلٍ رضي الله عنه قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: «بَيْنَ كُلِّ أَذَانَيْنِ صَلَاةٌ، بَيْنَ كُلِّ أَذَانَيْنِ صَلَاةٌ» ثُمَّ قَالَ فِي الثَّالِثَةِ: «لِمَنْ شَاءَ».

[صحيح] - [متفق عليه]

(180) – అబ్దుల్లాహ్ బిన్ ముఘఫ్ఫల్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నమాజు కొరకు ఇవ్వబడే రెండు పిలుపులకు మధ్య (అదాన్ మరియు ఇఖామత్ ల మధ్య) నమాజు ఉన్నది; నమాజు కొరకు ఇవ్వబడే రెండు పిలుపులకు మధ్య నమాజు ఉన్నది" తరువాత మూడవసారి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "ఎవరైతే చదవాలనుకుంటున్నారో వారి కొరకు" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ప్రతి అదాన్ మరి ఇఖామత్'ల మధ్య నఫీల్ నమాజు ఉన్నది. ఈ విషయాన్ని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు పునరావృతం చేసినారు. మూడవసారి – ఎవరైతే అదాన్ మరియు ఇఖామత్ లమధ్య నమాజు చదవాలుకుంటున్నారో ఇది వారి కొరకు - అని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సూచించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రతి అదాన్ మరియు ఇఖామత్'ల మధ్య నమాజు ఆచరించుట అభిలషణీయం.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన మాటను పునరావృతం చేయడంలో వారి మార్గదర్శకం ఉన్నది - అక్కడ ఉన్నవారు ఆ విషయాన్ని వినేలా చేయడం మరియు ఆయన చెప్పే దాని యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ఉద్దేశ్యం.
3. హదీథులో 'రెండు పిలుపులు' అనే మాటలకు అర్థం: అదాన్ మరియు ఇఖామత్. అరబీ భాషలో ఈ విధంగా జంట పదాలను వాడడం లో ముఖ్య ఉద్దేశ్యం వాటిని నొక్కి చెప్పడం, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం. ఉదాహరణకు "అల్'ఖమరైన్"

(రెండు చంద్రుళ్ళు – సూర్యుడు మరియు చంద్రుడు); "అల్'ఉమరైన్" (ఇద్దరు ఉమర్'లు – అబూబక్ర్ (రదియల్లాహు అన్హు) మరియు ఉమర్ బిన్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు).

4. "అల్ అదాన్" ఇది నమాజు యొక్క సమయం మొదలైందని ప్రకటించడం; "అల్ ఇఖామత్" సామూహిక నమాజు ప్రారంభమవుతున్నది అని ప్రకటించడం.

(65479)

(181) – عَنْ أَبِي قَتَادَةَ السَّلَمِيِّ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ قَبْلَ أَنْ يَجْلِسَ». [صحيح] – [متفق عليه]

(181) – అబీ ఖతాదా అస్'సలమీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా మస్జిదులోనికి ప్రవేశిస్తే, అతడు కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు (తహియ్యతుల్ మస్జిద్ నమాజు) ఆచరించాలి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధిస్తున్నారు – ఎవరైనా ఏ సమయములోనైనా, ఎందుకొరకైనా మస్జిదుకు వచ్చి అందులోనికి ప్రవేశించినట్లయితే, అతడు మస్జిదులో

కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు ఆచరించాలి - ఆ రెండు రకాతుల నమాజు 'తహియ్యతుల్ మస్జిద్' (మస్జిదునకు గౌరవ సూచకంగా చేయబడే నమాజు) అనబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'తహియ్యతుల్ మస్జిదు' గా మస్జిదులో కూర్చునే ముందు రెండు రకాతుల నమాజును ఆచరించుట అభిలషణీయము (ముస్తహబ్).
2. ఈ నమాజు, మస్జిదులోనికి (నమాజు కొరకైనా, లేక ఏ ఇతర పని కొరకైనా) ప్రవేశించి, మస్జిదులోపల కూర్చోదలచిన వారికి మాత్రమే వర్తిస్తుంది. అలాగాక మస్జిదులోనికి ప్రవేశించి, కొద్ది సేపటిలో కూర్చోకుండానే బయటకు వెళ్ళిపోయే వారికి వర్తించదు.
3. భక్తుడు మస్జిదులోనికి ప్రవేశించినపుడు, ప్రజలు మరియు ఇమాము సామూహిక నమాజు ప్రారంభించేసి ఉండినట్లయితే, అతడు తహియ్యతుల్ మస్జిదు నమాజు ఆచరించవలసిన అవసరం లేదు. (అతడు నేరుగా జమాతులోనికి ప్రవేశించాలి).

(65091)

(182) – عن أَبِي هُرَيرةَ رضي الله عنه أَنَّ رسولَ الله صلى الله عليه وسلمَ قال: «إذا قُلْتَ لِصَاحِبِكَ: أَنْصِتْ، يومَ الجُمُعَةِ، والْإِمامُ يَخْطُبُ، فَقَدْ لَغَوْتَ». [صحيح] - [متفق عليه]

(182) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "శుక్రవారము నాడు ఇమాం ఖుత్బా ప్రసంగము ఇస్తూ ఉండగా, నీవు నీ ప్రక్కన కూర్చుని ఉన్న తోటివాడిని "మౌనంగా ఉండు" అని అంటే నీవు పెద్ద పొరపాటు చేసినవాడవు అవుతావు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "శుక్రవారనాడు 'ఖుత్బతుల్ జుమ్'అహ్' (జుమా ప్రసంగము) వినుట కొరకు హాజరైన వారు విధిగా ఆచరించవలసిన మర్యాద ఏమిటంటే వారు జుమా ప్రసంగాన్ని శ్రద్ధగా వినడం" అని వివరిస్తున్నారు. అంటే ఇమాం ప్రసంగాన్ని శ్రద్ధగా వినడం, అందులో చేయబడే సూచనలపై, హెచ్చరికలపై లోతుగా ఆలోచించడం, అవగాహన చేసుకోవడం, అలాగే ఇమాం ప్రసంగిస్తూ ఉండగా ఒక చిన్న మాటైనా సరే మాట్లాడకుండా ఉండటం ఉత్తమం. మీ ప్రక్కవాడిని "మౌనంగా ఉండు" అని, లేక "వినుు" అని అన్నా కూడా అతడు జుమా నమాజు యొక్క ఘనతను కోల్పోయిన వాడవుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇమాం యొక్క జమా ప్రసంగాన్ని వింటున్న సమయములో చెడును ఖండించడం, సలాంకు జవాబు చెప్పడం, ఎవరైనా తుమ్మి 'అల్-హందులిల్లాహ్' అని పలికితే దానికి జవాబు పదాలు పలకడం ఇవన్నీ కూడా నిషేధమే.
2. ఈ నిషేధానికి ఉన్న ఒకే ఒక మినహాయింపు ఏమిటంటే, ఎవరైనా ఇమాంతో మాట్లాడ దలుచుకున్నా లేక ఇమాం (తన ఎదుట హాజరుగా ఉన్నవారిలో) ఎవరితోనైనా మాట్లాడ దలుచుకున్నా – అలా చేయవచ్చు.
3. జుమా దినమునాడు ఇవ్వబడే రెండు ఖుత్బాల నడుమ ఉండే విరామ సమయములో, అవసరమైతే మాట్లాడవచ్చు.
4. ఖుత్బాలో ఇమాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేరును ప్రస్తావించినట్లయితే 'సల్లల్లాహు అలైహి వసల్లం' అని పలుకవచ్చును; అయితే ఉచ్ఛ స్వరములో కాకుండా నెమ్మదిగా లోలోపలే అనాలి. ఇదే నియమం ఇమాం దుఆ చేస్తున్నట్లయితే 'ఆమీన్' అని పలకడానికి కూడా వర్తిస్తుంది.

(3107)

(183) – عن عمران بن حصين رضي الله عنه قال: كَانَتْ بِي بَوَاسِيرُ، فَسَأَلْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ الصَّلَاةِ، فَقَالَ: «صَلِّ قَائِمًا، فَإِنْ لَمْ تَسْتَطِعْ فَقَاعِدًا، فَإِنْ لَمْ

تَسْتَطِعْ فَعَلَى جَنْبٍ». [صحيح] - [رواه البخاري]

(183) – ఇమ్రాన్ బిన్ హుస్సైన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను మొలల వ్యాధితో బాధపడుతున్నాను. నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను నా నమాజు గురించి ప్రశ్నించాను. దానికి వారు ఇలా అన్నారు." "నిలబడి ఆచరించు, అలా చేయలేకపోతే కూర్చుని ఆచరించు, అలా కూడా చేయలేకపోతే ఒకవైపునకు తిరిగి పడుకుని ఆచరించు". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు: శక్తి, సమర్థత లేని పరిస్థిలో తప్ప, నమాజుకు సంబంధించి ప్రాథమిక నియమం ఏమిటంటే నిలబడి నమాజును ఆచరించడం. నిలబడే శక్తి, సమర్థత లేని పరిస్థితిలో అతడు కూర్చుని ఆచరించాలి, ఒకవేళ అతడు కూర్చుని కూడా ఆచరించలేకపోతే అపుడు ఒకవైపునకు తిరిగి పడుకుని ఆచరించాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మతి స్థిమితము కలిగి ఉన్నంత వరకు (పిచ్చి వాడు కాకపోయినట్లయితే) నమాజు నుండి మినహాయింపు లేదు. కనుక ఒక స్థితి నుండి మరొక స్థితికి మారడం అనేది శక్తి,

సమర్థత, సామర్థ్యము లపై ఆధారపడి ఉంటుంది.

2. ఇస్లాం యొక్క ఘనత ఏమిటంటే, ఇబాదాత్'లకు సంబంధించి (ఆరాధనలకు సంబంధించి) అందులో దాసుడు తన శక్తి సామర్థ్యాల మేరకు ఆచరించే సౌలభ్యం కలుగజేస్తుంది.

(10951)

(184) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «صَلَاةٌ فِي مَسْجِدِي هَذَا خَيْرٌ مِنْ أَلْفِ صَلَاةٍ فِيمَا سِوَاهُ إِلَّا الْمَسْجِدَ الْحَرَامَ». [صحيح] - [متفق عليه]

(184) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నా ఈ మస్జిదులో ఆచరించే ఒక నమాజు, (మక్కాలోని) ఒక్క మస్జిదె హరం లో తప్ప, మరెక్కడైనా ఆచరించే నమాజు కంటే పుణ్యఫలం (అజ్ర్) లో వేయి రెట్లు ఉత్తమమైనది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన మస్జిదులో నమాజు ఆచరించుట యొక్క ఘనతను తెలియజేస్తున్నారు; అది భూమిపై మరే ఇతర మస్జిదులలో ఆచరించే నమాజు కంటే పుణ్యఫలములో వెయ్యి రెట్లు ఉత్తమమైనది, కేవలం మక్కాలో ఉన్న మస్జిదె హరంలో ఆచరించే నమాజు మినహాయించి. మక్కాలోని మస్జిదె

హరంలో ఆచరించే నమాజు ఆయన (స) మస్జిదులో ఆచరించే నమాజుకంటే పుణ్యఫలం (అజ్ర్)లో మరింత ఉత్తమమైనది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. దీని నుండి మస్జిదె నబవీ మరియు మస్జిదె హరంలలో ఆచరించబడే నమాజులు ఇతర మస్జిదులలో ఆచరించబడే నమాజు కంటే ఎన్నో రెట్లు ఉత్తమమైనవి అని తెలుస్తున్నది.
2. మస్జిదె హరంలో ఆచరించే నమాజు, మిగతా మస్జిదులలో ఆచరించే నమాజు కంటే పుణ్యఫలం (అజ్ర్) లో ఒక లక్ష నమాజులు ఆచరించినంత ఉత్తమమైనది.

(65090)

(185) – عَنْ مَحْمُودِ بْنِ لَبِيدٍ رضي الله عنه: أَنَّ عُثْمَانَ بْنَ عَفَّانَ أَرَادَ بِنَاءَ الْمَسْجِدِ فَكَرِهَ النَّاسُ ذَلِكَ، وَأَحَبُّوا أَنْ يَدَعَهُ عَلَى هَيْئَتِهِ، فَقَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «مَنْ بَنَى مَسْجِدًا لِلَّهِ بَنَى اللهُ لَهُ فِي الْجَنَّةِ مِثْلَهُ». [صحيح] - [متفق عليه]

(185) – మహ్’మూద్ బిన్ లబీద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిదును (మస్జిద్-ఎ-నబవీను) పునర్నిమించాలని అనుకున్నారు. కానీ ప్రజలు అలా చేయడాన్ని ఇష్టపడలేదు. వారు మస్జిదు యథాతథ స్థితిలోనే ఉండాలని కోరుకున్నారు. అపుడు ఆయన ఇలా అన్నారు “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా

ప్రవచించగా నేను విన్నాను – "ఎవరైతే అల్లాహ్ కొరకు ఒక మస్జిదును నిర్మిస్తాడో, అల్లాహ్ అతని కొరకు స్వర్గములో దానిని పోలిన ఒక గృహాన్ని నిర్మిస్తాడు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు మస్జిద్-ఎ-నబవీ ని, ఉన్న స్థితిలో కంటే ఉత్తమంగా పునర్నిర్మించాలని సంకల్పించినారు. దానికి ప్రజలు ఇష్టపడలేదు, ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో నిర్మించబడిన మస్జిదు అసలు నిర్మాణములో మార్పులు వస్తాయని. (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో) మస్జిదు మట్టితో నిర్మించబడింది, దాని కప్పు సున్నపు రాయితో కట్టబడింది. అయితే ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు రాతితో మరియు ప్లాస్టరుతో నిర్మించాలని తలపోసినారు. ప్రజల అయిష్టతను గమనించి, ఆయన వారికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనగా తాను విన్నానని తెలియజేసినారు – "ఎవరైతే కేవలం అల్లాహ్ యొక్క కరుణ కొరకు, కపటత్వం గానీ లేక కీర్తి కండూతి గానీ లేకుండా, మస్జిదును నిర్మిస్తారో అల్లాహ్ వారు చేసిన పనిని పోలిన అత్యుత్తమమైన దానిని అతనికి ప్రసాదిస్తాడు; ఈ విషయానికి సంబంధించి ఆ అత్యుత్తమమైనది ఏమిటంటే అల్లాహ్ స్వర్గములో దానిని పోలిన అత్యుత్తమ ఇంటిని అతని కొరకు నిర్మిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో మస్జిదులను నిర్మించడం పట్ల ప్రోత్సాహము, మరియు మస్జిదులను నిర్మించడం యొక్క ఘనత తెలుస్తున్నాయి.
2. మస్జిదులని నిర్మించుట యొక్క ఘనతలో ఇంతకు ముందే కట్టి ఉన్న మస్జిదుల విస్తరణ, లేదా వాటిని పునర్నిర్మించడం కూడా వస్తాయి.
3. అలాగే ఈ హదీసులో – ఆచరణలన్నింటిలో అల్లాహ్ ఆదేశాలకు బద్ధులై ఉండడం, అందులో కల్మషము లేని సంకల్పము కలిగి ఉండడం యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది.

(65089)

(186) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَا مِنْ صَاحِبِ ذَهَبٍ وَلَا فِضَّةٍ، لَا يُؤَدِّي مِنْهَا حَقَّهَا، إِلَّا إِذَا كَانَ يَوْمُ الْقِيَامَةِ، صُفِّحَتْ لَهُ صَفَائِحُ مِنْ نَارٍ، فَأُحْمِيَ عَلَيْهَا فِي نَارِ جَهَنَّمَ، فَيُكْوَى بِهَا جَنْبُهُ وَجَبِينُهُ وَظَهْرُهُ، كُلَّمَا بَرَدَتْ أُعِيدَتْ لَهُ، فِي يَوْمٍ كَانَ مِقْدَارُهُ خَمْسِينَ أَلْفَ سَنَةٍ، حَتَّى يُقْضَى بَيْنَ الْعِبَادِ، فَيَرَى سَبِيلَهُ، إِمَّا إِلَى الْجَنَّةِ، وَإِمَّا إِلَى النَّارِ» قِيلَ: يَا رَسُولَ اللهِ، فَالْإِبِلُ؟ قَالَ: «وَلَا صَاحِبُ إِبِلٍ لَا يُؤَدِّي مِنْهَا حَقَّهَا، وَمِنْ حَقِّهَا حَلَبُهَا يَوْمَ وِرْدِهَا، إِلَّا إِذَا كَانَ يَوْمُ الْقِيَامَةِ، بُطِحَ لَهَا بِقَاعٍ قَرْقَرٍ، أَوْفَرَ مَا كَانَتْ، لَا يَفْقِدُ مِنْهَا فَصِيلًا وَاحِدًا، تَطَؤُهُ بِأَخْفَافِهَا وَتَعَضُّهُ بِأَفْوَاهِهَا، كُلَّمَا مَرَّ عَلَيْهِ أُولَاهَا رُدَّ عَلَيْهِ أُخْرَاهَا، فِي يَوْمٍ كَانَ مِقْدَارُهُ خَمْسِينَ أَلْفَ سَنَةٍ، حَتَّى يُقْضَى بَيْنَ الْعِبَادِ، فَيَرَى

سَبِيلَهُ إِمَّا إِلَى الْجَنَّةِ، وَإِمَّا إِلَى النَّارِ» قِيلَ: يَا رَسُولَ اللهِ، فَالْبَقَرُ وَالْغَنَمُ؟ قَالَ: «وَلَا صَاحِبُ بَقَرٍ، وَلَا غَنَمٍ، لَا يُؤَدِّي مِنْهَا حَقَّهَا، إِلَّا إِذَا كَانَ يَوْمُ الْقِيَامَةِ بُطِحَ لَهَا بِقَاعٍ قَرْقَرٍ، لَا يَفْقِدُ مِنْهَا شَيْئًا، لَيْسَ فِيهَا عَقْصَاءُ، وَلَا جَلْحَاءُ، وَلَا عَضْبَاءُ تَنْطَحُهُ بِقُرُونِهَا وَتَطَؤُهُ بِأَظْلَافِهَا، كُلَّمَا مَرَّ عَلَيْهِ أُولَاهَا رُدَّ عَلَيْهِ أُخْرَاهَا، فِي يَوْمٍ كَانَ مِقْدَارُهُ خَمْسِينَ أَلْفَ سَنَةٍ، حَتَّى يُقْضَى بَيْنَ الْعِبَادِ، فَيَرَى سَبِيلَهُ إِمَّا إِلَى الْجَنَّةِ، وَإِمَّا إِلَى النَّارِ» قِيلَ: يَا رَسُولَ اللهِ، فَالْخَيْلُ؟ قَالَ: «الْخَيْلُ ثَلَاثَةٌ: هِيَ لِرَجُلٍ وِزْرٌ، وَهِيَ لِرَجُلٍ سِتْرٌ، وَهِيَ لِرَجُلٍ أَجْرٌ، فَأَمَّا الَّتِي هِيَ لَهُ وِزْرٌ، فَرَجُلٌ رَبَطَهَا رِيَاءً وَفَخْرًا وَنِوَاءً عَلَى أَهْلِ الْإِسْلَامِ، فَهِيَ لَهُ وِزْرٌ، وَأَمَّا الَّتِي هِيَ لَهُ سِتْرٌ، فَرَجُلٌ رَبَطَهَا فِي سَبِيلِ اللهِ، ثُمَّ لَمْ يَنْسَ حَقَّ اللهِ فِي ظُهُورِهَا وَلَا رِقَابِهَا، فَهِيَ لَهُ سِتْرٌ وَأَمَّا الَّتِي هِيَ لَهُ أَجْرٌ، فَرَجُلٌ رَبَطَهَا فِي سَبِيلِ اللهِ لِأَهْلِ الْإِسْلَامِ، فِي مَرْجٍ وَرَوْضَةٍ، فَمَا أَكَلَتْ مِنْ ذَلِكَ الْمَرْجِ، أَوِ الرَّوْضَةِ مِنْ شَيْءٍ، إِلَّا كُتِبَ لَهُ، عَدَدَ مَا أَكَلَتْ حَسَنَاتٌ، وَكُتِبَ لَهُ، عَدَدَ أَرْوَاثِهَا وَأَبْوَالِهَا، حَسَنَاتٌ، وَلَا تَقْطَعُ طِوَلَهَا فَاسْتَنَّتْ شَرَفًا، أَوْ شَرَفَيْنِ، إِلَّا كَتَبَ اللهُ لَهُ عَدَدَ آثَارِهَا وَأَرْوَاثِهَا حَسَنَاتٍ، وَلَا مَرَّ بِهَا صَاحِبُهَا عَلَى نَهْرٍ، فَشَرِبَتْ مِنْهُ وَلَا يُرِيدُ أَنْ يَسْقِيَهَا، إِلَّا كَتَبَ اللهُ لَهُ، عَدَدَ مَا شَرِبَتْ، حَسَنَاتٍ» قِيلَ: يَا رَسُولَ اللهِ، فَالْحُمُرُ؟ قَالَ: «مَا أُنْزِلَ عَلَيَّ فِي الْحُمُرِ شَيْءٌ، إِلَّا هَذِهِ الْآيَةَ الْفَاذَّةَ الْجَامِعَةَ»: {فَمَنْ يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ، وَمَنْ يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُ} [الزلزلة: 8]. [صحيح] - [متفق عليه]

(186) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "బంగారము మరియు వెండి కలిగి ఉన్న సొంతదారుడు ఎవరైనా వాటి హక్కును (జకాతును) చెల్లించనట్లయితే, తీర్పు దినమున అవి

పలకలుగా మార్చబడి నరకాగ్నిలో బాగా కాల్చబడతాయి. వాటితో అతని పక్కలపై, నుదుటిపై, వీపుపై వాతలు పెట్టడం జరుగుతుంది. అవి చల్లారితే వాటిని తిరిగి ఎర్రగా కాల్చడం జరుగుతుంది (తిరిగి అతడిని ఆ విధంగా శిక్షించడం జరుగుతుంది). అప్పుడు ఒక దినము యాభైవేల సంవత్సరాలంత సుదీర్ఘంగా ఉంటుంది. ఆ శిక్ష అల్లాహ్ తన దాసుల మధ్య తీర్పు చేసేటంత వరకూ కొనసాగుతూ ఉంటుంది. తరువాత అతడు అతని గమ్యస్థానమైన స్వర్గం వైపునకో లేక నరకం వైపునకో మార్గం చూసుకుంటాడు (చూపడం జరుగుతుంది). [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంపదలలోని రకాలను మరియు వాటిపై జకాతు చెల్లించని వారికి తీర్పుదినమున విధించబడే శిక్షలను గురించి తెలియజేసినారు. వాటిలో:

మొదటిది: బంగారం మరియు వెండి, ఇంకా వాటికి సారూప్యంగా ఉండేవి, డబ్బు మరియు వాణిజ్య వస్తువులు మొదలైనవి. ఈ సంపదలు జకాతుకు లోబడి ఉంటాయి, కానీ వాటి జకాతు చెల్లించబడదు. ఈ సంపదలపై జకాతు చెల్లించనట్లయితే పునరుత్థాన దినమున వాటిని కరిగించి, ప్లేట్ల (ఫలకాల) రూపంలో పోసి, నరకాగ్నిలో ఎర్రగా కాల్చి వాటితో, వాటి యజమానిని శిక్షించడం జరుగుతుంది.

వాటితో అతని ప్రక్కల మీద, వీపు మీద మరియు నుదిటి మీద వాతలు పెట్టడం జరుగుతుంది. అవి చల్లబడినప్పుడల్లా, వాటిని మళ్లీ ఎర్రగా కాల్చడం జరుగుతుంది, ఆ విధంగా అతడు తీర్పు దినం అంతటా శిక్షించబడుతూనే ఉంటాడు. ఆ దినము యాభై వేల సంవత్సరాలంత దీర్ఘంగా ఉంటుంది, ఇలా అల్లాహ్ తన సృష్టితాల మధ్య తీర్పు చెప్పే వరకు జరుగుతుంది. తరువాత అతను స్వర్గం లేదా నరకాగ్నిలో నివసించేవారిలో ఒకనిగా మారుతాడు.

రెండవది: ఒంటెలు కలిగి ఉండి కూడా వాటి జకాత్ మరియు వాటి హక్కును చెల్లించని ఒంటెల యజమాని; వాటి హక్కులలో అక్కడ హాజరైన పేదలకు వాటి పాలు పితికి ఇవ్వడం కూడా ఒకటి. పునరుత్థాన దినమున ఈ ఒంటెలు మునుపెన్నడూ లేనంతగా పెద్దవిగా, లావుగా తీసుకు రాబడతాయి; మరియు విశాలమైన, చదునైన భూమిపై పునరుత్థాన దినాన వాటి యజమాని విసిరివేయబడతాడు. అవి అతనిని తమ కాళ్ళతో తొక్కుతాయి, మరియు పళ్ళతో కొరుకుతాయి. చివరి ఒంటె అతనిని దాటినప్పుడల్లా, మొదటిది ఒంటె వంతు వస్తుంది. అతను పునరుత్థాన దినం అంతటా ఈ విధంగా శిక్షించబడుతూనే ఉంటాడు, ఆ దినము వ్యవధి యాభై వేల సంవత్సరాలు ఉంటుంది, అల్లాహ్ సృష్టితాల మధ్య తీర్పు చెప్పే వరకు ఈ శిక్ష కొనసాగుతూనే ఉంటుంది. తరువాత అతడు స్వర్గజనులలోని వానిగానో లేదా

నరకవాసులలోని వానిగానో మారిపోతాడు.

మూడవది: ఆవులు, మేకలు మరియు గొర్రెలు కలిగి ఉండి, వాటి జకాతును చెల్లించకుండా ఉన్న యజమాని. అతనికి సంబంధించి పునరుత్థాన దినమున ఆ ఆవులు, మేకలు మరియు గొర్రెలు వాటి అసలు సంఖ్య కంటే ఎక్కువ సంఖ్యలో తీసుకు రాబడతాయి, వాటిలో ఒక్కటి కూడా తప్పిపోదు. అతడిని నేలపై పడవేసి, చదునుగా ఉండే విశాలమైన మైదానంలో విసిరివేయడం జరుగుతుంది. ఆ ఆవులు, మేకలు మరియు గొర్రెలలో ఒక్కటి కూడా వంగిపోయిన కొమ్ములతో, లేక విరిగి పోయిన కొమ్ములతో లేక అసలు కొమ్ములు లేకుండా ఉండదు; అలాకాక అవి బలంగా, ఎటువంటి లోపము లేకుండా, సంపూర్ణంగా ఖచ్చితమైన ఆకృతిలో ఉంటాయి. అవి అతడిని తమ కొమ్ములతో పొడుస్తూ ఉంటాయి, తమ కాళ్ళ గిట్టలతో అతడిని తొక్కుతూ ఉంటాయి. వాటిలో చివరి జంతువు అతడిని దాటిన తరువాత మొదటి దాని వంతు వస్తుంది. అతను పునరుత్థాన దినం అంతటా ఇదే స్థితిలో ఉంటాడు, ఈ విధంగా శిక్షించబడుతూనే ఉంటాడు, ఆ దినము వ్యవధి యాభై వేల సంవత్సరాలు ఉంటుంది, అల్లాహ్ సృష్టితాల మధ్య తీర్పు చెప్పే వరకు ఈ శిక్ష కొనసాగుతూనే ఉంటుంది. తరువాత అతడు స్వర్గజనులలోని వానిగానో లేదా నరకవాసులలోని వానిగానో మారిపోతాడు.

నాలుగవది: గుర్రాలు కలిగి ఉన్న యజమాని. ఇవి మూడు రకాలుగా ఉంటాయి:

మొదటిది: అవి అతనికి పునరుత్థాన దినమున భారంగా పరిణమిస్తాయి: ఒకవేళ వాటి యజమాని వాటిని ఇతరులకు తన డాబు, దర్పంగా చూపడానికి, హోదా మరియు గర్వము కొరకు; మరియు ఇస్లాం కు మరియు ముస్లిములకు వ్యతిరేకంగా వాటిని ఉపయోగించే ఉద్దేశ్యముతో వాటిని కట్టివేసి పెంచుతున్నట్లయితే పునరుత్థాన దినమున అవి అతనికి భారంగా పరిణమిస్తాయి.

రెండవది: అవి అతనికి ఒక కవచంలాగా పరిణమిస్తాయి: గుర్రాల యజమాని వాటిని అల్లాహ్ మార్గములో జిహాద్ కొరకు వినియోగించే ఉద్దేశ్యముతో వాటిని దయతో, కరుణతో పెంచుతూ, వాటిలోని మగ గుర్రాలను సంతానోత్పత్తికి కొరకు కూడా వినియోగించే వ్యక్తి. ఇటువంటి వ్యక్తికి ఆ గుర్రాలు కవచంలాగా పరిణమిస్తాయి.

మూడవది: అవి అతనికి పుణ్యఫలంగా పరిణమిస్తాయి: గుర్రాల యజమాని వాటిని ముస్లిముల ప్రయోజనాల కొరకు, అల్లాహ్ మార్గములో జిహాద్ కొరకు వినియోగించే ఉద్దేశ్యముతో వాటిని ఉంచే వ్యక్తి. అతడు వాటి కొరకు పచ్చిక బయళ్ళను కేటాయించి, వాటిలో గుర్రాలను ఉంచి మేపుతాడు. అందులో ఆ గుర్రాలు ఏమి తిన్నా (ప్రతి గడ్డిపరక, ప్రతి ఆకు) అవి అన్నీ అతనికి పుణ్యఫలంగా

వ్రాయబడతాయి, అవి వేసిన పేడ (లద్దీ) వాటి మూత్రము కూడా అతనికి పుణ్యఫలంగా వ్రాయబడతాయి. అవి తమ ముకుతాళ్ళను త్రెంచుకోవు, ముకుతాళ్ళు అంటే, వాటిని కట్టివేసి ఉంచడానికి, అవి బయళ్ళలో, ఎత్తైన ప్రదేశాలలో పరుగెత్తేలా చేయడానికి ఉపయోగించే త్రాడు. అవి తిరుగుతూ, పరుగెడుతూ వేసిన ప్రతి డెక్కల గుర్తు (ప్రతి అడుగు యొక్క గుర్తు),అవి వేసిన పేడ, అతనికి పుణ్యఫలంగా వ్రాయబడతాయి. ఒకవేళ అతడు ఆ గుర్రాన్ని ఏదైనా నది ఒడ్డు మీద నుండి తీసుకు వెళుతున్నపుడు, అతనికి (గుర్రానికి) నీళ్ళు తాపించే ఉద్దేశ్యం లేకపోయినా, గుర్రం తనంతతానే నదిలోని నీళ్ళు త్రాగితే, అది ఎన్ని గ్రుక్కల నీళ్ళు త్రాగిందో అవన్నీ అతనికి పుణ్యఫలాలుగా వ్రాయబడతాయి.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను గాడిదల గురించి ప్రశ్నించడం జరిగింది, వాటి విషయం కూడా గుర్రాల వంటిదేనా అని.

దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: అన్ని రకాల విధేయత మరియు అవిధేయతలకు సాధారణంగా అన్వయించే ఈ ఆయతు మినహా ప్రత్యేకంగా వాటిని గురించి ప్రస్తావించే ఆదేశం / శాసనం ఏదీ అవతరించబడలేదు. ఆ ఆయతులో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఫమన్ య'మల్ మిథ్'ఖాల జర్రతిన్ ఖైరెయ్యరహ్, వమన్

య'మల్ మిథ్'ఖాల జర్రతిన్ షర్రెయ్యరహ్" (అప్పుడు, ప్రతివాడు తాను, రవ్వంత (పరమాణువంత) మంచిని చేసిఉన్నా, దానిని చూసుకుంటాడు; మరియు అలాగే, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) చెడును చేసిఉన్నా, దానిని చూసుకుంటాడు. (సూరహ్ అ'జ్-'జల్'జలహ్ (99: 7,8)"

కనుక ఎవరైతే గాడిదలను అల్లాహ్ యొక్క అవిధేయతకు పాల్పడే కార్యాలలో వినియోగిస్తాడో, అతడు దాని శిక్షను చూసుకుంటాడు, మరియు ఎవరైతే వాటిని అల్లాహ్ యొక్క విధేయతకు పాల్పడే కార్యాలలో వాటిని ఉపయోగిస్తాడో అతడు కూడా దాని ప్రతిఫలాన్ని చూసుకుంటాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో జకాతు చెల్లించడం విధి అని, చెల్లించకుండా ఎగ్గొట్టడం, లేక చెల్లించకుండా నిలిపి ఉంచుకోవడం పట్ల తీవ్రమైన ముప్పు ఉన్నాయి అని తెలుస్తున్నది.
2. సోమరితనం కొద్దీ ఎవరైతే జకాతును చెల్లించకుండా నిలిపి ఉంచుకుంటాడో, అతడు అవిశ్వాసి అయిపోడు. కానీ అతడు తీవ్రమైన ప్రమాదంలో ఉన్నట్లే.
3. అల్లాహ్'కు విధేయత చూపే ఏదైనా ఆచరణ ఆచరిస్తున్నపుడు, తద్వారా ఉత్పన్నమయ్యే ప్రతి చిన్న విషయానికీ అతనికి

ప్రతిఫలం (పుణ్యఫలం) లభిస్తుంది - అతని సంకల్పములో ఆ ఆచరణకు మూలమైన విషయం ఆచరించడం మాత్రమే ఉండి, తద్వారా ఉత్పన్నమయ్యే ఇతర విషయాలు అతని సంకల్పములో లేనప్పటికీ.

4. జకాతు కాకుండా ఒక వ్యక్తి సంపదలో తగినన్ని ఇతర హక్కులు ఉన్నాయి.
5. ఒంటెలకు నీళ్ళు తాపించడానికి, వాటిని నీరున్న ప్రదేశానికి తీసుకుని వెళ్ళినపుడు అక్కడ ఉన్న పేద వాళ్ళకు ఒంటెల పాలు పితికి ఇవ్వడం ఒంటెలకు సంబంధించిన హక్కులలో ఒకటి. ఇళ్లకు వెళ్ళే బదులు, ఇది వారికి సౌలభ్యాన్ని చేకూరుస్తుంది, మరియు పశువులకు సంబంధించి కూడా ఇది ఒక దయాపూరితమైన, కరుణపూరితమైన చర్య. ఇబ్న్ బత్తాల్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఒక వ్యక్తి యొక్క సంపదలలో రెండు రకాల హక్కులున్నాయి. 'ఫర్డ్ ఐన్' మరియు మరొకటి; 'ఫర్డ్ ఐన్' ఇది విధిగా ఆచరించవలసినది, మరియు పాలు పితకి పేదలకు ఇవ్వడం అనేది గొప్ప నైతికతలకు సంబంధించిన హక్కులలో ఒకటి.
6. అలాగే, ఒంటెలు, ఆవులు, గొర్రెలు, మేకలకు సంబంధించి వాటి మగప్రజాతిని సంతానోత్పత్తి కొరకు ఎవరైనా అర్థించినట్లయితే, ఆ

పని కొరకు అర్థించిన వారికి ఆ మగ పశువులను ఇవ్వడం విధి అవుతుంది.

7. గాడిదలకు సంబంధించి, మరియు ప్రత్యేకంగా ప్రస్తావించబడని ఇతర అన్ని విషయాలకు సంబంధించి ఒక నియమం సూరహ్ అ'జ్-'జల్'జలహ్ యొక్క 7, 8 ఆయతులలోని అల్లాహ్ వాక్కులలో ఉన్నది: – అప్పుడు, ప్రతివాడు తాను, రవ్వంత (పరమాణువంత) మంచిని చేసి ఉన్నా, దానిని చూసుకుంటాడు; మరియు అలాగే, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) చెడును చేసి ఉన్నా, దానిని చూసుకుంటాడు. (సూరహ్ అ'జ్-'జల్'జలహ్ (99: 7,8)"

8. ఈ ఆయతులలో మంచిని చేయమని ప్రోత్సాహం ఉన్నది, అది ఎంత చిన్నది అయినప్పటికీ, అలాగే చెడుకు పాల్పడరాదని హెచ్చరిక ఉన్నది, అది ఎంత చిన్నది అయినప్పటికీ.

(6611)

(187) – عن أبي هريرة رضي الله عنه عن رسول الله صلى الله عليه وسلم قال: «مَا نَقَصَتْ صَدَقَةٌ مِنْ مَالٍ، وَمَا زَادَ اللهُ عَبْدًا بِعَفْوٍ إِلَّا عِزًّا، وَمَا تَوَاضَعَ أَحَدٌ لِلَّهِ إِلَّا رَفَعَهُ اللهُ». [صحيح] - [رواه مسلم]

(187) – అబీ హురైరాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "దానము

చేయుట సంపదను తగ్గించదు. ఇతరులను క్షమించే గుణం కారణంగా అల్లాహ్ దాసుని గౌరవాన్ని పెంపొందింప జేస్తాడు మరియు ఎవరైతే కేవలం అల్లాహ్ కొరకు అణకువ, వినయం అలవర్చుకుంటాడో, అల్లాహ్ అతడి స్థానాన్ని ఉన్నతం చేస్తాడు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానము చేయుట సంపదను తగ్గించదు అని తెలియజేస్తున్నారు. దానము సంపదను, దాని (వలన కలిగే) కీడు, చెడుల నుండి కాపాడుతుంది. చేసిన దానానికి బదులుగా అల్లాహ్ ఆ సంపద యొక్క యజమానికి గొప్ప శుభాలను ప్రసాదిస్తాడు. ఆ విధంగా అది అతని సంపన్నతలో వృద్ధియే గానీ తగ్గింపు కాదు.

క్షమాగుణం అంటే ప్రతీకారం తీర్చుకునే శక్తి లేదా శిక్షించే సామర్థ్యము కలిగి ఉండీ కూడా క్షమించడం – అది అతడిని ఇంకా బలవంతుడిని చేస్తుంది మరియు అతని గౌరవాన్ని ఇనుమడింప జేస్తుంది.

ఎవరికో భయపడి లేదా ఎవరో కోరినారని ఎవరూ అల్లాహ్ ఎదుట అణకువ, వినయం అలవర్చుకోరు లేదా అల్లాహ్ ఎదుట అవమానం పాలు కారు లేదా అతడి నుండి ఏదైనా ఆశించి ఈ పనులు చేయరు.

అల్లాహ్ కొరకు అణకువ, వినయం అలవర్చుకొనుట కేవలం అల్లాహ్ తన స్థానాన్ని ఉన్నతం చేయుట కొరకు మరియు అల్లాహ్ తనకు గౌరవం ప్రసాదించుట కొరకు మాత్రమే కావాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. శుభము మరియు సమృద్ధి అనేవి షరియత్ ను అనుసరించుటలో మరియు మంచి చేయుటలో ఉన్నాయి, కొంత మంది దీనికి వ్యతిరేకంగా అభిప్రాయం కలిగి ఉన్నప్పటికీ.

(5512)

(188) – عن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ الله صلى الله عليه وسلم قال:

«قَالَ اللهُ: أَنْفِقْ يَا ابْنَ آدَمَ أُنْفِقْ عَلَيْكَ». [صحيح] - [متفق عليه]

(188) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రకటన: "ఓ ఆదము కుమారుడా! (అల్లాహ్ మార్గములో) ఖర్చు చేయి, నీపై ఖర్చు చేయబడుతుంది (అంటే అల్లాహ్ నీపై ఖర్చు చేస్తాడు, ప్రసాదిస్తాడు అని అర్థము).

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా

తెలియజేస్తున్నారు: పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ ఇలా పలికాడు "ఓ ఆదము కుమారుడా! నీ ఖర్చుల నుండి, నీవు విధిగా చేయవలసిన మరియు వాంఛనీయమైన వాటి కొరకు (అల్లాహ్ మార్గములో) ఖర్చు చేయి. నీవు ఖర్చు చేసిన దానికి ప్రతిగా మరింత ప్రసాదిస్తాను, నిన్ను ఆశీర్వదిస్తాను మరియు (తీర్పు దినమున) నేను నీకు ప్రతిఫలాన్ని ఇస్తాను".

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో అల్లాహ్ మార్గములో ఖర్చు చేయుటలోని ఔన్నత్యము గురించి హితబోధ ఉన్నది.
2. (అల్లాహ్ మార్గములో) దానధర్మాలలో ఖర్చు చేయుట అనేది - వ్యక్తి యొక్క జీవనోపాధిలో సమృద్ధిగా అల్లాహ్ యొక్క ఆశీర్వాదము, అందులో అనేక రెట్లు వృద్ధి మరియు దాసుడు చేసిన ఖర్చు కు ప్రతిగా అల్లాహ్ అతనికి మరింత ప్రసాదించుట – వీటన్నిటి సాధనకు ఒక కారకము అవుతుంది.
3. ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తరఫున అల్లాహ్ యొక్క వాక్కులను ఉచ్చరిస్తున్నారు. ఈ విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఏదైనా హదీసులో అల్లాహ్ జనులను సంబోధిస్తున్నట్లుగా ఉంటే అలాంటి హదీసును "హదీసుల్ ఖుద్సీ" అంటారు. 'హదీసుల్ ఖుద్సీలోని' పదములు

మరియు అర్థము అల్లాహ్ తరఫు నుండి అయి ఉంటాయి. అయితే 'హదీసుల్ ఖుద్సీలో' పదములు మరియు అర్థము అల్లాహ్ తరఫు నుండి అయినప్పటికీ ఖుర్'ఆన్ మరియు హదీసుల్ ఖుద్సీ రెండూ సమానము కావు. ఖుర్'ఆన్ పఠనము అనేది ఒక ఆరాధన, ఖుర్'ఆన్ పఠించుట కొరకు 'వుజూ' చేయుట (నిర్ణీత శరీర భాగాలను ఇస్లామీయ పద్ధతిలో నీటితో శుభ్రపరుచుకొనుట), ఖుర్'ఆన్ లో అవిశ్వాసులకు చేయబడిన సవాళ్ళు, మరియు ఖుర్'ఆన్ స్వతహాగా ఒక అద్భుతం కావడం – ఈ విషయాలన్నీ ఖుర్'ఆన్ ను హదీసుల్ ఖుద్సీ నుండి వేరు పరుస్తాయి.

(5805)

(189) – عن أبي مسعود رضي الله عنه عن النَّبيِّ صلى الله عليه وسلم قال: «إِذَا أَنْفَقَ الرَّجُلُ عَلَى أَهْلِهِ يَحْتَسِبُهَا فَهُوَ لَهُ صَدَقَةٌ». [صحيح] - [متفق عليه]

(189) – అబూ మస్'ఊద్ అల్ బద్రీ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారని ఉల్లేఖిస్తున్నారు: "ఎవరైనా అల్లాహ్ నుండి ప్రతిఫలాన్ని ఆశిస్తూ తన కుటుంబంపై ఖర్చు చేస్తాడో, అది అతని కొరకు (అల్లాహ్ మార్గములో చేసిన) సత్కార్యముగా నమోదు చేయబడుతుంది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఒక వ్యక్తి, ఎవరి పోషణకైతే అతను బాధ్యుడో, అంటే ఉదాహరణకు భార్య, తల్లిదండ్రులు, మరియు తన సంతానం మొదలైన వారిపై ఖర్చు చేసి, దాని ద్వారా అతడు అల్లాహ్ యొక్క సామీప్యాన్ని పొందుతాడు. మరియు తాను ఖర్చు చేసిన దానికి ప్రతిగా అతడు అల్లాహ్ నుండి ప్రతిఫలాన్ని కోరుకున్నట్లయితే అతడు అల్లాహ్ మార్గములో ఖర్చు చేసిన పుణ్యమును పొందుతాడు – అని తెలియజేస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. తన కుటుంబంపై ఖర్చు చేయడం ద్వారా కూడా (అల్లాహ్ నుండి) ప్రతిఫలం మరియు పుణ్యము లభించడం చూస్తాము.
2. ఒక విశ్వాసి తాను చేసే ఆచరణల ద్వారా (సత్కార్యాల ద్వారా) అల్లాహ్ యొక్క సామీప్యాన్ని కోరుకుంటాడు, అలాగే ఆయన వద్ద నుండి ప్రతిఫలాన్ని, మరియు పుణ్యాన్ని కూడా.
3. ప్రతి ఆచరణలోనూ సరియైన సంకల్పం (సత్సంకల్పం) ఉండేలా చూసుకోవాలి. అది తన కుటుంబాన్ని పోషించడం అయినా సరే.

(6460)

(190) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صلى الله عليه وسلم قَالَ: «إِذَا مَاتَ الْإِنْسَانُ انْقَطَعَ عَنْهُ عَمَلُهُ إِلَّا مِنْ ثَلَاثَةٍ: إِلَّا مِنْ صَدَقَةٍ جَارِيَةٍ، أَوْ عِلْمٍ يُنْتَفَعُ بِهِ، أَوْ وَلَدٍ صَالِحٍ يَدْعُو لَهُ». [صحيح] - [رواه مسلم]

(190) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మనిషి చనిపోయినపుడు అతని ఆచరణలు ముగిసిపోతాయి; మూడు (ఆచరణలు) తప్ప: కొనసాగుతూ ఉండే దానము; ప్రయోజనకరమైన జ్ఞానము; అతని కొరకు దుఆ చేసే ధార్మికుడైన కుమారుడు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసినారు: చనిపోయిన వ్యక్తి యొక్క ఆచరణలు అతని మృత్యువుతో ఆగిపోతాయి; అతని మృత్యువు తరువాత అతడు జీవించి ఉండగా చేసిన తన మంచిపనుల పుణ్యాన్ని పొందడు; కేవలం ఈ మూడు పనుల విషయం లో తప్ప. ఎందుకంటే ఈ మూడు పనులకు కారణం అతడు కనుక:

మొదటిది: నిరంతరత మరియు శాశ్వతమైన ప్రతిఫలం కలిగిన దాతృత్వం. ఉదాహరణకు: ధర్మం కొరకు సంపదను అర్పణం చేయడం

(ధర్మార్పణం); మస్జిదులను నిర్మించడం; బావులను త్రవ్వించడం మొదలైన ఇటువంటి ఆచరణలు.

రెండవది: ప్రజలకు ప్రయోజనం చేకూర్చే జ్ఞానము; ఉదాహరణకు ప్రజలకు ప్రయోజనం కలిగించే జ్ఞానవంతమైన రచనలు చేయడం; లేదా జ్ఞానవంతమైన విషయాలను బోధించుట; ఆ విధంగా నేర్చుకున్న వ్యక్తి దానిని మరొకరికి నేర్పుట. ఆ విధంగా తాను చనిపోయిన తరువాత కూడా ఆ జ్ఞానము ఆ విధంగా వ్యాప్తి చెందుతూ ఉండుట.

మూడవది: తన తల్లిదండ్రుల కోసం ప్రార్థించే (దుఆ చేసే) నీతిమంతుడైన, విశ్వాసి అయిన కుమారుడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మరణం తర్వాత ఒక వ్యక్తికి చేరుతూ ఉండే పుణ్యఫలం ఈ విధంగా ఉంటుందని ధర్మపండితులు ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారు:
2. కొనసాగుతూ ఉండే దాతృత్వం, ప్రయోజనకరమైన జ్ఞానం, దుఆ (ప్రార్థన) మరియు ఇతర హదీథ్‌లలో: హజ్ గురించి కూడా ప్రస్తావించబడింది.
3. ఈ మూడు ఈ హదీసులో ప్రత్యేకంగా ప్రస్తావించబడినవి, ఎందుకంటే అవి మంచితనానికి పునాదులు, మరియు ధర్మవంతులైన వ్యక్తులు, వారి తర్వాత వీటిలో ఎక్కువ భాగం కొనసాగాలని భావిస్తారు.

4. ప్రయోజనకరమైన ప్రతి జ్ఞానం అతనికి ప్రతిఫలాన్ని తెస్తుంది, కానీ వాటిలో అగ్రస్థానంలో మరియు శిఖరాగ్రంలో ఇస్లామీయ జ్ఞానం మరియు దానికి మద్దతు ఇచ్చే శాస్త్రాలు ఉన్నాయి.
5. జ్ఞానం ఈ మూడింటిలో అత్యంత ప్రయోజనకరమైనది, ఎందుకంటే దానిని నేర్చుకునే వ్యక్తికి జ్ఞానం ప్రయోజనం చేకూరుస్తుంది. జ్ఞానము అంటే అందులో "షరియాను" భద్రపరచడం కూడా ఉంది, ఇది సాధారణంగా ప్రజలందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. జ్ఞానము మరింత సమగ్రమైనది మరియు సాధారణమైనది ఎందుకంటే ఇది మీ జీవితంలో ఉన్న జ్ఞానము నుండి నేర్చుకోబడుతుంది, మరియు అలా నేర్పిన జ్ఞానము మీ మరణం తరువాత కూడా ఉంటుంది.
6. ఈ హదీథ్‌లో పిల్లలను నీతిమంతులైన పిల్లలుగా పెంచాలని ప్రోత్సాహం ఉంది; పరలోకంలో తమ తల్లిదండ్రులకు ప్రయోజనం చేకూర్చేది వారే, మరియు ఆ ప్రయోజనాలలో ఒకటి తల్లిదండ్రుల కొరకు దుఆ చేయడం (ప్రార్థించడం).
7. ఈ హదీథ్‌లో తల్లిదండ్రుల మరణానంతరం వారి పట్ల దయ చూపమని ప్రోత్సాహం ఉంది, ఇది కూడా ఒక రకమైన ధర్మపరాయణత్వం, దాని నుండి బిడ్డ ప్రయోజనం పొందుతాడు.
8. దుఆ (ప్రార్థన) అనేది పిల్లల నుండి కాకపోయినా మరణించిన

వ్యక్తికి ప్రయోజనం చేకూరుస్తుంది, కానీ ఇందులో సంతానం ప్రత్యేకంగా ప్రస్తావించబడింది, ఎందుకంటే అతను సాధారణంగా మరణించే వరకు ఆ వ్యక్తి కోసం ప్రార్థన చేస్తూనే ఉంటాడు.

(65566)

(191) – عَنْ مَالِكِ بْنِ أَوْسِ بْنِ الْحَدَثَانِ أَنَّهُ قَالَ: أَقْبَلْتُ أَقُولُ مَنْ يَصْطَرِفُ الدَّرَاهِمَ؟ فَقَالَ طَلْحَةُ بْنُ عُبَيْدِ اللهِ وَهُوَ عِنْدَ عُمَرَ بْنِ الْخَطَّابِ رضي الله عنهما: أَرِنَا ذَهَبَكَ، ثُمَّ ائْتِنَا، إِذَا جَاءَ خَادِمُنَا، نُعْطِكَ وَرِقَكَ، فَقَالَ عُمَرُ بْنُ الْخَطَّابِ: كَلَّا، وَاللهِ لَتُعْطِيَنَّهُ وَرِقَهُ، أَوْ لَتَرُدَّنَّ إِلَيْهِ ذَهَبَهُ، فَإِنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «الْوَرِقُ بِالذَّهَبِ رِبًا، إِلَّا هَاءَ وَهَاءَ، وَالْبُرُّ بِالْبُرِّ رِبًا، إِلَّا هَاءَ وَهَاءَ، وَالشَّعِيرُ بِالشَّعِيرِ رِبًا، إِلَّا هَاءَ وَهَاءَ، وَالتَّمْرُ بِالتَّمْرِ رِبًا، إِلَّا هَاءَ وَهَاءَ». [صحيح] - [متفق عليه]

(191) – మాలిక్ ఇబ్న్ ఔస్ ఇబ్న్ అల్-హదథాన్ ఉల్లేఖన: "(దీనార్లకు బదులుగా) దిర్హమ్'లను మార్పిడి చేసేవారు ఎవరైనా ఉన్నారా?" అంటూ నేను అక్కడ ప్రవేశించినాను. అక్కడ తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్, ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హుమా) ఉన్నారు. తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్ (ర) ఇలా అన్నారు: "ముందు నీవు తెచ్చిన బంగారాన్ని చూపించు, కొద్దిసేపటి తరువాత తిరిగిరా, అప్పుడు నా సేవకుడు నీకు వెండి నాణాలను ఇస్తాడు". అది విని ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: "అల్లాహ్ సాక్షిగా (చెబుతున్నాను) ఇది సరికాదు. నువ్వు ఇప్పుడే అతనికి వెండి

నాణాలను ఇవ్వు, లేదా అతని బంగారం అతనికి తిరిగి ఇచ్చివేయి, ఎందుకంటే, నిశ్చయంగా రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "బంగారానికి బదులుగా వెండి అక్కడికక్కడే (ఉన్న చోటునే) మార్పిడి చేసుకోకపోతే – అది 'రిబా' (వడ్డీ) అవుతుంది; అలాగే గోధుమలకు బదులుగా గోధుమలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది 'రిబా' (వడ్డీ) అవుతుంది; బార్లీ గింజలకు బదులుగా బార్లీ గింజలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది 'రిబా' (వడ్డీ) అవుతుంది; ఖర్జూరాలకు బదులుగా ఖర్జూరాలను అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది 'రిబా' (వడ్డీ) అవుతుంది."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

'తాబయీ' అయిన మాలిక్ ఇబ్న్ ఔస్ ఇలా తెలియ జేస్తున్నారు: తన వద్ద బంగారు దీనార్లు ఉన్నాయని, తాను వాటిని వెండి దిర్హంలతో మార్పిడి చేయాలనుకున్నానని, అపుడు తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్ (ర) తనతో ఇలా అన్నారు: "ముందుగా నీ దీనార్లను నాకు ఇవ్వు, నన్ను పరిశీలించనివ్వు". ఆయన వాటిని పరిశీలించిన తరువాత వాటిని కొనడానికి నిశ్చయించుకుని అతనితో ఇలా అన్నారు: "ప్రస్తుతం నా సేవకుడు లేడు, అతడు వచ్చిన తరువాత నీకు దిర్హంలను ఇస్తాను. నీవు వెళ్ళి తరువాత రా". అది విని అక్కడే ఉన్న ఉమర్ ఇబ్న్ అల్

ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు) ఈ లావాదేవీ బేరాన్ని 'ఇది సరికాదు' అంటూ ఆక్షేపించినారు. అల్లాహ్ సాక్షిగా ఒట్టు పెట్టుకుని తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్ (ర) తో అప్పటికప్పుడే అతనికి వెండి దిర్హంలను చెల్లించమని, లేదా అతని బంగారు దీనార్లు అతనికి తిరిగి ఇచ్చివేయమని చెప్పి, అందుకు కారణాన్ని ఇలా వివరించినారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బంగారానికి బదులుగా వెండి, లేదా వెండికి బదులుగా బంగారం మార్పిడి చేసుకునే లావాదేవీ వ్యవహారంలో వాటిని అక్కడికక్కడే (ఉన్న చోటునే) మార్పిడి చేసుకోవాలి, లేకపోతే అది వడ్డీ ఆధారిత లావాదేవీ వ్యవహారం అవుతుంది, అది హరాం. మరియు ఆ లావాదేవీ వ్యవహారం చెల్లుబాటు కానిది అవుతుంది. వెండికి బదులుగా బంగారం అమ్మబడదు, అలాగే బంగారానికి బదులుగా వెండి అమ్మబడదు – అవి ఉన్నచోటునే (అక్కడికక్కడే) మార్పిడి చేసుకోబడితే తప్ప. అంతేకాకుండా, గోధుమలకు బదులుగా గోధుమలను, బార్లీకి బదులుగా బార్లీని, మరియు ఖర్జూరాలకు బదులుగా ఖర్జూరాలను విక్రయించరాదు; అయితే అవి తూగిన బరువుకు సమానంగా ఇవ్వబడితే తప్ప, లేక కొలిచిన కొలతకు సమానంగా కొలిచి ఇస్తే తప్ప మరియు అవి వెంటనే, అక్కడికక్కడే ఇచ్చివేయబడాలి (చేతులు మారాలి); అలాకాకుండా కొద్దికాలం వాయిదా తరువాత చెల్లించేలా విక్రయించుట చేయరాదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో ఐదు రకాల వస్తువులు పేర్కొనబడినాయి: అవి, బంగారం, వెండి, గోధుమలు, బార్లీ మరియు ఖర్జూరాలు. విక్రయం ఒకే రకమైన వస్తువులను కలిగి ఉన్నట్లయితే, ఆ విక్రయ వ్యవహారం చెల్లుబాటు కావడానికి రెండు షరతులు పూర్తి చేయవలసి ఉంటుంది. మొదటిది ఆ విక్రయం - బేరం కుదిరిన వెంటనే, అక్కడికక్కడే, అప్పటికప్పుడే జరగాలి, మరియు రెండవది - విక్రయించబడిన వస్తువుల బరువులు సమానంగా ఉండాలి. ఉదాహరణకు బంగారానికి బదులుగా బంగారం. అవి సమానంగా లేకపోతే అది 'రిబా అల్ ఫద్ల్' (మిగులు వడ్డీ) వ్యవహారం అవుతుంది. మరోవైపు, అమ్మక వ్యవహారం వివిధరకాల వస్తువుల మధ్య ఉన్నట్లయితే; అంటే ఉదాహరణకు గోధుమలకు బదులుగా వెండిని (నాణాల రూపంలోగానీ లేక మరో రూపంలో గానీ) ఇవ్వడం; ఇటువంటి అమ్మకం వ్యవహారం చెల్లిబాటు కావడానికి ఒక షరతు తప్పనిసరిగా పూర్తి చేయవలసి ఉంటుంది – అది బేరం కుదుర్చుకున్న ధరను అప్పటికప్పుడే, అక్కడికక్కడే చెల్లించాలి; లేకుంటే అది 'రిబా అన్'నసీఅహ్' (వాయిదా చెల్లింపు వడ్డీ) అవుతుంది.
2. "మజ్లిస్ అల్ అఖద్" (ఒప్పంద సమావేశం): అంటే అమ్మకం జరిగే

ప్రదేశాన్ని సూచిస్తుంది. రెండు పక్షాలు కూర్చుని ఒప్పందం చేసుకున్నా, లేక నడుస్తూ ఒప్పందం చేసుకున్నా లేక గుర్రాలపై స్వారీ చేస్తూ ఒప్పందం చేసుకున్నా అది 'మజ్లిస్ అల్ అఖద్' అనబడుతుంది. మరియు 'విడిపోవుట' అంటే, సాధారణంగా 'ఒప్పంద సమావేశం ముగిసింది' అని ప్రజలలో బాగా వాడుకలో ఉన్న విధానాన్ని సూచిస్తుంది.

3. హదీథులో ఉన్న నిషేధము బంగారము ఏ రూపంలో ఉన్నా వర్తిస్తుంది, అంటే బంగారము నాణెముల రూపములో ఉన్నా, లేక నాణెముల రూపములో లేకపోయినా వర్తిస్తుంది; అలాగే వెండి ఏ రూపంలో ఉన్నా వర్తిస్తుంది, అంటే వెండి నాణెముల రూపములో ఉన్నా, లేక నాణెముల రూపములో లేకపోయినా వర్తిస్తుంది.
4. బంగారము మరియు వెండి విక్రయంలో ఏఏ విషయాలు, సూత్రాలు వర్తిస్తాయో, అవే ఈ రోజుల్లో చలామణిలో ఉన్న ద్రవ్యానికి (ఈరోజుల్లో ఉపయోగములో ఉన్న నాణెములు, కరెన్సీ, ధనము, డబ్బు మొ.) కూడా వర్తిస్తాయి. అంటే, ఒక దేశపు కరెన్సీని మరోదేశపు కరెన్సీతో మారకం చేయవలసి వచ్చినపుడు, ఉదాహరణకు: రియాల్'లకు బదులుగా దిర్హంలను తీసుకోవలసి వచ్చినపుడు, లేక డాలర్లకు బదులుగా రూపాయలు తీసుకోవలసి వచ్చినపుడు, వాటి విలువలో ఉన్న

వ్యత్యాసం విషయంలో రెండు పక్షాలు ఒక అంగీకారానికి వచ్చి మారకం చేసుకోవచ్చు. అయితే ఆ మారకం అనేది అదే సమావేశంలో అక్కడికక్కడే జరగాలి. అలా కాకుంటే ఆ లావాదేవీ చెల్లుబడి కాదు. అది వడ్డీ ఆధారిత లావాదేవీ అవుతుంది, మరియు అది హరాం.

5. వడ్డీ ఆధారిత లావాదేవీలకు, బేరసారాలు అనుమతి లేదు. అటువంటి ఒప్పందాలు, ఒడంబడికలు చెల్లవు – ఇరుపక్షాలు ఆ విధమైన ఒప్పందాలు, ఒడంబడికలు తమ ఇష్టపూర్వకంగా చేసుకున్నప్పటికీ. ఎందుకంటే ఇస్లాం వ్యక్తుల హక్కులను, మరియు సమాజం యొక్క హక్కులను పరిరక్షిస్తుంది – అతడు తన హక్కులను వదిలివేసుకున్నప్పటికీ.
6. ఎవరైతే చెడును, కీడును, హానిని నిషేధించగల స్థాయి, సమర్థత, లేక వాటిని నిరోధించగల స్థాయి, స్థోమత కలిగి ఉంటారో, వారు అలా తప్పనిసరిగా చేయాలి.
7. ఏదైనా విషయాన్ని ఖండిస్తున్నట్లయితే, దానికి తగిన ఋజువును కూడా చూపాలి, లేదా ప్రస్తావించాలి, ఏవిధంగానైతే ఈ హదీథులో ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ చేసినారో.

(5889)

(192) – عَنْ عَبْدُ اللَّهِ بْنُ سَلَامٍ رضي الله عنه قَالَ: لَمَّا قَدِمَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ الْمَدِينَةَ انْجَفَلَ النَّاسُ قِبَلَهُ، وَقِيلَ: قَدِمَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ، قَدِمَ رَسُولُ اللَّهِ، قَدِمَ رَسُولُ اللَّهِ، ثَلَاثًا، فَجِئْتُ فِي النَّاسِ لِأَنْظُرَ، فَلَمَّا تَبَيَّنْتُ وَجْهَهُ، عَرَفْتُ أَنَّ وَجْهَهُ لَيْسَ بِوَجْهِ كَذَّابٍ، فَكَانَ أَوَّلُ شَيْءٍ سَمِعْتُهُ تَكَلَّمَ بِهِ أَنْ قَالَ: «يَا أَيُّهَا النَّاسُ، أَفْشُوا السَّلَامَ، وَأَطْعِمُوا الطَّعَامَ، وَصِلُوا الْأَرْحَامَ، وَصَلُّوا بِاللَّيْلِ وَالنَّاسُ نِيَامٌ، تَدْخُلُوا الْجَنَّةَ بِسَلَامٍ». [صحيح] – [رواه الترمذي وابن ماجه وأحمد]

(192) – అబ్దుల్లాహ్ ఇబ్న్ సలాం రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నగరానికి తరలి వచ్చినపుడు ప్రజలు ఆయనను చూడడానికి తండోపతండాలుగా వెళ్ళారు. ప్రజలు “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చేసినారు; రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చేసినారు; రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చేసినారు” అని మూడు సార్లు అన్నారు. నేను వారితో కలిసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూడడానికి వచ్చాను. నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూడటానికి ప్రజలతో వచ్చాను; ఆయన ముఖం స్పష్టంగా చూసిన వెంటనే “ఇది ఒక అబద్ధాలకోరు ముఖం కాదు” అని నాకు తెలిసిపోయింది. ఆయన నుండి ప్రత్యక్షంగా నేను విన్న మొట్టమొదటి మాటలు ఇవి: “ఓ ప్రజలారా, ‘సలాం’ను (శాంతి, శుభాకాంక్షలను) వ్యాప్తి చేయండి, ఇతరులకు అన్నం పెట్టండి, బంధుత్వ సంబంధాలను

కొనసాగించండి మరియు ప్రజలు నిద్రిస్తున్న వేళ 'ఖియాముల్లైల్ ప్రార్థనలు' (రాత్రి ప్రార్థనలు) చేయండి మరియు మీరు శాంతితో స్వర్గంలోకి ప్రవేశిస్తారు." [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు, ప్రజలు ఆయనను చూడడానికి ఆయన వైపునకు పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆయన వైపు వెళ్ళిన వారిలో యూదపండితుడైన అబ్దుల్లా ఇబ్న్ సలామ్ (రదియల్లాహు అన్హు) ఒకరు (అప్పటికి ఆయన ఇస్లాం స్వీకరించలేదు). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూసిన వెంటనే ఆయనలో కనిపించిన తేజస్సు, సౌందర్యం మరియు నిజమైన గాంభీర్యం కారణంగా ఆయన ముఖం అబద్ధాలు పలికేవాని ముఖం కాదని, అతనికి తెలిసిపోయింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నుండి అతను విన్న మొదటి విషయం ఏమిటంటే, స్వర్గంలోనికి చేర్చే పనులు చేయమని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను కోరినారు, వీటిలో:

మొదటిది: 'సలాం'ను (శాంతి శుభాకాంక్షలను) బహిరంగంగా వ్యాప్తి చేయుట; తరుచుగా సలాం చేయుట, తెలిసిన వారికైనా మరియు తెలియని వారికైనా.

రెండవది: ఒక సదఖాగా (దాతృత్వరూపేణా), విందు రూపంలో;

మరియు ఆతిథ్యం ద్వారా ప్రజలకు అన్నం తినిపించుట.

మూడవది: మీ తండ్రి వైపు నుండి లేదా తల్లి వైపు నుండి మీకు రక్త సంబంధాలు లేదా బంధుత్వం ఉన్నవారితో బంధుత్వాలను, కుటుంబ సంబంధాలను కొనసాగించడం.

నాలుగవది: ఐచ్ఛిక (స్వచ్ఛంద) ఆరాధన అయిన రాత్రి నమాజును (ఖియాముల్లైల్ నమాజును) ప్రజలు నిద్రిస్తున్న సమయాన ఆచరించుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ముస్లింల మధ్య 'సలాం'ను (శాంతి శుభాకాంక్షలను) వ్యాప్తి చేయడం అభిలషణీయం. ముస్లిమేతరుల విషయానికొస్తే, ఒక ముస్లిం ముందుగా అతనికి సలాం చేయరాదు. ఒకవేళ ముస్లిమేతరుడు ఎవరైనా మీకు 'అస్సలాము అలైకుం' (మీకు శాంతి కలుగు గాక) అని సలాం చేస్తే, "వ అలైకుం" (మీకు కూడా) అని సమాధానం చెప్పాలి

(5520)

(193) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَيُّهَا النَّاسُ، إِنَّ اللهَ طَيِّبٌ لَا يَقْبَلُ إِلَّا طَيِّبًا، وَإِنَّ اللهَ أَمَرَ الْمُؤْمِنِينَ بِمَا أَمَرَ بِهِ الْمُرْسَلِينَ، فَقَالَ: {يَا أَيُّهَا الرُّسُلُ كُلُوا مِنَ الطَّيِّبَاتِ وَاعْمَلُوا صَالِحًا، إِنِّي بِمَا تَعْمَلُونَ عَلِيمٌ} [المؤمنون: 51] وَقَالَ: {يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُلُوا مِنْ طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ} [البقرة:

172] ثُمَّ ذَكَرَ الرَّجُلَ يُطِيلُ السَّفَرَ أَشْعَثَ أَغْبَرَ، يَمُدُّ يَدَيْهِ إِلَى السَّمَاءِ: يَا رَبِّ، يَا رَبِّ، وَمَطْعَمُهُ حَرَامٌ، وَمَشْرَبُهُ حَرَامٌ، وَمَلْبَسُهُ حَرَامٌ، وَغُذِيَ بِالْحَرَامِ، فَأَنَّى يُسْتَجَابُ لِذَلِكَ؟».

[صحيح] - [رواه مسلم]

(193) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఓ ప్రజలారా! నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు మరియు పరిశుద్ధమైన వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు. ప్రవక్తలకు ఆదేశించిన దానినే అల్లాహ్ విశ్వాసులకూ ఆదేశించినాడు. దివ్య ఖుర్'ఆన్ లోని అల్లాహ్ ప్రకటన: "ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వాటినే తినండి మరియు సత్కార్యాలు చేయండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు" [సూరహ్ అల్ ము'మినూన్ 23:51]; మరియు అల్లాహ్ మరో ప్రకటన: "ఓ విశ్వాసులారా! మీరు నిజంగా కేవలం ఆయన (అల్లాహ్)నే ఆరాధించేవారు అయితే; మేము మీకు జీవనోపాధిగా ప్రసాదించిన పరిశుద్ధ (ధర్మసమ్మత)మైన వాటినే తినండి..." [సూరహ్ అల్ బఖరహ్ 2:172]. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక సుదూర ప్రయాణీకుడి గురించి ప్రస్తావించినారు, అతడి తలవెంట్రుకలు చిందరవందరగా ఉన్నాయి, అతడి శరీరమంతా మట్టికొట్టుకుని ఉంది, అతడు తన రెండు చేతులు ఆకాశం వైపునకు చాచి "ఓ నా ప్రభూ! ఓ నా ప్రభూ!" అంటూ వేడుకుంటున్నాడు. మరి చూడబోతే అతని ఆహారం

హరాం (ధర్మసమ్మతమైనది కాదు); అతని పానీయం హరాం, అతని దుస్తులు హరాం, మరియు అతని పోషణ పూర్తిగా హరాం. మరి అది (అతని దుఆ, వేడుకోలు) ఎలా స్వీకరించబడుతుంది?" [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేస్తున్నారు: నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు, మరియు పరమ పవిత్రుడు, కొరతలు, లోపాలు మరియు దోషాలు లేనివాడు మరియు పరిపూర్ణతలతో కూడిన సంపూర్ణ గుణగణాలు, లక్షణాలు కలిగిన వాడు. ఆయన మంచిని మరియు పరిశుద్ధమైన వాటిని, మరియు కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ఆచరించిన వాటిని మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకానికి అనుగుణంగా ఉన్న వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు – అవి ఆచరణలైనా, పలుకులైనా లేదా నమ్మకాలైనా. వీటి ద్వారా తప్ప ఎవరూ అల్లాహ్ సామీప్యానికి చేరుకోవాలని కోరుకోరాదు. విశ్వాసి తన ఆచరణలను ఉత్తమమైనవిగా మార్చుకోవడానికి ఉన్న మార్గాలలో ఉత్తమమైనది ఏమిటంటే అతడు తినే ఆహారం పరిశుద్ధమైనదై ఉండడం, అంటే హలాల్ సంపాదన ద్వారా సంపాదించినది మాత్రమే తినడం. అది అతడి ఆచరణలను పరిశుద్ధ పరుస్తుంది. ఆ విధంగా అతడి ఆచరణలు

పరిశుద్ధమవుతాయి. కనుక, అల్లాహ్ తాను ప్రవక్తలకు, సందేశహరులకు ఏదైతే ఆదేశించినాడో, దానినే విశ్వాసుల కొరకు కూడా ఆదేశించినాడు: ధర్మసమ్మతమైన దానిని (హలాల్) మాత్రమే తినండి మరియు మంచి పనులు చేయండి' అని. అల్లాహ్ ప్రకటన, { يَا أَيُّهَا الرُّسُلُ كُلُوا مِنَ الطَّيِّبَاتِ وَاعْمَلُوا صَالِحًا إِنِّي بِمَا تَعْمَلُونَ عَلِيمٌ } [ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వాటినే తినండి మరియు సత్కార్యాలు చేయండి. 17 నిశ్చయంగా, మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు. సూరహ్ అల్ ము'మినూన్ 23:51]; మరియు అల్లాహ్ ప్రకటన: { يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُلُوا مِن طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ} [ఓ విశ్వాసులారా! మీరు నిజంగానే కేవలం ఆయన (అల్లాహ్)నే ఆరాధించేవారు అయితే; మేము మీకు జీవనోపాధిగా ఇచ్చిన పరిశుద్ధ (ధర్మసమ్మత)మైన వాటినే తినండి, సూరహ్ అల్ బఖరహ్ 2:172]

ఇంకా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హరాం (ధర్మ విరుద్ధమైనది) తినరాదని హెచ్చరించినారు. అది ఆచరణలను నాశనం చేస్తుంది. అది ఆచరణలు (అల్లాహ్ వద్ద) స్వీకరించబడడాన్ని నిరోధిస్తుంది; ఆ బాటసారి ఆమోదయోగ్యమైన స్పష్టమైన మార్గాలను ఉపయోగించినప్పటికీ అతని ఆచరణలు ఆమోదయోగ్యం కావు: ఉదాహరణకు:

మొదటిది: (అల్లాహ్'కు) విధేయతను చూపే వాటిని ఆచరించుటకు

అతడు ఎంత దూరం ప్రయాణించినా, అంటే హజ్ చేయడం, జిహాద్ లో పాల్గొనడం, అలాగే బంధుత్వాలను గౌరవించడం, వాటిని నిభాయించడం మొదలైనవి చేసినా, చేస్తూ ఉన్నా.

రెండవది: తల వెంట్రుకలను దువ్వుకోకపోవడం వల్ల చిందరవందరగా ఉన్న వెంట్రుకలు, దుమ్ము కారణంగా రంగు మారిన చర్మం మరియు అతని ఒంటిపై బట్టలు కూడా రంగు మారి, అతను నిస్సహాయంగా దీనస్థితిలో ఉన్నాడు.

మూడవది: అతడు తన రెండు చేతులను ఆకాశం వైపునకు ఎత్తి దుఆ చేయడం.

నాల్గవది: అల్లాహ్'ను ఆయన పేర్ల ద్వారా పట్టుదలతో వేడుకొనడం: "ఓ నా ప్రభూ! ఓ నా ప్రభూ!" అంటూ.

ఈ విధంగా ప్రార్థనలకు జవాబు లభించటానికి ఆవశ్యకమైన అన్ని మార్గాలు ఉన్నప్పటికీ, అతడికి ఏ సమాధానమూ లభించ లేదు; ఎందుకంటే అతని ఆహారం, పానీయం మరియు బట్టలు హరాం (అక్రమమైనవి), మరియు అతడు హరాం (ధర్మ విరుద్ధమైన, అక్రమమైన వాటి) ద్వారా పోషించబడ్డాడు. ఈ హదీథులో వర్ణించబడినటువంటి వ్యక్తి విన్నపానికి, అతని వేడుకోలుకు సమాధానం లభించడం దాదాపుగా అసంభవం; దానికి ఎలా సమాధానం లభిస్తుంది?

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ తన ఉనికిలో, తన సర్వోత్కృష్ట గుణగణాల, లక్షణాలలో, తన కార్యాలలో మరియు తన ఆజ్ఞలు, ఆదేశాలలో పరిపూర్ణుడు.
2. ఇక్కడ ఆచరణలలో నిజాయితీ, మరియు ఆ ఆచరణలు కేవలం అల్లహ్ కొరకు మాత్రమే అయి ఉండాలి మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) విధానానికి, వారి మార్గదర్శకానికీ అనుగుణంగా ఉండాలి అనే ఆదేశం ఉన్నది.
3. ఇంకా ఇక్కడ, ఆచరణలలో ప్రేరణ కొరకు ప్రోత్సాహకరమైన పద్ధతులను ఉపయోగించుట చూడవచ్చును, ఉదాహరణకు: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: “”ప్రవక్తలు, సందేశహరులకు ఆదేశించిన వాటినే అల్లాహ్ విశ్వాసులకూ ఆదేశించినాడు”. కనుక, ప్రవక్తలు, సందేశహరులు అలాంటి పనులు చేయమని ఆజ్ఞాపించబడ్డారని విశ్వాసి గ్రహించినప్పుడు, అతను ప్రేరేపించబడతాడు మరియు ఆ ఆచరణల పట్ల, అల్లాహ్ యొక్క ఆదేశాలను పాటించడం పట్ల ప్రోత్సహించబడతాడు.
4. దుఆలు, వేడుకోలు స్వీకరించబడక పోవడానికి ఉన్న కారణాలలో, వాటికి సమాధానం రాకపోవడానికి ఉన్న కారణాలలో ఒకటి హరాం తినడం.

5. దుఆలకు సమాధానాలు లభించే సాధనాలలో ఐదు విషయాలున్నాయి, అవి: 1). దీర్ఘకాల ప్రయాణాలు: సుదీర్ఘకాలం ప్రయాణంలో ఉంటే మనిషి అనేక రకాలుగా మానసికంగా, శారీరకంగా విచ్చిన్నం అవుతాడు. అతని దయనీయ స్థితి, అతని విషాదము, ఇవి అతని దుఆలు సమాధాన పరచబడుటకు ఉన్న ముఖ్య కారణాలలో ఒకటి; 2). తీవ్రమైన అవసరంలో ఉన్న పరిస్థితి; 3) దుఆ చేయుట కొరకు ఆకాశం వైపునకు చేతులు పైకి ఎత్తడం; 4) అల్లాహ్' తన ప్రభువు అని పేర్కొంటూ "ఓ నా ప్రభువా! ఓ నా ప్రభువా!" అంటూ నిరంతరం ప్రార్థించడం (దుఆ చేయాడం). ఇది మన దుఆలకు సమాధానాలు కోరుకునే గొప్ప విధానాలలో ఒకటి. 5) ధర్మసమ్మతమైన వాటిని మాత్రమే తినడం, త్రాగడం.
6. మంచి పనులు చేయటానికి సహాయపడే కారణాలలో ఒకటి, ధర్మసమ్మతమైన మరియు స్వచ్ఛమైన ఆహారాన్ని తినడం.
7. అల్ ఖాదీ ఇలా అన్నారు: (అరబీ భాషలో) "అత్-తయ్యిబ్" అనే పదం 'మంచి'ని, పవిత్రత, పరిశుద్ధతను సూచిస్తుంది. ఇది 'చెడు'కు వ్యతిరేకం. సర్వోన్నతుడైన అల్లాహ్'ను వర్ణించడానికి, అల్లాహ్'ను గురించి వివరించడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తే దాని అర్థం 'అల్లాహ్ పరిశుద్ధుడు, మరియు పవిత్రుడు, లోపాలు

మరియు దోషాలకు అతీతుడు మరియు పరిపూర్ణతలతో కూడిన గుణలక్షణాలు కలిగినవాడు అని అర్థం. అయితే అల్లాహ్ యొక్క ఒక దాసుణ్ణి గురించి వర్ణిస్తూ ఉపయోగించినట్లైతే అతడు చెడు పనుల నుండి, దుర్గుణాల నుండి విముక్తి పొందినవాడు అని, మరియు దాని వ్యతిరేక లక్షణాలు కలిగిన వాడు అని అర్థం, మరోవైపు, సంపదలను వర్ణించడానికి, వివరించడానికి ఆ పదాన్ని (అత్-తయ్యిబ్) ఉపయోగించినప్పుడు, ఆ సంపదలు ధర్మసమ్మతమైనవి మరియు ఉత్తమమైనవి అని అర్థం

(4316)

(194) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ أَنْظَرَ مُعْسِرًا، أَوْ وَضَعَ لَهُ، أَظَلَّهُ اللهُ يَوْمَ الْقِيَامَةِ تَحْتَ ظِلِّ عَرْشِهِ يَوْمَ لَا ظِلَّ إِلَّا ظِلُّهُ». [صحيح] - [رواه الترمذي وأحمد]

(194) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే, (పేదరికం కారణంగా) తీసుకున్న అప్పు తీర్చలేక పోతున్న వానికి వ్యవధినిస్తాడో లేదా ఎవరైతే అతని అప్పులో కొంత భాగాన్ని తగ్గిస్తాడో, అతడికి అల్లాహ్ తన నీడ తప్ప మరింకే నీడ ఉండని ఆ తీర్పు దినమున తన అర్ష్ (సింహాసనము) క్రింద నీడ కల్పిస్తాడు". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఎవరైతే (పేదరికం కారణంగా) తీసుకున్న అప్పు తీర్చలేక బాధపడుతున్న వానికి తగినంత సమయాన్ని ఇస్తాడో లేదా అతడి అప్పు నుండి కొంత భారాన్ని తగ్గిస్తాడో, అటువంటి వాని ప్రతిఫలాన్ని గురించి తెలియజేస్తున్నారు: తీర్పు దినము నాడు, సూర్యుడు తన పూర్తి ప్రతాపముతో ప్రకాశిస్తూ, అల్లాహ్ యొక్క దాసుల తలలను తాకేటంత క్రిందకు వస్తాడు, ఆ వేడికి వారంతా తల్లడిల్లి పోతుంటారు. ఏ నీడా అందుబాటులో లేని అటువంటి కఠినమైన సమయాన, అల్లాహ్ అతడికి తన సింహాసనము క్రింద నీడను ప్రసాదిస్తాడు. కనుక, అల్లాహ్ ఎవరికైతే నీడను ప్రసాదిస్తాడో, వారికి తప్ప ఇంకెవ్వరికీ ఆనాడు నీడ దొరకదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ దాసులు కష్టాలలో ఉన్నపుడు వారికి సౌలభ్యం కలిగేలా సహకరించడం అనేది తీర్పు దినము నాటి భయానక పరిస్థితుల నుండి రక్షణ, ముక్తి పొందటము యొక్క ఘనత
2. ప్రతిఫలం ఆచరణ యొక్క విధానాన్ని బట్టి ఉంటుంది.

(4186)

(195) – عن جابر رضي الله عنه أَنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «رَحِمَ اللهُ رَجُلًا سَمْحًا إِذَا بَاعَ، وَإِذَا اشْتَرَى، وَإِذَا اقْتَضَى». [صحيح] - [رواه البخاري]

(195) – జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "కొనుగోలు చేసేటపుడు, అమ్మేటపుడు మరియు అప్పు తిరిగి ఇచ్చివేయమని అడిగేటపుడు మృదువుగా వ్యవహరించే వానిని అల్లాహ్ కరుణించుగాక". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ఎవరైతే, అమ్మకాలు మరియు కొనుగోళ్ళలో (కఠినంగా కాకుండా) మృదువుగా వ్యవహరిస్తారో అటువంటి వారందరిపై అల్లాహ్ యొక్క కరుణ కొరకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థించినారు. అలాగే కొనుగోలు చేయు వానితో, మూల్యము పట్ల కఠినంగా ఉండరాదు, అతడితో మంచిగా ప్రవర్తించాలి. కొనుగోలు చేయునపుడు ఉదారంగా, విశాల దృక్పథంతో వ్యవహరించండి. కొనుగోలు చేయు వస్తువులను తక్కువ చేసి మాట్లాడకండి మరియు వాటి మూల్యమును (అకారణంగా) తక్కువ చేయకండి. (ఎవరికైనా అప్పు ఇచ్చి ఉంటే) తన అప్పును తీర్చమని అతని వద్దకు వెళ్ళి అడిగేటప్పుడు, అతడు పేదరికంలో ఉంటే లేదా అతడే మరొకరిపై

ఆధారపడి జీవిస్తున్న వాడైతే, అతడితో (కఠినంగా కాకుండా) మృదువుగా వ్యవహరించండి, అతడు అప్పు తీర్చగల స్థితిలో ఉన్నాడో లేదో గమనించండి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. షరిఅత్ యొక్క లక్ష్యాలలో ఒకటి ఏమిటంటే మనుషుల మధ్య సంబంధాలు సవ్యంగా, సజావుగా ఉండుట కొరకు అవసరమైన దానిని కాపాడుట.
2. మనుషుల మధ్య సాధారణంగా చోటుచేసుకునే వ్యవహారాలలో, ఉదాహరణకు కొనుట లేక అమ్ముట, లేదా మరే ఇతర వ్యవహారమైనా, వాటిలో ఉత్తమ నైతిక ప్రమాణాలను ప్రోత్సహించుట.

(3716)

(196) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «كَانَ رَجُلٌ يُدَايِنُ النَّاسَ، فَكَانَ يَقُولُ لِفَتَاهُ: إِذَا أَتَيْتَ مُعْسِرًا فَتَجَاوَزْ عَنْهُ، لَعَلَّ اللَّهَ يَتَجَاوَزُ عَنَّا، فَلَقِيَ اللَّهَ فَتَجَاوَزَ عَنْهُ». [صحيح] - [متفق عليه]

(196) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "ఒక మనిషి ఉండేవాడు. అతడు ప్రజలకు అప్పులు ఇస్తూ ఉండేవాడు. అతడు తన సేవకునితో ఇలా అనేవాడు 'నీవు (అప్పులు వసూలు చేసే టప్పుడు)

పేదరికంలో ఉన్నవాని దగ్గరకు వెళితే, అతడి అప్పును ఉపేక్షించు. బహుశా అల్లాహ్ మన పాపాలను ఉపేక్షించవచ్చు (చూసీ చూడనట్లు వదిలివేయవచ్చు). (చనిపోయిన) తరువాత అతడు అల్లాహ్ ను కలిసినపుడు, అల్లాహ్ అతడి పాపాలను ఉపేక్షించి ఉంటాడు".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో – తరుచూ ప్రజలకు అప్పులు ఇచ్చే వాని గురించి లేదా అరువు మీద ప్రజలకు సరుకులు అమ్మే వాని గురించి తెలియ జేస్తున్నారు. ఆ వ్యక్తి, అప్పులను వసూలు చేయుటకు వెళ్ళే తన సేవకునితో ఇలా అనేవాడు: 'ఒకవేళ నీవు అప్పు తీసుకున్న వ్యక్తి వద్దకు వెళితే, తాను తీసుకున్న అప్పు తీర్చడానికి అతని వద్ద ఏమీ లేకపోయినట్లయితే, దాని గురించి కఠినంగా అడుగకు, అతడికి ఇంకా సమయం ఇవ్వడం ద్వారా, చూసీ చూడనట్లు వ్యవహరించు'. 'లేదా (అతడు తీర్చవలసిన అప్పులో) అతడివద్ద ఇవ్వడానికి ఎంత ఉంటుందో అంతే తీసుకో, ఒకవేళ అందులో ఏదైనా లోపం ఉన్నా సరే'. అది అతని ఇచ్చ మరియు అల్లాహ్ తనను కూడా చూసీ చూడనట్లు వదిలివేస్తాడని మరియు తన పాపాలను క్షమిస్తాడని ఆశ. అతడు చనిపోయినపుడు అల్లాహ్ అతడిని క్షమించినాడు, అతడి పాపాలను చూసీచూడనట్లు వదిలి వేసినాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రజలతో జరిపే వ్యవహారాలలో దయాగుణం కలిగి ఉండుట, వారిని క్షమించుట మరియు వారు కష్టాలలో ఉన్నట్లయితే వారితో సంయమనం పాటించుట, ఈ గుణాలు తీర్పు దినము నాడు అల్లాహ్ యొక్క దాసుని ముక్తికి, సాఫల్యానికి దారితీసే గొప్ప కారణాలలో కొన్ని.
2. అల్లాహ్ యొక్క సృష్టిరాశుల పట్ల (మానవులు, జీవరాశులు మొ.) కరుణ కలిగి ఉండడం మరియు అల్లాహ్ పట్ల చిత్తశుద్ధితో ఉండటం మరియు ఆయన కరుణ పట్ల ఆశ కలిగి ఉండడం మొదలైనవి పాపాలు క్షమించబడడానికి కొన్ని కారణాలు.

(3753)

(197) – عن خَولة الأنصاريةِ رضي الله عنها قالتْ: سمعتُ النَّبيَّ صلى الله عليه وسلم يقول: «إِنَّ رِجَالًا يَتَخَوَّضُونَ فِي مَالِ اللهِ بِغَيْرِ حَقٍّ، فَلَهُمُ النَّارُ يَوْمَ الْقِيَامَةِ».

[صحيح] - [رواه البخاري]

(197) – ఖౌలహ్ అల్ అన్సారియహ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "కొందరు అల్లాహ్ యొక్క సంపత్తిని న్యాయ విరుద్ధంగా (మూర్ఖంగా, లక్ష్యరహితంగా) వినియోగిస్తారు. తీర్పు దినమునాడు అటువంటి వారికి నరకాగ్నియే గతి". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం - అన్యాయంగా, ధర్మవిరుద్ధంగా ముస్లిముల సంపదను ఖర్చు చేసే వారి గురించి వివరిస్తున్నారు. వారు దానిని (సంపదను) అన్యాయంగా స్వంతం చేసుకుంటారు. ప్రజల వద్ద నుండి ధర్మవిరుద్ధంగా ధనాన్ని సేకరించడం, ప్రజల ధనాన్ని ధర్మ విరుద్ధమైన ప్రదేశాలలో, విషయాలలో, పనులలో ఖర్చు చేయడం, ఇవన్నీ ఇదే అర్థంలోనికి వస్తాయి. అనాథల సంపత్తిని ధర్మ విరుద్ధంగా సొంతం చేసుకోవడం, ఖర్చు చేయడం, ఉమ్మత్ కొరకు దానం చేయబడిన సంపద నుండి ఈ విధంగా కాజేయడం, ధర్మ విరుద్ధంగా ఖర్చు చేయడం, అమానతుగా ఉంచబడిన సంపదలను కాజేయడం, పౌరుల అభ్యున్నతి కొరకు కేటాయించబడిన నిధి (పౌరనిధి) నుండి, తాను అర్హుడు కాకపోయినా, దాని నుండి లాభం, ప్రయోజనం పొందడం – ఇవన్నీ ఇదే అర్థం క్రిందకు వస్తాయి.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – అటువంటి వారికి తీర్పు దినమున నరకాగ్నియే ప్రతిఫలమని తెలిపినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రజల చేతుల్లో ఉండే సంపద నిజానికి అది అల్లాహ్ సంపద. అల్లాహ్ వారిని ఆ సంపదలపై అధికారులుగా (ఖలీఫాలుగా)

నియమించాడు, ఆ సంపదలను షరియత్ నియమాలకు లోబడి ఖర్చు చేయుటకుగాను; న్యాయ విరుద్ధంగా మరియు ధర్మ విరుద్ధంగా ఖర్చు చేయుట నుండి దూరంగా ఉండేటందుకు గాను. ఈ సాధారణ నియమం అధికారంలో ఉన్నవారికి, అలాగే సాధారణ ప్రజలకు – అందరికీ సమానంగా వర్తిస్తుంది.

2. ఈ హదీసు ద్వారా - ప్రజల వద్ద ఉన్న సంపద విషయంలో షరియత్ యొక్క ఈ కాఠిన్యత, అలాగే ప్రజాధనంపై అధికారిగా నియమించ బడిన వారు, ప్రజల నుండి ధన సేకరణ చేయడం, దానిని ఖర్చు చేయడం మొదలైన విషయాలపై తీర్పు దినము నాడు బాధ్యులుగా నిలబెట్టబడతారు అనే విషయాలు అర్థమవుతున్నాయి.
3. ఎవరైతే ధర్మవిరుద్ధంగా తమ సంపదను, ధనాన్ని ఖర్చు చేస్తారో (షరియత్ నిషేధించిన ప్రదేశాలలో, నిషేధించబడిన విషయాలలో ఖర్చు చేస్తారో); అది తమ సంపద కానీ, లేక పరుల సంపద కానీ వారందరూ ఈ హెచ్చరిక పరిధిలోనికే వస్తారు.

(5331)

(198) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «قَالَ اللَّهُ: كُلُّ عَمَلِ ابْنِ آدَمَ لَهُ، إِلَّا الصِّيَامَ، فَإِنَّهُ لِي وَأَنَا أَجْزِي بِهِ، وَالصِّيَامُ جُنَّةٌ، وَإِذَا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ فَلاَ يَرْفُثْ وَلاَ يَصْخَبْ، فَإِنْ سَابَّهُ أَحَدٌ أَوْ قَاتَلَهُ، فَلْيَقُلْ إِنِّي امْرُؤٌ صَائِمٌ،

وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ، لَخُلُوفُ فَمِ الصَّائِمِ أَطْيَبُ عِنْدَ اللَّهِ مِنْ رِيحِ المِسْكِ، لِلصَّائِمِ فَرْحَتَانِ يَفْرَحُهُمَا: إِذَا أَفْطَرَ فَرِحَ، وَإِذَا لَقِيَ رَبَّهُ فَرِحَ بِصَوْمِهِ». [صحيح] - [متفق عليه]

(198) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: "అల్లాహ్ ఇలా పలికినాడు: ఆదము కుమారుని ఆచరణలన్నీ అతని కొరకే, ఒక్క ఉపవాసం తప్ప; అది నాకొరకు, మరియు దానికి నేనే ప్రతిఫలాన్ని ఇస్తాను. ఉపవాసము ఒక రక్షణ కవచం వంటిది. మీలో ఎవరైనా ఏరోజైనా ఉపవాసం ఉన్నట్లైతే, అతను అసభ్యకరంగా ప్రవర్తించరాదు మరియు పెద్ద గొంతుకతో మాట్లాడరాదు. ఒకవేళ ఎవరైనా అతనిని అవమానించినా, అతనితో వాదనకు లేక జగడానికి దిగినా అతడు "నేను ఉపవాసం ఉన్న వాడను" అని చెప్పాలి. ఎవరి చేతిలోనైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆత్మఉన్నదో, ఆయన సాక్షిగా, ఉపవాసం ఉన్న వ్యక్తి యొక్క నోటి వాసన కస్తూరి సుగంధం కంటే అల్లాహ్ వద్ద మరింత ఆహ్లాదకరమైనది. ఉపవాసం ఉన్న వ్యక్తికి రెండు ఆనందాలు ఉన్నాయి. అవి అతన్ని సంతోషపరుస్తాయి; అతడు తన ఉపవాసం విరమించినప్పుడు అతడు సంతోషిస్తాడు మరియు అతడు తన ప్రభువును కలుసుకున్నప్పుడు, అతను తన ఉపవాసం గురించి ఆనందిస్తాడు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

సర్వోన్నతుడైన అల్లాహ్ ఈ అల్'హదీథు అల్'ఖుద్సీలో ఇలా పలికినాడు అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలియజేస్తున్నారు: ఆదము కుమారుని ప్రతి సత్కార్యమూ, దాని కంటే (పుణ్యఫలములో) పది రెట్ల నుండి ఏడు వందల రెట్లు పెంచబడుతుంది; ఉపవాసం తప్ప; ఎందుకంటే అది నా కోసమే, అక్కడ ప్రదర్శనా బుద్ధి ఉండదు, నేనే దానికి ప్రతిఫలమిస్తాను; కాబట్టి నేను మాత్రమే దాని బహుమతి యొక్క పరిధిని మరియు దాని పుణ్యఫలం ఎన్ని రెట్లు పెంచి ఇవ్వబడుతుందో ఎరిగిన వాడను.

తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: (ఉపవాసం ఒక రక్షణ కవచం) అది నరకాగ్ని నుండి రక్షణ మరియు కవచం మరియు బలమైన కోట వంటిది. ఎందుకంటే ఉపవాసం అంటే కోరికల నుండి, వాంఛల నుండి, పాపాల నుండి దూరంగా ఉండడం. మరియు నరకాగ్ని కోరికలు, వాంఛలు, పాపాల చేత చుట్టుముట్టబడి ఉంటుంది.

(కనుక మీలో ఒకరు ఏ రోజైనా ఉపవాసం ఉన్నట్లైతే, అతను అశ్లీలతకు పాల్పడరాదు అంటే) లైంగిక సంపర్కంలో పాల్గొనరాదు, మరియు దానికి దారితీసే పనులకు పాల్పడరాదు లేదా అశ్లీల ప్రసంగం అస్సలు చేయరాదు.

(మరియు అతడు పెద్ద గొంతుకతో మాట్లాడరాదు) – జగడాలలో మరియు వాదనలలో.

(ఒకవేళ అతడిని ఎవరైనా అవమానించినా, లేక అతనితో జగడానికి దిగినా) రమదాన్ నెలలో అతడు "నేను ఉపవాసం ఉన్నవాడను" అనాలి; బహుశా అది అతడిని (జగడానికి దిగిన వాడిని) శాంత పరుచవచ్చు. (అప్పటికీ) ఒకవేళ అతడు వాస్తవముగా జగడానికి దిగితే, ఒక యోధునిలాగా అతడిని నెమ్మది నెమ్మదిగా దూరంగా తరిమివేయాలి.

'ఎవరి చేతిలోనైతే తన ప్రాణాలున్నాయో ఆయన సాక్షిగా' అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒట్టువేసుకుని మరీ ప్రమాణం చేసి చెప్పారు – ఉపవాసం కారణంగా మార్పునకు లోనయ్యే ఉపవాసి యొక్క నోటి వాసన - సాధారణంగా శుక్రవారపు నమాజు కొరకు, లేదా ధార్మిక సమావేశాలలో హాజరయ్యే సందర్భములో మీరు వాడే కస్తూరి సుగంధం కంటే, ప్రళయదినము నాడు అల్లాహ్'కు అత్యంత ప్రీతికరమైనది, మరియు పుణ్యఫలాన్ని అనేక రెట్లు అధికమైనది.

ఉపవాసం ఉన్న వ్యక్తికి సంతోషం కలిగించే రెండు ఆనందాలు ఉంటాయి: అతను ఉపవాసం విరమించినప్పుడు; అతడు ఆకలి మరియు దాహం తొలగి పోయి ఉపవాసాన్ని విరమించడంలో సంతోషిస్తాడు. ఎందుకంటే (ఉపవాస సమయం పూర్తికాగానే)

ఉపవాసాన్ని విరమించడం అతనికి అనుమతించబడింది. ఉపవాసము అనే ఆరాధన పూర్తి అయినందుకు, తన ప్రభువు తరఫు నుండి ఉపశమనం లభించినందుకు, మరియు భవిష్యత్తులో తాను ఉండబోయే ఉపవాసాలకు సహాయము కొరకు అతడు సంతోషపడతాడు.

(మరియు అతడు (పునరుత్థాన దినమున) తన ప్రభువును) తాను పొందిన ప్రతిఫలముతో కలుసుకున్నపుడు అతడు తన ఉపవాసాల కొరకు సంతోషపడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో ఉపవాసం పాటించడం యొక్క ఘనత తెలుస్తున్నది. ఉపవాసం తనను పాటించేవానిని ఇహలోకంలో వాంఛల నుండి, కోరికల నుండి రక్షిస్తుంది మరియు పరలోకంలో నరకాగ్ని శిక్ష నుండి రక్షిస్తుంది.
2. ఉపవాసం యొక్క మర్యాదలలో అసభ్యకరమైన మాటలు మరియు పనికిమాలిన మాటలు వదిలివేయడం, ప్రజల హాని మరియు కీడు పట్ల (ఒకవేళ వారు జగడానికి దిగినా, వాదులాటకు దిగినా) ఓపికగా ఉండడం, మరియు వారి పరుష వ్యవహారం, పరుషమైన మాటల పట్ల సహనం వహించడం, మరియు దయతో ప్రతిస్పందించడం ఉన్నాయి.
3. ఉపవాసం లేదా ఏదైనా ఇబాదత్ (ఆరాధన) చేసే వ్యక్తి తన

ఆరాధనను పూర్తి చేసినందుకు, లేదా దానిని ముగించినందుకు సంతోషపడితే, అది పరలోకంలో అతని ప్రతిఫలాన్ని తగ్గించదు.

4. సహనం మరియు ఉపవాసం ఉన్న వారికి లెక్కలేనంతగా వారి ప్రతిఫలం ఇవ్వబడుతుంది, అపుడు వారు అల్లాహ్ ను కలుసుకోవడంలో పూర్తి ఆనందాన్ని పొందుతారు.
5. అవసరాన్ని బట్టి మరియు విస్తృత ప్రయోజనం కోసం ప్రజలకు అల్లాహ్ పట్ల తన విధేయతను గురించి తెలియజేయడం కపటత్వంగా (ప్రదర్శనా బుద్ధిగా) భావించబడదు, ఆయనసల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు : (నేను ఉపవాసం పాటిస్తున్నాను).
6. ఉపవాసం పూర్తి చేసిన వ్యక్తి తన అవయవాలను పాపాల నుండి, నాలుకను అబద్ధం, అశ్లీలత మరియు తప్పుడు మాటల నుండి మరియు కడుపుని ఆహారం మరియు పానీయాల నుండి కాపాడుకుంటాడు.
7. ఈ హదీథు ఉపవాసం పాటిస్తున్న సమయంలో, ఉపవాసి పెద్ద గొంతుతో మాట్లాడడం, కలహాలు, గొడవలు, కేకలు వేయడం నిషేధము అని ధృవీకరిస్తున్నది, అయితే ఇవి అన్నీ ఉపవాసం లేని వ్యక్తి కొరకు కూడా నిషేధమే.
8. ఈ హదీథ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన ప్రభువు

నుండి ఉల్లేఖించిన హదీథులలో ఒకటి, దీనిని 'అల్ హదీథ్ అల్ ఖుద్సీ' లేదా 'దైవప్రేరితమైన హదీథ్' అంటారు. 'హదీథ్ అల్ ఖుద్సీ' యొక్క పదాలు మరియు అర్థము అల్లాహ్ తరపు నుండి అయి ఉంటాయి. ఇది దైవప్రేరితం అయినప్పటికీ, ఖుర్'ఆన్'ను వేరే ఏ ఇతర గద్యము, వచనము, గ్రంథము నుండి వేరు చేసే ప్రత్యేకతలను హదీథ్ అల్ ఖుద్సీ కలిగి ఉండదు. ఉదాహరణకు ఖుర్'ఆన్ పఠనము అనేది ఒక ఆరాధన (ఇబాదత్); ఖుర్'ఆన్ ను చేతులలోనికి తీసుకుని పఠించుట కొరకు విధిగా వుదూ చేసి ఉండాలి. ఖుర్'ఆన్ ప్రపంచం మొత్తానికి ఒక సవాలు వంటిది; ఖుర్'ఆన్ యొక్క ప్రత్యేకతలలో దాని అద్భుతత్వం కూడా ఒకటి. ఇంకా ఇటువంటి అనేక ప్రత్యేకతలను ఖుర్'ఆన్ కలిగి ఉంది.

(3546)

(199) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ صَامَ رَمَضَانَ إِيمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ» [صحيح] - [متفق عليه]

(199) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ, రమజాన్ నెల ఉపవాసాలు పాటిస్తారో, అతడి పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు – ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు అల్లాహ్ రమజాన్ నెల ఉపవాసములు ఆచరించుటను విధిగావించినాడనే విషయాన్ని విశ్వసిస్తూ; ఉపవాసములు పాటించే వారి కొరకు అల్లాహ్ తన అంతులేని ఖజానాల నుండి సిద్ధం చేసి ఉంచిన పారితోషికం, ప్రతిఫలం మరియు పుణ్యఫలముల నందు విశ్వసిస్తూ; ప్రదర్శనా బుద్ధితో గాక లేదా పేరు ప్రతిష్టల కొరకు గాక, కేవలం అల్లాహ్ ప్రసన్నత కొరకు మాత్రమే సంకల్పించి, రమజాన్ నెల ఉపవాసములు ఆచరిస్తారో అటువంటి వారి పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – రమజాన్ నెల ఉపవాసములు పాటించేటప్పుడు, అలాగే ఇతర సత్కార్యములు ఆచరించేటప్పుడు, తన సంకల్పములో కలిగి ఉండే స్వచ్ఛత మరియు నిజాయితీల ఘనత మరియు ప్రాధాన్యత తెలుస్తున్నది.

(4196)

(200) – عَنْ عَائِشَةَ أُمِّ المؤْمِنِينَ رَضِيَ اللهُ عَنْهَا: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَجْتَهِدُ فِي الْعَشْرِ الْأَوَاخِرِ مَا لَا يَجْتَهِدُ فِي غَيْرِهِ. [صحيح] - [رواه مسلم]

(200) – ఉమ్ముల్ ము'మినీన్, విశ్వాసుల మాత అయిన ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి పదింటిలో (పది రాత్రులలో) మిగతా సమయాలన్నింటి కంటే కూడా (ఆరాధనలో) ఎక్కువగా శ్రమించేవారు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

రమదాన్ మాసంలోని చివరి పది రాత్రులు ప్రవేశిస్తూనే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆరాధన మరియు విధేయత యొక్క పనులలో, ఆచరణలలో ఎక్కువగా శ్రమ పడేవారు. ఆయన (స) చాలా ఎక్కువగా వివిధ రకాలైన మంచి పనులను, వివిధ రకాలైన దాతృత్వ చర్యలను చేసేవారు, రమదాన్ నెల చివరి పది రాత్రుల గొప్పతనం, మరియు ఘనత కారణంగా ఆయన (స) మిగతా ఇతర సమయాలలో ఆచరించిన దాని కంటే ఎక్కువగా ఆరాధనలను ఆచరించేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో - సాధారణంగా రమదాన్ మాసం మొత్తములో, ప్రత్యేకించి చివరి పది రాత్రులలో, వివిధ రకాల విధేయతా ఆచరణలను, దానధర్మాలను పదేపదే చేయాలని ప్రోత్సహించబడింది.

2. రమదాన్ మాసపు చివరి పది రాత్రులు – వాస్తవానికి రమదాన్ మాసపు ఇరవై ఒకటవ రాత్రి నుంచి మొదలై మాసము ముగియడంతో పరిసమాప్తమవుతాయి.
3. విధేయతా ఆచరణలతో రమదాన్ మాసపు అత్యంత ఘనమైన సమయాలను ఒడిసిపట్టుకొనుట అభిలషణీయము.

(3755)

(201) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: أَوْصَانِي خَلِيلِي صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِثَلاَثٍ: صِيَامِ ثَلاَثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ، وَرَكْعَتَيِ الضُّحَى، وَأَنْ أُوتِرَ قَبْلَ أَنْ أَنَامَ. [صحيح] - [متفق عليه]

(201) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “నా మిత్రుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు మూడు విషయాల గురించి హితబోధ చేసినారు. ప్రతి నెల మూడు దినములు ఉపవాసములు పాటించమని; రెండు రకాతులు సలాత్ అద్’దుహా ఆచరించమని; రాత్రి నిద్ర పోవడానికి ముందు విత్ర్ సలాహ్ ఆచరించమని.” [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేస్తున్నారు: తన ప్రాణమిత్రుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి

వసల్లం) తనకు మూడు విషయాల గురించి హితబోధ చేసినారని, మరియు వాటి పట్ల తనను కట్టడి చేసినారు.

మొదటిది: ప్రతి నెల మూడు దినములు ఉపవాసములు పాటించుట,

రెండవది: ప్రతి దినమూ రెండు రకాతులు 'దుహా' నమాజు ఆచరించుట,

మూడవది: నిద్రించుటకు ముందు విత్ర్ నమాజు ఆచరించుట, ఇది రాత్రి మూడవ (చివరి) భాగములో లేవలేమేమో అని భయపడుతున్న వారి కొరకు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన సహచరులకు వారి పరిస్థితుల గురించి మరియు వారికి ఏది సరిగ్గా సరిపోతుందో తనకు ఉన్న అవగాహన మరియు జ్ఞానము ఆధారంగా వివిధ సందర్భాలలో వివిధ సలహాలు ఇచ్చారు. మంచి శరీర దారుఢ్యము, బలము కలిగిన వ్యక్తికి జిహాద్'లో పాల్గొనుట ఉచితంగా ఉంటుంది; అంకిత భావంతో ఇబాదాత్ లో (ఆరాధనలలో) ఎక్కువగా గడుపుతూ ఉండే వ్యక్తికి ఇబాదాత్'లను గురించిన సలహా ఉపయుక్తమైనదిగా ఉంటుంది; అలాగే జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తి, మరియు జ్ఞానము కలిగిన

వ్యక్తికి దానికి సంబంధించిన సలహా తగినదై ఉంటుంది.

2. ఇబ్న్ హజర్ అల్-'అస్కలానీ (రహిమహుల్లాహ్) అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ప్రకటన గురించి ఇలా అన్నారు: (ప్రతి నెలలో మూడు రోజులు ఉపవాసం ఉండటం); "ఇది హిజ్రీ మాసములోని 'అయ్యాం అల్ బీద్' (తెలుపు దినములు) ను సూచిస్తున్నది. అవి హిజ్రీ మాసములోని 13వ, 14వ మరియు 15వ తేదీలు.

3. ఇబ్న్ హజర్ అల్-'అస్కలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: రాత్రి నిద్రపోవడానికి ముందు 'విత్ర్' నమాజు ఆచరించడం అభిలషణీయము. ఇది తాము నిద్ర లేవలేమేమో అని సందేహించే వారి కొరకు మాత్రమే.

4. ఈ హదీథులో ఈ మూడు ఆచరణల యొక్క ప్రాముఖ్యత తెలియుచున్నది; ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన సహబాలలో చాలా మందికి ఈ మూడు విషయాలను గురించి హితబోధ చేసినారు.

5. ఇబ్న్ దఖీఖ్ అల్ ఈద్ (రహిమహుల్లాహ్), అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ప్రకటన గురించి ఇలా అన్నారు: (రెండు రకాతులు సలాత్ అద్'దుహా): "బహుశా ఆయన (అబూ హురైరహ్) ఈ నమాజు యొక్క ధృవీకరించబడిన కనీస సంఖ్యను

పేర్కొన్నారు. అలాగే ఆయన ప్రకటన ద్వారా సలాత్ అద్'దుహా అనేది 'ముస్తహబ్' (సున్నత్, లేక సిఫారసు చేయబడినది) అని తెలియుచున్నది. దీని యొక్క రకాతుల కనీస సంఖ్య రెండు రకాతులు.

6. అద్ దుహా నమాజు యొక్క సమయం: ఇది సూర్యోదయం నుండి దాదాపు 15 నిమిషాల తర్వాత ప్రారంభమవుతుంది మరియు దాని సమయం జుహ్ర్ సలాహ్ కు పది నిమిషాల ముందు వరకు ఉంటుంది. ఈ సలాహ్ యొక్క రకాతుల సంఖ్య: దీని కనిష్ఠ సంఖ్య రెండు అయినప్పటికీ, గరిష్ఠానికి సంబంధించి ధర్మపండితుల అభిప్రాయాలలో వ్యత్యాసం ఉంది. ఒక అభిప్రాయం ప్రకారం దీని రకాతుల సంఖ్య ఎనిమిది; మరొక అభిప్రాయం ప్రకారం దీని రకాతుల సంఖ్యకు సంబంధించి గరిష్ఠ పరిమితి లేదు.
7. విత్ర్ సమయం: ఇషా సలాహ్ ముగిసిన తరువాత నుండి మొదలుకుని ప్రాతఃకాల సమయం వరకు ఉంటుంది. దీని రకాతుల కనిష్ట సంఖ్య ఒక రకాతు, గరిష్ట సంఖ్య పదకొండు రకాతులు.

(4538)

(202) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ يَقُمْ لَيْلَةَ الْقَدْرِ إِيمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ» [صحيح] - [متفق عليه]

(202) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ 'లైలతుల్ ఖద్ర్' లో (రమజాన్ నెలలోని ఘనమైన రాత్రి) నమాజు ఆచరిస్తూ (అల్లాహ్ ఆరాధనలలో) గడుపుతారో అతడి పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'లైలతుల్ ఖద్ర్' లో అల్లాహ్ యొక్క ఆరాధనలలో గడపడం యొక్క ఘనతను తెలియ జేస్తున్నారు. అది రమజాన్ నెల ఆఖరి పది రాత్రులలో వస్తుంది. ఎవరైతే ఆ రాత్రి యందు ప్రదర్శనా బుద్ధి లేకుండా, పేరుప్రఖ్యాతుల కొరకు కాకుండా, శ్రద్ధగా నమాజులలో, ఖుర్'ఆన్ పారాయణంలో, అల్లాహ్ ధ్యానములో మరియు ఆయనను వేడుకొనుటలో; ఆ రాత్రి యొక్క ఘనతను విశ్వసిస్తూ మరియు ఆ రాత్రి గురించి ఏమి అవతరించబడినదో దానిలో పూర్తి విశ్వాసముతోను; మరియు అందుకు గానూ అల్లాహ్ ప్రసాదించే పుణ్యఫలంపై ఆశతోనూ గడుపుతాడో, అటువంటి వాని పూర్వపు పాపాలు క్షమించి వేయబడతాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో 'లైలతుల్ ఖద్ర్' యొక్క ఘనత మరియు దానిని పొందుట కొరకు ప్రోత్సాహమూ ఉన్నాయి.
2. సత్కార్యాలు ఏవైనా సరే, వాటిని ఆచరించడం వెనుక స్వచ్ఛమైన సంకల్పము ఉంటే తప్ప అవి స్వీకరించబడవు.
3. ఇందులో అల్లాహ్ యొక్క ఘనత మరియు ఆయన కారుణ్యమూ తెలుస్తున్నాయి. నిశ్చయంగా ఎవరైతే లైలతుల్ ఖద్ర్ లో అల్లాహ్ యందు విశ్వాసముతో, అల్లాహ్ ప్రసాదించే పుణ్యఫలం పట్ల ఆశతో – అల్లాహ్ యొక్క ఆరాధనలో గడుపుతాడో, (అల్లాహ్ యొక్క కారుణ్యముతో) అతడి పూర్వపు పాపాలన్ని క్షమించి వేయడతాయి.

(4202)

(203) – عن أبي هريرة رضي الله عنه قال: سمعتُ النَّبيَّ صلى الله عليه وسلم يقول: «مَنْ حَجَّ لِلَّهِ فَلَمْ يَرْفُثْ وَلَمْ يَفْسُقْ رَجَعَ كَيَوْمِ وَلَدَتْهُ أُمُّهُ». [صحيح] - [متفق عليه]

(203) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతూ ఉండగా నేను విన్నాను: ఎవరైతే కేవలం అల్లాహ్ కొరకు హజ్ చేస్తారో, అందులో (తన భార్యతో) లైంగిక చర్యలకు మరియు అశ్లీల సంభాషణలకు, చెడు పనులకు పాల్పడడో – అతడు తన తల్లి తనకు జన్మనిచ్చిన దినము వలే తిరిగి

వస్తాడు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఏమని వివరిస్తున్నారూ అంటే "ఎవరైతే కేవలం సర్వోన్నతుడైన అల్లాహ్ కొరకు మాత్రమే హజ్ చేస్తాడో మరియు అశ్లీలతలకు పాల్పడడో." అన్నారు – ఇక్కడ అశ్లీలత అంటే సంభోగములో పాల్గొనుట మరియు దానికి దారితీసే ప్రతి చర్యా అని అర్థము. ఉదాహరణకు (కాంక్షతో) ముద్దు పెట్టుకొనుట, కౌగలించుకొనుట, ప్రేరేపించుట మొదలైనవి. అదే విధంగా అశ్లీల సంభాషణలు, అసభ్యకరమైన పనులు, చెడుపనులకు పాల్పడుట మొదలైనవి. అసభ్యకరమైన పనులలో, చెడు పనులలో ఇహ్రాంను భంగపరిచే పనులు కూడా వస్తాయి. ఎవరైతే పైన తెలిపిన వాటికి దూరంగా ఉంటాడో, అతడు పాపాల నుండి పూర్తిగా క్షమించబడి, అపుడే జన్మించిన శిశువు మాదిరిగా (పవిత్రంగా) తన హజ్ నుండి తిరిగి వస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అశ్లీల కార్యాలకు పాల్పడుట హజ్ లో మాత్రమే కాకుండా అన్ని సందర్భాలలోనూ నిషిద్ధమే అయినప్పటికీ, హజ్ ఘనత మరియు హజ్ ఆచరణల ఘనత దృష్ట్యా అవి మరింత తీవ్రంగా

పరిగణించబడినాయి.

2. దోషరహితుడై, పాపరహితుడై జన్మించిన వ్యక్తి, తన ముందే ఇతరులు వాటికి (అశ్లీల పనులకు, పాపకార్యాలకు) పాల్పడితే అస్సలు సహించడు.

(2758)

(204) – عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَا مِنْ أَيَّامٍ الْعَمَلُ الصَّالِحُ فِيهَا أَحَبُّ إِلَى اللَّهِ مِنْ هَذِهِ الْأَيَّامِ» يَعْنِي أَيَّامَ الْعَشْرِ، قَالُوا: يَا رَسُولَ اللَّهِ، وَلَا الْجِهَادُ فِي سَبِيلِ اللَّهِ؟ قَالَ: «وَلَا الْجِهَادُ فِي سَبِيلِ اللَّهِ، إِلَّا رَجُلٌ خَرَجَ بِنَفْسِهِ وَمَالِهِ فَلَمْ يَرْجِعْ مِنْ ذَلِكَ بِشَيْءٍ». [صحيح] - [رواه البخاري وأبو داود، واللفظ له]

(204) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా పలికినారు: “ఈ దినములలో చేసే సత్కార్యాలు (అంటే జిల్ హిజ్జహ్ నెల మొదటి పది దినములలో చేసే సత్కార్యాలు) మిగతా ఏ దినములలో చేసే సత్కార్యాల కన్నా కూడా అల్లాహ్’కు అత్యంత ప్రియమైనవి.” (వింటున్న) వారు ఇలా ప్రశ్నించినారు: “ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ మార్గములో చేసే జిహాదు కంటే కూడా గొప్పవా?” దానికి ఆయన “అవును, అల్లాహ్ మార్గములో చేసే జిహాదు కూడా (ఈ పది దినములలో చేసే సత్కార్యాల కన్నా) గొప్పది కాదు; అయితే తన

ప్రాణాన్ని, తన సంపదను వెంట తీసుకుని జిహాదు కొరకు వెళ్ళి, ఆ రెండింటిలో ఏ ఒక్క దానితోనూ వెనుకకు తిరిగి రాని వాని జిహాదు తప్ప" అన్నారు. [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం - జిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినములలో చేసే సత్కార్యాలు, సంవత్సరములోని మిగతా దినాలలో చేసే సత్కార్యాలకన్నా కూడా ఉత్తమమైనవి అని తెలియజేస్తున్నారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరులు ఆయనను ఈ పది దినములలో కాక మిగతా దినములలో చేసే జిహాదును గురించి ప్రశ్నించడం జరిగింది – మిగతా దినములలో చేసే జిహాదు ఉత్తమైనదా, లేక ఈ పది దినములలో చేసే సత్కార్యాలు ఉత్తమమైనవా అని; నిజానికి, (దీనికి పూర్వమే) వారికి జిహాదు అత్యుత్తమమైన ఆచరణలలో ఒకటి అని పలుమార్లు (నిర్ధారణగా) బోధించడం జరిగింది.

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఈ విధంగా జవాబు ఇచ్చినారు: "ఈ పది దినములలో చేసే సత్కార్యాలు, మిగతా దినములలో చేసే జిహాదు కన్నా కూడా ఉత్తమమైనవి – అయితే, (మిగతా దినములలో చేసే జిహాదులో) కేవలం అల్లహ్ కొరకు తన ప్రాణాన్ని, తన ధనాన్ని పణంగా పెట్టి జిహాదులో పాల్గొని, తన ధనాన్ని

కోల్పోయి (జిహాదు కొరకు తన ధనాన్ని ఆసాంతం అల్లాహ్ కొరకు ఖర్చు చేసి), తన ప్రాణాన్ని కూడా అల్లాహ్ మార్గములో ధారపోసిన వాని జిహాదు తప్ప." ఈ పది దినములలో సత్కార్యాలు చేసే వాడు అంత గొప్ప ప్రతిఫలాన్ని పొందే వాడై ఉంటాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో జిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినములలో చేసే సత్కార్యాల ఘనత తెలుస్తున్నది. కనుక ప్రతి ముస్లిం ఈ జిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినముల ప్రయోజనం పొందడానికి శాయశక్తులా ప్రయత్నించాలి. ఈ పది రోజులలో అల్లాహ్ కు విధేయత ప్రకటించే అనేక రకాల ఆచరణలను చేయాలి – ఉదాహరణకు సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడైన అల్లాహ్ ను కీర్తించడం, ఆయన ఘనతను కొనియాడడం (జిక్ర్, అజ్కార్ మొ.), నమాజులను విడవకుండా ఆచరించడం (ఎక్కువగా నఫీల్ నమాజులను ఆచరించడం), పేదలకు వీలైనంతగా దానధర్మాలు చేయడం, ఉపవాసాలు పాటించడం, మిగతా అన్ని రకాల మంచి పనులు కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే చేయటం.

(6255)

(205) – عَنْ أَنَسٍ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «جَاهِدُوا الْمُشْرِكِينَ بِأَمْوَالِكُمْ وَأَنْفُسِكُمْ وَأَلْسِنَتِكُمْ». [صحيح] - [رواه أبو داود والنسائي وأحمد]

(205) – అనస్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీ సంపదలతో, మీ ఆత్మలతో (అంటే మీ ప్రాణాలు పణంగా పెట్టి), మరియు మీ నాలుకలతో బహుదైవారాధకులతో పోరాడండి." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం: అల్లాహ్ యొక్క వాక్కు సర్వోన్నతమైనదిగా ఉండేలా సత్యతిరస్కారులకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి పద్ధతిలో వారిని ఎదుర్కోవడానికి ప్రయత్నించాలని ఆదేశించారు, వాటిలో:

మొదటిది: అవిశ్వాసులతో పోరాడుట కొరకు యోధులకు ఆయుధాలను సమకూర్చుట కొరకు, మరియు సైనికులపై ఖర్చు చేయుట కొరకు మన సంపదను ఖర్చు చేయాలి.

రెండవది: సత్యతిరస్కారులను ఎదిరించడానికి, యుద్ధములో వారిని అధిగమించడానికి స్వయంగా నడుం బిగించి ముందుకు కదలాలి.

మూడవది: వారిని మౌఖిక మార్గాల ద్వారా ఇస్లాం వైపు ఆహ్వానించడం, వారికి వ్యతిరేకంగా సత్యాన్ని స్థాపించడం, వారి వాదనలను ఖండించడం మరియు వారి వాదనలను తిరస్కరించడం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో బహుదైవారాధకులకు వ్యతిరేకంగా జిహాద్‌ను ప్రోత్సహించడం కనిపిస్తుంది, ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం ప్రకారం వారు స్వయంగా జిహాద్ కొరకు బయలుదేరాలి, జిహాద్ కొరకు సంపదను ఖర్చు చేయాలి మరియు బహుదైవారాధకులతో సంవాదము జరుపడం, వారిని ఇస్లాం బోధనల వైపునకు ఆహ్వానించడం మొదలైన విధానాల ద్వారా ప్రయత్నించాలి. జిహాద్ శారీరక పోరాటానికి మాత్రమే పరిమితం కాదు.
2. జిహాద్ విషయానికి వస్తే షరియత్ యొక్క ఆదేశం ఏమిటంటే – అది వాజిబ్ (విధి). అది ప్రతి ఒక్కరిపై వ్యక్తిగతంగా విధి కావచ్చు, లేక సామూహికంగా విశ్వాసులందరిపై విధి కావచ్చు.
3. అల్లాహ్ జిహాద్‌ను అనేక కారణాల వల్ల ఆదేశించినాడు, వాటిలో:
4. మొదటిది: బహుదైవారాధనను మరియు బహుదైవారాధకులను వ్యతిరేకించడం, ఎందుకంటే బహుదైవారాధనను అల్లాహ్ ఎన్నడూ అంగీకరించడు. రెండవది: అల్లాహ్ వైపునకు, ఆయన సందేశం వైపునకు పిలవడానికి అడ్డుగా ఉన్న ఆటంకాలను తొలగించడం. మూడవది: అల్లాహ్ పట్ల, ఆయన ధర్మం పట్ల విశ్వాసాన్ని వ్యతిరేకించే ప్రతిదాని నుండి రక్షించడం. నాల్గవది: ముస్లింలను, వారి మాతృభూమిని, వారి గౌరవాన్ని మరియు

వారి సంపదలను రక్షించడం.

(64597)

(206) – عَنْ أَبِي الحَوْرَاءِ السَّعْدِيِّ قَالَ: قُلْتُ لِلْحَسَنِ بْنِ عَلِيٍّ رضي الله عنهما: مَا حَفِظْتَ مِنْ رَسُولِ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ؟ قَالَ: حَفِظْتُ مِنْ رَسُولِ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «دَعْ مَا يَرِيبُكَ إِلَى مَا لاَ يَرِيبُكَ، فَإِنَّ الصِّدْقَ طُمَأْنِينَةٌ، وَإِنَّ الكَذِبَ رِيبَةٌ».

[صحيح] - [رواه الترمذي والنسائي وأحمد]

(206) – అబూ అల్ హవ్'రా అస్-స'దీ ఇలా పలికినారు: "హసన్ ఇబ్న్ అలీ బిన్ అబీ తాలిబ్ (రదియల్లాహు అన్హుమా) ను నేను ఇలా అడిగాను: "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నీవు ఏమి కంఠస్థము చేసినావు?" దానికి ఆయన ఇలా బదులు పలికినారు: రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేను దీనిని కంఠస్థము చేసినాను - "సందేహాస్పదమైన విషయాన్ని, సందేహాస్పదం కాని దాని కొరకు (స్పష్టంగా ఉన్న దాని కొరకు) వదిలి వేయి. నిశ్చయంగా సత్యసంధత ప్రశాంతతను కలిగిస్తుంది, అసత్యం అనుమానానికి దారి తీస్తుంది" [దృఢమైనది]

వివరణ:

సందేహాలకు, అనుమాలకు దారి తీసే ఏవైనా మాటలు కానీ, చేతలు కానీ ఉంటే, వాటిని వదిలి వేయాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లం ఆదేశించినారు; అవి నిషేధించబడిన విషయాలు అయినా, కాకపోయినా సరే, అవి అనుమతించబడిన విషయాలు అయినా లేదా నిషేధించబడిన విషయాలు అయినా సరే – వాటికి బదులుగా కేవలం వాటినే ఎంచుకొండి వేటిలోనైతే సందేహాలకు, అనుమాలకు తావు లేదో; వేటి గురించైతే అవి మంచివి అనీ, పరిశుద్ధమైనవి అనీ, చట్టసమ్మతమైనవి అనీ (షరియత్ ఆమోదించినవని) మీకు ఖచ్చితంగా తెలుసునో వాటిని మాత్రమే ఎంచుకోండి. ఎందుకంటే వాటిలో హృదయం శాంతి మరియు ప్రశాంతతను పొందుతుంది, కానీ సందేహాన్ని కలిగించే, అనుమానాలు రేకెత్తించే విషయాలు హృదయాన్ని ఆందోళనకు మరియు కలతకు గురి చేస్తాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక ముస్లిం తన వ్యవహారాలను నిశ్చితత్వం, స్థిరత్వం పైనే స్థాపించాలి మరియు సందేహాస్పదంగా ఉన్న దాన్ని వదిలి వేయాలి మరియు అతడు తన ధర్మాన్ని గురించి అంతర్ దృష్టి మరియు మంచి అవగాహన కలిగి ఉండాలి.
2. సందేహాస్పదమైన మరియు అనుమానాలు రేకెత్తించే వ్యవహారాలలో పడరాదని నివారించబడింది.
3. మీరు ప్రశాంతత మరియు సౌకర్యాన్ని కోరుకుంటే, సందేహాస్పదమైన వాటిని వదిలి వేయండి మరియు వాటిని

ప్రక్కన పెట్టండి.

4. అల్లాహ్ తన దాసులపై కరుణ, దయ కలిగి ఉంటాడు, ఆత్మకు మరియు మనస్సుకు శాంతిని కలిగించే వాటిని చేయమని ఆజ్ఞాపించాడు; ఆందోళన, అశాంతి మరియు గందరగోళాన్ని కలిగించే వాటిని వదిలి వేయాలని నిషేధించాడు.

(4564)

(207) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّ اللَّهَ تَجَاوَزَ عَنْ أُمَّتِي مَا حَدَّثَتْ بِهِ أَنْفُسَهَا، مَا لَمْ تَعْمَلْ أَوْ تَتَكَلَّمْ». [صحيح] - [متفق عليه]

(207) – అబూ హురరైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : " ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా అల్లాహ్ నా సమాజాన్ని (ఉమ్మత్'ను) వారి మనస్సులలోనికి వచ్చే (పరిపరి విధాల) ఆలోచనల కొరకు వారిని క్షమించాడు – వారు ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టనంత వరకు, లేక వాటిని బయటకు ఉచ్చరించనంత వరకు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఒక ముస్లిం, ఒకవేళ తన మనులో చెడు ఆలోచనలు ఉన్నట్లైతే, అతడు వాటిపై అమలు చేయనంత వరకు లేదా

వాటి గురించి బయటకు మాట్లాడనంత వరకు – అతడు అటువంటి చెడు ఆలోచనలు కలిగి ఉన్నందుకు బాధ్యుడుగా చేయబడడు, అల్లాహ్ అతని పై నుంచి ఆ భారాన్ని తొలిగించి అతణ్ణి క్షమించాడు. మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సమాజాన్ని (ఉమ్మత్'ను) వారి హృదయాలలో ఉన్న దానికి (అది చెడు ఆలోచన అయినా) అల్లాహ్ వారిని బాధ్యులను చేయలేదు; వారి హృదయాలలో ఉన్నది వారి ఆత్మలలో పునరావృతం అవుతూ ఉన్నా, అది అక్కడ స్థిరపడకుండా ఉన్నట్లైతే. ఒకవేళ అది అతని హృదయంలో స్థిరపడిపోయినట్లైతే, ఉదాహరణకు: గర్వము, అహంభావము, మోసము; కపటత్వము మొదలైనవి అక్కడ స్థిరపడిపోతే అప్పుడు అతడు బాధ్యునిగా నిలబెట్టబడతాడు; లేక అతడు తన అవయవాలతో ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టినా; లేక అతడు తన నాలుకతో వాటిని ఉచ్చరించినా – అపుడు అతడు బాధ్యునిగా నిలబెట్టబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సకల శుభాల ప్రదాత, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ మనసులోనికి వచ్చే పరిపరి విధాల ఆలోచనలను, వ్యామోహాలను ఉపేక్షించినాడు, వదలివేసాడు, మరియు వాటిని క్షమించాడు. అవి వచ్చినపుడు మనిషి తనలో తానే మాట్లాడుకుంటాడు, లేక అవి అతని మనస్సులోనికి వచ్చి పోతూ

ఉంటాయి.

2. ఉదాహరణకు విడాకులు, ఒకవేళ ఒక వ్యక్తి తన భార్యకు విడాకులు ఇవ్వాలనే ఆలోచన అతని మనస్సులోనికి వచ్చినట్లైతే, అతడు దాని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉన్నట్లైతే, లేక ఏ కాగితం మీదనైనా రాసి ఉండకపోతే, అతడు విడాకులు ఇచ్చినట్లు భావించబడదు.
3. ఒక వ్యక్తి, తన మనసులోనికి వచ్చి పోతూ ఉండే ఆలోచనలకు, వాటి గురించి తనలో తాను మాట్లాడుకొనుట పట్ల అతడు బాధ్యునిగా నిలబెట్టబడడు – అవి ఎంత గొప్ప ఆలోచనలైనా, లేక ఎంత ఘోరమైనవి అయినా – అవి అతని మనసులో స్థిరపడనంత వరకూ, వాటిపై అతడు అమలు చేయననంత వరకూ లేక వాటిని గురించి బయటకు మాట్లాడనంత వరకూ.
4. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉమ్మత్ (సమాజం) యొక్క స్థితి, స్థాయి ఎంత గొప్పవి అంటే మన కంటే ముందు గడిచిన సమాజాలకు (ఉమ్మత్'లకు) భిన్నంగా మనసులోనికి వచ్చే పరిపరి విధాల ఆలోచనలకు, స్వీయసంభాషణకు జవాబుదారీగా నిలబెట్టకపోవడం. అది ఈ ఉమ్మత్ యొక్క ప్రత్యేకత.

(58144)

(208) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّ اللهَ لَا يَنْظُرُ إِلَى صُوَرِكُمْ وَأَمْوَالِكُمْ، وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُمْ».

[صحيح] - [رواه مسلم]

(208) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నిశ్చయంగా అల్లాహ్ మీ బాహ్య రూపాన్ని గానీ లేక మీ సంపదలను గానీ చూడడు. కానీ మీ హృదయాలను మరియు మీ ఆచరణలను చూస్తాడు".

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయాన్ని ఇలా విశదీకరిస్తున్నారు – పరమ పవిత్రుడు, మరమోన్నతుడు అయిన అల్లాహ్ తన దాసుల బాహ్య రూపాలను చూడడు, అవి అందమైనవా లేక అందవికారమైనవా, అవి పెద్ద శరీరాలా లేక చిన్న శరీరాలా, ఆరోగ్య వంతమైనవా లేక వ్యాధిగ్రస్థమైనవా అని. అలాగే అల్లాహ్ తన దాసుల సంపదలను చూడడు అవి కొద్దిపాటి సంపదలా లేక చాలా పెద్ద సంపదలా అని. మహోన్నతుడు, సర్వ శక్తి మంతుడు అయిన అల్లాహ్ తన దాసుల యొక్క ఈ విషయాల లెక్క చూడడు, సంపదలలోని తారతమ్యాలను, హెచ్చుతగ్గులను చూడడు. కానీ అల్లాహ్ వారి

హృదయాలను చూస్తాడు. అందులో అల్లాహ్ పట్ల ఉన్న భయభక్తులను, విశ్వాసాన్ని చూస్తాడు. అందులోని సత్యాన్ని, మరియు స్వచ్ఛతను చూస్తాడు. లేక ఇతరులు చూసి మెచ్చుకోవాలని లేదా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలనే సంకల్పం ఉన్నదా అని చూస్తాడు. వారి ఆచరణలను చూస్తాడు – అవి ధర్మబద్ధమైనవా లేక భ్రష్ట ఆచరణలా అని, వాటి ఆధారంగా వారికి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో హృదయాన్ని సంస్కరించడం వైపునకు మరియు దాని నుండి ప్రతి చెడును దూరం చేసి దానిని పరిశుద్ధ పరచుట వైపునకు శ్రద్ధ తీసుకోవడం కనిపిస్తుంది.
2. హృదయం యొక్క ధర్మబద్ధత దాని యొక్క నిష్కాపట్యముపై ఆధారపడి ఉంటుంది; అలాగే ఆచరణల యొక్క ధర్మబద్ధత, అవి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి విధానానికి అనుగుణంగా ఉన్నాయా అనే విషయం మీద ఆధారపడి ఉంటుంది. మరియు ఇవే అల్లాహ్ వద్ద పరిశీలించబడతాయి.
3. ఒక వ్యక్తిని అతడి సంపద, అతడి సౌందర్యము, అతడి దేహము, లేక ఈ ప్రపంచపు నూతన పోకడలు అతడిని మోసములో పడవేయరాదు.
4. ఇందులో అంతరంగ పరిశుద్ధత ముఖ్యమని, బాహ్యంగా కనిపించే

దానిపై ఆధారపడరాదని హెచ్చరిక ఉన్నది.

(4555)

(209) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رَسُولُ الله صلى الله عليه وسلم: «إِنَّ اللهَ يَغَارُ، وَإِنَّ الْمُؤْمِنَ يَغَارُ، وَغَيْرَةُ اللهِ أَنْ يَأْتِيَ الْمُؤْمِنُ مَا حَرَّمَ عَلَيْهِ». [صحيح] - [متفق عليه]

(209) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా అల్లాహ్ అభిమానవంతుడు, విశ్వాసి కూడా అభిమానవంతుడే. అల్లాహ్ యొక్క అభిమానము అంటే దాసుడు అల్లాహ్ నిషేధించిన వాటికి పాల్పడుట (అనగా అల్లాహ్ యొక్క అభిమానము భంగపడినట్లు)." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసు లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: నిశ్చయంగా అల్లాహ్ అభిమానవంతుడు, ఆయన కొన్ని విషయాలను అసహ్యించుకుంటాడు, కొన్ని విషయాలను అయిష్టపడతాడు; అలాగే విశ్వాసి కూడా అభిమానవంతుడు, అతడూ కొన్ని విషయాలను అసహ్యించుకుంటాడు, కొన్ని విషయాలను అయిష్టపడతాడు. అల్లాహ్ యొక్క అభిమానము ఎప్పుడు

భంగపడుతుందంటే, విశ్వాసి అల్లాహ్ నిషేధించిన కార్యాలకు పాల్పడినప్పుడు, ఉదాహరణకు: వ్యభిచారము, స్వలింగ సంపర్కము, దొంగతనము, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు సేవించడం, ఇంకా అటువంటి అనైతిక కార్యాలకు పాల్పడుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ నిషేధితాల ఉల్లంఘనకు గురైతే, అల్లాహ్ యొక్క క్రోధాగ్నికి, ఆయన విధించే శిక్షకు తయారుగా ఉండాలి.

(3354)

(210) – عن أبي هريرة رضي الله عنه عن النَّبيِّ صلى الله عليه وسلم قال: «اجْتَنِبُوا السَّبْعَ الْمُوبِقَاتِ»، قَالُوا: يَا رَسُولَ اللهِ وَمَا هُنَّ؟ قَالَ: «الشِّرْكُ بِاللهِ، وَالسِّحْرُ، وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللهُ إِلَّا بِالْحَقِّ، وَأَكْلُ الرِّبَا، وَأَكْلُ مَالِ الْيَتِيمِ، وَالتَّوَلِّي يَوْمَ الزَّحْفِ، وَقَذْفُ الْمُحْصَنَاتِ الْمُؤْمِنَاتِ الْغَافِلَاتِ». [صحيح] - [متفق عليه]

(210) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: “వినాశకరమైన ఏడు పాపముల నుండి దూరంగా ఉండండి.” దానికి వారు (ఆయన సహచరులు) ఇలా అడిగారు “అవి ఏమిటి ఓ ప్రవక్తా?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు “అల్లాహ్ కు సాటి కల్పించుట; చేతబడి; చట్టబద్ధమైన కారణం ఉంటే తప్ప “ప్రాణము తీయరాదు” అని

అల్లాహ్ నిషేధించిన ప్రాణము తీయుట; వడ్డీ తినుట; అనాథల సొమ్ము తినుట; యుద్ధభూమి నుండి వెనుదిరిగి పారిపోవుట; శీలవంతులు, అమాయకులు మరియు విశ్వాసులైన స్త్రీలపై అపనిందలు వేయుట".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్'ను (తన సమాజాన్ని) ఏడు వినాశకరమైన, ఘోరమైన నేరములు మరియు పాపముల నుండి దూరంగా ఉండమని ఆదేశించారు. "అవి ఏమిటి?" అని ప్రశ్నించగా, "అవి ఇవి" అని ఆయన వాటి గురించి వివరించినారు.

మొదటిది: అల్లాహ్'కు సాటి కల్పించుట – అంటే, అది ఏ రూపంలోనైనా సరే ఆయన స్థానములో మరొకరిని తీసుకొనుట, ఏ రూపములోనైనా సరే అల్లాహ్'కు మరొకరితో సాదృశ్యము కల్పించుట, మరొకరిని అల్లాహ్'తో పోల్చుట, పరమ పవిత్రుడైన అల్లాహ్ కొరకు గాక ఏ ఆరాధననైనా వేరొకరి కొరకు (మిథ్యాదైవాల కొరకు) ఆచరించుట, మరియు బహుదైవారాధనతో ఆరంభించారు. ఎందుకంటే అది అతిపెద్ద పాపము.

రెండవది: చేతబడి. దీనిలో (చేతబడిలో భాగంగా) దారములపై ముడులు వేయుట, మంత్రతంత్రాలు ఉచ్చరించుట, చేతబడి కొరకు

మందులు మాకులు ఉపయోగించుట, ధూపదీపాలు వేయుట, తద్వారా చేతబడి చేయబడిన వాని ప్రాణం పోయేలా చేయుట లేదా అతణ్ణి వ్యాధికి గురి చేయుట – ఇవన్నీ వస్తాయి. ఇవన్నీ పైతాను చర్యలు. వీటిలో చాలా పనులు కేవలం బహుదైవారాధనలకు పాల్పడడం ద్వారా మరియు తనకు ప్రియమైన ఏదో ఒక పైశాచిక ఆత్మలకు సమర్పించుకోవడం ద్వారా తప్ప సాధ్యం కావు.

మూడవది: దేశాధినేత ద్వారా షరియత్ పరమైన ఔచిత్యము అమలు చేయబడితే తప్ప, "చంపరాదు" అని అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణినైనా చంపుట.

నాలుగవది: ప్రత్యక్షంగా వడ్డీ లావాదేవీలలో పాల్గొంటూ లేదా మరేదైనా పరోక్ష విధానాలతో వడ్డీల ద్వారా లాభం పొందుతూ, వడ్డీ వ్యవహారాలను నిర్వహించడం.

ఐదవది: తండ్రి చనిపోయి, యుక్తవయస్సుకు ఇంకా చేరని అనాథల సొమ్మును అన్యాయముగా తినుట.

ఆరవది: అవిశ్వాసులతో జరుగుతున్న యుద్ధంలో యుద్ధభూమి నుండి వెన్నుచూపి పారిపోవుట.

ఏడవది: శీలవతులైన స్త్రీలపై వ్యభిచారపు నిందారోపణలు చేయుట, అదే విధంగా అమాయక పురుషులను కూడా దోషులుగా నిలబెట్టుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నిజానికి “అల్ కబాయిర్” (ఘోరమైన పాపాలు) ఈ ఏడింటికే పరిమితం కాదు. ఈ హదీథులో ఈ ఏడింటిని ప్రత్యేకంగా పేర్కొనడం అనేది ఇవి ఎంతో భయంకరమైనవి మరియు ఎంతో ప్రమాదకరమైనవి అని తెలుపుతున్నది.
2. చంపడం నిషేధించబడిన ఏదైనా ప్రాణిని లేదా మరెవరినైనా చంపడం అనేది కొన్ని నియమాలకు లోబడి అనుమతించబడినది – ఉదాహరణకు ఏదైనా నేరానికి శిక్షగా, దండనగా లేదా (హత్యకు) పరిహారంగా (ఖిసాస్ గా), ధర్మభ్రష్టత్వానికి పాల్పడిన ఘోరమైన నేరానికి శిక్షగా మరియు వివాహితులు వ్యభిచారానికి పాల్పడితే దానికి శిక్షగా మాత్రమే అనుమతించబడినది. అయితే దీనిని షరియత్ (ద్వారా నియమితుడైన) పాలకుడు అమలు చేస్తాడు.

(3331)

(211) – عن أبي بكرة رضي الله عنه قال: قال النَّبيُّ صلى الله عليه وسلم: «أَلَا أُنَبِّئُكُمْ بِأَكْبَرِ الْكَبَائِرِ؟» ثَلَاثًا، قَالُوا: بَلَى يَا رَسُولَ اللهِ، قَالَ: «الْإِشْرَاكُ بِاللهِ، وَعُقُوقُ الْوَالِدَيْنِ» وَجَلَسَ وَكَانَ مُتَّكِئًا، فَقَالَ: «أَلَا وَقَوْلُ الزُّورِ»، قَالَ: فَمَا زَالَ يُكَرِّرُهَا حَتَّى قُلْنَا: لَيْتَهُ سَكَتَ. [صحيح] - [متفق عليه]

(211) – అబూ బక్రహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "పెద్ద పాపములలోకెల్లా అతి పెద్ద పాపములు ఏమిటో మీకు తెలుపనా?" అలా మూడు సార్లు పలికారు. దానికి మేము "తప్పనిసరిగా చెప్పండి ఓ రసూలుల్లాహ్" అని అన్నాము. అపుడు ఆయన "అల్లాహ్ కు సాటి కల్పించుట, తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపుట మరియు వారితో అమర్యాదగా ప్రవర్తించుట" అలా పలికి, అప్పటివరకు చేరగిలబడి కూర్చుని ఉన్న ఆయన నిటారుగా కూర్చుని "అబద్ధమాడుట మరియు అబద్ధపు సాక్ష్యము చెప్పుట" అని అన్నారు. ఈ మాటలను ఆయన ఆగకుండా పలుమార్లు పలుకుతూనే ఉన్నారు. ఎంతగా అంటే "వారు (ఇకనైనా) మౌనంగా ఉంటే బాగుండును" అని మేము భావించ సాగినాము." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులకు అతి ఘోరమైన పాపముల గురించి తెలుపుతూ, ఈ మూడు పాపములను ప్రస్తావించినారు:

1. ఇతరులను అల్లాహ్ కు సమానులుగా చేయడం – అంటే ఏవైనా ఆరాధనలను అల్లాహ్ కు గాక ఇతరులకు అంకితం చేయడం, ఆ విధంగా అల్లాహ్ యొక్క దైవత్వములో, ఆయన ప్రభుతలో (ఆయన ప్రభువు

హోదాలో), ఆయన నామములలో మరియు ఆయన గుణగణాలలో ఇతరులను ఆయనకు సమానులుగా లేదా సాటిగా చేయడం, వారిని లేదా వాటిని ఆయనకు భాగస్వాములుగా చేయడం.

2. తల్లిదండ్రుల పట్ల అవిధేయత: అంటే మాటలలో గానీ, చేతలలో గానీ తల్లిదండ్రులకు హాని కలిగేలా, బాధ కలిగేలా ప్రవర్తించడం, వారి పట్ల ప్రేమాభిమానాలతో, దయతో మెలగకుండా వారిని పట్టించుకోక పోవడం, వదిలివేయడం.

3. అబద్ధాలాడుట మరియు అబద్ధపు సాక్ష్యము చెప్పుట: ఇది ఒకరి నుండి ధనం లేదా భూమి తీసుకుని, దానిని అతనికి తిరిగి ఇవ్వకుండా కాజేసే ఉద్దేశ్యంతో, అలాగే ఒకరి గౌరవాన్ని, ప్రాభవాన్ని మంటగలిపే ఉద్దేశ్యంతో చెప్పే ఏ అబద్ధమైనా, తప్పుడు మాటైనా, వాంగ్మూలమైనా, ప్రకటనైనా లేక అలాంటిది ఏదైనా దీని క్రిందకు వస్తుంది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అబద్ధాలాడుట మరియు అబద్ధపు సాక్ష్యము చెప్పుట' ను గురించి పలుమార్లు హెచ్చరించడం, సమాజంపై దాని దుష్పరిణామాలను చూసి, దాని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటలలో వ్యక్తమయ్యే వ్యాకులతను చూసి సహాబాలు "అయ్యో! ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇకనైనా ఆపితే బాగుండు" అని అనుకో సాగినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఘోరమైన పాపాలలో కెల్లా అత్యంత ఘోరమైన పాపము అల్లాహ్ కు సాటి కల్పించడం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని ఘోరమైన పాపాలలో కెల్లా అతి ఘోరాతి ఘోరమైన వాటిలో మొట్టమొదటి స్థానములో ఉంచినారు. దీనిని అల్లాహ్ కూడా ఖుర్ఆన్ లో ఇలా ధృవీకరిస్తున్నాడు: { నిశ్చయంగా, అల్లాహ్ తనకు భాగస్వామి (సాటి) కల్పించడాన్ని ఏమాత్రమూ క్షమించడు. మరియు అది తప్ప దేనిని (ఏ పాపాన్ని) అయినా, ఆయన తలుచుకుంటే క్షమిస్తాడు. మరియు అల్లాహ్ కు భాగస్వాములను కల్పించినవాడే, వాస్తవానికి మహా పాపం చేసిన వాడు!} [సూరాహ్ అన్'నిసా 4:48]
2. అదే విధంగా ఇక్కడ తల్లిదండ్రుల హక్కుల ఘనత గురించి కూడా తెలుస్తున్నది. వారి హక్కులను అల్లాహ్ యొక్క హక్కులతో జత చేయడం జరిగింది.
3. పాపములలో 'ఘోరమైన మహాపాపములు' మరియు 'చిన్న పాపములు' అని రెండు విధాలుగా ఉన్నాయి: ఘోరమైన మహాపాపములు అంటే: వాటికి ప్రపంచములోని శిక్ష నిర్ధారించబడి ఉంది, ఉదాహరణకు మరణ శిక్ష, యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మొదలైనవి. అలాగే పరలోకములోని కఠిన శిక్షల

గురించి ప్రస్తావించబడి ఉంది – అంటే ఉదాహరణకు నరకాగ్నిలో వేయబడుట. అలాగే ఘోరమైన మహాపాపములలో కూడా శ్రేణులు ఉన్నాయి. కొన్ని అసహ్యకరమైనవి (నీచాతి నీచమైన స్థాయికి చెందినవి), మరికొన్ని నిషేధస్థాయికి చెందినవి. 'చిన్న పాపములు' అంటే పైన పేర్కొన్న ఘోరమైన పాపములు కాక మిగిలిన ఇతర పాపములు.

(2941)

(212) – عن عبد الله بن عمرو بن العاص رضي الله عنهما عن النَّبِيِّ صلى الله عليه وسلم قال: «الْكَبَائِرُ: الْإِشْرَاكُ بِاللهِ، وَعُقُوقُ الْوَالِدَيْنِ، وَقَتْلُ النَّفْسِ، وَالْيَمِينُ الْغَمُوسُ». [صحيح] - [رواه البخاري]

(212) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ ఇబ్న్ అల్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "అల్-కబాయిర్ (ఘోరమైన పాపములు, పెద్ద పాపములు) ఏమిటంటే: అల్లాహ్ కు సాటి కల్పించుట (అల్లాహ్ కు సరిసమానులు చేయుట), తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపుట, హత్య చేయుట మరియు ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధపు సాక్ష్యము చెప్పుట." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'ఘోరమైన

పాపములను' (అల్ కబాయిర్) గురించి తెలియజేస్తున్నారు. వాటికి పాల్పడిన వానిని ఈ ప్రపంచములో గానీ, పరలోకములో గానీ అతి కఠినమైన శిక్షలు ఉన్నాయని హెచ్చరించడం జరిగింది.

వాటిలో మొదటిది: "అల్లాహ్ కు సాటి కల్పించుట (ఇతరులను అల్లాహ్ కు సరిసమానులుగా చేయుట): అంటే ఆరాధనలలో ఏ ఆరాధననైనా అల్లాహ్ కు గాక ఇతరులకు చేయుట (అల్లాహ్ ను గాక ఇతరులను ఆరాధించుట), అల్లాహ్ కు మాత్రమే ప్రత్యేకమైన ఆయన దైవత్వములో, ఆయన ప్రభుతలో, ఆయన నామములలో, ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన ఆయన అపూర్వ గుణగణాలలో ఇతరులను ఆయనకు సమానులుగా చేయుట, నిలబెట్టుట.

రెండవది "తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపుట": అంటే మాటల ద్వారా గానీ లేక చేతల ద్వారా గానీ, తల్లిదండ్రులకు కష్టము కలిగించే, హాని లేక కీడు కలిగించే ప్రతిదీ దీని క్రిందకు వస్తుంది; అలాగే వారి పట్ల ప్రేమగా ఉండడాన్ని, వారి పట్ల గౌరవంగా, మర్యాదగా, కరుణతో ప్రవర్తించడాన్ని నిర్లక్ష్యం చేయుట, వదిలి వేయుట.

మూడవది "ఎవరి ప్రాణాన్నైనా తీయడం – హత్య చేయడం": అంటే, షరియత్ పరిధిలోని కారణాలలో ఏ కారణమూ లేకుండా ఎవరి ప్రాణాన్నైనా తీయడం, హత్య చేయడం. దౌర్జన్యానికి పాల్పడి లేదా దాడి చేసి లేదా అక్రమంగా ఎవరి ప్రాణాన్నైనా తీయడం, హత్య చేయడం.

నాలుగవది "ఉద్దేశ్యపూర్వకముగా అబద్ధపు సాక్ష్యము చెప్పుట": అంటే తాను చెబుతున్నది అబద్ధమని తెలిసీ, అది నిజమని ఒట్టు పెట్టుకొనుట, ప్రమాణము చేయుట వంటివి దీని క్రిందకు వస్తాయి. ఈ ఆచరణ అతడిని మహాపాపంలో పడేలా చేస్తుంది, లేదా నరకాగ్నిలో పడేలా చేస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఉద్దేశ్యపూర్వకముగా అబద్ధపు సాక్ష్యము చెప్పుట అనే పాపానికి – పాపపరిహారం (కఫ్ఫారహ్) అనేది ఏదీ లేదు – ఎందుకంటే అది ఘోరమైన పాపము, నేరము మరియు అత్యంత ప్రమాదకరమైనది. అయితే దానికి పశ్చాత్తాపము ఉన్నది.
2. ఈ హదీథులో ఘోరమైన పాపములలో (అల్ కబాయిర్ లలో) నాలుగింటిని మాత్రమే పేర్కొనడం అనేది, కేవలం అవి "ఘోరమైన పాపములలో (అల్ కబాయిర్ లలో) అత్యంత ఘోరమైనవి" అని తెలియజేయట కొరకే. అంతే కానీ ఘోరమైన పాపములను (ఈ నాలుగింటితోనే) పరిమితం చేయుటకు కాదు.
3. పాపములు 'ఘోరమైన పాపములు' మరియు 'చిన్న పాపములు' అని రెండు విధాలుగా ఉన్నాయి: ఘోరమైన పాపములు అంటే: వాటికి ప్రపంచంలోనూ శిక్ష నిర్ధారించబడి ఉంది, ఉదాహరణకు మరణ శిక్ష, యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మొదలైనవి. లేదా

పరలోకములోనూ కఠిన శిక్షను గురించిన ప్రస్తావన చేయబడి ఉంది, ఉదాహరణకు నరకాగ్నిలో వేయబడుట. అలాగే ఘోరమైన పాపములలో కూడా శ్రేణులు ఉన్నాయి. కొన్ని అసహ్యకరమైనవి (నీచ స్థాయికి చెందినవి), మరికొన్ని నిషేధస్థాయికి చెందినవి. 'చిన్న పాపములు' అంటే పైన పేర్కొన్న ఘోరమైన పాపములు కాక మిగిలిన ఇతర పాపములు.

(3044)

(213) – عَنْ عَبْدِ اللهِ بنِ مَسْعُودٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَوَّلُ مَا يُقْضَى بَيْنَ النَّاسِ يَوْمَ الْقِيَامَةِ فِي الدِّمَاءِ». [صحيح] - [متفق عليه]

(213) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "పునరుత్థాన దినమున తీర్పు చేయబడే మొదటి విషయం – అక్రమంగా చిందించబడిన రక్తము" (అన్యాయంగా, అధర్మంగా ఎవరినైనా చంపడం, హత్య చేయడం.) [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా తెలియజేశారు: పునరుత్థాన దినమున ప్రజల మధ్య తీర్పు చేయబడే మొదటి విషయం – అన్యాయంగా, అధర్మంగా ఒకరిపై మరొకరు చేసిన

రక్తపాతం. అంటే అన్యాయంగా, అధర్మంగా ఒకరి ప్రాణం తీయడం, లేదా గాయపరచడం మొదలైనవి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. రక్తము చిందించడం చాలా పెద్ద విషయం. ఎవరు మొదలు పెట్టినారు/ఎలా మొదలైంది అనేది ముఖ్యం.
2. పాపాలు అవి కలిగించే నష్టము, విధ్వంసము కారణంగా వాటి తీవ్రత పెరుగుతూ ఉంటుంది. ఒక అమాయకుని ప్రాణం తీయడం అటువంటి విధ్వంస కరమైన పాపాలలో అత్యంత తీవ్రమైనది. దానికంటే తీవ్రమైన పాపం మరొకటి లేదు – అల్లాహ్ తో షిర్క్ చేయడం తప్ప (షిర్క్: అల్లాహ్ కు సాటిగా, సమానులుగా మరొకరిని నిలబెట్టడం).

(2962)

(214) – عن عبد الله بن عمرو رضي الله عنهما عن النَّبيِّ صلى الله عليه وسلم قال: «مَنْ قَتَلَ مُعَاهَدًا لَمْ يَرَحْ رَائِحَةَ الْجَنَّةِ، وَإِنَّ رِيحَهَا تُوجَدُ مِنْ مَسِيرَةِ أَرْبَعِينَ عَامًا».

[صحيح] - [رواه البخاري]

(214) – అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: ఒప్పందం కుదుర్చుకున్నవ్యక్తిని హతమార్చినవాడు (హంతకుడు) స్వర్గము

యొక్క సుగంధాన్ని కూడా వాసన చూడలేడు; నిశ్చయంగా స్వర్గపు సుగంధము నలభై సంవత్సరాల (ప్రయాణపు) దూరము నుండి కూడా చూడగలిగినప్పటికీ. (ముఆహద్: ముస్లిముల రాజ్యములోనికి - తన ప్రాణానికి రక్షణ ఉంటుంది అనే ఒప్పందముపై - ప్రవేశించిన వ్యక్తి).

[దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అతి తీవ్రమైన హెచ్చరికను గురించి తెలియజేస్తున్నారు – అది ఎవరైతే ఒక 'ముఆహద్' ను – అంటే అతడు అవిశ్వాసుల ప్రదేశము నుండి, ఇస్లామీయ రాజ్యము లోనికి ఏదైనా ఒప్పందంపై, మరియు రక్షణ ఒడంబడికపై ప్రవేశించిన అవిశ్వాసి అయి ఉంటాడు, అతడిని – చంపినట్లయితే, ఆ హంతకుడు స్వర్గపు సుగంధాన్ని కూడా వాసన చూడలేడు; స్వర్గపు సుగంధము, నిజానికి, నలభై సంవత్సరాల (ప్రయాణమంత) దూరమునుండి కూడా చడగలిగినదై ఉన్నప్పటికీ.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అవిశ్వాసులలో – ఒక 'ముఆహద్' ను, లేక ఒక 'జిమ్మీ' ని, లేక ఒక 'ముస్త'మన్' ను చంపుట నిషేధము. అది ఘోరమైన పాపములలో ఒకటి.

2. ముఆహద్: ఎవరైతే ముస్లిములతో రక్షణ ఒప్పందంతో సహా ఏదైనా ఒప్పందములో ఉన్న అవిశ్వాసి; అతడు తన రాజ్యము/దేశములోని ఉంటాడు. యుద్ధములో అతడు ముస్లిములకు వ్యతిరేకముగా పోరాటం చేయడు, మరియు ముస్లిములు అతనితో పోరాటం చేయరు. అతడు ముస్లిముల రాజ్యములోనికి ప్రవేశించినా ఇదే సూత్రము వర్తిస్తుంది.
3. జిమ్మీ: ముస్లిముల రాజ్యములో అధికారికముగా పన్ను చెల్లిస్తూ నివసిస్తున్న వ్యక్తి.
4. ముస్త'మన్: 'విశ్వాస పాత్రుడైన అవిశ్వాసి'; అతడు రక్షణతో సహా ఇంకేదైనా ఒప్పందముపై ముస్లిం రాజ్యములోని ఒక నియమిత కాలము కొరకు ప్రవేశించినట్లయితే, అటువంటి వానిని చంపుట నిషేధము.
5. ఈ హదీసులో అవిశ్వాసులతో చేసుకున్న ఒప్పందాలను గౌరవించాలని, వాటిని ఉల్లంఘించరాదనే హెచ్చరిక ఉన్నది.

(64637)

(215) – عن جُبَير بن مُطْعِم رضي الله عنه أنه سمع النَّبيَّ صلى الله عليه وسلم يقول: «لَا يَدْخُلُ الْجَنَّةَ قَاطِعُ رَحِمٍ». [صحيح] - [متفق عليه]

(215) – జుబైర్ బిన్ ముత్'ఇం రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిస్తుండగా

విన్నారు: “బంధుత్వాలను త్రెంచుకునే వాడు స్వర్గంలో ప్రవేశించలేడు”.

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బంధుత్వాలను త్రెంచుకునే వాని గురించి వివరిస్తున్నారు. ఎవరైతే తన బంధువులతో బంధుత్వాన్ని త్రెంచుకుంటాడో లేక వారి హక్కులను వారికి ఇవ్వకుండా ఉల్లంఘిస్తాడో లేక వారికి హాని కలిగించడం, వారితో అవమానకరంగా ప్రవర్తించడం చేస్తాడో, అటువంటి వాడు స్వర్గం’లో ప్రవేశించడానికి అర్హుడు కాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. బంధువులతో బంధుత్వాలను త్రెంచుకోవడం ఘోరమైన పాపములలో (కబాయిర్ లలో) ఒకటి.
2. పేగు బంధము (రక్త సంబంధము) అనేది సాంప్రదాయలకు అనుగుణంగా నిర్వచించబడుతుంది. ఒక్కోసారి అది ప్రదేశాన్ని బట్టి, కాలమును బట్టి మరియు వ్యక్తులను బట్టి కూడా మారుతుంది.
3. బంధాలను గౌరవించడం, వాటిని నిర్వహించడం అంటే బంధువులను వారి వద్దకు వెళ్ళి కలుస్తూ ఉండడం, వారి యోగ

క్షేమాలు విచారిస్తుండడం, వారు జబ్బు పడితే వెళ్ళి పరామర్శించడం, వారికి అవసర సమయాలలో సహాయం చేయడం, మంచి పనులలో వారికి తోడ్పాటు నందించడం, చెడు పనులనుండి వారిని నిరోధించడం మొదలైనవి.

4. బంధుత్వాన్ని త్రెంచుకోవడం ఘోరమైన పాపాలలో ఒకటి. అయితే, పాపము యొక్క తీవ్రత అతడు ఎంత దగ్గరి బంధువు అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఆ బంధువు ఎంత దగ్గరి బంధువైతే పాపము యొక్క తీవ్రత అంత ఎక్కువ అవుతుంది.

(5367)

(216) – عن أنس بن مالك رضي الله عنه أنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «مَنْ أَحَبَّ أَنْ يُبْسَطَ لَهُ فِي رِزْقِهِ، وَيُنْسَأَ لَهُ فِي أَثَرِهِ، فَلْيَصِلْ رَحِمَهُ». [صحيح] - [متفق عليه]

(216) – అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే తన జీవనోపాధి విస్తరించాలని, తన జీవన కాలము పొడిగించ బడాలని ఆశిస్తాడో, అతడు తన బంధువులతో సంబంధాలను నిలిపి ఉంచుకోవాలి (వాటిని సజావుగా కొనసాగించాలి)". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బంధుత్వాలను

నిలిపి ఉంచుకొనుటను గురించి ఉద్బోధిస్తున్నారు. బంధుత్వాలను నిలిపి ఉంచుకొనుట, కొనసాగించుట అనేది తరుచుగా వెళ్ళి వారిని కలుస్తూ ఉండుట, వారితో దయతో, స్నేహంతో మెలుగుట, వారికి అవసరమైనప్పుడు వారి కొరకు శారీరకంగా శ్రమ పడుట, ఆర్థికంగా సహాయం అందించుట మొదలైన వాటి వలన జరుగుతుంది. ఆ విధంగా బంధుత్వాలను నిలిపి ఉంచుకోవడం, కొనసాగించడం జీవనోపాధి విస్తరించడానికి మరియు జీవిత కాలం పొడిగించ బడడానికి కారణం అవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. బంధువులు అంటే తండ్రి వైపునుంచి మరియు తల్లి వైపునుంచి ఉంటారు. తండ్రి వైపు నుంచైనా, తల్లి వైపు నుంచైనా బంధుత్వములో వారు ఎంత దగ్గరి బంధువులైతే, వారితో బంధుత్వాన్ని నిలిపి ఉంచుకోవడం, కొనసాగించడం అంత ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది.
2. ప్రతిఫలం అనేది ఆచరించే విధానాన్ని బట్టి ఉంటుంది. కనుక ఎవరైతే బంధుత్వాలను ధర్మబద్ధమైన రీతిలో నిర్వహిస్తారో, వాటిని నిలిపి ఉంచుకుంటారో మరియు వారి పట్ల దయ, కరుణ కలిగి ఉంటారో, అల్లాహ్ వారి జీవనోపాధినందు, వారి జీవనకాలమునందు విస్తృతిని ప్రసాదిస్తాడు.

3. బంధుత్వాలను నిలిపి ఉంచుట, వాటిని ధర్మబద్ధంగా కొనసాగించుట అనేది జీవనోపాధి మరియు జీవన కాలము విస్తారమవడానికి ఒక కారణం, అవి నిర్దిష్టమైనప్పటికీ. ఎవరైతే బంధుత్వాలను నిలిపి ఉంచుకుంటాడో, వాటిని ధర్మబద్ధంగా కొనసాగిస్తాడో, అల్లాహ్ వారి జీవన కాలములో వారు చేసే ప్రతి పనిలో 'బరకహ్'ను (తన ఆశీర్వాదాన్ని) పొందుపరుస్తాడు. ఆ కారణంగా, అదేపని ఇతరులు చేసినా, ఇతని జీవనోపాధి, జీవనం, ఇతనికి లభించే లబ్ధి, ప్రయోజనం ఇతరుల కంటే మరింత విస్తారమవుతుంది. కొంతమంది ఉలమాలు 'అల్లాహ్ వారి జీవనోపాధిని వాస్తవంగా విస్తృత పరుస్తాడు మరియు జీవన కాలాన్ని వాస్తవంగా పొడిగిస్తాడు' అని అన్నారు. వల్లాహు ఆ'లము (అల్లాహ్'యే బాగా ఎరిగిన వాడు).

(5372)

(217) – عن عبد الله بن عمرو رضي الله عنهما عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «لَيْسَ الْوَاصِلُ بِالْمُكَافِئِ، وَلَكِنِ الْوَاصِلُ الَّذِي إِذَا قُطِعَتْ رَحِمُهُ وَصَلَهَا». [صحيح] - [رواه البخاري]

(217) – అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "బంధుత్వపు సంబంధాలను నిలబెట్టేవాడు అంటే తన బంధువులు చేసిన మేలుకు

ప్రతిఫలం ఇచ్చేవాడని కాదు; కానీ, తనతో బంధుత్వపు బంధాన్ని తెంచుకున్న బంధువులతో సత్సంబంధాలు కొనసాగించేవాడు".

[దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో ఇలా తెలియ జేస్తున్నారు: బంధువులతో బంధుత్వపు సంబంధాలను కొనసాగించడంలో మరియు వారితో దయ, కరుణా గుణాలతో వ్యవరించడంలో సంపూర్ణత కలిగిన వ్యక్తి అంటే, వారు తనకు చేసిన ఉపకారానికి బదులుగా అటువంటి ఉపకారమే చేసే వాడు కాదు. వాస్తవానికి బంధుత్వపు బంధాలను జోడించి ఉంచడంలో సంపూర్ణత కలిగిన వ్యక్తి అంటే, తనతో బంధుత్వాన్ని తెంచుకున్నా, తిరిగి దానిని జోడించేవాడు. వారు తనతో అమర్యాదగా, అవమానకరంగా ప్రవర్తించినా సరే, వారిని దయతో, వాత్సల్యములతో కలిసే వాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. షరియత్ ప్రకారం – బంధుత్వపు బంధాలను కాపాడటం, వాటిని కొనసాగించడం, వాటిని జోడించి ఉంచడం అంటే నీతో సంబంధాలను తెంచేసుకున్న బంధువులను నీవు స్వయంగా వెళ్ళి కలవడం, నీతో చెడుగా వ్యవహరించిన వారిని క్షమించడం,

నిన్ను తమ నుండి నిషేధించిన వారికి, అవసర సమయంలో అన్ని విధాలా సహాయం చేయడం. బంధుత్వపు బంధాలను నిలిపి ఉంచడం అంటే, వారు మనకు ఒక మంచి చేస్తే బదులుగా వారికి మంచి చేయడం లేదా మనకు వారేదైనా మంచి చేస్తే దానికి ప్రతిఫలం చెల్లించడం ఎంతమాత్రమూ కాదు.

2. కనుక, బంధుత్వపు బంధాలను నిలిపి ఉంచడం అంటే – మనకు వీలైనంతలో వారికి సాధ్యమైనంత మంచిని చేయడం, అది ధనం రూపంలో నైనా కావచ్చును, వారి కొరకు దువా చేయడమైనా కావచ్చు, వారి కొరకు మంచి పనులు చేయమని ఆదేశించడం మరియు చెడుకు దూరంగా ఉండమని నివారించడం అయినా కావచ్చు లేదా వాటికి సమానమైనవి కావచ్చు అంటే మనకు వీలైనంతగా వారినుంచి కీడును దూరం చేయడం అన్నమాట.

(3854)

(218) – عن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «أَتَدْرُونَ مَا الْغِيبَةُ؟»، قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ، قَالَ: «ذِكْرُكَ أَخَاكَ بِمَا يَكْرَهُ»، قِيلَ: أَفَرَأَيْتَ إِنْ كَانَ فِي أَخِي مَا أَقُولُ؟ قَالَ: «إِنْ كَانَ فِيهِ مَا تَقُولُ فَقَدِ اغْتَبْتَهُ، وَإِنْ لَمْ يَكُنْ فِيهِ فَقَدْ بَهَتَّهُ». [صحيح] - [رواه مسلم]

(218) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: " 'గీబత్' (చాడీలు

చెప్పుట, వ్యక్తి పరోక్షములో అతని గురించి మాట్లాడుట) అంటే ఏమిటో తెలుసా మీకు?" ఆయన సహాబాలు "అల్లాహ్ మరియు ఆయన సందేశహరునికే బాగా తెలుసు" అన్నారు. ఆయన "('గీబత్' అంటే) మీ సోదరుని గురించి అతడు ఇష్టపడని విధంగా మాట్లాడడం" అన్నారు. వారిలో ఒకరు "నా సోదరుని గురించి నేను చెబుతున్నది నిజమే అయితే? దాని గురించి మీరు ఏమంటారు?" అని అడిగారు. దానికి ఆయన "నీ సోదరుని గురించి నీవు చెబుతున్నది ఒకవేళ నిజమే అయితే, నీవు అతడి గురించి "గీబత్' చేసావు, ఒకవేళ నిజం కాకపోతే నీవు అతడిపై అపనింద వేసావు" అన్నారు" [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించబడిన గీబత్' యొక్క వాస్తవికతను గురించి వివరిస్తున్నారు. అదేమిటంటే అక్కడ హాజరుగా లేని ఒక ముస్లిమును గురించి అతడు ఇష్టపడని విధంగా చెప్పుట, మాట్లాడుట; అది అతడి భౌతిక రూపాన్ని గురించి కానివ్వండి లేక అతడి నైతిక గుణగణాలను గురించి కానివ్వండి. ఉదాహరణకు: 'ఆ ఒంటికన్ను మోసగాడా!', 'ఆ అబద్దాలకోరా!' లేక ఇంకా ఇలాంటి వర్ణనలు, గుణగణాలతో కూడిన మాటలతో అతడి గురించి మాట్లాడుట, చెప్పుట అని అర్థము. ఆ భౌతిక వర్ణనలు, ఆ

గుణగణాలు అతడిలో నిజంగానే ఉన్నప్పటికీ.

ఒకవేళ ఆ భౌతిక వర్ణనలు, ఆ గుణగణాలు అతడిలో లేకపోయినట్లయితే అది 'గీబత్' కంటే ఇంకా ఘోరమైన విషయం అవుతుంది. అది అతడిపై అపనింద వెయ్యడం అవుతుంది – అంటే అతడు ఆ విధమైన వ్యక్తి కాకపోయినప్పటికీ, అతనిలో ఆ లక్షణాలు లేక పోయినప్పటికీ అతడి గురించి ఆ విధంగా మాట్లాడడం. అది ఇంకా ఘోరమైన విషయం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బోధనా విధానానికి సంబంధించి ఒక మంచి ఉదాహరణ మనకు కనిపిస్తుంది. అది ముందుగా ప్రశ్నించి, వారిలో కుతూహలాన్ని రేకెత్తించి, దానిని గురించి వివరించడం.
2. అలాగే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించినపుడు 'అల్లాహ్ మరియు ఆయన సందేశహరునికే బాగా తెలుసు' అని జవాబివ్వడంలో, సహబాలు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం పై చూపుతున్న గౌరవానికి, సభ్యతకు మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో వారి ప్రవర్తనకు సాక్ష్యంగా కనిపిస్తున్నాయి.
3. ఎవరి నుంచైనా ప్రశ్న ఎదురైతే, ప్రశ్నించబడిన వ్యక్తికి సమాధానం తెలియకపోతే: 'అల్లాహు ఆ'లము' (అల్లాహ్ యే బాగా

ఎరుగును) అని పలకాలి.

4. సమాజంలో షరియత్ చట్టాన్ని స్థాపించుట (మరియు వ్యవహారాలను దాని ప్రకారం) నిర్వహించుట వలన, సమాజంలో వ్యక్తుల హక్కుల రక్షణ జరిగుతుంది మరియు వారి మధ్య సహోదరత్వం బలపడుతుంది.
5. సమాజ శ్రేయస్సు కొరకు, కొన్ని సందర్భాలలో తప్ప, 'గీబత్' (వ్యక్తి పరోక్షంలో అతడు ఇష్టపడని విధంగా అతని గురించి మాట్లాడుట) నిషేధించబడింది. 'కొన్ని సందర్భాలు' అంటే, ఉదాహరణకు దౌర్జన్యానికి వ్యతిరేకంగా మాట్లాడుట. తనపై దౌర్జన్యం జరిగిన వ్యక్తి, 'దౌర్జన్యకారుడి నుంచి తన హక్కును ఇప్పించగలడు' అనే సమర్థత, స్థోమత ఉన్న వ్యక్తి ఎదుట ఆ దౌర్జన్యకారుని గురించి మాట్లాడుట. ఇది సమంజసమే. ఉదాహరణకు: 'ఫలానా వాడు నాపై దౌర్జన్యం చేసాడు' 'ఫలానా వాడు నన్ను ఈ విధంగా హింసించాడు' అని వాని చెడు గురించి మాట్లాడడం. ఇటువంటి మరికొన్ని సందర్భాలకు ఉదాహరణలు: పెళ్ళి సంబంధాలు చూస్తున్న సందర్భాలలో వ్యక్తులను గురించి తెలిసిన నిజాలు చెప్పడం, వ్యాపారాలలో 'భాగస్వామ్యములు' కుదుర్చుకునే సందర్భాలలో వారిని గురించి తెలిసిన నిజాలు చెప్పడం, మొదలైనవి.

(5326)

(219) – عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «كُلُّ مُسْكِرٍ خَمْرٌ، وَكُلُّ مُسْكِرٍ حَرَامٌ، وَمَنْ شَرِبَ الْخَمْرَ فِي الدُّنْيَا فَمَاتَ وَهُوَ يُدْمِنُهَا لَمْ يَتُبْ، لَمْ يَشْرَبْهَا فِي الْآخِرَةِ». [صحيح] - [رواه مسلم وأخرج البخاري الجملة الأخيرة منه]

(219) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మత్తు కలిగించే ప్రతి పదార్థమూ మద్యమే అనబడుతుంది, కనుక మత్తు కలిగించే ప్రతిదీ హరామే (నిషేధించబడినదే). ఎవరైతే ప్రాపంచిక జీవితంలో మద్యము త్రాగుతూ ఉంటాడో, పశ్చాత్తాపము చెందకుండా, దానికి అలవాటు పడి ఉన్న స్థితిలోనే మరణిస్తాడో, అతడు పరలోక జీవితములో దానిని (స్వర్గపానీయాలను) త్రాగలేడు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: మెదడును మత్తులో ముంచి, మబ్బులా కమ్మివేసి, సరిగా పనిచేయకుండా చేసే ప్రతిదీ మద్యం అనబడుతుంది; అది తినడం ద్వారా కానీ, త్రాగడం ద్వారా కానీ, ముక్కుతో పీల్చడం ద్వారా కానీ, లేక ఇంకే విధంగానైనా కానీ. మెదడును మత్తులో ముంచి, మబ్బులా కమ్మివేసి, సరిగా పనిచేయకుండా చేసే ప్రతిదీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ద్వారా హరాం చేయబడింది (నిషేధించబడినది); అది కొద్ది

మొత్తములోనైనా, లేక ఎక్కువ మోతాదులోనైనా సరే. మరియు ఎవరైనా ఏ రకమైన మత్తుపదార్థాలు వాడినా, వాటిని తాగడం కొనసాగించి, చనిపోయే వరకు వాటి నుండి పశ్చాత్తాపపడకపోతే, అటువంటి వారు అల్లాహ్ శిక్షకు అర్హులు అవుతారు, స్వర్గంలో ఇవ్వబడే పానీయాలను తాగకుండా చేస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మద్యమును నిషేధించుటకు కారణం అది మత్తు కలిగించడమే. కనుక మత్తు కలిగించే ప్రతి పదార్థమూ, అది ఏ రకమైనదైనా, మత్తుపదార్థాల ఏ వర్గానికి చెందినది అయినా అది హరాం.
2. మద్యములో ఉన్న పెద్ద హాని మరియు చెడు కారణంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని నిషేధించాడు.
3. పరలోకంలో మద్యం సేవించడం అనేది ఆనందము, సౌఖ్యము యొక్క పరిపూర్ణత మరియు సంతోషము, సుఖానుభవము యొక్క సంపూర్ణత ను సూచిస్తుంది.
4. ఎవరైతే ఈ లోకంలో తనను తాను నియంత్రించుకొన కుండా, మద్యపానానికి దూరంగా ఉండడో, అతనికి అల్లాహ్ దానిని స్వర్గంలో తాగకుండా నిషేదిస్తాడు, కనుక ఒకరి ఆచరణకు అనుగుణంగానే దాని ప్రతిఫలం కూడా ఉంటుంది.
5. ఇందులో, మరణానికి ముందు తన పాపముల నుండి పశ్చాత్తాప

పడడానికి ముందడుగు వేయాలనే హితబోధ ఉన్నది.

(58259)

(220) – عن أبي هريرة رضي الله عنه قال: لَعَنَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ الرَّاشِيَ وَالْمُرْتَشِيَ فِي الْحُكْمِ. [صحيح] - [رواه الترمذي وأحمد]

(220) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం – ఒక తీర్పును ప్రభావితం చేసేందుకు లంచం ఇచ్చే వానిని మరియు లంచం పుచ్చుకునే వానిని – ఇద్దరినీ శపించినారు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో – లంచము ఇచ్చే వాడు, మరియు లంచము పుచ్చుకునే వాడు – ఇద్దరూ - సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడూ అయిన అల్లాహ్ యొక్క కరుణనుండి, దూరమగు గాక అని శపించినారు.

ఇందులో న్యాయమూర్తులకు ఇచ్చే లంచము కూడా ఉన్నది. తనకు హక్కు లేని విషయములో తన పక్షమున తీర్పు ఇచ్చేలా చేయుటకు అతడు లంచము ఇస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. లంచము ఇచ్చుట, లంచము పుచ్చుకొనుట, లంచము

విషయములో మధ్యవర్తిత్వము చేయుట, లేక సహాయము చేయుట మొదలైనవన్నీ కూడా నిషేధము. కారణం – అది అసత్యానికి సహకరించిన దానికి సమానము.

2. లంచము అనేది ఘోరమైన పాపములలో (కబాఇర్ లలో) ఒకటి. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లంచము ఇచ్చు వానిని, లంచము పుచ్చుకొను వానిని – ఇద్దరినీ శపించినారు.
3. న్యాయవ్యవస్థలో లంచము అనేది అతి పెద్ద నేరము, మరియు అత్యంత ఘోరమైన పాపము. కారణము, దానివల్ల అన్యాయము జరుగుతుంది, మరియు అల్లాహ్ అవతరింప జేసిన చట్టము ద్వారా కాక ఇతర విషయముల (అసత్యాల) ఆధారంగా తీర్పు ఉంటుంది.

(64689)

(221) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: «إِيَّاكُمْ وَالظَّنَّ؛ فَإِنَّ الظَّنَّ أَكْذَبُ الْحَدِيثِ، وَلَا تَحَسَّسُوا، وَلَا تَجَسَّسُوا، وَلَا تَحَاسَدُوا، وَلَا تَدَابَرُوا، وَلَا تَبَاغَضُوا، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَانًا». [صحيح] - [متفق عليه]

(221) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: అనుమానాలకు దూరంగా ఉండండి. నిశ్చయంగా అనుమానం (మనం మాట్లాడే) మాటల్లోనే అత్యంత అసత్యమైనది, దుర్మార్గమైనది. మరియు మీరు ఒకరిని

గురించి ఒకరు ఆరాలు తీయకండి; ఒకరిపైనొకరు గూఢచర్యం చేయకండి; ఒకరిపైనొకరు అసూయ చెందకండి; ఒకరినొకరు వదిలివేయకండి (సంబంధాలు తెంచుకోకండి); మరియు మీరు ఒకరినొకరు అసహ్యించుకోకండి. మరియు ఓ అల్లాహ్ దాసులారా సోదరులుగా ఉండండి. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో ముస్లిముల మధ్య శత్రుత్వానికి, విభేదాలకు దారితీసే కొన్ని విషయాలను నిషేధిస్తున్నారు మరియు వాటిపట్ల హెచ్చరిస్తున్నారు. వాటిలో ఈ క్రింద పేర్కొనబడినవి ఉన్నాయి:

(అల్ జన్న్) "అనుమానము" – ఇది హృదయంలో సరియైన ఆధారం ఏదీ లేకుండా (ఇతరుల పట్ల) కలిగే ఒక ఆరోపణ. ఇది స్పష్టంగా ఒక అబద్ధపు ప్రకటన.

మరియు ("అత్తహస్సుస్"): ఇది ప్రజల ఆంతరంగిక విషయాలలోనికి కళ్ళు మరియు చెవుల ద్వారా తొంగి చూడడం. (వారి ఆంతరంగిక విషయాలను గురించి ఆరా తీయడం).

మరియు ("అత్తజస్సుస్"): ఇది దాచిపెట్టబడిన విషయాలలోనికి గూఢచర్యం చేయడం; అతి సాధారణంగా చాలా సార్లు ఇది (లోకుల) చెడు పట్ల అయి ఉంటుంది.

మరియు (“అల్ హసద్”): ఇది ఇతరులకు కలిగే అదృష్టాన్ని చూసి, లేక వారి సిరిసంపదలను, వారి ఆడంబర జీవితాన్ని చూసి ఓర్వలేకపోవడం, అసూయ చెందడం.

మరియు (“అత్తదాబుర్”) గురించి: “అత్తదాబుర్” అంటే ఒకరి నుంచి ఒకరు దూరమైపోవడం, ఒకరంటే ఒకరు ముఖం తిప్పేసుకోవడం – సలాం చేసుకోవడం, ఒకరింటికి ఒకరు వెళ్ళి కలవడం, మంచిచెడ్డలు విచారించడం, మొదలైనవి అన్నీ వదిలి వేయడం.

మరియు (“అత్తబాఘుదూ”): అంటే ఒకరినొకరు అసహ్యించుకోవడం, దూరంగా ఉంచడం, అమర్యాదగా ప్రవర్తించడం, వారికి హాని కలిగించడం.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ముస్లిముల మధ్య సమన్వయం, సఖ్యత పెంపొందింపజేసే ఒక సమగ్ర వాక్యాన్ని పలికారు – ఓ అల్లాహ్ దాసులారా! సోదరులై ఉండండి అని. సహోదరత్వం అనేది బంధుత్వాలలో చోటుచేసుకునే పొరపొచ్చాలను నయం చేసే ఒక బంధం. అది బంధుత్వాల మధ్య ప్రేమను, సామరస్యాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది, బలాన్ని చేకూరుస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఎవరిలోనైతే చెడు ఆలోచనలు తలెత్తుతాయో అవి అతనికి హాని కలిగించవు, అయితే ఒక విశ్వాసి జ్ఞానవంతుడు మరియు

తెలివిగలవాడై ఉండాలి మరియు చెడు మరియు అనైతిక వ్యక్తులచే మోసపోకూడదు.

2. ఇక్కడ అర్థం ఏమిటంటే, హృదయంలో గూడుకట్టుకుని
3. స్థిరపడిపోయే అనుమానం పట్ల మరియు ఆ అనుమానాన్ని అంటిపెట్టుకుని ఉండడం పట్ల ఒక హెచ్చరిక. అలా కాకుండా హృదయంలో తలెత్తిన అనుమానం అక్కడే స్థిరపడిపోకుండా సమసి పోయినట్లయితే ఈ హెచ్చరిక అటువంటి వారికి వర్తించదు.
4. ముస్లిం సమాజంలోని సభ్యుల మధ్య అసమ్మతి మరియు ఒకరికొకరిని దూరం చేసే కారణాలను నిషేధించడం, ఉదాహరణకు గూఢచర్యం, అసూయ మరియు ఇలాంటివి.
5. ఇందులో ఒక ముస్లింను అన్ని విషయాలలో సోదరునిగా భావించాలి, అతనితో సామరస్యతను, ఐకమత్యాన్ని కొనసాగించాలి అనే హితబోధ ఉన్నది.

(5332)

(222) – عن حذيفة رضي الله عنه قال: سمعتُ النَّبيَّ صلى الله عليه وسلم يقول: «لَا يَدْخُلُ الْجَنَّةَ قَتَّاتٌ». [صحيح] - [متفق عليه]

(222) – హుజైఫహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిస్తుండగా నేను విన్నాను: "అపోహలను కల్పించేవాడు స్వర్గం లోనికి ప్రవేశించడు". [దృఢమైనది] -

[ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అపోహలను కల్పించేవాని గురించి వివరిస్తున్నారు. 'నమీమా' అంటే, ఇద్దరు వ్యక్తుల మధ్య (లేక రెండు సమూహాల మధ్య, రెండు జాతుల మధ్య) కలహాలు రేకెత్తించే ఉద్దేశ్యంతో ఒకరి మాటలను మరొకరికి చేరవేయుట. అలా చేయడం వలన వారి మధ్య అపోహలు ఉత్పన్నమవుతాయి. అవి కలహాలకు, తద్వారా అశాంతికి దారి తీస్తాయి. అటువంటి వారు కఠినమైన శిక్షకు పాత్రులు. స్వర్గంలోనికి ప్రవేశించడానికి అర్హులు కారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒకరి గురించి అపోహలు రేకెత్తేలా అపవాదులు మాట్లాడుట (అక్కడి మాటలు ఇక్కడ, ఇక్కడి మాటలు అక్కడ చెప్పుట) ఘోరమైన పాపములలో (అల్ కబాయిర్ లలో) ఒకటి.
2. 'నమీమా' నిషేధించబడినది. ఎందుకంటే అది వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య, జాతుల మధ్య కలుగజేసే అరాచకం, హాని ఎక్కువ కనుక.

(5368)

(223) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «كُلُّ أُمَّتِي مُعَافًى إِلَّا المُجَاهِرِينَ، وَإِنَّ مِنَ المُجَاهَرَةِ أَنْ يَعْمَلَ الرَّجُلُ بِاللَّيْلِ عَمَلًا، ثُمَّ يُصْبِحَ وَقَدْ سَتَرَهُ اللَّهُ عَلَيْهِ، فَيَقُولَ: يَا فُلَانُ، عَمِلْتُ البَارِحَةَ كَذَا وَكَذَا، وَقَدْ بَاتَ يَسْتُرُهُ رَبُّهُ، وَيُصْبِحُ يَكْشِفُ سِتْرَ اللَّهِ عَنْهُ». [صحيح] - [متفق عليه]

(223) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "నా ఉమ్మత్ మొత్తం (అల్లాహ్ చేత) క్షమించబడుతుంది; ఎవరైతే బహిరంగంగా పాపకార్యాలకు పాల్పడతారో వారు తప్ప. బహిరంగంగా పాపకార్యాలకు పాల్పడుటలో ఇది కూడా ఒక రకం – అందులో ఒకడు రాత్రివేళ పాపకార్యానికి ఒడిగడతాడు; ఉదయానికి అల్లాహ్ అతని పాపకార్యాన్ని (లోకులనుండి) కప్పివేస్తాడు; కానీ అతడు: "ఓ ఫలానా! ఓ ఫలానా! (నీకు తెలుసా) నేను రాత్రి ఇలా ఇలా చేసాను" అంటాడు (అలా అని దానిని బహిరంగ పరుస్తాడు). రాత్రి అతడు అల్లాహ్ యొక్క పరదా మాటున గడిపినప్పటికీ, ఉదయం అతడు తనంతట తానే ఆ పరదాను తొలగిస్తాడు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా

విశదపరుస్తున్నారు: పాప కార్యాలకు పాల్పడిన ఒక ముస్లిం కొరకు అల్లాహ్ చేత అతని పాపములు క్షమించబడుటకు, అతనికి అల్లాహ్ చేత క్షమాభిక్ష ప్రసాదించబడుటకు అవకాశం ఉన్నది; కేవలం చేసిన పాపాన్ని గర్వంగా, డంబాలు పలుకుతూ, మూఢంగా జనుల ముందు బయల్పరిచే వాడు తప్ప. అటువంటి వాడు క్షమాభిక్షకు పాత్రుడు కాడు; ఎందుకంటే రాత్రివేళ అతడు పాపకార్యానికి ఒడిగడతాడు, అపుడు అల్లాహ్ అతడి పాపాన్ని (లోకుల నుండి) కప్పివేసి ఉంచినప్పటికీ; ఉదయం అతడు తాను క్రితం రాత్రి ఇలా ఇలా చేసాను అని చెబుతాడు. రాత్రి అతడు తన ప్రభువు పరదా మాటున గడుపుతాడు, కానీ ఉదయం అతడు స్వయంగా ఆ పరదాను తొలగించి తనను తాను బహిరంగ పరుచుకుంటాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చేసిన పాపాన్ని అల్లాహ్ కప్పి ఉంచిన తరువాత, దానిని బహిరంగపరచడం అసహ్యమైన పని.
2. చేసిన పాపపు పనిని బహిరంగంగా చెప్పుకోవడం, విశ్వాసులలో నైతిక పతనాన్ని వ్యాపింపజేస్తుంది.
3. ఎవరినైతే అల్లాహ్ ఈ ప్రపంచములో (తన పరదా వెనుక) కప్పి ఉంచుతాడో, అల్లాహ్ పరలోకమునందు కూడా (అతడి పాపములను) కప్పి ఉంచుతాడు. ఇది తన దాసుల పట్ల

సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క నిరుపమానమైన కరుణ.

4. ఎవరైతే పాపపు పనికి ఒడిగడతాడో, అతడు తనను తాను (బహిరంగ పరచకుండా) కప్పి ఉంచుకోవాలి మరియు పాపపు పనికి పాల్పడినందుకు అల్లాహ్ సమక్షమున పశ్చాత్తాపము చెందాలి.
5. చేసిన పాపపు కార్యాన్ని ఉద్దేశ్యపూర్వకంగా బహిరంగంగా ప్రకటించుకునే వాని భయంకరమైన అపరాధం ఏమిటంటే – ఆ కారణంగా అతడు అల్లాహ్ చేత క్షమించబడే అవకాశాన్ని కోల్పోతాడు.

(3756)

(224) – عَنِ ابْنِ عُمَرَ رضي الله عنهما: أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ خَطَبَ النَّاسَ يَوْمَ فَتْحِ مَكَّةَ، فَقَالَ: «يَا أَيُّهَا النَّاسُ، إِنَّ اللهَ قَدْ أَذْهَبَ عَنْكُمْ عُبِّيَّةَ الْجَاهِلِيَّةِ وَتَعَاظُمَهَا بِآبَائِهَا، فَالنَّاسُ رَجُلَانِ: بَرٌّ تَقِيٌّ كَرِيمٌ عَلَى اللهِ، وَفَاجِرٌ شَقِيٌّ هَيِّنٌ عَلَى اللهِ، وَالنَّاسُ بَنُو آدَمَ، وَخَلَقَ اللهُ آدَمَ مِنْ تُرَابٍ، قَالَ اللهُ: {يَا أَيُّهَا النَّاسُ إِنَّا خَلَقْنَاكُمْ مِنْ ذَكَرٍ وَأُنْثَى وَجَعَلْنَاكُمْ شُعُوبًا وَقَبَائِلَ لِتَعَارَفُوا إِنَّ أَكْرَمَكُمْ عِنْدَ اللهِ أَتْقَاكُمْ إِنَّ اللهَ عَلِيمٌ خَبِيرٌ} [الحجرات: 13]». [صحيح] - [رواه الترمذي وابن حبان]

(224) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "మక్కా విజయ దినమున (ఫతహ్ మక్కా దినాన) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను ఉద్దేశించి ఇలా ప్రసంగించినారు: "ఓ

ప్రజలారా! నిశ్చయంగా అల్లాహ్ మీ నుండి జాహిలియహ్ కాలపు (ఇస్లాంకు పూర్వం ఉన్న అజ్ఞాన కాలపు) అహంకారాన్ని మరియు వారి పూర్వీకుల గురించి వారి ప్రగల్భాలను తొలగించాడు. కాబట్టి, ఇప్పుడు రెండు రకాల ప్రజలు ఉన్నారు: అల్లాహ్ దృష్టిలో నీతిమంతుడు, పవిత్రుడు మరియు గౌరవప్రదమైన వ్యక్తి మరియు అల్లాహ్ దృష్టిలో దుర్మార్గుడు, దయనీయమైన మరియు అల్పమైన వ్యక్తి. ప్రజలు ఆదము యొక్క సంతానము, మరియు అల్లాహ్ ఆదమును మట్టి నుండి సృష్టించాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు: {ఓ మానవులారా! నిశ్చయంగా మేము మిమ్మల్ని ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ నుండి పుట్టించాము మరియు మీరు ఒకరినొకరు గుర్తించు కోవటానికి మిమ్మల్ని జాతులుగా మరియు తెగలుగా చేశాము. నిశ్చయంగా, మీలో ఎక్కువ దైవభీతి గలవాడే, అల్లాహ్ దగ్గర ఎక్కువ గౌరవం గలవాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వం తెలిసినవాడు.} [సూరహ్ అల్ హుజురాత్ 49:13] [దృఢమైనది]

వివరణ:

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా విజయదినమున ప్రజలను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు: ఓ ప్రజలారా, నిశ్చయంగా అల్లాహ్ మీ నుండి అజ్ఞానకాలపు అహంకారాన్ని మరియు గర్వాన్ని అలాగే తమ తాతలు, తండ్రుల పట్ల అతిశయాన్ని తొలగించాడు.

నిశ్చయంగా ప్రజలు రెండు రకాలు:

ఒక రకం: సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ను ఆరాధించే - నీతిమంతుడు, పవిత్రుడు, విధేయుడైన విశ్వాసి. అతని విషయానికొస్తే, అతనికి ప్రజలలో (గౌరవప్రదమైన) వంశం లేకపోయినా, లేక వంశీయులు లేకపోయినా ఇది అల్లాహ్'కు గౌరవప్రదమైనది.

రెండవ రకం: అతను అనైతిక, నీచమైన అవిశ్వాసి, అల్లాహ్ ముందు అతడు చాలా అల్పమైన వాడు మరియు అవమానకరమైన వాడు. అతను గౌరవం, ప్రతిష్ట మరియు అధికారం కలిగి ఉన్నప్పటికీ, అవేమీ విలువైనవి కాదు.

ప్రజలందరూ ఆదమ్ అలైహిస్సలాం యొక్క సంతానము, మరియు అల్లాహ్ ఆదము అలైహిస్సలాం ను మట్టి నుండి సృష్టించాడు. ధూళి నుండి వచ్చిన వ్యక్తి అహంకారంతో తనను తాను మెచ్చుకోవడం తగదు. దీనికి ఋజువు మనకు అల్లాహ్ యొక్క ఈ ఆయతులో కనిపిస్తుంది: {ఓ మానవులారా! నిశ్చయంగా మేము మిమ్మల్ని ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ నుండి పుట్టించాము మరియు మీరు ఒకరినొకరు గుర్తించు కోవటానికి మిమ్మల్ని జాతులుగా మరియు తెగలుగా చేశాము. నిశ్చయంగా, మీలో ఎక్కువ దైవభీతి గలవాడే, అల్లాహ్ దగ్గర ఎక్కువ గౌరవం గలవాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వం తెలిసినవాడు.} [సూరహ్ అల్ హుజురాత్ 49:13]

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. తన వంశాన్ని గురించి, వంశజులను గురించి గొప్పలు చెప్పుకోవడం నిషేధము.

(65074)

(225) – عن عائشة رضي الله عنها عن النَّبيِّ صلى الله عليه وسلم قال: «إِنَّ أَبْغَضَ الرِّجَالِ إِلَى اللهِ الْأَلَدُّ الْخَصِمُ». [صحيح] - [متفق عليه]

(225) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా, అల్లాహ్ ఎక్కువగా అసహ్యించుకునే వాడు ఎవరంటే, ఎవరైతే (ప్రజలతో) విపరీతంగా జగడాలు, కలహాలు పెట్టుకుంటాడో." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ప్రజలలో ఎవరైతే ఏదైనా విషయంపై విపరీత స్థాయిలో జగడానికి దిగుతాడో లేక ఎక్కువగా అలాంటి జగడాలు పెట్టుకుంటాడో అటువంటి వానిని పరమ పవిత్రుడు, సర్వోన్నతుడు, స్వయం సమృద్ధుడూ అయిన అల్లాహ్ అసహ్యించుకుంటాడు. అటువంటి వాడు సత్యానికి విధేయత చూపడు. తన వాదనలతో సత్యాన్ని త్రోసి పుచ్చడానికి ప్రయత్నిస్తాడు. లేదా ఒకవేళ అతడు సత్యము పైనే ఉన్నా,

జగడంలో ఎంత విపరీత స్థాయికి వెళతాడూ అంటే సహనము, సభ్యతల హద్దు దాటి ప్రవర్తిస్తాడు, మూర్ఖత్వంతో వాదిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అన్యాయానికీ, దౌర్జన్యానికీ గురైన వాని తరఫున, అతని హక్కుల కొరకు వాదనకు దిగడం, న్యాయ స్థానములలో వాదించడం – నిందనీయ జగడము క్రిందకు రాదు.
2. వైరము, విభేదాలు మరియు శత్రుత్వము – ఇవి నాలుక వలన కలిగే హాని, చెరుపులలో కొన్ని. ఇవి విశ్వాసుల మధ్య విభేదాలు, వైషమ్యాలు, సృష్టించి వారిని వేర్వేరు గ్రూపులుగా విడదీస్తాయి.
3. సత్యము కొరకు వాదనకు దిగడం అభినందనీయమే, ఆ వాదన సభ్యత యొక్క హద్దులలో ఉండినట్లయితే. ఆ వాదన సత్యాన్ని త్రోసి పుచ్చడానికి, ఖండించడానికి, అసత్యాన్ని స్థాపింపజేయడానికి అయినట్లయితే లేదా సత్యాన్ని స్థాపించుటకు అవసరమైనది ఏదీ లేకుండా లేదా సరైన సాక్ష్యము లేకుండా వాదనకు దిగడం - ఇవి నిందనీయ వాదనల క్రిందకు వస్తాయి.

(5474)

(226) – عن أبي بَكرة رضي الله عنه قال: سمعتُ رسولَ الله صلى الله عليه وسلم يقول: «إِذَا الْتَقَى الْمُسْلِمَانِ بِسَيْفَيْهِمَا فَالْقَاتِلُ وَالْمَقْتُولُ فِي النَّارِ»، فَقُلْتُ: يَا رَسُولَ اللهِ هَذَا الْقَاتِلُ، فَمَا بَالُ الْمَقْتُولِ؟ قَالَ: «إِنَّهُ كَانَ حَرِيصًا عَلَى قَتْلِ صَاحِبِهِ». [صحيح] –

[متفق عليه]

(226) – అబీ బక్రత రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రస్తావిస్తుండగా నేను విన్నాను: "ఇద్దరు ముస్లిములు, కత్తులు దూసి ఒకరిపై నొకరు దాడికి దిగితే, వారిలో చంపిన వాడూ మరియు చనిపోయిన వాడూ ఇద్దరూ నరకాగ్నిలో వేయబడతారు". అది విని నేను "ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం ! చంపిన వాడి కొరకు అది సరియైనదే, మరి చనిపోయినవాడి గురించి ఎలా?" అని ప్రశ్నించాను. దానికి వారు "అవకాశం దొరికితే తన తోటి వాడిని చంపాలనే అతడు ఆశించినాడు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు, 'ఎదుటి వాడిని నాశనం చేయాలనే ఉద్దేశ్యంతో ఇద్దరు ముస్లిములు కత్తులతో ఒకరిపై నొకరు దాడికి దిగితే, చంపినవాడు నరకంలో వేయబడతాడు. ఎందుకంటే, నేరుగా ఇతడు, అతడిని చంపినాడు కనుక' సహచరులు ప్రశ్నించారు "మరి చనిపోయిన వాడు నరకంలో ఎలా వేయబడతాడు?" అని. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "(అవకాశం దొరికితే) ఎదుటి వాడిని చంపాలనే అతడి ఉద్దేశ్యం

కారణంగా అతడు కూడా నరకంలో వేయబడతాడు. చంపిన వాని చురుకుదనం, అతడి ముందంజ మరియు సఫల యత్నం తప్ప, చనిపోయిన వాడిని మరింకేదీ నిరోధించలేదు" అని తెలియ జేసినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఎవరైనా తన మనసులో ఏదైనా తప్పు లేదా పాపపు పని చేయాలని నిర్ణయించుకుని, దానికి అవసరమైన వనరులు సమకూర్చుకున్నట్లయితే, అటువంటి వారు కఠినమైన శిక్షకు పాత్రులు అవుతారు.
2. ఇందులో ముస్లిములు, ముస్లిములపై జగడానికి, దాడికి దిగరాదని కఠినమైన మందలింపు ఉన్నది, నరకాగ్నిలో వేయబడతారు అనే తీవ్రమైన హెచ్చరికా ఉన్నది.
3. అయితే షరియత్ ప్రకారం ఒక సత్యమైన హక్కు కొరకు లేదా ఒక సత్యమైన విషయం కొరకు, ఒక ముస్లింతో చేసే యుద్ధం, జగడం మొదలైనవి ఈ హెచ్చరిక క్రిందకు రాదు, ఉదాహరణకు క్రూరుడు, దౌర్జన్యపరుడు అయిన వానికి వ్యతిరేకంగా లేదా సమాజములో చెడును, అశాంతిని వ్యాపింపజేసే వానికి వ్యతిరేకంగా చేసే యుద్ధము, దాడి మొదలైనవి.
4. 'ఘోరమైన పాపములుగా' పరిగణించబడే పాపాలలో దేనికైనా పాల్పడే వాడు 'కాఫిర్'గా (అవిశ్వాసిగా) మారిపోడు. ఎందుకంటే

(ఈ హదీసులో) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరినొకరు చంపుకోవడానికి దిగిన ఇద్దరినీ 'ముస్లిములు' అనే పేర్కొన్నారు.

5. కత్తులతో గాక ఇంకే విధంగా నైనా సరే ఇద్దరు ముస్లిములు ఒకరిపై ఒకరు దాడికి దిగితే, అందులో ఒకరు మరొకరిని చంపితే, చంపిన వాడు మరియు చనిపోయిన వాడు, ఇద్దరూ నరకాగ్నిలో వేయబడతారు. ఈ హదీసులో పేర్కొనబడిన 'కత్తి' లేక 'కరవాలము' అనేది దానికి దారితీసే వనరులలో ఒకదానికి ఉదాహరణ.

(4304)

(227) – عن أبي موسى الأشعري رضي الله عنه عنِ النَّبِيِّ صلى الله عليه وسلم قال: «مَنْ حَمَلَ عَلَيْنَا السِّلَاحَ فَلَيْسَ مِنَّا». [صحيح] - [متفق عليه]

(227) – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారని అబీ మూసా అల్ అష్అరి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఎవరైతే మనకు (విశ్వాసులకు) వ్యతిరేకంగా ఆయుధాలు ఎత్తుతాడో, వాడు మనలోని వాడు కాడు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ముస్లిములను భయపెట్టడానికి లేదా వారిని దోచుకోవడానికి, వారికి నష్టం కలిగించడానికి ఎవరైతే ఆయుధాలను ఎత్తుతారో వారికి

వ్యతిరేకంగా ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరిస్తున్నారు. అన్యాయంగా, అధర్మంగా ఎవరైతే అటువంటి పనికి పాల్పడుతారో అటువంటి వాడు ఘోరాతి ఘోరమైన పాపం చేసినవాడు అవుతాడు. అటువంటి వాడు ఈ కఠినమైన హెచ్చరికకు పాత్రుడవుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో తోటి ముస్లిముపై ఆయుధాలను ఎత్తే ముస్లిమునకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరిక ఉన్నది.
2. ఈ భూమిపై అత్యంత హేయమైన పని ముస్లిములపై తోటి ముస్లిం ఆయుధాలను ఎత్తడం, అరాచకాన్ని ప్రబలింప జేయడం, మరియు వారిని చంపడం.
3. ఈ హదీసులో పేర్కొనబడిన హెచ్చరిక నిజానికి తోటి ముస్లిములపై ఆయుధాలను ఎత్తడం మాత్రమే కాక, ముస్లిములలో ఉండే చెడ్డవారు, అరాచకానికి పాల్పడేవారు, అన్యానికి, అవినీతికి పాల్పడేవారు – ఈ అందరికీ వర్తిస్తుంది.
4. సరదాకైనా తోటి ముస్లిములను ఆయుధాలతో బెదిరించడం, మరింకే విధంగానైనా వారికి కష్టం కలిగించడం ఇస్లాంలో నిషేధించబడినది.

(2997)

(228) – عن عائشة رضي الله عنها قالتْ: قال النَّبيُّ صلى الله عليه وسلم: «لَا تَسُبُّوا الْأَمْوَاتَ، فَإِنَّهُمْ قَدْ أَفْضَوْا إِلَى مَا قَدَّمُوا». [صحيح] - [رواه البخاري]

(228) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "చనిపోయిన వారి పట్ల చెడుగా మాట్లాడకండి. ఎందుకంటే వారి ఆచరణల ఫలాలను వారు పొందినారు". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం చనిపోయిన వారి పట్ల చెడుగా మాట్లాడరాదని, వారి గౌరవానికి భంగం కలిగించరాదని వివరిస్తున్నారు. అలా చేయడం నైతిక విలువల అధమ స్థాయిని సూచిస్తుంది. ఎందుకంటే చనిపోయిన వారు తమ సత్కర్మల లేక దుష్కర్మల ఫలాన్ని పొందడానికి వెళ్ళిపోయినారు. వారి పట్ల చెడుగా మాట్లాడుట, వారి గౌరవానికి భంగం కలిగే రీతిలో మాట్లాడుట వారిని చేరదు, కానీ బ్రతికి ఉన్నవారిని బాధిస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చనిపోయిన వారిని శాపనార్థాలు పెట్టుట 'హరాం' (నిషేధం) అని చెప్పడానికి ఈ హదీసు ఒక సాక్ష్యం.
2. బ్రతికి ఉన్నవారి ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, చనిపోయిన

వారి పట్ల అవమానకరంగా మాట్లాడడాన్ని వదిలి వేయడం, గొడవలు, వైషమ్యాలు పెరుగకుండా చేస్తుంది. తద్వారా సమాజలో శాంతి, సౌభ్రాతృత్వాలు భంగపడకుండా ఉంటాయి.

3. చనిపోయిన వారిపట్ల అవమానకరంగా మాట్లాడడాన్ని నిషేధించడం వెనుక వివేకం ఏమిటంటే, చనిపోయిన వారు తమ ఆచరణల ఫలాన్ని పొందడానికి వెళ్ళిపోయినారు. కనుక వారిని తిట్టడం, అవమానకరంగా మాట్లాడడం ఒక వృధా విషయం. అది వారిని ఏ విధంగానూ చేరదు, ఏ విధంగానూ ప్రభావితం చేయదు. పైగా బ్రతికున్న బంధువులను బాధ పెడుతుంది.
4. ఇందులో, ఎవరైన సరే ప్రయోజనం ఏమీ కలిగించని మాటలను మాట్లాడరాదు అనే హితబోధ ఉన్నది.

(5364)

(229) – عن أبي أيوب الأنصاري رضي الله عنه أنَّ رسولَ اللهِ صلى الله عليه وسلم قال: «لَا يَحِلُّ لِرَجُلٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثِ لَيَالٍ، يَلْتَقِيَانِ، فَيُعْرِضُ هَذَا وَيُعْرِضُ هَذَا، وَخَيْرُهُمَا الَّذِي يَبْدَأُ بِالسَّلَامِ». [صحيح] - [متفق عليه]

(229) – అబీ అయ్యూబ్ అల్ అన్సారీ రజీయల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "(కోపంలో) ఒక ముస్లిం తన తోటి ముస్లిం నుండి మూడు రాత్రులకంటే ఎక్కువ దూరంగా ఉండుట అనుమతించబడలేదు. (మామూలుగా

అలాంటి స్థితిలో) ఒకరినొకరు కలిసినా, ఒకరికొకరు వీపు చూపుకుని మరలి పోతారు. అయితే వారిలో ఉత్తముడు ఎవరంటే - ఎవరైతే తోటి వానికి సలాం చెప్పడంలో ముందడుగు వేస్తాడో". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోపంలో ఒకరినుంచి ఒకరు దూరమై పోయే ముస్లిములను గురించి వివరిస్తున్నారు. కోపంలో ఒక ముస్లిం తన తోటి ముస్లింను మూడు రాత్రుల కంటే ఎక్కువ దినాలు వదిలి వేయడం నిషేధించబడింది. వారు ఒకరికొకరు తారస పడుతున్నా కోపం కారణంగా సలాం చేసుకోరు, మాట్లాడుకోరు.

వీరిద్దరిలో ఉత్తమమైన వారు ఎవరంటే ఎవరైతే తమ మధ్య పెరిగిన దూరాన్ని తొలగించేందుకు ప్రయత్నిస్తాడో మరియు 'సలాం'తో మరలా కలవడానికి ప్రయత్నం మొదలు పెడతాడో. ఇక్కడ పెరిగిన దూరం అంటే, వ్యక్తిగతంగా ఇద్దరి మధ్య కోపం కారణంగా పెరిగిన దూరం. అదే అల్లాహ్ హక్కు కొరకు ఎవరితోనైనా దూరం పెంచు కున్నట్లయితే అంటే ఉదాహరణకు – అల్లాహ్'కు అవిధేయత చూపేవానితో దూరం పెంచుకొనుట, ధర్మములో కొత్త విషయాలను సృష్టించే వానితో దూరం పెంచుకొనుట లేదా చెడు సహవాసులతో దూరంగా ఉండుట – ఈ

విధమైన దూరానికి సమయం (ఇన్ని రోజులు) అనేది వర్తించదు. ఆ దూరం తొలగి పోవడం అనేది వారిలో నుండి ఆ చెడులక్షణాలు దూరం కావడం పై ఆధారపడి ఉంటుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. కోపం కారణంగా మూడు దినములు లేదా అంతకంటే తక్కువ దూరంగా ఉండి పోవడం అనేది మానవ నైజాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయించబడినది. కనుక మూడు దినములు దూరంగా ఉండుట క్షమించబడింది. ఎందుకంటే మూడు దినముల లోపల ఆ కోపపు ఛాయలు దూరమై పోతాయి.
2. ఇందులో శాంతి స్థాపన యొక్క ఘనత కనిపిస్తున్నది. శాంతి స్థాపన హృదయాలలో ఉన్న కల్మషాన్ని దూరం చేస్తుంది. అది ప్రేమ, అభిమానముల చిహ్నము
3. ప్రజలమధ్య సౌభ్రాతృత్వము మరియు దగ్గరితనములను పెంచే ధర్మము ఇస్లాం ధర్మము.

(5365)

(230) – عن سهل بن سعد رضي الله عنه عن رسولِ الله صلى الله عليه وسلم قال: «مَنْ يَضْمَنْ لِي مَا بَيْنَ لَحْيَيْهِ وَمَا بَيْنَ رِجْلَيْهِ أَضْمَنْ لَهُ الْجَنَّةَ». [صحيح] - [رواه البخاري]

(230) – సహల్ బిన్ సాద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే తన రెండు దవడల మధ్య ఉన్న దాని విషయంలోనూ మరియు తన రెండు తొడల మధ్య ఉన్న దాని విషయంలోనూ నాకు హామీ ఇస్తారో, అతనికి నేను స్వర్గం యొక్క హామీ ఇస్తున్నాను". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు విషయాలను గురించి తెలియజేస్తున్నారు – ఒక ముస్లిం, ఒకవేళ ఈ రెండు విషయాల పట్ల తనను తాను కట్టడి చేసుకున్నట్లయితే, అతడు స్వర్గంలోనికి ప్రవేశిస్తాడు అని.

మొదటిది: అల్లాహ్ ఆగ్రహానికి గురి చేసే మాటలు పలకడం నుంచి నాలుకను కట్టడి చేసుకోవడం.

రెండవది: అశ్లీలతకు పాల్పడుట నుండి తన మర్మాంగాలను రక్షించుకోవడం.

ఎందుకంటే, పాపకార్యాలు ఎక్కువగా ఈ రెండు అంగాల కారణంగానే జరుగుతాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నాలుక మరియు మర్మాంగాల పవిత్రతను కాపాడుకోవడం స్వర్గంలో ప్రవేశించడానికి ఒక మార్గమని తెలుస్తున్నది.
2. ప్రత్యేకించి నాలుక మరియు మర్మాంగాలు, (వాటి పవిత్రతను కాపాడుకోకపోతే) అవి మనిషిని ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ అత్యంత బాధాకరమైన శిక్షకు గురిచేసే మూలకారణాలలో ఒకటి అవుతాయని తెలుస్తున్నది.

(3475)

(231) – عَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللَّهُ عَنْهُ -وَكَانَ غَزَا مَعَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ثِنْتَيْ عَشْرَةَ غَزْوَةً- قَالَ: سَمِعْتُ أَرْبَعًا مِنَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَأَعْجَبْنَنِي، قَالَ: «لَا تُسَافِرِ المَرْأَةُ مَسِيرَةَ يَوْمَيْنِ إِلَّا وَمَعَهَا زَوْجُهَا أَوْ ذُو مَحْرَمٍ، وَلَا صَوْمَ فِي يَوْمَيْنِ: الفِطْرِ وَالأَضْحَى، وَلَا صَلاَةَ بَعْدَ الصُّبْحِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ، وَلَا بَعْدَ العَصْرِ حَتَّى تَغْرُبَ، وَلَا تُشَدُّ الرِّحَالُ إِلَّا إِلَى ثَلاَثَةِ مَسَاجِدَ: مَسْجِدِ الحَرَامِ، وَمَسْجِدِ الأَقْصَى، وَمَسْجِدِي هَذَا». [صحيح] - [متفق عليه]

(231) – అబూ సయీద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో పాటు పన్నెండు యుద్ధాలలో పాల్గొన్నారు. ఆయన ఇలా ఉల్లేఖిస్తునారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేను నాలుగు విషయాలు విన్నాను. అవి నాకు బాగా నచ్చాయి: "ఏ స్త్రీ తన

భర్తతో, లేదా ఒక 'మహ్రం' తో తప్ప రెండు రోజుల సుదూర ప్రయాణంలో (ఒంటరిగా) ప్రయాణించరాదు; రెండు దినములు ఉపవాసాములు పాటించరాదు ఈద్ అల్ ఫిత్ర్ దినము నాడు, మరియు ఈద్ అల్ అజ్'హా దినము నాడు; ఫజ్ర్ నమాజు తరువాత సూర్యుడు (పూర్తిగా) ఉదయించే వరకు ఏ నమాజు లేదు, అస్ర్ నమాజు తరువాత సూర్యుడు (పూర్తిగా) అస్తమించే వరకు ఏ నమాజు లేదు; మూడు మస్జిదులకు తప్ప తీర్థయాత్ర చేయరాదు – మస్జిదుల్ హరాం, మస్జిదుల్ అఖ్సా, మరియు ఈ మస్జిద్ (అంటే మదీనాలో ఉన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మస్జిద్ - మస్జిదె'నబవీ)." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు విషయాలను నిషేధించినారు:

మొదటిది: ఒక స్త్రీ తన భర్త లేదా ఆమె 'మహరమ్ పురుషులలో' ఒకరు లేకుండా రెండు రోజుల సుదూర ప్రయాణంలో (ఒంటరిగా) ప్రయాణించకుండా నిషేధించడం; 'మహరమ్ పురుషులు' అంటే ఆమెను వివాహం చేసుకోవడం శాశ్వతంగా నిషేధించబడినవారు, ఉదాహరణకు: ఆమె బంధువులలో - ఆమె కొడుకు, తండ్రి, మామ, సోదరుడు, సొదరుని కొడుకు, సోదరి కొడుకు, తల్లి సోదరులు, లేదా తండ్రి సోదరులు వంటి బంధువులు మొదలైన వారు.

రెండవది: ఒక ముస్లిం ఈద్ అల్ ఫిత్ర్ దినము నాడు మరియు ఈద్ అల్ అద్'హా దినము నాడు ఉపవాసము పాటించుటను నిషేధించినారు; అతడు మొక్కుబడిగా మొక్కుకుని ఉన్న ఉపవాసమును పాటించ దలచినా, లేక స్వచ్ఛంద (నఫిల్) ఉపవాసము పాటించ దలచినా, లేక పరిహారంగా పాటించవలసి ఉన్న ఉపవాసమును పాటించదలచినా – ఈ రెండు దినములలో పాటించరాదు.

మూడవది: అస్ర్ నమాజు తరువాత సూర్యాస్తమయం వరకు ఏదైనా నఫిల్ నమాజు పాటించుట, మరియు ఫజ్ర్ నమాజు తరువాత సూర్యోదయం వరకు ఏదైనా నఫిల్ నమాజు పాటించుట – ఈ రెండూ నిషేధించబడినవి.

నాలుగవది: మూడు మస్జిదులకు తప్ప – ఏదైనా ఒక నిర్దుష్ట ప్రదేశానికి, ఆ ప్రదేశము మహత్తు గల ప్రదేశము అని, లేదా అది మహా ఘనత గల ప్రదేశము అని, లేదా ఆ ప్రదేశాన్ని దర్శించడం వల్ల పుణ్యాలు రెట్టింపు అవుతాయని – ఇలాంటి విశ్వాసాలతో ప్రయాణించడం నిషేధించబడినది. కనుక, ఏ ఇతర మస్జిదులకు ప్రత్యేకంగా ప్రయాణం చేసి వెళ్ళరాదు, ఎందుకంటే ఈ మూడు మస్జిదులలో మాత్రమే పుణ్యఫలం రెట్టింపు అవుతుంది – అవి ఒకటి మస్జిదుల్ హరాం, రెండు మస్జిదున్'నబవీ మరియు మూడు మస్జిదుల్ అఖ్సా.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'మహ్రం' వెంట లేకుండా ప్రయాణించుట (షరియత్'లో) స్త్రీలకు అనుమతించబడలేదు.
2. ప్రయాణములో ఒక స్త్రీ మరొక స్త్రీకి మహ్రమ్ కాదు; ఎందుకంటే ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఆమె భర్త లేక మహ్రమ్" అని పేర్కొన్నారు.
3. ప్రయాణం అని పిలవబడే ప్రతిదీ భర్త లేదా మహరమ్ వ్యక్తి వెంట లేని స్త్రీ కొరకు నిషేధించబడింది; మరియు ఈ హదీసును ప్రశ్నించేవారి పరిస్థితి మరియు వారి నివాస స్థలం పరిస్థితుల నేపథ్యములో అర్థం చేసుకోవలసి ఉంటుంది.
4. ఒక స్త్రీ యొక్క మహ్రమ్ ఎవరు అంటే: ఆమె భర్త, లేదా ఆమెతో ఉన్న బంధుత్వము కారణంగా ఆమెను వివాహం చేసుకోవడం శాశ్వతంగా నిషేధించబడిన పురుషుడు; అంటే ఉదాహరణకు ఆమె తండ్రి, ఆమె కొడుకు, తండ్రి సహోదరులు (చిన్నాన్న, పెదనాన్న మొ.), మరియు తల్లి సహోదరులు (మేన మామలు); లేదా తన చనుబాలు త్రాపించిన పెంపుడు తల్లి ద్వారా బంధువులు అయిన వారు ఉదా: ఆమె భర్త (పెంపుడు పాల తండ్రి) మరియు పెంపుడు పాల తండ్రి వైపున ఆయన సోదరులు; లేదా వివాహము ద్వారా బంధువులైన పురుషులు,

ఉదాహరణకు: భర్త తండ్రి (మామ). మహ్రమ్ ముస్లిం అయి ఉండాలి, యుక్త వయస్కుడు అయి ఉండాలి, మతిస్థిమితము గలవాడై ఉండాలి, మరియు నమ్మదగినవాడై ఉండాలి. ఎందుకంటే ఒక మహ్రమ్ తన వెంట ఉన్న స్త్రీని రక్షించాలని, ఆమెను సురక్షితంగా ఉంచాలని మరియు ఆమెను శ్రద్ధగా చూసుకోవాలని ఆశించడం జరుగుతుంది.

5. ఇస్లామిక్ షరియహ్ స్త్రీల రక్షణ, వారి సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తుంది.
6. ఫజ్ర్ మరియు అస్ర్ నమాజుల తరువాత నఫీల్ నమాజులు ఆచరించుట నిషేధించబడినది. అయితే ఈ నియమము సమయానికి ఆచరించలేకపోయిన ఫర్జ్ నమాజులకు, ఏదైనా హేతువు ఉన్న కారణంగా స్వచ్ఛందంగా ఆచరించవలసి వచ్చే నమాజులకు వర్తించదు, అంటే ఉదాహరణకు: తహియ్యతుల్ మస్జిద్ నమాజు మొదలైనవి;
7. సూర్యుడు ఉదయిస్తూ ఉండగా నమాజు ఆచరించుట హరాం (నిషేధము). అలాకాక సూర్యుడు పూర్తిగా ఉదయించిన తరువాత, అంటే ఒక బల్లెం అంత ఎత్తుకు ఉదయించిన తరువాత ఆచరించవచ్చును, దానికి సూర్యుడు ఉదయించుట మొదలైనప్పటి నుండి పది నిమిషాలు లేక ఒక పావుగంట

సమయం పడుతుంది.

8. అస్ర్ సమయం సూర్యుడు అస్తమించే వరకు ఉంటుంది.
9. ఇందులో మూడు మస్జిదులకు ప్రత్యేకంగా ప్రయాణమై వెళ్ళవచ్చును అనే అనుమతి ఉన్నది.
10. అలాగే మిగతా మస్జిదుల కంటే, ఈ మూడు మస్జిదుల ఘనత మరియు వాటిని దర్శించడం వలన కలిగే ప్రయోజనాలు తెలుస్తున్నాయి.
11. సమాధులను సందర్శించడానికి ప్రయాణించడం అనుమతించబడలేదు; అది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సమాధి అయినా సరే. అయితే మదీనా వాసులకు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సమాధిని సందర్శించడానికి అనుమతి ఉన్నది, అలాగే షరియత్ అనుమతించిన ఏదైనా ప్రయోజనం కొరకు అక్కడికి (మదీనాకు) ప్రయాణించి వచ్చిన వారికి కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సమాధిని సందర్శించడానికి అనుమతి ఉన్నది.

(10603)

(232) – عن أسامة بن زيد رضي الله عنهما عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال:
«مَا تَرَكْتُ بَعْدِي فِتْنَةً أَضَرَّ عَلَى الرِّجَالِ مِنَ النِّسَاءِ». [صحيح] - [متفق عليه]

(232) – ఉసామా ఇబ్న్ జైద్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "స్త్రీల కంటే ఎక్కువగా మగవారికి హాని కలగజేసే ఏ 'ఫిత్నా' (ఏ పరీక్షా, ఏ విపత్తూ) నేను నా వెనుక వదిలి వెళ్ళుట లేదు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పేర్కొన్నారు: 'స్త్రీల కంటే ఎక్కువ మగవారికి హాని కలిగించే ఏ 'ఫిత్నా' (ఏ పరీక్షా, ఏ విపత్తూ) నేను నా వెనుక వదిలి వెళ్ళుట లేదు'. ఒకవేళ ఆమె కుటుంబంలోని వ్యక్తి అయితే షరియత్ కు వ్యతిరేకంగా ఆమె పాల్పడే పనులలో అతడు ఆమె అడుగుజాడల లెక్క తీసుకోవచ్చు; ఒకవేళ ఆమె అతనికి పరిచయం లేని వ్యక్తి అయితే, అతడు ఆమెను కలవడం, ఇంకా ఆమెతో ఒంటరితనం – తత్కారణంగా ఉత్పన్నమయ్యే కీడు, చెడు – ఇవన్నీ కూడా అతడిని 'ఫిత్నా'లో పడవేసే కారణాలే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక విశ్వాసి, స్త్రీల దురాకర్షణల పట్ల జాగరూకుడై ఉండాలి. ఆమె కారణంగా ఉత్పన్నమయ్యే ప్రతి దురాకర్షణను ముందుగానే అడ్డుకట్ట వేయాలి.

2. అన్నిరకాల దురాకర్షణల నుండి, విశ్వాసి అన్నివేళలా అల్లాహ్ యొక్క శరణు వేడుకుంటూ ఉండాలి, మనసు ఆయన వైపునకే లగ్నమై ఉండేలా చూసుకోవాలి.

(5830)

(233) – عَنْ عَبْدِ اللَّهِ بنِ مَسْعُودٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: كُنَّا مَعَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، فَقَالَ: «مَنِ اسْتَطَاعَ البَاءَةَ فَلْيَتَزَوَّجْ، فَإِنَّهُ أَغَضُّ لِلْبَصَرِ، وَأَحْصَنُ لِلْفَرْجِ، وَمَنْ لَمْ يَسْتَطِعْ فَعَلَيْهِ بِالصَّوْمِ، فَإِنَّهُ لَهُ وِجَاءٌ». [صحيح] - [متفق عليه]

(233) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం: "మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో ఉన్నాము. అప్పుడు ఆయన ఇలా పలికినారు: "మీలో వివాహం చేసుకోగల స్థోమత కలిగిన వారు వివాహం చేసుకోవాలి. ఎందుకంటే (ఇది ఇతర మహిళలను చూడకుండా) చూపులను నిగ్రహిస్తుంది, మరియు (చట్టవిరుద్ధమైన లైంగిక సంబంధాలలో పడకుండా) మర్మాంగాలను రక్షిస్తుంది. మరియు ఎవరైనా అలా చేయలేకపోతే (వివాహం చేసుకునే స్థోమత లేకపోయినట్లైతే), అతడు ఉపవాసం ఉండాలి, ఎందుకంటే అది అతనికి రక్షణగా ఉంటుంది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం, లైంగిక సంపర్కం చేయగలిగే సామర్థ్యము మరియు వివాహ ఖర్చులను భరించగలిగే స్థోమత కలిగిన వారిని వివాహం చేసుకోవాలని కోరారు. ఇది నిషేధించబడిన వాటి నుండి వారి దృష్టిని కాపాడుతుంది, వారి మర్మావయవాలను మరింత రక్షిస్తుంది మరియు అనైతికతకు పాల్పడకుండా వారిని నిరోధిస్తుంది ఎవరైతే లైంగిక సంపర్కం చేయగలిగే సామర్థ్యము కలిగి ఉండి, వివాహ ఖర్చులను భరించగలిగే స్థోమత లేనట్లైతే అటువంటి వాడు ఉపవాసాలు పాటించాలి. అది అతని మర్మావయవాల కోరికను తగ్గిస్తుంది మరియు వీర్యం యొక్క హానిని నిరోధిస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇస్లాం ధర్మం పవిత్రతకు దారి తీసే కారణాలపట్ల మరియు అనైతికతకు పాల్పడుటకు దారి తీసే కారణాలనుండి రక్షణకు సంబంధించిన కారణాలపట్ల శ్రద్ధ వహిస్తుంది.
2. ఎవరికైతే వివాహం చేసుకోగల స్థోమత లేదో వారిని ఇస్లాం ఉపవాసాలు పాటించమని బోధిస్తుంది. అది వారి కోరికలను అదుపు చేస్తుంది.

3. ఉపవాసాలు పాటించడాన్ని కవచం తో పోల్చుట: ఎందుకంటే ఉపవాసము వృషణాలలోని రక్తనాళాలను ప్రభావితం చేస్తుంది. తద్వారా లైంగికపరమైన కోరికల తీవ్రత దూరం అవుతుంది. ఉపవాసము లైంగికపరమైన కోరికలను అదుపులో ఉంచుతుంది.

(5863)

(234) – عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّ الدُّنْيَا حُلْوَةٌ خَضِرَةٌ، وَإِنَّ اللهَ مُسْتَخْلِفُكُمْ فِيهَا، فَيَنْظُرُ كَيْفَ تَعْمَلُونَ، فَاتَّقُوا الدُّنْيَا وَاتَّقُوا النِّسَاءَ، فَإِنَّ أَوَّلَ فِتْنَةِ بَنِي إِسْرَائِيلَ كَانَتْ فِي النِّسَاءِ». [صحيح] - [رواه مسلم]

(234) – అబీ సయీద్ అల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా ఈ ప్రపంచం మధురమైనది మరియు పచ్చనైనది (సుందరమైనది); మరియు నిశ్చయంగా అల్లాహ్ (మీ సమయములో) మిమ్ములను అందులో (ప్రపంచములో) వారసులుగా చేసినాడు – మీరు ఎలా వ్యవహరిస్తారో చూడడానికి. కనుక ఈ ప్రపంచం పట్ల జాగ్రత్తగా ఉండండి, మరియు స్త్రీలపట్ల కూడా జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ఇస్రాయీలు సంతతిలో అరాచకత్వం ప్రబలడానికి వారి స్త్రీ లాలసే మొదటి కారణం అయినది." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా వివరిస్తున్నారు: ఈ ప్రపంచం రుచిలో మధురమైనది, మరియు చూడడానికి సుందరమైనది. కనుక దాని వలన ఒక వ్యక్తి తేలికగా ప్రలోభానికి గురి అవుతాడు, అందులో మునిగిపోతాడు, మరియు దానినే తన కొరకు అత్యంత విలువైనదిగా మార్చుకుంటాడు. అల్లాహ్ ఈ ప్రాపంచిక జీవితములో మనకంటే ముందు వచ్చిన వారికి మనలను వారసులుగా చేసినాడు – ఏ విధంగా వ్యవహరిస్తామో చూడడానికి; ఆయనకు విధేయులుగా వ్యవహరిస్తామా లేక అవిధేయులుగానా? తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా హెచ్చరించినారు: జాగ్రత్త ఈ ప్రపంచపు సరంజామాతోనూ, మరియు దాని సౌందర్యముతోనూ మోసపోకండి; అది (ప్రపంచం) మిమ్ములను అల్లాహ్ ఆదేశించిన వాటిని వదిలేసి, ఆయన నిషేధించిన వాటిలో పడిపోవడానికి దారి తీస్తుంది. ఈ ప్రపంచపు ఆకర్షణలలో అన్నింటికన్నా పెద్దది స్త్రీలపట్ల ఆకర్షణ. ఇస్రాయీలు సంతతి పడిపోయిన మొదటి ఆకర్షణ అది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో – ఈ ప్రపంచపు ఆకర్షణలలో పడి అందులో మునిగి

పోకుండా, ధర్మవర్తనులై ఉండాలనే హితబోధ ఉన్నది.

2. స్త్రీల వ్యామోహములో పడిపోయే పనులపట్ల జాగ్రత్తగా ఉండాలనే హెచ్చరిక ఉన్నది – ఉదాహరణకు వారిని (అదే పనిగా) చూడడం, వారితో కలవడాన్ని తేలికగా తీసుకోవడం మొదలైనవి.
3. స్త్రీల పట్ల వ్యామోహం, ఆకర్షణ అనేవి ఈ ప్రపంచములో అన్నింటికన్నా పెద్ద పరీక్షలు.
4. ఈ హదీసులో గతించిన జాతులకు జరిగిన పరాభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం కనిపిస్తుంది. ఉదాహరణకు ఇస్రాయీలు సంతతికి జరిగిన పరాభవమే మిగతా జాతులకూ జరుగవచ్చు.
5. స్త్రీ వ్యామోహము : ఆమె అతని భార్య అయినట్లయితే, ఆమెపై వ్యామోహం అతని స్థాయి, స్థోమతకు మించి ఖర్చుచేయడానికి కూడా వెనుకాడనంత వరకు వెళుతుంది; అతడు ధార్మికపరమైన ఆచరణలు ఆచరించడానికి కూడా సమయం లేనంతగా అతనికి తీరిక లేకుండా చేస్తుంది, మరియు ఆమె వ్యామోహంలో ఈ ప్రాపంచిక జీవితం లో మునిగి పోవడం ద్వారా అలసిపోయేలా చేస్తుంది. ఒకవేళ ఆమె పరాయి స్త్రీ అయినట్లయితే ఆమె పట్ల వ్యామోహం (మరింత ప్రమాదకరమైనది, అది) – అతడిని సత్యము నుండి మరలి పోయేలా చేస్తుంది, వారు బయటకు వెళ్ళినా మరియు వారు ఒకరినొకరు కలిసినా; ప్రత్యేకించి ఆ స్త్రీ

బాగా అలంకరించుకుని, తనను తాను తగినంతగా కప్పుకోకుండా తిరిగే స్త్రీ అయితే (తిరుగుబోతు స్త్రీ) అటువంటి స్త్రీతో సాంగత్యము, అటువంటి స్త్రీ పై వ్యామోహము వ్యభిచారపు అనేక స్థాయిలకు అతడిని లాగుకుని వెళుతుంది. అందుకని విశ్వాసి ఎప్పుడూ అటువంటి ప్రమాదం లో పడకుండా ఉండడానికి అల్లాహ్ యొక్క రక్షణ కోరుతూ ఉండాలి, అటువంటి స్త్రీల ఫిత్నా (ఉపద్రవం) నుండి ఎప్పుడూ దూరంగా ఉండాలి.

(3053)

(235) – عَنْ مُعَاوِيَةَ الْقُشَيْرِيِّ رضي الله عنه قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللَّهِ، مَا حَقُّ زَوْجَةِ أَحَدِنَا عَلَيْهِ؟، قَالَ: «أَنْ تُطْعِمَهَا إِذَا طَعِمْتَ، وَتَكْسُوَهَا إِذَا اكْتَسَيْتَ، أَوِ اكْتَسَبْتَ، وَلَا تَضْرِبِ الْوَجْهَ، وَلَا تُقَبِّحْ، وَلَا تَهْجُرْ إِلَّا فِي الْبَيْتِ» [حسن] – [رواه أبو داود وابن ماجه وأحمد]

(235) – ము'ఆవియా అల్ ఖుషైరీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం: "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడిగాను: "ఓ రసూలుల్లాహ్! మాలో ఎవరి భార్యకైనా అతనిపై (ఆమె భర్తపై) ఉన్న హక్కు ఏమిటీ?" అని. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నువ్వు తిన్నపుడు ఆమెకు కూడా తినిపించు; ఆమెకు కూడా దుస్తులు ధరింపజేయి - నీవు దుస్తులు ధరించినపుడు, లేదా నీవు డబ్బు సంపాదించినపుడు; ఆమె ముఖం పై ఎపుడూ కొట్టకు;

ఆమెను ఎన్నడూ అవమానించకు; ఆమెను ఇంటిలో తప్ప ఇంకెక్కడా ఆమెను నీ నుండి వేరు చేయకు." [ప్రామాణికమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా ప్రశ్నించడం జరిగింది: ఒక భార్యకు తన భర్తపై ఉండే హక్కులు ఏమిటి అని. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా విషయాలు తెలిపినారు; వాటిలో ఇవి కొన్ని:

మొదటిది: ఆహారం విషయంలో మిమ్మల్ని మీరు ప్రత్యేకించుకోకండి. మీరు తిన్నపుడల్లా, లేక మీకు ఎవరైనా తినిపించినపుడల్లా ఆమెకు కూడా తినిపించండి.

రెండవది: దుస్తుల విషయంలో మిమ్మల్ని మీరు ప్రత్యేకించుకోకండి. మీరు దుస్తులు ధరించినపుడు (అంటే మీ కొరకు మీరు దుస్తులు కొన్నపుడు) ఆమెకు కూడా దుస్తులు ధరింపజేయండి (ఆమె కొరకు కూడా దుస్తులు కొనండి), లేదా మీరు డబ్బు సంపాదించినపుడు, మీరు స్థోమత కలిగి ఉన్నపుడు మీతో పాటు ఆమెకూ దుస్తులు తీసుకోండి.

మూడవది: కారణం ఏమీ లేకుండా మరియు దండించవలసిన అవసరం ఏమీ లేకుండా ఆమెను ఎపుడూ దండించవద్దు. ఆమెను క్రమశిక్షణలో ఉంచడం కోసం, లేదా తప్పనిసరి విధులను నిర్లక్ష్యం

చేసినందుకు ఆమెను దండించవలసి వస్తే, ఆమెను ఎపుడూ తీవ్రంగా దండించరాదు; మరియు ఆమె ముఖం పై ఎన్నడూ కొట్టరాదు. ఎందుకంటే శరీరంలో ముఖము అత్యంత ప్రముఖమైన భాగము, మరియు సౌందర్యవంతమైన రూపము కలిగి ఉండి, అత్యంత సున్నితమైన భాగములు కలిగినదై ఉంటుంది.

నాలుగవది: ఆమెను తిట్టవద్దు (శపించవద్దు), ఉదాహరణకు "అల్లాహ్ నీ ముఖాన్ని అందవికారంగా చేయుగాక" అనేలాంటి మాటలు అనవద్దు. ఆమెకు లేక ఆమె శరీరంలోని ఏ భాగానికీ అందవికారాన్ని ఆపాదించవద్దు, అందవికారము అంటే సౌందర్యానికి వ్యతిరేకము; ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవుని ముఖాన్ని మరియు శరీరాన్ని సృష్టించాడు మరియు ఆయన సృష్టించిన ప్రతిదానినీ పరిపూర్ణంగా చేశాడు; సృష్టిని నిందించడం అంటే సృష్టికర్తను నిందించినట్లే, అలాహ్ క్షమించుగాక.

ఐదవది: (దండించవలసి వస్తే) పడకలో తప్ప ఒకరినొకరు వదిలివేయకండి; మరియు ఆమె నుండి దూరంగా వెళ్లకండి; (శిక్షలో భారంగా) ఆమెను వేరే ఇంటికి మార్చకండి; భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చినపుడు సాధారణంగా ఇలాగే జరుగుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు ఇతరుల కోసం

తాము నెరవేర్చాల్సిన హక్కులను గురించి తెలుసుకోవడంలో, అలాగే ఇతరులపై తమకు ఉన్న హక్కులను తెలుసుకోవడంలో ఎప్పుడూ ఆసక్తి చూపేవారు.

2. భార్య ఖర్చులు భరించే బాధ్యత, ఆమెకు దుస్తులు, నివాసం కల్పించాల్సిన బాధ్యత భర్తపై ఉంది.
3. శారీరకంగా, నైతికంగా హింసించడం నిషేధించబడింది.
4. నైతికంగా హింసించడం నిషేధించబడినది అంటే: ఉదాహరణకు "నీ జాతి చెడ్డది, నీ కుటుంబం చెడ్డది" అనే లాంటి మాటలు పలుకుట.

(58093)

(236) – عَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رضي الله عنه قَالَ: خَرَجَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي أَضْحَى أَوْ فِطْرٍ إِلَى المُصَلَّى، فَمَرَّ عَلَى النِّسَاءِ، فَقَالَ: «يَا مَعْشَرَ النِّسَاءِ، تَصَدَّقْنَ، فَإِنِّي أُرِيتُكُنَّ أَكْثَرَ أَهْلِ النَّارِ» فَقُلْنَ: وَبِمَ يَا رَسُولَ اللَّهِ؟ قَالَ: «تُكْثِرْنَ اللَّعْنَ، وَتَكْفُرْنَ العَشِيرَ، مَا رَأَيْتُ مِنْ نَاقِصَاتِ عَقْلٍ وَدِينٍ أَذْهَبَ لِلُبِّ الرَّجُلِ الحَازِمِ مِنْ إِحْدَاكُنَّ»، قُلْنَ: وَمَا نُقْصَانُ دِينِنَا وَعَقْلِنَا يَا رَسُولَ اللَّهِ؟ قَالَ: «أَلَيْسَ شَهَادَةُ المَرْأَةِ مِثْلَ نِصْفِ شَهَادَةِ الرَّجُلِ» قُلْنَ: بَلَى، قَالَ: «فَذَلِكِ مِنْ نُقْصَانِ عَقْلِهَا، أَلَيْسَ إِذَا حَاضَتْ لَمْ تُصَلِّ وَلَمْ تَصُمْ» قُلْنَ: بَلَى، قَالَ: «فَذَلِكِ مِنْ نُقْصَانِ دِينِهَا». [صحيح] - [متفق عليه]

(236) – అబూ సఈద్ అల్ ఖుద్రీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ఈద్ అల్ అద్'హా దినమునాడో లేదా ఈద్ అల్ ఫిత్ర్ దినమునాడో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం (ఈద్) నమాజు

ఆచరించుటకు నమాజు ఆచరించు ప్రదేశానికి బయలుదేరినారు. దారిలో వారు ఒక స్త్రీల గుంపును దాటుకుంటూ వెళ్ళినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా పలికినారు: "ఓ స్త్రీలారా! మీరు ఎక్కువగా దానధర్మాలు చేయండి, ఎందుకంటే నరకాగ్నివాసులలో ఎక్కువమంది స్త్రీలే ఉండడాన్ని నేను చూసాను". దానికి వారు "అలా ఎందుకు ఓ రసూలుల్లాహ్?" అని ప్రశ్నించినారు. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీరు తరుచూ శాపనార్థాలు పెడతారు, మీ భర్తలపట్ల మీరు కృతఘ్నులుగా ఉండరు; వివేకములో మరియు ధర్మములో మీకంటే ఎక్కువ కొరత కలిగిన వారిని నేను చూడలేదు, మరియు అత్యంత జాగ్రత్తగా ఉండే వివేకవంతుడైన పురుషుడుని సైతం మీలో కొందరు తప్పుదారి పట్టించగలరు". దానికి వారు "మా ధర్మములో మరియు వివేకములో ఉన్న లోపం ఏమిటి?" అని ప్రశ్నించినారు. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అడిగినారు: "(షరియత్'లో) ఒక స్త్రీ సాక్ష్యము, పురుషుని సగం సాక్ష్యానికి సమానం కాదా? (అంటే ఇద్దరు స్త్రీల సాక్ష్యము ఒక పురుషుని సాక్ష్యమునకు సమానము కాదా?") దానికి వారు "అవును" అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఇది వివేకములో ఆమె లోపము. అలాగే స్త్రీ బహిష్టు స్థితిలో ఉన్నపుడు ఆమె నమాజు ఆచరించదు, ఉపవాసము పాటించదు, అవును కదా?" అని

ప్రశ్నించారు. దానికి వారు "అవును" అని సమాధానం ఇచ్చినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "ఇది ధర్మములో ఆమె కొరత" అన్నారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఒకసారి ఈద్ దినమునాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈద్ నమాజు ఆచరించుటకు, నమాజు ఆచరించే ప్రదేశానికి బయలుదేరినారు. ఆ సందర్భముగా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు ప్రత్యేక ప్రసంగం ఇస్తానని వాగ్దానం చేశారు మరియు ఆ రోజున ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన వాగ్దానాన్ని నెరవేర్చారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఉద్దేశించి ఇలా అన్నారు: "ఓ స్త్రీలారా! ఎక్కువగా దానధర్మాలు చేస్తూ ఉండండి, ఎక్కువగా క్షమాభిక్ష కొరకు అల్లాహ్'ను అర్థిస్తూ ఉండండి; పాపముల పరిహారం కొరకు ఉన్న సాధనాలలో అవి గొప్పసాధనాలు; ఎందుకంటే ఇస్రా ప్రయాణపు రాత్రి నరకవాసులలో ఎక్కువమంది స్త్రీలే ఉండడాన్ని నేను చూసాను."

అప్పుడు వారిలో తెలివైన, మంచి గ్రహణశక్తిగల, మరియు గౌరవప్రదమైన ఒక మహిళ: " ఓ రసూలుల్లాహ్! నరకనివాసులలో ఎక్కువ మంది మేమే ఎందుకుంటాము?" అని ప్రశ్నించినది.

అప్పుడు వారిలో తెలివైన, మంచి గ్రహణశక్తిగల, మరియు

గౌరవప్రదమైన ఒక మహిళ: " ఓ రసూలుల్లాహ్! నరకనివాసులలో ఎక్కువ మంది మేమే ఎందుకుంటాము?" అని ప్రశ్నించింది. తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని ఇలా వర్ణించారు: తెలివితేటలు, హేతుబద్ధత, జ్ఞానం మరియు తన వ్యవహారాలపై నియంత్రణ ఉన్న వ్యక్తిని కూడా దారి తప్పించడంలో మీ కంటే ఎక్కువ తెలివితేటలు మరియు నైతికత లోపించిన వారిని నేను చూడలేదు.

ఆమె ఇలా అన్నది: "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మా వివేకములో మరియు ధర్మములో కొరత ఏమిటి?"

అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: వివేకములో కొరత విషయానికొస్తే, (షరియతులో) ఇద్దరు స్త్రీల సాక్ష్యం ఒక పురుషుడి సాక్ష్యానికి సమానం; వివేకములో కొరత అంటే ఇదే. ధర్మములో కొరత అంటే వారి మంచి పనులు చేసే అవకాశాలు తగ్గడం, ఎందుకంటే ఒక స్త్రీ రుతుస్రావం కారణంగా ఆ కాలంలో రాత్రింబవళ్ళు నమాజు ఆచరించకుండా గడుపుతుంది; అలాగే రుతుస్రావం కారణంగా రమదాన్ మాసములో తక్కువ రోజులు ఉపవాసం ఉంటుంది; ధర్మములో కొరత అంటే ఇదే. అయితే, వారు దానికి నిందార్హులు గానీ లేదా జవాబుదారులు గానీ కాదు; ఎందుకంటే ఇది వారి సహజ స్వభావంలో భాగం, పురుషులు సంపద పట్ల సహజమైన ప్రేమ, వారి విషయాలలో తొందరపాటు, అజ్ఞానం మరియు ఇతర లక్షణాలతో

సృష్టించబడినట్లే (స్త్రీలు కూడా సహజంగానే ఆ విధంగా సృష్టించబడినారు). అయితే, వారితో మోహంలో పడకుండా ఉండటానికి ఇక్కడ ఇది హెచ్చరికగా ప్రస్తావించబడింది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మహిళలు ఈద్ ప్రార్థనకు హాజరు కావడం మరియు వారి కొరకు ప్రత్యేక ప్రసంగం ఇవ్వడం అభిలషణీయము.
2. భర్త పట్ల కృతజ్ఞత లేకపోవడం మరియు తరచుగా తిట్లు, శాపనార్థాలు పెట్టడం "కబాయిర్" (పెద్ద పాపాలు) గా భావించబడతాయి, ఎందుకంటే నరకంలో వేయబడుట అనేది ఆ పాపం ఎంత పెద్ద పాపమో సూచిస్తుంది.
3. విశ్వాసం పెరగవచ్చు మరియు తగ్గవచ్చు అని ఇది సూచిస్తున్నది. ఒకరి విశ్వాసం మరియు అతని ధర్మం సమృద్ధిగా ఆరాధనలను ఆచరించినప్పుడు పెరుగుతుంది మరియు ఆరాధనలను ఆచరించకపోవడం, లేక తక్కువగా ఆచరించడం వలన అది అతని ధర్మములో తగ్గుదలగా భావించబడుతుంది.
4. ఇమాం అన్-నవవీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: తెలివితేటలు, వివేకము పెరగవచ్చును మరియు తగ్గవచ్చును; అలాగే విశ్వాసం కూడా. ఇక్కడ స్త్రీలలో కొరత గురించి ప్రస్తావించడం అంటే దానికి వారిని నిందించడం ఉద్దేశ్యం కాదు,

ఎందుకంటే అది వారి సహజ స్వభావంలో భాగం. ఇక్కడ ప్రస్తావించబడడం వాటి పట్ల మోహంలో పడకుండా ఉండటానికి హెచ్చరికగా ఉద్దేశించబడింది. అందుకే ప్రస్తావించబడిన శిక్ష కృతఘ్నత మరియు ఇతర పాపాలతో ముడిపెట్టబడినది, కొరతతో కాదు. వారి ధర్మములోని కొరత, అది దారి తీసే పాపానికి మాత్రమే పరిమితం కాదు; వాస్తవానికి ఇది విస్తృత పరిధిని కలిగి ఉంటుంది.

5. దీని అర్థం ఒక విద్యార్థి లేదా పాలిత ప్రజలలో ఎవరైనా తనకు ఏదైనా విషయం అస్పష్టంగా ఉంటే తన గురువును/పండితుడిని లేదా తన నాయకుడిని లేక పాలకుడిని తన మాటలను స్పష్టం చేయమని అడగవచ్చు.
6. ఇందులో ఒక స్త్రీ సాక్ష్యం, పురుషుడి సాక్ష్యంలో సగం మాత్రమే అని తెలుస్తున్నది, దానికి కారణం ఆమెలో ఖచ్చితత్వం లేకపోవడం లేక లోపించడం.
7. ఇమాం ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) తన వ్యాఖ్య – "ఏ విషయంలోనైనా కొరత కలిగిన స్త్రీని నేను చూడలేదు..." - పై ఇలా అన్నారు: నరకాగ్నిలో స్త్రీలు ఎక్కువ సంఖ్యలో ఉండడానికి ఇది కూడా ఒక కారణం అని నాకు అనిపిస్తుంది. ఎందుకంటే, వివేకం గల ఒక వ్యక్తి తన హేతువును

కోల్పోయి అతడు తగని పనికి పాల్పడేలా, లేదా అతడు తగని పలుకులు పలికేలా స్త్రీలు చేయగలరు అనేటట్లయితే, వారికి ఆ పాపములో తప్పనిసరిగా భాగం ఉంటుంది; నిజానికి అందులో వారు అతడిని మించిపోతారు.

8. బహిష్టుస్థితిలో స్త్రీలు నమాజు ఆచరించుట మరియు ఉపవాసములు ఆచరించుట నిషేధము (హరాం) అని ఈ హదీథు ద్వారా తెలుస్తున్నది. అలాగే ప్రసవానంతర స్థితిలో కొనసాగుతున్న స్త్రీలకు కూడా (ఆ స్థితి తొలగిపోయేంత వరకు) ఇది వర్తిస్తుంది. అయితే రమదాన్ మాసములో బహిష్టు స్థితి కారణంగా లేక ప్రసవానంతర స్థితి కారణంగా కోల్పోయిన ఉపవాసములను, వారు ఆ స్థితి నుండి పరిశుద్ధత పొందిన తరువాత వాటిని పాటించి పూర్తి చేసుకోవలసి ఉంటుంది.

9. ఈ హదీథు ద్వారా – స్త్రీల ప్రశ్నలకు వారిని మందలించడం గానీ, లేక నిందించడం గానీ చేయకుండా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఓపికగా, సావధానంగా సమాధానం ఇవ్వడంలో వారి మృదుస్వభావం తెలుస్తున్నది.

10. ఇమాం ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: దానధర్మాలు చేయడం (తీర్పుదినము నాడు) శిక్షను తొలగిస్తాయి, మరియు రెండు సృష్టితాల నడుమ చోటు

చేసుకున్న పాపములకు పరిహారంగా మారుతాయి.

11. ఇమాం అన్-నవవీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ధర్మములో స్త్రీల కొరత వారి ఋతుస్రావం సమయంలో నమాజు మరియు ఉపవాసాలను వదిలివేయడం వల్ల వస్తుంది. ఒక వ్యక్తి సమృద్ధిగా ఆరాధనలు చేసినప్పుడు అతని విశ్వాసం మరియు అతని ధర్మానుసరణ పెరుగుతుంది మరియు తక్కువ ఆరాధనలు చేయడం వలన తగ్గుతుంది. అంతేకాకుండా, ధర్మానుసరణలో లోపం పాపకార్యంగా పరిగణించబడవచ్చు, ఉదాహరణకు నమాజు, ఉపవాసం లేదా ఏదైనా ఇతర తప్పనిసరి ఆరాధనను (ఫర్ద్ ఇబాదత్'ను) షరియత్ ఆమోదించే ఏ కారణం లేకుండా వదిలివేయడం; అలాగే ధర్మానుసరణలో లోపం పాపకార్యంగా పరిగణించబడక పోవచ్చు, ఉదాహరణకు శుక్రవారం ప్రార్థనను (సలాతుల్ జుముఅహ్) వదిలివేయడం, అల్లాహ్ మార్గంలో పోరాడుటకు వెళ్ళకుండా ఉండిపోవడం, లేదా షరియత్ అనుమతించే ఏ కారణం లేకుండా అతనిపై విధి చేయబడని (ఫర్జ్ కానటువంటి) ఏదైనా ఇతర చర్యను వదిలివేయడం; లేదా మిగతా సాధారణ సమయాలలో విధిగా ఆచరించ వలసిన ఆరాధనలను, "మీరు ఆచరించరాదు" అని షరియతే ఆదేశించడం, ఉదాహరణకు: ఋతుస్రావం స్థితిలో స్త్రీలు

నమాజు మరియు ఉపవాసములు ఆచరించకుండా వదిలివేయడం.

(10011)

(237) – عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رضي الله عنه أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِيَّاكُمْ وَالدُّخُولَ عَلَى النِّسَاءِ» فَقَالَ رَجُلٌ مِنَ الأَنْصَارِ: يَا رَسُولَ اللَّهِ، أَفَرَأَيْتَ الحَمْوَ؟ قَالَ: «الحَمْوُ المَوْتُ». [صحيح] - [متفق عليه]

(237) – ఉఖ్బహ్ ఇబ్న్ ఆమిర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: ఉఖ్బహ్ ఇబ్న్ ఆమిర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "స్త్రీలు ఒంటరిగా ఉన్నపుడు వారిని కలవడం నుండి జాగ్రత్తగా ఉండండి". అది విని అన్సారులలో నుండి ఒక వ్యక్తి "మరి "హమ్'వ" (భర్త తరఫు పురుష బంధువు) ను గురించి మీరు ఏమంటారు?" అని ప్రశ్నించాడు. దానిని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "హమ్'వ" అంటే మరణమే" అన్నారు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరాయి స్త్రీలతో కలసి ఉండరాదని హెచ్చరిస్తూ ఇలా అన్నారు: స్త్రీలు ఉన్న ప్రాంతంలో

ప్రవేశించకుండా జాగ్రత్త వహించండి మరియు మీరు ఉన్న చోట స్త్రీలు ప్రవేశించకుండా జాగ్రత్త వహించండి.

అది విని అన్సారులకు చెందిన ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను "ఒకవేళ ఆమె వివాహం అతనితో జరిగి ఉండకపోతే, ఆమె వివాహం చేసుకోవడానికి అనుమతి ఉన్న అతని తరపు బంధువులు (అంటే భర్త తరపు బంధువులు), ఉదాహరణకు అతని సోదరుడు, అతని మేనల్లుడు (సోదరుని కుమారుడు, లేక సోదరి కుమారుడు), లేక అతడి చిన్నాన్న, లేక అతడి చిన్నాన్న కుమారుడు, మొదలైన వారి గురించి మీరు ఏమంటారు?" అని ప్రశ్నించాడు (అంటే వాళ్ళు ఆమె ఉన్న చోటులోనికి వెళ్ళవచ్చునా? అని ప్రశ్నించాడు).

దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు: మీరు మరణం గురించి మీరు ఏవిధంగానైతే జాగ్రత్త పడతారో, అటువంటి బంధువు పట్ల కూడా అదే విధంగా జాగ్రత్తగా ఉండండి! ఎందుకంటే భర్తకు సంబంధించిన అటువంటి మగ బంధువులతో ఒంటరిగా ఉండడం ధర్మములో ప్రలోభాలకు మరియు విధ్వంసానికి దారి తీస్తుంది. భర్త బంధువులు, ఉదాహరణకు అతడి తండ్రులు (అంటే, అతని తండ్రి, చిన్నాన్న, పెదనాన్నలు, అతని తాత, ముత్తాత మొ.) మరియు అతని కొడుకులు కాకుండా, స్త్రీలు ఉన్న ప్రదేశం లోనికి ప్రవేశించకుండా నిరోధించబడడానికి, ఇటువంటి బంధువులు పరాయి మగవారి కంటే

ఎక్కువ అర్హులు. ఎందుకంటే, పరాయి పురుషుల కంటే, భర్త బంధువులు ఆమె ఉన్న ప్రదేశం లోనికి ప్రవేశించే అవకాశాలు ఎక్కువ. కనుక ఇటువంటి బంధువు నుండి చెడు చోటు చేసుకునే అవకాశం కూడా ఎక్కువే. ఆమెతో ఒంటరిగా ఉండే అవకాశం కారణంగా అతడి నుండి దురాకర్షణ ప్రబలే ప్రమాదము మరియు ఆమె దానికి లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మరియు బంధుత్వం కారణంగా అతడు ఆ స్త్రీని చేరుకునే, ఆమెతో ఏకాంతంగా గడిపే అవకాశాలు అతనికి ఎక్కువగా లభిస్తాయి. బంధుత్వం కారణంగా అతని ఉనికి అనివార్యమైనందున అతడిని ఆమె నుంచి దూరంగా ఉంచడం సాధ్యం కాదు కూడా. మన ఇళ్ళలో ఒక వ్యక్తి తన సోదరుని భార్య ఒంటరిగా ఉన్నపుడు ఆమె దగ్గరికి వెళ్ళడాన్ని, ఆమెతో అక్కడ ఉండడాన్ని చాలా తేలికగా తీసుకుంటారు. అందుకు అతడు నిందించబడడు కూడా. కనుక అటువంటి ఇళ్ళలో ఒక వ్యక్తి తన సోదరుని భార్యను ఏకాంతంలో సులభంగా కలుసుకోగలడు. ఈ స్థితి, అది దారితీసే భయంకరమైన చెడు పరిణామాల పరంగా మరణానికి సమానమైనదై ఉంటుంది. అదే పరాయి పురుషుని విషయాన్ని తీసుకుంటే, మన స్త్రీల దగ్గరికి వెళ్ళకుండా ముందే అడ్డుకోబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పరాయి స్త్రీలను కలవడం, వారితో ఒంటరిగా ఉండడంపై నిషేధం

ఎందుకంటే అది దారితీసే అనైతికత, అనాపేక్షిత పరిణామాలను ముందుగా అడ్డుకోవడం, ముందుగానే దానికి అడ్డుకట్టవేయడం దాని అసలు ఉద్దేశ్యము గనుక.

2. ఈ నిషేధము సాధారణంగా పరాయి పురుషులకు వర్తిస్తుంది, అంటే మహిళకు మహ్రం కాని బంధుత్వం ఉన్న పురుషులు (ఆమెతో వివాహానికి అభ్యంతరం లేని బంధుత్వం ఉన్న పురుషులు). ఇందులో అటువంటి బంధుత్వం ఉన్న భర్త తరపు పురుషులు, మరియు పరాయి పురుషులు అందరూ వస్తారు.
3. తప్పులో పడిపోయే ప్రమాదం ఉంటుంది అనే భయంతో తప్పు జరగడానికి సాధారణంగా అవకాశం ఉన్న అన్ని ప్రదేశాలనుండి దూరంగా ఉండాలి.
4. ఇమాం అన్నవవీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: “అరబీ భాషా పండితులు “అల్-అహ్మ్ఆ” అంటే భర్త తరపు బంధువులు – అంటే అతడి తండ్రి, చిన్నాన్న, పెదనాన్నలు, అతని సోదరులు, వారి పిల్లలు, అతని కజిన్ (చిన్నాన్న, పెదనాన్న సంతానం) మొదలైన వారు అని; “అల్-అఖ్’తాన్” అంటే భార్య తరపు బంధువులు అని; అలాగే “అల్-అస్’హార్” అంటే ఇద్దరి తరపు బంధువులు అని ఏకాభిప్రాయంగా స్థిరపరచినారు.
5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “అల్-హమ్’వ” ను మరణంతో

సమానము అన్నారు: దీనిని ఇమాం ఇబ్న్ హజర్ (రహిమహుల్లాహ్) ఇలా వివరించినారు: అరబ్బులు ద్వేషించదగిన దేనినైనా 'మరణం' తో పోలుస్తారు. ఇక్కడ మరణంతో సారూప్యత ఏమిటంటే; పాప కార్యము సంభవించినట్లయితే అక్కడ ధర్మము మరణించినట్లే; మరియు పాపకార్యము సంభవించినపుడు ఏకాంతంలో అందులో పాలుపంచుకున్న వానిపై "రజం" శిక్ష వాజిబ్ అవుతుంది. పర్యవసానంగా అందులో పాలుపంచుకున్న స్త్రీ భర్త, అసూయ కారణంగా ఆమెకు విడాకులు ఇచ్చివేస్తాడు; ఆమె జీవితం నాశనం అవుతుంది.

(5888)

(238) – عن أبي موسى رضي الله عنه أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قال: «لَا نِكَاحَ إِلَّا بِوَلِيٍّ». [صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(238) – అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "వలీ (వధువు తరఫున ఆమె సంరక్షకుడు) లేకుండా వివాహము పూర్తి కాదు". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పష్టపరిచినారు – (వివాహ సమయమున) ఆమె తరపున ఆమె సంరక్షకుడు ఉంటే తప్ప, ఒక స్త్రీ యొక్క వివాహము సక్రమమైనది కాదు. అతడే "వివాహపు కరారునామా" (Marriage Contract) ను నెరవేరుస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వివాహము సక్రమమైనదిగా గుర్తించబడుటకు (వధువు తరపున ఆమె వలీ) సంరక్షకుడుగా ఉండాలి అనేది తప్పనిసరిగా పాటించవలసిన వివాహపు షరతు. ఒకవేళ వలీ లేకుండా వివాహము జరిగినా, లేక వధువు (వలీ లేకుండా) తనే స్వయంగా వివాహము చేసుకున్నా అది సక్రమమైన వివాహముగా గుర్తించబడదు.
2. 'వలీ' అంటే మగవారిలో వధువు యొక్క దగ్గరి బంధువు. కనుక, వధువు యొక్క దగ్గరి బంధువు ఉండగా, ఒక దూరపు బంధువు 'వలీ' గా వ్యవహరించి ఆమె వివాహము జరిపించజాలడు.
3. 'వలీ' అర్హతలు (వలీగా వ్యవహరించుటకు నిబంధనలు): 'ముకల్లిఫ్' అయి ఉండాలి (ముకల్లిఫ్: యుక్తవయస్సు దాటి,

మతిస్థిమితము కలిగి ఉన్న వాడు); మగవారు మాత్రమే వలీగా వ్యవహరించగలరు; వివాహానికి సంబంధించిన విషయాలన్నింటిని అవగాహన చేసుకోగల పరిపక్వత కలిగి ఉండాలి; వలీగా వ్యవహరించువారు – వలీకి మరియు వధువుకు మధ్య ధర్మానికి సంబంధించిన అన్ని నియమనిబంధనల అవగాహన కలిగి ఉండాలి.

(58066)

(239) – عَنْ عَائِشَةَ أُمِّ المُؤْمِنِينَ رَضِيَ اللهُ عنها قَالَتْ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَيُّمَا امْرَأَةٍ نَكَحَتْ بِغَيْرِ إِذْنِ مَوَالِيهَا، فَنِكَاحُهَا بَاطِلٌ -ثَلَاثَ مَرَّاتٍ- فَإِنْ دَخَلَ بِهَا فَالْمَهْرُ لَهَا بِمَا أَصَابَ مِنْهَا، فَإِنْ تَشَاجَرُوا فَالسُّلْطَانُ وَلِيُّ مَنْ لَا وَلِيَّ لَهُ».

[صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(239) – విశ్వాసుల మాతృమూర్తి, ఆయిషా (రదియల్లాహు అన్హా) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "తన వలీ (సంరక్షకుల) అనుమతి లేకుండా వివాహం చేసుకున్న స్త్రీ వివాహం చెల్లదు అని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాటలను మూడుసార్లు పలికినారు. ఇంకా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఒకవేళ భర్త ఆమెతో సంభోగములో పాల్గొని ఉంటే, అతడు ఆమె నుండి ఏదైతే పొందినాడో, అందుకు గానూ ఆమెకు వరకట్నం లభిస్తుంది. వారి మధ్య ఏదైనా వివాదం తలెత్తితే, సుల్తాన్

(అధికారంలో ఉన్న వ్యక్తి, ఆ ఇద్దరిలో) సంరక్షకుడు ఎవరూ లేని వ్యక్తికి సంరక్షకుడు అవుతాడు." [దృఢమైనది]

వివరణ:

తన సంరక్షకుల అనుమతి లేకుండా స్త్రీ తనకు తానుగా వివాహం చేసుకునే స్త్రీకి వ్యతిరేకంగా, "ఆమె వివాహం చెల్లదు" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హెచ్చరించారు. "చెల్లదు" అని ఆయన మూడుసార్లు పునరావృతం చేసారు; అసలు ఎన్నడూ అలా జరుగకూడదు అన్నట్లుగా.

ఆమెను వివాహం చేసుకున్న వ్యక్తి, ఆమె సంరక్షకుల సమ్మతి, అంగీకారం లేకపోయినా ఆమెతో సంభోగములో పాల్గొన్నట్లయితే ఆమె యోనితో అతను లైంగిక సంబంధం పెట్టుకున్నందుకు నిర్ణయించబడిన వరకట్నం పూర్తిగా ఆమెదే అవుతుంది (ఆమె సంరక్షకులకు అందునుండి ఏమీ చెందదు).

వివాహ ఒప్పందం యొక్క సంరక్షకత్వంపై సంరక్షకుల మధ్య వివాదం ఏర్పడితే - మరియు ఈ విషయంలో వారందరూ సమాన స్థాయిలో ఉంటే – ఒప్పందం కొరకు వారిలో ఎవరు మొదట ముందడుగు వేసినారో వారికే వెళుతుంది, అయితే అది అన్ని కోణాలలో ఆమె శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని జరుగుతుంది. సంరక్షకుడు ఆమెను అతనికిచ్చి వివాహం చేయడానికి నిరాకరిస్తే, ఆమెకు సంరక్షకుడు

ఎవరూ లేనట్లే; ఈ సందర్భంలో, పాలకుడు లేదా అతని ప్రతినిధి, అంటే న్యాయమూర్తి మరియు అలాంటి వారు ఆమెకు సంరక్షకుడిగా మారతారు. చట్టబద్ధమైన సంరక్షకుడు ఉంటే పాలకుడికి సంరక్షకత్వం ఉండదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. వివాహం చెల్లుబాటు కావడానికి షరియత్ అనుమతించిన సంరక్షకుడు ఉండడం ఒక షరతు. ఈ విషయం లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహబాలలో ఎవరికీ భిన్నమైన అభిప్రాయం లేదని ఇమాం ఇబ్న్ అల్-ముందిర్ పేర్కొన్నారు.
2. షరియత్ ప్రకారం చెల్లని వివాహం జరిగినట్లయితే, ఆమెతో భర్త లైంగిక సంబంధం పెట్టుకున్నందుకు ప్రతిఫలంగా నిర్ణయించబడిన కట్నం పూర్తిగా పొందే హక్కు ఆమె కలిగి ఉంటుంది.
3. సంరక్షకుడు లేని స్త్రీకి అక్కడి పాలకుడు ఆమె సంరక్షకుడు అవుతాడు. సంరక్షకుడు లేకపోవడం అంటే అసలు ఎటువంటి సంరక్షకుడూ కూడా లేకపోవడం, లేదా ఉన్న సంరక్షకుడు ఆ వివాహానికి అంగీకరించకపోవడం.
4. సంరక్షకుడు లేనప్పుడు లేదా సంరక్షకుడు తన పాత్రను నిర్వర్తించలేకపోతే, అక్కడి పాలకుడు సంరక్షకుడు లేని ఎవరికైనా సంరక్షకుడిగా పరిగణించబడతాడు. అటువంటి విషయాలలో

అక్కడి న్యాయమూర్తి పాలకుడి తరపున వ్యవహరిస్తాడు, ఎందుకంటే అతను పాలకుడికి ప్రతినిధిగా ఉంటాడు.

5. స్త్రీ వివాహం విషయంలో సంరక్షకుడి సంరక్షకత్వం ఉండడం తప్పని సరి, అంటే ఆమెకు ఎటువంటి హక్కు లేదని కాదు దాని అర్థం; ఆమెకు ఒక హక్కు ఉంది, ఆమె అనుమతి లేకుండా ఆమె సంరక్షకుడు ఆమెను తనకు ఇష్టమైన వాడికి ఇచ్చి వివాహం చేయుట అనుమతించబడదు.

6. చెల్లుబాటు అయ్యే వివాహం యొక్క నిబంధనలు: మొదటిది: జీవిత భాగస్వాములలో ప్రతి ఒక్కరినీ సూచన ద్వారా, లేదా వారి పేర్ల ద్వారా, లేదా వారి వివరాల ద్వారా నిర్ధారించడం; రెండవది: వివాహం చేసుకోబోయే ఇద్దరి పరస్పర అంగీకారం ఉండడం; మూడవది: స్త్రీ తరపున ఆమె సంరక్షకుడు ఆ వివాహ ఒప్పందాన్ని పరిపూర్ణం గావించడం; నాలుగవది: ఆ వివాహ ఒప్పందానికి నిర్ణీత సాక్షులు సాక్ష్యం చెప్పడం.

7. వివాహ ఒప్పందాన్ని ముగించే సంరక్షకుడు నెరవేర్చాల్సిన షరతులు: : 1. మతిస్థిమితము కలిగిన వాడై ఉండాలి, 2. సంరక్షకుడుగా పురుషుడు ఉండాలి, 3. యుక్తవయస్సుకు చేరిన వాడై ఉండాలి, అంటే పదిహేను సంవత్సరాల వయస్సు చేరుకోవడం లేదా లైంగిక పరిపక్వతకు చేరుకోవడం. 4. ఒకే

ధర్మానికి చెందిన వాడై ఉండాలి, అంటే ఏ అవిశ్వాసి కూడా ముస్లిం పురుషునిపై లేదా ముస్లిం స్త్రీ పై సంరక్షకత్వానికి అర్హుడు కాడు, అదే విధంగా ఏ ముస్లిం పురుషుడు లేదా స్త్రీ అవిశ్వాసిపై సంరక్షకత్వానికి అర్హులు కాదు. 5. నిజాయితీ పరుడై ఉండాలి, అంటే అల్లాహ్ యొక్క విధేయతకు విరుద్ధంగా ఉండే వాడై ఉండరాదు; ఈ సందర్భములో నిజాయితీ పరుడై ఉండాలి అంటే అతను బాధ్యత వహించే స్త్రీ యొక్క వివాహం పట్ల ఆమె ఉత్తమ ప్రయోజనాలను నిర్ధారించే ఉద్దేశ్యంతో అతడు వ్యవహరించడం సరిపోతుంది. 6. వివేకం కలిగిన వాడై ఉండాలి, అంటే మూర్ఖంగా వ్యవహరించే వ్యక్తి అయి ఉండరాదు, అంటే వరుడు అన్ని విధాలా అనుకూలతలు కలిగిన వాడేనా, తగినవాడేనా అని గుర్తించే సామర్థ్యం మరియు వివాహంలో ఉన్న మంచిచెడులను, ఆసక్తులను అర్థం చేసుకునే సామర్థ్యం కలిగిన వాడై ఉండడం.

8. ఇస్లామీయ ధర్మవేత్తలు, న్యాయనిపుణుల ప్రకారం వివాహంలో స్త్రీ సంరక్షకులకు సంబంధించి ఒక క్రమం ఉంటుంది. బంధుత్వములో దగ్గరి సంరక్షకుడు లేనప్పుడు లేదా సంరక్షకుడు నెరవేర్చాల్సిన షరతులను ఆ సంరక్షకుడు నెరవేర్చనపుడు, లేదా నెరవేర్చే పరిస్థితులు లేనప్పుడు తప్ప, అతడిని పక్కన బెట్టడం అనుమతించబడదు. ఆ స్త్రీకి సంబంధించి సంరక్షకుడు

ఎవరంటే ఆమె తండ్రి, తరువాత ఆమె కోసం సంరక్షకునిగా అతను నియమించిన వ్యక్తి, తరువాత ఆమె తండ్రి తరపున తాత (తండ్రి యొక్క తండ్రి) ఇది తండ్రితరపున పూర్వీకులందరి వరకు ఎవరైనా ఆమె సంరక్షకులు కావచ్చు; తరువాత ఆమె కుమారుడు, తరువాత అతని కుమారులు (అంటే ఆమె మనుమలు) వారసుల వరకు, తరువాత ఆమె స్వంత సోదరుడు, తరువాత తండ్రి వైపు నుండి ఆమె సవతి సోదరుడు (తన తండ్రి ద్వారా అతని మరో భార్యకు జన్మించిన కుమారులు); తరువాత ఆ సోదరుల కుమారులు; తరువాత ఆమె కన్న తండ్రి సోదరులు, మరియు ప్రస్తుతం ఉన్న తండ్రి (ప్రస్తుతం తన తల్లి భర్త) సోదరులు; తరువాత వారి కుమారులు, తరువాత ఆమె 'అసబా' నుండి అత్యంత సన్నిహిత పురుష బంధువు (అంటే వారసత్వంలో వాటా కలిగిన పురుష బంధువులు); తరువాత ముస్లిం పాలకుడు లేదా అతని ప్రతినిధి సంరక్షకుడు లేని వారికి సంరక్షకుడు అవుతాడు (ఇక్కడ పాలకుని ప్రతినిధి అంటే ఉదాహరణకు ఆ ప్రాంతపు న్యాయమూర్తి ఖాదీ)

(58067)

(240) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَلْعُون مَنْ أَتَى امْرَأَتَهُ فِي دُبُرِهَا». [حسن] – [رواه أبو داود والنسائي في الكبرى وأحمد]

(240) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం: "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "శాపగ్రస్తుడు ఎవరంటే, ఎవరైతే తన భార్యతో ఆమె ఆసనము ద్వారా (మలద్వారము) సంభోగము చేసేవాడు." [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా హెచ్చరిస్తున్నారు: భర్త తన భార్య మలద్వారంలోనికి ప్రవేశించరాదు; అలా చేసేవాడు శపించబడ్డాడు మరియు అల్లాహ్ దయ నుండి, కరుణ నుండి అతడు బహిష్కరించబడ్డాడు మరియు అది ఘోరమైన పాపములలో (కబాయిర్ లలో) ఒకటి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. స్త్రీ మలద్వారము ద్వారా సంభోగించడం నిషేధము (హరాం).
2. మలద్వారము మినహా పురుషుడు తన భార్య శరీరము ద్వారా సంతోషాన్ని పొందుట అనుమతించబడినది.
3. అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం ఒక ముస్లిం తన భార్యతో యోని ద్వారా సంభోగం చేస్తాడు, కానీ ఆమె మలద్వారము ద్వారా సంభోగం విషయానికొస్తే, అది సృష్టి సహజ స్వభావాన్ని పాడు చేస్తుంది, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది, ఆరోగ్యకరమైన మానవ

స్వభావానికి విరుద్ధంగా ఉంటుంది మరియు భార్యాభర్తలిద్దరికీ గణనీయమైన హాని కలిగిస్తుంది.

(58090)

(241) – عن عقبة بن عامر رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «أَحَقُّ الشُّرُوطِ أَنْ تُوفُوا بِهِ مَا اسْتَحْلَلْتُمْ بِهِ الْفُرُوجَ». [صحيح] - [متفق عليه]

(241) – ఉఖబా ఇబ్న్ ఆమిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "(వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు) విధించుకునే షరతులలో, (మీ) సంభోగమును ఆమోదయోగ్యం (హలాల్) చేయు షరతులు నెరవేర్చుటకు అర్హమైనవి. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: (వివాహములో) దాంపత్య జీవితం అనుభవించుటను ధర్మ సమ్మతం చేసే షరతును అన్నింటి కంటే ముందుగా నెరవేర్చవలెను. వివాహ సమయాన 'అఖ్దున్నికాహ్' (వివాహ కాంట్రాక్ట్) లో ఈ విధముగా కాబోయే జీవిత భాగస్వాములు షరతులను విధించుట ధర్మసమ్మతమే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'హలాల్' (ధర్మసమ్మతమైన) విషయాన్ని 'హరాం' (నిషేధము) చేసే లేదా 'హరాం' విషయాన్ని 'హలాల్' గా చేసే ఏదైనా షరతు ఉంటే తప్ప, 'వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు విధించుకున్న షరతులను వారు తప్పనిసరిగా (వాజిబ్ గా) పాటించాలి, నెరవేర్చాలి, పూర్తిచేయాలి.
2. వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు విధించుకున్న షరతులను నెరవేర్చుట, మిగతా షరతులను నెరవేర్చుట కంటే అత్యంత ఎక్కువ ప్రాధాన్యత కలిగిన విషయము. ఎందుకంటే అవి వారి దాంపత్య జీవితాన్ని ధర్మసమ్మతం చేస్తాయి గనుక.
3. వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు విధించుకునే షరతులు పాటించుటను, నెరవేర్చుటను తప్పనిసరి (వాజిబ్) చేయుట, ఇస్లాంలో వివాహము యొక్క ప్రతిష్ఠ, స్థాయి ఎంత ఘనమైనదో తెలియజేస్తున్నది.

(6021)

(242) – عن عبد الله بن عمرو رضي الله عنهما أَنَّ رسولَ اللهِ صلى الله عليه وسلم قال: «الدُّنْيَا مَتَاعٌ، وَخَيْرُ مَتَاعِ الدُّنْيَا الْمَرْأَةُ الصَّالِحَةُ». [صحيح] - [رواه مسلم]

(242) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ అల్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

"ఈ ప్రపంచము ఒక సంతోషము మరియు ఆనందము మాత్రమే. వాటిలో ఉత్తమమైనది ధర్మపరాయణురాలైన భార్య". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో ఇలా తెలియజేశారు: ఈ ప్రపంచము మరియు దానిలో ఉన్నదంతా ఒక (పరిమిత కాలపు) సంతోషము, ఆనందము మాత్రమే. తరువాత అది అంతమైపోతుంది. మరియు దాని ఉత్తమమైన ఆనందము ధార్మికురాలైన భార్య. అతడు ఆమెను చూస్తే అతనికి సంతోషం కలుగుతుంది, అతడు ఆమెను ఏదైనా ఆదేశిస్తే, ఆమె దానిని వెంటనే పూర్తి చేస్తుంది. ఒకవేళ అతడు ఇంటికి దూరంగా ఉంటే ఆమె అతడిని పరిరక్షిస్తుంది – (తన శీలాన్ని కాపాడుకుంటూ) తనను తాను రక్షించుకొనుట ద్వారా, మరియు అతడి సంపదను కాపాడుట ద్వారా.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ తన దాసుల కొరకు ఈ ప్రపంచములో ధర్మబద్ధం చేసిన (హలాల్) విషయాల ద్వారా సంతోషాన్ని, ఆనందాన్ని పొందవచ్చును. దానికి అనుమతి ఉంది. అయితే ఏ విషయం లోనూ హద్దు మీరరాదు, అలాగే ఏ విషయంలోనూ అతిశయానికి,

డాంబికానికి వెళ్ళరాదు.

2. అలాగే ఈ హదీథులో మంచిభార్యను ఎంచుకోవాలి అనే ప్రోత్సాహము ఉన్నది. ఎందుకంటే ఆ ఎంపిక తన ప్రభువు యొక్క ఆదేశాలను అనుసరించడానికి ఆ భర్తకు సహాయపడుతుంది.
3. ఈ ప్రపంచపు అత్యుత్తమ సంతోషము, ఆనందము అల్లాహ్ (యొక్క ఆదేశాల) ను అనుసరించుటలో లేక అందుకు సహకరించుటలో ఉన్నది.

(5794)

(243) – عَنْ جَرِيرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عنه قَالَ: سَأَلْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ نَظَرِ الْفُجَاءَةِ فَأَمَرَنِي أَنْ أَصْرِفَ بَصَرِي. [صحيح] – [رواه مسلم]

(243) – జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "నేను రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను (పరస్త్రీపై) అనుకోకుండా, ఆకస్మికంగా పడిన చూపును గురించి ప్రశ్నించాను. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించినారు "నీ చూపును మరల్చుకో" [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

జరీర్ ఇబ్న్ అబ్దుల్లా (రదియల్లాహు అన్హు) ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లంను ఒక వ్యక్తి ఒక పరాయిస్త్రీని అకస్మాత్తుగా చూడటం గురించి అడిగారు. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తాను పరాయి స్త్రీని చూస్తున్నాడని గ్రహించిన వెంటనే తన ముఖాన్ని మరో వైపునకు అంటే మరో దిశకు మళ్లించుకోవాలని ఆదేశించినారు; అపుడు అతనిపై ఏ దోషమూ ఉండదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో చూపులను క్రిందికి దించి ఉంచుకోవడాన్ని గురించి ప్రోత్సాహము ఉన్నది.
2. సంకల్ప పూర్వకంగా కాకుండా, దేనినైతే చూడరాదు అని నిషేధించడం జరిగిందో, దానిపై అనుకోకుండా, హఠాత్తుగా చూపు పడితే, దానిని అలాగే చూస్తూ ఉండిపోరాదని హెచ్చరిక ఉన్నది.
3. జరీర్ (రదియల్లాహు అన్హు), ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశపూర్వకంగా ఒక స్త్రీని చూసిన వ్యక్తికి వర్తించే తీర్పే, తాను ఒకవేళ అనుకోకుండా, అకస్మాత్తుగా ఒక స్త్రీని చూసినట్లైతే, అదే తీర్పు తనకు కూడా వర్తిస్తుందా అని అడిగారు. దీని ద్వారా పరాయి స్త్రీలను చూడడం నిషేధం అనే విషయం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరుల మధ్య స్థిరపడిన విషయం అని మనకు తెలుస్తున్నది.
4. ఈ హదీథులో అల్లాహ్ యొక్క దాసుల ప్రయోజనాల పట్ల

షరియా (ధర్మశాస్త్రం) యొక్క శ్రద్ధ కనిపిస్తున్నది. ఎందుకంటే పరస్త్రీలను చూచుట కారణంగా సంభవించే ప్రాపంచిక మరియు పారమార్థిక నీతిబాహ్యత కారణంగా షరియహ్ పరస్త్రీలను చూడకుండా నిషేధించింది.

5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి సహాబాలు తమకు తెలియని విషయాలను అడిగారు. అదేవిధంగా సామాన్య ప్రజలు తమ పండితుల వద్దకు వెళ్లి తమకు తెలియని విషయాలను అడిగి తెలుసుకోవాలి.

(8902)

(244) – عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عنهُ قَالَ: ضَحَّى النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِكَبْشَيْنِ أَمْلَحَيْنِ أَقْرَنَيْنِ، ذَبَحَهُمَا بِيَدِهِ، وَسَمَّى وَكَبَّرَ، وَوَضَعَ رِجْلَهُ عَلَى صِفَاحِهِمَا. [صحيح] - [متفق عليه]

(244) – అనస్ ఇబ్న్ మాలిక్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం రెండు నలుపు మరియు తెలుపు కొమ్ములతో కూడిన, గొర్రెలను బలిగా అర్పించారు, వీటిని ఆయన తన స్వంత చేతులతో ఖుర్బానీ చేసినారు. అపుడు, ఆయన ఇలా అన్నారు: "బిస్మిల్లాహ్, అల్లాహ్ అక్బర్!" మరియు వాటి మెడ మీద తన పాదాన్ని ఉంచినారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో అనస్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియ జేస్తున్నారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈద్ అల్-అద్'హా రోజున నలుపుతో కలిసిన తెల్లని కొమ్ములతో ఉన్న రెండు పోతు గొర్రెలను తన చేతితో జిబహ్ చేసినారు. ఆయన 'బిస్మిల్లాహ్' 'అల్లాహు అక్బర్' అని పలికి వాటి మెడపై తన పాదాన్ని ఉంచినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. జంతువును బలి ఇచ్చుట (అల్ ఉధ్'హియహ్, ఖుర్బానీ చేయుట) అనేది షరియత్ అనుమతించిన విషయమే. ఈ విషయం పై ముస్లిములందరి ఏకాభిప్రాయం ఉన్నది.
2. ఆ ఖుర్బానీ పశువులు (ఉధ్'హియ్యహ్) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్బానీ ఇచ్చిన వాటి లాంటివే కావడం ఉత్తమం; కారణం, ఆ ఖుర్బానీ పశువుల అందమైన రూపం, బాగా కొవ్వు పట్టి ఆరోగ్యంగా ఉండడం, ఆ కారణంగా వాటి మాంసం రుచిగా ఉండడం.
3. ఇమాం అన్నవవీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఒక వ్యక్తి తన 'ఉధ్'హియ్యహ్'ను (ఖుర్బానీ పశువును) తానే జిబహ్ చేయుట మంచిది; ఏదైనా కారణం ఉంటే తప్ప వేరే వ్యక్తిని తన 'ఉధ్'హియ్యహ్' ను జిబహ్ చేయమని కోరరాదు. అటువంటి

సందర్భములో తన కళ్ళ ఎదురుగా జిబహ్ చేయునట్లుగా చూడాలి. తన 'ఉధ్'హియ్యహ్'ను జిబహ్ చేయమని వేరే వ్యక్తిని నియమించినట్లైతే అది అంగీకారయోగ్యమే అందులో ఎటువంటి వివాదమూ లేదు.

4. ఇమాం ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: జిబహ్ చేయునపుడు 'బిస్మిల్లాహ్' తో పాటుగా 'అల్లాహు అక్బర్' అని పలుకుట ఉత్తమం. 'ఉధ్'హియ్యహ్' (ఖుర్బానీ పశువు) మెడకు కుడి వైపున ఒక పాదాన్ని ఉంచాలి, మరియు ఖుర్బానీ పశువును దాని ఎడమ భాగాన నేలపై పడుకోబెట్టాలి, ఈ విషయం పై అందరి ఏకాభిప్రాయం ఉన్నది. అపుడు జిబహ్ చేయు వ్యక్తి తన పాదాన్ని బలిపశువు మెడకు కుడి వైపున ఉంచుట, తన కుడి చేతితో కత్తిని తీసుకుని ఎడమ చేతితో దాని తలను పట్టుకుని జిబహ్ చేయుట సులభం అవుతుంది.

5. కొమ్ములు కలిగిన పశువును (ఉదా: కొమ్ములు కలిగిన గొర్రెపోతు, కొమ్ములు కలిగిన మేకపోతు వగైరా) ఖుర్బానీ ఇచ్చుట మంచిది. ఒకవేళ కొమ్ములు కలిగిన పశువు లభ్యం కాకపోతె, కొమ్ములు లేని పశువు అయినా అంగీకారయోగ్యమే.

(2971)

(245) – عَن عَبْدِ الرَّحْمَنِ بْنِ أَبِي لَيْلَى أَنَّهُمْ كَانُوا عِنْدَ حُذَيْفَةَ، فَاسْتَسْقَى فَسَقَاهُ مَجُوسِيٌّ، فَلَمَّا وَضَعَ القَدَحَ فِي يَدِهِ رَمَاهُ بِهِ، وَقَالَ: لَوْلَا أَنِّي نَهَيْتُهُ غَيْرَ مَرَّةٍ وَلَا مَرَّتَيْنِ - كَأَنَّهُ يَقُولُ: لَمْ أَفْعَلْ هَذَا-، وَلَكِنِّي سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «لَا تَلْبَسُوا الحَرِيرَ وَلَا الدِّيبَاجَ، وَلَا تَشْرَبُوا فِي آنِيَةِ الذَّهَبِ وَالفِضَّةِ، وَلَا تَأْكُلُوا فِي صِحَافِهَا، فَإِنَّهَا لَهُمْ فِي الدُّنْيَا وَلَنَا فِي الآخِرَةِ». [صحيح] - [متفق عليه]

(245) – అబ్దుర్రహ్మాన్ ఇబ్నె అబూ లైలా ఉల్లేఖనం : "మేము హుజైఫహ్ వద్ద కూర్చుని ఉన్నాము. అతడు నీళ్ళు తీసుకురమ్మని అడిగాడు. ఒక మజూసీ అతనికి నీళ్ళు తెచ్చాడు. కానీ ఎపుడైతే అతడు నీటి కప్పును అతని చేతిలో ఉంచినాడో, హుదైఫహ్ దానిని అతని పైకి విసిరినాడు. తరువాత ఇలా అన్నాడు: "అలా చేయవద్దని నేను ఇప్పటికే ఒకటి, రెండుసార్లు అతనికి చెప్పి ఉండకపోతే..." "నేను ఇలా చేసి ఉండే వాడిని కాదు" అని అనాలని బహుశా ఆయన అనుకున్నాడు. (ఆయన ఇంకా ఇలా అన్నాడు) "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనగా నేను విన్నాను: "పట్టు వస్త్రాలను లేక జరీ వస్త్రాలను ధరించకండి, వెండి లేక బంగారపు పాత్రలలో నీళ్ళు త్రాగకండి, మరియు వాటితో చేసిన పళ్ళాలలో తినకండి; ఎందుకంటే (ఈ ప్రాపంచిక జీవితంలో) అవి వారి కొరకు (అవిశ్వాసుల కొరకు); మన కొరకు పరలోక జీవితంలో ఉన్నాయి." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పురుషులను అన్ని రకాల పట్టు వస్త్రాలను ధరించుటనుండి నిషేధించినారు. అలాగే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం పురుషులను, స్త్రీలను బంగారము లేక వెండి పళ్ళాలలో, పాత్రలలో తినుట మరియు త్రాగుట నుండి నిషేధించినారు. అవి (బంగారు మరియు వెండి పాత్రలు మొదలైనవి) పునరుత్థాన దినమున కేవలం విశ్వాసులకు మాత్రమే ప్రత్యేకించబడతాయి, ఎందుకంటే ఈ ఇహలోక జీవితములో అల్లాహ్ యొక్క విధేయతలో వారు వాటికి దూరంగా ఉన్నారు కనుక. అలాగే పరలోక జీవితం లో అవిశ్వాసులకు ఇవేవీ లభించవు, ఎందుకంటే వారు తమ ప్రాపంచిక జీవితంలో అల్లాహ్ ఆదేశానికి అవిధేయత చూపి, వేగిరపడి మంచిమంచి విషయాలను, విలాసాలను, సొంతం చేసుకుంటూ అనుభవించారు కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో పట్టు వస్త్రాలను లేక జరీ వస్త్రాలను ధరించరాదని పురుషులకొరకు నిషేధము ఉన్నది, మరియు ఎవరైతే ధరిస్తారో వారికి కఠినమైన హెచ్చరిక ఉన్నది.
2. అయితే స్త్రీలు పట్టు వస్త్రాలను మరియు జరీ వస్త్రాలను ధరించ

వచ్చును, అందుకు వారికి అనుమతి ఉన్నది.

3. అలాగే ఇందులో బంగారు మరియు వెండి పళ్ళాలు మరియు పాత్రలలో తినుట త్రాగుట చేయరాదని పురుషులకు మరియు స్త్రీలకు నిషేధము ఉన్నది.
4. హుదైఫహ్ రజియల్లాహు అన్హు చెడు నుండి దూరంగా ఉండడం పట్ల చాలా కఠినంగా ఉంటారు. ఈ హదీథులో తాను ఆ మజూసీ వాడిని బంగారు వెండి పాత్రలను ఉపయోగించకు అని ఒకటి రెండు సార్లు నిషేధించానని, కానీ అతడు వాటిని వినియోగించడం ఆపలేదని వివరిస్తున్నారు.

(2985)

(246) – عَنْ عَلِيٍّ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «رُفِعَ الْقَلَمُ عَنْ ثَلَاثَةٍ: عَنِ النَّائِمِ حَتَّى يَسْتَيْقِظَ، وَعَنِ الصَّبِيِّ حَتَّى يَحْتَلِمَ، وَعَنِ الْمَجْنُونِ حَتَّى يَعْقِلَ».

[صحيح] - [رواه أبو داود والترمذي والنسائي في الكبرى وابن ماجه وأحمد]

(246) – అలీ (రదియల్లాహు అన్హు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ముగ్గురి పైనుండి (మూడు రకాల వ్యక్తులపైనుండి) కలము లేపివేయబడినది (వారిని గురించి ఏమీ నమోదు చేయదు); వారు: నిద్రిస్తున్న వ్యక్తి అతడు నిద్రనుంచి మేల్కొనేంత వరకు; యుక్త వయస్సుకు చేరని బాలుడు/బాలిక అతడు యుక్తవయస్సుకు

చేరేంతవరకు, మరియు మతిస్థిమితము కోల్పోయిన పిచ్చివాడు, అతడు తిరిగి మతిస్థిమితం పొందేంతవరకు." [దృఢమైనది]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ముగ్గురు వ్యక్తులు మినహా, ఆదం సంతానం మొత్తం తమ జవాబుదారీ తనానికి కట్టుబడి ఉంది. ఆ ముగ్గురు:

యుక్తవయస్సుకు చేరని పిల్లలు, వారు యుక్తవయస్సుకు చేరేంత వరకు;

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి (పిచ్చివాడు) అతడు తిరిగి మతి స్థిమితం పొందేంత వరకు;

మరియు నిద్రిస్తున్న వ్యక్తి అతడు నిద్రనుండి మేల్కొనేంత వరకు.

పైన పేర్కొనబడిన వారి నుండి జవాబుదారితనం లేపి వేయబడింది; వారి పాపపు చర్యలు వారికి వ్యతిరేకంగా నమోదు చేయబడవు, అయితే యుక్త వయస్సుకు చేరని చిన్న పిల్లవాడు ఏదైనా మంచి పని చేస్తే, ఆ మంచి అతని పేర నమోదు అవుతుంది కానీ పిచ్చివాడికి మరియు నిద్రపోయే వ్యక్తికి కాదు. ఎందుకంటే వారు భావోద్వేగాలు లేని వేరే స్థితిలో, వేరే ప్రపంచములో ఉంటారు. సాధారణ స్థితిలో ఉండే స్పృహ, సచేతనత్వం కలిగి ఉండని కారణంగా వారు ఏ ఆరాధననూ సక్రమంగా నిర్వహించలేని స్థితిలో ఉంటారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక వ్యక్తి తన విధులను నిర్వర్తించే సామర్థ్యము నిద్రవల్ల కోల్పోతాడు, నిద్ర అతడిని మేల్కొని తన విధులను నిర్వర్తించడం నుండి నిరోధిస్తుంది; లేక వయసులో చిన్నతనం, మరియు బాల్యము అనేవి ఆ పిల్లవానిని విధులను నిర్వర్తించేందుకు అనర్హుడిగా చేస్తాయి; లేక పిచ్చితనం (మతిస్థిమితం లేకపోవడం) అనేది అతని మానసిక వ్యవస్థను అస్తవ్యస్థం చేస్తుంది. ఆ విధంగా పైన పేర్కొనబడిన ఈ మూడు కారణాల వల్ల ఎవరైతే సరైన వివక్ష మరియు అవగాహనను కోల్పోతాడో, అతడు విధులను సక్రమంగా నిర్వర్తించే తన సామర్థ్యాన్ని కోల్పోతాడు. ఆ కారణంగా శుభాల ప్రదాత, అమితంగా అనుగ్రహించేవాడూ, అపరిమితంగా సహనమూ, ఔదార్యమూ, దయాదాక్షిణ్యాలు కలవాడూ, పరమ న్యాయమూర్తి, సర్వోన్నతుడు అయిన అల్లాహ్, తన దాసుడు తనకు వ్యతిరేకంగా అతడు చేసిన ఏదైనా అతిక్రమణ, లేదా నిర్లక్ష్యం, లేదా తన హక్కులలో దేనిలో నైనా అతనివల్ల కొరత జరిగితే, ఆ కారణంగా అతనికి విధించబడే శిక్షను అతడి నుండి లేపివేసాడు.
2. పైన పేర్కొనబడిన ముగ్గురి వల్ల ఒకవేళ ఏదైనా తప్పు, లేక పాపకార్యము జరిగితే (అల్లాహ్ వద్ద) అవి రాయబడక పోవుట అనేది ప్రపంచ న్యాయవ్యవస్థకు చెందిన చట్టాలకు ఏ విధంగానూ వ్యతిరేకం కాదు. ఉదాహరణకు ఒక పిచ్చివాని వల్ల ఎవరి ప్రాణం

అయినా పొతే, తత్కారణంగా, చట్ట ప్రకారం అతనిపై ప్రతీకారం తీర్చుకొనుట, లేక చట్ట ప్రకారం అతనిపై పరిహారం విధించుట అనేవి ఉండవు. అయితే అతని కుటుంబము 'రక్త ధనము' తప్పనిసరిగా చెల్లించవలసి ఉంటుంది.

3. యుక్త వయస్సు: ఇది మూడు సంకేతాల ద్వారా నిర్ధారించబడుతుంది. స్వప్నస్ఖలనం ద్వారా గానీ, లేక మరింకే విధంగానైనా గానీ వీర్యము యొక్క ఉద్గారము కావడం; నాభి క్రింది భాగములో వెంట్రుకలు మొలవడం; లేదా 15 సంవత్సరాల వయస్సు రావడం. స్త్రీల కొరకు నాలుగవ సంకేతం – వారు ఋతుస్రావానికి (బహిష్టుకు) గురికావడం.

4. ఇమాం అస్'సుబ్కీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: "బాలుడు అంటే పిల్లవాడు. మరొకరు ఇలా అన్నారు: పిల్లవాడు తన తల్లి గర్భములో ఉన్నపుడు పిండం అని పిలువబడతాడు; అతడు జన్మించినపుడు శిశువు అనబడతాడు. తల్లి పాలు త్రాగడం నుండి ఏడు సంవత్సరాల వయస్సు వరకు అతడు బాలుడుగా ఉంటాడు. పది సంవత్సరాల వయస్సు అతని కౌమారదశ, పదిహేను సంవత్సరాల వయస్సులో అతడు యువకుడు అనబడతాడు. ఈ దశలన్నింటిలోనూ అతణ్ణి బాలుడు అని పిలుస్తారన్నదే నిజం." ఈ మాటలు అన్నది ఇమాం అస్సుయూతీ (రహిమహుల్లాహ్).

(247) – عن ابن عمر رضي الله عنهما: أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ نَهَى عَنِ الْقَزَعِ. [صحيح] – [متفق عليه]

(247) – ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 'ఖజా' (అల్ ఖజా – الْقَزَعِ) చేయుటను నిషేధించినారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

తలలో కొద్ది భాగాన్ని క్షవరం చేసి కొద్ది భాగాన్ని అలాగే వదిలి వేయడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు. (తలలో కొద్ది భాగాన్ని క్షవరం చేసి, కొద్ది భాగాన్ని అలాగే వదిలి వేయడాన్ని 'ఖజా' అంటారు)

ఈ నిషేధము పురుషులందరికీ సమానంగా వర్తిస్తుంది, పిల్లలు, యువకులు, మధ్య వయస్కులు, వృద్ధులు అందరికీ. అయితే స్త్రీలు తమ తలను క్షవరం చేసుకోవడానికి, లేదా చేయించుకోవడానికి అనుమతి లేదు. అది వారి కొరకు పూర్తిగా నిషేధము.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో మానవుని బాహ్య రూపానికి సంబంధించి ఇస్లామీయ షరియత్ జాగ్రత్తలు తీసుకోవడం చూస్తాము.

(8914)

(248) – عن ابن عمر رضي الله عنهما عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «أَحْفُوا الشَّوَارِبَ وأَعْفُوا اللِّحَى». [صحيح] - [متفق عليه]

(248) – అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: మీసాలు కత్తిరించండి మరియు గడ్డాన్ని వదిలేయండి (పెంచండి). [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

పెదవులపైకి పెరుగుతూ ఉండే మీసాలను అలాగే వదలి వేయకుండా వాటిని కత్తిరించాలని ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశిస్తున్నారు.

దీనికి వ్యతిరేకంగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గడ్డాన్ని (కత్తిరించకుండా) వదిలివేయమని ఆదేశిస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో గడ్డాన్ని కత్తిరించడం నిషేధం అనే విషయం తెలుస్తున్నది.

(249) – عَن أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا يَنْظُرُ الرَّجُلُ إِلَى عَوْرَةِ الرَّجُلِ، وَلَا الْمَرْأَةُ إِلَى عَوْرَةِ الْمَرْأَةِ، وَلَا يُفْضِي الرَّجُلُ إِلَى الرَّجُلِ فِي ثَوْبٍ وَاحِدٍ، وَلَا تُفْضِي الْمَرْأَةُ إِلَى الْمَرْأَةِ فِي الثَّوْبِ الْوَاحِدِ». [صحيح] - [رواه مسلم]

(249) – అబూ సయీద్ అల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఒక పురుషుడు మరో పురుషుని 'ఔరహ్' ను చూడరాదు. మరియు ఒక స్త్రీ మరో స్త్రీ 'ఔరహ్' ను చూడరాదు. అలాగే ఇద్దరు పురుషులు ఒకే వస్త్రములో (లేదా ఒకే వస్త్రము క్రింద నగ్నంగా) పడుకోరాదు, మరియు ఇద్దరు స్త్రీలు ఒకే వస్త్రములో (లేదా ఒకే వస్త్రము క్రింద నగ్నంగా) పడుకోరాదు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక పురుషుడు మరొక పురుషుని 'ఔరహ్'ను, మరియు ఒక స్త్రీ మరొక స్త్రీ యొక్క 'ఔరహ్'ను చూడరాదు అని నిషేధించినారు.

ఔరహ్: ఏది బహిర్గతమైతే మనిషి సిగ్గుపడతాడో అటువంటి ప్రతిదీ 'ఔరహ్' అనబడుతుంది. పురుషుని శరీరం లో అతని నాభి నుండి మోకాలి వరకు మధ్య ఉన్న శరీర భాగము అతని 'ఔరహ్'

అనబడుతుంది. స్త్రీ విషయానికి వస్తే, పరపురుషులకు సంబంధించి ఆమె పూర్తిగా (తల నుండి పాదాల వరకు) 'ఔరహ్'గా భావించబడుతుంది. కానీ ఇతర స్త్రీలకు సంబంధించి మరియు తన 'మహ్రం' పురుష బంధువులకు (షరియత్ అనుమతించిన పురుష బంధువులు) సంబంధించి తాను ఇంటి పనులు చేసుకునేటపుడు సాధారణంగా బహిర్గతమయ్యే శరీర భాగాలు వారి ఎదుట బహిర్గతం కావచ్చును.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఒక వ్యక్తి మరొక వ్యక్తితో ఒకే వస్త్రంలో లేదా ఒకే వస్త్రము క్రింద (దుప్పట్లో) ఇద్దరూ నగ్నంగా ఉండడాన్ని నిషేధించారు. మరియు ఒక స్త్రీ మరొక స్త్రీతో ఒకే వస్త్రంలో లేదా ఒకే వస్త్రము క్రింద (దుప్పట్లో) ఇద్దరూ నగ్నంగా ఉండడాన్ని నిషేధించారు. ఎందుకంటే అది ఒకరి ఔరహ్ ను మరొకరు తాకడానికి దారి తీస్తుంది. ఏవిధంగానైతే ఒకరి 'ఔరహ్' మరొకరు చూడడం నిషేధమో, అదే విధంగా ఒకరి 'ఔరహ్'ను మరొకరు తాకడం కూడా నిషేధం. నిజానికిది మరింత కఠినంగా నిషేధించబడింది. అది తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒకరి 'ఔరహ్'ను మరొకరు చూడడం నిషేధము – భార్యాభర్తలకు తప్ప.

2. ఇస్లాం సమాజాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలనీ, అనైతికతకు దారితీసే అన్ని దారులను మూసివేయాలనీ ఆకాంక్షిస్తుంది.
3. వ్యాధి చికిత్సలో భాగంగా, లేదా ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఇతరుల 'ఔరహ్'ను చూడవచ్చును, అయితే అందులో వ్యామోహము, కామము, కాంక్ష ఉండరాదు.
4. ఒక ముస్లిం తన ఔరహ్ ను కప్పి ఉంచాలని, ఇతరుల ఔరహ్ పట్ల తన చూపులను క్రిందికి దించుకోవాలని ఆదేశించబడింది.
5. ఈ నిషేధం ప్రత్యేకంగా పురుషులతో ఉన్న పురుషులకు మరియు మహిళలతో ఉన్న మహిళలకు ఉద్దేశించబడింది, ఎందుకంటే ఆ పరిస్థితి ఒకరి ఔరహ్ లను మరొకరు చూడటానికి మరియు బహిర్గతం చేయడానికి మరింత అనుకూలంగా ఉంటుంది (అంటే పురుషుల మధ్య పురుషులు, స్త్రీల మధ్య స్త్రీలు తమ ఔరహ్ లను బహిర్గతం చేయడానికి, ఇతరుల ఔరహ్ లను చూడడానికి సంకోచించరు, కానీ అలా చేయడం నిషేధం.).

(8904)

(250) – عن عبد الله بن عمرو رضي الله عنهما قال: لَمْ يَكُنِ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَاحِشًا وَلَا مُتَفَحِّشًا، وَكَانَ يَقُولُ: «إِنَّ مِنْ خِيَارِكُمْ أَحْسَنَكُمْ أَخْلَاقًا».

[صحيح] - [متفق عليه]

(250) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అశ్లీల, అసభ్య వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కాదు. ఆయనెప్పుడూ అశ్లీల, అసభ్య భాషను ఉపయోగించలేదు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనేవారు: "నిశ్చయంగా మీలో ఎవరైతే ఉత్తమ నడవడిక కలిగి ఉంటారో, వారే ఉత్తములు".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

అసభ్యకరంగా మాట్లాడుట (ఉదా: తిట్లు, బూతులు) లేక అసభ్యకరమైన చేష్టలు చేయుట అనేవి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వంలో లేని విషయాలు. ఉద్దేశ్యపూర్వకంగా గానీ లేదా అనుకోకుండా గానీ ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడూ అలాంటి మాటలు గానీ చేష్టలుగానీ చేయలేదు. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అత్యుత్తమ నైతిక విలువలు, ప్రశంసనీయమైన వ్యక్తిత్వం కలిగిన మహావ్యక్తి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అంటూ ఉండేవారు: "అల్లాహ్ దృష్టిలో మీలో ఉత్తములు ఎవరంటే – ఎవరైతే సత్ప్రవర్తన, ఉత్తమ వ్యక్తిత్వము కలిగిఉంటారో, సత్కార్యములు చేస్తూ ఉంటారో, ఎటువంటి సంకోచమూ లేకుండా ముఖములో ప్రశాంతత కలిగి ఉంటారో, ఎవరికైనా హాని, నష్టము కలిగించుట నుండి దూరంగా ఉంటారో, ఎవరైనా

తనకు హాని గానీ, నష్టముగాని కలిగిస్తే సహనము వహిస్తారో, మరియు ప్రజలను సౌహార్ద్రము, దయ, కరుణలతో కలుస్తారో".

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. విశ్వాసి అశ్లీలతల నుండి దూరంగా ఉండాలి, ఉదాహరణకు చెడు మాటలు మాట్లాడుట నుండి మరియు చెడు పనులు చేయుట నుండి.
2. ఈ హదీసు ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము యొక్క సంపూర్ణత (ఎలాటి లోపాలూ, కొరతలూ లేని వ్యక్తిత్వం) గురించి తెలుస్తున్నది. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం నుండి కేవలం మంచితనము, మంచి పనులు మరియు ఉత్తమమైన సంభాషణ తప్ప మరేమీ బహిర్గతం కాలేదు.
3. ఉత్తమ వ్యక్తిత్వము ఒక పోటీ మైదానము వంటిది – అందులో ఎవరు ముందుంటారో వారు విశ్వాసులలో ఉత్తములు మరియు విశ్వాసములో సంపూర్ణత కలిగిన వారూను.

(5803)

(251) – عن عائشة رضي الله عنها قالتْ: سمعتُ رسولَ اللهِ صلى الله عليه وسلم يقول: «إِنَّ المُؤْمِنَ لَيُدرِكُ بِحُسْنِ خُلُقِهِ دَرَجَةَ الصَّائِمِ القَائِمِ». [صحيح بشواهده] - [رواه أبو داود وأحمد]

(251) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "విశ్వాసి తన సత్ప్రవర్తన, సభ్యత, ఉత్తమ నడవడికల ద్వారా పుష్కలంగా సలాహ్ (నమాజు) లు మరియు ఉపవాసాలు ఆచరించే వాని స్థాయిని పొందుతాడు". [సాక్షులచే దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్ప్రవర్తన కలిగి ఉండుట యొక్క ఘనతను వివరిస్తున్నారు. సత్ప్రవర్తన, మర్యాద, సభ్యతలు వాటిని కలిగి ఉన్న వ్యక్తిని, ప్రతి దినమూ క్రమం తప్పకుండా పగలంతా ఉపవాసము పాటించి రాత్రంతా నమాజులలో గడిపే వాని స్థాయికి చేరుస్తుంది.

సత్ప్రవర్తన: సత్కార్యాలు చేయుట, సంభాషణలో మెతకదనం కలిగి ఉండుట, ముఖములో ఎటువంటి సంకోచమూ లేకుండుట, ఎవరికైనా హాని, నష్టము కలిగించుట నుండి దూరంగా ఉండుట, ఎవరైనా తనకు హాని, నష్టము కలిగిస్తే సహనం వహించుట - సత్ప్రవర్తన అంటే వీటన్నింటి కలయిక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా ఇస్లాం నైతిక విలువలకు మరియు వాటి

పరిపూర్ణతకు ఉత్తమ స్థానం ఇస్తుందని తెలుస్తున్నది.

2. సత్ప్రవర్తన, ఉత్తమ నడవడికల ఘనత ఏమిటంటే, వాటి ద్వారా దాసుడు – నిరంతరం ఉపవాసాలు పాటించే వాని స్థాయికి, మరియు నిరంతరం నమాజులో నిలబడినా ఏమాత్రమూ అలసట ఎరుగని వాని స్థాయికి చేరుకుంటాడు.
3. పగలంతా ఉపవాసములో గడుపుట మరియు రాత్రంతా నమాజులో నిలబడుట – ఇవి రెండూను ఎవరిపైనైనా అతి భారమైన మరియు కఠినతరమైన ఆచరణలు. సత్ప్రవర్తన మరియు ఉత్తమ నడవడిక కలిగిన వ్యక్తి ఆ విధంగా ఉపవాసాలు పాటించే మరియు నమాజులు ఆచరించే వాని స్థాయికి చేరుకుంటాడు – ఎందుకంటే ఇతను కూడా అన్ని వేళలా సత్ప్రవర్తన, ఉత్తమ నడవడిక కలిగి ఉండడానికి అంతగా కష్టపడతాడు కనుక.

(5799)

(252) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «أَكْمَلُ الْمُؤْمِنِينَ إِيمَانًا أَحْسَنُهُمْ خُلُقًا، وَخَيْرُكُمْ خَيْرُكُمْ لِنِسَائِهِمْ». [حسن] - [رواه أبو داود والترمذي وأحمد]

(252) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "మీలో, విశ్వాసములో

అత్యుత్తముడు ఎవరంటే, ఎవరైతే అత్యుత్తమమైన నడవడిక కలవాడో. అలాగే మీలో అత్యుత్తమములు ఎవరంటే, ఎవరైతే తమ స్త్రీల పట్ల ఉత్తమంగా వ్యవహరిస్తారో". [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – విశ్వాసములో సంపూర్ణత కలిగిన విశ్వాసి ఎవరంటే, ఉత్తమ వ్యక్తిత్వము, శీల సంపద కలిగిన వాడు, చిరునవ్వుతో ప్రకాశవంతమైన ముఖము కలిగినవాడు, సత్కార్యములు చేయువాడు, అందరితో మంచిగా సంభాషణ చేయువాడు, కీడు మరియు చెడులనుండి దూరంగా ఉండేవాడు – అని తెలియ జేస్తున్నారు.

అలాగే విశ్వాసులలో ఉత్తముడు ఎవరంటే ఎవరైతే తన స్త్రీలతో ఉత్తమంగా ఉంటాడో అన్నారు, అంటే ఉదాహరణకు తన భార్యలతో, కూతుళ్ళతో, తన అక్కలు, చెల్లెళ్ళతో మరియు తన బంధువులలోని స్త్రీలతో. ఎందుకంటే వీరంతా – ఉత్తమంగా వ్యవహరించడానికి మిగతా వారి కంటే ముందు అర్హులు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో నైతిక విలువలు మరియు ఉత్తమ నడవడికల యొక్క ఘనత గురించి తెలుస్తున్నది. అవి విశ్వాసములో భాగమని

తెలుస్తున్నది.

2. ఆచరణ విశ్వాసపు పునాదులపై ఉంటుంది. మరియు విశ్వాసములో పెరుగుదల మరియు తరుగుదల కూడా ఉంటాయి.
3. ఇస్లాం స్త్రీలను గౌరవిస్తుంది. మరియు వారిపట్ల ఉత్తమంగా వ్యవహరించమని ప్రోత్సహిస్తుంది.

(5792)

(253) – عن أبي هريرة رضي الله عنه قال: سُئِلَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ أَكْثَرِ مَا يُدْخِلُ النَّاسَ الْجَنَّةَ، فَقَالَ: «تَقْوَى اللهِ وَحُسْنُ الْخُلُقِ»، وَسُئِلَ عَنْ أَكْثَرِ مَا يُدْخِلُ النَّاسَ النَّارَ فَقَالَ: «الْفَمُ وَالْفَرْجُ». [حسن صحيح] - [رواه الترمذي وابن ماجه وأحمد]

(253) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను 'ఏ కారణంగా ప్రజలు ఎక్కువగా స్వర్గంలోనికి ప్రవేశింప జేయబడతారు?' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం, "అల్లాహ్ పట్ల 'తఖ్వా' (అల్లాహ్ పట్ల భయభక్తులు) కలిగి ఉండుట కారణంగా మరియు సత్ప్రవర్తన, సత్శీలము కారణంగా" అన్నారు. మరియు 'ఏ కారణంగా ప్రజలు ఎక్కువగా నరకంలోనికి ప్రవేశింప జేయబడతారు?' అని ఆయనను ప్రశ్నించడం జరిగింది. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "నోటి కారణంగా మరియు జననేంద్రియాల కారణంగా" అని

సమాధాన మిచ్చినారు". [ప్రామాణికమైనది,దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గంలోనికి ప్రవేశించడానికి ప్రబలమైన కారణాలు రెండు అని తెలియజేస్తున్నారు.

అవి, అల్లాహ్ పట్ల 'తఖ్వా' (అల్లాహ్ పట్ల భయభక్తులు) మరియు సత్ప్రవర్తన, సచ్ఛీలము, మంచి నడవడిక.

అల్లాహ్ పట్ల 'తఖ్వా' (అల్లాహ్ పట్ల భయభక్తులు) కలిగి ఉండుట: అంటే నీకూ మరియు అల్లాహ్ యొక్క శిక్షకూ మధ్య ఒక రక్షణ తెర కలిగి ఉండుట. అది అల్లాహ్ యొక్క ఆదేశాలను ఆచరించుట ద్వారా మరియు ఆయన నిషేధించిన విషయాలనుండి దూరంగా ఉండుట ద్వారా సాధ్యమవుతుంది.

మరియు సత్ప్రవర్తన, సత్శీలము: ప్రజలను గౌరవించడం, వారి పట్ల సహృదయత, ఔదార్యం, వారికి మంచి చేయుట, వారి నుండి చెడును, కీడును దూరం చేయుట మొదలైన వాటి వలన ప్రతీతమవుతుంది.

అలాగే నరకంలోనికి ఎక్కువగా ప్రవేశించడానికి ప్రబలమైన కారణాలు రెండు.

అవి నాలుక మరియు జననేంద్రియాలు.

నాలుక, మనిషి పాపాల కారణాలలో ఒకటి. అబద్ధం చెప్పుట,

అపనిందలు మోపుట, ప్రచారం చేయుట, వ్యక్తుల పరోక్షములో వారిని గురించి చెడుగా మాట్లాడుట మొదలైనవి.

వ్యభిచారానికి పాల్పడుట, స్వలింగ సంపర్కము మొదలైనవి జననేంద్రియాల కారణాలలోని వస్తాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. స్వర్గంలోనికి ప్రవేశింపజేసే కారణాలు – అల్లాహ్ పట్ల 'తఖ్వా' కలిగి ఉండడం, సత్ప్రవర్తన, ప్రజలతో సౌహార్ద్ర సంబంధాలు కలిగి ఉండడం ఇవన్నీ అల్లాహ్ కు చెందిన విషయాలు, ఆయనతో సంబంధం కలిగిన విషయాలు.
2. కానీ నాలుక వలన కలిగే హాని, చెరుపు మొదలైనవి ఆ మనిషితో సంబంధం కలిగిన విషయాలు. నాలుక, నరకంలోనికి ప్రవేశింపజేసే కారణాలలో ఒకటి.
3. మనిషిలోని కామేచ్ఛ, లాలస, సిగ్గుమాలిన తనము – ఇవి అతడిని నరకంలోనికి ప్రవేశింపజేయడానికి సర్వసాధారణ కారణాలు.

(5476)

(254) – عن أنس بن مالك رضي الله عنه قال: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَحْسَنَ النَّاسِ خُلُقًا. [صحيح] - [متفق عليه]

(254) – అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నైతిక విలువలు మరియు నైతికతకు సంబంధించినంత వరకూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జనులందరిలోనూ అత్యుత్తమములు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

నైతిక విలువలు మరియు సత్శీలతకు సంబంధించింత వరకూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మానవులందరిలోనూ అత్యుత్తమములు, అత్యంత పరిపూర్ణత గలవారు. వ్యక్తిత్వము మరియు మూర్తిత్వము పరంగా – ఉదాహరణకు కరుణపూరితమైన సంభాషణకు, మంచి పనులు చేయుటకు, దీప్తివంతమైన ముఖ వర్చస్సుకు మరియు ఎవరికైనా కీడు లేదా హాని తలపెట్టుటకు దూరంగా ఉండుట మరియు ఎవరైనా తనకు కీడు గానీ, హాని గానీ తలపెట్టితే దానిపై సహనం వహించుట మొదలైన గుణగణాలలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రథములు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క వ్యక్తిత్వపు పరిపూర్ణత తెలుస్తున్నది.
2. నైతిక విలువలకు, అత్యుత్తమ వ్యక్తిత్వానికి – మానవులందరూ

అనుసరించవలసిన ఏకైక ఆదర్శమూర్తి (రోల్ మోడల్) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం.

3. అత్యుత్తమ శీలసంపద, వ్యక్తిత్వము మొదలైన వాటిలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరించవలెననే హితబోధ ఇందులో ఉన్నది.

(6180)

(255) – قال سعد بن هشام بن عامر -عندما دخل على عائشة رضي الله عنها-: يَا أُمَّ الْمُؤْمِنِينَ، أَنْبِئِينِي عَنْ خُلُقِ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، قَالَتْ: أَلَسْتَ تَقْرَأُ الْقُرْآنَ؟ قُلْتُ: بَلَى، قَالَتْ: فَإِنَّ خُلُقَ نَبِيِّ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ الْقُرْآنَ. [صحيح - [رواه مسلم في جملة حديثٍ طويلٍ]

(255) – సాద్ ఇబ్న్ హిషాం ఇబ్న్ ఆమిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ఆయిషా రజియల్లాహు అన్హా వద్దకు వెళ్ళి ఇలా ప్రశ్నించాను: "ఓ విశ్వాసుల మాతృమూర్తీ! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్థిరప్రకృతి, శీలసంపద, వ్యక్తిత్వము గురించి వివరించండి". దానికి ఆమె "ఏం, నీవు ఖుర్'ఆన్ చదవలేదా?" అని ప్రశ్నించారు. నేను "చదివాను" అన్నాను. ఆమె "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము, శీలసంపద పూర్తిగా ఖుర్'ఆనే" అన్నారు [దృఢమైనది]

వివరణ:

విశ్వాసుల మాతృమూర్తి అయిన ఆయిషా రజియల్లాహు అన్హా ను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్థిరప్రకృతి, శీలసంపద, వ్యక్తిత్వమును గురించి చెప్పమని అడగడం జరిగింది. జవాబుగా ఆమె ఒక సమగ్రమైన పదాన్ని సూచించినారు. ప్రశ్నించిన వ్యక్తిని ఆమె, గుణగణాలన్నింటి సంపూర్ణత్వాన్ని కలిగిన పవిత్ర ఖుర్'ఆన్ వైపునకు మరలించినారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క నడవడి, నైతికత, శీలసంపద, వ్యక్తిత్వములను గురించి, ఆయిషా రజియల్లాహు అన్హా – వారు ఖుర్'ఆన్ యొక్క స్థిరప్రకృతి పై ఉన్నారని అన్నారు. ఖుర్'ఆన్ లో ఏమి ఆదేశించ బడినదో వారు దానిపై స్థిరంగా ఉండేవారు, అందులో ఏమి నిషేధించబడినదో వారు దానినుండి దూరంగా ఉండేవారు. వారి స్థిరప్రకృతి ఖుర్'ఆన్ ప్రకారం ఆచరించడమే అయి ఉండేది. ఖుర్'ఆన్ విధించిన హద్దులలో ఉండుట, సభ్యత, మర్యాదలలోఖుర్'ఆన్ ప్రకారం నడుచుకొనుట చేసేవారు. ఖుర్'ఆన్ లో తెలుపబడిన ఉదాహరణలు, ఉపమానాలు మరియు గాధలను అనుసరించడం పట్ల శ్రద్ధ వహించేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, పవిత్ర ఖుర్'ఆన్ బోధించే సభ్యత, సంస్కారాలు

మరియు గుణగణాలలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదర్శముగా తీసుకుని వారిని అనుసరించాలనే హితబోధ ఉన్నది.

2. అలాగే ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంస్కారాల, గుణగణాల ప్రశంస ఉన్నది – అది వహీ (దివ్యావతరణ) అనే ప్రమిద నుంచి వచ్చే కాంతి వంటిది.
3. అన్ని ఉత్కృష్ట నైతిక విలువలకు మూలము పవిత్ర ఖుర్'ఆన్.
4. ఇస్లాంలో నైతిక విలువలు మరియు నైతికత అంటే పూర్తి ఇస్లాం ధర్మము – అంటే ఇస్లాం ధర్మము యొక్క ఆదేశాలను పాటించుట మరియు ధర్మం నిషేధించిన వాటి నుండి దూరంగా ఉండుట.

(8265)

(256) – عَنْ عَائِشَةَ أُمِّ المُؤمنينَ رضي الله عنها قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُعْجِبُهُ التَّيَمُّنُ، فِي تَنَعُّلِهِ، وَتَرَجُّلِهِ، وَطُهُورِهِ، وَفِي شَأْنِهِ كُلِّهِ. [صحيح] - [متفق عليه]

(256) – ఉమ్ముల్ ము'మినీన్ (విశ్వాసుల మాత) ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుడి పార్శ్వానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు, పాదరక్షలు తొడుగుకొనుట, తలవెంట్రుకలు దువ్వుట, స్నానం చేయుట మొదలైన (ఉపయుక్తమైన) పనులన్నింటినీ కుడి వైపునుండి ప్రారంభించేవారు."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, తనకు సంబంధించిన విషయాలలో, గౌరవప్రదమైన పనులన్నింటినీ కుడి వైపునుండి ప్రారంభించడానికి ఇష్టపడేవారు మరియు ప్రాధాన్యతనిచ్చేవారు, వాటిలో కొన్ని: కాలికి పాదరక్షలను తొడిగేటపుడు వారు ముందుగా కుడికాలుతో ప్రారంభించేవారు; ఆయన తన తల మరియు గడ్డం యొక్క వెంట్రుకలను దువ్వునపుడు, వాటిని సవరించి, ఒద్దికగా ఒక రూపునిచ్చునపుడు, మరియు నూనె రాయునపుడు కుడి వైపునుండి ప్రారంభించేవారు. అలాగే ఉదూలో కూడా చేతులను మరియు కాళ్ళను కడుగునపుడు ఎడమ పార్శ్వముపై కుడి పార్శ్వానికి ప్రాధాన్యతనిచ్చేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇమాం అన్'నవవీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఇది షరియత్'లో ఒక నిరంతర నియమం - గౌరవాస్పదమైన వాటికి తగిన గౌరవాన్నివ్వడం. కుడి వైపునుండి మొదలు పెట్టడం కూడా అటువంటిదే; ఉదాహరణకు: వస్త్రధారణ చేయునపుడు (చొక్కా, పాంటు, పాజామా మొ. తొడుగునపుడు); పాదరక్షలు తొడుగునపుడు; మస్జిదులోనికి ప్రవేశించునపుడు, పంటి పుల్ల

(మిస్వాక్) ఉపయోగించునపుడు, కళ్ళకు 'కొహ్ల్' (సుర్మా, కాటుక మొ.) ఉపయోగించునపుడు; కాలి మరియు వేలి గోళ్ళు తీయవలసి వచ్చినపుడు; మీసములు కత్తిరించునపుడు; తలవెంట్రుకలు దువ్వునపుడు; చంకలలోని వెంట్రుకలను తొలగించునపుడు; తలవెంట్రుకలను గొరుగునపుడు (గుండు కొట్టించునపుడు); నమాజు ముగింపుకు ముందు సలాం చెప్పునపుడు; ఉదూలో శుభ్రపరుచుకొనవలసిన అవయవాలను కడుగునపుడు; మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చునపుడు; తినుట, త్రాగుట, కరచాలనము చేయుట, మరియు హజ్, ఉమ్రాలలో 'హజ్రె అస్వద్' రాతిని తాకుట మొదలైన పనులలో; అలాగే ఇదే కోవకు చెందిన ఇతర పనులను కుడి వైపునుండి ప్రారంభించుట అభిలషణీయము. పైన పేర్కొన్న వాటికి విరుద్ధమైన పనులకు, అంటే ఉదాహరణకు: మరుగుదొడ్డి లోనికి ప్రవేశించుట; మస్జిదు నుండి బయటకు వచ్చుట; కాలకృత్యములు తీర్చుకున్న తరువాత శుభ్రపరుచుకొనుట; వొంటిపై తొడిగి ఉన్న వస్త్రాలను (చొక్కా, థోబు, పాంటు, పాజామా మొ.) తీయుట; పాదరక్షలను తొలగించుట మొదలైన ఇదే కోవకు చెందిన పనుల కొరకు ఎడమ చేతిని ఉపయోగించుట, ఎడమ వైపునుండి మొదలుపెట్టుట సిఫారసు చేయబడినది. ఇదంతా

(షరియత్'లో) కుడి చేతికి, కుడి పార్శ్వానికి ఉన్న గౌరవం మరియు ఘనత కారణంగానే.

2. "ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కుడి వైపునుండి మొదలు పెట్టుటకు ప్రాధాన్యతను ఇచ్చేవారు" అంటే దాని అర్థము: (గౌరవాస్పదమైన పనులను) కుడి చేతితో, లేక కుడి వైపునుండి ప్రారంభించుట; కుడి కాలితో ప్రారంభించుట మొదలైనవి, అలాగే వ్యవహారాలను కుడి పార్శ్వము నుండి నిర్వహించుట మొదలైనవి అన్నీ ఈ అర్థములోనికే వస్తాయి.
3. ఇమాం అన్'నవవీ ఇలా అన్నారు: ఉదూలో కడుగవలసిన కొన్ని భాగాలను కుడి వైపు నుండి కడుగుట ప్రారంభించుట అభిలషణీయం కాదు (ఈ భాగాలకు కుడి వైపు నుండి మొదలుపెట్టాలి అనే నియమం వర్తించదు). ఉదాహరణకు: చెవులు, అరచేతులు, చెంపలు – ఈ భాగాలు రెండూ కలిపి ఒకేసారి కడుగబడతాయి. ఒకవేళ అలా రెండింటినీ ఒకేసారి కడుగుట సాధ్యం కాకపోతే, అంటే ఉదాహరణకు ఒక చేయి మాత్రమే కలిగి ఉన్న వ్యక్తి, లేక అటువంటి వారు ఎవరైనా ఉన్నట్లయితే – అతడు ముందుగా కుడి భాగాన్ని కడగాలి.

(3018)

(257) – عن شداد بن أوس رضي الله عنه قال: ثِنْتَانِ حَفِظْتُهُمَا عَنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّ اللهَ كَتَبَ الْإِحْسَانَ عَلَى كُلِّ شَيْءٍ، فَإِذَا قَتَلْتُمْ فَأَحْسِنُوا الْقِتْلَةَ، وَإِذَا ذَبَحْتُمْ فَأَحْسِنُوا الذِّبْحَ، وَلْيُحِدَّ أَحَدُكُمْ شَفْرَتَهُ، فَلْيُرِحْ ذَبِيحَتَهُ». [صحيح] - [رواه مسلم]

(257) – షద్దాద్ బిన్ ఔస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి రెండు విషయాలను కంఠస్థం చేసుకున్నాను. వారు ఇలా అన్నారు: "నిశ్చయంగా అల్లాహ్ ప్రతి విషయంలోనూ కారుణ్యం కలిగి ఉండాలని ఆదేశించినాడు. కనుక ఒకవేళ ఏదైనా ప్రాణిని చంపితే (చంప వలసి వస్తే), ఆ ప్రక్రియను యుక్తమైన విధంగా నిర్వహించండి, అలాగే ఏదైన ప్రాణిని అల్లాహ్ పేరున జిబహ్ చేస్తే (చేయవలసి వస్తే), ఆ ప్రక్రియను కూడా యుక్తమైన విధంగా నిర్వహించండి. మీలో ఒకరు (ఎవరు ఆ పనిని నిర్వహిస్తారో వారు) ఆ ప్రాణికి బాధ తెలియనంత పదునుగా ఉండేలా తన కత్తికి పదును పెట్టాలి". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు – 'ప్రతి విషయంలోనూ 'అల్ ఇహ్'సాన్' కలిగి ఉండడాన్ని అల్లాహ్ మనపై విధిగావించినాడు. (అల్ ఇహ్'సాన్: అంటే,

ఉచితమైన స్థాయి కంటే కూడా ఎక్కువగా కరుణ కలిగి ఉండుట అనే అర్థం ఉన్నది). అది (అల్ ఇహ్'సాన్) అల్లాహ్ పట్ల అన్ని వేళలా చేతన కలిగి ఉండుట, ఆయన ఆరాధనలలో, అన్ని వేళలా మంచిని చేయటలో, దాతృత్వ గుణాన్ని కలిగి ఉండుటలో, అల్లాహ్ సృష్టితాలకు నష్టం కలిగించకుండా ఉండుట - మొదలైన విషయాలలో చేతన కలిగి ఉండుట ద్వారా సాధించ బడుతుంది. అదే విధంగా 'అల్ ఇహ్'సాన్' కలిగి ఉండ వలసిన విషయాలలో, ఏదైనా ప్రాణం తీయుట మరియు అల్లాహ్ పేరున జిబహ్ చేయుట కూడా ఉన్నాయి.

అల్'ఖిసాస్ విషయంలో 'అల్ ఇహ్'సాన్' పాటించుట: (అల్ ఖిసాస్ – అంటే షరియత్ ప్రకారం 'ప్రాణానికి ప్రాణము' అనే నియమం క్రింద, హతుని కుటుంబము క్షమాభిక్ష ప్రసాదించక పోతే, హంతకునికి విధించబడే మరణ శిక్ష): ఆ సందర్భములో హంతకునికి కష్టము, బాధ కలుగకుండా, తేలికగా, అత్యంత వేగంగా అతని ప్రాణం పోయే విధానాన్ని ఎంచుకోవడం.

అల్లాహ్ పేరున జంతువు జిబహ్ చేయ బడునప్పుడు 'అల్ ఇహ్'సాన్' పాటించుట: జిబహ్ చేయబడే జంతువు ఎదురుగా (అది చూస్తుండగా) కత్తిని పదును చేయరాదు మరియు (మందలోని) ఇతర జంతువులు చూస్తుండగా జిబహ్ చేయరాదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో సృష్టి పట్ల సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క దయ మరియు కారుణ్యమూ స్పష్టంగా కనిపిస్తున్నాయి.
2. ఏదైనా ప్రాణం తీయునపుడు లేదా అల్లాహ్ పేరున జిబహ్ చేయునపుడు షరియత్ ప్రకారము అల్ ఇహ్'సాన్ పాటించడం జరగాలి.
3. ఇందులో షరియత్ యొక్క పరిపూర్ణత తెలుస్తున్నది. అది అన్నిరకాల శుభాలను కూడి ఉన్నది, వాటిలో పశుపక్ష్యాదుల పట్ల దయ కరుణ మరియు స్నేహభావన కలిగి ఉండుట ఒకటి.
4. ఒక మనిషిని, (షరియత్ ప్రకారం) అతడి ప్రాణం తీసిన తరువాత, అతడి దేహాన్ని ముక్కలు ముక్కలుగా చేయడం నిషేధించబడినది.
5. పశుపక్ష్యాదులను ఏవిధమైన క్రూరత్వానికి అయినా గురి చేయడం నిషేధించబడినది.

(4319)

(258) – عن عبد الله بن عمرو رضي الله عنهما قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّ الْمُقْسِطِينَ عِنْدَ اللهِ عَلَى مَنَابِرَ مِنْ نُورٍ، عَنْ يَمِينِ الرَّحْمَنِ عَزَّ وَجَلَّ، وَكِلْتَا يَدَيْهِ يَمِينٌ، الَّذِينَ يَعْدِلُونَ فِي حُكْمِهِمْ وَأَهْلِيهِمْ وَمَا وَلُوا». [صحيح] - [رواه مسلم]

(258) – అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం – "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నిశ్చయంగా, అల్లాహ్ వద్ద న్యాయవంతులు (గా గుర్తించబడిన వారు), అపార కరుణామయుడు, మహోన్నతుడు, సర్వశక్తిమంతుని కుడి చేతి వైపున కాంతితో చేయబడిన ఉన్నత ఆసనాలపై ఆశీనులై ఉంటారు. ఆయన రెండు చేతులు కూడా కుడి చేతులే. వారు (ఆ న్యాయవంతులు), తమ తీర్పులలో, తమ కుటుంబాల పట్ల మరియు తమ సంరక్షణలో ఉన్న వారి పట్ల న్యాయముతో వ్యవహరిస్తారు".

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఎవరైతే ప్రజల మధ్య సత్యము మరియు న్యాయము ఆధారంగా తీర్పు చేస్తారో అంటే ఎవరైతే తమ శాసనం క్రింద ఉన్నారో వారిపట్ల, ఎవరైతే తమ అధికారం క్రింద ఉన్నారో వారి పట్ల, వారి కుటుంబాల పట్ల న్యాయంగా వ్యవహరిస్తారో, వారు తీర్పు దినమునాడు తమ గౌరవార్థం కాంతితో తయారు చేయబడిన ఉన్నత ఆసనాలపై అశీనులవుతారు" అని తెలియజేస్తున్నారు. ఆ ఉన్నతాసనాలు అనంత కరుణామయుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ యొక్క కుడి చేతివైపు పొందుపరచబడి ఉంటాయి. పరమ పవిత్రుడైన అల్లాహ్ యొక్క రెండు చేతులూ కుడి చేతులే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – (ప్రజల మధ్య) న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా తీర్పు చేయుట యొక్క ఘనత మరియు దానివైపునకు పిలుపు ఉన్నాయి.
2. "న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా తీర్పు చేయుట" అనేది ఒక సాధారణత్వం కలిగిన వ్యక్తీకరణ. ఇందులో తన శాసనం క్రింద ఉన్న అన్ని ప్రాంతాల ప్రజల పట్ల న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా వ్యవహరించుట, తన అధికారం క్రింద ఉన్న వారి పట్ల, చివరికి తన భార్యల పట్ల, తన సంతానం పట్ల న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా వ్యవహరించుట – మొదలైనవి అన్నీ వస్తాయి.
3. ఇందులో - తీర్పు దినమునాడు, ఆ విధంగా న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా వ్యవహరించే వారి స్థానము, వారి ఔన్నత్యము యొక్క చిత్రణ కనిపిస్తున్నది.
4. తీర్పు దినము నాడు, విశ్వాసులకు వారి వారి ఆచరణల ఆధారంగా, వారికి ప్రసాదించబడే ఆవాసాలలో, వారికి ఇవ్వబడే స్థానాలలో వ్యత్యాసము ఉంటుందని తెలుస్తున్నది.
5. ఏదైనా విషయం వైపునకు కార్యోన్ముఖులను చేయు విధానాలలో, తద్వారా వారు పొందబోయే అపూర్వ బహుమానాల ప్రస్తావన చేయడం అనేది, వారిని విధేయత వైపునకు ప్రోత్సహిస్తుంది.

(259) – عن أبي سعيد الخدري رضي الله عنه أَنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «لَا ضَرَرَ وَلَا ضِرَارَ، مَنْ ضَارَّ ضَرَّهُ اللَّهُ، وَمَنْ شَاقَّ شَقَّ اللَّهُ عَلَيْهِ». [صحيح بشواهده] – [رواه الدارقطني]

(259) – అబూ సయీద్ అల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరికీ హాని తలపెట్టకండి, హాని తలపెట్టిన వానికి ప్రతీకారం చేయకండి. ఎవరైతే (ఇతరులకు) హాని తలపెడతాడో అల్లాహ్ అతడికి హాని కలుగజేస్తాడు మరియు ఎవరైతే (ఇతరుల పట్ల) కఠినంగా ఉంటాడో, అల్లాహ్ అతడి పట్ల కఠినంగా ఉంటాడు". [సాక్ష్యాలచే దృఢమైనది] - [దానిని దారు ఖుత్నీ ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు - ఇతరులకు హాని కలిగించుట అనేది అది ఏ రూపంలో ఉన్నా, ప్రతి ఒక్కరూ తన స్వయం నుండి మరియు ఇతరుల నుండి దానిని దూరం చేయాలి. కనుక ఏ ఒక్కరు కూడా తన స్వయానికి హాని తలపెట్టు కొనుటకు అనుమతి లేదు. అలాగే ఇతరులకు హాని తలపెట్టుటకు అనుమతి లేదు.

మరియు హానికి ప్రతీకారంగా తిరిగి హాని తలపెట్టడానికి అనుమతి

లేదు, శిక్షలో భాగమైతే తప్ప. అది కూడా హద్దుమీరకుండా, ఉల్లంఘనలకు పాల్పడకుండా. ఎందుకంటే హాని, హాని ద్వారా తొలగించబడదు.

ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ప్రజలకు హాని తలపెట్టే వానికి, (అల్లాహ్ తరపు నుండి) హాని కలుగుతుందని, ప్రజలపట్ల కఠినంగా ఉండే వానికి (అల్లాహ్ తరపు నుండి) కాఠిన్యమే లభిస్తుందని - హెచ్చరించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చట్టప్రకారంగానైనా సరే, తలపెట్టబడిన దాని కంటే ఎక్కువ మోతాదులో ప్రతిచర్య చేయుట నిషేధించబడినది.
2. అల్లాహ్ తన దాసులను, తమకు హాని కలిగించే ఏ పనినీ చేయమని ఆదేశించలేదు.
3. ఎవరికైనా సరే హాని కలిగించడం మరియు దానికి ప్రతీకారం చేయడం నిషేధించబడినది – అది మాటల రూపంలో నైనా, చేతల రూపంలో నైనా లేక చేయ వలసిన పనిని చేయకుండా వదిలి వేయడం ద్వారా నైనా సరే.
4. 'ఎవరైతే హాని తలపెడతాడో అల్లాహ్ అతడికి హాని కలుగజేస్తాడు, మరియు ఎవరైతే (ఇతరుల పట్ల) కఠినంగా ఉంటాడో, అల్లాహ్ అతడి పట్ల కఠినంగా ఉంటాడు' – అంటే దీని అర్థం, వారు చేసిన

పనిని బట్టి దాని ప్రతిచర్య వివిధ రకాలుగా ఉంటుంది అని.

5. షరియత్ యొక్క నియమాలలో ఒకటి: 'షరియత్ (ఎవరికైనా, దేనికైనా) హాని కలిగించడాన్ని అనుమతించదు మరియు హానికి ప్రతిగా హాని తలపెట్టడాన్ని ఖండిస్తుంది.

(4711)

(260) – عَنْ أَبِي مُوسَى رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّمَا مَثَلُ الْجَلِيسِ الصَّالِحِ وَالْجَلِيسِ السَّوْءِ كَحَامِلِ الْمِسْكِ وَنَافِخِ الْكِيرِ، فَحَامِلُ الْمِسْكِ: إِمَّا أَنْ يُحْذِيَكَ، وَإِمَّا أَنْ تَبْتَاعَ مِنْهُ، وَإِمَّا أَنْ تَجِدَ مِنْهُ رِيحًا طَيِّبَةً، وَنَافِخُ الْكِيرِ: إِمَّا أَنْ يُحْرِقَ ثِيَابَكَ، وَإِمَّا أَنْ تَجِدَ رِيحًا خَبِيثَةً». [صحيح] - [متفق عليه]

(260) – అబూ మూసా అల్ అషఅరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఒక మంచి సహచరుని సాంగత్యము, మరియు ఒక చెడు సహచరుని సాంగత్యముల యొక్క ఉపమానం కస్తూరి సుగంధాన్ని అమ్మువానికి, మరియు లోహకారుని (కమ్మరివాని) కొలిమి తిత్తులను ఊదు వానిని పోలి ఉన్నది. కస్తూరి సుగంధాన్ని అమ్మువాడు: అతడు నీకు కొద్ది సుగంధాన్ని ఉచితంగా ఇస్తాడు, లేదా నీవు అతడి నుండి కొద్ది సుగంధాన్ని కొనుక్కుంటావు, లేదా (అతని సాంగత్యములో గడిపిన కారణంగా) నీవు సుగంధాన్ని ఆస్వాదిస్తావు. లోహకారుని కొలిమి తిత్తులను ఊదువాడు: (కొలిమి నుండి నిప్పు రవ్వలు ఎగరడం వల్ల)

అతడు నీ వస్త్రాలను కాలుస్తాడు, లేదా నీవు అతడి నుండి అప్రియమైన వాసన చూస్తావు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు రకాల ప్రజలను గురించి ఉపమానము ఇస్తున్నారు.

మొదటి రకం: మంచి సహచరుడు లేక ఒక మంచి మిత్రుడు. అతడు అల్లాహ్ వైపునకు మరియు అల్లాహ్ ఇష్టపడే వాటి వైపునకు మార్గదర్శకం చేస్తాడు మరియు అల్లాహ్'కు విధేయుడై ఉండుటలో సహాయపడతాడు. అతని ఉపమానము కస్తూరి సుగంధాన్ని అమ్మువానిని పోలినది. అతడు నీకు కొద్ది సుగంధాన్ని ఉచితంగా ఇస్తాడు; లేదా వీలైతే అతని వద్దనుండి నీవు కొంత సుగంధ ద్రవ్యాన్ని కొనుక్కుంటావు; లేదా నీవు ఆ సుగంధాన్ని ఆస్వాదిస్తావు.

రెండవ రకం: చెడు సహచరుడు మరియు చెడు మిత్రుడు: ఇతడు అల్లాహ్ యొక్క మార్గమునుండి మళ్ళిస్తాడు; పాపకార్యములు చేయుటలో సహాయపడతాడు, నీవు అతని నుండి అసహ్యకరమైన ఆచరణలు చూస్తావు, అటువంటి వాడు నీ మిత్రుడు అయినందుకు మరియు నీ సహచరుడు అయినందుకు ప్రజలు నిన్ను నిందిస్తారు. అతడి ఉపమానము కొలిమిలో గాలితిత్తులు ఊదుతూ ఉండే కమ్మరివాని వంటిది. పైకి ఎగిరే నిప్పు రవ్వల కారణంగా అతడు నీ

వస్త్రాలను కాలుస్తాడు, లేదా అతని సమీపములో (అతని సాంగత్యములో) ఉన్న కారణంగా అతడి నుండి అప్రియమైన వాసనను చూస్తావు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. శ్రోతకు విషయం స్పష్టంగా అర్థమయ్యేలా చేయుటకు ఉపమానములు, ఉదాహరణలు ఉపయోగించ వచ్చును అని తెలియుచున్నది.
2. ఇందులో ధార్మికులు మరియు అల్లాహ్'కు విధేయులైన వారి సాంగత్యములో కూర్చొన వలెననే ప్రోత్సాహము; అలాగే అవినీతిపరులు మరియు చెడు నైతికత ఉన్నవారి నుండి దూరంగా ఉండాలనే హితబోధ ఉన్నాయి.

(3127)

(261) – عن أبي هريرة رضي الله عنه: أَنَّ رَجُلًا قَالَ لِلنَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: أَوْصِنِي، قَالَ: «لَا تَغْضَبْ» فَرَدَّدَ مِرَارًا قَالَ: «لَا تَغْضَبْ». [صحيح] - [رواه البخاري]

(261) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను "నాకు ఏమైనా బోధించండి" అని అడిగాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "కోపం తెచ్చుకోకు" (కోపానికి దూరంగా ఉండు) అని పలికారు. అతడు పలుమార్లు అదే

ప్రశ్నను అడిగాడు. ప్రతీ సారీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "కోపం తెచ్చుకోకు" (కోపానికి దూరంగా ఉండు) అని సమాధానమిచ్చారు.

[దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

సహాబాలలో ఒకరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను, తనకు ప్రయోజనం కలిగించే ఏదైనా విషయం వైపునకు మార్గదర్శకత్వం చేయమని కోరాడు. దానికి ఆయన "కోపం తెచ్చుకోకు (కోపానికి దూరంగా ఉండు)" అని అతణ్ణి ఆదేశించారు. దాని అర్థము తనను కోపానికి గురిచేసే ప్రతి కారణము నుండి దూరంగా ఉండమని, ఒకవేళ కోపం వచ్చినట్లయితే దానిని నియంత్రించు కోవాలని. అంతే గానీ, దానినే అంటిపెట్టుకుని ఉండి ఆ కోపంలో ఎవరినైనా చంపడమో, కొట్టడమో లేక అవమాన పరచడమో చేయరాదు అని అర్థము.

ఆ మనిషి తనకు ఏదైనా బోధించమనే తన అభ్యర్థనను పలుమార్లు పునరావృతం చేసాడు. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "కోపం తెచ్చుకోకు (కోపానికి దూరంగా ఉండు)" అనే తన ఆదేశానికి ఇంకేమీ జోడించలేదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో క్రోధానికి వ్యతిరేకంగా హెచ్చరిక ఉన్నది. క్రోధం అన్ని

రకాల చెడుల కలయిక అని, దాని నుండి దూరంగా ఉండడం అన్ని రకాల మేళ్ళ కలయిక అని తెలుస్తున్నది.

2. అల్లాహ్ కొరకు క్రోధానికి గురి కావడం అంటే అల్లాహ్ నిషేధించిన విషయాల ఉల్లంఘన జరిగినపుడు క్రోధానికి గురి కావడం. అది కొనియాడ దగినదే.
3. ఒకే విషయాన్ని పలుమార్లు పునరావృతంగా చెప్పడం అనేది, వినే వ్యక్తి ఆ విషయం యొక్క గాంభీర్యాన్ని, ప్రాముఖ్యతను గుర్తించే వరకు చేయడం కొన్ని సార్లు అవసరం అవుతుంది.
4. ఇందులో, తనకు మేలు జరిగే ఏదైనా విషయాన్ని బోధించమని ఒక జ్ఞానవంతుని అభ్యర్థించడం యొక్క ఘనత కనిపిస్తుంది.

(4709)

(262) – عن أبي هريرة رضي الله عنه أَنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «لَيْسَ الشَّدِيدُ بِالصُّرَعَةِ، إِنَّمَا الشَّدِيدُ الَّذِي يَمْلِكُ نَفْسَهُ عِنْدَ الْغَضَبِ». [صحيح] – [متفق عليه]

(262) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "బలశాలి అంటే ఇతరులను చిత్తు చేసేవాడు కాదు. వాస్తవానికి బలశాలి అంటే ఎవరైతే కోపం కలిగినపుడు, తనను తాను అదుపులో ఉంచుకుంటాడో అతడు".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ - అసలైన శక్తి లేక బలం అంటే అది శరీర దారుఢ్యం వలన కలిగేది కాదు లేక బలశాలి అంటే ఇతర బలశాలులను చిత్తు చేసేవాడు కాదు - అని వివరిస్తున్నారు. నిజానికి బలశాలి అంటే తీవ్రమైన కోపానికి లోనైనపుడు తనకు వ్యతిరేకంగా తానే పోరాడే వాడు, తనకు వ్యతిరేకంగా తానే శ్రమించేవాడు. ఎందుకంటే ఆ పోరాటం తనను తాను నియంత్రణలో ఉంచుకోవడం, తనను తాను అదుపులో ఉంచుకోవడం సాధ్యమయ్యేలా చేస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో తీవ్రమైన కోపానికి గురైనపుడు సహనం వహించడం, వివేకాన్ని, వివేచనను కోల్పోకుండా స్వీయ నియంత్రణ కలిగి ఉండడం యొక్క ఘనత తెలుస్తున్నది.
2. తీవ్రమైన కోపములో ఉన్నపుడు తనకు వ్యతిరేకంగా తానే పోరాడుట అనేది శత్రువుకు వ్యతిరేకంగా పోరాడుట కంటే కూడా ఘనమైన విషయం.
3. ఇస్లాంకు పూర్వం అజ్ఞాన కాలములో 'శక్తి' కి సంబంధించి ఉన్న భావనను ఇస్లాం ఒక ఉత్తమ నైతిక భావనలోనికి మార్చి వేసింది.

కనుక ఇస్లాం ప్రకారం శక్తిశాలి అయిన వ్యక్తి అంటే తనను తాను అదుపులో ఉంచుకునేవాడు, తనపై నియంత్రణను కోల్పోని వాడు.

4. కనుక 'కోపం' నుండి ముఖం త్రిప్పుకోవాలి, ఎందుకంటే కోపం ద్వారా వ్యక్తులకు, తద్వారా సమాజం మొత్తానికి కలిగించే నష్టం ఎక్కువ.

(5351)

(263) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرٍو رضي الله عنهما قال: قال رَسولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَرْبَعٌ مَنْ كُنَّ فِيهِ كَانَ مُنَافِقًا خَالِصًا، وَمَنْ كَانَتْ فِيهِ خَلَّةٌ مِنْهُنَّ كَانَتْ فِيهِ خَلَّةٌ مِنْ نِفَاقٍ حَتَّى يَدَعَهَا: إِذَا حَدَّثَ كَذَبَ، وَإِذَا عَاهَدَ غَدَرَ، وَإِذَا وَعَدَ أَخْلَفَ، وَإِذَا خَاصَمَ فَجَرَ». [صحيح] – [متفق عليه]

(263) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నాలుగు లక్షణాలు ఉన్నాయి, వాటిని కలిగి ఉన్నవాడు స్వచ్ఛమైన కపటుడు, మరియు వాటిలో ఒకటి ఉన్నవాడు దానిని వదులుకునే వరకు కపటత్వం యొక్క ఒక లక్షణం కలిగి ఉంటాడు: అతను మాట్లాడినప్పుడు, అతను అబద్ధం చెబుతాడు; అతను ఒడంబడిక చేసినప్పుడు, అతను దానిని విచ్ఛిన్నం చేస్తాడు; అతను వాగ్దానం చేసినప్పుడు, అతను దానిని ఉల్లంఘిస్తాడు; మరియు అతను

ఎవరితోనైనా వివాదం లోనికి దిగితే, అతను అనైతికంగా ప్రవర్తిస్తాడు."

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు లక్షణాలకు వ్యతిరేకంగా హెచ్చరించారు, ఒక ముస్లింలో ఈ నాలుగు లక్షణాలు కలిసి ఉంటే, ఈ లక్షణాల కారణంగా అతను కపటులను బలంగా పోలి ఉంటాడు. ప్రగాఢంగా ఈ లక్షణాలను కలిగి ఉన్నవారికి ఇది వర్తిస్తుంది, కానీ అరుదుగా ఉన్నవారు ఈ వర్గంలో చేర్చబడరు. అవి:

మొదటిది: అతను మాట్లాడేటప్పుడు, అతను ఉద్దేశపూర్వకంగా అబద్ధాలు చెబుతాడు మరియు అతడు తన మాటలలో సత్యవంతముగా ఎప్పుడూ ఉండడు.

రెండవది: అతను ఒడంబడిక చేస్తే, అతను దానిని నెరవేర్చడు, మరియు అతని సహచరుడికి ద్రోహం చేస్తాడు.

మూడవది: అతను వాగ్దానం చేస్తే, అతను దానిని నెరవేర్చడు మరియు దానిని ఉల్లంఘిస్తాడు.

నాల్గవది: అతను ఎవరితోనైనా వాదనకు దిగి, గొడవపడితే, అతని వాదన తీవ్రంగా ఉంటుంది, అతను సత్యం నుండి వైదొలగుతాడు, మరియు అతను దానిని తిరస్కరించడానికి మరియు దానిని చెల్లనిదిగా చేయడానికి కుతంత్రాలను పన్నుతాడు, మరియు అతను అబద్ధాలు

చెబుతాడు.

కపటత్వము అంటే, అది లోన ఉన్న దానికి వ్యతిరేకంగా బయటకు చూపడం. ఈ అర్థం ఈ లక్షణాలను కలిగి ఉన్న వ్యక్తిలో కనుగొనవచ్చు. అతని కపటత్వం అతనితో మాట్లాడే, అతడు వాగ్దానం చేసే, అతను వాదనకు దిగే మరియు అతడు ప్రజలలో ఏదైనా ఒడంబడిక చేసుకునే వారి పట్ల కనిపిస్తుంది. కపటవాది అంటే ఇస్లాంలో అని మాత్రమే కాదు. అతడు తన అవిశ్వాసాన్ని కప్పిపుచ్చుకుంటూ తన కపటత్వాన్ని చూపుతాడు. ఎవరైతే ఈ లక్షణాలలో ఒకదానిని కలిగి ఉంటారో, అతను దానిని విడిచిపెట్టే వరకు అతను కపటత్వం యొక్క ఒక లక్షణాన్ని కలిగి ఉంటాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. కపటత్వాన్ని గురించి భయపెట్టడానికి మరియు వాటిలో పడకుండా హెచ్చరించడానికి కపటుని యొక్క కొన్ని సంకేతాలను ఈ హదీథు వివరిస్తుంది.
2. ఈ హదీథు యొక్క లక్ష్యాలు: ఇందులో వివరించబడిన లక్షణాలు కపటత్వము యొక్క లక్షణాలు; ఈ లక్షణాలు కలిగి ఉన్న వ్యక్తి, ఈ లక్షణాలలో కపటుడిని పోలి ఉంటాడు, అతను అవిశ్వాసాన్ని దాచిపెట్టి ఇస్లాంను చూపించే కపటుడు అని కాదు, వారి గుణగణాలను, వారి నైతికతను కలిగి ఉంటాడు. దీనిని గురించి

ఇలా చెప్పబడింది: ఈ లక్షణాలు గాఢంగా కలిగి ఉండి, వాటి పట్ల అజాగ్రత్తగా ఉండి, వాటి విషయాన్ని తేలికగా తీసుకునే వ్యక్తికి ఇది ఆపాదించబడుతుంది. అటువంటి వ్యక్తి సాధారణంగా లోపభూయిష్టమైన విశ్వాన్ని కలిగి ఉంటాడు (నిఖార్సైన విశ్వాసాన్ని కలిగి ఉండడు).

3. ఇమాం అల్ ఘజాలీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ధార్మికత యొక్క మూలము మూడు విషయాలపై ఉంటుంది. వాక్కు, ఆచరణ మరియు సంకల్పము. కనుక ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబద్ధం ద్వారా వాక్కులో చోటు చేసుకునే చెడును, ద్రోహం చేయడం ద్వారా ఆచరణలో చోటు చేకునునే చెడును మరియు వాగ్దానాన్ని ఉల్లంఘించడం ద్వారా ఉద్దేశ్యము, సంకల్పములలో చోటు చేసుకునే చెడును ఎత్తి చూపారు. ఎందుకంటే వాగ్దానాన్ని ఉల్లంఘించడం అనేది, వాగ్దానన్ని రద్దు చేయదు, వాగ్దానం చేయునపుడే దానిని నెరవేర్చే సంకల్పము లేకపోయినట్లైతే. అయితే వాగ్దానాన్ని నెరవేర్చే దృఢసంకల్పము కలిగి ఉన్నప్పటికీ, తరువాత ఏదో జరిగి, పరిస్థితుల కారణంగానో, లేక చేసిన వాగ్దానం కంటే మంచి వికల్పము తోచిన కారణంగానో దానిని నెరవేర్చలేకపోతే అతనిపై 'కపటత్వము' యొక్క ఆరోపణ కానీ, దోషము కానీ ఉండవు.

4. కపటత్వం రెండు రకాలుగా ఉంటుంది: ధార్మికపరమైన కపటత్వము; ఇది తనను కలిగి ఉన్న వానిని ధర్మము (ఇస్లాం) నుండి బయటకు తీస్తుంది. ధార్మికపరమైన కపటత్వము అంటే బయటకు ఇస్లాంను కలిగి ఉన్నట్లు చూపుతూ, అవిశ్వాన్ని లోన దాచి పెట్టడం. ఇక రెండవది ఆచరణ పరమైన కపటత్వము; అంటే ఇది కపటులను వారి తీరుతెన్నులలో అనుకరించడం. ఇది తనను కలిగి ఉన్న వానిని ధర్మము (ఇస్లాం) నుండి బయటకు తీయదు. కానీ ఈ కపటత్వాన్ని కలిగి ఉండడం 'ఘోరమైన పాపము' లలో (కబాయిర్ లలో) ఒకటిగా పరిగణించబడుతుంది.
5. హాఫిజ్ ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఎవరైతే తన హృదయములో విశ్వాసము కలిగి ఉండి, మరియు అతడు తన నాలుకతో కూడా విశ్వాసవంతుడు అయినట్లైతే (మాటలలో కూడా విశ్వాసవంతుడే అయినట్లైతే), అతడు అవిశ్వాసి అని తీర్పు చేయబడదు, లేక అతడు శాశ్వతంగా నరకాగ్నిలో పడి ఉండే కపటుడుగా పరిగణించబడడు.
6. ఇమాం అన్నవవీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఉలెమాల ఒక సమూహం ఇలా అన్నారు: ఈ హదీథులో పేర్కొనబడిన కపటులు అంటే అర్థము – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఉన్న కపటులు. వారు తాము విశ్వాసము

స్వీకరించినాము అని విశ్వాసులము అని తమ విశ్వాసమును గురించి మాట్లాడినారు, కానీ వారు అబద్ధమాడినారు; ధర్మములో వారికి విధులు, బాధ్యతలు ఇవ్వబడినాయి, కానీ వారు ధర్మాన్ని మోసం చేసినారు; ధర్మానికి సంబంధించిన విషయాలలో మరియు ధర్మానికి సహాయపడతామని వారు ప్రమాణం చేసినారు, కానీ వారు ప్రమాణ భంగం చేసినారు; విభేదాలలో, గొడవలు, తగవులలో వారు అత్యంత అనైతికంగా ప్రవర్తించినారు.

(65124)

(264) – عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «لَيْسَ الْمُؤْمِنُ بِالطَّعَّانِ وَلاَ اللَّعَّانِ وَلاَ الفَاحِشِ وَلاَ البَذِيءِ». [صحيح] - [رواه الترمذي]

(264) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఒక విశ్వాసి అపవాది కాజాలడు (ఇతరులపై అపవాదులు మోపు వాడు), ఇతరులను శపించడు మరియు అనైతిక చర్యలకు పాల్పడడు లేదా సిగ్గుమాలిన పనులు చేయడు." [దృఢమైనది] - [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: పరిపూర్ణమైన విశ్వాసం కలిగిన ఒక విశ్వాసి యొక్క ప్రవృత్తి ఇలా ఉండదు – ఇతరులను వారి వంశం ఆధారంగా (కులం, మతం, ధర్మం ఆధారంగా) విమర్శించడం, లేదా శపించడం, లేదా తిట్లు తిట్టడం, మాటలలోగానీ లేక చేతలలో గానీ సిగ్గుమాలిన తనానికి పాల్పడడం. ఒక నిజమైన విశ్వాసి ఇవన్ని చేయడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. షరియత్ గ్రంథాలలో విశ్వాసి యొక్క విశ్వాసాన్ని తిరస్కరించడం, ప్రశ్నించడం అనేది హరాం కార్యాలకు పాల్పడడం, లేదా షరియత్ విధిగావించిన ఆచరణలను వదిలివేయుట కారణంగా మాత్రమే.
2. ఇందులో శరీరం లోని అంగాలను సంరక్షించుకోవాలనే హితబోధ ఉన్నది – ముఖ్యంగా నాలుకను.
3. అల్ సిందీ ఇలా అన్నారు: అపవాది (అపవాదులు మోపేవాడు), మరియు శపించేవాడు అనే పదాలు ఇక్కడ చాలా గంభీరమైన రూపంలో, అతిశయోక్తి రూపంలో చూస్తాము. అయితే ఇందులో ఒక సూచన ఉంది - ఎవరైతే దానికి అర్హులో వారి పట్ల అతిగా

కాకుండా కొద్దిగా 'అపవాదు' (లాగా అనిపించినా), లేక శాపనార్థాలైనా వాడినట్లైతే అది విశ్వాసి యొక్క లక్షణానికి హాని కలిగించదు.

(65869)

(265) – عن عبد الله بن عمر رضي الله عنهما قال: سَمِعَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلًا يَعِظُ أَخَاهُ فِي الْحَيَاءِ، فَقَالَ: «الْحَيَاءُ مِنَ الْإِيمَانِ». [صحيح] - [متفق عليه]

(265) – అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఒక వ్యక్తి తోటి సహోదరునితో 'వినయం, నమ్రత కలిగి ఉండు' అని అంటూ ఉండగా విన్నారు. అపుడు ఆయన ఇలా పలికారు "'అల్ హయా' (వినయము, నమ్రత) కలిగి ఉండుట విశ్వాసములో ఒక భాగము". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి తన సోదరుణ్ణి మరీ ఎక్కువ సిగ్గు పడరాదని అతడిని మందలించగా విన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అల్-హయా' కలిగి ఉండుట (స్వభావములో వినయము, నమ్రత కలిగి ఉండుట) విశ్వాసములోని భాగము అని, అది కేవలం మంచినే తోడుకుని వస్తుంది అని అతడికి వివరించినారు.

ప్రవృత్తిలో వినయము, నమ్రత కలిగి ఉండుట అనేది వికారము కలిగించే పనులనుండి దూరంగా ఉంచుతుంది, అందమైన పనులు చేయుటకు దారి తీస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మంచి చేయుట నుండి దూరంగా ఉంచే ప్రవృత్తి 'అల్ హయా' అనిపించుకోదు. అది మితిమీరిన సిగ్గు కావచ్చు, అసమర్థత, అసహాయత కావచ్చు లేక పిరికితనం కావచ్చు లేక త్వరగా తేల్చలేని ప్రవృత్తి కావచ్చు.
2. అల్లాహ్ కు సంబంధించి 'అల్ హయా' అంటే, ఆయన ఆదేశించిన వాటిని ఆచరించడం మరియు ఆయన నిషేధించిన వాటినుండి దూరంగా ఉండడం.
3. ప్రజలకు సంబంధించి 'అల్ హయా' అంటే వారిని గౌరవించడం, వారికి ఇవ్వవలసిన స్థానమును వారికి ఇవ్వడం, సాధారణంగా ప్రజలు వికారమైనవిగా భావించే వాటి నుండి దూరంగా ఉండడం.

(5478)

(266) – عن المِقدام بن معدي كرب رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «إِذَا أَحَبَّ الرَّجُلُ أَخَاهُ فَلْيُخْبِرْهُ أَنَّهُ يُحِبُّهُ». [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي في السنن الكبرى وأحمد]

(266) – మిఖ్'దామ్ బిన్ మ'అదీ కరిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఒక వ్యక్తి తన తోటి సోదరుడిని ప్రేమిస్తున్నట్లయితే, ఆ వ్యక్తి తను ప్రేమిస్తున్న విషయాన్ని అతనికి తెలియ జేయాలి". [దృఢమైనది]

వివరణ:

పరస్పరం విశ్వాసుల మధ్య ఉండే సంబంధాన్ని దృఢం గావించే మరియు వారి మధ్య ప్రేమను వ్యాపింప జేసే విషయాలలో ఒక దానిని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ హదీథులో వివరించినారు – అదేమిటంటే, ఒకవేళ ఎవరైనా తన సోదరుణ్ణి ప్రేమిస్తున్నట్లయితే, ఆ విషయాన్ని అతడికి తెలియ జేయటం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సర్వోన్నతుడైన అల్లాహ్ కొరకు మాత్రమే (ఇతరులపై) ప్రేమను కలిగి ఉండడం అనేది ఎంత ఘనత కలిగిన విషయమంటే, అది ఏ ప్రాపంచిక లాభమూ పొందడానికి అయి ఉండదు (అంటే అందులో ఎలాంటి స్వార్థమూ ఉండదు).
2. కనుక కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ఎవరినైనా ప్రేమిస్తున్నట్లయితే, వారికి ఆ ప్రేమను గురించి తెలియ జేయడం అభిలషణీయం – తద్వారా వారి మధ్య ప్రేమ, దగ్గరితనం

పెరుగుతుంది.

3. విశ్వాసుల మధ్య ప్రేమను విస్తరింప జేయడం విశ్వాసాన్ని, సహోదరత్వాన్ని దృఢపరుస్తుంది మరియు సమాజం విచ్ఛిన్నం కాకుండా, ముక్కలు ముక్కలుగా విడి పోకుండా కాపాడుతుంది.

(3017)

(267) – عن جابر بن عبد الله رضي الله عنهما عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «كُلُّ مَعْرُوفٍ صَدَقَةٌ». [صحيح] - [رواه البخاري من حديث جابر، ورواه مسلم من حديث حذيفة]

(267) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు "ప్రతి మంచి పని పుణ్యకార్యమే". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ప్రతి మంచి పని, లేక ఇతరులకు ప్రయోజనం కలిగేలా చేసిన ప్రతి కార్యము, అది మాటల ద్వారా కానీ లేక చేతల ద్వారా కానీ, అది పుణ్యకార్యమే అవుతుంది. దానికి పుణ్యము మరియు ప్రతిఫలము రెండూ ఉన్నాయి – అని తెలియజేస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సత్కార్యము అంటే ఒకరు మరొకరికి ధన సహాయం చేయడం లేక ఏదైనా దానం చేయడానికే పరిమితం కాదు. వాస్తవానికి మనిషి చేసే ప్రతి 'మంచి', అతడు పలికే మంచి మాటలు, ప్రజలకు సన్మార్గం వైపునకు అతడు చేసే మార్గ దర్శనం మొదలైనవి అన్నీ అందులో కలిసి ఉన్నాయి.
2. అందులో, ఇతరులకు ఉపకారము, అనుగ్రహము చేయాలనే, ప్రయోజనం కలిగించే కార్యములు చేయాలనే అబిలాష కూడా ఉన్నాయి.
3. సత్కార్యాన్ని చిన్నదిగా, అల్పమైనదిగా చూడరాదు, అది ఎంతో తేలికగా చేయదగినది అయినా సరే.

(5346)

(268) – عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «كُلُّ سُلاَمَى مِنَ النَّاسِ عَلَيْهِ صَدَقَةٌ، كُلَّ يَوْمٍ تَطْلُعُ فِيهِ الشَّمْسُ يَعْدِلُ بَيْنَ الِاثْنَيْنِ صَدَقَةٌ، وَيُعِينُ الرَّجُلَ عَلَى دَابَّتِهِ فَيَحْمِلُ عَلَيْهَا أَوْ يَرْفَعُ عَلَيْهَا مَتَاعَهُ صَدَقَةٌ، وَالكَلِمَةُ الطَّيِّبَةُ صَدَقَةٌ، وَكُلُّ خُطْوَةٍ يَخْطُوهَا إِلَى الصَّلاَةِ صَدَقَةٌ، وَيُمِيطُ الأَذَى عَنِ الطَّرِيقِ صَدَقَةٌ».

[صحيح] - [متفق عليه]

(268) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు. "మానవుల శరీరంలో ప్రతి కీలు కొరకు, సూర్యుడు ఉదయించే దినాలలోని ప్రతి దినమూ, ఒక దానము (చేయవలసి) ఉంది. ఇద్దరు వ్యక్తుల మధ్య న్యాయం చేయడం ఒక దానం అవుతుంది; ఒక వ్యక్తికి అతని వాహనం విషయములో – అతడు దాని పైకి ఎక్కుటలో గానీ, లేక అతని ప్రయాణ సామాగ్రిని వాహనం పైకి చేరవేయుటలోగానీ సహాయపడుట ఒక దానం అవుతుంది; ఒక మంచి మాట దానం అవుతుంది; జమా'అత్ తో సలాహ్ (నమాజు) ఆచరించుటకు వేసే ప్రతి అడుగూ దానం అవుతుంది; మరియు మార్గం నుండి హానికరమైన వస్తువులను తొలగించడం అనేది ఒక దానం అవుతుంది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, యుక్తవయస్సుకు చేరుకున్న ప్రతి ముస్లిం తన శ్రేయస్సు కొరకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు స్వచ్ఛందంగా కృతజ్ఞతలు తెలుపుతూ తన ఎముకలలోని కీళ్ల సంఖ్యకు బదులు ప్రతిరోజూ ఒక్కో కీలుకు ఒక దానం ఇవ్వాలని వివరించారు; ఎందుకంటే ఆయన తన ఎముకలను ముడుచుకునేలా మరియు విస్తరించగలిగేలా కీళ్ళుగా చేసాడు గనుక. మరియు ఈ దానము మంచి పనులు చేయడం వల్ల పూర్తి అవుతుంది; ఇది ధనాన్ని దానంగా

ఇవ్వడంపై ఆధారపడి ఉండదు; మంచిపనులు అంటే ఉదాహరణకు: ఇద్దరు వ్యక్తుల మధ్య, లేక రెండు వర్గాల మధ్య న్యాయం చేయడం, వారి మధ్య సయోధ్య కుదర్చడం – అది దానం అవుతుంది. తన వాహనం పైకి ఎక్కలేని వ్యక్తిని, అతడి వాహనం పైకి చేర్చుట, లేక అతని ప్రయాణ సామాగ్రిని ఎత్తి వాహనంపై పెట్టుట వంటివి కూడా దానంగా పరిగణించబడతాయి. ఒక మంచి మాట, అల్లాహ్ యొక్క స్మరణలో ఒక స్మరణ వాక్యమును పలుకుట, దుఆ చేయుట, మరియు సలాం చేయుట – మొదలైనవన్నీ దానములే. అలాగే సలాహ్ (నమాజు) ఆచరించుట కొరకు నీవు వేసే ప్రతి అడుగు కూడా ఒక దానమే అవుతుంది. ఇంకా మార్గము నుండి ప్రమాదకరమైన మరియు హానికరమైన వస్తువులను తొలగించడం కూడా దానమే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. మానవ ఎముకల నిర్మాణం మరియు వాటి సమగ్రత ప్రతి ఒక్కరిపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క గొప్ప ఆశీర్వాదాలలో ఒకటి, కాబట్టి ఆ ఆశీర్వాదానికి కృతజ్ఞతతో ఉండటానికి ప్రతి ఎముకకు దాని తరపు దానం చేయుట అవసరం.
2. ఆ ఆశీర్వాదాల కొనసాగింపు కోసం ప్రతిరోజు మనం కృతజ్ఞత చూపడాన్ని కొనసాగించాలనే ప్రోత్సాహం ఉన్నది.

3. అలాగే ఇందులో ప్రతిరోజూ స్వచ్ఛంద ఆరాధనలు (నవాఫిల్) మరియు దాతృత్వ చర్యలను కొనసాగించాలి అని ప్రోత్సహించడం కనిపిస్తుంది.
4. ఇందులో ఇద్దరు వ్యక్తుల మధ్య సయోధ్య కుదర్చడం అనే ఆచరణ యొక్క ఘనత తెలియుచున్నది.
5. అలాగే, ఈ హదీసులో మనిషి తన సహోదరునికి సహాయం చేయాలి అనే హితబోధ ఉన్నది. ఎందుకంటే అతనికి సహాయం చేయడం దానం గా పరిగణించబడుతుంది.
6. జమా'అత్ తో సలాహ్ (నమాజు) ఆచరించాలని, అందుకు మస్జిదులకు కాలినడకన వెళ్ళాలని, ఆ విధంగా మస్జిదులను నిండుగా ఉండేలా చేయాలని – ఈ హదీథులో హితబోధ ఉన్నది.
7. అలాగే ఈ హదీసులో ముస్లిములు నడిచే కాలిబాటల, రహదారుల నుండి ప్రమాదము కలిగించే మరియు హాని కలిగించే వస్తువులను తొలగించడం ద్వారా వాటిని గౌరవించాలనే ఆదేశం ఉన్నది.

(4568)

(269) – عَنْ أَبِي بَرْزَةَ الأَسْلَمِيِّ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «لَا تَزُولُ قَدَمَا عَبْدٍ يَوْمَ القِيَامَةِ حَتَّى يُسْأَلَ عَنْ عُمُرِهِ فِيمَا أَفْنَاهُ، وَعَنْ عِلْمِهِ فِيمَ فَعَلَ، وَعَنْ مَالِهِ مِنْ أَيْنَ اكْتَسَبَهُ وَفِيمَ أَنْفَقَهُ، وَعَنْ جِسْمِهِ فِيمَ أَبْلَاهُ». [صحيح] - [رواه الترمذي]

(269) – అబూ బర్జహ్ అల్ అస్లమీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "పునరుత్థాన దినము నాడు, కొన్ని విషయాలను గురించి ప్రశ్నించనంత వరకు, మానవుడి కాళ్ళు అతడు నిలుచుని ఉన్నచోటు నుండి ఏమాత్రమూ కదలవు – అతడి జీవితాన్ని గురించి – అతడు దానిని ఎందులో గడిపినాడు అని; అతడి జ్ఞానాన్ని గురించి – అతడు దానిని ఏ విధంగా ఉపయోగించినాడు అని; అతడి సంపదను గురించి – ఎక్కడి నుండి సంపాదించినాడు అని, మరియు దానిని ఎక్కడ ఖర్చు చేసినాడు అని; మరియు అతడి శరీరాన్ని గురించి – అతడు దానిని ఏ విధంగా పరిసమాప్తి గావించినాడు (ఏ విధంగా ఉపయోగించినాడు) అని. [దృఢమైనది] - [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: పునరూత్థాన దినమున ప్రజలలో ఏ ఒక్కరు కూడా తమ తమ స్థానాల నుండి – వారిని కొన్ని విషయాల గురించి ప్రశ్నించబడే దాకా – స్వర్గం వైపునకు లేదా నరకం వైపునకు ఒక్క అడుగు కూడా కదపలేరు.

మొదటిది: అతడి జీవితాన్ని గురించి – అతడు ఎలా గడిపాడు మరియు దేనిలో అంతం చేశాడు?

రెండవది: అతడి జ్ఞానాన్ని గురించి – అతడు జ్ఞానాన్ని కేవలం అల్లాహ్ (యొక్క కరుణా కటాక్షాల) కొరకు మాత్రమే ఆర్జించినాడా? ఆర్జించిన జ్ఞానము ప్రకారం ఆచరించినాడా? మరియు ఆ జ్ఞానాన్ని అర్హులకు చేరవేసినాడా?

మూడవది: అతడి సంపద గురించి: ఎక్కడినుండి సంపాదించినాడు? అది ధర్మబద్ధంగా ఆర్జించినదా లేక అధర్మంగా ఆర్జించినదా? ఆ సంపదను దేనిపై ఖర్చు చేసినాడు? అల్లాహ్ ఇష్టపడే వాటిపై ఖర్చు చేసినాడా లేక అల్లాహ్ కు అయిష్టమైన వాటిపై ఖర్చు చేసినాడా?

నాలుగవది: అతడి శరీరము, శక్తి, ఆరోగ్యము మరియు యవ్వనం గురించి: అతడు వాటిని ఏవిధంగా వినియోగించినాడు మరియు వాటిని ఏవిధంగా ఉపయోగించినాడు?

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను సంతోషపెట్టే కార్యాలలో జీవితాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇందులో ప్రోత్సాహం ఉంది.
2. అల్లాహ్ తన దాసులపై కురిపించే శుభాలు ఎన్నో ఉన్నాయి. ఆయన తన ప్రతి దాసుడిని తాను ప్రసాదించిన శుభాలను గురించి ప్రశ్నిస్తాడు. అందుకని ఆ శుభాలను ప్రతి ఒక్కరూ అల్లాహ్ ఇష్టపడే విషయాలలోనే వినియోగించాలి.

(4950)

(270) – عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «السَّاعِي عَلَى الأَرْمَلَةِ وَالمِسْكِينِ، كَالْمُجَاهِدِ فِي سَبِيلِ اللَّهِ، أَوِ القَائِمِ اللَّيْلَ الصَّائِمِ النَّهَارَ». [صحيح] - [متفق عليه]

(270) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం , "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "ఎవరైతే వితంతువు యొక్క మరియు అక్కరగొన్న వాని యొక్క (మిస్కీన్ యొక్క) మంచిచెడ్డలు చూసుకుంటాడో అతడు అల్లాహ్ మార్గములో జిహాదు చేసిన వానితో (అల్లాహ్ మార్గములో శ్రమించిన వానితో) సమానము." అబీ హురైరహ్ (రదియల్లాహు అన్హు) కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "లేక ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "(నిరంతరం) రాత్రి అంతా నమాజులో గడిపి, ఉదయం ఉపవాసములు పాటించే వానితో సమానము." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుతున్నారు: ఒక వితంతువు - ఆమె భర్త చనిపోయాడు, ఆమె మంచి చెడ్డలు చూడడానికి ఆమె తరపున ఎవరూ లేరు – అటువంటి వితంతువు యొక్క, మరియు నిరుపేదలు, అక్కరలు గల పేదవారు – ఇటువంటి వారి యొక్క మంచిచెడ్డలు, కేవలం అల్లాహ్ నుంచి మాత్రమే ప్రతిఫలం ఆశిస్తూ, ఎవరైతే చూస్తారో, అందు కొరకు వారిపై ఖర్చు

చేస్తారో, అటువంటి వాడు ప్రతిఫలములో అల్లాహ్ మార్గములో జిహాద్ చేసిన వానికి (శ్రమించిన వానికి), లేదా రాత్రుళ్ళు తహజ్జుద్ నమాజులో గడిపినా అలుపు లేకుండా, ఇఫ్తార్ లేకుండా ఉపవాసం పాటించేవానితో సమానం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో పేదలు మరియు బలహీనులు, అక్కరలు గలవారి పట్ల సామరస్యత, సానుభూతి కలిగి ఉండుట, వారికి సహకరించుట మొదలైన మంచి అలవాట్లు అలవర్చుకోవాలనే సందేశం, ప్రోత్సాహం ఉన్నాయి.
2. "ఇబాదత్"లో (ఆరాధనలో) మంచి పనులు చేయుట కూడా ఒక భాగము. మరియు ఎవరూ దిక్కు లేని వితంతువుకు మరియు నిరుపేదలకు సహాయం చేయుట, వారి బాగోగులు చూసుకొనుట కూడా ఒక ఇబాదతే (ఆరాధనే).
3. ఇబ్నె హుబైరహ్ ఇలా అన్నారు: "ఇందులోని భావం ఏమిటంటే - ఆ వ్యక్తి కొరకు సర్వోన్నతుడైన అల్లాహ్ ఒక ఉపవాసి యొక్క, ఒక ముజాహిద్ యొక్క మరియు ఒక నిరంతరం తహజ్జుద్ పఠించే వాని యొక్క – ఈ ముగ్గురి ప్రతిఫలాలను జమ చేసి ఇస్తున్నాడు. ఎందుకంటే అతడు వితంతువుకు ఆమె కోల్పోయిన భర్త స్థానములో నిలబడుతున్నాడు, పేదలు, నిరుపేదలు,

అక్కరలు గలవారు – తమ అవసరాల కొరకు తామే నిలబడలేని స్థితిలో ఉన్న అసహాయులు, అటువంటి వారికొరకు, అతడు తన శక్తిని ఖర్చు పెడుతున్నాడు, శ్రమించి సంపాదించిన సంపదను ఖర్చు పెడుతున్నాడు, అందుకని అతని ప్రతిఫలం – నిరంతరం ఉపవాసాలు పాటించే వాని ప్రతిఫలానికీ, నిరంతరం తహజ్జుద్ పఠించే వాని ప్రతిఫలానికీ, మరియు అల్లాహ్ మార్గములో జిహాద్ చేసిన వాని (శ్రమించిన వాని) ప్రతిఫలానికీ సమానము.

(3135)

(271) – عن أبي هريرة رضي الله عنه عن رسولِ الله صلى الله عليه وسلم قال: «مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيَقُلْ خَيْرًا أَوْ لِيَصْمُتْ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيُكْرِمْ جَارَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيُكْرِمْ ضَيْفَهُ». [صحيح] - [متفق عليه]

(271) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “అల్లాహ్’ను మరియు అంతిమ దినమును విశ్వసించే వారు ఎవరైనా సరే, (పలికితే) మంచి మాటలే పలకాలి లేదా మౌనంగా ఉండాలి. అలాగే అల్లాహ్’ను మరియు అంతిమ దినమును విశ్వసించే వారు ఎవరైనా సరే, తన పొరుగు వాని పట్ల ఔదార్యము, ఉదార వైఖరి కలిగి ఉండాలి. అలాగే అల్లాహ్’ను మరియు అంతిమ దినమును విశ్వసించే వారు ఎవరైనా

సరే, తన అతిథికి (వీలైనంతలో) ఆదరపూర్వకం గా అతిథి సత్కారాలు చేయాలి". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా వివరిస్తున్నారు: అల్లాహ్ ను మరియు అంతిమ దినమును విశ్వసించుట – దాసుడు చివరికి మరలవలసినది ఈ రెండు విషయాల వైపునకే. అక్కడ అతని విశ్వాసము మరియు ఆచరణల ఆధారంగా అతనికి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. కనుక ఎవరైతే అల్లాహ్ ను మరియు అంతిమ దినమును విశ్వసిస్తారో, వారు ఈ లక్షణాలు కలిగి ఉండాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్బోధిస్తున్నారు.

మొదటిది: మంచి మాటలు పలుకుట/మాట్లాడుట: ఇందులో అల్లాహ్ నామమును స్మరించుట, ఉదాహరణకు 'తహ్లీల్' (లా ఇలాహ ఇల్లాల్లాహ్), 'తక్బీర్' (అల్లాహు అక్బర్), 'తమ్'హీద్' (అల్-హందులిల్లాహ్) మొదలైనవి, మంచి చేయమని ఉద్బోధించుట, ఆదేశించుట, చెడు నుండి ఆపుట, నిరోధించుట, అలాగే, వ్యక్తుల మధ్య సయోధ్య కుదుర్చుట, వారికి సన్మార్గము వైపునకు మార్గదర్శనం చేయుట మొదలైనవన్నీ ఉన్నాయి. ఒకవేళ అతడు ఇది చేయలేకపోతే, అపుడు అతడు కనీసం మౌనంగానైనా ఉండాలి, ఎవరికీ హాని, నష్టము కలిగించే రీతిలో మాట్లాడకుండా తన నాలుక పట్ల జాగ్రత్త వహించాలి.

రెండవది: పొరుగు వానిని గౌరవించుట: అతనికి నష్టము కలిగించరాదు. అతని పట్ల గౌరవము, ఔదార్యము కలిగి ఉండాలి.

మూడవది: మిమ్మల్ని చూడడానికి మీ ఇంటికి వచ్చిన అతిథిని గౌరవించాలి: అతిథుల పట్ల ఆదరణ, గౌరవము కలిగి ఉండాలి, వారికి వీలైనంతలో తగిన విధంగా అతిథి సత్కారాలు చేయాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అన్ని రకాల 'మంచికి' మూలము అల్లాహ్ నందు మరియు అంతిమ దినము నందు సంపూర్ణ విశ్వాసము కలిగి ఉండుట. అటువంటి విశ్వాసము 'మంచి' చేయుటకు ప్రేరణ కలిగిస్తుంది.
2. ఇందులో నాలుక వలన కలిగే చెడు, చెరుపు, హాని, నష్టముల గురించి హెచ్చరిక ఉన్నది.
3. ఇస్లాం – ఐకమత్యము, ఆత్మీయత, కరుణ మరియు ఔదార్యముల ధర్మము.
4. ఈ లక్షణాలు 'విశ్వాసము' మరియు కీర్తించదగిన 'సభ్యత' యొక్క అనేక శాఖలలో కొన్ని.
5. అతిగా మాట్లాడుట అనేది అప్రియమైన విషయాల వైపునకు లేదా నిషేధించబడిన విషయాల వైపునకు దారి తీస్తుంది. కనుక 'మంచి' తప్ప మరేమీ మాట్లాడకుండా ఉండుటలోనే సాఫల్యము ఉన్నది.

(5437)

(272) – عن أبي ذر رضي الله عنه قال: قال لي النَّبيُّ صلى الله عليه وسلم: «لَا تَحْقِرَنَّ مِنَ الْمَعْرُوفِ شَيْئًا، وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلْقٍ». [صحيح] - [رواه مسلم]

(272) – అబూజర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు – "సత్కార్యాలలో దేనినీ అల్పమైనదిగా భావించకండి; అది మీ సహోదరుణ్ణి చిరునవ్వు ముఖంతో, ఉల్లాసంగా కలవడమైనా సరే". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – సత్కార్యాలు చేయుటను గురించి ఉద్బోధిస్తున్నారు. సత్కార్యము ఎంత చిన్నదైనా దానిని అల్పమైనదిగా భావించరాదు. అందులో మనం ఎవరినైనా కలిసినపుడు వారిని ఉల్లాసంగా, చిరునవ్వు ముఖంతో పలుకరించడం, ఒక ముస్లిం సహోదరుని ముఖం పై ఉల్లాసం, సంతోషం, చిరునవ్వు చూడడం ఉన్నాయి. కనుక ప్రతి ముస్లిం తమ తోటి వారిని, తమ సహోదరులను పలుకరించునపుడు వీటిని ధ్యానంలో ఉంచుకోవాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – విశ్వాసుల మధ్య ప్రేమ, అభిమానాలు, మరియు ఒకరినొకరు కలిసినపుడు ఆహ్లాదంగా, చిరునవ్వుతో కలవడం – వాటి ప్రాముఖ్యత, ఘనత తెలుస్తున్నాయి.

2. ఇందులో షరియత్ యొక్క సమగ్రత, విశ్వాసుల మధ్య ఐకమత్యం, వారందరూ ఒక్కటిగా ఉండుటకు సరియైన మార్గదర్శకత్వానికి అవసరమైన ప్రతి విషయాన్ని వారికి పొందుపర్చడం మనకు కనిపిస్తున్నాయి.
3. సత్కార్యము చేయుట వైపునకు ఇందులో మనకు ఉద్బోధ కనిపిస్తున్నది, అది ఎంత చిన్నదైనా సరే.
4. ముస్లిములు ఎల్లప్పుడూ తమ సహోదరులను సంతోషంగా చూడాలనే అభిలాష కలిగి ఉండుటకు, వారి మధ్య ప్రేమ, అభిమానాలు పెంపొందేలా చేయుటకు ఉద్బోధ ఉన్నది.

(5348)

(273) – عَنْ عَبْدِ اللهِ بنِ مَسعُودٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «عَلَيْكُمْ بِالصِّدْقِ، فَإِنَّ الصِّدْقَ يَهْدِي إِلَى الْبِرِّ، وَإِنَّ الْبِرَّ يَهْدِي إِلَى الْجَنَّةِ، وَمَا يَزَالُ الرَّجُلُ يَصْدُقُ وَيَتَحَرَّى الصِّدْقَ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ صِدِّيقًا، وَإِيَّاكُمْ وَالْكَذِبَ، فَإِنَّ الْكَذِبَ يَهْدِي إِلَى الْفُجُورِ، وَإِنَّ الْفُجُورَ يَهْدِي إِلَى النَّارِ، وَمَا يَزَالُ الرَّجُلُ يَكْذِبُ وَيَتَحَرَّى الْكَذِبَ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ كَذَّابًا». [صحيح] - [متفق عليه]

(273) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "సత్యసంధతకు కట్టుబడి ఉండండి; నిశ్చయంగా సత్యసంధత ధార్మికతకు, ధర్మబద్ధతకు దారితీస్తుంది; మరియు నిశ్చయంగా

ధర్మబద్ధత స్వర్గానికి దారి తీస్తుంది. ఒక వ్యక్తి నిత్యము సత్యమునే పలుకుతూ, సత్యమును పలకడానికే కష్టపడుతూ ఉంటాడు, చివరికి అతడు అల్లాహ్ వద్ద సత్యసంధులలో నమోదు చేయబడతాడు. మరియు అసత్యం పట్ల జాగ్రత్తగా ఉండండి. నిశ్చయంగా అసత్యము దుర్నీతికి, అధర్మానికి దారి తీస్తుంది. మరియు నిశ్చయంగా అధర్మము నరాగ్నికి దారితీస్తుంది. ఒక వ్యక్తి నిత్యము అసత్యమునే పలుకుతూ, అసత్యమును పలకడానికే కష్టపడుతూ ఉంటాడు, చివరికి అతడు అల్లాహ్ వద్ద అబద్ధాలకోరుగా నమోదు చేయబడతాడు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యం పలకమని ఆజ్ఞాపించారు మరియు దానికి కట్టుబడి ఉండటం నిరంతర సత్కార్యాలకు దారి తీస్తుంది అని తెలియజేసారు. నిలకడగా మంచిపనులు చేయడం అనేది చేసే వ్యక్తిని స్వర్గానికి చేరుస్తుంది మరియు అతను రహస్యంగానూ మరియు బహిరంగంగానూ సత్యాన్ని అవలంబిస్తూనే ఉంటాడు. అటువంటి వ్యక్తి అత్యంత సత్యవంతునిగా ముద్ర వేయబడటానికి అర్హుడు అవుతాడు. ఇది సత్యసంధత యొక్క పరాకాష్ఠ. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అసత్యం పలుకుట పట్ల మరియు తప్పుడు మాటలు మాట్లాడుట పట్ల హెచ్చరించారు. ఎందుకంటే అది ధర్మం నుండి

వైదొలగడానికి మరియు చెడు, అవినీతి మరియు పాపపు పనులకు పాల్పడడానికి దారి తీస్తుంది; చివరికి నరకాగ్నికి దారి తీస్తుంది. అతడు నిరంతరం అసత్యమునే పలుకుతూ ఉంటాడు, చివరికి అతడు అల్లాహ్ వద్ద అబద్ధాలకోరులలో ఒకనిగా నమోదు చేయబడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. నిజాయతీ అనేది ఒక గొప్ప లక్షణం, దీనిని నిరంతర సాధన మరియు పోరాటం ద్వారా పొందుతారు, ఎందుకంటే అలాంటి వ్యక్తి నిజాయితీనే కోరుకుంటాడు, నిజాయితీగా ఉండడాన్నే కోరుకుంటాడు, నిజాయితీ అతని స్వభావం మరియు అతని తత్వము అయ్యే వరకు అతని సాధన కొనసాగుతూనే ఉంటుంది. అందువల్ల అతను అల్లాహ్ వద్ద నిజాయితీపరులలో మరియు ధర్మబద్ధులలో నమోదు చేయబడతాడు.
2. అసత్యం పలకడం అనేది ఒక ఖండించదగిన మరియు నిందనీయమైన లక్షణం. దానిని కలిగిన వ్యక్తి, సుదీర్ఘ అభ్యాసం ద్వారా దానిని పొందుతాడు. చివరికి అది అతని లక్షణం మరియు స్వభావంగా మారుతుంది. అసత్యం అతని మాటలలో మరియు అతని చర్యలలో భాగమైపోతుంది. చివరికి అతడు అల్లాహ్ వద్ద అబద్ధాలకోరులలో ఒకనిగా నమోదు చేయబడతాడు
3. సత్యసంధత అనేక విషయాలతో సంబంధం కలిగి ఉంటుంది.

సత్యసంధత నాలుకతో సంబంధం కలిగి ఉంటుంది, అది అసత్యానికి వ్యతిరేకమై ఉంటుంది; సత్యసంధత సంకల్పాలతో సంబంధం కలిగి ఉంటుంది, సంకల్పములో సత్యవంతంగా ఉండడం నిజాయితీని సూచిస్తుంది; మంచిని చేయాలనే సంకల్పము దాని పట్ల దృఢత్వానికి, నిబద్ధతకు దారి తీస్తుంది. ఆచరణలలో నిజాయితీ - ఇది తక్కువలో తక్కువగా వ్యక్తి యొక్క అంతర్గత మరియు బాహ్య స్వభావాలలో సరళతకు సత్యవంతంగా ఉండుటకు దారి తీస్తుంది; మరియు వివిధ పరిస్థితులలో సత్యవంతంగా ఉండడం – ఉదాహరణకు భయం, ఆశపడుట మొదలైన విషయాలలో సత్యవంతంగా, నిజాయితీగా ఉండడం. ఎవరైతే ఈ లక్షణాలు కలిగి ఉంటాడో అతడు అత్యంత సత్యవంతుడు; వీటిలో కొన్ని లక్షణాలు కలిగి ఉన్నవాడు సత్యవాది.

(5504)

(274) – عن جرير بن عبد الله رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ لَا يَرْحَمِ النَّاسَ لَا يَرْحَمْهُ اللهُ عَزَّ وَجَلَّ». [صحيح] - [متفق عليه]

(274) – జరీర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే జనులపై కరుణ చూపడో మహోన్నతుడూ, సర్వ శక్తిమంతుడూ అయిన అల్లాహ్ అటువంటి వానిపై కరుణ చూపడు". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ప్రజలపై కరుణ చూపని వానిపై సర్వోన్నతుడైన అల్లాహ్ కూడా కరుణ చూపడు అని వివరిస్తున్నారు. కనుక దాసుడు అల్లాహ్ యొక్క సృష్టితాలపై కరుణ చూపడం అనేది, సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క కరుణ పొందే మార్గాలలో అత్యుత్తమమైన మార్గము.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'కరుణ చూపుట' అనేది భూమిపై జీవించే జీవరాసులన్నింటికీ అవసరమైనదే. కానీ ఇందులో 'జనులు' ప్రత్యేకంగా పేర్కొన బడినారు (వారి పై కరుణ చూపడం ప్రత్యేకంగా పేర్కొనబడింది). అది గమనించ వలసిన విషయం.
2. అల్లాహ్ అనంత కరుణామయుడు. మరియు కరుణ కలిగి యున్న తన దాసులపై, అతని ఆచరణలను బట్టి ఆయన అతనిపై కరుణ చూపుతాడు.
3. ప్రజల పట్ల కరుణ కలిగి ఉండుటలో వారికి మంచి చేయుట, వారి నుండి చెడును, కీడును దూరం చేయుట, వారిని గౌరవించుట, ఆదరించుట మొదలైనవి అన్నీ ఉన్నాయి.

(5439)

(275) – عن عبد الله بن عمرو رضي الله عنهما أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قال: «الرَّاحِمُونَ يَرْحَمُهمُ الرَّحمَنُ، ارحَمُوا أَهْلَ الأَرْضِ يَرْحَمْكُم مَن فِي السَّمَاءِ». [صحيح] – [رواه أبو داود والترمذي وأحمد]

(275) – అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "కరుణ చూపే వారిపై, అనంత కరుణాప్రదాత (అర్రహ్మాన్) కరుణ చూపుతాడు; కనుక భూమిపై ఉన్నవారిపై కరుణ చూపండి, ఆకాశంలో ఉన్నవాడు మీపై కరుణ చూపుతాడు." [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు – ఎవరైతే ఇతరులపై కరుణ చూపుతారో, వారిని అనంత కరుణాప్రదాత, ప్రతిదాన్నిఆవరించి ఉన్న తన కరుణతో కరుణిస్తాడు – అది ఒక పరిపూర్ణ ప్రతిఫలం.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భూమిపై ఉన్న ప్రతి ఒక్కరిపై కరుణ చూపమని ఆదేశిస్తున్నారు – మనుషులు, పశువులు, పక్షులు మరియు సృష్టిలోని ప్రతి జాతి సృష్టితాలు అన్నింటిపైనా. దానికి ప్రతిఫలం – ఆకాశాలపై ఉన్న అల్లాహ్ మీపై కరుణ చూపుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇస్లాం ధర్మము, ఒక శాంతి పూర్వకమైన, కరుణా పూరితమైన ధర్మము; అది సంపూర్ణంగా అల్లాహ్ కు విధేయత చూపుట, మరియు సృష్టిలోని సృష్టితాలన్నింటిపై కరుణ చూపుట అను విషయాలపై నిలిచి ఉన్నది.
2. సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడూ అయిన అల్లాహ్ అనంత కరుణామయుడు అనే గుణలక్షణముతో కీర్తించబడినాడు. పరమ పవిత్రుడైన అల్లాహ్ అనంత కరుణాప్రధాత, అపార కృపాశీలుడు. ఆయనే తన దాసులను కరుణిస్తాడు.
3. ప్రతిఫలము ఆచరణలకు తగినట్లుగా ఉంటుంది. కనుక కరుణ చూపే వారిని అల్లాహ్ కరుణించుగాక.

(8289)

(276) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرٍو رَضِيَ اللَّهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «الْمُسْلِمُ مَنْ سَلِمَ الْمُسْلِمُونَ مِنْ لِسَانِهِ وَيَدِهِ، وَالْمُهَاجِرُ مَنْ هَجَرَ مَا نَهَى اللَّهُ عَنْهُ».

[صحيح] - [متفق عليه]

(276) – అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ రజియల్లాహు అన్హుమా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ముస్లిం ఎవరంటే – ఎవరి నాలుక నుండి మరియు చేతి నుండి తోటి ముస్లిములు సురక్షితంగా ఉంటారో; మరియు 'ముహాజిరు' (అల్లాహ్ మార్గములో

మరో ప్రదేశానికి వలస వెళ్ళిన వ్యక్తి) ఎవరంటే – ఎవరైతే అల్లాహ్ నిషేధించిన వాటిని వదలివేస్తాడో." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

సహచర ముస్లింలు ఎవరి నాలుక నుండి అయితే సురక్షితంగా ఉంటారో, అతడే నిజమైన మరియు పరిపూర్ణమైన ముస్లిం అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో తెలియజేస్తున్నారు. అతను వారిని అవమానించడు, తిట్టడు లేదా వెన్నుపోటు పొడవడు మరియు తన నాలుకతో వారిని బాధించడు. అలాగే సహచర ముస్లిములు అతని చేతి నుండి కూడా సురక్షితంగా ఉంటారు – అంటే అతడు వారిపై దాడి చేయడు, వారి సంపదలను అన్యాయంగా, అధర్మంగా కబళించడు; లేక ఆవిధమైన ఏ పనీ చేయడు. అలాగే 'ముహాజిరు' అంటే అల్లాహ్ నిషేధించిన వాటన్నింటినీ వదలివేసే వాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. భౌతికంగా లేదా నైతికంగా ఇతరులకు హాని కలిగించకుండా ఉండటం ద్వారా మాత్రమే ఇస్లాం యొక్క పరిపూర్ణత సాధించబడుతుంది.
2. ఈ హదీసులో నాలుక మరియు చేయి ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి - వాటి వల్ల జరిగే అనేక తప్పులు మరియు

హాని కారణంగా. చాలా చెడులు వాటి నుంచే వస్తాయి.

3. ఇందులో చెడును వదలివేయాలనే, మరియు అల్లాహ్ ఆదేశాలను శిరసావహించాలనే హితబోధ ఉన్నది.
4. అల్లాహ్ యొక్క హక్కులను మరియు తోటి ముస్లిముల యొక్క హక్కులను ఎవరైతే నెరవేరుస్తారో వారే ఉత్తములైన ముస్లిములు.
5. 'దాడి చేయుట' అనేది మాటల ద్వారా లేక చేతల ద్వారా – ఏదైనా కావచ్చు.
6. 'హిజ్రత్' (వలస పోవుట) అంటే అల్లాహ్ నిషేధించిన వాటి నుండి సంపూర్ణంగా వలస పోవుట, అంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నిషేధించిన దానిని విడిచిపెట్టడమే పరిపూర్ణ వలస.

(10101)

(277) – عن أبي هريرة رضي الله عنه قال: سمعتُ رسولَ الله صلى الله عليه وسلم يقول: «حَقُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ خَمْسٌ: رَدُّ السَّلَامِ، وَعِيَادَةُ الْمَرِيضِ، وَاتِّبَاعُ الْجَنَائِزِ، وَإِجَابَةُ الدَّعْوَةِ، وَتَشْمِيتُ الْعَاطِسِ». [صحيح] - [متفق عليه]

(277) – అబీ హురైరాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అంటూ ఉండగా నేను విన్నాను: "ఒక ముస్లిమునకు తోటి ముస్లిముపై ఐదు హక్కులు ఉన్నాయి: సలామునకు జవాబిచ్చుట, వ్యాధిగ్రస్తుని పరామర్శించుట, మృతులను శ్మశానమునకు కొనిపోవునపుడు, స్మశానము వరకు అనుసరించుట,

ఎవరైనా ఆహ్వానించినట్లయితే వారి ఆహ్వానాన్ని మన్నించుట మరియు ఎవరైనా తుమ్మి నపుడు (అతడు అల్-హందులిల్లాహ్ అని పలికినట్లయితే) అతడికి 'యర్హకుముల్లాహ్' అని సమాధానమిచ్చుట".

[దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ముస్లిమునకు తన తోటి సోదర ముస్లింపై కొన్ని హక్కులు ఉన్నాయని వివరిస్తున్నారు. ఆ హక్కులలో మొదటిది, మీపై శాంతి కురియాలని మీకు సలాముతో అభివాదం చేసిన వ్యక్తికి మీరు జవాబిచ్చుట.

రెండవ హక్కు: వ్యాధిగ్రస్తుడై ఉన్న ముస్లిం సోదరుని చూచేందుకు అతని వద్దకు వెళ్ళుట మరియు అతడిని పరామర్శించుట.

మూడవ హక్కు: ఎవరైనా ముస్లిం సోదరుడు చనిపోతే, అతడి జనాజాను (శవయాత్ర)ను అతని ఇంటి నుండి, జనాజా నమాజు కొరకు మస్జిదు వరకు, నమాజు తరువాత అతడిని ఖననం చేయుట కొరకు స్మశానము వరకు అనుసరించుట.

నాలుగవ హక్కు: ఎవరైనా విందు భోజనానికి ఆహ్వానిస్తే - ఉదాహరణకు, వలీమా విందు లేదా అటువంటి ఇతర విందులు – ఆ ఆహ్వానాన్ని స్వీకరించుట.

ఐదవ హక్కు: తుమ్మిన వ్యక్తికి జవాబిచ్చుట; ఒకవేళ తుమ్మిన

వ్యక్తి (అల్ హందులిల్లాహ్ అని) అల్లాహ్ కు స్తోత్రములు పలికినట్లయితే, అతడికి "అల్లాహ్ నిన్ను కరుణించుగాక" (యర్హముకల్లాహ్) అని జవాబు ఇవ్వాలి, అపుడు తుమ్మిన వ్యక్తి "అల్లాహ్ మీకు మార్గదర్శకత్వం చేయుగాక మరియు మీ వ్యవహారములను చక్కదిద్దుగాక" (యహ్'దీకుముల్లాహు, వ యుస్లిహు బాలకుం) అని పలకాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ముస్లిముల మధ్య హక్కులను స్థిరపరచడం మరియు వారి మధ్య సహోదరత్వాన్ని, ప్రేమను పటిష్ట పరచడం వంటి విషయాలలో ఇస్లాం యొక్క ఔన్నత్యం ప్రస్ఫుటమవుతున్నది.

(3706)

(278) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «لَا تَدْخُلُونَ الْجَنَّةَ حَتَّى تُؤْمِنُوا، وَلَا تُؤْمِنُوا حَتَّى تَحَابُّوا، أَوَلَا أَدُلُّكُمْ عَلَى شَيْءٍ إِذَا فَعَلْتُمُوهُ تَحَابَبْتُمْ؟ أَفْشُوا السَّلَامَ بَيْنَكُمْ». [صحيح] - [رواه مسلم]

(278) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీరు (ఇస్లాం యొక్క విశ్వాసపు మూలస్థంభాలన్నింటినీ) విశ్వసించనంత వరకు స్వర్గములో ప్రవేశింపలేరు. మరియు మీరు ఒకరినొకరు

ప్రేమించనంత వరకు మీరు విశ్వసించలేరు (విశ్వాసులు కాలేరు). మీకొక విషయం చెప్పనా – ఒకవేళ మీరు ఇలా చేస్తే మీరు ఒకరినొకరు ప్రేమిస్తారు అంటే సలాం చేయడాన్ని మీ మధ్య బాగా వ్యాప్తి చేయండి."

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక విషయాన్ని స్పష్ట పరిచినారు – అది విశ్వాసులు స్వర్గములోనికి ప్రవేశిస్తారు. అయితే వారు ఒకరినొకరు ప్రేమించనంత వరకు విశ్వాసము సంపూర్ణము కాదు, మరియు ముస్లిం సమాజము యొక్క స్థితి కూడా వృద్ధి చెందదు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ముస్లిం సమాజములో ప్రేమ ప్రవర్ధిల్లు ఆచరణల వైపునకు మనలకు మార్గదర్శకం చేసినారు – అది ఏమిటంటే, అల్లాహ్ తన దాసులు ఒకరినొకరు అభివందనం చేయుట కొరకు సూచించిన "సలాము", దానిని వ్యాపింపజేయమని తెలిపినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. స్వర్గములోనికి ప్రవేశము, కేవలం (ఇస్లాంను) విశ్వసించుట ద్వారానే జరుగుతుంది.
2. ముస్లిం యొక్క విశ్వాసములో పరిపూర్ణత ఎప్పుడు వస్తుందంటే,

అతడు తన స్వయం కొరకు ఏమైతే ఇష్టపడతాడో, తన సహోదరుని కొరకు (తోటి ముస్లిం కొరకు కూడా) దానినే ఇష్టపడినపుడు.

3. సలాంను వ్యాపింపజేయుట మరియు ముస్లిములకు దానిని అందజేయుట (సలాం చేయుట) అభిలషనీయమైన ఆచరణ, ఎందుకంటే అది ప్రజల మధ్య శాంతిని, ప్రేమను వ్యాపింపజేస్తుంది.
4. సలాం ముస్లిములకు మాత్రమే చేయబడుతుంది, ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో "మీ మధ్య" (సలాం ను వ్యాపింపజేయండి) అని అన్నారు.
5. సలాం వ్యాప్తి చేయడం అనేది సమాజములో విభాజనను, వలసలను మరియు శత్రుత్వాన్ని తొలగిస్తుంది.
6. ఇందులో ముస్లిముల మధ్య ప్రేమ ఉండవలసిన విషయపు ప్రాధాన్యత తెలుస్తున్నది. మరియు అది విశ్వాసపు సంపూర్ణతలో ఒక భాగము
7. మరొక హదీథులో సలాం యొక్క పూర్తి వాక్యము పేర్కొన బడింది – అది – "అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి, వ బరకాతుహు'. అయితే 'అస్సలాము అలైకుం' అనడం కూడా సరిపోతుంది.

(3361)

(279) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرٍو رَضِيَ اللَّهُ عَنْهُمَا: أَنَّ رَجُلًا سَأَلَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: أَيُّ الإِسْلاَمِ خَيْرٌ؟ قَالَ: «تُطْعِمُ الطَّعَامَ، وَتَقْرَأُ السَّلاَمَ عَلَى مَنْ عَرَفْتَ وَمَنْ لَمْ تَعْرِفْ». [صحيح] – [متفق عليه]

(279) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ఓక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాడు: "ఇస్లాంలో ఏ విషయం అన్నింటి కంటే ఉత్తమమైనది?" దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "(ఆకలిగొన్న వారికి) అన్నం తినిపించడం, 'సలాం' చేయడం, నీకు పరిచయం ఉన్న వారికీ, మరియు నీకు పరిచయం లేని వారికీ కూడా". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడగడం జరిగింది – ఇస్లాంలో ఏ విషయం అన్నింటి కంటే ఉత్తమమైనది? దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు విషయాలను ప్రస్తావించారు:

మొదటిది: పేదలకు తరచుగా అన్నం పెట్టడం, ఇందులో స్వచ్ఛంద సేవ, బహుమతులు, ఆతిథ్యం ఇవ్వడం మరియు విందు భోజనాలు ఏర్పాటు చేయడం ఉన్నాయి. ఇతరులకు ఆహారం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనం కరువు, ధరల పెరుగుదల కాలంలో మరింత స్పష్టమవుతుంది.

రెండవది: ప్రతి ముస్లిం కి 'సలాం' చేయడం, వారు నీకు పరిచయం ఉన్నవారైనా, పరిచయం లేని వారైనా సరే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహాబాలు – ఈ ప్రాపంచిక జీవితానికీ, పరలోక జీవితానికీ ప్రయోజనకరమైన విషయాలను తెలుసుకోవడం పట్ల ఎక్కువ ఆసక్తి కలిగి ఉండే వారు అని తెలుస్తున్నది.
2. 'సలాం' చేయుట (శాంతి శుభాకాంక్షలు తెలియజేయడం), ఇతరులకు ఆహారం అందించుట అనే ఆచరణలు ఇస్లాం ధర్మంలో ఉత్తమమైన ఆచరణలు, వాటి ఘనత కారణంగా మరియు ప్రజలకు అన్ని వేళలా వాటి అవసరం కారణంగా మనకు వాటి ఔన్నత్యం తెలుస్తున్నది.
3. ఈ రెండు గుణాలు మనలోని కరుణను, మంచితనాన్ని మన మాటల్లోనూ, మన ఆచరణల్లోనూ సమ్మిళితం చేసి చూపిస్తాయి, ఇది 'ఇహ్'సాన్' (కరుణ, మంచితనం మొ.) యొక్క అత్యంత పరిపూర్ణమైన రూపం.
4. ఈ లక్షణాలు ముస్లింలు ఒకరితో ఒకరు వ్యవహరించే విధానానికి సంబంధించినవి; మరియు ముస్లిములు తమ ప్రభువుతో వ్యవహరించే విధానానికి సంబంధించిన ఇతర లక్షణాలు కూడా

ఉన్నాయి.

5. ఒకరికొకరు 'సలాం' చేయడం (శాంతి శుభాకాంక్షలు తెలియజేయడం), ఒకరికొకరు ముందుగా 'సలాం' చేయుట కొరకు యత్నించడం – ఇది కేవలం ముస్లిం సహోదరులకు మాత్రమే ప్రత్యేకమైనది. కనుక ఒక ముస్లిం అవిశ్వాసులకు ముందుగా సలాం చేయరాదు.

(5808)

(280) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «أَلَا أَدُلُّكُمْ عَلَى مَا يَمْحُو اللهُ بِهِ الْخَطَايَا، وَيَرْفَعُ بِهِ الدَّرَجَاتِ؟» قَالُوا بَلَى يَا رَسُولَ اللهِ قَالَ: «إِسْبَاغُ الْوُضُوءِ عَلَى الْمَكَارِهِ، وَكَثْرَةُ الْخُطَا إِلَى الْمَسَاجِدِ، وَانْتِظَارُ الصَّلَاةِ بَعْدَ الصَّلَاةِ، فَذَلِكُمُ الرِّبَاطُ». [صحيح] - [رواه مسلم]

(280) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నేను ఒక విషయం వైపునకు మార్గదర్శనం చేయనా – దాని ద్వారా అల్లాహ్ (తన దాసుల) పాపాలను తుడిచి వేస్తాడు, మరియు (స్వర్గములో) వారి స్థానాలను ఉన్నతం చేస్తాడు?". దానికి సహాబాలందరూ "తప్పనిసరిగా ఓ రసూలుల్లాహ్!" అన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "అనుకూలంగా లేని పరిస్థితులలోనూ పరిపూర్ణంగా ఉదూను ఆచరించుట; మస్జిదునకు ఎక్కువ అడుగులతో వెళ్ళుట

(ప్రతిరోజూ ఐదు నమాజులను మస్జిదులో ఆచరించుట); ఒక నమాజు తరువాత మరొక నమాజు కొరకు వేచి చూచుట. మరియు అది 'అర్'రిబాత్' అనబడుతుంది". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలను ఇలా ప్రశ్నించారు – పాపాలు క్షమించబడుటకు, సురక్షితంగా ఉన్న ఆచరణల గ్రంథాల నుండి ఆ పాపాలు తుడిచి వేయబడుటకు, మరియు స్వర్గములో స్థానములు ఉన్నతం అయ్యేందుకు కారణమయ్యే ఆచరణల వైపునకు, తాను వారికి మార్గదర్శకం చేయాలని వారు కోరుకుంటున్నారా? అని.

అపుడు సహాబాలు "అవును ఓ ప్రవక్తా! మాకు అది కావాలి" అన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు:

మొదటిది: ఉదూ చేయడానికి అనుకూలంగా లేని పరిస్థితులు ఉన్నపుడు, లేదా ఉదూ చేయడం కష్టమైన పరిస్థితులు ఉన్నపుడు కూడా సమగ్రంగా, సంపూర్ణంగా ఉదూ చేయడం. ఉదాహరణకు – నీళ్ళు బాగా చల్లగా ఉండి వేడి చేసే సదుపాయం లేనపుడు, నీళ్ళు కొద్ది పరిమాణములోనే ఉన్నపుడు, లేదా శరీరమంతా నొప్పులతో ఉన్నపుడు, లేదా నీళ్ళు మరీ వేడి వేడిగా ఉన్నపుడు - ఇలాంటి

పరిస్థితులలో కూడా సంయమనం పాటిస్తూ, ఉన్న ఉపకరణాలనే ఉపయోగిస్తూ సమగ్రంగా, సంపూర్ణంగా ఉదూ చేయడం.

రెండవది: ఇంటికి దూరంగా ఉన్న మస్జిదులకు ఎక్కువ అడుగులు వేస్తూ వెళ్ళుట. 'అడుగు' అంటే (నడకలో) రెండు పాదాల మధ్య దూరము. ఇంటికి దూరంగా ఉన్న మస్జిదులకు నడిచి వెళ్ళండి, తరచుగా దీనిని పునరావృతం చేయండి. రోజు ఆచరించవలసిన ఐదు పూటల సలాహ్'లను మస్జిదులో ఆచరించండి.

మూడవది: సలాహ్ సమయం కొరకు వేచి ఉండుట; అంటే ఈ గుణం సలాహ్ తో మన హృదయానికి ఉండే అనుబంధాన్ని తెలుపుతుంది; సలాహ్ కొరకు తయారు కావడం, మస్జిదుకు చేరుకుని జామఅత్ కొరకు వేచి చూస్తూ కూర్చోవడం, అలాగే సలాహ్ పూర్తి అయిన తరువాత (వీలైతే) అక్కడే కూర్చుని తరువాతి సలాహ్ కొరకు వేచి చూచుట – ఇవన్నీ దీని క్రిందకే వస్తాయి.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు: ఇవి వాస్తవములో రక్షణ మరియు స్థిరత్వములకు సంబంధించిన ఆచరణలు. ఈ ఆచరణలు మన ఆత్మ వైపునకు షైతాను యొక్క దారికి అడ్డుగోడలా ఉంటాయి, దారిని అడ్డుకుంటాయి, మూసివేస్తాయి. వాంఛలు, కోరికలను అదుపులో ఉంచుతాయి; షైతాను గుసగుసలను అనుమతించ కుండా ఆత్మ అడ్డుకునేలా చేస్తాయి; ఆ విధంగా అల్లాహ్

సైన్యం పైతాను సైన్యాన్ని ఓడిస్తుంది. అదీ నిజానికి గొప్ప జిహాద్; మరో మాటలో ఇది శత్రువు నుండి (అతడు ప్రవేశించకుండా) సరిహద్దును కాపాడడం.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో (ప్రతి ఒక్కరూ ఐదు నమాజులను) మస్జిదులో జామఅత్'తో ఆచరించుట యొక్క ప్రాముఖ్యత, మరియు దానిని పరిరక్షించవలసిన ఆవశ్యకతను చూడవచ్చు.
2. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయాన్ని బోధించే విధానంలో ఒక మంచి విధానాన్ని ప్రదర్శించేవారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా ఆ విషయానికి సంబంధించిన గొప్ప బహుమతితో ప్రారంభించి, ప్రశ్నల రూపంలో వారిలో మరింత ఉత్సుకత నింపేవారు. తరువాత ఆ విషయాన్ని వెల్లడించారు. విషయాన్ని బోధించే విధానాలలో ఇది ఒకటి.
3. ప్రశ్న మరియు సమాధానాలతో సమస్యను ముందుంచడం వల్ల కలిగే ప్రయోజనం: సందిగ్ధత మరియు స్పష్టీకరణ కారణంగా ఆ ప్రసంగం ఆత్మను తాకుతుంది.
4. ఇమామ్ ఆన్'నవవీ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు: "ఇది "అర్'రిబాత్', అంటే: అది మనం కావాలని కోరుకునే బంధం. 'రిబాత్' అనే పదం యొక్క మూలార్థము 'దేనినైనా బంధించి

ఉంచడం, దానిని పరిమితం చేయడం'; అంటే దాసుడు తనను తాను (తన ప్రభువు యొక్క) విధేయతకు బంధించుకుని ఉండడం. ధర్మపండితులు ఇంకా ఇలా అన్నారు: అది ఉత్తమమైన బంధం; ధర్మ పండితులు ఇంకా ఇలా అన్నారు: 'జిహాద్' అంటే తన ఆత్మతో తాను స్వీయజిహాద్ (స్వీయపోరాటం) చేయడం. మరియు అది (ప్రతి ఒక్కరికీ) అందుబాటులో ఉన్న బంధం, మరియు (ప్రతి ఒక్కరికీ) సాధ్యమయ్యే బంధం, అది సాధ్యమే. అంటే: ఇది (అర్'రిబాత్) అటువంటి బంధాలలో ఒకటి.

5. ఈ హదీసులో "రిబాత్" అనే పదం చాలా సార్లు పునరావృతం అయ్యింది. అది (ال) అనే డెఫినైట్ ఆర్టికిల్ (నిర్దిష్టోపపదం) తో ప్రస్తావించబడినది. ఇది ఈ ఆచరణ యొక్క ప్రాముఖ్యత ఎంత గొప్పదో తెలియజేస్తుంది.

(3574)

(281) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «الْمُؤْمِنُ الْقَوِيُّ، خَيْرٌ وَأَحَبُّ إِلَى اللهِ مِنَ الْمُؤْمِنِ الضَّعِيفِ، وَفِي كُلٍّ خَيْرٌ، احْرِصْ عَلَى مَا يَنْفَعُكَ، وَاسْتَعِنْ بِاللهِ وَلَا تَعْجَزْ، وَإِنْ أَصَابَكَ شَيْءٌ، فَلَا تَقُلْ لَوْ أَنِّي فَعَلْتُ كَانَ كَذَا وَكَذَا، وَلَكِنْ قُلْ قَدَرُ اللهِ وَمَا شَاءَ فَعَلَ، فَإِنَّ (لَوْ) تَفْتَحُ عَمَلَ الشَّيْطَانِ». [صحيح] - [رواه مسلم]

(281) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "బలహీనుడైన విశ్వాసి కంటే బలవంతుడైన విశ్వాసి అల్లాహ్ దృష్టిలో ఎంతో శ్రేష్ఠుడు, ఎంతో ప్రియుడు. మరియు వారిద్దరిలోనూ మేలు ఉంది. నీకు మేలు చేసే దానిని పట్టుకుని ఉండు. సహాయం కోసం అల్లాహ్'ను అడుగు. మరియు నిన్ను నీవు నిస్సహాయునిగా భావించుకోకు. ఒకవేళ నీకు ఏదైనా నష్టం జరిగితే, "నేను 'ఒకవేళ' ఇలా ఇలా చేసి ఉంటే బాగుండేది" అని అనకు. అలాకాక "ఇది అల్లాహ్ యొక్క ఆజ్ఞ ; అల్లాహ్ తాను కోరినది చేస్తాడు" అని పలుకు. నిశ్చయంగా 'ఒకవేళ' అనే మాట సైతాను పనికి మార్గాన్ని తెరుస్తుంది. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: విశ్వాసులందరూ మేలైన వారే. అయితే తన విశ్వాసంలో, సంకల్పములో, సంపదలో మరియు శక్తి కి సంబంధించిన ఇతర అంశాలలో బలంగా ఉన్న విశ్వాసి బలహీనమైన విశ్వాసి కంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్'కు మరింత ప్రియమైనవాడు, మరియు ఆయన దృష్టిలో ఉత్తముడు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసి కొరకు ఈ విధంగా బోధించినారు: ఇహలోక మరియు పరలోక

విషయాలకు సంబంధించి ఒక విశ్వాసి - అన్ని వేళలా సర్వశక్తిమంతుడైన అల్లాహ్'పై ఆధారపడుతూ, ఆయన సహాయం కోరుతూ మరియు అతనిపై సంపూర్ణ భరోసా, నమ్మకంతో - తనకు ప్రయోజనం కలిగించే మార్గాలను ఎంచుకోవాలి. తరువాత – ఇహలోకము మరియు పరలోకములలో తనకు ప్రయోజనం చేకూర్చే విషయాలను ఆచరించడం పట్ల ఒక విశ్వాసి సోమరితనం వహించరాదని, నిస్సహాయతను అవలంబించరాదని, అసమర్థతను ప్రదర్శించరాదని నిషేధించినారు. ఒక విశ్వాసి తన ఆచరణలలో నిజాయితీగా కష్టపడుతూ, అందుకు అందుబాటులో ఉన్న మార్గాలను, సాధనాలను వినియోగించుకుంటూ, అన్ని వేళలా అల్లాహ్ యొక్క సహాయాన్ని, ఆయన నుండి మేలును, శుభాన్ని అర్థిస్తూ ఉన్నట్లయితే – ఆ తరువాత అతడు చేయవలసింది ఏమీ ఉండదు – తమ వ్యవహారాలన్నింటినీ అల్లాహ్ కు అప్పగించడం తప్ప. ఎందుకంటే (ఆ తరువాత) అల్లాహ్ తన కొరకు ఏమి ఎంపిక చేసినా అది శుభప్రదమైనదే అయి ఉంటుందని అతనికి తెలుసు గనుక. ఆ తరువాత - ఒకవేళ అతనిపై ఏదైనా ఆపద వచ్చి పడినా, ఏదైనా నష్టం కలిగినా అతడు ఇలా అనరాదు: "ఒకవేళ నేను ఇలా ఇలా చేసి ఉంటే బాగుండేది". ఎందుకంటే నిశ్చయంగా 'ఒకవేళ' అనే పదం షైతాను పనికి మార్గాన్ని తెరుస్తుంది – విధిరాత పట్ల ఆక్షేపణకు, జరిగిన దానిపట్ల విచారంలో

మునిగిపోవడానికి దారి తీస్తుంది. అలాకాక అతడు జరిగిన దానిని శిరోధార్యంగా భావించి, దానిపట్ల పూర్తి సంతృప్తితో "ఇది అల్లాహ్ యొక్క ఆజ్ఞ, ఆయన తాను కోరినది చేస్తాడు" అనాలి. ఎందుకంటే - ఏది జరిగినా అది అల్లాహ్ కోరుకున్నదానికి అనుగుణంగానే జరుగుతుంది, నిశ్చయంగా ఆయన తాను కోరుకున్నది చేస్తాడు మరియు ఆయన ఆజ్ఞను రద్దు చేయడం లేదా ఆయన తీర్పులో మార్పు చేయడానికి దానిని అనుసరించడం (ఫాలోఅప్ చేయడం) అనేది ఉండనే ఉండదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. విశ్వాసానికి సంబంధించి ప్రజలు విభిన్న స్థాయిలలో ఉంటారు.
2. ఆచరణలలో అన్ని విధాలా శక్తిమంతంగా ఉండడం సిఫార్సు చేయబడుతున్నది; ఎందుకంటే తద్వారా బలహీనత కారణంగా సాధించలేని ప్రయోజనాలను కూడా సాధించడం సాధ్యమవుతుంది.
3. మనిషి తనకు ప్రయోజనం కలిగించే వాటిని పట్టుకుని ఉండాలి; మరియు ప్రయోజనం కలిగించని విషయాలను విడిచి పెట్టాలి.
4. విశ్వాసి తన అన్ని వ్యవహారలలో అల్లాహ్ యొక్క సహాయాన్ని కోరాలి, మరియు కేవలం తనపైనే తాను ఆధారపడి ఉండరాదు.
5. ఈ హదీసు లో దైవిక శాసనం మరియు విధివ్రాతలను గురించి రుజువు (సాక్ష్యం) ఉంది. మరియు ఆశయసాధన కొరకు తగిన

సాధనాలను వినియోగించడం మరియు విధానాలను అనుసరించడాన్ని విభేదించదు.

6. పని జరగలేదనో, లేక అనుకున్న విధంగా జరగలేదనో, లేక కష్టం వచ్చి పడిందనో లేక నష్టం జరిగిందనో – కోపంతో అల్లాహ్ యొక్క ఆజ్ఞను, విధివ్రాతను నిరసిస్తూ "ఒకవేళ ఇలా చేసి ఉంటే బాగుండేది" అనే మాటలు పలకడం నిషేధం.

(5493)

(282) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «قَارِبُوا وَسَدِّدُوا، وَاعْلَمُوا أَنَّهُ لَنْ يَنْجُوَ أَحَدٌ مِنْكُمْ بِعَمَلِهِ» قَالُوا: يَا رَسُولَ اللهِ وَلَا أَنْتَ؟ قَالَ: «وَلَا أَنَا، إِلَّا أَنْ يَتَغَمَّدَنِيَ اللهُ بِرَحْمَةٍ مِنْهُ وَفَضْلٍ». [صحيح] - [متفق عليه]

(282) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "విశ్వాసము యొక్క సరైన మార్గాన్ని ఖచ్చితంగా అనుసరించండి; మరియు దానిపై స్థిరంగా, సాధ్యమైనంత దగ్గరగా ఉండండి. బాగా గుర్తుంచుకోండి, (తీర్పు దినము నాడు) మీలో ఎవరూ కేవలం తన ఆచరణల ఆధారంగా రక్షించబడడు." దానికి వారు ఇలా అన్నారు: "ఓ రసూలుల్లాహ్! మీరు కూడానా?" దానిని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "అవును నేను కూడా, అల్లాహ్ తన కారుణ్యము మరియు అనుగ్రహముతో నన్ను కప్పివేస్తే తప్ప" అన్నారు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలకు ఈ విధంగా హితబోధ చేసినారు: తమ శక్తి సామర్థ్యాల మేరకు - అల్లాహ్ పట్ల నిజాయితీతో, ఆయన పట్ల భయభక్తులు కలిగి ఉండి, సున్నత్ ను అనుసరిస్తూ సదాచరణలు చేయాలని, ఆచరణలలో హద్దుమీరడం గానీ, లేదా నిర్లక్ష్యం గానీ ఉండరాదని, వాటి ద్వారా నిర్దేశించబడిన మంచిని సాధించే సంకల్పముతో ఆచరించాలని, ఆ విధంగా వారి ఆచరణలు అల్లాహ్ వద్ద ఆమోదయోగ్యం కాగలవని, అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహం వారిపై అవతరించడానికి కారణం అవుతుందని హితబోధ చేసినారు.

తరువాత వారికి మీలో ఎవరూ కేవలం తమ ఆచరణల ఆధారంగా (తీర్పుదినమునాడు) రక్షించబడరని, అందుకు అల్లాహ్ యొక్క కరుణ, అనుగ్రహం కూడా అవసరమని తెలియజేసినారు.

సహాబాలు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను "మీరు కూడా రక్షించబడరా ఓ రసూలుల్లాహ్! మీ ఆచరణలు ఎంతో ఉత్తమమైనవి అయినప్పటికీ?" అని ప్రశ్నించారు.

దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "అవును, నేను కూడా, అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహం నన్ను కప్పివేస్తే తప్ప."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇమాం అన్'నవవీ ఇలా అన్నారు: (సద్దిదూ వ ఖారిబూ – ఋజుమార్గాన్ని ఎన్నుకొండి, మరియు దానికి దగ్గరగా ఉండండి): హదీథులో ఉన్న ఈ పదాలలో "వఖారిబూ" భావం ఏమిటంటే, (ప్రతివిషయం లోనూ అన్నివేళలా) ఋజుమార్గాన్నే ఎన్నుకోండి మరియు దానిపైననే ఉండండి. ఒకవేళ మీరు అలా చేయలేకపోతే, దానికి దగ్గరగా ఉండండి, అంటే ఋజుమార్గానికి దగ్గరగా ఉండండి. "వస్సదాద్": భావం ఏమిటంటే, ఆచరణలలో "అతి" చేయడం లేదా ఆచరణలలో లోటు చేయడం కాకుండా మధ్యస్థంగా ఉండడమే సరియైనది. అంటే ఆచరణలలో అతివాద వైఖరిగానీ, లేదా వెనుకబడి ఉండుట గానీ చేయకండి అని.
2. ఇబ్న్ బాజ్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: సత్కార్యాలు స్వర్గములో ప్రవేశానికి కారణమవుతాయి. అదే విధంగా దుష్టకార్యాలు, పాపాలు, చెడుపనులు నరకంలో ప్రవేశించడానికి కారణమవుతాయి. అయితే, స్వర్గప్రవేశము కేవలం ఆచరణల ఆధారంగా మాత్రమే జరుగదని, దానికి సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క క్షమాభిక్ష, ఆయన కారుణ్యము కూడా అవసరమని ఈ హదీథు ద్వారా తెలుస్తున్నది. కనుక అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే, వారికి స్వర్గప్రవేశము వారి ఆచరణల

కారణంగానే లభిస్తుంది, అయితే సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహము, ఆయన మన్నింపు, క్షమాభిక్ష వారి స్వర్గప్రవేశాన్ని వాజిబ్ (తప్పనిసరి) చేస్తుంది.

3. అల్లాహ్ యొక్క దాసుడు, తన ఆచరణలు ఎంత గొప్పవి అయినా వాటిని చూసి ప్రభావితుడు కారాదు, మోసపోరాదు. ఎందుకంటే (దాసునిపై) అల్లాహ్ యొక్క హక్కు అతని ఆచరణల కంటే గొప్పది, కనుక దాసుడు ఎల్లవేళలా భయమూ మరియు ఆశ రెండూ కలిగి ఉండాలి.
4. దాసులపై అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహం వారి ఆచరణల కంటే కూడా గొప్పవి.
5. సత్కర్మలు, సదాచరణలు స్వర్గములో ప్రవేశించడానికి ఒక మార్గము, అయితే దానిని సాధించడం కేవలం అల్లాహ్ యొక్క ఘనత, ఆయన కరుణ, ఆయన అనుగ్రహం ద్వారా మాత్రమే సాధ్యం.
6. అల్-కిర్మానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ప్రజలు అల్లాహ్ యొక్క కరుణ మరియు అనుగ్రహం ఉంటే తప్ప స్వర్గములో ప్రవేశించలేరు – ఈ విషయం మరింత ప్రస్ఫుటం ఎలా అవుతుందంటే – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాగూ స్వర్గములో ప్రవేశిస్తారు, అందులో సందేహం ఏమాత్రమూ లేదు;

అయినా ఆయనను గురించి ఈ హదీథు ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కూడా అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహం లేనిదే ప్రవేశించలేరు అంటున్నపుడు మరి మిగతా వారి విషయంలో ఇది మరింతగా వర్తిస్తుంది.

7. ఇమాం అన్'నవవీ (రహిమహుల్లాహ్) ఖుర్'ఆన్'లో అల్లాహ్ యొక్క ప్రకటనల అర్థాలకు సంబంధించి ఇలా అన్నారు: [మీరు చేసిన మంచి పనులకు ప్రతిఫలంగా స్వర్గంలో ప్రవేశించండి!] (సూరహ్ అన్'నహ్ల్ 16:32); మరియు [మరియు మీరు చేస్తూ ఉన్న కర్మల ఫలితానికి బదులుగా మీరు ఈ స్వర్గానికి వారసులయ్యారు.] (సూరహ్ అజ్'జుఖ్'రుఫ్ 43:72) "సత్కార్యాలు స్వర్గములో ప్రవేశించడానికి దారితీస్తాయి" అని తెలిపే ఇటువంటి ఇతర ఆయతులు, ప్రస్తుతం మనముందున్న ఇటువంటి హదీథులతో ఏమాత్రమూ విభేధించవు. ఎందుకంటే పైన తెలిపినటువంటి ఆయతులలోని ఆచరణలు స్వర్గములో ప్రవేశించడానికి సాధనాలు అవుతాయి అని తెలుపుతున్నాయి, అయితే ఆ ఆచరణలకు మార్గదర్శకం, ఆచరించుటలో కేవలం అల్లాహ్ కొరకే అనే నిజాయితీ మరియు ఆ అచరణల స్వీకరణ అనేవి కేవలం అల్లాహ్ యొక్క కరుణతో మాత్రమే ఒక వ్యక్తి పొందగలడు. కనుక ఒక వ్యక్తి తన ఆచరణల ద్వారా మాత్రమే

స్వర్గములోనికి ప్రవేశించలేడు అని ఈ హదీథులో సూచించబడిన విషయం వాస్తవమని ఋజువవుతున్నది; అలాగే అతడు తన ఆచరణల ద్వారా స్వర్గములోని ప్రవేశిస్తాడు అనే మాట కూడా వాస్తవమే అది అల్లాహ్ యొక్క కరుణకు సంకేతం.

8. ఇబ్న్ అల్-జౌజీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఇందులో నాలుగు విషయాలు తెలుస్తున్నాయి. మొదటిది: మంచి పనులు చేయడానికి మార్గదర్శకత్వం అల్లాహ్ యొక్క కరుణ ద్వారా మాత్రమే లభిస్తుంది. మానవునిపై అల్లాహ్ యొక్క ముందస్తు కరుణ, అనుగ్రహం లేకపొయినట్లయితే అతడు విశ్వాసాన్ని, విధేయతను పొందేవాడు కాదు, తద్వారా అతడు మోక్షానికి కూడా అర్హుడు కాలేకపోయేవాడు; రెండవది: దాసుని యొక్క ప్రయోజనాలన్నీ అతని యజమాని కొరకే, కనుక అతని కర్మలన్నీ అతని ప్రభువుకే చెందుతాయి. కనుక అతని ప్రభువు అతనికి ప్రసాదించే ప్రతిఫలం, అది ఎంత ఘనమైన ప్రతిఫలం అయినా, అది కేవలం అతని ప్రభువు యొక్క అనుగ్రహాన్ని సూచిస్తుంది. మూడవది: స్వర్గంలోకి ప్రవేశించడం అనేది అల్లాహ్ యొక్క దయ వల్ల, ఆయన యొక్క కృప వల్లనే అని కొన్ని హదీథులలో ప్రస్తావించబడింది, కాని స్వర్గములో ఎవరికి ఏ స్థాయి ప్రాప్తమవుతుంది అనే నిర్ణయం అతడి ఆచరణలపై

ఆధారపడి ఉంటుంది. నాల్గవది: విధేయతకు సంబంధించిన ఆచరణలు ఆచరించడానికి ఎక్కువ సమయం పట్టదు, కానీ దాని ప్రతిఫలం అంతు లేనిది. కాబట్టి, తాత్కాలికమైన ఆచరణలకు బదులుగా, శాశ్వతమైన మరియు అంతులేని ప్రతిఫలం ఇవ్వబడినప్పుడు, అది ఆ వ్యక్తికి అతని ఆచరణలకు పరిహారం ఇవ్వబడడాన్ని గాక, అల్లాహ్ యొక్క కరుణను, దయను, అనుగ్రహాన్ని సూచిస్తుంది.

9. అల్-రాఫి'యీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: మోక్షాన్ని మరియు స్వర్గములో ఉత్తమ స్థాయిని కోరుకునే వ్యక్తి ఎవరైనా తన ఆచరణలపై ఏమాత్రమూ ఆధారపడరాదు; ఎందుకంటే అతను అల్లాహ్ యొక్క సహాయంతో మాత్రమే ఆ ఆచరణలు చేసినాడు మరియు అతను పాపాలను అల్లాహ్ యొక్క రక్షణతో మాత్రమే విడిచిపెట్టాడు, కాబట్టి ఇవన్నీ ఆయన దయ, కరుణ మరియు అనుగ్రహం ద్వారా మాత్రమే సాధ్యమయ్యాయి.

(3469)

(283) – عن ابن عمر رضي الله عنهما قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَا زَالَ يُوصِينِي جِبْرِيلُ بِالْجَارِ، حَتَّى ظَنَنْتُ أَنَّهُ سَيُوَرِّثُهُ». [صحيح] - [متفق عليه]

(283) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "(ఒకసారి

అల్లాహ్ వద్ద నుండి సందేశం తీసుకుని నా వద్దకు వచ్చినపుడు) జిబ్రయీల్ అలైహిస్సలాం పొరుగువాని హక్కులను గురించి నాకు ఎంతగా ఉపదేశించినారంటే, పొరుగు వానిని వారసుడిగా చేస్తారేమోనని నాకు సందేహం కలిగింది". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి జిబ్రయీల్ అలైహిస్సలాం తన వద్దకు వచ్చినపుడు జరిగిన విషయాన్ని వివరిస్తున్నారు. అపుడు జిబ్రయీల్ అలైహిస్సలాం పొరుగువాని హక్కులను గురించి పలుమార్లు, మాటిమాటికి గట్టిగా నొక్కి చెప్పినారని, ఆదేశించినారని చెప్పారు. పొరుగువాడు అంటే మన ఇంటికి పొరుగునే ఉండే వాడు కావచ్చు లేక మన ఇంటికి సమీపంలో ఉండే వాడు కావచ్చు, అతడు ముస్లిం కావచ్చు, లేక అవిశ్వాసి కావచ్చు, మన బంధువు కావచ్చు లేక ఇంకెవరైనా కావచ్చు; అతడి హక్కులను పరిరక్షించుట, అతనికి హాని, కీడు, నష్టము తలపెట్టకుండా ఉండుట, అతని పట్ల సత్ప్రవర్తనతో వ్యవహరించుట, అతడు ఏమైనా హాని, నష్టము తలపెడితే దానిపై సహనం వహించుట మొదలైన వాటి గురించి జిబ్రయీల్ అలైహిస్సలాం పలుమార్లు ఎంతగా చెప్పినారంటే, పొరుగువాని హక్కుల పట్ల గౌరవం, మరియు జిబ్రీల్ అలైహిస్సలాం పలుమార్లు గట్టిగా చెప్పడం చూసి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం,

తాను చనిపోయిన తరువాత తన సంపదకు పొరుగువానిని వారసునిగా చేస్తూ వహీ అవతరిస్తుందేమో అని సందేహించారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, పొరుగువాని హక్కులు ఎంత ఘనమైనవో, వాటి పట్ల ఎంత బాధ్యతాయుతంగా ఉండాలో తెలుస్తున్నది.
2. పొరుగువానిని సంపదలో వారసునిగా చేసేటంత గట్టిగా అతని హక్కులను గురించి ప్రస్తావించడం అనేది, అతనితో గౌరవంగా ప్రవర్తించడం, అతనితో స్నేహంగా ప్రవర్తించడం, అతని పట్ల కరుణ కలిగి ఉండడం, అతడి నుండి కీడును, హానిని, చెడును దూరం చేయడం, అతడు జబ్బు పడితే వెళ్ళి అతడిని పరామర్శించడం, అతడి సంతోష సమయాలలో అతడికి శుభాకాంక్షలు చెప్పడం, అతడి కష్ట సమయాలలో అతడికి తోడ్పాటు నందజేయడం మొదలైన విషయాలు ఎంత ఆవశ్యకమైనవో తెలియజేస్తున్నది.
3. పొరుగువాడు మన ఇంటికి ఎంత దగ్గరగా ఉంటే అతని హక్కులు అంత ఎక్కువ ప్రాముఖ్యత కలిగి ఉంటాయి.
4. సమాజానికి మేలు చేసే విషయాలలో, పొరుగువారి పట్ల దయాగుణం, కరుణ కలిగి ఉండడం, వారి నుండి చెడును, కీడును దూరం చేయడం మొదలైన విషయాలలో, షరియత్ యొక్క సంపూర్ణత కనిపిస్తున్నది.

(4965)

(284) – عن أبي الدرداء رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «مَنْ رَدَّ عَنْ عِرْضِ أَخِيهِ رَدَّ اللهُ عَنْ وَجْهِهِ النَّارَ يَوْمَ الْقِيَامَةِ». [صحيح] – [رواه الترمذي وأحمد]

(284) – అబీ అద్'దర్దా రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే తన సోదరుని పరోక్షములో అతడి గౌరవాన్ని రక్షిస్తాడో, తీర్పు దినమున అల్లాహ్ అతడి ముఖాన్ని నరకాగ్ని నుండి రక్షిస్తాడు". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ముస్లిం పరోక్షములో అతడి గౌరవాన్ని కాపాడే ముస్లిమును గురించి తెలియజేస్తున్నారు. ఆ ముస్లిం పరోక్షములో ఎవరైనా అతడి గురించి చెడుగా మాట్లాడుతూ ఉంటే లేదా అతడి గురించి అపవాదులు ప్రచారం చేస్తూ ఉంటే, అతడు ఆవిధంగా చేస్తున్న వాడిని వారిస్తాడు. తన ముస్లిం సోదరుని గౌరవాన్ని కాపాడుతాడు. అటువంటి వాని నుండి తీర్పు దినము నాడు అల్లాహ్ శిక్షను మరల్చి వేస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక ముస్లిం పరోక్షములో అతడి గుణగణాలను గురించి చెడుగా మాట్లాడుట నిషేధించబడినది.
2. అల్లాహ్ నుండి ప్రతిఫలం అతడు చేసిన ఆచరణ ఆధారంగా

ఉంటుంది. కనుక ఎవరైతే తన సోదరుని గురించి చెడుగా మాట్లాడడాన్ని అతడి పరోక్షములో ఆపుతాడో, అతడి నుండి అల్లాహ్ శిక్షను త్రిప్పివేస్తాడు.

3. ఇస్లాం ప్రజలలో సహోదరత్వము, ఐకమత్యము, వారి మధ్య సంఘీభావము పెంపొందించే ధర్మము.

(5514)

(285) – عَنْ أَنَسٍ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قالَ: «لَا يُؤْمِنُ أَحَدُكُمْ، حَتَّى يُحِبَّ لِأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ». [صحيح] - [متفق عليه]

(285) – అనస్ ఇబ్న్ మాలిక్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవడు తన కొరకు తాను ఇష్టపడేదే తన సోదరుని కోసం కూడా ఇష్టపడనంతవరకు అతడు నిజమైన విశ్వాసి కాలేడు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా వివరిస్తున్నారు – ఒక ముస్లిం, తాను తన స్వయం కొరకు దేనినైతే (ఏఏ విషయాలనైతే) ఇష్టపడతాడో, దానినే (ఆ విషయాలనే) తన సహోదరుని కొరకు కూడా ఇష్టపడనంతవరకు – తన విశ్వాసములో సంపూర్ణత సాధించలేడు. అంటే ఉదాహరణకు: అల్లాహ్'కు విధేయత చూపే ఆచరణలలో, ధార్మిక

జీవనానికి సంబంధించి మరియు ప్రాపంచిక జీవనానికి సంబంధించి వివిధ రకాల సత్కార్యాలు చేయుట – మొదలైన వాటిలో తన కొరకు ఏమైతే ఇష్టపడతాడో, తన సోదరుని కొరకు కూడా దానినే ఇష్టపడనంత వరకు; అలాగే తన స్వయం కొరకు దేనినైతే అసహ్యించుకుంటాడో, ఇష్టపడడో, తన సోదరుని కొరకు కూడా దానిని ఇష్టపడనంత వరకు తన విశ్వాసములో సంపూర్ణత సాధించలేడు. ఒకవేళ అతడు తన సోదరునిలో – ధార్మిక విషయాలలో అంటే అల్లాహ్'కు విధేయత చూపుటలో ఏమైనా లోపాలు, కొరత గమనించినట్లయితే అతడు ఆ లోపాలను, కొరతను తొలగించడానికి పాటుపడతాడు; తన సోదరునిలో ఏమైనా మంచిని గమనించినట్లయితే అతడిని ప్రోత్సహిస్తాడు, మార్గదర్శకం చేస్తాడు; ధార్మిక జీవనానికి, ప్రాపంచిక జీవనానినికి సంబంధించిన విషయాలలో అతనికి మంచి సలహాలు ఇస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక ముస్లిం తన కొరకు దేనినైతే ఇష్ట పడతాడో, దానినే తన సహోదరుని కొరకు కూడా ఇష్టపడుట విధి (వాజిబ్). అలా చేయకపోతే అతని విశ్వాసం నిరాకరించబడడం అనేది ఆ విషయాన్ని వాజిబ్ చేస్తున్నది.
2. ధర్మములో సహోదరత్వం (ఒక ముస్లిం మరొక ముస్లిమునకు ధార్మిక సహోదరుడు) అనేది, రక్తసంబంధ సహోదరత్వం కంటే

కూడా పైస్థాయి కలిగి ఉన్నది. కనుక దాని హక్కు చెల్లించుట మరింతగా విధి (వాజిబ్) అవుతుంది.

3. ఈ ప్రేమకు విరుద్ధమైన అన్ని మాటలు మరియు చర్యలను నిషేధించడం, వాటికి దూరంగా ఉండడం ముఖ్యం; అంటే ఉదాహరణకు: మోసం చేయడం, దూషించడం, అసూయ మరియు వ్యక్తిగతంగా ఒక ముస్లింనకు, అతని సంపదకు లేదా అతని గౌరవానికి వ్యతిరేకంగా దాడి చేయడం వంటివి, వీటికి దూరంగా ఉండాలి.
4. తరుచూ "నా సోదరుని కొరకు" అనే లాంటి మాటలు ఉపయోగించడం, ఆ దిశలో ఆచరణను ప్రోత్సహిస్తుంది.
5. అల్ కిర్మానీ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు: ఒక ముస్లిం తన కొరకు కీడును ఏ విధంగానైతే అసహ్యించుకుంటాడో, ఇష్టపడడో, అదే విధంగా తన సోదరుని కొరకు కూడా అయిష్ట పడుట విశ్వాసములోని భాగమే - అతడు దానిని వ్యక్తపరచకపోయినా సరే. ఎందుకంటే తన సోదరుని కొరకు ఒక విషయాన్ని ఇష్టపడుట అంటే, దానికి వ్యతిరేకమైన దానిని అసహ్యించుకొనుట కూడా కావాలి. కనుక ఆ అయిష్టమైన విషయాలను పూర్తిగా వదిలివేయుటతో అది సరిపోతుంది.

(4717)

(286) – عن عائشة رضي الله عنها زوج النبي صلى الله عليه وسلم عن النبي صلى الله عليه وسلم قال: «إِنَّ الرِّفْقَ لَا يَكُونُ فِي شَيْءٍ إِلَّا زَانَهُ، وَلَا يُنْزَعُ مِنْ شَيْءٍ إِلَّا شَانَهُ». [صحيح] - [رواه مسلم]

(286) – ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భార్య అయిన ఆయిషా రజియల్లాహు అన్హా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఏ విషయం లోనైనా సౌమ్యత, దయ, కనికరం కలిగి ఉండటమనేది దానిని మరింత అలంకృతం చేస్తుంది. అలాగే ఏ విషయంలో నుండి అయినా వీటిని తొలిగించి వేస్తే అది లోపభూయిష్టం అవుతుంది." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: మాటలలో మరియు ఆచరణలలో సౌమ్యత, దయ, కనికరం, నిదానం – ఇవి విషయాలను మంచివిగా చేస్తాయి, సౌందర్యవంతం చేస్తాయి, పరిపూర్ణం చేస్తాయి, ఆకర్షణీయంగా చేస్తాయి. వీటిని ఆచరించే వ్యక్తి (సమాజములో) వీటి అవసరాన్ని పసిగట్ట వచ్చు.

ఏ విషయం లోనైనా దయ, కరుణ, సౌమ్యత లేక పోవడం దానిని నికృష్టంగానూ, వికారంగానూ మారుస్తుంది. అవి లేని వ్యక్తి వాటి

అవసరాన్ని అంత త్వరగా, తేలికగా గుర్తించడు. గుర్తించినా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న తరువాత గుర్తిస్తాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో వ్యక్తులు దయ, కరుణ, నిదానం, సౌమ్యత కలిగి ఉండాలనే హితబోధ ఉన్నది.
2. సౌమ్యత, కరుణ, మరియు దయాపూరిత వ్యవహారం, మనిషి యొక్క వ్యక్తిత్వాన్ని సౌందర్యవంతం చేస్తాయి. ఈ లక్షణాలు ఈ ప్రాపంచిక జీవితంలోనూ, పరలోక జీవితంలోనూ అతనికి లభించే ప్రతి శుభానికీ కారణం అవుతాయి.

(5796)

(287) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «إِنَّ الدِّينَ يُسْرٌ، وَلَنْ يُشَادَّ الدِّينَ أَحَدٌ إِلَّا غَلَبَهُ، فَسَدِّدُوا وَقَارِبُوا، وَأَبْشِرُوا، وَاسْتَعِينُوا بِالْغَدْوَةِ وَالرَّوْحَةِ وَشَيْءٍ مِنَ الدُّلْجَةِ». [صحيح] - [رواه البخاري]

(287) – అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: 'నిశ్చయంగా ధర్మము సులభమైనది'ఎవరైతే దాని పట్ల కఠినంగా వ్యవహరిస్తారో అది వారి పై పైచేయి సాధిస్తుంది (అతన్ని అలసటకు గురిచేస్తుంది) కాబట్టి ఋజుమార్గాన్ని అవలంభించండి,ధర్మానికి దగ్గరగా ఉండండి, ప్రజలకు

శుభవార్తలను అందించండి,అలాగే ఉదయం సాయంత్రం మరియు రాత్రుల్లో ఆరాధన ద్వారా సహాయాన్ని పొందండి. [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు - ఇస్లాం ధర్మం తన అన్ని వ్యవహారాలలో సౌలభ్యము మరియు సులభతరం అనే విషయాల మీద నిర్మించబడింది. (ధర్మానుసరణలో) ఏదైనా ఆచరణను పరిపూర్ణంగా ఆచరించగల సమర్థ, సామర్థ్యము లేకపోవడం మరియు స్వంత అవసరాలు అనేవి సౌలభ్యాన్ని తప్పనిసరి చేస్తాయి. ఎందుకంటే ధర్మానికి సంబంధించిన ఆచరణలలో (ఆచరణను కఠినంగా ఆచరించడం, అందులో) లోతుగా మునిగిపోవడం, ఆ ఆచరణలో సౌమ్యతకు దూరం కావడం అనేది – ఆ ఆచరణలో అసమర్థతకు దారి తీస్తుంది. ఆ కారణంగా అతడు ఆ ఆచరణను ఆచరించుట పూర్తిగా ఆపివేయవచ్చు, లేదా అందులో కొంత భాగాన్ని నిలిపివేయవచ్చు. . తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ధర్మాన్ని అనుసరించుటలో, ధర్మానికి చెందిన ఆచరణలను ఆచరించుటలో 'అతి' చేయరాదని (ధర్మాన్ని అనుసరించుట తనపై కఠినం చేసుకోరాదని), సౌలభ్యపు మార్గాన్ని అనుసరించాలని హితబోధ చేసినారు. అయితే దాసుడు తనపై విధి చేయబడిన ధార్మిక

ఆచరణలను ఆచరించుటలో ఎక్కడా తక్కువ చేయరాదని; అలాగే (ఆచరించుటలో) తన శక్తి సామర్థ్యాలకు మించిన భారాన్ని తనపై వేసుకోరాదని; అలాగే ఏదైనా (ధార్మిక) ఆచరణను పరిపూర్ణంగా ఆచరించలేకపోతే, పరిపూర్ణత్వానికి సాధ్యమైనంత దగ్గరగా ఉండేలా కృషి చేయాలని హితబోధ చేసినారు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నిరంతరం చేసే (ధార్మిక) ఆచరణకు 'అది చిన్నదైనా, దానిని పూర్తిగా ఆచరించగల సామర్థ్యం లేని వారికి' గొప్ప ప్రతిఫలం గురించి శుభవార్త అందించారు. ఎందుకంటే ఆ అసమర్థతలో అతని ప్రమేయం ఏమీ లేకపోయినట్లైతే, అతనికి లభించే ప్రతిఫలంలో కూడా తక్కువ చేయుట జరుగదు.

వాస్తవములో ఈ ప్రపంచము, పరలోకానికి బదిలీ కావడానికి ఒక ప్రయాణము స్థలము వంటిది. కనుక ఈ నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడానికి మూడు క్లిష్ట సమయాలలో అల్లాహ్ యొక్క సహాయాన్ని అర్థించమని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆదేశిస్తున్నారు.

మొదటిది: ప్రాతఃకాల సమయమున: దినపు ప్రారంభ సమయములో; ఫజ్ర్ నమాజుకు మరియు సూర్యుడు ఉదయించడానికి మధ్య.

రెండవది: అపరాహ్ణ సమయమున అంటే మిట్టమధ్యాహ్నం తరువాత.

మూడవది: రాత్రి సమయాన: రాత్రి మొత్తము భాగము కానీ, లేక రాత్రిలో కొద్ది భాగము కానీ. ఎందుకంటే రాత్రి పూట (ఆరాధనకు సంబంధించిన) ఏ ఆచరణ అయినా, పగటితో పోలిస్తే, కష్టంతో కూడినదై ఉంటుంది. అందుకని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ హదీథులో "రాత్రిలో కొద్ది భాగము" అని ఆదేశించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో – ఇస్లామీయ షరియహ్'లో ధార్మిక ఆచణల పట్ల సౌలభ్యము మరియు సహనము తెలుస్తున్నాయి. ఆచరణలలో 'అతి'కి వెళ్ళిపోయి ధర్మాన్ని కఠినతరం చేసుకోవడానికీ మరియు ఆచరణలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడానికీ – ఈ రెండు మితిమీరే స్థితుల మధ్య (మితిమీరిన ఆచరణ మరియు మితిమీరిన నిర్లక్ష్యం మధ్య) షరియత్ యొక్క నియంత్రణ కనిపిస్తున్నది.
2. ధర్మానికి సంబంధించిన ఏ ఆదేశాన్నైనా దాసుడు తన శక్తి సామర్థ్యాల మేరకు ఎంతగా వీలైతే అంత ఉత్తమంగా నెరవేర్చడానికి కృషి చేయాలి - ఆచరించుటలో తీవ్ర స్థాయికి వెళ్ళిపోవడం లేదా ఆచరణలో మరీ ఉదాసీన, తేలిక, నిర్లక్ష్యత కూడిన వైఖరిని అవలంబించడం కాకుండా.
3. దాసుడు ఆరాధన కార్యకలాపాల సమయాలను ఎన్నుకోవాలి; మరియు ఈ మూడు సమయాలు; ప్రత్యేకించి ఆరాధన కొరకు;

శరీరం అత్యంత చురుకుగా ఉండే సమయాలు.

4. ఇబ్న్ హజర్ అల్-అస్కలానీ ఇలా అన్నారు: ఈ హదీథు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రయాణికుడిని అతని గమ్యస్థానం వైపునకు మార్గదర్శకం చేస్తూ ప్రసంగించినట్లుగా ఉంది; మరియు ఈ మూడు సమయాలు ఒక ప్రయాణీకునికి ఉత్తమ సమయాలు, కనుక ప్రవక్త ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడి కార్యకలాపాల సమయాలను గురించి అతనికి హెచ్చరించారు. ఎందుకంటే అతడు రాత్రనక పగలనక ప్రయాణం చేస్తే అతడు అశక్తుడు అయిపోతాడు మరియు తన గమ్యస్థానం నుండి వేరైపోతాడు. అలాకాక అతను ఈ చురుకైన సమయాల్లో ప్రయాణించడానికి ప్రయత్నిస్తే, అతను ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగించగలడు.

5. ఇబ్న్ హజర్ అల్ అస్ఖలానీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఈ హదీథులో షరియత్ పరంగా లభించే సౌలభ్యాన్ని వినియోగించుకోవాలనే సూచన ఉన్నది. ఎందుకంటే సౌలభ్యానికి బదులుగా కాఠిన్యాన్ని ఎన్నుకోవడం – అది తీవ్రవాదం అవుతుంది; ఉదాహరణకు: పరిశుభ్రత కొరకు అంటే ఉదూ, గుసుల్ కొరకు నీటిని వినియోగించలేని స్థితిలో ఉన్న వ్యక్తి తయమ్మం ను ఆచరించకుండా, దానిని వదిలి నీటినే

ఉపయోగించినట్లైతే – అది అతనికి హాని కలగడానికి దారి తీస్తుంది.

6. ఇబ్నుల్ మునీర్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: ఈ హదీథులో ప్రవక్తత్వపు నిదర్శనాలలో నుండి ఒక నిదర్శనం ఉన్నది. ఎందుకంటే, ధర్మములో ఆచరణలలో తీవ్రస్థాయికి పోయి మార్గభ్రష్ఠులైన 'అతి' వాదులను (తీవ్రవాదులను) మేము చూసినాము మరియు మాకు ముందు గడిచిన ప్రజలు కూడా చూసినారు. దీని అర్థము 'ఇబాదత్' లో (ఆరాధనలో) అత్యంత పరిపూర్ణతను కోరుకోవడాన్ని నిరోధించడం కాదు, ఎందుకంటే ఇబాదత్'లో పరిపూర్ణత సాధించుట ప్రశంసించదగిన విషయాలలో ఒకటి. అసలు ఉద్దేశ్యము విసుగును కలిగించే విపరీత తత్వాన్ని నివారించడం; మరియు ఉత్తమమైన దానిని వదలివేయటానికి దారితీసే స్వచ్ఛంద ప్రార్థనలో అతిశయోక్తిని నివారించండం. ఉదాహరణకు: ఫర్జ్ నమాజును దాని నిర్ధారిత సమయానికి ఆవల ఆచరించడం; ఎలాగంటే ఒకవ్యక్తి రాత్రంతా నఫీల్ నమాజులు ఆచరించుటలో గడిపి ఫజ్ర్ నమాజు యొక్క జమాఅత్ జరుగుతున్న సమయాన నిద్రపోతూ ఉండడం, లేక సూర్యోదయం అయిపోయేంత వరకు నిద్రపోతూ ఉండడం.

(5795)

(288) – عن أنس بن مالك رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «يَسِّرُوا وَلَا تُعَسِّرُوا، وَبَشِّرُوا وَلَا تُنَفِّرُوا». [صحيح] - [متفق عليه]

(288) – అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "(ప్రజల కొరకు) విషయాలను తేలిక చేయండి, కష్టతరం చేయకండి; ప్రజలకు శుభవార్తలు వినిపించండి, వారిని దూరం చేయకండి". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు – షరియత్ అనుమతించిన పరిధులకు అనుగుణంగా ధర్మానికి సంబంధించిన విషయాలైనా లేక ప్రాపంచిక జీవితానికి సంబంధించిన విషయాలైనా ఆచరించుటకు, అనుసరించుటకు సులభతరం చేయాలి.

ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు సత్సందేశాలను, మంచి విషయాలను, శుభవార్తలను తెలియజేయాలని, వాటినుండి ప్రజలను దూరం చేయరాదని ఆదేశిస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ ను ప్రేమించేలా మరియు మంచి పనులు చేసేలా ప్రజలను ప్రోత్సహించడం విశ్వాసి యొక్క విధి.

2. ఒక దాయీ, ప్రజలకు ఇస్లాం సందేశాన్ని ప్రజలకు ఏవిధంగా చేరవేయాలి అనే విషయాన్ని వివేకవంతంగా అవగాహన చేసుకోవాలి.
3. ప్రజలకు మంచి విషయాలు బోధించుట, అందులో వారికి శుభవార్తలు వినిపించుట వారిలో సంతోషాన్ని, ఆసక్తిని, కలుగజేస్తుంది. వారికి సమాశ్వాసాన్ని, భరోసాను, కలిగిస్తుంది.
4. (విషయాలను సులభతరం చేయకుండా) ప్రయాస, ఇబ్బంది, కష్టము (కలిగేలా చేయడం) మొదలైనవి ప్రజలలో, ధర్మప్రచారకుడి మాటల పట్ల విముఖతను, సంశయవాదాన్ని కలుగజేస్తాయి.
5. ఇందులో తన దాసుల పట్ల అల్లాహ్ కారుణ్యము యొక్క అపారమైన విస్తృతిని గురించి, మరియు వారికొరకు ఆయన సహనశీలత కలిగిన మరియు ఆచరించుటకు సులభతరమైన ఒక ధర్మాన్ని ప్రసాదించడం గురించి తెలుస్తున్నది.
6. షరియత్ తీసుకు వచ్చిన ఆదేశం ఏమిటంటే – అది ప్రజలకు విషయాలను సులభతరం చేయడం.

(5866)

(289) – عن أنس رضي الله عنه قال: كُنَّا عِنْدَ عُمَرَ فَقَالَ: «نُهِينَا عَنِ التَّكَلُّفِ».

[صحيح] - [رواه البخاري]

(289) – అనస్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖనం : "(ఒకసారి) మేము ఉమర్ రజియల్లాహు అన్హు వద్ద ఉన్నాము. అపుడు ఆయన ఇలా అన్నారు "అత్-తకల్లఫి చేయుట నుండి మనలను నిషేధించుట జరిగింది" (అత్-తకల్లుఫ్ التَّكَلُّفِ అంటే 'ఎవరైనా, తాను నిజంగా అనుభూతి చెందని విషయాన్ని, అనుభూతి చెందినట్లు ఉద్దేశ్యపూర్వకంగా ప్రదర్శించుట) [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఇందులో ఉమర్ రజియల్లాహు అన్హు: "అవసరం లేకపోయినా, ఎదుటివారిని ఆకట్టుకోవడానికి తాను ఎక్కువ కష్టపడుతున్నట్లుగా ఉద్దేశ్యపూర్వకముగా మాట్లాడుటను, అలాగే అవసరం లేకపోయినా ఆచరణలలోనూ ఉద్దేశ్యపూర్వకముగా చేయుటను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారని" ఉల్లేఖించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'తాను నిజంగా అనుభూతి చెందని విషయాన్ని, అనుభూతి చెందినట్లు ఉద్దేశ్యపూర్వకంగా ప్రదర్శించుటకు' (అత్-తకల్లుఫ్ التَّكَلُّفِ) చెందిన విషయాలు ఏమిటంటే – ఎక్కువగా ప్రశ్నించడం, లేదా తనకు ఏమాత్రమూ జ్ఞానము లేని విషయములో ఎక్కువ

కష్టపడుతున్నట్లు ప్రదర్శించడం, లేదా ఏదైనా విషయానికి సంబంధించి అల్లాహ్ అన్ని విధాలుగా సమృద్ధిగా సామర్థ్యము ప్రసాదించినప్పటికీ, అవసరం లేకపోయినా ఆ విషయమును ఆచరించుటలో ఎక్కువగా కష్టపడే కఠిన వైఖరిని అవలంబించుట.

2. ఇందులో – ప్రతి ముస్లిం, తన మాటలలో గానీ, లేక ఆచరణలలో గానీ ఎదుటివారిని ఆకట్టుకోవడానికి ఎక్కువ కష్టపడుతున్నట్లు చూపించడం అనే అల్ప వైఖరి నుండి తనను తాను ఆపుకోవాలి, ప్రతి విషయములోనూ, ఉదా: తినుట, త్రాగుట, మాలాడుట మొదలైన ఇతర అన్ని విషయాలలోనూ, ఉదాత్తతను అలవాటు చేసుకోవాలి
3. ఇస్లాం సౌలభ్యతను కలిగి యున్న ధర్మము (అంటే తనను అనుసరించుటలో సౌలభ్యమును కలిగి యున్న ధర్మము).

(8945)

(290) – عن ابن عمر رضي الله عنهما أَنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «إِذَا أَكَلَ أَحَدُكُمْ فَلْيَأْكُلْ بِيَمِينِهِ، وَإِذَا شَرِبَ فَلْيَشْرَبْ بِيَمِينِهِ، فَإِنَّ الشَّيْطَانَ يَأْكُلُ بِشِمَالِهِ، وَيَشْرَبُ بِشِمَالِهِ». [صحيح] - [رواه مسلم]

(290) – అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం, "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "మీలో ఎవరైనా ఒకవేళ తింటే కుడి చేతితోనే తినండి, త్రాగితే కుడి చేతితోనే

త్రాగండి, ఎందుకంటే నిశ్చయంగా షైతాను ఎడమ చేతితో తింటాడు మరియు ఎడమ చేతితో త్రాగుతాడు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ముస్లిం కుడి చేతితోనే తినాలని, మరియు కుడి చేతితోనే త్రాగాలని ఆదేశిస్తున్నారు. మరియు ఎడమ చేతితో తినుటను, త్రాగుటను నిషేధిస్తున్నారు. ఎందుకంటే షైతాను అలా (ఎడమ చేతితో) తింటాడు మరియు త్రాగుతాడు కనుక.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఎడమ చేతితో తినుట మరియు త్రాగుట షైతాన్'ను అనుకరించినట్లు అవుతుంది, కనుక అది నిషేధించబడినది.

(58122)

(291) – عن عُمر بن أبي سلمة رضي الله عنه قال: كُنْتُ غُلَامًا فِي حَجْرِ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، وَكَانَتْ يَدِي تَطِيشُ فِي الصَّحْفَةِ، فَقَالَ لِي رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «يَا غُلَامُ، سَمِّ اللهَ، وَكُلْ بِيَمِينِكَ، وَكُلْ مِمَّا يَلِيكَ» فَمَا زَالَتْ تِلْكَ طِعْمَتِي بَعْدُ. [صحيح] - [متفق عليه]

(291) – ఉమర్ ఇబ్న్ అబీ సలమహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "నేను నా బాల్యములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి

పెంపకములో ఉంటిని. (భోజన సమయాన) నా చేయి భోజనపళ్ళెం అంతటా తిరుగుతూ ఉండేది. దాంతో రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నాతో ఇలా అన్నారు "ఓ బాలుడా! (తినుటకు ముందు) అల్లాహ్ పేరును స్మరించు, కుడి చేతితో తిను, మరియు నీకు దగ్గరగా (ఎదురుగా) ఉన్నదాని నుండి తిను." అప్పటి నుండి నేను ఆ విధంగానే తింటున్నాను." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఉమర్ బిన్ అబీ సలమహ్ రజియల్లాహు అన్హుమా, ప్రవక్త భార్యలలో ఒకరైన ఉమ్మె సలమహ్ రజియల్లాహు అన్హా యొక్క కుమారుడు. ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పెంపకము మరియు సంరక్షణలో పెరిగినారు. ఆయన ఇలా వివరిస్తున్నారు: భోజన సమయాన ఆయన చేయి భోజన పళ్ళెంలో అటు పక్కకు, ఇటు పక్కకు కదులుతూ ఉండేది అక్కడి నుండి పళ్ళెంలోని పదార్థాలను తీసుకోవడానికి. అది చూసి ప్రవక్త ఆయనకు మూడు భోజన మర్యాదలు బోధించినారు:

మొదటిది: భోజనం తినుట ప్రారంభించడానికి ముందు 'బిస్మిల్లాహ్' పఠించుట.

రెండవది: కుడి చేతితో తినుట.

మూడవది: భోజన పళ్ళెంలో తన వైపున అంటే తన ఎదురుగా,

తనకు దగ్గరగా ఉన్న దానిలో నుండి తినుట.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. తినుట మరియు త్రాగుట ప్రారంభించడానికి ముందు అల్లాహ్ పేరును స్మరించుట 'భోజన మర్యాదలలో' ఒకటి.
2. ప్రజలు తమ బాధ్యతలో, సంరక్షణలో ఉన్న పిల్లలకు వివిధ విషయాలకు సంబంధించి మర్యాదలను బోధించాలి.
3. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి దయాపూరిత వ్యవహారం, పిల్లలకు (ఏదైనా విషయాన్ని) బోధించుటలో, వారికి క్రమశిక్షణ నేర్పించుటలో వారి ఓర్పు కనిపిస్తున్నాయి.
4. భోజన మర్యాదలలో ఒకటి ఏమిటంటే మనిషి తనకు చేరువలో (తన ఎదురుగా) ఉన్నదానిలో నుండి తినుట – తన పళ్ళెంలో అనేక రకాల ఇతర భోజన పదార్థాలు ఉంటే తప్ప. అటువంటి సందర్భములో అతడు వాటినుండి తీసుకొన వచ్చును.
5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమకు బోధించిన దానికి, తమకు నేర్పిన క్రమశిక్షణకు సహబాలు కట్టుబడి ఉండేవారు. ఈ విషయాన్ని ఉమర్ బిన్ అబీ సలమహ్ రజియల్లాహు అన్హు యొక్క - "అప్పటినుండి నేను అదే విధంగా తింటున్నాను" - అనే మాటల ద్వారా అర్థం అవుతున్నది.

(58120)

(292) – عن أنس بن مالك رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِنَّ اللهَ لَيَرْضَى عَنِ الْعَبْدِ أَنْ يَأْكُلَ الْأَكْلَةَ فَيَحْمَدَهُ عَلَيْهَا، أَوْ يَشْرَبَ الشَّرْبَةَ فَيَحْمَدَهُ عَلَيْهَا». [صحيح] – [رواه مسلم]

(292) – అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఆహారం భుజించిన తరువాత, అందుకు అల్లాహ్ ను కొనియాడిన వ్యక్తి పట్ల అల్లాహ్ ఆనందభరితుడు అవుతాడు, అలాగే ఎవరైతే ఏదైనా పానీయాన్ని సేవించిన తరువాత అందుకు అల్లాహ్ ను కొనియాడుతాడో అతని పట్ల అల్లాహ్ ఆనందభరితుడు అవుతాడు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు – అల్లాహ్ యొక్క ప్రీతి, ఆశీర్వాదాలు పొందే మార్గాలలో ఒకటి – దాసుడు తన ప్రభువు (అల్లాహ్) యొక్క అనుగ్రహాల పట్ల, ఆయన దాతృత్వము, కారుణ్యము పట్ల ఆయనను (అల్లాహ్ ను) స్తుతించుట, కీర్తించుట. అతడు ఏదైనా ఆహారాన్ని భుజించినపుడు "అల్'హందులిల్లాహ్" (సకల స్తోత్రములు, పొగడ్తలు, కృతజ్ఞతలు కేవలం అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి) అంటాడు, అతడు ఏదైనా పానీయము త్రాగినపుడు

"అల్'హందులిల్లాహ్" (సకల స్తోత్రములు, పొగడ్తలు, కృతజ్ఞతలు కేవలం అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి) అంటాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో అల్లాహ్ యొక్క దాతృత్వపు ఘనత తెలియుచున్నది – జీవించుట కొరకు ఆయన ఉపాధి ప్రసాదిస్తున్నాడు. అందుకు కేవలం స్తుతులు, ప్రశంసలు, కృతజ్ఞతలతోనే సంతృప్తి చెందుతున్నాడు.
2. అల్లాహ్ యొక్క సంతృప్తిని, సంతోషాన్ని పొందే సులభమైన మార్గము, తిన్న తరువాత, త్రాగిన తరువాత "అల్'హందులిల్లాహ్" అని ఆయనను స్తుతించడం.
3. (అన్నం) తినుట మరియు (నీళ్ళు) త్రాగుటకు సంబంధించిన మర్యాదలు: తిన్న తరువాత, త్రాగిన తరువాత తప్పనిసరిగా "అల్'హందులిల్లాహ్" (సకల స్తోత్రములు, పొగడ్తలు అల్లాహ్ కు మాత్రమే చెందుతాయి) అని అల్లాహ్ యొక్క ఘనతను కొనియాడుట.

(5798)

(293) – عَنْ سَلَمَةَ بْنِ الْأَكْوَعِ رضي الله عنه: أَنَّ رَجُلًا أَكَلَ عِنْدَ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِشِمَالِهِ، فَقَالَ: «كُلْ بِيَمِينِكَ»، قَالَ: لَا أَسْتَطِيعُ، قَالَ: «لَا اسْتَطَعْتَ»، مَا مَنَعَهُ إِلَّا الْكِبْرُ، قَالَ: فَمَا رَفَعَهَا إِلَى فِيهِ. [صحيح] - [رواه مسلم]

(293) – సలమహ్ ఇబ్న్ అల్ అక్వ్ఇ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో ఎడమ చేతితో తినసాగాడు. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "కుడిచేతితో తిను". దానికి అతడు "నేను అలా చేయలేను" అన్నాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "నీవు అలా చేయకుండానే ఉండిపోవుదువుగాక" అన్నారు. వాస్తవానికి అతడు అహంకారం కొద్దీ నిరాకరించినాడు. (అతణ్ణి గురించి) ఇలా అన్నారు: "ఆ తరువాత అతడు తన కుడి చేతిని ఎప్పుడూ నోటి వరకు ఎత్తలేక పొయినాడు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఒక వ్యక్తి ఎడమ చేతితో తినడం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూసినారు. అందుకని అతడిని కుడి చేతితో తినమని ఆదేశించినారు. ఆ వ్యక్తి అహంకారం కొద్దీ అలా చేయలేనని అబద్ధం చెప్పాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడు కుడి చేతితో తినడం నిషేధమైపోయేలా దుఆ చేసారు. అతడి కుడి చేతికి పక్షవాతం వచ్చేలా చేసి, అల్లాహ్ ఆయన దుఆను స్వీకరించాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా తినడం అనేది తప్పనిసరిగా కుడి చేతితో

మాత్రమే చేయాలని మరియు ఎడమ చేతితో తినడం నిషేధమని తెలుస్తున్నది.

2. షరియత్ ఆదేశాలను అమలు చేయడంలో అహంకారం ప్రదర్శించడం శిక్షార్హము అని తెలుస్తున్నది.
3. ఇందులో – అల్లాహ్ తన సందేశహరుడైన మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క దుఆను వెంటనే ఆమోదించి ఆయనకు ఘనతనొసంగడం చూస్తాము.
4. అలాగే ఇందులో షరియత్ ప్రకారం - చివరికి బోజనం తినే విషయంలో నైనా సరే - మంచిని చేయమని ఆదేశించడం మరియు చెడును నిరోధించడం చేస్తూ ఉండాలని తెలియుచున్నది.

(3372)

(294) – عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللَّهِ رضي الله عنهما أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَنْ أَكَلَ ثُومًا أَوْ بَصَلًا، فَلْيَعْتَزِلْنَا -أَوْ قَالَ: فَلْيَعْتَزِلْ- مَسْجِدَنَا، وَلْيَقْعُدْ فِي بَيْتِهِ»، وَأَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أُتِيَ بِقِدْرٍ فِيهِ خَضِرَاتٌ مِنْ بُقُولٍ، فَوَجَدَ لَهَا رِيحًا، فَسَأَلَ فَأُخْبِرَ بِمَا فِيهَا مِنَ البُقُولِ، فَقَالَ قَرِّبُوهَا إِلَى بَعْضِ أَصْحَابِهِ كَانَ مَعَهُ، فَلَمَّا رَآهُ كَرِهَ أَكْلَهَا، قَالَ: «كُلْ فَإِنِّي أُنَاجِي مَنْ لاَ تُنَاجِي».

ولِمُسْلِمٍ عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ، عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «مَنْ أَكَلَ مِنْ هَذِهِ الْبَقْلَةِ، الثُّومِ - وقَالَ مَرَّةً: مَنْ أَكَلَ الْبَصَلَ وَالثُّومَ وَالْكُرَّاثَ فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا، فَإِنَّ

الْمَلَائِكَةَ تَتَأَذَّى مِمَّا يَتَأَذَّى مِنْهُ بَنُو آدَمَ». [صحيح] - [متفق عليه]

(294) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖన: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే వెల్లుల్లి లేదా ఉల్లిపాయలు తింటాడో, అతడు మా నుండి దూరంగా ఉండాలి" లేదా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "అతడు మా మస్జిదు నుండి దూరంగా ఉండాలి మరియు తన ఇంటిలోనే ఉండాలి" మరియు (ఒకసారి)ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు, ఆకుపచ్చని కూరగాయలతో కూడిన ఒక కుండ తీసుకు రావడం జరిగింది. అందులో నుండి (ఒకరకమైన) వాసన వస్తున్నది. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం దాని గురించి అడిగారు; మరియు వారికి కుండలో ఉన్న కూరగాయలను గురించి చెప్పడం జరిగింది. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తనతో పాటు ఉన్న ఒక సహచరుని వద్దకు దానిని తీసుకు రండి అని ఆదేశించినారు. దానిని అతడు (ఆ సహచరుడు) తినడానికి ఇష్టపడలేదు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "తిను! (నా విషయం వేరు) ఎందుకంటే, ఎవరితోనైతే మీరు సంభాషించలేరో నేను ఏకాంతములో ఆయనతో సంభాషిస్తూ ఉంటాను, ". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరైతే పచ్చి ఉల్లిపాయలు, పచ్చి వెల్లుల్లి తిన్నాడో అతడు మస్జిదుకు రారాదని నిషేధించినారు - అలా వాటిని తిని, దాని వాసన వస్తున్న నోటితో మస్జిదుకు వచ్చినట్లయితే, జమాఅత్'తో నమాజు చదవడానికి వచ్చిన తన సోదరులను ఇబ్బందికి గురిచేస్తాడు అనే ఉద్దేశ్యంతో. ఈ నిషేధాన్ని 'తన్'జీహీ' అంటారు; అంటే ఇది, వాటిని తిని వాసన వచ్చే నోటితో మస్జిదుకు రావడాన్ని మాత్రమే నిషేధిస్తున్నది, వాటిని తినడం నుండి కాదు; ఎందుకంటే అవి 'హలాల్' (షరియత్ అనుమతించిన) ఆహారపదార్థాలు. తరువాత కూరగాయలతో కూడిన ఒక కుండను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకు రావడం జరిగింది. దాని నుండి వస్తున్న వాసనను చూసి, దాని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడుగగా, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కు దానిలో ఏమి ఉన్నదో తెలియజేయడం జరిగింది. అది విని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని తినడానికి ఇష్టపడలేదు. వారు ఆ కుండను తనతోపాటు ఉన్న సహచరుల వైపునకు పంపినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంను అనుకరిస్తూ వారు కూడా దానిని తినడానికి అయిష్టత చూపినారు. అది చూసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీరు తినండి! ఎందుకంటే నేను వహీ

తీసుకుని వచ్చే దైవదూతలతో సంభాషిస్తుంటాను".

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇలా తెలియజేసినారు – దుర్వాసన వలన మనుషులకు ఏ విధంగానైతే ఇబ్బంది, హాని కలుగుతుందో, అదేవిధంగా దైవదూతలకు కూడా కలుగుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఎవరైతే పచ్చి వెల్లుల్లి, పచ్చి ఉల్లిపాయలు మరియు పచ్చి ఉల్లి ఆకులు తిన్నారో వారు మస్జిదునకు రావడం పట్ల నిషేధాన్ని చూడవచ్చు.
2. దేనిని తినడం వల్ల నోటి నుండి దుర్వాసన వస్తుందో అంటే ఆ కారణంగా సలాహ్ కొరకు వచ్చిన ముస్లిములకు బాధ ఇబ్బంది కలుగుతుందో, అటువంటి ప్రతి వస్తువూ ఈ కోవలోనికి చేరుతుంది, ఉదాహరణకు పొగత్రాగుట మరియు పొగాకు, జర్దా నములుట మొదలైనవి.
3. వాటి పట్ల అయిష్టానికి కారణం అవి కలిగించే దుర్వాసన. కనుక వాటిని బాగా ఉడక బెట్టడం ద్వారా, లేక బాగా వండడం ద్వారా వాటి నుండి దుర్వాసన కలిగించే లక్షణం తొలగిపోతే అయిష్టత కూడా తొలగిపోతుంది.
4. మస్జిదులో జమాఅత్'తో నమాజుకు హాజరు కావలసి ఉన్నవారు వీటిని తిని మస్జిదుకు వెళ్లడం ఇష్టమైన చర్య కాదు (మక్రూహ్),

కనుక నమాజుకు హాజరు కావలసి ఉన్నవారు వీటిని తినకుండా ఉండాలి. మస్జిదులో నమాజుకు హాజరు కాకుండా ఉండే ఉద్దేశ్యంతో వీటిని తిన్నట్లయితే అది హరాం చర్య అవుతుంది.

5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వీటిని తినడం నుండి దూరంగా ఉన్నారు; అందుకు కారణం అవి తినడం హరాం (నిషేధం) అని కాదు, ఎందుకంటే వారు సల్లల్లాహు అలైహి వసల్లం దైవదూత అయిన జిబ్రీల్ (అలైహిస్సలాం) తో సంభాషిస్తూ ఉంటారు కనుక.
6. ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క అద్భుతమైన బోధనా విధానాన్ని గమనించవచ్చు. వారు పచ్చి ఉల్లి, పచ్చి వెల్లుల్లి, పచ్చి ఉల్లి ఆకులు తినరాదు అనే తన తీర్పు వెనుక ఉన్న హేతువును స్పష్టం చేయడం ద్వారా వింటున్న వారిలో భరోసాను కలుగజేసారు.
7. అల్'ఖాజీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: "ధర్మ పండితులు ఈ విషయం మస్జిదులకు మాత్రమే కాకుండా ఎక్కడైతే ఇబాదత్ (అరాధన) కొరకు ప్రజలు జమ అవుతారో అటువంటి ప్రదేశాలన్నింటికీ వర్తిస్తుంది అన్నారు, ఉదాహరణకు: ఈద్ ప్రార్థనలు జరిగే స్థలాలు (ఈద్'గాహ్ లు మొ.); మృతుని కొరకు ప్రార్థన జరిగే స్థలాలు (సలాతుల్ జనాయిజ్ జరిగే స్థలాలు) మొదలైన ప్రదేశాలు. అదే విధంగా జ్ఞానసముపార్జనకు

సంబంధించిన సమావేశాలు జరిగే స్థలాలు; అల్లాహ్ యొక్క 'దిక్ర్' (స్మరణ) జరిగే స్థలాలు మొదలైనవి. అయితే మార్కెట్ స్థలాలు, సంతలు మరియు అటువంటి ప్రదేశాలు ఇందులోనికి రావు.

8. ఇంకా ధర్మ పండితులు ఇలా అన్నారు: ఎవరైతే పచ్చి వెల్లుల్లి, ఉల్లిపాయలు మరియు పచ్చి ఉల్లి ఆకులు తింటాడో; మస్జిదు ఖాళీగా ఉండి ఎవరూ లేకపోయినప్పటికీ, అతడు మస్జిదులోనికి ప్రవేశించకుండా నిషేధించబడతాడు అనడానికి ఈ హదీథు ఒక నిదర్శనం; ఎందుకంటే మస్జిదు దైవదూతలు ఉండే ప్రదేశం, వారి నివాస స్థలం. మరియు ఈ హదీథు ఉన్న సందేశం యొక్క సాధారణత్వం కూడా మరొక కారణం.

(4850)

(295) – عَنْ سَهْلِ بْنِ مُعَاذِ بْنِ أَنَسٍ عَنْ أَبِيهِ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَنْ أَكَلَ طَعَامًا فَقَالَ: الحَمْدُ لِلَّهِ الَّذِي أَطْعَمَنِي هَذَا وَرَزَقَنِيهِ مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلاَ قُوَّةٍ، غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ». [حسن] – [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(295) – సహల్ బిన్ ము'ఆజ్ ఇబ్న్ అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఆహారం భుజించిన తరువాత ఎవరైతే "అల్ హందులిల్లాహిల్లదీ అత్'అమనీ హాదా వ రజఖనీహి మిన్ గైరి హౌలిమ్మిన్నీ వలా ఖువ్వహ్" (ప్రశంసలన్నీ ఆ అల్లాహ్ కొరకే శోభిస్తాయి, ఎవరైతే నాలో ఎటువంటి

శక్తి, బలమూ లేకపోయినా నాకు ఈ ఆహారాన్ని సమకూర్చినాడో) – అని పలుకుతాడో, అతని పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి." [ప్రామాణికమైనది]

వివరణ:

ఆహారం భుజించిన తరువాత ప్రతి ఒక్కరూ అల్లాహ్ యొక్క ఘనతను కొనియాడాలని (ఆయన ఘనత ముందు మన అశక్తతను గుర్తించాలని) ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హితబోధ చేస్తున్నారు. 'అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, ఆయన సహాయంతో తప్ప, ఆహారం తెచ్చుకొనుటకు గానీ, దానిని భుజించుటకు గానీ శక్తిలేని వాడను' అని. ఆహారం భుజించిన తరువాత ఎవరైతే ఆ విధంగా అల్లాహ్ యొక్క ఘనతను కొనియాడుతారో, అతని పూర్వపు చిన్న చిన్న పాపాలన్నీ క్షమించబడుటకు అర్హుడవుతాడు అనే శుభవార్తను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందజేస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఆహారం భుజించునపుడు చివరన అల్లాహ్ యొక్క ఘనతను కొనియాడుట అభిలషణీయం.
2. ఈ హదీథు ఒక విధంగా అల్లాహ్ తన దాసులపై చూపిన అనుగ్రహం యొక్క ప్రకటన. వారి కొరకు ఆయన ఉపాధి

మార్గాలను పొందుపరిచినాడు, వాటిని సులభతరం చేసినాడు; మరియు దానిని పాపాలకు ప్రాయశ్చిత్తంగా చేసినాడు.

3. దాసుల వ్యవహారాలు అన్నీ సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ నుండే; వారి స్వంత శక్తి మరియు బలం కారణంగా అవి జరుగవు. అందుకనే దాసుడు వనరులు, ఉపకరణాలు మరియు మూలాధారాలపై పని చేయమని ఆజ్ఞాపించబడినాడు (ఫలితం కేవలం అల్లాహ్ నుండి మాత్రమే).

(5431)

(296) – عن أبي هريرة رضي الله عنه قال: كان رسولُ الله صلى الله عليه وسلم إِذَا عَطَسَ وَضَعَ يَدَهُ -أَوْ ثَوْبَهُ- عَلَى فِيهِ، وَخَفَضَ -أَوْ غَضَّ- بِهَا صَوْتَهُ. [صحيح] - [رواه أبو داود والترمذي وأحمد]

(296) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎపుడైనా తుమ్మినపుడు - తుమ్ము శబ్దాన్ని అణచివేయడానికి, లేదా తక్కువ చేయడానికి - తన చేతిని గానీ లేదా ఏదైనా వస్త్రాన్ని గానీ తన నోటికి అడ్డుగా పెట్టుకునేవారు." [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎపుడైనా తుమ్మినపుడు:

మొదట: ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం నోటికి చేతిని లేదా ఏదైనా వస్త్రాన్ని అడ్డుగా పెట్టుకునేవారు – తుమ్ము కారణంగా తన నోటి నుండి లేదా ముక్కు నుండి ఏమైనా బయటకు చింది అక్కడ కూర్చున్న వారికి ఇబ్బంది కలిగించకుండా.

రెండు: ఆయన తన గొంతు నుండి ఎక్కువగా శబ్దం బయటకు రాకుండా (సాధ్యమైనంత) తక్కువ చేసేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో తుమ్ముటకు సంబంధించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి (ప్రవర్తనా విధానం), ఒక మార్గదర్శకముగా వివరించబడినది.
2. తుమ్మినపుడు నోటికి అడ్డుగా ఏదైనా వస్త్రాన్ని, ఉదాహరణకు: చేతి రుమాలు, లేక అటువంటి ఏదైనా వస్త్రాన్ని పెట్టుకోవాలని సిఫారసు చేయబడుతున్నది – నోటి నుండి లేదా ముక్కు నుండి ఇతరులకు హాని, లేదా ఇబ్బంది కలిగించే ఏ పదార్థమూ బయటకు రాకుండా.
3. తుమ్మినప్పుడు స్వరాన్ని తగ్గించుకోవడం తప్పనిసరి, మరియు ఇది మర్యాద యొక్క పరిపూర్ణత లోని మరియు నైతికత యొక్క గొప్పతనం లోని విషయము.

(3317)

(297) – عَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِنَّ اللَّهَ يُحِبُّ أَنْ تُؤْتَى رُخَصُهُ، كَمَا يُحِبُّ أَنْ تُؤْتَى عَزَائِمُهُ». [صحيح] - [رواه ابن حبان]

(297) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "అల్లాహ్, (దాసుడు) తన ఆదేశాలను తీసుకొనుటను, వాటిపై ఆచరించుటను ఏవిధంగానైతే ఇష్టపడతాడో, తాను అనుమతించిన విషయాలను (సౌలభ్యాలను, రాయితీలను) తీసుకొనుటను, వాటిపై ఆచరించుటను కూడా అదే విధంగా ఇష్టపడతాడు". [దృఢమైనది] - [దాన్ని ఇబ్నె హిబ్బాస్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: షరియత్ ప్రకారము బాధ్యులైన వ్యక్తుల కొరకు (ముకల్లిఫ్'ల కొరకు), కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, షరియత్ యొక్క ఆదేశాలను ఆచరించుటలో, ఆరాధనలలో (అహ్'కామ్, మరియు ఇబాదాత్ లలో) అల్లాహ్ కొన్ని రాయితీలను, సదుపాయాలను, సౌలభ్యాలను ప్రసాదించినాడు. ఉదాహరణకు ప్రయాణములో ఉంటే రెండు నమాజులను ఒకే సమయాన ఆచరించుట, మరియు నమాజులలో రకాతుల సంఖ్యను తక్కువ చేసి ఆచరించుట

మొదలైనవి. తన దాసుడు ఆ రాయితీలు తీసుకొనుటను అల్లాహ్ ఇష్టపడతాడు. ఏ విధంగానైతే, విధి చేయబడిన విషయాలకు సంబంధించి తన ఆదేశాలను దాసుడు తీసుకొనుటను, వాటి పై ఆచరించుటను ఆయన ఇష్టపడతాడో. ఎందుకంటే విధి చేయబడిన విషయాలకు సంబంధించి అయినా, రాయితీలకు సంబంధించి అయినా అల్లాహ్ యొక్క ఆదేశము ఒక్కటే (ఆదేశిస్తున్నది అల్లాహ్ యే).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో, షరియత్ యొక్క ఆదేశాలలో (కొన్ని సందర్భాలలో) రాయితీలు ప్రసాదించుటలో, తన దాసులపై పరమ పవిత్రుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహం, ఆయన కరుణ తెలుస్తున్నది. ఆ రాయితీలను దాసుడు స్వీకరించుటను అల్లాహ్ ఇష్టపడతాడు.
2. అలాగే ఈ హదీసులో, షరియత్ యొక్క పరిపూర్ణత మరియు ఆదేశాలను పాటించుటలో ఒక ముస్లిం ఎదుర్కొనే కష్టాలను తొలగించుట కనిపిస్తున్నది.

(65017)

(298) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ يُرِدِ اللهُ بِهِ خَيْرًا يُصِبْ مِنْهُ». [صحيح] - [رواه البخاري]

(298) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "అల్లాహ్ ఎవరికైతే మంచి చేయాలని తలపోస్తాడో అతడిని బాధలు, కష్టాలు అనుభవించేలా చేస్తాడు". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు – అల్లాహ్ ఒకవేళ విశ్వాసులైన తన దాసులలో ఎవరికైనా మంచి చేయాలని తలిస్తే (ముందుగా) వారిని కష్టాల పాలు చేయడం ద్వారా అంటే వారి సంపదలలో నష్టాలు లేదా వారి కుటుంబాలలో కష్టాల ద్వారా వారిని పరీక్షిస్తాడు. ఎందుకంటే, కష్టాలలో ఒక నిజమైన విశ్వాసి, దుఆల ద్వారా (అల్లాహ్ ను వేడుకొనడం ద్వారా) అల్లాహ్ వైపునకు మరలుతాడు. తద్వారా అతడి పాపాలకు ప్రాయశ్చిత్తం జరుగుతుంది, అతడి స్థానాలు ఉన్నతం అవుతాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక నిజమైన విశ్వాసి అనేక కష్టాలకు గురిచేయబడతాడని తెలుస్తున్నది.
2. కష్టాలు, బాధలు అనేవి అల్లాహ్ తరఫు నుండి తన దాసుల కొరకు, అల్లాహ్ తన దాసులను ప్రేమిస్తున్నాడు అనడానికి ఒక

నిదర్శనం కావచ్చు. తద్వారా అతడి స్థానము, హోదా ఉన్నతం చేయబడతాయి, అతడి పాపాలు తుడిచి వేయబడతాయి.

3. ఇందులో కష్టాలు, బాధలు ఎదురైనపుడు బెదిరిపోకుండా, (అల్లాహ్ నందు విశ్వాసముతో) సహనం వహించాలి అనే హితబోధ ఉన్నది.

(4204)

(299) – عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ وَعَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنهما عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: «مَا يُصِيبُ الْمُسْلِمَ مِنْ نَصَبٍ وَلَا وَصَبٍ وَلَا هَمٍّ وَلَا حُزْنٍ وَلَا أَذًى وَلَا غَمٍّ حَتَّى الشَّوْكَةِ يُشَاكُهَا إِلَّا كَفَّرَ اللهُ بِهَا مِنْ خَطَايَاهُ». [صحيح] - [متفق عليه]

(299) – అబీ సయీద్ అల్ ఖుద్రీ మరియు అబీ హురైరహ్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఒక ముస్లింకు ఎలాంటి అలసట, అనారోగ్యం, చింత, దుఃఖం, హాని లేదా వేదన కలిగినా, చివరికి ముల్లు గుచ్చుకున్నా - అల్లాహ్ అతని పాపాలలో కొన్నింటిని క్షమించి వేస్తాడు." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ఒక విశ్వాసికి (ముస్లిమునకు) ఎలాంటి అలసట,

అనారోగ్యం, చింత, దుఃఖం, కష్టం, హాని లేదా వేదన కలిగినా, పస్తులు ఉండవలసి వచ్చినా, చివరికి ముల్లు గుచ్చుకున్నా – అది అతని పాపాలకు పరిహారంగా మారుతుంది, మరియు అతని కొరకు పాపాలనుండి ఉపశమనంగా పరిణమిస్తుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో విశ్వాసులైన తన దాసుల పట్ల అల్లాహ్ యొక్క కృప, ఆయన యొక్క కరుణ మరియు అనుగ్రహం తెలుస్తున్నాయి. ఇహలోక జీవితంలో దానునిపై వచ్చిపడే కష్టాలు, తద్వారా (నరక శిక్షతో పోలిస్తే) అతనికి కలిగే అతి తక్కువ బాధ కారణంగా ఆయన అతని పాపాలను క్షమిస్తాడు.
2. ఒక విశ్వాసి (ముస్లిం) ఈ ఇహలోక జీవితంలో అతనిపై ఏ కష్టం వచ్చిపడినా దాని ద్వారా అతడు అల్లాహ్ నుండి ప్రతిఫలాన్ని కోరుకోవాలి; అది చిన్నదైనా, లేక పెద్దదైనా అన్నింటిపై సహనం వహించాలి, తద్వారా అతడు (తీర్పు దినమున) తన స్థానములో వృద్ధినీ, మరియు తన పాపములకు పరిహారాన్నీ పొందుతాడు.

(3701)

(300) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «مَا يَزَالُ البَلاَءُ بِالمُؤْمِنِ وَالمُؤْمِنَةِ فِي نَفْسِهِ وَوَلَدِهِ وَمَالِهِ حَتَّى يَلْقَى اللَّهَ وَمَا عَلَيْهِ خَطِيئَةٌ». [حسن] - [رواه الترمذي وأحمد]

(300) – అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "విశ్వాసులలో స్త్రీలు, పురుషులు ఎవరైనా – స్వయంగా వారి విషయంలోనూ, వారి సంతానం విషయంలోనూ, వారి సంపదల విషయంలోనూ పరీక్షించబడుతూనే ఉంటారు - చివరికి వారు తమ ఖాతాలో ఒక్క పాపము కూడా లేకుండా అల్లాహ్'ను కలుసుకునే వరకు." [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపరుస్తున్నారు : కష్టాలు వచ్చి మీద పడడం, వాటి ద్వారా అల్లాహ్ విశ్వాసులైన స్త్రీలను, పురుషులను పరీక్షించడం – ఈ రెండూ ఒకదాని నుండి మరొకటి విడదీయలేని విషయాలు. వాటి ద్వారా అల్లాహ్ స్వయంగా వారిని పరీక్షిస్తాడు – ఉదాహరణకు: స్త్రీలను, పురుషులను వారి ఆరోగ్యం విషయంలో, వారి శరీరం విషయంలో రుగ్మతలకు గురి చేసి; అలాగే సంతానం విషయంలో పరీక్షిస్తాడు, ఉదాహరణకు: సంతానాన్ని వ్యాధిగ్రస్తులను చేసి, వారిని మరణింపజేసి, లేదా వారిని తల్లిదండ్రుల పట్ల అవిధేయులుగా చేసి, లేదా ఇంకా వేరే విధానాలలో; అలాగే వారి సంపదల విషయంలోనూ పరీక్షిస్తాడు, ఉదాహరణకు: పేదరికానికి గురి చేసి, లేదా వ్యాపారంలో నష్టాలకు గురి చేసి, లేదా పేద

జీవన పరిస్థితులలో మరియు జీవనోపాధిలో ఇబ్బందులకు గురి చేసి పరీక్షిస్తాడు; ఇలా అల్లాహ్ ఆ పరీక్షల ద్వారా వారి పాపాలు మరియు అతిక్రమణలు అన్నింటినీ పరిహరించే వరకు చేస్తాడు; ఆ విధంగా అతను అల్లాహ్‌ను కలిసినప్పుడు, అతను చేసిన పాపాలన్నింటి నుండీ మరియు అతిక్రమణలన్నింటి నుండీ శుద్ధి చేయబడిన స్థితిలో వారు అల్లాహ్ ను కలుసుకుంటారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇది తన దాసుల పట్ల అల్లాహ్ యొక్క కరుణ – వారిని ఇహలోక జీవితంలోనే పరీక్షలకు గురి చేసి వారి పాపాలను, వారి అతిక్రమణలను ఇక్కడే పరిహరించుకు పోయేలా చేయటం.
2. దానునిపై వచ్చి పడే పరీక్షలు ఒక షరతుపై ఆధారపడి అతడి పాపాలను, అతిక్రమణలను పరిహరిస్తాయి – ఆ షరతు ఏమిటంటే అతడు విశ్వాసాన్ని కలిగి ఉండడం, దానిని కోల్పోకుండా ఉండడం, పరీక్షలు అతనిపై వచ్చిపడుతుండడంతో అతడు అసహనానికి, అసంతృప్తికి, కోపానికి గురికాకుండా – సహనం వహించడం.
3. ఈ హదీథులో అన్ని విషయాలలో సహనం వహించడం, ఓపికగా ఉండడం అవసరం అనే హితబోధ ఉన్నది – అది మనం ఇష్టపడే విషయమైనా, మనకు ఇష్టం లేని విషయమైనా సరే – అల్లాహ్ ఆదేశించిన దానిని ఆచరించుటలో సహనం వహించాలి, అలాగే

అల్లాహ్ నిషేధించిన వాటి నుండి పూర్తిగా దూరంగా ఉండుటలో సహనం వహించాలి; అది కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ, మరియు ఆయన శిక్షకు భయపడుతూ జరగాలి.

4. ఈ హదీథులో "విశ్వాసులలో స్త్రీలు, పురుషులు.." అని పేర్కొనబడింది. ఇటువంటి సందర్భాలలో అభివ్యక్తి కొరకు వాడే పదాలు సాధారణంగా పుంలింగ పదాలే అయి ఉంటాయి. అయినప్పటికీ అందులో ఉన్న విషయము, లేద ఆదేశము పురుషులకు మాత్రమే కాకుండా, స్త్రీలకు కూడా వర్తిస్తుంది. కానీ ఈ హదీథులో అలా కాకుండా "విశ్వాసులలో స్త్రీలు.." అని స్త్రీలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పేర్కొనడం జరిగింది. అలా పేర్కొనటం దేనికి సాక్ష్యమంటే, స్త్రీలపై కూడా ఏదైనా కష్టం, ఆపద వచ్చి పడితే ఆమెకు కూడా ఇదే విధమైన ప్రతిఫలం ఇవ్వబడుతుంది – ఆమె పాపాలు, ఆమె అతిక్రమణలు అన్నీ పరిహరించి పోయి ఆమె అల్లాహ్'ను కలుసుకుంటుంది.

5. అల్లాహ్ యొక్క దాసునిపై, ఒకదాని తరువాత ఒకటిగా వచ్చి పడే కష్టాలను, బాధలను, పరీక్షలను ఎదుర్కొనడాన్ని ఏ విషయం సులభతరం చేస్తుంది అంటే, అది తద్వారా లభించే పుణ్యఫలం యొక్క ఘనతయే.

(301) – عَنْ صُهَيْبٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «عَجَبًا لِأَمْرِ الْمُؤْمِنِ، إِنَّ أَمْرَهُ كُلَّهُ خَيْرٌ، وَلَيْسَ ذَاكَ لِأَحَدٍ إِلَّا لِلْمُؤْمِنِ، إِنْ أَصَابَتْهُ سَرَّاءُ شَكَرَ، فَكَانَ خَيْرًا لَهُ، وَإِنْ أَصَابَتْهُ ضَرَّاءُ صَبَرَ، فَكَانَ خَيْرًا لَهُ». [صحيح] - [رواه مسلم]

(301) – షుఐబ్ ఇబ్న్ సినాన్ అర్'రూమీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఒక విశ్వాసి యొక్క వ్యవహారం ఎంత అద్భుతమైనది! నిశ్చయంగా అతని అన్ని వ్యవహారాలు అతని కొరకు శుభాల్నే కలిగి ఉంటాయి. ఇలా ఒక విశ్వాసికి తప్ప మరింకెవరికీ ఉండదు. ఒకవేళ అతనికి మంచి కలిగితే, అతడు (అల్లాహ్'కు కృతజ్ఞతలు తెలుపుకుని) కృతజ్ఞుడై ఉంటాడు, అది అతనికి శుభప్రదమైనది; ఒకవేళ అతనికి ఏదైనా ఆపద కలిగితే, అతడు దానిపై సహనం వహిస్తాడు, అది కూడా అతనికి శుభప్రదమైనదే." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసి యొక్క స్థితి మరియు అతని వ్యవహారాల పట్ల ప్రశంసా పూర్వకమైన ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు; ఎందుకంటే అతడి అన్ని పరిస్థితులూ అతని కొరకు శుభాన్ని కలిగి ఉంటాయి. ఈ పరిస్థితి కేవలం ఒక విశ్వాసికి తప్ప మరింకెవ్వరికీ ఉండదు. ఒకవేళ అతనికి ఏదైనా శుభం కలిగితే అతడు

దానిపై అల్లాహ్'కు కృతజ్ఞతలు అర్పిస్తాడు, ఇంకా మరింతగా కృతజ్ఞుడై ఉంటాడు. దానికి గాను అతడు (తీర్పు దినాన) ప్రతిఫలం కూడా పొందుతాడు. అలాగే ఒకవేళ అతనికి ఏదైనా ఆపద కలిగితే అతడు దానిపై సహనం వహిస్తాడు. అల్లాహ్ నుండి ప్రతిఫలాన్ని ఆశిస్తాడు, అందుకు అతనికి ప్రతిఫలం లభిస్తుంది. కనుక ప్రతి స్థితిలోనూ అతనికి ప్రతిఫలం బహూకరించబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీథులో శుభం కలిగినపుడు అల్లాహ్'కు కృతజ్ఞతలు తెలుపుకోవడం, కష్టం కలిగినపుడు సహనం వహించడం – ఈ రెండు గుణాలు కలిగి ఉండుట యొక్క ఘనత తెలియు చున్నది. ఎవరైతే ఇలా చేస్తారో అతడు ఇహపరలోకాల శుభాలను పొందుతాడు. అలాగే ఎవరైతే అల్లాహ్ ప్రసాదించిన శుభాల పట్ల కృతజ్ఞుడై ఉండడో, మరియు కష్టం సంభవించినపుడు సహనం వహించడో అతడు ఇహపరలోకాల శుభాలను కోల్పోతాడు మరియు పాపాన్ని మూటగట్టుకుంటాడు.
2. ఇందులో విశ్వాసము కలిగి ఉండుట యొక్క ఘనత, మరియు ప్రతి స్థితిలోనూ కేవలం విశ్వాసం కలిగి ఉన్న వారు మాత్రమే (విశ్వాసులు మాత్రమే) శుభాలు పొందుతారు అని తెలియుచున్నది.

3. అల్లాహ్ యొక్క పూర్వనిర్దేశాన్ని (విధివ్రాతను) విశ్వసించే వ్యక్తి ప్రతి స్థితిలోనూ అతడు సంపూర్ణంగా సంతృప్తిని కలిగి ఉంటాడు. అదే అవిశ్వాసి తనపై కష్టాలు వచ్చి పడినపుడు అసంతృప్తిలో పడిపోతాడు, శుభాలు కలిగినపుడు, ఆ శుభాలు తీసుకువచ్చిన సిరిసంపదలలో పడిపోయి, వాటిని అల్లాహ్ యొక్క విధేయతకు అనుగుణమైన వాటిలో ఖర్చుచేయడం అటుంచి, అల్లాహ్ యొక్క విధేయతకు దూరమైపోతాడు.
4. అల్లాహ్ యొక్క పూర్వనిర్దేశాన్ని (విధివ్రాతను) విశ్వసించే వ్యక్తి ప్రతి స్థితిలోనూ అతడు సంపూర్ణంగా సంతృప్తిని కలిగి ఉంటాడు. అదే అవిశ్వాసి తనపై కష్టాలు వచ్చి పడినపుడు అసంతృప్తిలో పడిపోతాడు, శుభాలు కలిగినపుడు, ఆ శుభాలు తీసుకువచ్చిన సిరిసంపదలలో పడిపోయి, వాటిని అల్లాహ్ యొక్క విధేయతకు అనుగుణమైన వాటిలో ఖర్చుచేసే మాట అటుంచి, అల్లాహ్ యొక్క విధేయతకు దూరమైపోతాడు.

(3298)

(302) – عن أبي موسى الأشعري رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «إِذَا مَرِضَ الْعَبْدُ أَوْ سَافَرَ كُتِبَ لَهُ مِثْلُ مَا كَانَ يَعْمَلُ مُقِيمًا صَحِيحًا».

[صحيح] - [رواه البخاري]

(302) – అబీ మూసా అల్ అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "అల్లాహ్ యొక్క దాసుడు ఒకవేళ వ్యాధిగ్రస్తుడై ఉన్నా లేదా ప్రయాణంలో ఉన్నా, అతడు స్థానికంగా ఉన్నపుడు లేదా ఆరోగ్యంగా ఉన్నపుడు చేసే మంచిపనులకు సమానంగా అతని కొరకు ప్రతిఫలం వ్రాయబడుతుంది". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ఎంతగా అనుగ్రహించే వాడో, ఎంతటి కరుణా ప్రధాతనో తెలిపినారు. ఒక ముస్లిం, ఒకవేళ అతడు (చిన్నవైనా సరే) సత్కార్యాలు చేసే అలవాటు కలిగి ఉండి, ఒకవేళ జబ్బు పడి తాను అలవాటుగా చేసే మంచిపనులు చేయలేని స్థితికి గురైతే లేదా తాను ప్రయాణంలో ఉండి లేదా పనులలో పడి తీరిక లేకుండా పోతే లేదా మరింకే కారణంగానైనా తాను అలవాటుగా చేసే మంచి పనులు చేయలేని పరిస్థితిని ఎదుర్కొంటునట్లయితే, (అల్లాహ్ తరఫు నుండి) అతడి కొరకు, అతడు ఆరోగ్యంగా ఉన్నపుడు మరియు ప్రయాణంలో కాకుండా స్థానికంగా (ఇంటి వద్దనే) ఉన్నపుడు అతడు చేసే మంచిపనులకు లభించే ప్రతిఫలానికి సమానంగా అతడి ఖాతాలో పూర్తి ప్రతిఫలం వ్రాయబడుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, తన దాసుల కొరకు అల్లాహ్ యొక్క కారుణ్యం ఎంత విస్తృతమైనదో తెలుస్తున్నది.
2. ఇందులో, అల్లాహ్ యొక్క ఆరాధనలకు మరియు విధేయతకు సంబంధించిన విషయాలలో (మంచిపనులు చేసే విషయంలో) మనం ఆరోగ్యంగా ఉన్న సమయాన్ని మరియు మన తీరిక, సావకాశ సమయాలను విస్తృతంగా వినియోగించుకోవాలనే హితబోధ ఉన్నది.

(3553)

(303) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «بَادِرُوا بِالْأَعْمَالِ فِتَنًا كَقِطَعِ اللَّيْلِ الْمُظْلِمِ، يُصْبِحُ الرَّجُلُ مُؤْمِنًا وَيُمْسِي كَافِرًا، أَوْ يُمْسِي مُؤْمِنًا وَيُصْبِحُ كَافِرًا، يَبِيعُ دِينَهُ بِعَرَضٍ مِنَ الدُّنْيَا». [صحيح] - [رواه مسلم]

(303) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "కటిక చీకటి రాత్రి వలే కష్టాలు చుట్టుకోక ముందే మంచి పనులు చేయుటకు త్వరపడండి. ఒక మనిషి ఉదయం విశ్వాసిగా ఉంటాడు, సాయంత్రానికి అవిశాసిగా మారిపోతాడు; లేక అతడు సాయంత్రం విశ్వాసిగా ఉంటాడు, ఉదయానికి అవిశ్వాసిగా మారిపోతాడు. ప్రాపంచిక లాభం కోసం అతడు తన ధర్మాన్ని అమ్మేస్తాడు" [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసిని మంచి పనులను చేయడం వేగవంతం చేయమని మరియు మంచి పనులు చేయడం అసాధ్యమయ్యే పరిస్థితులు రాకముందే వాటిని వీలైనంత ఎక్కువగా చేయమని ప్రోత్సహిస్తున్నారు. జీవితంలో ఎదురయ్యే పరీక్షలు అతనిలో సందేహాలను రేకెత్తిస్తాయి, వాటి నుండి అతడి ధ్యానాన్ని మళ్ళిస్తాయి. అతని స్థితి ఎలా ఉంటుందంటే దట్టమైన చీకటి లాగా ఉంటుంది. అటువంటి స్థితిలో సత్యమూ, అసత్యమూ కలగాపులగం అయిపోయి, ప్రజలకు వాటి మధ్య భేదాన్ని కనుగొనుట కష్టమైపోతుంది. అటువంటి పరిస్థితుల తీవ్రత కారణంగా వ్యక్తి పూర్తిగా అయోమయ పరిస్థితిలో పడిపోయి ఈ లోకంలోని తాత్కాలిక ఆనందాల కోసం తన ధర్మాన్ని వదిలి వేసి, ఉదయం విశ్వాసిగా ఉన్న అతడు, సాయంత్రం అవిశ్వాసిగా మారిపోతాడు, మరియు సాయంత్రం విశ్వాసిగా ఉన్న అతడు ఉదయానికి అవిశ్వాసిగా మారిపోతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా ధర్మానికి కట్టుబడి ఉండడం విధి అని, మరియు అవరోధాలు వచ్చి అడ్డుకోకముందే మంచి పనులు చేయడంలో త్వరపడాలని తెలుస్తున్నది.

2. ఈ హదీసులో పేర్కొనబడిన విషయం ప్రపంచం అంతమయ్యే చివరి దినాలలో వరుసగా వచ్చి పడే కష్టాలకు, అరాచక ఘటనలకు సంకేతం. అప్పుడు ఒక కష్టం తీరిపోతుందో లేదో వెంటనే మరో కష్టం వచ్చిపడుతుంది.
3. ఒక వ్యక్తి ధర్మానుసరణలో బలహీనపడి, అతను డబ్బు లేదా ఇతర వస్తువుల వంటి ప్రాపంచిక విషయాలకు బదులుగా దానిని వదులుకుంటే, అది అతడు ధర్మమార్గము నుండి మార్గభ్రష్టుడు కావడానికి, ధర్మాన్ని విడిచిపెట్టడానికి మరియు ప్రలోభాలకు దారితీయడానికి కారణం అవుతుంది.
4. సత్కార్యాలు ప్రలోభాల నుండి విమోచనానికి చేర్చే కారణాలలో ఒకటి అని ఈ హదీసు ద్వారా నిరూపణ అవుతున్నది.
5. "ఫిత్నహ్" (ఆకర్షణ, కష్టము, అరాచకత్వము మొ.) రెండు రకాలు. సందేహాల 'ఫిత్నహ్': దీనికి చికిత్స జ్ఞానము. వాంఛల 'ఫిత్నహ్': దీనికి చికిత్స బలమైన విశ్వాసము మరియు సహనము, ఓర్పు.
6. ఎవరైతే తక్కువగా మంచిపనులు చేస్తారో, అటువంటి వారు తేలికగా ప్రలోభాలకు లోనయ్యే అవకాశం ఉంటుంది, అలాగే ఎవరైతే ఎక్కువగా మంచిపనులు చేస్తారో వారు తాము చేసిన మంచి పనులను చూసుకుని మోసపోరాదని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది.

(304) – عن معاوية رضي الله عنه قال: سمعتُ النَّبيَّ صلى الله عليه وسلم يقول: «مَنْ يُرِدِ اللهُ بِهِ خَيْرًا يُفَقِّهْهُ فِي الدِّينِ، وَإِنَّمَا أَنَا قَاسِمٌ، وَاللهُ يُعْطِي، وَلَنْ تَزَالَ هَذِهِ الْأُمَّةُ قَائِمَةً عَلَى أَمْرِ اللهِ، لَا يَضُرُّهُمْ مَنْ خَالَفَهُمْ، حَتَّى يَأْتِيَ أَمْرُ اللهِ». [صحيح] - [متفق عليه]

(304) – ముఆవియహ్ ఇబ్న్ అబీ సుఫ్యాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించగా నేను విన్నాను: "అల్లాహ్ ఒకవేళ ఎవరికైనా మేలు చేయదలుచుకుంటే, ఆయన అతడికి (ఇస్లాం) ధర్మము యొక్క లోతైన అవగాహనను కలుగజేస్తాడు. నిశ్చయంగా, నేను కేవలం చేరవేసే వాడిని మాత్రమే. ప్రసాదించేవాడు అల్లాహ్ మాత్రమే. (గుర్తుంచుకోండి) ఈ ఉమ్మత్ (కల్మషము లేని విశ్వాసము గలవారు) అల్లాహ్ యొక్క బోధనలు, ఆదేశాలపై దృఢంగా మరియు స్థిరంగా నిలిచి యుండుట, అనుసరించుట ఎన్నటికీ విడనాడదు. ప్రళయ ఘడియ స్థాపితమయ్యేంత వరకు వేర్వేరు మార్గాలను (ధర్మాలను) అనుసరించేవారు వీరికి ఎటువంటి హాని కలుగజేయలేరు. [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: ఎవరికైతే అల్లాహ్ శుభాన్ని కలుగజేయాలని తలపోస్తాడో, పరమ పవిత్రుడైన అల్లాహ్ అతనికి తన ధర్మము (అయిన ఇస్లాం)

యొక్క లోతైన అవగాహనను కలుగజేస్తాడు. అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రసాదించిన వాటిలో తన నుండి ఇతరులకు చేర వలసిన పోషణ, జ్ఞానము మొదలైన వాటిని చేరవేయువాడు మాత్రమే; వాస్తవములో ప్రసాదించేవాడు అల్లాహ్ మాత్రమే. ఇతరుల కొరకు వనరులు, కార్యకారణాలు ఉంటాయి, అవి అల్లాహ్ ఆజ్ఞతో తప్ప వారికి ఎటువంటి మేలూ కలుగజేయలేవు. ఈ ఉమ్మత్ అల్లాహ్ యొక్క బోధనలు, ఆదేశలపై దృఢంగా మరియు స్థిరంగా నిలిచి యుండుట, అనుసరించుట ఎన్నటికీ విడనాడదు. మరియు వీరిని (ఈ ఉమ్మత్'ను) వ్యతిరేకించేవారు, ప్రళయ ఘడియ స్థాపితమయ్యేంత వరకు వీరికి ఏమాత్రమూ హాని కలిగించలేరు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో ధార్మిక జ్ఞానము యొక్క గొప్పదనము, దానిని నేర్చుకొనుట యొక్క ఘనత మరియు ప్రోత్సాహమూ ఉన్నాయి.
2. ఈ ఉమ్మత్'లో సత్యము కొరకు స్థిరచిత్తులై, దృఢంగా నిలబడుట అనేది ఎప్పటికీ ఉంటుంది. ఒక వర్గం విడనాడినా మరొక వర్గం ఆ పని కొనసాగిస్తుంది.
3. ఈ ఉమ్మత్'లో సత్యము కొరకు స్థిరచిత్తులై, దృఢంగా నిలబడుట అనేది ఎప్పటికీ ఉంటుంది. ఒక వర్గం విడనాడినా మరొక వర్గం ఆ పని కొనసాగిస్తుంది.

4. ఈ ఉమ్మత్'లో సత్యము కొరకు స్థిరచిత్తులై, ధృఢంగా నిలబడుట అనేది ఎప్పటికీ ఉంటుంది. ఒక వర్గం విడనాడినా మరొక వర్గం ఆ పని చేస్తుంది.

(5518)

(305) – عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللَّهِ رضي الله عنهما أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «لَا تَعَلَّمُوا الْعِلْمَ لِتُبَاهُوا بِهِ الْعُلَمَاءَ، وَلَا لِتُمَارُوا بِهِ السُّفَهَاءَ، وَلَا تَخَيَّرُوا بِهِ الْمَجَالِسَ، فَمَنْ فَعَلَ ذَلِكَ، فَالنَّارُ النَّارُ». [صحيح] - [رواه ابن ماجه]

(305) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు "పండితులు, విద్వాంసుల ముందు ప్రదర్శించే (ప్రదర్వనా) బుద్ధితోనో, లేక అజ్ఞానులు, మూర్ఖులతో వాదించడానికో (వారిలో పైచేయి అనివిపించు కోవడానికో) జ్ఞాన సముపార్జన చేయకండి. అలాగే సమావేశాలలో ఉన్నత ఆసనం (కావాలని) ఎంచుకోకండి. ఎవరైతే అలా చేస్తారో – (వారి కొరకు) నరకాగ్ని, నరకాగ్ని". [దృఢమైనది] - [దాన్ని ఇబ్నె మాజ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఉలమాలు, పండితులు, విద్వాంసుల ముందు డాంబికాలు పలుకడానికో, లేదా 'నేను కూడా మీలాగే పండితుడిని' చెప్పుకోవడానికో, లేక బుద్ధి

హీనులు, అజ్ఞానులతో వాదనలో వారిలో పైచేయి అనిపించుకోవడానికో, లేక సభలు, సమావేశాలలో ప్రాముఖ్యత సాధించుకోవడానికో జ్ఞాన సముపార్జన చేయరాదని హెచ్చరిస్తున్నారు. ఎవరైతే అలా చేస్తారో అలాంటి వారు తమ ప్రదర్శనా బుద్ధి కారణంగా, మరియు జ్ఞాన సముపార్జన కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే చేయాలి అనే సంకల్పశుద్ధి లేకపోయినందువల్ల అతడు నరకాగ్నికి పాత్రుడు అవుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో – తనను తాను గర్వపడేలా చేసుకోవడానికో, లేక సంపాదించిన జ్ఞానముతో వాదించడానికో, లేక సభలు, సమావేశాలలో ఉన్నత స్థానాలను పొంది వాటిని నిర్వహించే సంకల్పముతో జ్ఞాన సముపార్జన చేసే వాని కొరకు నరకాగ్ని హెచ్చరిక ఉన్నది.
2. అలాగే జ్ఞానాన్ని సంపాదించే వారి కొరకు, మరియు సంపాదించిన జ్ఞానాన్ని బోధించే వారి కొరకు – వారి సంకల్పము యొక్క పరిశుద్ధత ఎంత అవసరమో తెలుస్తున్నది.
3. సంకల్పము ఆచరణల యొక్క పునాది. దాని ఆధారంగానే ప్రతిఫలం ఉంటుంది.

(65047)

(306) – عن عثمان رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ». [صحيح] - [رواه البخاري]

(306) – ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఉత్తములు ఎవరంటే, ఎవరైతే ఖుర్ఆన్ ను నేర్చుకుంటారో మరియు ఇతరులకు బోధిస్తారో". [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: విశ్వాసులలో ఉత్తములు మరియు అల్లాహ్ వద్ద ఉన్నత స్థానములు పొందు వారు ఎవరంటే, ఎవరైతే ఖుర్ఆన్ ను నేర్చుకుంటారో మరియు ఇతరులకు నేర్పిస్తారో (బోధిస్తారో) – అంటే, ఖుర్ఆన్ ను, దానిని పఠించే నియమాలను అనుసరించి పఠించడాన్ని, పఠించిన దానిని కంఠస్థము చేయడాన్ని, ఖుర్ఆన్ ను భావయుక్తంగా, మధురంగా పఠించడాన్ని, మరియు అందులోని ఆదేశాలను అవగాహన చేసుకోవడాన్ని, అలాగే దాని విశ్లేషణను నేర్చుకుంటాడో - అలాగే తాను నేర్చుకున్న ఖుర్ఆన్ శాస్త్రాలలో ఉన్న జ్ఞానాన్ని ఇతరులకు బోధిస్తాడో, అలాగే ఆ జ్ఞానము ప్రకారము ఆచరిస్తూ ఉంటాడో – అటువంటి వాడు ఉత్తముడు మరియు అల్లాహ్ వద్ద ఉన్నత స్థానమును పొందువాడు అవుతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో ఖుర్'ఆన్ యొక్క ఘనత, దాని గౌరవము మరియు ఔన్నత్యము, ప్రాశస్త్యము వివరించబడ్డాయి. ఖుర్'ఆన్ అన్నింటి కంటే ఉత్తమమైన బోధన. ఎందుకంటే అది అల్లాహ్ యొక్క వాక్కు.
2. జ్ఞానాన్ని సముపార్జించే వారిలో ఉత్తములు ఎవరంటే, ఎవరైతే తాము నేర్చుకున్న జ్ఞానాన్ని ఇతరులకు బోధిస్తారో. అలా కాక జ్ఞానసముపార్జన చేసి దానిని తమ వరకు మాత్రమే పరిమితం చేసుకునే వారు ఎంతమాత్రమూ కాదు.
3. ఖుర్'ఆన్ కు సంబంధించి జ్ఞానసముపార్జన చేయడం మరియు బోధించడం అంటే, అందులో ఖుర్'ఆన్ పఠించడం, అందులోని ఆయతుల అర్థాలను మరియు ఆదేశాలను గ్రహించడం మరియు ఆ జ్ఞానాన్ని ఇతరులకు బోధించడం – ఇవన్నీ ఇమిడి ఉన్నాయి.

(5913)

(307) – عَنْ أَبِي عَبْدِ الرَّحْمَنِ السُّلَمِي رحمه الله قَالَ: حَدَّثَنَا مَنْ كَانَ يُقْرِئُنَا مِنْ أَصْحَابِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُمْ كَانُوا يَقْتَرِئُونَ مِنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَشْرَ آيَاتٍ، فَلَا يَأْخُذُونَ فِي الْعَشْرِ الْأُخْرَى حَتَّى يَعْلَمُوا مَا فِي هَذِهِ مِنَ الْعِلْمِ وَالْعَمَلِ، قَالُوا: فَعَلِمْنَا الْعِلْمَ وَالْعَمَلَ. [حسن] – [رواه أحمد]

(307) – అబీ అబ్దుర్రహ్మాన్ అస్'సులమీ రహిమహుల్లాహ్ ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సహాబాలలో, ఎవరైతే మాకు ఖుర్'ఆన్ పారాయణము చేసినారో (ఎవరి వద్దనైతే మేము ఖుర్'ఆన్ నేర్చుకున్నామో) – వారు మాతో ఇలా పలికినారు – తాము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి పది ఆయతులను వినే వారమని, వాటిలోని జ్ఞానమును పూర్తిగా నేర్చుకోనంత వరకు, మరియు (నేర్చుకున్న జ్ఞానాన్ని) నిజ జీవితములో అన్వయించుకోనంత వరకు మరొక పది ఆయతులకు వెళ్ళేవారము కాదు. వారు ఇంకా ఇలా అన్నారు – "ఆ విధంగా మేము జ్ఞానాన్ని, మరియు దాని అన్వయాన్ని కూడా నేర్చుకున్నాము". [ప్రామాణికమైనది] - [దాన్ని అహ్మాద్ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసు ద్వారా ఈ విషయాలు తెలుస్తున్నాయి : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలు వారి నుండి ఖుర్'ఆన్ లోని పది ఆయతులను గ్రహించేవారు. ఆ పది ఆయతులలో ఉన్న జ్ఞానాన్ని సంపూర్ణంగా గ్రహించేటంత వరకు, దానిని ఆచరణలోనికి తెచ్చేటంత వరకు మరో పది ఆయతుల వైపుకు వెళ్ళేవారు కాదు. ఆ విధంగా వారు జ్ఞానాన్ని మరియు ఆచరణను కూడా సాధించినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో దివ్య ఖుర్'ఆన్ ను నేర్చుకొనుటలో సహబాల యొక్క ఆసక్తి, ఆత్మతలకు సంబంధించి వారి ఘనత తెలుస్తున్నది.
2. దివ్య ఖుర్'ఆన్ నేర్చుకోవడం అంటే, అందులోని జ్ఞానాన్ని గ్రహించడం, మరియు దాని ప్రకారం ఆచరించడం; అంతేకానీ కేవలం చదవడం మరియు కంఠస్థం చేయడం, దానిని ధారణలో నిలుపుకోవడం మాత్రమే కాదు.
3. జ్ఞానము యొక్క స్థానము ఎల్లప్పుడూ మాటలు మరియు చేతల కంటే ముందు స్థానములో అంటే ప్రథమ స్థానములో ఉంటుంది.

(65058)

(308) – عن عبد الله بن مسعود رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «مَنْ قَرَأَ حَرْفًا مِنْ كِتَابِ اللهِ فَلَهُ بِهِ حَسَنَةٌ، وَالْحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا، لَا أَقُولُ {الم} حَرْفٌ، وَلَكِنْ {أَلِفٌ} حَرْفٌ، وَ{لَامٌ} حَرْفٌ، وَ{مِيمٌ} حَرْفٌ». [حسن] – [رواه الترمذي]

(308) – అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైనా అల్లాహ్ యొక్క గ్రంథము (ఖుర్'ఆన్) నుండి ఒక్క అక్షరం పఠించినా అతనికి ప్రతిఫలంగా ఒక పుణ్యము లభిస్తుంది. ప్రతి పుణ్యము తనను

పోలిన పది పుణ్యాలను తీసుకు వస్తుంది. (కనుక) “అలిఫ్, లామ్, మీమ్” ను నేను ఒక అక్షరం అనడం లేదు. (అందులో) “అలిఫ్” ఒక అక్షరం, “లామ్” ఒక అక్షరం మరియు “మీమ్” ఒక అక్షరం.” (అంటే దివ్య ఖుర్’ఆన్ గ్రంథము నుండి ఎవరైనా “అలిఫ్, లామ్, మీమ్” అని పఠిస్తే వారికి ప్రతి అక్షరానికి పది పుణ్యాలు లభిస్తాయిఅని అర్థము).

[ప్రామాణికమైనది] - [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – అల్లాహ్ గ్రంథము (ఖుర్’ఆన్) నుండి ఒక్క అక్షరమైనా పఠించిన ప్రతి ముస్లిం ఒక (సత్కార్యాన్ని చేసిన) పుణ్యాన్ని పొందుతాడు, అంతేగాక అతనికి లభించిన ఆ ప్రతిఫలం పదింతలుగా ఎక్కువ చేయబడుతుంది – అని తెలియజేస్తున్నారు.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని ఇలా వివరించినారు (“అలిఫ్, లామ్, మీమ్” లను నేను ఒక అక్షరం అనడం లేదు. (అందులో) “అలిఫ్” ఒక అక్షరం, “లామ్” ఒక అక్షరం మరియు “మీమ్” ఒక అక్షరం.”) “అంటే ఇవి మూడు అక్షరాలు, వీటిలో ముప్పై పుణ్యాలున్నాయి”.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో దివ్య ఖుర్'ఆన్ ను తరుచూ పఠిస్తూ ఉండాలనే హితబోధ ఉన్నది.
2. ఎందుకంటే అతను పఠించే ప్రతి పదములోని ప్రతి అక్షరానికి అతను ఒక పుణ్యఫలాన్ని పొందుతాడు, అది (ఆ ప్రతిఫలం) పదింతలుగా ఎక్కువ చేయబడుతుంది.
3. అలాగే ఇందులో అల్లాహ్ యొక్క ఔదార్యము, ఆయన దాతృత్వము గురించి తెలుస్తున్నది. ఆయన తన దాసుల పట్ల తనకు గల కరుణతో వారి ఒక్క సత్కార్యానికి పదింతలు ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.
4. అలాగే ఇందులో, మిగతా పదాలు మరియు ఆరాధనల కంటే, ఖుర్'ఆన్ లోని పదాలను పఠించడం ద్వారా చేయబడే ఆరాధన యొక్క యొక్క ఘనత తెలుస్తున్నది. ఎందుకంటే ఖుర్'ఆన్ అల్లాహ్ యొక్క వాక్కు గనుక.

(6275)

(309) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرٍو رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «يُقَالُ لِصَاحِبِ الْقُرْآنِ: اقْرَأْ وَارْتَقِ، وَرَتِّلْ كَمَا كُنْتَ تُرَتِّلُ فِي الدُّنْيَا، فَإِنَّ مَنْزِلَكَ عِنْدَ آخِرِ آيَةٍ تَقْرَؤُهَا». [حسن] – [رواه أبو داود والترمذي والنسائي في الكبرى وأحمد]

(309) – అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం – రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు : "(ప్రాపంచిక జీవితములో) తన మనసును ఖుర్'ఆన్ పఠనములో లగ్నము చేసుకున్న వానితో (తీర్పు దినమున) ఇలా అనడం జరుగుతుంది "ఏవిధంగానైతే నీవు ప్రాపంచిక జీవితములో ఖుర్'ఆన్ ను హృద్యంగా పఠించే వానివో అలా పఠిస్తూ (స్వర్గములో ఉన్నత స్థానములను) అధిరోహిస్తూ ఉండు. ఎక్కడైతే నీవు ఆఖరి ఆయతును పఠిస్తావో అదే నీ గమ్యస్థానము అవుతుంది. [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: ప్రాపంచిక జీవితములో ఎవరైతే ఖుర్'ఆన్ ను పఠిస్తూ ఉంటాడో, అందులో ఉన్న దాని ప్రకారం నడుచుకుంటూ ఉంటాడో, మరియు తాను పఠిస్తున్న దానికి, తాను కంఠస్థం చేసిన దానికి కట్టుబడి ఉంటాడో, అతడు స్వర్గములో ప్రవేశించిన తరువాత అతనితో ఇలా అనడం జరుగుతుంది "ఖుర్'ఆన్ ను పఠిస్తూ ఉండు మరియు స్వర్గములో ఉన్నత స్థానములను అధిరోహిస్తూ ఉండు. ప్రపంచములో ఏ విధంగానైతే నీవు హృద్యంగా పఠించేవాడివో, (పఠిస్తున్న దానిలో) ఏ విధంగానైతే పూర్తి భరోసా మరియు నమ్మకముతో పఠించే వానివో అలా పఠించు. నీవు పఠించే చివరి ఆయతే నీ నివాస స్థానము అవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా – తీర్పు దినము నాడు ప్రతిఫలము ప్రాప్తమగుట అనేది ఆచరణల యొక్క నాణ్యత మరియు శ్రేష్ఠతలపై ఆధారపడి ఉంటుందని తెలుస్తున్నది.
2. ఇందులో ఖుర్'ఆన్ ను పఠించుట, దానిని మననం చేయుట, అందులో నిపుణత, సంపూర్ణత సాధించుట, పఠించిన దానిని అవగాహన చేసుకొనుట మరియు దాని ప్రకారం ఆచరించుట – ఈ విషయాల వైపునకు ప్రోత్సాహము ఉన్నది.
3. ఇందులో – స్వర్గము అనేక దశలు కలిగి ఉంటుందని మరియు అందులో ప్రవేశించే వారి స్థానములు అనేకముగా ఉంటాయని, (పైన వివరించిన విధంగా) ఎవరైతే 'ఖుర్'ఆన్ ను' తమ జీవితాలలో ఒక భాగంగా చేసుకుంటారో వారు స్వర్గములో ఉన్నతమైనా స్థానాలను పొందుతారని తెలుస్తున్నది.

(65054)

(310) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَيُحِبُّ أَحَدُكُمْ إِذَا رَجَعَ إِلَى أَهْلِهِ أَنْ يَجِدَ فِيهِ ثَلَاثَ خَلِفَاتٍ عِظَامٍ سِمَانٍ؟» قُلْنَا: نَعَمْ. قَالَ: «فَثَلَاثُ آيَاتٍ يَقْرَأُ بِهِنَّ أَحَدُكُمْ فِي صَلَاتِهِ خَيْرٌ لَهُ مِنْ ثَلَاثِ خَلِفَاتٍ عِظَامٍ سِمَانٍ».

[صحيح] - [رواه مسلم]

(310) – అబీ హురైరహ్ రజీయల్లాహు అన్హు ఉల్లేఖనం: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా తాను తన కుటుంబము వద్దకు తిరిగి వచ్చినపుడు ఎదురుగా పెద్ద పెద్ద, బాగా బలిసిన మరియు గర్భముతో ఉన్న మూడు ఆడ ఒంటెలను చూడడానికి ఇష్టపడతారా?" దానికి మేమందరమూ "అవును, ఇష్టపడతాము" అన్నాము. అపుడు ఆయన "నీవు సలహ్ లో (నమాజులో) పఠించే మూడు ఆయతులు పెద్ద పెద్ద, బాగా బలిసిన మరియు గర్భముతో ఉన్న మూడు ఆడ ఒంటెల కంటే నీ కొరకు శుభప్రదమైనవి" అన్నారు. [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సలాహ్ లో (ఖుర్ఆన్ నుండి కనీసం) మూడు ఆయతులను పఠించడం యొక్క ఘనతను మరియు దాని ప్రతిఫలాన్ని గురించి తెలియజేస్తున్నారు – అది పెద్ద పెద్ద, బాగా బలిసిన మరియు గర్భముతో ఉన్న మూడు ఆడ ఒంటెల కంటే కూడా మేలైనది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో సలాహ్ (నమాజు) లలో ఖుర్ఆన్ పారాయణం యొక్క ఘనతను గురించి చెప్పబడుచున్నది.

2. మంచిపనులు (సత్కార్యాలు) చేయుట అనేది ఉత్తమమైనది, శుభప్రదమైనది మరియు ఎక్కువ శాశ్వతమైనది – (ఏదో ఒకనాడు) నాశనమయ్యే ఈ ప్రాపంచిక సౌఖ్యాలకన్నా.
3. ఈ ప్రతిఫలం మూడు ఆయతులను పఠించడానికే పరిమితం కాదు. తన
4. సలాహ్ (నమాజు)లలో భక్తుడు ఎన్ని ఎక్కువ ఆయతులను పఠిస్తే అన్ని ఒంటెల కంటే ఎక్కువ శుభాలను, ప్రతిఫలాన్ని పొందుతాడు.

(65053)

(311) – عن أبي موسى الأشعري رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «تَعَاهَدُوا هَذَا الْقُرْآنَ، فَوَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَهُوَ أَشَدُّ تَفَلُّتًا مِنَ الْإِبِلِ فِي عُقُلِهَا».

[صحيح] - [متفق عليه]

(311) – అబూ మూసా అల్ అషారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "ఖుర్'ఆన్ పఠిస్తూ ఉండండి. ఎవరి చేతిలోనైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలున్నాయో ఆయన సాక్షిగా (చెబుతున్నాను), తమ (కాళ్ళ) కు కట్టివేసిన తాళ్ళ బంధనాల నుండి తప్పించుకునే ఒంటెల మాదిరిగా, ఖుర్'ఆన్ మీ జ్ఞాపకం (మెమొరీ) లో నుండి జారిపోతుంది". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్ఆన్ ను కంఠస్థము చేయమని, అలా చేసి హృదయములో (జ్ఞాపకములో) భద్రపరుచుకున్న ఖుర్ఆన్ ను మరిచిపోకుండా ఉండుటకు గానూ దానిని క్రమం తప్పకుండా పఠిస్తూ ఉండాలని ఆదేశిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణం చేసి మరీ ధృవీకరిస్తున్నారు – ఏవిధంగానైతే ముందరి కాళ్ళను తాడుతో కట్టి వేసి ఉన్న ఒంటె, ఆ బంధం వదులుకాగానే అతి వేగంగా పారిపోతుందో, ఆ విధంగా ఖుర్'ఆన్ కూడా (పఠిస్తూ ఉండకపోతే) హృదయం నుండి జారిపోతుంది. అతడు ఆ తాడును పట్టుకుని ఉంటే అది ఉండిపోతుంది, వదిలివేస్తే అది పారిపోతుంది, అంటే అతడు దానిని కోల్పోతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఖుర్ఆన్ కంఠస్థము చేసిన వ్యక్తి దానిని క్రమం తప్పకుండా పఠిస్తూ ఉంటే అది అతని హృదయములో ఉంటుంది. అలా చేయకపోతే అతడు దానిని వదిలివేసిన వాడవుతాడు, మరియు అతడు దానిని మరిచిపోతాడు.
2. ఖుర్ఆన్ ను నేర్చుకొనుట యొక్క ఘనత: దానికి గానూ అల్లాహ్ తరఫు నుండి ప్రతిఫలం మరియు పుణ్యము లభిస్తుంది. మరియు

తీర్పు దినమున అతడి స్థానము ఉన్నతం చేయబడుతుంది.

(5907)

(312) – عن أبي هريرة رضي الله عنه: أَنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «لَا تَجْعَلُوا بُيُوتَكُمْ مَقَابِرَ، إِنَّ الشَّيْطَانَ يَنْفِرُ مِنَ الْبَيْتِ الَّذِي تُقْرَأُ فِيهِ سُورَةُ الْبَقَرَةِ».

[صحيح] - [رواه مسلم]

(312) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీ ఇళ్ళను స్మశానాలు గా మార్చకండి. నిశ్చయంగా ఏ ఇంటిలోనైతే సూరతుల్ బఖరహ్ పారాయణం చేయబడుతుందో ఆ ఇంటినుండి సైతాను పారిపోతాడు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇళ్ళలో నమాజు ఆచరించకుండా ఉండుటను, తద్వారా ఇళ్ళు స్మశానాల మాదిరిగా మారుటను నిషేధించినారు, ఎందుకంటే స్మశానలలో నమాజులు ఆచరించబడవు.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఏ ఇంటిలోనైతే సూరతుల్ బఖరహ్ పారాయణం చేయబడుతుందో ఆ ఇంటి నుండి సైతాను పారిపోతాడు అని అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. (షరియత్ అనుమతించిన) ఆరాధనలలో అనేక రకాల ఆరాధనలు (ఉదా: సున్నత్ మరియు నఫీల్ నమాజు, జిక్ర్ చేయుట, ఖురాన్ పఠనము మొ.) ఇంటిలో ఆచరించుట అభిలషణీయం.
2. స్మశానాలలో నమాజులను ఆచరించుట నిషేధము. ఎందుకంటే అది బహుదైవారాధనకు (షిర్క్ నకు) దారి తీసే కారణాలలో ఒక కారణం, మరియు దాని అనుయాయులు అందులో హద్దులు మీరడానికి కూడా ఒక కారణం. అయితే మృతుని కొరకు ఆచరించబడే నమాజు (సలాతుల్ జనాయిజ్) తప్ప.
3. స్మశానాలలో నమాజు ఆచరించడం నిషేధము అనే విషయాన్ని సహాబాలు ఖచ్చితంగా వ్యవస్థాపించడం చూస్తాము మనం. అదే విధంగా నమాజులు ఆచరించుట నిషేధించబడిన స్మశానాల మాదిరిగా ఇళ్ళు మారడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు.

(6208)

(313) – عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رضي الله عنه قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «يَا أَبَا الْمُنْذِرِ، أَتَدْرِي أَيُّ آيَةٍ مِنْ كِتَابِ اللهِ مَعَكَ أَعْظَمُ؟» قَالَ: قُلْتُ: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قَالَ: «يَا أَبَا الْمُنْذِرِ، أَتَدْرِي أَيُّ آيَةٍ مِنْ كِتَابِ اللهِ مَعَكَ أَعْظَمُ؟» قَالَ: قُلْتُ: {اللهُ

لَا إِلَهَ إِلَّا هُوَ الْحَيُّ الْقَيُّومُ} [البقرة: 255]. قَالَ: فَضَرَبَ فِي صَدْرِي، وَقَالَ: «وَاللهِ لِيَهْنِكَ الْعِلْمُ، أَبَا الْمُنْذِرِ». [صحيح] - [رواه مسلم]

(313) – ఉబయ్ ఇబ్న్ కా'బ్ రజియల్లాహు అన్హు ఉల్లెఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రశ్నించినారు: "ఓ అబుల్ ముందిర్! నీ దగ్గర ఉన్న అల్లాహ్ యొక్క దివ్య గ్రంథములో ఏ ఆయతు అన్నింటి కంటే అత్యంత గొప్పది మరియు ఘనమైనదో నీకు తెలుసా?" దానికి నేను "అల్లాహ్'కు మరియు ఆయన సందేశహరునకు బాగా తెలియును" అన్నాను. అందుకు ఆయన తిరిగి "ఓ అబుల్ ముంజిర్! నీ దగ్గర ఉన్న అల్లాహ్ యొక్క దివ్య గ్రంథములో ఏ ఆయతు అన్నింటి కంటే అత్యంత గొప్పది మరియు ఘనమైనదో నీకు తెలుసా?" అని ప్రశ్నించినారు. అపుడు నేను "అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూం" (సూరహ్ అల్ బఖరహ్ 2:255) (అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, ఆయన సజీవుడు, విశ్వ వ్యవస్థకు ఆధారభూతుడు) అని జవాబిచ్చాను. దానికి ఆయన నా గుండెలపై తట్టి "అల్లాహ్ జ్ఞానాన్ని నీ కొరకు ఆహ్లాదకరమైనదిగా చేయుగాక ఓ అబుల్ ముందిర్!" అన్నారు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉబయ్ ఇబ్న్ కాబ్ రజియల్లాహు అన్హు ను, దివ్య ఖుర్'ఆన్ లో ఏ ఆయతు అన్నింటి కన్నా అత్యుత్తమమైనది మరియు ఘనమైనది? అని ప్రశ్నించినారు. దానికి ఆయన సమాధానం చెప్పడానికి మొదట తటపటాయించినా, చివరికి "అది ఆయతుల్ కుర్సీ - అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూం" (సూరహ్ అల్ బఖరహ్ 2:255) (అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు, ఆయన సజీవుడు, విశ్వ వ్యవస్థకు ఆధారభూతుడు) అని జవాబిచ్చారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఉబయ్ ఇబ్న్ కా'బ్ రజియల్లాహు అన్హు జ్ఞానవంతుడు అన్నట్లు, ఆయన చెప్పిన సమాధానాన్ని బలపరుస్తున్నట్లు ఆయన గుండెలపై తట్టినారు. తరువాత ఆయన జ్ఞానము చూసి తాను సంతోషపడినట్లు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉబయ్ ఇబ్న్ కా'బ్ రజియల్లాహు అన్హు కొరకు అల్లాహ్'తో దువా చేసినారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో ఉబయ్ ఇబ్న్ కా'బ్ రజియల్లాహు అన్హు కొరకు అత్యంత ఘనమైన ప్రతిఫలం మరియు ప్రశంస ఉన్నాయి.
2. అల్లాహ్ యొక్క దివ్య గ్రంథములో ఆయతుల్ కుర్సీ ఒక గొప్పదైన

మరియు ఘనమైన ఆయతు. కనుక ఆ ఆయతును కంఠస్థము చేసి, ధారణలో నిలుపుకోవాలి.

(65059)

(314) – عن أبي مسعود رضي الله عنه قال: قال النَّبيُّ صلى الله عليه وسلم: «مَنْ قَرَأَ بِالْآيَتَيْنِ مِنْ آخِرِ سُورَةِ الْبَقَرَةِ فِي لَيْلَةٍ كَفَتَاهُ». [صحيح] - [متفق عليه]

(314) – అబూ మస్'ఊద్ అల్ బద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: "ఎవరైతే రాత్రి వేళ (పడుకోబోయే ముందు) సూరతుల్ బఖరహ్ యొక్క చివరి రెండు ఆయతులు (వచనాలు) పఠిస్తాడో అది అతనికి సరిపోతుంది." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఎవరైతే రాత్రి (నిద్రించడాని ముందు) సూరతుల్ బఖరహ్ యొక్క ఆఖరి రెండు ఆయతులు పఠిస్తాడో, అల్లాహ్ అతనికి కీడు నుంచి, మరియు అయిష్టమైన ప్రతి విషయము నుంచి సరిపోయేలా (రక్షణ) చేస్తాడు, అని తెలియజేస్తున్నారు. దీనిపై వ్యాఖ్యానిస్తూ కొంతమంది ఉలమా ఇలా అభిప్రాయపడ్డారు "సరిపోయేలా చేస్తాడు అంటే – ఆ రెండు ఆయతులను అతని రాత్రి నమాజు (తహజ్జుద్) కు సరిపోయేలా

చేస్తాడు"; మరి కొంతమంది ఉలమా "(ఆరాత్రి అతడు చేయ దలచిన) ఇతర రకాల ఆరాధనలకు సరిపోయేలా చేస్తాడు అని అర్థము" అన్నారు; మరికొంతమంది ఉలమా "ఆ రెండు ఆయతులు, రాత్రి నమాజు కొరకు (ఖియాముల్లైల్) తక్కువలో తక్కువగా సరిపోయే ఆయతులు" అన్నారు. ఇంకా వేర్వేరు అభిప్రాయాలు, విశ్లేషణలు కూడా ఉన్నాయి. అయితే, గమనించవలసిన విషయం ఏమిటంటే పైన తెలుపబడిన అభిప్రాయాలు అన్నీ కూడా సరియైనవే, విలువైనవే, ఎందుకంటే ఆ వాక్యము (సరిపోయేలా చేస్తాడు) పరిధిలోనికి ఇవన్నీ కూడా వస్తాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు సూరతుల్ బఖరహ్ యొక్క చివరి ఆయతుల ఔన్నత్యాన్ని తెలియజేస్తున్నది. ఈ ఔన్నత్యము "ఆమనర్రసూలు బిమా ఉన్'జిల ఇలైహి మిర్రబ్బిహిమ్..." (ఈ ప్రవక్త తన ప్రభువు తరపు నుండి, తనపై అవతరింపజేయబడిన దానిని విశ్వసిం చాడు....) అనే అల్లాహ్ వాక్కులతో మొదలై, సూరహ్ చివరి వరకు కొనసాగుతుంది.
2. ఎవరైతే సూరతుల్ బఖరహ్ యొక్క ఈ చివరి భాగము రాత్రి పడుకోబోయే ముందు పఠిస్తారో, అతని నుండి కీడు, చెడు మరియు షైతానులను అది దూరం చేస్తుంది.
3. రాత్రి సూర్యుడు అస్తమించడంతో ప్రారంభమవుతుంది, మరియు

సూర్యుడు ఉదయించడంతో ముగుస్తుంది.

(6274)

(315) – عن النعمان بن بَشِير رضي الله عنه قال: سمعتُ النَّبيَّ صلى الله عليه وسلم يقول: «الدُّعَاءُ هُوَ الْعِبَادَةُ»، ثُمَّ قَرَأَ: «{وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ إِنَّ الَّذِينَ يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِي سَيَدْخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ} [غافر: 60]». [صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه وأحمد]

(315) – అన్నో'మాన్ బిన్ బషీర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "దుఆ (అల్లాహ్ ను వేడుకొనుట) యే అసలు ఇబాదత్ (ఆరాధన)" తరువాత ఆయన ఈ ఆయతును పఠించినారు: {"మరియు మీ ప్రభువు ఇలా అన్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను.నిశ్చయంగా, ఎవరైతే నా ప్రార్థనల పట్ల దురహంకారం చూపుతారో, వారు తప్పక అవమానితులై నరకంలో ప్రవేశించగలరు".} [గాఫిర్ 40:60] [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "దుఆ (అల్లాహ్ ను వేడుకొనుట) యే అసలు ఇబాదత్ (ఆరాధన)" అని వివరిస్తున్నారు. కనుక ఇందులో అందరూ విధిగా చేయవలసిన

విషయం ఏమిటంటే, అల్లాహ్'కు మనస్ఫూర్తిగా దుఆ చేయాలి – అది తనకు మేలు చేసే ఏదైనా విషయాన్ని గురించి అల్లాహ్'ను వేడుకొనుట గానీ లేక తనకు కీడు కలిగించే ఏదైనా విషయాన్ని దూరం చేయమని వేడుకొనుట గానీ – అది ఈ ప్రాపంచిక జీవితాన్ని గురించి గానీ లేక పరలోక జీవితాన్ని గురించి గానీ లేక అది మన ఆరాధనలో భాగంగా ఉచ్చరించే స్తోత్రపు పదాలు, వాక్యాలు గానీ. ఇవి మనస్ఫూర్తిగా చేయబడితే అల్లాహ్ వీటిని ఇష్టపడతాడు. అవి మాటలు గానీ, చేతలు గానీ, అలాగే హృదయం యొక్క ఆరాధనలు గానీ, భౌతికమైన ఆరాధనలు గానీ లేక ఆర్థిక పరమైన ఆరాధనలు గానీ ఏవైనా కావచ్చు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని "అల్లాహ్ ఇలా పలికినాడు" అని ఈ ఆయతును పఠించి దాని నుంచి గ్రహించినారు: {"మరియు మీ ప్రభువు ఇలా అన్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. నిశ్చయంగా, ఎవరైతే నా ప్రార్థనల పట్ల దురహంకారం చూపుతారో, వారు తప్పక అవమానితులై నరకంలో ప్రవేశిస్తారు".} [గాఫిర్ 40:60]

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఆరాధన యొక్క అసలు ఆధారం 'దుఆ'యే. దానిని మహోన్నతుడైన అల్లాహ్' కొరకు తప్ప మరింకెవరి కొరకూ వెచ్చించరాదు.

2. దుఆ అనేది దాసుని అసహాయత; ప్రతి విషయంలోనూ అత్యంత ఘనుడూ, మహోన్నతుడూ అయిన అల్లాహ్ యొక్క అసమాన సంపన్నత, వీటి ప్రస్తావనతో కూడిన పదాలతో ఉంటుంది.
3. మరియు ఇందులో వారి కొరకు తీవ్రమైన హెచ్చరిక ఉన్నది – ఎవరైతే అహంకారం కొద్దీ అల్లాహ్ యొక్క ఆరాధనలను (ఇబాదాత్'లను) వదిలి వేస్తారో మరియు ఆయనకు దుఆ చేయడాన్ని వదలి వేస్తారో అటువంటి వారు అవమానకరమైన రీతిలో నరకాగ్నిలో వేయబడతారు.

(5496)

(316) – عن عائشة رضي الله عنها قالتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَذْكُرُ اللهَ عَلَى كُلِّ أَحْيَانِهِ. [صحيح] – [رواه مسلم]

(316) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్నివేళలా అల్లాహ్'ను స్మరించేవారు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఆయిషా రజియల్లాహు అన్హా – విశ్వాసుల మాతృమూర్తి – ఇలా ఉల్లేఖిస్తున్నారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ను స్మరించుటలో ఎక్కువ చురుకుగా, ఉత్సాహంగా, ఆసక్తి కలిగి

ఉండేవారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అన్నివేళలా, అన్ని స్థితులలో మరియు ఏ ప్రదేశములో నైనా అల్లాహ్ ను స్మరిస్తూ ఉండేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. చిన్న హదస్ స్థితిలో ఉన్నా (అంటే వుజు చేయవలసి ఉన్న స్థితిలో ఉన్నా), లేక పెద్ద హదస్ స్థితిలో ఉన్నా (అంటే గుసుల్ చేయవలసి ఉన్న స్థితిలో ఉన్నా), అల్లాహ్ యొక్క జిక్ర్ (స్మరణ) చేయుటకు వుజు కానీ, గుసుల్ కానీ చేసి తప్పనిసరిగా పరిశుద్ధత పొందవలసిన అవసరం లేదు.
2. అల్లాహ్ ను స్మరించుటలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిరంతరం శ్రద్ధ చూపేవారు.
3. ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆదర్శంగా తీసుకుని వారిని అనుసరిస్తూ అల్లాహ్ ను అన్నివేళలా స్మరిస్తూ ఉండాలనే హితబోధ ఉన్నది – అయితే ఎక్కడైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ స్మరణను చేయకుండా ఉండేవారో ఆ సమయాలలో తప్ప, అంటే ఉదాహరణకు – కాలకృత్యాలు తీర్చుకొను సమయాన (బాత్రూమ్ లో).

(8402)

(317) – عن أبي هريرة رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «لَيْسَ شَيْءٌ أَكْرَمَ عَلَى اللهِ تَعَالَى مِنَ الدُّعَاءِ». [حسن] – [رواه الترمذي وابن ماجه وأحمد]

(317) – అబీ హురైరాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "అల్లాహ్ ఎదుట అత్యంత గౌరవనీయమైనది 'దుఆ' తప్ప మరింకేమీ లేదు". [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – అల్లాహ్ వద్ద, ఆరాధనలలో దుఆ కంటే ఉత్తమమైన విషయం ఏదీ లేదు అని తెలియజేస్తున్నారు. ఎందుకంటే అందులో ప్రతి విషయంలోనూ పరమ పవిత్రుడూ, మహోన్నతుడూ అయిన అల్లాహ్ యొక్క సుసంపన్నత కీర్తించబడుతుంది, అలాగే అందులో ఆయన ఎదుట ప్రతి విషయం లోనూ దాసుని అసహాయత, అతని లేమి ప్రకటితమవుతుంది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో దుఆ యొక్క ఘనత తెలియజేయ బడుతున్నది. దుఆ చేయు వాని కొరకు అల్లాహ్ ఆరాధ్యుడు, మహిమాన్వితుడు మరియు అన్ని విషయాలలోనూ అత్యంత సంపన్నుడు. ఈ విషయాలన్నీ అతడు మనస్ఫూర్తిగా విశ్వసిస్తాడు, అంగీకరిస్తాడు. కనుకనే ఆయనను వేడుకుంటాడు. పేదవానిని వేడు కొనడు.

ఆయన దుఆ వింటాడు, చెవిటి వాడు వినలేడు, ఆయన ఔదార్యము కలవాడు, కృపాశీలుడు, దాత; పిసినారిని వేడుకొనరు; ఆయన అనంత కరుణామయుడు, కఠినాత్ముడిని వేడుకొనరు, ఆయన సమర్థుడు, అసమర్థుడిని, అసహాయుడిని ఎవరూ వేడుకొనరు, ఆయన అత్యంత చేరువలో ఉన్నవాడు, దూరంగా ఉన్నవాడు వినలేడు. ఇవి పరమ పవిత్రుడూ, మహోన్నతుడూ అయిన అల్లాహ్ యొక్క ఘనత, మహత్వము, ప్రభుత యొక్క లక్షణాలలో కొన్ని అత్యంత సుందరమైన విషయాలు.

(5509)

(318) – عَنْ أَنَسٍ رضي الله عنه قَالَ: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يُكْثِرُ أَنْ يَقُولَ: «يَا مُقَلِّبَ القُلُوبِ ثَبِّتْ قَلْبِي عَلَى دِينِكَ»، فَقُلْتُ: يَا رَسُولَ اللهِ، آمَنَّا بِكَ وَبِمَا جِئْتَ بِهِ فَهَلْ تَخَافُ عَلَيْنَا؟ قَالَ: «نَعَمْ، إِنَّ القُلُوبَ بَيْنَ أُصْبُعَيْنِ مِنْ أَصَابِعِ اللهِ يُقَلِّبُهَا كَيْفَ يَشَاءُ». [صحيح] - [رواه الترمذي وأحمد]

(318) – అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరుచుగా ఇలా దుఆ చేస్తూ ఉండేవారు “యా ముఖల్లిబల్ ఖులూబ్, సబ్బిత్ ఖల్బీ అలా దీనిక్” (ఓ హృదయాలను త్రిప్పివేసేవాడా! నా హృదయాన్ని నీ ధర్మంపై దృఢంగా ఉండేలా చేయి). నేను ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా

అన్నాను: “ఓ రసూలల్లాహ్! మేము మిమ్మల్ని విశ్వసించినాము, మరియు మీరు ఏ సందేశమునైతే తెచ్చినారో దానిని విశ్వసించినాము. మీరు మా గురించి భయపడుతున్నారా?” దానికి ఆయన “అవును, (ఎందుకంటే) హృదయాలు అల్లాహ్ చేతి రెండు వేళ్ళమధ్య ఉంటాయి. ఆయన వాటిని తన చిత్తము వచ్చిన వైపునకు మరల్చుతాడు” అన్నారు.” [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సాధారణంగా అల్లాహ్’తో తరుచూ చేసే దుఆ (విన్నపం) - ధర్మంలో, మరియు ఆయనకు విధేయునిగా ఉండుటలో స్థిరత్వం ప్రసాదించమని అల్లాహ్’ను కోరడం, మరియు వాటి నుండి (ధర్మము నుండి, ఆయన విధేయత నుండి) మరలిపోకుండా, మరియు మార్గభ్రష్టత్వం నుండి, తప్పుదోవల నుండి దూరంగా ఉండేలా చేయమని అల్లాహ్ ను వేడుకోవడం. అనస్ ఇబ్న్ మాలిక్ రదియల్లాహు అన్హు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆను తరుచూ పునరావృతం చేస్తూ ఉండడాన్ని చూసి ఆశ్చర్యపోయారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "హృదయాలు అల్లాహ్ యొక్క రెండు వేళ్ల మధ్య ఉన్నాయి. ఆయన తాను కోరిన విధంగా వాటిని తిప్పుతాడు.” అని పలికినారు. విశ్వాసమైనా, అవిశ్వాసమైనా అవి ఉండే స్థానము ‘హృదయం’. అరబీ భాషలో హృదయాన్ని ‘అల్

ఖల్బ్' అంటారు. 'ఖల్బ్' అనే పదానికి అరబీ భాషలో 'దొర్లుట'; 'నిలకడలేని'; 'త్రిప్పివేయు'; 'స్థిరత్వములేని' అనే అర్థాలున్నాయి. ఒక కుండలో దేనినైనా ఉడకబెడుతూ ఉంటే, అది ఏవిధంగా తొందరలోనే మార్పునకు లోనవుతుందో, హృదయం కూడా అదే విధంగా స్థిరత్వం లేకుండా మారిపోతూ, తిరిగిపోతూ ఉంటుంది. అందుకనే అరబీ భాషలో హృదయాన్ని "అల్'ఖల్బ్" అన్నారు. కనుక అల్లాహ్ తాను కోరిన వాని హృదయాన్ని మార్గదర్శకంపై స్థిరంగా ఉంచుతాడు; దానిని ధర్మములో స్థిరపరుస్తాడు; మరియు తాను కోరిన వాని హృదయాన్ని సన్మార్గమునుండి తప్పిస్తాడు, మార్గభ్రష్టత్వంలో విడిచి పెడతాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో, తన ప్రభువు పట్ల, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క విధేయతను చూడవచ్చు, మరియు ఆయనను వేడుకొవడం చూడవచ్చు; అలాగే ఆ విధంగా దుఆ చేయమని తన ఉమ్మత్'కు మార్గనిర్దేశం చేయడాన్ని చూడవచ్చు.
2. ధర్మములో స్థిరంగా ఉండుట; మరియు స్థిరంగా ఉండుట కొరకు పట్టుదల యొక్క ఆవశ్యకత తెలుస్తున్నది. వాస్తవానికి ప్రతి వ్యక్తికీ అతని ముగింపే కదా ముఖ్యం!
3. అల్లాహ్ యొక్క దాసుడు, అల్లాహ్ అతడిని ఇస్లాం పై స్థిర పరచకపోతే, కనురెప్ప ఆడినంత కాలం కూడా ఇస్లాం పై స్థిరంగా

ఉండగలిగే శక్తి అతనికి లేదు.

4. ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బోధనను అనుసరిస్తూ, సర్వోన్నతుడైన అల్లాహ్'తో ఈ దుఆను తరుచూ చేస్తూ ఉండాలనే హితబోధ ఉన్నది.
5. ఇస్లాం ధర్మం పై స్థిరత్వం అనేది అల్లాహ్ తరపు నుండి ప్రసాదించబడే ఒక గొప్ప అనుగ్రహం. అందుకు దాసుడు తన ప్రభువుకు అన్ని వేళలా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, దానిని సాధించుట కొరకు నిరంతరం కృషి చేస్తూ ఉండాలి.

(3142)

(319) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «اللَّهُمَّ أَصْلِحْ لِي دِينِي الَّذِي هُوَ عِصْمَةُ أَمْرِي، وَأَصْلِحْ لِي دُنْيَايَ الَّتِي فِيهَا مَعَاشِي، وَأَصْلِحْ لِي آخِرَتِي الَّتِي فِيهَا مَعَادِي، وَاجْعَلِ الْحَيَاةَ زِيَادَةً لِي فِي كُلِّ خَيْرٍ، وَاجْعَلِ الْمَوْتَ رَاحَةً لِي مِنْ كُلِّ شَرٍّ». [صحيح] - [رواه مسلم]

(319) – అబూహురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేస్తూ ఉండేవారు: "అల్లాహుమ్మ అస్లిహ్'లీ దీనీ అల్లదీ హువ ఇస్మతు అమ్రీ; వ అస్లిహ్'లీ దున్యాయా, అల్లతీ ఫీహా మఆషీ; వ అస్లిహ్'లీ ఆఖిరతీ, అల్లతీ ఫీహా మఆదీ; వ అజ్'అలిల్ హయాత జియాదతన్'లీ ఫీ కుల్లి ఖైరిన్; వజ్'అలిల్ మౌత రాహతన్'లీ మిన్ కుల్లి షర్రిన్"; (ఓ అల్లాహ్! నా

ధర్మాన్ని (నా ధర్మానుసరణను) నా కొరకు సరిచేయి - ఎందులోనైతే నా రక్షణ ఉన్నదో; మరియు నా ఈ ప్రపంచాన్ని సరిచేయి - ఎందులోనైతే నా జీవనం ఉన్నదో; మరియు శుభప్రదమైన ప్రతి దానిలోనూ నా జీవనాన్ని పొడిగించు; మరియు వినాశనాన్ని కలిగించే ప్రతి దానిలోనూ మరణాన్ని నాకు ప్రశాంతత కలిగించే దానిలా చేయి".

[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప దుఆను పఠిస్తూ ఉండేవారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఏ నైతిక విలువలను, ఏ నైతిక సూత్రాలను పరిపూర్ణం చేయడానికి పంపబడినారో, వాటికి సంబంధించిన విషయాల వేడుకోలు ఉంది ఆ దుఆలో. అవి: ధర్మానుసరణలో నీతిమంతంగా, ధర్మబద్ధంగా గడపడం - ఈ ప్రాపంచిక జీవితంలో మరియు పరలోకజీవితంలో. ఆ దుఆలో ఉన్నటువంటి సంక్షిప్తమైన పదాల ద్వారా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మూడు విషయాల ప్రాముఖ్యత సమగ్రంగా తెలిసేలా చేసారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మానుసరణను సరిచేయమనే వేడుకోలుతో ఆ దుఆను ప్రారంభించినారు; ఎందుకంటే ఇహలోకజీవితము, పరలోక జీవితము యొక్క పరిస్థితులు సఫలీకృతం కావడానికి హామీనిచ్చేది ధర్మబద్ధమైన, నీతిమంతమైన ధర్మానుసరణ

మాత్రమే. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

"అల్లాహుమ్మ అస్లిహ్'లీ దీనీ" ధర్మం ఆదేశించిన ఆచరణలను ఆదేశించిన విధానములో, అత్యంత పరిపూర్ణంగా ధార్మిక పరమైన విధులను నిర్వహించడానికి నన్ను అనుమతించడం ద్వారా 'ఓ అల్లాహ్! నా కొరకు నా ధర్మాన్ని (నా ధర్మానుసరణను) సరిచేయి."

అల్లదీ హువ ఇస్మతు అమ్రీ - ఎందులోనైతే నా రక్షణ ఉన్నదో; మరియు నా వ్యవహారాలన్నింటి సంరక్షణ ఉన్నదో. నా ధర్మానుసరణ కలుషితమైపోతే, నా వ్యవహారలన్నీ కలుషితమైపోతాయి; నాకు ఆశాభంగమైపోతుంది, నేను ఓడిపోయిన వాడినవుతాను. ఎందుకంటే నా ధర్మం (నా ధర్మానుసరణ) సంపూర్ణంగా సవరించకపోతే నా ప్రపంచం (నా ప్రాపంచిక జీవితం) సవరించబడుట కూడా సాధించబడదు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు:

(ఓ అల్లాహ్!) నాకు శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదించు, నాకు రక్షణను, తద్వారా శాంతిని ప్రసాదించు, నాకు జీవనోపాధిని ప్రసాదించు, ధార్మికురాలైన జీవితభాగస్వామిని ప్రసాదించు, ఉత్తమ సంతానాన్ని ప్రసాదించు, అలాగే నాకు అవసరమైన ప్రతి దానినీ నాకు ప్రసాదించు, మరియు దానిని ధర్మబద్ధమైనదిగా చేయి (హలాల్), అది నీకు విధేయునిగా ఉండుటలో నాకు సహాయపడుతుంది; తద్వారా నా ఈ ప్రపంచాన్ని సరి చేయి" ("వ అస్లిహ్'లీ దున్యాయా" - నా ప్రాపంచిక

జీవితాన్ని సరిచేయి). తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రపంచాన్ని సరి చేయి అని అర్థించడానికి వెనుక గల కారణాన్ని ఆయన ఇలా వివరించినారు:

(అల్లతీ ఫీహా మ'ఆషీ) ఎందుకంటే అది నా ఉపాధి స్థలం మరియు నా జీవితకాలాన్ని గడిపే ప్రదేశం.

(వ అస్లిహ్'లీ ఆఖిరతీ, అల్లతీ ఫీహా మఆదీ) మరియు నా పరలోకాన్ని సరిచేయి; ఎందుకంటే అది నిన్ను కలుసుకునే నా తిరుగు ప్రయాణం – ఇది ధర్మబద్ధమైన పనులు మరియు ఆరాధన, చిత్తశుద్ధి మరియు మంచి ముగింపు కోసం అల్లాహ్ తన దాసునికి ప్రసాదించే మార్గదర్శకత్వం ద్వారా మాత్రమే సాధించబడుతుంది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరలోక జీవితాన్ని, ఈ ప్రాపంచిక జీవితం తరువాత పేర్కొన్నారు. ఎందుకంటే మొదటిది (ఇహలోక జీవితం), రెండవదానిని (పరలోకజీవితాన్ని) సరిచేసే సాధనం. కనుక ఎవరైతే ఈ ఇహలోక జీవితంలో అల్లాహ్ యొక్క అభీష్టానికి అనుగుణంగా నిజాయితీగా, ధర్మబద్ధంగా ఉంటాడో అతని పరలోక జీవితం సరిగా ఉంటుంది మరియు అతడు అందులో సుఖసంతోషాలతో ఉంటాడు.

వ అజ్'అలిల్ హయాత జియాదతన్'లీ ఫీ కుల్లి ఖైరిన్; వజ్'అలిల్ మౌత రాహతన్'లీ మిన్ కుల్లి షర్రిన్) మరియు నా ధర్మబద్ధమైన

పనులను పెంచుకుంటూ పోవడానికి ప్రతి మంచిలో నా జీవితాన్ని, మరియు నా ఆయుర్దాయాన్ని పెంచు; మరియు ప్రతి చెడు నుండి, ప్రతి కీడు నుండి, ప్రతి పరీక్ష నుండి, అవిధేయత, అజాగ్రత్తల నుండి, మరియు బాధల నుండి నాకు ఉపశమనం కలిగించేలా, వాటన్నిటి నుండి విముక్తిగా, ఓదార్పు పొందేలా మరణాన్ని నాకు చేరువ చేయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ధర్మం అత్యంత ప్రధానమైన విషయం, అందుకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన దుఆను దానితో ప్రారంభించారు.
2. మానవుని కొరకు 'ధర్మం' అనేది ఒక రక్షణ కవచం, అది అతడిని ప్రతి చెడు నుండి నిరోధిస్తుంది.
3. పరలోక జీవితం సరిగా ఉండుట కొరకు, ఇహలోక జీవితము సరిగా ఉండేలా చేయమని అల్లాహ్'ను వేడుకొనుట ఈ దుఆ లో చూడవచ్చు.
4. ధర్మానుసరణలో ఇహలోక జీవితపు ఆకర్షణలకు లోనవుతానేమో అనే భయంతో మరణం ప్రసాదించమని అల్లాహ్'ను వేడుకొనుట, లేక వీరమరణం కొరకు వేడుకొనుట అయిష్టమైన విషయం కాదు.

(5482)

(320) – عَنِ ابنِ عُمَرَ رضي الله عنهما قَالَ: لَمْ يَكُنْ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَدَعُ هَؤُلَاءِ الدَّعَوَاتِ، حِينَ يُمْسِي وَحِينَ يُصْبِحُ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَافِيَةَ فِي الدُّنْيَا وَالْآخِرَةِ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي دِينِي وَدُنْيَايَ وَأَهْلِي وَمَالِي، اللَّهُمَّ اسْتُرْ عَوْرَتِي -أَوْ: عَوْرَاتِي- وَآمِنْ رَوْعَاتِي، اللَّهُمَّ احْفَظْنِي مِنْ بَيْنِ يَدَيَّ، وَمِنْ خَلْفِي، وَعَنْ يَمِينِي، وَعَنْ شِمَالِي، وَمِنْ فَوْقِي، وَأَعُوذُ بِعَظَمَتِكَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي». [صحيح] - [رواه أبو داود والنسائي وابن ماجه وأحمد]

(320) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఉదయమూ ప్రతి సాయంత్రమూ ఈ దుఆ పఠించకుండా ఎప్పుడూ వదిలి వేయలేదు: “అల్లాహుమ్మ, ఇన్నీ అస్అలుకల్ ఆఫియత ఫిద్దున్యా వల్ ఆఖిరతి, అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్’వ వల్ ఆఫియత ఫీ దీనీ, వ దున్యాయ, వ అహ్’లీ, వ మాలీ, అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ, అవ్: వ ఆమిన్ రౌఆతీ, అల్లాహుమ్మహ్’ఫజ్’నీ మింబైని యదయ్య, వమిన్ ఖల్ఫీ, వ అన్’యమీనీ, వ అన్’షిమాలీ, వమిన్ ఫౌఖీ; వ అఊదు బిఅజ్’మతిక అన్ ఉగ్’తాల మిన్ తహ్’తీ” (ఓ అల్లాహ్, నేను నిన్ను ఇహలోకంలో మరియు పరలోకంలో మంచిని, క్షేమాన్ని, శ్రేయస్సును ప్రసాదించమని కోరుతున్నాను; ఓ అల్లాహ్, నేను నిన్ను క్షమించమని మరియు నా ధర్మములో, నా ప్రాపంచిక జీవితంలో, నా కుటుంబంలో మరియు నా సంపదలో శ్రేయస్సు ప్రసాదించమని అడుగుతున్నాను. ఓ

అల్లాహ్! నా తప్పులను కప్పివేసి, నా భయాన్ని తగ్గించు; ఓ అల్లాహ్! నా ముందు నుండి, నా వెనుక నుండి, నా కుడి నుండి మరియు నా ఎడమ నుండి మరియు నా పై నుండి నన్ను రక్షించు. మరియు నా క్రింద నుండి హఠాత్తుగా చంపబడకుండా నేను నీ ఘనతను, గొప్పతనాన్ని ఆశ్రయిస్తున్నాను.) [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం మరియు సాయంకాలములలో ఎప్పుడూ ఈ దుఆ చేయకుండా ఉండలేదు.

(అల్లాహుమ్మ అస్అలుకల్ ఆఫియత) ఓ అల్లాహ్! నాపై త్వరలో వచ్చి పడబోయే, లేక ఆలస్యంగా వచ్చి పడబోయే వ్యాధులు, దురదృష్టాలు, ప్రాపంచిక ప్రతికూలతలు, కోరికలు మరియు ధర్మపరమైన పరీక్షల నుండి రక్షణ ప్రసాదించి ఇహలోకం లోనూ మరియు పరలోకం లోనూ మంచిని, క్షేమాన్ని, శ్రేయస్సును ప్రసాదించమని నేను నిన్ను కోరుతున్నాను.

(అల్లాహుమ్మ, ఇన్నీ అస్అలుకల్ అఫ్'వ, వల్ఆఫియత ఫీ దీనీ, వ దున్యాయ, వ అహ్'లీ, వ మాలీ) ఓ అల్లాహ్! నేను నీ క్షమాపణను వేడుకుంటున్నాను, నా పాపాలను తుడిచి వేయమని, మరియు వాటిని ఉపేక్షించమని వేడుకుంటున్నాను, నా తప్పులనుండి నాకు రక్షణ కల్పించి, నా ధర్మములో బహుదైవారాధన నుండి, ధర్మములో కొత్త

విషయాలను జొప్పించుట నుండి, నా ప్రాపంచిక జీవితములో కష్టాలు, హాని, విపత్తులు మరియు చెడుల నుండి నాకు రక్షణను ఇవ్వమని వేడుకుంటున్నాను; మరియు నా కుటుంబములో, నా భార్యలు, నా సంతానము, నా బంధువులు, నా సంపద, నా ధనము నా ఉద్యోగము అన్నింటిలో శ్రేయస్సు కలిగించమని వేడుకుంటున్నాను.

(అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ) ఓ అల్లాహ్, నా లోపాలను, నా దోషాలను, కొరతలను కప్పివేయి, నా పాపాలను తుడిచివేయి, భయం మరియు ఆందోళనలనుండి నన్ను సురక్షితంగా ఉంచు.

(అల్లాహుమ్మఫజ్'నీ మిమ్'బైని యదయ్య, వమిన్ ఖల్ఫీ, వఅన్ యమీనీ, వఅన్ షిమాలీ, వ మిన్ ఫౌఖీ)

ఓ అల్లాహ్, బాధల నుండి మరియు హానికరమైన వాటి నుండి, నా ముందు నుండి, నా వెనుక నుండి, నా కుడి నుండి, నా ఎడమ నుండి మరియు నా పై నుండి నన్ను రక్షించు. అన్ని దిశల నుండి రక్షించమని అల్లాహ్ కోరడం ఎందుకంటే, ప్రతికూలతలు, దురదృష్టాలు ఈ దిశలలో ఒకదాని నుండి మాత్రమే మనిషిని ప్రభావితం చేయగలవు, మరియు చేరుకోగలవు కనుక.

(వ అఊజు బి అజ్మతిక, అన్ ఉగ్'తాల) మరియు ఓ అల్లాహ్! నేను అకస్మాత్తుగా చంపబడకుండా, మరియు నా క్రిందనుండి అకస్మాత్తుగా భూమి నన్ను మ్రింగి వేయకుండా నీ ఘనతను, మరియు నీ గొప్పతనాన్ని ఆశయిస్తున్నాను.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఉదాహరణను అనుసరిస్తూ ఈ పదాలను క్రమం తప్పకుండా పఠించాలి.
2. ధర్మములో క్షేమము, మంచి మరియు శ్రేయస్సుల కొరకు అల్లాహ్'ను వేడుకొనమని ఆదేశించినట్లే, ఈ ప్రాపంచిక జీవితములో శ్రేయస్సు కొరకు కూడా అల్లాహ్ ను వేడుకొనవలెనని ఆదేశించబడింది.
3. ఇమాం అత్తయ్యిబి ఇలా అన్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆలో ఆరు దిశలను పేర్కొన్నారు, ఎందుకంటే విపత్తులు, దురదృష్టాలు అక్కడి నుండి వస్తాయి; మరియు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం క్రింది దిశను నొక్కి చెప్పినారు, ఎందుకంటే క్రింది నుండి (భూమి నుండి) వచ్చే విపత్తు భయంకరంగానూ, దారుణంగానూ ఉంటుంది కనుక.
4. అల్లాహ్ యొక్క స్మరణలలో ఉత్తమమైనది, దీనిని ఉదయం – అంటే ఉషోదయం నుండి సూర్యుడు ఉదయించే సమయానికి మధ్యన ఉచ్చరించుట ఉత్తమం, అలాగే సాయంకాలము – అంటే అస్ర్ తరువాత నుండి సూర్యుడు అస్తమించే సమయానికి మధ్యన ఉచ్చరించుట ఉత్తమం. ఒకవేళ పైన పేర్కొనబడిన సమయాలు దాటిన తరువాత ఉంచ్చరించినట్లయితే – అంటే, ఒకవేళ

సూర్యుడు ఉదయించిన తరువాత ఉచ్చరించినట్లయితే (అది కూడా అనుమతించదగినదే) అది అతనికి సరిపోతుంది; ఒకవేళ జుహ్ర్ తరువాత ఉచ్చరించినట్లయితే (అది కూడా అనుమతించదగినదే) అది అతనికి సరిపోతుంది; ఒకవేళ మగ్రిబ్ (సూర్యుడు అస్తమించిన) తరువాత ఉచ్చరించినా (అది కూడా అనుమతించదగినదే) అది అతనికి సరిపోతుంది. అది అల్లాహ్ స్మరణ యొక్క సమయం.

5. షరియత్'లో ఆధారాల ద్వారా రాత్రి పూట పఠించవలెను అని నిరూపితమై ఉన్న స్మరణలను, సూర్యాస్తమయం అయిన తరువాత పఠించవచ్చును, ఉదాహరణకు: సూరతుల్ బఖరహ్ యొక్క ఆఖరి రెండు ఆయతులు.

(5485)

(321) – عَنْ عَائِشَةَ أُمِّ المُؤْمِنِينَ رضي الله عنها أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَّمَهَا هَذَا الدُّعَاءَ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ الْخَيْرِ كُلِّهِ، عَاجِلِهِ وَآجِلِهِ، مَا عَلِمْتُ مِنْهُ وَمَا لَمْ أَعْلَمْ، وَأَعُوذُ بِكَ مِنْ الشَّرِّ كُلِّهِ، عَاجِلِهِ وَآجِلِهِ، مَا عَلِمْتُ مِنْهُ وَمَا لَمْ أَعْلَمْ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ خَيْرِ مَا سَأَلَكَ عَبْدُكَ وَنَبِيُّكَ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا عَاذَ بِهِ عَبْدُكَ وَنَبِيُّكَ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْجَنَّةَ، وَمَا قَرَّبَ إِلَيْهَا مِنْ قَوْلٍ أَوْ عَمَلٍ، وَأَعُوذُ بِكَ مِنْ النَّارِ، وَمَا قَرَّبَ إِلَيْهَا مِنْ قَوْلٍ أَوْ عَمَلٍ، وَأَسْأَلُكَ أَنْ تَجْعَلَ كُلَّ قَضَاءٍ قَضَيْتَهُ لِي خَيْرًا». [صحيح] - [رواه ابن ماجه وأحمد]

(321) – ఆయిషా (రదియల్లాహు అన్హా) తనకు రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ నేర్పించినారని ఉల్లేఖిస్తున్నారు: "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఖైరి కుల్లిహి, ఆ'జిలిహి, వ ఆజిలిహి, మా అలింత మిన్హు మాలం, అ'అలం; వ అఊజుబిక మిన్ షర్రి కుల్లిహి ఆ'జిలిహి, వ ఆజిలిహి, మా అలింత మిన్హు మాలం, అ'అలం; అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఖైరి మా సఅలక అబ్దుక వ నబియ్యుక; వ అఊజుబిక మిన్ షర్రి మా అజాబిహి అబ్దుక వ నబియ్యుక; అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ జన్నత, వమా ఖర్రబ ఇలైహా మిన్ ఖౌలిన్ అవ్ అమలిన్; వ అఊజుబిక మినన్నారి, వమా ఖర్రబ ఇలైహా మిన్ ఖౌలిన్ అవ్ అమలిన్; వ అస్అలుక అన్'తజ్'అల కుల్ల ఖదాయిన్ ఖదైతహు లీ ఖైరన్". (ఓ అల్లాహ్! నేను ప్రతి శుభాన్ని ప్రసాదించమని నిన్ను అడుగుతున్నాను, అది త్వరగా (సమీప భవిష్యత్తులో) రాబోయేదైనా, లేక ఆలస్యంగా రాబోయేదైనా, దానిని గురించిన జ్ఞానము నాకు ఉన్నా, లేకపోయినా; మరియు ప్రతి చెడు నుండి, ప్రతి కీడు నుండి, వినాశం కలిగించే ప్రతి దాని నుండి నీ రక్షణ కోరుతున్నాను, అది త్వరగా (సమీప భవిష్యత్తులో) రాబోయేదైనా, లేక ఆలస్యంగా రాబోయేదైనా, దానిని గురించిన జ్ఞానము నాకు ఉన్నా, లేకపోయినా; ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త నిన్ను కోరిన మంచి కొరకు నేను నిన్ను అడుగుతున్నాను మరియు నీ సేవకుడు

మరియు ప్రవక్త శరణు కోరిన చెడు నుండి నేను నిన్ను శరణు వేడుకుంటున్నాను, నీ రక్షణ కోరుతున్నాను; ఓ అల్లాహ్! నేను నిన్ను స్వర్గం కొరకు అడుగుతున్నాను, మరియు దానికి చేరువ చేసే మాటలు మరియు ఆచరణల కొరకు కూడా; నరకాగ్ని నుండి నీ రక్షణ కోరుతున్నాను మరియు దానికి చేరువ చేసే మాటలు మరియు ఆచరణలనుండి కూడా. మరియు (ఓ అల్లాహ్!) నీవు నా కొరకు నిర్ణయించిన ప్రతి ఉత్తర్వును, ప్రతి ఆదేశాన్ని, నా కొరకు మంచిదిగా చేయమని నేను నిన్ను అడుగుతున్నాను.) [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయిషా (రదియల్లాహు అన్హా) కు సమగ్రమైన దుఆలను నేర్పించినారు, అవి నాలుగు దుఆలు:

మొదటిది: సాధారణంగా అంతా మంచి జరగాలని కోరుకుంటూ చేసే దుఆ (అల్లాహుమ్మ, ఇన్నీ అస్అలుక మిన్ ఖైరి కుల్లిహి) – ఓ అల్లాహ్! నేను ప్రతి శుభాన్ని ప్రసాదించమని నిన్ను అడుగుతున్నాను; అది సమీప భవిష్యత్తు లోనిదైనా, లేక చాలా దూరంగా ఉన్నదైనా, దానిని గురించిన జ్ఞానము నాకు ఉన్నదైనా (నీవు నాకు బోధించినది అయినా), దానిని గురించిన జ్ఞానము నాకు లేకపోయినా (అది కేవలం నీ జ్ఞానపరిధి లోనిది అయినా), ఓ అల్లాహ్! నీవు పరమ పవిత్రుడవు, ఘనత అంతా నీకే చెందును. ఇందులో, అన్ని విషయాల జ్ఞానం

కలవాడు, సర్వజ్ఞుడు, అపార కరుణా ప్రదాత అయిన అల్లాహ్'కు విషయాన్ని అప్పగించడం వలన మహిమాన్వితుడైన అల్లాహ్ ముస్లిం కోసం ఉత్తమమైనది మరియు అత్యంత శ్రేష్ఠమైనది ఎంపిక చేస్తాడు. అందుకని నేను ఆయన క్షమాభిక్షను గట్టిగా పట్టుకుని ఆయన ఆశ్రయం పొందుతాను - ప్రతి చెడు నుండి, ప్రతి కీడు నుండి, వినాశం కలిగించే ప్రతి దాని నుండి, అది త్వరగా (సమీప భవిష్యత్తులో) రాబోయేదైనా, లేక ఆలస్యంగా రాబోయేదైనా, దానిని గురించిన జ్ఞానము నాకు ఉన్నా, లేకపోయినా.

రెండవ దుఆ: ఇది దుఆలో అతిక్రమించకుండా ముస్లింకు ఒక రక్షణ వంటిది (అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక) ఓ అల్లాహ్! నేను నిన్ను అడుగుతున్నాను, మరియు కోరుతున్నాను (మిన్ ఖైరి మా సఅలక అబ్దుక వ నబియ్యుక) నీ దాసుడు మరియు నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిన్ను కోరిన మంచినంతా; (వ అఊదు) మరియు నీ రక్షణ కోరుతున్నాను, నీ ఆశ్రయం కోరుతున్నాను, వేడుకుంటున్నాను - నీ దాసుడు మరియు నీ ప్రవక్త రక్షణ ప్రసాదించమని, నీ ఆశ్రయం ప్రసాదించమని కోరిన చెడు నుండి, కీడు నుండి. ఇది అల్లాహ్ తరపు నుండి ఒక దుఆ, ఒక ప్రార్థన, దుఆ చేయు వ్యక్తికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన కొరకు ఏదైతే ప్రార్థించినారో, అవి ఏమిటి అనే వివరణలు ఏవీ లేకుండా, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థించిన

వాటినన్నింటినీ, దుఆ చేయు వ్యక్తికి ప్రసాదించుటకు గాను.

మూడవ దుఆ: స్వర్గములో ప్రవేశింపజేయుట కొరకు మరియు నరకాగ్ని నుండి దూరంగా ఉంచుట కొరకు చేయు దుఆ. ఇది ప్రతి ముస్లిం యొక్క కోరిక మరియు అతని ఆచరణలన్నింటి లక్ష్యం. (అల్లాహుమ్మ ఇన్నీ అస్అలొకల్ జన్నహ్) ఓ అల్లాహ్! నేను స్వర్గము కొరకు నిన్ను అడుగుతున్నాను. దానిని సాధించాలని, మరియు దానికి చేరువ చేసే మరియు నిన్ను సంతోష పరిచే ప్రతి మంచి మాట, ప్రతి మంచి పని కొరకు నిన్ను అడుగుతున్నాను. (వ అఊజుబిక మినన్నార్) మరియు నరకాగ్ని నుండి నీ రక్షణ మరియు శరణు కోరుతున్నాను – ఎందుకంటే చెడు పనుల నుండి నీ కరుణ, మరియూ కృప తప్ప వేరే రక్షణ లేదు; (వమా ఖర్రబ ఇలైహ మిన్ ఖౌలిన్ అవ్ అమలిన్) అలాగే నరకాగ్నికి చేరువ చేసే ప్రతి పలుకు మరియు ప్రతి పని నుండి కూడా (నీ రక్షణ మరియు శరణు కోరుతున్నాను).

నాలుగవ దుఆ: అల్లాహ్ తీర్పు పట్ల, ఆయన అదేశాల సంతృప్తి కొరకు దుఆ, ప్రార్థన (వ అస్అలుక అన్'తజ్అల్ కుల్ల ఖదాఇన్, ఖైతహు ఖైరన్) మరియు (ఓ అల్లాహ్!) నీవు నా కోరకు నిర్ణయించిన ప్రతి ఉత్తర్వును, ప్రతి ఆదేశాన్ని, నా కొరకు మంచిదిగా చేయమని నేను నిన్ను అడుగుతున్నాను. ఇది అల్లాహ్ యొక్క ప్రతి తీర్పు, ప్రతి ఆదేశం పట్ల తృప్తి కోసం చేయు దుఆ, ప్రార్థన.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక వ్యక్తి తన కుటుంబానికి, ధర్మానికి మరియు ఈ ప్రాపంచిక జీవితానికి సంబంధించి ఏది లాభదాయకమో దానిని తప్పనిసరిగా బోధించాలి; ఇందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయిషా (రదియల్లాహు అన్హా) కు ఈ దుఆను నేర్పించినట్లుగా.
2. ఒక ముస్లిం కొరకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఉల్లేఖించబడిన దుఆలను కంఠస్థం చేయుట మంచిది, ఎందుకంటే అవి అత్యంత సమగ్రమైన దుఆలు.
3. ఉలమాలు (ధర్మ పండితులు) ఈ హదీథును గురించి ఇలా అన్నారు: మంచిని ప్రసాదించమని, మరియు చెడునుండి రక్షణ ప్రసాదించమని వేడుకునే దుఆలను గురించిన హదీథులలో ఇది అత్యంత సమగ్రమైన హదీథు; ఎందుకంటే అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు నేర్పించిన అత్యంత సమగ్రమైన పదాలతో కూడినది.
4. అల్లాహ్ అనుగ్రహం తర్వాత స్వర్గంలో ప్రవేశించడానికి గల కారణాలలో ఒకటి: ధర్మబద్ధమైన పనులు మరియు మంచి మాటలు.

(5487)

(322) – عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رضي الله عنهما قَالَ: قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِنَّ الْإِيمَانَ لَيَخْلَقُ فِي جَوْفِ أَحَدِكُمْ كَمَا يَخْلَقُ الثَّوْبُ الْخَلِقُ، فَاسْأَلُوا اللَّهَ أَنْ يُجَدِّدَ الْإِيمَانَ فِي قُلُوبِكُمْ». [صحيح] - [رواه الحاكم والطبراني]

(322) – అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ ఇబ్న్ అల్ ఆస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా ధరిస్తూ ఉన్న అంగి (చొక్కా, పైవస్త్రం) కొంతకాలానికి క్షీణించినట్లు, మీలో ఎవరి హృదయాలలోనైనా విశ్వాసమూ క్షీణిస్తుంది. కనుక మీ హృదయాలలో విశ్వాసాన్ని నవీకరించమని అల్లాహ్ ను వేడుకొనండి". [దృఢమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: ఏ విధంగానైతే ఒక కొత్త వస్త్రము దీర్ఘ కాలంగా వాడుకలో ఉన్న కొద్దీ క్షీణిస్తూ ఉంటుందో, అలాగే ఒక ముస్లిం హృదయములో విశ్వాసము కూడా క్షీణిస్తూ బలహీన పడుతుంది. ఇది అల్లాహ్ యొక్క ఆరాధనలో ఉపేక్ష, అనాసక్తి, ఉదాసీనత, పాపపు కార్యములకు పాల్పడుట మరియు వాంఛ, కామము, వ్యామోహము వంటి విషయాలకు పాల్పడుట మొదలైన వాటి వల్ల జరుగుతుంది. కనుక ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమోన్నతుడైన అల్లాహ్ ను

మనలోని విశ్వాసాన్ని నవీకరించమని, పునరుద్ధరించమని, విధిగా ఆచరించవలసిన ఐదు నమాజులను ఆచరిస్తూ, తరుచూ అల్లాహ్ ను స్మరిస్తూ, పాపకార్యముల నుండి ఆయనను క్షమాపణ వేడుకుంటూ అర్థిస్తూ ఉండాలని బోధిస్తున్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో, ధర్మము విషయములో మనలో సుస్థిరత మరియు దృఢత్వమును ప్రసాదించమని, మన హృదయాలలో విశ్వాసమును నవీకరించమని అల్లాహ్ ను ప్రార్థిస్తూ ఉండాలనే సూచన ఉన్నది.
2. విశ్వాసము అంటే, మాటలు, ఆచరణలు మరియు నమ్మకము ; అది విధేయత కారణంగా స్థిరంగా, దృఢంగా ఉంటుంది, మరియు అవిధేయత, పాపకార్యముల వలన బలహీన పడుతుంది.

(65020)

(323) – عَنِ الْعَبَّاسِ بْنِ عَبْدِ الْمُطَّلِبِ رضي الله عنه أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، يَقُولُ: «ذَاقَ طَعْمَ الْإِيمَانِ مَنْ رَضِيَ بِاللهِ رَبًّا، وَبِالْإِسْلَامِ دِينًا، وَبِمُحَمَّدٍ رَسُولًا». [صحيح] - [رواه مسلم]

(323) – అల్ అబ్బాస్ ఇబ్న్ అల్ ముత్తలిబ్ (రదియల్లాహు అన్హు) తాను రసూలల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించగా

విన్నాను అని ఉల్లేఖిస్తున్నారు: "అల్లాహ్'ను తన ప్రభువుగా, ఇస్లాంను తన ధర్మంగా మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను తన సందేశహరునిగా సంతృప్తి చెందిన వ్యక్తి, విశ్వాసము యొక్క మాధుర్యాన్ని చవిచూసినాడు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: ఒక విశ్వాసి తన విశ్వాసములో నిజాయితీగా ఉండి, మరియు ఆ విశ్వాసముతో అతని హృదయం శాంతిని పొందుతుందో, అతడు మూడు విషయాలతో సంతృప్తి చెందినట్లైతే, అటువంటి విశ్వాసి తన హృదయంలో విశాలతను కనుగొంటాడు, అందులో ఆనందాన్ని గ్రహిస్తాడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్'కు చేరువగా ఉండే ప్రీతిని, ఆనందాన్ని పొందుతాడు.

మొదటిది: అల్లాహ్'యే తన ప్రభువు అని సంతృప్తి చెందుట: అతడు ఆ విషయంతో సంతృప్తి చెందినట్లైతే, అతని ప్రభువు నుండి అతని భాగంగా అతనికి చేరే ఉపాధి, మరియు అతనిపై వచ్చిపడే పరిస్థితులు అన్నింటి పట్లా అతని హృదయం సంతృప్తితో విశాలం అవుతుంది. అతను తన హృదయంలో దేనిపైనా ఎటువంటి అభ్యంతరాన్ని కనుగొనడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్'ను వదిలి

మరొక ప్రభువు కావాలని కోరడు.

రెండవది: ఇస్లాం తన ధర్మమని సంతృప్తి చెందుట: అతడు ఆ విషయంతో సంతృప్తి చెందినట్లైతే, ఇస్లాంయొక్క విధులు మరియు బాధ్యతలపట్ల అతని హృదయం విశాలం అవుతుంది, మరియు అతడు ఇస్లాంను వదిలి మరొక మార్గాన్ని ఎంచుకొనడు.

మూడవది: ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు అనే విషయంలో సంతృప్తి చెందుట: ఆ విషయంలో సంతృప్తి చెందితే, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకు వచ్చిన సందేశము మరియు బోధించిన ప్రతి విషయంతో అతడు ఎటువంటి సందేహమూ, సంశయమూ లేకుండా అతని హృదయం విశాలం అవుతుంది. అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకం చేసిన విషయాన్ని తప్ప మరింక దేనినీ అనుసరించడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఆహారం మరియు పానీయాల మాధుర్యాన్ని నోటిలో రుచి చూసినట్లే విశ్వాసపు తీపి మరియు మాధుర్యమును హృదయాలు గ్రహిస్తాయి.
2. ఆరోగ్యంగా ఉన్నప్పుడు తప్ప శరీరానికి ఆహారం మరియు పానీయం యొక్క తీపి తెలియదు. అదే విధంగా హృదయం

కూడా. అది తప్పుదోవ పట్టించే కోరికలు మరియు నిషేధించబడిన వాంచల వ్యాధి నుండి విముక్తి పొందినట్లయితే, అది విశ్వాసం యొక్క మాధుర్యాన్ని కనుగొంటుంది. మరియు (కోరికలు, వాంఛలతో) జబ్బుపడి, కీడు పట్టిన హృదయం విశ్వాసపు మాధుర్యాన్ని గ్రహించదు. కానీ కోరికలు మరియు పాపాల నుండి దానిని నాశనం చేసే వాటిలో అది మాధుర్యాన్ని కనుగొంటుంది.

3. ఒక వ్యక్తి ఒక విషయంతో సంతృప్తి చెంది, దానిని ఆమోదించుకున్నట్లయితే, ఆ విషయం అతనికి సులభం అవుతుంది, మరియు అతనికి ఏమీ కష్టం కాదు, మరియు ఆ విషయం తెచ్చే ప్రతిదానిలోనూ అతడు ఆనందిస్తాడు మరియు దాని ఉల్లాసం అతని హృదయంలో కలిసిపోతుంది. అలాగే విశ్వాసి కూడా. విశ్వాసం అతని హృదయంలోకి ప్రవేశిస్తే, తన ప్రభువుకు విధేయత చూపడం అతనికి సులభం అవుతుంది మరియు అతని ఆత్మ అతనికి ఆహ్లాదకరంగా ఉంటుంది మరియు ఒకవేళ ఆ విశ్వాసం కారణంగా అతనికి ఏదైనా బాధ కలిగినా అది అతనికి కష్టంగా అనిపించదు.
4. ఇమాం ఇబ్న్ అల్ ఖయ్యిం (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు:
5. ఈ హదీథులో తన ప్రభువుతో ఆయన దైవత్వముతో సంతృప్తి, ఆయన సందేశహరునితో సంతృప్తి మరియు ఆయనకు విధేయత

చూపుట, మరియు అల్లాహ్ యొక్క ధర్మము (ఇస్లాం)తో సంతృప్తి మరియు ఆ ధర్మానికి లోబడి ఉండుట వంటివి ఉన్నాయి.

(65116)

(324) – عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ رضي الله عنه: أَنَّ رَسُولَ صَلَّى عَلَيْهِ وَسَلَّمَ أَخَذَ بِيَدِهِ، وَقَالَ: «يَا مُعَاذُ، وَاللَّهِ إِنِّي لَأُحِبُّكَ»، فَقَالَ: «أُوصِيكَ يَا مُعَاذُ لَا تَدَعَنَّ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ تَقُولُ: اللَّهُمَّ أَعِنِّي عَلَى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ». [صحيح] - [رواه أبو داود والنسائي وأحمد]

(324) – ముఆద్ ఇబ్న్ జబల్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "రసూలల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అతడి చేతిని పట్టుకుని ఇలా అన్నారు: "ఓ ము'ఆద్! అల్లాహ్ సాక్షిగా నేను నిన్ను ప్రేమిస్తున్నాను". ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఓ ముఆద్! నేను నీకు ఉపదేశిస్తున్నాను ప్రతి సలాహ్ (నమాజు) తరువాత (అల్లాహ్'ను స్మరించే) ఈ పదాలు పలుకుటలో ఎప్పుడూ విఫలం కావద్దు, "అల్లాహుమ్మ అ'ఇన్నీ అలా జిక్రిక, వ షుక్రిక, వ హుస్నీ ఇబాదతిక్" (ఓ అల్లాహ్! నిన్ను స్మరించుకొనుటకు నాకు సహాయం చేయి, మరియు నీకు కృతజ్ఞతలు తెలుపుకొనుటకు నాకు సహాయం చేయి; మరియు నిన్ను అత్యుత్తమంగా ఆరాధించుటకు నాకు సహాయం చేయి) [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ము'ఆద్ (రదియల్లాహు అన్హు) చేతిని పట్టుకుని "అల్లాహ్ సాక్షిగా నేను నిన్ను ప్రేమిస్తున్నాను, ఓ ముఆద్! నేను నీకు ఉపదేశిస్తున్నాను, ప్రతి సలాహ్ తరువాత ఈ పదాలు పలుకకుండా ఎప్పుడూ ఉండవద్దు: (అల్లాహుమ్మ అఇన్నీ అలా జిక్రిక) ఓ అల్లాహ్! నిన్ను స్మరించుకొనుటకు నాకు సహాయం చేయి – నీ విధేయతకు దగ్గర చేసే ప్రతి పనిలో, ప్రతి మాటలో (నాకు సహాయం చేయి) (వ షుక్రిక) నీకు కృతజ్ఞతలు అర్పించుకొనుటకు నాకు సహాయం చేయి – శుభాలు పొందడం మరియు విపత్తులను త్రిప్పికొట్టడం ద్వారా (కృతజ్ఞతలు అర్పించుకొనుటకు నాకు సహాయం చేయి), (వ హుస్ని ఇబాదతిక్) నిన్ను అత్యుత్తమంగా ఆరాధించుటకు నాకు సహాయం చేయి - అల్లాహ్ పట్ల చిత్తశుద్ధితో ఉండడం ద్వారా మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ను అనుసరించడం ద్వారా (ఉత్తమంగా ఆరాధించుటకు సహాయం చేయి).

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఒక వ్యక్తి పట్ల మన ప్రేమ కేవలం అల్లాహ్ కొరకే అని అతనికి తెలియజేయుట షరియత్ ప్రకారం సరియైనదే.
2. ఈ దుఆను ప్రతి ఫర్జ్ నమాజు తరువాత మరియు ప్రతి సున్నత్,

నఫీల్ నమాజుల తరువాత పఠించుట అభిలషణీయము.

3. ఈ దుఆలో కొద్ది పదాలలోనే ఈ ప్రాపంచిక మరియు పరలోక జీవితాలకు సంబంధించిన అభ్యర్థనలు ఉన్నాయి.
4. అల్లాహ్ కొరకు మాత్రమే ప్రేమ కలిగి ఉండుట యొక్క ప్రయోజనాలలో ఒకరినొకరు సత్యాన్ని అనుసరించమని హెచ్చరించుకొనుట, ఒకరితోనొకరు ఉపయుక్తమైన సలహాలూ, సంప్రదింపులూ జరుపుట, ధర్మబద్ధత మరియు దైవభీతిలో సహకరించుకొనుట ఉన్నాయి.
5. అల్-తయ్యిబి ఇలా అన్నారు: అల్లాహ్ స్మరణ అనేది హృదయ విస్తారణకు నాంది; ఆయన ప్రసాదించిన శుభాలే ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి సాధనం; మరియు ఉత్తమమైన ఆరాధనకు అవసరమైనది ఏమిటంటే సర్వోన్నతుడైన అల్లాహ్ నుండి దూరం చేసే వాటి నుండి విముక్తి పొందడం, వాటికి దూరంగా ఉండడం.

(3518)

(325) – عن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «أَقْرَبُ مَا يَكُونُ الْعَبْدُ مِنْ رَبِّهِ وَهُوَ سَاجِدٌ، فَأَكْثِرُوا الدُّعَاءَ». [صحيح] - [رواه مسلم]

(325) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "'సజ్దా'

(సాష్టాంగ ప్రమాణము) చేసినపుడు (ఆ స్థితిలో) దాసుడు తన ప్రభువుకు అతి చేరువగా ఉంటాడు. కనుక 'సజ్దా' స్థితిలో మరింత ఎక్కువగా ఆయనను వేడుకొనండి". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దా చేసినపుడు దాసుడు తన ప్రభువుకు అతి చేరువలో ఉంటాడు అని; అలాగే, దాసుడు అల్లాహ్ కు విధేయత చూపుతూ అణకువతో, వినమ్రతతో తన శరీరంలోని సమున్నతమైన తల భాగాన్ని నేలకు ఆనించి 'సజ్దా' చేస్తాడు అని తెలియజేస్తున్నారు.

సజ్దా స్థితిలో అల్లాహ్'ను మరింత ఎక్కువగా వేడుకోండి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశిస్తున్నారు, సజ్దా చేయుటలో దాసుడు చూపే విధేయత, వినమ్రత, అణకువ అతడి వేడుకోలుతో మమేకం కావాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. విధేయత, వినమ్రత, అణకువ – ఇవి దాసుడిని, పరమ పవిత్రుడు, మహోన్నతుడూ అయిన అల్లాహ్'కు చేరువ చేస్తాయి.
2. ఇందులో, సజ్దా స్థితిలో మరింత ఎక్కువగా వేడుకొనుట గురించి

ప్రోత్సాహం కనిపిస్తున్నది. ఎందుకంటే ప్రార్థనలకు సమాధానం లభించే స్థానములలో అది ఒకటి.

(5382)

(326) – عَنْ أَنَسٍ رضي الله عنه قَالَ: كَانَ أَكْثَرُ دُعَاءِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «اللَّهُمَّ رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً، وَفِي الآخِرَةِ حَسَنَةً، وَقِنَا عَذَابَ النَّارِ». [صحيح] - [متفق عليه]

(326) – అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "(మిగతా దుఆల కన్నా) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ ఎక్కువగా పఠించేవారు: "అల్లాహుమ్మ, రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతన్, వ ఫిల్ ఆఖిరతి హసనతన్, వఖినా అజాబన్నార్" (ఓ అల్లాహ్! మా ప్రభువా! ఈ ప్రపంచములో మాకు మంచిని కలుగజేయుము, మరియు పరలోకమునందును మాకు మంచిని కలుగజేయుము, మరియు నరకాగ్ని నుండి మమ్ములను రక్షింపుము." [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనేక దుఆలు చేసేవారు; వాటిలో ఈ దుఆ కూడా ఒకటి: "అల్లాహుమ్మ, రబ్బనా, ఆతినా ఫిద్దున్యా హసనతన్, వ ఫిల్ ఆఖిరతి హసనతన్, వఖినా అజాబన్నార్"(ఓ మా

ప్రభువా మాకు ఇహలోకములో మంచిని,పరలోకములో మంచిని ప్రసాధించు మరియు మమ్మల్ని నరక శిక్ష నుండి రక్షించు.) ఈ ప్రార్థనలో, ఈ లోకంలో ఉన్న మంచి విషయాలు ప్రసాదించమనే అభ్యర్థన ఉన్నది, ఉదాహరణకు: ఆమోద యోగ్యమైన, విస్తారమైన మరియు చట్టబద్ధమైన (హలాల్) సంపాదన; ధార్మికురాలైన జీవిత భాగస్వామి, కనులకు చలువను చేకూర్చే సంతానము, జీవితములో ఉపశమనము, ప్రయోజనకరమైన జ్ఞానం, ఉత్తమమైన ఆచరణలు, ఇంకా జీవితానికి అవసరమైన మరియు అనుమతించబడిన ఇటువంటి అనేక ఇతర విషయాలు; అలాగే పరలోకములోనూ మంచిని ప్రసాదించమనే అభ్యర్థన ఉన్నది, ఉదాహరణకు: సమాధి శిక్షనుండి సురక్షితంగా ఉండుట, తీర్పు దినము నాడు నిలబడి ఉండు స్థితి నుండి సురక్షితంగా ఉండుట, మరియు నరకాగ్ని నుండి సురక్షితంగా ఉండుట; అలాగే అల్లాహ్ యొక్క ప్రసన్నతను, ఆయనకు ఇష్టులయ్యే భాగ్యాన్ని పొందుట; తీర్పు దినమునాడు సాఫల్యవంతులగుట; శాశ్వతమైన సుఖసంతోషాలతో అనంత కరుణామయుడైన ఆ ప్రభువు యొక్క సాన్నిహిత్యాన్ని పొందుట మొదలైనవన్ని.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి ఉదాహరణను ను అనుసరించి సమగ్రమైన దుఆ (ప్రార్థన, వేడుకోలు) చేయడం

అభిలషణీయం.

2. ఒక వ్యక్తి తన ప్రార్థనలో (దుఆలో) ఈ లోకానికి చెందిన మంచిని మరియు పరలోకానికి చెందిన మంచిని కలిపి దుఆ చేస్తే అది అతని కొరకు మరింత పరిపూర్ణమైన దుఆ అవుతుంది.

(5502)

(327) – عَنْ أَبِي الدَّرْدَاءِ رضي الله عنه قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «أَلَا أُنَبِّئُكُمْ بِخَيْرِ أَعْمَالِكُمْ، وَأَزْكَاهَا عِنْدَ مَلِيكِكُمْ، وَأَرْفَعِهَا فِي دَرَجَاتِكُمْ وَخَيْرٌ لَكُمْ مِنْ إِنْفَاقِ الذَّهَبِ وَالوَرِقِ، وَخَيْرٌ لَكُمْ مِنْ أَنْ تَلْقَوْا عَدُوَّكُمْ فَتَضْرِبُوا أَعْنَاقَهُمْ وَيَضْرِبُوا أَعْنَاقَكُمْ؟» قَالُوا: بَلَى. قَالَ: «ذِكْرُ اللهِ تَعَالَى». [صحيح] - [رواه الترمذي وابن ماجه وأحمد]

(327) – అబూ అద్'దర్దా రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీ ఆచరణలలో ఉత్తమమైన దాని గురించి నేను మీకు తెలుపనా? అవి మీ ప్రభువు వద్ద పరిశుద్ధమైనది; అది మీ స్థానములను ఉన్నతము చేయునటువంటిది; (అల్లాహ్ మార్గములో) బంగారము మరియు వెండి ఖర్చుచేయుట కంటే ఉత్తమమైనది; మరియు మీరు మీ శత్రువులను ఎదుర్కొన్నపుడు వారి మెడలపై మీరు దాడి చేయడం, మరియు వారు మీ మెడలపై దాడి చేయడం కంటే కూడా ఇది మీకు శ్రేష్ఠమైనది"; దానికి వారు "తప్పకుండా తెలియజేయండి ఓ ప్రవక్తా!" అన్నారు. అపుడు ఆయన "సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క స్మరణ చేయుట (ఆయనను

స్మరించుట, జిక్ర్ చేయుట)" అన్నారు. [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలను ఇలా అడిగారు:

"సర్వలోకాల సార్వభౌముడు, సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ వద్ద - మీ ఆచరణలలో అత్యంత ఉత్తమమైనది, మహా గౌరవనీయమైనది, పుణ్యఫలమును అత్యంత ఎక్కువగా వృద్ధి చెందించునది; పరిశుద్ధమైనది, మరియు కల్మశం లేనిది అయిన ఆచరణ ఏమిటో మీకు తెలుపనా (మీకు బోధించనా)?"

(మీకు తెలుపనా) స్వర్గములో మీ స్థానాలను ఉన్నతం చేసే ఆచరణ ఏమిటో?

(మీకు తెలుపనా) బంగారము మరియు వెండి దానము చేయుట కంటే ఉత్తమ ఆచరణ ఏమిటో?

మరియు (మీకు తెలుపనా) యుద్ధభూమిలో అవిశ్వాసులను ఎదుర్కొన్నపుడు మీరు వారి మెడలు నరకడం లేక వారు మీ మెడలు నరకడం కంటే ఉత్తమ ఆచరణ ఏమిటో?

అది విని సహాబాలు "తప్పనిసరిగా చెప్పండి, ఓ ప్రవక్తా!" అన్నారు.

అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అన్ని వేళలలో, అన్ని విధానాలలో, అన్ని పరిస్థితులలో అల్లాహ్ యొక్క ధ్యానం చేయుట, ఆయనను స్మరించుట (అల్లాహ్ యొక్క జిక్ర్ చేయుట)" అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ను బహిర్గతంగా మరియు అంతర్గతంగా, నిలకడగా, నిరంతరం స్మరించడం ఆరాధనకు సంబంధించి గొప్ప ఆచరణలలో ఒకటి, మరియు సర్వోన్నతుడైన అల్లాహ్ వద్ద అత్యంత ప్రయోజనకరమైనది.
2. (షరియత్ లో ఆదేశించబడిన) ఆచరణలు అన్నీ సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క స్మరణను స్థాపించడానికే నిర్దేశించ బడ్డాయి. దివ్య ఖుర్'ఆన్ లో అల్లాహ్ ఇలా ప్రకటించినాడు: "వ అఖీమిస్సలాత లిజిక్రీ" (నన్ను స్మరించడానికి సలాహ్ నెలకొల్పు) (సూరహ్ తాహా 20:14). మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "కాబా గృహం చుట్టూ ప్రదక్షిణ (తవాఫ్) చేయడం, సఫా మరియు మర్వా గుట్టల మధ్య నడవడం (సయీ చేయడం), జమారాత్ లపై గులకరాళ్ళు విసరడం – ఇవన్నీ సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క స్మరణ కొరకే" (అబూ దావూద్ మరియు తిర్మిజీ)
3. అల్ ఇజ్జ్ ఇబ్నె అబ్దుస్సలాం రహిమహుల్లాహ్ తన "ఖవాయిద్" గ్రంథములో ఇలా అన్నారు: మనం ఆచరించిన ఆరాధనలన్నింటిలో మనం ఎంతగా శ్రమ పడినామో దాని ఆధారంగా పుణ్యఫలం ఉండదు అనడానికి ఈ హదీథు ఒక

ఉదాహరణ. అలా గాక, సర్వోన్నతుడైన అల్లాహ్ కొద్దిపాటి ఆచరణలకు కూడా, ఎక్కువగా ఆచరించిన వాటి కంటే కూడా అధికంగా ప్రసాదిస్తాడు. కనుక ప్రతిఫలం ఆచరణల స్థాయి మరియు ఘనతల వ్యత్యాసాలపై ఆధారపడి ఉంటుంది.

4. అల్-మనావీ రహిమహుల్లాహ్ 'ఫైద్ అల్ ఖదీర్' గ్రంథములో ఇలా అంటున్నారు: ఈ హదీథును ఈ క్రింది విషయాల ఆధారంగా అర్థం చేసుకోవాలి. అల్లాహ్ యొక్క స్మరణను గురించి (ఆయన జిక్ర్ చేయుట గురించి) ఎవరిని సంబోధించి చెప్పబడుతున్నదో, ఆ ఆచరణ వారి కొరకు ఉత్తమమైనది; మరియు యుద్ధంలో ఇస్లాంకు ప్రయోజనం కలిగించిన ధైర్యవంతుడు మరియు శౌర్యవంతుడిని సంబోధిస్తున్నట్లయితే అతనికి 'జిహాద్' ఉత్తమం అని చెప్పబడుతుంది; లేదా పేదలకు ప్రయోజనం చేకూర్చే ధనవంతుని సంబోధించినట్లయితే అతనికి ఇలా చెప్పబడుతుంది - 'దాతృత్వం' అన్నింటి కంటే ఉత్తమమైనది; అలాగే హజ్ చేయగల అర్హత, సమర్థత, సామర్థ్యము ఉన్న వ్యక్తికి 'హజ్జ్' చేయుట అన్నింటి కంటే ఉత్తమమైనది అని చెప్పబడుతుంది; మరియు ఎవరి తల్లిదండ్రులైతే సజీవంగా ఉన్నారో వారికి 'తల్లిదండ్రుల సేవ చేయుట, వారిపట్ల బాధ్యులై ఉండుట' అన్నింటి కంటే ఉత్తమం అని చెప్పబడుతుంది. ఆ విధంగా ఒకే విషయానికి

సంబంధించిన వేర్వేరు హదీసుల మధ్య సయోధ్య ఏర్పడుతుంది.

5. అల్లాహ్ యొక్క స్మరణ చేయుట, స్తుతించుట అనేది – నాలుక ఏమి ఉచ్చరిస్తున్నదో దానిపై హృదయం యొక్క చింతన మరియు అవగాహనతో పూర్తవుతుంది; తరువాత కేవలం హృదయంలో ఏమి ఉన్నదో, ఉదాహరణకు దైవ చింతన; తరువాత కేవలం నాలుక ద్వారా ఏమి ఉచ్చరించబడుతున్నదో అది - ఇలా ప్రతి దానిలోనూ ఒక ప్రతిఫలం ఉంది, ఇన్-షా-అల్లాహ్ (అల్లాహ్ కు ఇష్టమైనట్లయితే).
6. ఉదయం మరియు సాయంత్ర సమయాలలో చేయవలసిన స్మరణలు (అజ్'కార్), మస్జిదు, ఇల్లు మరియు టాయిలెట్‌లోకి ప్రవేశించే సమయాన మరియు బయటకు వచ్చే సమయాన చేయవలసిన స్మరణల పట్ల ఒక ముస్లిం యొక్క నిబద్ధత మరియు ఆసక్తి మొదలైనవి అల్లాహ్'ను తరచుగా మరియు ఎక్కువగా స్మరించుకునేవారిలో ఒకరిగా చేస్తుంది.

(3575)

(328) – عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ رضي الله عنه قَالَ: كُنْتُ مَعَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فِي سَفَرٍ، فَأَصْبَحْتُ يَوْمًا قَرِيبًا مِنْهُ وَنَحْنُ نَسِيرُ، فَقُلْتُ: يَا رَسُولَ اللهِ أَخْبِرْنِي بِعَمَلٍ يُدْخِلُنِي الجَنَّةَ وَيُبَاعِدُنِي عَنِ النَّارِ، قَالَ: «لَقَدْ سَأَلْتَنِي عَنْ عَظِيمٍ، وَإِنَّهُ لَيَسِيرٌ عَلَى مَنْ يَسَّرَهُ اللَّهُ عَلَيْهِ، تَعْبُدُ اللَّهَ وَلَا تُشْرِكْ بِهِ شَيْئًا، وَتُقِيمُ الصَّلاَةَ، وَتُؤْتِي الزَّكَاةَ، وَتَصُومُ رَمَضَانَ، وَتَحُجُّ

البَيْتَ» ثُمَّ قَالَ: «أَلَا أَدُلُّكَ عَلَى أَبْوَابِ الخَيْرِ: الصَّوْمُ جُنَّةٌ، وَالصَّدَقَةُ تُطْفِئُ الخَطِيئَةَ كَمَا يُطْفِئُ الْمَاءُ النَّارَ، وَصَلاَةُ الرَّجُلِ مِنْ جَوْفِ اللَّيْلِ» قَالَ: ثُمَّ تَلاَ: «{تَتَجَافَى جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ}، حَتَّى بَلَغَ {يَعْمَلُونَ}» ثُمَّ قَالَ: «أَلَا أُخْبِرُكَ بِرَأْسِ الأَمْرِ كُلِّهِ وَعَمُودِهِ، وَذِرْوَةِ سَنَامِهِ؟» قُلْتُ: بَلَى يَا رَسُولَ اللهِ، قَالَ: «رَأْسُ الأَمْرِ الإِسْلاَمُ، وَعَمُودُهُ الصَّلاَةُ، وَذِرْوَةُ سَنَامِهِ الجِهَادُ» ثُمَّ قَالَ: «أَلَا أُخْبِرُكَ بِمَلاَكِ ذَلِكَ كُلِّهِ؟» قُلْتُ: بَلَى يَا نَبِيَّ اللهِ، فَأَخَذَ بِلِسَانِهِ قَالَ: «كُفَّ عَلَيْكَ هَذَا» فَقُلْتُ: يَا نَبِيَّ اللهِ، وَإِنَّا لَمُؤَاخَذُونَ بِمَا نَتَكَلَّمُ بِهِ؟ فَقَالَ: «ثَكِلَتْكَ أُمُّكَ يَا مُعَاذُ، وَهَلْ يَكُبُّ النَّاسَ فِي النَّارِ عَلَى وُجُوهِهِمْ أَوْ عَلَى مَنَاخِرِهِمْ إِلاَّ حَصَائِدُ أَلْسِنَتِهِمْ».

[صحيح بمجموع طرقه] - [رواه الترمذي وابن ماجه وأحمد]

(328) – ముఆద్ ఇబ్న్ జబల్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : "నేను దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారితో కలిసి ప్రయాణంలో ఉన్నాను. ఒక రోజు ఉదయం మేము ప్రయాణిస్తున్నపుడు, నేను వారికి దగ్గరగా ఉన్నాను. అపుడు నేను ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాను: "ఓ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం!, నన్ను స్వర్గంలోనికి ప్రవేశింపజేసే, మరియు నరకాగ్ని నుండి నన్ను దూరంగా ఉంచే ఒక ఆచరణను గురించి నాకు తెలియజేయండి". ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నిజంగా నీవు నన్ను గొప్ప విషయం గురించి అడిగావు, అయితే అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో, వారికి అది చాలా సులభం. కేవలం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించు, ఆయనతో

పాటు ఎవరినీ, దేనినీ సాటిగా నిలబెట్టకు, సలాహ్' (నమజు) స్థాపించు, జకాత్ చెల్లించు, రమదాన్ మాసము ఉపవాసాలు పాటించు మరియు అల్లాహ్ గృహం యొక్క (కాబతుల్లాహ్ యొక్క) హజ్ చేయి". ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇంకా ఇలా అన్నారు: "నేను నిన్ను శుభాల ద్వారముల వైపునకు మార్గదర్శకం చేయనా! ఉపవాసం ఒక కవచం, నీరు అగ్నిని ఆర్పినట్లు దాతృత్వం పాపాన్ని ఆర్పివేస్తుంది అలాగే రాత్రి సగభాగములో మనిషి ఆచరించే సలాహ్". తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు: "{ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ} నుండి మొదలుకుని {يَعْمَلُونَ} వరకు (సూరహ్ అస్'సజ్దహ్ 16-17). తరువాత ఇలా అన్నారు: "ఈ మొత్తం విషయం యొక్క శిరస్సు, ఈ మొత్తం విషయం యొక్క మూల స్థంభము మరియు దాని శిఖరం గురించి నేను నీకు తెలియజేయనా?" దానికి నేను: "తప్పకుండా ఓ రసూలల్లాహ్! నాకు తెలియజేయండి" అన్నాను. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఈ మొత్తం విషయానికి శిరస్సు ఇస్లాం, దాని మూలస్థంభము సలాహ్ మరియు దాని శిఖరం జిహాద్." తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు: "వీటన్నింటినీ పట్టి ఉంచేది ఏమిటో తెలుపనా?" దానికి నేను "తప్పకుండా తెలపండి ఓ ప్రవక్తా!" అన్నాను. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన నాలుకను పట్టుకుని "దీనిని

నియంత్రణలో ఉంచుకో" అన్నారు. నేను "ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! మనం మాట్లాడే మాటలకు మనం జవాబుదారీగా ఉంటామా?" దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నీ తల్లి నిన్ను పోగొట్టుకోను, ఓ ముఆద్! నాలుకలు పండించే పంట తప్ప మనుషులను వారి ముఖాల మీదనో లేదా వారి ముక్కు మీదనో నరకాగ్నిలో పడవేసేది ఏదైనా ఉందా?"

వివరణ:

ముఆద్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: నేను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తో ఒక ప్రయాణంలో ఉన్నాను, మరియు ఒక రోజు మేము నడుచుకుంటూ వెళుతున్నప్పుడు నేను ఆయనకు దగ్గరగా ఉన్నాను, అపుడు నేను ఇలా అడిగాను: "ఓ రసూలల్లాహ్! నన్ను స్వర్గములోనికి ప్రవేశింపజేసే మరియు నన్ను నరకం నుండి దూరంగా ఉంచే ఆచరణ గురించి చెప్పండి." ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు: "వాస్తవానికి నీవు ప్రజలు నిర్వహించడం కష్టతరమైన ఒక కార్యం గురించి అడిగావు, అయితే అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో అది వారికి చాలా సులభం మరియు తేలిక - ఇస్లాం విధిగా ఆచరించమని ఆదేశించిన వాటిని ఆచరించు."

మొదటిది: ఎవరినీ, దేనినీ ఆయనకు సాటిగా, సహవర్తిగా, భాగస్వామిగా నిలబట్టకుండా కేవలం అల్లాహ్'ను మాత్రమే ఆరాధించు.

రెండవది: రాత్రంబవళ్ళలో విధిగా ఆచరించవలసిన ఐదు నమాజులు ఆచరించు – ఫజ్ర్, దొహ్ర్, అస్ర్, మగ్రిబ్ మరియు ఇషా నమాజులు; వాటి నిర్ధారిత సమయాలలో, వాటికి సంబంధించిన అన్ని నియమాలను, సంప్రదాయాలను పాటిస్తూ ఆచరించు.

మూడవది: విధి చేయబడిన జకాతును చెల్లించు. ఇది ఒక ఆర్థిక పరమైన ఆరాధన. ఇది నిర్ణీత స్థాయికి చేరిన కొన్ని సంపదలపై షరియత్ విధి చేసిన మొత్తము. ఇది అర్హులైన వారికి ఇవ్వబడుతుంది.

నాలుగవది: రమదాన్ మాసము ఉపవాసములు పాటించుట. ఉపవాసము అంటే ఉషోదయం నుండి మొదలుకుని, సూర్యాస్తమయం వరకు, ఆరాధనా సంకల్పముతో తినుట, త్రాగుట మరియు ఉపవాసమును భంగపరిచే ప్రతి విషయము నుండి దూరంగా ఉండుట.

ఐదవది: హజ్ యొక్క నియమాలను పాటిస్తూ, కేవలం సర్వోన్నతుడైన అల్లహ్'ను ఆరాధించే సంకల్పముతో, మక్కాహ్ నగరాన్ని దర్శించి బైతుల్లాహ్ యొక్క (అల్లాహ్ యొక్క గృహము) హజ్ చేయుట.

అప్పుడు ఆయన (స) ఇలా అన్నారు: "నేను నీకు శుభాల ద్వారాలకు దారి తీసే మార్గం గురించి తెలియజేయనా? విధిగా ఆచరించ వలసిన విషయాలతో పాటు స్వచ్ఛంద ఆరాధనలను (సున్నతు, నఫిల్) నిర్వర్తించు".

మొదటిది: స్వచ్ఛంద ఉపవాసములు పాటించుట, ఇది వాంఛలను, కోరికలను అణచివేసి, వ్యక్తిలో శక్తిని తక్కువ చేస్తుంది, తద్వారా పాపకార్యములలో పడిపోకుండా నిరోధిస్తుంది.

రెండవది: (విధిగా చెల్లించే జకాతు కాక) స్వచ్ఛందంగా దానములు చేయుట, ఒకవేళ మన వల్ల ఏదైనా తప్పుడు పని, పాపపు పని జరిగిపోయినట్లైతే, ఈ స్వచ్ఛంద దానములు దానిని తుడిచివేస్తాయి.

మూడవది: రాత్రి చివరి భాగములో ఆచరించే తహజ్జుద్ సలాహ్. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఈ వాక్కులను పఠించినారు: {تَتَجَافَىٰ جُنُوبُهُمْ} అంటే "వారు తమ ప్రక్కలను (కుడి, ఎడమ ప్రక్కలను) దూరం చేసుకుంటారు"; { عَنِ الْمَضَاجِعِ} "తమ మెత్తని పరుపులనుండి"; {يَدْعُونَ رَبَّهُمْ} "తమ ప్రభువును వేడుకుంటారు" సలాహ్ ద్వారా, ఆయనను స్మరించుట ద్వారా; ఖుర్'ఆన్ పఠనం ద్వారా, మరియు దుఆ చేయుట ద్వారా; {خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ فَلَا تَعْلَمُ نَفْسٌ مَّا أُخْفِيَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ} "భయంతో మరియు ఆశతో వేడుకుంటారు; మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి ఖర్చుచేస్తారు; కాని వారికి, వారికర్మల ఫలితంగా వారి కొరకు (పరలోకంలో) కళ్ళకు చలువనిచ్చే ఎటువంటి సామాగ్రి దాచిపెట్టబడి ఉందో ఏ ప్రాణికీ తెలియదు"; అంటే, తీర్పు దినాన మరియు స్వర్గంలో వారికి అంతిమ సౌఖ్యాన్ని అందించే ఆనందం { جَزَاءً

{بِمَا كَانُوا يَعْمَلُونَ ١٧} (వారు ఆచరిస్తూ ఉండిన దానికి ప్రతిఫలంగా). (వారు (రాత్రులలో) తమ ప్రక్కలను తమ పరుపుల నుండి దూరం చేసి, తమ ప్రభువును భయంతో మరియు ఆశతో వేడుకుంటారు మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి ఖర్చుచేస్తారు. కాని వారికి, వారి కర్మల ఫలితంగా వారి కొరకు (పరలోకంలో) కళ్ళకు చలువనిచ్చే ఎటువంటి సామాగ్రి దాచి పెట్టబడి ఉందో ఏ ప్రాణికీ తెలియదు).

అప్పుడు ఆయన (స) ఇలా అన్నారు: నేను నీకు ధర్మం యొక్క (దీన్ యొక్క) పునాది ఏమిటో తెలుపనా? దాని ఆధారభూతమైన మూల స్తంభము గురించి తెలుపనా? మరియు దాని శిఖరం గురించి తెలుపనా?

ము'ఆద్ (రదియల్లాహు అన్హు) "తప్పకుండా తెలుపండి ఓ రసూలల్లాహ్" అన్నారు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: ఈ మొత్తం విషయం యొక్క శిరస్సు అల్'ఇస్లాం. ఇస్లాం అంటే రెండు విషయాలపట్ల సాక్ష్యం ఇవ్వడం (షహాదతాన్ – రెండు సాక్ష్యాలు). విశ్వాసానికి సంబంధించిన ఈ రెండు సాక్ష్యాల ద్వారా ధర్మం యొక్క సారాంశాన్ని పొందుతారు. మరియు దాని స్తంభం సలాహ్, కనుక సలాహ్ లేకుండా ఇస్లాం లేదు, ఒక ఇల్లు స్తంభం లేకుండా లేనట్లే, ఎవరైనా సలాహ్ చేస్తే,

అతని ఇస్లాం (ధర్మం) మరింత బలపడుతుంది మరియు ఉన్నతమవుతుంది; దాని శిఖరం మరియు ఔన్నత్యం జిహాద్‌లో ఉంది మరియు అల్లాహ్ వాక్కును అత్యున్నతం చేయుటకుగానూ ఇస్లాం యొక్క శత్రువులతో పోరాడడంలో, కృషి చేయడంలో ఉంది.

అప్పుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు: పైన పేర్కొన్న వాటిని ఏది నియంత్రిస్తుందో మరియు ఏది పరిపూర్ణం చేస్తుందో నేను నీకు చెప్పనా? ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన నాలుకను పట్టుకుని ఇలా అన్నారు: దీన్ని నియంత్రించుకో మరియు మీకు సంబంధం లేని వాటి గురించి మాట్లాడకు. అపుడు ముఆద్ ఇలా అన్నాడు: మనం మాట్లాడే దానికి మన ప్రభువు మనల్ని జవాబుదారీగా మరియు బాధ్యులుగా చేసి శిక్షిస్తాడా?!

అపుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "నీ తల్లి నిన్ను పోగొట్టుకోను" అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన మాటను మొదలుపెట్టారు. ఇలా అనడం వాస్తవానికి శాపనార్థం కాదు. ఇది అరబీ భాషలో ఒక విధమైన వాడుక – "ఇంత చిన్న విషయం కూడా నీకు తెలియదా, నీవు దీనిని గురించి ఎప్పుడో తెలుసుకుని ఉండవలసింది" అని ఆ విషయం పట్ల అతణ్ణి హెచ్చరించడం; ఉదాహరణకు తెలుగు భాషలో "నీ మొహం మండా" అనడం లాంటిది, ఇలా అనడం తెలుగు భాషలో అతని ముఖం నిజంగానే మండాలని పెట్టే

శాపనార్థం కాదు అన్న విషయం మనందరికీ తెలుసు. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "మనుషుల నాలుకలు పండించే పంటలు - అవిశ్వాసం, అపనిందలు, తిట్లు, దూషణలు, చాడీలు మాట్లాడుట - ఇవి తప్ప మనుషులను మంటల్లోకి నెట్టివేసి వారి ముఖాలపై పడేలా చేసేది మరేదైనా ఉందా?".

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సహాబాలు (రదియల్లాహు అన్హుమ్) ఎల్లప్పుడూ జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తిగా ఉండేవారు. అందుకనే జ్ఞానాన్ని పెంచుకునే దిశలో తమకు తెలియని విషయాలను గురించి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తరుచూ ప్రశ్నిస్తూ ఉండేవారు.
2. ఈ హదీథులో సహాబాల యొక్క ధార్మిక అవగాహన గురించి మనకు తెలుస్తున్నది – ఎందుకంటే వారికి తెలుసు మనలను స్వర్గములో ప్రవేశింపజేసే వాటిలో మన ఆచరణలు కూడా ఒక కారణం అని.
3. నిజానికి ముఆద్ (రదియల్లాహు అన్హు) యొక్క ప్రశ్న చాలా గొప్ప ప్రశ్న; ఎందుకంటే అందులో ఈ జీవితము మరియు భూమిపై దాని ఉనికి యొక్క రహస్యము ఉన్నది. ఈ ప్రపంచములోని ప్రతి వ్యక్తీ ఆదము సంతానము నుండి

వచ్చినవాడు, లేదా జిన్నుల సంతానము నుండి వచ్చిన వాడు. ప్రతి వ్యక్తి అంతిమ లక్ష్యము స్వర్గము లేదా నరకము.అందుకనే ఆ ప్రశ్న చాలా గొప్ప ప్రశ్న.

4. అతని స్వర్గ ప్రవేశము ఇస్లాం యొక్క ఐదు మూల స్తంభములను పాటించుటపై ఆధారపడి ఉన్నది : అవి, షహాదతైన్ (రెండు విషయాల పట్ల సాక్ష్యమిచ్చుట); సలాహ్ ఆచరించుట; జకాత్ చెల్లించుట; ఉపవాసములు పాటించుట మరియు హజ్జ్ యాత్ర చేయుట.
5. అందులో ఇస్లాం ధర్మము యొక్క శిరస్సు వంటిది, అత్యంత ఉత్తమమైనది; ఇస్లాం ఆదేశించిన విధులలో సర్వోత్తమమైనది – "తౌహీద్" - కేవలం అల్లాహ్'ను మాత్రమే ఆరాధించుట ఆయనకు సాటిగా, సమానులుగా, భాగస్వాములుగా ఎవరినీ కల్పించకుండా.
6. అల్లాహ్ తన దాసుల పట్ల తన కరుణకు, కృపకు చిహ్నంగా వారి కొరకు శుభాల ద్వారాలను తెరిచాడు; వాటి ద్వారా తన దాసులకు గొప్ప ప్రతిఫలాన్ని పొందే మరియు పాపక్షమాపణను పొందే మార్గాలను వారికి పొందుపరుచుట కొరకు.
7. అలాగే ఈ హదీథులో విధిగా ఆచరించవలసిన నమాజుల తరువాత స్వచ్ఛందంగా ఆచరించే నమాజుల యొక్క ఘనత

తెలియుచున్నది.

8. ఒక నివాస గృహానికి మూలస్తంభము ఎటువంటిదో, ఇస్లాం కు సలాహ్ అటువంటిది. దాని మూలస్తంభము లేకపోతే ఒక గుడారం ఎలా కూలిపోతుందో, అలాగే సలాహ్ లేకుండా ఇస్లాం లేదు.
9. తనకు ధర్మములో నష్టము, హాని కలిగించే విషయాల నుండి నాలుకను కాపాడుకోవడం, అదుపులో పెట్టుకోవడం ప్రతి వ్యక్తికి విధి.
10. నాలుకను నిగ్రహించడం, నియంత్రించడం మరియు అదుపులో పెట్టుకోవడం అన్ని శుభాలకు పునాది.

(4303)

(329) – عَنْ عَائِشَةَ رضي الله عنها: أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ إِذَا أَوَى إِلَى فِرَاشِهِ كُلَّ لَيْلَةٍ جَمَعَ كَفَّيْهِ، ثُمَّ نَفَثَ فِيهِمَا فَقَرَأَ فِيهِمَا: {قُلْ هُوَ اللهُ أَحَدٌ}، وَ{قُلْ أَعُوذُ بِرَبِّ الْفَلَقِ}، وَ{قُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ}، ثُمَّ يَمْسَحُ بِهِمَا مَا اسْتَطَاعَ مِنْ جَسَدِهِ، يَبْدَأُ بِهِمَا عَلَى رَأْسِهِ وَوَجْهِهِ وَمَا أَقْبَلَ مِنْ جَسَدِهِ، يَفْعَلُ ذَلِكَ ثَلَاثَ مَرَّاتٍ. [صحيح] - [رواه البخاري]

(329) – ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "ప్రతి రాత్రి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించినపుడు తన రెండు అరచేతులను దగ్గరకు చేర్చి, వాటిలో ఊది, అల్ ఇఖ్లాస్, అల్ ఫలఖ్, అన్'నాస్ సూరాలను (ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అఊదు

బిరబ్బిల్ ఫలఖ్, మరియు ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్ సూరాలను) పఠించి, ఆ రెండు అరచేతులతో వీలైనంత మేర శరీర భాగాలను తుడుచుకునే వారు. తన తల, ముఖము, మరియు శరీరపు ముందు భాగము నుండి ప్రారంభించేవారు. అలా మూడు సార్లు చేసేవారు".

[దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఇది (ఉమ్మత్) కొరకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి కానుక. ఆయన రాత్రి నిద్రకు ఉపక్రమించినపుడు తన రెండు అర చేతులను, దువా చేయునపుడు దగ్గరికి చేర్చిన విధంగా దగ్గరకు చేర్చి, వాటిని కొద్దిగా పైకి ఎత్తి, వాటిలో తన నోటి నుండి కొద్దిగా తుంపరలు పడునట్లుగా నెమ్మదిగా ఊదేవారు. తరువాత మూడు సూరాలు (ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్, మరియు ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్ సూరాలను) పఠించి, తరువాత ఆ రెండు అరచేతులతో తన శరీరాన్ని అందినంత మేర తుడిచేవారు. తన తల, ముఖము మరియు శరీరపు ముందు భాగమునుండి మొదలు పెట్టే వారు. అలా మూడు సార్లు చేసేవారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా మనం నిద్రకు ఉపక్రమించడానికి ముందు,

రెండు అర చేతులపై ఊది, సూరా అల్ ఇఖ్లాస్ (ఖుల్ హువల్లాహు అహద్), మరియు 'ముఅవ్విదతైన్' లను (సూరా ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్ మరియు సూరా ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్) పఠించి, ఆ అరచేతులతో శరీరం పై అందినంత మేర తుడుచుకోవడం అభిలషణీయం అని తెలుస్తున్నది.

(65060)

(330) – عَنْ شَدَّادِ بْنِ أَوْسٍ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «سَيِّدُ الِاسْتِغْفَارِ أَنْ تَقُولَ: اللَّهُمَّ أَنْتَ رَبِّي لَا إِلَهَ إِلَّا أَنْتَ، خَلَقْتَنِي وَأَنَا عَبْدُكَ، وَأَنَا عَلَى عَهْدِكَ وَوَعْدِكَ مَا اسْتَطَعْتُ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا صَنَعْتُ، أَبُوءُ لَكَ بِنِعْمَتِكَ عَلَيَّ، وَأَبُوءُ لَكَ بِذَنْبِي فَاغْفِرْ لِي، فَإِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ» قَالَ: «وَمَنْ قَالَهَا مِنَ النَّهَارِ مُوقِنًا بِهَا، فَمَاتَ مِنْ يَوْمِهِ قَبْلَ أَنْ يُمْسِيَ، فَهُوَ مِنْ أَهْلِ الجَنَّةِ، وَمَنْ قَالَهَا مِنَ اللَّيْلِ وَهُوَ مُوقِنٌ بِهَا، فَمَاتَ قَبْلَ أَنْ يُصْبِحَ، فَهُوَ مِنْ أَهْلِ الجَنَّةِ». [صحيح] - [رواه البخاري]

(330) – షద్దాద్ ఇబ్న్ ఔస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇలా పలికినారు: సయ్యిదుల్ ఇస్తిఘ్'ఫార్: (అంటే "పాపక్షమాపణ కొరకు చేయు దుఆలలో (ప్రార్థనలలో) ఉత్తమమైన దుఆ): ఇలా పలకాలి: "అల్లాహుమ్మ, అంత రబ్బీ, లా ఇలాహ ఇల్లా అంత, ఖలఖ్'తనీ, వ అనా అబ్దుక, వ అనా అలా అహ్'దిక, వ వ'దిక మస్తత'తు, అఊదుబిక మిన్ షర్రి మా సన'తు, అబూఉలక బి ని'మతిక అలయ్య, వ అబూఉలక బి జంబీ ఫగ్'ఫిర్లీ, ఫ

ఇన్నహు లా యగ్'ఫిరుజ్జునూబ ఇల్లా అంత" (ఓ అల్లాహ్! నీవే నా ప్రభువు, నీవు తప్ప వేరే ఆరాధ్యుడు ఎవరూ లేరు; నీవు నన్ను సృష్టించినావు, నేను నీ దాసుడను, నీ ఒడంబడికకు, నీకు చేసిన వాగ్దానానికి నా సామర్థ్యం మేరకు కట్టుబడి, విశ్వాసపాత్రునిగా ఉంటాను. నా కర్మల కీడు నుండి నీ రక్షణ కోరుతున్నాను. నాపై నీవు అనుగ్రహాలు కురిపించినావని అంగీకరిస్తున్నాను; అలాగే నా పాపాలను అంగీకరిస్తున్నాను. (ఓ అల్లాహ్) నన్ను క్షమించు. నీవు తప్ప పాపాలను క్షమించేవాడు ఎవ్వరూ లేరు). తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇంకా ఇలా అన్నారు: "ఎవరైతే ఈ దుఆ అర్థాన్ని ఖచ్చితంగా ఆకళింపు చేసుకుని, సంపూర్ణ విశ్వాసముతో, ఉదయం ఈ దుఆను ఉచ్చరిస్తాడో, ఒకవేళ అతడు సాయంత్రానికి ముందే మరణిస్తే అలాంటి వ్యక్తి స్వర్గవాసులలో ఒకడు అవుతాడు. మరియు ఎవరైతే ఈ దుఆ అర్థాన్ని ఖచ్చితంగా ఆకళింపు చేసుకుని, సంపూర్ణ విశ్వాసముతో, రాత్రి ఈ దుఆను ఉచ్చరిస్తాడో, ఒకవేళ అతడు ఉదయానికి ముందే మరణిస్తే అలాంటి వ్యక్తి స్వర్గవాసులలో ఒకడు అవుతాడు." [దృఢమైనది] - [దీనిని ఇమామ్ బుఖారీ ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: (అల్లాహ్'ను) పాపక్షమాపణ కొరకు అర్థించేందుకు

అనేక పదాలు ఉన్నాయి. అయితే వాటన్నింటిలోనూ ఉత్తమమైనది, ఉన్నతమైనది – దాసుడు ఇలా వేడుకోవడం (దుఆ చేయడం): "అల్లాహుమ్మ, అంత రబ్బీ, లా ఇలాహ ఇల్లా అంత, ఖలఖ్'తనీ, వ అనా అబ్దుక, వ అనా అలా అహ్'దిక, వ వ'దిక మస్తత'తు, అఊదుబిక మిన్ షర్రి మా సన'తు, అబూఉలక బి ని'మతిక అలయ్య, వ అబూఉలక బి జంబీ ఫగ్'ఫిర్లీ, ఫ ఇన్నహు లా యగ్'ఫిరుజ్జునూబ ఇల్లా అంత" (ఓ అల్లాహ్! నీవే నా ప్రభువువి. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. నీవే నన్ను పుట్టించావు. నేను నీ దాసుడను. నేను నీకు చేసిన వాగ్దానానికి, నీతో చేసుకున్న ఒప్పందానికి నా శాయశక్తులా కట్టుబడి ఉన్నాను. నేను చేసిన కర్మల నుండి నీ శరణు కోరుతున్నాను. నాపై ఉన్న నీ అనుగ్రహాలను ఒప్పుకుంటున్నాను. నేను చేసిన పాపాలను ఒప్పుకుంటున్నాను. కనుక నన్ను క్షమించు. ఎందుకనగా నీవు తప్ప పాపాలను క్షమించేవాడు ఎవడూ లేడు.) ఈ దుఆలో దాసుడు ముందుగా అల్లాహ్ యొక్క తౌహీదును (ఏకత్వాన్ని) అంగీకరిస్తున్నాడు మరియు అల్లాహ్'యే తన సృష్టికర్త అని, తన ఆరాధ్యుడు ఆయన మాత్రమే అని, ఆయనకు సాటి, సమానులు, భాగస్వాములు ఎవరూ లేరు అని విశ్వసిస్తున్నాడు; తాను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తో చేసిన ఒడంబడికకు కట్టుబడి ఉన్నానని, ఆయనను విశ్వసించి, తనకు వీలైనంతవరకు, తన సమర్థత

మేరకు ఆయనకు విధేయత చూపుతానని పేర్కొంటున్నాడు; ఎందుకంటే దాసుడు ఎంతగా ఆరాధించినా అతడు అల్లాహ్ యొక్క ఆదేశాలను అన్నింటినీ నెరవేర్చలేడు అలాగే అల్లాహ్ తనకు ప్రసాదించిన అనుగ్రహాలకు తగినంతగా కృతజ్ఞతలు కూడా అర్పించుకోలేడు. అప్పుడు దాసుడు అల్లాహ్ వైపునకు మరలుతాడు, ఆయనను అంటిపెట్టుకుని ఉంటాడు, తన పాపాల కీడు నుండి ఆయన రక్షణ కోరుతాడు. తరువాత అతడు అల్లాహ్ తనపై శుభాలను, అనుగ్రహాలను కురిపించినాడని స్వచ్ఛందంగా అంగీకరిస్తాడు; మరియు తాను పాపాలు చేసినానని, తద్వారా అవిధేయతకు పాల్పడినానని అంగీకరిస్తూ స్వచ్ఛందంగా ఆయన వైపునకు మరలుతాడు. అల్లాహ్' వద్ద ఈ వేడుకోలు చేసిన తర్వాత, అతడు తన పాపాలను కప్పివేయడం ద్వారా తనను క్షమించమని, వాటి భయంకర పరిణామాలనుండి తన క్షమాభిక్షతో, తన దయ మరియు కరుణతో తనను రక్షించమని ప్రార్థిస్తాడు. ఎందుకంటే ఆయన, సర్వశక్తిమంతుడు, మహిమాన్వితుడు, మరి ఆయన తప్ప మరెవరూ పాపాలను క్షమించలేరు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసారు – ఈ దుఆ రాత్రింబవళ్ళలో పరంపరగా నిత్యం చేయవలసిన అల్లాహ్ యొక్క స్మరణలలో (అజ్'కార్ లలో) ఒకటి, ఎవరైతే ఈ దుఆ అర్థాన్ని ఖచ్చితంగా ఆకళింపు చేసుకుని, సంపూర్ణ విశ్వాసముతో, దినపు

ప్రారంభములో – సూర్యోదయము నుండి మొదలుకుని సూర్యుడు అస్తమించేవరకు మధ్య ఉన్న సమయము ఆ రోజు యొక్క పగటి సమయము అనబడుతుంది - ఈ దుఆను ఉచ్చరిస్తాడో, ఒకవేళ అతడు పగలు (సాయంత్రానికి ముందే) పూర్తి కాకముందే మరణిస్తే అలాంటి వ్యక్తి స్వర్గములో ప్రవేశిస్తాడు.. మరియు ఎవరైతే ఈ దుఆను రాత్రి ఉచ్చరిస్తాడో – అంటే సూర్యాస్తమయం నుండి మొదలుకుని సూర్యోదయం వరకు - ఒకవేళ అతడు సూర్యోదయానికి ముందే మరణిస్తే అలాంటి వ్యక్తి స్వర్గములో ప్రవేశిస్తాడు."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పాపక్షమాపణకు సంబంధించి చేయు దుఆలలో పదాలు, పదబంధాలు వేర్వేరుగా ఉంటాయి; కొన్ని మిగతా వాటి కంటే ఉత్తమంగా ఉంటాయి.
2. అల్లాహ్ యొక్క క్షమాపణ కోరడంలో ఉత్తమమైన ఈ దుఆను చదవడానికి దాసుడు ఎప్పుడూ ఆసక్తి కలిగి ఉండాలి. ఎందుకంటే పాపక్షమాపణ కొరకు చేయు దుఆలలో (ప్రార్థనలలో) ఉత్తమమైన దుఆ (సయ్యిదుల్ ఇస్తిగ్'ఫార్) ఇది.

(5503)

(331) – عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: أَنَّهُ كَانَ يَقُولُ إِذَا أَصْبَحَ: «اللَّهُمَّ بِكَ أَصْبَحْنَا، وَبِكَ أَمْسَيْنَا، وَبِكَ نَحْيَا، وَبِكَ نَمُوتُ، وَإِلَيْكَ

النُّشُورُ» وَإِذَا أَمْسَى قَالَ: «بِكَ أَمْسَيْنَا، وَبِكَ أَصْبَحْنَا، وَبِكَ نَحْيَا، وَبِكَ نَمُوتُ، وَإِلَيْكَ النُّشُورُ» قَالَ: وَمَرَّةً أُخْرَى: «وَإِلَيْكَ الْمَصِيرُ». [حسن] - [رواه أبو داود والترمذي والنسائي في الكبرى وابن ماجه]

(331) – అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఉదయం అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు: "అల్లాహుమ్మ బిక అస్బహ్'నా, వబిక అమ్'సైనా, వబిక నహ్యా, వబిక నమూతు, వ ఇలైకన్నుషూర్" సాయంత్రం అయితే ఆయన (స) ఇలా పలికేవారు: "బిక అమ్'సైనా, వబిక అస్బహ్'నా, వబిక నహ్యా, వబిక నమూతు, వైలైకన్నుషూర్". అబూహురైరహ్ (ర) ఇంకా ఇలా అన్నారు: "ఒక్కోసారి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అనేవారు: "...వ ఇలైకల్ మసీర్". (ఓ అల్లాహ్! నీ ద్వారా మేము ఉదయంలోనికి ప్రవేశించినాము, మరియు నీ ద్వారా మేము సాయంత్రం లోనికి ప్రవేశించినాము; నీ ద్వారా మేము జీవిస్తున్నాము మరియు నీ ద్వారా మేము మరణిస్తాము మరియు పునరుత్థానము కూడా నీవైపునకే. ఓ అల్లాహ్! నీ ద్వారా మేము సాయంత్రం లోనికి ప్రవేశించినాము; మరియు నీ ద్వారా మేము ఉదయం లోనికి ప్రవేశించినాము, మరియు నీ ద్వారా మేము జీవిస్తున్నాము మరియు నీ ద్వారా మేము మరణిస్తాము మరియు పునరుత్థానము కూడా నీవైపునకే. (ఒక్కోసారి ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు: "...అంతిమ గమ్యం కూడా నీ వైపునకే) [ప్రామాణికమైనది]

వివరణ:

ఉషోదయపు వెలుగు నుంచి ఉదయములోనికి ప్రవేశించునపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు:

(అల్లాహుమ్మ, బిక అస్బహ్'నా) ఓ అల్లాహ్! నీ ద్వారా మేము ఉదయాన్ని ప్రారంభించినాము, నీ రక్షణను దుస్తులుగా ధరించి, నీ కృపలో మునిగి, నీ నామస్మరణలో నిమగ్నమై, నీ నామం సహాయంతో నీ సహాయాన్ని కోరుతూ, నీవు ప్రసాదించే విజయాన్ని ఆవరింపజేసుకుని, నీవు ప్రసాదించిన బలమూ మరియు శక్తితో కదులుతూ (ఓ అల్లాహ్! మేము నీ ద్వారా ఉదయాన్ని ప్రారంభించినాము). (వబిక అమ్'సైనా, వబిక నహ్యా, వబిక నమూతు) దీని అర్థము 'ఓ అల్లాహ్! నీ ద్వారా మేము సాయంకాలము లోనికి ప్రవేశించినాము, నీ ద్వారా మేము జీవించి ఉన్నాము, మరియు నీ ద్వారా మేము మరణిస్తాము'. ఇక్కడ కూడా ఇంతకు ముందు పైన చెప్పబడిన భావాలే ప్రస్ఫుటమవుతాయి; అయితే ఈ పదాలు సాయంకాలము పలుకబడతాయి. కనుక ఈ పదాలు పలుకునపుడు దాసుడు "ఓ అల్లాహ్! నీ ద్వారా మేము సాయంకాలము లోనికి ప్రవేశించినాము; జీవితాన్ని ప్రసాదించేవాడా! నీ నామము ద్వారా

మేము జీవిస్తున్నాము; మరియు మరణాన్ని ప్రసాదించేవాడా! నీ నామము ద్వారా మేము మరణిస్తాము. (వ ఇలైకన్నుషూర్) మరియు నీ వైపునకే మా పునరుత్థానము కూడా. మరణము తరువాత పునరుత్థానము; సమీకరించబడిన తరువాత (కర్మానుసారం) వేరు చేయబడడం, సర్వకాల సర్వావస్థలలో మా స్థితి ఇదే; నేను ఆయన నుంచి వేరు కాను, మరియు ఆయనను విడిచి పెట్టను.

మరియు మధ్యాహ్నము తరువాత సాయంత్రము వచ్చినపుడు (అంటే అస్ర్ తరువాత) ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు: (అల్లాహుమ్మ బిక అమ్'సైనా, వబిక అస్బహ్'నా, వబిక నహ్యా, వబిక నమూతు, వఇలైకల్ మసీర్) ఓ అల్లాహ్! నీ ద్వారా మేము సాయంత్రం లోనికి ప్రవేశించినాము; మరియు నీ ద్వారా మేము ఉదయం లోనికి ప్రవేశించినాము, మరియు నీ ద్వారా మేము జీవిస్తున్నాము మరియు నీ ద్వారా మేము మరణిస్తాము మరియు అంతిమ గమ్యం కూడా నీవైపునకే. ఈ లోకం లోనికి రావడం, మరియు పరలోకము లోనికి తిరిగి వెళ్ళడం అంతా నీ ద్వారానే, ఎందుకంటే నీవే నాకు జీవనాన్ని ఇచ్చే వాడవు, మరియు నీవే నాకు మరణాన్ని ఇచ్చేవాడవు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విధానాన్ని అనుసరిస్తూ ఈ ధ్యానాన్ని (దిక్ర్ లను) ఉదయం మరియు

సాయంత్రం పలుకుతూ ఉండడం 'ముస్తహబ్' (నొక్కి వక్కాణించబడిన ఆచరణ)

2. దాసునికి అతని అన్ని పరిస్థితులు మరియు సమయాలలో తన ప్రభువు అవసరం ఉంటుంది.
3. అల్లాహ్ యొక్క స్మరణలను స్మరించుకునే ఉత్తమ సమయం దినారంభములో, అంటే ఉషోదయం (ఫజ్ర్) సమయం నుండి మొదలుకుని సూర్యుడు ఉదయించడానికి మధ్యన; మరియు అస్ర్ తరువాత నుండి మొదలుకుని సూర్యుడు అస్తమించడానికి ముందు వరకు. ఒకవేళ ఎవరైనా ఆ తరువాత ఈ స్మరణలను పలికినట్లయితే? అంటే ఒకవేళ ఎవరైనా ఉదయం సూర్యుడు ఉదయించిన తరువాత పలికినట్లయితే – అది అతనికి సరిపోతుంది; అలాగే ఎవరైనా జుహ్ర్ తరువాత పలికినట్లయితే – అది అతనికి సరిపోతుంది; ఒకవేళ ఎవరైనా మగ్రిబ్ తరువాత పలికినట్లయితే – అది అతనికి సరిపోతుంది. ఎందుకంటే అవి స్మరణలను పలికే సమయాలే.
4. ఉదయం పూట "వ ఇలైకన్నుషూర్ - మరియు మా పునరుత్థానం కూడా నీ వైపునకే" అని పలుకుటలో ఔచిత్యమేమిటంటే, ప్రజలు చనిపోయిన తరువాత, వారికి పునరుజ్జీవనం కలిగించే 'మహా పునరుత్థాన దినమును' అది

వారికి గుర్తు చేస్తుంది. అది వారి నూతన పునరుజ్జీవనం, 'అర్వాహ్' లోనికి ఆత్మలు తిరిగి వచ్చే కొత్త రోజు అది, అందులో ప్రజలు నలువైపులా విస్తరిస్తారు, అల్లాహ్ సృష్టించిన ఆ దినము, ఆదము సంతతిపై ఒక సాక్ష్యము లాగా కొత్తగా ఊపిరి పోసుకుంటుంది. దాని కాలముల యొక్క నిక్షేపస్థానములు మన ఆచరణల భాండాగారాలు.

5. సాయంకాలము "వ ఇల్లైకల్ మసీర్" అని స్మరణ చేయుటలో ఔచిత్యము ఏమిటంటే – తమ తమ జీవిక, బతుకు తెరువు కొరకు ఉదయం నలువైపులకు వెళ్ళిపోయి, అలసి సొలసి తమ తమ పనుల నుండి ఇళ్లకు తిరిగి వచ్చి, సేదదీరి విశ్రమిస్తారు. ఇది వారికి సర్వోన్నతుడు, పరమ పవిత్రుడు అయిన అల్లాహ్ వైపునకే తాము తిరిగి వెళ్ళవలసి ఉన్నదనే విషయాన్ని, తమ నిజ గమ్యస్థానము, చిట్టచివరి మజిలీ అదే అనే విషయాన్ని వారికి గుర్తుచేస్తుంది.

(5490)

(332) – عَنْ أَبَانَ بْنِ عُثْمَانَ قَالَ: سَمِعْتُ عُثْمَانَ ابْنِ عَفَّانَ رضي الله عنه يَقُولُ: سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «مَنْ قَالَ بِسْمِ اللَّهِ الَّذِي لَا يَضُرُّ مَعَ اسْمِهِ شَيْءٌ، فِي الْأَرْضِ، وَلَا فِي السَّمَاءِ، وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ، ثَلَاثَ مَرَّاتٍ، لَمْ تُصِبْهُ فَجْأَةُ بَلَاءٍ، حَتَّى يُصْبِحَ، وَمَنْ قَالَهَا حِينَ يُصْبِحُ ثَلَاثُ مَرَّاتٍ، لَمْ تُصِبْهُ فَجْأَةُ بَلَاءٍ حَتَّى يُمْسِيَ»، قَالَ:

فَأَصَابَ أَبَانَ بْنَ عُثْمَانَ الْفَالِجُ، فَجَعَلَ الرَّجُلُ الَّذِي سَمِعَ مِنْهُ الْحَدِيثَ يَنْظُرُ إِلَيْهِ، فَقَالَ لَهُ: مَا لَكَ تَنْظُرُ إِلَيَّ؟ فَوَاللَّهِ مَا كَذَبْتُ عَلَى عُثْمَانَ، وَلَا كَذَبَ عُثْمَانُ عَلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ، وَلَكِنَّ الْيَوْمَ الَّذِي أَصَابَنِي فِيهِ مَا أَصَابَنِي غَضِبْتُ فَنَسِيتُ أَنْ أَقُولَهَا.

[صحيح] - [رواه أبو داود والترمذي وابن ماجه والنسائي في الكبرى وأحمد]

(332) – అబాన్ ఇబ్న్ ఉథ్మాన్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "నేను (నా తండ్రి) ఉథ్మాన్ ఇబ్న్ అఫ్ఫాన్ (రదియల్లాహు అన్హు) ఇలా పలుకగా విన్నాను: "నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా విన్నాను: "ఎవరైతే (సాయంత్రం పూట) మూడుసార్లు "బిస్మిల్లా హిల్లదీ లాయదుర్రు మఅస్మిహి షైఉన్, ఫిల్ అర్ది, వలా ఫిస్సమాఇ, వహువస్సమీఉల్ అలీం" (అల్లాహ్ పేరుతో; ఎవరి పేరు ప్రస్తావించబడినపుడైతే, భూమిలోనూ, మరియు ఆకాశాలలోనూ ఉన్న దేదీ హాని కలిగించలేదో; ఆయన అన్నీ వినేవాడు, సర్వజ్ఞుడు) అని పలుకుతాడో, అతడు ఉదయం వరకు ఏ ఆకస్మిక హానికి గురికాడు. మరియు ఎవరైతే ఈ పదాలను ఉదయం పలుకుతాడో, అతడు సాయంత్రం వరకు ఏ ఆకస్మిక హానికి గురికాడు." (ఇది విని అక్కడే ఉన్న వ్యక్తి, పక్షవాతానికి గురి అయి ఉన్న అబాన్ ఇబ్న్ ఉథ్మాన్ (ర) ను చూడసాగినాడు, దానితో ఆయన అతనితో) "ఎందుకలా చూస్తున్నావు నా వైపు? అల్లాహ్ సాక్షిగా, నేను ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర) పట్ల అబద్ధం చెప్పలేదు, అలాగే ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర) ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అబద్ధం చెప్పలేదు. ఏ రోజైతే నాకు ఈ పక్షవాతం వచ్చిందో, ఆ రోజు నేను కోపంలో ఉండి ఈ మాటలు పలుకడం మర్చిపోయాను" అన్నారు. [దృఢమైనది]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించినారు: ప్రతి రోజు ఉదయం, తెల్లవారుజామున, మరియు ప్రతి సాయంత్రం, సూర్యాస్తమయానికి ముందు మూడు సార్లు: (బిస్మిల్లా హిల్లదీ లాయదుర్రు మఅస్మిహి షైఇన్ ఫిల్ అర్ది వలా ఫిస్సమాఇ, వహువస్సమీఉల్ అలీం) అని పలుకుతాడో - అంటే (బిస్మిల్లాహి – అల్లాహ్ పేరుతో) నేను రక్షణ కోరుతున్నాను, (మఅస్మిహి) ఆయన పేరు పలికినంతనే (ఫిల్ అర్ది) భూమిపై ఉన్నది ఏదైనా, ఎంత పెద్దదైనా, లేక భూమి నుండి పుట్టుకు వచ్చే ఏ కీడు అయినా సరే, అలాగే (వలా ఫిస్సమాఇ) అలాగే ఆకాశాలలోని కీడులలో నుండి ఏ కీడు అవతరించినా (లాయదుర్రు) హాని కలిగించలేదు, (వహువస్సమీఉల్ అలీం) ఆయనే మనం మొరపెట్టుకునేదంతా వినేవాడు, మరియు మన పరిస్థితుల, స్థితిగతుల సంపూర్ణ జ్ఞానము కలవాడు – అని పలుకుతాడో; అతనికి అకస్మాత్తుగా కలిగే ఏ కీడూ హాని కలిగించదు.

ఎవరైతే తాను నిద్రించడానికి పక్క పైకి చేరే ముందు ఈ వాక్యాలు ఉచ్చరిస్తాడో ఉదయం వరకు అతనిపై అకస్మాత్తుగా ఏ కీడూ, ఏ హానీ

వచ్చి పడదు. అలాగే ఎవరైతే ఉదయం నిద్ర లేచినపుడు ఈ వాక్యాలను ఉచ్చరిస్తాడో సాయంత్రం వరకు అతనిపై అకస్మాత్తుగా ఏ కీడూ, ఏ హానీ వచ్చి పడదు.

ఈ హదీథు ఉల్లేఖించిన అబాన్ ఇబ్న్ ఉథ్మాన్ (ర) పక్షవాతముతో బాధపడుతూ ఉండినారు. ఆయన శరీరంలో ఒక పార్శ్వము సాగిల పడినట్లుగా ఉండేది. ఆయన ఈ హదీథు ఉల్లేఖించినపుడు అక్కడే ఉన్న వ్యక్తి అబాన్ ఇబ్న్ ఉథ్మాన్ వైపునకు ఆశ్చర్యంగా చూడసాగినాడు. దాంతో ఆయన ఆ వ్యక్తితో "ఎందుకలా నావైపు చూస్తున్నావు? అల్లాహ్ సాక్షిగా నేను ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ పట్ల అబద్ధం చెప్పలేదు; ఉథ్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర) కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అబద్ధం చెప్పలేదు. నాకు ఈ పక్షవాతం సంభవించిన దినమున నేను ఈ వాక్యములు పలకాలని అల్లాహ్ రాసిపెట్టలేదు. ఆ దినము నేను కోపంలో ఉండి ఈ వాక్యములు పలకడం మరిచిపోయాను" అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ ఆదేశముతో అకస్మాత్తుగా వచ్చి పడే ఏదైనా కీడు, ఆపద లేక హాని మొదలైన వాటి నుండి రక్షించబడుటకు గాను, ఈ జిక్ర్'ను (స్మరణను) ఉదయమూ, సాయంత్రమూ చేయుట మంచిది.

2. ఈ హదీథు ద్వారా, అల్లాహ్ యందు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటల యందు, పూర్వకాలపు సలఫ్' సాలిహీనుల దృఢమైన మరియు అచంచలమైన విశ్వాసాన్ని మనం చూడవచ్చు.
3. ఉదయం మరియు సాయంత్రం దిక్ర్ చేయాలని సూచించడం వల్ల కలిగే ప్రయోజనాల్లో ఒకటి, ఒక ముస్లిం అజాగ్రత్త వహించ కుండా నిరోధించడం మరియు అతను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దాసుడు అనే వాస్తవాన్ని నిరంతరం గుర్తుచేసుకోవడంలో అతనికి సహాయం చేయడం.
4. దిక్ర్ యొక్క ప్రభావం మరియు దిక్ర్ యొక్క నెరవేర్పు - అల్లాహ్ ను స్మరించుకునే వ్యక్తి యొక్క విశ్వాస స్థాయి, అల్లాహ్ పట్ల, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల, వారి ఆదేశాల పట్ల అతని విధేయత, అతని చిత్తశుద్ధి మరియు ధృవీకరణతో పాటు దిక్ర్ చేయునపుడు అతని హృదయం దానిపై లగ్నమై ఉండుటపై ఆధారపడి ఉంటుంది.

(6093)

(333) – عَن عبدِ اللهِ بن خُبَيب رضي الله عنه أنه قال: خَرَجْنَا فِي لَيْلَةٍ مَطِيرَةٍ وَظُلْمَةٍ شَدِيدَةٍ، نَطْلُبُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ؛ يُصَلِّي لَنَا، قَالَ: فَأَدْرَكْتُهُ، فَقَالَ: «قُلْ»، فَلَمْ أَقُلْ شَيْئًا، ثُمَّ قَالَ: «قُلْ»، فَلَمْ أَقُلْ شَيْئًا، قَالَ: «قُلْ»، فَقُلْتُ: مَا أَقُولُ؟ قَالَ:

«{قُلْ هُوَ اللهُ أَحَدٌ} وَالْمُعَوِّذَتَيْنِ حِينَ تُمْسِي وَتُصْبِحُ ثَلَاثَ مَرَّاتٍ، تَكْفِيكَ مِنْ كُلِّ شَيْءٍ». [صحيح] - [رواه أبو داود والترمذي والنسائي]

(333) – అబ్దుల్లాహ్ ఇబ్నె ఖుబైబ్ రజియల్లాహు అన్హు కథనం : "ఒకనాటి చిమ్మ చీకటి రాత్రి, వర్షం కురుస్తుండగా మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు బయలుదేరినాము, మాకు నమాజు చదివించమని కోరడానికి". ఆయన ఇంకా ఇలా అన్నారు "నేను ఆయనను పట్టుకున్నాను". ఆయన (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఇలా అను" అన్నారు; నేను ఏమీ అనలేదు. ఆయన మళ్ళీ "ఇలా అను" అన్నారు; నేను ఏమీ అనలేదు. ఆయన తిరిగి "ఇలా అను" అన్నారు. అపుడు నేను "ఏమని అనాలి (ఓ ప్రవక్తా!)" అన్నాను. దానికి ఆయన: "ఖుల్ హువల్లాహు అహద్" (సూరతుల్ ఇఖ్లాస్); మరియు 'ముఅవ్విజతైన్' (సూరతుల్ ఫలఖ్ మరియు సూరహ్ అల్-న్నాస్) వీటిని ప్రతి సాయంత్రం మరియు ప్రతి ఉదయం మూడు సార్లు పఠించు; అవి నీకు ప్రతి విషయానికీ సరిపోతాయి (అంటే ప్రతి విషయం నుండీ నీకు రక్షణ కల్పిస్తాయి)" అన్నారు. [దృఢమైనది]

వివరణ:

ఒక గొప్ప సహాబీ – అబ్దుల్లాహ్ ఇబ్నె ఖుబైబ్ రజియల్లాహు అన్హు – బాగా వర్షం కురుస్తూ, చిమ్మ చీకటిగా ఉన్న ఒక రాత్రి తాము ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు, తమకు నమాజు చదివించమని కోరడాని బయలుదేరినామని, మరియు ఆయనను చూసినామని అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనతో "ఇలా అను" అన్నారు, అంటే అక్కడ దాని అర్థం "పఠించు" అని. కానీ ఆయన ఏమీ పఠించకుండా అలాగే నిలబడ్డారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవే మాటలను తిరిగి అన్నారు. అపుడు అబ్దుల్లాహ్ ఇబ్న్ ఖుబైబ్ "ఏమి పఠించను, ఓ ప్రవక్తా!" అన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "సూరహ్ అల్ ఇఖ్లాస్ (ఖుల్ హువాల్లాహు అహద్), మరియు ముఅవ్విజతైన్' (సూరహ్ అల్ ఫలఖ్ - "ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్", మరియు సూరహ్ అన్నాస్ "ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్") వీటిని సాయంత్రపు సమయాన, మరియు ఉదయం మూడు సార్లు పఠించు. అవి నీకు అన్ని విధాలా కీడు నుండి, మరియు అన్ని రకాల ఆపదల నుండి రక్షణ కల్పిస్తాయి" అన్నారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. "సూరహ్ అల్ ఇఖ్లాస్ (ఖుల్ హువాల్లాహు అహద్), మరియు ముఅవ్విజతైన్' (సూరహ్ అల్ ఫలఖ్ - "ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్", మరియు సూరహ్ అన్నాస్ "ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్") వీటిని సాయంత్రపు సమయాన, మరియు ఉదయం మూడు సార్లు పఠించుట అభిలషణీయం; అది అన్ని

రకాల చెడు మరియు కీడు, హాని నుండి రక్షణ అవుతుంది.

2. ఈ హదీసులో సూరహ్ అల్ ఇఖ్లాస్, మరియు ముఅవ్విజతైన్'లను పఠించుట యొక్క ఘనత తెలుస్తున్నది.

(6082)

(334) – عَنْ عَائِشَةَ رضي الله عنها قَالَتْ: فَقَدْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَيْلَةً مِنَ الْفِرَاشِ فَالْتَمَسْتُهُ فَوَقَعَتْ يَدِي عَلَى بَطْنِ قَدَمَيْهِ وَهُوَ فِي الْمَسْجِدِ وَهُمَا مَنْصُوبَتَانِ، وَهُوَ يَقُولُ: «اللَّهُمَّ أَعُوذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ، وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوبَتِكَ، وَأَعُوذُ بِكَ مِنْكَ لَا أُحْصِي ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ». [صحيح] - [رواه مسلم]

(334) – ఆయిషా (రదియల్లాహు అన్హా) ఉల్లేఖన: ఒక రాత్రి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్క మీద లేకపోవడం గమనించాను; ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు అటూఇటూ తడిమాను. నా చేతికి వారి పాదాల అరికాళ్లు తగిలాయి, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దాలో ఉన్నారు, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం పాదాలు నిటారుగా ఉన్నాయి మరియు వారు ఇలా దుఆ చేస్తూ ఉన్నారు: "అల్లాహుమ్మ అఊదు బిరిదాక మిన్ సఖతిక; వ బిముఆఫాతిక మిన్ ఉఖూబతిక; వ అఊదుబిక మిన్క; లా ఉహ్'సీ థనాఅన్ అలైక; అన్'త కమా అథ్'నైత అలా నఫ్'సిక" (ఓ అల్లాహ్! నీ అనుగ్రహము ద్వారా నీ ఆగ్రహము నుండి రక్షణ కోరుతున్నాను; నీ క్షమాభిక్ష ద్వారా నీ శిక్ష నుండి రక్షణ కోరుతున్నాను; మరియు నీ

నుండి నీతోనే రక్షణ కోరుతున్నాను; (ఓ అల్లాహ్!) నీ ప్రశంసలను నేను లెక్కించలేను; (ఏ ప్రశంసా పదాలతో) నిన్ను నీవు ఏమని ప్రశంసించుకున్నావో, నీవు ఆవిధంగానే ఉన్నవాడవు." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ఆయిషా (రదియల్లాహు అన్హా) ఇలా అన్నారు: "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన నిద్రిస్తున్నాను. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కమీద లేకపోవడం గమనించాను; గదిలో ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు చదివే స్థలాన్ని నేను చేతితో తడిమాను; నా చేతికి వారి రెండు అరికాళ్లు తగిలాయి, అవి నిటారుగా ఉన్నాయి, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దాలో ఉన్నారు; ఆయన ఇలా వేడుకుంటూ ఉన్నారు (దుఆ చేస్తూ ఉన్నారు):

(అఊదు – నేను రక్షణ కోరుతున్నాను): ఓ అల్లాహ్! నాపై లేక నా ఉమ్మత్‌పై (బిరదాక మిన్ సఖతిక) నీ అనుగ్రహం ద్వారా, నీ ఆగ్రహం నుండి నీ ఆశ్రయం కొరకు నిన్ను ప్రార్థిస్తున్నాను, నీ రక్షణ కోరుతున్నాను, వేడుకుంటున్నాను; మరియు (బి ఆఫాతిక) - నీ మన్నింపు ద్వారా, అంతులేని నీ క్షమాగుణం ద్వారా నీ శిక్ష నుండి నీ రక్షణ కోరుతున్నాను. (వ అఊదుబిక మిన్'క - ఓ అల్లాహ్! నీ నుండి రక్షించుకొనుట కొరకై నిన్ను వేడుకుంటున్నాను) నీ సౌందర్య

గుణలక్షణాల ద్వారా, నీ మహిమాన్విత గుణలక్షణాల ద్వారా నీ రక్షణ కోరుతున్నాను, ఎందుకంటే నీవు తప్ప నీ నుండి మరెవ్వరూ నాకు రక్షణ ఇవ్వలేరు, నన్ను రక్షించలేరు. అల్లాహ్ నుండి అల్లాహ్ రక్షణ, ఆయన ఆశ్రయం తప్ప మరేదీ రక్షించలేదు. (లా ఉహ్'సీ థనాఅన్ అలైక - అన్ని రకాల ప్రశంసలూ నీ కొరకే, నీ ప్రశంసలు లెక్కలేనన్ని, నేను నీ ప్రశంసలను లెక్కించలేను) ఆ సమర్థత లేని వాడను, ఆ సమర్థత లేని కారణంగా నేను ఎంత ప్రయత్నించినా నీ ఘనతకు తగిన విధంగా నేను నీ ప్రశంసలను, నీ ఘనతను, నీ కృపను, దయాదాక్షిణ్యాలను, నీ అనుగ్రహాన్ని లెక్కించలేను (అన్'త కమా అథ్'నైత అలా నఫ్'సిక - నిన్ను నీవు ఏమని ప్రశంసించుకున్నావో, నీవు ఆ విధంగానే ఉన్నవాడవు) ఓ అల్లాహ్! నీ స్తుతికి, ఘనతకు తగినట్టుగా నిన్ను నీవు స్తుతించుకున్నావు. నీ స్తుతికి తగినట్టుగా, నీ ఘనతకు తగినట్టుగా నీ ప్రశంసల హక్కును ఎవరు మాత్రం తీర్చగలరు?

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. సజ్దహ్'లో ఈ దుఆలను చేయుట అభిలషణీయము.
2. మీరక్ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: "ఇమాం నసయీ తన సునన్ అన్'నసాయీలో నమోదు చేసిన ఇదే హదీథులో ఉల్లేఖకుడు ఇలా అన్నారు: "ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు ముగించి, నిద్రకు ఉపక్రమించే ముందు ఈ దుఆ

పఠించేవారు.”

3. అల్లాహ్’ను వేడుకొనునపుడు, ఆయనకు మొరపెట్టుకొనునపుడు, ఖుర్’ఆన్ మరియు సున్నతులలో ధృవీకరించబడిన ఆయన ఉత్తమమైన నామములతో ఆయనను స్తుతిస్తూ, ఆయన ఘనతను కొనియాడుతూ వేడుకొనుట అభిలషణీయము.
4. రుకూ మరియు సజ్దహ్’లలో సృష్టికర్తను కీర్తించుట, ఆయన ఘనతను కొనియాడుట కూడా ఇందులో ఉన్నది.
5. సర్వోన్నతుడైన అల్లాహ్’ను నేరుగా వేడుకొట, ఉదాహరణకు ‘ఓ అల్లాహ్! నా ఈ కష్టాన్ని తొలగించు’ అని వేడుకొనుటకు – ఏ విధంగా అనుమతి ఉన్నదో, అదే విధంగా అల్లాహ్ యొక్క గుణలక్షణాల ద్వారా కూడా ఆయనను వేడుకొనవచ్చును.
6. అల్-ఖత్తాబీ (రహిమహుల్లాహ్) ఇలా అన్నారు: “తరచి చూస్తే ఈ దుఆలో సూక్ష్మమైన, నిగూఢమైన అర్థం మనకు కనిపిస్తుంది, అదేమిటంటే: ‘ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క అనుగ్రహం, దయ, కృప ద్వారా ఆయన ఆగ్రహం నుండి రక్షణ కోరినారు; ఆయన క్షమాగుణం, క్షమాభిక్ష ద్వారా ఆయన శిక్ష నుండి రక్షణ కోరినారు; గమనించండి, “ఆగ్రహం మరియు అనుగ్రహం” ఇవి రెండూ ఒకదానికి ఒకటి వ్యతిరేకమైనవి; అలాగే

"శిక్ష మరియు క్షమాభిక్ష" ఇవి రెండూ ఒకదానికొకటి వ్యతిరేకమైనవి; ఎవరికి వ్యతిరేకంగానైతే ఏమీ లేదో, ఆయనను ప్రస్తావించినపుడు, అంటే అల్లాహ్'ను ప్రస్తావించినపుడు, ఆయన నుండి ఆయన రక్షణనే కోరుకున్నారు. దీని అర్థము: అల్లాహ్ యొక్క ఆరాధనలను నెరవేర్చడంలో, ఆయనను స్తుతించుటలో జరిగే వైఫల్యాల నుండి ఆయన రక్షణ కోరడం. ఈ వైఫల్యాల నుండి ఆయన వద్ద తప్ప మరింకెవరి వద్ద రక్షణ కోరగలం. దుఆలో ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క వాక్యము: "లా ఉహ్'సీ థనాఅన్ అలైక - నేను నీ ప్రశంసలను లెక్కించలేను" – అంటే, "అన్ని రకాల ప్రశంసలూ నీ కొరకే, నీ ప్రశంసలు లెక్కలేనన్ని, నేను నీ ప్రశంసలను లెక్కించలేను, ఆ సమర్థత లేని వాడను, నేను ఎంత ప్రయత్నించినా నీ ప్రశంసలను, నీ ఘనతను, నీ కృపను, దయాదాక్షిణ్యాలను, నీ అనుగ్రహాన్ని లెక్కించలేను, సాధించలేను."

(3566)

(335) – عن سَمُرَة بن جندبٍ رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «أَحَبُّ الْكَلَامِ إِلَى اللهِ أَرْبَعٌ: سُبْحَانَ اللهِ، وَالْحَمْدُ لِلَّهِ، وَلَا إِلَهَ إِلَّا اللهُ، وَاللهُ أَكْبَرُ، لَا يَضُرُّكَ بِأَيِّهِنَّ بَدَأْتَ». [صحيح] - [رواه مسلم]

(335) – సమురా బిన్ జుందుబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "అల్లాహ్'కు అత్యంత ఇష్టమైన పదాలు నాలుగు; అవి 'సుబ్'హానల్లాహ్' (అల్లాహ్ పరమ పవిత్రుడు), 'అల్'హందులిల్లాహ్' (స్తోత్రములన్ని కేవలం అల్లాహ్ కు మాత్రమే చెందినవి), 'లా ఇలాహ ఇల్లల్లాహ్' (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేడు) మరియు 'అల్లాహు అక్బర్' (అల్లాహ్ అందరికంటే గొప్పవాడు). అయితే ఇందులో మీరు దేనితోనైనా ప్రారంభించవచ్చు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ అత్యంత ఎక్కువగా ఇష్టపడే నాలుగు పదాలను గురించి వివరిస్తున్నారు.

సుబ్'హానల్లాహ్' (పరమ పవిత్రుడు): అల్లాహ్ ఎటువంటి లోపము లేనివాడు, లోపరహితుడు అని అర్థము. లోపములన్నింటికీ అతీతుడు కేవలం అల్లాహ్ మాత్రమే, ఆయన ఎటువంటి లోపములు లేని పరమ పవిత్రుడు అని అర్థము.

'అల్'హందులిల్లాహ్' (స్తోత్రములన్ని కేవలం అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి): ఈ పదం ప్రతి విషయంలోను అల్లాహ్ యొక్క సంపూర్ణతను, ఆయన ప్రేమను మహిమ పరుస్తున్నది.

'లా ఇలాహ ఇల్లల్లాహ్': అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ

లేడు అని అర్థము.

అల్లాహు అక్బర్': (అల్లాహ్ అందరికంటే గొప్పవాడు): అవును, ఆయన అందరికంటే గొప్పవాడూ, అందరికంటే ప్రియమైన వాడూను.

ఈ పదాలను ఉచ్చరించుట యొక్క ఘనత, ఉచ్చరించి నందుకు లభించే పుణ్యము వాటిని ఏ వరుసలో ఉచ్చరించినాము అనే దానిపై ఆధారపడి ఉండదు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. 'ఈ పదాలను దేనితో నైనా ప్రారంభించ వచ్చును అని తెలియ జేయుటలో' షరియత్ (తన అనుయాయులకు) కలుగజేసే సౌలభ్యత తెలుస్తున్నది.

(5475)

(336) – عن أَبِي أَيُّوب رضي الله عنه عنِ النَّبِيِّ صلى الله عليه وسلم قال: «مَنْ قَالَ: لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، عَشْرَ مِرَارٍ كَانَ كَمَنْ أَعْتَقَ أَرْبَعَةَ أَنْفُسٍ مِنْ وَلَدِ إِسْمَاعِيلَ». [صحيح] - [متفق عليه]

(336) – అబూ అయ్యూబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా పలికినారు: "ఎవరైతే పది సార్లు 'లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హందు, వహువ అలా కుల్లి పైఇన్ ఖదీర్' (అల్లాహ్ తప్ప నిజ

ఆరాధ్యుడు ఎవరూ లేరు, ఆయన ఏకైకుడు, ఆయనకు సాటి ఎవరూ లేరు, ఈ సృష్టి సామ్రాజ్యమంతా ఆయనకు చెందినదే, సకల స్తోత్రములూ ఆయనకు మాత్రమే చెందినవి, మరియు ఆయన ప్రతి విషయము పై అధికారము కలవాడు) అని ఉచ్చరిస్తాడో, అతడు ఇస్మాయీల్ అలైహిస్సలాం సంతతి నుండి నలుగురు బానిసలను విముక్తి కలిగించిన వానితో సమానము". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా తెలియ జేస్తున్నారు. 'ఎవరైతే 'లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హందు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్' (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, ఆయన ఏకైకుడు, ఆయనకు సాటి ఎవరూ లేరు, ఈ సృష్టి సామ్రాజ్యము ఆయనకు చెందినదే, సకల స్తోత్రములూ ఆయనకు మాత్రమే చెందినవి, మరియు ఆయన ప్రతి విషయము పై అధికారము కలవాడు) అని ఉచ్చరిస్తాడో అన్నారు – దాని అర్థం: సకల ఆరాధనలకు అర్హుడైన నిజ అరాధ్యుడు ఎవరూ లేరు కేవలం అల్లాహ్ తప్ప; కీర్తి, యశస్సు కలిగిన ఆయనకే (అల్లాహ్ కే) ఈ సృష్టి సామ్రాజ్యము చెందుతుంది; ప్రేమ మరియు భయభక్తులతో కూడిన సకల స్తోత్రములకు, ప్రశంసలకూ కేవలం ఆయన మాత్రమే అర్హుడు, ఆయనే సమర్థుడు, ఆయనకు

సాధ్యము కానిది ఏదీ లేదు' – అని. సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఈ గొప్ప స్తుతిని, స్తోత్రాన్ని ఎవరైతే ప్రతిరోజూ పదిసార్లు ఉచ్చరిస్తాడో – అతడు ఇస్మాయీల్ ఇబ్న్ ఇబ్రాహీం అలైహిముస్సలాం సంతతిలోని నలుగురు 'మమ్లూకు'లను (రాజస్థానములలో ఉన్నత స్థాయీ, స్థానములలో నియమించబడిన బానిసలు) బానిసత్వమునుండి విముక్తులను గావించినంత పుణ్యము (ప్రతిఫలం) పొందుతారు. ఇక్కడ 'ఇస్మాయీలు అలైహిస్సలాం సంతతి నుండి' అని ప్రత్యేకముగా పేర్కొనుటలో ఉద్దేశ్యము వారు మిగతా వారికంటే ఎక్కువ గౌరవనీయులు కావడమే.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ గొప్ప స్తుతి మరియు స్తోత్రము యొక్క ఘనత ఏమిటంటే, ఇందులో సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఏకత్వము (ప్రభువు కావడములో ఆయన ఏకైకుడు, ఆయనకు సాటి ఎవరూ లేరు అని); ఆయన మాత్రమే అన్ని రకాల ఆరాధనలకు అర్హుడు అని, సకల సామ్రాజ్యమూ ఆయనదే అని, సకలస్తోత్రములూ కేవలం ఆయనకే చెందుతాయి అని, మరియు ఆయన సకలమూ చేయగల సమర్థుడు అని – ఇందులో ఇవన్ని కలిసి ఉన్నాయి.
2. ఈ స్తుతిని, స్తోత్రమును ఉచ్చరించుట వలన ప్రసాదించబడే ప్రతిఫలము – దీనిని ప్రతిరోజూ ఒకేసారి పదిసార్లు ఉచ్చరించే

వానికీ, అలాగే ఒక దినములో పదిసార్లు ఉచ్చరించేవానికీ లభిస్తుంది.

(5517)

(337) – عن أبي هريرة رضي الله عنه عنِ النَّبيِّ صلى الله عليه وسلم قال: «كَلِمَتَانِ خَفِيفَتَانِ عَلَى اللِّسَانِ، ثَقِيلَتَانِ فِي الْمِيزَانِ، حَبِيبَتَانِ إِلَى الرَّحْمَنِ: سُبْحَانَ اللهِ الْعَظِيمِ، سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ». [صحيح] - [متفق عليه]

(337) – అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "రెండు వచనాలున్నాయి - అవి (పలుకుటలో) నాలుకపై తేలికైనవి, సత్కర్మల త్రాసులో భారమైనవి మరియు అనంత కరుణామయునికి అత్యంత ప్రియమైనవి. అవి 'సుబ్'హానల్లాహి వ బిహందిహి' (అల్లాహ్ పరమపవిత్రుడు, లోపములకు అతీతుడు మరియు అన్ని రకాల స్తోత్రములు, ప్రశంసలు కేవలం ఆయన కొరకే శోభిస్తాయి); మరియు 'సుబ్'హానల్లాహిల్ అజీం' (మహోన్నతుడైన అల్లాహ్ పరమపవిత్రుడు, లోపములకు అతీతుడు). [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత ఘనమైన రెండు వచనాల గురించి తెలియజేస్తున్నారు. ఆ రెండు వచనాలను

మనిషి ఎటువంటి కష్టము లేకుండా, (ఉదయమూ, రాత్రి అనే భేదము లేకుండా) అన్ని సమయాలలో ఉచ్చరించగలడు. అవి అత్యంత ఘనమైన వచనాలు మరియు సత్కర్మల త్రాసులో అత్యంత భారమైనవి మరియు పరమ పావనుడు, మహోన్నతుడు, మన ప్రభువైన అనంత కరుణామయునికి అత్యంత ఇష్టమైనవి.

'సుబ్'హానల్లాహి వ బిహందిహి' మరియు 'సుబ్'హానల్లాహిల్ అజీం' - ఈ పదాలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క మహిమను, ప్రతి విషయం లోనూ అన్ని లోపాలకూ అతీతంగా ఆయన సంపూర్ణత్వాన్ని, వాటన్నిటికీ ఆవల ఆయన ఔన్నత్యాన్ని వర్ణిస్తున్నాయి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. అల్లాహ్ ను స్మరించుటలో ఉత్తమమైనది ఏమిటంటే అందులో స్తుతి మరియు పొగడ్త కలిసి ఉండాలి.
2. ఇందులో అల్లాహ్ యొక్క అపారమైన కరుణ, ఆయన అంతులేని ఔదార్యము కొనియాడ బడుతున్నాయి – ఆయన తన దాసుడు చేసే అతి చిన్న మంచి పనికి కూడా అపారంగా ప్రతిఫలమిస్తాడు.

(5507)

(338) – عن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ الله صلى الله عليه وسلم قال: «مَنْ قَالَ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ، فِي يَوْمٍ مِائَةَ مَرَّةٍ، حُطَّتْ خَطَايَاهُ وَإِنْ كَانَتْ مِثْلَ زَبَدِ الْبَحْرِ». [صحيح] - [متفق عليه]

(338) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు నేరుగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి, వారు ఇలా పలికారని ఉల్లేఖిస్తున్నారు: "ఎవరైతే 'సుబ్'హానల్లాహి వ బిహందిహి' (అల్లాహ్ సకల లోపాలకు, కొరతలకు అతీతుడు, మరియు సకల స్తోత్రములు ఆయన కొరకే) అని వంద సార్లు ఉచ్చరిస్తాడో, అతని పాపాలు అతని నుండి దించి వేయబడతాయి (తుడిచి వేయబడతాయి) అవి సముద్రపు నురగ అంత ఎక్కువగా ఉన్నప్పటికీ". [దృఢమైనది] - [ముత్తఫిఖ్ అలైహి]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ జేస్తున్నారు: ఎవరైతే 'సుబ్'హానల్లాహి వ బిహందిహి' (అల్లాహ్ సకల లోపాలకూ, కొరతలకు అతీతుడు, మరియు సకల స్తోత్రములు ఆయనకే శోభిస్తాయి) అని వంద సార్లు ఉచ్చరిస్తాడో, అతని పాపాలు క్షమించి వేయబడతాయి, మరియు తుడిచి వేయబడతాయి, అవి సముద్రపు అలలు తీరాన్ని బలంగా తాకినపుడు ఏర్పడే నురగ కంటే కూడా ఎక్కువగా ఉన్నప్పటికీ.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ ప్రతిఫలం (పారితోషికం) ఎవరైతే, క్రమం తప్పకుండా

ఉచ్చరిస్తాడో, లేక ప్రతిరోజు ఉచ్చరిస్తాడో అతనికి దొరుకుతుంది.

2. తస్బీహ్ (సుబ్'హానల్లాహ్): అంటే అల్లాహ్ ఎటువంటి అసంపూర్ణత, కొరత మరియు లోపమూ లేనివాడు, పవి త్రుడు, పరిశుద్ధుడు అని అర్థము.
3. అల్'హంద్: అల్లాహ్ పై ప్రేమ మరియు భయభక్తులతో ఆయన సంపూర్ణతను, కీర్తిని యశస్సును కొనియాడుట.
4. ఈ హదీసులో చెప్పబడినట్లు క్షమించ బడేవి, తుడిచి వేయబడేవి చిన్నచిన్న పాపాలు, పెద్దపెద్ద పాపాలు (అల్-కబాయిర్) కాదు. పెద్ద పాపాల కొరకు అల్లాహ్ ముందు పశ్చాత్తాప పడుట తప్పనిసరి.

(5516)

(339) – عن أبي مالكٍ الأشعريِّ رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «الطُّهُورُ شَطْرُ الْإِيمَانِ، وَالْحَمْدُ لِلَّهِ تَمْلَأُ الْمِيزَانَ، وَسُبْحَانَ اللهِ وَالْحَمْدُ لِلَّهِ تَمْلَآنِ -أَوْ تَمْلَأُ- مَا بَيْنَ السَّمَاوَاتِ وَالْأَرْضِ، وَالصَّلَاةُ نُورٌ، وَالصَّدَقَةُ بُرْهَانٌ، وَالصَّبْرُ ضِيَاءٌ، وَالْقُرْآنُ حُجَّةٌ لَكَ أَوْ عَلَيْكَ، كُلُّ النَّاسِ يَغْدُو، فَبَايِعٌ نَفْسَهُ فَمُعْتِقُهَا أَوْ مُوبِقُهَا».

[صحيح] - [رواه مسلم]

(339) – అబీ మాలిక్ అష్'అరి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "పరిశుద్ధత విశ్వాసములో (ఈమాన్ లో) సగభాగము (వంటిది), 'అల్-

హందులిల్లాహ్' సత్కర్మల త్రాసును నింపివేస్తుంది, 'సుబ్'హానల్లాహి, వల్'హందులిల్లాహి' ఈ రెండు నింపివేయునటువంటివి లేదా ఈ రెండూ భూమ్యాకాశాల మధ్యనున్న వాటంతటినీ పూరిస్తాయి, సలాహ్ (నమాజు) కాంతి, దానము చేయుట సాక్ష్యము, మరియు 'సబ్ర్' (సహనం) కాంతి. ఖుర్'ఆన్ నీ పక్షమున లేక నీకు వ్యతిరేకంగా సాక్ష్యము. ప్రజలు ప్రతి ఉదయం తమ ఇళ్ళనుండి బయలుదేరుతారు, తమ ఆత్మలను అమ్ముకుంటారు – మోక్షప్రాప్తి కొరకు లేక తమను తాము నాశనం చేసుకొనుట కొరకు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాలు తెలియజేస్తున్నారు: భౌతిక పరిశుద్ధత వుదూ మరియు గుసుల్ ఆచరించుట ద్వారా లభించును. నమాజు కొరకు వుదూ చేసి ఉండుట ఒక షరతు. 'అల్-హందులిల్లాహ్' అని పలుకుట అంటే 'సకల స్తోత్రములు కేవలం అల్లాహ్ కే చెందుతాయి' అని పలుకుట మరియు అల్లాహ్ ను అత్యంత పరిపూర్ణమైన గుణగణాలతో, లక్షణాలతో కీర్తించుట – తీర్పు దినము నాడు సత్కర్మల త్రాసులో తూచబడుతుంది మరియు అది సత్కర్మల త్రాసును నింపివేస్తుంది. మరియు 'సుబ్'హానల్లాహి వల్'హందులిల్లాహి' (అల్లాహ్ పరమ పవిత్రుడు మరియు సకల

స్తోత్రములు ఆయనకే చెందుతాయి) అని ఈ రెండు పదాలను కలిపి ఉచ్చరించుట భూమ్యాకాశాల మధ్యన ఉన్న అంతటినీ నింపివేస్తుంది. అలాగే 'నమాజు కాంతి', అంటే అది అతని హృదయములో కాంతి, అతని ముఖములో కాంతి, అతని సమాధిలో కాంతి అలాగే తీర్పు దినమున అది అతని కొరకు కాంతి అని అర్థము. ఇంకా 'దానము చేయుట ఒక సాక్ష్యము' అంటే దానము చేయుట అనే గుణము ఇస్లాంలో అతని విశ్వాసములో అతనియొక్క నిజాయితీ, నిష్కపటత్వము లకు నిదర్శనం. ఈ గుణము కపట విశ్వాసిలో కనపడదు. ఎందుకంటే దానగుణమును అలవర్చుకునే వారికి ఇస్లాం చేసే వాగ్దానములలో కపట విశ్వాసికి నమ్మకం ఉండదు. మరియు 'సహనము వెలుగు' – అంటే దైనందిన జీవితములో ఎదురయ్యే చింత, వేదన, వ్యాకులత, కోపము, విద్వేషము, శత్రుత్వము మొదలైన వాటి నుండి తనను తాను ఆపుకొనుట, సహనము వహించుట. వెలుగు అనేది , సూర్యకాంతి వలే తనతో పాటు మంటను వేడినీ తీసుకుని వస్తుంది. సహనం వహించుట అనేది చాలా కష్టమైనది. ఎందుకంటే అందులో స్వయంతో పోరాటం, స్వీయ ఆత్మతో పోరాటం ఉంటాయి. ఆత్మ ఉత్తేజ పరిచే కోరికల నుండి తనను తాను బందీ చేసుకోవలసి ఉంటుంది. అందుకనే సహనం వహించే వ్యక్తి ఎప్పుడూ వెలుగును కలిగి ఉంటాడు, మార్గదర్శనం కలిగి ఉంటాడు, మరియు ఎల్లప్పుడూ సత్యము పై ఉంటాడు. అలాగే అతడు

అల్లాహ్ యొక్క విధేయతకు సంబంధించిన విషయాలలో సహనం కలిగి ఉంటాడు. అల్లాహ్ యొక్క అవిధేయతకు దారి తీసే విషయాల పట్ల సహనం కలిగి ఉంటాడు. విధిలిఖితం, పూర్వనిర్దిష్టం వలన కలిగే కష్టాలు, బాధల పట్ల సహనం కలిగి ఉంటాడు. మరియు ఖుర్'ఆన్ నీ పక్షమున ఒక సాక్షి, దానిని అనుదినము పఠిస్తూ దానిపై ఆచరిస్తూ ఉన్నట్లయితే; అలాగే ఖుర్'ఆన్ నీకు వ్యతిరేకంగా ఒక సాక్షి, ఒకవేళ దాని పారాయణం చేయకుండా మరియు దానిపై ఆచరించకుండా వదిలి వేసినట్లయితే. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలు ప్రతిరోజు ఉదయమే తమ నిద్రల నుండి లేస్తారు, ఉరుకులు పరుగులతో తమతమ ఇళ్ళను వదిలి తమతమ పనల కొరకు బయలుదేరుతారు అని తెలియజెసారు. వారిలో కొంతమంది అల్లాహ్ యొక్క విధేయతలో నిజాయితీ కలిగి ఉంటారు, ఆయన విధేయతలో పటిష్ఠంగా నిలబదతారు. వారు తమను తాము నరకాగ్ని నుండి రక్షించుకుంటారు. మరి కొందరు సత్యమార్గము నుండి పైదొలగి అల్లాహ్ యొక్క అవిధేయతలో పడిపోతారు, తమను తాము నాశనం చేసుకుని నరకాగ్నిలో పడిపోతారు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. పరిశుద్ధత రెండు రకాలు. భౌతిక పరిశుద్ధత, ఇది వుదూ చేయుట ద్వారా మరియు గుసుల్ చేయుట ద్వారా లభిస్తుంది. మరియు అంతరంగ పరిశుద్ధత – ఇది తౌహీద్, అచంచలమైన విశ్వాసము

మరియు సత్కార్యములు ఆచరించుట ద్వారా లభిస్తుంది.

2. ఇందులో సలాహ్ (నమాజు) యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది, అందుకంటే అది దాసుని ఇహలోక జీవితానికి మరియు పరలోక జీవితానికి కాంతి వంటిది.
3. దానగుణము దాసుని విశ్వాసము యొక్క నిజాయితీకి నిదర్శనము.
4. ఇందులో ఖుర్'ఆన్ యొక్క ప్రాధాన్యత తెలుస్తున్నది. ఖుర్'ఆన్ నందు విశ్వాసము మరియు దానిపై ఆచరించుట వలన ఖుర్'ఆన్ తీర్పు దినము నాడు దాసుని పక్షమున సాక్ష్యముగా నిలుస్తుంది, అతనికి వ్యతిరేకంగా కాదు.
5. దాసుడు తన ఆత్మను అల్లాహ్ యొక్క విధేయతలో నిమగ్నమై ఉండేలా చేయకపోతే, అది అతడిని అల్లాహ్ యొక్క అవిధేయతలో నిమగ్నుడిని చేస్తుంది.
6. ప్రతి మనిషి తన జీవిక కొరకు తప్పనిసరిగా పని చేయాలి. అయితే, అతడు దాని ద్వారా ఈ ప్రాపంచిక ఆకర్షణలనుండి తన ఆత్మను స్వతంత్రించుకుని అల్లాహ్ యొక్క విధేయతలో గడుపుతాడు, లేక పాపకార్యములలో తనను తాను పడవేసుకుని శిక్షకు గురి అవుతాడు.
7. సహనం వహించడానికి - ఓర్పు, నిలకడ, అర్థం చేసుకునే శక్తి

అవసరం అవుతాయి. సహనం వహించడం కష్టముతో కూడుకుని ఉన్న పని.

(65004)

(340) – عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله صلى الله عليه وسلم: «لَأَنْ أَقُولَ: سُبْحَانَ اللهِ، وَالْحَمْدُ لِلَّهِ، وَلَا إِلَهَ إِلَّا اللهُ، وَاللهُ أَكْبَرُ، أَحَبُّ إِلَيَّ مِمَّا طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ». [صحيح] - [رواه مسلم]

(340) – అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నేను 'సుబ్'హానల్లాహి, వల్ హందులిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్' అని పలకడం, సూర్యుడు ఉదయించే వాటన్నింటి కంటే కూడా నాకు అత్యంత ప్రియమైనది. (అంటే వేటివేటిపైనైతే సూర్యోదయం అవుతుందో, ఆ విషయాలన్నింటి కంటే కూడా అత్యంత ప్రియమైనదని భావము)."
[దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: మహోన్నతుడైన అల్లాహ్'ను ఈ పదములతో స్మరించుట, ఆయనను స్తుతించుట, ఈ ప్రపంచము కంటే, ఈ ప్రపంచములోని విషయాన్నింటి కంటే కూడా ఉత్తమమైన విషయము. ఆ పదాలు ఇవి:

"సుబ్'హానల్లాహి": మహోన్నతుడైన అల్లాహ్ లోపరహితుడు, ఆయన ఔన్నత్యము లోపరహితమైనది. మహిమ, స్తోత్రము, కీర్తి, ప్రకాశము అన్నీ కేవలం అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి అని అర్థము.

"అల్'హందులిల్లాహ్": 'సకల ప్రశంసలూ, కృతజ్ఞతలూ ఆయనకే శోభిస్తాయి' – అంటే, పరిపూర్ణమైన ఆయన నామములు మరియు ఆయన గుణగణములను, ఆయనపై పూర్తి ప్రేమతో, ఆయన ఔన్నత్యాన్ని కొనియాడుట.

"లా ఇలాహ ఇల్లల్లాహ్": 'అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడైన నిజ ఆరాధ్యుడెవ్వరూ లేరు'

"అల్లాహు అక్బర్": 'అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు', సర్వోన్నతుడు, సర్వోత్కృష్టుడు, ప్రతి దాని కంటే కూడా మహోన్నతుడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, సూర్యుడు వేటివేటిపై ఉదయిస్తాడో, వాటన్నింటి కంటే అల్లాహ్ అత్యంత ప్రియమైన వాడు అనీ, ఆయన ఘనతను స్తుతించాలనీ, కీర్తించాలనీ ప్రోత్సహించ బడుచున్నది.
2. అలాగే ఇందులో - అల్లాహ్ యొక్క జిక్ర్ (ఆయనను స్తుతించుట, కీర్తించుట) వలన లభించే ప్రతిఫలము మరియు శుభాల కారణంగా, వీలైనంత ఎక్కువగా అల్లాహ్ ధ్యానం చేయాలనే

హితబోధ ఉన్నది.

3. ఈ ప్రపంచపు వినోదాలు, భోగాలు, సౌఖ్యాలు అత్యంత అల్పమైనవి మరియు ఈ ప్రపంచపు వాంఛలు, కోరికలు క్షణభంగురమైనవి, క్షణికమైనవీనూ.

(6211)

(341) – عن جابر رضي الله عنه قال: سمعتُ رسولَ الله صلى الله عليه وسلم يقول: «أَفْضَلُ الذِّكْرِ: لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَفْضَلُ الدُّعَاءِ: الْحَمْدُ لِلَّهِ». [حسن] – [رواه الترمذي والنسائي في الكبرى وابن ماجه]

(341) – జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిస్తుండగా నేను విన్నాను: 'జిక్ర్' లలో (అల్లాహ్'ను ధ్యానించు విషయాలలో) అత్యుత్తమమైనది "లా ఇలాహ ఇల్లల్లాహ్" (వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, కేవలం అల్లాహ్ తప్ప) అని పలుకుట మరియు దుఆలలో అత్యుత్తమమైనది "అల్-హందులిల్లాహ్" (సకల స్తోత్రములు కేవలం అల్లాహ్ కొరకే) అని పలుకుట". [ప్రామాణికమైనది]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అల్లాహ్ యొక్క ధ్యానంలో (స్మరణ వాక్యాలలో) అత్యుత్తమమైనది "లా ఇలాహ

ఇల్లల్లాహ్” అనడం అని తెలియ జేస్తున్నారు. దాని అర్థము ‘నిజ ఆరాధ్యుడు, అన్ని ఆరాధనలకు ఏకైక అర్హుడు కేవలం అల్లాహ్ మాత్రమే’ అని. ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వేడుకోలు వచనాలలో అత్యుత్తమమైనది “అల్ హందులిల్లాహ్” అనడం అని తెలియ జేస్తున్నారు. దాని అర్థం సకల ప్రశంసలు, సకల స్తోత్రము, సకల కృతజ్ఞతలు కేవలం అల్లాహ్ కే శోభిస్తాయి అని. ఈ వాక్యము ‘దాత, ప్రధాత, ప్రసాదించేవాడు పరమ పవిత్రుడైన అల్లాహ్ మాత్రమే’ అనే భావాన్ని గుర్తింపజేస్తుంది. ఆయనకు చెందిన గుణగణాలలో ఆయన సంపూర్ణుడు అనే విషయం తెలియ జేస్తున్నది.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇందులో, వీలైనంత ఎక్కువగా “లా ఇలాహ ఇల్లల్లాహ్” అనే తౌహీద్ వాక్యంతో అల్లాహ్ ను స్మరించాలనే ప్రోత్సాహం ఉన్నది మరియు దుఆలలో ఎక్కువగా అల్లాహ్ యొక్క ఘనతను కీర్తించాలనే ప్రోత్సాహం ఉన్నది.

(3567)

(342) – عن خَوْلَةَ بِنْتَ حَكِيمٍ السُّلَمِيَّةَ قَالَتْ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «مَنْ نَزَلَ مَنْزِلًا ثُمَّ قَالَ: أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ، لَمْ يَضُرَّهُ شَيْءٌ حَتَّى يَرْتَحِلَ مِنْ مَنْزِلِهِ ذَلِكَ». [صحيح] - [رواه مسلم]

(342) – ఖౌలహ్ బింత్ హకీం అస్సులమియ్యహ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: "ఎవరైనా ఏదైనా ప్రదేశములో ఆగినపుడు, "అఊజు బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్" (నేను అల్లాహ్ యొక్క పరిపూర్ణ వాక్కుల ద్వారా ఆయన సృష్టించిన వాటి కీడు నుండి ఆయన శరణు కోరుతున్నాను) అని పలికినట్లయితే, అతడు ఆ ప్రదేశము నుండి వెడలి పోనంత వరకు అతనికి ఏదీ (ఏ విషయమూ) హాని కలిగించజాలదు". [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్ ను - మనిషి భూమిపై ఎక్కడికి వెళ్ళినా, ఏ ప్రదేశానికి వెళ్ళినా అతడు విరామం కోసం ఆగితే, తనకు కీడు జరుగుతుందని భయపడే ప్రతి విషయము నుండి, ఆ కీడును పారద్రోలే ఉత్తమమైన రక్షణ, ఉత్తమమైన శరణు వైపునకు మార్గదర్శకత్వం చేస్తున్నారు – అది ఏదైనా ప్రయాణములో ఎక్కడైనా ఆగడం కావచ్చు లేదా ఏదైనా ప్రదేశానికి విహార యాత్రగా వెళ్ళి ఉండవచ్చు లేదా మరింకేదైనా ప్రయాణం కావచ్చు; అతడు అల్లాహ్ యొక్క ఎటువంటి లోపము, ఎటువంటి దోషము, కొరత (తక్కువదనం) లేని వాక్కుల ద్వారా, ఆ వాక్కుల ఘనత ద్వారా, వాటి శుభాల ద్వారా, వాటి అమితమైన ప్రయోజనం

ద్వారా – కీడు కలిగిన ఉన్న సృష్ఠితాల ప్రతి కీడు నుండి, అతనికి హాని కలిగించే ప్రతి విషయము నుండి, అతడు ఆ ప్రదేశములో ఆగినంత కాలము, అతడు ఆ ప్రదేశమునుండి పూర్తిగా వెడలిపోనంత వరకు క్షేమంగా ఉండేందుకు గాను అల్లాహ్ యొక్క రక్షణ, ఆయన శరణు కొరకు వేడుకోవాలి.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. శరణు వేడుకొనుట అనేది కూడా ఒక ఆరాధనే - సర్వ శక్తి మంతుడు, సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఏ పేర్లు లేక ఆయన యొక్క ఏ గుణగణాలతో వేడుకుంటున్నామనే దాని గురించి కాదు.
2. అల్లాహ్ యొక్క వాక్కు ద్వారా ఆయన శరణు వేడుకొనుట అనుమతించబడిన విషయమే; ఎందుకంటే అది (అల్లాహ్ యొక్క వాక్కు) ఆయన శుభలక్షణాలు, గుణగణాలకు (అస్సిఫాత్ నకు) సంబంధించిన విషయము. అది మిగతా సృష్ఠితాల వలే ఒక సృష్ఠితము (సృష్టించబడినది) కాదు. కనుక అల్లాహ్ యొక్క వాక్కు ద్వారా శరణు వేడుకొనుట అనేది, సృష్ఠితాలను శరణు వేడుకొనుట వంటిది కాదు; సృష్ఠితాలను శరణు వేడుకొనుట షిర్క్ అవుతుంది.
3. ఇందులో వేడుకోలు (అల్లాహ్ ను వేడుకొనుట) యొక్క ఘనత

మరియు అందులోని శుభాల గురించి తెలుస్తున్నది.

4. అల్లాహ్ యొక్క ధ్యానము మరియు ఆయన్ను వేడుకొనుట ద్వారా దాసుడు తన చుట్టూ ఒక రక్షణ కోట నిర్మించుకొనుట అనేది చెడు, కీడు మరియు హాని మొదలైన వాటి నుండి తనను తాను రక్షించుకునే మార్గాలలో ఒకటి.
5. అల్లాహ్ ను వదిలి లేదా అల్లాహ్ ను గాక మరింకెవరినైనా, అంటే ఉదాహరణకు జిన్నులు, మాంత్రికులు, బాబాలు మొదలైన వారిని వేడుకొనుట, వారి శరణు అర్థించుట అనేది చెల్లదు.
6. అలా గాక ఇంటి వద్ద ఉన్నవారిని లేక ప్రయాణములో ఉన్న వారిని మన కొరకు (అల్లాహ్ ను) ప్రార్థించమని (దుఆ చేయమని) కోరుట సమంజసమే.

(5932)

(343) – عَنْ أَبِي حُمَيْدٍ أَوْ عَنْ أَبِي أُسَيْدٍ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: «إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَقُلِ: اللَّهُمَّ افْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِكَ، وَإِذَا خَرَجَ فَلْيَقُلِ: اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِكَ». [صحيح] - [رواه مسلم]

(343) – అబీ ఉసైద్ ఉల్లేఖించిన హదీసును అబీ హుమైద్ ఇలా తెలిపినారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎప్పుడైనా, మీలో ఎవరైనా మస్జిదులోనికి ప్రవేశిస్తే అతడు ఇలా పలకాలి "అల్లాహుమ్మఫ్'తహ్ లీ అబ్వాబ రహ్మతిక" (ఓ అల్లాహ్! నా

కొరకు నీ కరుణాకటాక్షముల ద్వారములను తెరువుము); అలాగే మస్జిదు నుండి బయటకు వెళ్ళునపుడు అతడు ఇలా పలకాలి "అల్లాహుమ్మ! ఇన్నీ అస్అలుక మిన్ ఫద్'లిక" (ఓ అల్లాహ్! నేను నీ శుభాలలో నుండి నా కొరకు ప్రసాదించమని నిన్ను వేడుకుంటున్నాను)." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిదులోనికి ప్రవేశించే ముందు పలుకవలసిన దుఆ (అల్లాహుమ్మఫ్'తహ్ లీ అబ్వాబ రహ్మాతిక) వైపునకు ముస్లిం సమాజాన్ని మార్గదర్శనం చేస్తున్నారు. అతడు మస్జిదులోనికి ఆరాధన (ఇబాదత్) కొరకు ప్రవేశించడానికి ముందు అతడు తన ప్రభువు యొక్క కరుణ కొరకు దువా చేస్తున్నాడు. అలాగే అతడు మస్జిదు నుండి బయటకు వెళ్ళాలని నిర్ణయించుకున్నపుడు పలుకవలసిన దుఆ (అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫజ్'లిక) వైపునకు మార్గదర్శనం చేస్తున్నారు. ఆ దుఆ పలుకడం ద్వారా అతడు తనకు ధర్మబద్ధమైన ఉపాధి కొరకు, అందులో అల్లాహ్ యొక్క అనుగ్రహాన్ని, దయను, కనికరాన్ని ప్రసాదించమని వేడుకుంటున్నాడు.

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఈ హదీసులో తెలుపబడిన దుఆలు మస్జిదులోనికి

ప్రవేశించునపుడు మరియు మస్జిదు నుండి బయటకు వచ్చునపుడు పలుకుట అభిలషణీయము (ముస్తహబ్).

2. మస్జిదులోనికి ప్రవేశించునపుడు కరుణ కొరకు మరియు బయటకు వచ్చునపుడు అనుగ్రహం మరియు దయ కొరకు వేడుకొనుట ఈ దుఆల యొక్క ప్రత్యేకత: మస్జిదులోనికి ప్రవేశించు వ్యక్తి తన సృష్టికర్తను ఆరాధించుట కొరకు ప్రవేశిస్తాడు. ఆ ఆరాధనలు (ఇబాదత్'లు) అతడిని తన ప్రభువు దగ్గరికి చేరుస్తాయి, ఆయన అతడిని స్వర్గానికి చేరువ చేస్తాడు. కనుక తన ఆరాధనలు స్వీకరించి తనను కరుణించమని ప్రార్థించుట సరియైనదే. అలాగే మస్జిదు నుండి బయటకు వచ్చే వ్యక్తి బయట ప్రపంచములోనికి ప్రవేశిస్తాడు. అందులో అతడు తన ఉపాధి కొరకు కష్టపడి పనిచేయవలసి వస్తుంది. కనుక ధర్మబద్ధమైన ఉపాధి సంపాదన కొరకు తనను అనుగ్రహించమని, తనపై దయ చూపమని దుఆ చేయడం ఆ సందర్భములో సరియైనదే.

3. ఆ దుఆలు మస్జిదులోనికి ప్రవేశించునపుడు మరియు మస్జిదు నుండి బయటకు వచ్చునపుడు చేయ వలసి ఉన్నది.

(65092)

(344) – عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رضي الله عنهما أَنَّهُ سَمِعَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: «إِذَا دَخَلَ الرَّجُلُ بَيْتَهُ، فَذَكَرَ اللهَ عِنْدَ دُخُولِهِ وَعِنْدَ طَعَامِهِ، قَالَ الشَّيْطَانُ: لَا مَبِيتَ لَكُمْ، وَلَا عَشَاءَ، وَإِذَا دَخَلَ، فَلَمْ يَذْكُرِ اللهَ عِنْدَ دُخُولِهِ، قَالَ الشَّيْطَانُ: أَدْرَكْتُمُ الْمَبِيتَ، وَإِذَا لَمْ يَذْكُرِ اللهَ عِنْدَ طَعَامِهِ، قَالَ: أَدْرَكْتُمُ الْمَبِيتَ وَالْعَشَاءَ». [صحيح] - [رواه مسلم]

(344) – జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను. "ఒక వ్యక్తి తన ఇంటి లోనికి ప్రవేశిస్తే, ప్రవేశించే ముందు మరియు భోజనం చేయడానికి ముందు అల్లాహ్ నామాన్ని స్మరించినట్లయితే – షైతాను ఇలా అంటాడు "ఈ రాత్రి గడపడానికి మీకు స్థలమూ లేదు మరియు తినడానికి భోజనమూ లేదు". మరియు (ఆ వ్యక్తి) ఇంటిలోనికి ప్రవేశిస్తే, ప్రవేశించడానికి ముందు అల్లాహ్ నామాన్ని స్మరించనట్లయితే షైతాను ఇలా అంటాడు "రాత్రి గడపాడానికి స్థలం దొరికింది"; మరియు (ఆ వ్యక్తి) భోజనం తినడానికి ముందు అల్లాహ్ నామాన్ని స్మరించనట్లయితే, (షైతాను) ఇలా అంటాడు "రాత్రి గడపడానికి స్థలమూ మరియు భోజనమూ రెండూ దొరికాయి." [దృఢమైనది] - [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

వివరణ:

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఇంటిలో

ప్రవేశించడానికి ముందు మరియు భోజనం తినుట ప్రారంభించడానికి ముందు అల్లాహ్ పేరును స్మరించమని ఆదేశిస్తున్నారు. అల్లాహ్ పేరును స్మరించుట అంటే ఇంటిలో ప్రవేశించుటకు ముందు, మరియు భోజనం తినుట ప్రారంభించుటకు ముందు "బిస్మిల్లాహ్" అని పలుకుట. అపుడు షైతాను తన అనుచరులతో ఇలా అంటాడు: "మీకు ఈ ఇంటిలో రాత్రి గడిపే అవకాశం గానీ భోజనం చేసే అవకాశం గానీ లేవు; ఈ ఇంటి యజమాని అల్లాహ్ పేరును స్మరించుట ద్వారా మీనుండి తనను తాను రక్షించుకున్నాడు." మరియు ఒకవేళ ఆ వ్యక్తి ఇంటిలోనికి ప్రవేశించినపుడు, ప్రవేశించడానికి ముందు అల్లాహ్ పేరును స్మరించకపోయినా, భోజనం తినుట ప్రారంభించడానికి ముందు అల్లహ్ పేరును స్మరించకపోయినా, షైతాను తన అనుచరులతో ఇలా అంటాడు: "ఈ ఇంటిలో రాత్రి గడపడానికి, భోజనం చేయడానికి అవకాశం దొరికింది."

హదీస్ నుండి పొందే ప్రయోజనాలు:

1. ఇంటిలో ప్రవేశించడానికి ముందు మరియు ఆహారం తినుట ప్రారంభించడానికి ముందు అల్లాహ్ పేరు స్మరించుట అనేది అత్యంత అభిలషణీయమైన ఆచరణాలలో ఒకటి. సర్వోన్నతుడైన అల్లాహ్ పేరును స్మరించకపోతే షైతాను ఆ ఇళ్ళలో రాత్రి గడుపుతాడు ఆ ఇళ్ళలో నివసించే వారి ఆహారాన్ని తింటాడు.

2. ఆదాము కుమారుని ఆచరణలను, అతని వ్యవహారాలను, అతని ప్రవర్తనను షైతాను గమనిస్తూ ఉంటాడు. ఒకవేళ అతడు అల్లాహ్ ను స్మరించుటలో అలసత్వం వహిస్తే, లేక అల్లాహ్ ను స్మరించే విషయం లో అతడు అజాగ్రత్తలో పడిపోతే, షైతాను అతడి నుండి తనకు కావలసినది ఏమిటో రాబట్టుకుంటాడు.
3. కనుక అల్లాహ్ యొక్క స్మరణ షైతాన్'ను పారద్రోలుతుంది.
4. ప్రతి షైతానుకు అనుయాయులున్నారు, సహాయకులు ఉన్నారు. వారు అతడి (షైతాను యొక్క) మాటలను, వార్తలను, ఆదేశాలను సంతోషంతో వింటారు, మరియు అనుసరిస్తారు.

(3037)

Table of Contents

తొలి పలుకులు.....2

నిశ్చయంగా ఆచరణల యొక్క ప్రతిఫలం వాటి సంకల్పాలపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ దానినే పొందుతారు, దేని కొరకైతే వారు సంకల్పించినారో.....5

"ఎవరైనా మా ఈ విషయములో (ఇస్లాంలో), దానికి చెందని ఏదైనా విషయాన్ని ప్రవేశ పెట్టినట్లయితే అది తిరస్కరించబడుతుంది 8

ఇస్లాం అంటే, నీవు అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు ఎవరూ లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన సందేశహరుడు అని సాక్ష్యమిచ్చుట, సలాహ్'ను (నమాజును) స్థాపించుట, జకాతు చెల్లించుట, రమదాన్ మాసములో ఉపవాసాలు ఉండుట మరియు తగిన స్తోమత ఉంటే (కాబా) గృహానికి తీర్థయాత్ర చేయుట 11

"ఇస్లాం (మూలస్తంభముల వంటి) ఐదు విషయాలపై నిర్మితమై ఉన్నది 20

"నిశ్చయంగా దాసులపై అల్లాహ్ యొక్క హక్కు ఏమిటంటే, దాసులు ఆయనను మాత్రమే ఆరాధించాలి మరియు ఎవరినీ ఆయనకు సాటి కల్పించరాదు. అలాగే అల్లాహ్ పై దాసుల యొక్క హక్కు ఏమిటంటే, ఎవరైతే అల్లాహ్ కు ఎవరినీ సాటి కల్పించరో, అల్లాహ్ అలాంటి వారిని శిక్షించరాదు.....23

ఎవరైతే "సత్యపూర్వకముగా తన సంపూర్ణ హృదయముతో 'లా ఇలాహ ఇల్లల్లాహ్, వ అన్న ముహమ్మద రసూలుల్లాహ్' (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు) సాక్ష్యమిస్తాడో, అల్లాహ్ నరకాగ్నిని అతనిపై నిషేధిస్తాడు.....26

"ఎవరైతే "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు) అని ఉచ్చరిస్తాడో, మరియు అల్లాహ్ తప్ప

ఆరాధించబడే ప్రతిదానినీ నిరసిస్తాడో (అవిశ్వసిస్తాడో), అతని సంపద, మరియు అతని రక్తము (మిగతా విశ్వాసుల కొరకు) హరాం (నిషేధము) అవుతాయి. అతని లెక్క, పత్రము అల్లాహ్ వద్ద ఉంటుంది (అల్లాహ్ చూసుకుంటాడు అని అర్థము)..... 31

అల్లాహ్ కు ఎవరినీ లేక దేనినీ సాటి కల్పించని స్థితిలో ఎవరైతే మరణిస్తారో వారు స్వర్గములోనికి ప్రవేశిస్తారు. మరియు ఎవరైతే ఆయనకు సాటి కల్పిస్తున్న స్థితిలో మరణిస్తారో వారు నరకం లోనికి ప్రవేశిస్తారు.....34

ఎవరైతే అల్లాహ్ ను గాక ఇంకెవరినైనా అల్లాహ్ కు సాటి కల్పిస్తూ వేడుకుంటాడో, మరియు ఆ విధానం పైనే మరణిస్తాడో అతడు నరకాగ్ని లోనికి ప్రవేశిస్తాడు.....36

నిశ్చయంగా నీవు ఇప్పుడు గ్రంథావహులైన జాతి (ప్రజల) వద్దకు వెళుతున్నావు. వారి వద్దకు చేరినపుడు "అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన సందేశహరుడు".....38

తీర్పు దినమునాడు నా మధ్యవర్తిత్వాన్ని పొందే (నా సిఫారసు పొందే) ఆ అదృష్టవంతుడు ఎవరంటే – "లా ఇలాహ ఇల్లల్లాహ్" (నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, కేవలం అల్లాహ్ తప్ప) అని ఎవరైతే నిష్కల్మషంగా, హృదయపూర్వకంగా పలుకుతాడో అతడు.....42

"విశ్వాసము డెబ్భై శాఖలు కలిగి ఉంటుంది లేదా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా 60 శాఖలు కలిగి ఉంటుంది (అన్నారు). వాటిలో అత్యుత్తమమైనది "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హుడైన నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు); మరియు అన్నింటికన్నా చివరిది (తక్కువ స్థాయి శాఖ) ప్రజలు నడిచే దారి నుండి ప్రమాదకరమైన దానిని తొలగించుట.....45

"నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాను: "(ఓ ప్రవక్తా!) అల్లాహ్ వద్ద అన్నింటికన్నా ఘోరమైన పాపము ఏది?"; దానికి ఆయన "అల్లాహ్'యే నిన్ను సృష్టించినప్పటికీ (నీ సృష్టికర్త అయినప్పటికీ)

.....48

'సాటి కల్పించబడే వారందరికన్నా నేను అత్యంత స్వయం సమృద్ధుడను. సహాయకునిగా, సహ్యోగిగా ఎవరినీ కలిగి ఉండవలసిన అవసరం లేని వాడను. కనుక ఎవరైనా ఏదైనా ఆచరణ ఆచరించి, అందులో ఇతరులతో నాకు సాటి కల్పించినట్లయితే , అతడిని,అతడు సాటి కల్పించిన వాటిని నేను వదిలి వేస్తాను..... 51

"నా ఉమ్మత్ (ముస్లిం సమాజం) లోని ప్రతి ఒక్కరూ స్వర్గంలోనికి ప్రవేశిస్తారు, ఎవరైతే నిరాకరిస్తారో వారు తప్ప 53

"మరియం కుమారుడైన ఈసా అలైహిస్సలాం ను క్రైస్తవులు (హద్దుమీరి) కీర్తించిన విధంగా, నా ప్రశంసలో అతిశయం చేయకండి. నిశ్చయంగా నేను ఆయన (అల్లాహ్) దాసుడను. కనుక నన్ను 'అల్లాహ్ యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు' అని మాత్రమే అనండి 55

"మీ సంతానము కంటే, మీ తల్లిదండ్రుల కంటే మరియు ప్రజలందరి కంటే నేను మీకు అత్యంత ప్రియమైన వాడిని కానంతవరకు మీరు పరిపూర్ణ (Perfect) విశ్వాసాన్ని పొందజాలరు."..... 57

"నేను మీతో ప్రస్తావించని దాని గురించి అనవసరంగా నన్ను అడగవద్దు. నిశ్చయంగా, మీకు పూర్వం ఉన్న వారిని నాశనం చేసింది చాలా ప్రశ్నలు అడగడమే మరియు తమ ప్రవక్తలతో విభేదించడమే 60

"నా నుండి ఇతరులకు చేరవేయండి, అది ఒక్క వాక్యమైనా సరే. ఇస్రాయీలు సంతతి వారి నుండి కూడా ఉల్లేఖించండి, అందులో అభ్యంతరము ఏమీ లేదు. (అయితే తెలుసుకోండి) ఎవరైతే ఉద్దేశ్యపూర్వకంగా నాకు అబద్దాలను అంటగడతాడో, అతడు తన స్థానాన్ని నరకాగ్నిలో స్థిర పరుచుకున్నట్లే 65

"జాగ్రత్త! రాబోయే కాలంలో ఒక వ్యక్తికి నా హదీసు చేరుతుంది. అతడు తన పడక మీద జారగిలబడి కూర్చుని ఇలా అంటాడు "మీకూ మాకూ మధ్యన అల్లాహ్ గ్రంథం ఉన్నది.....67

క్రైస్తవులు మరియు యూదులపై అల్లాహ్ యొక్క శాపము ఉండుగాక, వారు తమ ప్రవక్తల సమాధులను మస్జిదుగా (ఆరాధనా గృహాలుగా) చేసుకున్నారు 70

“ఓ అల్లాహ్! నా సమాధిని (పూజించబడే) ఒక విగ్రహం.....73

“మీ ఇళ్ళను సమాధుల మాదిరి కానివ్వకండి. మరియు నా సమాధిని ఉత్సవ ప్రదేశంగా చేయకండి మరియు నాపై అల్లాహ్ అశీస్సుల కొరకు ప్రార్థించండి (నాపై దరూద్ పఠించండి), మీరెక్కడ ఉన్నా అది నన్ను చేరుతుంది” 75

అది ఎటువంటి జాతి అంటే – తమలో ధర్మపరాయణుడైన ఒక దాసుడు చనిపోయినా, లేక ఒక ధర్మపరాయణుడైన వ్యక్తి చనిపోయినా వారు అతని సమాధిపై ఒక ఆరాధనా గృహాన్ని (దేవాలయాన్ని) నిర్మించి.....78

నేను మీలో నుండి ఎవరినైనా నా ఆప్తమిత్రునిగా చేసుకున్నాను అనే విషయం నుండి నన్ను నేను అల్లాహ్ ముందు విముక్తుణ్ణి చేసుకుంటున్నాను. ఎందుకంటే ఏ విధంగానైతే అల్లాహ్ ఇబ్రాహీం అలైహిస్సలాం ను తన ఆప్తమిత్రునిగా (ఖలీల్ గా) తీసుకున్నాడో, నన్ను కూడా అల్లాహ్ తన ఆప్తమిత్రునిగా తీసుకున్నాడు 81

“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఏ ఆదేశాలతో ఇక్కడికి పంపినారో, అవే ఆదేశాలతో నిన్ను కూడా పంపనా! ఏ చిత్రపటాన్నైనా, ప్రతిమ, బొమ్మ, శిల్పము మొదలైన వాటిని చెరిపి వేయకుండా, తొలగించకుండా వదలకు, అలాగే ఎత్తుగా నిర్మించిన లేదా ఏదైనా కట్టడం నిర్మించి ఉన్న ఏ సమాధిని కూడా నేలమట్టం చేయకుండా వదలకు.” ..84

“శకునములను విశ్వసించుట ‘షిర్క్’ (బహుదైవారాధన); శకునములను విశ్వసించుట ‘షిర్క్’; శకునములను విశ్వసించుట ‘షిర్క్’ అని మూడు సార్లు అన్నారు. మరియు మనలో ప్రతి ఒక్కరూ దానిని ఎంతో కొంత అనుభవించిన వారమే; అయితే సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ తనపై ఉంచిన భరోసా ద్వారా దానిని తొలగిస్తాడు.” 86

"ఎవరైతే శకునాల కొరకు చూస్తాడో లేదా తన కొరకు ఏవైనా శకునాల భావార్థాన్ని (వ్యాఖ్యానాన్ని, తాత్పర్యాన్ని) తెలుసు కోవాలనుకుంటాడో; లేదా ఎవరైతే జోస్యము చెబుతాడో లేదా తన కొరకు జోస్యము చెప్పించుకుంటాడో; లేదా ఎవరైతే చేతబడి చేస్తాడో, లేక చేతబడి చేయిస్తాడో; అలాంటి వాడు మాలోని వాడు కాడు.....89

"(అల్లాహ్ అనుమతి లేకుండా వ్యాపించే) ఏ "అద్వా" (అంటువ్యాధి) లేదు, అలాగే ఏ "తియరహ్" (అపశకునము) లేదు; అయితే "అల్ ఫా'ల్" ను (మంచి శకునాన్ని) నేను ఇష్టపడతాను". ఆయన వద్ద ఉన్న వారు ప్రశ్నించారు "అల్ ఫా'ల్" అంటే ఏమిటి?" అని. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఒక మంచి మాట" అన్నారు." 93

మీ ప్రభువు ఏమని అన్నాడో తెలుసా?" దానికి వారు "అల్లాహ్'కు మరియు ఆయన సందేశహరునికే తెలుసును" అని జవాబిచ్చారు. దానికి ఆయన "అల్లాహ్ ఇలా అన్నాడు "నా దాసులలో కొంతమంది నన్ను విశ్వసిస్తూ (విశ్వాసులుగా) ఈనాటి ఉదయంలోనికి ప్రవేశించినారు, మరియు మరికొందరు అవిశ్వాసులుగా ప్రవేశించినారు 96

"ఎవరైతే తాయత్తును వేలాడదీసుకుంటారో, నిశ్చయంగా అతడు 'షిర్క్'నకు (బహుదైవారాధనకు) పాల్పడినట్లే." 100

"నిశ్చయంగా చేతబడి (మంత్రతంత్రాలు), తాయెత్తులు, వశీకరణ మొదలైనవన్నీ బహుదైవారాధనలే" 102

"ఏదైనా విషయం గురించి ప్రశ్నించడానికి ఎవరైతే జ్యోతిష్కుని వద్దకు వెళతారో మరియు అతడు చెప్పిన దానిని విశ్వసిస్తారో – నలభై దినముల పాటు అతని నమాజులు స్వీకరించబడవు." 106

"ఎవరైతే అల్లాహ్ పేరున గాక మరింకెవరి పేరుతో ప్రమాణం చేస్తారో, నిశ్చయంగా వారు అవిశ్వానికి పాల్పడినట్లే లేదా అల్లాహ్ కు సాటి కల్పించినట్లే" 108

"ఎవరైతే "అమానహ్" (నమ్మకం, విశ్వాసం మొదలైన విషయాల) పై

ప్రమాణం చేస్తారో, అతడు మాలోని వాడు కాడు." 111

అల్లాహ్ సాక్షిగా – అల్లాహ్ దయతలిచినట్లయితే (ఇన్ షా అల్లాహ్) – ఎప్పుడు ప్రమాణం చేసినా, ప్రమాణం చేసిన దాని కంటే మరో విషయం శుభప్రదంగా కనిపిస్తే, నేను ప్రమాణం చేసిన దాని కొరకు పరిహారం చెల్లించి, ఆ శుభప్రదమైన విషయాన్నే ఎన్నుకుంటాను."..... 112

" 'అల్లాహ్ కోరిన విధంగా మరియు ఫలాన ఆయన కోరిన విధంగా' అని అనకండి; దానికి బదులు 'అల్లాహ్ కోరిన విధంగా తరువాత ఫలాన ఆయన కోరిన విధంగా' అని అనండి."..... 116

మహ్'మూద్ ఇబ్న్ లబీద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "నిశ్చయంగా మీ విషములో నేను భయపడే విషయం ఏమిటంటే – మీరు చిన్న షిర్క్ కు పాల్పడతారేమోనని." అక్కడ ఉన్న వారు ఇలా ప్రశ్నించారు "చిన్న షిర్క్ అంటే ఏమిటి ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం?" దానికి ఆయన " 119

"ఎవరైనా మరొక వ్యక్తిపై "ఫుసూఖ్" (దుష్టత్వము) నింద మోపితే (అంటే ఆ వ్యక్తి "ఫాసిఖ్" (దుష్టుడు) అని నింద మోపితే), లేక అతనిపై "కుఫ్ర్" (సత్యతిరస్కారపు) నింద మోపితే (అంటే అతడు 'కాఫిర్' (సత్యతిరస్కారి) అని నింద మోపితే) – ఒకవేళ నింద మోపబడిన ఆ సహచరుడు వాస్తవానికి అటువంటి వాడు కాకపోతే – అది ఆ నింద మోపిన వాని వైపునకే తిరిగి వస్తుంది." 122

"ప్రజలలో రెండు విషయాలు 'కుఫ్ర్' (అవిశ్వాసము) యొక్క చిహ్నాలుగా ఉన్నాయి - వంశావళిని కించపరచడం, ఎవరైనా చనిపోయినపుడు ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టడం."..... 125

"సమాధులపై కూర్చోకండి మరియు సమాధులకు అభిముఖముగా (సమాధి తన ఎదురుగా ఉండేలా) నమాజు ఆచరించకండి." 127

"కుక్క మరియు చిత్రపటం ఉన్న ఇంటిలోనికి దైవదూతలు ప్రవేశించరు."

.....128

“తమ వెంట కుక్కను తీసుకు వెళుతున్న ప్రయాణీకుల సమూహాన్ని, మరియు (తమ జంతువుల మెడలో) గంట కలిగిన ఉన్న ప్రయాణీకుల సమూహాన్ని దైవదూతలు అనుసరించరు.” 131

“మీలో ఎవరి దగ్గరికైనా షైతాను వచ్చి “ఫలానా, ఫలానా దానినెవరు సృష్టించినాడు, ఫలానా, ఫలానా దానినెవరు సృష్టించినాడు” అని ప్రశ్నిస్తాడు. చివరికి “మరి నీ ప్రభువును (అల్లాహ్’ను) ఎవరు సృష్టించినాడు” అంటాడు. మీలో ఎవరైనా ఈ పరిస్థితిని ఎదుర్కొంటే, అల్లాహ్ యొక్క రక్షణ అర్థించాలి మరియు దాని నుండి దూరం కావాలి”.....133

‘ఎవరైతే నా వలీ పట్ల (వలీ – ధర్మనిష్టాపరుడైన అల్లాహ్ యొక్క దాసుడు) శత్రుత్వం వహిస్తాడో నేను అతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నేను ఏదైతే అతనిపై ‘ఫర్జ్’ చేసినానో అది నాకు అత్యంత ఇష్టమైనది; నా దాసుడు దాని ద్వారా తప్ప నాకు చేరువ కాలేడు 135

అల్లాహ్ కు భయపడండి, మరియు ఒకవేళ మీపై ఒక హబషీయుడిని (బానిసను) అధికారిగా నియమించినా సరే ఆయనను అనుసరించండి. నా తరువాత మీలో జీవించి ఉన్న వారు తీవ్రమైన విబేధాలు చూస్తారు. కనుక నా సున్నత్’ను మరియు సన్మార్గగాములైన ఖలీఫాల (ఖులాఫా అర్రాషిదీన్ అల్ మహిదియ్యీన్ ల) సున్నత్’ను అంటిపెట్టుకుని ఉండండి 140

“ఎవరైతే విధేయత నుండి తొలగిపోయి, జమాఅత్ నుండి వేరై వెళ్ళిపోయినట్లయితే, తరువాత అతడు అదే స్థితిలో చనిపోతే, అతని చావు ‘జాహిలియ్యహ్’ కాలము (ఇస్లాంకు పూర్వపు అజ్ఞాన కాలము) నాటి చావుతో సమానము.....144

“అల్లాహ్ అధికార పదవిలో నియమించిన ఎవరైనా సరే, తాను చనిపోయే దినమున, తన అధికారము క్రింద ఉన్న వారిని మోసం చేస్తున్న స్థితిలో చనిపోతే, అటువంటి వానికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించినాడు” 148

సమీప భవిష్యత్తులో మీపై అమీరులు (పాలకులు) వస్తారు. మీరు వారిని

(వారి మంచి పనుల కారణంగా) ఇష్టపడనూ వచ్చు, లేదా (వారి దురాచరణల కారణంగా) వారిని ఇష్టపడకపోనూ వచ్చు. ఎవరైతే పాలకుని దురాచరణలను, దుర్మార్గాలను (అవి పునరావృతం కాకుండా ఉండాలని) అతని దృష్టికి తీసుకు వెళతాడో, (తీర్పు దినమున) అతడు తనను తాను రక్షించుకున్నవాడు అవుతాడు. మరియు ఎవరైతే (పాలకుని దృష్టికి తీసుకు వెళ్ళేటంత శక్తి, ధైర్యము లేక) అతని దుర్మార్గాలను మనసులో అసహ్యించుకుంటాడో (తీర్పు దినమున) అతడు శాంతిని పొందుతాడు. అయితే ఎవరైతే పాలకుని దుర్మార్గాలను ఆమోదిస్తాడో, మరియు వాటిని తాను కూడా ఆచరిస్తాడో – తీర్పు దినము నాడు నాశనమై పోతాడు.”. 150

“నా తరువాత అత్యంత స్వార్థపరత్వము, మరియు మీరు ఇష్టపడని ఎన్నో విషయాలను చూస్తారు.” అపుడు అక్కడ ఉన్నవారు “మరి (అటువంటి పరిస్థుతులలో) మా కొరకు మీ ఆదేశము ఏమిటి ఓ ప్రవక్తా ?” అని అడిగారు. దానికి ఆయన “మీ విధులను నిర్వర్తించండి, మీ హక్కుల కొరకు అల్లాహ్ ను ప్రార్థించండి” అన్నారు.”..... 154

“మీలో ప్రతి ఒక్కరు సంరక్షకుడు మరియు ప్రతి ఒక్కరూ తన వ్యక్తుల పట్ల బాధ్యత వహిస్తారు..... 156

“ఓ అల్లాహ్! నా ఉమ్మత్ కు (సమాజానికి) సంబంధించిన ఏ విషయములోనైనా ఎవరికైనా అధికారాన్ని ఇచ్చినట్లయితే, అతడు దాని ద్వారా ప్రజలను కష్టాలకు, కఠిన పరిస్థితులకు గురిచేస్తే, నీవు కూడా అతడిని కారిన్యానికి గురి చేయి. మరియు నా ఉమ్మత్ కు సంబంధించిన ఏ విషయములోనైనా ఎవరికైనా అధికారాన్ని ఇచ్చినట్లయితే, అతడు (ప్రజలను కష్టాలపాలు చేయకుండా) ప్రజలతో దయతో, కరుణతో స్నేహపూర్వకంగా ఉన్నట్లయితే, నీవు కూడా అతనిపై కృపతో, దయతో, అనుగ్రహముతో ఉండు”..... 159

“ధర్మము ఒక నిష్కల్మషమైన బోధన, ఉపదేశం” 161

కనుక అస్పష్టమైన (ముతషాబిహాత్) ఆయతులను అనుసరించే వారిని గనుక నీవు చూసినట్లయితే, అటువంటి వారికి అల్లాహ్ ఒక పేరునిచ్చినాడు

(హృదయాలలో వక్రత ఉన్నవారు అని). వారి పట్ల జాగ్రత్తగా ఉండు ... 165

"మీలో ఎవరైనా చెడును చూసినట్లయితే, దానిని అతడు చేతితో ఆపాలి, ఒకవేళ అలా చేయగలిగే సమర్థత లేనట్లయితే, దానిని అతడు నోటితో ఆపాలి, ఒకవేళ అలా ఆపగలిగే సమర్థత కూడా లేనట్లైయితే దానిని అతడు తన మనసుతో ఆపని చేయాలి; అది విశ్వాసము యొక్క అత్యంత బలహీన స్థాయి..... 172

అల్లాహ్ నిర్దేశించిన హద్దులలో నిలిచి ఉండేవారి, మరియు వాటి లోపలే ఉండిపోయేవారి ఉపమానం ఓడపై (ఎక్కే ముందు పై అంతస్థులో ఎవరు ఉండాలి అని) లాటరీ వేయువాని వంటిది. అలా కొందరు ఓడ పై అంతస్థులో ఉంటారు, కొందరు ఓడ క్రింది అంతస్థులో ఉంటారు 175

"ఎవరైతే సన్మార్గం వైపునకు ఆహ్వానిస్తాడో, అతనికి – ఆ మార్గాన్ని అనుసరించిన వారి పుణ్యమును పోలినంత పుణ్యము లభిస్తుంది; (ఆ మార్గమును అనుసరించిన) వారి పుణ్యములలో ఏ మాత్రమూ తక్కువ చేయబడదు..... 178

ఎవరైతే ఒక మంచి వైపునకు మార్గదర్శకం చేస్తారో, అతనికి ఆ మంచి పనిని ఆచరించిన వానితో సమానంగా ప్రతిఫలం లభిస్తుంది 181

ఎందుకంటే అల్లాహ్ సాక్షిగా, మీ ద్వారా ఒక వ్యక్తిని కూడా అల్లాహ్ సన్మార్గానికి (ఇస్లాం వైపునకు) నడిపిస్తే, అది మీ కొరకు ఎర్రని ఒంటెల కన్నా మేలు" అన్నారు." 184

ఎవరైనా ఏదైనా జాతి వారిని అనుకరించినట్లయితే వారు అందులోని వారే అయిపోతారు 189

"మనిషి తన సన్నిహిత మిత్రుని ధర్మాన్ని (అంటే మార్గాలు, విధానాలు మరియు మర్యాదలు) అనుసరిస్తాడు. కాబట్టి, మీలో ప్రతి ఒక్కరూ తన సన్నిహిత మిత్రునిగా ఎవరిని తీసుకోవాలో అనే విషయంలో జాగ్రత్త వహించాలి."..... 192

"రాత్రింబవళ్ళు ఎక్కడెక్కడి వరకు చేరుకుంటాయో అక్కడి వరకు

నిశ్చయంగా ఈ విషయం (ఇస్లాం) చేరుకుంటుంది. అది పల్లె గానీ లేదా పట్టణం గానీ లేదా ఎడారి గానీ, అల్లాహ్ ఏ ఒక్క ఇంటినీ విడిచి పెట్టకుండా ఈ ధర్మాన్ని (ఇస్లాంను) ప్రవేశింపజేస్తాడు 193

"ఎవరి చేతిలోనైతే ఈ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలు ఉన్నాయో, ఆయన సాక్షిగా, ఈ జాతిలో (ఈ మానవ జాతిలో) అది యూదుల జాతి గాని, మరియు క్రైస్తవుల జాతి గానీ ఎవరైతే నా గురించి విని కూడా నేను ఏ సందేశముతో అయితే పంపబడినానో దానిని విశ్వసించకుండానే చనిపోతాడో, అతడు తప్పకుండా నరకవాసులలో ఒకడు అవుతాడు." 196

"ఓ ప్రజలారా! ధర్మములో హద్దులు మీరకండి. నిశ్చయంగా ధర్మములో హద్దులు మీరినందుకే మీ పూర్వికులు నాశనం అయినారు." 199

"(ధర్మం విషయంలో) 'హద్దుమీరేవారు నాశనమయ్యారు 201

"యూదులు అల్లాహ్ ఆగ్రహానికి గురియైన వారు; మరియు క్రైస్తవులు మార్గభ్రష్ఠులైన వారు" 203

"ఆకాశాలనూ మరియు భూమినీ సృష్ఠించడానికి యాభై వేల సంవత్సరాలకు పూర్వమే అల్లాహ్ సృష్టితాలన్నింటి భవితవ్యాన్ని రాసి ఉంచినాడు 204

"సత్యసంధుడూ, అత్యంత విశ్వసనీయుడూ అయిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో ఇలా అన్నారు "మీలో ప్రతి ఒక్కరి సృష్టి అతడి తల్లి గర్భములో నలభై దినములు, నలభై రాత్రులు (అతడి శరీరానికి కావలసిన వాటిని) సమీకరించడం ద్వారా జరుగుతుంది 206

"మీలో (ప్రతి) ఒకరికి స్వర్గము అతని కాలి చెప్పు యొక్క తోలుపట్ట కంటే దగ్గరగా ఉన్నది, అలాగే నరకము కూడా దాని మాదిరిగానే (అతనికి దగ్గరగా) ఉన్నది" 211

"నరకము కోరికలు, వ్యామోహముల నడుమ ఉన్నది మరియు స్వర్గము కష్టము, ప్రయాసల నడుమ ఉన్నది" 212

"అల్లాహ్ స్వర్గమును మరియు నరకమును సృష్టించినపుడు, జిబ్రయీల్ అలైహిస్సలాం 214

"మీ ఈ (ప్రపంచపు) అగ్ని, నరకాగ్ని యొక్క డెబ్భై భాగాలలో ఒకటి . 219

"అల్లాహ్ భూమిని ఒడిసి పట్టుకుంటాడు; ఆకాశాలను చుట్టచుట్టి (దానిని కూడా) తన కుడి చేతిలో పెట్టుకుంటాడు. అప్పుడు ఆయన ఇలా అంటాడు "నేనే రారాజును, భూమిపై (రాజరికం చేసిన) రాజులు ఏరీ, ఎక్కడున్నారు?" 221

పునరుత్థాన దినాన అల్లాహ్ వద్ద అతి కఠినమైన శిక్ష, సృష్టి కర్తగా (ఆయన చేసే పనిని) ఆయనను అనుకరించే వారికి ఉంటుంది..... 222

"ఎవరి చేతిలోనైతే నా ప్రాణమున్నదో, ఆయన సాక్షిగా – త్వరలో మరియం కుమారుడు (ఈసా అలైహిస్సలాం) ఒక ధర్మబద్ధుడైన న్యాయమూర్తిగా మీ మధ్యకు (భువి నుండి) దిగివస్తాడు. అతడు శిలువను విరిచేస్తాడు; పందిని చంపుతాడు; మరియు జిజియాను ఎత్తివేస్తాడు; అప్పుడు సంపద ఎంత పుష్కలంగా ఉంటుందంటే, ఎవరూ దానిని స్వీకరించరు."..... 225

(ఓ చిన్నాన్నా!) 'అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు' అనండి (చాలు). తీర్పు దినమున దాని ద్వారా నేను మీ కొరకు సాక్ష్యము పలుకుతాను..... 227

"నా నీటి తొట్టి (ఎంత పెద్దది అంటే) దాని రెండు అంచుల మధ్య దూరం ఒక నెల ప్రయాణమంత ఉంటుంది. దాని నీరు పాల కన్నా తెల్లనైనవి; దాని సువాసన కస్తూరీ గంధము కన్న మధురమైనది..... 230

"(తీర్పు దినమున) మృత్యువు నల్లని తల, తెల్లని శరీరం కలిగిన ఒక గొర్రెపోతు రూపంలో తీసుకు రాబడుతుంది 232

"మీరు అల్లాహ్ పై 'తవక్కల్' (భరోసా) ఉంచవలసిన విధంగా 'తవక్కల్' కలిగి ఉంటే, ఆయన పక్షులకు ప్రసాదించిన విధంగా మీకూ రిజ్'ఖ్ ను (ఉపాధిని) ప్రసాదిస్తాడు. అవి ఉదయం తమ గూళ్ళ నుండి ఆకలితో బయలు దేరుతాయి, సాయంత్రం నిండిన పొట్టలతో సంతృప్తిగా తిరిగి

వస్తాయి.” 236

“వాహనం పై సవారీ అయి ఉన్న వాడు, పాదచారునికి సలాం చేయాలి; పాదచారుడు కూర్చుని ఉన్నవానికి సలాం చేయాలి; కొద్దిమంది ఉన్న సమూహం, ఎక్కువమంది ఉన్న సమూహానికి సలాం చేయాలి.” 239

ఓ నా దాసులారా! నేను ‘జుల్మ్’ను (దౌర్జన్యం, హింస, పీడన, అన్యాయము మొ.) నాపై నేను నిషేధించుకున్నాను మరియు ‘జుల్మ్’ను మీ మధ్యన కూడా నిషేధించాను. కనుక మీరు ఒకరిపైనొకరు ‘జుల్మ్’నకు పాల్పడకండి 241

“దౌర్జన్యము, అణచివేతలకు పాల్పడుట పట్ల జాగ్రత్తగా ఉండండి; ఎందుకంటే నిశ్చయంగా దౌర్జన్యము, అణచివేతలు ప్రళయదినమునాడు పొరలు కలిగిన అంధకారమై నిలుస్తుంది; పిసినారితనం పట్ల జాగ్రత్తగా ఉండండి, నిశ్చయంగా పిసినారితనం మీకు పూర్వం గతించిన వారిని నాశనం చేసింది 248

“నిశ్చయంగా అల్లాహ్ దుష్టునికి, దౌర్జన్యపరునికి (వెంటనే శిక్షించక) కొంత గడువునిస్తాడు. అయితే, ఆయన అతడిని పట్టుకున్నపుడు, ఇక అతడిని విడిచిపెట్టడు 250

నిశ్చయంగా అల్లాహ్ మంచి పనులను గురించి, మరియు చెడు పనులను గురించి నమోదు చేసినాడు. తరువాత దానిని గురించి ఇలా విశదీకరించినాడు – ఎవరైతే ఏదైనా మంచి పని చేయాలని సంకల్పించుకుంటాడో, మరి ఏదైనా కారణం వలన దానిని చేయలేక పోతాడో, అల్లాహ్ తన వద్ద, అతడి కొరకు ఆ మంచి పని సంపూర్ణంగా చేసినట్లు వ్రాస్తాడు మరియు ఎవరైతే మంచి పని చేయాలని నిర్ణయించుకుని, ఆ పనిని చేస్తాడో, అల్లాహ్ తనవద్ద అతడి కొరకు పది నుండి మొదలుకుని ఏడు వందల రెట్లు ఎక్కువగా మంచి పనులు చేసినట్లు, ఇంకా దానికంటే కూడా ఎక్కువగా చేసినట్లు వ్రాస్తాడు. మరియు ఎవరైతే ఏదైనా చెడు పని చేయాలని సంకల్పించు కుంటాడో మరియు దానిని చేయకుండా ఉండి పోతాడో, అల్లాహ్ తన వద్ద అతడి కొరకు ఒక మంచి పని సంపూర్ణంగా

చేసినట్టు వ్రాస్తాడు. మరియు ఎవరైతే చెడు పని చేయాలని సంకల్పించుకుని ఆ పని చేస్తాడో, అల్లాహ్ తనవద్ద అతడి కొరకు ఒక చెడు పని చేసినట్లుగా వ్రాస్తాడు..... 253

ఎవరైతే ఇస్లాంలో సత్కార్యాలు చేస్తారో వారు జాహిలియ్యహ్ కాలములో చేసిన వాటిలో దేనికీ జవాబుదారులుగా పట్టుకోబడరు. మరియు ఎవరైతే ఇస్లాంలో చెడుకు (పాపపు పనులకు) పాల్పడుతారో వారు తమ పూర్వపు మరియు ప్రస్తుత జీవితపు పాపపు పనులకు జవాబు దారులుగా పట్టుకోబడతారు" అన్నారు..... 256

నిశ్చయంగా నీవు ఏమి చెబుతున్నావో అదీ, మరియు దేని వైపునకు ఆహ్వానిస్తున్నావో ఆ విషయమూ ఉత్తమమైనవి. మరి నిశ్చయంగా మేము చేసిన దానికి పరిహారము ఏమైనా ఉన్నదని నీవు మాకు తెలుప గలవా? 258

నీవు నీ పూర్వపు మంచిపనులతో సహా ఇస్లాంను స్వీకరించినావు" అన్నారు..... 261

"ఒక మంచి పనికి (సత్కార్యమునకు) సంబంధించి విశ్వాసికి అల్లాహ్ ఎప్పుడూ అన్యాయం చేయడు. ఆ మంచి పని కొరకు ఆయన అతడికి (విశ్వాసికి) ఈ ప్రపంచములో ప్రసాదిస్తాడు, మరియు పరలోకములోనూ దాని ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు..... 263

"ఓ ఆదం కుమారుడా! నీవు నన్ను వేడుకుని, నన్ను అర్థించినంత కాలం, నా నుండి నీవు ఆశించినంత కాలం, నీలో ఏదైతే ఉన్నదో దానిని నేను క్షమిస్తాను మరియు దానిని నేను పట్టించుకోను 265

నా దాసుడు ఒకడు పాపపు పని చేసినాడు. తరువాత ఇలా వేడుకున్నాడు "ఓ అల్లాహ్, నా ఈ పాపాన్ని క్షమించు 269

"ఎవరైనా పాపపు పనికి పాల్పడితే, అతడు లేచి నిలబడి, తనను తాను పరిశుద్ధ పరుచుకుని, నమాజును ఆచరించి, అల్లాహ్ యొక్క క్షమాభిక్షను అర్థించినట్లయితే, అల్లాహ్ అతడిని తప్పక క్షమిస్తాడు 274

"నిశ్చయంగా సర్వశక్తిమంతుడు, సర్వోత్కృష్టుడు అయిన అల్లాహ్ (ప్రతి) రాత్రి తన చేతిని ముందుకు చాచుతాడు, పగటిపూట పాపానికి ఒడిగట్టినవాడు పశ్చాత్తాప పడుటకు గాను; మరియు (ప్రతి) పగలు తన చేతిని ముందుకు చాచుతాడు, రాత్రి పూట పాపము చేసినవాడు పశ్చాత్తాప పడుటకు గాను; ఇలా సూర్యుడు పడమటి నుండి ఉదయించే వరకు జరుగుతుంది." 277

"మన ప్రభువు పరమ పవిత్రుడు, సర్వోన్నతుడైన అల్లాహ్ ప్రతి రాత్రి మూడవ భాగమున అన్నింటి కంటే క్రింది ఆకాశానికి దిగి వచ్చి..... 280

"నిశ్చయంగా 'హలాల్' ఏమిటో (ఏమి అనుమతించ బడినదో) స్పష్టం చేయబడినది మరియు నిశ్చయంగా 'హరామ్' ఏమిటో (ఏమి నిషేధించబడినదో) స్పష్టం చేయబడినది..... 281

"నా సహాబాలను అవమానించకండి (వారి పట్ల అవమానకరంగా మాట్లాడకండి), మీలో ఎవరైనా ఉహుద్ కొండంత బంగారాన్ని ఖర్చు చేసినా, అది వారిలో (సహాబాలలో) ఒకరు ఖర్చు చేసిన 'ముద్' లేక కనీసం 'ముద్'లో సగం అంత దానికి కూడా సమానం కాదు." 285

ఓ పిల్లవాడా! నేను నీకు కొన్ని పదాలు నేర్పుతాను (వాటిని బాగా గుర్తుంచుకో) - అల్లాహ్ పట్ల జాగరూకుడవై, భయభక్తులు కలిగి ఉండు, అల్లాహ్ నిన్ను రక్షిస్తాడు, అల్లాహ్ పట్ల జాగరూకుడవై, భయభక్తులు కలిగి ఉండు, అల్లాహ్ ను నీవు నీ ఎదురుగా కనుగొంటావు, ఒకవేళ ఏమైనా కోరుకోవాలంటే, కేవలం అల్లాహ్ నే కోరుకో, ఒకవేళ ఏమైనా సహాయం అర్థించవలసి వస్తే, కేవలం అల్లాహ్ నే సహాయం కొరకు వేడుకో 287

నేను మిమ్మల్ని తప్ప మరింకెవరినీ ప్రశ్నించ వలసిన అవసరం లేని విధంగా – నాకు ఇస్లాం ను గురించి బోధించండి." దానికి ఆయన ఇలా అన్నారు: "నేను అల్లాహ్ ను విశ్వసించాను" అని (మనస్ఫూర్తిగా) పలుకు; మరియు దానిపై స్థిరంగా ఉండు." 291

"విశ్వాసులు పరస్పరం ఒకరిపట్ల ఒకరు కరుణ కలిగి ఉండే విషయములోనూ, పరస్పరం మక్కువ, అభిమానం కలిగి ఉండే

విషములోనూ, పరస్పర సానుభూతి చూపుకునే విషయములోనూ – వారంతా ఒకే శరీరం లాంటి వారు. శరీరంలో ఏదైనా అంగానికి బాధ కలిగితే మిగతా శరీరం మొత్తం నిద్రలేమితో, జ్వరంతో బాధపడుతుంది." 294

"ఎవరైతే ఉత్తమ రీతిలో ఉదూ చేస్తాడో అతని పాపాలు అతని శరీరం నుండి బయటకు వెళ్ళిపోతాయి, చివరికి అతని గోళ్ళ క్రింద నుండి కూడా బయటకు వెళ్ళిపోతాయి." 295

"సముద్రపు నీరు పరిశుద్ధమైనది, మరియు చనిపోయిన సముద్రపు జంతువులు తినుటకు అనుమతించబడినవి." 297

"ఆ నీరు ఒకవేళ "ఖుల్లతైన్"లకు (రెండు పెద్ద కుండల నిండుగా ఉన్న నీటికి) సమానంగా ఉంటే అది మాలిన్యాన్ని గ్రహించదు." 300

"మీరు కాలకృత్యములు తీర్చుకొనుటకు ఏదైనా ప్రదేశానికి (మరుగుదొడ్డికి) వెళ్ళినట్లయితే మీరు ఖిబ్లాహ్ వైపునకు మీ ముఖాన్ని గానీ లేక వీపును గానీ చేయకండి; తూర్పు వైపునకు గానీ లేదా పడమర వైపునకు గానీ చేయండి" 302

"మీలో ఎవరు కూడా మూత్రవిసర్జన చేయునపుడు పురుషాంగాన్ని కుడి చేతితో పట్టుకోకండి, మలవిసర్జన తరువాత శుభ్ర పరుచుకోవడానికి కుడి చేతిని ఉపయోగించకండి, అలాగే (ఆహారపు లేదా నీటి) పాత్ర లోనికి ఊదకండి." 304

"మీలో ఎవరైనా ఒకవేళ నిద్ర నుంచి లేచినట్లయితే అతడు నీటితో ముక్కును మూడు సార్లు శుభ్రపరుచుకోవాలి, ఎందుకంటే షైతాను అతని ముక్కుపుటాలపై రాత్రి గడుపుతాడు కనుక." 305

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్నానం చేసినా, లేక 'గుస్ల్' చేసినా ఒక 'సా' నుండి ఐదు 'ముద్' ల నీళ్ళతో చేసేవారు. ఉదూ కేవలం ఒక 'ముద్' నీళ్ళతో చేసేవారు 307

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా చిన్న హదస్ స్థితిలో

(తప్పనిసరిగా వుదూ చేయవలసిన అశుద్ధ స్థితిలో) ఉన్నట్లయితే, వారు వుదూ చేయనంత వరకు అల్లాహ్ వారి సలాహ్ ను (నమాజును) స్వీకరించడు." 310

"ఒక వ్యక్తి ఉదూ చేసి, ఒక గోరు పరిమాణంలో ఉన్న ఒక చిన్న భాగాన్ని తన పాదంలో కడగకుండా వదిలివేసాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని చూసి ఇలా అన్నారు: "వెళ్ళు, వెళ్ళి నీ ఉదూను సక్రమంగా ఆచరించు". అతడు మళ్ళీ ఉదూ చేసి సలాహ్ ఆచరించినాడు." 311

"నరకాగ్ని కారణంగా ఈ మడమలకు నాశనం (కాచుకుని) ఉన్నది; వెళ్ళి పూర్తిగా (ఏ లోపమూ లేకుండా) వుదూ చేయండి." 314

"ప్రతి సలాహ్' కొరకు (నమాజు కొరకు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజు చేసేవారు 316

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజు చేయునపుడు శరీరభాగాలను ఒక్కొక్కసారే కడిగినారు." 318

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వుజు చేయునపుడు తన శరీరభాగాలను రెండు-రెండు సార్లు కడిగినారు." 319

ఎవరైతే నేను చేసిన విధంగా వుజు చేసి, తరువాత నిలబడి, రెండు రకాతుల నమాజును ఖుషూతో అంటే ఆ రకాతులలో తన మనసు, తన ఆలోచనలు ఎటూ పోకుండా, నమాజుపైనే నిలిపి ఆచరిస్తాడో, అతడి పూర్వపు పాపాలు క్షమించి వేయబడతాయి 320

"మీలో ఎవరైనా, ఎప్పుడైనా వుజు చేసినపుడు అతడు ముక్కులోనికి నీరు ఎక్కించి, శుభ్రంగా చీదివేయాలి; కాలకృత్యాలు తీర్చుకొనునపుడు ఎవరైనా తన జననేంద్రియాలను చిన్నచిన్న రాళ్లతో శుభ్రపరుచు కునేట్లయితే అతడు బేసి సంఖ్యలో వాటిని ఉపయోగించాలి 325

వీటిలో ఉన్నవారు శిక్షించబడుచున్నారు; కానీ పెద్ద పాపము చేసినందుకు కాదు. వారిలో ఒకడు మూత్రము (తనపై చిందుట) నుండి తనను తాను రక్షించుకునేవాడు కాడు, రెండవ వాడు జనుల పట్ల అపవాదులు ప్రచారం

చేస్తూ ఉండేవాడు..... 328

కాలకృత్యములు తీర్చుకొనుటకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరుగుదొడ్డిలోనికి ప్రవేశించడానికి ముందు ఈ విధంగా పలికేవారు: “అల్లాహుమ్మ, ఇన్నీ అఊజుబిక మినల్ ఖుబుసి, వల్ ఖబాఇసి” (ఓ అల్లాహ్ దుష్టత్వానికి పాల్పడే ఆడ మరియు మగ శక్తులనుండి (ఆడ మరియు మగ పైతానుల నుండి) నీ రక్షణ కోరుతున్నాను)..... 330

“ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యస్థలము (బహిర్భూమి, మరుగుదొడ్డి) నుండి బయటకు వచ్చినపుడు ఇలా అనేవారు “గుఫ్రానక” (ఓ అల్లాహ్! నాకు నీ క్షమాపణ ప్రసాదించు).”..... 332

“సివాక్ (పంటిపుల్ల) నోటిని శుభ్రపరుస్తుంది మరియు ప్రభువు (అయిన అల్లాహ్) ను ప్రసన్నుడిని చేస్తుంది 333

“రాత్రిపూట ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్ర నుండి లేచినట్లయితే, వారు ‘సివాక్’ తో (పందోము పుల్లతో) పళ్ళను శుభ్రపరుచుకునేవారు.” 334

“నేను ముస్లిములపై ఎక్కువ భారం వేస్తున్నానేమో అనే సందేహం లేకపోయినట్లయితే (జుబైర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన ఇదే హదీసులో “....నా ఉమ్మత్’పై ఎక్కువ భారం వేస్తున్నానేమో” అనే పదాలు ఉన్నాయి) నిశ్చయంగా ప్రతి నమాజు సమయాన ‘సివాక్’ (పలుదోము పుల్ల) వాడమని ఆదేశించి ఉండేవాడిని.”..... 336

“ప్రతి ఏడు దినములలో (కనీసం) ఒక దినమున (వారానికొకసారి) తల మరియు శరీరమును (శుభ్రముగా) కడుగుతూ (తల) స్నానము చేయుట ప్రతి ముస్లిము పై విధి.”..... 338

“మనిషి సహజత్వ ప్రక్రియలలో ఐదు విషయాలు ఇమిడి ఉన్నాయి: అవి సుంతీ, నాభి క్రింది భాగములోని వెంట్రుకలను తొలగించుట, మీసములను కత్తిరించుట (కురచగా చేయుట), (చేతి వేళ్ళ మరియు కాలి వేళ్ళ) గోళ్ళు కత్తిరించుట మరియు చంకలలోని వెంట్రుకలు తొలగించుట.” 341

“నాకు తరుచూ ‘స్ఖలన పూర్వ ద్రవం’ (వీర్య స్ఖలనానికి పూర్వము పురుషాంగం నుండి విడుదలయ్యే ఒక రకమైన ద్రవం) విడుదలవుతూ ఉంటుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె నా భార్య కావడంతో, ఈ విషయాన్ని గురించి వారిని ప్రశ్నించడానికి నాకు సిగ్గు అనిపించేది. కనుక నేను మిద్దాం ఇబ్న్ అల్ అస్వద్’ను దానిని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రశ్నించమని అడిగాను. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు “అతడు తన పురుషాంగాన్ని కడుక్కొని (తరువాత) వుదూ చేయాలి..... 343

“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ‘జనాబత్’ స్థితి నుండి గుసుల్ (స్నానం) చేయునపుడు ముందుగా తన రెండు చేతులను కడుక్కునేవారు, తరువాత సలాహ్ కొరకు (నమాజు కొరకు) చేయు విధంగా వుదూ చేసేవారు, తరువాత సంపూర్ణంగా స్నానం చేసేవారు 346

“నీవు నీ రెండు చేతులతో ఇలా చేస్తే సరిపోయేది” అని ఆయన తన రెండు చేతులను భూమిపై ఒకసారి చరిచినారు, తరువాత తన ఎడమ చేతితో కుడి చేతి వెనుక భాగాన్ని, అలాగే కుడి చేతితో ఎడమ చేతి వెనుక భాగాన్ని, తరువాత ముఖాన్ని మసాహ్ చేసినారు..... 348

వాటిని అలాగే ఉండనివ్వు (ఓ ముఘీరహ్), నేను వాటిని (పూర్తిగా) వుదూ చేసుకున్న తరువాత కాళ్ళకు తొడిగినాను..... 351

అది ఒక రక్తనాళము. సాధారణంగా బహిష్టు ఎన్ని దినముల కొరకు ఉంటుందో అన్ని దినములు సలాహ్ కు దూరంగా ఉండు. ఆ తరువాత గుసుల్ చేసి నమాజులను ఆచరించు.” 354

“మీలో ఎవరైనా కడుపులో అసౌకర్యంగా ఉన్న కారణంగా వాయువు విడుదల అయ్యిందేమోననే సందేహానికి గురైతే, అతడు మస్జిదును వదిలి వెళ్ళరాదు – (గాలి విడుదలైన) శబ్దం వింటే లేదా ఆ దుర్వాసన గమనిస్తే తప్ప.”..... 357

“..... 359

"ముఅజ్జిన్ (మస్జిద్ లో అజాన్ పలుకు వ్యక్తి) "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్" అని పలికినపుడు మీలో ఎవరైతే "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్" అని పలుకుతాడో..... 361

"ముఅజ్జిన్ అజాన్ పలుకుతున్నపుడు మీరు విన్నట్లయితే, అతను పలుకునట్లుగానే మీరూ పలకండి, తరువాత నాపై శాంతి మరియు శుభాలకొరకు ప్రార్థించండి (దరూద్ పఠించండి)..... 365

"ముఅజ్జిన్ ఇచ్చిన అజాన్ విన్నపుడు, ఎవరైతే "అష్'హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, వ అన్న ముహమ్మదన్ అబ్దుహు, వ రసూలుహు; రదీతు బిల్లాహి రబ్బన్, వ బి ముహమ్మదిన్ రసూలన్, వ బిల్ ఇస్లామి దీనన్" (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు అని, ఆయనకు సాటిగానీ, భాగస్వామి గానీ ఎవరూ లేరు అని, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన దాసుడు మరియు ఆయన సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను; నేను అల్లాహ్ ను నా ప్రభువుగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన సందేశహరునిగా మరియు ఇస్లాంను ధర్మంగా అంగీకరిస్తున్నాను, మరియు అందుకు సంతోషిస్తున్నాను) అని పలుకుతాడో అతని పాపాలు క్షమించి వేయబడతాయి." 369

"ఎవరైతే అజాన్ (నమాజు కొరకు ఇవ్వబడే పిలుపు) విన్న తరువాత ఈ పలుకులు "అల్లాహుమ్మ, రబ్బహాదిహిద్దా'వతిత్తామ్మహ్, వస్సలాతిల్ ఖాఇమహ్, ఆతి ముహమ్మదన్ అల్'వసీలత, వల్ ఫజీలత, వబ్'అథ్'హు మఖామన్ మహ్'మూదన్ అల్లదీ వ అద్'తహు" (ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ పిలుపునకు మరియు స్థాపించబడబోయే ఈ నిత్య నమాజు పిలుపునకు ఓ ప్రభువా! దయచేసి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు (తీర్పు దినమున) స్వర్గంలో ఆయనకు తప్ప మరెవరికీ లభించని అత్యున్నత స్థానమును మరియు ఆధిక్యతను ప్రసాదించు, మరియు (తీర్పు దినమున) నీవు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు వాగ్దానం చేసిన స్వర్గంలో శ్రేష్ఠమైన మరియు మరియు అత్యున్నతమైన స్థానానికి ఆయన

సల్లల్లాహు అలైహి వసల్లంను పంపు) అని పలుకుతాడో తీర్పు దినమున అతనికి నా మధ్యవర్తిత్వం ఖచ్చితంగా లభిస్తుంది..... 372

"అదాన్ (నమాజు కొరకు ఇవ్వబడే పిలుపు) మరియు అఖామత్ (నమాజు ప్రారంభం కాబోతున్నదని తెలియజేసే పిలుపు) ఈ రెండింటికి మధ్య చేసే దుఆ రద్దు చేయబడదు."..... 377

నీకు అదాన్ వినబడుతుందా?" అని ప్రశ్నించారు. దానికి అతడు "అవును" అని జవాబిచ్చాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అయితే దానికి (అనుగుణంగా) స్పందించు" అన్నారు (మస్జిదుకు వచ్చి నమాజు ఆచరించు)"..... 379

"ఒకవేళ మీలో ఎవరి ఇంటి ముంగిట అయినా ఒక నది పారుతూ ఉండి, అందులో అతడు రోజుకు ఐదు సార్లు స్నానం చేయడం ఎవరైనా చూసారా? అలా చేసిన తరువాత, అతడి ఒంటిపై ఏమైనా మలినం మిగిలి ఉంటుందా, ఏమంటారు మీరు? 381

అల్లాహ్ వద్ద అన్నింటి కన్నా ఉత్తమమమైన ఆచరణ ఏది?" అని. ఆయన ఇలా అన్నారు: "(ప్రతి) నమాజును దాని నిర్ధారిత సమయంలో ఆచరించుట"; నేను "దాని తరువాత ఏది?" అని ప్రశ్నించాను. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "తల్లిదండ్రుల పట్ల విధేయత కలిగి ఉండుట" అన్నారు; నేను "దాని తరువాత ఏది?" అని ప్రశ్నించాను. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహ్ మార్గములో జిహాదు చేయుట (పోరాడుట, శ్రమించుట) అని జవాబిచ్చారు..... 383

"ఏ ముస్లిం వ్యక్తి అయినా, సలాహ్ (నమాజు) సమయం ఆసన్నమైనపుడు పరిపూర్ణంగా ఉదూ ఆచరించి, అణకువ, వినయం కలిగి, సలాహ్'లో రుకూ (మొదలైన వాటిని) పరిపూర్ణంగా ఆచరిస్తాడో, అది అతని వల్ల అంతకు ముందు వరకు జరిగిన 'సగాయిర్' పాపాలకు (చిన్న పాపాలకు) పరిహారంగా మారుతుంది; అతడు 'కబాయిర్' పాపాలకు (పెద్ద పాపాలకు) పాల్పడనంత వరకు; మరియు ఇది అన్ని కాలాలకు వర్తిస్తుంది." 386

"పెద్ద పాపములకు దూరంగా ఉన్నట్లయితే; (ప్రతిదినము విధిగా ఆచరించే)

ఐదుపూటల నమాజులు, ఒక శుక్రవారపు నమాజు నుండి మరో శుక్రవారపు నమాజు వరకు, అలాగే ఒక రమదాన్ మాసము నుండి మరో రమదాన్ మాసము వరకు – వీటి మధ్య జరిగే చిన్నచిన్న పాపాలకు అవి పరిహారంగా మారతాయి” 388

“మీ సంతానం ఏడు సంవత్సరాల వయసులో ఉన్నపుడు సలాహ్ (నమాజు) ఆచరించమని ఆదేశించండి; పది సంవత్సరాల వయసులో (సలాహ్ ఆచరించకపోతే) వారిని దండించండి; అలాగే వారి పడకలు (ఆడపిల్లల పడకలు, మగపిల్లల పడకలు) వేరు చేయండి.” 390

“సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా ప్రకటించాడు: “నేను సలాహ్ ను (నమాజును) నాకూ మరియు నా దాసునికి మధ్య రెండు సమభాగాలుగా చేసినాను. మరియు నా దాసుని కొరకు అతడు అర్థించినది (తప్పక) ప్రసాదించబడుతుంది 391

“మనకు (విశ్వాసులకు) మరియు వారికి (అవిశ్వాసులకు) మధ్య ఉన్న ప్రమాణము (భేదము) సలాహ్ (నమాజు). ఎవరైతే సలాహ్ వదలివేసాడో అతడు అవిశ్వాసానికి పాల్పడినట్లే.” 396

“(ముస్లిం) మనిషికి మరియు బహుదైవారాధన, అవిశ్వాసములకు మధ్య వ్యత్యాసము ఏమిటంటే – సలాహ్’ను (నమాజును) వదిలివేయుట.” 397

“ఓ బిలాల్! ‘అఖామత్’ పలుకు (నమాజు ప్రారంభించుటకు ముందు ‘నమాజు ప్రారంభమవుతున్నది’ అని తెలియజేస్తూ పలుకబడే పదాలు), తద్వారా మా అందరికీ సాంత్వన కలుగజేయి.” 399

‘అల్లాహుమ్మ బాఇద్ బైనీ వబైన ఖతాయాయ కమా బాఅద్’త బైనల్ మష్రిఖి వల్ మఘ్రిబి..... 401

“నమాజు ప్రారంభించునపుడు రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన రెండు చేతులను భుజాలవరకు పైకి ఎత్తేవారు 404

“ఫాతిహతిల్ కితాబ్” (అంటే సూరహ్ అల్ ఫాతిహా) పఠించని వాని సలాహ్ (నమాజు) కాదు” (అనగా చెల్లదు, స్వీకారయోగ్యము కాదు) 407

"ఎవరి చేతిలోనైతే నా ప్రాణమున్నదో ఆయన సాక్షిగా – రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజుకు మీ అందరిలో నిశ్చయంగా నేను అత్యంత దగ్గరిగా ఉన్నాను. ఈ ప్రపంచం నుండి వెడలిపోయేటంత వరకు ఆయన నమాజు ఈ విధంగానే ఉండినది" 409

"ఏడు ఎముకలపై (ఏడు ఎముకలు భూమికి ఆనేలా) సజ్దాహ్ చేయమని నేను ఆదేశించబడ్డాను..... 412

"ప్రభువు (అల్లాహ్) తన దాసునికి అతి చేరువలో ఉండే సమయం ఏది అంటే అది రాత్రిలోని చివరి భాగము 414

"నిశ్చయంగా మీరు ఏ విధంగానైతే ఈ పూర్ణ చంద్రుడిని చూస్తున్నారో, ఆ విధంగా మీరు మీ ప్రభువును చూస్తారు; ఆయనను (కనులారా) చూడడంలో మీరు ఎటువంటి ఇబ్బందినీ ఎదుర్కొనరు 416

"ఫజ్ర్ యొక్క రెండు రకాతుల (సున్నతు) నమాజులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, (మొదటి రకాతులో) "ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్" సూరహ్'ను, (రెండవ రకాతులో) "ఖుల్ హువల్లాహు అహద్" సూరహ్'ను పఠించేవారు."..... 419

"ఎవరైతే 'బర్దైన్' నమాజులను' ఆచరిస్తారో వారు స్వర్గములోనికి ప్రవేశిస్తారు."..... 420

"ఎవరైతే ఫజ్ర్ సలాహ్'ను (ఫజ్ర్ నమాజును) ఆచరిస్తారో, వారు అల్లాహ్ రక్షణలో ఉన్నారు 422

ఎవరైతే సలాతుల్ అస్ర్ ను వదిలివేసినాడో (ఆచరించలేదో) అతని ఆచరణలు అన్నీ వృధా చేయబడతాయి."..... 424

"ఎవరైనా సలాహ్ ఆచరించవలసి ఉందన్న విషయాన్ని మరిచిపోయినట్లయితే, అతడు తనకు గుర్తుకు వచ్చిన వెంటనే ఆ సలాహ్ ను ఆచరించాలి. ఇది తప్ప దీనికి పరిహారము లేదు..... 426

"నిశ్చయంగా కపటులపై అత్యంత భారమైన నమాజులు ఇషా మరియు ఫజ్ర్ నమాజులు. వాటిలో ఏమి (శుభము దాగి) ఉన్నదో ఒకవేళ వారికి తెలిస్తే,

వారు (తమ కాళ్ళపై నడవలేక) ప్రాకుతూ రావలసి వస్తే, అలా ప్రాకుతూ అయినా వస్తారు 428

“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రుకూ నుండి తన నడుమును పైకి లేపునపుడు ఇలా పలికినారు “సమి’అల్లాహు లిమన్ హమిదహ్. 431

“(నమాజులో) రెండు సజ్దాల నడుమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు “రబ్బిగ్’ఫిర్లీ, రబ్బిగ్’ఫిర్లీ” (ఓ నా ప్రభూ! నన్ను మన్నించు, ఓ నా ప్రభూ! నన్ను క్షమించు) 433

“(నమాజులో) రెండు సజ్దాల నడుమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “అల్లాహుమ్మఘ్’ఫిర్లీ, వర్హమ్’నీ, వఆఫినీ, వహ్’దినీ, వర్జుఖ్’నీ” (ఓ అల్లాహ్ నాకు క్షమాభిక్ష ప్రసాదించు, నాపై కరుణ చూపు, నాకు ఆరోగ్యాన్ని, క్షేమాన్ని, శ్రేయస్సును ప్రసాదించు, నాకు మార్గదర్శకాన్ని ప్రసాదించు మరియు నాకు ఉపాధిని ప్రసాదించు) అని పలికేవారు.” 434

“మీరు నమాజు ఆచరించునపుడు మీ వరుసలను సవ్యంగా ఉండేలా చూసుకోవాలి. మీలో ఒకరు నాయకత్వం వహించి (ఇమామత్ వహించి) మిగతా వారికి నమాజు చదివించాలి. అతడు “అల్లాహు అక్బర్” అని తక్బీర్ పలికితేనే మీరు కూడా ‘తక్బీర్’ పలుకండి..... 436

“నా చేతిని తన రెండు చేతుల మధ్యకు తీసుకుని, ఖుర్’ఆన్ లోని సూరాను బోధించినట్లుగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ‘తషహ్హుద్’ ను నేర్పించినారు..... 445

అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ అజాబిల్ ఖబ్రి, వ మిన్ అజాబిన్నారి, వ మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి, వ మిన్ ఫిత్నతిల్ మసీహిద్దజ్జాలి 450

“అల్లాహ్ కొరకు అధికంగా సజ్దాలు చేయి; ఎందుకంటే అల్లాహ్ కొరకు చేయబడిన ప్రతి సజ్దా అతని స్థానాన్ని ఉన్నతం చేస్తుంది మరియు అతని నుండి ఒక పాపాన్ని తొలగిస్తుంది తప్ప అది వ్యర్థం కాదు..... 454

“భోజనము వడ్డించి, తయారుగా ఉన్న సమయాన సలాహ్ (నమాజు)

ఆచరించరాదు, లేదా కాలకృత్యములు తీర్చుకోవలసిన తీవ్రమైన అవసరం ఉన్నపుడు కూడా సలాహ్ (నమాజు) ఆచరించరాదు." 456

వాడి 'ఖింజబ్' అని పిలువబడే షైతాను. నీవు వాడి ప్రభావాన్ని గ్రహించినట్లయితే, వెంటనే (అ'ఊజు బిల్లాహ్ అని) అల్లాహ్ యొక్క శరణు కోరుకో, మరియు నీ ఎడమ వైపునకు 457

"ప్రజలలో అతి చెడ్డగా దొంగతనం చేసేవాడు ఎవరంటే, ఎవరైతే తన సలాహ్ ను దొంగిలిస్తాడో. అక్కడున్న వారు ప్రశ్నించారు "సలాహ్ ను ఎలా దొంగిలిస్తాడు?" దానికి ఆయన ఇలా అన్నారు "అతడు తన రుకూను సంపూర్ణంగా ఆచరించడు, మరియు తన సజ్దాహ్'లను ను సంపూర్ణంగా ఆచరించడు (త్వరత్వరగా చేస్తాడు)"..... 460

"మీలో ఎవరికీ భయం లేదా – ఒకవేళ అతడు (నమాజులో) ఇమాం కంటే ముందు తల పైకి ఎత్తితే అల్లాహ్ అతడి తలను గాడిద తలగా చేస్తాడని లేక అతడి ఆకృతిని గాడిద మాదిరిగా చేస్తాడని?" 462

"మీలో ఎవరైనా తన నమాజు లో (తన నమాజులో ఉండగా) సందేహములో పడిపోతే, తను ఎన్ని (రకాతులు) ఆచరించినాడు? మూడా, నాలుగా అతనికి తెలియకపోతే – అతడు తన సందేహాన్ని (ప్రక్కకు) విసిరేసి, ఖచ్చితంగా ఎన్ని రకాతులు పూర్తి అయినాయని విశ్వసిస్తున్నాడో, దానిపై తన నమాజు ను ఆధారం చేసుకుని పూర్తి చేయాలి; తరువాత సలాం చెప్పే ముందు (సలాంతో నమాజు పూర్తి చేసే ముందు) రెండు సజ్దాలు చేయాలి 464

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజులో పంక్తి వెనుక ఒంటరిగా నిలబడి నమాజు ఆచరించడాన్ని చూసినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని ఆ నమాజు మరలా చేయమని ఆదేశించినారు."..... 467

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు రాత్రంతా నిద్రపోయి పగటి దాకా లేవని ఒక వ్యక్తిని గురించి ప్రస్తావించడం జరిగింది. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అతని రెండు చెవులలో షైతాను మూత్రము పోసినాడు అనో

లేక అతని చెవిలో సైతాను మూత్రము పోసినాడు అనో అన్నారు." 469

"సూర్యుడు ఉదయించే దినములలో ఉత్తమమైన దినము 'శుక్రవారము' 471

"శుక్రవారము నాడు ఎవరైతే, 'జనాబత్ గుస్ల్' ఆచరించిన విధంగా తలస్నానం చేసి (నమాజు కొరకు), మొదటి ఘడియలో మస్జిదులోనికి ప్రవేశిస్తాడో అతడు (అల్లాహ్ ప్రసన్నత కొరకు) ఒక ఒంటెను 'ఖుర్బానీ' చేసిన వానితో సమానం..... 474

అల్లాహుమ్మ అంతస్సలామ్, వ మిన్కస్సలామ్, తబారక్త జల్'జలాలి వల్ ఇక్రామ్ 478

సలాహ్ (నమాజు) ముగించిన ప్రతిసారీ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ పదాలతో అల్లాహ్ యొక్క ఘనతను కొనియాడేవారు.".. 480

"ముగీరహ్ ఇబ్న్ షు'బహ్ రజియల్లాహు అన్హు ఇలా నాకు చెబుతూ నా చేత ము'ఆవియహ్ రజియల్లాహు అన్హు కు ఇలా ఒక లేఖ వ్రాయించినారు "..... 486

"ఎవరైతే (ప్రతిరోజూ విధిగా ఆచరించ వలసిన) ప్రతి నమాజు తరువాత ముప్పై మూడు సార్లు "సుబ్'హానల్లాహ్" అని, ముప్పై మూడు సార్లు "అల్'హందులిల్లాహ్" అని, ముప్పై మూడు సార్లు "అల్లాహు అక్బర్" అని ఉచ్చరిస్తాడో, అవి మొత్తం తొంభైతొమ్మిది అవుతాయి"; ఆయన ఇంకా ఇలా అన్నారు: "వాటిని "లాఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లాషరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హమ్దు, వహువ అలాకుల్లి షైఇన్ ఖదీర్" అని ఉచ్చరించి మొత్తం వందగా పూర్తి చేస్తాడో, అతని పాపాలన్నీ క్షమించివేయబడతాయి, అవి సముద్రపు నురగ అంత అధికంగా ఉన్నా సరే." 488

"విధిగా ఆచరించవలసిన ప్రతి సలాహ్ తరువాత ఎవరైతే "ఆయతుల్ కుర్సీ" పఠిస్తాడో, మరణం తప్ప, అతడిని స్వర్గములో ప్రవేశించడం నుండి ఏమీ నిషేధించదు." 492

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది రకాతులు నాకు గుర్తున్నాయి 494
"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహ్ర్ సలాహ్ కు ముందు నాలుగు (రకాతులు), మరియు ఫజ్ర్ సలాహ్'కు ముందు రెండు రకాతులు నమాజు ఆచరించడాన్ని ఎన్నడూ విడిచి పెట్టలేదు." 496
"నమాజు కొరకు ఇవ్వబడే రెండు పిలుపులకు మధ్య (అదాన్ మరియు ఇఖామత్ ల మధ్య) నమాజు ఉన్నది; నమాజు కొరకు ఇవ్వబడే రెండు పిలుపులకు మధ్య నమాజు ఉన్నది" తరువాత మూడవసారి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "ఎవరైతే చదవాలనుకుంటున్నారో వారి కొరకు" అన్నారు 497
"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరైనా మస్జిదులోనికి ప్రవేశిస్తే, అతడు కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు (తహియ్యతుల్ మస్జిద్ నమాజు) ఆచరించాలి."..... 499
"శుక్రవారము నాడు ఇమాం ఖుత్బా ప్రసంగము ఇస్తూ ఉండగా, నీవు నీ ప్రక్కన కూర్చుని ఉన్న తోటివాడిని "మౌనంగా ఉండు" అని అంటే నీవు పెద్ద పొరపాటు చేసినవాడవు అవుతావు." 500
"నిలబడి ఆచరించు, అలా చేయలేకపోతే కూర్చుని ఆచరించు, అలా కూడా చేయలేకపోతే ఒకవైపునకు తిరిగి పడుకుని ఆచరించు"..... 502
"నా ఈ మస్జిదులో ఆచరించే ఒక నమాజు, (మక్కాలోని) ఒక్క మస్జిదె హరం లో తప్ప, మరెక్కడైనా ఆచరించే నమాజు కంటే పుణ్యఫలం (అజ్ర్) లో వేయి రెట్లు ఉత్తమమైనది."..... 504
ఎవరైతే అల్లాహ్ కొరకు ఒక మస్జిదును నిర్మిస్తాడో, అల్లాహ్ అతని కొరకు స్వర్గములో దానిని పోలిన ఒక గృహాన్ని నిర్మిస్తాడు."..... 505
"బంగారము మరియు వెండి కలిగి ఉన్న సొంతదారుడు ఎవరైనా వాటి హక్కును (జకాతును) చెల్లించనట్లయితే, తీర్పు దినమున అవి పలకలుగా మార్చబడి నరకాగ్నిలో బాగా కాల్చబడతాయి..... 507
"దానము చేయుట సంపదను తగ్గించదు. ఇతరులను క్షమించే గుణం

కారణంగా అల్లాహ్ దాసుని గౌరవాన్ని పెంపొందింప జేస్తాడు మరియు ఎవరైతే కేవలం అల్లాహ్ కొరకు అణకువ, వినయం అలవర్చుకుంటాడో, అల్లాహ్ అతడి స్థానాన్ని ఉన్నతం చేస్తాడు”..... 516

“సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రకటన: “ఓ ఆదము కుమారుడా! (అల్లాహ్ మార్గములో) ఖర్చు చేయి, నీపై ఖర్చు చేయబడుతుంది (అంటే అల్లాహ్ నీపై ఖర్చు చేస్తాడు, ప్రసాదిస్తాడు అని అర్థము)..... 518

“ఎవరైనా అల్లాహ్ నుండి ప్రతిఫలాన్ని ఆశిస్తూ తన కుటుంబంపై ఖర్చు చేస్తాడో, అది అతని కొరకు (అల్లాహ్ మార్గములో చేసిన) సత్కార్యముగా నమోదు చేయబడుతుంది.” 520

“మనిషి చనిపోయినపుడు అతని ఆచరణలు ముగిసిపోతాయి; మూడు (ఆచరణలు) తప్ప: కొనసాగుతూ ఉండే దానము; ప్రయోజనకరమైన జ్ఞానము; అతని కొరకు దుఆ చేసే ధార్మికుడైన కుమారుడు.” 522

“బంగారానికి బదులుగా వెండి అక్కడికక్కడే (ఉన్న చోటునే) మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; అలాగే గోధుమలకు బదులుగా గోధుమలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; బార్లీ గింజలకు బదులుగా బార్లీ గింజలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; ఖర్జూరాలకు బదులుగా ఖర్జూరాలను అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది.” 525

“ఓ ప్రజలారా, ‘సలాం’ను (శాంతి, శుభాకాంక్షలను) వ్యాప్తి చేయండి, ఇతరులకు అన్నం పెట్టండి, బంధుత్వ సంబంధాలను కొనసాగించండి మరియు ప్రజలు నిద్రిస్తున్న వేళ ‘ఖియాముల్లైల్ ప్రార్థనలు’ (రాత్రి ప్రార్థనలు) చేయండి మరియు మీరు శాంతితో స్వర్గంలోకి ప్రవేశిస్తారు.” 531

“ఓ ప్రజలారా! నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు మరియు పరిశుద్ధమైన వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు. ప్రవక్తలకు ఆదేశించిన దానినే అల్లాహ్ విశ్వాసులకూ ఆదేశించినాడు..... 533

"ఎవరైతే, (పేదరికం కారణంగా) తీసుకున్న అప్పు తీర్చలేక పోతున్న వానికి వ్యవధినిస్తాడో లేదా ఎవరైతే అతని అప్పులో కొంత భాగాన్ని తగ్గిస్తాడో, అతడికి అల్లాహ్ తన నీడ తప్ప మరింకే నీడ ఉండని ఆ తీర్పు దినమున తన అర్ష్ (సింహాసనము) క్రింద నీడ కల్పిస్తాడు" 540

"కొనుగోలు చేసేటపుడు, అమ్మేటపుడు మరియు అప్పు తిరిగి ఇచ్చివేయమని అడిగేటపుడు మృదువుగా వ్యవహరించే వానిని అల్లాహ్ కరుణించుగాక" 542

"ఒక మనిషి ఉండేవాడు. అతడు ప్రజలకు అప్పులు ఇస్తూ ఉండేవాడు. అతడు తన సేవకునితో ఇలా అనేవాడు 'నీవు (అప్పులు వసూలు చేసే టప్పుడు) పేదరికంలో ఉన్నవాని దగ్గరకు వెళితే, అతడి అప్పును ఉపేక్షించు. బహుశా అల్లాహ్ మన పాపాలను ఉపేక్షించవచ్చు (చూసీ చూడనట్లు వదిలివేయవచ్చు) 543

"కొందరు అల్లాహ్ యొక్క సంపత్తిని న్యాయ విరుద్ధంగా (మూర్ఖంగా, లక్ష్యరహితంగా) వినియోగిస్తారు. తీర్పు దినమునాడు అటువంటి వారికి నరకాగ్నియే గతి" 545

"అల్లాహ్ ఇలా పలికినాడు: ఆదము కుమారుని ఆచరణలన్నీ అతని కొరకే, ఒక్క ఉపవాసం తప్ప; అది నాకొరకు, మరియు దానికి నేనే ప్రతిఫలాన్ని ఇస్తాను 547

"ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ, రమజాన్ నెల ఉపవాసాలు పాటిస్తారో, అతడి పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి" 553

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి పదింటిలో (పది రాత్రులలో) మిగతా సమయాలన్నింటి కంటే కూడా (ఆరాధనలో) ఎక్కువగా శ్రమించేవారు." 554

"నా మిత్రుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు మూడు విషయాల గురించి హితబోధ చేసినారు. ప్రతి నెల మూడు దినములు ఉపవాసములు

పాటించమని; రెండు రకాతులు సలాత్ అద్'దుహా ఆచరించమని; రాత్రి నిద్ర పోవడానికి ముందు విత్ర్ సలాహ్ ఆచరించమని." 556

"ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ 'లైలతుల్ ఖద్ర్' లో (రమజాన్ నెలలోని ఘనమైన రాత్రి) నమాజు ఆచరిస్తూ (అల్లాహ్ ఆరాధనలలో) గడుపుతారో అతడి పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి"..... 559

ఎవరైతే కేవలం అల్లాహ్ కొరకు హజ్ చేస్తారో, అందులో (తన భార్యతో) లైంగిక చర్యలకు మరియు అశ్లీల సంభాషణలకు, చెడు పనులకు పాల్పడడో – అతడు తన తల్లి తనకు జన్మనిచ్చిన దినము వలే తిరిగి వస్తాడు ... 561

"ఈ దినములలో చేసే సత్కార్యాలు (అంటే జిల్ హిజ్జహ్ నెల మొదటి పది దినములలో చేసే సత్కార్యాలు) మిగతా ఏ దినములలో చేసే సత్కార్యాల కన్నా కూడా అల్లాహ్'కు అత్యంత ప్రియమైనవి."..... 563

"మీ సంపదలతో, మీ ఆత్మలతో (అంటే మీ ప్రాణాలు పణంగా పెట్టి), మరియు మీ నాలుకలతో బహుదైవారాధకులతో పోరాడండి." 565

"సందేహాస్పదమైన విషయాన్ని, సందేహాస్పదం కాని దాని కొరకు (స్పష్టంగా ఉన్న దాని కొరకు) వదిలి వేయి. నిశ్చయంగా సత్యసంధత ప్రశాంతతను కలిగిస్తుంది, అసత్యం అనుమానానికి దారి తీస్తుంది" 568

"నిశ్చయంగా అల్లాహ్ నా సమాజాన్ని (ఉమ్మత్'ను) వారి మనస్సులలోనికి వచ్చే (పరిపరి విధాల) ఆలోచనల కొరకు వారిని క్షమించాడు – వారు ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టనంత వరకు, లేక వాటిని బయటకు ఉచ్చరించనంత వరకు." 570

"నిశ్చయంగా అల్లాహ్ మీ బాహ్య రూపాన్ని గానీ లేక మీ సంపదలను గానీ చూడడు. కానీ మీ హృదయాలను మరియు మీ ఆచరణలను చూస్తాడు" 573

"నిశ్చయంగా అల్లాహ్ అభిమానవంతుడు, విశ్వాసి కూడా అభిమానవంతుడే. అల్లాహ్ యొక్క అభిమానము అంటే దాసుడు అల్లాహ్

నిషేధించిన వాటికి పాల్పడుట (అనగా అల్లాహ్ యొక్క అభిమానము భంగపడినట్లు)." 575

"వినాశకరమైన ఏడు పాపముల నుండి దూరంగా ఉండండి 576

"పెద్ద పాపములలోకెల్లా అతి పెద్ద పాపములు ఏమిటో మీకు తెలుపనా? 579

"అల్-కబాయిర్ (ఘోరమైన పాపములు, పెద్ద పాపములు) ఏమిటంటే: అల్లాహ్ కు సాటి కల్పించుట (అల్లాహ్ కు సరిసమానులు చేయుట), తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపుట, హత్య చేయుట మరియు ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధపు సాక్ష్యము చెప్పుట." 583

"పునరుత్థాన దినమున తీర్పు చేయబడే మొదటి విషయం – అక్రమంగా చిందించబడిన రక్తము" (అన్యాయంగా, అధర్మంగా ఎవరినైనా చంపడం, హత్య చేయడం.) 586

ఒప్పందం కుదుర్చుకున్నవ్యక్తిని హతమార్చినవాడు (హంతకుడు) స్వర్గము యొక్క సుగంధాన్ని కూడా వాసన చూడలేడు; నిశ్చయంగా స్వర్గపు సుగంధము నలభై సంవత్సరాల (ప్రయాణపు) దూరము నుండి కూడా చూడగలిగినప్పటికీ. (ముఆహద్: ముస్లిముల రాజ్యములోనికి - తన ప్రాణానికి రక్షణ ఉంటుంది అనే ఒప్పందముపై - ప్రవేశించిన వ్యక్తి) 587

"బంధుత్వాలను త్రెంచుకునే వాడు స్వర్గంలో ప్రవేశించలేడు" 589

"ఎవరైతే తన జీవనోపాధి విస్తరించాలని, తన జీవన కాలము పొడిగించ బడాలని ఆశిస్తాడో, అతడు తన బంధువులతో సంబంధాలను నిలిపి ఉంచుకోవాలి (వాటిని సజావుగా కొనసాగించాలి)" 591

"బంధుత్వపు సంబంధాలను నిలబెట్టేవాడు అంటే తన బంధువులు చేసిన మేలుకు ప్రతిఫలం ఇచ్చేవాడని కాదు; కానీ, తనతో బంధుత్వపు బంధాన్ని తెంచుకున్న బంధువులతో సత్సంబంధాలు కొనసాగించేవాడు" 593

" 'గీబత్' (చాడీలు చెప్పుట, వ్యక్తి పరోక్షములో అతని గురించి మాట్లాడుట)

అంటే ఏమిటో తెలుసా మీకు?" ఆయన సహాబాలు "అల్లాహ్ మరియు ఆయన సందేశహరునికే బాగా తెలుసు" అన్నారు. ఆయన "('గీబత్' అంటే) మీ సోదరుని గురించి అతడు ఇష్టపడని విధంగా మాట్లాడడం" 595

"మత్తు కలిగించే ప్రతి పదార్థమూ మద్యమే అనబడుతుంది, కనుక మత్తు కలిగించే ప్రతిదీ హరామే (నిషేధించబడినదే). ఎవరైతే ప్రాపంచిక జీవితంలో మద్యము త్రాగుతూ ఉంటాడో, పశ్చాత్తాపము చెందకుండా, దానికి అలవాటు పడి ఉన్న స్థితిలోనే మరణిస్తాడో, అతడు పరలోక జీవితములో దానిని (స్వర్గపానీయాలను) త్రాగలేడు." 599

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం – ఒక తీర్పును ప్రభావితం చేసేందుకు లంచం ఇచ్చే వానిని మరియు లంచం పుచ్చుకునే వానిని – ఇద్దరినీ శపించినారు." 601

అనుమానాలకు దూరంగా ఉండండి. నిశ్చయంగా అనుమానం (మనం మాట్లాడే) మాటల్లోనే అత్యంత అసత్యమైనది, దుర్మార్గమైనది 602

"అపోహలను కల్పించేవాడు స్వర్గం లోనికి ప్రవేశించడు" 605

"నా ఉమ్మత్ మొత్తం (అల్లాహ్ చేత) క్షమించబడుతుంది; ఎవరైతే బహిరంగంగా పాపకార్యాలకు పాల్పడతారో వారు తప్ప 607

ఓ ప్రజలారా! నిశ్చయంగా అల్లాహ్ మీ నుండి జాహిలియహ్ కాలపు (ఇస్లాంకు పూర్వం ఉన్న అజ్ఞాన కాలపు) అహంకారాన్ని మరియు వారి పూర్వీకుల గురించి వారి ప్రగల్భాలను తొలగించాడు 609

"నిశ్చయంగా, అల్లాహ్ ఎక్కువగా అసహ్యించుకునే వాడు ఎవరంటే, ఎవరైతే (ప్రజలతో) విపరీతంగా జగడాలు, కలహాలు పెట్టుకుంటాడో." 612

"ఇద్దరు ముస్లిములు, కత్తులు దూసి ఒకరిపై నొకరు దాడికి దిగితే, వారిలో చంపిన వాడూ మరియు చనిపోయిన వాడూ ఇద్దరూ నరకాగ్నిలో వేయబడతారు" 613

"ఎవరైతే మనకు (విశ్వాసులకు) వ్యతిరేకంగా ఆయుధాలు ఎత్తుతాడో, వాడు మనలోని వాడు కాడు." 616

చనిపోయిన వారి పట్ల చెడుగా మాట్లాడకండి. ఎందుకంటే వారి ఆచరణల ఫలాలను వారు పొందినారు..... 618

(కోపంలో) ఒక ముస్లిం తన తోటి ముస్లిం నుండి మూడు రాత్రులకంటే ఎక్కువ దూరంగా ఉండుట అనుమతించబడలేదు. (మామూలుగా అలాంటి స్థితిలో) ఒకరినొకరు కలిసినా, ఒకరికొకరు వీపు చూపుకుని మరలి పోతారు. అయితే వారిలో ఉత్తముడు ఎవరంటే - ఎవరైతే తోటి వానికి సలాం చెప్పడంలో ముందడుగు వేస్తాడో 619

"ఎవరైతే తన రెండు దవడల మధ్య ఉన్న దాని విషయంలోనూ మరియు తన రెండు తొడల మధ్య ఉన్న దాని విషయంలోనూ నాకు హామీ ఇస్తారో, అతనికి నేను స్వర్గం యొక్క హామీ ఇస్తున్నాను"..... 621

"ఏ స్త్రీ తన భర్తతో, లేదా ఒక 'మహ్రం' తో తప్ప రెండు రోజుల సుదూర ప్రయాణంలో (ఒంటరిగా) ప్రయాణించరాదు..... 623

"స్త్రీల కంటే ఎక్కువగా మగవారికి హాని కలగజేసే ఏ 'ఫిత్నా' (ఏ పరీక్షా, ఏ విపత్తూ) నేను నా వెనుక వదిలి వెళ్ళుట లేదు" 628

"మీలో వివాహం చేసుకోగల స్థోమత కలిగిన వారు వివాహం చేసుకోవాలి. ఎందుకంటే (ఇది ఇతర మహిళలను చూడకుండా) చూపులను నిగ్రహిస్తుంది, మరియు (చట్టవిరుద్ధమైన లైంగిక సంబంధాలలో పడకుండా) మర్మాంగాలను రక్షిస్తుంది. మరియు ఎవరైనా అలా చేయలేకపోతే (వివాహం చేసుకునే స్థోమత లేకపోయినట్లైతే), అతడు ఉపవాసం ఉండాలి, ఎందుకంటే అది అతనికి రక్షణగా ఉంటుంది." 630

"నిశ్చయంగా ఈ ప్రపంచం మధురమైనది మరియు పచ్చనైనది (సుందరమైనది); మరియు నిశ్చయంగా అల్లాహ్ (మీ సమయములో) మిమ్ములను అందులో (ప్రపంచములో) వారసులుగా చేసినాడు – మీరు ఎలా వ్యవహరిస్తారో చూడడానికి. కనుక ఈ ప్రపంచం పట్ల జాగ్రత్తగా ఉండండి, మరియు స్త్రీలపట్ల కూడా జాగ్రత్తగా ఉండండి..... 632

"నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడిగాను: "ఓ

రసూలుల్లాహ్! మాలో ఎవరి భార్యకైనా అతనిపై (ఆమె భర్తపై) ఉన్న హక్కు ఏమిటీ?" అని. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "నువ్వు తిన్నపుడు ఆమెకు కూడా తినిపించు; ఆమెకు కూడా దుస్తులు ధరింపజేయి - నీవు దుస్తులు ధరించినపుడు, లేదా నీవు డబ్బు సంపాదించినపుడు; ఆమె ముఖం పై ఎపుడూ కొట్టకు; ఆమెను ఎన్నడూ అవమానించకు; ఆమెను ఇంటిలో తప్ప ఇంకెక్కడా ఆమెను నీ నుండి వేరు చేయకు." 635

"ఓ స్త్రీలారా! మీరు ఎక్కువగా దానధర్మాలు చేయండి, ఎందుకంటే నరకాగ్నివాసులలో ఎక్కువమంది స్త్రీలే ఉండడాన్ని నేను చూసాను". దానికి వారు "అలా ఎందుకు ఓ రసూలుల్లాహ్?" అని ప్రశ్నించినారు. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీరు తరుచూ శాపనార్థాలు పెడతారు, మీ భర్తలపట్ల మీరు కృతఘ్నులుగా ఉండరు; వివేకములో మరియు ధర్మములో మీకంటే ఎక్కువ కొరత కలిగిన వారిని నేను చూడలేదు, మరియు అత్యంత జాగ్రత్తగా ఉండే వివేకవంతుడైన పురుషుడుని సైతం మీలో కొందరు తప్పుదారి పట్టించగలరు" 638

ఉఖ్బహ్ ఇబ్న్ ఆమిర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: "రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "స్త్రీలు ఒంటరిగా ఉన్నపుడు వారిని కలవడం నుండి జాగ్రత్తగా ఉండండి". అది విని అన్సారులలో నుండి ఒక వ్యక్తి "మరి "హమ్'వ" (భర్త తరఫు పురుష బంధువు) ను గురించి మీరు ఏమంటారు?" అని ప్రశ్నించాడు. దానిని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "హమ్'వ" అంటే మరణమే" అన్నారు 646

"వలీ (వధువు తరఫున ఆమె సంరక్షకుడు) లేకుండా వివాహము పూర్తి కాదు" 650

"తన వలీ (సంరక్షకుల) అనుమతి లేకుండా వివాహం చేసుకున్న స్త్రీ వివాహం చెల్లదు అని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాటలను మూడుసార్లు పలికినారు. ఇంకా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఒకవేళ భర్త ఆమెతో సంభోగములో పాల్గొని ఉంటే, అతడు ఆమె

నుండి ఏదైతే పొందినాడో, అందుకు గానూ ఆమెకు వరకట్నం లభిస్తుంది. వారి మధ్య ఏదైనా వివాదం తలెత్తితే, సుల్తాన్ (అధికారంలో ఉన్న వ్యక్తి, ఆ ఇద్దరిలో) సంరక్షకుడు ఎవరూ లేని వ్యక్తికి సంరక్షకుడు అవుతాడు.". 652

"శాపగ్రస్తుడు ఎవరంటే, ఎవరైతే తన భార్యతో ఆమె ఆసనము ద్వారా (మలద్వారము) సంభోగము చేసేవాడు." 657

"(వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు) విధించుకునే షరతులలో, (మీ) సంభోగమును ఆమోదయోగ్యం (హలాల్) చేయు షరతులు నెరవేర్చుటకు అర్హమైనవి 659

"ఈ ప్రపంచము ఒక సంతోషము మరియు ఆనందము మాత్రమే. వాటిలో ఉత్తమమైనది ధర్మపరాయణురాలైన భార్య" 660

"నేను రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను (పరస్త్రీపై) అనుకోకుండా, ఆకస్మికంగా పడిన చూపును గురించి ప్రశ్నించాను. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించినారు "నీ చూపును మరల్చుకో" 662

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం రెండు నలుపు మరియు తెలుపు కొమ్ములతో కూడిన, గొర్రెలను బలిగా అర్పించారు, వీటిని ఆయన తన స్వంత చేతులతో ఖుర్బానీ చేసినారు. అపుడు, ఆయన ఇలా అన్నారు: "బిస్మిల్లాహ్, అల్లాహ్ అక్బర్!" మరియు వాటి మెడ మీద తన పాదాన్ని ఉంచినారు."..... 664

"పట్టు వస్త్రాలను లేక జరీ వస్త్రాలను ధరించకండి, వెండి లేక బంగారపు పాత్రలలో నీళ్ళు త్రాగకండి, మరియు వాటితో చేసిన పళ్ళాలలో తినకండి; ఎందుకంటే (ఈ ప్రాపంచిక జీవితంలో) అవి వారి కొరకు (అవిశ్వాసుల కొరకు); మన కొరకు పరలోక జీవితంలో ఉన్నాయి." 667

"ముగ్గురి పైనుండి (మూడు రకాల వ్యక్తులపైనుండి) కలము లేపివేయబడినది (వారిని గురించి ఏమీ నమోదు చేయదు); వారు: నిద్రిస్తున్న వ్యక్తి అతడు నిద్రనుంచి మేల్కొనేంత వరకు; యుక్త వయస్సుకు

చేరని బాలుడు/బాలిక అతడు యుక్తవయస్సుకు చేరేంతవరకు, మరియు మతిస్థిమితము కోల్పోయిన పిచ్చివాడు, అతడు తిరిగి మతిస్థిమితం పొందేంతవరకు." 669

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 'ఖజా' (అల్ ఖజా – الْقَزَعِ) చేయుటను నిషేధించినారు."..... 673

మీసాలు కత్తిరించండి మరియు గడ్డాన్ని వదిలేయండి (పెంచండి)..... 674

"ఒక పురుషుడు మరో పురుషుని 'ఔరహ్' ను చూడరాదు. మరియు ఒక స్త్రీ మరో స్త్రీ 'ఔరహ్' ను చూడరాదు 675

నిశ్చయంగా మీలో ఎవరైతే ఉత్తమ నడవడిక కలిగి ఉంటారో, వారే ఉత్తములు" 677

"విశ్వాసి తన సత్ప్రవర్తన, సభ్యత, ఉత్తమ నడవడికల ద్వారా పుష్కలంగా సలాహ్ (నమాజు) లు మరియు ఉపవాసాలు ఆచరించే వాని స్థాయిని పొందుతాడు"..... 679

"మీలో, విశ్వాసములో అత్యుత్తముడు ఎవరంటే, ఎవరైతే అత్యుత్తమమైన నడవడిక కలవాడో. అలాగే మీలో అత్యుత్తమములు ఎవరంటే, ఎవరైతే తమ స్త్రీల పట్ల ఉత్తమంగా వ్యవహరిస్తారో" 681

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను 'ఏ కారణంగా ప్రజలు ఎక్కువగా స్వర్గంలోనికి ప్రవేశింప జేయబడతారు?' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం, "అల్లాహ్ పట్ల 'తఖ్వా' (అల్లాహ్ పట్ల భయభక్తులు) కలిగి ఉండుట కారణంగా మరియు సత్ప్రవర్తన, సత్శీలము కారణంగా..... 683

"నైతిక విలువలు మరియు నైతికతకు సంబంధించినంత వరకూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జనులందరిలోనూ అత్యుత్తములు." 685

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము, శీలసంపద పూర్తిగా ఖుర్'ఆనే" అన్నారు..... 687

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుడి పార్శ్వానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు, పాదరక్షలు తొడుగుకొనుట, తలవెంట్రుకలు దువ్వుట, స్నానం చేయుట మొదలైన (ఉపయుక్తమైన) పనులన్నింటినీ కుడి వైపునుండి ప్రారంభించేవారు..... 689

"నిశ్చయంగా అల్లాహ్ ప్రతి విషయంలోనూ కారుణ్యం కలిగి ఉండాలని ఆదేశించినాడు..... 693

"నిశ్చయంగా, అల్లాహ్ వద్ద న్యాయవంతులు (గా గుర్తించబడిన వారు) , అపార కరుణామయుడు, మహోన్నతుడు, సర్వశక్తిమంతుని కుడి చేతి వైపున కాంతితో చేయబడిన ఉన్నత ఆసనాలపై ఆశీనులై ఉంటారు. ఆయన రెండు చేతులు కూడా కుడి చేతులే..... 695

"ఎవరికీ హాని తలపెట్టకండి, హాని తలపెట్టిన వానికి ప్రతీకారం చేయకండి. ఎవరైతే (ఇతరులకు) హాని తలపెడతాడో అల్లాహ్ అతడికి హాని కలుగజేస్తాడు మరియు ఎవరైతే (ఇతరుల పట్ల) కఠినంగా ఉంటాడో, అల్లాహ్ అతడి పట్ల కఠినంగా ఉంటాడు"..... 698

"ఒక మంచి సహచరుని సాంగత్యము, మరియు ఒక చెడు సహచరుని సాంగత్యముల యొక్క ఉపమానం కస్తూరి సుగంధాన్ని అమ్మువానికి, మరియు లోహకారుని (కమ్మరివాని) కొలిమి తిత్తులను ఊదు వానిని పోలి ఉన్నది..... 700

కోపం తెచ్చుకోకు..... 702

బలశాలి అంటే ఇతరులను చిత్తు చేసేవాడు కాదు. వాస్తవానికి బలశాలి అంటే ఎవరైతే కోపం కలిగినపుడు, తనను తాను అదుపులో ఉంచుకుంటాడో అతడు..... 704

"నాలుగు లక్షణాలు ఉన్నాయి, వాటిని కలిగి ఉన్నవాడు స్వచ్ఛమైన కపటుడు, మరియు వాటిలో ఒకటి ఉన్నవాడు దానిని వదులుకునే వరకు కపటత్వం యొక్క ఒక లక్షణం కలిగి ఉంటాడు: అతను మాట్లాడినప్పుడు, అతను అబద్ధం చెబుతాడు; అతను ఒడంబడిక చేసినప్పుడు, అతను

దానిని విచ్ఛిన్నం చేస్తాడు; అతను వాగ్దానం చేసినప్పుడు, అతను దానిని ఉల్లంఘిస్తాడు; మరియు అతను ఎవరితోనైనా వివాదం లోనికి దిగితే, అతను అనైతికంగా ప్రవర్తిస్తాడు." 706

"ఒక విశ్వాసి అపవాది కాజాలడు (ఇతరులపై అపవాదులు మోపు వాడు), ఇతరులను శపించడు మరియు అనైతిక చర్యలకు పాల్పడడు లేదా సిగ్గుమాలిన పనులు చేయడు." 711

'అల్ హయా' (వినయము, నమ్రత) కలిగి ఉండుట విశ్వాసములో ఒక భాగము..... 713

"ఒక వ్యక్తి తన తోటి సోదరుడిని ప్రేమిస్తున్నట్లయితే, ఆ వ్యక్తి తను ప్రేమిస్తున్న విషయాన్ని అతనికి తెలియ జేయాలి"..... 714

"ప్రతి మంచి పని పుణ్యకార్యమే"..... 716

"మానవుల శరీరంలో ప్రతి కీలు కొరకు, సూర్యుడు ఉదయించే దినాలలోని ప్రతి దినమూ, ఒక దానము (చేయవలసి) ఉంది..... 717

"పునరుత్థాన దినము నాడు, కొన్ని విషయాలను గురించి ప్రశ్నించనంత వరకు, మానవుడి కాళ్ళు అతడు నిలుచుని ఉన్నచోటు నుండి ఏమాత్రమూ కదలవు – అతడి జీవితాన్ని గురించి – అతడు దానిని ఎందులో గడిపినాడు అని; అతడి జ్ఞానాన్ని గురించి – అతడు దానిని ఏ విధంగా ఉపయోగించినాడు అని; అతడి సంపదను గురించి – ఎక్కడి నుండి సంపాదించినాడు అని, మరియు దానిని ఎక్కడ ఖర్చు చేసినాడు అని; మరియు అతడి శరీరాన్ని గురించి – అతడు దానిని ఏ విధంగా పరిసమాప్తి గావించినాడు (ఏ విధంగా ఉపయోగించినాడు) అని..... 720

"ఎవరైతే వితంతువు యొక్క మరియు అక్కరగొన్న వాని యొక్క (మిస్కీన్ యొక్క) మంచిచెడ్డలు చూసుకుంటాడో అతడు అల్లాహ్ మార్గములో జిహాదు చేసిన వానితో (అల్లాహ్ మార్గములో శ్రమించిన వానితో) సమానము." అబీ హురైరహ్ (రదియల్లాహు అన్హు) కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "లేక ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు

"(నిరంతరం) రాత్రి అంతా నమాజులో గడిపి, ఉదయం ఉపవాసములు పాటించే వానితో సమానము." 723

"అల్లాహ్'ను మరియు అంతిమ దినమును విశ్వసించే వారు ఎవరైనా సరే, (పలికితే) మంచి మాటలే పలకాలి లేదా మౌనంగా ఉండాలి..... 725

"సత్కార్యాలలో దేనినీ అల్పమైనదిగా భావించకండి; అది మీ సహోదరుణ్ణి చిరునవ్వు ముఖంతో, ఉల్లాసంగా కలవడమైనా సరే"..... 728

"సత్యసంధతకు కట్టుబడి ఉండండి; నిశ్చయంగా సత్యసంధత ధార్మికతకు, ధర్మబద్ధతకు దారితీస్తుంది; మరియు నిశ్చయంగా ధర్మబద్ధత స్వర్గానికి దారి తీస్తుంది 729

"ఎవరైతే జనులపై కరుణ చూపడో మహోన్నతుడూ, సర్వ శక్తిమంతుడూ అయిన అల్లాహ్ అటువంటి వానిపై కరుణ చూపడు 732

"కరుణ చూపే వారిపై, అనంత కరుణాప్రదాత (అర్రహ్మాన్) కరుణ చూపుతాడు; కనుక భూమిపై ఉన్నవారిపై కరుణ చూపండి, ఆకాశంలో ఉన్నవాడు మీపై కరుణ చూపుతాడు." 734

"ముస్లిం ఎవరంటే – ఎవరి నాలుక నుండి మరియు చేతి నుండి తోటి ముస్లిములు సురక్షితంగా ఉంటారో; మరియు 'ముహాజిరు' (అల్లాహ్ మార్గములో మరో ప్రదేశానికి వలస వెళ్ళిన వ్యక్తి) ఎవరంటే – ఎవరైతే అల్లాహ్ నిషేధించిన వాటిని వదలివేస్తాడో."..... 735

"ఒక ముస్లిమునకు తోటి ముస్లిముపై ఐదు హక్కులు ఉన్నాయి: సలామునకు జవాబిచ్చుట, వ్యాధిగ్రస్తుని పరామర్శించుట, మృతులను శ్మశానమునకు కొనిపోవునపుడు, స్మశానము వరకు అనుసరించుట, ఎవరైనా ఆహ్వానించినట్లయితే వారి ఆహ్వానాన్ని మన్నించుట మరియు ఎవరైనా తుమ్మి నపుడు (అతడు అల్-హందులిల్లాహ్ అని పలికినట్లయితే) అతడికి 'యర్హకుముల్లాహ్' అని సమాధానమిచ్చుట"..... 737

"మీరు (ఇస్లాం యొక్క విశ్వాసపు మూలస్తంభాలన్నింటినీ) విశ్వసించనంత వరకు స్వర్గములో ప్రవేశింపలేరు. మరియు మీరు ఒకరినొకరు

ప్రేమించనంత వరకు మీరు విశ్వసించలేరు (విశ్వాసులు కాలేరు). మీకొక విషయం చెప్పనా – ఒకవేళ మీరు ఇలా చేస్తే మీరు ఒకరినొకరు ప్రేమిస్తారు అంటే సలాం చేయడాన్ని మీ మధ్య బాగా వ్యాప్తి చేయండి." 739

"ఓక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాడు: "ఇస్లాంలో ఏ విషయం అన్నింటి కంటే ఉత్తమమైనది?" దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "(ఆకలిగొన్న వారికి) అన్నం తినిపించడం, 'సలాం' చేయడం, నీకు పరిచయం ఉన్న వారికీ, మరియు నీకు పరిచయం లేని వారికీ కూడా"..... 742

"నేను ఒక విషయం వైపునకు మార్గదర్శనం చేయనా – దాని ద్వారా అల్లాహ్ (తన దాసుల) పాపాలను తుడిచి వేస్తాడు, మరియు (స్వర్గములో) వారి స్థానాలను ఉన్నతం చేస్తాడు? 744

"బలహీనుడైన విశ్వాసి కంటే బలవంతుడైన విశ్వాసి అల్లాహ్ దృష్టిలో ఎంతో శ్రేష్ఠుడు, ఎంతో ప్రియుడు. మరియు వారిద్దరిలోనూ మేలు ఉంది 748

"విశ్వాసము యొక్క సరైన మార్గాన్ని ఖచ్చితంగా అనుసరించండి; మరియు దానిపై స్థిరంగా, సాధ్యమైనంత దగ్గరగా ఉండండి. బాగా గుర్తుంచుకోండి, (తీర్పు దినము నాడు) మీలో ఎవరూ కేవలం తన ఆచరణల ఆధారంగా రక్షించబడడు." దానికి వారు ఇలా అన్నారు: "ఓ రసూలుల్లాహ్! మీరు కూడానా?" దానిని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "అవును నేను కూడా, అల్లాహ్ తన కారుణ్యము మరియు అనుగ్రహముతో నన్ను కప్పివేస్తే తప్ప" అన్నారు." 752

"(ఒకసారి అల్లాహ్ వద్ద నుండి సందేశం తీసుకుని నా వద్దకు వచ్చినపుడు) జిబ్రయీల్ అలైహిస్సలాం పొరుగువాని హక్కులను గురించి నాకు ఎంతగా ఉపదేశించినారంటే, పొరుగు వానిని వారసుడిగా చేస్తారేమోనని నాకు సందేహం కలిగింది"..... 758

"ఎవరైతే తన సోదరుని పరోక్షములో అతడి గౌరవాన్ని రక్షిస్తాడో, తీర్పు దినమున అల్లాహ్ అతడి ముఖాన్ని నరకాగ్ని నుండి రక్షిస్తాడు" 761

“మీలో ఎవడు తన కొరకు తాను ఇష్టపడేదే తన సోదరుని కోసం కూడా ఇష్టపడనంతవరకు అతడు నిజమైన విశ్వాసి కాలేడు.” 762

“ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఏ విషయం లోనైనా సౌమ్యత, దయ, కనికరం కలిగి ఉండటమనేది దానిని మరింత అలంకృతం చేస్తుంది. అలాగే ఏ విషయంలో నుండి అయినా వీటిని తొలిగించి వేస్తే అది లోపభూయిష్టం అవుతుంది.”..... 765

’నిశ్చయంగా ధర్మము సులభమైనది’ఎవరైతే దాని పట్ల కఠినంగా వ్యవహరిస్తారో అది వారి పై పైచేయి సాధిస్తుంది (అతన్ని అలసటకు గురిచేస్తుంది) కాబట్టి ఋజుమార్గాన్ని అవలంభించండి,ధర్మానికి దగ్గరగా ఉండండి..... 766

“(ప్రజల కొరకు) విషయాలను తేలిక చేయండి, కష్టతరం చేయకండి; ప్రజలకు శుభవార్తలు వినిపించండి, వారిని దూరం చేయకండి” 772

“(ఒకసారి) మేము ఉమర్ రజియల్లాహు అన్హు వద్ద ఉన్నాము. అపుడు ఆయన ఇలా అన్నారు “అత్-తకల్లఫి చేయుట నుండి మనలను నిషేధించుట జరిగింది” (అత్-తకల్లుఫ్ اَلتَّكَلُّفِ అంటే ‘ఎవరైనా, తాను నిజంగా అనుభూతి చెందని విషయాన్ని, అనుభూతి చెందినట్లు ఉద్దేశ్యపూర్వకంగా ప్రదర్శించుట)..... 773

“మీలో ఎవరైనా ఒకవేళ తింటే కుడి చేతితోనే తినండి, త్రాగితే కుడి చేతితోనే త్రాగండి, ఎందుకంటే నిశ్చయంగా షైతాను ఎడమ చేతితో తింటాడు మరియు ఎడమ చేతితో త్రాగుతాడు.” 775

ఓ బాలుడా! (తినుటకు ముందు) అల్లాహ్ పేరును స్మరించు, కుడి చేతితో తిను, మరియు నీకు దగ్గరగా (ఎదురుగా) ఉన్నదాని నుండి తిను ... 776

“ఆహారం భుజించిన తరువాత, అందుకు అల్లాహ్ ను కొనియాడిన వ్యక్తి పట్ల అల్లాహ్ ఆనందభరితుడు అవుతాడు, అలాగే ఎవరైతే ఏదైనా పానీయాన్ని సేవించిన తరువాత అందుకు అల్లాహ్ ను కొనియాడుతాడో అతని పట్ల అల్లాహ్ ఆనందభరితుడు అవుతాడు”..... 779

"ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో ఎడమ చేతితో తినసాగాడు. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "కుడిచేతితో తిను". దానికి అతడు "నేను అలా చేయలేను" అన్నాడు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "నీవు అలా చేయకుండానే ఉండిపోవుదువుగాక" 780

"ఎవరైతే వెల్లుల్లి లేదా ఉల్లిపాయలు తింటాడో, అతడు మా నుండి దూరంగా ఉండాలి" లేదా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "అతడు మా మస్జిదు నుండి దూరంగా ఉండాలి మరియు తన ఇంటిలోనే ఉండాలి" 782

"ఆహారం భుజించిన తరువాత ఎవరైతే "అల్ హందులిల్లాహిల్లదీ అత్'అమనీ హాదా వ రజఖనీహి మిన్ గైరి హౌలిమ్మిన్నీ వలా ఖువ్వహ్" (ప్రశంసలన్నీ ఆ అల్లాహ్ కొరకే శోభిస్తాయి, ఎవరైతే నాలో ఎటువంటి శక్తి, బలమూ లేకపోయినా నాకు ఈ ఆహారాన్ని సమకూర్చినాడో) – అని పలుకుతాడో, అతని పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి."..... 787

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎపుడైనా తుమ్మినపుడు - తుమ్ము శబ్దాన్ని అణచివేయడానికి, లేదా తక్కువ చేయడానికి - తన చేతిని గానీ లేదా ఏదైనా వస్త్రాన్ని గానీ తన నోటికి అడ్డుగా పెట్టుకునేవారు." 789

"అల్లాహ్, (దాసుడు) తన ఆదేశాలను తీసుకొనుటను, వాటిపై ఆచరించుటను ఏవిధంగానైతే ఇష్టపడతాడో, తాను అనుమతించిన విషయాలను (సౌలభ్యాలను, రాయితీలను) తీసుకొనుటను, వాటిపై ఆచరించుటను కూడా అదే విధంగా ఇష్టపడతాడు" 791

"అల్లాహ్ ఎవరికైతే మంచి చేయాలని తలపోస్తాడో అతడిని బాధలు, కష్టాలు అనుభవించేలా చేస్తాడు" 792

"ఒక ముస్లింకు ఎలాంటి అలసట, అనారోగ్యం, చింత, దుఃఖం, హాని లేదా వేదన కలిగినా, చివరికి ముల్లు గుచ్చుకున్నా - అల్లాహ్ అతని పాపాలలో కొన్నింటిని క్షమించి వేస్తాడు."..... 794

"విశ్వాసులలో స్త్రీలు, పురుషులు ఎవరైనా – స్వయంగా వారి విషయంలోనూ, వారి సంతానం విషయంలోనూ, వారి సంపదల విషయంలోనూ పరీక్షించబడుతూనే ఉంటారు - చివరికి వారు తమ ఖాతాలో ఒక్క పాపము కూడా లేకుండా అల్లాహ్'ను కలుసుకునే వరకు." 795

"ఒక విశ్వాసి యొక్క వ్యవహారం ఎంత అద్భుతమైనది! నిశ్చయంగా అతని అన్ని వ్యవహారాలు అతని కొరకు శుభాల్నే కలిగి ఉంటాయి. ఇలా ఒక విశ్వాసికి తప్ప మరింకెవరికీ ఉండదు..... 799

"అల్లాహ్ యొక్క దాసుడు ఒకవేళ వ్యాధిగ్రస్తుడై ఉన్నా లేదా ప్రయాణంలో ఉన్నా, అతడు స్థానికంగా ఉన్నపుడు లేదా ఆరోగ్యంగా ఉన్నపుడు చేసే మంచిపనులకు సమానంగా అతని కొరకు ప్రతిఫలం వ్రాయబడుతుంది" 801

"కటిక చీకటి రాత్రి వలే కష్టాలు చుట్టుకోక ముందే మంచి పనులు చేయుటకు త్వరపడండి..... 803

"అల్లాహ్ ఒకవేళ ఎవరికైనా మేలు చేయదలుచుకుంటే, ఆయన అతడికి (ఇస్లాం) ధర్మము యొక్క లోతైన అవగాహనను కలుగజేస్తాడు 806

"పండితులు, విద్వాంసుల ముందు ప్రదర్శించే (ప్రదర్శనా) బుద్ధితోనో, లేక అజ్ఞానులు, మూర్ఖులతో వాదించడానికో (వారిలో పైచేయి అనివిపించు కోవడానికో) జ్ఞాన సముపార్జన చేయకండి..... 808

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఉత్తములు ఎవరంటే, ఎవరైతే ఖుర్ఆన్ ను నేర్చుకుంటారో మరియు ఇతరులకు బోధిస్తారో" 810

తాము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి పది ఆయతులను వినే వారమని, వాటిలోని జ్ఞానమును పూర్తిగా నేర్చుకోనంత వరకు, మరియు (నేర్చుకున్న జ్ఞానాన్ని) నిజ జీవితములో అన్వయించుకోనంత వరకు మరొక పది ఆయతులకు వెళ్ళేవారము కాదు.....811

"ఎవరైనా అల్లాహ్ యొక్క గ్రంథము (ఖుర్'ఆన్) నుండి ఒక్క అక్షరం పఠించినా అతనికి ప్రతిఫలంగా ఒక పుణ్యము లభిస్తుంది. ప్రతి పుణ్యము తనను పోలిన పది పుణ్యాలను తీసుకు వస్తుంది 813

"(పాపంచిక జీవితములో) తన మనసును ఖుర్'ఆన్ పఠనములో లగ్నము చేసుకున్న వానితో (తీర్పు దినమున) ఇలా అనడం జరుగుతుంది "ఏవిధంగానైతే నీవు ప్రాపంచిక జీవితములో ఖుర్'ఆన్ ను హృద్యంగా పఠించే వానివో అలా పఠిస్తూ (స్వర్గములో ఉన్నత స్థానములను) అధిరోహిస్తూ ఉండు. ఎక్కడైతే నీవు ఆఖరి ఆయతును పఠిస్తావో అదే నీ గమ్యస్థానము అవుతుంది 815

"మీలో ఎవరైనా తాను తన కుటుంబము వద్దకు తిరిగి వచ్చినపుడు ఎదురుగా పెద్ద పెద్ద, బాగా బలిసిన మరియు గర్భముతో ఉన్న మూడు ఆడ ఒంటెలను చూడడానికి ఇష్టపడతారా? 817

"ఖుర్'ఆన్ పఠిస్తూ ఉండండి. ఎవరి చేతిలోనైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలున్నాయో ఆయన సాక్షిగా (చెబుతున్నాను), తమ (కాళ్ళ) కు కట్టివేసిన తాళ్ళ బంధనాల నుండి తప్పించుకునే ఒంటెల మాదిరిగా, ఖుర్'ఆన్ మీ జ్ఞాపకం (మెమొరీ) లో నుండి జారిపోతుంది"819

"మీ ఇళ్ళను స్మశానాలు గా మార్చకండి. నిశ్చయంగా ఏ ఇంటిలోనైతే సూరతుల్ బఖరహ్ పారాయణం చేయబడుతుందో ఆ ఇంటినుండి షైతాను పారిపోతాడు." 821

ఓ అబుల్ ముంజిర్! నీ దగ్గర ఉన్న అల్లాహ్ యొక్క దివ్య గ్రంథములో ఏ ఆయతు అన్నింటి కంటే అత్యంత గొప్పది మరియు ఘనమైనదో నీకు తెలుసా?" అని ప్రశ్నించినారు. అపుడు నేను "అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూం" (సూరహ్ అల్ బఖరహ్ 2:255) (అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, ఆయన సజీవుడు, విశ్వ వ్యవస్థకు ఆధారభూతుడు) అని జవాబిచ్చాను. దానికి ఆయన నా గుండెలపై తట్టి "అల్లాహ్ జ్ఞానాన్ని నీ కొరకు ఆహ్లాదకరమైనదిగా చేయుగాక ఓ అబుల్ ముందిర్!" అన్నారు" 822

"ఎవరైతే రాత్రి వేళ (పడుకోబోయే ముందు) సూరతుల్ బఖరహ్ యొక్క చివరి రెండు ఆయతులు (వచనాలు) పఠిస్తాడో అది అతనికి సరిపోతుంది." 825

"దుఆ (అల్లాహ్ ను వేడుకొనుట) యే అసలు ఇబాదత్ (ఆరాధన)... 827

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్నివేళలా అల్లాహ్'ను స్మరించేవారు." 829

"అల్లాహ్ ఎదుట అత్యంత గౌరవనీయమైనది 'దుఆ' తప్ప మరింకేమీ లేదు" 831

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరుచుగా ఇలా దుఆ చేస్తూ ఉండేవారు "యా ముఖల్లిబల్ ఖులూబ్, సబ్బిత్ ఖల్బీ అలా దీనిక్" (ఓ హృదయాలను త్రిప్పివేసేవాడా! నా హృదయాన్ని నీ ధర్మంపై దృఢంగా ఉండేలా చేయి) 832

"అల్లాహుమ్మ అస్లిహ్'లీ దీనీ అల్లదీ హువ ఇస్మతు అమ్రీ 835

"అల్లాహుమ్మ, ఇన్నీ అస్'అలుకల్ ఆఫియత ఫిద్దున్యా వల్ ఆఖిరతి.. 840

"అల్లాహుమ్మ ఇన్నీ అస్'అలుక మిన్ ఖైరి కుల్లిహి, ఆ'జిలిహి, వ ఆజిలిహి, మా అలింత మిన్హు మాలం, అ'అలం; వ అఊజుబిక మిన్ షర్రి కుల్లిహి ఆ'జిలిహి, వ ఆజిలిహి, మా అలింత మిన్హు మాలం, అ'అలం 844

"నిశ్చయంగా ధరిస్తూ ఉన్న అంగి (చొక్కా, పైవస్త్రం) కొంతకాలానికి క్షీణించినట్లు, మీలో ఎవరి హృదయాలలోనైనా విశ్వాసమూ క్షీణిస్తుంది. కనుక మీ హృదయాలలో విశ్వాసాన్ని నవీకరించమని అల్లాహ్ ను వేడుకొనండి" 850

"అల్లాహ్'ను తన ప్రభువుగా, ఇస్లాంను తన ధర్మంగా మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను తన సందేశహరునిగా సంతృప్తి చెందిన వ్యక్తి, విశ్వాసము యొక్క మాధుర్యాన్ని చవిచూసినాడు." 851

ప్రతి సలాహ్ (నమాజు) తరువాత (అల్లాహ్'ను స్మరించే) ఈ పదాలు పలుకుటలో ఎప్పుడూ విఫలం కావద్దు, "అల్లాహుమ్మ అ'ఇన్నీ అలా జిక్రిక,

వ షుక్రిక, వ హుస్నీ ఇబాదతిక్" (ఓ అల్లాహ్! నిన్ను స్మరించుకొనుటకు నాకు సహాయం చేయి, మరియు నీకు కృతజ్ఞతలు తెలుపుకొనుటకు నాకు సహాయం చేయి; మరియు నిన్ను అత్యుత్తమంగా ఆరాధించుటకు నాకు సహాయం చేయి) 855

"'సజ్దా' (సాష్టాంగ ప్రమాణము) చేసినపుడు (ఆ స్థితిలో) దాసుడు తన ప్రభువుకు అతి చేరువగా ఉంటాడు. కనుక 'సజ్దా' స్థితిలో మరింత ఎక్కువగా ఆయనను వేడుకొనండి"..... 857

"(మిగతా దుఆల కన్నా) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ ఎక్కువగా పఠించేవారు: "అల్లాహుమ్మ, రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతన్, వ ఫిల్ ఆఖిరతి హసనతన్, వఖినా అజాబన్నార్" (ఓ అల్లాహ్! మా ప్రభువా! ఈ ప్రపంచములో మాకు మంచిని కలుగజేయుము, మరియు పరలోకమునందును మాకు మంచిని కలుగజేయుము, మరియు నరకాగ్ని నుండి మమ్ములను రక్షింపుము."..... 859

"మీ ఆచరణలలో ఉత్తమమైన దాని గురించి నేను మీకు తెలుపనా? అవి మీ ప్రభువు వద్ద పరిశుద్ధమైనది; అది మీ స్థానములను ఉన్నతము చేయునటువంటిది 861

"నిజంగా నీవు నన్ను గొప్ప విషయం గురించి అడిగావు, అయితే అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో, వారికి అది చాలా సులభం..... 865

"ప్రతి రాత్రి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించినపుడు తన రెండు అరచేతులను దగ్గరకు చేర్చి, వాటిలో ఊది, అల్ ఇఖ్లాస్, అల్ ఫలఖ్, అన్'నాస్ సూరాలను (ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్, మరియు ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్ సూరాలను)..... 875

సయ్యిదుల్ ఇస్తిఘ్'ఫార్..... 877

"అల్లాహుమ్మ బిక అస్బహ్'నా, వబిక అమ్'సైనా, వబిక నహ్యా, వబిక నమూతు, వ ఇలైకన్నుషూర్"..... 881

"ఎవరైతే (సాయంత్రం పూట) మూడుసార్లు "బిస్మిల్లా హిల్లదీ లాయదుర్రు

మఅస్మిహి షైఉన్, ఫిల్ అర్ది, వలా ఫిస్సమాఇ, వహువస్సమీఉల్ అలీం" (అల్లాహ్ పేరుతో; ఎవరి పేరు ప్రస్తావించబడినపుడైతే, భూమిలోనూ, మరియు ఆకాశాలలోనూ ఉన్న దేదీ హాని కలిగించలేదో; ఆయన అన్నీ వినేవాడు, సర్వజ్ఞుడు) అని పలుకుతాడో, అతడు ఉదయం వరకు ఏ ఆకస్మిక హానికి గురికాడు 886

"ఖుల్ హువల్లాహు అహద్" (సూరతుల్ ఇఖ్లాస్); మరియు 'ముఅవ్విజతైన్' (సూరతుల్ ఫలఖ్ మరియు సూరహ్ అల్-న్నాస్) వీటిని ప్రతి సాయంత్రం మరియు ప్రతి ఉదయం మూడు సార్లు పఠించు; అవి నీకు ప్రతి విషయానికీ సరిపోతాయి (అంటే ప్రతి విషయం నుండీ నీకు రక్షణ కల్పిస్తాయి)" అన్నారు 890

"అల్లాహుమ్మ అఊదు బిరిదాక మిన్ సఖతిక; వ బిముఆఫాతిక మిన్ ఉఖూబతిక; వ అఊదుబిక మిన్క; లా ఉహ్'సీ థనాఅన్ అలైక; అన్'త కమా అథ్'నైత అలా నఫ్'సిక" (ఓ అల్లాహ్! నీ అనుగ్రహము ద్వారా నీ ఆగ్రహము నుండి రక్షణ కోరుతున్నాను; నీ క్షమాభిక్ష ద్వారా నీ శిక్ష నుండి రక్షణ కోరుతున్నాను; మరియు నీ నుండి నీతోనే రక్షణ కోరుతున్నాను; (ఓ అల్లాహ్!) నీ ప్రశంసలను నేను లెక్కించలేను; (ఏ ప్రశంసా పదాలతో) నిన్ను నీవు ఏమని ప్రశంసించుకున్నావో, నీవు ఆవిధంగానే ఉన్నవాడవు." 893

"అల్లాహ్'కు అత్యంత ఇష్టమైన పదాలు నాలుగు; అవి 'సుబ్'హానల్లాహ్' (అల్లాహ్ పరమ పవిత్రుడు), 'అల్'హందులిల్లాహ్' (స్తోత్రములన్ని కేవలం అల్లాహ్ కు మాత్రమే చెందినవి), 'లా ఇలాహ ఇల్లల్లాహ్' (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేడు) మరియు 'అల్లాహు అక్బర్' (అల్లాహ్ అందరికంటే గొప్పవాడు). అయితే ఇందులో మీరు దేనితోనైనా ప్రారంభించవచ్చు" 897

"ఎవరైతే పది సార్లు 'లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్'దహు, లా షరీకలహు, లహుల్ ముల్కు, వలహుల్ హందు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్' (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, ఆయన ఏకైకుడు, ఆయనకు

సాటి ఎవరూ లేరు, ఈ సృష్టి సామ్రాజ్యమంతా ఆయనకు చెందినదే, సకల స్తోత్రములూ ఆయనకు మాత్రమే చెందినవి, మరియు ఆయన ప్రతి విషయము పై అధికారము కలవాడు)..... 899

"రెండు వచనాలున్నాయి - అవి (పలుకుటలో) నాలుకపై తేలికైనవి, సత్కర్మల త్రాసులో భారమైనవి మరియు అనంత కరుణామయునికి అత్యంత ప్రియమైనవి..... 902

"ఎవరైతే 'సుబ్'హానల్లాహి వ బిహందిహి' (అల్లాహ్ సకల లోపాలకు, కొరతలకు అతీతుడు, మరియు సకల స్తోత్రములు ఆయన కొరకే) అని వంద సార్లు ఉచ్చరిస్తాడో, అతని పాపాలు అతని నుండి దించి వేయబడతాయి (తుడిచి వేయబడతాయి) అవి సముద్రపు నురగ అంత ఎక్కువగా ఉన్నప్పటికీ"..... 903

"పరిశుద్ధత విశ్వాసములో (ఈమాన్ లో) సగభాగము (వంటిది), 'అల్-హందులిల్లాహ్' సత్కర్మల త్రాసును నింపివేస్తుంది, 'సుబ్'హానల్లాహి, వల్'హందులిల్లాహి' ఈ రెండు నింపివేయునటువంటివి లేదా ఈ రెండూ భూమ్యాకాశాల మధ్యనున్న వాటంతటినీ పూరిస్తాయి..... 905

"నేను 'సుబ్'హానల్లాహి, వల్ హందులిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్' అని పలకడం, సూర్యుడు ఉదయించే వాటన్నింటి కంటే కూడా నాకు అత్యంత ప్రియమైనది. (అంటే వేటివేటిపైనైతే సూర్యోదయం అవుతుందో, ఆ విషయాలన్నింటి కంటే కూడా అత్యంత ప్రియమైనదని భావము)."..... 910

'జిక్ర్' లలో (అల్లాహ్'ను ధ్యానించు విషయాలలో) అత్యుత్తమమైనది "లా ఇలాహ ఇల్లల్లాహ్" (వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, కేవలం అల్లాహ్ తప్ప) అని పలుకుట మరియు దుఆలలో అత్యుత్తమమైనది "అల్-హందులిల్లాహ్" (సకల స్తోత్రములు కేవలం అల్లాహ్ కొరకే) అని పలుకుట" 912

"ఎవరైనా ఏదైనా ప్రదేశములో ఆగినపుడు, "అఊజు బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్" (నేను అల్లాహ్ యొక్క పరిపూర్ణ వాక్కుల

ద్వారా ఆయన సృష్టించిన వాటి కీడు నుండి ఆయన శరణు కోరుతున్నాను) అని పలికినట్లయితే, అతడు ఆ ప్రదేశము నుండి వెడలి పోనంత వరకు అతనికి ఏదీ (ఏ విషయమూ) హాని కలిగించజాలదు” 913

“ఎప్పుడైనా, మీలో ఎవరైనా మస్జిదులోనికి ప్రవేశిస్తే అతడు ఇలా పలకాలి “అల్లాహుమ్మఫ్’తహ్ లీ అబ్వాబ రహ్మతిక” (ఓ అల్లాహ్! నా కొరకు నీ కరుణాకటాక్షముల ద్వారములను తెరువుము); అలాగే మస్జిదు నుండి బయటకు వెళ్ళునపుడు అతడు ఇలా పలకాలి “అల్లాహుమ్మ! ఇన్నీ అస్అలుక మిన్ ఫద్’లిక” (ఓ అల్లాహ్! నేను నీ శుభాలలో నుండి నా కొరకు ప్రసాదించమని నిన్ను వేడుకుంటున్నాను).” 916

“ఒక వ్యక్తి తన ఇంటి లోనికి ప్రవేశిస్తే, ప్రవేశించే ముందు మరియు భోజనం చేయడానికి ముందు అల్లాహ్ నామాన్ని స్మరించినట్లయితే – షైతాను ఇలా అంటాడు “ఈ రాత్రి గడపడానికి మీకు స్థలమూ లేదు మరియు తినడానికి భోజనమూ లేదు” 919



ప్రవక్త యొక్క హదీసులు ధర్మ శాసనానికి రెండవ మూలం. మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : {మరియు అతను తన మనోవాంఛలను అనుసరించి కూడా మాట్లాడడు. అది (అతను పలుకుతున్నది), అతనిపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వహీ) మాత్రమే.} [అన్ నజ్మ్ : 3 - 4]

హదీస్-ఎ-నబవి ఎన్సైక్లోపీడియా నుండి ఎంపిక చేయబడిన ఈ హదీసుల సేకరణ సమాహారం. ఇందులో ముస్లిం దాసుడు తన ధర్మానికి మరియు ప్రపంచానికి సంబంధించిన వ్యవహారాలలో అవసరమైన హదీసుల సంక్షిప్త వివరణ ఇవ్వబడింది. వాటి అర్థాన్ని స్పష్టం చేయడంతోపాటు వాటి ద్వారా రుజువైన ముఖ్యమైన అంశాలను కూడా పాయింట్ బై పాయింట్‌గా చూపించారు. అది కూడా ప్రపంచంలోని అనేక సజీవ భాషల్లో అనువాదంతో. తద్వారా ప్రజలందరికీ ప్రయోజనం చేకూరుతుంది మరియు అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రజలందరికీ వారి సొంత భాషలలో తెలియజేయ బడుతుంది.

9 786038 570081

HadeethEnc.com